ఖుర్ఆన్ అవగాహనం

13. అర్ రా'ద్ - 21. అల్ అన్బియా

సంపుటం-4

تفہیم القرآن

مولانا سیّد ابوالاعلیٰ مودودیؒ

(۱۳) الرَّعد — (۲۱) الانبیآء

(Telugu Version)

Blank

ఖుర్ఆన్ అవగాహనం

అర్ రా'ద్ - అల్ అన్బియా

(నాల్గవ సంపుటం)

తఫ్హీముల్ ఖుర్ఆన్

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మతుల్లాహ్ అలైహ్)

తెలుగు రూపం : ఎస్.ఎమ్. మలిక్

TRUST

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డు)

సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్, హైదరాబాద్ - 500 002.

Website: www.teluguislamiclit.org

QUR'AAN AVAGAAHANAM (Volume-IV)
(Ar ra'd to Al Anbiya)
Tafheemul Qur'aan (Telugu – Volume-IV)

TIP Series No. 260

Urdu Rendering : Maulana Sayyid Abul A'la Maududi

Telugu Version : S.M. Mallick

All Rights Reserved with Publishers

First Edition : November, 2011

Copies : 2000

Hadya : Rs.250-00

ISBN : 978 - 93 - 81111 - 11 - 6

Published by : **Telugu Islamic Publications Trust (Regd.)**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 24576237
E-mail : tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

విషయ సూచిక

	మనవి	....	vii
1.	అర్ రా'ద్	....	01
2.	ఇబ్రాహీమ్	....	25
3.	అల్ హిజ్ర్	....	49
4.	అన్ నహ్ల్	....	71
5.	బనీ ఇస్రాయీల్	....	125
6.	అల్ కహ్ఫ్	....	189
7.	మర్యమ్	....	239
8.	తాహా	....	269
9.	అల్ అన్బియా	....	325
	విషయ అనుక్రమణిక (Index of Subjects)	....	375

చిత్రపటాల పట్టిక

1.	చిత్రపటం - 1	....	136
2.	చిత్రపటం - 2	....	140
3.	చిత్రపటం - 3	....	141
4.	చిత్రపటం - 4	....	144
5.	చిత్రపటం - 5	....	145
6.	చిత్రపటం - 6	....	146
7.	చిత్రపటం - 7	....	218
8.	చిత్రపటం - 8	....	226

పాఠకులకు సూచన

- దివ్యఖుర్ఆన్‌ని సూరాల (అధ్యాయాల) వారీగా విభజించడంతోపాటు, నెల రోజుల్లో పారాయణం చేయటానికి అనువుగా దాదాపు సమానమయిన 30 భాగాలు (జుజ్‌లు)గా కూడా విభజించడం జరిగింది. సంబంధిత భాగం సంఖ్య పేజీ క్రింది భాగాన ఎడమ ప్రక్కగా సూచించడం జరిగింది.

- సూరాలను ఆయత్‌లతోపాటు 'రుకూ'లుగా కూడా విభజించడం జరిగింది. అరబీ మూలంలో ఆయత్‌ల నెంబర్లు ఆయత్ ముగిసిన తరువాత వృత్తంలో (١٩) సూచించడం జరిగింది. అలాగే రుకూల సంఖ్యల అరబీ మూలం ఉన్న చోట మార్జిన్‌లో ఇలా ع ١٩ సూచించడం జరిగింది.

- మూలానువాదంలో మౌలానా మౌదూది విషయాన్నిబట్టి విభజించిన పేరాగ్రాఫ్‌ల క్రమాన్ని పాటించడం జరిగింది.

- మూలానువాదంలో ప్రారంభంలో ఉన్న అంకెలు సంబంధిత పేరాలోని ఆయత్‌ల నెంబర్లు.

- 'రుకూ' ముగిసిన చోట మూలానువాదంలో సంబంధిత నెంబరు ఇలా (ع 2) సూచించడం జరిగింది.

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

ఈ కాలంలో ఖుర్ఆన్ అవగాహనం

'ఖుర్ఆన్ అవగాహనం' నాల్గవ సంపుటం అందజేస్తూ ఆనందంగా ఉంది. ప్రామాణిక వ్యవహార భాషలో 'తఫ్‌హీముల్ ఖుర్ఆన్' తెలుగు అనువాదాన్ని అందజేసే ప్రయత్నమే **'ఖుర్ఆన్ అవగాహనం'**. ఈ సంపుటంలో తొమ్మిది సూరాలున్నాయి. వీటిలో చర్చించిన విషయం, వాటి భాష్యం, ఖుర్ఆన్ అధ్యయనానికి, ఇస్లామ్ అవగాహనకు, ఇస్లామీయ బోధన పట్ల సందేహ నివృత్తికి ఎంతో తోడ్పడగలవని ఆశిస్తున్నాను. నేడు 21వ శతాబ్దిలో ఇస్లామ్ మరోసారి ప్రశ్నార్థకమయి ప్రపంచం కళ్ళెదుట నిలిచింది. ఇస్లామీయ సందేశాన్ని గురించి ఏమీ ఎరుగని వారు సయితం ఇస్లామ్ బోధనల పట్ల నిరాధారమయిన అభిప్రాయాల వెల్లడికి అర క్షణం కూడా సంకోచించడం లేదు, ఆక్షేపణలు, అభ్యంతరాలు లేవనెత్తడానికి ఏ మాత్రం జంకడంలేదు. ఇలా జరగటం మొదటిసారి కాదు, వెనుకటికి కూడా అనేక మంది ఖుర్ఆన్ పట్ల, దాని బోధనల పట్ల, దాన్ని ప్రపంచానికి అందజేసిన దేవుని అంతిమ ప్రవక్త మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) జీవితం, ఆయన ప్రవేశపెట్టిన విధానాల పట్ల అసంఖ్యాకమయిన ఆశంకలు, పరస్పరం విరుద్ధమయిన అనుమానాలు వెలిబుచ్చారు.

నేడు కూడా అటువంటి పెద్ద మనుషుల శిష్యగణం తమ గురువులకన్నా రెండాకులు ఎక్కువే చదువుకున్న వారు, విషయాన్ని నిష్పక్షపాత దృష్టితో అధ్యయనం చెయ్యడానికి బదులు విషం కక్కడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. ఏ విషయాన్నయినా చిత్తశుద్ధితో కూలంకషంగా అర్థం చేసుకునే కృషి అంటూజరిగిన తరువాత కూడా ఏవయినా అనుమానాలు మిగిలి ఉంటే వాటి నివృత్తి కొరకు ప్రశ్నించడం, అభ్యంతరాలు లేవనెత్తడం భావ్యంగా ఉంటుంది, సమంజసంగానూ ఉంటుంది. కాని అటువంటి ప్రయత్నం ఏదీ చెయ్యకుండానే వినికిడి సమాచారం ఆధారంగా లేదా తమ పాశ్చాత్య గురువులు వెలిబుచ్చిన అభిప్రాయాల ప్రాతిపదికగా ఎన్నదగ్గ మేధావులుగా చెలామణి అయ్యే పెద్దలు కూడా సహేతుక సంవాదాన్ని వదలి అవహేళనా పరిభాషను, అసంతులిత వాదనను ఆశ్రయించడం ఎంతయినా గర్హనీయం.

పైన ప్రస్తావించినటువంటి వాదనల్లో కొన్నింటికయినా, తఫ్‌హీముల్ ఖుర్ఆన్‌లో సమంజసమయిన, సాధికారమయిన సమాధానాలు లభిస్తాయని నేను హామీనిస్తున్నాను. ఈ ఉద్గ్రంథ రచయిత, ప్రఖ్యాత ఖుర్ఆన్ వ్యాఖ్యాత మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూదీ అనుసరించే భావ ప్రకటనా శైలిలో సాధారణతః సహేతుకత కొట్టవచ్చినట్టు కానవస్తుంది. ఆయన ఏ విషయాన్ని చర్చించినా చారిత్రక, గ్రాంథిక ఆధారాలను పేర్కొనడంతోపాటు సహేతుక చర్చా విధానాన్ని ప్రముఖంగా అవలంబిస్తారు. ఆయన వ్యతిరేకులు, ఆయనతో ఏ కారణంవల్లనయినా విభేదించగలరేమో కాని ఆయన ముందుంచిన ఆధారాలను కాదనలేరు. ఆయన చేసే సహేతుక చర్చకు తలవంచవలసిందే. అందువల్లనే మౌలానా మౌదూదీ అందజేసిన ఇస్లామీయ వాఙ్మయం

ద్వారా బహుధా ప్రయోజనం పొందినా వారు ఆయనపైన, ఆయన శైలిపైన బురద చల్లడానికే ప్రయత్నిస్తారు. ఆయన వ్రాసిన అసంఖ్యాక గ్రంథాలను సరిగ్గా అర్థం చేసుకోకుండానే వాటి పట్ల ప్రజల్లో అపనమ్మకాన్ని పుట్టించడానికి సన్నద్ధులవుతున్నారు. ఈ ధోరణి సర్వత్రా ఖండనీయం.

నేడు ఒక వాస్తవాన్ని ప్రపంచం తన చర్మచక్షువులతో దర్శించగలుగుతోంది. ప్రపంచంలో ఎల్లెడలా, అన్ని వర్గాల్లోనూ, విభిన్న జీవన దృక్పథాలనాశ్రయించిన వారిలోనూ తీవ్రవాదం, ఉగ్రవాదం, పొడసూపుతోంది. దీనికి విభిన్న పరిస్థితులు, విభిన్న పూర్వరంగాల దృష్టా విభిన్న కారణాలున్నాయి. విభిన్న జన సముదాయాల్లో పేరుకుపోయిన అసంతృప్తి, ఆకాంక్షలు ఈ ధోరణుల నేపథ్యంలో పనిచేస్తూ ఉండవచ్చు. కాని నేడు ఏ చోట తలెత్తిన ఉగ్రవాదానికయినా ఇస్లామ్ మూలగ్రంథం ఖుర్ఆన్ కారణమని, అది ప్రతిపాదించిన 'జిహాద్' భావనే దీనంతటికీ మూలమని వాదించే ప్రబుద్ధులు లేకపోలేదు. ముఖ్యంగా ముస్లిమ్ దేశాలలో ప్రబలుతున్న అతివాద ధోరణుల వెనక ఈ భావనే పని చేస్తోందని, ఈ శాతాబ్దిలో ఈ భావనను ఉత్తేజపరచిన ప్రముఖ ఇస్లామీయ తత్వవేత్త మౌలానా మౌదూదీ భూమిక ఇందులో ప్రధానమయిందని వాదించేవారూ తక్కువ కారు. గత దశాబ్ది కాలమంతా ఈ వాదనను రుజువు చెయ్యడానికే ఇస్లామ్ విరుద్ధ మేధావి వర్గం, పాశ్చాత్యులు, వారి ప్రాచ్య శిష్యగణం నిమగ్నులయి ఉన్నారు.

ఈ వాదనల ఫలితంగా ప్రపంచంలో అంతటా, పాశ్చాత్య దేశాలలో ప్రముఖంగా ఇస్లామ్ పట్ల ఆసక్తి జనించింది. ఖుర్ఆన్ అధ్యయనం పట్ల తీవ్రమయిన అభిరుచి ఉత్పన్నమయింది. అలా అధ్యయనం చేసిన వారు విశాల హృదయంతో, ఎటువంటి పక్షపాత బుద్ధి ప్రదర్శించకుండా ఇస్లామ్ స్వీకరించడానికి ఉద్యుక్తులవ సాగారు. నేడు యూరపులో, అమెరికాలో పరదా వ్యవస్థకు వ్యతిరేకంగా చెలరేగిన ఉద్యమం కూడా విలోమ ప్రతిఫలాలనే అందజేస్తోంది.

ఇలా ఇస్లామ్ విరుద్ధ దుష్ప్రచారం బెడిసికొట్టగా మరో ఎత్తుగడ వారు వేశారు. గత శతాబ్దిలో వెలుగులోకి వచ్చిన మౌదూదీ గారి ఇస్లామీయ వాఙ్మయం మరుగునపడి ఉన్న ఇస్లామ్ నిజరూపాన్ని, నిజ నిర్వచనాన్ని ప్రపంచం ముందు ప్రస్ఫుటపరచిన ఆయన రచనలు, ముఖ్యంగా ఆయన ఆధునిక శాస్త్రీయ పరిభాషలో అందజేసిన ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథం తఫ్హీముల్ ఖుర్ఆన్‌లోనే అసలు 'చెడుగు' ఉందన్న వాదనను బలంగా ప్రవేశపెట్టారు. మరీ మొండిగా, తాలిబాన్ల పుట్టుక కూడా ఈ లిటరేచర్ వల్లనే జరిగిందన్న పిడివాదం వినిపించసాగారు. అందువల్ల అసలుకే ఎసరుపెడితే అంతా సవ్యంగా రూపుదాల్చుతుందని ఈ సాహిత్యానికి వ్యతిరేక ప్రచారం ముమ్మరంగా సాగింది. ఫలితాలు కూడా అక్కడక్కడ, పాశ్చాత్యుల శిష్యులు అధికారంలో ఉన్నచోట కనిపించసాగాయి.

కాని వాస్తవం ఏమిటంటే, అనుక్షణం విజ్ఞాన విస్ఫోటనం సంభవిస్తున్న నేటి యుగంలో ఏ వాదననయినా ఎవరూ గుడ్డిగా (taken for granted) గా స్వీకరించడానికి సిద్ధంగా లేరు. నేటి యువత ప్రతి వాదననూ ప్రశ్నిస్తోంది. స్వయంగా అర్థం చేసుకుని నిర్ణయానికి రావాలని కోరుకుంటోంది. ఇటువంటి నిష్కపట సహృద యుల కొరకే ప్రస్తుత గ్రంథం, ఈ తెలుగు సాహిత్య ప్రచురణ. తెలుగు పాఠకులు నిష్పక్షపాత దృష్టితో ఇస్లామ్ అధ్యయనం చేస్తారన్న అభిమానపూర్వకమయిన మనస్సుతో, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ ఈ కృషి చేస్తోంది. పాఠకులు సాదరంగా ఆహ్వానిస్తారని ఆశిస్తోంది.

హైదరాబాద్,
1-8-2010

- ఎస్.ఎమ్. మలిక్

13. అర్ రా'ద్

الرَّعْد

ప్రవేశిక

13. అర్ రా'ద్

పేరు: 13వ ఆయత్‌లోని 'అర్ రా'ద్' అనే పదాన్నే ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది. ఈ పేరు పెట్టడం వల్ల ఇందులో మేఘాల గర్జనను చర్చించడం జరిగిందని భావం కాదు. కేవలం ఇదొక సంకేతం, 'అర్ రా'ద్' అనే పదం వచ్చిన సూరా అని, లేక 'అర్ రా'ద్' (ఉరుము)ను గురించి ప్రస్తావన వచ్చిన సూరా అని మాత్రమే వ్యక్తం చేస్తుంది.

అవతరణ కాలం: 4వ రుకూ, 6వ రుకూ (ఆయత్‌లు 27-31; 38-43)లలో వచ్చిన విషయాలను బట్టి ఈ సూరా కూడా యూనుస్ సూరా, హూద్ సూరా, ఆరాఫ్ సూరా అవతరించిన కాలం నాటిదే అని ధ్రువపడుతోంది. అంటే మక్కా నివాసంలోని చివరి రోజులన్నమాట. ప్రవక్త మహనీయులు (స) ఇస్లామ్ సందేశాన్ని అందజేస్తూ బహుకాలం గడచిపోయిందని శైలినిబట్టి ద్యోతకమవుతోంది. విరోధులు ఆయనపైన దెబ్బతీయడానికి, ఆయన ధ్యేయాన్ని నిష్ఫలం చెయ్యడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. విశ్వాసులేమో ఏదయినా అద్భుతాన్ని, మహిమను చూపి అయినా సరే వీరిని రుజుమార్గాన తీసుకువస్తే ఎంత బావుండేదని మాటిమాటికీ కోరుకుంటున్నారు. దేవుడేమో ముస్లిములకు నచ్చజెపుతున్నాడు: విశ్వాసమార్గం చూపేందుకు ఈ పద్ధతి ననుసరించడం మా సంప్రదాయం కాదు; సత్య విరోధులకు వదులునిస్తూ పోతుంటే, మీరు గాభరా పడవలసిన పనిలేదు. ఆ తరువాత 31వ ఆయత్‌లోని విషయాన్నిబట్టి, తిరస్కారుల మంకుతనం మాటిమాటికీ వ్యక్తమవడం వల్ల, గోరీల నుండి మృతులు లేచి వచ్చినా వీరు నమ్మరని, ఆ సంఘటనకు కూడా ఏదయినా హేతువు చెబుతారని తేలిపోతుంది. ఈ విషయాలన్నింటి దృష్ట్యా, ఈ సూరా మక్కా చివరి రోజుల్లో అవతరించి ఉంటుందని అనిపిస్తోంది.

ప్రధాన విషయం: సూరా ఉద్దేశ్యం ఏమిటో మొదటి ఆయత్‌లోనే వెల్లడించడం జరిగింది. అంటే ముహమ్మద్ (స) అందజేస్తున్న విషయమే సత్యం; దాన్ని స్వీకరించకపోవడం అనేది ప్రజల తప్పు. ప్రసంగమంతా ఈ కేంద్ర బిందువు చుట్టే పరిభ్రమిస్తుంది. ఈ సందర్భంలో మాటిమాటికీ భిన్నరూపాలలో దేవుని ఏకత్వం, పరలోక జీవితం, దైవదౌత్యం- ఈ మూటి సత్యతను నిరూపించడం జరిగింది. వీటిని విశ్వసించడం వల్ల కలిగే ఆధ్యాత్మిక, నైతిక ప్రయోజనాలు బోధపరచబడ్డాయి; విశ్వసించక పోవడంచేత సంభవించే నష్టాలనూ తెలుపడం జరిగింది. తిరస్కారం అన్నది ఆసాంతం బుద్ధిహీనతకు, అవిజ్ఞతకు నిదర్శనమని మనోగతమయ్యేలా చెప్పడం జరిగింది. ఇంకా ఈ ప్రసంగమంతటి లక్ష్యంలో కేవలం మస్తిష్కాలను సంతృప్తపరచడమేకాక మనస్సులను విశ్వాసం వైపునకు ఆకర్షించడం కూడా ఉంది గనక ఒట్టి తార్కిక ఆధారాల ద్వారా వాదించడంతో ముగించకుండా, ఒక్కొక్క ఆధారాన్ని, ఒక్కొక్క నిరూపణను ముందుంచి భిన్న విధాలుగా భయపెడుతూ, అసహ్యం కలిగిస్తూ, ప్రేరేపిస్తూ, వాత్సల్యపూర్వకంగా ఉపదేశిస్తూ బోధించడం జరిగింది. తద్వారా అజ్ఞానులయిన జనం తమ మార్గవిహీనత నిండిన మంకుపట్టును వదలివేస్తారని ఆశించడం జరిగింది.

ప్రసంగం మధ్యలో అనేక చోట్ల ప్రతీపశక్తుల అభ్యంతరాలను ప్రస్తావించకుండా వాటికి సమాధానాలివ్వడం జరిగింది. మహనీయ ముహమ్మద్ (స) సందేశాన్ని గురించి జనసామాన్యం మనస్సుల్లో ఏర్పడిన లేదా వ్యతిరేకులు లేవనెత్తిన సంశయాలను దూరం చెయ్యడం జరిగింది. దీనితోపాటు అనేక సంవత్సరాల సుదీర్ఘ కఠిన పరిశ్రమ వల్ల బాగా అలసిపోతూ, దైవం తరఫున అగోచర సహాయం అందుతుందని ఆత్రుతతో నిరీక్షిస్తూ ఉన్న విశ్వాసులకు ఓదార్పునివ్వడమూ జరిగింది.

(١٣) سُوْرَةُ الرَّعْدِ مَكِّيَّةٌ (٩٦)

آيَاتُهَا ٤٣ رُكُوْعَاتُهَا ٦

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓرٰ ۚ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ ۗ وَالَّذِيْٓ اُنْزِلَ اِلَيْكَ مِنْ رَّبِّكَ الْحَقُّ وَلٰكِنَّ
اَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُوْنَ ۝١ اَللّٰهُ الَّذِيْ رَفَعَ السَّمٰوٰتِ بِغَيْرِ عَمَدٍ
تَرَوْنَهَا ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۗ كُلٌّ يَّجْرِيْ لِاَجَلٍ
مُّسَمًّى ۗ يُدَبِّرُ الْاَمْرَ يُفَصِّلُ الْاٰيٰتِ لَعَلَّكُمْ بِلِقَآءِ رَبِّكُمْ تُوْقِنُوْنَ ۝٢

43 ఆయత్‌లు	13. అర్ రా'ద్	మక్కా అవతరణ	6 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 అలిఫ్, లామ్, మీమ్, రా. ఇవి దైవగ్రంథ వచనాలు, నీ ప్రభువు పక్షాన నీకు అవతరింపజేయబడేదంతా పూర్తిగా సత్యమయినది. కాని (నీ జాతిలోని) చాలా మంది జనులు నమ్మడం లేదు.[1]

2 ఆయనే అల్లాహ్, ఆకాశాలను మీకు కనిపించే ఆధారాలు లేకుండా నిలబెట్టినవాడు;[2] తరువాత ఆయన తన అధికారాసనాన్ని అలంకరించాడు;[3] ఆయన వెలుగురేడును, వెన్నెల రాజును ఒక నియమానికి కట్టుబడ చేశాడు.[4] ఈ వ్యవస్థలోని ప్రతిదీ ఒక నిర్ణీత సమయానికిగాను సంచరిస్తోంది.[5] అల్లాహ్ మాత్రమే ఈ కార్యాన్ని అంతటినీ నిర్వహిస్తున్నాడు. సూచనల్ని ఆయన విడమర్చి మరీ వివరిస్తున్నాడు,[6] ఆ విధంగానయినా మీరు తమ ప్రభువును కలసుకోవడాన్ని విశ్వసిస్తారేమోనని.[7]

---

1. ఇది సూరా భూమిక. ఇందులో ప్రసంగ ఉద్దేశ్యాన్ని కొన్ని మాటలలో చెప్పడం జరిగింది. సంబోధన ప్రవక్త మహనీయులను ఉద్దేశించింది. ఆయన్ని సంబోధిస్తూ పరమ ప్రభువు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు, 'ప్రవక్తా, నీ జాతిలో అధిక జనం ఈ బోధనను స్వీకరించేందుకు నిరాకరిస్తున్నారు. కాని వాస్తవంగా దీన్ని మేమే నీకు అవతరింపజేశాము. జనం దీన్ని నమ్మినా నమ్మకపోయినా ఇదే సత్యం.' ఈ క్లుప్తమయిన భూమిక, ప్రారంభ వచనాల తరువాత అసలు ప్రసంగం ప్రారంభమవుతుంది. అందులో, ఈ బోధనలు ఎందుకు సత్యమయినవో, వీటి విషయంలో వారి వైఖరి ఎంతగా తప్పయినదో తిరస్కారులకు బోధపరచడం జరిగింది. ఈ ప్రసంగాన్ని అర్థం చేసుకునేందుకు ప్రారంభంలోనే ఒక విషయం ముందుండాలి. ప్రవక్త మహనీయులు (స) ప్రజలకు ఇస్తున్న పిలుపు విషయం మూడు మౌలిక విషయాలపైన ఆధారభూతమయి ఉంది. ఒకటి, దైవత్వం సంపూర్ణంగా అల్లాహ్‌కే చెందినది. అందువల్ల ఆయన తప్ప ఆరాధనకు, దాస్యానికి అర్హులయినవారు మరెవ్వరూ లేరు. రెండవది, ఈ జీవితం తరువాత మరో జీవితం రానుంది. అందులో మీరు మీ ఆచరణలకు జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. మూడవది, నేను దైవ సందేశహరుణ్ణి. నేను అందజేసే దంతా నా అంతట నేను ఏదీ అందజెయ్యడం లేదు, దైవం

తరఫున అందజేస్తున్నాను. ఈ మూడు విషయాలనే జనం నమ్మడానికి నిరాకరిస్తున్నారు. వీటినే ఈ ప్రసంగంలో మాటిమాటికీ రకరకాలుగా బోధపరచడానికి ప్రయత్నం జరిగింది; వీటికి సంబంధించిన సందేహాలు, అభ్యంతరాలనే నివారించడం జరిగింది.

2. మరో విధంగా చెప్పాలంటే, ఆకాశాలను అగోచరమయిన, అభౌతికమయిన ఆధారాల మీద నిలబెట్టడం జరిగింది. అనంతమయిన అంతరిక్షంలో అసంఖ్యాకమయిన, అపరిమితమయిన గోళాలను పట్టి ఉంచిన వస్తువేదీ లేదు. కాని అగోచర శక్తి ఒకటి ప్రతి ఒక్కదాన్నీ దాని స్థానంలో, దాని కక్ష్యలో పట్టి ఉంచింది. అది ఈ మహోన్నతమయిన ఆకారాలను భూమి మీదనో లేక ఒకదాని మీద మరొకదాన్నో పడనివ్వదు.

3. దీని వివరణకు ఆరాఫ్ సూరా పాదసూచిక 41 చూడండి. ఇక్కడ క్లుప్తంగా కేవలం ఒక సంకేతం చెయ్యడం చాలు. అర్ష్ (అంటే విశ్వపరిపాలనా పీఠం) మీద పరమ ప్రభువు ఆసీనుడయిన విషయాన్ని ఖుర్ఆన్‌లో పలుచోట్ల ప్రస్తావించడం జరిగింది. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, అల్లాహ్ ఈ విశ్వాన్ని సృష్టించడమే కాదు, ఆయనే దీన్ని పరిపాలిస్తున్నాడు కూడా. ఈ వృద్ధ జగతి దానంతట అదే నడిచే కర్మాగారం కాదు, చాలా మంది మూఢులు అలానే భావిస్తారు, ఇది విభిన్న దేవతల కొలువు కూటమి కూడా కాదు, చాలా మంది ఇతర మూర్ఖులు అలానే నమ్ముతారు; ఇది నియమబద్ధమయిన వ్యవస్థ. దీన్ని సృష్టించిన వాడే నడుపుతున్నాడు అని చెప్పడం.

4. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. దీని సంబోధిత జాతి దేవుని ఉనికిని నిరాకరించేది కాదు. ఆయన సృష్టికర్త అన్న విషయాన్నీ నిరాకరించేది కాదు; ఇందులో చెప్పబడుతున్న పనులన్నీ అల్లాహ్ కాక మరెవరయినా నిర్వర్తిస్తారని అనుకునేదీ కాదు. అందువల్ల, వాస్తవంగా దైవమే ఆకాశాలను సుస్థిరపరిచాడనే విషయాన్నీ, ఆయనే సూర్యచంద్రుల్ని నియమబద్ధం చేశాడనే విషయాన్నీ – మూలతః అసలు ఈ విషయాలనే నిరూపించవలసిన అవసరముందని భావించబడలేదు. దానికి బదులుగా సంబోధితులు స్వయంగా నమ్మే నిజాలనే మరో విషయానికి ఆధారంగా ఎత్తిచూపడం జరిగింది. ఆ విషయం, అల్లాహ్ తప్ప ఆరాధ్యుడయ్యే అర్హత, అధికారసత్తా గలవాడు మరొకడు ఈ విశ్వవ్యవస్థలో ఎవడూ లేడు అన్నది. పోతే, అసలు దేవుని అస్తిత్వాన్నే నమ్మని, ఆయన సృష్టికర్త, పరిపాలకుడు అనే విషయాన్నే అంగీకరించని వ్యక్తి ఎదుట ఈ వాదన ఎలా నిలుస్తుంది? అన్న ప్రశ్న వస్తుంది. దీనికి సమాధానం ఇది: బహుదైవారాధకులకు దేవుని ఏకత్వాన్ని నిరూపించడానికి దైవం చూపించే ఆధారాలే దైవ తిరస్కారుల సమక్షంలో దేవుని ఉనికి నిరూపించడానికీ సరిపోతాయి. దేవుని ఏకత్వపు భావనకు ఆధారమయిన విషయానికంతటికీ ప్రాతిపదిక, భూమి మొదలుకుని ఆకాశాల వరకు విశ్వమంతా ఒకే సంపూర్ణ వ్యవస్థ అన్నది. ఈ వ్యవస్థ అంతా ఒక బలీయమయిన నియమానికను గుణంగా నడుస్తోంది. ఇందులో అన్ని వైపులా ఒక సర్వవ్యాపక మయిన అధికారం, లోపరహితమయిన విజ్ఞత, నిర్దుష్టమయిన జ్ఞానం నిదర్శనాలు కానవస్తాయి. ఈ వ్యవస్థలో అనేక మంది పరిపాలకులు లేరు అని ఈ నిదర్శనాలు నిరూపించినట్లే, ఈ వ్యవస్థకు పరిపాలకుడంటూ ఒకడున్నాడని కూడా నిరూపిస్తాయి. వ్యవస్థ ఒక నిర్వాహకుడు లేనిదే, చట్టం ఒక పాలకుడు లేనిదే, విజ్ఞత ఒక వివేచనాపరుడు లేనిదే, జ్ఞానం ఒక జ్ఞాని లేనిదే, అన్నింటినీ మించి, ఒక సృష్టి సృష్టికర్త లేనిదే ఊహించడం కేవలం మొండి వ్యక్తి, తెలివిలేని వ్యక్తి వల్లనే సాధ్యం.

5. అంటే, ఈ వ్యవస్థను ఒక సర్వవ్యాపకమయిన అధికారం పరిపాలిస్తుందని, ఇందులో ఒక బలవత్తరమయిన వివేచన క్రియాశీలమయి ఉందని మాత్రమే ఈ వ్యవస్థ సాక్ష్యమివ్వడం లేదు, ఇంకా ఈ వ్యవస్థలోని సకల విభాగాలు, వాటిలో పనిచేస్తున్న సమస్త శక్తులు, ఈ వ్యవస్థలో ఏదీ అనశ్వరమయిందీ శాశ్వతమయిందీ కాదని కూడా సాక్ష్యం పలుకుతున్నాయి. ప్రతి దానికి ఒక వ్యవధి నిర్ణయమయి ఉంది. ఆ వ్యవధి ముగిసే వరకు అది కొనసాగుతుంది. ఆ అంతిమ సమయం ఆసన్నమవగానే అది అంతమయిపోతుంది. ఈ యదార్థం ఈ వ్యవస్థలోని ఒక్కొక్క విభాగం విషయంలో సరయినట్లే ఈ వ్యవస్థ మొత్తం విషయంలోనూ సరయినదే. మొత్తానికి, ఈ భౌతిక వ్యవస్థ నిర్మాణం, ఇది అనాదీ కాదు, అనంతమూ కాదు అని తెలుపుతోంది. దీనికీ ఒక కాలనిర్ణయం అంటూ తప్పనిసరిగా ఉంది. అది ముగియగానే మరో వ్యవస్థ నెలకొంటుంది. అందువల్ల ప్రళయం రాబోతోందని ఇవ్వబడిన సమాచారం నిజమయింది. అది రావడం కాదు, రాకపోవడమే నమ్మదగని విషయం!

وَهُوَ الَّذِيْ مَدَّ الْاَرْضَ وَجَعَلَ فِيْهَا رَوَاسِيَ وَاَنْهٰرًا ۭ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ جَعَلَ فِيْهَا زَوْجَيْنِ اثْنَيْنِ يُغْشِي الَّيْلَ النَّهَارَ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝

3 మరాయనే ఈ నేలను పరచిపెట్టినవాడు, ఇందులో కొండల గూటములు పాతిపెట్టాడు, నదులను ప్రవహింపజేశాడు. ఆయనే అన్నివిధాల పండ్లను జతలుగా పుట్టించాడు, మరాయనే పగటి మీద రాత్రిని ఆవహింపజేస్తాడు.[8] వీటన్నింటిలో గొప్ప సూచనలున్నాయి – చింతనాపరులయినవారికి.

6. అంటే, దైవసందేశహరుడు ఏ యదార్థాలను గురించి సమాచారం అందజేస్తున్నాడో అవి వాస్తవంగానే నిజమయిన యదార్థాలు. విశ్వంలో అన్నివైపులా వాటిని నిరూపించే నిదర్శనాలున్నాయి. జనం కళ్ళు తెరచి చూస్తే, ఖుర్ఆన్‌లో ఏ ఏ విషయాలను విశ్వసించవలసిందని పిలుపునివ్వడం జరిగిందో, భూమ్యాకాశాల్లో విస్తరించి ఉన్న అగణ్యమయిన సూచనలు వాటిని ధ్రువీకరిస్తున్నాయి.

7. విశ్వవ్యవస్థలోని ఏ నిదర్శనాలను సాక్ష్యంగా పేర్కొనడం జరిగిందో వాటి ఈ సాక్ష్యమయితే బట్టబయలుగానే ఉంది. ఈ జగతికి సృష్టికర్త, నిర్వహణకర్త ఒక్కడే అన్నది వీటివల్ల సుస్పష్టం; అయితే మరణానంతర జీవితం, దేవుని న్యాయస్థానంలో మానవుడు హాజరవడం, శిక్ష, బహుమానాలు ఇత్యాది విషయాలను గురించి దైవసందేశహరుడు అందజేసిన సమాచారం సత్యమయిందీ ధర్మమయిందనడానికి కూడా ఈ నిదర్శనాలే సాక్ష్యాధారాలు అన్నమాట కాస్త గోప్యంగా ఉంది. దీన్ని అర్థం చేసుకునేందుకు లోతుగా పరిశీలించవలసి ఉంటుంది. అందువల్ల మొదటి యదార్థాన్ని గురించి నొక్కిచెప్పే అవసరం లేదని భావించబడింది. వినేవాడు కేవలం ఆధారాలను విన్నంతనే వాటి ద్వారా ఏ విషయం రుజువవుతుందో అర్థం చేసుకోగలడు. ఇంతకు రెండవ వాస్తవికత (పరలోకం)ను గురించి ప్రత్యేకంగా నొక్కిచెప్పబడింది. మీరు ఈ సూచనలను పరిశీలిస్తేనే మీ ప్రభువును కలసుకునే దృఢ విశ్వాసం కూడా మీకు కలుగుతుంది అని హెచ్చరించడం జరిగింది.

ప్రస్తావిత సూచనల ద్వారా పరలోక నిరూపణ రెండు విధాలుగా ప్రాప్తమవుతుంది:

ఒకటి, ఆకాశాల నిర్మాణం, సూర్యచంద్రుల క్రమబద్ధతను పరిశీలిస్తే మనస్సు దానంతట అదే సాక్ష్యం పలుకుతుంది – ఈ మహోన్నత అంతరిక్ష ఆకారాలను సృజించిన ప్రభువుకు, ఈ మహా ఘనమయిన గోళాలను వాతావరణంలో భ్రమింపచేస్తున్న శక్తికి, మానవాళిని, మరణించిన తరువాత తిరిగి పుట్టించడం ఎంత మాత్రం కష్టం కాదు అని.

రెండవది, ఈ ఖగోళ వ్యవస్థ ద్వారానే మరో సాక్ష్యం లభిస్తుంది. దీన్ని సృష్టించినవాడు పరిణతి చెందిన వివేచనాపరుడు. అంతటి వివేచనాపరుడు, మానవాళిని బుద్ధి శబలత, చైతన్యకుశలత, స్వేచ్ఛ, సంకల్ప స్పష్టతగల సృష్టిగా పుట్టించిన తరువాత, తన భూమిపైని అసంఖ్యాక వస్తుసామగ్రి మీద వినియోగ అధికారాన్ని ప్రసాదించిన తరువాత అతని జీవన కార్యకలాపాల లెక్కలు చూడకపోవడం అన్నది ఆయన వివేచనకు, విజ్ఞతకు పొసగని విషయంలా అగుపడుతోంది. మానవాళిలోని అత్యాచారులను మందలించకుండా, పీడితులను పరామర్శించకుండా, సదాచారులకు సద్ఫలితాన్నీ, దుష్టులకు శిక్షనూ ఇవ్వకుండా వదలడం అసంబద్ధం అనిపిస్తోంది. తాను మానవులకు ప్రసాదించి అప్పగించిన అమూల్య సంపదల పట్ల మానవులు ఏ విధంగా వ్యవహరించారో వారిని అడగకుండా వదలివెయ్యడం అనుచితంగా తోస్తోంది. ఒక గుడ్డిరాజు తన సామ్రాజ్య వ్యవహారాలను తన పరిపాలనా యంత్రాంగానికి అప్పగించి ఏమరుపాటుతో నిద్రపోగలడేమోగాని, విజ్ఞుడు, వివేచనాపరుడు అయినవాడు ఈ విధమయిన అపసవ్య దానం, అలక్ష్య లక్షణం కలిగి వ్యవహరించే అవకాశం లేదు.

ఈ విధంగా గగనతల నిర్మాణ పరిశీలన పరలోకం సాధ్యమని రుజువు చెయ్యడమేకాక అది జరిగి తీరుతుందని గట్టి నమ్మకం కలిగిస్తుంది.

8. గగనతలంలోని ఆకారాల తరువాత భూగోళం పట్ల శ్రద్ధ చూపడం జరిగింది. ఇక్కడ కూడా దేవుని సృష్టి క్రియ ద్వారా, ఆయన వివేచనా చిహ్నాల ద్వారా ఆ రెండు యదార్థాలనే (దేవుని ఏకత్వం, పరలోక జీవితం) రుజువు చేయడం జరిగింది.

وَفِي الْأَرْضِ قِطَعٌ مُّتَجٰوِرٰتٌ وَّجَنّٰتٌ مِّنْ أَعْنَابٍ وَّزَرْعٌ وَّنَخِيلٌ صِنْوَانٌ وَّغَيْرُ صِنْوَانٍ يُّسْقٰى

بِمَآءٍ وَّاحِدٍ وَنُفَضِّلُ بَعْضَهَا عَلٰى بَعْضٍ فِي الْأُكُلِ إِنَّ فِي ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝

4 ఇంకా పరిశీలించండి, భువిలో వేర్వేరు మండలాలున్నాయి, అవి ఒకదానికి మరొకటి అంటుకునే ఉంటాయి.[9] ద్రాక్ష తోటలున్నాయి, పొలాలున్నాయి, ఖర్జూరపు చెట్లున్నాయి– వీటిలో కొన్ని ఒంటిగా ఉంటాయి, మరికొన్ని జతగా ఉంటాయి;[10] అన్నింటినీ ఒకే నీరు జలసంపన్నం చేస్తుంది, కాని మేము రుచిలో ఒకదాన్ని శ్రేష్ఠమయినదిగా చేస్తాము, మరొకదాన్ని అల్పమయినదిగా చేస్తాము. ఈ విషయాలన్నింటిలో అనేక సూచనలున్నాయి, బుద్ధినుపయోగించే వారికి.[11]

వెనుకటి ఆయత్‌లలోనూ ఖగోళ జగత్తుకు సంబంధించిన నిదర్శనాల ద్వారా ఈ విషయాలనే నిరూపించడం జరిగింది. ఈ నిదర్శనాల నిరూపణలు సంక్షిప్తంగా ఇవి:

(1) ఖగోళ ఆకారాలతో భూగోళానికి గల సంబంధం, భూమితో సూర్యునికీ చంద్రునికీ గల సంబంధం; భువిలో అసంఖ్యాక సృష్టిరాశుల అవసరాలకు ఇందులోని పర్వతాలు, నదులతో సంబంధం తదితర విషయాలు స్పష్టంగా సాక్ష్యం పలికే విషయం కూడా అదే. వీటిని వేర్వేరు దేవుళ్ళూ పుట్టించలేదు, విభిన్న సాధికార దేవుళ్ళూ వాటిని నిర్వహించడం లేదు. ఒకవేళ ఇలాగే జరిగి ఉంటే వీటన్నింటి మధ్య పరస్పరం ఇంత ఔచిత్యం, సంతులనం, సామరస్యం, సమన్వయం ఏర్పడేవికావు, అవి నిరంతరాయంగా మనగలిగేవీ కావు. వేర్వేరు దేవుళ్ళు కలసి సకల విశ్వవ్యవస్థకు ఒకే సృష్టీ, ఒకే నిర్వహణ పథకాన్ని రచించడం ఎలా సాధ్యమయ్యేది? అందులో ప్రతి వస్తువూ– భూమి నుండి ఆకాశాల వరకు ఒకదానికొకటి సముచిత రీతిలో సమన్వయం పొందుతూ ఉండటం వాటి ఉచితానుచితాల మధ్య ఘర్షణ జరగకపోవడం ఎలా సంభవమయ్యేది?

(2) ఈ మహోన్నత భూగోళం అనంత అంతరిక్ష వాతావరణంలో ఎలాంటి ఆధారంలేకుండా స్థిరపడటం, దాని మీద ఇన్నిన్ని గొప్ప పర్వతాలు ఏర్పడటం, దాని ఉపరితలాన ఇలాంటి శక్తిమంతమయిన నదులు ప్రవహించడం, దాని ఒడిలో రకరకాల అసంఖ్యాక వృక్షరాశులు పుట్టి పెరగడం, నిరంతరంగా, నియమానుసారంగా ఆశ్చర్యజనకమయిన రేయింబవళ్ళ నిదర్శనాలు రూపొందడం – ఇవన్నీ వీటిని సృజించిన ఆ దైవం శక్తిసామర్థ్యాలకు సాక్ష్యాలు. ఇలాంటి సాధికార స్వామిని గురించి, ఆయన మనిషిని మరణించిన తరువాత మరోసారి జీవితాన్ని ప్రసాదించలేడని అనుకోవడం బుద్ధీ వివేకాలకు కాదు, తెలివి లేమికీ, జ్ఞానశూన్యతకు నిదర్శనం.

(3) భూమి నిర్మాణంలో, దాని మీద పర్వతాల ఏర్పాటులో, పర్వతాల నుండి నదుల ప్రవాహాన్ని ఏర్పరచడంలో, పళ్ళు ఫలాలలో ప్రతి దానిలోనూ రెండేసి విధాల పళ్ళు సృష్టించడంలో, రేయి తరువాత పగలూ, పగలు తరువాత రేయీ నియమాను సారం రెంటి రాకపోకలలో అగణ్యమయిన ఔచితీ విజ్ఞతలు, వివేచనా సిరులు ఉన్నాయి. అవి ఎలుగెత్తి సాక్ష్యమిస్తున్నాయి – ఈ సృష్టి పథక రచన చేసిన దేవుడు పరిణతి చెందిన మహా వివేకి అని. ఈ విషయాలన్నీ తెలుపుతున్నాయి – ఇదంతా సంకల్పశూన్యమయిన శక్తి ఏదో చేసిన నిర్వాకం కాదని, ఏదో ఆటలాడే వాని వేళాకోళ క్రీడా కాదని. వీటిలోని ఒక్కొక్క వస్తువులోనూ ఒక విజ్ఞుడి వివేచన, పరిణతి చెందిన విజ్ఞత గోచరిస్తాయి. ఇదంతా చూసిన తరువాత కేవలం ఒక తెలివిలేని వాడే ఊహిస్తాడు – భూమి మీద మానవుణ్ణి సృష్టించినవాడు, అతనికి ఈ హంగామాలన్నీ చేయగల అవకాశాలు కల్పించి అతన్ని ఇట్టే మట్టిలో మటుమాయం చేస్తాడని.

9. అంటే, నేలనంతటినీ ఆయన ఒకేలా సృష్టించలేదు. అందులో అనేక మండలాలు సృజించాడు. అవి ఒకదాని ప్రక్కన మరొకటి ఉన్నా రూపంలో, రంగులో, నిర్మాణంలో లక్షణాల్లో శక్తి సామర్థ్యాల్లో, ఉత్పాదనల్లో, రసాయనిక లేక ఖనిజ నిక్షేపాల్లో పరస్పరం ఎంతో భిన్నమయినవి. ఈ విభిన్న మండలాల ఉత్పాదనలు, వాటిలోని విభిన్న వైరుధ్యాలు ఎన్నో విజ్ఞతా

وَإِنْ تَعْجَبْ فَعَجَبٌ قَوْلُهُمْ أَإِذَا كُنَّا تُرَابًا أَإِنَّا لَفِي خَلْقٍ جَدِيدٍ ۗ أُولَٰئِكَ الَّذِينَ كَفَرُوا
بِرَبِّهِمْ ۖ وَأُولَٰئِكَ الْأَغْلَالُ فِي أَعْنَاقِهِمْ ۖ وَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٥﴾

5 ఇక మీరు ఆశ్చర్యపోవాలనే అనుకుంటే, "మనం మరణించి మట్టిగా మారిపోయిన తరువాత మళ్ళీ సరికొత్తగా సృష్టించబడతామా?" అని జనులు చెప్పే మాట మీద ఆశ్చర్యపడాలి. ఈ జనులే తమ ప్రభువు పట్ల తిరస్కారం చూపిన జనం;[12] ఈ జనులే కంఠాలలో ఫలకాలు వ్రేలాడుతున్న జనం.[13] వీరు నరకవాసులు, నరకంలోనే సదా ఉంటారు.

వివేచనల నిధులు కలిగి ఉన్నాయి, వాటిని లెక్కించడం కూడా సాధ్యం కాదు. ఇతర సృష్టితాలను అలా వదలి కేవలం ఒక్క మానవుని ప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకుంటే చాలు, ఊహించుకోవచ్చు – మానవుని వివిధ లక్ష్యాలు, అవసరాలూ, భూమిలోని ఈ వైవిధ్యాలు వీటి మధ్య ఎంతో సామంజస్యత, సామరస్యత, సానుకూలత కానవస్తాయని, వీటి కారణంగా మానవ నాగరికత పుష్పించి ఫలించడానికి లభించిన అవకాశాలు నిస్సందేహంగా ఒక వివేచనాపరుని ఆలోచన, బుద్ధిపూర్వక పథక రూపకల్పన, వివేకవంతమయిన సంకల్ప ఫలమేనని, దీన్నం తటినీ కేవలం ఒక యాదృచ్ఛిక ఘటనగా పేర్కొనేవారు బండబారిన మొండితనం కలవారేనని.

10. ఖర్జూరపు చెట్లల్లో కొన్నింటి వేరు నుండి ఒకే కాండం పుడుతుంది. మరికొన్నింటిలో ఒకే వేరు నుండి రెండు, రెంటికి మించి కాండాలు పుడుతాయి.

11. ఈ ఆయత్‌లో అల్లాహ్ ఏకత్వం, ఆయన శక్తి, ఔచిత్యాల సూచనలు చూపించడంతోపాటు మరో యదార్థం వైపునకు కూడా సూక్ష్మంగా దృష్టిని మరలించడం జరిగింది. అది, అల్లాహ్ ఈ విశ్వంలో ఎక్కడా సమత్వం సృష్టించలేదు అన్నది. ఒకే నేల అయినా దాని మండలాలు, తమ తమ రంగులు, రూపాలు, లక్షణాల రీత్యా వేరయినవి, ఒకే నేల ఒకే నీరు అయినప్పటికీ దీని ద్వారా విభిన్న రకాల ధాన్యాలు, ఫలాలు పుడుతున్నాయి. ఒకే చెట్టు, కాని దానికి పండే ఒక్కో ఫలం మరో ఫలానికి పోల్చినప్పుడు ఒకే మాదిరిగా ఉన్నప్పటికీ ఆకారంలో, ఘన రూపంలో, ఇతర ప్రత్యేకతల్లో వేరుగా ఉంటుంది. ఒకే వేరు నుండి రెండు వేర్వేరు కాండాలు వెలువడుతాయి. అందులో ప్రతి ఒక్కటీ తన ప్రత్యేకతలతో అలరారుతుంది. ఈ విషయాలను పరిశీలించిన వ్యక్తి, మానవ నైజాలలో, ప్రవృత్తుల్లో, స్వభావాలలో ఇన్ని వైవిధ్యాలుండటం చూసి ఎన్నటికీ ఆందోళన చెందదు. ఈ సూరాలోనే ముమ్ముందు ఇలా తెలుపడం జరిగింది. అల్లాహ్ కోరినట్లయితే మానవులనందరినీ ఒకేలా సృష్టించేవాడే కాని అల్లాహ్ ఈ విశ్వాన్ని సృష్టించిన ఔచితీ విజ్ఞతలు కోరేది సమత్వం కాదు, వైవిధ్యం, భిన్న వర్ణ సమాహారం. అందరినీ సమంగా రూపొందిస్తే ఈ మనుగడ తంతులోని హంగామా అంతా అర్థ రహితమయిపోయేది.

12. అంటే, వీరు పరలోకాన్ని తిరస్కరిస్తున్నారంటే నిజానికి దేవుణ్ణి, దేవుని శక్తిసామర్థ్యాలను, ఆయన ఔచితీ విజ్ఞతను తిరస్కరిస్తున్నారన్నమాట. వారు, మేము మట్టిలో కలసిపోయి మళ్ళీ పుట్టడం అన్నది అసాధ్యం అని మాత్రమే పలకడం లేదు, వారి ఈ మాటల్లో, వీరిని సృష్టించిన దైవం (దైవం మన్నించు గాక), పరాధీనుడు, శక్తిహీనుడు, బుద్ధిహీనుడు, జ్ఞానహీనుడు అనే భావం కూడా దాగి ఉంది.

13. కంఠంలో ఫలకం అన్నది ఖైదీ అనడానికి ఆనవాలు. వీరి మెడల్లో ఫలకాలుంటాయంటే భావం, వీరు తమ అజ్ఞానం, మంకుతనం, మనోకాంక్షలు, తాతముత్తాతల అంధానుకరణలకు ఖైదీలయి, దాసులయి పోయారన్న మాట, వీరు స్వతంత్రంగా ఆలోచన, చింతన చేయలేరు. వీరిని వీరి దురభిమానాలు బిగించి పట్టుకున్నాయి. వీరు పరలోకాన్ని విశ్వసించలేరు, నిజానికి దాన్ని విశ్వసించడం అత్యంత సమంజసమయింది; వీరు పరలోక తిరస్కారంపైన స్థిరంగా నిలబడ్డారు, నిజానికి వీరి ఈ వైఖరి ఆసాంతం అసంబద్ధమయింది.

وَيَسْتَعْجِلُوْنَكَ بِالسَّيِّئَةِ قَبْلَ الْحَسَنَةِ وَقَدْ خَلَتْ مِنْ قَبْلِهِمُ الْمَثُلٰتُ ؕ وَاِنَّ رَبَّكَ
لَذُوْ مَغْفِرَةٍ لِّلنَّاسِ عَلٰى ظُلْمِهِمْ ۚ وَاِنَّ رَبَّكَ لَشَدِيْدُ الْعِقَابِ ۝ وَيَقُوْلُ الَّذِيْنَ
كَفَرُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ؕ اِنَّمَآ اَنْتَ مُنْذِرٌ وَّلِكُلِّ قَوْمٍ هَادٍ ۝ ع

6 ఈ జనం మంచిని కోరే ముందు చెడు కొరకు తొందర పెడుతున్నారు,[14] నిజానికి వీరికి ముందు (ఈ వైఖరినవలంబించిన వారికి దేవుని శిక్ష పడి) గుణపాఠం గరిపే దృష్టాంతాలు ఎన్నో గతించాయి. యదార్థం ఏమిటంటే, జనులు ఎన్నో అత్యాచారాలు చేసినప్పటికీ నీ ప్రభువు వారి ఎడల చూపోపు వహిస్తాడు; నీ ప్రభువు కఠినంగా శిక్షించే వాడన్నది కూడా వాస్తవమే.

7 నీ మాటను నమ్మడానికి నిరాకరించిన ఈ జనులు, "ఈ వ్యక్తికి అతని ప్రభువు పంపిన ఏదయినా సూచన ఎందుకు అవతరించలేదు?"[15] అని అంటారు– నీవు కేవలం హెచ్చరించే వాడివి మాత్రమే, ప్రతి జాతికి ఒక మార్గదర్శకుడంటూ ఉన్నాడు.[16] ع 1

14. మక్కా తిరస్కారులు, ప్రవక్త మహనీయులతో ఇలా అనే వారు, "నీవు నిజంగానే దైవప్రవక్తవయినట్లయితే, మేము నిన్ను తిరస్కరించడాన్ని చూస్తూనే ఉన్నావు. మరలాంటప్పుడు నీవు మమ్మల్ని బెదిరిస్తున్న ఆ దైవిక శిక్ష మాపైన ఎందుకు వచ్చి పడదు? దాని రాకలో అనవసర జాప్యం ఎందుకు సంభవిస్తోంది?" ఒక్కోసారి వారు సవాలు విసిరేవారు, "దేవా మా లెక్కలు ఇప్పుడే తేల్చివేయి, ప్రళయం వరకు ఆపిపెట్టకు" (సాద్: 16) అనేవారు. మరొకప్పుడు, "దేవా! ముహమ్మద్ (స) అందజేసే మాటలు సత్యమయినవే అయినట్లయితే, నీవు పంపినవే అయితే, మాపైన ఆకాశం నుండి రాళ్ళు కురిపించు, లేదా మరేదయినా వ్యధాభరితమయిన శిక్షను అవతరింపజేయి" (అన్‌ఫాల్ : 32) అనేవారు. ప్రస్తుత ఆయత్‌లో తిరస్కారుల ఈ మాటకే బదులివ్వడం జరిగింది. ఈ అవివేకులు మంచికి ముందే చెడును కోరుకుంటున్నారు. అల్లాహ్ వారికి సర్దుకునేందుకు ఇచ్చే గడువును సద్వినియోగం చేసుకోవడానికి బదులు, ఈ గడువును సత్వరమే సమాప్తం చేయాలని, వీరి తిరుగుబాటు వైఖరికిగాను వీరిని వెంటనే పట్టుకోవాలని కోరుకుంటున్నారు.

15. సూచన అంటే వారి ఉద్దేశ్యం, మహనీయ ముహమ్మద్ (స) దైవసందేశహరులే అన్న గట్టి నమ్మకం కలిగించే సూచన అన్నది. వారు ఆయన మాటను దాని సత్యత ఆధారంగా విశ్వసించడానికి సిద్ధంగా లేరు. వారు ఆయన సచ్చరిత ద్వారా గుణపాఠం గ్రహించడానికి సిద్ధంగా లేరు. ఆయన బోధనల మూలంగా, ఆయన సహచరుల్లో రూపొందుతున్న మహత్తర నైతిక విప్లవం ద్వారానూ వారు ఎలాంటి నీతిని గ్రహించడానికి సిద్ధంగా లేరు. వారి బహుదైవారాధనా ప్రధానమయిన మతం లోనూ, వారి అజ్ఞాన పూర్వకమయిన మూఢాచారాలలోనూ కానవచ్చే తప్పులను విశదపరచడానికి దివ్యఖుర్ఆన్ అందజేస్తున్న సహేతుక ఆధారాలను పరిశీలించడానికీ వారు సిద్ధంగా లేరు. వీటినన్నింటినీ కాదని ఏదయినా మహిమ చూపాలని, దాని ఆధారంగా మహనీయ ముహమ్మద్ (స) దైవదౌత్యాన్ని పరిశీలించాలని వారు కోరుకుంటున్నారు.

16. ఇది వారి ఈ కోరికకు క్లుప్తమయిన సమాధానం. దీన్ని నేరుగా వారికి అందజేయడానికి బదులు అల్లాహ్ తన సందేశహరుని(స) సంబోధించి ఇచ్చాడు. దీని భావం ఏమిటంటే, ప్రవక్తా, నీవు వీరిని సంతృప్తపరచడానికి ఏ మహిమ చూపిస్తే బావుంటుందీ అన్న మీమాంసలో పడకు, ప్రతి ఒక్కరినీ సంతృప్తపరచడం నీ బాధ్యత కాదు. నీ పని, ఏమరుపాటుతో నిద్రాణమయి ఉన్న జనాన్ని మేల్కొలపడం, వారి తప్పుడు వైఖరి వల్ల కలిగే దుష్టపరిణామాన్ని గురించి హెచ్చరించడం. ఈ కార్యం మేము అన్ని కాలాల్లోనూ, అని జాతుల్లోనూ ఒక మార్గదర్శకుణ్ణి నియమించి వారి ద్వారా చేయించాము. ఇప్పుడు నీవూ ఈ సేవనే నిర్వహిస్తున్నావు. ఇక ఇష్టమయిన వారు

اَللّٰهُ يَعْلَمُ مَا تَحْمِلُ كُلُّ اُنْثٰى وَمَا تَغِيْضُ الْاَرْحَامُ وَمَا تَزْدَادُ ؕ وَكُلُّ شَيْءٍ عِنْدَهٗ
بِمِقْدَارٍ ۝ عٰلِمُ الْغَيْبِ وَ الشَّهَادَةِ الْكَبِيْرُ الْمُتَعَالِ ۝ سَوَآءٌ مِّنْكُمْ مَّنْ اَسَرَّ الْقَوْلَ
وَمَنْ جَهَرَ بِهٖ وَمَنْ هُوَ مُسْتَخْفٍ بِالَّيْلِ وَ سَارِبٌ بِالنَّهَارِ ۝ لَهٗ مُعَقِّبٰتٌ مِّنْۢ بَيْنِ يَدَيْهِ
وَ مِنْ خَلْفِهٖ يَحْفَظُوْنَهٗ مِنْ اَمْرِ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا يُغَيِّرُ مَا بِقَوْمٍ حَتّٰى يُغَيِّرُوْا مَا
بِاَنْفُسِهِمْ ؕ وَاِذَآ اَرَادَ اللّٰهُ بِقَوْمٍ سُوْٓءًا فَلَا مَرَدَّ لَهٗ ۚ وَمَا لَهُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّالٍ ۝

8 – 11 అల్లాహ్‌కు ఒక్కొక్క గర్భధారిణి కడుపు గురించి తెలుసు. అందులో రూపొందేది ఏదో కూడా ఆయనకు తెలిసిన విషయమే, అందులో జరిగే హెచ్చుతగ్గులను గురించి కూడా ఆయనకు ఎరుకే.[17] ప్రతిదానికీ ఆయన వద్ద ఒక పరిమాణం నిర్ణయమయి ఉంది. ఆయన గుప్తమయినదీ, వ్యక్తమయినదీ ప్రతిదాన్నీ ఎరిగినవాడు. ఆయన మహనీయుడు, ఎట్టి స్థితిలోనూ ఉన్నతంగానే ఉండేవాడు. మీలో ఎవరయినా సరే బిగ్గరగా మాట్లాడినా, మెల్లిగా పలికినా, మరెవరయినా రేచీకటిలో దాగి ఉన్నా, పగటి వెలుగులో నడుస్తూ ఉన్నా ఆయనకు అంతా సమానమే. ప్రతి వ్యక్తి వెంట ఆయన నియమించిన కావలివారు అతని వెనకా ముందు ఉంటున్నారు, వారు అల్లాహ్ ఆజ్ఞ మేరకు అతన్ని పరిరక్షిస్తూ ఉన్నారు.[18] యదార్థం ఏమిటంటే, ఒక జాతి స్వయంగా తనలోని గుణగణాలను మార్చుకోనంత వరకు అల్లాహ్ దాని స్థితిని ఎంతమాత్రం మార్చడు. మరి అల్లాహ్ ఒక జాతికి శాస్తి చెయ్యాలని నిర్ణయించుకుంటే, అప్పుడు ఎవరు తప్పించదలచినా అది తప్పుకోజాలదు, ఇంకా అల్లాహ్‌కు ప్రతిగా ఇలాంటి జాతికి ఎవరూ సహాయకుడూ మద్దతుదారుడూ కాజాలడు.[19]

కళ్ళు తెరచుకోవచ్చు, ఇష్టంలేని వారు ఏమరుపాటులోనే మ్రగ్గవచ్చు. ఈ క్లుప్తమయిన సమాధానమిచ్చి అల్లాహ్ వారి కోరికను వదలివేసి వారిని హెచ్చరిస్తున్నాడు, మీరు చీకటి రాజ్యంలో జీవించడంలేదు, ఇందులో ఏ బుద్ధిహీనుడి రాజ్యమూ కొనసాగడం లేదు. మీలోని ఒక్కొక్క వ్యక్తిని గురించి బాగా ఎరిగిన దైవాన్ని మీరు ఎదుర్కొంటున్నారు. మీరు మీ మాతృ గర్భాల్లో రూపు దాల్చుతున్నప్పటి నుంచి ఆయన మిమ్మల్ని ఎరిగినవాడు. జీవిత పర్యంతమూ మీరు చేసే ఒక్కొక్క కదలిక ఆయన దృష్టిలోనే ఉంది. ఆయన వద్ద మీ భాగ్యాల నిర్ణయం నిక్కచ్చిగా న్యాయబద్ధంగా జరుగుతుంది. ఆ నిర్ణయం మీ గుణగణాల ఆధారంగా జరుగుతుంది. భూమ్యాకాశాల్లో ఏ శక్తీ ఆయన నిర్ణయాల మీద ప్రభావం వేయజాలదు.

17. దీని భావం, మాతృగర్భాల్లో శిశువు అవయవాలు, దాని శక్తీ సామర్థ్యాలూ, అతని ప్రతిభా పాటవాలలో జరిగే హెచ్చు తగ్గులు అల్లాహ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతాయన్నది.

18. అంటే, కేవలం అల్లాహ్ ప్రతి వ్యక్తినీ సర్వావస్థల్లో ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నాడన్న వరకే విషయం పరిమితం కాదు. అతని కదలిక మెదలికలన్నింటి గురించి బాగా ఎరుగు. అంతేకాక దైవం నియమించిన పర్యవేక్షకులు కూడా ప్రతి వ్యక్తితోపాటు తోడుగా ఉంటున్నారు. అతని జీవిత కార్యకలాపాల భోగట్టా నంతటినీ భద్రపరుస్తూ ఉన్నారు. ఈ వాస్తవాన్ని తెలుపడంలో గల ఉద్దేశ్యం ఏమిటంటే, ఇలాంటి దేవుని దైవత్వంలో, తమను కళ్ళెంలేని గుర్రంలా భువిలో వదలివేయడం జరిగిందని, తాము తమ ఆచరణాపత్రం గురించి ఎవరికీ జవాబు చెప్పుకోవలసిన

هُوَ الَّذِيْ يُرِيْكُمُ الْبَرْقَ خَوْفًا وَّ طَمَعًا وَّ يُنْشِئُ السَّحَابَ الثِّقَالَ ﴿١٢﴾ وَيُسَبِّحُ
الرَّعْدُ بِحَمْدِهٖ وَالْمَلٰٓئِكَةُ مِنْ خِيْفَتِهٖ ۚ وَيُرْسِلُ الصَّوَاعِقَ فَيُصِيْبُ
بِهَا مَنْ يَّشَآءُ وَهُمْ يُجَادِلُوْنَ فِي اللّٰهِ ۚ وَهُوَ شَدِيْدُ الْمِحَالِ ﴿١٣﴾ لَهٗ دَعْوَةُ
الْحَقِّ ۭ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا يَسْتَجِيْبُوْنَ لَهُمْ بِشَيْءٍ اِلَّا كَبَاسِطِ
كَفَّيْهِ اِلَى الْمَاۗءِ لِيَبْلُغَ فَاهُ وَمَا هُوَ بِبَالِغِهٖ ۭ وَمَا دُعَاۗءُ الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿١٤﴾

12-13 ఆయనే మీ సమక్షంలో మెరుములు మెరిపిస్తాడు, వాటిని చూసి మీకు ఆందోళనలూ కలుగుతుంటాయి, ఆశలూ చిగురిస్తుంటాయి. ఆయనే నీరు నిండిన మబ్బులను లేపుకు వస్తాడు. మేఘగర్జన ఆయన స్తోత్ర కీర్తనంతోపాటు ఆయన పరిశుద్ధతనూ కొనియాడుతుంది,[20] మరి దైవదూతలు ఆయన భయోత్పాతం వల్ల వణుకుతూ ఆయన మహిమను స్మరిస్తూ ఉంటారు.[21] ఆయన ఉరిమే పిడుగుల్ని పంపుతాడు, మరి (తరచుగా) వాటిని సరిగ్గా జనం అల్లాహ్‌ను గురించి వాదులాడుకునేటటువంటి స్థితిలో తాను కోరిన వానిపై పడజేస్తాడు. వాస్తవంగా ఆయన ఎత్తుగడ బలవత్తరమయినది, తిరుగులేనిది.[22]

14-15 ఆయనకే మొరపెట్టుకోవడం ధర్మమయినది.[23] పోతే, ఆయన్ని కాదని వీరు మొరపెట్టుకునే ఇతర అస్తిత్వాలు ఏవయినా వీరి ప్రార్థనలకు ఏ సమాధానమూ ఇవ్వలేవు. వాటిని వేడుకోవడం, ఒక వ్యక్తి నీటి వైపునకు చేతులు చాపి అది తన నోటికి అందాలని అభ్యర్థించడం వంటిదే, వాస్తవంగా నీరు అతనికి అంద బోయేది కాదు. అంతే, తిరస్కారుల ప్రార్థనలు సయితం గురిలేని బాణం లాంటివే తప్ప మరేమీ కావు!

అవసరం లేదని భావిస్తూ జీవితం గడిపేవారు వాస్తవానికి తమకు జరగవలసిన శాస్తిని తామే ఆహ్వానించు కుంటున్నారని తెలుపడమే.

19. అంటే, ఈ అపోహలోనూ పడి ఉండకండి, ఎవరయినా పీరు, ఫకీరు, సాధు, సంతులు లేదా మునుపటి ఏ మహనీయుడో, లేదా ఏ జిన్నో, దైవదూతో బాగా శక్తిమంతుడు ఒకడున్నాడని, మీరు ఏమి చేసినా, అతను మీ అర్చనలు, మొక్కుబడులూ లంచంగా స్వీకరించి మిమ్మల్ని మీ దురాగతాల శిక్ష నుండి తప్పిస్తాడని మోసపోకండి అని భావం.

20. అంటే, మేఘాల గర్జన తెలిపేదేమిటీ? ఏ దైవమయితే ఈ గాలులు వీచేలా చేస్తున్నాడో, నీటి ఆవిర్లు లేపుతున్నాడో, గాఢమయిన మేఘాలు ప్రోగుచేస్తున్నాడో, ఈ ఉరుముల్ని వర్షానికి కారణంగా చేశాడో, తద్వారా భూమిపైని సృష్టిరాశుల కొరకు నీటిని అందజేసే ఏర్పాటు చేశాడో ఆయన పరిశుద్ధుడూ పవిత్రుడు. ఆయన తన సృష్టిక్రియలో, వివేచనలో పరిపూర్ణుడు, తన లక్షణాలలో లోపరహితుడు, తన దైవత్వంలో భాగస్వామ్యం లేనివాడు. పశువుల్లా వినేవారయితే ఈ మేఘాల్లో కేవలం గర్జన ధ్వనులే వింటారు. కాని ఆలోచించే వీనులున్న వారు మేఘాల నోట దేవుని ఏకత్వపు ఈ ప్రకటనా వింటారు.

21. దైవదూతలు దేవుని వైభవోన్నత ప్రభావానికి కంపించడం, ఆయన పరిశుద్ధతను కొనియాడటం వంటి ప్రస్తావన ఇక్కడ ప్రత్యేకంగా జరగడానికి కారణం, బహుదైవారాధకులు అన్ని కాలాల్లోనూ దైవదూతల్ని దేవతలుగా ఆరాధ్యులుగా భావిస్తూ వచ్చారు, వారి అభిప్రాయంలో దైవదూతలు అల్లాహ్‌తోపాటు ఆయన దైవత్వంలో భాగస్వాములు. ఈ తప్పుడు భావనను ఖండించడానికి, వారు దేవుని ప్రభుసత్తాలో భాగస్వాములు కారని,

وَلِلّٰهِ يَسْجُدُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ طَوْعًا وَّ كَرْهًا وَّ ظِلٰلُهُمْ بِالْغُدُوِّ وَ
الْاٰصَالِ ﴿١٥﴾ قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قُلِ اللّٰهُ ؕ قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖۤ
اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ؕ قُلْ هَلْ يَسْتَوِي الْاَعْمٰى وَالْبَصِيْرُ ۙ
اَمْ هَلْ تَسْتَوِي الظُّلُمٰتُ وَالنُّوْرُ ۚ اَمْ جَعَلُوْا لِلّٰهِ شُرَكَآءَ خَلَقُوْا كَخَلْقِهٖ
فَتَشَابَهَ الْخَلْقُ عَلَيْهِمْ ؕ قُلِ اللّٰهُ خَالِقُ كُلِّ شَيْءٍ وَّهُوَ الْوَاحِدُ الْقَهَّارُ ﴿١٦﴾

ఆ ఒక్క అల్లాహ్‌కు మాత్రమే భూమ్యాకాశాల్లోని ప్రతిదీ ఇష్టంగానో అయిష్టంగానో సజ్దా చేస్తూ ఉంటుంది.[24] సమస్త వస్తువుల నీడలు ఉదయం, సాయంత్రం ఆయన సమక్షంలో వినమ్రమవుతూ ఉంటాయి.[25]

16 వీరిని అడుగు, భూమీ ఆకాశాల ప్రభువు ఎవరు అని– చెప్పు అల్లాహ్.[26] ఇక వారికి చెప్పు, యదార్థం ఇదే అయినప్పుడు మీరు ఆయన్ని కాదని, స్వయంగా తమకూ ఎటువంటి లాభనష్టాలను చేకూర్చుకునే అధికారం లేని ఆరాధ్యులను మీ కార్యవిధాతలుగా ఏర్పరచుకున్నారా? చెప్పు, ఎక్కడయినా గుడ్డివాడూ కళ్ళున్నవాడూ సమానమవుతారా?[27] వెలుగు, చీకట్లు సమానమవుతాయా?[28] మరి అలా కానప్పుడు వీరు ఏర్పరచుకున్న సహవర్తులు కూడా అల్లాహ్ వలెనే ఏమయినా సృష్టించాయా, ఆ కారణంగా సృష్టిక్రియ వ్యవహారం వీరికి అనుమానాస్పదంగా రూపొందడానికి?[29]– చెప్పు, ప్రతి వస్తువును సృష్టించినవాడు కేవలం అల్లాహ్ మాత్రమే, ఆయన ఒకే ఒక్కడు, అందరిపైనా ఆధిక్యత గలవాడు![30]

దానికి బదులుగా విధేయులయిన దాసులని, తమ ప్రభు మహోజ్వల వైభవోన్నతులకు కంపించి ఆయన పరిశుద్ధతను కొనియాడుతూ ఉంటారని తెలుపడం జరిగింది.

22. అంటే, ఆయన వద్ద అసంఖ్యాకమయిన ఆయుధాలున్నాయి; ఆయన ఎప్పుడు తలచుకుంటే అప్పుడే, ఎవరికి వ్యతిరేకంగా అనుకుంటే వారిపైకే, ఏ ఆయుధాన్ని అనుకుంటే దాన్నే వినియోగించగలడు. ఆయన దాన్ని ఎవరిపైనయినా వినియోగిస్తే వినియోగించే విధానం వల్ల, దెబ్బపడడానికి క్షణం ముందు కూడా అతనికి ఎటునుంచి ఎప్పుడు దెబ్బపడుతుందో తెలిసిరాదు. ఇలాంటి శక్తిమంతుడయిన దైవం పట్ల ఆలోచనారహితంగా తప్పుడు మాటలు పలికేవారిని గురించి వారు బుద్ధిమంతులని ఎవరనగలరు?

23. పిలువడం అంటే తమ అవసరాలను తీర్చడానికి సహాయం కొరకు పిలువడం అన్నమాట. భావం ఏమిటంటే, అవసరాలు తీర్చే, ఆపదల్లో ఆదుకునే అన్ని అధికారాలు ఆయన చేతుల్లోనే ఉన్నాయి. అందువల్ల ఆయన్నే అర్థించడం, ఆయన్నే వేడుకోవడం ధర్మబద్ధం అన్నమాట.

24. 'సజ్దా' అంటే విధేయతతో వినమ్రుడవడం, ఆదేశపాలన, ఆజ్ఞాపాలనలో తలవంచడం అని భావం. భూమ్యాకాశాల్లోని ప్రతి ఒక్క సృష్టితమూ అల్లాహ్ ఆజ్ఞాపాలన చేస్తున్న భావంలో ఆయనకు సజ్దా చేస్తున్నదన్నమాట. అది ఆయన అభీష్టాన్ని ఇసుమంతయినా వ్యతిరేకించజాలదు. విశ్వాసి ఆయన ముందు ఇష్టపూర్వకంగా వినమ్రుడయితే తిరస్కారి గత్యంతరంలేక వినమ్రుడవవలసి వస్తుంది. ఎందుకంటే దేవుని ప్రకృతి ధర్మాన్ని అధిగమించడం అతని తరమూ కాదు.

25. నీడలు సజ్దా చేస్తున్నాయంటే, పదార్థాల నీడలు ఉదయం, సాయంత్రం, పడమరకు, తూర్పుకు పడటం, అవన్నీ ఒక శక్తి ఆదేశానికి విధేయమయి ఉన్నాయనడానికి, ఒకరి నియమానికి నిబద్ధమయి ఉన్నాయనడానికి ప్రతీకలు.

26. ఇక్కడ ఒక విషయం విశదమవడం అవసరం. ఆ జనులు స్వయంగా భూమ్యాకాశాల ప్రభువు అల్లాహ్ అని ఒప్పుకునేవారు. ఈ ప్రశ్నకు సమాధానంగా తిరస్కారాన్ని వెలిబుచ్చడం వారివల్ల కాదు. ఎందుకంటే ఇలా తిరస్కరించడం స్వయంగా వారి విశ్వాసానికి వ్యతిరేకం. కాని ప్రవక్త మహనీయులు (స) అడిగినప్పుడు వారు అంగీకరించినట్లు సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఎందుకంటే దాన్ని ఒప్పుకుంటే దేవుని ఏకత్వాన్ని అంగీకరించడం తప్పనిసరి అవుతుంది, బహుదైవా రాధనకు ఎలాంటి సమంజసమయిన ఆధారం మిగులదు. అందువల్ల తమ అభిప్రాయంలోని బలహీనతను గ్రహించి వారు ఈ ప్రశ్నకు సమాధానంగా మౌనమే వహిస్తున్నారు. ఈ కారణంగానే దివ్య ఖుర్ఆన్‌లో అనేకచోట్ల అల్లాహ్ తన ప్రవక్త (స)ను సంబోధించి, భూమ్యాకాశాల కర్త ఎవరో, విశ్వవ్యవస్థకు ప్రభువు ఎవరో, మీకు జీవికనిచ్చే వాడెవడో, వారిని అడగమని అంటున్నాడు. తిరిగి, 'అల్లాహ్' అని సమాధానం చెప్పు అంటూ స్వయంగా ప్రవక్తనే ఆదేశిస్తున్నాడు. ఆ తరువాత ఆయన ఇలా తర్కిస్తున్నాడు, ఈ కార్యాలన్నీ అల్లాహ్ చేస్తున్నట్లయితే ఇక మీ ఈ ఆరాధ్యులంతా ఎవరు?

27. గుడ్డివాడంటే ఉద్దేశ్యం, తన ముందు విశ్వంలో ఎల్లెడలా దేవుని ఏకత్వపు నిదర్శనాలు, నిరూపణలు వ్యాపించి ఉన్నా దేన్నీ గమనించనివాడు. కళ్ళున్నవాడంటే ఉద్దేశ్యం, తనకు విశ్వంలోని అణువణువులోను, ఒక్కొక్క ఆకులోనూ, పూరేకులోనూ విశ్వప్రభువు జ్ఞాన సంపుటాలు తెరచుకున్నట్టు గ్రహించేవాడు. అల్లాహ్ వేసే ఈ ప్రశ్నకు భావమేమిటంటే, బుద్ధిలేని అంధులారా, మీకు ఏదీ కానరాకపోతే దృష్టి విహితమయిన నేత్రాలున్న వాడు తన కళ్ళు పొడచుకోవాలా? యదార్థాన్ని ప్రస్ఫుటంగా కానగలుగుతున్న వ్యక్తి కళ్ళున్న కబోదులయిన మీలా ఎదురు దెబ్బలు తింటూ తిరగాలా?

28. 'వెలుగు' అంటే ప్రవక్త మహనీయులు (స), ఆయన అనుయాయులకు సంప్రాప్తమయిన సత్యజ్ఞాన కాంతి అని భావం. చీకట్లు అంటే అజ్ఞానపు చీకట్లు. వాటిలోనే తిరస్కారులు తచ్చాడుతున్నారు. ఈ ప్రశ్నకు భావం, కాంతి ప్రాప్తించిన వ్యక్తి తన జ్యోతిని ఆర్పేసి చీకట్లలో తచ్చాడటానికి ఎందుకు అంగీకరిస్తాడు? నీవు కాంతిని గుర్తించి దాని విలువను తెలుసుకోకపోతే పోనీ కాని దాన్ని పొందిన వ్యక్తి, కాంతీ అంధకారాల వ్యత్యాసాన్ని గ్రహించిన వ్యక్తి, పగటి వెలుగులో రుజుమార్గాన్ని చక్కగా చూస్తున్న వ్యక్తి, వెలుగును కాదని చీకట్లలో తచ్చాడటానికి ఎందుకు సమాయత్తమవుతాడు?

29. ఈ ప్రశ్నకు భావం, ప్రపంచంలో కొన్ని వస్తువులు దైవం సృష్టించినవీ మరికొన్ని ఇతరులు సృష్టించినవీ ఉన్నట్లయితే, దైవం సృష్టించినవేవో, ఇతరులు సృష్టించినవేవో తెలుసుకోవడం కష్టమయినట్లయితే, అలాంటి పరిస్థితుల్లో బహుదైవారాధనకు సహేతుకమయిన ఆధారం ఏదయినా ప్రాప్తం అయ్యేదేమో. కాని బహుదైవారాధకులే స్వయంగా తమ ఆరాధ్యులలో ఏ ఒక్కరు ఒక్క గడ్డిపోచ అయినా, ఒక్క రోమమయినా సృష్టించలేరని నమ్ముతున్నప్పుడు, సృష్టిక్రియలో ఈ బూటకపు దేవుళ్ళ భాగం ఏమాత్రం లేదని స్వయంగా వీరే ఒప్పుకుంటున్నప్పుడు ఈ బూటకపు ఆరాధ్యులు సృష్టికర్త అధికారాల్లో, ఆయన హక్కుల్లో ఏ కారణం వల్ల భాగస్వాములుగా ఎంచబడుతున్నారు?

30. మూలంలో قَهَّار 'కహ్హార్' అనే పదం ప్రయోగించబడింది. దీని అర్థం, "తన శక్తి ఆధారంగా అన్నింటిపైనా అధికారాన్ని చెలాయిస్తున్న, అన్నింటినీ లోబరచుకున్న అస్తిత్వం" అన్నది. "అల్లాహ్ మాత్రమే సకల వస్తువుల సృష్టికర్త" అన్న మాట బహుదైవారాధకులు తామయి ఒప్పుకున్న యదార్థం; దాన్ని వారెన్నడూ తిరస్కరించలేదు. "ఆయన ఒకే ఒక్కడు, ఆధిక్యతగల వాడు" అన్నమాట ఈ అంగీకృత యదార్థానికి అనివార్య పరిణామఫలం. మొదటి యదార్థాన్ని అంగీకరించిన తరువాత దీన్ని తిరస్కరించడం, బుద్ధిగల వారెవరికీ సాధ్యపడని విషయం. ఎందువల్ల నంటే, ప్రతి వస్తువునూ సృష్టించినవాడు నిర్ద్వంద్వంగా ఒకే ఒక్కడు, అనన్యుడు. ఇతర వస్తువు ఏదయినా అది ఆయన సృష్టించినదే. అలాంటప్పుడు ఒక సృష్టితమయిన వస్తువు తన కర్త అస్తిత్వంలో, లేదా దాని గుణగణాలు, అధికారాలు, హక్కుల్లో భాగస్వామి ఎలా కాగలదు? అదే విధంగా ఆ కర్త అన్నింటా ఆధిక్యతగలవాడు కూడా. ఎందుకంటే, సృష్టితాలు తమ కర్తకు లోబడి ఉండటం అన్నది ఖచ్చితంగా సృష్టితాలన్న భావనలోనే అంతర్భాగమయిన అంశం. సంపూర్ణ ఆధిక్యత కర్తకు లేకపోయినట్లయితే ఆయన సృష్టించడం ఎలా సాధ్యం? కాగా ఒక వ్యక్తి అల్లాహ్‌ను సృష్టికర్తగా నమ్మితే అతను ఈ రెండు స్పష్టమయిన సహేతుకమయిన, తార్కిక పరిణామాలను తిరస్కరించడం సాధ్యం కాదు. ఆ తరువాత ఒక వ్యక్తి సృష్టికర్తను కాదని సృష్టితాల దాస్యం చేయడం, లోబరచుకున్న వాణ్ణి వదలి లోబడినవాటిని ఆపదలో ఆదుకునేందుకు పిలువడం పూర్తిగా నిర్హేతుకమయిన మాట.

أَنْزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَسَالَتْ أَوْدِيَةٌ بِقَدَرِهَا فَاحْتَمَلَ السَّيْلُ زَبَدًا رَّابِيًا ۚ
وَمِمَّا يُوقِدُونَ عَلَيْهِ فِي النَّارِ ابْتِغَاءَ حِلْيَةٍ أَوْ مَتَاعٍ زَبَدٌ مِّثْلُهُ ۚ كَذَٰلِكَ
يَضْرِبُ اللَّهُ الْحَقَّ وَالْبَاطِلَ ۚ فَأَمَّا الزَّبَدُ فَيَذْهَبُ جُفَاءً ۖ وَأَمَّا مَا يَنفَعُ النَّاسَ
فَيَمْكُثُ فِي الْأَرْضِ ۚ كَذَٰلِكَ يَضْرِبُ اللَّهُ الْأَمْثَالَ ﴿١٧﴾ لِلَّذِينَ اسْتَجَابُوا لِرَبِّهِمُ
الْحُسْنَىٰ ۖ وَالَّذِينَ لَمْ يَسْتَجِيبُوا لَهُ لَوْ أَنَّ لَهُم مَّا فِي الْأَرْضِ جَمِيعًا وَمِثْلَهُ مَعَهُ
لَافْتَدَوْا بِهِ ۚ أُولَٰئِكَ لَهُمْ سُوءُ الْحِسَابِ ۖ وَمَأْوَاهُمْ جَهَنَّمُ ۚ وَبِئْسَ الْمِهَادُ ﴿١٨﴾

17 అల్లాహ్ ఆకాశాన్నుండి నీటిని కురిపించాడు, ప్రతి నది, కాలువ దాని శక్తిమేరకు దాన్ని మోసుకుని ప్రవహించాయి; బాగా వరదలు పారినప్పుడు ఉపరితలాన నురుగులు వెలిశాయి;[31] ఇలాగే నురుగులు పుడుతాయి– ఆభరణాలు, పాత్రలు చేయడానికి జనులు లోహాలను కరిగించినప్పుడు.[32] ఈ ఉదాహరణ ద్వారానే అల్లాహ్ సత్యాసత్యాల వ్యవహారాన్ని విశదపరుస్తున్నాడు; నురుగు ఎగిరిపోతుంది, మానవులకు ప్రయోజనకరమయినది నేలపైన నిలిచిపోతుంది. ఈ విధంగా అల్లాహ్ ఉపమానాల ద్వారా తన మాటను బోధపరుస్తాడు.

18 ఎవరయితే తమ ప్రభు ఆహ్వానాన్ని స్వీకరించారో వారికి శుభాలే జరుగుతాయి, మరెవరయితే దాన్ని స్వీకరించలేదో వారు భువిలోని సమస్త సిరులకు స్వాములయినా, అదనంగా మరీ అంతగానే సంపాదించుకున్నా వారు దేవుని పట్టునుండి తప్పించుకునేందుకు ఆ మొత్తాన్నీ పరిహారంగా ఇచ్చివేయ డానికి సిద్ధపడతారు.[33] మాచెడ్డగా ఎవరి లెక్కలు చూడబడతాయో ఆ జనం వీరే,[34] వీరి ఆవాసం నరకం, మరీ హేయమయిన ఆవాసం. ع 2

31. ఈ ఉపమానంలో దైవప్రవక్త (స)కు వహీ ద్వారా అందజేయబడిన జ్ఞానాన్ని ఆకాశపు వర్షంతో పోల్చడం జరిగింది. విశ్వసించే వారయిన సద్వృత్తిగల వారిని నదులు, కాలువలుగా పేర్కొనడం జరిగింది. అవి తమ తమ యోగ్యతలననుసరించి కారుణ్యవర్షం నింపుకుని ముందుకుసాగుతాయి. ఈ ఉద్యమానికి వ్యతిరేకంగా తిరస్కారులూ విరోధులూ నెలకొల్పిన హంగామాను, గందరగోళాన్ని, వరద ఉపరితలాన ఎగురుతూ గంతులు వేసే నురుగు, గడ్డిపోచలతో పోల్చడం జరిగింది.

32. అంటే, కొలిమి రగిలించేది నికార్సయిన లోహాన్ని కాల్చి ఉపయోగకరంగా మలచడానికి. కాని ఈ పని ఎప్పుడు చేసినా, మాలిన్యాలు, కాలుష్యాలు సయితం తప్పక పైకి ఉబికి వస్తాయి, ఎంతో వైభవంగా సుళ్లు తిరుగుతూ ఉంటాయి. కాస్సేపటి వరకు ఉపరితలాన కేవలం అవే కానవస్తూ ఉంటాయి.

33. అంటే, అప్పుడు తమకు దాపురించే ఆపద నుండి తమ ప్రాణాలను కాపాడుకోవడానికి వారు, ప్రపంచం, ప్రపంచంలోని సకల సంపదలూ ఇచ్చివేయడానికి వెనుకాడరు.

34. మాచెడ్డ లెక్కచూడటం, లేదా కఠినమయిన లెక్క చూడటం అంటే భావం, మనిషి చేసిన ఏ పొరపాటునూ, ఏ తప్పునూ క్షమించకపోవడం అన్నమాట, అతను చేసిన ఏ అపరాధాన్నీ వదలడం జరగదన్నమాట.

దివ్యఖుర్ఆన్ ద్వారా మనకు తెలిసేదాన్నిబట్టి అల్లాహ్ ఇలాంటి

أَفَمَن يَعْلَمُ أَنَّمَا أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ الْحَقُّ كَمَنْ هُوَ أَعْمَىٰ ۚ إِنَّمَا
يَتَذَكَّرُ أُولُو الْأَلْبَابِ ﴿٢٠﴾ الَّذِينَ يُوفُونَ بِعَهْدِ اللَّهِ وَلَا يَنقُضُونَ الْمِيثَاقَ ﴿٢١﴾

19-25 ఇది ఏమయినా సాధ్యమయ్యే విషయమేనా- నీ ప్రభువు నీకు అవతరింపజేసిన ఈ గ్రంథాన్ని సత్యమయినదిగా ఎరిగిన వ్యక్తీ, మరి ఈ యదార్థం పట్ల అంధుడయిన వ్యక్తీ, ఉభయులూ సమానమవడం సాధ్యమేనా?[35] బుద్ధికుశలత గలవారే హితోపదేశాన్ని స్వీకరిస్తారు.[36] ఆచరణ రీత్యా వారు, అల్లాహ్‌కు చేసిన ప్రమాణాన్ని నెరవేర్చేవారు, వారు పటిష్ఠపరచిన ప్రమాణబంధాన్ని భంగపరచని వారు.[37]

లెక్క చూడటం అన్నది, ప్రపంచంలో అల్లాహ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి జీవించిన వారి విషయంలోనే చేస్తాడు. దీనికి భిన్నంగా దైవం ఎడల భక్తిపూర్వకంగా జీవించి, ఆయనకు విధేయులుగా గడిపిన వారి విషయంలో "సులభతరమయిన లెక్క" లేదా తేలికపాటి లెక్క చూడటం జరుగుతుంది. వారి సేవలకు సదృశంగా వారి తప్పిదాలను మన్నించడం జరుగుతుంది. వారి నడవడి మొత్తానగల మేలును దృష్టిలో ఉంచుకుని వారి పొరపాట్లు చాలా వాటి పట్ల చూపోపు వహించడం జరుగుతుంది.

ఈ విషయాన్ని, అబూ దావూద్‌లోని హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖించిన హదీసు మరింతగా విశదీకరిస్తుంది. హజ్రత్ ఆయిషా (ర) ప్రవక్తతో అన్నట్లు ఉల్లేఖించారు, 'దైవప్రవక్తా, నా దృష్టిలో దైవగ్రంథంలోని అత్యంత భయంకరమయిన ఆయత్, "ఏ వ్యక్తి ఏ చెడును చేస్తాడో దానికి అతను శిక్ష పొందుతాడు" అన్నది. దానికి ప్రవక్త మహనీయులు (స) 'ఆయిషా, నీకు తెలియదా, దేవుని విధేయుడయిన దాసునికి ప్రపంచంలో ఏ కష్టం కలిగినా, కడకు అతనికి ఒక ముల్లు గుచ్చుకున్నా, అల్లాహ్ దాన్ని అతని ఒక తప్పిదానికి శిక్షగా నిర్ణయించి ప్రపంచంలోనే అతని లెక్కను సమానం చేసివేస్తాడు. పరలోకంలో ఎవరి లెక్క అడగబడుతుందో అతను శిక్ష పొందితీరుతాడు' అని సెలవిచ్చారు. హజ్రత్ ఆయిషా ఇలా విన్నవించుకున్నారు, 'అలాంటప్పుడు, "ఎవరి ఆచరణా పత్రం అతని కుడిచేతికి ఇవ్వబడుతుందో అతని విషయంలో తేలికపాటి లెక్కచూడటం జరుగుతుంది" అని దైవం నుడివిన దానికి భావమేమిటీ?' ప్రవక్తశ్రీ (స) ఇలా సమాధానమిచ్చారు, 'దీని భావం అక్కడ ప్రస్తావించబడటం అన్నది (అంటే అతని మంచితోపాటు చెడు కూడా దైవం సమక్షంలో తప్పక ప్రస్తుతపరచబడతాయి). కాని ఎవరినయితే లెక్క అడగటం జరుగుతుందో అతను ఇక చచ్చినట్లే.'

దీని ఉదాహరణ, ఒక వ్యక్తి తనకు విధేయుడు, నమ్మకస్తుడు అయిన సేవకుడు చేసిన చిన్న చిన్న తప్పిదాలను ఎప్పుడూ గట్టిగా పట్టించుకోడు. పైగా అతని పెద్ద పెద్ద అపరాధాలను సయితం అతని సేవల దృష్ట్యా క్షమించివేస్తాడు. కాని ఒక సేవకుని నమ్మక ద్రోహం, అవినీతి రుజువయిపోతే అతను చేసిన ఏ సేవనూ ఖాతరుచేయడం జరగదు. అతను చేసిన పెద్ద, చిన్న తప్పులన్నీ పరిగణనలోకి వస్తాయి.

35. అంటే, ప్రపంచంలోనూ వారిరువురి వైఖరి ఒకటి కాజాలదు, పరలోకంలో వారి పరిణామమూ ఒకటి కాజాలదు.

36. అంటే, దైవం పంపిన ఈ బోధనను, దైవప్రవక్త ఇచ్చే ఈ పిలుపును స్వీకరించేవారు బుద్ధిలేని కబోదులుకారు, బుద్ధీ వివేకాలు గల జాగృత మనస్కులు. ప్రపంచంలో వీరి శీలస్వభావాల తీరుతెన్నులు, పరలోకంలో వీరి పరిణామం ఎలా ఉంటాయో తరువాతి ఆయత్‌లలో అభివర్ణించడం జరిగింది.

37. దీని ఉద్దేశ్యం, అల్లాహ్ సృష్టి ప్రారంభంలో మానవులందరి చేత చేయించిన ఆది ప్రమాణం. అప్పుడు మానవులంతా దైవానికి దాస్యం చేస్తామని మాటిచ్చారు (వివరణకు ఆరాఫ్ సూరా పాద సూచికలు 134, 135 చూడండి). ఈ ప్రమాణం ప్రతి మానవుని చేత చేయించడం జరిగింది. ఇది ప్రతి మానవుని ప్రకృతిలో నిబిడీకృతమయి ఉంది. మనిషి దైవసృష్టి వల్ల ఉనికిలోకి వచ్చి, ఆయన పరిపోషక సత్తా వల్ల పోషింపబడినప్పుడే అది ధ్రువపడుతుంది. దైవం ప్రసాదించిన జీవిక ద్వారా పోషణ జరగటం, ఆయన సృష్టించిన పదార్థాలనుపయోగించడం, ఆయన అనుగ్రహించిన శక్తులను వినియోగించడం ఇత్యాది విషయాలు

وَالَّذِيْنَ يَصِلُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيَخْشَوْنَ رَبَّهُمْ وَيَخَافُوْنَ سُوْٓءَ الْحِسَابِ ﴿٢١﴾

وَالَّذِيْنَ صَبَرُوا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِمْ وَاَقَامُوا الصَّلٰوةَ وَاَنْفَقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً

وَّيَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ اُولٰٓئِكَ لَهُمْ عُقْبَى الدَّارِ ﴿٢٢﴾ جَنّٰتُ عَدْنٍ يَّدْخُلُوْنَهَا وَمَنْ

صَلَحَ مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ وَالْمَلٰٓئِكَةُ يَدْخُلُوْنَ عَلَيْهِمْ مِّنْ كُلِّ بَابٍ ﴿٢٣﴾

తమ వైఖరి రీత్యా వారు అల్లాహ్ ఏ ఏ సంబంధాలను కొనసాగించమని ఆదేశించాడో[38] వాటిని సుస్థిరంగా కొనసాగిస్తారు, తమ ప్రభువుకు భయపడతారు, తమ ఎడల మరీ కఠినంగా లెక్క చూడబడు తుందో ఏమోనని భయపడుతూ ఉంటారు. తమ ప్రభు ప్రసన్నత బడయటానికి వారు, సహన స్థయిర్యాల విధానాన్ని అవలంబిస్తారు.[39] నమాజ్‌ని స్థాపిస్తారు, మేము ప్రసాదించిన సంపద నుండి గోప్యంగానూ, బహిర్గతంగానూ ఖర్చుపెడతారు, చెడును మంచి ద్వారా నివారిస్తారు.[40] పరలోక గృహం ప్రాప్తమయ్యేది వీరికే, అంటే వారి శాశ్వత నివాస స్థలాలయ్యే తోటలు. వారు స్వయంగానూ వాటిలో ప్రవేశిస్తారు, వారి తాతముత్తాతలు, వారి భార్యలు, వారి సంతానాలలో ఎవరెవరయితే సదాచారులో వారు కూడా వారితోపాటు అక్కడికి వెడతారు. దైవదూతలు అన్ని వైపుల నుంచి వారి స్వాగతానికి వస్తారు,

వాటంతట అవే మానవుణ్ణి దైవంతో ఒక దాస్యపు ఒప్పందంలో బంధిస్తాయి. చేతనగలవాడు, కృతజ్ఞతాశీలుడు, విశ్వసనీయు డయిన ఏ మనిషీ దాన్ని భంగపరిచే సాహసం చేయలేడు. అయితే అతనికి తెలియకుండా పొరపాటుగా ఎప్పుడయినా ఏదయినా తప్పు అతనిచేత జరగటం అన్నది వేరే విషయం.

38. అంటే, మానవుని సామూహిక జీవితంలో శుభసాఫల్యాలకు ఆధారభూతమయిన సకల సామాజిక, నాగరిక సంబంధాల సువ్యవస్థ అన్నమాట.

39. అంటే, తమ కాంక్షల్ని అదుపులో ఉంచుకుంటారు, తమ భావోద్రేకాలను, మనోప్రవృత్తులను పరిమితులలో పెడతారు, దేవుని అవిధేయత వల్ల ఏ ఏ ప్రయోజనాలూ రుచులు ఆశ గొలుపుతాయో వాటిని చూసి జారిపోరు. దైవ విధేయతలో ఏ ఏ నష్టాలు, కష్టాలు సంభవించే సంశయముంటుందో వాటిని సహిస్తూ భరిస్తూ ఉంటారు. ఈ విధంగా విశ్వాసి జీవితమంతా సహనమయ జీవనం. అతను దైవ ప్రసన్నత ఆశతో, పరలోకపు సుస్థిర ఫలితాల నమ్మకంతో ఇహలోకంలో మనోనిగ్రహాన్ని పాటిస్తాడు. పాపకార్యం వైపునకు మనస్సు చూపే ప్రతి ప్రేరణను సహనంతో, స్థిరచిత్తంతో ఎదుర్కొంటాడు.

40. అంటే, వారు చెడుకు ప్రతిగా చెడునుకాదు, మంచిని చేసి చూపుతారు. వారు దౌష్ట్యాన్ని దౌష్ట్యంతో కాదు శిష్ట వ్యవహారం తోనే ఎదుర్కొంటారు. ఒకరు వారి ఎడల ఎంతగా అన్యాయం చేసినా బదులుగా వారు అన్యాయాన్ని కాదు న్యాయాన్ని కనబరు స్తారు. వారికి వ్యతిరేకంగా ఒకరు ఎంతగా అబద్ధాలు పలికినా వారు మాత్రం ప్రతిగా సత్యమే పలుకుతారు. వారి పట్ల ఎవరు ఎంత ద్రోహం చేసినా వారు మటుకు నిజాయితీతోనే వ్యవహరి స్తారు. ఇదే భావాన్ని ప్రవక్తశ్రీ (స) బోధించిన హదీసు తెలుపు తుంది:

> మీరు మీ వైఖరిని జనుల వైఖరికనుగుణంగా రూపొందిం చుకోకండి. జనం మేలు చేస్తే మేమూ మేలు చేస్తామని, జనం అన్యాయం చేస్తే మేమూ అన్యాయం చేస్తామని అనడం సరయినది కాదు. మీరు మీ మనస్సును ఒక నియమానికి కట్టుబడి ఉండేలా చేసుకోండి. జనం మీ పట్ల సద్వర్తన చూపితే మీరూ మంచిగా ప్రవర్తించండి. జనం మీ పట్ల దుర్వర్తన కనబరిస్తే మీరు మటుకు దౌర్జన్యానికి పాల్పడకండి.

ఇదే అర్థంలో ప్రవక్తశ్రీ తెలిపిన మరో హదీసూ ఉంది. అందులో దైవప్రవక్త (స) తనకు తన ప్రభువు తొమ్మిది (9) విషయాల

سَلٰمٌ عَلَيْكُمْ بِمَا صَبَرْتُمْ فَنِعْمَ عُقْبَى الدَّارِ ﴿٢٤﴾ وَالَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْ
بَعْدِ مِيْثَاقِهٖ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَ يُفْسِدُوْنَ فِي الْاَرْضِ ۙ
اُولٰٓئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوْٓءُ الدَّارِ ﴿٢٥﴾ اَللّٰهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَ
يَقْدِرُ ۭ وَفَرِحُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا ۭ وَمَا الْحَيٰوةُ الدُّنْيَا فِي الْاٰخِرَةِ اِلَّا مَتَاعٌ ﴿٢٦﴾ ع ٤

వారికి చెబుతారు, "శాంతి కలుగుగాక మీకు,[41] మీరు ప్రపంచంలో సహనం వహించిన దాని మూలంగా నేడు మీరు దీనికి అర్హులయ్యారు" అని. అవును, ఎంత ఉత్తమం ఈ పరలోక గృహం! పోతే, అల్లాహ్ ప్రమాణ బంధాన్ని పటిష్ఠపరచిన తరువాత భంగపరిచే వారు, అల్లాహ్ సుస్థిరపరచమని ఆదేశించిన సంబంధాలను త్రెంచి వేసేవారు, భువిలో అల్లకల్లోలాన్ని వ్యాపింపజేసేవారు– వారు అభిశాపానికి పాత్రులు, వారికి పరలోకంలో అత్యంత హేయమయిన నివాసమే ప్రాప్తమవుతుంది.

26 అల్లాహ్ తాను కోరిన వారికి సంపాదనలో సమృద్ధిని ప్రసాదిస్తాడు, తాననుకున్న వారికి పరిమిత సంపాదననిస్తాడు.[42] ఈ జనులు ప్రపంచ జీవితంలో నిండామునిగి సంతుష్టులయి ఉన్నారు, నిజానికి పరలోక జీవితం సమక్షంలో ప్రపంచ జీవితం అత్యల్పమయిన జీవనసామగ్రి తప్ప మరేమీ కాదు.(ع3)

ఆదేశమిచ్చాడని తెలిపారు. వాటిలో ఆయన సూచించిన నాలుగు విషయాలు ఇవి :

"నేను ఒకరిపట్ల సంతుష్టి కలిగి ఉన్నా లేదా అసంతుష్టితో ఉన్నా అన్ని సందర్భాలలో న్యాయమయిన మాటే పలకాలి; నా హక్కును కొల్లగొట్టిన వానికి అతని హక్కును చెల్లించాలి; నన్ను కాదన్న వానికి నేను ఇవ్వాలి; నాకు అన్యాయం చేసిన వాణ్ణి నేను క్షమించాలి."

ఇదే అర్థంలో మరో హదీసు కూడా ఉంది. అందులో దైవప్రవక్త (స),

"నీకు ద్రోహం చేసిన వానికి నీవూ ద్రోహం తలపెట్టకు" అని అన్నారు. ఇదే అర్థంలో హజ్రత్ ఉమర్ (ర) సూక్తి కూడా ఒకటుంది,

"ఒక వ్యక్తి నీ పట్ల వ్యవహరించడంలో దైవానికి భయపడకపోతే అతన్ని శిక్షించే ఉత్తమమయిన మార్గం, నీవు దైవానికి భయ పడుతూ అతనితో వ్యవహరించడం."

41. దైవదూతలు అన్ని వైపుల నుంచి వచ్చి వారికి సలాములు చెబుతూ ఉంటారని మాత్రమే దీని అర్థం కాదు, దైవదూతలు వారికి ఒక శుభవార్తను సయితం ఇస్తుంటారని భావం. మీరు ఇప్పుడు సర్వత్రా శాంతి, శ్రేయాలు నిండిన ప్రదేశానికి వచ్చేశారు; ఇక మీరు సకల విధాల విపత్తులకు, అన్ని కష్టాలకు, సమస్త శ్రమలకు, ప్రమాదాలకు, భయాలకూ దూరమయి సురక్షితంగా ఉన్నారని చెబుతారన్న భావం కూడా వస్తుంది. (మరిన్ని వివరాలకు అల్ హిజ్ర్ సూరా పాదసూచిక 29 చూడండి)

42. సాధారణ మూఢజనంలా మక్కా తిరస్కారులు కూడా మానవుల విలువను కట్టడానికి విశ్వాసాలు, ఆచరణలలోని మంచీ చెడులను పరిగణనకు తీసుకోవడానికి బదులు భోగ భాగ్యాలు, బీదరికాలను ప్రమాణంగా తీసుకుంటారు. వారి అభిప్రాయంలో ప్రపంచంలో బాగా విలాసవంతమయిన జీవితం లభించినవాడు దేవునికి ప్రీతిపాత్రుడు, అతడు ఎంతటి మార్గ విహీనుడయినా, నీతిమాలినవాడయినా, దుష్టుడయినా సరే. అలాగే నిరుపేద వ్యక్తి దైవాగ్రహానికి గురయినవాడు, అతడు ఎంతటి సజ్జనుడయినా సరే. దీని ఆధారంగానే వారు ప్రవక్త మహనీయుని (స) నిరుపేద సహచరులకు ప్రతిగా కురైష్

وَيَقُولُ الَّذِينَ كَفَرُوا لَوْلَا أُنْزِلَ عَلَيْهِ آيَةٌ مِّن رَّبِّهِ ۗ قُلْ إِنَّ اللَّهَ يُضِلُّ مَن يَشَاءُ
وَيَهْدِي إِلَيْهِ مَنْ أَنَابَ ﴿٢٧﴾ الَّذِينَ آمَنُوا وَتَطْمَئِنُّ قُلُوبُهُم بِذِكْرِ اللَّهِ ۗ أَلَا
بِذِكْرِ اللَّهِ تَطْمَئِنُّ الْقُلُوبُ ﴿٢٨﴾ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ طُوبَىٰ لَهُمْ وَحُسْنُ مَآبٍ ﴿٢٩﴾

27-29 (ముహమ్మద్ (స) దైవదౌత్యాన్ని నమ్మడానికి) నిరాకరించిన ఈ జనులు అంటున్నారు, "ఈ వ్యక్తికి ఇతని ప్రభువు పక్షాన ఏదయినా సూచన ఎందుకు అవతరించలేదు" అని[43]- చెప్పు, అల్లాహ్, తాను తలచినవారిని మార్గవిహీనులుగా చేసివేస్తాడు; ఆయన, తన వైపునకు వచ్చే దారి కేవలం తన వైపునకు మరలే వారికే చూపుతాడు.[44] ఇలాంటి వారే (ఈ ప్రవక్త సందేశాన్ని) నమ్మిన వారు, వారి హృదయాలకు అల్లాహ్ సంస్మరణ ద్వారా నెమ్మది ప్రాప్తమవుతుంది. బాగా తెలుసుకోండి! అల్లాహ్ సంస్మరణ ఒక్కటే హృదయాలకు నెమ్మది కలుగజేసేది. మరెవరయితే సత్యసందేశాన్ని నమ్మారో, సదాచరణ చేశారో, వారు సౌభాగ్యవంతులు, ఉత్తమమయిన పరిణామం వారికే.

నాయకులకు ప్రాధాన్యతనిచ్చేవారు. పైగా 'మీరే చూసుకోండి దేవుడు ఎవరి పక్షాన ఉన్నాడో' అనేవారు. ఈ ధోరణి పట్లనే హెచ్చరించడం జరుగుతోంది. ఉపాధిలో హెచ్చుతగ్గుల విషయం అల్లాహ్ ఏర్పరచిన నియమానికి సంబంధించింది. దాని ప్రకారం, అనేక ఔచిత్యాల దృష్ట్యా ఒకరికి అధికంగా ఇవ్వబడితే మరొకరికి తక్కువగా ఇవ్వడం జరుగుతుంది. మానవుల్ని నైతికంగా భావప్రధానంగా మంచివారనీ, చెడ్డవారనీ నిర్ణయించ డానికి ఇది ఎంతమాత్రం ప్రమాణం కాదు. మానవుల మధ్య నిమ్నోన్నతా స్థానాలకు అసలు ఆధారం, వారి సౌభాగ్య దౌర్భా గ్యాలకు నిజమయిన గీటురాయి ఏమిటంటే వారిలో ఆలోచన, ఆచరణల సరయిన మార్గాన్ని అవలంబించిన వారెవరు, వక్ర మార్గాన్ని అవలంబించిన వారెవరు, ఎవరు శ్రేష్ఠ గుణగణాలను పెంపొందించుకున్నారు, మరెవరు అవగుణాలను పెంచుకున్నారు అన్న విషయాలే కాగలవు. కాని మూఢజనం దీనికి బదులు ఎవరికి ధనం అధికంగా దొరికిందో, మరెవరికి తక్కువగా ప్రాప్తమయిందో చూస్తారు.

43. ఇంతకుముందు 7వ ఆయత్‌లో ఈ ప్రశ్నకు ఇచ్చిన సమా ధానాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పుడు మరోసారి వారి ఆ ఆక్షేపణనే ఉటంకిస్తూ మరో విధంగా దానికి సమాధానం ఇవ్వడం జరుగుతోంది.

44. అంటే, అల్లాహ్ వైపునకు స్వయంగా మరలనివాడు, ఆయన పట్ల విముఖుడయినవాడు - ఇలాంటి వానికి బలవంతాన సన్మార్గం చూపే పద్ధతిని అల్లాహ్ అవలంబించడు. ఇలాంటి వ్యక్తికి ఆయన, అతను స్వయంగా దారితప్పి తిరుగాడగోరే మార్గాలలోనే తిరుగాడే బుద్ధినిస్తాడు. ఒక రుజుమార్గాభిలాషి అయిన మానవునికి సన్మార్గ కారకాలయ్యే కారణాలే, అప మార్గాభిలాషి అయిన మనిషికి అపమార్గ కారకాలయిపోతాయి. వెలుగుతున్న దీపం అతని ముందుకు వచ్చినా అది దారి చూపడానికి బదులు అతని కళ్ళకు మిరుమిట్లుగొలిపేందుకే ఉపకరిస్తుంది. అల్లాహ్ ఏ వ్యక్తినయినా దారి తప్పింపజేస్తాడంటే భావం ఇదే.

సూచనను కోరినందుకు ఇచ్చిన ఈ సమాధానం భావగర్భిత మయిన ప్రకటనకు అసమానమయిన ఉదాహరణ. వారేమో ఏదయినా సూచన చూపిస్తే మేమూ నీ మాట నమ్మేవారము అంటున్నారు. దానికి సమాధానంగా ఇలా పలకడం జరిగింది. 'మూఢుల్లారా, మీకు రుజుమార్గం ప్రాప్తంకాకపోవడానికి అసలు కారణం సూచనలు లేకపోవడం కాదు, మీలో సన్మార్గాభిలాష కొరవడటం. సూచనలయితే అన్నివైపులా అసంఖ్యాకంగా వ్యాపించి కనిపిస్తున్నాయి. కాని వాటిలో ఏదీ మీకు మార్గ సూచనగా రూపొందదు, కారణం, మీకసలు దైవమార్గాన పోవాలన్న కోరికే లేదు. అలాంటప్పుడు ఏదయినా సూచన వచ్చినా అది మీకు ఎలా లాభకరమవుతుంది? మీరేమో, ఏ సూచనా కానరాలేదని వాపోతున్నారు, కాని దైవమార్గాభి

كَذٰلِكَ اَرْسَلْنٰكَ فِيْٓ اُمَّةٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِهَآ اُمَمٌ لِّتَتْلُوَا۟ عَلَيْهِمُ الَّذِيْٓ
اَوْحَيْنَآ اِلَيْكَ وَهُمْ يَكْفُرُوْنَ بِالرَّحْمٰنِ ؕ قُلْ هُوَ رَبِّيْ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ
وَاِلَيْهِ مَتَابِ ۝ وَلَوْ اَنَّ قُرْاٰنًا سُيِّرَتْ بِهِ الْجِبَالُ اَوْ قُطِّعَتْ بِهِ الْاَرْضُ
اَوْ كُلِّمَ بِهِ الْمَوْتٰى ؕ بَلْ لِّلّٰهِ الْاَمْرُ جَمِيْعًا ؕ اَفَلَمْ يَايْـَٔسِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْ لَّوْ يَشَآءُ
اللّٰهُ لَهَدَى النَّاسَ جَمِيْعًا ؕ وَلَا يَزَالُ الَّذِيْنَ كَفَرُوْا تُصِيْبُهُمْ بِمَا صَنَعُوْا قَارِعَةٌ
اَوْ تَحُلُّ قَرِيْبًا مِّنْ دَارِهِمْ حَتّٰى يَاْتِيَ وَعْدُ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ الْمِيْعَادَ ۝ ع

30 ముహమ్మద్ (స), ఇలా ఘనంగానే మేము నిన్ను సందేశహరునిగా నియమించి పంపాము[45] పూర్వం ఎన్నో జాతులు గతించిపోయినటువంటి ఈ జాతిలో మేము నీకు అవతరింపజేసిన సందేశాన్ని నీవు ఈ జనులకు వినిపించాలని; మరి వీరేమో అత్యంత దయామయుడయిన తమ దైవాన్ని తిరస్కరిస్తున్న వారయిపోయారు.[46] వీరికి చెప్పు, ఆయనే నా ప్రభువు, ఆయన తప్ప మరే ఆరాధ్యుడు లేడు, ఆయన్నే నేను నమ్ముకున్నాను, నేను ఎవరి వైపునకు మరలవలసి ఉన్నా, నా ఆశ్రయమయినా ఆయనే.

31 - 32 మరేమయిపొయ్యేది - ఒక ఖుర్ఆన్ అవతరింపజేసి దాని బలిమి ద్వారా పర్వతాలు చలించినా లేదా భూమి చీలిపోయినా, లేదా మృతులు గోరీల నుండి వచ్చి మాట్లాడినా?[47] (ఇలా సూచనలు చూపెట్టడం ఏమంత కష్టం కాదు) నిజానికి అధికారం యావత్తు అల్లాహ్ చేతుల్లోనే ఉంది.[48] మరయితే విశ్వసించిన వారు (తిరస్కారుల కోరిక మేరకు ఏదయినా సూచన వ్యక్తమవుతుందని ఇంకా ఆశపెట్టుకు కూర్చున్నారా) ఒకవేళ అల్లాహ్ కోరుకున్నట్లయితే మానవులందరికీ సన్మార్గం చూపెట్టి ఉండేవాడని (తెలుసుకుని వారు) నిరాశచెందలేదా?[49] ఎవరయితే దైవం పట్ల తిరస్కార వైఖరినవలంబిస్తున్నారో వారిపైకి వారిచేష్టల కారణంగా ఏదో ఒక విపత్తు వచ్చిపడుతూనే ఉంటుంది, లేదా వారి ఇంటి సమీపాన ఎక్కడయినా అవతరిస్తూ ఉంటుంది. ఈ పరంపర ఇలా సాగుతూనే ఉంటుంది - కడకు అల్లాహ్ వాగ్దానం అరుదెంచి నెరవేరే వరకు. నిస్సందేహంగా అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచనేరడు. ع 4

లాషులయిన వారికి సూచనలు కానవస్తూనే ఉన్నాయి, వారు వాటిని చూసి రుజుమార్గాన్ని కనుగొంటూనే ఉన్నారు కూడా.

45. అంటే, వీరు కోరే ఎలాంటి సూచన లేకుండానే అన్నమాట.

46. అంటే, దైవదాస్యానికి విముఖులయిపొయ్యారు. ఆయన గుణగణాలు, అధికారాలు, హక్కులలో ఇతరుల్ని ఆయనకు సహవర్తులుగా ఎంచుతున్నారు. ఆయన ఇచ్చిన శుభ వరప్రసాదాలకుగాను ఇతరులకు కృతజ్ఞతలు అర్పించుకుంటున్నారు.

47. ఈ ఆయత్‌ని అర్థం చేసుకోవడానికి ఒక విషయం ముందుండాలి. ఇందులో, తిరస్కారులనుకాక ముస్లిములను సంబోధించడం జరుగుతోంది. తిరస్కారుల పక్షాన మాటిమాటికీ సూచన కావాలన్న కోరిక విన్నప్పుడు ముస్లిముల హృదయాలలో అసహనం మొదలయ్యేది. వీరు నమ్మేలా వీరికి ఏదయినా సూచన చూపిస్తే ఎంత బాగుండేది? అని అనుకునేవారు. ఈ విధంగా ఏ సూచనా రాకపోవడంచేత ప్రవక్త మహనీయుని

وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَأَمْلَيْتُ لِلَّذِينَ كَفَرُوا ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ
كَانَ عِقَابِ ﴿٣٢﴾ أَفَمَنْ هُوَ قَائِمٌ عَلَىٰ كُلِّ نَفْسٍ بِمَا كَسَبَتْ ۗ وَجَعَلُوا لِلَّهِ شُرَكَاءَ ۚ
قُلْ سَمُّوهُمْ ۚ أَمْ تُنَبِّئُونَهُ بِمَا لَا يَعْلَمُ فِي الْأَرْضِ أَمْ بِظَاهِرٍ مِّنَ الْقَوْلِ ۚ بَلْ زُيِّنَ
لِلَّذِينَ كَفَرُوا مَكْرُهُمْ وَصُدُّوا عَنِ السَّبِيلِ ۚ وَمَنْ يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ مِنْ هَادٍ ﴿٣٣﴾

నీకు పూర్వం కూడా ఎందరో దైవసందేశహరుల పట్ల పరిహాసమాడటం జరిగింది, అయినా నేను తిరస్కారులకు సదా వదులునిస్తూ వచ్చాను, చివరికి వాళ్ళను పట్టుకున్నాను, అప్పుడు చూడు, నా శిక్ష ఎంత కఠినమయిందో.

33 – 35 అయితే ఒక్కొక్క ప్రాణి సంపాదించేదేమిటో గమనిస్తున్న వానికి[50] (ప్రతిగా, దుస్సాహసానికి పాల్పడి[51]) సహవర్తుల్ని నియమించుకుంటున్నారా జనులు? ప్రవక్తా, వారికి చెప్పివెయ్యి, (వారు నిజంగానే, దేవుడు స్వయంగా నియమించుకున్న సహవర్తులయితే) వారెవరో కాస్త పేర్కొనండి; అల్లాహ్ స్వయంగా తన ధరిత్రిలో ఎరుగని ఒక కొత్త సమాచారాన్ని మీరు ఆయనకు అందజేస్తున్నారా? లేదా మీరేదో ఇట్టే నోటికి వచ్చింది చెబుతూ ఉంటారా?[52] యదార్థానికి, సత్యసందేశాన్ని నమ్మ నిరాకరించిన వారికి వారి వంచనా కుయుక్తులు[53] సొగసయినవిగా చేయబడ్డాయి, అలా వారు రుజుమార్గాన్నుండి అడ్డుకో బడ్డారు,[54] మరి ఎవరినయితే అల్లాహ్ మార్గవిహీనతలో పడవేస్తాడో వారికి దారి చూపేవాడు ఎవడూలేడు.

దైవదౌత్యం పట్ల జనుల మనస్సుల్లో కుశంకులు రేపే అవకాశం తిరస్కారులకు లభిస్తుందని వారు అనుకునేవారు. అప్పుడు వారిలోని వ్యాకులత మరింత పెరిగేది. దీన్ని పురస్కరించుకుని ముస్లిములకు ఇలా చెప్పడం జరుగుతోంది, 'ఒక ఖుర్ఆన్ సూరాతోపాటు ఏదయినా సూచన అకస్మాత్తుగా చూపెడితే వీరు విశ్వాసం గైకొంటారని మీరు నిజంగానే నమ్ముతున్నారా? వీరు సత్య స్వీకారానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారని, కేవలం సూచన కానరావడం ఒక్కటే కొరవడిందనే సదభిప్రాయం వీరి పట్ల మీకుందా? ఖుర్ఆన్ బోధనల్లో, విశ్వనిదర్శనాలలో, ప్రవక్త పరిశుద్ధ జీవితంలో, సహచరుల జీవిత విప్లవంలో సత్యజ్యోతి కానలేని వ్యక్తులు, కొండలు నడిస్తే, నేల చీలితే, మృతులు గోరీల నుండి లేచి వస్తే జ్ఞానజ్యోతిని గ్రహిస్తారని మీరనుకుం టున్నారా?'

48. అంటే, ఈ సూచనలు చూపకపోవడానికి అసలు కారణం, అల్లాహ్‌కు వీటిని చూపెట్టే సామర్థ్యం లేకపోవడం కాదు, ఇలాంటి విధానాలు అవలంబించడం అల్లాహ్ ఔచితీ విజ్ఞతలకు విరుద్ధం. ఎందుకంటే అసలు ఉద్దేశ్యం మార్గం చూపడమే కాని ఒక ప్రవక్త దైవదౌత్యాన్ని అంగీకరింపజేయడం కాదు. అయితే సన్మార్గ దర్శనం అనేది, జనుల ఆలోచన, పరిశీలనలలో సంస్కరణ జరగనంతవరకు సాధ్యం కాదు.

49. అంటే, బుద్ధిజ్ఞానాలను ప్రక్కనబెట్టి కేవలం అచేతనావస్థలో స్వీకరించే విశ్వాసమే ఆశయమయితే దానికి సూచనలు చూపే కష్టం కూడా ఎందుకు, అల్లాహ్ మానవులనందరినీ విశ్వాసులు గానే పుట్టిస్తే సరిపోయేదిగా?

50. అంటే, ఒక్కొక్క వ్యక్తి పరిస్థితులను గురించి వేరువేరుగా ఎరిగిన వాడు. ఆయన దృష్టి నుండి సజ్జనుడి మంచీ దాగి లేదు, దుర్జనుడి చెడూ దాగి లేదు.

51. దుస్సాహసాలేమిటంటే, ఆయనకు సమానుల్ని, ప్రత్యర్థుల్ని ప్రతిపాదిస్తున్నారు. ఆయన అస్తిత్వంలో, గుణగణాలలో,

لَهُمْ عَذَابٌ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۖ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَقُّ ۚ وَمَا لَهُمْ مِّنَ اللّٰهِ مِنْ
وَّاقٍ ﴿٣٤﴾ مَثَلُ الْجَنَّةِ الَّتِيْ وُعِدَ الْمُتَّقُوْنَ ۭ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۭ
اُكُلُهَا دَآئِمٌ وَّظِلُّهَا ۭ تِلْكَ عُقْبَى الَّذِيْنَ اتَّقَوْا ۠ وَّعُقْبَى الْكٰفِرِيْنَ النَّارُ ﴿٣٥﴾

ఇలాంటి వారికి ఇహలోక జీవితంలోనే యాతన పడుతుంది, పరలోక యాతన అయితే అంతకన్నా ఎంతో కఠినమయింది. వారిని దైవం నుండి కాపాడేటటువంటి వాడు ఎవడూ లేడు. దైవభక్తులయిన మానవులకు ఏ స్వర్గం గురించి వాగ్దానం చేయబడిందో దాని గొప్పదనం ఏమిటంటే, దాని దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉన్నాయి, దాని ఫలాలు శాశ్వతమయినవి, దాని నీడ కూడా అక్షయమయినది. ఇదీ నిష్ఠాపరులయినవారి అంతిమ పరిణామం. మరి సత్య తిరస్కారుల పరిణామ ఫలమేమో నరకాగ్ని.

అధికారాలలో ఆయన సృష్టితాలను ఆయనకు సహవర్తులుగా, భాగస్వాములుగా భావిస్తున్నారు. ఆయన దైవత్వ సత్తా క్రింద నివసిస్తూ తాము ఇష్టం వచ్చినట్లు వ్యవహరించినా తమను అడిగే వాడు ఎవడూ లేడు అని భావిస్తున్నారు.

52. అంటే, మీరు ఏర్పరచిన సహవర్తుల వ్యవహారంలో మూడు విషయాలు సాధ్యం:

ఒకటి, అల్లాహ్ తన లక్షణాలు, అధికారాలు, హక్కులలో ఫలానా అస్తిత్వాలను తన భాగస్వాములుగా నిర్ణయించినట్లు మీ వద్ద ఏదయినా ప్రామాణిక సమాచారం ఉండాలి. ఇదే నిజమయితే దయచేసి ఆ మహనీయులెవరో, వారు దైవత్వంలో భాగస్వాములుగా నిర్ణయించబడ్డారన్న సమాచారం మీకు ఏ విధంగా అందిందో కాస్త మాకూ తెలుపండి.

రెండవ సాధ్యమయిన విషయం, భూమిపైన కొందరు ఆయనకు భాగస్వాములయ్యారన్న విషయం స్వయాన దైవానికి తెలియక పోగా మీరు ఆయనకు ఈ సమాచారాన్ని అందజేసేందుకు ముందుకు రావడం. ఇదే నిజమయితే స్పష్టంగా మీ ఈ స్థానాన్ని అంగీకరించండి. తరువాత మేమూ చూసుకుంటాము, మీ ఈ వ్యర్థ ప్రేలాపనను నమ్మి స్థిరంగా అనుసరించేందుకు ఎంతమంది మూర్ఖజనం ముందుకు వస్తారో.

కాని ఈ రెండు విషయాలూ కాకపోతే ఇక మూడవ మాటే మిగులుతుంది. అంటే, మీరు ఎలాంటి ప్రామాణికత, ఎలాంటి ఆధారం లేకుండా మీరు అనుకున్న వారిని ఇట్టే దేవుని బంధువులుగా నిర్ణయించుకుంటారు, అనుకున్న వారిని దాతలుగా, మొరలాలకించే వారుగా భావిస్తారు, ఇష్టమయిన వారిని ఫలానా ప్రాంతానికి ఫలానా వారు రాజులని, ఫలానా పనులయితే ఫలానా స్వాములవారి సహాయసహకారాల వల్లనే నెరవేరుతాయని వాదిస్తారు.

53. ఈ బహుదైవారాధనను వంచనగా పేర్కొనడానికి ఒక కారణం ఉంది. వాస్తవానికి ఖగోళ పదార్థాలను, లేదా దైవ దూతల్ని లేదా ఆత్మల్ని లేదా మహనీయులయిన మానవుల్ని గురించి దైవ గుణగణాలు, అధికారాలు కలిగి ఉన్నారని ప్రకటించడం జరుగుతోంది. దేవుని ప్రత్యేక హక్కుల్లో భాగస్వాములుగా ఎంచడం జరుగుతోంది. వారిలో ఎవ్వరున్నూ ఈ గుణగణాలు, అధికారాలు తమకున్నట్లు వాదించనూలేదు, ఈ హక్కులు కావాలని కోరనూలేదు, మీరు మా సమక్షంలో పూజా పురస్కారాల ఆచారాలను పాటించండి, మేము మీ పనులు నెరవేరుస్తాము అని బోధించనూ లేదు. ఈ పనులు నిజానికి చాలా తెలివయిన మనుషుల పనులు. వారు సామాన్య ప్రజల మీద తమ దైవత్వపు ముద్రవేయడానికి, వారి సంపాదనలో భాగం గడించడానికి కొన్ని కాల్పనిక దైవాలను సృష్టించుకున్నారు. జనులు ఆ దైవాలను విశ్వసించేలా ప్రయత్నించారు. తమ్ముతాము ఏదో ఒక విధంగా ఆ దైవాలకు ప్రతినిధులుగా నిలబెట్టుకుని తమ కార్యసిద్ధికి మార్గాలు తీర్చిదిద్దుకున్నారు.

وَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَفْرَحُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمِنَ الْاَحْزَابِ مَنْ
يُّنْكِرُ بَعْضَهٗ ؕ قُلْ اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ اللّٰهَ وَلَآ اُشْرِكَ بِهٖ ؕ اِلَيْهِ
اَدْعُوْا وَاِلَيْهِ مَاٰبِ ﴿٣٦﴾ وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ حُكْمًا عَرَبِيًّا ؕ وَلَئِنِ اتَّبَعْتَ
اَهْوَآءَهُمْ بَعْدَ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ مِنَ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا وَاقٍ ﴿٣٧﴾ ع ٥

36 – 37 ప్రవక్తా, మేము లోగడ ఎవరికయితే గ్రంథాన్ని ఇచ్చామో వారు, మేము నీకు అవతరింపజేసిన ఈ గ్రంథం పట్ల ఆనందభరితులయి ఉన్నారు, విభిన్న వర్గాలలో కొందరు, ఇందులోని కొన్ని విషయాలను అంగీకరించని వారూ ఉన్నారు. నీవు స్పష్టంగా చెప్పివెయ్యి, "నాకు కేవలం అల్లాహ్ దాస్యమే చేయాలని ఆదేశం ఇవ్వడం జరిగింది. ఇంకా ఆయనతోపాటు మరెవరినయినా సహవర్తులుగా చేయరాదని నిషేధించడమూ జరిగింది. కనుక నేను ఆయన వైపునకే పిలుపునిస్తాను, ఆయన వైపునకే మరలుతుంటాను కూడా."[55] ఈ నిర్దేశనతోటే మేము ఈ అరబీ ఫర్మానాను నీకు అవతరింపజేశాము. ఇక నీ వద్దకు వచ్చిన ఈ జ్ఞానం అందిన తరువాత కూడా నీవు జనుల ఆకాంక్షలను అనుసరిస్తే అల్లాహ్‌కు ఎదురుగా నీకు మద్దత్తుదారుడూ, సహాయకుడూ మరెవడూ లేడు, నిన్ను ఆయన పట్టు నుండి కాపాడగలిగేవాడూ లేడు. ع 5

బహుదైవారాధనను వంచనగా పేర్కొనడానికి రెండవ కారణం, ఇది వాస్తవానికి ఒక ఆత్మవంచన. ఇదొక దొంగదారి. ప్రపంచ వ్యామోహంలో మునగడానికీ, నైతిక నియమాలను తప్పించుకోవడానికి, బాధ్యతా రహితమయిన జీవితం గడపడానికి దీని ద్వారా మనిషి పలాయన మార్గం సృష్టించుకుంటాడు.

బహుదైవారాధకుల వైఖరిని వంచనగా పేర్కొనడానికి మూడవ కారణం మున్ముందు వస్తోంది.

54. మానవుడు ఒక విషయానికి ప్రతిగా మరో విషయాన్ని అవలంబించినప్పుడు తన ఆత్మ తృప్తి కొరకు, జనాన్ని తన సన్మార్గ గమనాన్ని గురించి నమ్మింపజేయడానికి తాను అవలంబించే విషయాన్ని అన్నివిధాలా వాదనలతో సరయినదిగా నిరూపించడానికి ప్రయత్నిస్తాడు. తాను తిరస్కరించిన దానికి ప్రతిగా అన్నివిధాల వాదనలు చెయ్యడం మొదలెడతాడు. ఇది మానవ నైజం. ఈ కారణంగానే ఇలా సెలవీయడం జరిగింది: వారు సత్యసందేశాన్ని స్వీకరించడానికి తిరస్కరించగా ప్రకృతి నియమం ప్రకారం, వారికి వారి అపమార్గాన్నీ, ఆ అపమార్గాన్ని సుస్థిరంగా అనుసరించేందుకు వారు చేసే వంచననూ అందమయినదిగా రూపొందించడం జరిగింది. ఆ ప్రకృతి నియమం ప్రకారమే రుజుమార్గంలోకి రాకుండా వారిని నిరోధించడమూ జరిగింది.

55. ఇది, ఆనాడు ప్రత్యర్థుల పక్షాన వచ్చే ఒక ప్రత్యేక విషయానికి సమాధానం. 'ఈ మహానుభావుడు చెబుతున్నట్లు, గతించిన ప్రవక్తలు అందజేసిన బోధననే తానూ అందజేస్తున్నట్లయితే, ఇంతకూ, యూదులు, నసారాలు (క్రైస్తవులు) గత ప్రవక్తల్ని విశ్వసించే వారేగా, వారెందుకు ముందుకు వచ్చి ఈయనగారిని స్వాగతించడంలేదు?' అని వారు చెప్పేవారు. దానికి ఇలా సమాధానం ఇవ్వడం జరిగింది, 'వారిలో కొందరు ఆనందపడిపోతున్నారు; మరికొందరు ఆగ్రహంతో ఉన్నారు. కాని ప్రవక్తా, ఎవరు సంతోషించినా, మరెవరు కోపగించుకున్నా నీవు మటుకు స్పష్టంగా చెప్పివేయి, "నాకయితే దైవం వద్ద నుండి ఈ బోధననే అందజేయడం జరిగింది, నేను ఎంతసేపటికీ దీన్నే అనుసరిస్తాను" అని.

وَلَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ وَجَعَلْنَا لَهُمْ اَزْوَاجًا وَّ ذُرِّيَّةً ؕ وَمَا
كَانَ لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ بِاٰيَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ لِكُلِّ اَجَلٍ كِتَابٌ ﴿۳۸﴾
يَمْحُوا اللّٰهُ مَا يَشَآءُ وَيُثْبِتُ ۚ وَعِنْدَهٗۤ اُمُّ الْكِتٰبِ ﴿۳۹﴾ وَاِنْ مَّا نُرِيَنَّكَ بَعْضَ
الَّذِيْ نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ وَعَلَيْنَا الْحِسَابُ ﴿۴۰﴾

38 - 39 నీకు పూర్వం కూడా మేము చాలా మంది దైవ సందేశహరుల్ని పంపాము, వారిని మేము భార్యా పిల్లలుగల వారిగానే చేశాము.[56] దేవుని అనుజ్ఞ లేకుండా ఏదయినా సూచనను స్వయంగా తెచ్చి చూపెట్టడం ఏ సందేశహరునికీ వీలుకాని విషయం.[57] ప్రతి యుగానికి ఒక గ్రంథముంది. అల్లాహ్ తాను కోరిన దాన్ని తుడిచిపెడతాడు, కోరినదాన్ని స్థిరపరుస్తాడు; మాతృగ్రంథం ఆయన వద్దనే ఉంది.[58]

40 - 42 ప్రవక్తా, ఏ దుష్టపరిణామం గురించి మేము వీరిని బెదిరిస్తున్నామో, దాని అంశం ఏదయినా నీ జీవిత కాలంలో చూపెట్టినా లేదా అది సాక్షాత్కరించేముందే నిన్ను మేము లేపుకున్నా, ఎట్టి పరిస్థితి లోనూ నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయడమే, లెక్కలు తీసుకోవడమయితే మా పని.[59]

---

56. ఇది దైవప్రవక్త (స) మీద వారు చేసే మరో ఆక్షేపణకు జవాబు. వారు, "ఈయన మంచి ప్రవక్తేనండోయ్, ఈయనకు భార్యా పిల్లలూ ఉన్నారు. ఇంతకూ దైవ సందేశహరులకు మనోకాంక్షలతో సంబంధమేమిటీ?" అని చెప్పేవారు.

57. ఇదీ ఒక అభ్యంతరానికి సమాధానం. విరోధులు, "మూసా (అ) మెరిసే చెయ్యి, మహిమోపేతమయిన చేతికర్ర తీసుకు వచ్చారు, క్రీస్తు (అ) గుడ్డివారికి చూపు ఇప్పించేవారు, కుష్ఠు రోగుల్ని బాగుచేసేవారు, సాలిహ్ (అ) ఒంటె సూచనను చూపారు. మరి మీరు తెచ్చిన సూచన ఏది?" అని అనేవారు. దానికి సమాధానంగా ఇలా చెప్పడం జరిగింది. 'ఏ ప్రవక్త ఏది చూపినా తన స్వంత అధికారం, తన స్వశక్తితో చూపలేదు. అల్లాహ్ ఎప్పుడు, ఎవరిచేత, ఏది వ్యక్తం చేయాలనుకున్నాడో అది వ్యక్తమయింది. ఇప్పుడు అల్లాహ్ విజ్ఞత ఉచితమని తలిస్తే ఆయన కోరింది చూపెట్టడం జరుగుతుంది. దైవసందేశహరుడు స్వయంగా తనకు ఏ విధమయిన దైవిక అధికారమయినా ఉందని చెప్పడం లేదు- మీరు సూచన చూపెట్టమని కోరడానికి!'

58. ఇది కూడా విరోధుల ఆక్షేపణకు సమాధానమే. వారు, 'ముందు వచ్చిన గ్రంథాలు ఉన్నట్లయితే ఈ కొత్త గ్రంథం అవసరం ఏముందీ? వాటిలో ప్రక్షిప్తాలు చోటు చేసుకున్నాయని నీవు అంటున్నావు, అవి ఇప్పుడు రద్దయిపోయాయని, ఇప్పుడు ఈ కొత్త గ్రంథాన్ని అనుసరించే ఆదేశమయిందనీ అంటున్నావు. కాని దైవ గ్రంథంలో ప్రక్షిప్తాలు ఎలా సాధ్యం? దేవుడు దాన్ని పరిరక్షించలేదెందుకు? ఒక దైవగ్రంథం ఏ విధంగా రద్దవుతుంది? తౌరాత్, ఇన్జీల్ అవతరింపజేసిన దేవుడే ఈ గ్రంథాన్నీ పంపాడని నీవు అంటున్నావు, అలాంటప్పుడు నీవు అవలంబించే విధానం, తౌరాత్‌లోని కొన్ని ఆదేశాలకు భిన్నంగా ఉందేమిటీ? ఉదాహరణకు, కొన్ని పదార్థాలను విశ్వాసులకు నిషిద్ధమని తౌరాత్ అనుయాయులు అనగా నీవు వాటిని ధర్మసమ్మతమయినవిగా భావించి తింటున్నావు' అంటూ ఉండే వారు. ఈ అభ్యంతరాలకు సమాధానాలు తరువాతి సూరాలలో వివరంగా ఇవ్వడం జరిగింది. ఇక్కడ వాటికి కేవలం ఒక క్లుప్తమయిన బదులిచ్చి వదలివేయడం జరిగింది.

మూలంలో اُمُّ الْكِتٰبِ **'ఉమ్ముల్ కితాబ్'** అని ఉంది. అంటే, మాతృగ్రంథం అని అర్థం. అంటే, సమస్త దైవిక గ్రంథాలు

أَوَلَمْ يَرَوْا أَنَّا نَأْتِي الْأَرْضَ نَنقُصُهَا مِنْ أَطْرَافِهَا ۚ وَاللَّهُ يَحْكُمُ لَا مُعَقِّبَ لِحُكْمِهِ ۚ
وَهُوَ سَرِيعُ الْحِسَابِ ﴿٤١﴾ وَقَدْ مَكَرَ الَّذِينَ مِن قَبْلِهِمْ فَلِلَّهِ الْمَكْرُ جَمِيعًا ۖ يَعْلَمُ مَا
تَكْسِبُ كُلُّ نَفْسٍ ۗ وَسَيَعْلَمُ الْكُفَّارُ لِمَنْ عُقْبَى الدَّارِ ﴿٤٢﴾ وَيَقُولُ الَّذِينَ كَفَرُوا لَسْتَ
مُرْسَلًا ۚ قُلْ كَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنِي وَبَيْنَكُمْ وَمَنْ عِندَهُ عِلْمُ الْكِتَابِ ﴿٤٣﴾ ع ٦ ١٢

వీరు గమనించడంలేదా, మేము ఈ భూభాగంపైన పురోగమిస్తూనే ఉన్నామని, దాని పరిధిని నలువైపుల నుండి కుంచింపజేస్తూ వస్తున్నామని?[60] అల్లాహ్ పరిపాలిస్తున్నాడు, ఆయన నిర్ణయాల పట్ల పునరాలోచన చేసేవాడెవడూ లేడు; లెక్క చూడటానికి ఆయనకు ఎంతోసేపు పట్టదు. వీరికి ముందు గతించిన వారు కూడా పెద్ద పెద్ద ఎత్తులే వేశారు,[61] కాని అసలు నిర్ణయాత్మకమయిన ఎత్తుగడ మటుకు పూర్తిగా అల్లాహ్ హస్తగతమయి ఉంది. ఆయనకు తెలుసు ఎవరు ఏమాత్రం సంపాదించుకుంటున్నారో, అచిరకాలంలోనే ఈ సత్య తిరస్కారులు చూసుకుంటారు, ఎవరి పరిణామఫలం శుభకరమయి తేలుతుందో.

43 ఈ తిరస్కారులంటున్నారు, నీవు దైవం పంపిన వాడవు కావని. చెప్పు, "నాకూ మీకూ మధ్యన అల్లాహ్ సాక్ష్యమే చాలు, ఇంకా దైవ గ్రంథజ్ఞానం గల ప్రతి వ్యక్తి ఇచ్చే సాక్ష్యమూ ఉంది."[62] ع 6

వెలువడిన మూలగ్రంథం, కేంద్రం, సరోవరం అని అర్థం.

59. భావమేమిటంటే, నీ ఈ సత్యసందేశాన్ని తిరస్కరించినవారి గతి ఏమవుతుందో, ఎప్పుడు అది సంభవిస్తుందో అన్న విచారం నీకు అక్కర లేదు. నీకు అప్పగించిన పనిని నీవు పూర్తి ఏకాగ్రతతో నిర్వహిస్తూపో, తీర్పు విషయం మాకు వదలివెయ్యి. ఇక్కడ చూడటానికి సంబోధన ప్రవక్త మహనీయులకే వర్తించేలా ఉంది. కాని నిజానికి విరోధులకు వినిపించడం అసలు ఉద్దేశ్యం. వారు 'మాకు తగిన శాస్తి జరుగుతుందని నీవు హెచ్చరికలు చేస్తూ ఉన్నావే ఆ శిక్ష అసలు ఎందుకు రావడం లేదూ?' అని మాటి మాటికీ సవాళ్ళు విసిరేవారు.

60. అంటే, ఇస్లామ్ ప్రభావం అరేబియా భూభాగాన మూలమూలకూ వ్యాపిస్తూ ఉందన్న విషయం, నలువైపుల నుంచి వారి పరిధి కుంచించుకుపోతూ ఉందన్న యదార్థం నీ విరోధులకు కానరావడం లేదా? ఇదంతా వారికి శాస్తి జరుగబోతోందనడానికి రుజువులు కాకపోతే ఏమిటీ?

అల్లాహ్, 'మేము ఈ భూభాగంపైన పురోగమిస్తూనే ఉన్నాము' అని సెలవివ్వడం, చాలా సున్నితమయిన శైలి. సత్యసందేశం దైవం తరఫున అందజేయబడుతుంది గనుకను, అల్లాహ్ దాన్ని అందజేసేవారి పక్షాన ఉంటాడు గనుకను, ఏ భూభాగాన్నయినా ఈ సందేశం వ్యాపించడాన్ని అల్లాహ్, తాను స్వయంగా ఆ భూభాగాన ముందుకు సాగివస్తున్నట్లు భాష్యం చెబుతున్నాడు.

61. అంటే, సత్యవాణిని అణచివేయడానికి, అబద్ధం, వంచన, దౌర్జన్యం వంటి ఆయుధాలు ప్రయోగించడం నేడు క్రొత్తేమీకాదు. కడచిన చరిత్రలోనూ ఇదే విధంగా సత్యసందేశాన్ని విఫలం చేయడానికి పలుమార్లు ప్రయత్నాలు జరిగాయి.

62. అంటే, నిజంగానే దైవగ్రంథాల జ్ఞానం కలిగిన ప్రతి వ్యక్తి, నేను అందజేసేదంతా, గత దైవ సందేశహరులు అందజేసిన బోధనలే అని తప్పక సాక్ష్యం పలుకుతాడు అని భావం.

14. ఇబ్రాహీమ్

إِبْرَاهِيمُ

ప్రవేశిక

14. ఇబ్రాహీమ్

పేరు: 35వ ఆయత్‌లోని వాక్యం గుర్తు చేసుకోండి, ఆ సమయాన్ని, అప్పుడు ఇబ్రాహీమ్ ప్రార్థించాడు, "ప్రభూ! ఈ నగరాన్ని నెమ్మది నిలయంగా చెయ్యి..." నుండి ఈ పదాన్ని గ్రహించడం జరిగింది. ఈ పేరునుబట్టి, ఇందులో మహనీయ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్) జీవిత చరిత్ర వివరించబడిందని భావం కాదు; ఇతర సూరాల పేర్ల మాదిరిగానే దీన్నీ సంకేతప్రాయంగా మాత్రమే ప్రయోగించడం జరిగింది. అంటే హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ప్రస్తావన వచ్చిన సూరా అని భావం.

అవతరణ కాలం: సాధారణ భావ ప్రకటనా తీరు, మక్కా నివాసపు చివరి రోజులలో అవతరించిన సూరాల వలె ఉంది. రా'ద్ సూరాకు సమీప కాలంలోనే అవతరించినట్లు అనిపిస్తోంది. ముఖ్యంగా 13వ ఆయత్‌లోని, "తిరస్కరించేవారు తమ ప్రవక్తల నుద్దేశించి, నీవు మా సమాజంలోకి మరలి రావలసి ఉంటుంది లేదా మేము నిన్ను మా దేశం నుండి వెళ్ళగొడతాము అని అన్నారు" అనే పదాల వల్ల స్పష్టమయిన సంకేతం అందు తోంది, అప్పుడు మక్కాలో ముస్లిములపైన అత్యాచారం, అన్యాయాలు అవధులు దాటిపోయాయనీ, మక్కావాసులు గతించిన తిరస్కార జాతుల వలె తమ సమకాలీన విశ్వాసుల్ని దేశ బహిష్కరణ చేయడానికి సన్నద్ధులయ్యారనీను. అందువల్ల ఈ వైఖరినే అవలంబించిన గతించిన జాతులకు చేసిన హెచ్చరిక వీరికీ చెయ్యడం జరిగింది. అది, 'మేము దౌర్జన్యపరుల్ని హతమార్చి తీరుతాము' అన్నది. అలాగే విశ్వసించిన వారికి కూడా పూర్వపు విశ్వాసులకు ఇచ్చిన ఓదార్పునే ఇవ్వడం జరిగింది. అది, 'మేము ఈ దుర్మార్గుల్ని హతమార్చిన తరువాత మిమ్మల్నే ఈ నేలపైన వసింపజేస్తాము' అన్నది.

అదే విధంగా చివరి ఆయత్‌ల తీరుతెన్నులు కూడా, ఈ సూరా మక్కా చివరి రోజులకు సంబంధించింది అని తెలుపుతున్నాయి.

ప్రధాన విషయం, ఉద్దేశ్యం: మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) దైవదౌత్యాన్ని నమ్మడానికి నిరాకరించే వారికి, ఆయన సందేశాన్ని నిష్ఫలం చేయడానికి సకల విధాల హీనాతిహీనమయిన ఎత్తులు వేస్తున్న వారికి బుద్ధి చెప్పడం, హెచ్చరించడం. అయితే బుద్ధి చెప్పడంలోనూ ఈ సూరాలో హెచ్చరించే, నిందించే, దండించే, మందలించే ధోరణే అధిక తీవ్రంగా ఉంది. కారణం ఏమిటంటే, అవగతపరిచే, బోధపరిచే బాధ్యతను పూర్వపు సూరాలలో చాలా బాగా నిర్వర్తించడం జరిగింది; అయినప్పటికీ కురైష్ తిరస్కారుల మొండితనం, వైషమ్యం, విరోధం, దౌష్ట్యం, దుర్మార్గం, దౌర్జన్యాల వైఖరి అనుదినం అధికమే కాసాగింది.

آیاتها ۵۲ (۱۴) سُوْرَةُ اِبْرٰهِيْمَ مَكِّيَّةٌ (۷۲) رکوعاتها ۷

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ ۚ كِتٰبٌ اَنْزَلْنٰهُ اِلَيْكَ لِتُخْرِجَ النَّاسَ مِنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ۙ بِاِذْنِ رَبِّهِمْ
اِلٰى صِرَاطِ الْعَزِيْزِ الْحَمِيْدِ ۝١ اللّٰهِ الَّذِىْ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ

52 ఆయత్‌లు | **14. ఇబ్రాహీమ్** | మక్కా అవతరణ | 7 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 2..... అలిఫ్, లామ్, రా. ముహమ్మద్, ఇది ఒక గ్రంథం, దీన్ని మేము నీ వద్దకు అవతరింపజేశాము, నీవు జనుల్ని చీకట్ల నుండి వెలికితీసి వెలుగులోకి – వీరి ప్రభువు ప్రసాదించే సద్బుద్ధి ద్వారా ఆ దేవుని మార్గానికి[1] తేవాలని, ఆయన మహాశక్తిమాన్యుడు తనంతట తానే స్తవనీయుడు,[2] భూమీ ఆకాశాలలో ఉనికిగల సమస్తానికీ స్వామి.

1. చీకట్ల నుండి వెలికితీసి వెలుగులోకి తీసుకురావడం అంటే భావం, షైతాన్ దారుల్లో నుంచి తొలగించి దైవ మార్గంలోకి తీసుకురావడం అన్నమాట. మరో మాటలో చెప్పాలంటే, దైవ మార్గాన లేని ప్రతి వ్యక్తి వాస్తవానికి అజ్ఞానాంధకారాల్లో దారితప్పి తిరుగాడుతున్నాడు. తాను ఎంతో ఆధునిక భావాలు కలవాడనని అతను భావించినా, తాను పరమ జ్ఞానజ్యోతితో వెలిగిపోతున్నట్లు అతను భ్రమపడినా అతని నిజస్థితి అదే. దీనికి భిన్నంగా దైవ మార్గాన ఉన్న వాడు జ్ఞాన కాంతి పొందినట్లే – అతను చదువు రాని పామరుడయినా సరే.

నీవు వారిని నీ ప్రభువు అనుజ్ఞతో, లేదా ఆయన ఇచ్చే సద్బుద్ధితో దైవ మార్గాన తీసుకురావాలని చెప్పిన దానిలో నిజానికి ఒక యదార్థాన్ని సూచించడం జరిగింది. ఒక ప్రచారకుడు, అతడు ప్రవక్త అయినా సరే, సన్మార్గాన్ని తెలియజెయ్యడం తప్ప మరేమీ చెయ్యలేడు. ఒకరిని ఆ మార్గాన తేవడం అతని అధీనంలో లేని విషయం. ఇది పూర్తిగా అల్లాహ్ ప్రసాదించే సద్బుద్ధి, ఆయన అనుజ్ఞపైనే ఆధారపడి ఉంది. అల్లాహ్ ఒకరికి సద్బుద్ధిని ప్రసాదిస్తే అతను సన్మార్గ దర్శకత్వం పొందగలడు. లేకపోతే దైవ సందేశహరుని వంటి పరిపూర్ణ ప్రచారకుడు కూడా తన శక్తినంతా ఉపయోగించి కూడా అతన్ని సన్మార్గాన తీసుకురాలేడు. పోతే దైవం సద్బుద్ధిని ప్రసాదించే నియమం పూర్తిగా వేరయినది. దాన్ని ఖుర్ఆన్‌లో విభిన్న స్థానాల్లో విశదంగా తెలుపడం జరిగింది. దాన్నిబట్టి అతి స్పష్టంగా తెలిసేదేమిటంటే, దైవం ప్రసాదించే సన్మార్గ బుద్ధి, సన్మార్గాన్ని కోరుకునే వాడికే ప్రాప్తమవుతుంది. మంకుపట్టు, మొండి వైఖరి, దురభిమానం లేని పరిశుద్ధ వ్యక్తికి, మనోకాంక్షల దాసుడు కానివానికి, కళ్ళు తెరచి చూసే, చెవులొగ్గి వినే, నిష్కల్మష మనసుతో ఆలోచించే, అర్థం చేసుకునే, సమంజసమయిన మాటను నిష్పక్షపాత బుద్ధితో నమ్మేవానికే అది ప్రాప్తిస్తుంది.

2. మూలంలోని పదం حَمِيْد 'హమీద్', స్తవనీయుడు (మహ్మూద్) అన్న పదానికి సమానార్థకమే అయినప్పటికీ రెంటిలో ఒక సూక్ష్మమయిన భేదముంది. ఒక వ్యక్తిని స్తవనీయుడు (మహ్మూద్) అని, అతన్ని ప్రశంసించినప్పుడు లేదా

وَوَيْلٌ لِّلْكٰفِرِيْنَ مِنْ عَذَابٍ شَدِيْدِ ۙ﴿٢﴾ الَّذِيْنَ يَسْتَحِبُّوْنَ الْحَيٰوةَ
الدُّنْيَا عَلَى الْاٰخِرَةِ وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ؕ
اُولٰٓئِكَ فِيْ ضَلٰلٍۢ بَعِيْدٍ ﴿٣﴾ وَمَآ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا بِلِسَانِ قَوْمِهٖ
لِيُبَيِّنَ لَهُمْ ؕ فَيُضِلُّ اللّٰهُ مَنْ يَّشَآءُ وَيَهْدِيْ مَنْ يَّشَآءُ ؕ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿٤﴾

...2 – 3 వినాశకరమయిన శిక్షపడుతుంది సత్యస్వీకారాన్ని నిరాకరించేవారికి. వీరు పరలోక జీవితంపైన ఇహలోక జీవితానికి ప్రాధాన్యతనిస్తారు,[3] దైవ మార్గం నుండి జనుల్ని నిరోధిస్తున్నారు, ఈ మార్గం (వారి ఆకాంక్షలకు అనుగుణంగా) వక్రంగా రూపొందాలని కోరుకుంటున్నారు.[4] వీరు అపమార్గాన బహుదూరం వెళ్ళిపోయారు.

4 మేము మా సందేశం అందజేయడానికి ఎప్పుడు ఏ సందేశహరుణ్ణి పంపినా అతను తన జాతి భాషలోనే సందేశాన్ని అందజేశాడు; తద్వారా అతను వారికి బాగా విడమర్చి మాటను బోధపరచాలని.[5] ఆ పైన అల్లాహ్ తాను కోరిన వారిని దారి తప్పిస్తాడు, తాను కోరిన వారికి సన్మార్గ దర్శనం అనుగ్రహిస్తాడు;[6] ఆయన అన్నింటా ఆధిక్యతగలవాడు, ఎంతో వివేచనాపరుడు.[7]

ప్రశంసించబడుతూ ఉన్నప్పుడు అంటారు. కాని 'హమీద్' అనబడేవాడు స్వయంగానే ప్రశంసకు అర్హుడు అయినవాడు. ఒకరు అతన్ని ప్రశంసించినా ప్రశంసించకపోయినా సరే. ఈ పదంలోని సంపూర్ణ భావం, సకల గుణసంపన్నుడు, స్తవనీయుడు, ప్రశంసనీయుడు వంటి పదాలతో వ్యక్తమవదు. అందువల్లనే మేము 'తనంతట తానే స్తవనీయుడు' అని అనువదించాము.

3. మరో మాటలో చెప్పాలంటే ప్రపంచాన్ని గురించే తప్ప మరో చింతలేని వారు, పరలోకాన్ని గురించి పట్టించుకోని వారు. వీరు ప్రపంచ ప్రయోజనాల కోసం, రుచుల కోసం, సౌలభ్యాల కోసం పరలోక నష్టాన్నయితే కొనిదెచ్చుకోగలరు కాని పరలోక సాఫల్యం సౌభాగ్యాల కోసం ప్రాపంచికమయిన ఏ నష్టాన్నీ, ఏ కష్టాన్నీ, ఏ ప్రమాదాన్నీ, అంతెందుకూ ఒక్క రుచిని కోల్పోవడాన్ని కూడా సహించలేరు. వీరు ప్రపంచం, పరలోకం రెంటిని బేరీజు వేసుకుని బాగా ఆలోచించుకుని ప్రపంచాన్ని ఇష్టపడిన వారు; పరలోక ప్రయోజనం ప్రపంచ ప్రయోజనానికి ప్రతిగా అడ్డు వచ్చినప్పుడల్లా దాన్ని బలిచేస్తూపోతామని గట్టిగా నిర్ణయించు కున్నవారు.

4. అంటే, వారు అల్లాహ్ అభీష్టానికి బద్ధులయి జీవించ గోరడంలేదు. దానికి భిన్నంగా దైవధర్మం తమకు లోబడి ఉండాలని కోరుకుంటారు. వారి అభిప్రాయం, వారి సిద్ధాంతం, భ్రమ, భ్రాంతులను దైవధర్మం దాని విశ్వాసాలలో చేర్చుకోవాలని అభిలషిస్తారు. వారి బుర్రకెక్కని ఏ విశ్వాసానికీ ధార్మిక ఆలోచనా పరిధిలో చోటు కల్పించరాదని కోరుతారు. వారి ఆచారాలు, వారి అలవాట్లు, వారి లక్షణాలు– ప్రతిదాన్నీ ధర్మబద్ధంగా ప్రమాణీకరిస్తూ వారికి ఇష్టంలేని ఏ విధానాన్నీ అనుసరించవలసిందని కోరరాదు. ధర్మం వారి సమక్షంలో చేతులు కట్టుకుని బానిసలా నిలబడాలి, దాన్ని తమ మనసులోని షైతాన్ అనుసరణలో వారు ఎటు మళ్ళిస్తే అటు మరలుతూపోవాలి; అది ఎక్కడా వారికి అడ్డు చెప్పరాదు, ఎక్కడా వారిని తన దారిలోకి మళ్ళించే ప్రయత్నం చేయరాదు. దైవం చెప్పిన మాట వారు వినాలంటే ఆయన వారికి ఇలాంటి ధర్మాన్ని పంపినప్పుడే సాధ్యం.

5. దీనికి రెండు భావాలు. ఒకటి, అల్లాహ్ ఏ జాతిలో ఏ ప్రవక్తను పంపినా అతనికి ఆ జాతి భాషలోనే తన సందేశాన్ని అవతరింపజేశాడు. అప్పుడే ఆ జాతి దాన్ని బాగా అర్థం చేసుకుం టుంది, దానికి, 'మీరు పంపిన బోధనలు మాకు అసలు

وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَآ اَنْ اَخْرِجْ قَوْمَكَ مِنَ الظُّلُمٰتِ اِلَى
النُّوْرِ ۙ وَذَكِّرْهُمْ بِاَيّٰىمِ اللّٰهِ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ۝

5 ఇంతకుపూర్వం మేము మూసాను కూడా మా సూచనలు ఇచ్చి పంపి ఉన్నాము. అతనికి కూడా మేము, నీ జాతిని చీకట్ల నుండి వెలికితీసి వెలుగులోకి తేవాలి, వారికి దైవికచరిత్ర[8]లోని గుణపాఠం గరిపే సంఘటనలు వినిపించి హితోబోధ చేయాలి అని ఆదేశించాము. ఆ సంఘటనల్లో గొప్ప సూచన లున్నాయి[9] – సహనాన్నీ కృతజ్ఞతనూ కనబరిచే ప్రతి వ్యక్తికి.[10]

మింగుడుపడనేలేదు, మేము దాన్ని ఎలా నమ్మగలం' అని సాకులు చెప్పే అవకాశమూ దొరకదు. రెండవ భావం, అల్లాహ్ కేవలం మహత్త్వం చూపడానికి, ప్రవక్తను ఏదో అరేబియాలో పంపి, చైనా, జాపాను భాషల్లో సందేశాన్ని వినిపించే పని ఎన్నడూ చేయలేదు. ఇలాంటి మహత్త్వాలు చూపడం కన్నా, జనుల వైచిత్రీ కోరే మనస్తత్వాన్ని సంతృప్తపరచడం కన్నా దైవం దృష్టిలో బోధన, ఉపదేశన, అవగాహన, ప్రస్ఫుటీకరణకు ప్రాముఖ్యం అధికం. దీని ప్రకారం, ఒక జాతికి పంపే సందేశం అది అర్థం చేసుకునే భాషలోనే పంపడం అవసరం.

6. అంటే, దైవసందేశహరుడు చేసే ప్రచారం, ఉపదేశం జాతి అంతా అర్థం చేసుకునే భాషలోనే చేసినప్పటికీ అందరికీ సన్మార్గ దర్శనం ప్రాప్తంకాదు. ఎందుకంటే వచనం ఏదయినా కేవలం సులభ గ్రాహ్యం అయినంత మాత్రాన విన్న వారందరూ దాన్ని అంగీకరించడం తప్పనిసరి కాదు. సన్మార్గమయినా, అపమార్గ మయినా రెంటికీ ప్రధాన సూత్రం అల్లాహ్ చేతుల్లోనే ఉంది. ఆయన తాను కోరిన వారిని తన వచనం ద్వారా సన్మార్గం గ్రహింపజేస్తాడు, మరి దీనికి భిన్నంగా ఇదే వచనాన్ని మరొకరి కొరకు మార్గవిహీనతకు కారణంగా చేసివేస్తాడు.

7. అంటే, జనులు పూర్తిగా స్వేచ్ఛాధికారులు కాకపోవడం చేతను, వారు అల్లాహ్ ఆధిక్యతకు లోబడి ఉండటం చేతనూ వారు తమంతట తాము సన్మార్గాన్ని పొందడమయినా, దారితప్పడ మయినా సాధ్యం కాకపోవచ్చు. కాని అల్లాహ్ తన ఈ ఆధిక్యతను గుడ్డిగా వినియో గించడు. ఎలాంటి సహేతుక కారణం లేకుండా ఎవరికిబడితే వారికి సన్మార్గాన్ని ప్రసాదించడమో, ఎవరినిబడితే వారిని మార్గవిహీనతన పడవెయ్యటమో ఇట్టే జరగదు. ఆయన సర్వాధిక్యత గలవాడవటంతోపాటు వివేకవంతుడు, విజ్ఞాన సంపన్నుడు కూడా. ఆయన వద్ద నుండి ఎవరికి రుజుమార్గం ప్రాప్తమయినా సమంజసమయిన కారణాల వల్లనే లభిస్తుంది. సన్మార్గానికి దూరం చేసి తచ్చాడటానికి ఎవరిని వదలివేసినా వారు స్వయంగా తమ మార్గవిహీనతాభిలాష కారణంగా ఆ వ్యవహారానికి అర్హులవుతారు.

8. మూలంలో 'అయ్యామ్' (దినాలు) అనే పదం వచ్చింది. ఈ పదాన్ని అరబీ భాషలో పారిభాషికంగా స్మరణీయమయిన చారిత్రక సంఘటనలన్న అర్థంలో ప్రయోగిస్తారు. 'అయ్యా ముల్లాహ్' అంటే ఉద్దేశ్యం, మానవ చరిత్రలోని ముఖ్యమయిన ఘట్టాలన్నది; వాటిలో పరమ ప్రభువు అల్లాహ్, గతించిన జాతులకు, గొప్ప గొప్ప వ్యక్తులకు వారి వారి ఆచరణల రీత్యా బహుమానమిచ్చాడు, లేదా శిక్ష విధించాడు.

9. అంటే, ఈ చారిత్రక సంఘటనలలో ఎన్నో సూచనలున్నాయి. వాటిలో మనిషి, దేవుని ఏకత్వ భావన సత్యమయిందనడానికి నిరూపణలు కానగలడు; ఇంకా చర్య ప్రతిచర్యల నియమం విశ్వజనీనమయిన నియమమనే సత్యాన్నీ గుర్తించగలడు. అది ఆసాంతం సత్యాసత్యాల శాస్త్రీయ, నైతిక వ్యత్యాసం ఆధారంగా స్థాపితమయి ఉందని, దాని అవసరాలు నెరవేరాలంటే, మరో లోకం, అంటే పరలోకం అనివార్యమని తెలుసుకుంటాడు. ఈ యదార్థానికి కూడా వాటిలో అగణ్యమయిన సాక్ష్యాధారాలు ప్రాప్తమవుతాయి. ఇంకా ఈ సంఘటనల్లోని సూచనల ద్వారా, మిథ్యా విశ్వాసాలు, బూటకపు సిద్ధాంతాల ఆధారంగా జీవన నిర్మాణం జరిగితే కలిగే చెడు పరిణామాలను కూడా మనిషి తెలుసుకోగలడు, వాటి ద్వారా గుణపాఠమూ గ్రహించగలడు.

10. అంటే, ఈ సూచనలయితే ఉన్నాయి. కాని వాటి ద్వారా

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِ اذْكُرُوا نِعْمَةَ اللَّهِ عَلَيْكُمْ إِذْ أَنجَاكُم مِّنْ آلِ فِرْعَوْنَ يَسُومُونَكُمْ
سُوءَ الْعَذَابِ وَيُذَبِّحُونَ أَبْنَاءَكُمْ وَيَسْتَحْيُونَ نِسَاءَكُمْ ۚ وَفِي ذَٰلِكُم بَلَاءٌ مِّن رَّبِّكُمْ
عَظِيمٌ ﴿٦﴾ وَإِذْ تَأَذَّنَ رَبُّكُمْ لَئِن شَكَرْتُمْ لَأَزِيدَنَّكُمْ وَلَئِن كَفَرْتُمْ إِنَّ عَذَابِي لَشَدِيدٌ ﴿٧﴾ ع ١
وَقَالَ مُوسَىٰ إِن تَكْفُرُوا أَنتُمْ وَمَن فِي الْأَرْضِ جَمِيعًا فَإِنَّ اللَّهَ لَغَنِيٌّ حَمِيدٌ ﴿٨﴾

6 – 8 మూసా తన జాతిని ఉద్దేశించి ఇలా ఉపదేశించినప్పటి ఉదంతాన్ని గుర్తు చేసుకోండి, "అల్లాహ్ మీకు చేసిన మహోపకారాన్ని జ్ఞాపకముంచుకోండి. ఆయన మిమ్మల్ని ఫిర్‌ఔన్ ప్రజల బారి నుండి రక్షించాడు. వారు మిమ్మల్ని ఎంతో ఘోరమయిన కష్టాలకు గురి చేసేవారు, మీ మగ సంతానాన్ని హతమార్చేవారు, మీ స్త్రీలను సజీవంగా ఉండనిచ్చేవారు. ఇందులో మీ ప్రభువు మీకు పెట్టిన పెద్ద పరీక్ష ఒకటి ఉండింది. (ع 1) బాగా గుర్తుచేసుకోండి, మీ ప్రభువు మిమ్మల్ని ముందే హెచ్చరించాడు, "మీరు కృతజ్ఞులయి ఉన్నట్లయితే[11] మీకు నేను మరింతగా అనుగ్రహిస్తాను; మరి కృతఘ్నత కనబరచినట్లయితే నా శిక్ష బహు కఠినమయింది"[12] అని. ఇంకా మూసా చెప్పాడు, "మీరు తిరస్కరించినా, భువిలో నివసించేవారంతా కలసి తిరస్కరించినా అల్లాహ్ నిరపేక్షాపరుడు, తనంతట తాను స్తవనీయుడు."[13]

ప్రయోజనం పొందడం అందరివల్లా అయ్యే పనికాదు. అల్లాహ్ పెట్టిన పరీక్షలను సహన స్థయిర్యాలతో దాటిపోగలవారు, అల్లాహ్ శుభవరాలను సరిగ్గా గుర్తించి వాటికి సరయిన కృతజ్ఞతాభి వాదాలు తెలుపుకునేవారు – ఇలాంటి వారివల్లనే అది సాధ్యం. అల్పబుద్ధులు, సంకుచిత మనస్కులు, కృతఘ్నులయిన వారు ఈ సూచనల్ని గ్రహించగలిగినా వారి నైతిక బలహీనతలు వారిని ఈ గ్రహింపు ద్వారా ప్రయోజనం పొందనివ్వవు.

11. అంటే, మా వరప్రసాదాల ధర్మం ఏమిటో గుర్తించి, వాటిని సరిగ్గా వినియోగిస్తే, మా ఆజ్ఞలకు ప్రతిగా తలబిరుసుతనాన్నీ, పొగరుమోతుతనాన్ని కనబరచకపోతే, మా ఉపకారాన్ని అంగీక రించి మాకు విధేయులయి జీవిస్తే – అని అర్థం.

12. ఇదే విషయాన్ని ప్రస్తావించిన ప్రసంగం బైబిల్ ద్వితీయో పదేశ కాండములో చాలా విశదంగా వివరంగా ఉటంకించ బడింది. మహనీయ మూసా(అ) తాను దివంగతు డయ్యే కొన్ని రోజుల ముందు చేసిన ఈ ప్రసంగంలో బనీ ఇస్రాయీల్‌కు వారి చరిత్రలోని ప్రముఖ ఘట్టాలన్నింటినీ గుర్తు చేస్తారు. తరువాత అల్లాహ్ తన ద్వారా బనీ ఇస్రాయీల్ కోసం పంపిన తౌరాత్‌లోని ఆదేశాలను పునరుద్ఘాటిస్తారు. ఆ తరువాత ఒక సుదీర్ఘ ప్రసంగం చేస్తారు. అందులో, వారు తమ ప్రభు ఆదేశా లకు విధేయులయి మెలిగితే ఏ ఏ బహుమానాలతో సత్కరింపబడ తారో, అవిధేయులయినట్లయితే ఎటువంటి శిక్ష విధించడం జరుగుతుందో తెలుపుతారు. ఈ ప్రసంగం ద్వితీయో పదేశ కాండములోని 4,6,8,10,12వ అధ్యాయాలలోను, 28 నుండి 30వ అధ్యాయాల వరకు వ్యాపించి ఉంది. అందులోని కొన్ని చోట్లనయితే అత్యంత ప్రభావవంతంగా, గుణపాఠం గ్రహించ గలిగే రీతిలో బోధించడం జరిగింది. ఉదాహరణగా దానిలోని కొన్ని వాక్యాలు ఇక్కడ ఉటంకిస్తున్నాము. దీని ద్వారా ఆ ప్రసంగం మొత్తాన్నీ ఊహించుకోవచ్చు.

> ఇశ్రాయేలూ వినుము, మన దేవుడైన యెహోవా అద్వితీ యుడగు యెహోవా. నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మ తోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింప వలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయ ములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను

اَلَمْ يَاْتِكُمْ نَبَؤُا الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ قَوْمِ نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ ۛ وَالَّذِيْنَ مِنْۢ بَعْدِهِمْ ۛ
لَا يَعْلَمُهُمْ اِلَّا اللّٰهُ ۛ جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَرَدُّوْٓا اَيْدِيَهُمْ فِيْٓ اَفْوَاهِهِمْ
وَقَالُوْٓا اِنَّا كَفَرْنَا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ وَاِنَّا لَفِيْ شَكٍّ مِّمَّا تَدْعُوْنَنَآ اِلَيْهِ مُرِيْبٍ ۝

9 -12 మీకు[14] పూర్వం గతించిన జాతుల సమాచారం మీకు అందలేదా? నూహ్, ఆద్, సమూద్ జాతులు, వారి తరువాత వచ్చిన అనేక జాతులు – వాటన్నింటి లెక్క అల్లాహ్‌కే తెలుసు. వారి దైవ సందేశహరులు వారి వద్దకు అతి స్పష్టమయిన విషయాలు, ప్రస్ఫుటమయిన సూచనలు తీసుకు వచ్చినప్పుడు వారు తమ చేతులతో నోళ్ళు నొక్కుకున్నారు,[15] పైగా ఇలా అన్నారు, "నీకు ఇచ్చి పంపిన సందేశాన్ని మేము స్వీకరించడం లేదు, ఇంకా నీవు మాకు పిలుపు నిస్తున్న విషయంలోనయితే మేము తీవ్ర ఆందోళనకరమయిన సందేహంలో పడిపోయాము."[16]

నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను. (ద్వి : 6: 4 -7)

కాబట్టి ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గములన్నిటిలో నడుచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణాత్మతోను సేవించి, నీ మేలు కొరకు నేడు నేను నీకాజ్ఞాపించు యెహోవా ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచుకొందుననుమాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు? చూడుము, ఆకాశము, మహాకాశము, భూమియు, అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే. (ద్వి : 10 : 12-14)

నీవు నీ దేవుడైన యెహోవా మాటను శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనముల కంటే నిన్ను హెచ్చించును. నీవు నీ దేవుడైన యెహోవా మాట వినిన యెడల ఈ దీవెనలన్నియు నీ మీదికి వచ్చి నీకు ప్రాప్తించును. నీవు పట్టణములో దీవింపబడుదువు; పొలములో దీవింపబడుదువు..... నీ మీద పడు నీ శత్రువులను యెహోవా నీ యెదుట హతమగునట్లు చేయును;..... నీ కోట్లలోను నీవు చేయు ప్రయత్నములన్నిటిలోను నీకు దీవెన కలుగునట్లు యెహోవా ఆజ్ఞాపించును.... ఆయన తనకు ప్రతిష్ఠిత జనముగా నిన్ను స్థాపించును భూప్రజలందరు యెహోవా నామమున నీవు పిలువబడుచుండుట చూచి నీకు భయపడుదురు..... నీవు అనేక జనములకు అప్పిచ్చెదవు కాని అప్పు చేయవు..... యెహోవా నిన్ను తలగా నియమించునుగాని తోకగా నియమింపడు. నీవు పైవాడవుగా ఉందువుగాని క్రిందివాడవుగా ఉండవు. (ద్వి: 28 : 1-14)

నేను నేడు నీకాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాట వినని యెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును. పట్టణములో నీవు శపింపబడుదువు; పొలములో నీవు శపింపబడుదువు;..... నీవు చేయబూనుకొను కార్యములన్నిటి విషయములోను యెహోవా శాపమును, కలవరమును, గద్దింపును నీ మీదికి తెప్పించును.... తెగులు నిన్ను వెంటాడును..... నీ తల పైని ఆకాశము ఇత్తడి వలె ఉండును, నీ క్రిందనున్న నేల యినుము వలె ఉండును.... యెహోవా నీ శత్రువుల యెదుట నిన్ను ఓడించును ఒక్క మార్గమున వారి యెదుటికి బయలుదేరి నీవు యేడు మార్గముల వారి యెదుట నుండి పారిపోయి..... స్త్రీని ప్రధానము చేసికొందువు గాని

قَالَتْ رُسُلُهُمْ اَفِي اللّٰهِ شَكٌّ فَاطِرِ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يَدْعُوْكُمْ لِيَغْفِرَ لَكُمْ
مِّنْ ذُنُوْبِكُمْ وَيُؤَخِّرَكُمْ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ؕ قَالُوْٓا اِنْ اَنْتُمْ اِلَّا بَشَرٌ مِّثْلُنَا ؕ
تُرِيْدُوْنَ اَنْ تَصُدُّوْنَا عَمَّا كَانَ يَعْبُدُ اٰبَآؤُنَا فَاْتُوْنَا بِسُلْطٰنٍ مُّبِيْنٍ ۝١٠

వారి ప్రవక్తలు, "మీకు దైవం పట్లనే సందేహముందా, భూమీ ఆకాశాల సృష్టికర్త పట్ల?[17] ఆయనే మిమ్మల్ని పిలుస్తున్నాడు, మీ అపరాధాలను మన్నించాలని, నిర్దిష్ట సమయం వరకు మీకు వ్యవధి నివ్వాలని"[18] అని చెప్పారు. వారు, "నీవు మావంటి మనిషివి తప్ప మరేమీ కావు;[19] మా తాత ముత్తాతల కాలం నుండి పూజిస్తూ వస్తున్న శక్తుల ఆరాధనల నుండి నీవు మమ్మల్ని మాన్పించాలని కోరుతున్నావు. అయితే సరే, ఏదయినా స్పష్టమయిన ప్రమాణం తీసుకురా"[20] అని బదులిచ్చారు.

వేరొకడు ఆమెను కూడును. ఇల్లు కట్టుదువుగాని దానిలో నివసింపవు. ద్రాక్ష తోట నాటుదువుగాని దాని పండ్లు తినవు. నీ యెద్దు నీ కన్నుల యెదుట వధింపబడును..... గనుక ఆకలిదప్పులతోను వస్త్ర హీనతతోను అన్ని లోపములతోను యెహోవా నీ మీదికి రప్పించు నీ శత్రువులకు దాసుడవగుదువు. వారు నిన్ను నశింపజేయు వరకు నీ మెడ మీద ఇనుప కాడి యుంచుదురు..... దేశము యొక్క ఈ కొన మొదలుకొని ఆ కొన వరకును సమస్త జనముల లోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును.

(ద్వి : 28 : 15-64)

13. ఇక్కడ మహనీయ మూసా (అ), ఆయన జాతి వ్యవహారాన్ని క్లుప్తంగా సూచించడంలోగల ఉద్దేశ్యం ఏమిటంటే, మక్కావాసులకు ఒక విషయాన్ని తెలుపడం: అల్లాహ్ ఒక జాతికి ఉపకారం చెయ్యగా దానికి ప్రతిగా ఆ జాతి విద్రోహానికి, తిరుగుబాటుకు పాల్పడితే అలాంటి జాతి చాలా హేయమయిన పరిణామాన్ని చవిచూడవలసి ఉంటుంది; అలాంటి పరిణామాన్ని మీ కళ్ళ ఎదుటే బనీ ఇస్రాయీల్ అనుభవిస్తోంది; ఇక మీరు కూడా దేవుని ఈ వరప్రసాదానికి, ఈ మహోపకారానికి సమాధానంగా శుభవరాన్ని తిరస్కరించి అదే పరిణామాన్ని చూడగోరుతున్నారా?

ఇక్కడ మరో మాట కూడా విశదమవ్వాలి. అల్లాహ్ తాను అందజేసిన ఏ వరప్రసాదానికి విలువనివ్వాలని కోరుతున్నాడో అది విశేషమయిన వరప్రసాదం. అరేబియా ప్రవక్త ముహమ్మద్ (స)ని వారి మధ్యన పుట్టించాడు, ఆయన ద్వారా వారి వద్దకు మహోజ్వలమయిన బోధనను పంపాడు. ఈ బోధనను గురించి ప్రవక్తశ్రీ(స) కురైష్ ప్రజలకు మాటిమాటికీ చెప్పేవారు – 'నేను చెప్పే ఒక్క వచనాన్ని అంగీకరించండి అరబ్బు, అరబ్బేతర భూభాగాలు అన్నీ మీ అధీనంలోకి వచ్చేస్తాయి.'

14. పైన హజ్రత్ మూసా (అ) ప్రసంగం ముగిసింది. ఇక నేరుగా మక్కా తిరస్కారుల్ని సంబోధించడం ప్రారంభమయింది.

15. ఈ పదాల వ్యాఖ్యానంలో వ్యాఖ్యాతల మధ్య చాలా విభేదాలున్నాయి. విభిన్న వ్యక్తులు వివిధ అర్థాలు చెప్పారు. మా దృష్టిలో వీటి దగ్గరి భావం, మనం తెలుగులో 'చెవులు మూసుకున్నాడు' లేదా 'ముక్కు మీద వేలు వేసుకున్నాడు' అని పలికేటటువంటిది. ఎందువల్లనంటే తరువాతి వాక్యంలో అతి స్పష్టంగా నిరాకరణ, సంభ్రమం రెండు భావాలూ ఇమిడి ఉన్నాయి, కొంత ఆగ్రహం కూడా మిళితమయి ఉంది.

16. అంటే, నెమ్మది లేకుండా చేసినటువంటి సందేహం అన్న మాట. ఇది సత్య సందేశంలోని ప్రత్యేకత. అది ప్రారంభమయినప్పుడు దాని కారణంగా అంతా అతలాకుతలమవడమయితే తప్పక జరుగుతుంది. తిరస్కరించే వారయినా వ్యతిరేకించే వారయినా పూర్తి నమ్మకంతో తిరస్కరించనూ లేరు, వ్యతిరేకించనూ లేరు. వారు ఎంత ఖండితంగా దాన్ని తిరస్కరించినా, దాని వ్యతిరేకతలో ఎంత శక్తినుపయోగించినా సందేశంలోని సత్యత, దాని సహేతుకమయిన ఆధారాలు, దాని నిక్కచ్చయిన, నిష్పాక్షికమయిన మాటలు, దాని మనోజ్ఞమయిన భాష,

قَالَتْ لَهُمْ رُسُلُهُمْ إِنْ نَّحْنُ إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ وَلٰكِنَّ اللّٰهَ يَمُنُّ عَلٰى مَنْ
يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۚ وَمَا كَانَ لَنَآ أَنْ نَّأْتِيَكُمْ بِسُلْطٰنٍ إِلَّا بِإِذْنِ اللّٰهِ ۚ
وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ﴿١١﴾ وَمَا لَنَآ أَلَّا نَتَوَكَّلَ عَلَى اللّٰهِ وَقَدْ هَدٰىنَا
سُبُلَنَا ۚ وَلَنَصْبِرَنَّ عَلٰى مَآ أٰذَيْتُمُوْنَا ۚ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ﴿١٢﴾ ع ١٤

వారి ప్రవక్తలు వారికి ఇలా చెప్పారు, "వాస్తవంగా మేము మీ వంటి మనుషులమే తప్ప మరేమీ కాము. కాని అల్లాహ్ తన దాసుల్లో తాను కోరిన వారిని అనుగ్రహిస్తాడు.[21] మీకు ఏదయినా ప్రమాణం తెచ్చి చూపెట్టడం మా అధీనంలో లేని విషయం. ప్రమాణం ఏదయినా అల్లాహ్ అనుజ్ఞతోనే అందగలదు, విశ్వసించే వారు అల్లాహ్‌నే నమ్ముకోవలసి ఉంటుంది. మనం అల్లాహ్‌నే ఎందుకు నమ్ముకోరాదు – నిజానికి మన జీవన మార్గాలలో మనకు దారి చూపిన వాడు ఆయనే అయినప్పుడు? మీరు మాకు పెడుతున్న యాతనలకు మేము సహనం వహిస్తాము; భరోసా చేసేవారు అల్లాహ్‌పైనే భారం మోపాలి." ع 2

సందేశకుని మచ్చలేని చరిత్ర, అతన్ని విశ్వసించే వారి జీవితాల్లో కనిపించే ప్రస్ఫుటమయిన విప్లవం, సత్య వాక్కుకు అనుగుణమయిన వారి పరిశుద్ధ ఆచరణ – ఇవన్నీ కలసి ఎంతటి పచ్చి విరోధి అయినా అతని హృదయంలో అలజడిని తప్పక సృజించేవి. సత్య సందేశకులను వ్యాకులపరిచేవాడు స్వయంగానూ వ్యాకులపడేవాడు.

17. దైవసందేశహరులు ఈ మాట పలకడానికి కారణం, అన్ని కాలాల్లోనూ బహుదైవారాధకులు దేవుని అస్తిత్వాన్ని అంగీకరించేవారు, భూమ్యాకాశాల స్రష్ట ఆయనేనని ఒప్పుకునేవారు కూడా. ఈ కారణంగానే దైవప్రవక్తలు ప్రశ్నించేవారు, 'ఇంతకూ మీకు సందేహం కలగడానికి కారణం ఏమిటీ? గగన భువనాలను సృష్టించిన అల్లాహ్ మాత్రమే మీ సేవకూ, దాస్యానికీ వాస్తవమయిన అర్హుడు అన్నదే తప్ప మా పిలుపులో మరేముంది? అయితే మీకు అల్లాహ్ విషయంలోనే అనుమానం ఏర్పడిందా?'

18. నిర్దిష్ట సమయం అంటే వ్యక్తుల మృత్యువు సమయమూ కావచ్చు, ప్రళయమూ కావచ్చు. జాతుల విషయానికి వస్తే వాటి ఉత్థాన పతనాలకు అల్లాహ్ వద్ద కాల నిర్ణయం, వారి లక్షణాలకు కట్టుబడి ఉంటుంది. ఒక మంచి జాతి తనలో చెడుగును సృష్టించుకుంటే దాని ఆచరణ వ్యవధిని తగ్గించి దాన్ని సర్వనాశనం చెయ్యడం జరుగుతుంది. ఒక చెడిపోయిన జాతి తనలోని దుర్గుణాలను సద్గుణాలుగా మార్చుకుంటే దాని ఆచరణ వ్యవధిని పెంచడం జరుగుతుంది. ఆ వ్యవధిని ప్రళయం వరకు పొడిగించడం కూడా సాధ్యమే. ఇదే విషయం రా'ద్ సూరా 11వ ఆయత్‌లో సూచనప్రాయంగా చెప్పబడింది. 'ఒక జాతి తన లక్షణాలను మార్చుకోనంత వరకు అల్లాహ్, దాని స్థితిని మార్చివేయడం జరగదు.'

19. వారి భావమేమిటంటే, నీవు అన్ని విధాలా మాలాంటి మానవుడివిగానే కనబడుతున్నావు. తింటున్నావు, త్రాగుతున్నావు, నిద్రపోతావు, నీకు భార్యా పిల్లలున్నారు, ఆకలిదప్పులు, వ్యాధి, బాధ, ఎండ, చలి అన్ని విషయాల అనుభూతుల్లోను, మానవీయ బలహీనతల్లోను మాలాంటి వాడివే. నీలో ఏ విధమయిన అసాధారణత మాకు అగుపడటంలేదు. ఒకవేళ అలా ఉన్నట్లయితే నీవు దైవ సాన్నిధ్యంలో బాగా పలుకుబడి గల వ్యక్తివని, దేవుడు నీతో సంభాషిస్తాడని, దైవదూతలు నీ వద్దకు వస్తూ ఉంటారని నమ్మేవారము.

20. అంటే, మేము కళ్ళతో చూడగలిగే, చేతులతో స్పర్శించగలిగే ప్రమాణం అన్న మాట; దాని ద్వారా నిజంగా దేవుడే నిన్ను

وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لِرُسُلِهِمْ لَنُخْرِجَنَّكُمْ مِّنْ اَرْضِنَآ اَوْ لَتَعُوْدُنَّ فِيْ مِلَّتِنَا ؕ
فَاَوْحٰٓى اِلَيْهِمْ رَبُّهُمْ لَنُهْلِكَنَّ الظّٰلِمِيْنَ ﴿١٣﴾ وَ لَنُسْكِنَنَّكُمُ الْاَرْضَ مِنْۢ بَعْدِهِمْ ؕ
ذٰلِكَ لِمَنْ خَافَ مَقَامِيْ وَ خَافَ وَعِيْدِ ﴿١٤﴾ وَاسْتَفْتَحُوْا وَخَابَ كُلُّ جَبَّارٍ عَنِيْدٍ ﴿١٥﴾
مِّنْ وَّرَآئِهٖ جَهَنَّمُ وَ يُسْقٰى مِنْ مَّآءٍ صَدِيْدٍ ﴿١٦﴾ يَّتَجَرَّعُهٗ وَلَا يَكَادُ يُسِيْغُهٗ
وَيَاْتِيْهِ الْمَوْتُ مِنْ كُلِّ مَكَانٍ وَّمَا هُوَ بِمَيِّتٍ ؕ وَمِنْ وَّرَآئِهٖ عَذَابٌ غَلِيْظٌ ﴿١٧﴾

13 – 17 చివరికి తిరస్కారులు తమ ప్రవక్తలకు చెప్పివేశారు, "మీరు మా సముదాయంలోకి ఎలాగయినా మరలి రావలసి ఉంటుంది[22] లేకపోతే మేము మిమ్మల్ని మా దేశం నుండి వెళ్ళగొడతాము" అని. అప్పుడు వారి ప్రభువు వారికి 'వహీ' పంపాడు, "మేము ఈ దుర్మార్గుల్ని సంహరిస్తాము, వారి తరువాత మిమ్మల్ని ధరణిలో వసింపజేస్తాము.[23] నా సన్నిధిలో సమాధానం చెప్పుకోవలసి ఉందని భయపడేవానికి, నా అభిశాపానికి భీతిల్లే వానికి బహుమానం ఇది." వారు తీర్పును కోరారు, (కాగా వారికి ఇలా తీర్పు చేయడం జరిగింది); ప్రతి దురహంకారి అయిన సత్య తిరస్కారి ఎదురుదెబ్బ తిని పరాజితుడయ్యాడు.[24] మరి ఆ తరువాత అతనికి మున్ముందు నరకమే ఉంది, అక్కడ అతనికి నెత్తుటి కడుగు వంటి నీరు త్రాగేందుకు ఇవ్వబడుతుంది, దాన్ని అతడు బలవంతాన గొంతులో దించడానికి యత్నిస్తాడు, కాని అతి కష్టంగానే అది మ్రింగుడుపడుతుంది, మృత్యువు అన్ని వైపులా అతన్ని ఆవరించి ఉంటుంది, కాని అతడు మరణించలేకపోతాడు; ఆపైన ఓ తీవ్రయాతన అతని ప్రాణాలను తోడడానికి సిద్ధంగా ఉంటుంది.

పంపాడని, నీవు తెచ్చిన సందేశం నిజంగా దైవసందేశమేనని నమ్మేవారం.

21. అంటే, నిస్సందేహంగా మేమయితే మానవులమే. కాని సత్యజ్ఞానం, పరిపూర్ణ అంతర్ దృష్టిని ప్రసాదించడానికి దేవుడు మీ మధ్యన మమ్మల్నే ఎన్నుకున్నాడు. ఈ విషయంలో, మా అధీనంలో ఏమీ లేదు. ఇది అల్లాహ్ అధికారాలకు సంబంధించిన విషయం. ఆయన తన దాసుల్లో ఎవరికి ఏది ఇవ్వగోరితే అదే ఇస్తాడు. మేము మా వద్దకు వచ్చింది మీ వద్దకూ పంప లేము, మాకు అవగతమయిన సత్యాల నుండి కళ్ళు మూసుకుని ప్రవర్తించనూలేము.

22. దైవప్రవక్తలు (అ) ఆ బాధ్యతలపైన నియుక్తులయ్యే ముందు తమ దారితప్పిన జాతుల మత సముదాయంలో చేరి ఉంటారని దీని భావం కాదు. భావమేమిటంటే, దైవదౌత్య బాధ్యతలు అప్పగించబడకపూర్వం వారు ఒక విధంగా మౌన జీవితం గడిపేవారు. ఏ ధర్మాన్నీ ప్రచారం చేసేవారు కారు, చెలామణిలో ఉన్న ఏ ధర్మాన్నీ నిరాకరించేవారు కూడా కారు, అందువల్ల వారి జాతి వారిని తమ మత సముదాయంలోనే ఉన్నట్లు భావించేది; తీరా దైవ దౌత్యకార్యం ప్రారంభించగానే వారు తమ తాతముత్తాతల మత సముదాయం నుండి బయటపడ్డారని నిందమోపడం జరిగేది. నిజానికి వారు దైవదౌత్యానికి పూర్వం కూడా బహుదైవారాధకుల మత సముదాయంలో ఉండేవారు కారు; అలా ఉన్నట్లయితే వారు బయటికి వచ్చినట్లు నిందమోపడం సబబు అయ్యేది.

23. అంటే, భయపడకు, నీవు ఈ దేశంలో ఉండజాలవని వీరంటున్నారు. కాని వీరే ఈ భూభాగంలో ఉండజాలరని, ఇకపై నిన్ను అంగీకరించినవారే ఇక్కడ ఉంటారని మేమంటున్నాము.

مَثَلُ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ اَعْمَالُهُمْ كَرَمَادِ ِۨاشْتَدَّتْ بِهِ الرِّيْحُ فِيْ يَوْمٍ عَاصِفٍ ؕ لَا
يَقْدِرُوْنَ مِمَّا كَسَبُوْا عَلٰى شَيْءٍ ؕ ذٰلِكَ هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ ﴿١٨﴾ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ بِالْحَقِّ ؕ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَيَاْتِ بِخَلْقٍ جَدِيْدٍ ﴿١٩﴾ وَّمَا ذٰلِكَ عَلَى اللّٰهِ بِعَزِيْزٍ ﴿٢٠﴾

18 – 20 ఎవరయితే తమ ప్రభువు పట్ల తిరస్కారం చూపారో, వారి ఆచరణల ఉపమానం బూడిదవంటిది, దాన్ని తుఫాను దినం నాటి సుడిగాలి ఎగరవేసుకుపోయింది. వారు తమ ఆచరణల ఫలాన్ని దేన్నీ పొందలేకపోతారు.[25] ఇదే కడు హీనంగా దారితప్పడం అంటే. నీవు గమనించటం లేదా, అల్లాహ్ గగన భువనాల సృష్టిని ధర్మబద్ధంగా నెలకొలిపాడని?[26] ఆయన కోరుకుంటే మిమ్మల్ని తీసుకుపోయి మీకు మారుగా మరో సృష్టిని తీసుకురాగలడు. ఇలా చేయడం ఆయనకు ఏమాత్రం కష్టసాధ్యం కాదు.[27]

24. ఒక విషయం ఇక్కడ గుర్తుంచుకోవాలి. నిజానికి మక్కా తిరస్కారులు ప్రవక్త మహనీయులతో చేసే సంభాషణకు ఈ చారిత్రక వివరణ రూపంలో సమాధానం ఇవ్వడం జరుగుతోంది. ప్రస్తావన చూస్తే గతించిన ప్రవక్తలు, వారి జాతుల మధ్య జరిగిన సంఘటనలకు సంబంధించింది. కాని ఈ సూరా అవతరణ కాలంలో సంభవిస్తున్న పరిస్థితులకు అది సరిగ్గా అద్దంపడుతోంది. ఈ సందర్భంలో మక్కా తిరస్కారుల్ని, అంతేకాదు అరేబియా బహుదైవారాధకులందరినీ అత్యంత స్పష్టంగా హెచ్చరించడం జరిగింది – మీ భవిష్యత్తు, మహనీయ ముహమ్మద్(స) అందజేసే సందేశానికి ప్రతిగా మీరు అనుసరించే వైఖరిపైన ఆధారపడి ఉంటుంది. దీన్ని స్వీకరిస్తే అరేబియా భూభాగంలో జీవించగలుగుతారు. దీన్ని తిరస్కరిస్తే ఇక్కడ మీరు మచ్చుకు కూడా మిగులకుండా నిర్మూలించబడతారు. కాగా ఈ మాటను తరువాతి చారిత్రక ఘటనలు ఒక నిరూపిత వాస్తవంగా రూపొందించాయి. ఈ భవిష్యవాణి పలికి ఇంకా పదిహేనేళ్ళయినా పూర్తికాకమునుపే అరేబియా భూభాగంలో ఒక్క బహుదైవారాధకుడు కూడా మిగులలేదు.

25. అంటే, తమ స్వామి పట్ల నమ్మకద్రోహం, విశ్వాసఘాతుకం, స్వాతంత్ర్య ప్రకటన, అవిధేయత, తలబిరుసుతనం వంటి వైఖరిని అవలంబించిన వారు, దైవప్రవక్తలు అందజేసే సందేశంలోని దైవవిధేయత, దైవదాస్యాల విధానాన్ని స్వీకరించడానికి తిరస్కరించిన వారన్నమాట. ఇలాంటి వారి యావజ్జీవిత ఘనకార్యం, జీవితమంతా కూడబెట్టిన ఆచరణా సంపద అంతా నిష్ఫలమయినదిగా నిరర్థకమయినదిగా రుజువవుతుంది. అది ఒక బూడిద కుప్పలా రూపొందుతుంది. అది ప్రోగవుతూ ప్రోగవుతూ చాలా కాలం తరువాత పెద్ద గుట్టలా తయారవగా కేవలం ఒక రోజు వచ్చిన పెనుగాలి దాన్ని ఎగురవేసుకుపోయింది – కడకు దాని ఒక్కొక్క రవ్వ కూడా చెల్లాచెదరయిపోయింది. వారు గడించిన కనులవిందుచేసే సంస్కృతి, వారు ఏర్పరచిన ఘనత చెందిన నాగరికత, వారు నిలబెట్టిన వింత గొలిపే పరిశ్రమలు, వారి బలోపేతమయిన సామ్రాజ్యాలు, వారి మహోన్నతమయిన విశ్వవిద్యాలయాలు, వారు నెలకొలిపిన శాస్త్రాలు, కళలు, లలిత సాహిత్యం, ఘన సాహిత్యాల అనంత భండారాలు, కడకు వారి ఆరాధనలు, వారి బాహ్యపరమయిన సత్కార్యాలు, వారు ప్రపంచంలో స్థాపించి గర్వపడే పెద్ద పెద్ద దాన ధర్మ సంస్థలు, సంఘసేవా కార్యకలాపాలు – అన్నీ చివరికి ఒక బూడిద కుప్పలానే రుజువవుతాయి. దాన్ని ప్రళయ దినపు పెనుగాలి పూర్తిగా తుడిచిపెట్టేస్తుంది. పరలోక వ్యవస్థలో దాన్ని దేవుని తరాజులో పెట్టి కాస్తయినా బరువు గడించడానికి దాని ఒక్క రవ్వ కూడా వారికి ప్రాప్తం కాదు.

26. పైన పేర్కొన్న వాదానికి ఇది నిదర్శనం. భావం ఏమిటంటే, ఈ మాట విని మీకు ఆశ్చర్యం ఎందుకు కలుగుతోంది? మీరు గమనించడం లేదా, ఈ మహోన్నత భూమ్యాకాశాల సృష్టి కర్మాగారం 'సత్యం' ఆధారంగా నెలకొన్నదే తప్ప 'అసత్యం' ఆధారంగా

وَبَرَزُوا لِلّٰهِ جَمِيعًا فَقَالَ الضُّعَفٰٓؤُا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا لَكُمْ تَبَعًا
فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ عَنَّا مِنْ عَذَابِ اللّٰهِ مِنْ شَيْءٍ ۭ قَالُوْا لَوْ هَدٰىنَا
اللّٰهُ لَهَدَيْنٰكُمْ ۭ سَوَاۗءٌ عَلَيْنَآ اَجَزِعْنَآ اَمْ صَبَرْنَا مَا لَنَا مِنْ مَّحِيْصٍ ﴿٢١﴾ ع ٣ ١٥

21 వీరందరూ మూకుమ్మడిగా అల్లాహ్ సమక్షంలో ముసుగు తొలగి నిల్చున్నప్పుడు,[28] వారిలో ప్రపంచంలో బలహీనులయి ఉన్నవారు, పెద్దలుగా చెప్పుకునే వారిని ఉద్దేశించి, "ప్రపంచంలో మేము మీకు విధేయులమయి ఉండేవారము, ఇప్పుడు మీరు మమ్మల్ని అల్లాహ్ శిక్ష నుండి రక్షించడానికి కూడా ఏమయినా చేయగలరా?"అని అడుగుతారు. దానికి వారు సమాధానంగా, "అల్లాహ్ మాకు ఏదయినా విమోచన మార్గం చూపి ఉన్నట్లయితే మేము తప్పకుండా మీకు కూడా చూపెట్టేవారము. ఇప్పుడు అంతా ఒక్కటే– మనం వ్యాకులపడి అసహనం ప్రదర్శించినా, సహనం చూపినా – ఎట్టి పరిస్థితిలోనూ మనం తప్పించుకునే మార్గమేదీ లేదు."[29] ع 3

కాదని? ఇక్కడ యదార్థం, వాస్తవికతల ఆధారంగా తప్ప, కేవలం నిరాధారమయిన ఊహలు, అనుమానాల ప్రాతిపదికగా ఏర్పరచిన దేనికయినా సుస్థిరత ప్రాప్తం కాదు. దానికి నిలకడ, మనుగడ లభించే అవకాశమేదీ లేదు. దాన్ని నమ్ముకుని పని చేసే వాడు ఎన్నటికీ తన నమ్మకంలో సఫలీకృతుడు కాజాలడు. నీటి మీద వ్రాతలు వ్రాసిన వాడు, ఇసుక మీద భవంతులు కట్టినవాడు తన వ్రాతలు మిగిలి ఉంటాయని, భవంతులు నిలిచి ఉంటాయని ఆశలు పెంచుకుంటే ఆ ఆశ ఎన్నటికీ పూర్తి కాదు. వ్రాతల్ని గ్రహించి నిలిపే లక్షణం నీటికి లేదు. కట్టడాలకు పునాది కాగలిగే యోగ్యత ఇసుకకూ లేదు. అందువల్ల సత్యాన్నీ వాస్తవికతను కాదని మిథ్యా ఆశల మీద తన ఆచరణకు ఆధారం ఏర్పరచుకుంటే అతను అపజయం పాలవడం తథ్యం. ఈ మాట మీకు అర్థమయ్యేటట్లయితే, మరో విషయం మీకు ఎందుకు బోధపడదు?– దేవుని ఈ విశ్వంలో తన్ను తాను దేవుని దాస్యం, విధేయతల నుండి విముక్తుడని ఊహించుకుని పని చేసే వ్యక్తి, లేదా దైవం తప్ప (నిజానికి ఎటువంటి దైవత్వంలేని) ఇతరులెవరి దైవత్వాన్నయినా స్వీకరించి జీవితం గడిపే వ్యక్తి జీవన కార్యకలాపాలన్నీ వ్యర్థమయిపోతాయంటే మీకు ఎందుకు బోధపడదు? మనిషి సర్వస్వతంత్రుడో లేదా దైవం తప్ప ఇతరుల దాసుడో అవడం వాస్తవం కాదు. అయితే అతడు సర్వస్వతంత్రుడు లేదా దైవం తప్ప ఇతరుల దాసుడు అనే అబద్ధం ఆధారంగా, ఈ వాస్తవ విరుద్ధ ఊహ ఆధారంగా తన ఆలోచన ఆచరణల వ్యవస్థను నెలకొలుపుకునే మానవుడు నీటి మీద వ్రాతలు వ్రాసే మూఢుని పరిణామాన్ని చూడకపోతే మరెలాంటి పరిణామాన్ని మీరు ఆశిస్తున్నారు?

27. వాదానికి నిదర్శనం చూపిన తరువాత వెంటనే ఈ వాక్యం ఒక హితబోధగా సెలవివ్వడం జరిగింది. దానితోపాటు అందులో ఒక అనుమాన నివృత్తి కూడా ఉంది. పైన పేర్కొన్న నిక్కచ్చయిన మాట వినగానే మనిషి హృదయంలో ఆ అనుమానం జనించడం సాధ్యం. ఎవరయినా ఇలా అడగవచ్చు కూడా, ఈ ఆయత్‌లలో చెప్పిన మాటే నిజమయితే ఇక్కడ అసత్యాన్ని ఆరాధించే ప్రతి వ్యక్తి, ప్రతి దుర్వర్తనుడు నాశన మెందుకు అవడు? దానికి సమాధానం ఇది, 'పిచ్చివాడా, అతన్ని నాశపరచడం అల్లాహ్‌కు అసాధ్యమయిన విషయమని అనుకుంటున్నావా? అల్లాహ్‌తో అతనికి ఏదయినా బంధుత్వముందా– అతని దౌష్ట్యం భరిస్తూ అల్లాహ్ బంధుప్రీతి కారణంగా గత్యంతరంలేక అతన్ని వదలివెయ్యడానికి? ఇది నిజం కాదు, నీకు బాగా తెలుసు ఇది నిజం కాదని. అలాంటప్పుడు, ఒక మిథ్యారాధన చేసే, దుష్ట వ్యవహారంగల జాతి అనునిత్యం, దైవం చేత తొలగించబడే ప్రమాదానికి లోనయి ఉందని, మరో జాతికి దాని స్థానంలో పనిచేసే అవకాశం ఇవ్వడం సాధ్యమని నీవు ఎందుకు అర్థంచేసుకోవు? ఈ ప్రమాదం క్రియారూపంలో

وَقَالَ الشَّيْطٰنُ لَمَّا قُضِيَ الْاَمْرُ اِنَّ اللّٰهَ وَعَدَكُمْ وَعْدَ الْحَقِّ وَوَعَدْتُّكُمْ
فَاَخْلَفْتُكُمْ ؕ وَمَا كَانَ لِيَ عَلَيْكُمْ مِّنْ سُلْطٰنٍ اِلَّاۤ اَنْ دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ
لِيْ ۚ فَلَا تَلُوْمُوْنِيْ وَلُوْمُوْۤا اَنْفُسَكُمْ ؕ مَاۤ اَنَا بِمُصْرِخِكُمْ وَمَاۤ اَنْتُمْ بِمُصْرِخِيَّ ؕ
اِنِّيْ كَفَرْتُ بِمَاۤ اَشْرَكْتُمُوْنِ مِنْ قَبْلُ ؕ اِنَّ الظّٰلِمِيْنَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٢٢﴾

22 మరి తీర్పు చేసివేసినప్పుడు షైతాన్ అంటాడు, "యదార్థంగా అల్లాహ్ మీకు చేసిన వాగ్దానాలన్నీ, మొత్తం నిజమయినవే, నేను చేసిన వాగ్దానాలన్నింటిలో నేను దేన్నీ నెరవేర్చలేదు.[30] నాకు మీపైన అధికారమయితే ఏదీ లేదు, నా దారి వైపునకు మిమ్మల్ని పిలువడం తప్ప నేను చేసిందేమీలేదు, మీరే నా పిలుపును అందుకుని అంగీకారం తెలిపారు.[31] ఇప్పుడు నన్ను నిందించకండి, మిమ్మల్ని మీరే నిందించుకోండి. ఇక్కడ నేనూ మీ మొరాలకించలేను, మీరున్నూ నా మొరాలకించలేరు. ఇంతకు ముందు మీరు నన్ను దైవత్వంలో సహవర్తునిగా[32] చేసినదాన్ని నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాను. ఇలాంటి అత్యాచారులకు వ్యధాభరితమయిన శిక్ష సునిశ్చితం."

సంభవించడానికి సమయం పడుతూ ఉందంటే అసలు ప్రమాదమే లేదన్న భ్రమలోపడి మైమరచిపోబాకు. దొరకిన గడవులో ఒక్కొక్క నిముషాన్ని విలువయినదిగా భావించు, తమ మిథ్యా ఆలోచన ఆచరణల వ్యవస్థలోని అస్థిరతను గ్రహించి దాన్ని అతి త్వరగా సరయిన సుస్థిర ప్రాతిపదికలపైన నెలకొలుపుకో'.

28. మూలంలో بَرَزُوْا **'బరజూ'** అనే పద ప్రయోగం జరిగింది. దానికి కేవలం బయటికి రావడం, ముందుకు రావడం అన్న అర్థమే కాదు, అందులో వ్యక్తమవడం, వెలువడటం, బయట పడటం అన్న భావమూ ఉంది. అందువల్లనే మేము 'ముసుగు తొలగి అల్లాహ్ సమక్షంలో నిలువడం' అని అనువదించాము. యదార్థం దృష్ట్యా దాసులు అనునిత్యం తమ ప్రభువు సమక్షంలో ముసుగు తొలగిన స్థితిలోనే ఉంటారు. కాని పరలోకంలో హాజరయిన రోజున, వారందరూ అల్లాహ్ న్యాయస్థానంలో హాజరయినప్పుడు వారికి కూడా తెలిసిపోతుంది, తాము ఆ సర్వాధికారి, తీర్పు దినపు స్వామి ఎదుట పూర్తిగా అనాచ్ఛాది తంగా ఉన్నామని, తమ పని ఏదయినా, ఆలోచన ఏదయినా, హృదయాంతరాళాలలో దాగి ఉన్న సంకల్పం ఏదయినా కూడా ఆయనకు అగోచరంగా లేదని.

29. ప్రపంచంలో కళ్ళు మూసుకుని ఇతరుల వెనక నడిచే వారికి, లేదా తమ బలహీనతను సాకుగా చూపి బలవంతులయిన దుర్మార్గులకు విధేయత చూపే వారికి – అందరికీ ఇది హెచ్చరిక. వారికి తెలుపడం జరిగింది, నేడు మీ నాయకులుగా, లీడర్లుగా, అధికారులుగా, పాలకులుగా చెలామణి అవుతున్నవారిలో ఏ ఒక్కరున్నూ మిమ్మల్ని రేపు దేవుని శిక్ష నుండి తప్పించలేరు. అందువల్ల నేడే ఆలోచించుకోండి, మీరు ఎవరి వెనుక నడుస్తున్నారో లేదా ఎవరి ఆజ్ఞను పాలిస్తున్నారో వారు స్వయంగా ఎక్కడికి వెళుతున్నారో, మిమ్మల్ని ఎక్కడికి చేర్చనున్నారో.

30. అంటే, మీ నిందలు, నిష్ఠూరాలు అన్నీ కొంత వరకు పూర్తిగా సరయినవే. అల్లాహ్ చెప్పింది సత్యమని, నేను చెప్పిందంతా అబద్ధమని అనడం నిజమే. ఈ వాస్తవాన్ని నేను ఎంత మాత్రం కాదనడం లేదు. అల్లాహ్ వాగ్దానాలు, అభిశాపాలలో ప్రతి మాటా యధాతథంగా నిజమయింది; మీరూ చూస్తూనే ఉన్నారు, నేనూ ఒప్పుకుంటున్నాను. నేను మీకు కలిగించిన నమ్మకాలు, పెట్టిన లాభాల ప్రలోభాలు, మిమ్మల్ని ఇరికించడానికి పరచిన అందమయిన ఆశల వలలు, అన్నింటినీ మించి, పరలోకం గిరలోకం ఏదీ లేదు, అంతా బూటకమని, ఉన్నా ఫలానా మహనీయుని పుణ్యం వల్ల నీవు లక్షణంగా బయటపడతావని

وَ اُدۡخِلَ الَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُ
خٰلِدِيۡنَ فِيۡهَا بِاِذۡنِ رَبِّهِمۡ ؕ تَحِيَّتُهُمۡ فِيۡهَا سَلٰمٌ ﴿۲۳﴾ اَلَمۡ تَرَ كَيۡفَ ضَرَبَ اللّٰهُ
مَثَلًا كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ اَصۡلُهَا ثَابِتٌ وَّفَرۡعُهَا فِى السَّمَآءِ ﴿۲۴﴾

23-27 దీనికి భిన్నంగా, ఎవరయితే ప్రపంచంలో విశ్వసించారో, సత్కార్యాలు చేశారో, వారు, దిగువన సెలయేళ్ళు ప్రవహించే తోటల్లో ప్రవేశింపజేయబడతారు. వారు అక్కడ తమ ప్రభువు అనుజ్ఞతో కలకాలం ఉంటారు, అక్కడ వారిని శాంతి శుభాకాంక్షలతో స్వాగతం పలకడం జరుగుతుంది.[33] మీరు గమనించడం లేదా, పరిశుద్ధ వచనాన్ని[34] అల్లాహ్ ఏ వస్తువుతో పోల్చాడో? దాని ఉపమానం, ఒక మంచిజాతి వృక్షం వంటిది, దాని వేరు భూమిలో లోతుగా పాదుకుని ఉంది. శాఖలు ఆకాశం ఎత్తుకు ఎదిగి ఉన్నాయి,[35]

కలిగించిన విశ్వాసం, ఆయన సన్నిధానంలో అర్పణలు, అర్చనల లంచం సమర్పించుకుంటూ ఉంటే చాలు, ఆ తరువాత ఇష్టం వచ్చినట్టు వ్యవహరించు, మోక్షం కలిగించడం ఆయన బాధ్యత అని నమ్మించడం – నేను మీకు చెబుతూ ఉన్న ఈ విషయాలూ, నా ఏజెంట్ల ద్వారా మీకు చెప్పించిన విషయాలూ అంతా మోసం.

31. అంటే, మీరు స్వయంగా రుజుమార్గాన నడవాలని అనుకుంటూ ఉండగా నేను బలవంతాన మీ చెయ్యిపట్టుకుని మిమ్మల్ని అపమార్గాన లాగినట్లు మీ వద్ద ఏదయినా రుజువు ఉన్నట్లయితే దాన్ని తప్పక అందజేయండి. దొంగకు వేసే శిక్షే నాకూ వేయండి. కాని మీరూ ఒప్పుకుంటారు, యదార్థం ఇది కాదని. నేను చేసిందల్లా ఒక్కటే, సత్యసందేశానికి ప్రతిగా నా మిథ్యా సందేశం మీ ముందుంచాను; సత్యానికి బదులుగా అసత్యం వైపునకు మిమ్మల్ని పిలిచాను; సద్వర్తనకు మారుగా దుర్వర్తన వైపునకు మిమ్మల్ని ఆహ్వానించాను. స్వీకరించడమయినా స్వీకరించకపోవడమయినా మీ వంతు, సర్వాధికారాలు మీకే ఉండేవి. మిమ్మల్ని బలవంతం చేసే ఏ శక్తీ నా వద్ద లేకపోయింది. నా ఆ సందేశానికి బాధ్యుణ్ణి నిస్సందేహంగా నేనే. దానికి శిక్షనూ అనుభవిస్తున్నాను. కాని మీరు నా సందేశాన్ని అందుకుని ముందుకు వచ్చినందుకు దాని బాధ్యత నా మీద వేస్తారేమిటీ? మీరు చేసిన తప్పుడు ఎన్నికకు, మీ అధికార దుర్వినియోగానికి బాధ్యత మీదే, దాన్ని మీరే స్వయంగా భరించవలసి ఉంటుంది.

32. ఇక్కడ మళ్ళీ విశ్వాసపరమయిన బహుదైవారాధనకు భిన్నంగా ఒక ప్రత్యేక విధమయిన బహుదైవారాధన, అంటే ఆచారణాత్మక బహుదైవారాధన ఉన్నట్లు ఒక ఆధారం దొరుకుతోంది. నిజానికి షైతాన్‌ని విశ్వాసం రీత్యా ఎవ్వరున్నూ దైవత్వంలో భాగస్వామిగా ఎంచరు, ఎవరూ వాడిని ఆరాధించరు కూడా. అందరూ వాడిని అభిశంసించేవారే. అయితే వాడి విధేయత పాటించడం, వాడి దాస్యం చెయ్యడం, వాడి విధానాన్ని గుడ్డిగానో లేదా ఇతరుల్ని చూస్తూనో అనుసరించడం ఖచ్చితంగా జరుగుతూనే ఉంది. ఇలా చేయడాన్నే ఇక్కడ 'షిర్క్' లేక బహుదైవారాధనగా పేర్కొనడం జరిగింది. ఇది షైతాన్ చెప్పగా దైవం ఉటంకించిన మాట కదా అని ఎవరయినా కొట్టిపారేయవచ్చు. కాని మొదటి విషయం, ఈ మాట తప్పయినట్లయితే అల్లాహ్ స్వయంగానే దాన్ని ఖండించేవాడు. రెండవది, ఆచరణాత్మక బహుదైవారాధనకు నిదర్శనం దివ్యఖుర్ఆన్‌లో ఇదొక్కటే కాదు, అగణ్యమయిన నిరూపణలు మునుపటి సూరాలలో వచ్చాయి, ఇంకా ముందు కూడా రాబోతున్నాయి. ఉదాహరణగా, యూదులు, క్రైస్తవులు తమ సన్యాసుల్నీ, మత పెద్దలను దైవేతర ప్రభువులుగా చేసుకున్నారన్న ఆరోపణ (అత్ తౌబా : 31). అజ్ఞానపు ఆచారాలను కల్పించే వారిని వారి అనుయాయులు దేవుని సహవర్తులుగా చేసుకున్నారు (అల్ అన్‌ఆమ్ :137). మనోకాంక్షల దాస్యం చేసే వారు తమ మనోకాంక్షలనే తమ దైవంగా చేసుకున్నారు (అల్ ఫుర్‌కాన్: 43). అవిధేయులయిన దైవదాసులు షైతాన్‌ని ఆరాధిస్తున్నారు

تُؤْتِيٓ أُكُلَهَا كُلَّ حِينٍۭ بِإِذْنِ رَبِّهَا ۗ وَيَضْرِبُ ٱللَّهُ ٱلْأَمْثَٰلَ لِلنَّاسِ لَعَلَّهُمْ
يَتَذَكَّرُونَ ﴿٢٥﴾ وَمَثَلُ كَلِمَةٍ خَبِيثَةٍ كَشَجَرَةٍ خَبِيثَةٍ ۖ ٱجْتُثَّتْ مِن
فَوْقِ ٱلْأَرْضِ مَا لَهَا مِن قَرَارٍ ﴿٢٦﴾ يُثَبِّتُ ٱللَّهُ ٱلَّذِينَ ءَامَنُوا۟ بِٱلْقَوْلِ ٱلثَّابِتِ
فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْءَاخِرَةِ ۖ وَيُضِلُّ ٱللَّهُ ٱلظَّٰلِمِينَ ۚ وَيَفْعَلُ ٱللَّهُ مَا يَشَآءُ ﴿٢٧﴾ ع

అది అనుక్షణం తన ప్రభువు ఆదేశంతో తన ఫలాలనిస్తూ ఉంటుంది.[36] అల్లాహ్ ఈ ఉపమానాలు ఇచ్చేది జనం వీటి ద్వారా గుణపాఠం గ్రహించాలని. దుష్టవచనానికి[37] ఉపమానం, ఒక దుష్టజాతి వృక్షం వంటిది. అది భూతలం నుండే పెరికివెయ్యబడుతుంది, దానికి ఎలాంటి పటిష్ఠత అంటూ ఉండదు.[38] విశ్వసించేవారికి అల్లాహ్ ఒక స్థిరమయిన మాట ఆధారంగా ప్రపంచంలోనూ పరలోకంలోనూ సుస్థిరత ప్రసాదిస్తాడు,[39] దుర్మార్గుల్ని దారితప్పి పోనిస్తాడు అల్లాహ్.[40] అల్లాహ్ ఇష్టం, తా తలచినదే చేస్తాడు. ع 4

(యాసీన్ : 60). మానవ కాల్పనిక చట్టాలను అనుసరించే వారిని ఉద్దేశించి, మీ కొరకు, దేవుని అనుజ్ఞలేనిదే శాసనాంగాన్ని నిర్మించినవారు, మీరు కల్పించుకున్న దైవసహవర్తులు అని ప్రకటించడం (అష్షూ'రా : 21). ఇవన్నీ ఇక్కడ ప్రస్తావనలో ఉన్న ఆచరణాత్మక బహుదైవారాధనకు దృష్టాంతాలు కావా? ఈ దృష్టాంతాల వల్ల తెలిసేదేమిటంటే షిర్క్ లేదా బహుదైవారాధనకు కేవలం ఒకే రూపం లేదు. ఒక వ్యక్తి విశ్వాసం దృష్ట్యా దైవేతర శక్తిని దేన్నయినా దైవత్వంలో భాగస్వామిగా ఎంచడం మాత్రమే 'షిర్క్' కాదు. దానికి మరో రూపం ఇది, దైవప్రమాణం లేకుండా, లేదా దైవాదేశాలకు ప్రతిగా దైవేతర శక్తిని అనుసరించడం, దానికి విధేయత పాటించడం. ఇలాంటి అనుయాయి, విధేయుడు తన నాయకుడికి శాపనార్థాలు పెడుతూ కూడా ఆచరణాత్మకంగా ఇలాంటి వైఖరి నవలంబిస్తున్నట్లయితే ఖుర్ఆన్ రీత్యా అతను తన నాయకుణ్ణి దైవత్వంలో భాగస్వామిగా భావిస్తున్నాడన్న మాట. విశ్వాసం రీత్యా బహుదైవారాధకులయిన వారికి వర్తించే షరీఅత్ ఆదేశం ఇలాంటి వారికి వర్తించకపోయినప్పటికీ వారి చేష్ట షిర్క్‌గానే పరిగణించబడుతుంది. (మరిన్ని వివరాలకు చూడండి, అన్‌ఆమ్ : పాద సూచికలు 87, 107; అల్ కహ్ఫ్ : పాద సూచిక 50)

33. మూలంలో تَحِيَّة **'తహియ్య'** అనే పదం ప్రయోగించబడింది. అది శాబ్దిక అర్థం రీత్యా దీర్ఘాయుష్కుకు ఆశీర్వచనం. కాని అరబీ పరిభాషలో ఈ పదాన్ని స్వాగత వచనంగా ప్రయోగిస్తారు. జనం పరస్పరం ఎదురవగానే మొట్టమొదట పలకరించు కునే మాట, అభివాదం అన్నమాట. తెలుగులో దీనికి అభివాదమని లేదా పలకరింపు అని అనవచ్చు. మొదటి పదం ప్రయోగిస్తే అనువాదం సజావుగా ఉండదు, రెండవది వాడితే సరిగ్గా అతకదు. అందువల్ల మేము దాని అనువాదం 'స్వాగతం' అని చేశాము.

మూలంలోని تَحِيَّتُهُمْ **'తహియ్యతుహుమ్'** అనే పదానికి అర్థం వారు పరస్పరం స్వాగతం చెప్పుకునే విధానం ఇది అనీ కావచ్చు, వారిని ఈ విధంగా ఆహ్వానించడం జరుగుతుందని కూడా కావచ్చు. ఇంకా 'సలామున్' అనే పదంలో క్షేమంగా ఉండే ఆశీర్వచన భావమూ ఉంది, క్షేమంగా సుఖంగా ఉన్నందుకు శుభాకాంక్ష అర్థమూ ఉంది. మేము సందర్భాన్నిబట్టి అనువాదంలో పేర్కొన్న భావాన్ని అవలంబించాము.

34. మూలంలోని كَلِمَةً طَيِّبَةً **'కలిమతున్ తయ్యిబతున్'** అన్న దానికి శాబ్దిక అర్థం 'పరిశుద్ధ వచనం' అన్నది. కాని దీని

ఉద్దేశ్యం సత్యవాక్కు అని, సద్విశ్వాసం అని, అది ఆసాంతం వాస్తవం, రుజుత్వంపైన ఆధారభూతమయిన మాట అన్నది. ఈ వాక్కు, ఈ విశ్వాసం దివ్యఖుర్ఆన్ రీత్యా ఒక్కటే. అది తప్పనిసరిగా, తౌహీద్ (దేవుని ఏకత్వపు భావన) పట్ల అంగీకారం, ప్రవక్తలు, దైవగ్రంథాల పట్ల విశ్వాసం, పరలోకం పట్ల నమ్మకం ఇమిడి ఉన్న వచనం. దివ్యఖుర్ఆన్ ఈ విషయాలనే ప్రాథమిక సత్యాలుగా ముందుంచుతుంది.

35. మరో మాటలో చెప్పాలంటే దీని భావం, ఒక విశ్వాసి, తాను నమ్మే పరిశుద్ధ వచనం (కలిమా) ద్వారా ఒక యదార్థాన్ని అంగీకరిస్తాడు అన్నది. ఆ ఆధారంగానే భూమ్యాకాశాల పర్యంతం ఈ విశ్వమంతా ఏర్పడింది. అందువల్ల ఏ మూలలో నయినా ఏ ప్రకృతి సిద్ధాంతమూ విశ్వాసితో ఘర్షణపడదు; ఏ వస్తువు మూలాధారమయినా, దేని ప్రవృత్తి అయినా ఇతని పట్ల నిరాకరణ వ్యక్తం చేయదు; ఎక్కడా ఏ వాస్తవికత అతనితో తలపడదు. అందువల్లనే భూమి, దాని వ్యవస్థ అంతా అతనితో సహకరిస్తుంది. ఆకాశం, దాని వ్యవస్థ అంతా అతనికి స్వాగతం పలుకుతుంది.

36. అంటే, అది ఎంతో ఫలవంతమయిన, నిర్మాణాత్మకమయిన వచనం; ఏ వ్యక్తి లేదా ఏ జాతి దాని ఆధారంగా తమ జీవిత వ్యవస్థను నిర్మించుకుంటారో వారికి అనుక్షణం దాని ప్రయోజన కరమయిన ఫలితాలు అందుతూ ఉంటాయి. అది ఆలోచనలో సవ్యతను, నైజంలో నిలకడను, ప్రకృతిలో సంతులనాన్ని, శీలంలో పటిష్ఠతను, నైతికతలో పరిశుద్ధతను, ఆత్మలో సున్నితత్వాన్ని, శరీరంలో పరిశుభ్రత, పరిశుద్ధతల్ని, ప్రవర్తనలో సుహృద్భావాన్ని, వ్యవహారాల్లో సరళతను, మాటల్లో సత్యసంధతను, వాగ్దాన పాలనలో పరిపక్వతను, సామాజిక సంబంధాల్లో సద్వర్తనను, సభ్యతా సంస్కృతుల్లో ప్రశస్తతను, నాగరికతలో సమతాభావాన్ని, ఆర్థిక వ్యవహారాల్లో ఔచిత్యం, సానుభూతుల్ని, రాజకీయాల్లో నిజాయితీని, యుద్ధంలో సౌజన్యతను, సంధిలో చిత్తశుద్ధిని, ప్రమాణాలు, ఒప్పందాల్లో సుదృఢతను సృజిస్తుంది. అదొక స్పర్శవేది, దాని ప్రభావం ఎవరయినా సక్రమంగా, సవ్యంగా స్వీకరిస్తే శుద్ధకుందన మయిపోగలదు.

37. ఇది పరిశుద్ధ వచనానికి వ్యతిరేక పదం. ఇది ప్రతి వాస్తవ విరుద్ధమయిన, తప్పుడు ఆధారంగల మాటకు వర్తిస్తుంది. కాని ఇక్కడ దీని ఉద్దేశ్యం మానవుడు తన జీవన వ్యవస్థకు ఆధారంగా ఎన్నుకున్న ప్రతి మిథ్యా విశ్వాసమూ కాగలదు. అది నాస్తికత్వమూ కావచ్చు, భౌతికప్రియత్వమూ కావచ్చు, ధర్మభ్రష్టత కావచ్చు, బహుదైవారాధన, విగ్రహారాధన కావచ్చు, లేదా దైవప్రవక్తల ద్వారా కాక ఇతరత్రా ఏర్పడిన భావనా కావచ్చు.

38. మరో మాటలో, మిథ్యా విశ్వాసం వాస్తవికతకు విరుద్ధ మయినందువల్ల ప్రకృతి నియమం ఎక్కడా దానికి అనుకూ లించదు. జగతిలోని ప్రతి అణువూ దాన్ని అబద్ధీకరిస్తుంది. భూమ్యాకాశాల్లోని ప్రతి వస్తువూ దాన్ని ఖండిస్తుంది. భూమిలో దాన్ని విత్తడానికి ప్రయత్నిస్తే అనునిత్యం అది దాన్ని వెలికి తోయడానికి సిద్ధంగా ఉంటుంది. ఆకాశం వైపునకు దాని కొమ్మలు వ్యాపింపగోరితే అది వాటిని వెనిక్కి నెట్టివేస్తుంది. మానవునికి పరీక్ష నిమిత్తం ఎన్నుకునే స్వేచ్ఛను, ఆచరించే గడువునీ ఇవ్వకపోయి ఉంటే ఈ దుష్టజాతి వృక్షం అసలు మొలవలేకనేపోయేది. కాని అల్లాహ్ ఆదమ్ సంతానానికి వారి ప్రవృత్తికనుగుణంగా పని చేసే అవకాశం ఇచ్చినందువల్ల అవివేకు లయిన వారు కొందరు ప్రకృతి సిద్ధాంతాలతో పోరాడి ఈ చెట్టు నాటాలని ప్రయత్నించినప్పుడు, వారి బలప్రయోగం వల్ల భూమి దానికి కాస్తంత చోటునిస్తుంది. గాలి, నీరు కూడా ఎంతో కొంత ఆహారాన్ని సరఫరా చేస్తాయి. వాతావరణం కూడా దాని కొమ్మల్ని వ్యాపింపజేయడానికి అయిష్టంగానే కొంత అవకాశాన్నిస్తుంది. కాని ఈ చెట్టు నిలబడి ఉన్నంత కాలం, చేదు, వెగటు, విషపూరితమయిన ఫలాలనే ఇస్తుంది. పరిస్థితులు మారగానే ఘటనల ఒక్క దెబ్బ దాన్ని సమూలంగా పెకిలించి పారవేస్తుంది.

పరిశుద్ధ వచనం, దుష్ట వచనంలోని ఈ వ్యత్యాసాన్ని అతి సులువుగా గ్రహించగలగటం సాధ్యమే. ప్రపంచ మత, నైతిక, సైద్ధాంతిక, నాగరిక చరిత్రను అధ్యయనం చేసేవారు గమనిస్తే 'పరిశుద్ధ వచనం' అయితే సదా ఒక్కటే కాని దుష్ట వచనాలు అనేకం పుట్టాయని తెలుసుకుంటారు. పరిశుద్ధ వచనం ఎన్నడూ వేరు నుండి పెకిలించబడలేదు కాని దుష్ట వచనాల జాబితా

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ بَدَّلُوْا نِعْمَتَ اللّٰهِ كُفْرًا وَّاَحَلُّوْا قَوْمَهُمْ دَارَ الْبَوَارِ ﴿٢٨﴾ جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۭ
وَبِئْسَ الْقَرَارُ ﴿٢٩﴾ وَجَعَلُوْا لِلّٰهِ اَنْدَادًا لِّيُضِلُّوْا عَنْ سَبِيْلِهٖ ۭ قُلْ تَمَتَّعُوْا فَاِنَّ مَصِيْرَكُمْ اِلَى النَّارِ ﴿٣٠﴾

28 - 30 నీవు గమనించావా, అల్లాహ్ వరప్రసాదాన్ని పొందిన తరువాత దాన్ని కృతఘ్నతా పూర్వకమయినదిగా మార్చివేసిన వారిని, వారు (తమతోపాటు) తమ జాతిని సయితం సంహార గృహంలోకి తోసివేశారు – అంటే నరకంలోకి; అందులో వారు మాడుతూ ఉంటారు, అది అతి నికృష్టమయిన నివేశనా స్థలం – అల్లాహ్‌కు కొందరు సహవర్తుల్ని ఎంచుకున్నారు, వారు తమను దైవ మార్గం నుండి తప్పించాలని; వీరికి చెప్పు, సరే, సుఖాలు అనుభవించండి, కడకు మీరు మరలి పోవలసింది నరకంలోకే.

మృతి చెందిన వేలాది వచనాలతో నిండి ఉంది. కడకు వాటిలో అనేకం చరిత్ర పుటల్లోనూ ఊరూ పేరూ లేకుండా సమసిపోయాయి. ఆయా కాలాల్లో ఏ వచనాల మోత బాగా మోగేదో నేడు వాటి ప్రస్తావన వస్తే మనుషులు విచిత్రంగా చూస్తారు, మనిషి ఒకనాడు ఇలాంటి తెలివితక్కువ విషయాలనూ నమ్మేవాడా అని వింత ప్రకటిస్తారు.

పోతే పరిశుద్ధ వచనాన్ని ఎప్పుడు, ఎక్కడ, ఏ వ్యక్తి, ఏ జాతి నిజంగానే స్వీకరిస్తుందో దాని సౌరభాలతో ఆ వాతావరణమంతా గుబాళించింది. దాని శుభాలతో కేవలం ఆ వ్యక్తి, ఆ జాతి మాత్రమే ప్రయోజనం పొందడంకాక దాని చుట్టుపట్లనున్న ప్రపంచమంతా వాటి ద్వారా సుసంపన్నమయి పోయింది. కాని ఒక దుష్ట వచనం ఎక్కడ, ఏ వ్యక్తిగత, సామూహిక జీవితంలో పాదుకున్నదో దాని క్రుళ్ళిన కంపుతో వాతావరణమంతా దుర్భర మయిపోయింది. దాని ముళ్ళబారి నుండి దాన్ని నమ్మేవారూ తప్పుకోలేరు, దాన్ని ఎదుర్కొన్న వారూ తప్పించుకోలేరు.

ఈ సందర్భంలో మరో విషయమూ అర్థం చేసుకోవాలి. ఇక్కడ ఉపమాన రూపంలో, పైన 18వ ఆయత్‌లో ప్రస్తావించిన విషయాన్నే బోధపరచడం జరిగింది. అందులో, "తమ ప్రభువు పట్ల తిరస్కార వైఖరి నవలంబించే వారి ఆచరణల ఉదాహరణ, తుఫాను రోజున వచ్చే గాలిదుమారం ఎగిరేసుకుపోయిన బూడిద లాంటిది." ఇదే విషయాన్ని ఇంతకు ముందు 'రా'ద్' సూరాలో మరో ఫక్కీలో, వరద, కరగవేసిన లోహాల ఉపమానం ద్వారా చెప్పడం జరిగింది.

39. అంటే, ప్రపంచంలో వారికి ఈ వచనం మూలంగా ఒక పటిష్ఠమయిన దృక్పథం, స్థిరమయిన ఆలోచనా వ్యవస్థ, ఒక సమగ్రమయిన సిద్ధాంతం ప్రాప్తమవుతుంది, అది ప్రతి సమస్యను పరిష్కరించడానికి, ప్రతి చిక్కును విడదీయడానికి పనికివచ్చే ఎదురులేని మాస్టర్ కీ (Master Key) వంటిది. దానిద్వారా శీలస్వభావాలలో పటిష్ఠత, నైతికతలో సముద్ధరణ ప్రాప్తమవు తాయి. వీటిని కాల భ్రమణం చలింపజేయలేదు. జీవితానికి అవసరమయిన దృఢమయిన సిద్ధాంతాలు లభిస్తాయి; అవి ఒక వైపున వారి హృదయాలకు ప్రశాంతిని, మేధకు సంతృప్తిని ప్రసాదిస్తాయి, మరోవైపున కృషీవల మార్గాలలో దారితప్పి, ఎదురుదెబ్బలు తగిలి, అస్థిరతకు గురవకుండా కాపాడతాయి. ఆ తరువాత వారు మృత్యువు సరిహద్దును దాటి ఆవల పరలోక వ్యవస్థలో అడుగు పెట్టినప్పుడు అక్కడ ఎలాంటి సంభ్రమాశ్చ ర్యాలతో చకితులయ్యే అవసరం వారికి కలగదు. అక్కడంతా వారు ఆశించినదాని కనుగుణంగానే ఉంటుంది. ఆ వ్యవస్థ విధానాలు, మర్యాదలు అన్నీ తమకు ముందునుంచే తెలుసు అన్నట్టుగా వారందులో ప్రవేశిస్తారు. వారికి ముందే తెలియ నటువంటి, వారు ముందే సన్నద్ధులు కానటువంటి దశ ఏదీ వారికి ఎదురవదు. వారు ప్రతి మజిలీని పూర్తి నిలకడతో, స్థిరచిత్తంతో దాటుకుంటూ పోతారు. వారి పరిస్థితి ఒక తిరస్కారి పరిస్థితికి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. అతడు మరణించగానే తాను ఆశించిన దానికి ఆసాంతం విరుద్ధమయిన మరో విధమయిన పరిస్థితుల స్వరూపాన్నే అకస్మాత్తుగా ఎదుర్కొంటాడు.

40. అంటే, పరిశుద్ధ వచనాన్ని వదలి, దుష్ట వచనాన్ని అనుస రించే దుర్మార్గుల మనోస్థితిని అల్లాహ్ అతలాకుతలం చేసివేస్తాడు, వారి కృషిని చిందువందు చేసివేస్తాడు. వారు ఎట్టి పరిస్థితిలోనూ

قُلْ لِّعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْا يُقِيْمُوا الصَّلٰوةَ وَيُنْفِقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً
مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا بَيْعٌ فِيْهِ وَلَا خِلٰلٌ ﴿٣١﴾ اَللّٰهُ الَّذِيْ خَلَقَ
السَّمٰوٰتِ وَالْاَرْضَ وَاَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَخْرَجَ بِهٖ مِنَ الثَّمَرٰتِ رِزْقًا لَّكُمْ ۚ
وَسَخَّرَ لَكُمُ الْفُلْكَ لِتَجْرِيَ فِي الْبَحْرِ بِاَمْرِهٖ ۚ وَسَخَّرَ لَكُمُ الْاَنْهٰرَ ﴿٣٢﴾ وَسَخَّرَ لَكُمُ
الشَّمْسَ وَالْقَمَرَ دَآئِبَيْنِ ۚ وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ﴿٣٣﴾ وَاٰتٰىكُمْ مِّنْ كُلِّ
مَا سَاَلْتُمُوْهُ ۚ وَاِنْ تَعُدُّوْا نِعْمَتَ اللّٰهِ لَا تُحْصُوْهَا ۗ اِنَّ الْاِنْسَانَ لَظَلُوْمٌ كَفَّارٌ ﴿٣٤﴾ ع ١٤

31 ప్రవక్తా, విశ్వాసులయిన నా దాసులకు చెప్పివెయ్యి, నమాజ్ స్థాపించమని, మేము వారికి ప్రసాదించిన దానిలో నుంచి గోప్యంగానూ, వ్యక్తంగాను (ధర్మమార్గంలో) ఖర్చుపెట్టమని,[41] – ఆ రోజు రాకముందే (చెయ్యమని), ఆనాడు క్రయవిక్రయాలూ జరగవు, మిత్రప్రీతీ సాధ్యం కాదు.[42]

32 – 34 అల్లాహ్, ఆయనే కదా[43] భూమీ ఆకాశాలను సృష్టించాడు, ఆకాశాన్నుండి నీటిని కురిపించాడు, ఆపైన దాని ద్వారా మీ ఉపాధిని సమకూర్చడానికి రకరకాల ఫలాలను పండించాడు. ఆయనే ఓడను మీ కొరకు స్వాధీనపరిచాడు, ఆయన ఆదేశంతో అది సముద్రంలో నడవాలని; నదులనూ మీ కొరకు అధీనపరిచాడు. ఆయన సూర్యుడిని, చంద్రుడిని మీ కొరకు అధీనపరిచాడు అవి నిరంతరాయంగా భ్రమిస్తున్నాయి; రేబవళ్ళను కూడా మీ కొరకు అధీనపరిచాడు.[44] మీరు అర్థించిన ప్రతిదాన్నీ ఆయన మీకు అనుగ్రహించాడు.[45] మీరు అల్లాహ్ వరప్రసాదాలను లెక్కించదలిస్తే లెక్కించలేరు. వాస్తవానికి మానవుడు చాలా అన్యాయవర్తనుడు, కృతఘ్నుడు కూడా. ع 5

ఆలోచన, ఆచరణల సవ్యమయిన మార్గాన్ని కానలేకపోతారు. వారు వదిలే ఏ బాణమూ లక్ష్యాన్ని తాకదు.

41. భావమేమిటంటే, విశ్వసించిన వారి వైఖరి తిరస్కారుల వైఖరికి భిన్నమయిందిగా ఉండాలి. వారు వరప్రసాదాన్ని తిరస్కరించిన వారు. వీరు కృతజ్ఞులయి మెలగవలసిన వారు. ఈ కృతజ్ఞతకు క్రియారూపం నమాజ్‌ని స్థాపించడం, దైవ మార్గంలో తమ సంపదను ఖర్చుపెట్టడం.

42. అంటే, అక్కడ ఏదయినా చెల్లించుకుని మోక్షాన్ని కొనలేరు, ఎవరి మైత్రి కూడా ఉపకరించదు – దేవుని పట్టు నుండి రక్షించడానికి.

43. అంటే, అల్లాహ్ – నేడు ఎవరి వరప్రసాదాన్ని వీరు తిరస్కరిస్తున్నారో, ఎవరి దాస్యానికీ, విధేయతకూ విముఖులవుతున్నారో, బలవంతాన ఎవరికి సహవర్తులను జతచేస్తున్నారో ఆయనే, ఆయన మహోపకారాలే ఇవన్నీను.

44. 'మీ కొరకు అధీనపరిచాడు' అన్న దానికి సాధారణంగా తప్పుగా 'మీకు విధేయం చేశాడు' అనే అర్థం గ్రహిస్తారు చాలా మంది. ఆ తరువాత ఇలాంటి ఆయత్‌ల ద్వారా చిత్రవిచిత్రమయిన అర్థాలు తీస్తారు. చివరికి కొందరయితే, ఈ ఆయత్‌ల వెలుగులో భూమ్యాకాశాలను స్వాధీనపరచుకోవడమే మానవుని అంతిమ లక్ష్యం అని కూడా అనుకున్నారు. నిజానికి మానవుని

وَ اِذْ قَالَ اِبْرٰهِيْمُ رَبِّ اجْعَلْ هٰذَا الْبَلَدَ اٰمِنًا وَّاجْنُبْنِيْ وَبَنِيَّ
اَنْ نَّعْبُدَ الْاَصْنَامَ ﴿٣٥﴾ رَبِّ اِنَّهُنَّ اَضْلَلْنَ كَثِيْرًا مِّنَ النَّاسِ ۚ
فَمَنْ تَبِعَنِيْ فَاِنَّهٗ مِنِّيْ ۚ وَمَنْ عَصَانِيْ فَاِنَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٣٦﴾

35 – 41 గుర్తుచేసుకోండి ఆ సమయాన్ని, అప్పుడు ఇబ్రాహీమ్ ప్రార్థించాడు,[46] "ప్రభూ, ఈ నగరాన్ని[47] నెమ్మది నిలయంగా చెయ్యి, నన్నూ నా సంతానాన్నీ విగ్రహారాధన నుండి కాపాడు. ప్రభూ, ఈ విగ్రహాలు చాలా మందిని మార్గవిహీనతకు గురిచేశాయి,[48] (నా సంతానాన్నీ ఇవి దారి తప్పించడం సాధ్యమే, అందువల్ల వారిలో) ఎవరయితే నా విధానాన్ని అనుసరిస్తారో వారు నా వారు, మరెవరయినా నాకు ప్రతికూలంగా వ్యవహరిస్తే నీవు నిశ్చయంగా చూపోపు వహించేవాడవు, దయచూపే వాడవు.[49]

కోసం వీటిని అధీనపరచడమంటే, అవి మానవునికి ప్రయోజన కరమవడానికి అల్లాహ్ వాటిని కొన్ని నియమాలకు కట్టుబడి ఉండేలా చేశాడని మాత్రమే అర్థం. పడవ కొన్ని ప్రత్యేక ప్రకృతి సిద్ధాంతాలకు కట్టుబడి లేకపోతే మానవుడు ఎన్నటికీ సముద్ర యానం చేయలేకపోయే వాడు. నదీనదాలు ప్రత్యేక నియమా లకు లోబడి ఉండకపోతే వాటి నుండి కాలువలు పారించడం ఎన్నటికీ సాధ్యపడకపోయేది. సూర్యచంద్రులు, రేయింబవళ్ళు నియమ నిబంధనలలో క్రమబద్ధమయి ఉండకపోతే ఇక్కడ జీవించడమే సాధ్యంకాకపోయేది– పుష్పించి ఫలించే కళకళలాడే మానవ నాగరికత ఉనికిలోకి రావడం సుదూర విషయం.

45. అంటే, మీ ప్రకృతి కాంక్షించిన ప్రతిదాన్ని నెరవేర్చాడు. మీ జీవితానికి కావలసినదంతా సమకూర్చాడు. మీ మనుగడ, ప్రగతి వికాసాలకు ఏ ఏ సాధనాలు అవసరమో అవన్నీ అంద జేశాడు.

46. సాధారణ మేళ్ళను ప్రస్తావించిన తరువాత ఇప్పుడు అల్లాహ్ కురైష్ ప్రజలకు చేసిన ప్రత్యేక ఉపకారాలను ప్రస్తావించడం జరుగుతోంది. దీనితోపాటు, మీ పితామహుడు ఇబ్రాహీమ్ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చి ఏ ఆశలతో, ఏ ఆకాంక్షలతో వసింపజేశాడు, ఆయన ప్రార్థనలకు సమాధానంగా మేము మీ ఎడల ఏ ఏ మహోపకారాలను చేశాము, ఇప్పుడు మీరు మీ తాతముత్తాతల ఆకాంక్షలకు, మీ ప్రభువు మహోపకారాలకు బదులుగా ఎలాంటి మార్గవిహీనతలను, దురాచరణలను ప్రదర్శి స్తున్నారు అనే విషయాలను కూడా గుర్తుచేయడం జరుగుతోంది.

47. అంటే, మక్కా.

48. అంటే, నిజ దైవం నుంచి మరలించి తమకు విశ్వాస పాత్రులుగా, భక్తులుగా మలచుకున్నారు. ఇది అనువర్తన వచనం. చాలా మంది మార్గభ్రష్టతకు విగ్రహాలు కారణ మయ్యాయి గనుక దారి తప్పించే క్రియను వారికి వర్తింపజేయడం జరిగింది.

49. ఇది మహనీయ ఇబ్రాహీమ్ (అ) హృదయ మార్దవానికి, మానవాళి పరిస్థితుల పట్ల ఆయన వాత్సల్య సమృద్ధికి పరాకాష్ఠ. ఆయన ఎట్టి పరిస్థితిలోనూ మానవుడు దైవయాతనకు గురవడం చూడలేరు. చివరి క్షణం వరకు క్షమాభిక్షకు, చూపోపుకు వేడుకుంటూనే ఉంటారు. ఉపాధి వసతుల విషయంలోనయితే ఆయన, "ఇక్కడ నివసించేవారిలో, అల్లాహ్‌ను, పరలోకాన్నీ విశ్వసించే వారికి అన్ని రకాల ఫలాలను జీవికగా ప్రసాదించు" (అల్ బకర : 126) అనడానికీ వెనుకాడలేదు. కాని పరలోకపు పట్టును గురించి ప్రశ్న రాగానే ఆయన నోట 'నా విధానానికి విరుద్ధంగా ఆచరించే వానికి శిక్ష విధించు' అన్న మాట వెలువడ లేదు; దానికి బదులుగా, వారి వ్యవహారంలో ఏమని చెప్పను, నీవు స్వయంగానే క్షమాశీలివి, కరుణామయుడవు అని అన్నారు. ఆయన ఆపాదమస్తకం కారుణ్యం, వాత్సల్యంగల మానవుడు. కేవలం తన సంతానం విషయంలోనే ఆయన ప్రత్యేకంగా ఈ

رَبَّنَآ اِنِّيٓ اَسۡكَنۡتُ مِنۡ ذُرِّيَّتِيۡ بِوَادٍ غَيۡرِ ذِيۡ زَرۡعٍ عِنۡدَ بَيۡتِكَ الۡمُحَرَّمِ ۙ رَبَّنَا
لِيُقِيۡمُوا الصَّلٰوةَ فَاجۡعَلۡ اَفۡـِٕدَةً مِّنَ النَّاسِ تَهۡوِيۡۤ اِلَيۡهِمۡ وَارۡزُقۡهُمۡ مِّنَ الثَّمَرٰتِ
لَعَلَّهُمۡ يَشۡكُرُوۡنَ ﴿۳۷﴾ رَبَّنَآ اِنَّكَ تَعۡلَمُ مَا نُخۡفِيۡ وَمَا نُعۡلِنُ ؕ وَمَا يَخۡفٰى عَلَى اللّٰهِ مِنۡ
شَيۡءٍ فِى الۡاَرۡضِ وَلَا فِى السَّمَآءِ ﴿۳۸﴾ اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِىۡ وَهَبَ لِىۡ عَلَى الۡكِبَرِ اِسۡمٰعِيۡلَ
وَاِسۡحٰقَ ؕ اِنَّ رَبِّىۡ لَسَمِيۡعُ الدُّعَآءِ ﴿۳۹﴾ رَبِّ اجۡعَلۡنِىۡ مُقِيۡمَ الصَّلٰوةِ وَمِنۡ ذُرِّيَّتِىۡ ۖ رَبَّنَا
وَتَقَبَّلۡ دُعَآءِ ﴿۴۰﴾ رَبَّنَا اغۡفِرۡ لِىۡ وَلِوَالِدَىَّ وَلِلۡمُؤۡمِنِيۡنَ يَوۡمَ يَقُوۡمُ الۡحِسَابُ ﴿۴۱﴾ ع ١٨

ప్రభూ, నేను నా సంతానంలో ఓ భాగాన్ని నీటి చుక్కాలేని, గడ్డిపరకాలేని ఓ లోయలోకి తెచ్చి నీ పవిత్ర గృహం వద్ద వసింపజేశాను. ప్రభూ, నేనిలా చేసింది వీరు ఇక్కడ నమాజ్‌ను స్థాపించాలని, కనుక నీవు జనుల హృదయాలలో వీరి పట్ల అనురక్తిని సృజించు. వీరి భోజనానికి ఫలాలనివ్వు,[50] ఆ విధంగా వీరు కృతజ్ఞతలు చెల్లించేవారవ్వాలని; ప్రభూ, నీకు బాగా తెలుసు, మేము గుప్తపరిచేదీ, వ్యక్తపరిచేదీ"[51]– వాస్తవంగానే[52] అల్లాహ్‌కు ఏదీ గోప్యంగాలేదు, భూమిలోనయినా, ఆకాశాలలోనయినా–"అల్లాహ్‌కు కృతజ్ఞతలు, ఈ వృద్ధాప్యంలో నాకు ఇస్మాయీల్, ఇస్‌హాక్ లాంటి కుమారులను అనుగ్రహించినవానికి. వాస్తవానికి నా ప్రభువు తప్పనిసరిగా మొరలాలకిస్తాడు. నా ప్రభూ, నన్ను నమాజ్‌ని స్థాపించే వానిగాచెయ్యి, నా సంతానంలోనూ (దీన్ని ఆచరించేవారిని ప్రభవింపజెయ్యి). ప్రభూ, నా ప్రార్థనను స్వీకరించు. ప్రభూ, నన్ను, నా తల్లిదండ్రుల్నీ విశ్వసించేవారినందరినీ లెక్కలు నెలకొనే రోజున మన్నించివెయ్యి."[53] ع 6

వైఖరి చూపలేదు. దైవ దూతలు లూత్ జాతి వంటి పాపాతుర జాతిని నాశనం చేయబోయినప్పటి ఘటనలో కూడా ఆయన ఇలాగే వ్యవహరించారు. దాన్ని అల్లాహ్ ఎంతో మురిపెంగా, "ఇబ్రాహీమ్ మాతో వాదులాడసాగాడు" (హూద్ : 74) అని ప్రస్తావించాడు. ఇదే మానసిక స్థితి హజ్రత్ ఈసా (అ)లో కూడా అగుపడుతుంది. అల్లాహ్ (ప్రళయదినాన) ఆయన కెదురుగానే క్రైస్తవుల మార్గభ్రష్టతను నిరూపించినప్పుడు, "ఇప్పుడు వారిని ప్రభువులవారు శిక్షించగోరినట్లయితే వారు మీ దాసులే, లేదా వారిని మన్నించివేసినట్లయితే మీరు సర్వశక్తిమాన్యులు, అత్యంత వివేచనాపరులు కూడా" (అల్ మాఇద : 118) అని అంటారు.

50. ఆ దుఆ శుభఫలం వల్లనే లోగడ అరేబియా మొత్తం నుండి జనులు మక్కాకు హజ్జ్, ఉమరాల నిర్వర్తనకు సమ్మోహితులయి వచ్చేవారు. ఇప్పుడేమో ప్రపంచం మూలమూలల నుండి జనులు ఆకర్షితులయి అక్కడ చేరుతున్నారు. ఇంకా ఆ దుఆ శుభఫలం మూలంగానే అన్ని కాలాల్లోనూ అన్ని రకాల పళ్ళు, ధాన్యాలు, ఇతర జీవిక సామగ్రి అక్కడికి చేరుతూ ఉంటుంది. నిజానికయితే ఒక గడ్డి పోచ కూడా మొలవని ఆ లోయలో పశువులకు మేత కూడా మొలకెత్తదు.

51. అంటే, దేవా, నేను నోటితో పలుకుతున్నదంతా కూడా నీవు వింటున్నావు, నా హృదయంలో దాగి ఉన్న భావోద్రేకాలను గురించి కూడా నీకెరుకే.

52. ఇదొక అవాంతర వాక్యం. మహనీయ ఇబ్రాహీమ్ (అ) పలికిన మాటను ధ్రువపరుస్తూ దీన్ని అల్లాహ్ సెలవిస్తున్నాడు.

53. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ఈ దుఆలో తన తండ్రిని కూడా

وَلَا تَحْسَبَنَّ اللّٰهَ غَافِلًا عَمَّا يَعْمَلُ الظّٰلِمُوْنَ ۬ؕ اِنَّمَا يُؤَخِّرُهُمْ لِيَوْمٍ
تَشْخَصُ فِيْهِ الْاَبْصَارُ ﴿۴۲﴾ مُهْطِعِيْنَ مُقْنِعِيْ رُءُوْسِهِمْ لَا يَرْتَدُّ اِلَيْهِمْ
طَرْفُهُمْ ۚ وَ اَفْـِٕدَتُهُمْ هَوَآءٌ ؕ﴿۴۳﴾ وَ اَنْذِرِ النَّاسَ يَوْمَ يَاْتِيْهِمُ الْعَذَابُ فَيَقُوْلُ
الَّذِيْنَ ظَلَمُوْا رَبَّنَاۤ اَخِّرْنَاۤ اِلٰۤى اَجَلٍ قَرِيْبٍ ۙ نُّجِبْ دَعْوَتَكَ وَنَتَّبِعِ الرُّسُلَ ؕ اَوَلَمْ
تَكُوْنُوْۤا اَقْسَمْتُمْ مِّنْ قَبْلُ مَا لَكُمْ مِّنْ زَوَالٍ ﴿۴۴﴾ وَّسَكَنْتُمْ فِيْ مَسٰكِنِ الَّذِيْنَ
ظَلَمُوْۤا اَنْفُسَهُمْ وَتَبَيَّنَ لَكُمْ كَيْفَ فَعَلْنَا بِهِمْ وَضَرَبْنَا لَكُمُ الْاَمْثَالَ ﴿۴۵﴾ وَقَدْ
مَكَرُوْا مَكْرَهُمْ وَعِنْدَ اللّٰهِ مَكْرُهُمْ ؕ وَاِنْ كَانَ مَكْرُهُمْ لِتَزُوْلَ مِنْهُ الْجِبَالُ ﴿۴۶﴾

42 – 46 ఇప్పుడు ఈ దౌర్జన్యపరులు చేస్తున్న దాని పట్ల అల్లాహ్ పరాకుగా ఉన్నాడని భావించకు. అల్లాహ్ వారిని ఆనాటి కొరకు దాటవేస్తున్నాడు, అప్పటి పరిస్థితి ఇలా ఉంటుంది: కనుగుడ్లు తేలిపోయాయి, తలలు పైకెత్తి పరుగెత్తుకుంటూ పోతున్నారు, చూపులు పైనే నిలిచిపోయాయి,[54] గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి. ముహమ్మద్, శిక్ష వచ్చి చుట్టుముట్టే దినం గురించి నీవు వీరికి భయపెట్టు; ఆ సమయాన ఈ దుర్మార్గులు, "మా ప్రభూ, మాకు ఇంకా కాస్త వ్యవధినివ్వు, మేము నీ సందేశానికి అనుకూలంగా స్పందిస్తాము, దైవసందేశహరులను అనుసరిస్తాము" అని అంటారు. (కాని వారికి అతి స్పష్టంగా తిప్పిచెప్పడం జరుగుతుంది) లోగడ మీరు ఒట్టు వేసుకుని మరీ చెప్పేవారుకారా – మాకయితే ఎన్నటికీ పతనమంటూ వచ్చేదేలేదని? వాస్తవానికి మీరు, తమకు తాము అన్యాయం చేసుకున్న జాతుల నివాస స్థలాలలో నివసించి కూడా ఉన్నారు, మేము వారి ఎడల ఎలా ప్రవర్తించామో చూసే ఉన్నారు, వారి దృష్టాంతాలు ఎత్తిచూపుతూ మేము మీకు ఎంతో బోధపరిచాము కూడా. వారు తమ ఎత్తుగడలన్నీ వేసి చూశారు, కాని వారి ప్రతి ఎత్తుగడకు విరుగుడు అల్లాహ్ వద్ద ఉంది, నిజానికి వారి ఎత్తుగడలు ఎంత బలమయినవంటే వాటి తాకిడికి కొండలు కూడా చలించి పోగలవు.[55]

చేర్చుకోవడానికి కారణం, ఆయన స్వదేశం నుండి బయలు దేరేటప్పుడు మీ క్షమాపణకై నేను నా ప్రభువును వేడుకుంటాను (మర్యమ్ : 47) అని వాగ్దానం చెయ్యడం. కాని తరువాత, అతను దైవ విరోధి అన్న స్పృహ ఆయనకు కలగగానే ఆయన దానికి తనతో సంబంధం లేదని అతి స్పష్టంగా ప్రకటించారు. (అత్ తౌబా : 114)

54. అంటే, ప్రళయం నాటి భయంకర దృశ్యం వారి కళ్ళెదుట ఉంటుంది. దాన్ని వారు కళ్ళప్పగించి చూస్తూ ఉంటారు – అప్పుడు వారి కనుగుడ్లు చలన రహితమయి స్థంభించిపోతాయి, కనురెప్పలూ ఆడవు, చూపూ కదలదు.

55. పూర్వపు జాతులు దైవనియమాల ఉల్లంఘన వల్ల కలిగే పరిణామాల నుండి తప్పించుకోవడానికి, దైవ ప్రవక్తల ఉద్యమాన్ని నీరుగార్చడానికీ ఎన్నెన్ని ఘనమయిన ఎత్తులు వేశాయో మీరు చూసే ఉన్నారు. ఇంకా అల్లాహ్ వేసిన ఒకే

فَلَا تَحْسَبَنَّ اللّٰهَ مُخْلِفَ وَعْدِهٖ رُسُلَهٗ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿۴۷﴾ يَوْمَ تُبَدَّلُ
الْاَرْضُ غَيْرَ الْاَرْضِ وَالسَّمٰوٰتُ وَبَرَزُوْا لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ﴿۴۸﴾ وَتَرَى الْمُجْرِمِيْنَ
يَوْمَئِذٍ مُّقَرَّنِيْنَ فِي الْاَصْفَادِ ﴿۴۹﴾ سَرَابِيْلُهُمْ مِّنْ قَطِرَانٍ وَّتَغْشٰى وُجُوْهَهُمُ النَّارُ ﴿۵۰﴾
لِيَجْزِيَ اللّٰهُ كُلَّ نَفْسٍ مَّا كَسَبَتْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿۵۱﴾ هٰذَا بَلٰغٌ لِّلنَّاسِ
وَلِيُنْذَرُوْا بِهٖ وَلِيَعْلَمُوْٓا اَنَّمَا هُوَ اِلٰهٌ وَّاحِدٌ وَّلِيَذَّكَّرَ اُولُوا الْاَلْبَابِ ﴿۵۲﴾ ع ۷ ۱۱ ۱۹

47 – 51 కనుక ప్రవక్తా, అల్లాహ్ తన సందేశహరులకు చేసిన వాగ్దానాలకు భిన్నంగా ఆచరిస్తాడేమోనన్న అనుమానానికి నీవు ఎట్టి పరిస్థితిలోనూ లోనవరాదు.[56] అల్లాహ్ ఎంతో బలం గలవాడు, ప్రతీకారం తీర్చుకునేవాడు. వారిని భయపెట్టు, ఆనాటిని గురించి, ఆనాడు భూమీ ఆకాశాలను మార్చివేసి వాటిని ఏమేమో చేసివేయడం జరుగుతుంది,[57] మరి యావన్మంది ఒక్కగానొక్కడయిన సర్వాధిక్య బలోపేతుడయిన అల్లాహ్ సమక్షంలో ముసుగులు తొలిగి హాజరవుతారు. ఆ రోజున నీవు అపరాధుల్ని చూస్తావు– కాళ్ళూ చేతులు సంకెళ్ళతో బంధింపబడి ఉంటాయి, తారు[58] బట్టలు తొడిగి ఉంటారు, అగ్నిజ్వాలలు వారి ముఖాలపైన ఆవరిస్తూ ఉంటాయి. ఎందుకంటే అల్లాహ్ ప్రతి ప్రాణికీ అది ఆచరించిన దాని ఫలాన్నే ఇస్తాడు. లెక్క తీసుకోవడంలో అల్లాహ్‌కు ఎంతో సేపు పట్టదు.

52 ఇదొక సందేశం మానవులందరికీ, దీన్ని పంపించడంలోగల ఉద్దేశ్యం, దీని ద్వారా వారిని హెచ్చరించాలన్నది, దేవుడు వాస్తవానికి కేవలం ఒక్కడేనని వారు గ్రహించాలన్నది, బుద్ధిమంతులయిన వారు స్పృహలోకి రావాలన్నది. ع 7

ఎత్తులో వారెలా చిత్తు అయిపోయారో కూడా మీరు చూశారు. అయినప్పటికీ సత్యానికి విరుద్ధంగా పన్నాగాలు పన్నడాన్ని మీరు మానుకోలేదు, మీ ఎత్తులు పారి తీరుతాయనే మీరు తలంచారు.

56. ఈ వాక్యంలో సంబోధన ప్రవక్త మహనీయుల (స) వైపునే ఉన్నా, నిజానికి దీన్ని ప్రవక్త విరోధులకు వినిపించడమే అసలు ఉద్దేశ్యం. వారికి తెలిపేదేమిటంటే, పూర్వం కూడా అల్లాహ్ తన ప్రవక్తలకు చేసిన వాగ్దానాలు పూర్తిచేశాడు. వారి విరోధుల్ని పరాజితుల్ని చేశాడు. ఇప్పుడు కూడా ఆయన తన ప్రవక్తకు చేస్తున్న వాగ్దానాన్ని నెరవేర్చుతాడు, తన ప్రవక్తను వ్యతిరేకిస్తున్న వారిని నుగ్గునుగ్గు చేసివేస్తాడు.

57. ఈ ఆయత్ ద్వారాను, ఖుర్ఆన్‌లోని ఇతర సూచనల ద్వారాను తెలిసేదాన్ని బట్టి ప్రళయంలో భూమ్యాకాశాలు పూర్తిగా సర్వనాశనమయిపోవు. కేవలం ప్రస్తుత భౌతిక వ్యవస్థ ఛిన్నాభిన్నమయిపోతుంది. ఆ తరువాత మొదటి శంఖారావం, చివరి శంఖారావాల మధ్యన ఒక ప్రత్యేక సమయాన – అది ఏదో అల్లాహ్‌కే తెలుసు – భూమ్యాకాశాల ప్రస్తుత రూపం మార్చివేయబడుతుంది. దానిస్థానే మరో భౌతిక వ్యవస్థను, ఇతర ప్రకృతి సిద్ధాంతాల ఆధారంగా నిర్మించడం జరుగుతుంది. అదే పరలోక వ్యవస్థ. తిరిగి చివరి శంఖారావంతోపాటే ఆదమ్ సృష్టి మొదలుగా ప్రళయం వరకు పుట్టిన మానవులనందరినీ మళ్లీ జీవింపజేయటం జరుగుతుంది. వారంతా పరమ ప్రభువు అల్లాహ్ సన్నిధానంలో హాజరవుతారు. దీన్నే ఖుర్ఆన్ పరిభాషలో "హష్ర్" (పునరుత్థానం) అంటారు. దీనికి శాబ్దిక అర్థం ప్రోగు

చేయడం, ఏకత్రం చేయడం అన్నది. ఖుర్ఆన్ సూచనలు, హదీసు వివరణల ద్వారా, హష్ర్ ఈ నేలపైనే నెలకొంటుందన్నది నిరూపితమయిన విషయం. ఇక్కడే దైవన్యాయస్థానం ఏర్పడుతుంది. మీజాన్ (త్రాసు) కూడా ఇక్కడే నెలకొంటుంది. నేలమీది తగాదాల తీర్పు నేలపైనే చేయడం జరుగుతుంది. మరో విషయం కూడా ఖుర్ఆన్, హదీసుల ద్వారా నిరూపితమయి ఉంది. ఈ వ్యవహారాలు అన్నీ జరిగే ఆ మరో జీవితం కేవలం ఆత్మపరమయింది కాదు, సరిగ్గా నేడు జీవిస్తున్నట్లే శరీరం ఆత్మలతోపాటు మనం బ్రతికించబడతాము. ప్రతి వ్యక్తీ తాను ప్రపంచం నుండి ఎలాంటి వ్యక్తిత్వంతో నిష్క్రమించాడో సరిగ్గా ఆ వ్యక్తిత్వంతోపాటే అక్కడ హాజరవుతాడు.

58. కొందరు అనువాదకులు, వ్యాఖ్యాతలు قِطْرَان 'కతిరాన్' అన్న మూలంలోని మాటకు గంధకం అని, కరిగిన రాగి అని వ్రాశారు. కాని నిజానికి అరబీలో ఈ పదాన్ని కందెన, నల్లని చమురు, తారు (Tar Coal) అనే అర్థంలోనే ప్రయోగిస్తారు.

15. అల్ హిజ్ర్

الْحِجْر

ప్రవేశిక

15. అల్ హిజ్ర్

పేరు : 80వ ఆయత్‌లోని పదబంధం أَصْحٰبُ الْحِجْرِ 'అస్‌హాబుల్ హిజ్ర్' నుండి పరిగ్రహించినది.

అవతరణ కాలం: దీని విషయాలు, శైలినిబట్టి ఈ సూరా అవతరణ కాలం, ఇబ్రాహీమ్ సూరాకు అత్యంత సమీపం అని స్పష్టంగా ద్యోతకమవుతోంది. దీని పూర్వరంగంలో రెండు విషయాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఒకటి, ప్రవక్త మహనీయులు (స) సందేశ ప్రచారం చేస్తూ చాలా కాలం గడిచింది. సంబోధిత జాతి నిరంతరం అవలంబించే మొండి వైఖరి, ఎగతాళి, అవాంతరాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు మితిమీరిపోయాయి. ఇక అవగాహనపరిచే అవకాశం తక్కువగాను, హెచ్చరిక, మందలింపు అవసరం అధికంగాను ఏర్పడింది. రెండు, తన జాతి సృష్టిస్తున్న తిరస్కారం, స్తబ్దత, అవాంతరాల పర్వతాలు ఛేదిస్తూ ప్రవక్త మహనీయులు (స) అలసిపోతున్నారు. భగ్న హృదయస్థితి మాటిమాటికీ ఆయన్ని ఆవహిస్తోంది. దీన్ని చూసి అల్లాహ్ ఆయన్ని ఓదార్చుతూ ధైర్యం చెబుతున్నాడు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం:

ఈ రెండు విషయాలే ఈ సూరాలో చర్చించబడ్డాయి. అంటే దైవప్రవక్త (స) సందేశాన్ని నిరాకరిస్తున్న వారికి, ఆయన ఎడల అవహేళన చేస్తున్న వారికి, ఆయన కార్యక్రమాల్లో అవరోధాలు సృష్టిస్తున్న వారికి హెచ్చరిక. దైవప్రవక్త (స)కు సాంత్వన, ధైర్యవచనాలు. అయితే ఈ సూరాలో అవగాహనపరిచే, ఉపదేశించే అంశాలు అసలే లేవని దీని అర్థం కాదు. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఎక్కడా కేవలం హెచ్చరికనో లేదా వట్టి మందలింపునో, దండింపునో ప్రయోగించలేదు. కఠినాతికఠినమయిన బెదరింపులు, అధిక్షేపణల మధ్యన కూడా ఆయన బోధపరచడం, హితవుగరపడంలో కొరత రానివ్వడు. ఈ సూరాలోనూ ఒక వైపున తౌహీద్ (దేవుని ఏకత్వపు) భావనకు ఆధారాలు, నిదర్శనాల వైపునకు క్లుప్తంగా సూచనలు చెయ్యడం జరిగింది; మరో వైపున ఆదమ్ (అ) - ఇబ్లీస్‌ల గాథ వినిపించి హితవుగరపడం కూడా జరిగింది.

آيَاتُهَا ٩٩ (١٥) سُوْرَةُ الْحِجْرِ مَكِّيَّةٌ (٥٤) رُكُوْعَاتُهَا ٦

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ ۟ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ وَقُرْاٰنٍ مُّبِيْنٍ ۝١ رُبَمَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا لَوْ كَانُوْا
مُسْلِمِيْنَ ۝٢ ذَرْهُمْ يَاْكُلُوْا وَيَتَمَتَّعُوْا وَيُلْهِهِمُ الْاَمَلُ فَسَوْفَ يَعْلَمُوْنَ ۝٣ وَمَآ اَهْلَكْنَا
مِنْ قَرْيَةٍ اِلَّا وَلَهَا كِتَابٌ مَّعْلُوْمٌ ۝٤ مَا تَسْبِقُ مِنْ اُمَّةٍ اَجَلَهَا وَمَا يَسْتَاْخِرُوْنَ ۝٥

99 ఆయత్‌లు	15. అల్ హిజ్ర్	మక్కా అవతరణ	6 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 అలిఫ్, లామ్, రా; ఇది దైవగ్రంథం, స్పష్టమయిన ఖుర్ఆన్ వచనాలు.[1]

2 – 5 ఒక సమయం రావడం అసంభవమేమీ కాదు, నేడు (ఇస్లామ్ సందేశాన్ని స్వీకరించడానికి) తిరస్కరించిన వారు, అప్పుడు పశ్చాత్తాపంతో కుమిలి కుమిలి చెబుతారు, మేము విధేయతా శిరస్సు వంచి ఉన్నట్లయితే ఎంత బావుండేది అని. వారిని వదలిపెట్టు; తింటూ త్రాగుతూ మజాలు జుర్రుకోనీ, బూటకపు ఆశలు వీరిని మోసంలో పడవెయ్యనీ; అనతి కాలంలోనే వీరికి తెలిసిపోతుంది. మేము లోగడ ఏ జనావాసాన్ని సంహరించినా దానికిగాను ప్రత్యేకంగా ఒక ఆచరణా వ్యవధి విధించబడి ఉండేది.[2] ఏ జాతి అయినా తన నిర్ణీత కాలంకన్నా ముందు అంతమూ కాదు, ఆ తరువాత తప్పించుకోనూజాలదు.

1. ఇది ఈ సూరాకు క్లుప్తమయిన పరిచయ పీఠిక. దీని తరువాత వెంటనే అసలు విషయం మీద ప్రసంగం ప్రారంభ మవుతుంది. ఖుర్ఆన్‌కు విశేషణంగా మూలంలో مُبِيْن **ముబీన్** (విస్పష్టమయిన) అనే పదం ప్రయోగించబడింది. అంటే, ఈ ఆయత్‌లు ఉద్దేశ్యాన్ని అత్యంత స్పష్టంగా వ్యక్తం చేసే ఖుర్ఆన్‌కు చెందినవి అని భావం.

2. భావమేమిటంటే, ఒక జాతి ఇటు తిరస్కారం చూపగానే అటు దాన్ని పట్టుకోవడం అన్నది మేము ఎన్నడూ చేయలేదు. అలాంటప్పుడు ఈ మూర్ఖులు ఎందుకు అపోహలో పడిపోయారు, ప్రవక్త ఎడల వారు తిరస్కార భావం, అపహాస్యవైఖరి కనబరచినప్పటికీ మేము ఇంత వరకూ వారిని శిక్షించలేదు. అందువల్ల ఇతను అసలు ప్రవక్త కానేకాడని అనుకుంటున్నా రేమిటీ? మా నియమం ప్రకారం మేము ప్రతి జాతి విషయంలో ముందే నిర్ణయించుకుంటాము, ఆ జాతికి వినడానికి, అర్థం చేసుకోవడానికి, కుదుటపడటానికి ఇంత గడువునివ్వాలని అను కుంటాము. ఆ మేరకు దాని దౌష్ట్యాలు, దుర్మార్గాలు ఎన్ని సాగినా, ఇష్టం వచ్చినట్లు వ్యవహరించేందుకు దానికి పూర్తి సహనంతో అవకాశం ఇస్తూ ఉండాలని నిర్ణయిస్తాము. ఈ వ్యవధి ఉన్నంత కాలం, మేము నిర్ణయించిన హద్దు దగ్గరపడనంత వరకు, మేము వదులునిస్తూనే ఉంటాము. (ఆచరణా వ్యవధికి సంబంధించిన విశదీకరణకు చూడండి, ఇబ్రాహీమ్:పాద సూచి18)

وَقَالُوا يَاأَيُّهَا الَّذِي نُزِّلَ عَلَيْهِ الذِّكْرُ إِنَّكَ لَمَجْنُونٌ ۝٦ لَوْمَا تَأْتِينَا
بِالْمَلَائِكَةِ إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ ۝٧ مَا نُنَزِّلُ الْمَلَائِكَةَ إِلَّا بِالْحَقِّ
وَمَا كَانُوا إِذًا مُنْظَرِينَ ۝٨ إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ۝٩

6 – 9 వీరంటున్నారు, "జ్ఞాపిక"[3] అవతరించిన మనిషీ, "నీవు నిజంగానే పిచ్చివాడివి;[4] నీవు నిజమే పలుకుతున్నట్లయితే మా ముందుకు దైవదూతల్ని ఎందుకు తీసుకురావు?" అని. – మేము దైవదూతల్ని ఇట్టే అవతరింపజేయము; వారు దిగివస్తే సత్యప్రమాణంతో దిగివస్తారు, ఆ తరువాత జనులకు వ్యవధినివ్వడం జరుగదు.[5] పోతే ఈ జ్ఞాపిక విషయం, దీన్ని మేము అవతరింపజేశాము, మేమే దీన్ని రక్షించేవారము కూడా.[6]

3. మూలంలోని **ذِكْر జిక్ర్** (జ్ఞాపిక) అనే పదం ఖుర్ఆన్‌లో పారిభాషికంగా, ఆసాంతం హితోపదేశంగా వచ్చే దైవ వచనం అనే భావంలో ప్రయోగించ బడింది. పూర్వం ప్రవక్తలకు అవతరించిన గ్రంథాలన్నింటిని కూడా జిక్ర్ అనే అనాలి, ఈ ఖుర్ఆన్‌ని కూడా జిక్ర్ అనే అనాలి. జిక్ర్ అంటే అసలు అర్థం జ్ఞాపకం చేయడం, హెచ్చరించడం, హితవు గరపడం అన్నది.

4. ఇది వారు వ్యంగ్యోక్తిగా పలికే మాట. వారికి అసలు ఈ జ్ఞాపిక (జిక్ర్), ప్రవక్త మహనీయుల(స)కు అవతరిస్తుందన్న విషయమే అంగీకారయోగ్యం కాదు. దీన్ని వారు అంగీకరిస్తే ఆయన్ని పిచ్చివాడని అనే వారు కారు. వారు చెప్పిన దానికి భావం, 'నాకు జిక్ర్ అవతరించిందని వాదించే మహాశయా' అన్నది. హజ్రత్ మూసా (అ) సందేశాన్ని విన్న తరువాత ఫిర్‌ఔన్ తన సభాసదులనుద్దేశించి చెప్పినటువంటి మాటే ఇది కూడా. అతను ఇలా అన్నాడు. "మీ ఈ ప్రవక్త గారు, మీ వద్దకు పంప బడిన వీరు పూర్తిగా మతిభ్రమించిన వారిలా అగుపడుతున్నారు." (అష్ షుఅరా:27)

5. అంటే దైవదూతలు ఏదో కాలక్షేపానికి తమాషా చూపేందుకు దిగిరారు, ఏదయినా జాతి దైవదూతల్ని పిలువండి అనగానే హాజరవడానికి. దైవదూతలు వచ్చి ప్రజల ముందు యథార్థంపైని ముసుగుతీసి చూపే ఉద్దేశంతో పంపబడరు. అగోచర విషయాల తెర తొలగించి, దైవప్రవక్తలు విశ్వసించవలసిందని సందేశమిచ్చే అంశాలన్నీ బహిర్గతపరచడానికీ రారు. దైవదూతల్ని పంపే సమయం చివరి సమయం. ఏదయినా జాతి విషయంలో తీర్పు చేసివేయాలని నిర్ణయించిన సమయం. అప్పుడు కేవలం తీర్పు చెయ్యడం మాత్రమే జరుగుతుంది, ఇక విశ్వసిస్తే సరి వదలివేస్తాము అని చెప్పడమన్నది అప్పుడు జరగదు. విశ్వసించే గడువు ఏదయినా ఉంటే అది యథార్థం బహిర్గతమయ్యే వరకే. అది బయటపడిన తరువాత ఇక విశ్వసించే ప్రసక్తే ఏముందని?

"సత్య ప్రమాణంతో దిగివస్తారు" అంటే భావం, 'సత్యం తీసుకుని' మరీ అవతరించడం అన్నమాట. అంటే వారు మిథ్యను రూపుమాపి దాని స్థానే సత్యాన్ని నెలకొలపడానికే వస్తారు. మరో మాటలో చెప్పాలంటే, వారు అల్లాహ్ తీర్పును తీసుకువస్తారు, దాన్ని అమలుపరచిగాని వదలరు.

6. అంటే, మీరు ఏ 'జిక్ర్' తెచ్చే వానిని పిచ్చివాడని అంటున్నారో అది మేము అవతరింపజేసినది. దీన్ని ఇతను స్వయంగా రచించలేదు. అందువల్ల ఈ దూషణ ఇతనికి కాదు మాకు వర్తిస్తుంది. ఈ జిక్ర్‌ని నష్టపరచగలమన్న ఆలోచనను మీరు మీ అంతర్యాల నుంచి చెరిపివేసుకోండి. ఇది నేరుగా మా రక్షణలో ఉంది. మీరు చెరపాలనుకుంటే చెరగదు, మీరు అణచాలంటే అణగదు, మీ వెటకారాల వల్ల, మీ అభ్యంతరాల వల్ల దాని విలువా తరగదు, మీరు ఆపడం వల్ల దీని సందేశమూ ఆగదు. ఇందులో ఎటువంటి మార్పులూ చేర్పులు చేసే అవకాశమూ ఎవరికీ లేదు.

وَلَقَدْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ فِيْ شِيَعِ الْاَوَّلِيْنَ ﴿١٠﴾ وَمَا يَاْتِيْهِمْ مِّنْ رَّسُوْلٍ اِلَّا كَانُوْا بِهٖ
يَسْتَهْزِءُوْنَ ﴿١١﴾ كَذٰلِكَ نَسْلُكُهٗ فِيْ قُلُوْبِ الْمُجْرِمِيْنَ ﴿١٢﴾ لَا يُؤْمِنُوْنَ بِهٖ وَقَدْ خَلَتْ سُنَّةُ
الْاَوَّلِيْنَ ﴿١٣﴾ وَلَوْ فَتَحْنَا عَلَيْهِمْ بَابًا مِّنَ السَّمَآءِ فَظَلُّوْا فِيْهِ يَعْرُجُوْنَ ﴿١٤﴾ لَقَالُوْٓا اِنَّمَا سُكِّرَتْ
اَبْصَارُنَا بَلْ نَحْنُ قَوْمٌ مَّسْحُوْرُوْنَ ﴿١٥﴾ وَلَقَدْ جَعَلْنَا فِي السَّمَآءِ بُرُوْجًا وَّزَيَّنّٰهَا لِلنّٰظِرِيْنَ ﴿١٦﴾ ع ١٥
وَحَفِظْنٰهَا مِنْ كُلِّ شَيْطٰنٍ رَّجِيْمٍ ﴿١٧﴾ اِلَّا مَنِ اسْتَرَقَ السَّمْعَ فَاَتْبَعَهٗ شِهَابٌ مُّبِيْنٌ ﴿١٨﴾

10 - 15 ముహమ్మద్, మేము నీకు పూర్వం కూడా గతించిన చాలా జాతుల మధ్యన సందేశహరులను పంపించి ఉన్నాము. వారి వద్దకు ఒక ప్రవక్త రావడమూ వారు అతన్ని పట్టి పరిహాసమాడకపోవడమూ అంటూ ఎన్నడూ జరగలేదు. అపరాధుల గుండెల్లోనయితే మేము ఈ జ్ఞాపికను ఇలాగే (ఊచలా) జొనపిస్తాము. వారు దీనిని విశ్వసించేవారు కారు.[7] ప్రాచీన కాలం నుండి, ఇలాంటి ప్రవృత్తిగల జనులు ఈ విధంగానే ప్రవర్తిస్తూ వచ్చారు. మేము ఒకవేళ వారి కొరకు గగన ద్వారాన్ని దేన్నయినా తెరచి వేసినా, వారు పట్టపగలే అందులోకి అధిరోహించగలిగినా అప్పటికీ వారు, మా కళ్ళకేదో మోసం జరుగుతోంది, కాదు, మాపై ఏదో కనికట్టు చెయ్యడం జరిగింది అనే అంటారు. ع 1

16 - 18 ఇది మా పనితనం, గగన వీధిలో మేము పటిష్ఠమయిన కోటలు నిర్మించాము;[8] చూసే వారి కొరకు వాటిని శోభాయమానం చేశాము;[9] తిరస్కృతుడయిన ప్రతి షైతాన్ బారి నుండి వాటిని భద్రపరిచాము.[10] ఏ షైతాన్ అయినా వాటిలోకి దారి చేసుకోజాలడు, ఏదో కాస్త వినే ప్రయత్నం చేయడం తప్ప.[11] వాడు అలా ఏదయినా వినే ప్రయత్నం చేసేటప్పుడు ఒక కాంతి జ్వాల వాడిని వెంటాడుతుంది.[12]

7. సాధారణంగా అనువాదకులు, వ్యాఖ్యాతలు మూలంలోని 'మేము దాన్ని జొనిపిస్తాము' అనే పదంలోని సర్వనామం 'దాన్ని' అపహాస్యానికి సంబంధించినది అనీ, 'వారు దాన్ని విశ్వసించరు' లోని సర్వనామం 'దాన్ని' దైవ వచనానికి సంబంధించినదని అభిప్రాయపడతారు. దీన్నిబట్టి, "మేము ఈ విధంగా అపహాస్యాన్ని అపరాధుల హృదయాల్లో ప్రవేశింపజేస్తాము, వారు ఈ దైవవచనాన్ని విశ్వసించరు" అని భాష్యం చెబుతారు. వ్యాకరణసూత్రం రీత్యా ఇందులో తప్పులేకపోయినప్పటికీ మా దృష్టిలో వ్యాకరణం రీత్యానూ రెండు చోట్లా సర్వనామాన్ని జిక్ర్ లేక దైవవచనానికి చెందినదిగా పరిగణించడమే బహుధా సరయినది.

سلك **'సలక'** అన్న పదానికి అరబీలో ఒక వస్తువును మరో వస్తువులోకి జొనిపించడం, ప్రవేశింపజేయడం, నడపడం, గ్రుచ్చడం అని అర్థం. ఉదాహరణకు, దారాన్ని సూది బెజ్జంలో వేయడం. ఈ ఆయత్‌కు భావం, ఈ జిక్ర్ విశ్వసించిన వారిలో నయితే గుండెకు చలువగాను ఆత్మకు ఆహారంగానూ రూపొంది ప్రవేశిస్తుంది. కాని అపరాధుల హృదయాల్లో ఇది బల్లెమయి గ్రుచ్చుకుంటుంది. దీన్ని విన్నప్పుడు వారిలో, మంట రేగుతుంది- మండే కడ్డీ వారి గుండెల గుండా దూసుకుపోయినట్టు భావిస్తారు.

8. మూలంలో برج **'బుర్జ్'** అని ఉంది. అరబీలో బుర్జ్ అంటే కోట, భవంతి, పటిష్ఠమయిన భవనం అని అర్థం. ప్రాచీన

ఖగోళ శాస్త్రంలో 'బుర్జ్' అనే పదం పారిభాషికంగా సూర్యభ్రమణాన్ని విభజించిన 12 మజిలీ (రాశు)లకు ప్రయోగించబడేది. ఆ కారణంగా కొందరు వ్యాఖ్యాతలు ఖుర్ఆన్ ఆ బుర్జులనే సూచిస్తుందని భావించారు. మరికొందరు వ్యాఖ్యాతలు దీని ఉద్దేశ్యం నక్షత్రాలని అనుకున్నారు. కాని తరువాతి విషయాన్ని పరిశీలనగా చూస్తే బహుశా దీని ఉద్దేశ్యం అంతరిక్షంలోని మండలాలేమో అనిపిస్తుంది. వాటిలో ప్రతి మండలాన్ని అత్యంత పటిష్ఠమయిన అభేద్య సరిహద్దులు పరస్పరం వేరు చేసి ఉంచాయి. ఈ ఎల్లలు సువిశాల అంతరిక్ష వ్యవస్థలో అగోచర రూపంలో గీసి ఉన్నప్పటికీ ఒక మండలం నుంచి మరో మండలంలోకి ఏదయినా దాటిపోవడం చాలా కష్టం. ఈ విషయానికనుగుణంగా మేము బురూజ్ అన్నదాన్ని అభేద్య మండలాలు (Fortified Spheres) అనే అర్థంలో గ్రహించడం బహుధా సరయినదని భావిస్తున్నాము.

9. అంటే ప్రతి మండలంలో ఏదో ఒక వెలిగే నక్షత్రం లేదా తారను పెట్టాము, ఈ విధంగా జగతి అంతా వెలుగొందింది. మరో మాటలో చెప్పాలంటే, మేము ఈ అనంత విశ్వాన్ని ఒక భయంకర భాండాగారంగా రూపొందించలేదు. దాన్నొక సుందరమయిన, మనోజ్ఞమయిన జగతిగా నిర్మించాము. ఇందులో ఎటు చూసినా కళ్ళను ఆకట్టుకునే కళాత్మక రూపాలే దర్శనమిస్తాయి. ఈ పనితనంలో కేవలం ఒక బృహత్ నిర్మాణ కర్త నైపుణ్యం, అద్భుత విజ్ఞుని ఔచితీ విజ్ఞత మాత్రమే కానరావు, పరిణతి చెందిన ఉన్నత శ్రేణి పరిశుద్ధ అభిరుచిగల కళాకారుడి కళాత్మకత కూడా ప్రస్ఫుటమవుతుంది. ఇదే విషయాన్ని మరో చోట, "ఆ దేవుడు, ఏ వస్తువును సృజించినా అపురూపంగా సృజించినవాడు" (అస్ సజ్దా : 7) అని చెప్పడం జరిగింది.

10. అంటే భూమిలోని ఇతర సృష్టితాలు భూమండలంలో బందీలయి ఉన్నట్లే జిన్నులకు చెందిన షైతానులు కూడా ఇదే మండలానికి పరిమితమయి బందీలయి ఉన్నాయి. ఊర్ధ్వ లోకాలకు అవి చేరలేవు. వాస్తవానికి దీని ద్వారా ఒక సర్వ సాధారణమయిన అపోహను దూరం చెయ్యడం ఉద్దేశించబడింది. పూర్వం కూడా జనులు ఈ అపోహకు లోనయి ఉండేవారు, నేడు కూడా ఉన్నారు. తదనుగుణంగా షైతాన్, వాని సంతతికి విశ్వమంతటా స్వేచ్ఛ ప్రాప్తమయి ఉందని, వారు ఎక్కడికయినా ఎగిరిపోగలరని భావిస్తారు. ఖుర్ఆన్ దీనికి సమాధానంగా, షైతానులు ఒక పరిమితిని దాటిపోజాలరని, వారికి అపరిమితమయిన యానశక్తి ఎంత మాత్రం ఇవ్వబడలేదని చెబుతోంది.

11. అంటే తమ మిత్రులకు అగోచర సమాచారాన్ని అందజేసేందుకు ప్రయత్నించే షైతానులన్న మాట. వీరి సహాయంతోనే చాలా మంది జ్యోతిషులు, మంత్రతంత్రగాళ్ళు, యోగులు, చేతబడి చేసేవారు, ఫకీరుల్లాంటి వేషధారులు అగోచర సమాచారం తమకు తెలుసని బూటకపు ప్రగల్భాలు పలుకుతుంటారు. షైతానుల వద్ద వాస్తవానికి అగోచర జ్ఞానానికి ఏ విధమయిన సాధనాలు లేవు. ఏదయినా మాట చెవిలో పడుతుందేమోనని వారు ప్రయత్నాలు తప్పక చేస్తారు. వారి నిర్మాణం మానవుల కన్నా దైవదూతల నిర్మాణానికి కాస్త చేరువగా ఉంటుంది గనుక ఏదో కృషి చేస్తారు. కాని యదార్థానికి వారికి ఏదీ ప్రాప్తం కాదు.

12. మూలంలోని شِهَابٌ مُّبِينٌ 'షిహాబుమ్ముబీన్' అన్న పదానికి నిఘంటువు అర్థం 'ప్రకాశమానమయిన జ్వాల' అన్నది. ఖుర్ఆన్‌లో మరో చోట దీనికి 'షిహాబుస్సాకిబ్' అనే పదప్రయోగం జరిగింది. అంటే 'చీకటిని చీల్చే జ్వాల' అన్న మాట. రాలే తారల ఉల్కలకు పారిభాషికంగా ప్రయోగించే 'షిహాబెసాకిబ్' అన్న ఉర్దూ పదమే దీని భావం కానవసరం లేదు. ఇవి మరే విధమయిన కాంతి కిరణాలయినా కావచ్చు. ఉదాహరణకు, విశ్వజన్య కిరణాలు (Cosmic Rays) లేదా వీటికన్నా తీవ్రమయిన రకానికి చెందిన కిరణాలు కావచ్చు, అవి ఇంకా మన జ్ఞాన పరిధిలోకి వచ్చియుండకపోవచ్చు. లేదా మనం అప్పుడప్పుడు భూమి మీదికి రాలుతున్నట్లు చూసే ఉల్కలే కావచ్చు. ఆధునిక పరిశీలనల వల్ల తెలిసినదాన్ని బట్టి సువిస్తర అంతరిక్షం నుంచి భూమి మీదికి వస్తున్నట్లు దూరదర్శిని (Telescope) ద్వారా కనిపించే తేజోపుంజాల సంఖ్య సగటున రోజుకు లక్ష కోట్లు. వీటిలో దాదాపు రెండు కోట్లు భూమండల ఉపరితలాన ప్రవేశిస్తాయి. ఒకటీ అరా భూతలం చేరుకుంటుంది. వాటి వేగం అంతరిక్షంలో దాదాపు సెకనుకు 26 మైళ్ళు, అప్పుడప్పుడు 50 మైళ్ళ వేగం కూడా కానవస్తుంది. చాలా సార్లు రాలే తేజోపుంజాల అసాధారణ వర్షం కురియగా వట్టి కళ్ళతోనే చూడటం తటస్థించింది. నవంబరు 13, 1833 నాడు ఉత్తర అమెరికాలోని

وَ الْاَرْضَ مَدَدْنٰهَا وَاَلْقَيْنَا فِيْهَا رَوَاسِيَ وَاَنْۢبَتْنَا فِيْهَا مِنْ كُلِّ شَيْءٍ
مَّوْزُوْنٍ ﴿١٩﴾ وَجَعَلْنَا لَكُمْ فِيْهَا مَعَايِشَ وَمَنْ لَّسْتُمْ لَهٗ بِرٰزِقِيْنَ ﴿٢٠﴾ وَ
اِنْ مِّنْ شَيْءٍ اِلَّا عِنْدَنَا خَزَآئِنُهٗ وَمَا نُنَزِّلُهٗٓ اِلَّا بِقَدَرٍ مَّعْلُوْمٍ ﴿٢١﴾

19 - 20 మేము భూమిని సువిశాలం చేశాము, అందులో కొండల్ని కూర్చి పెట్టాము, అందులో అన్ని రకాల వృక్షరాశుల్ని సరిగ్గా నిర్దిష్ట పరిమాణంలో పెంచాము,[13] అందులో ఉపాధి సాధనాలను పొందుపరిచాము, మీ కోసమూ ఇంకా అనేక సృష్టిరాశుల కోసం కూడా - వాటి అన్నదాతలు మటుకు మీరు కారు.

21 రాశుల ఖజానాలుగా లేని ఏ పదార్థమూ మా వద్ద లేదు, మేము దేన్ని అవతరింపజేసినా ఒక నిర్ణీత పరిమాణంలోనే అవతరింపజేస్తాము.[14]

ఒకే ప్రాంతంలో అర్ధరాత్రి మొదలు కుని ఉదయం వరకు రెండు లక్షల ఉల్కలు రాలుతుండగా చూసిన విషయం రికార్డయి ఉంది. (ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా 1946, సంపుటి 15, 337-39 పేజీలు) ఊర్ధ్వలోకాలకు షైతానులు ఎగరడంలో బహుశా ఈ ఉల్కల వర్షమే అవరోధమవు తుందేమో. భూమండల ఉపరితల పరిధులను దాటి అంతరిక్షంలో రోజూ లక్ష కోట్లు రాలే ఉల్కల వర్షం వారిని వాతావరణాన్ని దాటకుండా చేస్తుందేమో.

దీని ద్వారా పైన పేర్కొన్న ఆ అభేద్యమయిన కోటల తీరు కూడా ఊహించవచ్చు. చూడటానికి అంతరిక్ష వాతావరణమంతా పూర్తిగా అతి ప్రస్ఫుటంగా పారదర్శకంగా కనిపిస్తుంది. ఇందులో ఎక్కడా ఎలాంటి గోడగాని, కప్పుగాని కానరాదు. కాని అల్లాహ్ ఇదే వాతావరణంలో విభిన్న మండలాలను కానరాని కోటగోడ లతో చుట్టుముట్టి పెట్టాడు. అవి ఒక మండలాన్ని మరో మండలపు విపత్తుల నుండి రక్షిస్తాయి. ఈ కోట గోడల పుణ్యమా అని లక్ష కోట్ల సంఖ్యలో ప్రతి రోజూ భూమి వైపునకు రాలే ఉల్కలు అన్నీ కాలి బూడిదయి పోతాయి, ఒకటీ అరా భూతలం వరకు చేరగలుగుతుంది. ప్రపంచంలో రాలిన ఉల్క కణాల (Meteorites) నమూనాలు అనేక ప్రపంచ వస్తు ప్రదర్శనశాలల్లో భద్రంగా ఉన్నాయి. వీటిలో అన్నింటికంటే పెద్దది 645 పౌండ్ల బరువుగల రాయి. అది భూమి మీదపడి 11 అడుగుల వరకు చొచ్చుకుపోయింది. ఇదేకాక ఒక చోట $36^1/_2$ టన్నుల ఇనుప బండ కానవచ్చింది. అక్కడ దాని ఉనికికి ఎలాంటి కారణమూ విజ్ఞాన శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఇది కూడా ఆకాశా న్నుండి రాలిందని మాత్రమే చెప్పగలిగారు. కాస్త ఊహిం చండి, భూమండల ఉపరితలాన వాతావరణంలో ఎల్లలు కట్టి పటిష్ఠ మయిన గోడల ద్వారా భద్రపరచి ఉండకపోతే ఇలా రాలే నక్షత్రాల వర్షం వల్ల భూమి స్థితి ఏ విధంగా తయారయ్యేదో. ఈ ప్రహరి గోడలనే దివ్యఖుర్ఆన్ బురూజ్ లేదా రక్షిత కోటలుగా అభివర్ణించింది.

13. దీని ద్వారా పరమ ప్రభువు అల్లాహ్ శక్తి, విజ్ఞతల మరో చిహ్నాన్ని ఎత్తి చూపడం జరిగింది. వృక్షరాశిలోని అన్ని రకాల లోనూ పునరుత్పత్తికి సంబంధించిన శక్తి ఎంతో బలోపేత మయింది. వృక్షరాశిలో ఒక జాతి మొక్కకే భూమిలో వృద్ధిచెందే అవకాశం లభించి ఉన్నట్లయితే కొన్నేళ్ళ లోపునే భూతలమంతా అదొక్కటే కానవచ్చేది, మరో జాతి మొక్క కోసం చోటు మిగిలేది కాదు. కాని ఇది ఒక విజ్ఞతా సంపన్నుడు, పరమాధికారధనుడి ప్రణాళికాబద్ధమయిన పథకం. దాని కనుగుణంగా అసంఖ్యాక మయిన జాతుల వృక్షరాశులు భువిపైన మొలుస్తున్నాయి, అన్ని రకాల పంటలు ఒక ప్రత్యేక పరిమితికి చేరి ఆగిపోతాయి. ఇదే దృశ్యాన్ని మరో కోణంలో చూస్తే, ప్రతి జాతి వృక్షరాశి విస్తృతి, వ్యాపకం, పెరుగుదల, పెంపకం - అన్నింటికీ ఒక హద్దు నిర్ణయ మయి ఉంది. దాన్ని ఏ వృక్షరాశీ దాటజాలదు. దీన్నిబట్టి ఎవరో ప్రతి చెట్టుకు, ప్రతి మొక్కకు, ప్రతి తీగకు, ప్రతి పువ్వుకూ దాని నిర్మాణం, రూపు, ఎత్తు, పూలు ఫలాలు, పంటలు -

وَأَرْسَلْنَا الرِّيَاحَ لَوَاقِحَ فَأَنزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً فَأَسْقَيْنَاكُمُوهُ وَمَا أَنتُمْ لَهُ
بِخَازِنِينَ ﴿٢٢﴾ وَإِنَّا لَنَحْنُ نُحْيِي وَنُمِيتُ وَنَحْنُ الْوَارِثُونَ ﴿٢٣﴾ وَلَقَدْ عَلِمْنَا
الْمُسْتَقْدِمِينَ مِنكُمْ وَلَقَدْ عَلِمْنَا الْمُسْتَأْخِرِينَ ﴿٢٤﴾ وَإِنَّ رَبَّكَ هُوَ يَحْشُرُهُمْ
إِنَّهُ حَكِيمٌ عَلِيمٌ ﴿٢٥﴾ وَلَقَدْ خَلَقْنَا الْإِنسَانَ مِن صَلْصَالٍ مِّنْ حَمَإٍ مَّسْنُونٍ ﴿٢٦﴾ ع ٢

22 ఫలదీకర వాయువుల్ని మేమే పంపిస్తాము, తరువాత ఆకాశం నుండి నీరు కురిపిస్తాము, ఆ నీటితో మిమ్మల్ని జలసంపన్నం చేస్తాము; ఈ సంపదకు కోశాధికారులు మీరు కారు కదా.

23 - 25 జీవన మరణాలను ఇచ్చేవారము మేము, మేమే ఎల్లరికీ వారసులయ్యేవారము కూడా.[15] మీలో మునుపు గతించిన వారినీ మేము చూసే ఉన్నాము, తరువాత రాబోయేవారున్నూ మా దృష్టిలో ఉన్నారు. నిశ్చయంగా వీరందరినీ నీ ప్రభువు ఒకచోట ప్రోగుచేస్తాడు, ఆయన వివేచనాపరుడూ విజ్ఞానధనుడు కూడా.[16] ع 2

26 - 43 మేము మానవుణ్ణి క్రుళ్ళిన మన్నును ఎండబెట్టి చేసిన కల్వతో సృష్టించాము.[17]

అన్నింటినీ ఒక పరిమాణంలో సరిగ్గా కొలచి, తూచి, లెక్కకట్టి మరీ నిర్ణయించినట్లు స్పష్టంగా బోధపడుతుంది.

14. ఇక్కడ ఒక సత్యాన్ని గురించి హెచ్చరించడం జరిగింది. ఈ వ్యవహారం కేవలం వృక్షరాశి వరకు మాత్రమే పరిమితం కాదు. సకల సృష్టిరాశులకు సామాన్యంగా వర్తిస్తుంది. నీరు, గాలి, వెలుగు, వేడిమి, చలి, జడపదార్థం, వృక్షరాశి, జంతు జాలానికి, ప్రతి సృష్టిరాశి, ప్రతి జాతి, ప్రతి శక్తి, ప్రతి ఉనికికి ఒక పరిమితి అంటూ నిర్ణయమయి ఉంది. దాని మీద అది నిలకడగా ఉంది. ఒక పరిమాణం నిర్ణయమయి ఉంది. దాని కన్నా అది పెరగదు, తరగదు. ఈ 'విధి నిర్ణయం', అత్యంత పరిపూర్ణ విధి నిర్ణయం మహిమ కారణంగానే భూమి నుండి ఆకాశాల వరకు ఈ విశ్వ వ్యవస్థ అంతటా ఈ సంతులనం, ఈ సమన్వయం, ఈ సమతూకం కానవస్తోంది. ఈ విశ్వం ఒక యాదృచ్ఛిక సంఘటన అయ్యే మాటయితే లేదా అనేక దేవుళ్ళు సాధించిన పనితనమయి ఉంటే, ఇన్ని అసంఖ్యాక వస్తువులు, శక్తుల మధ్య ఇంతటి సంపూర్ణ సమతూకం, సామరస్యం నెలకొనడం, అనవరతం కొనసాగడం ఎలా సాధ్యమయ్యేది?

15. అంటే మీ తరువాత ఉండిపోయేవారము మేమే. మీకు ప్రాప్తమయి ఉన్నదంతా కేవలం తాత్కాలిక వినియోగానికి మాత్రమే ప్రాప్తమయి ఉంది. కడకు మేము ఇచ్చిన ప్రతి వస్తువును ఇట్టే వదలి మీరు వట్టి చేతులతో నిష్క్రమిస్తారు. ఈ వస్తువులన్నీ యథాతథంగా మా నిధులలో మిగిలిపోతాయి.

16. అంటే ఆయన ఔచితీ విజ్ఞత కోరే దాని ప్రకారం, ఆయన అందరినీ ఏకత్రం చేయాలి, ఇంకా ఆయన జ్ఞానం అన్నింటినీ ఆవరించి ఉంది, ఏ ప్రాణీ ఆయన్నుండి తప్పిపోదు. అంతేకాదు, వెనుకటి వాడయినా మునుపటి వాడయినా ఏ మానవునికి చెందిన ఏ మట్టి కణమూ ఆయన చేతి నుండి తప్పిపోదు. అందువల్ల పరలోక జీవితాన్ని అసాధ్యమని భావించే వ్యక్తి దేవుని ఈ ఔచితీ విజ్ఞతాగుణం గురించి ఎరుగడు. ఒక వ్యక్తి ఆశ్చర్యచకితుడయి, "మేము మరణించిన తరువాత, మా మట్టిలోని కణకణం చిందువందయిపోయినప్పుడు మమ్మల్ని మళ్ళీ పుట్టించడం ఎలా సాధ్యం?" అని ప్రశ్నిస్తే అతను దేవుని జ్ఞానగుణాన్ని గురించి ఎరుగడన్న మాట.

17. ఇక్కడ ఖుర్ఆన్ స్పష్టంగా విశదీకరించిన దాని ప్రకారం, మానవుడు జంతు సంబంధమయిన దశలు దాటి,

وَالْجَآنَّ خَلَقْنٰهُ مِنْ قَبْلُ مِنْ نَّارِ السَّمُوْمِ ﴿٢٧﴾ وَاِذْ قَالَ رَبُّكَ لِلْمَلٰٓئِكَةِ اِنِّيْ خَالِقٌۢ
بَشَرًا مِّنْ صَلْصَالٍ مِّنْ حَمَاٍ مَّسْنُوْنٍ ﴿٢٨﴾ فَاِذَا سَوَّيْتُهٗ وَنَفَخْتُ فِيْهِ مِنْ رُّوْحِيْ فَقَعُوْا لَهٗ
سٰجِدِيْنَ ﴿٢٩﴾ فَسَجَدَ الْمَلٰٓئِكَةُ كُلُّهُمْ اَجْمَعُوْنَ ﴿٣٠﴾ اِلَّآ اِبْلِيْسَ ؕ اَبٰٓى اَنْ يَّكُوْنَ مَعَ السّٰجِدِيْنَ ﴿٣١﴾

అంతకు ముందు జిన్నులను మేము అగ్ని జ్వాలలతో సృజించి ఉన్నాము.[18] కాస్త గుర్తుకు తెచ్చుకోండి ఆ సందర్భాన్ని, అప్పుడు నీ ప్రభువు దైవదూతలకు చెప్పాడు, "నేను క్రుళ్ళిన మన్నును ఎండబెట్టి చేసిన కల్వతో ఒక మనిషిని సృష్టిస్తున్నాను. నేను అతన్ని పూర్తిగా నిర్మించి, నా ఆత్మ నుంచి కొంత అందులోకి ఊదినప్పుడు[19] మీరంతా అతని సమక్షంలో సజ్దా చేస్తూ ప్రణమిల్లాలి." తదనుగుణంగా దైవదూత లందరూ సజ్దా చేశారు, అయితే ఇబ్లీస్ ఒక్కడు సజ్దా చేసే వారికి తోడునివ్వడానికి నిరాకరించాడు.[20]

పరిణామక్రమంలో ప్రగతి చెంది, మానవ పరిధిలోకి ప్రవేశించ లేదు. డార్వినిజానికి ప్రభావితులయిన కొందరు ఆధునికులయిన ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు దీన్ని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. మానవ సృజన ప్రారంభం నేరుగా భూ పదార్థాలతో జరిగింది. దాని స్థితిని అల్లాహ్ మూలంలో (సల్ సాలిమ్ మిన్ హమఇమ్మస్నూన్) అనే పదాలతో అభివర్ణించాడు. వాసన వేసే లేక క్రుళ్ళిపోయిన బురదను అరబీలో 'హమా' అని అంటారు. మరో మాటలో మురిగిన మన్ను అన్నమాట. 'మస్నూన్' అంటే రెండర్థాలు. ఒకటి, బాగా క్రుళ్ళిన, క్రుళ్ళడం వల్ల బాగా మెత్తగా, నున్నగా తయారయినది అని. రెండు, రూపంలో మలచబడిన, ప్రత్యేక రూపం ఇవ్వబడినది అని. 'సల్సాల్' అంటే ఎండిన మట్టి, ఎండిన తరువాత మ్రోగే మట్టి అని అర్థం. ఈ పదాల వల్ల స్పష్టంగా వ్యక్తమయ్యే అర్థం రీత్యా, బాగా క్రుళ్ళిన మట్టితో ఒక విగ్రహం చేయబడింది. అది ఎండిన తరువాత అందులో ఆత్మ ఊదబడింది అని బోధపడుతుంది.

18. మూలంలో سَمُوْم 'సమూమ్' అనే పదం ప్రయోగిం చబడింది. సమూమ్ అంటే వడగాడ్పు అని అర్థం. నిప్పును వడగాడ్పుగా అభివర్ణించడం వల్ల దాని అర్థం మంట కాదు, తీవ్రమయిన వేడిమి అని వస్తుంది. దీని ద్వారా దివ్యఖుర్ఆన్‌లో 'జిన్నులు అగ్నితో సృజించబడ్డారు' అని చెప్పిన సందర్భాల వివరణ లభిస్తుంది. (మరిన్ని వివరాలకు చూడండి, అర్ రహ్మాన్: పాద సూచికలు 14-16)

19. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, మానవునిలో ఊదిన ఆత్మ వాస్తవానికి దైవ గుణాల ఒక ఛాయ లేక ఒక బింబం. జీవం, జ్ఞానం, బలం, సంకల్పం, అధికారం ఇంకా మానవునిలో ఉన్న గుణగణాలన్నింటి సంచయనాన్నే ఆత్మ అంటారు. ఇవి నిజానికి పరమప్రభువు అల్లాహ్ గుణగణాల తేలికపాటి ప్రతిబింబం. దాన్ని ఈ మట్టి బొమ్మపై వేయడం జరిగింది. ఈ ప్రతిబింబం కారణంగానే మానవుడు భువిపైన దేవుని ప్రతినిధిగా, దైవదూతలతోపాటు భువిలోని సమస్త చరాచర సృష్టి యావత్తు తన సమక్షంలో మోకరిల్లడానికి అర్హుడుగా నిర్ణయమయ్యాడు.

సృష్టితాలలో కానవచ్చే ప్రతి గుణానికి మూలస్థానం, కేంద్రం అల్లాహ్‌కు చెందిన ఏదో ఒక గుణమే. హదీసులో వచ్చినట్లు, "కారుణ్యాన్ని అల్లాహ్ వంద భాగాలలో విభజించి 99 భాగాలు తన వద్ద ఉంచుకున్నాడు, కేవలం ఒక్క భాగం మాత్రం భువిపైకి పంపాడు. ఆ ఒక్క భాగం ఫలితంగానే సృష్టితాలు తమలో తాము పరస్పరం కరుణ చూపుతాయి. ఒక జంతువు తన బిడ్డపైన తన కాలుపడగా దానికి గాయం కలుగుతుందేమోనని కాలులేపినా అది కూడా నిజానికి ఆ కారుణ్య ప్రభావమే." (బుఖారి, ముస్లిమ్) అయితే ఇతర సృష్టితాల మీద మానవునికి ప్రాధాన్యం ఇచ్చేదేమిటంటే, మానవునిపైన అల్లాహ్ గుణగణాల ఛాయ ఎంతో సమగ్రరూపంలో వేయడం జరిగింది; ఆ భాగ్యం మరే సృష్టికీ ప్రాప్తం కాలేదు.

ఇదొక మహా సున్నితమయిన విషయం. దీన్ని అర్థం చేసుకోవడంలో మనిషి ఏ మాత్రం తప్పు చేసినా అపార్థానికి లోనయ్యే ప్రమాదముంది. దైవగుణాలలోని ఒక అంశాన్ని

قَالَ يٰۤاِبْلِيْسُ مَا لَكَ اَلَّا تَكُوْنَ مَعَ السّٰجِدِيْنَ ﴿٣٢﴾ قَالَ لَمْ اَكُنْ لِّاَسْجُدَ لِبَشَرٍ خَلَقْتَهٗ مِنْ
صَلْصَالٍ مِّنْ حَمَاٍ مَّسْنُوْنٍ ﴿٣٣﴾ قَالَ فَاخْرُجْ مِنْهَا فَاِنَّكَ رَجِيْمٌ ﴿٣٤﴾ وَّاِنَّ عَلَيْكَ اللَّعْنَةَ اِلٰى يَوْمِ
الدِّيْنِ ﴿٣٥﴾ قَالَ رَبِّ فَاَنْظِرْنِيْۤ اِلٰى يَوْمِ يُبْعَثُوْنَ ﴿٣٦﴾ قَالَ فَاِنَّكَ مِنَ الْمُنْظَرِيْنَ ﴿٣٧﴾ اِلٰى يَوْمِ
الْوَقْتِ الْمَعْلُوْمِ ﴿٣٨﴾ قَالَ رَبِّ بِمَاۤ اَغْوَيْتَنِيْ لَاُزَيِّنَنَّ لَهُمْ فِي الْاَرْضِ وَلَاُغْوِيَنَّهُمْ اَجْمَعِيْنَ ﴿٣٩﴾
اِلَّا عِبَادَكَ مِنْهُمُ الْمُخْلَصِيْنَ ﴿٤٠﴾ قَالَ هٰذَا صِرَاطٌ عَلَيَّ مُسْتَقِيْمٌ ﴿٤١﴾ اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ
عَلَيْهِمْ سُلْطٰنٌ اِلَّا مَنِ اتَّبَعَكَ مِنَ الْغٰوِيْنَ ﴿٤٢﴾ وَاِنَّ جَهَنَّمَ لَمَوْعِدُهُمْ اَجْمَعِيْنَ ﴿٤٣﴾

ప్రభువు విచారించాడు, "ఇబ్లీస్, నీకేమయింది, నీవు సజ్దా చేసే వారికి తోడవలేదేమిటి?" అని. బదులుగా వాడు, "ఇది నాకు తగని పని, నీవు క్రుళ్ళిన మన్నును ఎండబెట్టి చేసిన కల్వతో సృష్టించిన మనిషికి నేను సజ్దా చేయడం తగదు" అని చెప్పాడు. ప్రభువు ఆదేశించాడు, "అయితే ఇక్కడి నుండి వెళ్ళిపో, ధూత్కృతుడవు నీవు, ప్రతిఫలదినం వరకు నీవిక శాపగ్రస్తుడవే."[21] అతడు విన్నవించుకున్నాడు, "నా ప్రభూ, అలాగయితే, నాకు మానవులు తిరిగి లేపబడే రోజు వరకు వ్యవధినివ్వు." "సరే, నీకు ఆ రోజు వరకు వ్యవధినివ్వడమయింది, దాని సమయం మాకు తెలుసు" అని సెలవిచ్చాడు. అతడు అన్నాడు, "నా ప్రభూ, నీవు నన్ను దారి తప్పించినట్లే, నేను ఇక భువిలో వీరి కొరకు సమ్మోహన ఆకర్షణలు సృష్టించి వీరినందరినీ దారి తప్పిస్తాను[22]– అయితే నీవు, వీరిలో ప్రత్యేకించుకున్న నీ దాసులను తప్ప అందరినీ భ్రష్టుపట్టిస్తాను." ఆయన సెలవిచ్చాడు, "ఇదీ దారి, నేరుగా నా వరకు చేరుతుంది.[23] నిశ్చయంగా నా నిజమయిన దాసులపైన నీ వశం చెల్లదు. నిన్ను అనుసరించే మార్గవిహీనులయిన వారిపైనే నీ ఎత్తులు సాగుతాయి,[24] ఇదో, ఇదే వీరందరికీ నరకం ప్రాప్తించే దుర్వార్త."[25]

పొందడం దైవాంశాన్ని పొందడంతో సమానమనే భ్రమకు లోనవడం సాధ్యమే. నిజానికి దైవత్వం అనేది, ఇలాంటి భావనలన్నింటికీ అతీతాతి అతీతమయింది. సృష్టిలో ఏదీ అందులో దేన్నీ అత్యల్పంగా, చూచాయగానయినా పొందజాలదు.

20. పోల్చి చూడండి, బకర : 4వ రుకూ; నిసా : 18వ రుకూ; ఆరాఫ్ : 2వ రుకూ; ఇంకా ఆయా సందర్భాలలో మేము వ్రాసిన పాదసూచికలూ చూడండి.

21. అంటే ప్రళయం వరకు నీవు ఛీత్కరింపబడి, శాపగ్రస్తుడవయి ఉంటావు. ఆ తరువాత ప్రతిఫలదినం నెలకొన్నప్పుడు నీ అవిధేయ తలకు నిన్ను శిక్షించడం జరుగుతుంది.

22. అంటే, ఒక అల్పమయిన హీనమయిన సృష్టికి మోకరిల్లమని నన్ను ఆదేశించి నీవు, నీ ఆదేశపాలన చెయ్యని అనివార్య పరిస్థితిలో నన్ను పడవేశావు. అలాగే నేను కూడా ప్రపంచాన్ని మానవుల కొరకు మనమోహనంగా రూపొందిస్తాను. వీరంతా దాని వంచనకు లోనయి నీకు అవిధేయులయిపోతారు. మరో మాటలో ఇబ్లీస్ ఉద్దేశ్యం ఏమిటంటే, నేను ఇహలోక జీవితాన్ని, దాని రుచుల్ని, దాని తాత్కాలిక లాభాలు, ప్రయోజనాలను మానవుని కోసం ఎంతో సుందరమయినవిగా, మనోజ్ఞమయి నవిగా తీర్చిదిద్దుతాను. ఫలితంగా వారు దైవప్రాతినిధ్యం, దాని బాధ్యతలు, పరలోకంలో జవాబు చెప్పుకోవలసిన వాస్తవాన్ని

మరచిపోతారు. కడకు నిన్ను కూడా మరచిపోతారు లేదా నిన్ను జ్ఞాపకం ఉంచుకున్నా నీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఉంటారు.

23. మూలంలోని هٰذَا صِرَاطٌ عَلَيَّ مُسْتَقِيْمٌ **'హాజా సిరాతున్ అలయ్య ముస్తకీమ్'** అన్న పదాలకు రెండు అర్థాలు సంభవం. ఒకటి, మేము అనువాదంలో గ్రహించింది. రెండవది, 'ఈ మాట బాగుంది, నేను కూడా దీనికి బద్ధుడనయి ఉంటాను' అన్నది.

24. ఈ మాటకు కూడా రెండు అర్థాలు కావచ్చు. ఒకటి, మేము అనువాదంలో అనుసరించింది. రెండు, "నా దాసుల (అంటే సామాన్య మానవుల)పైన నీ అధికారం సాగదు; వారిని నీవు బలవంతాన అవిధేయులుగా చేయలేవు. అయితే స్వయంగానే దారి తప్పిన వారిని, స్వయంగానే నిన్ను అనుసరించగోరిన వారిని, నీ దారిన నడవడానికి వదలివేయడం జరుగుతుంది; మేము వారిని అలా చేయకుండా బలవంతాన వారించే ప్రయత్నం చేయము."

మొదటి అర్థం ప్రకారం విషయం ముక్తసరిగా ఇది : అల్లాహ్‌కు చేరే సరయిన సరళమయిన మార్గం దైవదాస్య మార్గం. ఈ మార్గాన్ని అనుసరించే వారి మీద షైతాన్ అదుపు సాధించలేడు. వారిని అల్లాహ్ తన కోసం ప్రత్యేకించుకుంటాడు. షైతాన్ స్వయంగానూ అంగీకరిస్తున్నాడు వారు అతని ఉచ్చులో పడరని. కాని స్వయంగానే దైవదాస్యానికి విముఖులయి తమ సాఫల్యం సౌభాగ్యాల మార్గాన్ని వదలుకునే వారు ఇబ్లీస్ చేతికి దొరికిపోతారు. తరువాత వాడు వారిని వంచించి ఎటు వైపునకు తీసుకువెళ్ళగోరుతాడో వారు అతని వెంట తచ్చాడుతూ మరీ దూరాలకు వెళ్ళిపోతారు.

రెండవ అర్థాన్నిబట్టి వివరణ ఇలా ఉంటుంది : మానవుల్ని దారి తప్పించడానికి షైతాన్ ప్రకటించిన తన విధానం ప్రకారం, ఇహలోక జీవితాన్ని వారికి ఎంతో మనోజ్ఞంగా ప్రదర్శించి దైవాన్ని మరపింపజేసి, దైవదాస్య మార్గానికి విముఖులుగా చేస్తాడు. అల్లాహ్, దీన్ని ధ్రువీకరిస్తూ ఈ షరతును అంగీకరించాడు, దీన్ని మరింత విశదీకరిస్తూ కేవలం మోసం చేసే అధికారమే నీకు ఉంటుంది, నీవు వారిని పట్టుకుని బలవంతాన నీ దారికి లాక్కుపోయే శక్తి నీకు ఇవ్వటం లేదు అన్న విషయాన్నీ స్పష్టం చేశాడు. అల్లాహ్ తన కోసం ప్రత్యేకించుకున్న వారిని షైతాన్ తన జాబితా నుండి మినహాయించాడు. దీని వల్ల ఒక అపార్థం కలగడం సాధ్యమే - బహుశా అల్లాహ్ ఎలాంటి సమంజసమయిన కారణం లేకుండా, ఎవరినిబడితే వారిని కోరి ఇట్టే ప్రత్యేకించుకోగా అలాంటి వారు షైతాన్ బారి నుండి రక్షించబడతారేమోనని అనుమానం కలగవచ్చు. దాన్ని కూడా అల్లాహ్ స్పష్టపరిచాడు. ఎవరయితే స్వయంగానే దారితప్పిపోతారో వారే నిన్ను అనుసరిస్తారు అని తెలిపాడు. అంటే దారితప్పనివారు నిన్ను అనుసరించరు, వారే మా ప్రత్యేక దాసులు, వారినే మేము మా కోసం ప్రత్యేకించుకుంటాము.

25. ఇక్కడ ఈ గాథను ప్రస్తావించడంలో గల ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడానికి పూర్వాపర సందర్భాన్ని స్పష్టంగా దృష్టిలో ఉంచుకోవడం అవసరం. మొదటి 25 ఆయత్‌లను పరిశీలనగా అధ్యయనం చేస్తే విషయం ప్రస్ఫుటమవుతుంది. ఈ ప్రసంగక్రమంలో ఆదమ్- ఇబ్లీస్‌ల గాథ వివరించడంలోగల ఉద్దేశ్యం, తిరస్కారుల్ని యదార్థాన్ని గురించి హెచ్చరించడం. మీరు మీ ఆది శత్రువు షైతాన్ ఉచ్చులో చిక్కుకుపోయారు, వాడు తన అసూయ కారణంగా మిమ్మల్ని గోతిలో పడవేయగోరుతున్నాడు, మీరేమో తదనుగుణంగా పతనమయి పోతున్నారు. దీనికి భిన్నంగా ఈ ప్రవక్త మిమ్మల్ని ఆ ఉచ్చు నుండి వెలికితీసి, మానవులుగా మీ సహజ స్థానమయిన ఔన్నత్యాలకు చేరవేయాలని ప్రయత్నిస్తున్నాడు. కాని మీరు విచిత్రమయిన బుద్ధిహీనులుగా అగుపడు తున్నారు, శత్రువును మిత్రునిగాను, శ్రేయోభిలాషిని శత్రువుగాను భావిస్తున్నారు.

దీనితోపాటు మరో యదార్థమూ ఈ గాథ వల్ల వారికి బోధపరచడం జరిగింది. మీకు మోక్షమార్గం ఒక్కటే, అది దైవదాస్యం. ఈ మార్గాన్ని వదలి మీరు ఏ మార్గాన్ని అనుసరించినా అది షైతాన్ మార్గమే. అది నేరుగా నరకానికి పోతుంది.

ఈ గాథ ద్వారా వారికి బోధపరచిన మూడవ విషయం, మీరు చేసే ఈ తప్పుకు బాధ్యులు స్వయంగా మీరే. షైతాన్ చేసింది కేవలం, ప్రపంచ జీవితంలోని బాహ్య ప్రదర్శనల ద్వారా మిమ్మల్ని వంచించి, దైవదాస్య మార్గానికి విముఖులు చేసే కృషి మాత్రమే. వాడి మోసానికి లోనవడం స్వయంగా మీరు చేసిన పని. దాని బాధ్యత మీ పైనే తప్ప మరెవరి మీదా లేదు. (మరిన్ని వివరాలకు ఇబ్రాహీమ్ : 22; పాద సూచి 31 చూడండి.)

لَهَا سَبْعَةُ أَبْوَابٍ ۖ لِّكُلِّ بَابٍ مِّنْهُمْ جُزْءٌ مَّقْسُومٌ ﴿٤٤﴾ إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ
وَعُيُونٍ ﴿٤٥﴾ ادْخُلُوهَا بِسَلَامٍ آمِنِينَ ﴿٤٦﴾ وَنَزَعْنَا مَا فِي صُدُورِهِم مِّنْ غِلٍّ
إِخْوَانًا عَلَىٰ سُرُرٍ مُّتَقَابِلِينَ ﴿٤٧﴾ لَا يَمَسُّهُمْ فِيهَا نَصَبٌ وَمَا هُم مِّنْهَا بِمُخْرَجِينَ ﴿٤٨﴾
نَبِّئْ عِبَادِي أَنِّي أَنَا الْغَفُورُ الرَّحِيمُ ﴿٤٩﴾ وَأَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ الْأَلِيمُ ﴿٥٠﴾

44 - 48 (ఇబ్లీస్ అనుయాయులకు దుర్వార్తనివ్వడం జరిగిన) ఈ నరకానికి ఏడు ద్వారాలున్నాయి. ప్రతి ద్వారానికి వారిలోని ఒక విభాగాన్ని ప్రత్యేకించడం జరిగింది.[26] ع3 దీనికి భిన్నంగా నిష్ఠాపరులయిన వారు[27] ఉద్యానవనాల్లోనూ నీటి చెలమల్లోనూ ఉంటారు. వారికి చెప్పడం జరుగుతుంది, 'ప్రవేశించండి వీటిలోకి, సురక్షితంగా, నిస్సంశయంగా, నిర్భయంగా.' వారి ఆంతర్యాలలో ఏ కాస్త వెగటు ఉన్నా మేము దాన్నీ తొలగించి వేస్తాము,[28] వారు పరస్పరం సోదరులయి ఎదురుబొదురుగా పీఠాలపైన ఆసీనులయి ఉంటారు. వారికి అక్కడ ఎలాంటి శ్రమా ఎదురవదు, వారిని అక్కడి నుండి తొలగించడమూ జరగదు.[29]

49 - 50 ప్రవక్తా, నా దాసులకు ఈ సమాచారాన్ని అందజెయ్యి, నేను అమితంగా మన్నించేవాడిని, కరుణించేవాడిని. అయితే దీనికి తోడుగా నేను విధించే శిక్ష కూడా అత్యంత ఆవేదనాభరితమయిన యాతన.

26. మానవుడు తన కోసం నరక మార్గాన్ని సుగమం చేసుకునేందుకు అనుసరించే మార్గవిహీనతలు, అపరాధాలను బట్టి ఈ నరక ద్వారాలు ఉంటాయి. ఉదాహరణకు, ఒకడు నాస్తిక మార్గం ద్వారా నరకం వైపునకు పోతాడు, మరొకడు బహుదైవారాధనా మార్గం ద్వారా; ఒకడు కాపట్యం, ద్వంద్వ విధానం ద్వారా పోతే మరొకడు మనోకాంక్షల దాస్యం, దైవాజ్ఞల అతిక్రమణ, ఉల్లంఘనల ద్వారా పోతాడు; ఇంకొకడు అన్యాయం, అత్యాచారం, దౌర్జన్యం మార్గాన పోతే, ఒకడు ప్రజల్ని బాధించి, మార్గవిహీనతను ప్రచారంచేసి, తిరస్కారాన్ని స్థిరపరచి పోతాడు, మరొకడు నీతి బాహ్యతను, చెడులను ప్రచారంచేసి నరకానికి పోతాడు.

27. అంటే షైతాన్ అనుసరణకు దూరంగా, అల్లాహ్‌కు భయపడుతూ దైవదాస్య జీవితాన్ని గడిపినవారు.

28. అంటే సజ్జనులయిన వారి మధ్యన ప్రపంచంలో ఏమయినా పొరపొచ్చాలు మిగిలి ఉండి, వాటి కారణంగా మనస్సుల్లో ఏవయినా కలతలు మిగిలిపోతే, స్వర్గంలో ప్రవేశించే సమయాన అవన్నీ దూరమయిపోతాయి. వారి హృదయాలు ఒండొకరిని గురించి పరిశుద్ధమయి పోతాయి. (మరిన్ని వివరాలకు చూడండి, ఆరాఫ్ : పాద సూచి 32)

29. దీని వివరణ ఒక హదీసు ద్వారా ముందుకు వస్తుంది. అందులో ప్రవక్తశ్రీ (స) ఇలా తెలిపారు: "స్వర్గవాసులకు చెప్పడం జరుగుతుంది, ఇకమీదట మీరు నిత్యం ఆరోగ్యవంతులయి ఉంటారు, ఎన్నడూ వ్యాధికి లోనవరు. శాశ్వతంగా జీవించి ఉంటారు, మిమ్మల్ని ఎన్నడూ మృత్యువు సమీపించదు. ఇక మీరు సదా యవ్వనులయి ఉంటారు. వృద్ధాప్యం మీకు సోకదు. ఇక మీరు ఎల్లప్పుడూ స్థిర నివాసం కలిగి ఉంటారు, ఎన్నడూ ప్రయాణించవలసి రాదు." దీన్ని వివరించే ఆయత్‌ల ద్వారా, హదీసుల ద్వారా తెలిసేదేమిటంటే, స్వర్గంలో మనిషికి తన జీవికకు తన అవసరాలకు ఏ విధంగానూ కష్టపడే అవసరం కలగదు. సమస్తమూ ఎలాంటి కృషి, శ్రమ లేకుండానే లభ్యమవుతాయి.

وَنَبِّئْهُمْ عَنْ ضَيْفِ إِبْرٰهِيمَ ﴿٥١﴾ إِذْ دَخَلُوا عَلَيْهِ فَقَالُوا سَلٰمًا ۖ قَالَ إِنَّا مِنْكُمْ وَجِلُونَ ﴿٥٢﴾ قَالُوا
لَا تَوْجَلْ إِنَّا نُبَشِّرُكَ بِغُلٰمٍ عَلِيمٍ ﴿٥٣﴾ قَالَ أَبَشَّرْتُمُونِي عَلٰى أَنْ مَسَّنِيَ الْكِبَرُ فَبِمَ تُبَشِّرُونَ ﴿٥٤﴾
قَالُوا بَشَّرْنٰكَ بِالْحَقِّ فَلَا تَكُنْ مِنَ الْقٰنِطِينَ ﴿٥٥﴾ قَالَ وَمَنْ يَقْنَطُ مِنْ رَحْمَةِ رَبِّهِ إِلَّا
الضَّالُّونَ ﴿٥٦﴾ قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٥٧﴾ قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلٰى قَوْمٍ مُجْرِمِينَ ﴿٥٨﴾
إِلَّا آلَ لُوطٍ ۖ إِنَّا لَمُنَجُّوهُمْ أَجْمَعِينَ ﴿٥٩﴾ إِلَّا امْرَأَتَهُ قَدَّرْنَا ۖ إِنَّهَا لَمِنَ الْغٰبِرِينَ ﴿٦٠﴾ ع

51 - 60 వీరికి కాస్త ఇబ్రాహీమ్ అతిథుల గాథ వినిపించు.[30] అతని ఇంట వచ్చి వారు, "సలామ్ నీకు" అని అన్నారు. అప్పుడు, అతను వారితో అన్నాడు, "మీ వల్ల మాకు భయం కలుగుతోంది" అని.[31] వారు ఇలా బదులిచ్చారు, "భయపడబాకు, మేము నీకు ఒక బుద్ధిమంతుడయిన బాలుని శుభ వార్తనిస్తున్నాము."[32] ఇబ్రాహీమ్ అడిగాడు, "మీరు ఈ వృద్ధాప్యంలో నాకు సంతాన శుభవార్తనిస్తున్నారా? కాస్త ఆలోచించండి, మీరు ఇచ్చే శుభవార్త ఏమిటో?" వారు బదులుగా, "మేము నీకు ఇచ్చే శుభవార్త నిశ్చయంగా సత్యమయినది, నీవు నిరాశచెందకు" అని అన్నారు. ఇబ్రాహీమ్ పలికాడు, "మార్గవిహీను లయినవారే తమ ప్రభువు కారుణ్యం పట్ల నిరాశ చెందుతారు." ఆపైన ఇబ్రాహీమ్ అడిగాడు, "దైవదూత లారా, మీరు విచ్చేసిన అసలు ఉద్దేశ్యం ఏమిటీ?"[33] వారిలా అన్నారు, "మేము ఒక అపరాధ జాతి వద్దకు పంపబడ్డాము.[34] కేవలం లూత్ ఇంటి వారికి వినాయింపు ఉంది, వారినందరినీ మేము కాపాడు కుంటాము, అతని భార్యను తప్ప. ఆమెను గురించి (అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు) ఆమె వెనుకపడిపోయే వారిలో ఉంటుందని మేము నిర్ణయం చేసిపెట్టాము." ع 4

30. ఇక్కడ హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) గాథను, ఆ తరువాత వెంటనే లూత్ జాతి గాథను వినిపించడానికి గల ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సూరా ప్రారంభంలోని ఆయత్‌లను దృష్టిలో ఉంచుకోవడం అవసరం. 7, 8వ ఆయత్‌లలో మక్కా తిరస్కారుల మాటను ఉటంకించడం జరిగింది. వారు దైవప్రవక్త (స)ను అడిగే వారు, 'నీవు నిజమయిన ప్రవక్తవు అయినట్లయితే మా ముందుకు దైవదూతల్ని ఎందుకు తీసుకురావు?' అని. అక్కడ వారికి క్లుప్తమయిన సమాధానం ఇచ్చి వదలివేయడం జరిగింది. "దైవదూతల్ని మేము ఇట్టే అవతరింపజేయము. మేము వారిని ఎప్పుడు పంపినా ధర్మబద్ధంగానే పంపుతాము" అనడం జరిగింది. ఇప్పుడు దానికి సవివరమయిన జవాబు ఈ రెండు గాథల రూపంలో ఇవ్వబడుతోంది. ఇక్కడ వారికి చెప్పిందేమిటంటే, "దైవదూతలు ఇబ్రాహీమ్ వద్దకు తీసుకువచ్చిన 'సత్యం' ఒకటయితే మరో 'సత్యాన్ని' వారు లూత్ జాతి వద్దకు తీసుకుపోయారు. ఇక మీరే చూసుకోండి, మీ వద్దకు రావాలంటే ఈ రెంటిలో ఏ సత్యాన్ని తీసుకుని దైవదూతలు రాగలరో. ఇబ్రాహీమ్ (అ)కు చెందిన సత్యమయితే మీరు అర్హులుకారన్నది సుస్పష్టం. ఇకపోతే లూత్ జాతి వద్దకు తీసుకువెళ్ళిన సత్యంతోపాటు దైవదూతలు రావాలని మీరు కోరుకుంటున్నారా?"

31. పోల్చి చూడండి, హూద్ : 7వ రుకూ సంబంధిత పాద సూచికలు.

32. అంటే మహనీయ ఇస్‌హాక్ జన్మించే శుభవార్త. ఇది హూద్ సూరాలో విశదంగా ప్రస్తావించబడింది.

33. దైవదూతలు మానవాకారంలో రావడమన్నది సదా అసాధారణ పరిస్థితుల్లోనే జరుగుతుందని మహనీయ ఇబ్రాహీమ్

فَلَمَّا جَآءَ اٰلَ لُوْطِ ۨ الْمُرْسَلُوْنَ ﴿٦١﴾ قَالَ اِنَّكُمْ قَوْمٌ مُّنْكَرُوْنَ ﴿٦٢﴾ قَالُوْا بَلْ جِئْنٰكَ بِمَا كَانُوْا
فِيْهِ يَمْتَرُوْنَ ﴿٦٣﴾ وَاَتَيْنٰكَ بِالْحَقِّ وَاِنَّا لَصٰدِقُوْنَ ﴿٦٤﴾ فَاَسْرِ بِاَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّيْلِ
وَاتَّبِعْ اَدْبَارَهُمْ وَلَا يَلْتَفِتْ مِنْكُمْ اَحَدٌ وَّامْضُوْا حَيْثُ تُؤْمَرُوْنَ ﴿٦٥﴾ وَقَضَيْنَآ اِلَيْهِ ذٰلِكَ
الْاَمْرَ اَنَّ دَابِرَ هٰٓؤُلَآءِ مَقْطُوْعٌ مُّصْبِحِيْنَ ﴿٦٦﴾ وَجَآءَ اَهْلُ الْمَدِيْنَةِ يَسْتَبْشِرُوْنَ ﴿٦٧﴾

61 – 66 ఆ తరువాత ఈ దైవదూతలు లూత్ ఇంటికి చేరినప్పుడు[35] అతను, "మీరు కొత్తవారుగా కనిపిస్తున్నారు"[36] అని అడిగాడు. వారు సమాధానంగా ఇలా అన్నారు, "కాదు, ఈ జనులు దేని రాకను గురించి అనుమానిస్తున్నారో మేము దాన్నే తీసుకువచ్చాము. మేము నీతో నిజమే చెబుతున్నాము, మేము ధర్మబద్ధంగానే నీ వద్దకు వచ్చాము, అందువల్ల ఇక నీవు ఇంకా కాస్త రేయి ఉండగానే నీ ఇంటి వారిని తీసుకుని బయలుదేరి వెళ్ళు, స్వయంగా నీవు వారిని వెంబడిస్తూ నడువు.[37] మీలో ఎవరున్నూ వెనక్కి మరలి చూడరాదు.[38] మిమ్మల్ని ఆదేశించిన దిశలోనే ఇక సూటిగా వెళ్ళిపోండి." ఆ పైన, తెలతెలవారుతుండగా వారిని నరికి నిర్మూలించడం జరుగుతుంది అన్న మా నిర్ణయాన్ని మేము అతనికి చేరవేశాము.

67 – 71 ఇంతలో పట్టణవాసులు ఆనందం పట్టలేక ఉక్కిరిబిక్కిరయి లూత్ ఇంటి మీదికి లంఘించారు.[39]

వేసిన ఈ ప్రశ్న వల్ల ద్యోతకమవుతోంది. ఏదో మహా కార్యమున్నప్పుడే వారినిలా పంపడం జరుగుతుంది.

34. సంకేతంలోని ఈ సంక్లుప్తత వల్ల తెలిసేదేమిటంటే, లూత్ జాతి అపరాధాల చిట్టా బాగా నిండిపోయింది, మహనీయ ఇబ్రాహీమ్ (అ) లాంటి అన్నింటి ఎరుక గల వ్యక్తి సమక్షంలో ఆ జాతి పేరు కూడా ప్రస్తావించే అవసరం లేకపోయింది; కేవలం, ఒక అపరాధ జాతి అనడమే సరిపోయింది.

35. పోల్చి చూడండి, ఆరాఫ్ : 10వ రుకూ; హూద్ : 7వ రుకూ.

36. ఇక్కడ క్లుప్తంగా చెప్పడం జరిగింది. హూద్ సూరాలో దీని వివరాలున్నాయి. వారు వచ్చినందుకు హజ్రత్ లూత్ చాలా కలత చెందారు, బాగా బాధపడ్డారు. వారిని చూడగానే నేడు చాలా కఠిన సమయం తారసపడింది అని అన్నారు. ఈ ఆందోళనకు కారణం, ఖుర్ఆన్ ద్వారా సూచనప్రాయంగాను హదీసుల ద్వారా విశదంగానూ తెలుస్తోంది. ఆ దైవదూతలు అత్యంత అందమయిన బాలుర రూపంలో హజ్రత్ లూత్ వద్దకు వచ్చారు. హజ్రత్ లూత్‌కు తన జాతి దుర్మార్గం తెలియనిది కాదు. అందువల్ల ఆయన ఆందోళన చెందారు. వచ్చిన అతిథులను తిరిగిపంపడమూ సాధ్యం కాదు, వారిని ఈ దుర్మార్గుల నుండి కాపాడటమూ కష్టసాధ్యమయిన విషయమే.

37. అంటే మీ ఇంటి వారిలో ఎవరయినా ఆగిపోకుండా ఉండేందుకు వారి వెనకాలే నడువు.

38. బైబిల్‌లో ఉన్నట్లు, వెనక్కి తిరిగి చూడగానే మీరు రాళ్ళయి పోతారని దీనికి భావం కాదు. వెనక గలభా, ధ్వనులూ విని తమాషా చూద్దామని నిలబడకూడదు. ఇది తమషా చూసే సమయం కాదు, అపరాధ జాతి నాశనమయినందుకు కన్నీరు కార్చే సమయమూ కాదు. ఒక క్షణకాలం కూడా మీరు శాపగ్రస్త జాతి ప్రాంతంలో సేదతీరుదామని అనుకుంటే, మీకు సయితం ఆ వినాశకర వర్షం ద్వారా ఏదయినా హాని కలగవచ్చు అన్నది దీని ఉద్దేశ్యం.

39. దీన్నిబట్టి ఆ జాతి నీతిబాహ్యత ఏ స్థాయికి దిగజారిందో ఊహించుకోవచ్చు. గ్రామంలో ఒక వ్యక్తి ఇంట కొందరు

قَالَ اِنَّ هٰٓؤُلَآءِ ضَيۡفِىۡ فَلَا تَفۡضَحُوۡنِ ﴿٦٨﴾ وَ اتَّقُوا اللّٰهَ وَلَا تُخۡزُوۡنِ ﴿٦٩﴾ قَالُوۡۤا
اَوَلَمۡ نَنۡهَكَ عَنِ الۡعٰلَمِيۡنَ ﴿٧٠﴾ قَالَ هٰٓؤُلَآءِ بَنٰتِىۡۤ اِنۡ كُنۡتُمۡ فٰعِلِيۡنَ ﴿٧١﴾

లూత్ చెప్పాడు, "సోదరులారా, వీరు నా అతిథులు, నా పరువు తీయకండి, అల్లాహ్‌కు భయపడండి, నన్ను అవమానంపాలు చేయకండి" అని. వారన్నారు, "మేము నిన్ను ఎన్నిసార్లు వారించలేదు, లోకం మొత్తాన్ని నెత్తిన వేసుకోవద్దనీ?" లూత్ ఇక వివశుడయి ఇలా ప్రాధేయపడ్డాడు, "మీరేమయినా చేయదలచుకుంటే, ఇదో ఇక్కడ, నా కూతుళ్ళున్నారు!"[40]

అందమయిన అతిథులు రావడమే చాలు – ఇంటిపైకి పోకిరి మంద ఒకటి దొమ్మి చెయ్యడానికి, వచ్చిన ఆ అతిథుల పట్ల లజ్జావిహీనంగా వ్యవహరించడానికి, వారిని అప్పగించమని ఆ ఇంటి యజమానిని కోరడానికి! ఆ మొత్తం జనవాసంలో ఇలాంటి చేష్టలకు విరుద్ధంగా నిరసన తెలిపేవాడు ఒక్కడూ లేకపోయాడు. ఆ జాతిలోనూ నైతిక స్పృహ అంటూ లేకుండాపోయింది. తద్ఫలితంగా బట్టబయలుగానే ఇలాంటి అత్యాచారాలు జరపడంలో వారికి ఎలాంటి సిగ్గూ ఎగ్గూ అనిపించేది కాదు. మహనీయ లూత్ లాంటి పవిత్ర మానవుడు, నీతిబోధకుని ఇంటిపైనా రౌడీ మూక ఇంత సిగ్గులేకుండా దాడిచేయగలిగితే ఆ జనవాసాల్లో సామాన్య జనులతో వారి వ్యవహారం ఎలా సాగేదో ఊహించుకోవచ్చు.

తల్మూద్‌లో ఆ జాతి స్థితిగతులు తెలిపిన వివరాలను మేము ఇక్కడ క్లుప్తంగా పొందుపరుస్తున్నాము. దానివల్ల ఆ జాతి, నైతిక అరాచకత్వం ఏ అంచులకు చేరుకున్నదో కాస్త వివరంగా అవగతమవుతుంది. దాన్నిబట్టి, ఒకసారి ఒక 'అయిలామీ' ప్రయాణీకుడు వారి ప్రాంతంగుండా వెళుతున్నాడు. దారిలో సాయంత్రమయిపోయింది. అతడు తప్పనిసరిగా వారి పట్టణం సదోమ్‌లో ఆగవలసి వచ్చింది. అతను తన ప్రయాణావసరాల నిమిత్తం భోజన సామగ్రి వెంటదెచ్చుకున్నాడు. అందువల్ల ఎవ్వరినీ ఆతిథ్యం కోసం అర్థించలేదు. ఒక చెట్టు కింద దిగాడు. కాని ఒక సదోమీ పట్టుబట్టి అతన్ని తన ఇంటికి తీసుకువెళ్ళాడు. రాత్రి అతను తన ఇంటనే ఉండనిచ్చాడు. తెల్లవారక మునుపే అతని కంచరగాడిదను, అతని వ్యాపార సామగ్రి సమేతంగా కొట్టివేశాడు. ఆ వ్యక్తి కేకలు వేశాడు. గలభా చేశాడు. కాని ఎవ్వరూ అతని అభ్యర్థన పట్టించుకోలేదు. బస్తీవాసులు అతని వద్ద మిగిలివున్న కాస్తోకూస్తో సామగ్రిని సయితం దోచుకుని అతన్ని బయటికి తరిమివేశారు.

ఒకసారి హజ్రత్ సారా, హజ్రత్ లూత్ (అ) ఇంటివారి క్షేమ సమాచారాన్ని తెలుసుకునేందుకు తన సేవకుడు "ఇలియజిర్"ని సదోమ్ పంపారు. "ఇలియజిర్" పట్టణంలో ప్రవేశిస్తున్నప్పుడు ఒక సదోమీ వ్యక్తి ఒక అపరిచితుణ్ణి కొడుతూ ఉండటం చూశాడు. ఒక అశక్తుడయిన ప్రయాణీకుణ్ణి కొడతావా అని "ఇలియజిర్" అతనికి సిగ్గు గొలిపాడు. కాని దానికి బదులుగా ఆ సదోమీ నడిబజారులో "ఇలియజిర్" తల మీద కొట్టి గాయపరిచాడు.

ఒకసారి ఒక నిరుపేద వ్యక్తి ఎటునుంచో వారి పట్టణానికి వచ్చాడు. ఎవరూ అతనికి తిండిపెట్టలేదు. అతను ఆకలిబాధతో సొమ్మసిల్లి ఒక చోట పడిపోయాడు. మహనీయ లూత్ కుమార్తె అతన్ని చూసి అతని కోసం తినడానికి ఏమో పంపించింది. దానికి పట్టణవాసులు హజ్రత్ లూత్‌ని, ఆయన కుమార్తెను బాగా తూలనాడారు. వారిని బెదిరించారు, ఇలాంటి చేష్టలు చేస్తూ మీరు ఇక్కడ ఉండలేరని మందలించారు.

ఇలాంటి సంఘటనలు అనేకం ప్రస్తావించిన తరువాత తల్మూద్ రచయిత ఇలా వ్రాశాడు: తమ దైనందిన జీవితంలో వీరు చాలా దుర్మార్గులు, వంచకులు, దుర్నీతిపరులు. ఒక ప్రయాణీకుడు వారి ప్రాంతం గుండా క్షేమంగా దాటిపోలేడు. ఒక బీదవాడు వారి బస్తీల నుండి ఒక్క రొట్టె ముక్కపొందలేడు. బయట నుండి ఎవరయినా వారి ప్రాంతంలోకి రావడం, అతను పస్తులతో చావడం, వారు అతని బట్టలు ఊడదీసుకుని ఆ కళేబరాన్ని నగ్నంగానే పూడ్చిపెట్టడం అనేకసార్లు జరిగింది. బయటి వ్యాపారులు దురదృష్టవశాత్తు అక్కడికి పోయినట్లయితే బహిరంగంగా దోచుకుని, అతను మొరపెట్టుకుంటూ ఉంటే ఎగతాళి చేస్తూ కొట్టిపారేసేవారు. తమ లోయను వారు ఒక

لَعَمْرُكَ إِنَّهُمْ لَفِي سَكْرَتِهِمْ يَعْمَهُونَ ﴿٧٢﴾ فَأَخَذَتْهُمُ الصَّيْحَةُ مُشْرِقِينَ ﴿٧٣﴾ فَجَعَلْنَا
عَالِيَهَا سَافِلَهَا وَأَمْطَرْنَا عَلَيْهِمْ حِجَارَةً مِّن سِجِّيلٍ ﴿٧٤﴾ إِنَّ فِي ذَٰلِكَ
لَآيَاتٍ لِّلْمُتَوَسِّمِينَ ﴿٧٥﴾ وَإِنَّهَا لَبِسَبِيلٍ مُّقِيمٍ ﴿٧٦﴾ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِّلْمُؤْمِنِينَ ﴿٧٧﴾

72 నీ ప్రాణం మీద ఒట్టు ప్రవక్తా, ఆ సమయాన వాళ్ళకు ఒక మత్తులాంటిది క్రమ్ముకుంది, దాని మూలంగా వారు వళ్ళు తెలియకుండా మసలసాగారు.

73 – 74 చివరికి పొద్దు పొడిచేటప్పటికి ఒక పెద్ద విస్ఫోటనం వారిని పట్టుకుంది, మేము ఆ జనావాసాన్ని తల్లక్రిందులు చేసివేశాము, వారిపైన కాల్చిన మట్టి రాళ్ళ వాన కురిపించాము.[41]

75 – 77 ఈ సంఘటనలో గొప్ప సూచనలున్నాయి, సూక్ష్మబుద్ధి సంపన్నులయిన వారి కొరకు. (ఈ సంఘటన జరిగిన) ఆ ప్రాంతం ప్రజా రహదారిలోనే ఉంది,[42] ఇందులో గుణపాఠం గరిపే సామగ్రి ఉంది, విశ్వాసధనులయిన వారి కొరకు.

తోటగా చేసుకున్నారు. అది మైళ్ళ కొలది వ్యాపించి ఉండేది. ఆ తోటలో వారు అత్యంత లజ్జావిహీనంగా, బట్టబయలుగా దుష్టకార్యాలకు పాల్పడేవారు. వారిని ఒక్క లూత్ (అ) తప్ప మరెవ్వరూ ఎదురు మాట్లాడేవారు, నిరోధించేవారు లేకపోయారు. దివ్యఖుర్ఆన్‌లో ఈ గాథనంతటినీ సంక్షిప్తీకరించి రెండు వాక్యాలలో ప్రస్తావించడం జరిగింది. 'వారు ముందు నుంచే చాలా చెడ్డ చెడ్డ పనులు చేస్తూ ఉండేవారు.' (హూద్ :78) 'మీరు పురుషులతో మీ కామవాంఛను తీర్చుకుంటారు, ప్రయాణీకులను దారికాచి దోపిడీకి పాల్పడతారు, మీ కూటములలో బహిరంగంగా చెడు పనులు చేస్తూ ఉంటారు" (అల్ అన్కబూత్ : 29).

40. దీన్ని హూద్ సూరా పాద సూచి 87లో వివరించడం జరిగింది. ఇక్కడ కేవలం ఒక సూచనగా చెబితే సరిపోతుంది. ఈ మాటలు ఒక సౌజన్యశీలుడయిన వ్యక్తి నోట, అతను అన్నివిధాలా విసిగివేసారి వివశుడయినటువంటి సమయంలో వెలువడ్డాయి. అప్పుడు గూండా జనం అతను పెట్టుకున్న మొరలనన్నింటినీ, ఆవేదనల్ని ఖాతరు చేయకుండా అతని అతిథులపైన విరుచుకుపడిన సందర్భం అది.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని స్పష్టపరచడం అవసరం. హూద్ సూరాలో ఈ సంఘటన వచ్చిన క్రమంలో ఈ విశదీకరణ కూడా ఉంది. హజ్రత్ లూత్ (అ) కు పోకిరి మూక దాడి జరిపే వరకు, వారి అతిథులు వాస్తవానికి దైవదూతలన్న యదార్థం తెలియదు. అప్పటి వరకు తన ఇంటికి వచ్చిన వారు కొందరు ప్రయాణీకులయిన యువకులు అనే అనుకుంటున్నారు. వారు తాము దైవదూతలమన్న యదార్థాన్ని పోకిరి మూక తమ గదిపైకి వచ్చిపడినపుడు ప్రకటించారు. ఆ సందర్భంలో హజ్రత్ లూత్ (అ) ఎంతో ఆవేదనతో, 'నాకు మిమ్మల్ని ఎదిరించే శక్తి ఉండి ఉన్నట్లయితే, లేదా నాకు తోడ్పాటుగా ఎవరయినా ఉంటే ఎంత బాగుండేది' అని వాపోయారు. ఆ తరువాతనే దైవదూతలు ఆయనగారితో, తన ఇంటి వారిని తీసుకుని అక్కడి నుండి బయల్దేరి వెళ్ళిపోవాలని, తాము వారిని ఎదుర్కుంటామని అన్నారు. సంఘటనల ఈ క్రమాన్ని దృష్టిలో ఉంచుకుంటే, మహనీయ లూత్ (అ) ఎలాంటి విపత్కర పరిస్థితిలో గత్యంతరంలేక ఈ మాటలు పలికారో అర్థమవుతుంది. ఈ సూరాలో సంఘటనల్ని జరిగిన క్రమంలో ప్రస్తావించడం లేదు, ఒక ప్రత్యేక కోణాన్ని ప్రస్ఫుటపరిచే ఉద్దేశ్యంతో, దాన్ని శ్రోతలకు మనోగతమయ్యేలా చెప్పడానికే ఈ గాథను ఇక్కడ ఉటంకించడం జరుగుతోంది. గనుక ఒక సాధారణ పఠితకు ఇక్కడ అపార్థం కలిగే ఆస్కారముంది. దైవదూతలు ప్రారంభంలోనే మహనీయ లూత్(అ)కు తమ్ము తాము పరిచయం చేసుకోగా తమ అతిథుల మానం కాపాడటానికి ఆయన చేసే ఈ వేడుకోలు, రోదన అంతా కేవలం నాటకీయతే కదా అనిపిస్తుంది.

وَإِنْ كَانَ أَصْحَٰبُ ٱلْأَيْكَةِ لَظَٰلِمِينَ ﴿٧٨﴾ فَٱنتَقَمْنَا مِنْهُمْ ۖ وَإِنَّهُمَا لَبِإِمَامٍ
مُّبِينٍ ﴿٧٩﴾ وَلَقَدْ كَذَّبَ أَصْحَٰبُ ٱلْحِجْرِ ٱلْمُرْسَلِينَ ﴿٨٠﴾ وَءَاتَيْنَٰهُمْ ءَايَٰتِنَا
فَكَانُوا۟ عَنْهَا مُعْرِضِينَ ﴿٨١﴾ وَكَانُوا۟ يَنْحِتُونَ مِنَ ٱلْجِبَالِ بُيُوتًا
ءَامِنِينَ ﴿٨٢﴾ فَأَخَذَتْهُمُ ٱلصَّيْحَةُ مُصْبِحِينَ ﴿٨٣﴾ فَمَآ أَغْنَىٰ عَنْهُم مَّا كَانُوا۟ يَكْسِبُونَ ﴿٨٤﴾

78 - 79 మరి 'ఐకా' వారు[43] దుర్మార్గులయినవారు, అయితే చూడండి, మేమూ వారి పట్ల ప్రతీకారం తీర్చుకున్నాము, ఈ ఉభయ జాతుల పాడుపడిన ప్రాంతాలు బట్టబయలయిన మార్గాన్నే ఉన్నాయి.[44] ع 5

80 - 84 హిజ్ర్[45]కు చెందిన జనం కూడా దైవ సందేశహరులను తిరస్కరించిన వారే. మేము మా వచనాలను వారి వద్దకు పంపాము, మా సూచనలనూ వారికి చూపెట్టాము, కాని వారు వీటినన్నింటినీ ఉపేక్షిస్తూనే పోయారు. వారు కొండల్ని తొలచి తొలచి ఇళ్ళు నిర్మించుకుంటూ పోయేవారు. తమ స్థానాన నిండా నిర్భయంగా, నిశ్చింతగా ఉండేవారు. కడకు ఒక బలమయిన విస్ఫోటనం వారిని తెల్లవారుఝామున పట్టుకుంది, వారు సంపాదించుకున్నదేదీ వారికి ఎంత మాత్రం ఉపకరించలేదు.[46]

41. ఈ కాలిన మట్టి రాళ్ళు, ఉల్కల వంటివి కావచ్చు, లేదా అగ్ని పర్వతం ప్రేలుళ్ళ (Volcanic Eruption) వల్ల భూమి నుండి పెల్లుబికి ఎగిరి, వారిపైకి వర్షంలా కురిసినవీ కావచ్చు. లేదా ఒక తీవ్రమయిన తుఫాను వచ్చి ఈ రాళ్ళ వర్షం కురవడమూ సంభవమే.

42. అంటే హిజాజ్ (నేటి ఉత్తర సఊదీ అరేబియా) నుండి సిరియాకు, ఇరాక్ నుండి ఈజిప్ట్‌కు వెళుతున్న దారిలో ఈ నాశనమయిన ప్రాంతం వస్తుంది. సాధారణంగా బిడారులతో బృందాలుగా వెళ్ళేవారు ఈ వినాశపు అవశేషాలను, ఆ ప్రాంతం అంతటా నేటికీ స్పష్టంగా చూస్తూ ఉంటారు. ఈ ప్రాంతం మృతసముద్రం (Dead Sea) లేదా లూత్ సముద్రానికి ఆగ్నేయ దిశలో ఉంది. ప్రత్యేకంగా దాని దక్షిణ భూభాగాన్ని గురించి భూగోళ శాస్త్రజ్ఞులు చెప్పేదాని ప్రకారం, అక్కడ దర్శనమిచ్చే అపరిమితమయిన వినాశం వంటిది భూతలంలో మరెక్కడా కానరాదు.

43. అంటే హజ్రత్ షుఅయ్‌బ్ జాతి ప్రజలు. ఆ జాతిని బనీ మద్‌యాన్ అనేవారు. మద్‌యన్ అన్నది వారి ప్రముఖ నగరమూ, ఆ ప్రాంతం మొత్తానికీ పేరు కూడా. 'ఐక' అన్నది తబూక్ ప్రాంతానికి ప్రాచీన నామం. 'ఐక' అంటే దట్టమయిన అడవి అని అర్థం. నేడు 'ఐక' అన్నది ఒక కొండ కాలువ పేరు. అది జబులుల్ లౌజ్‌లో బయల్దేరి అఫల్ లోయలో వచ్చి పడుతుంది. (వివరణకు చూడండి, అష్షుఅరా: పాద సూచి 115)

44. మద్‌యన్, అస్‌హాబుల్ 'ఐక' ప్రాంతాలు కూడా హిజాజ్ నుండి పాలస్తీనా, సిరియాకు వెళ్ళే దారిలో ఉన్నాయి.

45. ఇది సమూద్ జాతికి చెందిన ప్రముఖ నగరం. దీని శిథిలాలు మదీనాకు వాయవ్య దిశన ఉన్న అల్ ఉలా నగరానికి కొన్ని మైళ్ళ దూరాన ఉన్నాయి. మదీనా నుండి తబూక్ వెళ్ళే రాచమార్గంలో ఈ ప్రాంతం తటస్థిస్తుంది. బిడారులు ఈ లోయ గుండా పోతాయి. కాని ప్రవక్త మహనీయులు (స) ఆదేశాను సారం ఇక్కడ ఎవ్వరూ బస చేయరు. హిజ్రీ 8వ శతాబ్దిలో ఇబ్ను బతూతా హజ్‌కు వెడుతూ ఇక్కడికి చేరాడు. అతను ఇలా వ్రాశాడు: "ఇక్కడ ఎర్రరంగు కొండలలో సమూద్ జాతి కట్టడాలున్నాయి. వారు బండరాళ్ళను చెక్కి వీటిని నిర్మించారు.

وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَ الْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ ؕ وَاِنَّ
السَّاعَةَ لَاٰتِيَةٌ ؕ فَاصْفَحِ الصَّفْحَ الْجَمِيْلَ ﴿۸۵﴾ اِنَّ رَبَّكَ هُوَ الْخَلّٰقُ
الْعَلِيْمُ ﴿۸۶﴾ وَلَقَدْ اٰتَيْنٰكَ سَبْعًا مِّنَ الْمَثَانِيْ وَ الْقُرْاٰنَ الْعَظِيْمَ ﴿۸۷﴾

85 - 93 మేము ఆకాశాలను భూమినీ వాటిలోని సమస్త సృష్టినీ ధర్మబద్ధంగానే తప్ప మరే దేని ఆధారంగానూ సృష్టించలేదు;[47] తీర్పు ఘడియ నిశ్చయంగా రానున్నది. కాగా, ముహమ్మద్, నీవు (వీరి కుచేష్టల విషయంలో) సౌజన్యవంతమయిన మన్నింపు వైఖరి వహించు. నిస్సందేహంగా నీ ప్రభువు సర్వస్రష్ట, సర్వజ్ఞుడు.[48] మేము నీకు ఏడు ఆయత్‌లను ఇచ్చి ఉన్నాము, అవి మాటిమాటికీ పునరుక్తం చేయదగినటువంటివి.[49] ఇంకా నీకు మహోజ్వలమయిన ఖుర్ఆన్‌ని ప్రసాదించాము.[50]

వాటి నగిషీ పని నేటికీ, ఇటీవలనే చేసినట్టు చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఆ ఇళ్ళల్లో నేటికీ క్రుశించిన మానవ అస్థి పంజరాలు కానవస్తాయి" (మరిన్ని వివరాలకు చూడండి, ఆరాఫ్ సూరా: పాదసూచి 57).

46. అంటే వారు కొండల్ని చెక్కి నిర్మించిన శిలాగృహాలు. అవి వారిని ఏ మాత్రం రక్షించలేకపోయాయి.

47. ఈ మాట ప్రవక్త మహనీయుల (స)ను ఓదార్చడానికి చెప్పబడుతోంది. భావమేమిటంటే, ప్రస్తుతం మిథ్యావాదం చూడటానికి ఆధిక్యత కలిగి ఉన్నట్లు నీవు చూస్తున్నావు. అలాగే సత్యమార్గంలో కష్టాలు, ఆపదల్ని ఎదుర్కోవలసి వస్తోంది. వీటికి ఆందోళన చెందకు, ఇది తాత్కాలిక స్థితి. శాశ్వతంగా చిర స్థాయిగా ఉండే స్థితి కాదు. భూమ్యాకాశాల ఈ వ్యవస్థ అంతా ధర్మబద్ధంగా రూపొందింది, మిథ్య ఆధారంగా కాదు. విశ్వనైజం సత్యం, ధర్మంతోనే సరిగ్గా పొసుగుతుంది, మిథ్యతో కాదు. అందువల్ల ఇక్కడ నిలకడ, శాశ్వతత దేనికయినా ఉంటే అది సత్యానికి, ధర్మానికేగాని అసత్యానికి, మిథ్యకు కాదు. (మరిన్ని వివరాలకు చూడండి, ఇబ్రాహీమ్: పాద సూచికలు 25, 26, 35-39)

48. అంటే సృష్టికర్త అవడంచేత ఆయన తన సృష్టి మీద పూర్తి అదుపు అధీనం కలిగి ఉన్నాడు. ఏ సృష్టికీ ఆయన పట్టు నుండి తప్పించుకునే శక్తి లేదు. దీనితోపాటు ఆయన అన్నీ తెలిసిన వాడు, వీరి సంస్కరణ కోసం నీవు పడే పాట్లన్నీ ఆయనకు తెలిసినవే. వారు నీ సంస్కరణా కృషిని నిష్ఫలం చేయడానికి వినియోగించే ఎత్తుగడలనూ ఆయన బాగా ఎరుగు. అందువల్ల నీవు ఆందోళన చెందే, అసహనం వహించే అవసరం లేదు. నింపాదిగా ఉండు. సమయం ఆసన్నమయినప్పుడు సరిగ్గా, న్యాయబద్ధంగా తీర్పు చేయబడుతుంది.

49. అంటే ఫాతిహా సూరా ఆయత్‌లు. కొందరు దీని ఉద్దేశ్యం, రెండేసి వందల ఆయత్‌లున్న ఏడు పెద్ద పెద్ద సూరాలని కూడా అభిప్రాయపడ్డారు. అంటే అల్ బకర, ఆలి ఇమ్రాన్, అన్ నిసా, అల్ మాఇదా, అల్ అన్ ఆమ్, అల్ ఆరాఫ్, యూనుస్ లేక అన్‌ఫాల్, తౌబా సూరాలు. కాని పూర్వ పండితులలో అధికులు దీని ఉద్దేశ్యం ఫాతిహా సూరా అనే ఏకాభిప్రాయాన్నే వెలిబుచ్చారు. ఇమామ్ బుఖారి అయితే రెండు మర్వూ ఉల్లేఖనాలు కూడా ఉటంకించారు. వాటి ప్రకారం, స్వయంగా ప్రవక్తశ్రీ (స) "సబఅ మినల్ మసాని' అంటే ఫాతిహా సూరా అని తెలిపినట్లు నిరూపిత మవుతుంది.

50. ఈ మాటలు కూడా ప్రవక్త మహనీయులు (స), ఆయన సహచరుల ఓదార్పు కొరకు చెప్పినవే. అప్పటి స్థితి ప్రకారం, ప్రవక్తశ్రీ (స), ఆయన సహచరులు అందరూ దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. దైవదౌత్య కార్యభారాన్ని స్వీకరించగానే ప్రవక్తశ్రీ (స) వ్యాపారం దాదాపు అంతమయి పోయింది. హజ్రత్ ఖదీజా (ర) పెట్టుబడి కూడా పది పన్నెండేళ్ళ కాలంలో ఖర్చయిపోయింది. ముస్లిముల్లో కొందరు నవయువకులూ ఉన్నారు. వారు ఇండ్ల నుండి వెలివేయబడ్డారు. కొందరు

لَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِۦٓ أَزْوَٰجًا مِّنْهُمْ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَٱخْفِضْ جَنَاحَكَ
لِلْمُؤْمِنِينَ ﴿٨٨﴾ وَقُلْ إِنِّىٓ أَنَا ٱلنَّذِيرُ ٱلْمُبِينُ ﴿٨٩﴾ كَمَآ أَنزَلْنَا عَلَى ٱلْمُقْتَسِمِينَ ﴿٩٠﴾ ٱلَّذِينَ
جَعَلُوا۟ ٱلْقُرْءَانَ عِضِينَ ﴿٩١﴾ فَوَرَبِّكَ لَنَسْـَٔلَنَّهُمْ أَجْمَعِينَ ﴿٩٢﴾ عَمَّا كَانُوا۟ يَعْمَلُونَ ﴿٩٣﴾

మేము వీరిలోని విభిన్న విధాల జనులకు ఇచ్చిపెట్టినటువంటి ఆ ప్రపంచ సంపదలను నీవు కన్నెత్తిచూడబాకు, ఇంకా వారి స్థితి పట్ల మనఃక్లేశానికీ లోనవకు.[51] వీరిని వదలిపెట్టి విశ్వసించే వారి పట్ల మ్రొగ్గుదలచూపు, (నమ్మనివారికి) చెప్పివెయ్యి, నేనయితే అతి స్పష్టంగా హెచ్చరించేవాణ్ణేనని. మేము విభేదాలు సృష్టించేవారికి పంపినటువంటి హెచ్చరికే ఇది కూడా, వారు తమ ఖుర్ఆన్‌ని ముక్కలు ముక్కలు చేసి వేసినవారు.[52] నీ ప్రభువు మీద ఒట్టు, మేము తప్పనిసరిగా వారినందరినీ అడుగనున్నాము– మీరు చేస్తూ ఉన్నదంతా ఏమిటీ? అని.

వృత్తిపనుల వారు, వ్యాపారులున్నారు. వారి కార్యకలాపాలన్నీ నిరంతర ఆర్థిక బహిష్కరణా ఘాతం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. కొందరయితే పాపం మొదటే బానిసలు లేదా ఇతరుల వద్ద పని చేసే వెట్టికూలీలు. వీరికి ఏ విధమయిన ఆర్థిక ఆధారం లేదు. పైగా ప్రవక్తశ్రీ(స)తోపాటు ముస్లిములందరూ మక్కాలోనూ, చుట్టుపట్ల గ్రామాల్లో అత్యంత పీడితావస్థలో జీవితం గడుపుతున్నారు. అన్ని వైపులా బాధితులే; ప్రతి చోటా అవమానానికి, అవహేళనకూ గురవుతూ ఉన్నారు. మానసిక ఆధ్యాత్మిక బాధలతోపాటు శారీరక పీడనల నుండీ ఎవరూ సురక్షితంగా లేరు. మరోవైపున కురైష్ నాయకులు ప్రాపంచిక సౌలభ్యాలు సౌకర్యాలతో తులతూగుతూ సమస్త సంపదలతో అలరారుతూ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మీరు మనసు చిన్నబుచ్చుకుంటారెందుకు? మీకు మేము ప్రసాదించిన సంపదల ఎదుట ప్రపంచంలోని వరప్రసాదాలన్నీ హీనమయినవి. ఎవరయినా అసూయ చెందవలసింది మీ ఈ జ్ఞాన ధనానికి, నైతిక సంపదకు. వారు ఈ భౌతిక సంపదను రకరకాల అధర్మ మార్గాల ద్వారా సంపాదించి, విభిన్న అధర్మ మార్గాలలో దుబారా ఖర్చుపెడుతున్నారు. చివరికి పూర్తిగా నిరుపేదలయి, దివాలా తీసి తమ ప్రభువు సన్నిధిలో హాజరుకానున్నారు.

51. శ్రేయోభిలాషిని తమ శత్రువుగా భావిస్తున్న వారి ఈ పరిస్థితికి లోలోనే వ్యాకులపడకు. వారు తమ మార్గవిహీనత, నైతిక రుగ్మతలను తమలోని మేళ్ళుగా భావిస్తున్నారు. స్వయంగా ఆ మార్గాన్నే ముందుకు సాగిపోతున్నారు, జాతి మొత్తాన్ని దానిలోనే నడిపిస్తున్నారు. దాని పరిణామం నిస్సందేహంగా వినాశకరమయింది. వారికి శ్రేయస్కర మార్గాన్ని చూపుతున్న వ్యక్తి చేసే సంస్కరణా కృషిని నిష్ఫలం చేయడానికి తమ బలాల నన్నింటినీ శాయశక్తులా వినియోగిస్తున్నారు. దీనికంతటికీ నీవు మానసిక క్షోభకు గురికావలసిన అవసరం లేదు.

52. ఇక్కడ పేర్కొన్న వర్గం యూదులు. వారిని مُقْتَسِمِين **'ముక్తసిమీన్'** (విభజన కర్తలు) అని పేర్కొనడం జరిగింది. వారు ధర్మాన్ని విభజించారు, కొన్ని మాటల్ని అంగీకరించారు, మరి కొన్నింటిని తృణీకరించారు, ధర్మంలో రకరకాల హెచ్చుతగ్గులు చేసి అనేక వర్గాలుగా చేసుకున్నారు. ఈ భావంలోనే 'విభజన కర్తలు' అనే పదాన్ని ప్రయోగించడం జరిగింది. 'తమ ఖుర్ఆన్' అంటే తౌరాత్ అని భావం. ముహమ్మద్ (స) అనుచర సముదాయానికి ఖుర్ఆన్ ఇచ్చినట్లే అది వారికి ఇవ్వబడింది. వారు ఆ ఖుర్ఆన్‌ని ముక్కలు ముక్కలుగా చేసివేశారు అంటే బకర సూరా 85వ ఆయత్‌లో పేర్కొన్న చర్య అన్నమాట. అక్కడ దాన్ని ఇలా చెప్పడం జరిగింది: ..... "దైవగ్రంథంలో ఒక భాగాన్ని మీరు నమ్మి మిగతాది కాదంటున్నారా?" 'నేడు మీకు చేయబడుతున్న హెచ్చరిక, మీకు పూర్వం యూదులకు చేసిన హెచ్చరిక వంటిదే' అని చెప్పిన దానికి ఉద్దేశం, యూదుల పరిస్థితి ద్వారా గుణపాఠం గరపడం. భావం ఏమిటంటే, దైవం పంపిన హెచ్చరికల పట్ల ఉపేక్ష కనబరచి యూదులు చవిచూసిన

فَاصْدَعْ بِمَا تُؤْمَرُ وَاَعْرِضْ عَنِ الْمُشْرِكِيْنَ ﴿٩٤﴾ اِنَّا كَفَيْنٰكَ الْمُسْتَهْزِءِيْنَ ﴿٩٥﴾

الَّذِيْنَ يَجْعَلُوْنَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ ۚ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿٩٦﴾ وَلَقَدْ نَعْلَمُ اَنَّكَ يَضِيْقُ صَدْرُكَ بِمَا

يَقُوْلُوْنَ ﴿٩٧﴾ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَكُنْ مِّنَ السّٰجِدِيْنَ ﴿٩٨﴾ وَاعْبُدْ رَبَّكَ حَتّٰى يَاْتِيَكَ الْيَقِيْنُ ﴿٩٩﴾ ع ٦

94 - 96 అందువల్ల ప్రవక్తా, నీకు ఆదేశించబడుతున్న విషయాన్ని ఘంటాపథంగా, బహిరంగంగా చాటిచెప్పు, షిర్క్ చేసే వారిని ఎంత మాత్రం పట్టించుకోకు. అల్లాహ్‌తోపాటు ఇంకా ఇతరుల్నీ దైవంగా భావిస్తున్నటువంటి పరిహసించే వారికి బుద్ధిచెప్పడానికి నీ పక్షాన మేమే చాలు; అనతికాలంలోనే వారికి అంతా తెలిసిపోతుంది.

97 - 99 మాకు తెలుసు, నీ విషయంలో వీరు పలికే మాటల వల్ల నీ హృదయానికి ఎంతో ఆవేదన కలుగుతుంది. (దీనికి నివారణోపాయం ఇదే:) నీ ప్రభువు స్తోత్రగానంతోపాటు ఆయన పరిశుద్ధతను కొనియాడు, ఆయన సన్నిధిలో ప్రణమిల్లు, నిశ్చయంగా రానున్న ఆ అంతిమ ఘడియ వరకు నీ ప్రభుదాస్యం చేస్తూనే గడుపు.[53] ع 6

పరిణామం మీ కళ్ళ ముందర ఉంది. ఇక ఆలోచించుకోండి, మీరు కూడా అదే పరిణామాన్ని చూడాలని అనుకుంటున్నారా? అన్నది.

53. అంటే సత్యప్రచారం, సంస్కరణా సందేశం ప్రయత్నాల్లో మీరు ఎదుర్కోవలసివస్తున్న కష్టాలు, ఆపదలను ప్రతిఘటించడానికి మీకు కావలసిన శక్తి కేవలం నమాజ్, దైవదాస్యాల పైన స్థయిర్యం కనబరచడం ద్వారానే లభించగలదు. ఇదే మీకు సాంత్వననూ కలుగజేస్తుంది, మీలో సహనాన్ని పెంపొందిస్తుంది, మీ సంకల్పాన్ని పటిష్ఠవంతం చేస్తుంది, సమస్త ప్రపంచం తూలనాడినా, ఖండించినా, ప్రతిఘటించినా మీరు అన్నింటినీ ఎదుర్కొని మీ ప్రభువు ప్రసన్నత ఇమిడి ఉన్న సేవలలోనే నిమగ్నమయి ఉండే సామర్థ్యాన్నీ మీలో సృష్టిస్తుంది.

16. అన్ నహ్ల్

النَّحۡل

ప్రవేశిక

16. అన్ నహ్ల్

పేరు : 68వ ఆయత్‌లోని నీ ప్రభువు తేనెటీగ (అన్ నహ్ల్)కు వహీ పంపాడు అనే వాక్యంలో నుండి గ్రహించబడింది. ఇది కేవలం సంకేతం మాత్రమే. చర్చనీయాంశమూ కాదు, చర్చకు శీర్షికా కాదు.

అవతరణ కాలం : అనేక అంతర్గత సాక్ష్యాల ద్వారా దీని అవతరణ కాలం ద్యోతకమవుతుంది. ఉదాహరణకు, 41వ ఆయత్‌లోని, "ఎవరయితే అన్యాయాలను సహించిన తరువాత అల్లాహ్ కొరకే హిజ్రత్ (వలస) పోయారో...." అన్న పదాల ద్వారా స్పష్టంగా తెల్లమయిపోతుంది, అప్పటికే హబషా (అబీసీనియా)కు హిజ్రత్ జరిగి ఉందని.

106వ ఆయత్, "విశ్వాసం గ్రహించిన తరువాత తిరస్కారానికి పాల్పడిన వ్యక్తి...." అన్న పదాల ద్వారా, అప్పుడు హింసా దౌర్జన్యాలు బాగా ఉధృతంగా జరుగుతున్నాయని, భరింపరాని బాధలకు తట్టుకోలేక ఎవరయినా తిరస్కార వచనాన్ని పలికి నట్లయితే అలాంటి వారి విషయంలో ఆదేశమేమిటీ? అన్న ప్రశ్న ఉత్పన్నమయిందని తెలుస్తోంది.

112-114వ ఆయత్‌లు, "అల్లాహ్ ఒక జనవాసం ఉపమానం చెబుతున్నాడు.... మీరు నిజంగానే ఆయన దాస్యం చేసే వారయితే" లోని సూచన ద్వారా, ప్రవక్త మహనీయులు (స) దైవదౌత్యపు బాధ్యతలు స్వీకరించిన తరువాత మక్కాలో నెలకొన్న భయంకరమయిన కాటకం, ఈ సూరా అవతరణ కాలంలో ముగిసిందని స్పష్టంగా తెలుస్తోంది.

ఈ సూరాలోని 115వ ఆయత్‌లోని విషయాన్ని అన్ ఆమ్ సూరాలోని 119వ ఆయత్‌లో ప్రస్తావించడం జరిగింది. మరో ఆయత్ (118)లో అన్ ఆమ్ సూరాలోని 116వ ఆయత్ భావాన్ని పేర్కొనడం జరిగింది. దీన్నిబట్టి ఈ రెండు సూరాలు సమకాలీన సూరాలనడానికి ఇది నిదర్శనం.

ఈ అంతస్సాక్ష్యాల ద్వారా, ఈ సూరా అవతరణ కూడా మక్కా కాలంలోని చివరి రోజులలో జరిగి ఉంటుందని తెలుస్తోంది. ఇంకా సూరా భావప్రకటనా శైలి ద్వారా కూడా ఇది ధ్రువపడుతోంది.

ప్రధాన విషయం, కేంద్ర బిందువు : బహుదైవారాధనను అసత్యమని నిరూపించడం, ఏకేశ్వర ఆరాధనను ధ్రువీకరించడం, ప్రవక్త సందేశాన్ని నమ్మకపోతే కలిగే దుష్పరిణామాలను గురించి హెచ్చరించడం, బోధించడం; ఇంకా సత్యానికి ప్రతిగా వ్యతిరేకత, ప్రతిఘటనల పట్ల మందలించడం, భయపెట్టడం.

చర్చనీయాంశాలు : సూరా ప్రారంభంలో ఎలాంటి పరిచయ వాక్యాలు లేవు. ఒక్కసారిగా హెచ్చరించే వాక్యంతో సూరా మొదలవుతుంది. మక్కా తిరస్కారులు మాటిమాటికీ, "మేము నిన్ను తిరస్కరించాము, బహిరంగంగా నిన్ను వ్యతిరేకిస్తున్నాము. నీవు బెదిరిస్తున్న ఆ దైవయాతన ఎందుకు రావడం లేదు" అని అనేవారు. వారు ఈ మాటను ఊతపదంగా మళ్ళీ మళ్ళీ పలకడానికి కారణం, మహనీయ ముహమ్మద్ (స) దైవసందేశహరుడు కాకపోవడానికి అన్నింటి కంటే స్పష్టమయిన నిరూపణ వారి దృష్టిలో ఇదే. దీనికి సమాధానంగా, మూర్ఖులారా, దైవశిక్ష మీ తలల మీదనే వ్రేలాడుతోంది. అది విరుచుకుపడాలని తొందర పడకండి. మీకు దొరికిన కొద్దిపాటి వ్యవధిని వినియోగించుకుని మాటను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి అని చెప్పడం జరిగింది. ఆ తరువాత వెంటనే బోధపరచే ప్రసంగం మొదలవుతుంది. క్రింది విషయాలు ఒకదాని తరువాత మరొకటి రావడం మొదలవుతాయి.

1. షిర్క్ (బహుదైవారాధన) అసత్యం, మిథ్య అని, తౌహీద్ (ఏకేశ్వరోపాసన) మాత్రమే సత్యమని ప్రబుద్ధమయిన నిదర్శనాల ద్వారా, మనిషిలోనూ, ప్రకృతిలోనూ ఉన్న

ప్రస్ఫుటమయిన నిదర్శనాల ద్వారా బోధపరచడం జరుగుతుంది.

2. తిరస్కారుల అభ్యంతరాలు, సందేహాలు, వాదనలు, సాకులు అన్నింటికీ ఒక్కొక్క దానికీ సమాధానం ఇవ్వటం జరుగుతుంది.

3. మిథ్యకై పట్టుపట్టడం, సత్యాన్ని ప్రతిఘటిస్తూ పొగరు ప్రదర్శించడం వల్ల కలిగే దుష్టపర్యవసానాలను గురించి భయపెట్టడం జరుగుతుంది.

4. మహనీయ ముహమ్మద్ (స) అందజేసే ధర్మం మానవ జీవితంలో తీసుకురావాలని కోరుతున్న నైతిక, ఆచరణాత్మక పరివర్తనల్ని సంగ్రహంగా, మరి మనోజ్ఞంగా వివరించడం జరుగుతుంది. ఈ సందర్భంలో బహుదైవారాధకులకు, వారు ప్రకటించే విధంగా, దైవాన్ని ప్రభువుగా నమ్మడం అంటే కేవలం వట్టిగా నమ్మడంతో సరిపోదని, దానికి కొన్ని పర్యవసాన ఆవశ్యకతలున్నాయని, వాటివల్ల విశ్వాసాలలో, నైతికతలో, ఆచరణాత్మక జీవితంలో ప్రభావం పడటం తప్పనిసరి అని తెలుపడం జరుగుతుంది.

5. ప్రవక్త మహనీయులు (స), ఆయన సహచరులకు సాంత్వన చేకూర్చడం జరుగుతుంది. దానితోపాటు, తిరస్కారుల ప్రతిఘటన, హింసలకు ప్రతిగా వారి వైఖరి ఏ విధంగా ఉండాలో స్పష్టపరచడం జరుగుతుంది.

رکوعاتها ١٦ سُوْرَةُ النَّحْلِ مَكِّيَّةٌ (٧٠) (١٦) آياتها ١٢٨

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَتٰۤى اَمْرُ اللّٰهِ فَلَا تَسْتَعْجِلُوْهُ ؕ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝١ يُنَزِّلُ الْمَلٰٓئِكَةَ
بِالرُّوْحِ مِنْ اَمْرِهٖ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اَنْ اَنْذِرُوْۤا اَنَّهٗ لَاۤ اِلٰهَ
اِلَّاۤ اَنَا فَاتَّقُوْنِ ۝٢ خَلَقَ السَّمٰوٰتِ وَ الْاَرْضَ بِالْحَقِّ ؕ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝٣

128 ఆయత్‌లు | 16. అన్ నహ్ల్ | మక్కా అవతరణ | 16 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 3 వచ్చేసింది అల్లాహ్ నిర్ణయం.[1] ఇక దాని కోసం తొందరపెట్టకండి. పరిశుద్ధుడాయన, ఈ జనం చేస్తున్న షిర్క్‌కు అతీతుడు, మహోన్నతుడు.[2] ఈ ఆత్మ[3]ను ఆయన తాను కోరిన ఏ దాసునికయినా, తన ఆదేశంతో దైవదూతల ద్వారా అవతరింపజేస్తాడు;[4] (దానితోపాటు ఈ నిర్దేశన కూడా ఇస్తాడు:) "జనాన్ని హెచ్చరించండి, నేను తప్ప ఆరాధ్యుడు మరెవ్వడూ మీకు లేడు, కనుక మీరు నాకే భయపడండి[5]" ఆయన భూమీ ఆకాశాలను ధర్మంగానే సృష్టించాడు, ఈ జనులు చేస్తున్న షిర్క్ (బహుదైవారాధన)కు ఆయన అతీతుడు, ఎంతో ఉన్నతుడు.[6]

1. అంటే అది ఇక వచ్చేసినట్లే. అది వ్యక్తమయ్యే, అమలు జరిగే సమయం దగ్గరపడిందన్న మాట – ఈ మాటను భూత కాలంలో చెప్పడానికి కారణం బహుశా అది అత్యంత నిర్ధారి తంగా, అత్యంత సమీపంగా ఉందన్న భావనను కలిగించడాని కయినా కావచ్చు, లేదా కురైష్ తిరస్కారుల తలబిరుసుతనం, దుర్వర్తన భాండం నిండిపోయింది, ఇప్పుడు అంతిమంగా నిర్ణయాత్మకమయిన చర్య తీసుకునే సమయం వచ్చేసిన కారణంగానయినా కావచ్చు.

ఆ "నిర్ణయం" ఏదీ, ఏ రూపంలో వచ్చింది? అన్నదే ఇప్పుడు ప్రశ్న. (నిజమయితే దైవానికే ఎరుక), మా దృష్టిలో ఈ నిర్ణయం అంటే, ప్రవక్త మహనీయులు (స) మక్కా నుండి హిజ్రత్ చేయాలన్న నిర్ణయం అన్నమాట. ఆ తరువాత కొన్నాళ్ళకే దాని ఆదేశం ఇవ్వడం జరిగింది. ఖుర్ఆన్ అధ్యయనం వల్ల తెలిసేదేమి టంటే, ప్రవక్త ఏ ప్రజల మధ్యనయితే ఆవిర్భవిస్తాడో వారి తిరస్కారం, నిరాకరణ వైఖరి చివరి అంచులకు చేరుకున్నప్పుడే హిజ్రత్ చేసే (వలసపోయే) ఆదేశం ప్రవక్తకు ఇవ్వడం జరుగు తుంది. మరి ఆ ఆదేశం అంతిమంగా సంబంధిత ప్రజల అదృష్టాన్ని నిర్ణయిస్తుంది. ఆ తరువాత వారి మీదికి వినాశకర మయిన శిక్ష అయినా దాపురిస్తుంది లేదా ప్రవక్త, ఆయన సహచరుల చేత వారిని నిర్మూలించడమయినా సంభవిస్తుంది. ఈ విషయాన్నే చరిత్ర కూడా చాటిచెబుతుంది. హిజ్రత్ జరిగి నప్పుడు మక్కా తిరస్కారగణం హిజ్రత్ వెళ్ళే ఈ నిర్ణయం తమ పక్షాన జరిగిందని భావించారు. కాని ఎనిమిది, పదేళ్ళ కాలం లోనే ప్రపంచమంతా తిలకించింది, మక్కా నుండే కాక అరేబియా భూభాగం మొత్తం నుండి తిరస్కారం, బహుదైవభావనల మూలాలు తుడిచిపెట్టుకుపోయాయి.

2. మొదటి వాక్యం, రెండవ వాక్యం మధ్యన పరస్పర

సంబంధాన్ని అర్థం చేసుకునేందుకు పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. తిరస్కారులు మాటిమాటికీ దైవప్రవక్తను, నీవు భయపెడుతున్న ఆ దైవశిక్ష ఇంకా రాదేమిటీ అని సవాళ్ళు విసిరేవారు. దీని వెనక, బహుదైవప్రధానమయిన తమ మతమే సత్యమయిందన్న వారి అభిప్రాయం పనిచేస్తూ ఉండేది. మహ నీయ ముహమ్మద్ (స) అనవసరంగా అల్లాహ్ పేరు చెప్పి ఒక కొత్త మతాన్ని కల్పిస్తున్నారని, దానికి అల్లాహ్ ఆమోదం లేదని కూడా వారు అనుకునేవారు. వారి వాదన ఏమిటంటే, మేము అల్లాహ్‌కు ఎదురు తిరిగినవారమయి ఉండి, ముహమ్మద్ ఆయన పంపిన సందేశహరుడు అయి ఉన్నట్లయితే మేము ముహమ్మద్ పట్ల చేస్తున్న దానంతటికీ మాకు శాస్తి జరగకపోవడం ఎలా సంభవం? అందువల్ల దైవనిర్ణయాన్ని ప్రకటించగానే, వెంటనే, ఇలా సెలవీయడం జరిగింది, 'దీన్ని అమలుజరపడంలో జాప్యానికి కారణం మీరనుకునేది ఎంత మాత్రం కాదు. అల్లాహ్ చాలా ఉన్నతుడు, పరిశుద్ధుడు, ఆయనకు ఎవరయినా సహవర్తులు కావడం అనే విషయానికి ఆయన అతీతుడు.'

3. అంటే దైవదౌత్య ఆత్మ అన్నమాట. ఈ ఆత్మ ప్రేరితుడయ్యే, ఒక ప్రవక్త పని చేయడమయినా, మాటలాడడమయినా జరుగుతుంది. ఈ 'వహీ', ఈ దైవదౌత్య స్ఫూర్తికి నైతిక జీవితంలో ఉన్న స్థానం, భౌతిక జీవితంలో ఆత్మకు ఉన్నటువంటిదే. అందువల్ల ఖుర్ఆన్‌లో పలు చోట్ల దీనికి 'ఆత్మ' అనే పదాన్ని ప్రయోగించడం జరిగింది. ఈ యదార్థాన్ని అర్థం చేసుకోలేక పోవడం చేతనే క్రైస్తవులు పరిశుద్ధాత్మ (Holy Ghost)ను మూడు దైవాల్లో ఒక దైవంగా పరిగణించారు.

4. తీర్పును కోరే తిరస్కారుల సవాలు వెనక దైవదౌత్య తిరస్కారం కూడా ఉంది గనక బహుదైవవాదనను ఖండించడంతోపాటు దాని వెనువెంటనే ప్రవక్త మహనీయుల(స) దైవదౌత్యాన్ని ధ్రువపరచడం జరిగింది. తిరస్కారులు ప్రవక్త మాటల్ని కాల్పనిక విషయాలుగా కొట్టిపారవేసేవారు. అల్లాహ్ దానికి సమాధానంగా పురమాయిస్తున్నాడు, 'కాదు, ఇది మేము పంపిన ఆత్మ, దీన్ని పరిగ్రహించే ఈ వ్యక్తి దైవదౌత్యాన్ని నిర్వహిస్తున్నాడు' అని.

దైవం తాను కోరిన తన దాసునికి ఈ ఆత్మను అవతరింపజేస్తాడు అనే మాట, తిరస్కారుల అభ్యంతరానికి సమాధానం. వారు ప్రవక్తశ్రీ (స)ని ఉద్దేశించి దైవం ప్రవక్తగా నియమించాలనుకుంటే అబ్దుల్లా కుమారుడు ముహమ్మద్ (స) ఒక్కడే ఈ కార్యానికి దొరికాడా, మక్కా లోనూ, తాయిఫ్‌లోనూ గల పెద్ద పెద్ద సర్దారులందరూ చచ్చి పోయారా, వీరిలో ఏ ఒక్కరిపైనా దేవుని దృష్టి పడలేదా?! అని తెలివి తక్కువ అభ్యంతరాలు లేవదీసేవారు. దీనికి సమాధానం ఇంతకన్నా మరేం కాగలదు, ఇదే సమాధానం దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల ఇవ్వడమూ జరిగింది : తన పని ఏమిటో స్వయంగా దైవానికి బాగా తెలుసు. మీ సలహా పొందే అవసరమేమీ లేదు. ఆయన తన దాసుల్లో ఎవరిని కోరితే వారినే తన కార్యం కోసం ఎన్నుకుంటాడు.

5. ఈ వాక్యం ద్వారా ఒక యదార్థం విశదపరచబడింది. ప్రవక్తా బాధ్యతకు సంబంధించిన ఈ ఆత్మ ఎక్కడ ఏ మానవునికి అవతరించినా అది ఈ ఒక్క సందేశాన్నే తీసుకు వచ్చింది: దైవత్వం కేవలం ఒక్క అల్లాహ్‌కే చెల్లు. మనిషి ఎవరి పట్లనయినా భయభక్తులు కలిగి ఉండడానికి ఆయన ఒక్కడే అర్హుడు. మరొకరెవరూ దీనికి అర్హులు కారు. ఎవరి ఆగ్రహానికి భయపడి, ఎవరి శిక్ష పట్ల భీతిల్లి, ఎవరి అవిధేయత వల్ల కలిగే దుష్పరిణామాలకు జడిసి మానవుడు జీవించాలో ఆ శక్తి అల్లాహ్ ఒక్కడే. అటువంటి శక్తి, మానవ నైతికతకు మూలం కాగల, మానవ ఆలోచన ఆచరణల వ్యవస్థ అంతటికీ కేంద్రం కాగల శక్తి దైవం తప్ప మరేదీ లేదు.

6. మరో మాటలో ఇలా చెప్పడం జరిగింది : బహుదైవోపాసనను వ్యతిరేకిస్తూ, దేవుని ఏకత్వభావనను ధ్రువపరుస్తూ, దేవుని ప్రవక్తలు అందజేసే సందేశానికి భూమ్యాకాశాల్లోని సృష్టి కర్మాగారం మొత్తం సాక్ష్యం పలుకుతోంది. ఈ కర్మాగారం ఏదో కాల్పనిక గందరగోళం కాదు. ఇది ఆసాంతం వాస్తవికత ఆధారంగా ఏర్పడిన వ్యవస్థ. ఇందులో నీవు ఏ దిశలో కన్నెత్తి చూసినా బహుదైవారాధనకు సాక్ష్యం ఎక్కడా ప్రాప్తం కాదు. అల్లాహ్ దైవత్వమే తప్ప మరొకరి అధికారమెక్కడా చెలామణి అవుతూ కానరాదు. ఏ వస్తువు నిర్మాణమూ అల్లాహ్ తప్ప మరొకరి జోక్యంతో జరిగినట్లు రుజువు కాదు. ఈ సుదృఢ వాస్తవికతపైన నిర్మాణమయిన వ్యవస్థ దేవుని ఏకత్వం ఆధారంగా సాగుతూ ఉండగా మీ బహుదైవభావనా నాణెం ఎక్కడ చెలామణి కాగలదు? నిజానికి దాని మూలంలో అనుమానం, భ్రమ తప్ప వాస్తవికత ఛాయలు కూడా బహుదూరాల వరకు కానరావు –

خَلَقَ الْإِنْسَانَ مِنْ نُطْفَةٍ فَإِذَا هُوَ خَصِيمٌ مُبِينٌ ﴿٤﴾ وَالْأَنْعَامَ خَلَقَهَا لَكُمْ فِيهَا
دِفْءٌ وَمَنَافِعُ وَمِنْهَا تَأْكُلُونَ ﴿٥﴾ وَلَكُمْ فِيهَا جَمَالٌ حِينَ تُرِيحُونَ وَحِينَ تَسْرَحُونَ ﴿٦﴾
وَتَحْمِلُ أَثْقَالَكُمْ إِلَىٰ بَلَدٍ لَمْ تَكُونُوا بَالِغِيهِ إِلَّا بِشِقِّ الْأَنْفُسِ ۚ إِنَّ رَبَّكُمْ
لَرَءُوفٌ رَحِيمٌ ﴿٧﴾ وَالْخَيْلَ وَالْبِغَالَ وَالْحَمِيرَ لِتَرْكَبُوهَا وَزِينَةً ۚ وَيَخْلُقُ مَا لَا
تَعْلَمُونَ ﴿٨﴾ وَعَلَى اللَّهِ قَصْدُ السَّبِيلِ وَمِنْهَا جَائِرٌ ۚ وَلَوْ شَاءَ لَهَدَاكُمْ أَجْمَعِينَ ﴿٩﴾ ع ٩

4 – 9 మానవుణ్ణి ఆయన ఓ కాసింత బిందువుతో పుట్టించాడు, చూస్తూ ఉండగానే అతడు ఒక పచ్చి జగడాలమారిగా రూపొందాడు.[7] ఆయన జంతువుల్ని పుట్టించాడు, వాటిలో మీకు దుస్తులూ ఉన్నాయి, ఆహారమూ ఉంది, ఇంకా రకరకాల ఇతర ప్రయోజనాలూ ఉన్నాయి. వాటి ఉనికిలో మీ కొరకు సౌందర్యముంది – ఉదయం వాటిని మీరు మేతకు పంపుతున్నప్పుడు, సాయంసమయం తిరిగి తోలుకు వచ్చేటప్పుడు. మీరు ప్రాణాలొడ్డిగాని చేర శక్యంకాని ప్రాంతాలకు అవి మీ కొరకు బరువు మోసుకుపోయి చేరవేస్తాయి. యదార్థానికి మీ ప్రభువు ఎంతో వాత్సల్యం కలవాడు, దయామయుడు. ఆయన గుర్రాలను, కంచర గాడిదలను, గాడిదలను సృజించాడు, మీరు వాటినెక్కి స్వారీచేయాలని, అవి మీ జీవితానికి శోభను చేకూర్చాలనీను. ఆయన ఇంకా అనేక వస్తువుల్ని (మీ ప్రయోజనార్థం) సృష్టిస్తూ ఉంటాడు, వాటి ఎరుక కూడా మీకుండదు.[8] ఇంకా మీకు సన్మార్గం చూపడం కూడా అల్లాహ్ బాధ్యతే, నిజానికి వక్రమార్గాలు కూడా ఎన్నో ఉన్నాయి.[9] ఆయన కోరుకుంటే మీ అందరికీ మార్గబోధన చేసిపెట్టేవాడే.[10] ع 1

ఆ తరువాత విశ్వవ్యవస్థలోని నిదర్శనాల ద్వారా, స్వయంగా మానవుని ఉనికి ద్వారా సాక్ష్యాధారాలను ఎత్తిచూపడం జరుగుతుంది. అవి ఒకవైపున దేవుని ఏకత్వానికి, మరో వైపున దైవదౌత్యానికీ ఆధారాలవుతాయి.

7. దీనికి రెండు అర్థాలు సాధ్యం, బహుశా ఇక్కడ రెండూ ఉద్దేశించబడ్డాయేమో. ఒకటి, రేతస్సు బిందువు వంటి అల్ప మయిన పదార్థంతో మానవుడి వంటి జీవిని అల్లాహ్ పుట్టిం చాడు. అతడు తర్కించే, చర్చించే సామర్థ్యం కలవాడు. తన ఉద్దేశ్యాన్ని బలపరచడానికి నిదర్శనాలు చూపగలుగుతాడు. రెండు, ఏ మానవుణ్ణి దేవుడు రేతస్సులాంటి అల్పమయిన పదార్థంతో సృష్టించాడో అతని అహం చేసే తిరుగుబాటును కాస్త గమనించండి, అతడు స్వయంగా దేవునికే ఎదురుతిరిగి వాదులాటకు సన్నద్ధుడయ్యాడు. మొదటి భావం దృష్ట్యా ఈ ఆయత్, ముమ్ముందు వస్తున్న అనేక ఆయత్‌లలోని నిదర్శనాలలో ఒక భాగం (దాన్ని మేము ఈ ప్రసంగం చివరన విశదీకరించ నున్నాము). రెండవ అర్థం దృష్ట్యా ఈ ఆయత్ మానవుణ్ణి హెచ్చరిస్తుంది. ఎగిరెగిరి మాట్లాడే ముందు కాస్త నీ స్వంత వ్యక్తిత్వాన్ని చూసుకో, ఏ రూపంలో నీవు ఏ చోటి నుండి బయల్దేరి ఎక్కడికి చేరావో గమనించు. మొదట నీ పోషణ ఎక్కడ జరిగిందో, ఏ మార్గాన నీవు ప్రపంచంలోకి వచ్చావో, ఏ దశలు దాటుకుంటూ యవ్వన దశకు చేరావో, ఆలోచించుకో. ఇప్పుడేమో నిన్ను నీవే మరచిపోయి ఎవరికి ఎదురు తిరుగుతున్నావో కొంచెం గమనించు.

8. మానవుని మేలు కొరకు సేవలనందిస్తూ ఉన్న వస్తువులు అనేకమున్నాయి. ఎక్కెడెక్కడ ఎందరెందరు సేవకులు అతని సేవలో నిమగ్నమయి ఉన్నారో, ఏ ఏ సేవలనందిస్తున్నారో మనిషి ఎరుగనయినా ఎరుగడు.

9. దేవుని ఏకత్వం, కారుణ్యం, పాలన పోషణా గుణాలకు

సంబంధించిన నిదర్శనాలను ముందుంచిన తరువాత ఇక్కడ సంకేతప్రాయంగా దైవదౌత్యానికీ ఒక నిదర్శనం చూపెట్టడం జరిగింది. ఆ నిదర్శనం సంగ్రహంగా ఇది :

ప్రపంచంలో మనిషికి ఆలోచన, ఆచరణల మార్గాలు అనేకం సాధ్యమే, క్రియాత్మకంగా ఆ మార్గాలన్నీ ఉన్నాయి కూడా. ఈ మార్గాలన్నీ కూడా ఒకే సమయంలో సత్యమయినవే, ధర్మమయినవే కావడం సంభవం కాదన్నది నిజం. సత్యమయితే ఒక్కటే. ఆ సత్యానికనుగుణంగా ఉండే జీవన సిద్ధాంతమే సరయినది. సాధ్యమయిన ఆచరణ మార్గాలనేకంలోనూ సరయిన జీవన సిద్ధాంతానికి ఆధారంగా రూపొందే మార్గమే సరయినది కాగలదు.

ఆ సరయిన సిద్ధాంతాన్నీ, సరయిన ఆచరణ మార్గాన్నీ తెలుసుకోవడం మానవుని అత్యంత ముఖ్యమయిన ఆవశ్యకత. నిజానికి అసలు ప్రాథమిక ఆవశ్యకత ఇదే. ఇతర వస్తువుల ద్వారానయితే, ఒక ఉన్నత స్థాయి ప్రాణిగా మానవునికి ఎదురయ్యే ఆవశ్యకతలన్నీ నెరవేరుతాయి. కాని మనిషి, 'మానవుడు' కావడంచేత తారసపడే ఆవశ్యకత వేరు. ఇది నెరవేరకపోతే మానవ జీవితమే నిష్ఫలమయిపోతుంది.

ఇక కాస్త ఆలోచించండి, మీరు పుట్టకముందే మీ కోసం ఇహలోకపు సరంజామా అంతా సృష్టించిపెట్టిన దైవం, మిమ్మల్ని పుట్టించిన తరువాత ఒక ప్రాణిగా మీకు కావలసిన ఒక్కొక్క ఆవశ్యకతను ఇంత సూక్ష్మంగా, ఇంత భారీ ఎత్తున సమకూర్చిన దైవం, ఒక మానవునిగా మీ జీవితానికి అత్యంత ప్రాముఖ్యతగల నిజమయిన ఈ ఆవశ్యకతను నెరవేర్చే ఏర్పాటు ఏదీ చేసిపెట్టడని మీరు ఆశించగలరా?

ఈ ఆవశ్యకతనే దైవదౌత్యం ద్వారా నెరవేర్చడం జరిగింది. దైవదౌత్యాన్ని కాదంటే మీరే చెప్పండి, మానవుని మార్గదర్శకత్వం కోసం దేవుడు మరే ఏర్పాటు చేసిపెట్టాడో? దీనికి సమాధానంగా, దారి వెదుక్కోవడానికి మాకు దేవుడు బుద్ధివివేకాలనిచ్చాడని మీరు అనలేరు. ఎందుకంటే మానవ బుద్ధివివేకాలు ఇప్పటికే అసంఖ్యాకమయిన మార్గాలు ఆవిష్కరించాయి. సరయిన రుజుమార్గాన్ని కనుగొనడంలో మానవ బుద్ధి వివేకాల నిష్ఫలతకు ఇది స్పష్టమయిన నిదర్శనం. మీ మార్గదర్శకత్వం కోసం దేవుడు ఏ ఏర్పాటూ చేయలేదని కూడా మీరు అనలేరు. ఎందుకంటే దైవం పట్ల ఇంతకన్నా ఘోరమయిన దుశ్శంక మరేదీ కాజాలదు. ఒక ప్రాణిగానయితే ఆయన మీ పోషణకు, మీ ఎదుగుదలకు ఇంత సవివరమయిన, ఇంత సంపూర్ణమయిన ఏర్పాట్లు చేశాడు కాని ఒక మానవునిగా మిమ్మల్ని చీకట్లల్లో తచ్చాడటానికి, ఎదురుదెబ్బలు తినడానికి ఇట్టే వదలిపెట్టాడా? (మరిన్ని వివరాలకు చూడండి, అర్‌రహ్మాన్ : పాద సూచికలు 2,3)

10. అంటే, అల్లాహ్ (మానవాళికి మార్గం చూపాలని తానయి వేసుకున్న) తన బాధ్యతను నెరవేర్చడం మరో విధంగా కూడా సాధ్యమయ్యేది. మానవులనందరినీ ఎలాంటి అధికారాల్లేని ఇతర సృష్టిరాశులవలె, పుట్టుకతోనే మార్గదర్శకత్వంతోటే పుట్టించేవాడు. కాని అలా జరగటం ఆయన ఉద్దిష్ట పథకం ప్రకారం కాకపోయేది. ఆయన ఉద్దేశ్యం, సాధికార సృష్టికి ఉనికినివ్వాలన్నది. ఆ సృష్టి, తన ఇష్టం ప్రకారం, తాను ఎన్నుకున్న సరయిన దారినయినా లేదా తప్పుడు త్రోవనయినా దేన్నయినా సరే అనుసరించే స్వేచ్ఛ కలిగి ఉండాలన్నది ఆ పథకం. ఈ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను వినియోగించుకోవడానికే జ్ఞాన సాధనాలు అందజేయబడ్డాయి; ఆలోచించే, వివేచించే సామర్థ్యాలు ఇవ్వబడ్డాయి; వాంఛ, సంకల్పం శక్తులు ప్రసాదించబడ్డాయి; అంతరంగంలోనూ, బాహ్యరంగంలోనూ అసంఖ్యాక పదార్థాలను స్వేచ్ఛగా వినియోగించుకునే అధికారాలు అనుగ్రహించబడ్డాయి. అతని ఆంతర్యంలోనూ బహిర్ ప్రపంచంలోనూ అన్నివైపులా అసంఖ్యాకమయిన సాధనాలు పొందుపరచబడ్డాయి. అవి అతనికి సన్మార్గాన్ని చూపడాని కయినా, అపమార్గాన్ని అందజేయడానికయినా కారణభూత మవగలవు. కాని మానవుడిని పుట్టుకతోనే రుజువర్తనుడుగా పుట్టించి ఉన్నట్లయితే ఇదంతా అర్థరహితమయిపోయేది; కేవలం స్వేచ్ఛను సవ్యమయిన రీతిలో ఉపయోగించుకుంటేనే ప్రాప్త మయ్యే ప్రగతి సోపానాల అత్యున్నత స్థానాలను అందుకోవడం మానవుడికి అసాధ్యమయిపోయేది. అందువల్ల మానవ మార్గదర్శకత్వం కోసం అల్లాహ్, నిర్బంధ మార్గదర్శకత్వాన్ని వదలి దైవదౌత్య విధానాన్ని అవలంబించాడు. తద్వారా మానవునికి స్వేచ్ఛ కూడా లభిస్తుంది, అతని పరీక్ష ఉద్దేశ్యం కూడా నెరవేరుతుంది, పైగా రుజుమార్గం కూడా అత్యంత సమం జసమయిన రీతిలో అతని ముందు పెట్టడం సాధ్యమవుతుంది.

هُوَ الَّذِيْٓ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً لَّكُمْ مِّنْهُ شَرَابٌ وَّمِنْهُ شَجَرٌ فِيْهِ تُسِيْمُوْنَ ۝١٠ يُنْۢبِتُ لَكُمْ
بِهِ الزَّرْعَ وَالزَّيْتُوْنَ وَالنَّخِيْلَ وَالْاَعْنَابَ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝١١ وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۙ وَالشَّمْسَ وَالْقَمَرَ ۭ وَالنُّجُوْمُ مُسَخَّرٰتٌۢ
بِاَمْرِهٖ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝١٢ وَمَا ذَرَاَ لَكُمْ فِي الْاَرْضِ مُخْتَلِفًا
اَلْوَانُهٗ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّذَّكَّرُوْنَ ۝١٣ وَهُوَ الَّذِيْ سَخَّرَ الْبَحْرَ
لِتَاْكُلُوْا مِنْهُ لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْا مِنْهُ حِلْيَةً تَلْبَسُوْنَهَا ۚ وَتَرَى الْفُلْكَ
مَوَاخِرَ فِيْهِ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝١٤ وَاَلْقٰى فِي الْاَرْضِ رَوَاسِيَ اَنْ
تَمِيْدَ بِكُمْ وَاَنْهٰرًا وَّسُبُلًا لَّعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝١٥ وَعَلٰمٰتٍ ۭ وَبِالنَّجْمِ هُمْ يَهْتَدُوْنَ ۝١٦

10 - 11 మీ కొరకు గగనతలం నుండి నీటిని కురిపించినవాడూ ఆయనే, దాని వల్ల మీరూ తృప్తినొందుతారు, మీ పశువుల కొరకు కూడా మేత మొలుస్తుంది. ఆయన ఈ నీటి ద్వారా పొలాలను పండిస్తాడు, జైతూన్ (ఆలివ్), ఖర్జూరం, ద్రాక్ష ఇంకా రకరకాల ఇతర ఫలాలనూ పండిస్తాడు. ఇందులో ఓ పెద్ద సూచన ఉంది, యోచన, చింతన చేసే వారి కొరకు.

12 - 13 ఆయన మీ మేలు కోసమే రేయింబవళ్ళను, సూర్యచంద్రుల్ని నియమాధీనం చేసిపెట్టాడు, తారలన్నీ కూడా ఆయన ఆజ్ఞ మేరకే నియమబద్ధమయి ఉన్నాయి. ఇందులో బుద్ధిని ఉపయోగించే వారి కొరకు ఎన్నో సూచనలున్నాయి. మీ కొరకు భువిలో ఎన్నెన్నో రంగురంగుల పదార్థాలను వేటినయితే ఆయన సృజించాడో, వాటిలోనూ గుణపాఠం గ్రహించే వారికి తప్పకుండా సూచనలున్నాయి.

14 ఆయనే కదా మీ కొరకు సముద్రాన్ని నియమబద్ధం చేసిపెట్టాడు, అలా మీరు అందులో నుంచి విశుద్ధమయిన తాజా మాంసాహారాన్ని గ్రహించి భుజించాలని, అందులో నుంచి మీరు ధరించే అలంకార వస్తువుల్ని వెలికి తీయాలనీను. మీరు గమనిస్తూనే ఉంటారు, ఓడ సముద్రపు ఛాతీని చీల్చుకుని పయనిస్తుంది. ఇదంతా, మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించాలని,[11] ఆయనకు కృతజ్ఞులవ్వాలనీను.

15 - 16 ఆయన భూమిపైన కొండల మేకులు పాతాడు, భూమండలం మిమ్మల్ని తీసుకుని దొరలి పోకుండా![12] ఆయన నదులను పారజేశాడు, ప్రకృతిసిద్ధమయిన మార్గాలు నిర్మించాడు,[13] ఆ విధంగా మీరు మార్గనిర్దేశన పొందాలని. ఆయన నేలపైన దారిచూపే చిహ్నాలు ఏర్పరిచాడు,[14] నక్షత్రాల ద్వారా కూడా జనులు సరయిన దారి కనుగొంటారు.[15]

11. అంటే ధర్మసమ్మతమయిన మార్గాల ద్వారా తమ ఉపాధిని సంపాదించేందుకు ప్రయత్నించండి.

12. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, భూతలాన పర్వతాల ఎత్తులు ఎంతో ప్రయోజనకరమయినవి. వీటివల్ల భూభ్రమణంలో, దాని వేగంలో క్రమబద్ధత ఏర్పడుతుంది. దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల పర్వతాల ఈ ప్రయోజనాన్ని ప్రస్ఫుటపరచి తెలుపడం జరిగింది. దీన్నిబట్టి, వాటి ఇతర ప్రయోజనాలు దీనికి లోబడే ఉంటాయని, అసలు ప్రయోజనం, భూచలనాన్ని అసంబద్ధతకు గురి కాకుండా క్రమబద్ధం (Ragulate) చేయడం అని మేము భావిస్తున్నాము.

13. అంటే నదీనదాలు, కాలువలతో ఏర్పడే మార్గాలన్న మాట. ఈ సహజసిద్ధమయిన మార్గాల ప్రాముఖ్యత ప్రత్యేకంగా పర్వత ప్రాంతాల్లో తెలియవస్తుంది. మైదానాల్లోనూ వాటి ప్రాముఖ్యం తక్కువేమీ కాదు.

14. అంటే దైవం భూమి మొత్తాన్ని సమానంగా నిర్మించలేదు. ప్రతి భూభాగాన్ని ప్రత్యేక గుర్తులు (Land Marks) పెట్టి ప్రత్యేకించాడు. దీనివల్ల ప్రయోజనాలనేకమున్నాయి. ఒక ప్రయోజనం, మనిషి తన మార్గాలు, గమ్యాలను ప్రత్యేకంగా గుర్తిస్తాడు. ఈ వర ప్రసాదం ప్రాముఖ్యత, ఎడారి ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు మనిషికి బోధపడుతుంది. అక్కడ ఇలాంటి ప్రత్యేక చిహ్నాలేవీ దాదాపుగా కానరావు. ఏ క్షణాననయినా మనిషి దారి తప్పే ప్రమాదముంటుంది. దీన్ని మించి సముద్ర యానంలోనూ ఈ గుర్తులు ఎంతటి మహత్తర వరప్రసాదాలో తెలిసివస్తుంది. అక్కడ మార్గచిహ్నాలన్నవి ఏ కోశానా ఉండవు. అయితే ఎడారుల్లోనూ, సముద్రాల్లోనూ అల్లాహ్ మానవ మార్గదర్శకత్వం కోసం ప్రకృతిసిద్ధమయిన ఏర్పాట్లు చేసిపెట్టాడు. అవి నక్షత్రాలు. అతి ప్రాచీన కాలం నుంచి కూడా మనిషి ప్రయాణంలో వీటిని చూస్తూ తన మార్గం కనుగొంటాడు.

ఇక్కడ దేవుని ఏకత్వం, ఆయన కారుణ్యం, ఆయన పోషకత్వాలకు సంబంధించిన నిదర్శనాల మధ్యన సూక్ష్మంగా దైవదౌత్యానికి సంబంధించిన నిదర్శనం కూడా చూపెట్టడం జరిగింది. ఈ వచనాలను చదువుతూ మనిషి మనస్సు తానయి దైవదౌత్యం వైపునకు మరలుతుంది. మీ భౌతిక జీవితంలో మీకు మార్గదర్శకత్వం కోసం ఇన్ని ఏర్పాట్లు చేసిన దేవుడు, మీ నైతిక జీవితం విషయంలో అలక్ష్యం చూపుతాడా? ఇందులో మీ మార్గదర్శకత్వం కోసం ఏ ఏర్పాటూ చేయకుండా వదలిపెడ తాడా? భౌతిక జీవితంలో దారితప్పడం వల్ల కలిగే ఎంత పెద్ద నష్టమయినా నైతిక జీవితంలో దారితప్పడం వల్ల కలిగే నష్టం కన్నా ఎన్నో రెట్లు స్వల్పమయినదే; అలాంటప్పుడు కరుణా మయుడైన ప్రభువు మన భౌతిక సఫలతను ఇంతగా కోరుకునే వాడు, పర్వతాల్లో మన కొరకు దారులు ఏర్పరిచేవాడు, మైదానాల్లో మార్గ చిహ్నాలు ఏర్పరిచేవాడు, ఎడారుల్లోనూ, సముద్రాల్లోనూ మనకు సరయిన దిశ తెలిపేందుకు ఆకాశాల్లో దీపాలు వెలిగించేవాడు – ఆయన పట్ల అనుమానం దేనికీ? ఆయన మన నైతిక సాఫల్యం కొరకు ఏ మార్గమూ ఏర్పరచి ఉండడని, ఆ మార్గాన్ని విశదపరచడానికి ఏ చిహ్నాలూ నిర్దేశించి ఉండడని, దాన్ని విస్పష్టపరచడానికి ఏ ప్రకాశమానమయిన దీపాన్నీ వెలిగించి ఉండడని శంకించడం దేనికి?

15. ఇంత వరకు అంతరిక్షంలోనూ, అంతరంగంలోనూ ఉన్న అనేక చిహ్నాలను నిరంతరంగా వివరించినదాని ఉద్దేశ్యం ఒక విషయాన్ని ప్రబుద్ధం చేయడం: మానవుడు తన ఉనికి మొదలుగా భూమ్యాకాశాల్లోని మూలమూలల వరకు ఎటు కన్నెత్తి చూసినా ప్రతిదీ దైవప్రవక్త తెలిపే విషయాలనే ధ్రువీకరిస్తోంది. ఎక్కడా బహుదైవారాధనకు సంబంధించిన– దానికి తోడుగా నాస్తికత్వా నికి సంబంధించిన – భావనల్ని బలపరిచే ఏ ఒక్క నిదర్శనమూ కానరాదు. ఒక అల్పమయిన బొట్టుతో మాట్లాడే, నడిచే, వాదించే ప్రమాణాలు చూపే మనిషిని చేసి నిలబెట్టడం; మానవుని అవసరాలకు ఖచ్చితంగా తగినట్టుగా ఎన్నో జంతువుల్ని పుట్టించడం, వాటి రోమాలు, చర్మాలు, నెత్తురు, పాలు, మాంసం, మూపురం అన్నింటిలోనూ మానవ ప్రకృతిలోని అనేక ఆవశ్యకతలకు, చివరికి అతని రసజ్ఞత తృప్తి కోసం కూడా అవసరమయిన అనేక అంశాలున్నాయి. ఆకాశాన్నుండి వర్షం కురియడం, నేలపై రకరకాల పండ్లు, ధాన్యాలు, మేతల కోసం పచ్చికలు, వృక్షరాశి, దాని అనేక విభాగాలు పరస్పరం సమన్వయంతో వ్యవహరిస్తూ ఉండటం, అవన్నీ మానవ సహజ అవసరాలకు తగినట్టుగా రూపొందడం; నియమబద్ధంగా రేయింబవళ్ళ రాకపోకలు, సూర్య, చంద్ర నక్షత్రాది గ్రహ ఉపగ్రహాల క్రమానుగత భ్రమణం, భూ ఉత్పాదనలతో, మానవ ఔచిత్యాలతో వాటి ప్రగాఢ సంబంధం; భువిలో సముద్రాల ఉనికి, వాటితో మానవుని భౌతిక, రసప్రధానమయిన వాంఛల

أَفَمَن يَخْلُقُ كَمَن لَّا يَخْلُقُ ۗ أَفَلَا تَذَكَّرُونَ ﴿١٧﴾ وَإِن تَعُدُّوا نِعْمَةَ اللَّهِ
لَا تُحْصُوهَا ۗ إِنَّ اللَّهَ لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٨﴾ وَاللَّهُ يَعْلَمُ مَا تُسِرُّونَ وَمَا تُعْلِنُونَ ﴿١٩﴾

17 - 19 మరయితే సృష్టించేవాడున్నూ ఏమీ సృష్టించని వారున్నూ ఉభయులూ సమానమేనా?[16] మీరు స్పృహలోకిరారా? మీరు అల్లాహ్ వరప్రసాదాలను లెక్కించదలచుకుంటే లెక్కించనేలేరు, వాస్తవానికి ఆయన ఎంతో మన్నించేవాడు, మరెంతో కరుణించేవాడున్నూ.[17] నిజానికి అల్లాహ్ మీరు గుప్తపరిచే వాటినీ ఎరిగినవాడే, వ్యక్తపరిచేవాటినీ ఎరిగినవాడే.[18]

సమాధానం; నీరు కొన్ని ప్రత్యేక నియమాలకు కట్టుబడి ఉండటం, దాని ప్రయోజనాలు – మానవుడు సముద్రంలాంటి ప్రమాదకర సృష్టిని చీల్చుకుంటూ తన ఓడలను నడుపుకుంటూ ఒక దేశం నుండి మరో దేశానికి ప్రయాణించడం, వ్యాపారం చేస్తూ తిరుగుతూ ఉండటం; ధరిత్రి రొమ్ముపైన పర్వతాల ఎత్తులు, మానవుని ఉనికికి వాటి ప్రయోజనాలు; భూతల నిర్మాణం మొదలుకుని ఆకాశపు అత్యున్నత వాతావరణం వరకు అంతటా అసంఖ్యాక సంకేతాలు, ప్రత్యేక చిహ్నాలు విస్తరించి ఇలా అవి మానవునికి ప్రయోజనకరంగా మారడం– ఇవన్నీ స్పష్టంగా సాక్ష్యమిస్తున్నాయి. ఈ పథకాన్ని రచించింది ఒకే అస్తిత్వం అని, తన పథకం ప్రకారం ఇదంతా రూపకల్పన చేసిందీ ఆ అస్తిత్వమేనని, ఈ రూపకల్పన ప్రకారం అంతా సృష్టించిందీ ఆయనే అని, ఆయనే అనునిత్యం ప్రపంచంలో సరిక్రొత్త వస్తువుల్ని సృజిస్తూ ఉనికిలోకి తీసుకువస్తున్నాడని, అలా మొత్తం మీద ఆ మూల పథకంలోనూ దాని వ్యవస్థలోనూ ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూస్తున్నాడని, ఆయనే భూమ్యాకాశాల పర్యంతమూ ఈ మహోన్నత కర్మాగారాన్ని నడిపిస్తున్నాడని ఇదంతా ఎలుగెత్తి సాక్ష్యమిస్తోంది. ఇదంతా ఒక యాదృచ్ఛిక సంఘటన అని ఒక బుద్ధిహీనుడు లేదా మంకుపట్టు గలవాడు తప్ప ఎవరనగలడు? లేదా ఈ పరిపూర్ణ సుసంఘటిత, సముచిత, అన్యోన్యానుకూల విశ్వంలోని విభిన్న కార్యకలాపాలు లేదా విభిన్న విభాగాలు విభిన్న దేవుళ్ళు పుట్టించినవనో, విభిన్న దేవుళ్ళ నిర్వహణలో ఉన్నాయనో ఎవరు చెప్పగలడు!

16. అంటే, మీరు దీన్ని ఒప్పుకున్నట్లు (నిజానికి మక్కా తిరస్కారులూ ఒప్పుకున్నట్లు, ప్రపంచంలోని ఇతర బహుదైవారాధకులు సయితం ఒప్పుకున్నట్లు) దేవుడే సృష్టికర్త అయితే, మీరు సహవర్తులుగా పరిగణించే వారు ఎవ్వరూ దేన్నీ సృష్టించ లేదని అంగీకరించినట్లయితే సృష్టికర్త సృష్టించిన ఈ వ్యవస్థలో సృష్టికర్తలు కాని వారి స్థానం సృష్టికర్తకు సమానమయినదో లేదా మరేవిధంగానయినా ఆయనకు పోలినదో కావడం ఎలా సాధ్యం? సృష్టికర్తకు, తాను సృష్టించిన విశ్వంలో ఉన్న అధికారాలే సృష్టికర్తలుకాని వాటికీ ఎలా ప్రాప్తిస్తాయి? తన సృష్టిరాశి పట్ల సృష్టికర్తకు ప్రాప్తమయిన హక్కులు సృష్టికర్తలుకాని వాటికి ఎలా లభిస్తాయి? సృష్టికర్త గుణగణాలు, సృష్టికర్తకాని వాటి గుణ గణాలు ఒకటే కాగలవని ఎలా అంగీకరించడం? లేదా వారు ఒకే రాశికి చెందిన వారవడం, వారి మధ్య తండ్రీకొడుకుల సంబంధం నెలకొనడం కూడా సాధ్యమా?

17. వాక్యంలో మొదటి భాగానికీ చివరి భాగానికీ మధ్యన ప్రస్తావించని ఓ గాధనే చెప్పకుండా వదలివేయడం జరిగింది. అది ఎంతో ప్రస్ఫుటమయింది, దాన్ని వివరించే అవసరం కూడా లేదు. ఆ గాధ దిశలో కేవలం సూక్ష్మమయిన సంకేతం చాలు. అల్లాహ్ అందజేసిన అపారమయిన మహోపకారాల ప్రస్తావన తరువాత వెంటనే ఆయన క్షమాగుణాన్ని కరుణ విధానాన్ని ప్రస్తావించడమే చాలు. దీన్నిబట్టే తెలిసిపోతుంది, ఏ మానవుని రోమరోమమూ అల్లాహ్ చేసిన మేళ్ళకు బందీ అయి ఉందో ఆ మానవుడు తన మహోపకారి అనుగ్రహించిన వరప్రసాదాలకు బదులుగా ఎలాంటి నమ్మకద్రోహంతో, విశ్వాసఘాతుకంతో, విద్రోహవైఖరితో, తలబిరుసుతనంతో వ్యవహరిస్తున్నాడో బోధపడుతుంది. పైగా ఆ మహోపకారి ఎలాంటి కరుణా మయుడు, ఎంతటి సహనశీలుడు– ఇన్ని చేష్టల తరువాత కూడా ఆయన ఏళ్ళ తరబడి ఒక నమ్మక ద్రోహికి, శతాబ్దాల తరబడి ఒక విద్రోహ జాతికి తన వరప్రసాదాలను బహూకరిస్తూ

وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَا يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۝٢٠

اَمْوَاتٌ غَيْرُ اَحْيَآءٍ ۚ وَمَا يَشْعُرُوْنَ ۙ اَيَّانَ يُبْعَثُوْنَ ۝٢١ اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ ع

فَالَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ قُلُوْبُهُمْ مُّنْكِرَةٌ وَّهُمْ مُّسْتَكْبِرُوْنَ ۝٢٢ لَا

جَرَمَ اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا يُسِرُّوْنَ وَمَا يُعْلِنُوْنَ ۭ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْتَكْبِرِيْنَ ۝٢٣

20 – 21 అల్లాహ్‌ను కాదని జనం మొరపెట్టుకునే ఇతర శక్తులు, అవి ఏ ఒక్క వస్తువునూ సృష్టించలేవు, నిజానికి అవే స్వయంగా సృష్టితాలు; మృతి చెందినవి, సజీవమయినవి కావు. వాటికీ ఏ మాత్రం తెలియదు, వాటిని ఎప్పుడు (తిరిగి ప్రాణంపోసి) లేపడం జరుగుతుందో.[19] ع 2

22 – 23 మీ దైవం కేవలం ఒకే ఒక్క దైవం. కాని ఎవరయితే పరలోకాన్ని విశ్వసించరో వారి హృదయాలలో తిరస్కారం పాదుకుపోయింది, వారు అహంకారంలో మునిగిపోయారు.[20] అల్లాహ్ నిశ్చయంగా వీరందరి చేష్టల్నీ ఎరిగినవాడే, వారు దాచే వాటినీ బయటపెట్టే వాటిని కూడా; ఆయన అహంకారంతో విర్రవీగే వారిని సుతరామూ ఇష్టపడడు.

ఉంటాడు. సృష్టికర్త ఉనికినే బహిరంగంగా తిరస్కరించిన వారూ ఇక్కడ ఉన్నారు, అయినప్పటికీ వరప్రసాదాలను సమృద్ధిగా పొందుతూ ఉంటారు. సృష్టికర్త ఉనికిలోను, గుణగణాల్లోను, అధికారాల్లోను, హక్కుల్లోను, అన్నింటా సృష్టికర్తకాని అస్తిత్వాలను ఆయనకు సహవర్తులుగా భావిస్తూ ఉంటారు. దాత ప్రసాదించిన వరాలకుగాను, దాతలుకాని వారికి కృతజ్ఞతలు అర్పించుకుంటూ ఉంటారు; అయినా వరప్రదాత వరప్రదానాన్ని విరమించుకోడు. సృష్టికర్తను సృష్టికర్తగా, వరప్రదాతను దాతగా అంగీకరించి నప్పటికీ ఆయనకెదురు తిరిగి తలబిరుసుతనానికి, అవిధేయతకు ఒడిగట్టడమే తమ విధానంగా, ఆయన అనుసరణ నుండి స్వేచ్ఛగా వ్యవహరించడమే తమ పంథాగా చేసుకున్న వారూ ఇక్కడ ఉన్నారు; అయినా జీవితాంతం ఆయన అందజేసే అసంఖ్యాకమయిన మేళ్ళు క్రమంతప్పక వారికి ప్రాప్తమవుతూనే ఉంటాయి.

18. అంటే, దైవతిరస్కారం, బహుదైవారాధన, పాపక్రియలు ఎన్నింటికి పాల్పడినప్పటికీ దైవవరప్రసాదాల పరంపర ఆగక పోవడాన్ని బట్టి బుద్ధిహీనుడెవడయినా, మనుషుల ఈ చేష్టల సమాచారం దైవానికి అందలేదని అనుకుంటే అది పొరపాటు; ఇది గుడ్డివాని పంపకమో, అపాత్ర దానమో కాదు, ఏదో ఏమరుపాటుగా జరుగుతోందని భావించడానికి. ఇది సహన శీలత, చూపోపు వల్లనే జరుగుతోంది. అపరాధుల నిక్షిప్త రహస్యాలను, మనసులోని నిగూఢ సంకల్పాలను ఎరిగినప్పటికీ ఇదంతా ప్రసాదించబడుతోంది. ఈ అమితమయిన అనుగ్రహ శీలత, ఉన్నత హృదయవిశాలత, అంతా కేవలం నిఖిల జగతి స్వామికే శోభిస్తుంది.

19. ఈ పదాలు స్పష్టంగా చెబుతున్నాయి, ఇక్కడ ఏ కాల్పనిక దైవాలను ఖండించడం జరుగుతోందో అవి దైవదూతలో, జిన్నులో, షైతానులో, కొయ్యతో లేదా శిలలతో చేసిన విగ్రహాలో కావని, గోరీలలోని వారని. దైవదూతలయినా, జిన్నులయినా సజీవులయినవారు. వారికి 'మృతి చెందినవి, సజీవమయినవి కావు' అనే పదాలు వర్తించవు. కొయ్య లేదా శిలల విగ్రహాల విషయంలో మరణానంతర జీవితం ప్రశ్నే ఉత్పన్నం కాదు, అందువల్ల 'వాటికీ ఏమాత్రం తెలియదు, వాటిని (తిరిగి ప్రాణం పోసి) ఎప్పుడు లేపబడుతుందో' అనే పదాలు వారు కూడా చర్చలో లేరని తేల్చివేస్తాయి. పోతే మిగిలింది, ఈ ఆయత్‌లోని 'అల్లాహ్‌ను కాదని జనం మొరపెట్టుకునే ఇతర శక్తులు' అనే పదాలు వర్తించేది కేవలం దైవప్రవక్తలు, దైవ సన్నిహిత వలీలు, షహీదులు, సజ్జనులు, ఇతర అసాధారణ మానవులకే. వీరిని

وَإِذَا قِيلَ لَهُمْ مَاذَآ أَنزَلَ رَبُّكُمْ ۙ قَالُوٓا۟ أَسَٰطِيرُ ٱلْأَوَّلِينَ ﴿٢٤﴾ لِيَحْمِلُوٓا۟ أَوْزَارَهُمْ
كَامِلَةً يَوْمَ ٱلْقِيَٰمَةِ ۙ وَمِنْ أَوْزَارِ ٱلَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ أَلَا سَآءَ مَا يَزِرُونَ ﴿٢٥﴾ ع

24 - 29 ఎవరయినా[21] వారిని, మీ ప్రభువు అవతరింపజేసినది ఏమిటదీ? అని ఎప్పుడయినా అడిగినప్పుడు "అదేనండీ, అంతా పాతకాలపు జిడ్డు కథలు"[22] అని అంటారు. ఈ మాటలు పలికి వారు తద్వారా, ప్రళయ దినాన తమ బరువులన్నీ మోస్తూ, వాటితోపాటు, తాము అజ్ఞానం మూలంగా దారి తప్పిస్తున్న జనుల బరువులూ కొన్ని ప్రోగుచేసుకోవాలని చూస్తున్నారు. చూడండి, ఎంతటి కఠినమయిన బాధ్యత వీరు తమ నెత్తిన వేసుకుంటున్నారో! ع 3

అతిశయ భక్తితో భక్తులు దాతలని, ఆపద్బాంధవులు, మొరలాలకించేవారని, గరీబ్ నవాజ్‌లని (పేదల పెన్నిధులని), గంజ్ బఖ్ష్‌లని (భక్తజనాశ్రయులని), నిధుల ప్రదాతలని, ఇంకా ఏవేవో అనుకుని తమ అసవరాల నిమిత్తం పిలుస్తూ ఉంటారు. వీరిని ఉద్దేశించి ఇక్కడ ప్రస్తావించబడింది. దీనికి అరేబియాలో ఇలాంటి ఆరాధ్యులు లేరని ఎవరయినా అంటే, ఇది అజ్ఞాన కాలపు అరేబియా చరిత్రను గురించి ఎరుకలేమికి నిదర్శనమని మాత్రమే అనగలము. అరేబియాలోని అసంఖ్యాక తెగలు, రబీఅ, కల్బ్, తగ్‌లిబ్, కుజాఅ, కినాన, హర్స్, కఅబ్, కిన్దా మొదలయిన వాటిలో అత్యధికంగా క్రైస్తవులు, యూదులూ ఉండేవారు. ఈ రెండు మతాలు, ప్రవక్తల్ని, వలీలను, షహీదుల్ని పూజించడంతో మాచెడ్డగా కలుషితమయిపోయాయి. పైగా అరేబియా ముష్రికులు (బహుదైవారాధకులు) అత్యధికంగా కాకపోయినా చాలా మటుకు పూజించేది గతించిన మానవులనే. వారిని, వారి తరువాతి సంతతి వారు దైవాలుగా చేసుకున్నారు. హదీసు గ్రంథం బుఖారిలో ఇబ్ను అబ్బాస్ (ర) ఉల్లేఖనం ఒకటుంది; అందులో వద్ద, సువా, యగూస్, యఊక్, నస్ర్ పేర్లున్నాయి. ఇవన్నీ గతించిన సజ్జనులయిన వారి పేర్లు. తరువాతి వారు వారి విగ్రహాలు చేసుకున్నారు. హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖనం ప్రకారం, ఇసాఫ్, నాయిల ఇద్దరూ మానవులే. ఇలాగే లాత్, మనాత్, ఉజ్జాలకు సంబంధించిన ఉల్లేఖనాలూ ఉన్నాయి. బహుదైవారాధకుల ఒక నమ్మకం కూడా ఉల్లేఖనాల్లో ప్రస్తావించబడింది; దాని ప్రకారం, లాత్, ఉజ్జాలను అల్లాహ్ ప్రేమపాత్రులుగా భావించేవారని, తన ప్రేమ కారణంగా అల్లాహ్ చలికాలం లాత్ దగ్గర, వేసవి ఉజ్జా దగ్గర గడిపేవాడని వారు నమ్మేవారు. **సుబహానహూ వ తఆలా అమ్మాయసిఫూన్**– దేవుడు పరమ పరిశుద్ధుడు, వీరు కల్పించే వాటికన్నింటికీ అతీతుడు ఉన్నతుడు !

20. అంటే, పరలోక తిరస్కారం వారిని ఎంతో బాధ్యతారహితులుగా, జీవితం పట్ల ఎలాంటి చింతలేనివారిగా, ప్రపంచ భోగభాగ్యాల్లో మత్తుగొన్న వారుగా రూపొందిస్తుంది. దాని మీదట మరే సత్యాన్నయినా సరే తిరస్కరించడానికి వారిలో భయం మిగులదు; ఆ తరువాత ఏ వాస్తవికతకూ వారి హృదయాలలో విలువ లేకుండాపోతుంది; ఏ నైతిక నియమాన్నీ వారు సహించడానికి సిద్ధంగా ఉండరు; తాము అనుసరిస్తున్న పంథా సత్యమేనా కాదా అన్న సత్యనిర్ధారణ కూడా వారికి అవసరమే ఉండదు.

21. ఇక్కడి నుండి ప్రసంగ దిశ మరో వైపునకు మరలుతుంది. ప్రవక్త మహనీయుల(స) సందేశానికి వ్యతిరేకంగా మక్కా తిరస్కారులు చేసే దౌష్ట్యాలు, ప్రవక్తకు వ్యతిరేకంగా చేసే వాదనలు, విశ్వసించకపోవడానికి కల్పిస్తున్న సాకులు, కారణాలు, ప్రవక్త మీద చేస్తున్న అభ్యంతరాల దాడులు– వీటిలో ఒక్కొక్కదాన్ని ప్రస్తావించి వాటికి హేతువును బోధపరచడం, అవసరమయితే మందలించడం, హితవుగరపడం జరుగుతోంది.

22. ప్రవక్త మహనీయులు (స) అందజేసే సందేశ కిరణాలు చుట్టుప్రక్కల ప్రాంతాలకు ప్రసరించినప్పుడు, మక్కావాసులు ఎక్కడికి వెళ్ళినా వారిని జనం అడిగే వారు– మీ నగరంలో

قَدْ مَكَرَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَاَتَى اللّٰهُ بُنْيَانَهُمْ مِّنَ الْقَوَاعِدِ فَخَرَّ عَلَيْهِمُ السَّقْفُ مِنْ
فَوْقِهِمْ وَ اَتٰىهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُوْنَ ﴿٢٦﴾ ثُمَّ يَوْمَ الْقِيٰمَةِ يُخْزِيْهِمْ وَيَقُوْلُ
اَيْنَ شُرَكَآءِيَ الَّذِيْنَ كُنْتُمْ تُشَآقُّوْنَ فِيْهِمْ ؕ قَالَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اِنَّ
الْخِزْيَ الْيَوْمَ وَالسُّوْٓءَ عَلَى الْكٰفِرِيْنَ ﴿٢٧﴾ الَّذِيْنَ تَتَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيْٓ
اَنْفُسِهِمْ ۠ فَاَلْقَوُا السَّلَمَ مَا كُنَّا نَعْمَلُ مِنْ سُوْٓءٍ ؕ بَلٰٓى اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿٢٨﴾ فَادْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ؕ فَلَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِيْنَ ﴿٢٩﴾

వీరికి పూర్వం కూడా చాలా మంది (సత్యాన్ని కించపరచడానికి) ఇలాంటి కుయుక్తులే పన్నారు. అయితే గమనించండి, అల్లాహ్ వారి వంచనా సదనాలను పునాదులతో పెకిలించివేశాడు, దాని కప్పు పైనుంచి కూలి వారి నెత్తిన పడింది, వారికి మూడిన ముప్పు వారు ఏ మాత్రం ఊహించనయినా ఊహించని దిశ నుండి వచ్చిపడింది. పోతే, ప్రళయ దినాన అల్లాహ్ వారిని హీనంగా పరాభవంపాలు చేస్తాడు, వారికి చెబుతాడు, "చెప్పండి, ఎక్కడున్నారు ఆ నా సహవర్తులు, వారి కొరకు మీరు (సత్యప్రియులతో) జగడా లాడుతూ ఉండే వారే?" అని – ఎవరికయితే[23] ప్రపంచంలో జ్ఞానం సంప్రాప్తమయి ఉండేదో వారు ఇలా అంటారు, "నేడు అవమానం, దౌర్భాగ్యాలే తిరస్కారుల ప్రాప్తి." అవును,[24] ఆ తిరస్కారులకే – వారు స్వయంగా తమకు తాము అన్యాయం చేసుకుంటూ దైవదూతలకు పట్టుబడినప్పుడు,[25] (తలబిరుసు తనం వీడి) వెంటనే లొంగిపోయి అంటారు, "మేమయితే ఎటువంటి తప్పిదమూ చేయడం లేదు" అని. దైవదూతలు సమాధానంగా ఇలా పలుకుతారు, "ఏమిటీ, ఏమీ చేయకపోవడం ఏమిటీ! అల్లాహ్‌కు మీ చేష్టలను గురించి అంతా తెలుసు. ఇక వెళ్ళండి, నరక ద్వారాలలోకి దూరండి; అక్కడే మీరు సదా ఉండిపోవలసి ఉంది"[26] అని అంటారు. మరి యదార్థంగా మా చెడ్డ నివాస స్థలమది పొగరుమోతులకు.

ప్రవక్తగా ప్రభవించిన మహనీయుడు ఉపదేశించే బోధనలేమిటీ? ఖుర్ఆన్ ఎటువంటి గ్రంథం? దానిలోని విషయాల వివరాలేమిటీ? ఇత్యాది ప్రశ్నలు ప్రజలు వేసేవారు. ఇటువంటి ప్రశ్నలకు మక్కా తిరస్కారులు, తాము జవాబుగా చెప్పే మాటల వల్ల ఎల్లప్పుడూ ప్రశ్నించేవారి మనస్సులో ప్రవక్త మహనీయుల (స)ను గురించి, ఆయన అందజేసే గ్రంథం గురించి ఏదో ఒక అనుమానం తిష్ఠవేసుకునేలా లేదా కనీసం వారికి ఆయన పట్ల, ఆయన దైవదౌత్యం పట్ల ఎలాంటి ఆసక్తి మిగులకుండా ఉండేలా ప్రయత్నించేవారు.

23. దీని మునుపటి వాక్యం, ఈ వాక్యం, రెంటికీ మధ్యన ఒక సూక్ష్మమయిన శూన్యముంది. దాన్ని శ్రోతల బుద్ధి స్వయంగా కాస్త ఆలోచించి ఇట్టే పూర్తిచేయగలదు. దీని వివరణ ఏమిటంటే, పరమ ప్రభువు అల్లాహ్ ఈ ప్రశ్న అడగ్గానే హష్ర్ మైదానం అంతటా నిశ్శబ్దం ఆవరిస్తుంది. తిరస్కారులు, బహుదైవారాధకుల నోళ్ళు మూతబడతాయి. వారికి ఈ ప్రశ్నకు సమాధానం తెలియదు. అందువల్ల వారు బిత్తరపోతారు. అప్పుడు జ్ఞానులయిన వారి మధ్య ఈ చర్చ జరుగుతుంది.

24. ఈ వాక్యం, జ్ఞానులయిన వారి మాటపైన అదనంగా

అల్లాహ్ స్వయంగానే వివరణగా సెలవిస్తున్నాడు. దీన్ని కూడా జ్ఞానులయిన వారి మాటగా అనుకున్న వ్యాఖ్యాతలు, దీనికి సుదూర నిదర్శనాలు, భాష్యాలు చెప్పడానికి యత్నించారు, అప్పటికీ దాన్ని పూర్తిగా వివరించలేకపోయారు.

25. అంటే, మరణ సమయాన దైవదూతలు వారి ఆత్మలను వారి శరీరాల నుండి తీసి స్వాధీనపరుచుకున్నప్పుడు అన్నమాట.

26. ఈ ఆయత్‌లోను, దీని తరువాతి ఆయత్‌లోను ప్రాణాలు అధీనపరచుకున్న తరువాత భయభక్తులు కలవారికీ దైవదూతలకూ మధ్య సంభాషణను ప్రస్తావించడం జరిగింది. ఇందులో సమాధి వ్యవస్థలో శిక్ష, సద్ఫలితాలు ప్రాప్తిస్తాయనడానికి విశదమయిన నిరూపణ, ఆధారాలు ఉన్నాయి. దివ్యఖుర్ఆన్‌లోని అనేక ఆయత్‌లలో ఈ ఆధారాలున్నాయి. ప్రస్తుత ఆయత్‌లు కూడా ఆ కోవకు చెందినవే. హదీసుల్లో సమాధి (కబ్ర్) అనే పదం దాని అనువర్తన భావంలో ప్రయోగించబడింది. అసలు అది 'బర్జఖ్' వ్యవస్థకు మారుగా ప్రయోగించిన పదం. దీని ఉద్దేశ్యం, మృత్యువుకు సంబంధించిన చివరి ఎక్కిళ్ళ తరువాత, మరణానంతర పునరుత్థానపు తొలి కుదుపు వరకు మానవ ఆత్మలు ఉండే వ్యవస్థ అన్నది. హదీసు తిరస్కారులు ఈ వ్యవస్థ అసలు కేవలం శూన్య వ్యవస్థ అని పట్టుపట్టి మరీ వాదిస్తారు. ఈ వ్యవస్థలో అనుభూతులు, చేతన ఉండవని, ఎటువంటి శిక్ష అయినా పుణ్యఫలమయినా లభించవని వాదిస్తారు. కాని ఇక్కడ ప్రస్తావించిన విషయాన్ని బట్టి చూస్తే తిరస్కారుల ఆత్మలు దైవదూతల స్వాధీనమయినప్పుడు అవి మరణానికి ఆవలి ఒడ్డున పరిస్థితుల్ని గమనిస్తాయి. వాటిని తాము ఆశించిన దానికి భిన్నంగా కనుగొనగానే అవి బాగా ఆందోళన చెందుతాయి. వెంటనే ఒక సలామ్ కొట్టి, తాము ఎటువంటి చెడు కార్యానికీ పాల్పడలేదని దైవదూతలకు నమ్మింపజూస్తాయి. బదులుగా దైవదూతలు వాటిని గద్దించి నరకంలో పడిపోయే వార్తను ముందస్తుగానే తెలియజేస్తారు. మరో వైపున ధర్మనిష్ఠాపరులయిన వారి ఆత్మల్ని అధీనపరుచుకునేటప్పుడు దైవదూతలు వాటికి సలాములు చెప్పుకుంటారు. స్వర్గం ప్రాప్తించే శుభవార్తను ముందస్తుగా తెలియజేస్తారు. 'బర్జఖ్'లో జీవితం, అనుభూతులు, చేతన, శిక్ష, పుణ్యఫలాలకు సంబంధించిన ఆధారం ఇంతకన్నా బలమయినది స్పష్టమయినది మరొకటి అవసరమా? దాదాపు ఇలాంటి చర్చనే నిసా సూరా, 97వ ఆయత్‌లోనూ వచ్చింది. అక్కడ హిజ్రత్ చెయ్యని (వలస వెళ్ళని) ముస్లిముల ఆత్మ స్వాధీనత, ఆ తరువాత దైవదూతల సంభాషణ ప్రస్తావనకు వచ్చింది. వీటన్నింటికన్నా బర్జఖ్ శిక్షకు సంబంధించిన విశదీకరణ మూ'మిన్ సూరా 45,46వ ఆయత్‌లలో ఉంది. అక్కడ పరమ ప్రభువు అల్లాహ్ ఫిర్‌ఔన్, ఫిర్‌ఔన్ అనుయాయుల్ని గురించి చెబుతూ, "ఒక కఠిన శిక్ష వారిని చుట్టుముట్టి ఉంది. ఉదయం, సాయంత్రం వారిని మంటలకెదురుగా నిలబెట్టడం జరుగుతుంది. పిదప కియామత్ ఘడియ వచ్చినప్పుడు, ఫిర్‌ఔన్ అనుయాయుల్ని తీవ్రతరమయిన శిక్షలో పడవేయండని ఆదేశమవుతుంది."

వాస్తవానికి ఖుర్ఆన్, హదీసులు రెంటి ద్వారాను మృత్యువు, ప్రళయం, రెంటి మధ్య స్థితిని గురించి ఒకే చిత్రం కనిపిస్తుంది. అది : మరణం అన్నది కేవలం శరీరం నుండి ఆత్మ వేరవడాన్ని అంటారు. పూర్తిగా 'శూన్యం'లోకి వెళ్ళిపోవడాన్ని కాదు. శరీరం నుండి వేర్పడిన తరువాత ఆత్మ ఉనికిని కోల్పోదు. ప్రపంచ జీవితంలోని అనుభవాలు, మానసిక, నైతిక సాధనాల వల్ల ఏర్పడిన సంపూర్ణ వ్యక్తిత్వంతోపాటు అది సజీవమయి ఉంటుంది. ఈ స్థితిలో ఆత్మకు చేతన, అనుభూతులు, పరిశీలన, అనుభవాల స్థితి స్వప్నానికి పోలినదయి ఉంటుంది. ఒక అపరాధి ఆత్మని దైవదూతలు ప్రశ్నించడం, అది శిక్షకు, యాతనకు గురవడం, నరకం ముందు తీసుకుపోవటం – అంతా ఒక హత్యానేరస్థుడి స్థితిని పోలి ఉంటుంది. ఉరి శిక్షకు ఒక రోజు ముందు ఒక భయంకరమయిన కలగా అతనికి సంభవించే స్థితిలాంటిది. అలాగే ఒక పరిశుద్ధ ఆత్మకు లభించే స్వాగతం, అది స్వర్గశుభ వార్తను వినడం, అది స్వర్గవాయువులు, సౌరభాలు అనుభవించడం అంతా ఒక ఉత్తమ ఉద్యోగి కనే రంగుల కలలా ఉంటుంది. అతను తన సద్‌సేవల ఫలితంగా అధికారిక పిలుపుపై హెడ్‌క్వార్టర్స్‌లో హాజరవుతాడు; సమావేశానికి నిర్ణయమయిన తేదీకి ఒక రోజు ముందు దొరకబోయే బహుమానాల ఆశలతో నిండిన ఒక సుందర స్వప్నం చూస్తూ ఉంటాడు. ఈ కల రెండవ శంఖారావంతో చెదిరిపోతుంది. ఒక్కసారిగా 'హష్ర్' (పునరుత్థాన) మైదానంలో తమ్ముతాము శరీరమూ ఆత్మలతో సజీవంగా చూసిన అపరాధులు ఆశ్చర్యచకితులయి, "అరె మమ్మల్ని మా పడక

وَقِيلَ لِلَّذِينَ اتَّقَوْا مَاذَآ أَنزَلَ رَبُّكُمْ ۚ قَالُوا خَيْرًا ۗ لِّلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا
حَسَنَةٌ ۚ وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ ۚ وَلَنِعْمَ دَارُ الْمُتَّقِينَ ﴿٣٠﴾ جَنَّاتُ عَدْنٍ يَدْخُلُونَهَا
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ لَهُمْ فِيهَا مَا يَشَاءُونَ ۚ كَذَٰلِكَ يَجْزِي اللَّهُ الْمُتَّقِينَ ﴿٣١﴾ الَّذِينَ
تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ طَيِّبِينَ ۙ يَقُولُونَ سَلَامٌ عَلَيْكُمُ ادْخُلُوا الْجَنَّةَ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٢﴾

30 - 32 మరో వైపున దైవభక్తులయిన జనుల్ని, మీ ప్రభువు వద్ద నుంచి అవతరించినది ఏమిటదీ? అని ప్రశ్నిస్తే వారు, "ఉత్కృష్టమయినదే అవతరించింది"[27] అని బదులిస్తారు. ఇలాంటి సదాచార సంపన్నులయిన వారికి ఇహలోకంలోనూ శుభమే కలుగుతుంది, పరలోక నివాసమయితే తప్పనిసరిగా వారికి శుభప్రదంగానే పరిణమిస్తుంది. నిష్ఠాపరులయిన వారి నివేశనాస్థలం ఎంతో శ్రేష్ఠమయినది, చిరకాలం బస చేయడానికి వారు ప్రవేశించే స్వర్గవనాలు, దిగువన సెలయేరులు ప్రవహిస్తూ ఉంటాయి, సర్వమూ అక్కడ సరిగ్గా వారి కోరిక కనుగుణంగానే ఉంటుంది.[28] ఈ ప్రతిఫలాన్నిస్తాడు అల్లాహ్ భయభక్తులు గల వారికి; ఆ భయభక్తులు గల వారికి- వారి ఆత్మల్ని పవిత్రతాస్థితిలో వశపరచు కుంటున్నప్పుడు దైవదూతలు అంటారు, "శాంతి కలుగుగాక మీకు, ప్రవేశించండి స్వర్గంలోకి, మీ ఆచరణలకు ప్రతిఫలంగా."

గది నుండి ఎత్తుకు వచ్చిందెవరు?" అని అంటారు (యాసీన్ : 52). కాని విశ్వసించిన వారు, ఎంతో సంతృప్తితో, "ఇది కృపాకరుడయిన ప్రభువు చేసిన వాగ్దాన ఫలం, ప్రవక్తలు చెప్పినదంతా నిజమే" అని అంటారు (యాసీన్ : 52). అపరాధులు అప్పటికప్పుడు అనుకునేది, తాము తమ పడక గదిలో (వారు మరణిస్తూ అసువులు బాసిన చోట) బహుశా ఒక గంట సేపు పడుకుని ఉంటారని. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ సంఘటన వల్ల కళ్ళు తెరచుకోగానే పరుగెత్తుకు పోతున్నట్లు అనుభూతి చెందుతారు. కాని విశ్వసించిన వారు పరిపూర్ణమయిన హృదయ స్థయిర్యంతో ఇలా అంటారు, "అల్లాహ్ గ్రంథప్రకారమయితే మీరు పునరుత్థాన దినం వరకు పడి ఉన్నారు. ఇదే ఆ పునరుత్థాన దినం; కాని మీరు ఎరుగరు." (అర్‌రూమ్:56)

27. అంటే, మక్కా వెలుపలి జనులు, దైవప్రవక్త (స)ను గురించి, ఆయన అందజేసే బోధనలను గురించి దైవానికి భయపడే నిజాయితీపరులయిన వారిని ప్రశ్నించినప్పుడు వారి సమాధానం అబద్ధాలు పలికే నీతిలేని తిరస్కారుల సమాధానానికి పూర్తిగా భిన్నంగా ఉండేది. వారు అబద్ధపు ప్రచారం చేయరు. వారు జనాన్ని దారి తప్పించడానికి, అపార్థాలలో పడవేయడానికి ప్రయత్నించరు. వారు ప్రవక్త(స)ను, ఆయన తెచ్చిన బోధనల్ని ప్రశంసిస్తారు. జనులకు నిజస్థితి ఏమిటో తెలుపుతారు.

28. ఇది స్వర్గానికి సరయిన నిర్వచనం. అక్కడ మనిషి కోరినదల్లా అతనికి లభిస్తుంది. అతని అభీష్టం, అభిరుచులకు విరుద్ధంగా ఏదీ జరగదు. ప్రపంచంలో ఎంత పెద్ద ధనవంతుడయినా, ఎంత గొప్ప సంపాదనాపరుడయినా, ఎంతో ఘనత వహించిన రారాజయినా అతనికీ ఈ పరమ సుఖం ఎన్నడూ ప్రాప్తమయి ఉండదు. ఇహలోకంలో అది సాధించే అవకాశమూ లేదు. కాని స్వర్గంలో సుఖసంతోషాల ఈ పరాకాష్ఠ, పరిపూర్ణ రూపం, ప్రతి స్వర్గ నివాసికి ప్రాప్తమవుతుంది. ఆ జీవితంలో అనునిత్యం, అన్ని వైపులా, అంతా అతని కాంక్షలకు, ఇష్టానికి పూర్తిగా అనుగుణ్యమయిన రీతిలో జరుగుతుంది. అతని ప్రతి ఆకాంక్ష నెరవేరుతుంది. అతని ప్రతి కోరిక తీరుతుంది. అతని ప్రతి ఇష్టం అమలులోకి వచ్చితీరుతుంది.

هَلْ يَنْظُرُوْنَ اِلَّآ اَنْ تَاْتِيَهُمُ الْمَلٰٓئِكَةُ اَوْ يَاْتِيَ اَمْرُ رَبِّكَ ؕ كَذٰلِكَ فَعَلَ الَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ ؕ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَ لٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿٣٣﴾ فَاَصَابَهُمْ سَيِّاٰتُ
مَا عَمِلُوْا وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٣٤﴾ ع وَ قَالَ الَّذِيْنَ اَشْرَكُوْا لَوْ شَآءَ اللّٰهُ ع ٤
مَا عَبَدْنَا مِنْ دُوْنِهٖ مِنْ شَيْءٍ نَّحْنُ وَلَآ اٰبَآؤُنَا وَلَا حَرَّمْنَا مِنْ دُوْنِهٖ مِنْ
شَيْءٍ ؕ كَذٰلِكَ فَعَلَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۚ فَهَلْ عَلَى الرُّسُلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿٣٥﴾

33 - 34 ముహమ్మద్, ఈ జనులు ఇంకా నిరీక్షిస్తున్నారంటే, మరేమి మిగిలి ఉందని, దైవదూతలే వచ్చేయడమో, నీ ప్రభువు నిర్ణయం అమలు జరగడమో తప్ప ఇంకేముందనీ?[29] ఇటువంటి మొండి వైఖరే వీరికి ముందు చాలా మంది అవలంబించారు. ఆ తరువాత వారికి జరిగినదేమయినా అది అల్లాహ్ వారికి చేసిన అన్యాయం కాదు, అది వారు తమకు తామే స్వయంగా చేసుకున్న అన్యాయం. వారి చేష్టల దౌష్ట్యాలే కడకు వారిని విడువకుండా పట్టుకున్నాయి, వారు దేన్ని అపహసిస్తూ ఉండేవారో అదే వారిని ఆవహించింది. ع 4

35 - 37 ఈ బహుదైవారాధకులు అంటున్నారు, "అల్లాహ్ కోరినట్లయితే మేమయినా, మా పితా, పితామహులయినా ఆయన్ని తప్ప మరెవరినీ ఆరాధించేవారము కాము, ఇంకా ఆయన ఆజ్ఞ లేకుండానే దేన్నయినా నిషిద్ధంగా పరిగణించేవారమూ కాము."[30] ఇలాంటి సాకులే వీరికి పూర్వపు జనం కూడా కల్పించుకునే వారు.[31] మరయితే దైవ సందేశహరులపైన సందేశాన్ని అతి స్పష్టంగా అందజేయడం తప్ప మరే బాధ్యత అయినా ఉందా?

29. ఈ కొన్ని వచనాలు హితవుగా, హెచ్చరికగా సెలవీయడం జరిగింది. భావం ఏమిటంటే, బోధపరిచే విషయంలో మటుకు నీవు ఒక్కొక్క వాస్తవాన్ని విడమర్చి బోధపరిచావు. ఆధారాలతో సహా నిరూపించావు. విశ్వ వ్యవస్థ అంతటిలో నుంచి సాక్ష్యాలు ఎత్తి ముందుంచావు. బుద్ధికుశలత గల ఏ వ్యక్తీ బహుదైవారాధన పైన స్థిరంగా నిలబడే అవకాశం మిగులకుండా బోధపరి చావు. ఇక వీరు ఒక అతి స్పష్టమయిన, సరళమయిన మాటను ఒప్పుకోవడానికి వెనుకాడుతున్నారెందుకు? మృత్యువు దూత వచ్చి ముందు నిల్చున్నప్పుడు జీవితపు చివరి ఘడియల్లో విశ్వసించాలని వేచి ఉన్నారా? లేదా దేవుని శిక్ష వచ్చేసి తొలి దెబ్బ తిన్న తరువాతనే మాట నమ్ముతారా?

30. బహుదైవారాధకులు ముందుంచే ఈ వాదనను అన్‌ఆమ్ సూరా 148-149వ ఆయత్‌లలోనూ ప్రస్తావించి సమాధాన మివ్వడం జరిగింది. అది కాస్త దృష్టిలో ఉంచుకుంటే దీన్ని అర్థం చేసుకోవడం సులభతరమవుతుంది. (చూడండి, అన్‌ఆమ్ సూరా, పాద సూచికలు 124-126)

31. అంటే నేడు మీరు తమ మార్గవిహీనతను, దుర్వర్తనను దైవ నిర్ణయంగా చూపెట్టి వాదించడం క్రొత్త విషయమేమీ కాదు. ఇది చాలా పాత వాదన. దారితప్పిన జనం స్వయంగా తమ ఆత్మవంచనకు, హితబోధకుల నోరు నొక్కడానికి సదా దీన్నే వాడుతూ వచ్చారు. ముష్రికుల ఈ వాదనకు ఇది తొలి సమాధానం. ఈ సమాధానంలోని కమ్మదనాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి ఒక విషయాన్ని గుర్తుంచుకోవడం అవసరం. కొన్ని పంక్తుల ముందే బహుదైవారాధకుల ప్రచారాన్ని ప్రస్తావించడం

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ ۖ فَمِنْهُم مَّنْ
هَدَى اللَّهُ وَمِنْهُم مَّنْ حَقَّتْ عَلَيْهِ الضَّلَالَةُ ۚ فَسِيرُوا فِي الْأَرْضِ فَانظُرُوا كَيْفَ
كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿٣٦﴾ إِن تَحْرِصْ عَلَىٰ هُدَاهُمْ فَإِنَّ اللَّهَ لَا يَهْدِي مَن
يُضِلُّ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٣٧﴾ وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ ۙ لَا يَبْعَثُ اللَّهُ
مَن يَمُوتُ ۚ بَلَىٰ وَعْدًا عَلَيْهِ حَقًّا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٨﴾

మేము ప్రతి సముదాయంలోనూ ఒక సందేశహరుణ్ణి పంపాము, అతని ద్వారా, "అల్లాహ్ దాస్యమే చేయండి, తాగూత్ దాస్యానికి దూరంగా మెలగండి" అని హెచ్చరించాము.[32] ఆ తరువాత వారిలో ఒకరికి అల్లాహ్ సన్మార్గం చూపితే మరొకరిని అపమార్గం పట్టుకుంది.[33] ఇక భువిలో కాస్త సంచరించి చూసుకోండి, తిరస్కరించే వారి అంతిమ పరిణామం ఎలా రూపొందిందో[34] – ముహమ్మద్, వీరికి సన్మార్గ బోధన కలగాలని నీవు ఎంతగా ఆశగొన్నా, నిజానికి అల్లాహ్ ఎవరిని దారి తప్పిస్తాడో వారికి తిరిగి దారి చూపడు, ఇలాంటి వారికి ఎవ్వరూ సహాయం చెయ్యనూలేరు.

38 – 40 వీరు అల్లాహ్ పేరిట కఠోర ప్రమాణాలు చేసి మరీ చెబుతారు, "అల్లాహ్, చనిపోయే వారిని ఎవరినీ తిరిగి బ్రతికించి లేపడు"అని. ఎందుకని లేపడు, ఇది ఆయనే చేసిన ఒక వాగ్దానం, దాన్ని నెరవేర్చడం తనకు విధిగా నిర్ణయించుకున్నాడు ఆయన; అయితే చాలా మంది దీన్ని గ్రహించరు.

జరిగింది. వారు దివ్యఖుర్ఆన్‌కు వ్యతిరేకంగా, "అయ్యా, అవన్నీ పాత కాలపు పనికిమాలిన కథలు" అని ప్రచారం చేసేవారు. అంటే ఈయనగారు ఏ కొత్త విషయం చెబుతున్నారనీ, అన్నీ పాత మాటలే వల్లెవేస్తున్నారు. ఇవి నూహ్ తుఫాను నాటి నుంచి నేటి వరకు వేలసార్లు చెబుతూ వచ్చిన మాటలే అంటూ వారు ఆక్షేపించేవారు. దీనికి సమాధానంగా, వారు ముందుంచిన వాదనను (దీన్ని వారు చాలా గట్టి వాదనగా భావించే వారు) ప్రస్తావించి ఇలా సున్నితంగా ఎత్తిపొడవటం జరిగింది: "మహాశయులారా తమరు మటుకు ఏ మేరకు ఆధునికులనీ, మీరు తీసుకువచ్చిన ఈ అపూర్వమయిన వాదనలో కొత్తదనమేదీ లేదు. ఇదీ పాతబడ్డ నిదర్శనమే, దారితప్పిన జనులు వేనవేల సంవత్సరాలుగా దీని ఆధారంగానే వాదిస్తూ వచ్చారు. మీరున్నూ దాన్నే వల్లించారు."

32. అంటే మీరు స్వయంగా చేసుకునే బహుదైవారాధనను, మీ స్వంత అధికారంతో చేసే ధర్మాధర్మ నిర్ణయాలను మా విధి నిర్ణయానికి ఆపాదించి వాటిని అనుమతి పత్రంగా ఎలా చిత్రించగలుగుతారు? నిజానికి మేము ప్రతి సముదాయంలో మా సందేశహరుల్ని పంపాము. వారి ద్వారా ప్రజలకు అతి స్పష్టంగా తెలిపాము – మా దాస్యం చేయడమే వారి విధి అనీ, దైవేతర శక్తుల దాస్యానికి వారిని పుట్టించడం జరగలేదనీను. ఈ విధంగా మేము సహేతుకమయిన మార్గాల ద్వారా, మీరు అవలంబించే మార్గానికి మా ఆమోదం ప్రమేయం లేదని ముందే మీకు స్పష్టంగా తెలిపిన తరువాత, మీరు మా విధి నిర్ణయమనే ఆసరాను తీసుకుని మీ మార్గవిహీనతలను ధర్మబద్ధం చేసుకోవడం లోగల అర్థం ఏమిటీ? మేము మిమ్మల్ని బోధపరిచేందుకు పంపిన సందేశహరులు కాక, మీ చెయ్యి పట్టుకుని మిమ్మల్ని అపమార్గాల నుండి లాగి బలవంతాన మిమ్మల్ని సన్మార్గగాములుగా చేసే వారిని పంపించాలని మీరు కోరుకున్నారన్న మాట. (విధి నిర్ణయానికి, ఆమోదానికి గల వ్యత్యాసాన్ని అర్థం చేసుకునేందుకు

لِيُبَيِّنَ لَهُمُ الَّذِي يَخْتَلِفُونَ فِيهِ وَلِيَعْلَمَ الَّذِينَ كَفَرُوا أَنَّهُمْ كَانُوا
كَاذِبِينَ ﴿٣٩﴾ إِنَّمَا قَوْلُنَا لِشَيْءٍ إِذَا أَرَدْنَاهُ أَنْ نَقُولَ لَهُ كُنْ فَيَكُونُ ﴿٤٠﴾ ع

ఇలా జరగడం తప్పనిసరి కూడా, అప్పుడే వీరు వ్యతిరేకిస్తున్న యదార్థాన్ని వీరి సమక్షంలో ఆయన బట్టబయలు చేయడం జరుగుతుంది, అప్పుడే సత్య తిరస్కారులు, తాము అనుకున్నదంతా అబద్ధమనీ తెలుసుకుంటారు.[35] (దీని సాధ్యాసాధ్యాల విషయానికి వస్తే) మేము ఒకదాన్ని జరపగోరినప్పుడు దాన్ని 'ఉనికిలోకి రా' అని ఆదేశించడం తప్ప మరేమీ చేయనవసరముండదు, అది నెరవేరుతుంది.[36] ع 5

చూడండి, అన్ఆమ్ సూరా, పాద సూచి : 80; జుమర్ సూరా పాద సూచి : 20).

33. అంటే ప్రతి జాతిలో ప్రవక్త ఆవిర్భవించిన తరువాత ఆ జాతి రెండుగా చీలిపోయింది. కొందరు అతని మాటను సమ్మతించారు (ఇలా అంగీకరించడం దైవం సద్బుద్ధి ప్రసాదించడం మూలానే జరిగింది). కొందరు తమ మార్గవిహీనతపైన నిలకడ చూపారు. (మరిన్ని వివరాలకు అన్ఆమ్ సూరా: పాద సూచి. 28 చూడండి).

34. సత్యనిరూపణకు విశ్వసనీయమయిన గీటురాయి అనుభవం. దానికి మించినది మరేదీ కాదు. కాస్త మీరే చూసుకోండి, మానవ చరిత్రలో జరిగిన నిరంతర అనుభవాల పరంపర నిరూపిస్తున్నదేమిటీ? దైవ శిక్ష ఫిర్ఔన్, ఫిర్ఔన్ అనుయాయులకు పడిందా లేదా మూసా (అ), బనీ ఇస్రాయీల్‌కా? సాలిహ్ (అ)ని విశ్వసించిన వారిని పట్టుకుందా లేదా తిరస్కరించినవారినా? హూద్, నూహ్ (అ), ఇంకా ఇతర ప్రవక్తలను తిరస్కరించిన వారికి దైవశిక్ష విధించబడిందా లేదా విశ్వసించినవారికా? ఈ చారిత్రక అనుభవాల ద్వారా వెల్లడయ్యే పర్యవసానం ఏమిటీ? మా 'విధి నిర్ణయం' ఎవరికయితే బహుదైవారాధనకు, ధర్మాధర్మ (షరీఅత్) నియమాల నిర్మాణానికి పాల్పడే అవకాశం ఇచ్చినదో వారికి మా ఆమోదం ప్రాప్తమయిందా? దీనికి విరుద్ధంగా ఈ సంఘటనలన్నీ ప్రస్ఫుటంగా చాటేదేమిటంటే, అవగాహనా కృషి జరిపి, ఉపదేశం గరిపినప్పటికీ ఈ మార్గవిహీనతలనే పట్టుపట్టి అనుసరించే వారికి మా విధి నిర్ణయం కొంత మేరకు అపరాధాలు చేసే అవకాశం ఇస్తూపోతుంది. ఆపైన వారి పాపాల మూట బాగా బరువెక్కిన తరువాత వారిని ముంచివేయడం జరుగుతుంది.

35. ఇది మరణానంతర జీవితం, పునరుత్థాన వ్యవస్థ స్థాపనకు హేతుబద్ధమయిన, నీతిబద్ధమయిన ఆవశ్యకత. ప్రపంచంలో మానవ సృష్టి జరిగినప్పటి నుంచి 'మూల వాస్తవికత'కు సంబంధించిన అనేక విభేదాలు పొడసూపాయి. ఈ విభేదాల కారణంగానే మానవ సంతతిలో, జాతులలో, వంశాలలో చీలికలు ఏర్పడ్డాయి. వీటి కారణంగానే విభిన్న సిద్ధాంతాలు రూపొందించుకున్న వారు తమకు వేర్వేరు మతాలను, వేర్వేరు సమాజాలను, వేర్వేరు నాగరికతలను సృష్టించుకున్నారు, లేదా అనుసరించారు. ఒక్కొక్క సిద్ధాంతాన్ని సమర్థిస్తూ దాన్ని ధ్రువీకరిస్తూ వేలాది, లక్షలాది మంది, విభిన్న కాలాల్లో ధన మాన ప్రాణాలను, ప్రతిదాన్నీ పణంగా పెట్టారు. అనేక సందర్భాలలో ఈ విభిన్న సిద్ధాంతాల సమర్థకుల మధ్య తీవ్రమయిన సంఘర్షణలు జరిగి ఒకరినొకరు నిర్మూలించుకునే ప్రయత్నాలు చేశారు. సమసిపోయే వారు సమసిపోతూ కూడా తమ దృక్పథాన్ని విడనాడలేదు. ఇంతటి ప్రముఖమయిన, గంభీరమయిన విభేదాలను గురించి ఎప్పటికయినా సరే, వీటిలో సత్యం ఏదీ అసత్యం ఏదీ అని, రుజుమార్గాన ఉన్నవారెవరు, వక్రమార్గాన ఉన్నవారెవరు అని సరయిన, విశ్వసనీయమయిన రీతిలో తెలుసుకోవడం అవసరం. ఇది బుద్ధీ వివేకాలు కోరే కనీస ధర్మం. ఈ ప్రపంచంలో ఈ తెర తొలిగి సత్యం బహిర్గతమయ్యే అవకాశం ఏదీ కానరావడం లేదు. ఈ ప్రపంచ వ్యవస్థ విధానమే అలాంటిది. ఇక్కడ సత్యం బహిర్గతమవడం సాధ్యం కాదు. అందువల్ల అనివార్యంగా బుద్ధి కోరే ఈ కోరికను నెరవేర్చుకోవడానికి మరో ప్రత్యేక వ్యవస్థ అవసరం.

ఇది కేవలం బుద్ధి కోరే కోరిక మటుకే కాదు, నైతికత కూడా దీన్నే కోరుతోంది. ఈ విభేదాలలో, సంఘర్షణలలో అనేక

وَالَّذِيْنَ هَاجَرُوْا فِي اللّٰهِ مِنْۢ بَعْدِ مَا ظُلِمُوْا لَنُبَوِّئَنَّهُمْ فِي الدُّنْيَا حَسَنَةً ۭ
وَلَاَجْرُ الْاٰخِرَةِ اَكْبَرُ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿٤١﴾ الَّذِيْنَ صَبَرُوْا وَعَلٰي رَبِّهِمْ
يَتَوَكَّلُوْنَ ﴿٤٢﴾ وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ فَسْـَٔلُوْٓا
اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿٤٣﴾ بِالْبَيِّنٰتِ وَالزُّبُرِ ۭ وَاَنْزَلْنَآ
اِلَيْكَ الذِّكْرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ اِلَيْهِمْ وَلَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ﴿٤٤﴾

41 - 42 ఎవరయితే అన్యాయాలను సహించిన తరువాత అల్లాహ్ మార్గంలో హిజ్రత్ (వలస) వెళ్ళారో వారికి మేము ప్రపంచంలోనే మంచి నివేశనా స్థలాన్నిస్తాము, మరి పరలోక ప్రతిఫలమయితే మరెంతో గొప్పది.[37] సహనం వహించి, తమ ప్రభువుపైన భారం మోపి పని చేస్తున్న బాధితులు (ఎంత ఉత్కృష్ట మయిన పరిణామ ఫలం తమ కోసం ఎదురు చూస్తున్నదో) తెలుసుకుంటే ఎంత బావుండేది!

43 - 44 ముహమ్మద్, మేము నీకు పూర్వం కూడా, సందేశహరులను పంపినప్పుడల్లా మనుషులనే పంపాము, వారి వద్దకు మా సందేశాలను మేము వహీ ద్వారా అందజేసేవారము.[38] మీరు స్వయంగా ఎరుగకపోతే జ్ఞాపికలున్న వారిని అడిగిచూడండి.[39] గతించిన ప్రవక్తలకు సయితం మేము ప్రకాశమాన మయిన సూచనలు, గ్రంథాలు ఇచ్చి మరీ పంపాము. ఇక ఈ జ్ఞాపికను నీకు అవతరింపజేస్తున్నాము, తద్వారా నీవు జనుల సమక్షంలో వారి కొరకు అవతరింపజేయబడిన బోధనల్ని వివరించాలని, విశదీక రించాలనీ,[40] తద్వారా జనులు (స్వయంగానూ) చింతన చేయాలనీను.

మంది పాల్గొన్నారు. కొందరు దౌర్జన్యం చేస్తే కొందరు దౌర్జన్యాన్ని భరించారు. కొందరు త్యాగాలు చేస్తే మరికొందరు ఆ త్యాగాల ద్వారా ప్రయోజనం పొందారు. ప్రతి ఒక్కరు తమ సిద్ధాంతాని కనుగుణంగా ఒక నైతిక తత్వాన్ని, ఒక నైతిక ప్రవర్తనను అవలంబించారు. దీనివల్ల కోటాను కోట్ల ప్రజల జీవితాలు మంచిగానో చెడుగానో ప్రభావితమయ్యాయి. అయితే వీరందరి నైతిక పరిణామం, సద్ఫలితం రూపంలోనో లేదా దుష్ఫలితం రూపంలోనో వ్యక్తమయ్యే ఒక అవకాశం లభించడం అవసరం కాదా? ఈ ప్రపంచ వ్యవస్థ సరయిన, సంపూర్ణమయిన పరిణా మాలు వ్యక్తమయ్యేందుకు తగనిదయితే మరో ప్రపంచం కావాలి, అక్కడ ఈ పరిణామాలు వెల్లడి కావాలి.

36. అంటే, మరణించిన తరువాత మానవుణ్ణి మళ్ళీ పుట్టించడం, పూర్వోత్తర మానవులనందరినీ ఒకేసారి బ్రతికించి నిలబెట్టడం ఏదో కష్టతరమయిన పనిగా జనం భావిస్తారు. నిజానికి అల్లాహ్ సంపూర్ణ శక్తిసామర్థ్యాల మాటకు వస్తే ఆయన ఏదయినా తన సంకల్పాన్ని నెరవేర్చుకోవాలని అనుకుంటే ఆయనకు, సాధనా సామగ్రి, హేతువు, మూలకారణమూ, అనుకూల వాతావరణమూ అవసరముండవు. ఆయన చేసే ప్రతి సంకల్పమూ కేవలం ఆయన ఆదేశానుసారం నెరవేరుతుంది. ఆయన ఆదేశమే అవసర సామగ్రిని సృజిస్తుంది. ఆయన ఆదేశంతోటే సాధనాలన్నీ పుడతాయి. ఆయన ఆదేశమే ఆయన ఉద్దేశానుసారం పరిస్థితుల్ని రూపొందించుకుంటుంది. ఇప్పుడున్న ప్రపంచం యావత్తు కేవలం ఆయన ఆదేశంతోటే ఉనికిలోకి వచ్చింది, మరో ప్రపంచం సయితం రెప్పపాటు కాలంలో కేవలం ఒక్క ఆదేశంతో ఉనికిలోకి రావడం సంభవమే.

37. తిరస్కారుల భరింపరాని ఆగడాలకు తాళలేక గత్యంతరంలేని

స్థితిలో మక్కా నుండి అబిసీనియాకు హిజ్రత్ చేసిన ముహాజిర్లను ఉద్దేశించిన ప్రస్తావన ఇది. పరలోక తిరస్కారులకు సమాధానం ఇచ్చిన తరువాత అకస్మాత్తుగా అబిసీనియా ముహాజిర్ల ప్రస్తావన లేవనెత్తడంలో ఒక సూక్ష్మమయిన అంశం దాగి ఉంది. దీని ఉద్దేశం, మక్కా తిరస్కారుల్ని హెచ్చరించడం: దుర్మార్గులారా, ఇటువంటి హింసా దౌర్జన్యాలకు పాల్పడిన తరువాత, మిమ్మల్ని ఎన్నడూ ప్రశ్నించడం జరగదని, పీడితుల గోడు వినే సమయమే రాదని అనుకుంటున్నారా?

38. ఇందులో మక్కా బహుదైవారాధకుల ఒక అభ్యంతరాన్ని ప్రస్తావించకుండానే దానికి సమాధానం ఇవ్వడం జరుగుతోంది. అభ్యంతరం పాతదే, ప్రవక్తలందరి విషయంలోనూ, మహనీయ ముహమ్మద్(స) విషయంలోనూ సమకాలీనులు అనేక పర్యాయాలు లేవనెత్తినదే; నీవూ మాలాంటి మానవుడివే, నిన్ను దైవం ప్రవక్తగా నియమించి పంపాడని ఎలా నమ్మాలి?

39. అంటే గ్రంథవహుల పండితులు, ఇంకా ప్రామాణిక పండితులు కాకపోయినా దైవగ్రంథాల బోధనలు ఎరిగినవారు, గతించిన ప్రవక్తల గాథలు తెలిసిన వారందరూ అని భావం.

40. వివరణ, విశదీకరణ అన్నది కేవలం నోటితో మాత్రమే కాదు, ఆచరణ రూపేణ కూడా జరగాలి, తన మార్గదర్శకత్వంలో ఒక సంపూర్ణ ముస్లిమ్ సమాజాన్ని నిర్మించడం ద్వారా, ఇంకా 'జిక్ర్' (దైవబోధన)ను అనుసరించి ఆ వ్యవస్థను నడిపించడం ద్వారా కూడా వివరణ, విశదీకరణ జరగాలి.

ఈ విధంగా ఒక మానవుడినే తప్పనిసరిగా దైవప్రవక్తగా నియమించి ఎందుకు పంపవలసి వచ్చిందో, అందులోగల విజ్ఞత, ఔచిత్యం ఏమిటో అల్లాహ్ విడమర్చి తెలిపాడు. 'బోధన' దైవదూతల ద్వారా కూడా పంపడం సాధ్యమే. ఒక్కొక్క వ్యక్తి వద్దకు నేరుగా ముద్రించి పంపడమూ సాధ్యమే. కాని కేవలం బోధన పంపడం వల్ల ఆ ఉద్దేశ్యం నెరవేరదు. అల్లాహ్ కారుణ్యం, ఆయన ప్రభుత, ఆయన ఔచితీ విజ్ఞతలు దాన్ని అవతరింపజేయాలని కోరుతున్న ఉద్దేశ్యం దీనివల్ల నెరవేరదు. ఈ ఉద్దేశం నెరవేరాలంటే, ఈ బోధనను ఒక అత్యంత యోగ్యుడయిన మానవుడు తీసుకురావడం తప్పనిసరి, ఆయన దాన్ని వంతులవారీగా జనులకు అందజేయాలి. ఎవరికి ఏ విషయం బోధపడకపోయినా దాన్ని బోధపరచాలి. ఎవరికి అనుమానం కలిగినా ఆ అనుమానాన్ని దూరం చేయాలి. ఎవరికి ఏ అభ్యంతరం కలిగినా దానికి సమాధానమివ్వాలి. అంగీకరించని వారు, వ్యతిరేకించేవారు, ప్రతిఘటించేవారు- వీరందరికి ప్రతిగా, ఈ 'బోధన'ను పాటించేవారికే యోగ్యమయినటువంటి రీతిలో వ్యవహరించి చూపాలి. అంగీకరించే వారికి జీవితంలోని ప్రతి కోణంలోను, ప్రతి విభాగంలోను మార్గనిర్దేశన చేయాలి; వారి సమక్షంలో స్వయంగా తన జీవితపు నమూనాను ముందుంచాలి. వారిని వ్యక్తిగత స్థాయిలోనూ, సామూహిక స్థాయిలోనూ సుశిక్షితులుగా చేసి ఈ 'బోధన' ఉద్దేశ్యానికి విశదీకరణగా రూపొందే సామూహిక వ్యవస్థతో ఒక సమాజాన్ని స్థాపించి దృష్టాంతంగా ప్రపంచం కళ్ళెదుట నిలబెట్టాలి.

ఈ ఆయత్, ఆనాడు ఒక మానవుని ద్వారా దైవ 'బోధన' అందడాన్ని అంగీకరించని దైవదౌత్య తిరస్కారులకు అంతిమ వాదన అయినట్లే, నేడు ప్రవక్త వివరణను, విశదీకరణను కాదని కేవలం 'బోధన'ను మాత్రమే స్వీకరించాలని కోరే హదీసు తిరస్కారులకు కూడా అంతిమ వాదనగా వర్తిస్తుంది. ఈ హదీసు తిరస్కారులు, 1) ప్రవక్త కేవలం 'బోధన'ను మాత్రమే అంద జేశారు, వివరణ, విశదీకరణ ఏదీ చేయలేదని అభిప్రాయపడే వారయినా, లేదా 2) అంగీకరించదగింది కేవలం 'బోధన' మాత్రమేకాని ప్రవక్త వివరణలు కాదని అభిప్రాయపడేవారయినా, లేదా 3) ఇప్పుడు మనకు కేవలం 'బోధన' మాత్రమే చాలు, ప్రవక్త వివరణలు అవసరం లేదని భావించే వారయినా లేదా 4) ఇప్పుడు కేవలం 'బోధన' మాత్రమే విశ్వసనీయ స్థితిలో ఉంది, ప్రవక్త వివరణలు లుప్తమయిపోయాయి, ఉన్నా నమ్మ దగ్గవిగా లేవు అని అనుకునేవారయినా - ఈ నాలుగు విషయా లలో వారు దేన్ని నమ్మేవారయినా సరే, వారి పంథా ఎట్టి పరిస్థితిలోనూ ఖుర్ఆన్‌లోని ఈ ఆయత్‌కు విరుద్ధమయింది.

వారు మొదటి విషయాన్ని నమ్మేవారయితే వారి ప్రకారం భావం ఏమిటంటే, బోధనను దైవదూతల ద్వారా పంపడానికి బదులు, లేదా నేరుగా ప్రజలకు అందజేయడానికి బదులు దైవం, ప్రవక్తను ప్రచార మాధ్యమంగా ఏర్పరచడంలోగల అసలు ఉద్దేశాన్ని ప్రవక్త వమ్ముచేశారన్న మాట.

అలాకాక వారు రెండవ లేదా మూడవ విషయాన్ని ఒప్పుకునే వారయితే దాని భావం, (దైవం మన్నించుగాక) అల్లాహ్

أَفَأَمِنَ الَّذِينَ مَكَرُوا السَّيِّئَاتِ أَن يَخْسِفَ اللَّهُ بِهِمُ الْأَرْضَ أَوْ يَأْتِيَهُمُ الْعَذَابُ
مِنْ حَيْثُ لَا يَشْعُرُونَ ﴿٤٥﴾ أَوْ يَأْخُذَهُمْ فِي تَقَلُّبِهِمْ فَمَا هُم بِمُعْجِزِينَ ﴿٤٦﴾
أَوْ يَأْخُذَهُمْ عَلَىٰ تَخَوُّفٍ ۚ فَإِنَّ رَبَّكُمْ لَرَءُوفٌ رَّحِيمٌ ﴿٤٧﴾ أَوَلَمْ يَرَوْا إِلَىٰ مَا خَلَقَ اللَّهُ
مِن شَيْءٍ يَتَفَيَّأُ ظِلَالُهُ عَنِ الْيَمِينِ وَالشَّمَائِلِ سُجَّدًا لِّلَّهِ وَهُمْ دَاخِرُونَ ﴿٤٨﴾

45 - 47 మరెవరయితే (ప్రవక్త సందేశ వ్యతిరేకతలో) అత్యంత హేయమయిన పన్నాగాలకు పాల్పడుతున్నారో వారు, పూర్తిగా నిర్భీతితో మెలుగుతున్నారా, అల్లాహ్ వారిని భూమిలో పాతర పెడతాడేమోనని, లేదా వారు ఊహలోనయినా అనుమానించని చోటి నుండి వారిపైకి శిక్షాయాతనను తెచ్చిపెడతాడేమోనని, లేదా వారు తిరుగాడుతూ ఉన్నప్పుడు అకస్మాత్తుగా పట్టుకుంటాడేమోనని, లేదా స్వయంగా రాబోయే విపత్తును గురించి, వారు బెదిరిపోయి తప్పించుకునేందుకు జాగ్రత్తపడుతూ ఉండగా పట్టుకుంటాడేమోనని వారికసలే భయం లేదా? ఆయన ఏమి చెయ్యగోరినా ఆయన్ని వివశపరిచే శక్తి మటుకు ఈ జనులకు లేదు; వాస్తవానికి మీ ప్రభువు ఎంతో మృదుస్వభావి, కారుణ్యశీలి.

48 - 50 వీరు అల్లాహ్ సృష్టించిన ఏ ఒక్క వస్తువును కూడా చూడటం లేదా, ఏ విధంగా దాని నీడ అల్లాహ్‌కు సజ్దానాచరిస్తూ కుడి ఎడమలకు వాలుతూ ఉంటుందో?[41]

అనవసరంగానే తన బోధనను ఒక ప్రవక్త ద్వారా పంపాడు. ప్రవక్త లేకుండా బోధనను ముద్రించి పంపినా ప్రవక్త ఆవిర్భావంలోగల ఉద్దేశ్యం చక్కగా నెరవేరేదన్న మాట.

వారు నాల్గవ విషయాన్ని నమ్మేవారయితే దాని అర్థం, ఆ నమ్మకం ద్వారా వారు, ఖుర్ఆన్‌ని, ముహమ్మద్ దైవదౌత్యాన్నీ రెంటినీ రద్దు చేసే ప్రకటన చేస్తున్నారన్న మాట. ఇకపోతే ఏదయినా పంథా సహేతుకమయినది మిగిలి ఉందంటే అది ఒక్కటే. కొత్త దైవదౌత్యం, కొత్త వహీ కావాలని నమ్మేవారిదే మిగిలేది. ఈ ఆయత్‌లో పరమ ప్రభువు అల్లాహ్ స్వయంగానే, దివ్యఖుర్ఆన్ అవతరణా ఉద్దేశ్యాన్ని పరిపూర్ణం చేయడానికి ప్రవక్త (స) విశదీకరణ అనివార్యమని అంటున్నాడు. ప్రవక్త ఆవశ్యకత కూడా బోధన ఉద్దేశ్యాన్ని విశదీకరించడం ద్వారానే నిరూపితమవుతుంది అని అంటున్నాడు. ఇక హదీసు తిరస్కారులు చెప్పేలా ప్రవక్త చేసిన విశదీకరణ అసలు ప్రపంచంలోనే లేదనే మాట నిజమయినట్లయితే దానికి రెండు పర్యవసానాలు వెల్లడవుతాయి. మొదటిది, అనుసరణ యోగ్యమయిన ఆదర్శంగా ముహమ్మద్ దైవదౌత్యం అంతమయిపోయింది; మన సంబంధం మహనీయ ముహమ్మద్ (స)తో కేవలం హూద్, సాలిహ్, షుఅయిబ్ (అ) తదితర ప్రవక్తలతో ఉండవలసిన సంబంధం మాత్రమే మిగిలిపోతుంది; మేము వారిని ధ్రువీకరిస్తాము, వారు ప్రవక్తలని విశ్వసిస్తాము, కాని మనం అనుసరించదగిన రూపంలో వారి ఆదర్శం మన వద్ద లేదు. ఈ విషయం, కొత్త దైవదౌత్యం అవసరాన్ని దానంతట అదే రుజువు చేస్తోంది. దీన్ని ఒప్పుకున్న తరువాత ఒక తెలివి తక్కువవాడే దైవ దౌత్యపరంపర అంతమయిందని పట్టుపడతాడు. రెండవ పర్యవసానం, కేవలం ఖుర్ఆన్ ఒక్కటే, దీన్ని పంపినవాని మాట రీత్యా ప్రవక్త విశదీకరణలు, స్పష్టీకరణలు లేకుండా మార్గదర్శకత్వానికి సరిపోదు. అందువల్ల ఖుర్ఆన్‌ని విశ్వసించే వారు మరీ బిగ్గరగా ఇదొక్కటే చాలని ఎంతగా గొంతు చించుకున్నా వెనుకంజవేస్తున్న దావేదారుల సమక్షంలో చురుగ్గా వ్యవహరించే సాక్షుల మాట ఎంత మాత్రం చెల్లనేరదు. మరో కొత్త పుస్తకం అవతరించే ఆవశ్యకత దానంతట అదే దివ్యఖుర్ఆన్ ద్వారా రూఢీ అయిపోతుంది! దైవం వారిని సంహరించుగాక, ఈ విధంగా వీరు హదీసు తిరస్కారం ద్వారా ధర్మం మూలాలనే పెకిళించి పారేస్తున్నారు.

41. అంటే, ఆకారం గల ప్రతి వస్తువుకు నీడ పడుతుంది. ఆ

وَلِلّٰهِ يَسْجُدُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ مِنْ دَآبَّةٍ وَّالْمَلٰٓئِكَةُ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿٤٩﴾ يَخَافُوْنَ
رَبَّهُمْ مِّنْ فَوْقِهِمْ وَيَفْعَلُوْنَ مَا يُؤْمَرُوْنَ ﴿٥٠﴾ السجدة ع وَقَالَ اللّٰهُ لَا تَتَّخِذُوْٓا اِلٰهَيْنِ اثْنَيْنِ ۚ اِنَّمَا هُوَ
اِلٰهٌ وَّاحِدٌ ۚ فَاِيَّايَ فَارْهَبُوْنِ ﴿٥١﴾ وَلَهٗ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَهُ الدِّيْنُ وَاصِبًا ۭ اَفَغَيْرَ اللّٰهِ
تَتَّقُوْنَ ﴿٥٢﴾ وَمَا بِكُمْ مِّنْ نِّعْمَةٍ فَمِنَ اللّٰهِ ۚ ثُمَّ اِذَا مَسَّكُمُ الضُّرُّ فَاِلَيْهِ تَجْـَٔرُوْنَ ﴿٥٣﴾ ع

ఉనికిగలవన్నీ ఈ విధంగా తమ అశక్తతను వెల్లడిస్తున్నాయి. భూమీ ఆకాశాలలో ఎన్నెన్ని జీవరాశులున్నాయో, ఎందరు దైవదూతలున్నారో అంతా అల్లాహ్ సమక్షంలో వినమ్రులయి సజ్దా చేస్తున్న వారే.[42] వారు ఎంత మాత్రం దురహంకారం చూపరు, తమకు పైనున్న ప్రభువు ఎడల భయపడుతూ ఉంటారు, తమకు ఆదేశించిన విధంగానే ఆచరిస్తారు. (ع 6)

51 – 52 ఇది అల్లాహ్ ఆదేశం, "ఇద్దరు దేవుళ్ళను కల్పించుకోకండి,[43] దేవుడయితే కేవలం ఒక్కడే ఒక్కడు, అందువల్ల మీరు నాకే భయపడండి." అంతా ఆయనకు చెందినదే, ఆకాశాలలో ఉన్నదయినా, భూమిలో ఉన్నదయినా; స్వచ్ఛంగా ఆయన ధర్మం ఒక్కటే (జగతినంతటా విధిగా) కొనసాగుతోంది.[44] అలాంటప్పుడు మీరు అల్లాహ్‌ను కాదని మరెవరికో భయపడతారా?[45]

53 – 55 మీకు ప్రాప్తమయిన ఏ వరప్రసాదమయినా అది అల్లాహ్‌నుంచి లభించినదే. తరువాత మీకు ఏదయినా కఠిన కాలం దాపురిస్తే మీరు స్వయంగానే మీ విన్నపాలతో ఆయన వద్దకే పరుగిడుతారు.[46]

నీడ వల్ల అందే సూచన ఏమిటంటే కొండలయినా, చెట్లయినా, జంతువులయినా, మనుషులయినా సర్వమూ ఒక సర్వతోముఖ చట్టంలో బంధింపబడి ఉన్నాయి; అన్నింటి నుదుటిపైనా దాస్యపు మచ్చ పడింది; దైవత్వంలో దేనికీ, ఏ మాత్రం భాగం లేదు. నీడ పడటం అన్నది ఒక వస్తువు భౌతికమయిందనడానికి ప్రస్ఫుటమయిన సంకేతం. భౌతికమయిందవడం, దాస్యానికీ, 'సృష్టి' అవడానికీ కాదనలేని నిరూపణ.

42. అంటే, భూమికి చెందినవే కావు, ఆకాశంలోని సకల అస్తిత్వాలు కూడా – ప్రాచీన కాలం నుండి నేటి వరకు దేవతలుగా, దేవుళ్ళు, దేవుని బంధువులుగా జనులు పరిగణిస్తూ వచ్చిన వన్నీ – నిజానికి దాసులు, విధేయులు. వీటిలోనూ, దేనికీ దైవత్వంలో ఏ విధమయిన భాగమూ లేదు.

ఈ ఆయత్ ద్వారా ఉపభావంగా మరో సూచన కూడా గోచరిస్తుంది. జీవరాశులు కేవలం భూమిపైనే కాదు, సృష్టిలోని ఊర్ధ్వ లోకాల్లో నక్షత్రాల్లోనూ ఉన్నాయని తెలుస్తోంది. ఇదే మాటను అష్షూరా: 29లోనూ సెలవీయడం జరిగింది.

43. ఇద్దరు దేవుళ్ళ నిరాకరణలోనే ఇద్దరికి మించిన దేవుళ్ళ నిరాకరణ కూడా దానంతట అదే చేరిపోయింది.

44. మరో మాటలో, ఆయన విధేయతపైనే ఆధారపడి ఈ విశ్వ కర్మాగారపు వ్యవస్థ అంతా నెలకొన్నది.

45. మరో విధంగా చెప్పాలంటే, అల్లాహ్‌ను కాదని మరొకరి భయం, మరొకరి అప్రసన్నత నుండి తప్పించుకునే భావం మీ జీవన వ్యవస్థకు ఆధారభూతమవుతుందా?

46. అంటే, ఇది మీ అంతర్యంలోనే ఉన్న, దేవుని ఏకత్వాన్ని చాటే ప్రస్ఫుటమయిన నిదర్శనం. అత్యంత విపత్కర పరిస్థితుల్లో ఊహాజనితమయిన భావనల తుప్పు అంతా దూరమయినప్పుడు, కాస్సేపటికి మీ అసలు నైజం పైకి ఉబికివస్తుంది. అది అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుణ్ణి, మరో ప్రభువును, స్వామిని, అధికారంగల

ثُمَّ إِذَا كَشَفَ الضُّرَّ عَنكُمْ إِذَا فَرِيقٌ مِّنكُم بِرَبِّهِمْ يُشْرِكُونَ ﴿٥٤﴾ لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ ۚ
فَتَمَتَّعُوا ۖ فَسَوْفَ تَعْلَمُونَ ﴿٥٥﴾ وَيَجْعَلُونَ لِمَا لَا يَعْلَمُونَ نَصِيبًا مِّمَّا رَزَقْنَاهُمْ ۗ تَاللَّهِ لَتُسْأَلُنَّ
عَمَّا كُنتُمْ تَفْتَرُونَ ﴿٥٦﴾ وَيَجْعَلُونَ لِلَّهِ الْبَنَاتِ سُبْحَانَهُ ۙ وَلَهُم مَّا يَشْتَهُونَ ﴿٥٧﴾ وَإِذَا بُشِّرَ
أَحَدُهُم بِالْأُنثَىٰ ظَلَّ وَجْهُهُ مُسْوَدًّا وَهُوَ كَظِيمٌ ﴿٥٨﴾ يَتَوَارَىٰ مِنَ الْقَوْمِ مِن سُوءِ مَا
بُشِّرَ بِهِ ۚ أَيُمْسِكُهُ عَلَىٰ هُونٍ أَمْ يَدُسُّهُ فِي التُّرَابِ ۗ أَلَا سَاءَ مَا يَحْكُمُونَ ﴿٥٩﴾ لِلَّذِينَ
لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ مَثَلُ السَّوْءِ ۖ وَلِلَّهِ الْمَثَلُ الْأَعْلَىٰ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٦٠﴾ ع ١٣

కాని అల్లాహ్ ఆ విపత్తును తొలగించివేసినప్పుడు అకస్మాత్తుగా మీలో ఒక వర్గం తమ ప్రభువుతోపాటు (ఈ కటాక్షానికి కృతజ్ఞతా ప్రకటనలో) ఇతరుల్ని చేర్చుకోవడం మొదలెడుతుంది.[47] అలా అల్లాహ్ చేసిన మహోపకారానికి కృతఘ్నులవుతారు. సరే, రుచులు జుర్రుకోండి, అనతి కాలంలోనే మీరు తెలుసుకుంటారు.

56 వీరు స్వయంగా ఎవరి వాస్తవికతనయితే ఎరుగరో[48] వారికి, మేము అనుగ్రహించిన జీవనోపాధిలో నుండి వాటాలను నిర్ణయిస్తారు-[49] దేవుని మీద ఒట్టు, మిమ్మల్ని తప్పనిసరిగా అడగటం జరుగుతుంది, మీరు ఈ అబద్ధాలను ఎలా కల్పించుకున్నారని?

57 - 60 వీరు దైవానికి కూతుళ్ళను ప్రతిపాదిస్తున్నారు;[50] సుబహానల్లాహ్! మరి తమకో, తాము కోరుకున్న వారినా?[51] వీరిలో ఎవరికయినా కూతురు పుట్టిన శుభవార్త అందజేయబడినప్పుడు, అతని ముఖానికి నలుపు అలుముకుంటుంది, అతడు ఆవేదనను, ఆగ్రహాన్నీ గతిలేక దిగమ్రింగుతాడు. జనుల నుంచి తప్పించుకు తిరుగుతాడు, ఆ దుర్వార్త తరువాత ఎవరికయినా ఎలా ముఖం చూపించాలని. పరాభవభారంతో కూతురిని ఉంచుకోవాలా లేక మట్టిలో పాతిపెట్టాలా? అని యోచిస్తాడు. చూశారా, దైవం గురించి వీరు ఎంత దుష్టమయిన నిర్ణయాలు చేస్తారో![52] పరలోకం పట్ల విశ్వాసం లేనివారికే దుష్ట లక్షణాలన్నీ శోభిల్లుతాయి. మరి అల్లాహ్ విషయానికి వస్తే, అందరికన్నా ఉన్నతమయిన లక్షణాలన్నీ ఆయనకే చెల్లు; ఆయనే అందరిపైనా ఆధిక్యత గలవాడు, వివేచనలో పరిపక్వత గలవాడు. ع 7

శక్తిని ఎరుగదు. (మరిన్ని వివరాలకు చూడండి, అన్ఆమ్: పాద సూచికలు 29,41; యూనుస్ : పాద సూచి 31)

47. అంటే, అల్లాహ్‌కు కృతజ్ఞతలు అర్పించుకోవడంతోపాటు మహనీయునికో, మరే దేవీదేవతలకో కూడా కృతజ్ఞతా మొక్కుబడులు చెల్లించుకోవడం మొదలెడతాడు. తన దృష్టిలో తనకు కలిగిన ఈ దైవానుగ్రహంలో ఆ పెద్దల అనుగ్రహం కూడా తోడయి ఉందని తన చేష్టల ద్వారా వెల్లడిస్తాడు. అంతేకాక, ఆ మహానుభావులు స్వయాన దయతలచి దయచూపమని దైవాన్ని ప్రేరేపించకపోతే అల్లాహ్ కూడా ఎన్నటికీ దయతలిచేవాడు కాదని చెబుతాడు.

48. అంటే, పరమ ప్రభువు అల్లాహ్ వారిని నిజంగానే తనకు సహవర్తులుగా నియమించుకున్నాడని, తన దైవత్వపు పనుల్లో

وَلَوْ يُؤَاخِذُ اللّٰهُ النَّاسَ بِظُلْمِهِمْ مَّا تَرَكَ عَلَيْهَا مِنْ دَآبَّةٍ وَّلٰكِنْ يُّؤَخِّرُهُمْ
إِلَىٰٓ أَجَلٍ مُّسَمًّى ۚ فَإِذَا جَآءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُوْنَ سَاعَةً وَّلَا يَسْتَقْدِمُوْنَ ﴿٦١﴾
وَيَجْعَلُوْنَ لِلّٰهِ مَا يَكْرَهُوْنَ وَتَصِفُ أَلْسِنَتُهُمُ الْكَذِبَ أَنَّ لَهُمُ الْحُسْنٰى ۚ لَا جَرَمَ
أَنَّ لَهُمُ النَّارَ وَأَنَّهُمْ مُّفْرَطُوْنَ ﴿٦٢﴾ تَاللّٰهِ لَقَدْ أَرْسَلْنَآ إِلَىٰٓ أُمَمٍ مِّنْ قَبْلِكَ
فَزَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ أَعْمَالَهُمْ فَهُوَ وَلِيُّهُمُ الْيَوْمَ وَلَهُمْ عَذَابٌ أَلِيْمٌ ﴿٦٣﴾ وَمَآ أَنْزَلْنَا
عَلَيْكَ الْكِتٰبَ إِلَّا لِتُبَيِّنَ لَهُمُ الَّذِي اخْتَلَفُوْا فِيْهِ ۙ وَهُدًى وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٦٤﴾

61 – 62 అల్లాహ్, ఒకవేళ జనుల్ని వారి అత్యాచారానికిగాను వెంటనే పట్టుకున్నట్లయితే భూతలంలో ఏ ఒక్క ప్రాణినీ వదిలేవాడు కాడు. కాని ఆయన ప్రతి ఒక్కరికీ ఒక నిర్ణీత వ్యవధి వరకు గడువునిస్తాడు, తరువాత ఆ సమయం తారసిల్లగానే దానికి ఒక్క ఘడియ కాలం కూడా వెనుకా ముందు కాజాలదు. నేడు వీరు అల్లాహ్ కొరకు ప్రతిపాదిస్తున్నవి స్వయంగా తమ కొరకే ఇష్టం లేనటువంటివి, తమకు అంతా మేలే మేలని వీరి నోళ్ళు చెప్పేదంతా శుద్ధఅబద్ధం. వీరికయితే ఒక్కటే నిర్ణయమయి ఉంది, అది నరకాగ్ని. వీరు తప్పనిసరిగా అందరికన్నా ముందు అందులోకి పంపించబడతారు.

63 – 64 దేవుని మీద ఒట్టు, ముహమ్మద్, నీకు పూర్వం కూడా మేము దైవసందేశహరుల్ని అనేక జాతులలో పంపి ఉన్నాము. (మునుపు కూడా ఇలాగే జరిగేది) షైతాన్ వారి దుశ్చేష్టల్ని వారికి సొగసయినవిగా చేసి చూపెట్టాడు (ఫలితంగా వారు దైవసందేశహరుల మాట నమ్మలేదు). ఆ షైతానే నేడు వీరికి కూడా సంరక్షకుడయి ఉన్నాడు, వీరేమో వ్యథాభరితమయిన శిక్షకు పాత్రులవుతున్నారు. మేము ఈ గ్రంథాన్ని నీకు అవతరింపజేయడానికి కారణం, వీరు ఏ విభేదాలకులోనయి ఉన్నారో వాటి వాస్తవికతను నీవు వారికి విడమర్చి తెలుపాలన్నది. ఈ గ్రంథం మార్గదర్శినిగా, కారుణ్యవాహినిగా రూపొంది అవతరించింది – దీనిని మనసారా నమ్మేవారి కొరకు.[53]

కొన్నింటిని లేదా తన సామ్రాజ్యపు ప్రాంతాల్లో కొన్నింటిని వారికి అప్పజెప్పాడని ఏ ప్రామాణిక జ్ఞాన మార్గం ద్వారానూ వారికి నిర్దిష్టంగా ధ్రువపడలేదు అన్నమాట.

49. అంటే, వాటికి మొక్కుబడి, సమర్పణ, అర్చనలు అర్పించు కోవడానికి తమ ఆదాయంలో, తమ భూఉత్పాదనల్లో ఒక భాగాన్ని కేటాయించిపెడతారు.

50. అరేబియా బహుదైవారాధకుల ఆరాధ్యులలో దేవుళ్ళు తక్కువ మంది ఉండేవారు, దేవతలే అధికం. ఆ దేవతలు, దేవుని కూతుళ్ళని వారు నమ్మేవారు. అలాగే దైవదూతల్ని సయితం వారు దేవుని కూతుళ్ళుగా భావించేవారు.

51. అంటే, కుమారులు.

52. అంటే, తమ కొరకు కూతురయితే అవమానకరంగా భావిస్తారు, కాని అదే దైవానికయితే కూతురు కావాలని ఎలాంటి జంకు లేకుండా ప్రతిపాదిస్తారు. దైవానికి అసలు సంతానాన్ని ప్రతిపాదించడమే తీవ్రమయిన అజ్ఞానం, దైవం పట్ల అపచారం. అరేబియా బహుదైవారాధకుల ఈ ధోరణిని ఈ ప్రత్యేక కోణంలో

وَاللّٰهُ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَحْيَا بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ؕ اِنَّ فِيْ ذٰلِكَ
لَاٰيَةً لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ﴿٦٥﴾ وَاِنَّ لَكُمْ فِي الْاَنْعَامِ لَعِبْرَةً ؕ نُسْقِيْكُمْ مِّمَّا ع ٨
فِيْ بُطُوْنِهٖ مِنْۢ بَيْنِ فَرْثٍ وَّ دَمٍ لَّبَنًا خَالِصًا سَآئِغًا لِّلشّٰرِبِيْنَ ﴿٦٦﴾

65 (నీవు ప్రతి వర్షాకాలంలోనూ చూస్తుంటావు:) అల్లాహ్ గగనతలం నుండి నీటిని కురిపించాడు, దానిమూలంగా నిర్జీవంగా పడి ఉన్న నేలలో అకస్మాత్తుగా జీవం పోశాడు. నిశ్చయంగా వినేవారి కొరకు ఇందులో ఒక సూచన ఉంది.[53అ] ع 8

66 మీ పశువుల్లోనూ మీ కొరకు ఒక గుణపాఠం ఉంది. వాటి కడుపులో నుంచి పేడ, నెత్తుటి నడుమ మేము ఒక పదార్థాన్ని మీకు త్రాపిస్తాము, అంటే స్వచ్ఛమయిన పాలు,[54] త్రాగేవారికి ఎంతో సరళస్వాదిష్టమయినది.

తప్పు పట్టడానికి కారణం అల్లాహ్‌కు సంబంధించిన వారి భావనలోని హైన్యాన్ని, నైచ్యాన్ని విశదపరచడం. ఇంకా బహు దైవారాధనా ప్రధానమయిన విశ్వాసాలు అల్లాహ్ విషయంలో ఎంత దుస్సాహసానికి, ఎంత అపచారానికి పాల్పడేలా వారిని దిగజార్చాయో తెలుపడం. వారెంతగా స్పృహ హీనులయి పోయారంటే, ఇలాంటి విషయాలు మాటలాడటంలో వారికి ఎటువంటి తప్పు కూడా అగుపడటం లేదు అని ఎత్తిచూపడం.

53. మరో మాటలో చెప్పాలంటే, ఈ గ్రంథం అవతరణ వల్ల ఇప్పుడు వీరికి చాలా మంచి అవకాశం దొరికింది; భ్రమలు, మూఢనమ్మకాలు అంధానుసరణ భావాల కారణంగా వారు అసంఖ్యాకమయిన విభిన్న పంథాలలో, మతాలలో వేరువేరయి పోయారు. దీనికి బదులు వారు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించగలిగే సుస్థిరమయిన ఒకే సత్య ప్రాతిపదికగా దీన్ని గ్రహించగలరు. ఇలాంటి వరప్రసాదం అందిన తరువాత కూడా తమ వెనుకటి స్థితికే ప్రాధాన్యతనిచ్చే అవివేకులు ఇక, తమ వినాశం, పరాభవాలు తప్ప మరో ఫలితాన్ని చూడబోరు. దీని మీదట ఈ గ్రంథాన్ని నమ్మేవారే రుజుమార్గాన్నీ పొందుతారు, వారే శుభాలు, కారుణ్యాల సిరులు పొందుతారు.

53 అ) అంటే, ఈ దృశ్యం ప్రతి సంవత్సరం మీ కళ్ళ ముందర కదలాడుతూనే ఉంటుంది. నేల పూర్తిగా ఏమీ లేని చదనపు మైదానంలా ఉంటుంది. అందులో జీవమున్న ఏ సూచనా గోచరించదు, గడ్డి పరకా కానరాదు, తీగలూ రెమ్మలూ అగుపడవు, పువ్వులూ ఆకులూ కనిపించవు, ఎటువంటి కీటకాలూ కనబడవు. ఇంతలో వర్షాకాలం వస్తుంది. తొలకరి వానలకే నేలపైన జీవం ఊటలయి పెల్లుబుకడం మొదలవుతుంది. భూమి పొరల్లో దాగి ఉన్న అనేక వ్రేళ్ళు ఎకాఎకీన బ్రతికి నిలబడతాయి. ప్రతిదానికి పచ్చిక మెరుస్తుంది. ఆ పచ్చిక, నిరుడు వానాకాలంలోనూ పుట్టీ చచ్చిపోయిందే. అసంఖ్యాకమయిన కీటకాలు వేసవిలో నామరూపాల్లేకుండా సమసిపోయినవి అకస్మాత్తుగా క్రిందటి వానాకాలంలో మాదిరిగానే ఠీవీగా బయటపడతాయి. ఇదంతా మీ జీవితంలో మీరు మాటిమాటికీ చూస్తూనే ఉంటారు. అయినప్పటికీ మరణించిన తరువాత మానవులనందరినీ అల్లాహ్ తిరిగి బ్రతికించి లేపుతాడన్నమాట ప్రవక్త నోట వింటే మీకు విస్మయం కలుగుతుందేమిటీ? ఈ విస్మయానికి కారణం, మీ పరిశీలన, బుద్ధిలేని పశుప్రాయమయి నటువంటి పరిశీలన కావడం తప్ప మరేమిటీ? మీరు విశ్వ వ్యవస్థలోని మహిమలు చూస్తారు, కాని వాటి వెనక విశ్వకర్త శక్తి, యుక్తి, ఔచితీ చిహ్నాలు కానలేరు. లేకపోతే, ప్రవక్త వివరణ వినగానే, ఈ సంకేతాలన్నీ అతని మాటను బలపరుస్తున్నాయని మీ హృదయం ఎలుగెత్తి చాటేది.

54. "పేడ, నెత్తుటి నడుమ" అంటే భావం, జంతువులు తీసుకునే ఆహారానికి ఒకవైపు నెత్తురు తయారయితే మరోవైపున దాని

وَمِنْ ثَمَرٰتِ النَّخِيْلِ وَالْاَعْنَابِ تَتَّخِذُوْنَ مِنْهُ سَكَرًا وَّ رِزْقًا حَسَنًا ؕ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ﴿٦٧﴾ وَاَوْحٰى رَبُّكَ اِلَى النَّحْلِ اَنِ اتَّخِذِيْ
مِنَ الْجِبَالِ بُيُوْتًا وَّمِنَ الشَّجَرِ وَمِمَّا يَعْرِشُوْنَ ﴿٦٨﴾ ثُمَّ كُلِيْ مِنْ كُلِّ
الثَّمَرٰتِ فَاسْلُكِيْ سُبُلَ رَبِّكِ ذُلُلًا ؕ يَخْرُجُ مِنْۢ بُطُوْنِهَا شَرَابٌ مُّخْتَلِفٌ
اَلْوَانُهٗ فِيْهِ شِفَآءٌ لِّلنَّاسِ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ﴿٦٩﴾

67 (అలాగే) ఖర్జూరపు చెట్లు, ద్రాక్ష తీగల ద్వారా కూడా మేము ఒక పదార్థాన్ని మీకు త్రాపిస్తాము, దాన్ని మీరు మత్తుగొలిపేదిగా కూడా మలచుకుంటారు, పరిశుద్ధమయిన ఆహారంగా కూడా చేసుకుంటారు.[55] బుద్ధినుపయోగించే వారి కొరకు నిశ్చయంగా ఇందులో ఒక సూచన ఉంది.

68 – 69 ఇంకా చూడు, నీ ప్రభువు, తేనెటీగకు ఈ మాటను 'వహీ' ద్వారా తెలిపాడు:[56] కొండల్లో, చెట్లల్లో, పందిళ్ళ కెక్కించిన తీగల్లో నీ తుట్టెల్ని నిర్మించుకో, అన్ని రకాల పళ్ళ రసాన్ని గ్రోలు, నీ ప్రభువు చక్కబరచిన దారుల్లో తిరుగాడు.[57] ఈ తేనెటీగలో నుంచి రంగురంగుల ఒక పానీయం స్రవిస్తుంది, అందులో ప్రజల కొరకు నివారణ ఉంది.[58] యోచన, చింతన చేసే జనులకు ఇందులోనూ నిశ్చయంగా ఒక సూచన ఉంది.[59]

వ్యర్థపదార్థంగా పేడ విసర్జింపబడుతుంది. కాని ఈ పశువులలోనే ఆడ జంతువుకు అదే ఆహారం వల్ల మరో పదార్థం కూడా ఉత్పన్నమవుతుంది. అది దాని ప్రత్యేకత, రంగు, వాసన, ప్రయోజనం, ఉద్దేశం రీత్యా ఆ రెంటికీ పూర్తిగా భిన్నమయింది. ముఖ్యంగా పాడి పశువుల్లోనయితే ఈ పదార్థం ఎంతో అధికంగా ఉత్పన్నమవుతుంది. అవి తమ దూడల అవసరాన్ని తీర్చిన తరువాత మానవుల కోసం కూడా ఉత్తమమయిన ఆహారంగా అధిక పరిమాణంలో అందజేస్తాయి.

55. ఇందులో ఒక విషయం పట్ల సంకేతం కూడా ఉంది. పండ్ల రసంలో మానవునికి ప్రాణదాయకమయిన ఆహారం కాగల పదార్థముంది, ఇంకా క్రుళ్ళి అల్‌కోహల్‌గా మారే పదార్థమూ ఉంది. ఇక ఇది మానవుని ఎన్నిక శక్తిపై ఆధారపడి ఉంది, అతను ఈ సరోవరం నుండి పరిశుద్ధ ఆహారాన్ని గ్రహిస్తాడో లేదా బుద్ధీ వివేకాలను కాజేసే సారాయిని సాధిస్తాడో. మరో సంకేతం సారాయి నిషిద్ధతకు సంబంధించింది కూడా ఇందులో దాగి ఉంది – అది పరిశుద్ధ పదార్థం కాదన్నది.

56. 'వహీ' అన్న అరబీ పదానికి అర్థం, గోప్యమయిన, సూక్ష్మమయిన సంకేతమని, అది, సంకేతం చేసేవాడు, పొందేవాడు తప్ప మరెవరూ గ్రహించలేనటువంటిది అని వస్తుంది. ఇదే ఔచిత్యంతో దాన్ని 'ఇల్కా' (మనసులో ఏదయినా మాటను ప్రేరేపించడం), 'ఇల్హామ్' (రహస్యబోధన, హితవు) అనే అర్థంలోనూ వాడతారు. అల్లాహ్ తన సృష్టికి చేసే బోధన ఏ పాఠశాల, బడిలో ప్రాప్తం కాదు. దాన్ని ఇలాంటి సూక్ష్మమయిన సంకేతాల ద్వారా బోధించడం జరుగుతుంది. బయటికి ఒకడు బోధిస్తూ, మరొకడు బోధన పొందుతూ కనిపించడు. అందువల్ల దీన్ని ఖుర్ఆన్‌లో వహీ, ఇల్హామ్, ఇల్కా అనే పదాలనుపయోగించి భావాన్వయం చేయడం జరిగింది. ఇప్పుడయితే ఈ మూడు పదాలూ మూడు వేర్వేరు పారిభాషిక పదాలుగా రూపొందాయి. వహీ అనే పదం ప్రవక్తలకు ప్రత్యేకించబడింది. ఇల్హామ్ అనేది దేవుని సన్నిహిత, ప్రత్యేక దాసులకు వర్తింపజేయబడింది. ఇల్కా అన్నది దీనికన్నా సామాన్యమయింది.

కాని ఖుర్ఆన్‌లో ఈ పారిభాషిక వ్యత్యాసం కానరాదు. ఇందులో ఆకాశాలకూ వహీ అందజేయబడుతుంది, దానికనుగుణంగా అక్కడి వ్యవస్థ అంతా కొనసాగుతుంది. "ప్రతి ఆకాశానికి దానికి తగినటువంటి వహీ పంపాము" (హామీమ్ అస్సజ్దా:12). భూమికీ వహీ అవుతుంది. ఆ సంకేతం పొందగానే అది తన గాధనంతా వినిపిస్తుంది. "అదిగో ఆ రోజున అది (భూమి) తన (కు సంభవించిన) విషయాలన్నీ వివరిస్తుంది. ఎందుకంటే నీ ప్రభువు (అలా చేయమని) దానికి (వహీ ద్వారా) ఆదేశించి ఉంటాడు. (అజ్‌జిల్‌జాల్ : 4, 5). దైవదూతలకూ వహీ అవుతుంది. దానికనుగుణంగానే వారు పనిచేస్తారు. "అప్పుడు నీ ప్రభువు దైవదూతలకు (వహీ ద్వారా) ఇలా సంజ్ఞ చేస్తూ అన్నాడు, 'నేను మీకు తోడుగా ఉన్నాను...." (అల్‌అన్‌ఫాల్ : 12). తేనెటీగకు, దాని పూర్తి బాధ్యతను వహీ (సహజ బోధన)ద్వారా నేర్పడం జరుగుతోంది. చర్చలోని ఆయత్‌లో దీన్ని గమనించవచ్చు. ఈ వహీ తేనెటీగ వరకే పరిమితం కాదు. చేపకు ఈదడం, పక్షికి ఎగరడం, అప్పుడే పుట్టిన శిశువుకు పాలు త్రాగడం కూడా దైవికమయిన వహీ ద్వారానే నేర్పడం జరుగుతుంది. మానవునికి ఎలాంటి యోచన, చింతన, పరిశోధన, మీమాంసలు లేకుండానే తట్టే సరయిన ఉపాయం, కలిగే సవ్యమయిన అభిప్రాయం, ఆలోచన, కానవచ్చే సరయిన ఆచరణామార్గం కూడా వహీయే. 'మేము మూసా తల్లికి వహీ సంకేతం పంపాము, అతనికి పాలుపడుతూ ఉండమని....." (అల్ కసస్ :7). ఈ వహీ విషయంలో ఏ మానవుడినీ ఉపేక్షించడం జరుగలేదు. ప్రపంచంలో ఎన్నెన్ని ఆవిష్కారాలు జరిగాయో, ప్రయోజనకరమయిన ఎన్నెన్ని విషయాలు కనుగొనబడ్డాయో, గొప్ప గొప్ప పరిపాలకులు, విజేతలు, తత్వవేత్తలు, రచయితలు ఏ ఏ ఘనకార్యాలు సాధించారో వీటన్నింటిలో ఈ 'వహీ' పాత్ర అంతర్లీనమయి కానవస్తుంది. అంతేకాదు, సాధారణ మనుషులకూ ఇలాంటి అనుభవాలు కలగడం కూడా కద్దు. ఒక్కోసారి అలా కూర్చుని ఉండగానే మనసులో ఏదయినా విషయం ఉదయిస్తుంది, ఏదో ఉపాయం తడుతుంది, కలలో ఏదో కనిపిస్తుంది తరువాత అంతా అది అజ్ఞాతంగా ప్రాప్తమయిన సరయిన మార్గదర్శకత్వం అని అనుభవపూర్వకంగా తెలుస్తుంది.

ఈ అనేక రకాలలో ఒక ప్రత్యేక రకమయిన వహీ ప్రవక్తలకు అనుగ్రహించబడేది. ఈ వహీ దాని ప్రత్యేకతల దృష్ట్యా ఇతర రకాల కన్నా ఎంతో భిన్నమయింది. ఇందులో వహీని గ్రహించే వారికి తప్పనిసరిగా దాని స్పృహ కలుగుతుంది – ఇది దైవం తరఫున అందుతోందని. అది దైవం పక్షాన వస్తోందనే దృఢవిశ్వాసం వారికి ఉంటుంది. అందులో విశ్వాసాంశాలు, ఆదేశాలు, శాసనాలు, మార్గబోధనలు ఉంటాయి. దాన్ని అవతరింపజేసే ఉద్దేశం, దాని ద్వారా మానవాళికి ప్రవక్త దారి చూపాలన్నది.

57. 'ప్రభువు చక్కబరచిన దారులు' అన్న సంకేతం, తేనెటీగల ఒక వర్గం కృషి సలిపే వ్యవస్థ అంతటినీ, విధానాన్నీ సూచిస్తోంది. వాటి తుట్టెల నిర్మాణం, ఆ వర్గాల సంఘీభావం, వాటిలో విభిన్న కార్యకర్తల విభజన, వాటి ఆహారం సరఫరా కొరకు ఎడతెగని రాకపోకలు, అవి నియమబద్ధంగా తేనె తయారుచేసి ప్రోగుచేస్తూ పోవడం, ఇవన్నీ వాటి ప్రభువు వాటి కార్యాచరణ కొరకు చక్కబరచిన దారులు. ఇక ఆ మీదట అవి ఆలోచించే, పథకాలు రచించే అవసరం ఎంతమాత్రం కలగదు. అది ఒక నిర్ణీత వ్యవస్థ. దాని ప్రకారమే ఒక క్రమపద్ధతిలో ఈ చిన్న చిన్న పంచదార ఫ్యాక్టరీలు వేనవేల సంవత్సరాలుగా ఎడ తప్పకుండా పనిచేస్తూ పోతున్నాయి.

58. తేనె ఒక ప్రయోజనకరమయిన, రుచికరమయిన ఆహార పదార్థం అన్నది అందరికీ సుస్పష్టమే. అందువల్ల ఆ విషయాన్ని ప్రస్తావించడం జరగలేదు. ఇంతకు అందులో రోగ నివారణ శక్తీ ఉండటం అన్నది కాస్త నిగూఢ విషయం, అందువల్ల దాన్ని ఎరుకపరచడం జరిగింది. కొన్ని వ్యాధుల్లో తేనె స్వయంగానే చాలా లాభదాయకం. అందులో, పువ్వుల మకరందం, పండ్ల రసం, వాటి గ్లూకోజ్ అత్యుత్తమ రూపంలో ఉంటుంది. పైగా తేనెలో ప్రత్యేకత ఉంది. అది స్వయంగానూ క్రుళ్ళదు, ఇతర పదార్థాలనూ అది చాలా కాలం వరకు భద్రపరుస్తుంది. దీని ఈ విశిష్టత మందుల తయారీలో అది వినియోగపడేలా చేస్తుంది. ఈ కారణం వల్ల ప్రపంచాన మందుల తయారీ విధానంలో అనేక శతాబ్దుల వరకు అది భద్రపరిచే పదార్థం (Preservative)గా అల్‌కొహాల్‌కు బదులు వాడబడేది. అంతేకాక ఏదయినా ప్రాంతంలో ఒక ప్రత్యేక మూలిక అధికంగా దొరికేచోట తేనెటీగ పనిచేసినట్లయితే ఆ ప్రాంతంలో దొరికే తేనె కేవలం తేనె మాత్రమే కాదు, ఆ మూలికకు సంబంధించిన

وَاللّٰهُ خَلَقَكُمْ ثُمَّ يَتَوَفّٰىكُمْ ۚ وَمِنْكُمْ مَّنْ يُّرَدُّ اِلٰٓى اَرْذَلِ الْعُمُرِ
لِكَيْ لَا يَعْلَمَ بَعْدَ عِلْمٍ شَيْـًٔا ۗ اِنَّ اللّٰهَ عَلِيْمٌ قَدِيْرٌ ۝ ع ۹ ۱۵

70 ఇంకా గమనించండి, అల్లాహ్ మిమ్మల్ని పుట్టించాడు, తిరిగి ఆయనే మీకు మృత్యువునిస్తాడు,[60] మరి మీలో ఒకరు అత్యంత హీనమయిన వయసుకు చేర్చబడతారు, అప్పుడు అన్నీ ఎరిగిన తరువాత తిరిగి ఏమీ ఎరుగకపోవడానికి.[61] యదార్థానికి అల్లాహ్ మాత్రమే పరిపూర్ణ జ్ఞానం కలవాడు, సర్వశక్తి సామర్థ్యాలూ ఉన్నవాడు. ع 9

ఉత్తమ సారం కూడా అందులో ఉంటుంది; ఇంకా ఏ వ్యాధి ఔషధిని దైవం ఆ మూలికలో సృజించాడో ఆ వ్యాధికి ఆ తేనే బాగా ఉపకరిస్తుంది కూడా. తేనేటీగ ద్వారా ఈ పని సక్రమంగా చేయించుకున్నట్లయితే విభిన్న మూలికా ప్రధానమయిన మందులసారం వేర్వేరుగా దాని ద్వారా గ్రహించి వేర్వేరుగా భద్రపరచినట్లయితే ఈ తేనె మా దృష్టిలో లెబొరేటరీలలో తీసిన ఔషధీసారం కన్నా ఎన్నో రెట్లు ప్రయోజనకరంగా ఉంటుంది.

59. ఈ ప్రసంగం ఉద్దేశ్యం, ప్రవక్త మహనీయుల సందేశంలోని రెండవ అంశాన్ని సత్యమయినదిగా నిరూపించడం. తిరస్కారులు, బహుదైవారాధకులు కేవలం రెండు విషయాల కారణంగానే ప్రవక్త శ్రీ(స)ని వ్యతిరేకించేవారు. ఒకటి, ఆయన (స) బోధించే పరలోక జీవిత భావన. దానివల్ల నైతికతకు సంబంధించిన వ్యవస్థ అంతా మారిపోతుంది. రెండు, ఆయన చాటే దేవుని ఏకత్వపు భావన. ఒకే దైవాన్ని ఆరాధ్యుడుగా, విధేయతా కేంద్రంగా, ఆపద్బాంధవుడుగా, మొరలాలకించేవాడుగా ప్రకటిస్తున్నారు. దీనివల్ల బహుదైవారాధన, దైవ తిరస్కారం ఆధారంగా నిర్మాణమయిన జీవన వ్యవస్థ అంతా తప్పయినదిగా నిర్ణయమవుతుంది. మహనీయ ముహమ్మద్ (స) సందేశంలోని ఈ రెండు అంశాలను సత్యమయినవిగా నిరూపించ డానికే ఇక్కడ విశ్వంలోని నిదర్శనాల పట్ల దృష్టి మరల్చడం జరిగింది. ఉద్దేశ్యం ఏమిటంటే మీ చుట్టు పట్ల నున్న ప్రపంచాన్ని పరికించి చూడండి. ఇక్కడ అన్ని వైపులా కానవచ్చే నిదర్శనాలు ప్రవక్త మాటను ధ్రువపరుస్తున్నాయా లేదా మీ మూఢ నమ్మకాలు, ఊహలను బలపరుస్తున్నాయా? మీరు మరణించిన తరువాత తిరిగి బ్రతికింపబడతారని ప్రవక్త చెబుతున్నారు. మీరు దాన్ని కానిపనిగా అభివర్ణిస్తున్నారు. కాని ప్రతి వానాకాలంలో, మలి సృష్టి సాధ్యం అవడమే కాదు, అది అనుదినం మీ కళ్ళముందరే సంభవిస్తూ ఉంది అని భూమి నిరూపిస్తోంది. ఈ విశ్వం దైవం లేకుండా లేదని ప్రవక్త అంటున్నారు. మీలోని నాస్తికులు ఈ మాటను ఆధారంలేని వాదనగా కొట్టిపారేస్తున్నారు. కాని పశువుల శరీర నిర్మాణం, ఖర్జూరం, ద్రాక్ష రూపాలు, తేనెటీగ సృష్టి ఏమని చెబుతున్నాయి? ఒక విజ్ఞతా ధురంధరుడు, కరుణామయ ప్రభువు వీటినన్నింటినీ రూపకల్పన చేశాడని సాక్ష్యం పలకడం లేదా? లేకపోతే ఇన్ని జంతువులు, వృక్షాలు, ఇన్ని తేనెటీగలు కలసి మానవుని కోసం ఇంతటి శ్రేష్ఠమయిన, రుచికరమయిన, లాభదాయకమయిన పదార్థాలు, ఇంత నియమబద్ధంగా ఉత్పత్తి చేస్తూ ఉండటం ఎలా సాధ్యమయ్యేది? ఆరాధనకు, స్తోత్రం, కీర్తనలకు, కృతజ్ఞతాభివందనాలు చెల్లించుకోవడానికి, భక్తీప్రపత్తుల ప్రకటనకు యోగ్యుడయిన వాడు అల్లాహ్ తప్ప మరెవరూ మీకు లేడని ప్రవక్త అంటారు. మీలోని బహుదైవారాధకులు దీనికి ముక్కు విరుచుకుంటారు, కనుబొమ్మలు చిట్లించుకుంటారు, తమ అసంఖ్యాక ఆరాధ్యుల మొక్కుబడులు చెల్లించడం పట్ల పట్టుపడతారు. కాని మీరే చెప్పండి, ఈ పాలు, ఖర్జూరాలు, ద్రాక్ష, తేనె ఎంతో మేలయిన ఈ ఆహార పదార్థాలు మీకు దైవం తప్ప మరెవరయినా అనుగ్రహించిన వరప్రసాదాలేనా? ఏ దేవీదేవతలు లేదా ఏ వలీ మహనీయుడు మీ ఆహార సరఫరాకు ఈ ఏర్పాట్లన్నీ చేసి పెట్టారు?

60. అంటే, మీ పోషణ, ఉపాధి కల్పన ఏర్పాట్లన్నీ అల్లాహ్ చేతుల్లో ఉన్నాయనడం మాత్రమే యదార్థం కాదు. మీ జీవన్మరణాలు రెండూ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయన్నదీ వాస్తవమే, మరొకరెవరికీ జీవితాన్ని ఇచ్చే అధికారమూ లేదు, మృత్యువునిచ్చే అధికారమూ లేదు.

وَاللّٰهُ فَضَّلَ بَعْضَكُمْ عَلٰى بَعْضٍ فِى الرِّزْقِ ۚ فَمَا الَّذِيْنَ فُضِّلُوْا بِرَآدِّىْ رِزْقِهِمْ عَلٰى مَا مَلَكَتْ اَيْمَانُهُمْ فَهُمْ فِيْهِ سَوَآءٌ ۭ اَفَبِنِعْمَةِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٧١﴾

71 చూడండి, ఉపాధి విషయంలో అల్లాహ్, మీలో కొందరికి కొందరిపైన ఆధిక్యతను అనుగ్రహించాడు. అయితే ఈ ఆధిక్యత అనుగ్రహించబడిన వారు తమ ఉపాధిని తమ బానిసలకు మరలించి ఉభయులూ ఈ ఉపాధిలో సమాన భాగీదారులయ్యేలా చేసేవారయితే కారు. అలాంటప్పుడు అల్లాహ్ చేసిన మేలును గుర్తించడానికే ఈ జనులు నిరాకరిస్తున్నారా?[62]

61. అంటే, దేని మూలంగానయితే భువిలోని ఇతర సృష్టిరాశులకు ప్రతిగా మీకు శ్రేష్ఠత ప్రాప్తించిందో, మీరు గర్వపడే ఆ జ్ఞానం కూడా దైవం ప్రసాదించిందే. మీరు స్వయంగా మీ కళ్ళతోనే గుణపాఠం గరిపే ఈ దృశ్యం చూస్తూ ఉంటారు; దైవం ఏ మనిషికయినా సుదీర్ఘ ఆయుష్షు ప్రసాదిస్తే, యవ్వనంలో ఇతరులకు బుద్ధి చెప్పే ఆ వ్యక్తే మాంసపు ముద్దగా మారిపోతాడు, అతనికి తన తనువుపైనే స్పృహ మిగులదు.

62. ప్రస్తుత కాలంలో ఈ ఆయత్‌కు ఎంతో విచిత్రమయిన అర్థాన్ని ఆపాదించారు. ఖుర్ఆన్ ఆయత్‌లను వాటి పూర్వాపరాల నుండి వేరుచేసి, ఒక్కొక్క ఆయత్‌కు వేర్వేరు అర్థం గ్రహించడం వల్ల ఎటువంటి అంతంకాని, అర్థరహితమయిన భావాన్వయాలకు అది దారితీస్తుందో తెలుసుకునేందుకు ఇది అతిహేయమయిన ఉదాహరణ. కొందరు ఈ ఆయత్‌ని ఇస్లామ్ ప్రతిపాదించే సంపాదనా సిద్ధాంతానికి మూలమని, సంపాదన చట్టానికి ముఖ్యమయిన అధికరణ అని పరిగణించారు. వారి ప్రకారం ఆయత్ ఉద్దేశ్యం, అల్లాహ్ ఎవరికయితే ఉపాధిలో ఆధిక్యత ప్రసాదించాడో వారు తమ ఉపాధిని తమ నౌకరులు, దాసదాసీలకు తప్పక తిరిగి పంచి పెట్టాలి. వారలా తిరిగి ఇవ్వకపోతే, అల్లాహ్ వరప్రసాదానికి వారు కృతఘ్నులుగా ఎంచబడతారు. నిజానికి ఈ ప్రసంగ క్రమం మొత్తాన ఆర్థిక సంపాదనకు సంబంధించిన చట్టాన్ని వివరించే సందర్భమేదీ కానరాదు. పైనుంచి జరుగుతున్న ప్రసంగం అంతా బహుదైవారాధనను తిరస్కరించే, ఏకేశ్వరోపాసనను సమర్థించే విషయంపైనే జరుగుతోంది. దీని తరువాత కూడా ఇదే విషయపరంపర కొనసాగుతోంది. ఈ ప్రసంగం మధ్యలో అకస్మాత్తుగా సంపాదన చట్టం అధికరణను ఒక దాన్ని ప్రస్తావించడంలో అర్థమేముందీ? ఆయత్‌ను దాని పూర్వాపరాల మధ్యన పరిశీలిస్తే ఇక్కడ ఈ అర్థానికి పూర్తిగా వ్యతిరేకమయిన విషయాన్ని చర్చించడం జరుగుతోందని తెలుస్తోంది. ఇక్కడ ఒక ఆధారాన్ని ఎత్తిచూపి ఇలా వాదించడం జరిగింది: మీరు స్వయంగా మీ సొమ్ములోనుంచి మీ దాసదాసీలకు, నౌకరులకు సమాన వాటానివ్వరు – నిజానికి ఆ సొమ్ము కూడా దైవం ప్రసాదించినదే. అలాంటప్పుడు అల్లాహ్ మీకు చేసిన మహోపకారాలకు కృతజ్ఞతగా అల్లాహ్‌తోపాటు ఎలాంటి అధికారంలేని ఆయన దాసులకు సయితం భాగం చేకూర్చడం ఏ విధంగా సరయినదని మీరు భావిస్తున్నారు, పైగా అధికారాల్లోనూ, హక్కుల్లోనూ ఈ అల్లాహ్ దాసులు కూడా ఆయనతోపాటు సమానంగా భాగీదారులని మీ అంతట మీరు తలపోయడం సమంజసమెలా అవుతుందనుకున్నారు.

సరిగ్గా ఇదే వాదనను, ఈ విషయం ఆధారంగానే రూమ్ సూరా 28వ ఆయత్‌లోనూ ముందుంచడం జరిగింది. అక్కడ దాని పదాలు ఇవి : "అల్లాహ్ మీ ముందు స్వయంగా మీ వ్యక్తిత్వంలోనుంచే ఒక ఉదాహరణ ఎత్తిచూపుతున్నాడు. మేము మీకు ఇచ్చి పెట్టిన ఉపాధిలో మీ బానిసలూ మీకు భాగస్వాములేనా? – పైగా మీరున్నూ వారున్నూ సమానులేనా? మీకు సమానులయిన వారి పట్ల భయపడేలానే మీరు వారంటే భయపడుతున్నారా? ఈ విధంగా అల్లాహ్ విడమర్చి తన నిదర్శనాలు చూపెడతాడు – బుద్ధినుపయోగించే వారి కొరకు."

ఈ రెండు ఆయత్‌లను పోల్చి చూసినట్లయితే రెండూ ఒకే ఉద్దేశ్యం కోసం ఒకే ఉదాహరణను, ఒకే వాదనను ఆధారంగా ఉపయోగించాయి. రెండూ పరస్పరం ఒకదానికి మరొకటి వ్యాఖ్యానంగా పనిచేస్తున్నాయి.

وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ اَزْوَاجًا وَّجَعَلَ لَكُمْ مِّنْ اَزْوَاجِكُمْ بَنِيْنَ وَحَفَدَةً
وَّرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ؕ اَفَبِالْبَاطِلِ يُؤْمِنُوْنَ وَبِنِعْمَتِ اللّٰهِ هُمْ يَكْفُرُوْنَ ﴿٧٢﴾
وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَمْلِكُ لَهُمْ رِزْقًا مِّنَ السَّمٰوٰتِ وَالْاَرْضِ شَيْـًٔا وَّلَا
يَسْتَطِيْعُوْنَ ﴿٧٣﴾ فَلَا تَضْرِبُوْا لِلّٰهِ الْاَمْثَالَ ؕ اِنَّ اللّٰهَ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿٧٤﴾

72 – 74 ఆయనే అల్లాహ్, మీ కొరకు మీ రాశిలోనే జతలను సృష్టించినవాడు, మరాయనే ఈ భార్యల ద్వారా మీకు కొడుకులను, మనుమలను ప్రసాదించాడు, ఉత్కృష్టమయిన పదార్థాలు మీ భోజనానికి అనుగ్రహించాడు. మరయితే వీరు (ఇదంతా చూసీ తెలుసుకుని కూడా) మిథ్యనే నమ్ముకుంటున్నారా,[63] అల్లాహ్ చేసిన మేళ్ళను కాదంటున్నారా[64]– అల్లాహ్‌ను వదలి (వీరు) ఎవరినయితే పూజిస్తున్నారో ఆకాశాల నుండిగాని, భూమి నుండిగాని ఎలాంటి ఉపాధినివ్వడమయినా వారికి హస్తగతమయి లేనప్పుడు, వారు ఈ పని చెయ్యలేనప్పుడు? అందువల్ల అల్లాహ్‌కు దృష్టాంతాలు కల్పించకండి,[65] అల్లాహ్‌కు తెలుసు, మీకు తెలియదు.

కొందరు అపార్థానికి లోనవడానికి కారణం బహుశా "అల్లాహ్ చేసిన మేలును గుర్తించడానికే ఈ జనులు నిరాకరిస్తున్నారా?" అన్న పదాలేమో! వారు ఉపమానానికి వెంటనే ఈ మాట చూసి, తమకు లోబడి ఉండేవారికి ఉపాధి సంపాదనను పంచి ఇవ్వకపోవడమే అల్లాహ్ వరప్రసాదాలను తిరస్కరించడమని అనుకుని ఉంటారు. వాస్తవానికి అల్లాహ్ వరప్రసాదాల పట్ల కృతజ్ఞతను దైవేతర శక్తులకు అందజేయడమే ఖుర్ఆన్ దృష్టిలో అల్లాహ్ వరప్రసాదాల తిరస్కారం. ఈ విషయం ఖుర్ఆన్ అధ్యయనంలో ఏ కాస్త ప్రవేశమున్న వ్యక్తికయినా తెలిసిన విషయమే. ఈ విషయం ఖుర్ఆన్‌లో అనేక పర్యాయాలు పునరుక్తమయింది. ఖుర్ఆన్ పారాయణం, దాని లోతయిన అధ్యయనం చేసే అలవాటున్న వారికయితే ఇందులో అనుమానం కలగజాలదు. అయితే ఇన్డెక్సు (విషయానుక్రమణిక)ల ఆధారంగా తమకు నచ్చిన భావాలకు సంబంధించిన ఆయత్‌లను వెదికి తీసి వ్యాసాలు వ్రాసే వారికయితే ఇది తెలియకపోవచ్చు.

దైవవరప్రసాదాల తిరస్కారానికి సంబంధించిన ఈ భావాన్ని అర్థం చేసుకున్న తరువాత ఈ వాక్యానికి అర్థం తేటతెల్లమయి పోతుంది. వీరు స్వామి, దాసుల మధ్య తేడాను బాగా ఎరిగిన వారే అయినప్పుడు, స్వయంగా తమ జీవితాల్లో అనునిత్యం ఈ వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకునే మెలుగుతున్నప్పుడు ఒక్క అల్లాహ్ విషయంలోనే వీరు, ఇలా పట్టుపట్టడంలో అర్థం ఏమిటీ? ఆయన దాసుల్ని ఆయనకు సహవర్తులుగా ఎంచడం, ఆయన ద్వారా పొందిన వరప్రసాదాలకు వారికి కృతజ్ఞతలు అర్పించుకోవడం ఏమిటీ?

63. "మిథ్యను నమ్ముతున్నారు" అంటే, నిరాధారమయిన, అవాస్తవమయిన విశ్వాసం కలిగి ఉన్నారు. వారి సౌభాగ్య దౌర్భాగ్యాలను విధించడం, వారి మనోకాంక్షల్ని నెరవేర్చడం, మొరలాలకించడం, సంతానాన్నివ్వడం, ఉపాధి మార్గాలను చూపెట్టడం, వారి వ్యాజ్యాలను గెలిపించడం, వారిని వ్యాధుల నుండి రక్షించడం కొందరు దేవీదేవతలు, జిన్నులు, పూర్వపు మహనీయుల అధికారంలోగలదని నమ్మేవారన్న మాట.

64. మక్కా బహుదైవారాధకులు, ఈ వరప్రసాదాలన్నీ అల్లాహ్ ప్రసాదించినవే అన్న విషయాన్ని తిరస్కరించకపోయినా, ఈ వరప్రసాదాలను ప్రసాదించిన అల్లాహ్ మహోపకారాన్ని అంగీకరించడానికీ వారికి అభ్యంతరం లేకపోయినా వారు చేసే తప్పేమిటంటే, ఈ వరప్రసాదాలకు గాను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవడంతోపాటు అనేక అస్తిత్వాలకు సయితం నోటితోనూ, క్రియారూపంలోనూ కృతజ్ఞతలు అర్పించుకునేవారు. ఎలాంటి

ضَرَبَ اللّٰهُ مَثَلًا عَبْدًا مَّمْلُوْكًا لَّا يَقْدِرُ عَلٰى شَيْءٍ وَّمَنْ رَّزَقْنٰهُ مِنَّا رِزْقًا حَسَنًا
فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا وَّجَهْرًا ۚ هَلْ يَسْتَوٗنَ ۚ اَلْحَمْدُ لِلّٰهِ ۚ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝

75 అల్లాహ్ ఒక ఉపమానం ప్రస్తావిస్తున్నాడు;[66] ఒకడు బానిస, ఇతరుని హస్తగతమయి ఉన్నవాడు, స్వయంగా ఎలాంటి అధికారం లేనివాడు. మరొక వ్యక్తి ఉన్నాడు, అతనికి మేము ఉత్తమమయిన ఉపాధిని ప్రసాదించాము, అందులో నుంచి అతను గోప్యంగాను, బాహ్యంగాను బాగా ఖర్చుపెడతాడు. ఇక చెప్పండి, వీరు ఉభయులూ సమానులేనా?–అల్‌హమ్దులిల్లాహ్![67] కాని చాలా మంది (ఇంతటి సాధారణ విషయాన్ని) ఎరుగరు.[68]

నిరూపణ, ప్రామాణిక ఆధారం లేనిదే ఈ అస్తిత్వాలను వారు ఈ అనుగ్రహంలో భాగీదారులుగా పరిగణించేవారు. ఈ విషయాన్నే ఖుర్ఆన్ "అల్లాహ్ మహోపకారాన్ని తిరస్కరించడం" గా అభివర్ణించింది. ఖుర్ఆన్‌లో ఈ విషయం ఒక సూత్రప్రాయ మయిన నియమం రూపంలో ప్రతిపాదించడం జరిగింది. ఉపకారి చేసిన మేలుకు కృతజ్ఞత ఉపకారికాని వానికి చెల్లించడం వాస్తవానికి ఉపకారి చేసిన మేలును నిరాకరించడంతో సమానం అని చెబుతుంది ఖుర్ఆన్. ఇదే విధంగా మరో మాటను సయితం ఖుర్ఆన్ సూత్రప్రాయంగా చెబుతుంది, ఉపకారి విషయంలో, ఆయన స్వయంగానే తన అనుగ్రహం, దయాదాక్షిణ్యాలతో ఈ ఉపకారం చేయలేదని, ఫలానా వ్యక్తి మూలంగా, లేదా ఫలానా వారి వ్యక్తిత్వాన్ని పురస్కరించుకుని, లేదా ఫలానా వారి సిఫారసు కారణంగా, లేదా ఫలానా వారు కల్పించుకోవడం చేత చేశాడని ఎలాంటి ఆధారం, నిరూపణ లేకుండా అనుమానపడటం కూడా వాస్తవానికి ఆయన చేసిన మేలును తిరస్కరించడమే అవుతుందని అంటుంది.

ఈ రెండు సూత్రప్రాయమయిన విషయాలు పూర్తిగా న్యాయ బద్ధమయినవి, సామాన్య జ్ఞానం రీత్యా సమంజసమయినవి కూడా. ఏ వ్యక్తి అయినా ఎలాంటి జంకుగొంకు లేకుండా వీటి సామంజస్యతను అర్థం చేసుకోగలడు. ఉదాహరణకు, మీరు ఒక అవసరమున్న వానికి దయతలచి ఏదో సహాయం అందజేస్తారు. అతను వెంటనే లేచి మీ ముందరే ఈ సహాయ పడటంలో ఏ పాత్రాలేని మరో వ్యక్తికి కృతజ్ఞతలర్పించుకుంటాడు; మీరు మీ విశాల హృదయత కారణంగా అతని ఈ హేయమయిన చర్యను చూపోపు వహించి వదలివేయడం సాధ్యమే, ఆ పైన కూడా మీ సహాయాన్ని కొనసాగనివ్వడం కూడా సాధ్యమే. కాని మీ మనసులో, ఇతను అత్యంత మర్యాదహీనుడని, కృతఘ్నుడని తప్పక అనుకుంటారు. ఆ తరువాత విచారించగా, మీరు చేసిన సహాయం మీ మంచి మనసు వల్లనో, దాతృ గుణం వల్ల కాక ఆ మరో వ్యక్తి కోసం చేశారని అతడు భావించాడని, అందుకే ఆ విధంగా ప్రవర్తించాడని మీకు తెలిస్తే మీకు ఎలా ఉంటుంది? వాస్తవంగా అతను అనుకున్నది నిజం కానప్పుడు, అనివార్యంగా అతని చేష్టను మీరు అవమానకరంగా భావిస్తారు. అతని ఈ నీచమయిన ఆపాదనకు మీరు గ్రహించే భావం – అతడు మీ పట్ల తీవ్రమయిన అపార్థం, అనుమానాలకు గురయి ఉన్నాడనీ, మీరు దయా గుణంగల, వాత్సల్యశీలురయిన మనుషులుకారని అభిప్రాయం కలిగి ఉన్నాడనీ, మీరు కేవలం మిత్రపక్షపాతి, ఆప్త ప్రీతిగలవారనీ, కొందరు ఎన్నదగ్గ మిత్రుల ద్వారా ఎవరయినా వస్తే ఆ మిత్రుల కోసం అతని సహాయమయితే చేస్తారుకాని నిజానికి మీ చేత ఏదయినా మంచి అన్నది ఒనగూడటం కానిపని అనీ మాత్రమే.

65. "అల్లాహ్‌కు దృష్టాంతాలు కల్పించకండి" అంటే అల్లాహ్‌ను ప్రపంచ రాజుల్లా, మహారాజుల్లా భావించకండి; వందిమా గధులు, ఆప్తులయిన అధికారుల ద్వారా తప్ప వారి వద్దకు ఎవ్వరూ తమ విన్నపాలు చేరవేయలేరు. అలాగే అల్లాహ్ కూడా తన రాజదర్బారులో దైవదూతలు, అవులియా (దైవ సన్నిహితు లయిన భక్తులు) ఇతర సమీప భక్తుల నడుమ కొలువుదీరి ఉన్నాడని, ఎవరు ఏ పని చేయించుకోవాలన్నా ఈ పెద్దల మధ్యవర్తిత్వం లేకుండా ఆయన వద్ద ఏ పనీ జరగదని మీరు అనుమానించడం మొదలు పెట్టకండి.

وَ ضَرَبَ اللّٰهُ مَثَلًا رَّجُلَيْنِ اَحَدُهُمَاۤ اَبْكَمُ لَا يَقْدِرُ عَلٰى شَيْءٍ
وَّهُوَ كَلٌّ عَلٰى مَوْلٰىهُ ۙ اَيْنَمَا يُوَجِّهْهُّ لَا يَاْتِ بِخَيْرٍ ۟ هَلْ
يَسْتَوِيْ هُوَ ۙ وَمَنْ يَّاْمُرُ بِالْعَدْلِ ۙ وَهُوَ عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۷۶﴾ ع ١٠

76 అల్లాహ్ మరొక ఉపమానం చెబుతున్నాడు. ఇద్దరు మనుషులున్నారు. ఒకతను మూగవాడూ, చెవిటివాడు, ఏ పనీ చేయలేడు, తన స్వామికి భారంగా తయారయ్యాడు, అతను ఆ మనిషిని ఎక్కడికి పంపించినా ఒక్క మంచి పనీ అతని వల్ల నెరవేరదు. రెండవ వ్యక్తి న్యాయాన్ని ఆదేశిస్తాడు, తాను స్వయంగానూ రుజుమార్గాన నిలకడగా ఉన్నాడు. మీరే చెప్పండి, వీరుభయులూ సమానమేనా?[69] ع 10

66. అంటే, దృష్టాంతాల ద్వారానే విషయం అర్థం చేసుకోదలిస్తే అల్లాహ్ సరయిన ఉపమానాల ద్వారా మీకు సత్యాన్ని బోధపరుస్తాడు. మీరు ఇచ్చే ఉదాహరణలు తప్పయినవి, అందు వల్ల వాటి ద్వారా మీరు తప్పుడు ఫలితాలను పొందుతారు.

67. ప్రశ్నకు 'అల్‌హమ్దులిల్లాహ్'[u] కు మధ్య ఒక సూక్ష్మమయిన విరామముంది. దాన్ని పూర్తి చేయడానికి 'అల్‌హమ్దులిల్లాహ్' అన్న పదంలోనే భావగర్భితమయిన సంకేతముంది. ప్రవక్త(స) నోట ఈ ప్రశ్న విన్న తరువాత బహుదైవారాధకులు, ఉభయులూ సమానులే అని ఎలాగూ బదులివ్వలేరు. ఎవరయినా స్పష్టంగా ఉభయులూ సమానులుకారని పలికి ఉంటారు, మరొకరు అంగీకరించిన పక్షంలో దాని సహేతుక పరిణామాన్నీ అంగీకరించవలసి ఉంటుంది, దానివల్ల వారి బహుదైవారాధనాభావాన్ని తిరస్కరించినట్లు రూఢమయిపోయేది, అందువల్ల మౌనం వహించి ఉంటారు. ప్రవక్త ఇరువురి సమాధానం ఇలా పొంది 'అల్‌హమ్దులిల్లాహ్' అన్నారు. అంగీకరించేవారి అంగీకారానికీ 'అల్‌హమ్దులిల్లాహ్', మౌనం వహించిన వారి మౌనానికీ 'అల్‌హమ్దులిల్లాహ్'! మొదటి రూపంలో దీని భావం, "దైవానికి కృతజ్ఞతలు, ఇంత మాటయినా మీకు బోధపడింది" అన్నది. రెండవ రూపంలో దీని భావం, "ఏమిటీ గమ్మున ఉండి పోయావు? దైవానికి కృతజ్ఞతలు. ఎంత మంకుతనమున్నా ఆ ఉభయులూ సమానులని అనగలిగే ధైర్యం మీరు చేయలేక పోయారు" అన్న అర్థం వస్తుంది.

u 'అల్‌హమ్దులిల్లాహ్' అంటే స్తోత్రాలు, కృతజ్ఞతలు సర్వం అల్లాహ్‌కే చెల్లు అని అర్థం. సాధారణంగా దీన్ని సంతోషం, ప్రసన్నతలు వెలిబుచ్చడానికి వాడతారు. (అను)

68. మానవుల మధ్య అధికారంగల వారెవరో అధికారంలేని వారెవరో ఎవరయినా అతి స్పష్టంగా గుర్తిస్తారు. ఈ తేడాను దృష్టిలో ఉంచుకునే వారితో వేర్వేరుగా వ్యవహరిస్తారు కూడా. అయినప్పటికీ వీరు ఈ విధంగా మూర్ఖంగా, మూఢంగా, సృష్టికర్తకూ సృష్టికీ మధ్యగల వ్యత్యాసం తెలియనట్టుగా కనిపిస్తున్నారు. సృష్టికర్త అస్తిత్వంలోను, ఆయన గుణగణాలలోనూ, ఆయన హక్కులూ అధికారాలలోనూ - వారు సృష్టిని కూడా ఆయనకు తోడుగా భాగస్వామిగా పరిగణిస్తున్నారు. కేవలం సృష్టికర్త పట్లనే వ్యవహరించవలసిన విధానాన్ని వారు సృష్టితాల పట్ల అనుసరిస్తున్నారు. ప్రపంచంలో ఏదయినా అడగదలచినప్పుడు ఇంటి యజమానినే అడుగుతారు కాని ఇంటి నౌకరును కాదు. కాని అనుగ్రహ నిధిలో నుంచి అవసరాలను అర్థించవలసినప్పుడు విశ్వప్రభువును వదలి ఆయన దాసులముందు చెయ్యిచాచి అర్థిస్తారు.

69. మొదటి ఉపమానంలో అల్లాహ్‌కు, కృత్రిమ ఆరాధ్యులకు మధ్య వ్యత్యాసాన్ని, సాధికారత, అధికార రాహిత్యం రీత్యా ప్రస్ఫుటపరచడం జరిగింది. ఇక రెండవ ఉపమానంలో అదే వ్యత్యాసాన్ని ఇంకా విడమర్చి లక్షణాల రీత్యా వివరించడం జరిగింది. భావమేమిటంటే, అల్లాహ్‌కు, ఈ కృత్రిమ ఆరాధ్యులకు మధ్య వ్యత్యాసం కేవలం, ఒకరు సాధికార స్వామి అవడం మరొకరు అధికార రహిత దాసుడవటం మాత్రమే కాదు, మరో వ్యత్యాసం కూడా ఉంది. ఈ దాసుడు మీ మొరనూ ఆలకించలేడు దానికి సమాధానమూ ఇవ్వలేడు, ఏ పనినయినా సాధికారంగా స్వయంగా చేయనూలేడు. అంతేకాదు, స్వయంగా

وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَاۤ اَمْرُ السَّاعَةِ اِلَّا كَلَمْحِ الْبَصَرِ اَوْ هُوَ
اَقْرَبُ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿٧٧﴾ وَاللّٰهُ اَخْرَجَكُمْ مِّنْۢ بُطُوْنِ اُمَّهٰتِكُمْ لَا
تَعْلَمُوْنَ شَيْـًٔا ۙ وَّجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ وَالْاَفْـِٕدَةَ ۙ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٧٨﴾

77 నింగిలోనూ, నేలపైనా దాగి ఉన్న వాస్తవాల ఎరుక అయితే అల్లాహ్‌కే ఉంది.[70] ఇంకా ప్రళయం నెలకొనే వ్యవహారానికి ఎంతో సేపు పట్టదు – మనిషి కనురెప్ప వాల్చినంతే లేదా అంతకన్నా తక్కువే.[71] యదార్థానికి అల్లాహ్ సమస్తమూ చేయగల సమర్థుడు.

78 అల్లాహ్ మిమ్మల్ని మీ తల్లి కడుపుల నుండి వెలికి తీశాడు, అప్పుడు మీరు ఏమీ ఎరుగనటువంటి స్థితి. ఆయన మీకు వీనుల నిచ్చాడు, కన్నులనిచ్చాడు, ఆలోచించే మనసులనిచ్చాడు,[72] మీరు కృతజ్ఞతలు అర్పించుకునేవారు కాగలగాలని.[73]

అతని జీవితం కూడా అతని స్వామి మీద ఆధారపడి ఉంది. స్వామి ఏదయినా పని చేసుకునేందుకు అతనికే వదలివేస్తే అతడు ఏదీ చేయలేడు. దీనికి భిన్నంగా స్వామిని చూస్తే ఆయన కేవలం ఆదేశాలిచ్చేవాడు మాత్రమేకాడు, వివేచనాపరుడయిన ఆదేశకుడు, న్యాయం చేయమనే ప్రపంచానికి ఆదేశిస్తాడు. ఆయన కేవలం సాధికార కార్యశీలుడు మాత్రమే కాదు, ధర్మబద్ధ కార్యశీలుడు. ఆయన ఏది చేసినా సత్యం ఆధారంగా సరయిన రీతిలో చేస్తాడు. ఇలాంటి స్వామి, అలాంటి దాసుడు ఉభయుల్నీ సమానులుగా మీరు భావించడం ఏమయిన విజ్ఞతతో కూడిన విషయమేనా, మీరే చెప్పండి.

70. తరువాతి వాక్యం ద్వారా తెలిసేదేమిటంటే, ఇది నిజానికి మక్కా తిరస్కారులకు జవాబు. వారు తరచుగా ప్రవక్త మహనీయులను, నీవు తెలుపుతున్న ఆ ప్రళయం నిజంగా రానున్నదయితే ఏ తేదీకి వస్తుందో అని ప్రశ్నించేవారు. ప్రశ్నను పేర్కొనకుండా దానికి సమాధానం ఇవ్వబడింది.

71. అంటే ప్రళయం క్రమక్రమంగా సంభవించడం, దాని ఆగమనానికి చాలా కాలం పట్టడం అంటూ జరగదు. అది వస్తూ ఉండగా మీరు దూరాన్నుంచే చూడనూ లేరు – అది రాక ముందే సర్దుకోవడానికి, లేదా దాన్ని ఎదుర్కునేందుకు ఏదయినా తయారీ చేసుకోవడానికి. అది అకస్మాత్తుగా కనురెప్పపాటు కాలంలో, ఇంకా అంతకన్నా స్వల్పకాలంలో వచ్చేస్తుంది. అందువల్ల దాన్ని గురించి యోచించదలచిన వారు గంభీరంగా యోచించాలి, తన వైఖరిని గురించి ఏ నిర్ణయం తీసుకోదలచినా త్వరగా తీసుకోవాలి. ఇంకా ప్రళయం దూరాన ఉందన్న భరోసాతో ఎవరూ మెలగరాదు, అది వచ్చేటప్పటికి దైవంతో వ్యవహారం చక్కబెట్టుకోవచ్చన్న నమ్మకంతో ఉండరాదు – దేవుని ఏకత్వపు ప్రసంగం మధ్యన అకస్మాత్తుగా ప్రళయం ప్రస్తావన చేయడానికి కారణం ఒకటుంది. జనం దేవుని ఏకత్వం, బహుదైవ భావనల మధ్య ఏదో ఒక విశ్వాసాన్ని ఎన్నుకోవడం కేవలం ఒక సైద్ధాంతిక ప్రశ్నగా భావించరాదు; ఒక తీర్పు గడియ అజ్ఞాత సమయాన అకస్మాత్తుగా రానున్నదని, ఈ ఎన్నిక సరయినదో తప్పయినదో అన్నదాని ఆధారంగానే అప్పుడు మనిషి సాఫల్య వైఫల్యాలు రూపొందుతాయని జనులు గ్రహించాలి. ఇదే ఆ కారణం. మధ్యలో ఈ హెచ్చరిక తరువాత, మళ్ళీ పై నుంచి వస్తున్న ప్రసంగ పరంపరనే కొనసాగించడం జరుగుతుంది.

72. అంటే ఇవన్నీ సాధనాలు. వీటి ద్వారానే మీకు సకల విధాల జ్ఞానం ప్రాప్తించింది. ప్రపంచంలో మీరు పని చేయగలగటానికి యోగ్యులయ్యారు. పుట్టుక సమయంలో మానవ శిశువు ఎంతగా అశక్తుడై, అజ్ఞానియై ఉంటాడో మరే జీవి శిశువూ ఉండదు. అయితే కేవలం అల్లాహ్ ప్రసాదించిన జ్ఞాన సాధనాల (వినికిడి, చూపు, తెలివి, ఆలోచనలు) ప్రాప్తమయి నందువల్లనే మనిషి ప్రగతి సాధించి సమస్త చరాచర సృష్టి రాశులన్నింటిపైనా ఏలుబడి సాగించగలిగే యోగ్యుడయిపోతాడు.

أَلَمْ يَرَوْا إِلَى الطَّيْرِ مُسَخَّرٰتٍ فِي جَوِّ السَّمَآءِ ۙ مَا يُمْسِكُهُنَّ إِلَّا اللّٰهُ ۚ إِنَّ فِي ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٧٩﴾ وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّنْ بُيُوْتِكُمْ سَكَنًا وَّجَعَلَ لَكُمْ مِّنْ جُلُوْدِ
الْاَنْعَامِ بُيُوْتًا تَسْتَخِفُّوْنَهَا يَوْمَ ظَعْنِكُمْ وَيَوْمَ إِقَامَتِكُمْ ۙ وَمِنْ أَصْوَافِهَا وَ
أَوْبَارِهَا وَأَشْعَارِهَآ أَثَاثًا وَّمَتَاعًا إِلٰى حِيْنٍ ﴿٨٠﴾ وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّمَّا خَلَقَ
ظِلٰلًا وَّجَعَلَ لَكُمْ مِّنَ الْجِبَالِ أَكْنَانًا وَّجَعَلَ لَكُمْ سَرَابِيْلَ تَقِيْكُمُ الْحَرَّ وَ
سَرَابِيْلَ تَقِيْكُمْ بَأْسَكُمْ ۚ كَذٰلِكَ يُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكُمْ لَعَلَّكُمْ تُسْلِمُوْنَ ﴿٨١﴾

79 ఈ జనం ఎప్పుడయినా పక్షుల్ని చూడలేదా, గగన తలంలో ఎలా కట్టుబడి ఉన్నాయో? అల్లాహ్ కాకపోతే వేరే ఎవరు వాటిని పట్టి ఉంచాడు? వీటిలో అనేక సూచనలున్నాయి విశ్వసించేవారి కొరకు.

80 – 83 అల్లాహ్ మీ ఇండ్లను మీకు నెమ్మది నెలవులుగా చేశాడు. ఆయన జంతువుల తోళ్ళతో మీకు ఇండ్లను కల్పించాడు.[74] అవి మీకు ప్రయాణంచేసే సమయాల్లోనూ, బస చేసే సమాయాల్లోనూ తేలికగా ఉంటాయి.[75] ఆయన జంతువుల జూలుతోను, ఉన్నితోను, వెంట్రుకలతోనూ మీ కొరకు తొడుక్కునేందుకు, వాడుకునేందుకు ఎన్నో వస్తువులను పుట్టించాడు అవి జీవన వ్యవధినంతటా మీకు ఉపయోగపడుతుం టాయి. ఆయన తాను సృజించిన అనేక పదార్థాల ద్వారా మీకు నీడను ఏర్పరిచాడు, కొండల్లో మీకు ఆశ్రయ స్థలాలను చేశాడు, మిమ్మల్ని వేడిమి నుండి కాపాడే వస్త్రాలను మీకు ప్రసాదించాడు,[76] మీ పరస్పర యుద్ధాల్లో మిమ్మల్ని రక్షించే వేరే వస్త్రధారణను కూడా అనుగ్రహించాడు.[77] ఈ విధంగా ఆయన తన వరప్రసాదాలను పరిపూర్ణంగావిస్తాడు,[78] అప్పటికయినా మీరు విధేయులుగా మారుతారేమోనని.

73. అంటే ఈ అమూల్యమయిన వరప్రసాదాలను అనుగ్రహిం చిన ఆ దైవానికి కృతజ్ఞుడవ్వాలని. ఈ వరప్రసాదాల పట్ల కృతఘ్నత ఇంతకన్నా మరేముంటుంది– ఈ చెవుల ద్వారా మనిషి అన్నీ వింటాడు కాని కేవలం దేవుని మాటే వినడు; ఈ కళ్ళతో మనిషి అన్నీ చూస్తాడు కాని దేవుని నిదర్శనాలనే చూడడు; ఈ మెదడుతో అన్నీ ఆలోచిస్తాడు కాని ఈ బహుమానాలను తనకు ప్రసాదించిన ఆ మహోపకారి ఎవరూ అన్న విషయమే ఆలోచించడు.

74. అంటే తోలు గుడారాలు. అరేబియాలో అవి బాగా చెలామణిలో ఉన్నాయి.

75. అంటే ప్రయాణమవ్వాలని అనుకుంటే వాటిని సునాయాసంగా మడతపెట్టి మోసుకుపోతారు. మకాం వేయాలనుకుంటే సులువుగా విప్పి గుడారాలు వేసుకుంటారు.

76. చలి నుండి కాపాడే ప్రస్తావన చేయకపోవడానికి కారణాలు రెండు కావచ్చు. ఒకటి, వేసవిలో దుస్తుల ఉపయోగం మానవ నాగరికతకు పరిపూర్ణతనిచ్చే దశ. పరిపూర్ణ దశను ప్రస్తావించిన తరువాత ప్రారంభ దశల ప్రస్తావన అవసరముండదు. రెండు, ప్రాణహాని కలిగించే వడగాడ్పులు వీచే దేశాల్లో చలికాలపు దుస్తులకన్నా వేసవి దుస్తులకే ప్రాముఖ్య ముంటుంది. ఇలాంటి దేశాల్లో మనిషి, తల, మెడ, చెవులు, దేహం బాగా కప్పుకుని బయటికి వెళ్ళకపోతే వడగాడ్పులు అతన్ని మాడ్చివేయడం సాధ్యమే. ఒక్కొక్కప్పుడయితే కళ్ళు వదలి ముఖమంతా బట్టలతో చుట్టుకోవలసి ఉంటుంది.

فَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ الْمُبِيْنُ ﴿٨٢﴾ يَعْرِفُوْنَ نِعْمَتَ اللّٰهِ ثُمَّ يُنْكِرُوْنَهَا وَاَكْثَرُهُمُ
الْكٰفِرُوْنَ ﴿٨٣﴾ وَيَوْمَ نَبْعَثُ مِنْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا ثُمَّ لَا يُؤْذَنُ لِلَّذِيْنَ كَفَرُوْا وَلَا هُمْ
يُسْتَعْتَبُوْنَ ﴿٨٤﴾ وَاِذَا رَاَ الَّذِيْنَ ظَلَمُوا الْعَذَابَ فَلَا يُخَفَّفُ عَنْهُمْ وَلَا هُمْ يُنْظَرُوْنَ ﴿٨٥﴾

ఇక ఈ జనం విముఖులయినట్లయితే, ముహమ్మద్, సత్యసందేశాన్ని అతిస్పష్టంగా అందజేయడం తప్ప మరే బాధ్యతా నీపైనలేదు. వీరు అల్లాహ్ చేసిన మహోపకారాన్ని గుర్తిస్తారు, ఆ తరువాత దాన్ని తిరస్కరిస్తారు.[79] ఇంకా వీరిలో సత్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా లేనివారే చాలామంది ఉన్నారు. ع 11

84 - 88 (ఆ రోజున ఏమవుతుందో, వీరికేమయినా స్పృహ ఉందా) అప్పుడు మేము ప్రతి సముదాయంలో నుంచి ఒక సాక్షిని[80] నిలబెడతాము, ఆపైన తిరస్కారులకు ఏ వాదనలు చెయ్యడానికీ అవకాశం ఇవ్వబడదు,[81] పశ్చాత్తాపంతో క్షమాపణ వేడుకోవాలని వారిని కోరడమూ జరగదు.[82] దుర్మార్గులు ఒక్కసారి శిక్షను చూసుకున్నారంటే ఆ తరువాత వారి శిక్షలో ఎటువంటి తగ్గుదల చేయడమూ జరగదు, వారికి ఒక్క క్షణం కాలం పాటు వ్యవధినివ్వడమూ జరుగదు.

77. అంటే కవచం.

78. వరప్రసాదం పరిపూర్ణత అన్న దానికి అర్థం ఏమిటంటే, పరమ ప్రభువు అల్లాహ్, జీవితపు ప్రతి కోణంలో మానవుని అవసరాలను అతిసూక్ష్మంగా పరిశీలిస్తాడు. ఒక్కొక్క అవసరాన్ని పూర్తిగా తీర్చడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తాడు. ఉదాహరణకు, ఈ విషయాన్నే తీసుకోండి, బాహ్య ప్రభావాల నుండి మానవ శరీరాన్ని కాపాడటం ఉద్దేశ్యం. దీనికి అల్లాహ్ ఏ ఏ కోణంలో, ఏ ఏ సామగ్రిని సృష్టించాడో వివరాలన్నీ ఎవరయినా వ్రాయడానికి ఉపక్రమిస్తే ఒక గ్రంథమే తయారవుతుంది. అంటే ఇది దుస్తులు, ఇల్లు మొదలయిన వాటికి సంబంధించిన అల్లాహ్ వరప్రసాదాల పరిపూర్ణత అన్నమాట. లేదా ఉదాహరణకు ఆహార విషయాన్నే తీసుకోండి, దీనికి ఎంత పెద్దఎత్తున ఎన్నెన్ని విధాలుగా, ఏ ఏ సూక్ష్మమయిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని అల్లాహ్ అసంఖ్యాకమయిన సాధనాలు సమకూర్చాడో ఎవరయినా లెక్కకట్టడానికి ఉపక్రమిస్తే బహుశా కేవలం ఆహారాల రకాలు, ఆహార పదార్థాల పట్టిక వల్లనే ఒక బరువయిన సంపుటం తయారవుతుంది. ఇది కేవలం ఆహారం విషయంలో అల్లాహ్ వరప్రసాదాల పరిపూర్తి అన్నమాట. అలాగే మానవ జీవితపు ఒక్కొక్క కోణాన్ని పరిశీలించి చూసినట్లయితే, ప్రతి కోణంలోనూ అల్లాహ్ తన వరప్రసాదాలను మన కోసం పరిపూర్ణం చేశాడని తెలుస్తుంది.

79. తిరస్కారం అంటే మేము ముందు పేర్కొన్న వైఖరియే. మక్కా తిరస్కారులు, ఈ మహోపకారాలన్నీ అల్లాహ్ వారికి చేశాడన్న విషయాన్ని నిరాకరించేవారు కారు. కాని వారి నమ్మకం ప్రకారం అల్లాహ్ చేసిన ఈ మహోపకారాలన్నీ వారు నమ్మే మహనీయులు, దేవతల జోక్యం వల్ల సాధ్యమయ్యాయి. అందువల్లనే వారు ఈ మహోపకారాలకు కృతజ్ఞతలు తెలుపుకోవడంలో అల్లాహ్‌తోపాటు, ఇంకా అల్లాహ్‌కన్నా అధికంగా, ఆ 'మధ్యవర్తి' శక్తులకు ప్రాముఖ్యాన్నిచ్చే వారు. ఈ చేష్టనే అల్లాహ్, వరప్రసాద తిరస్కారం, కృతఘ్నత, తిరస్కార సమానంగా అన్వయింపజేశాడు.

80. అంటే ఆ సముదాయంలో ప్రవక్తగా వచ్చిన వ్యక్తి లేదా ప్రవక్త గతించిన తరువాత, ఆ సముదాయానికి స్వచ్ఛమయిన దేవుని ఏకత్వపు భావన, స్వచ్ఛమయిన దైవభక్తి పరాయణతల వైపునకు పిలుపునిచ్చిన వ్యక్తి అని భావం. ఇంకా బహుదైవారాధన, బహుదైవారాధనా ప్రధానమయిన మూఢనమ్మకాలు, ఆచారాలను గురించి హెచ్చరించినవాడు, ప్రళయ దినాన జవాబు చెప్పుకోవలసిన బాధ్యతను గురించి హెచ్చరించినవాడు అని

وَإِذَا رَأَى الَّذِينَ أَشْرَكُوا شُرَكَاءَهُمْ قَالُوا رَبَّنَا هَٰؤُلَاءِ شُرَكَاؤُنَا الَّذِينَ
كُنَّا نَدْعُو مِن دُونِكَ ۖ فَأَلْقَوْا إِلَيْهِمُ الْقَوْلَ إِنَّكُمْ لَكَاذِبُونَ ﴿٨٦﴾ وَأَلْقَوْا
إِلَى اللَّهِ يَوْمَئِذٍ السَّلَمَ وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٨٧﴾ الَّذِينَ كَفَرُوا
وَصَدُّوا عَن سَبِيلِ اللَّهِ زِدْنَاهُمْ عَذَابًا فَوْقَ الْعَذَابِ بِمَا كَانُوا يُفْسِدُونَ ﴿٨٨﴾

ప్రపంచంలో దైవానికి సహవర్తులు కల్పించినవారు తాము కల్పించిన సహవర్తులను అక్కడ చూసినప్పుడు, "ప్రభూ, ఇదిగో వీరే ఆ సహవర్తులు, నిన్ను కాదని మేము వీరినే కొలిచేవారము" అని అంటారు. దానికి వారి ఆ వేలుపులు గట్టిగా సమాధానమిస్తారు, "మీరు అబద్ధాలు పలుకుతున్నారు"[83] అని. ఆ సమయాన వీరంతా అల్లాహ్ సమక్షంలో మోకరిల్లుతారు, వారు ప్రపంచంలో చేస్తూ ఉన్న బూటకపు కల్పనలు సమస్తం మటుమాయమయిపోతాయి.[84] ఎవరయితే స్వయంగానూ తిరస్కార మార్గాన్ని అవలంబించి ఇతరులనూ అల్లాహ్ మార్గాన నిరోధించారో వారికి మేము యాతనపై యాతన విధిస్తాము[85] – వారు ప్రపంచంలో చెలరేపుతూ ఉండిన కల్లోలానికి శాస్తిగా!

అర్థం. తాను సత్య సందేశాన్ని ఈ జనులకు చేరవేశానని అతను సాక్ష్యం పలుకుతాడు. అందువల్ల వారు చేసినదంతా ఏదో అజ్ఞానం వల్ల, తెలియకపోవడం వల్ల చేసింది కాదు, అంతా తెలిసే చేశారు అని తేలిపోతుంది.

81. వారికి తమను గురించి సంజాయిషీ చెప్పుకునే అనుమతి ఇవ్వబడదని అర్థం కాదు. భావమేమిటంటే, వారి అపరాధాలు స్పష్టంగా నిరాకరించ శక్యంకాని, ఏ విధమయిన సాకులు చెప్పనలవికాని సాక్ష్యాల ద్వారా నిరూపించబడతాయి. వారు సంజాయిషీ చెప్పుకునే అవకాశమే మిగులదు.

82. అంటే, అప్పుడు వారికి, మీ ప్రభువును మీ అపరాధాలకు క్షమాపణ అర్థించండని అనడం జరగదు. ఎందుకంటే అది తీర్పు జరిగే సమయం, క్షమాపణ అర్థించే సమయం దాటిపోయి ఉంటుంది. ఖుర్ఆన్ హదీసులు రెండూ ఈ విషయంలో గట్టిగా వక్కాణిస్తున్నాయి, పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తం, క్షమాపణ, అర్థింపు అన్నింటికీ అసలు స్థానం ప్రపంచమేకాని పరలోకం కాదు. ప్రపంచంలోనూ మరణ ఛాయలు గోచరమయ్యే వరకే ఆ అవకాశముంటుంది, మనిషికి తన చివరి ఘడియ వచ్చేసిందన్న నమ్మకం కలిగినప్పుడు అతను చేసే తౌబా, పశ్చాత్తాపం స్వీకార యోగ్యం కావు. మృత్యువు సరిహద్దుల్లోకి మనిషి ప్రవేశించగానే మనిషి ఆచరణా వ్యవధి అంతమయిపోతుంది. ఆ తరువాత కేవలం బహుమానం లేదా శిక్ష పొందే అర్హత మాత్రమే మిగిలి ఉంటుంది.

83. వారు అసలు ఆ ఘటననే కాదంటారని దీని అర్థం కాదు. బహుదైవారాధకులు ఆపదల్లో, అవసరాల్లో ఆదుకోవడానికి తమను పిలిచే వారన్న విషయాన్ని వారు నిరాకరించరు. కాని దానికి సంబంధించిన సమాచారం తమకు అందడం, దానికి తమ ఆమోదం, అనుమోదం, బాధ్యత ఉన్నాయనడాన్ని వారు పూర్తిగా నిరాకరిస్తారు. వారు, 'మీరు దైవాన్ని కాదని మమ్మల్ని పిలువండని మేము మీకు ఎన్నడూ చెప్పలేదు, మీ ఈ చేష్టను మేము అసలు ఆమోదించనే లేదు, నిజానికి మీరు మమ్మల్ని పిలుస్తున్నారన్న సమాచారం కూడా మాకు తెలియదు. మీరు మమ్మల్ని, ప్రార్థనలనాలకించేవారుగా, మొరలను విని బదులు పలికేవారుగా, ఆపద్బాంధవులుగా, అర్థిస్తే ఆదరించే వారుగా పరిగణిస్తే అది పూర్తిగా అబద్ధం, మీరే దాన్ని కల్పించు కున్నారు, దానికి బాధ్యులు కూడా మీరే. ఇక ఆ బాధ్యత మాపైన చుట్టడానికి ప్రయత్నిస్తారెందుకు?' అని అంటారన్నమాట.

وَ يَوْمَ نَبْعَثُ فِيْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا عَلَيْهِمْ مِّنْ اَنْفُسِهِمْ وَجِئْنَا بِكَ
شَهِيْدًا عَلٰى هٰٓؤُلَآءِ ؕ وَنَزَّلْنَا عَلَيْكَ الْكِتٰبَ تِبْيَانًا لِّكُلِّ شَيْءٍ وَّهُدًى
وَّرَحْمَةً وَّبُشْرٰى لِلْمُسْلِمِيْنَ ﴿٨٩﴾ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَ اِيْتَآئِ ذِي
الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ۚ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿٩٠﴾

ع ١٢ ١٨

89 (ముహమ్మద్, వీరిని ఆ రోజును గురించి హెచ్చరించు) అప్పుడు మేము ప్రతి సముదాయంలోనూ స్వయంగా అందులో నుంచే ఒక సాక్షిని లేపి నిలబెడతాము, అతడు దానికి ప్రతిగా సాక్ష్యమిస్తాడు, మరి ఈ జనానికి ప్రతిగా సాక్ష్యమివ్వడానికి మేము నిన్ను రప్పిస్తాము. (ఆ సాక్ష్యానికి సన్నద్ధతగానే) మేము ఈ గ్రంథాన్ని నీకు అవతరింపజేశాము; ఇది ప్రతి విషయాన్నీ అతి స్పష్టంగా విశదపరిచేది,[86] మార్గదర్శకమయినది, కారుణ్యప్రదమయినది, శుభవార్తనిచ్చేది – స్వీకరించి తలొగ్గినవారికి.[87] ع 12

90 - 93 అల్లాహ్ న్యాయబద్ధతను, అనుగ్రహశీలతను, బంధుత్వ అనురాగాన్నీ (పాటించాలని) ఆదేశిస్తున్నాడు,[88] చెడుల నుండి, సిగ్గుమాలిన పనుల నుండి, దౌర్జన్యం, అత్యాచారాల నుండి వారిస్తున్నాడు.[89] మీరు గుణపాఠం గ్రహించాలని మీకు హితవు గరుపుతున్నాడు.

---

84. అంటే అవన్నీ తప్పుడు విషయాలుగా నిర్ధారణ అవుతుంది. వారు ప్రపంచంలో ఏ ఏ ఆధారాలను నమ్ముకుని ఉంటారో అవన్నీ పూర్తిగా మాయమయిపోతాయి. మొరలాలకించేవారని వారు భావించే వారిలో ఒక్కడూ అక్కడ కానరాడు. ఏ ఆపద్బాంధవుడూ వారి కష్టాలను కడతేర్చడానికి అక్కడ కనబడడు. ముందుకు వచ్చి వీరు నాకు సంబంధించిన వారు, వీరిని ఏమీ అనకండి అని చెప్పేవారు ఎవ్వరూ ఉండరు.

85. అంటే ఒక శిక్ష తిరస్కారానికి, రెండవ శిక్ష ఇతరుల్ని దైవ మార్గం నుండి నిరోధించినదానికి.

86. సన్మార్గం అపమార్గాలు, సాఫల్యవైఫల్యాలకు ఆధారభూతమయిన ప్రతి విషయానికి వివరణ అన్న మాట. దాన్ని గురించి తెలుసుకోవడం రుజుమార్గ గమనానికి ఆవశ్యకం, దాని వల్లనే సత్యాసత్యాల వ్యత్యాసం ప్రస్ఫుటమవుతుంది – "తిబ్‌యానన్‌ల్లి కుల్లి షయ్" అనే పదాలు దాని సమానార్థక పదాలుగల ఆయత్‌లను అపార్థం చేసుకుని కొందరు, ఖుర్ఆన్‌లో సర్వం సవివరంగా తెలుపబడిందని అర్థం తీస్తారు. ఆ అర్థాన్ని బలపరచడానికి ఖుర్ఆన్ నుండి సైన్సుకు, ఇతర శాస్త్రాలకు సంబంధించిన చిత్రవిచిత్ర విషయాలు వెలికితీయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తారు.

87. అంటే నేడు ఈ గ్రంథాన్ని నమ్మి దీనికి విధేయతా మార్గం అవలంబించే వారికి ఇది వారి జీవితంలోని ప్రతి వ్యవహారంలో సరయిన మార్గదర్శకత్వం అందజేస్తుంది. దీని అనుసరణ వల్ల వారిపైన అల్లాహ్ కారుణ్యం కురుస్తుంది, వారికి ఈ గ్రంథం శుభవార్తనిస్తుంది– తీర్పు దినాన అల్లాహ్ న్యాయస్థానం నుండి వారు విజయవంతులయి బయటపడతారు. దీనికి భిన్నంగా దీన్ని నమ్మనివారు కేవలం మార్గదర్శకత్వం, కారుణ్యాలకు దూరమవడమే కాక ప్రళయదినాన దేవుని ప్రవక్త వారికి ప్రతిగా సాక్ష్యం పలకడానికి నిలబడినప్పుడు ఈ దస్తావీజే (గ్రంథం) వారికి వ్యతిరేకంగా బలమయిన ఆధారమయి నిలుస్తుంది. అప్పుడు ప్రవక్త (స), తాను సత్యాసత్యాల వ్యత్యాసాన్ని విడమర్చి తెలిపిన ఈ గ్రంథాన్ని వారికి అందజేసినట్లు నిరూపిస్తాడు.

88. ఈ చిన్న వాక్యంలో మూడు విషయాలకు సంబంధించిన

ఆదేశాలివ్వబడ్డాయి. వీటి మీదనే మానవ సమాజ సంస్కరణ ఆధారపడి ఉంది.

మొదటి విషయం, 'అద్ల్' (న్యాయం). దీని భావనలో రెండు స్థిర యదార్థాలు మిశ్రమమయి ఉన్నాయి. ఒకటి, జనుల మధ్య హక్కుల్లో సమతుల్యత, సానుకూల ఔచిత్యం స్థాపించబడాలి. రెండు, ప్రతి ఒక్కరికి అతని హక్కు నిష్కర్షగా అందజేయాలి. న్యాయం అనగానే సాధారణంగా ఇద్దరి మధ్య హక్కుల విభజన చెరిసగం జరగాలన్న భావన తప్పుడుగా ఏర్పడింది. దాని ప్రకారమే ఒక విషయంలో న్యాయం అనగానే సమానస్థాయి – విభజన జరగడం అన్న అర్థం ఏర్పడింది. ఇది మానవ నైజానికి విరుద్ధమయిన విషయం. వాస్తవంగా న్యాయం కోరేది, సమతుల్యత, సానుకూల ఔచిత్యం, 'సమానత' కాదు. కొన్ని విషయాల రీత్యా న్యాయం సమాజంలో వ్యక్తుల మధ్య సమానతనూ కాంక్షిస్తుంది. ఉదాహరణకు పౌరహక్కులు. కాని కొన్ని ఇతర విషయాల దృష్ట్యా 'సమానత', 'న్యాయ' భావనకు పూర్తిగా విరుద్ధమయింది. ఉదాహరణకు తల్లిదండ్రులు, సంతానాల మధ్య సామాజిక నైతిక సమానత్వం; అలాగే ఉన్నత స్థాయి సేవలు అందజేసేవారు, తక్కువ స్థాయి సేవలు అందజేసే వారి మధ్య వేతనాల సమానత్వం. అల్లాహ్ ఆదేశించింది, హక్కులలో సమానత్వం కాదు, సమతుల్యత, సానుకూల ఔచిత్యం కావాలి. ఈ ఆదేశం కోరేదేమిటంటే, ప్రతి వ్యక్తికి అతని నైతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ, నాగరిక చట్టపరమయిన హక్కులు పూర్తి స్థాయి నిజాయితీతో అందజేయాలి.

రెండవ విషయం, ఇహ్సాన్, అంటే ఉద్దేశం సద్వర్తన, ఉదార స్వభావం, సహిష్ణుత, క్షమాగుణం, సానుభూతి పూర్వకమయిన వైఖరి, మర్యాద పూర్వకమయిన నడవడి, పరస్పర రాయితీలు, ఒకరినొకరు గుర్తించడం, ఇతరులకు వారి హక్కును మించి ఇవ్వడం, తన హక్కులో కొంత తగ్గించుకోవడానికి ఇష్టపడడం. ఇది న్యాయం (అద్ల్) కన్నా అధికమయిన విషయం. సామూహిక జీవితంలో దీనికి న్యాయం కన్నా అధిక ప్రాముఖ్యం ఉంది. అద్ల్ లేక న్యాయం సమాజానికి పునాది అయితే ఇహ్సాన్ దాని సొగసు, నిండుతనం. న్యాయం సమాజాన్ని అసహనం, అసహ్యత, వెగటుల నుండి కాపాడితే ఇహ్సాన్ అందులో ఆనందాలను, మాధుర్యాలను నింపుతుంది. ప్రతి వ్యక్తీ, ప్రతినిత్యం ఆచి తూచి తన హక్కు ఏమిటో చూసి, దాన్ని ఎలాగయినా సాధించి తీరాలని అనుకుంటే, అలాగే ఇతరుల హక్కు ఏమిటీ ఎంత అని లెక్క కట్టి అతనికి అంతే ఇవ్వాలని అనుకుంటే – ఏ సమాజమయినా కేవలం ఇలాంటి పునాదుల పైన నిలబడి మనజాలదు. ఇలాంటి నిరాసక్తికరమయిన, శుష్క సమాజంలో సంఘర్షణ అంటూ లేకపోయినా ప్రేమ, కృతజ్ఞతాభావం, విశాల హృదయత, త్యాగశీలత, హృదయ పరిశుద్ధత, సానుభూతి వంటి విలువలు పూజ్యమయిపోతాయి. వాస్తవానికి ఈ విలువలే జీవితంలో రుచిని, మాధురిని సృజిస్తాయి. సామూహిక సద్గుణాలను పెంపొందిస్తాయి.

ఈ ఆయత్‌లో ఆదేశించబడిన మూడవ విషయం, 'సిలారహ్మి'. ఇది బంధువుల పట్ల సద్వర్తనకు ఒక ప్రత్యేక రూపాన్ని నిర్ణయిస్తుంది. దీని భావం కేవలం, మనిషి తన బంధుగణంతో మంచిగా ప్రవర్తించాలన్నదీ, వారి సుఖదుఃఖాల్లో పాలుపంచు కోవాలన్నదీ, ధర్మబద్ధమయిన హద్దులలో వారిని ఆదుకోవాలి, వారికి సహాయపడాలన్నదీ మాత్రమే కాదు. కలిగి ఉన్న ప్రతి వ్యక్తి తన సొమ్ముపైన కేవలం తనకు, తన భార్యా పిల్లలకు మాత్రమే హక్కులున్నాయని భావించక తన బంధువులు, సంబంధీకుల హక్కులు కూడా ఉన్నాయని గుర్తించాలి అనే అర్థం కూడా అందులో ఉంది. దేవుని శాసనాంగం (షరీఅత్), ప్రతి కుటుంబంలోని సంపన్న వ్యక్తులు, తమ కుటుంబంలో ఎవ్వరినీ ఆకలితో అలమటించనివ్వరాదు. దుస్తులు లేకుండా వదలరాదు అనే బాధ్యత అప్పగిస్తుంది. దైవ శాసనాంగం దృష్టిలో సమాజం లోని ఒక వ్యక్తి విలాసవంతంగా గడుపుతూ అతని వంశంలోనే అతని సోదరులు అన్నవస్త్రాలకు దేవురిస్తూ ఉండటం ఆ సమాజం అత్యంత హీనమయిన స్థితిలో ఉందనడానికి తార్కాణం. సమాజ నిర్మాణంలో కుటుంబం ఒక ప్రముఖమయిన భాగస్వామి అని షరీఅత్ భావిస్తుంది. దానికనుగుణంగా ఒక సూత్రాన్ని ప్రతిపాదిస్తుంది. దాని ప్రకారం, ప్రతి కుటుంబంలోని నిరుపేదల తొలి హక్కు, బాధ్యత వారి కుటుంబంలోని సంపన్న వ్యక్తులపైన పడుతుంది. ఆ తరువాత ఆ నిరుపేదల హక్కులు ఇతరులపైన వాటిల్లుతాయి. అలాగే ప్రతి కుటుంబంలోని సంపన్న వ్యక్తులపైన

وَاَوْفُوْا بِعَهْدِ اللّٰهِ اِذَا عٰهَدْتُّمْ وَلَا تَنْقُضُوا الْاَيْمَانَ بَعْدَ تَوْكِيْدِهَا وَ قَدْ جَعَلْتُمُ اللّٰهَ
عَلَيْكُمْ كَفِيْلًا ؕ اِنَّ اللّٰهَ يَعْلَمُ مَا تَفْعَلُوْنَ ﴿۹۱﴾ وَلَا تَكُوْنُوْا كَالَّتِيْ نَقَضَتْ غَزْلَهَا مِنْۢ
بَعْدِ قُوَّةٍ اَنْكَاثًا ؕ تَتَّخِذُوْنَ اَيْمَانَكُمْ دَخَلًا بَيْنَكُمْ اَنْ تَكُوْنَ اُمَّةٌ هِيَ اَرْبٰى مِنْ
اُمَّةٍ ؕ اِنَّمَا يَبْلُوْكُمُ اللّٰهُ بِهٖ ؕ وَلَيُبَيِّنَنَّ لَكُمْ يَوْمَ الْقِيٰمَةِ مَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿۹۲﴾

అల్లాహ్‌కు మీరు ఏదయినా వాగ్దానం చేసినప్పుడు, అలాంటి వాగ్దానాన్ని మీరు తప్పక నెరవేర్చండి. మీరు చేసిన ప్రమాణాలను దృఢతరం చేసిన తరువాత భంగపరచకండి, (గుర్తుంచుకోండి) దానికి మీరు అల్లాహ్‌నే సాక్షిగా చేసుకున్నారు. అల్లాహ్ మీరు చేసేదంతా బాగా ఎరుగు. మీ పరిస్థితి, స్వయంగానే కష్టపడి నూలు వడికి, తరువాత తానే స్వయంగా దాన్ని ముక్కలుముక్కలు చేసివేసినటువంటి స్త్రీలా అవకూడదు.[90] మీరు మీ ప్రమాణాలను పరస్పర వ్యవహారాలలో వంచన పన్నాగాల పనిముట్టుగా మలచుకుంటారు– తద్వారా ఒక జాతి మరో జాతిని మించి ప్రయోజనాలను పొందాలని. వాస్తవానికి అల్లాహ్ ఈ వాగ్దానాలు, ప్రమాణాల ద్వారా మిమ్మల్ని పరీక్షలో పడవేస్తాడు,[91] మరి ప్రళయం నాడయితే ఆయన, మీలోని సమస్త విభేదాల యదార్థాన్ని మీ సమక్షంలో తప్పనిసరిగా బట్టబయలు చేసివేస్తాడు.[92]

తారసిల్లే తొలి హక్కు వారి బంధువుల్లోని నిరుపేదలది, ఆ తరువాత ఇతరుల హక్కులు వారిపైన విధించబడతాయి. ఇదే విషయాన్ని ప్రవక్తశ్రీ (స) తన సూక్తులలో విభిన్న విధాలుగా విశదంగా ప్రవచించారు. అనేక హదీసుల్లో, మనిషికి తొట్టతొలి హక్కుదారులు అతని తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, సోదరీ సోదరులు అని, ఆ తరువాత, వారి తరువాతి సన్నిహితులు, ఆ తరువాత వారి తరువాతి సన్నిహితులు. ఈ సూత్రాన్ననుసరించే మహనీయ ఉమర్ (ర) ఒక అనాథ బాలుని పినతండ్రి సోదరులను అతని పెంపకం బాధ్యత తీసుకునేలా నిర్బంధించారు. మరో అనాథ బాలుని విషయంలో నిర్ణయిస్తూ ఆయన, 'ఇతని బహుదూరపు బంధువు కూడా ఎవడయినా ఉంటే నేను అతనికి ఈ బాలుని పెంపకం తప్పనిసరిగా అప్పగించే వాడిని' అని అన్నారు. దీన్నిబట్టి, ఒక సమాజంలోని ఒక్కొక్క ఏకాంకం (Unit) ఈ విధంగా తన నిరుపేద వ్యక్తుల్ని ఆదుకుంటే, అందులో ఆర్థికంగా ఎంత సుసంపన్నత, సామాజికంగా ఎంత సుహృద్భావం, నైతికంగా ఎంతటి పవిత్రత, ఔన్నత్యం చోటుచేసుకుంటాయో ఆలోచించవచ్చు.

89. పైన పేర్కొన్న మూడు మంచి పనులకు సదృశంగా పరమ ప్రభువు మూడు చెడు పనుల్ని వారిస్తున్నాడు. అవి వ్యక్తిగత స్థాయిలో వ్యక్తిని, సామూహిక స్థాయిలో మొత్తం సమాజాన్ని చెరిపివేస్తాయి.

మొదటి విషయం فَحْشَآء 'ఫహ్షా'; అది సమస్త వ్యర్థమయిన, అసహ్యమయిన, లజ్జాకరమయిన చేష్టలకు వర్తిస్తుంది. ప్రతి చెడుగు, దానంతట అదే అత్యంత ఏహ్యమయినది 'ఫహష్' అనబడుతుంది. ఉదాహరణకు పిసినారితనం, వ్యభిచారం, నగ్నత, అశ్లీలత, స్వలింగ సంపర్కం, నిషిద్ధ వ్యక్తులతో పెళ్ళి, దొంగతనం, మద్యపానం, భిక్షాటన, తిట్లు, తూలనాడటం ఇత్యాదివి. అలాగే బహిరంగంగా చెడు పనులు చేయడం, చెడుల్ని వ్యాపింపజేయడం కూడా ఫహష్ అనబడతాయి. ఉదాహరణకు, అబద్ధపు ప్రచారం, అపనిందారోపణ, గోప్య అపరాధాల ప్రకటన, చెడ్డ పనులను పురికొలిపే కథలు, నాటకాలు, సినిమాలు, నగ్న చిత్రాలు, స్త్రీలు సింగారించుకుని నలుగురున్నచోట రావడం, స్త్రీ పురుషులు బహిరంగంగా

మిశ్రమవడం, స్టేజి మీద స్త్రీలు నాట్యం చేయడం, అభినయించడం, హొయలొలికించడం ఇత్యాదివి.

రెండవ విషయం مُنكَر 'మున్కర్'; అంటే సాధారణతః మానవులు చెడ్డదిగా గుర్తించే, చెడ్డదిగా ప్రకటించే, దైవశాసనాంగాలన్నీ నిషేధించే ప్రతి చెడుగు అన్న మాట.

మూడవ విషయం بَغي 'బగీ'; దీని అర్థం హద్దులను మీరడం, ఇతరుల హక్కులను కాజేయడం, ఆ హక్కులు సృష్టికర్తవయినా, సృష్టితాలవయినా.

90. ఇక్కడ మూడు రకాల ఒడంబడికల్ని, వాటి ప్రాముఖ్యత రీత్యా వేర్వేరుగా వివరించి వాటిని పాటించాలని ఆదేశించడం జరిగింది. ఒకటి, మానవుడు దైవంతో చేసుకున్న ఒడంబడిక. ఇది దాని ప్రాముఖ్యం రీత్యా అన్నింటినీ మించింది. రెండవది, ఒక వ్యక్తి లేదా ఒక వర్గం ఇతర వ్యక్తి లేదా వర్గంతో చేసుకున్న ఒప్పందం. దానికి అల్లాహ్ మీద ప్రమాణం చేయడమో లేదా మరేదో విధంగా అల్లాహ్ పేరు పలికి తన మాట పైన నమ్మకం కలుగజేయడమో జరిగి వుంటుంది. ఇది రెండవ స్థానంలో ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. మూడవది, అల్లాహ్ పేరెత్తకుండా చేసుకున్న ఒప్పందం. దీని ప్రాముఖ్యం పైన పేర్కొన్న రెండు రకాల ఒప్పందాల తరువాతే ఉంటుంది. కాని అన్నింటినీ పాటించడం తప్పనిసరి. వీటిలో దేన్నీ అతిక్రమించడం సరయినది కాదు.

91. ఇక్కడ ప్రమాణ భంగానికి సంబంధించిన అతిహేయ మయిన విధానాన్ని అధిక్షేపించడం జరిగింది. దీని వల్ల ప్రపంచంలో కలతలూ కలహాలు చెలరేగుతాయి. ఈ ప్రమాణ భంగానికి మహామహులు, ఉన్నత స్థాయి పెద్దలు సయితం సత్కార్యంగా భావించి మరీ పాల్పడతారు, తమ జాతి ప్రశంసలూ పొందుతారు. జాతులు, వర్గాలు జరిపే రాజకీయ, ఆర్థిక, ధార్మిక సంఘర్షణల్లో ఇది అనుదినం సంభవిస్తూ ఉంటుంది. ఒక జాతి నాయకుడు మరో జాతితో ఒక సందర్భంలో ఒప్పందం కుదుర్చుకుంటాడు. మరో సందర్భంలో తన జాతి ప్రయోజనార్థం దాన్ని బహిరంగంగా భంగపరచడమో, లేదా చాటుమాటుగా దాన్ని అతిక్రమించడమో చేసి అక్రమ లాభాన్ని గడిస్తాడు. ఈ చేష్టలు, తమ వ్యక్తిగత జీవితంలో ఎంతో నిజాయితీపరులయిన పెద్దలూ చేస్తారు. ఈ చేష్టలకు మొత్తం జాతిలో నుంచి దాన్ని అధిక్షేపించే ఒక్క కంఠం కూడా లేవదు. అంతేకాక, అన్ని వైపుల నుండి వారి వెన్నుతట్టడం జరుగుతూ ఉంటుంది. ఇలాంటి కుయుక్తులను, డిప్లొమెసీ, దౌత్యనీతి తత్పరతగా భావించడమూ జరుగుతుంది. పరమ ప్రభువు అల్లాహ్ దీని విషయంలో హెచ్చరిస్తున్నాడు. ప్రతి ఒప్పందం, ఒప్పందం చేసుకునే వ్యక్తికీ, జాతుల నైతికతకు, నిజాయితీకి పరీక్ష వంటిది. మరెవరయితే ఈ పరీక్షలో ఓడిపోతారో వారు అల్లాహ్ న్యాయస్థానంలో పట్టుపడకుండా తప్పించుకోలేరు.

92. అంటే, తీర్పు అయితే ప్రళయ దినానే జరుగుతుంది. మీ మధ్య ఏ విభేదాల కారణంగా సంఘర్షణ జరుగుతోందో అందులో సత్యవాదులెవరో, అసత్యవాదులెవరో ఆనాడే తేలుతుంది. కాని ఒకరు ఆసాంతం సంపూర్ణంగా సత్యాన్ని ఆశ్రయించిన వారే కావచ్చు, వారి ప్రత్యర్థి పూర్తిగా దారి తప్పినవాడు, మిథ్యావాదియే కావచ్చు. అయినప్పటికీ సత్యవాది తన దారి తప్పిన ప్రత్యర్థికెదురుగా ప్రమాణ భంగం చేయడం, అబద్ధాలు ఆపాదించడం, వంచనా శిల్పాన్ని ప్రయోగించడం ఎంత మాత్రం ధర్మం కాదు. ఒకవేళ అతను అలా చేసినట్లయితే ప్రళయ దినాన అతను, అల్లాహ్ పరీక్షలో నిష్ఫలుడయిన వాడుగా రుజువవుతాడు. సత్యత, సత్యప్రియత, కేవలం సిద్ధాంతం, ఆశయాల్లోనే కాదు, ఆచరణా విధానం, సాధనాలలోనూ సత్యత కావాలి. ఈ మాట ప్రత్యేకంగా కొన్ని ధార్మిక వర్గాలను హెచ్చరిస్తూ బోధించడం జరుగుతోంది. అవి సదా ఒక అపార్థానికి లోనయి ఉండేవి, తాము దైవభక్తులమని, ప్రత్యర్థి దైవద్రోహి అని, అందువల్ల అతన్ని ఏ విధంగానయినా సరే దెబ్బతీసే హక్కు తమకు ఉందని అనుకునేవారు. తాము దేవుని ద్రోహుల పట్ల వ్యవహరించేటప్పుడు సత్యతను, నిజాయితీని, వాగ్దాన పాలనను పాటించవలసిన బాధ్యత తమపైలేదని తలచేవారు. సరిగా ఇదేమాట అరేబియాలోని యూదులు పలికేవారు, لَيْسَ عَلَيْنَا فِي الْأُمِّيِّينَ سَبِيلٌ అంటే అరేబియా బహుదైవారాధకుల విషయంలో మాపై ఎలాంటి నిర్బంధంలేదు, వారి పట్ల ఏ విధమయిన నమ్మక ద్రోహాన్ని చేసినా చెల్లుతుంది, ఏ ఎత్తుగడల వల్లనయినా, ఏ వంచన వల్లనయినా దేవుని ప్రియులకు ప్రయోజనం కలిగి, తిరస్కారులకు హాని కలిగితే అది ధర్మబద్ధమే, దాన్ని గురించి దైవం వద్ద పట్టించుకోవడం జరగదు అని భావించేవారు.

وَلَوْ شَآءَ اللّٰهُ لَجَعَلَكُمْ اُمَّةً وَّاحِدَةً وَّلٰكِنْ يُّضِلُّ مَنْ يَّشَآءُ وَ يَهْدِىْ مَنْ يَّشَآءُ ؕ
وَلَتُسْـَٔلُنَّ عَمَّا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۹۳﴾ وَلَا تَتَّخِذُوْۤا اَيْمَانَكُمْ دَخَلًاۢ بَيْنَكُمْ فَتَزِلَّ قَدَمٌۢ بَعْدَ
ثُبُوْتِهَا وَتَذُوْقُوا السُّوْٓءَ بِمَا صَدَدْتُّمْ عَنْ سَبِيْلِ اللّٰهِ ۚ وَلَكُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿۹۴﴾ وَلَا
تَشْتَرُوْا بِعَهْدِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ؕ اِنَّمَا عِنْدَ اللّٰهِ هُوَ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿۹۵﴾

అల్లాహ్ (మీలో ఎటువంటి విభేదాలు పొడసూపకూడదని) అభిలషించినట్లయితే ఆయన మిమ్మల్ని అందరినీ ఒకే సముదాయంగా రూపొందించేవాడు,[93] కాని ఆయన కోరుకున్న వారిని మార్గవిహీనతకు గురిచేస్తాడు, అలాగే తాను అనుకున్న వారికి రుజుమార్గం చూపిస్తాడు,[94] ఇంతకూ మిమ్మల్ని మీ ఆచరణలను గురించి ప్రశ్నించడం జరిగితీరుతుంది.

94 - 97 (ముస్లిముల్లారా) మీరు మీ ప్రమాణాలను పరస్పరం ఒకరినొకరు మోసపుచ్చుకోవడానికి సాధనంగా చేసుకోరాదు, దానివల్ల నిలకడ చూపిన అడుగులు తడబడతాయేమో,[95] ఇంకా జనుల్ని దైవమార్గం నుంచి అవరోధించిన అపరాధానికి శాస్తిగా, మీరు దుష్ఫలితాన్నీ, కఠిన శిక్షనూ అనుభవించవలసి ఉంటుందేమో, జాగ్రత్త. అల్లాహ్‌కు చేసిన వాగ్దానాన్ని[96] స్వల్పమయిన ప్రయోజనానికి మారుగా అమ్మివేయకండి,[97] అల్లాహ్ వద్ద ఉన్నదే మీకు బహుశ్రేష్ఠమయినది, మీరు దీన్ని గ్రహించగలిగితే.

93. ఇది వెనుకటి విషయానికే మరింత విశదీకరణ. దీని భావమేమిటంటే, ఎవరయినా తన్ను తాను దైవభక్తునిగా, దైవ పక్షపాతిగా భావించుకుని, మంచీచెడూ అన్నివిధాలా తన ధర్మాన్ని దైవధర్మమని భావించి దాన్ని వ్యాపింపజేసి ఇతర మతాలను నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తే అతని ఈ చేష్ట పూర్తిగా దేవుని అభీష్టానికి వ్యతిరేకమయింది. అల్లాహ్ ఉద్దేశం వాస్తవంగానే మానవుల నుంచి మతాల భిన్నత్వాన్నీ, వాటి మధ్య విభేదాన్ని హరించివేయాలన్నదయితే, మానవులకు ఇష్టమున్నా లేకపోయినా మానవులంతా ఒకే మతాన్ని అవలంబించేలా చేయాలన్నదే అయితే, దీనికి అల్లాహ్ తన 'పక్షపాతులు' అనిపించుకునేవారి హేయమయిన కుయుక్తుల్ని వాడుకునే అవసరమే లేకపోయేది. ఈ పనయితే ఆయన స్వయంగా తన సృష్టిశక్తితో చేయగలడు. ఆయన అందరినీ విశ్వాసులుగా, విధేయులుగా పుట్టించేవాడు. తిరస్కారం, విద్రోహం, అపరాధాల శక్తినే హరించివేసేవాడు. ఆ తరువాత విశ్వాసం, విధేయతా మార్గాలను ఇసుమంతయిన జవదాటగలగటం ఎవరి తరమయ్యేది?

94. అంటే మనిషికి ఇష్టమయిన దాన్ని ఎన్నుకునే, అవలంబించే స్వేచ్ఛ దైవం స్వయంగానే ఇచ్చాడు. అందువల్లనే మానవుల మార్గాలు ప్రపంచంలో విభిన్నంగా ఉన్నాయి. ఎవరయినా మార్గ విహీనత వైపునకు పోదలిస్తే, అల్లాహ్ అతనికి మార్గవిహీనతకు సాధనాలు సమకూరుస్తాడు. మరెవరయినా రుజు మార్గాన్ని కోరుకుంటే, అల్లాహ్ అతనికి మార్గదర్శకత్వపు ఏర్పాట్లు చేస్తాడు.

95. అంటే ఎవరయినా ఇస్లామ్ సత్యతను అంగీకరించిన తరువాత కేవలం మీ దుర్నీతిని చూసి ఈ ధర్మానికి దూరమయి పోవడం అన్నమాట. ఈ కారణంగా ముస్లిములలో తనకు ఎదురయిన వారి నైతిక వైఖరి, తిరస్కారుల వైఖరికి భిన్నమయినది కాకపోవడం చూసి అతను విశ్వసించకపోవడం అన్నమాట.

96. అంటే మీరు దైవం పేరు మీదుగా చేసిన ప్రమాణాన్ని లేదా దైవ ధర్మప్రతినిధిగా చేసిన ప్రమాణాన్ని.

97. అంటే పెద్ద లాభానికి అమ్మవచ్చని భావం కాదు. ప్రపంచంలో దొరికే ఏ ప్రయోజనమయినా దేవుని ప్రమాణపు

مَا عِنْدَكُمْ يَنْفَدُ وَمَا عِنْدَ اللّٰهِ بَاقٍ ۗ وَلَنَجْزِيَنَّ الَّذِيْنَ صَبَرُوْٓا اَجْرَهُمْ بِاَحْسَنِ
مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٦﴾ مَنْ عَمِلَ صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَلَنُحْيِيَنَّهٗ حَيٰوةً
طَيِّبَةً ۚ وَلَنَجْزِيَنَّهُمْ اَجْرَهُمْ بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٩٧﴾ فَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ فَاسْتَعِذْ
بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ﴿٩٨﴾ اِنَّهٗ لَيْسَ لَهٗ سُلْطٰنٌ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَعَلٰى رَبِّهِمْ
يَتَوَكَّلُوْنَ ﴿٩٩﴾ اِنَّمَا سُلْطٰنُهٗ عَلَى الَّذِيْنَ يَتَوَلَّوْنَهٗ وَالَّذِيْنَ هُمْ بِهٖ مُشْرِكُوْنَ ﴿١٠٠﴾ ع ١٣ ١٩

మీ వద్ద ఉన్నదేమయినా అది ఖర్చయిపోయేదే, అల్లాహ్ వద్ద ఉన్నది మాత్రమే మిగిలి ఉండేది, మేము, సహనం వహించే వారికి[98] వారి అత్యుత్తమ ఆచరణల కనుగుణంగా ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తాము. ఏ వ్యక్తి అయినా సరే సత్కార్యం ఆచరిస్తే, పురుషుడయినా స్త్రీ అయినా విశ్వాసి అయితే చాలు, అతనికి మేము ప్రపంచంలో పరిశుద్ధ జీవితం గడిపేలా చేస్తాము.[99] మరి (పరలోకంలో) ఇలాంటి వారికి వారి ప్రతిఫలాలు వారి సర్వోత్తమ ఆచరణలకు అనురూపంలో ప్రసాదిస్తాము.[100]

98 - 100 మరి మీరు ఖుర్ఆన్ పఠించడం ప్రారంభించేటప్పుడు బహిష్కృతుడయిన షైతాన్ నుండి దైవశరణు అర్థించి మరీ ప్రారంభించండి.[101] విశ్వసించి తమ ప్రభువుపైన భారం మోపే వారిపైన అతడికి అధీనత ప్రాప్తం కాదు. అతడి బలిమిసాగేది కేవలం అతడిని తమ సంరక్షకుడిగా చేసుకుని అతడి మాయలోపడి షిర్క్‌చేసే వారిపైనే. ع 13

విలువ దృష్ట్యా బహుస్వల్పమయింది. అందువల్ల అమూల్యమయిన దాన్ని అల్పమయిన దానికి బదులుగా అమ్మడం ఎట్టి పరిస్థితిలోనూ నష్టం కలిగించే బేరమే.

98. "సహనం వహించే వారికి" అంటే ప్రతి పేరాశ, వాంఛ, మనోకాంక్షలకు ప్రతిగా సత్యంపైన, రుజుమార్గంపైన స్థిరంగా నిలబడ్డ వారు, రుజుమార్గాన్ని అనుసరించడం వల్ల ఈ ప్రపంచంలో వాటిల్లే ప్రతి నష్టాన్ని భరించేవారు, అధర్మమార్గాన్ని అవలంబించడం వల్ల ప్రాప్తమయ్యే ప్రతి లాభాన్ని త్రోసిపుచ్చే వారు, తమ సద్వర్తనకు సద్ఫలితాలు, ప్రపంచ జీవితం ముగిసిన తరువాత రాబోయే మరో ప్రపంచంలో అందే వరకు నిరీక్షించ డానికి సిద్ధంగా ఉన్నవారు అని అర్థం.

99. ఈ ఆయత్‌లో, ముస్లిములు, తిరస్కారులు, ఉభయ వర్గాలలోని హ్రస్వదృష్టి కలవారు, సహన విహీనులు అయిన జనుల అపార్థాన్ని తొలగించడం జరిగింది. వారు, సత్యాన్ని, నిజాయితీని, భక్తితత్పరతా వైఖరిని అవలంబించడం వల్ల మనిషి పరలోకం బాగుపడటం జరిగినా అతని ఈ ప్రపంచ జీవితం మటుకు తప్పనిసరిగా నాశనమవుతుంది అని అనుకునేవారు. అల్లాహ్ వారికి సమాధానంగా, వారి ఈ అభిప్రాయం తప్పయిన దని చెబుతున్నాడు. ఈ సరయిన వైఖరి అవలంబించడం మూలాన కేవలం పరలోక జీవితం బాగుపడటమే కాదు, ప్రపంచ జీవితమూ బాగుపడుతుంది. ఎవరయితే వాస్తవానికి నీతిమంతులు, పవిత్రులు, నిక్కచ్చిగా వ్యవహరించేవారయి ఉంటారో వారి ప్రాపంచిక జీవితం కూడా అవినీతిపరులు, దుర్వర్తనులకు ప్రతిగా ఖచ్చితంగా మెరుగ్గానే ఉంటుంది. సమాజంలో వారి పరిశుద్ధ శీలం వల్ల వారికి లభించే ప్రతిపత్తి, నిజమయిన గౌరవం ఇతరులకు ప్రాప్తం కాదు. వారికి లభించే పరిశుద్ధమయిన, పరిశుభ్రమయిన విజయాలు వారికే సొంతం. మలినమయిన, జుగుప్సాకరమయిన పద్ధతులు అవలంబించే వారికి ఆ విజయాలు ప్రాప్తంకావు. వారు చిరిగిన చాపలపైన

وَ اِذَا بَدَّلْنَاۤ اٰيَةً مَّكَانَ اٰيَةٍ ۙ وَّ اللّٰهُ اَعْلَمُ بِمَا يُنَزِّلُ قَالُوْۤا اِنَّمَاۤ اَنْتَ
مُفْتَرٍ ؕ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ﴿۱۰۱﴾ قُلْ نَزَّلَهٗ رُوْحُ الْقُدُسِ
مِنْ رَّبِّكَ بِالْحَقِّ لِيُثَبِّتَ الَّذِيْنَ اٰمَنُوْا وَ هُدًى وَّ بُشْرٰى لِلْمُسْلِمِيْنَ ﴿۱۰۲﴾

101 - 102 మేము ఒక ఆయత్‌స్థానే మరో ఆయత్‌ని అవతరింపజేసినప్పుడు - అల్లాహ్‌కే బాగా తెలుసు. ఏది అవతరింపజేయాలో - ఈ జనం అంటారు, నీవు స్వయంగానే ఈ ఖుర్ఆన్‌ని కల్పించి రచిస్తున్నావు అని.[102] వాస్తవానికి వీరిలో చాలా మంది యదార్థాన్ని ఎరుగరు. వీరికి చెప్పు, దీన్నయితే నా ప్రభువు వద్ద నుండి సరిగ్గా ఒక క్రమానుగతిలో అవతరింపజేసింది 'పరిశుద్ధాత్మ'.[103] తద్వారా విశ్వసించే వారి విశ్వాసాన్ని దృఢతరం చేయాలని,[104] విధేయులయిన వారికి జీవన వ్యవహారాలలో (అనుసరణీయమయిన) సన్మార్గాన్ని చూపెట్టాలని,[105] వారికి శ్రేయసాఫల్యాల శుభవార్తనివ్వాలనీను.[106]

జీవించినా ఏ మానసిక సంతృప్తి, ఏ అంతరాత్మ చల్లదనాన్ని చవిగొంటారో దాని అత్యల్పమయిన భాగమూ మహా భవంతుల్లో నివసించే పాపాతురులకు, అత్యాచారులకు ప్రాప్తం కాదు.

100. అంటే పరలోకంలో వారి స్థానం వారి అత్యుత్తమ ఆచరణల రీత్యా నిర్ణయమవుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ప్రపంచంలో చిన్నవీ పెద్దవీ అన్ని రకాల సత్కార్యాలు చేసిన వ్యక్తికి అతను చేసిన అత్యంత మహత్తరమయిన సత్కార్యానికి తగినటువంటి ఉన్నత స్థానం ప్రసాదించడం జరుగుతుంది.

101. దీని భావం, నోటితో కేవలం 'అఊజుబిల్లాహి మినష్షయితా నిర్రజీమ్' అని పలకడం మాత్రమే కాదు. దీనితోపాటు వాస్తవంగా మనసులో దీని కోరిక, ఆచరణాత్మకంగా కృషి కూడా జరగాలి. మనిషి ఖుర్ఆన్ చదివేటప్పుడు షైతాన్ చేసే మార్గభ్రష్టమయిన ప్రేరణల నుండి భద్రంగా ఉండేందుకు; తప్పుడు, అనవసరమయిన కుశంకలు అనుమానాలకు లోనవకుండా ఉండేందుకు; ఖుర్ఆన్‌లోని ప్రతి మాటను దాని నిజకాంతిలో చూసేందుకు; తన కాల్పనిక సిద్ధాంతాలూ లేదా అరువు దెచ్చుకున్న ఆలోచనలను జోడించుకుని ఖుర్ఆన్‌లోని పదాలకు అల్లాహ్ ఉద్దేశించిన అర్థాలకు వ్యతిరేకార్థాలను తొడగకుండా ఉండేందుకు మనిషి మనఃపూర్వకంగా కృషి చేయాలి. దీనికి తోడుగా మనిషి మనసులో మరో స్పృహ కూడా సదా జాగృతమయి ఉండాలి. షైతాన్ అన్నింటికన్నా అత్యధికంగా కోరుకునేదీ, చేయ సంకల్పించేది ఆదమ్ సంతానమయిన మానవుడు ఖుర్ఆన్ ద్వారా మార్గదర్శకత్వం పొందకుండా ఉండాలన్నది. ఈ కారణంగానే మనిషి ఈ గ్రంథం వైపునకు మరలగానే షైతాన్ అతన్ని దారితప్పించడానికి, సన్మార్గం పొందకుండా నిరోధించడానికీ, అవగాహనా, ఆలోచనా మార్గాలలో తప్పుడు దారి చూపడానికి శాయశక్తులా కృషి చేస్తాడు. అందువల్ల మనిషి ఈ గ్రంథాన్ని అధ్యయనం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అనునిత్యం దైవసహాయాన్ని అర్థిస్తూ ఉండాలి. షైతాన్ జోక్యం చేసుకోవడం వల్ల తాను ఈ సన్మార్గ సరోవరం అనుగ్రహాల నుండి వంచితుడు అవకుండా దైవాన్ని వేడుకుంటూ ఉండాలి. దీని ద్వారా మార్గం పొందని వ్యక్తి మరెక్కడా మార్గం కానలేడు. మరెవరయితే ఈ గ్రంథం ద్వారా అపమార్గాన్ని గ్రహిస్తాడో అతన్ని ప్రపంచంలోని ఏ శక్తీ అపమార్గాల చక్రవ్యూహం నుండి వెలికి తీయజాలదు.

ఈ వచనక్రమంలో ఈ ఆయత్ రావడానికి గల కారణం ఏమిటంటే, మక్కా బహుదైవారాధకులు దివ్యఖుర్ఆన్ పట్ల వెలిబుచ్చే ఆక్షేపణలకు మున్ముందు సమాధానాలివ్వబడు తున్నాయి; అందువల్ల ఉపోద్ఘాతంగా ఇది చెప్పడం జరిగింది, ఖుర్ఆన్‌ను దాని అసలు వెలుగులో చూడగలగాలంటే, షైతాన్ మార్గభ్రష్ట ప్రేరణల పట్ల జాగ్రత్తగా ఉండేవారికి, వాటి నుండి రక్షణకు అల్లాహ్‌ను శరణు కోరే వారికి మాత్రమే సాధ్యం. లేకపోతే, నేరుగా ఖుర్ఆన్‌ని, దాని బోధనల్ని అర్థం చేసుకునే సామర్థ్యం మనిషికి లేకుండా చేస్తాడు షైతాన్.

102. ఒక ఆయత్ స్థానే మరో ఆయత్ అవతరింపజేయటం అంటే ఉద్దేశం ఒక ఆదేశం తరువాత మరో ఆదేశం పంపడం కూడా కావచ్చు. ఎందుకంటే, దివ్యఖుర్ఆన్ ఆదేశాలు క్రమానుగతిలో అవతరించాయి. ఒక్కోసారి ఒకే వ్యవహారంలో కొన్నేళ్ళ తేడాతో క్రమంగా రెండేసి, మూడేసి ఆదేశాలు ఒకదాని తరువాత ఒకటి వచ్చాయి. ఉదాహరణకు, సారాయి విషయం, లేదా వ్యభిచారానికి శిక్ష వ్యవహారం. కాని మేము ఈ ఆయత్ ద్వారా ఈ అర్థాన్ని గ్రహించడానికి సిద్ధంగా లేము. నహ్ల్ సూరాకి చెందిన ఈ ఆయత్ మక్కా కాలంలో అవతరించింది. మాకు తెలిసినంత వరకు ఆ కాలంలో ఆదేశాల క్రమానుగతి ఉన్నట్లు దృష్టాంతమేదీ లేదు. అందువల్ల మేము ఇక్కడ, 'ఒక ఆయత్ స్థానే మరో ఆయత్ అవతరింపజేయడం' అంటే దివ్యఖుర్ఆన్‌లో విభిన్న స్థానాల్లో ఒక విషయాన్ని ఒక్కోసారి ఒక ఉదాహరణ ద్వారా అవగతపరిస్తే మరోసారి అదే విషయాన్ని అవగతపరచడానికి మరో ఉదాహరణను తీసుకోవడం జరిగింది. ఒకే గాథ మాటిమాటికీ వచ్చింది. ప్రతిసారీ దాన్ని కొత్త పదాల్లో అభివర్ణించడం జరిగింది. ఒక వ్యవహారంలో ఒక్కోసారి ఒక కోణాన్ని చూపెడితే మరోసారి అదే వ్యవహారంలో మరో కోణాన్ని చూపెట్టడం జరిగింది. ఒక మాటకు ఒక్కోసారి ఒక ఆధారాన్ని చూపితే మరోసారి మరో ఆధారాన్ని చూపించడం జరిగింది. ఒక మాటను ఒకసారి సంగ్రహంగా చెప్పడం జరిగింది, మరోసారి వివరంగా చెప్పడం జరిగింది. ఈ కారణంగా మక్కా తిరస్కారులు, ముహమ్మద్(స) (దైవం మన్నించుగాక) ఈ గ్రంథాన్ని తానే రచిస్తారనడానికి దీన్ని ఆధారంగా చెప్పేవారు. వారు చెప్పేదేమిటంటే, 'ఈ గ్రంథం దైవజ్ఞాన భాండాగారం నుండి వచ్చినట్లయితే పూర్తి మాటను ఒకేసారి చెప్పివేయడం జరిగేది. అల్లాహ్ మానవునిలా జ్ఞానలోపం కలవాడు కాడుగా, యోచించి యోచించి మాట్లాడటానికీ, క్రమేణ సమాచారాన్ని సేకరిస్తూ ఒక మాట సరిగ్గా అతకకపోతే మరో విధంగా మాట్లాడడానికి? ఇవన్నీ మానవ జ్ఞానంలోని బలహీనతలు, నీవు తెలిపే ఈ వచనంలో అవే కానవస్తున్నాయి.'

103. మూలంలోని رُوْحُ الْقُدُس **'రూహుల్‌కుదుస్'** అనే పదానికి శాబ్దిక అనువాదం 'పరిశుద్ధ ఆత్మ' లేదా 'పరిశుద్ధతకు చెందిన ఆత్మ' అన్నది. పారిభాషికంగా ఈ బిరుదు హజ్రత్ జిబ్రీల్ (అ)కు ఇవ్వడం జరిగింది. ఇక్కడ వహీ అందజేసే దైవదూత పేరుపెట్టి ప్రస్తావించకుండా అతని బిరుదును ప్రయోగించడం లోగల ఉద్దేశం, శ్రోతలను ఒక వాస్తవం పట్ల హెచ్చరించడం. ఈ వచనాలను మానవ బలహీనతలకు, కొరతలకు తావులేని పరిశుద్ధమయిన ఆత్మ మోసుకువస్తోంది. అది నమ్మకద్రోహి కూడా కాదు. అల్లాహ్ పంపింది ఏదో అయితే అందులో తానే హెచ్చుతగ్గులు చేసి మరేమిటో చేసే ఆత్మ కాదు. అది అబద్ధాలు చెప్పేదీ, కల్పనలు ఆపాదించేదీ కాదు; స్వయంగా ఏదయినా కల్పించి అల్లాహ్ పేరిట ప్రకటించేదీ కాదు. అది దుష్ట సంకల్పం కలదీ కాదు. తన స్వంత ప్రయోజనార్థం వంచన మోసాలకు పాల్పడేదీ కాదు. అది ఆసాంతం పవిత్రమయింది, పరిశుద్ధ మయిన ఆత్మ. అది అల్లాహ్ వచనాలను పూర్తి నిజాయితీతో తెచ్చి అందజేస్తుంది.

104. అంటే, అది ఇలా క్రమానుగతిలో దైవవచనాన్ని అందజేయడానికీ, ఒకేసారి అంతా తెచ్చి ఇవ్వకపోవడానికీ గల కారణం అల్లాహ్ జ్ఞానం, మేధోసంపదలో ఏదో లోపముండటం కాదు – మీరు అవివేకంతో అలా అనుకుంటున్నారు; దానికి అసలు కారణం, మానవ అవగాహనా శక్తి, గ్రహణశక్తి లోపభూయిష్టమయి ఉండటం. ఆ కారణంగా మనిషి ఒకేసారి అన్ని విషయాలూ అర్థం చేసుకోలేడు, అలా అర్థం చేసుకున్న మాటలో పటిష్ఠతా పొందలేడు. అందువల్ల పరమ ప్రభువు అల్లాహ్ ఔచితీ వివేచన ప్రకారం ఈ వచనాన్ని (వహీ అందజేసే దూత) రూహుల్ కుదుస్ కొద్ది కొద్దిగా తీసుకురావాలన్నదే వాంఛనీయమయింది; ఒక్కోసారి సంగ్రహంగా మరొకసారి వివరంగాను చెప్పడం, ఒకసారి మాటను అవగతపరచడానికి ఒక విధానాన్నీ మరొకసారి మరో విధానాన్నీ అవలంబించి బోధపరచడం, ఒకసారి ఒక శైలిని అనుసరిస్తే మరోసారి మరో శైలిని వినియోగించడం, ఒకే మాటను మాటిమాటికీ వివిధ రీతుల్లో మనోగతం చేసే కృషి చేయడం అవసరమయింది. తద్వారా విభిన్న యోగ్యతలు, సామర్థ్యాలు గల సత్య పిపాసులు విశ్వసించగలగాలని, విశ్వసించిన తరువాత వారు జ్ఞానం రీత్యా, విశ్వాసం రీత్యా, అవగాహనం, అర్థ గ్రహణం దృష్ట్యా పరిపక్వత చెందగలగాలని కోరడమయినది.

105. ఇది ఆ క్రమానుగతికి రెండవ ఔచితీ విజ్ఞత. అంటే, విశ్వసించి విధేయతా మార్గాన్ని అనుసరించే వారికి, ఇస్లామీయ

وَلَقَدْ نَعْلَمُ اَنَّهُمْ يَقُوْلُوْنَ اِنَّمَا يُعَلِّمُهٗ بَشَرٌ ؕ لِسَانُ الَّذِىْ يُلْحِدُوْنَ
اِلَيْهِ اَعْجَمِىٌّ وَّهٰذَا لِسَانٌ عَرَبِىٌّ مُّبِيْنٌ ﴿۱۰۳﴾ اِنَّ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِاٰيٰتِ اللّٰهِ ۙ لَا يَهْدِيْهِمُ اللّٰهُ وَ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿۱۰۴﴾ اِنَّمَا يَفْتَرِى
الْكَذِبَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۚ وَ اُولٰٓئِكَ هُمُ الْكٰذِبُوْنَ ﴿۱۰۵﴾

103 - 105 మాకు తెలుసు, 'ఈ వ్యక్తికి ఒక మనిషి వచ్చి నేర్పించి పెడుతున్నా'డని ఈ జనం నీ గురించి చెబుతున్నారని.[107] వాస్తవానికి వీరు సూచించే మనిషి అరబ్బేతర భాషకు చెందిన వాడు, మరి ఇదేమో అతి స్పష్టమయిన అరబీ భాష. యదార్థం ఏమిటంటే, ఎవరయితే అల్లాహ్ ఆయత్‌లను నమ్మరో, వారికి అల్లాహ్ సరయిన విషయాన్ని అందుకోగల సద్బుద్ధిని అనుగ్రహించడు; ఇలాంటి వారి కొరకు వ్యధాభరితమయిన యాతన విధించబడుతుంది. (అబద్ధపు మాటలు ప్రవక్త కల్పించడు, నిజానికి) అల్లాహ్ ఆయత్‌లను నమ్మనివారే, అబద్ధాన్ని సృష్టిస్తున్న వారు,[108] వారే వాస్తవంగా అసత్యవాదులు.

సందేశ ప్రచార కార్యంలో, జీవితంలో ఎదురయ్యే సమస్యల్లో ఏ సందర్భంలో ఏ విధమయిన మార్గనిర్దేశన అవసరమో అది తగిన సమయాన అందజేయడం అన్న మాట. ఇలాంటి ఆదేశాలను సందర్భానికి పూర్వం పంపడమూ సముచితం కాదు, ఒకే సమయంలో సమస్త నిర్దేశనలు అందజేయడమూ ప్రయోజనకరం కాదు.

106. ఇది దాని మూడవ ఔచితీ విజ్ఞత. అంటే విధేయులయిన వారికి ఎదురయ్యే ప్రతిఘటన, వ్యతిరేకతలు, వారిని బాధించే, బ్రతుకు భారతరం చేసే విధానాలు, ఇస్లామీయ సందేశ ప్రచార కార్యంలో వచ్చి నిలుస్తున్న అవరోధాల పర్వతాలు - వీటన్నింటి కారణంగా వారికి మాటిమాటికీ శుభవార్తలనిచ్చి ధైర్యం కల్పించడం, అంతిమ ఫలితాల రీత్యా విజయం సంప్రాప్తిస్తుందన్న విశ్వాసం కలిగించడం ఎంతో అవసరమయింది. ఆ విధంగా వారు ఆశావహులయి, నిబ్బరం కోల్పోకుండా ఉండగలుగుతారు.

107. ఉల్లేఖనాల్లో విభిన్న వ్యక్తుల ప్రస్తావన ఉంది, వారిలో ఎవరో ఒకరి పట్ల మక్కా తిరస్కారులకు ఈ విధమయిన అనుమానం ఉండేది. ఒక ఉల్లేఖనంలో అతని పేరు 'జబ్ర్'గా పేర్కొనడం జరిగింది. అతడు 'ఆమిర్ బిన్ అల్ హజ్రమి'కి చెందిన రోమను బానిస. మరో ఉల్లేఖనంలో 'హువైతిబ్ బిన్ అబ్దుల్ ఉజ్జా'కు చెందిన ఒక బానిస పేరుంది. అతన్ని 'ఆయిష్' అనీ లేదా 'యయీష్' అనీ అనేవారు. ఇంకొక ఉల్లేఖనంలో 'యసార్' అనే పేరు వచ్చింది. అతనికి 'అబూ ఫకైహ' అనే మారుపేరుండేది. ఇతను మక్కాలోని ఒక స్త్రీకి యూదు బానిస. మరో ఉల్లేఖనం 'బల్ఆన్' లేదా 'బల్ఆమ్' అనే రోమను బానిసను సూచిస్తుంది. ఇంతకు వీరిలో ఎవరయినా సరే ఒక వ్యక్తి కేవలం తౌరాత్, ఇంజీల్ గ్రంథాలు చదివేవాడని, అతడు మహనీయ ముహమ్మద్ (స)ని కలసుకునే వాడనీ గమనించి, మక్కా తిరస్కారులు జంకుగొంకు లేకుండా, ఈ ఖుర్ఆన్‌ని అతను రచిస్తున్నాడని, మహనీయ ముహమ్మద్ (స) దాన్ని దైవం పంపిస్తున్నట్లు కల్పించి తన పక్షాన అందజేస్తున్నారని అబద్ధాలు సృష్టించారు. దీన్నిబట్టి, ప్రవక్తశ్రీ (స) విరోధులు ఆయనకు వ్యతిరేకంగా అబద్ధాలు మోపడంలో ఏ మేరకు తెగించే వారో ద్యోతకమవుతుంది. అంతేకాదు, జనులు సాధారణంగా తమ సమకాలీనుల విలువను గుర్తించడంలో ఎంత అన్యాయంగా ప్రవర్తిస్తారో తెలుసుకునే గుణపాఠం కూడా కలుగుతుంది. మానవ చరిత్ర కని ఎరుగని ఒక మహోన్నత వ్యక్తిత్వం వారి కళ్ళ ముందర ఉంది. ప్రపంచం మొత్తాన ఆయనకు సమానులు ఆనాడు లేరు, నేటికీ ఎవ్వరూ కానరాలేదు. కాని ఈయన సమక్షంలో ఒక అరబ్బేతర బానిస, ఏదో తౌరాత్ ఇన్జీల్ చదివేవాడు, ఆ మందబుద్ధులకు యోగ్యుడుగా కనిపించాడు.

مَنْ كَفَرَ بِاللّٰهِ مِنْۢ بَعْدِ اِيْمَانِهٖۤ اِلَّا مَنْ اُكْرِهَ وَ قَلْبُهٗ مُطْمَئِنٌّۢ بِالْاِيْمَانِ وَ
لٰكِنْ مَّنْ شَرَحَ بِالْكُفْرِ صَدْرًا فَعَلَيْهِمْ غَضَبٌ مِّنَ اللّٰهِ ۚ وَ لَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿١٠٦﴾
ذٰلِكَ بِاَنَّهُمُ اسْتَحَبُّوا الْحَيٰوةَ الدُّنْيَا عَلَى الْاٰخِرَةِ ۙ وَ اَنَّ اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ
الْكٰفِرِيْنَ ﴿١٠٧﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ طَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ وَ سَمْعِهِمْ وَ اَبْصَارِهِمْ ۚ
وَ اُولٰٓئِكَ هُمُ الْغٰفِلُوْنَ ﴿١٠٨﴾ لَا جَرَمَ اَنَّهُمْ فِي الْاٰخِرَةِ هُمُ الْخٰسِرُوْنَ ﴿١٠٩﴾

106 - 111 విశ్వాసం గ్రహించిన తరువాత తిరస్కారానికి పాల్పడిన వ్యక్తి (ఒకవేళ) బలాత్కరింపబడి ఉండి, అతని అంతర్యం విశ్వాసం పట్ల సంతృప్తి చెంది ఉన్నట్లయితే (ఫరవాలేదు), కాని ఎవరయితే మనఃపూర్వకంగా తిరస్కారాన్ని స్వీకరిస్తాడో అతనిపైన అల్లాహ్ ఆగ్రహం కలుగుతుంది, ఇటువంటి వారందరికీ ఘోర యాతన ప్రాప్తమవుతుంది.[109] ఇది వారు, పరలోకానికి ప్రతిగా ప్రపంచజీవితాన్ని ఇష్టపడిన దాని ఫలితం. అల్లాహ్ తన నియమం ప్రకారం, తన వరప్రసాదాన్ని కాదన్న వారికి మోక్షమార్గాన్ని చూపెట్టడు. వీరు ఎటువంటివారంటే అల్లాహ్ వీరి యెదలపైన, వీనులపైన, కన్నులపైన ముద్రవేశాడు. వీరు పరాకులో, ఏమరుపాటులో నిండా మునిగిపోయారు. పరలోకంలో వీరే పూర్తిగా నష్టపోవడం తథ్యం.[110]

అందువల్ల ఈ మాణిక్యం ఆ మట్టి ద్వారా మెరుగులు దిద్దుకుంటుందని అనుమానించారు వారు!

108. ఈ ఆయత్‌కు మరో అనువాదం, "అబద్ధాలను సృష్టించే వారయితే అల్లాహ్ ఆయత్‌లను విశ్వసించనటువంటి వారే" అని కూడా చేయవచ్చు.

109. విపరీతమయిన బాధలు పెట్టి, భరించరాని యాతనలకు గురిచేసి తిరస్కారానికి పాల్పడేలా ఆనాడు ఏ ముస్లిములనయితే బలవంతపెట్టడం జరిగేదో వారి వ్యవహారాన్ని ఈ ఆయత్‌లో చర్చించడం జరిగింది. ఆ బాధితుల్ని ఉద్దేశించి, మీరు ఎప్పుడయినా బాధలను తట్టుకోలేక కేవలం ప్రాణాలు కాపాడుకోవడానికి తిరస్కార వచనాన్ని నోటితో పలికినప్పటికీ మీ హృదయాలు తిరస్కార విశ్వాసానికి దూరంగా, సురక్షితంగా ఉన్నట్లయితే మిమ్మల్ని క్షమించడం జరుగుతుంది. కాని మీరు ఒకవేళ హృదయపూర్వకంగా తిరస్కారాన్ని స్వీకరిస్తే ప్రపంచంలో మీరు మీ ప్రాణాలను కాపాడుకున్నా దైవశిక్ష నుండి తప్పించుకోలేరు అని చెప్పడం జరిగింది.

దీని భావం, ప్రాణాలు కాపాడుకోవడానికి తిరస్కార వచనం పలకాలని కాదు. ఇది కేవలం ఒక అనుమతి మాత్రమే. మనసులో విశ్వాసం ఉన్నా గత్యంతరంలేక మనిషి అలా పలికితే పట్టుకోవడం జరగదు. కాని స్థిరచిత్తం కనబరచే స్థానమయితే వేరు; అది, మనిషి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా, ఖండ ఖండాలుగా నరకివేసినా అతను అన్ని వేళలా సత్య వచనాన్నే ప్రకటిస్తూ ఉండటం. ఈ రెండు విధాల దృష్టాంతాలు ప్రవక్త మహనీయుని (స) పవిత్ర కాలంలో గోచరిస్తాయి. ఒక వైపున 'ఖబ్బాబ్ బిన్ అరత్' (ర) కనిపిస్తారు. ఆయన్ని నిప్పుకణాలపైన పరుండబెట్టగా ఆయన చర్మం కాలి, లోని క్రొవ్వు పదార్థం కరిగి నిప్పుకణికలు ఆరిపోయాయి. కాని ఆయన ఎంతో దృఢంగా విశ్వాసాన్ని నిలుపుకుని దాని మీదనే స్థిరచిత్తంతో నిలబడ్డారు. 'బిలాల్ హబషి' (ర)ను ఉక్కు కవచం తొడిగి మండుటెండల్లో నిలబెట్టారు, మండే ఇసుక మీద పరుండబెట్టి లాక్కుంటూ వెళ్ళారు. ఆయన మాత్రం 'అహద్' 'అహద్' (దేవుడు ఒక్కడే, ఒక్కడే) అంటూ పోయారు. పరమ అబద్ధాలకోరు, 'ముసైలిమా కజ్జాబ్' ఆదేశం మేరకు 'హబీబ్ బిన్ జైద్ బిన్ ఆసిమ్' శరీరం నుండి ఒక్కొక్క అంగం నరకివేస్తూ 'ముసైలిమా'ను ప్రవక్తగా అంగీకరించమని ఆయన్ని బలవంతపెట్టేవారు. ప్రతిసారి ఆయన

ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ هَاجَرُوا مِنْ بَعْدِ مَا فُتِنُوا ثُمَّ جَاهَدُوا وَصَبَرُوا إِنَّ رَبَّكَ
مِنْ بَعْدِهَا لَغَفُورٌ رَحِيمٌ ﴿١١٠﴾ يَوْمَ تَأْتِي كُلُّ نَفْسٍ تُجَادِلُ عَنْ نَفْسِهَا ع ١٤
وَتُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَا عَمِلَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١١١﴾ وَضَرَبَ اللَّهُ مَثَلًا قَرْيَةً
كَانَتْ آمِنَةً مُطْمَئِنَّةً يَأْتِيهَا رِزْقُهَا رَغَدًا مِنْ كُلِّ مَكَانٍ فَكَفَرَتْ
بِأَنْعُمِ اللَّهِ فَأَذَاقَهَا اللَّهُ لِبَاسَ الْجُوعِ وَالْخَوْفِ بِمَا كَانُوا يَصْنَعُونَ ﴿١١٢﴾
وَلَقَدْ جَاءَهُمْ رَسُولٌ مِنْهُمْ فَكَذَّبُوهُ فَأَخَذَهُمُ الْعَذَابُ وَهُمْ ظَالِمُونَ ﴿١١٣﴾

దీనికి భిన్నంగా మరికొందరున్నారు, (విశ్వసించిన కారణంగా) వారు బాధించబడినప్పుడు వారు తమ ఇల్లూ వాకిలి వదలిపెట్టారు, వలసపోయారు, దైవమార్గంలో ఎన్నో కష్టాలు అనుభవించారు, ఎంతో సహనం వహించారు,[111] వీరి విషయంలో నిశ్చయంగా నీ ప్రభువు క్షమగలవాడు, దయ గలవాడు. ع14 (వీరందరి తీర్పు జరిగే రోజు వస్తుంది) ఆనాడు ప్రతి జీవి తన రక్షణ కొరకే తాపత్రయంలో పడి ఉంటాడు, ప్రతి ఒక్కరికీ వారు చేసిన దానికి సంపూర్ణ ప్రతిఫలాన్ని ఇవ్వడం జరుగుతుంది, మరెవరికీ ఎంత మాత్రం అన్యాయం జరిగే ఆస్కారముండదు.

112 – 113 అల్లాహ్ ఒక జనవాసం ఉపమానం చెబుతున్నాడు. అది శాంతి సంతృప్తులతో అలరారుతూ ఉండేది. దానికి అన్ని వైపుల నుండి పుష్కలంగా జీవనోపాధి అందుతూ ఉండేది, ఆ తరుణంలో అది అల్లాహ్ వరప్రసాదాల పట్ల కృతఘ్నత కనబరచసాగింది. అప్పుడు అల్లాహ్ దాని పౌరులకు వారి చేష్టల ఫలాన్ని ఇలా చవిచూపాడు, ఆకలి, భయం వారిని విపత్తుగా ముసురుకున్నాయి. వారి వద్దకు వారి జాతిలో నుంచి ఒక సందేశహరుడు వచ్చాడు. కాని వారు అతన్ని నిరాకరించారు. చివరికి యాతన వచ్చి వారిని పట్టుకుంది, అప్పటికే వారు అత్యాచారులయి పోయారు.[112]

అతని దైవదౌత్యానికి సాక్ష్యం పలకడానికి నిరాకరించేవారు. చివరికి అదే విధంగా ముక్కముక్కలయి ఆయన అసువులు బాసారు. మరోవైపున 'అమ్మార్ బిన్ యాసిర్' ఉన్నారు. ఆయన కళ్ళెదుటే ఆయన తల్లిదండ్రుల్ని తీవ్రయాతనకు గురిచేసి షహీద్ చేశారు. స్వయంగా ఆయన్ని విపరీతమయిన యాతనలకు గురిచేశారు. చివరికి తిరస్కారులు ఆయనచేత చెప్పించ గోరినవన్నీ ఆయన తన ప్రాణాలు కాపాడుకోవడానికి చెప్పారు. తరువాత రోదిస్తూ ఆయన ప్రవక్త మహనీయుల(స) సన్నిధిలో వచ్చి, "దైవప్రవక్తా, నేను మిమ్మల్ని గురించి చెడుగా చెప్పనంత వరకు, వారి ఆరాధ్యుల్ని పొగడనంత వరకు వారు నన్ను వదల్లేదు" అని విన్నవించుకున్నారు. ప్రవక్తశ్రీ (స) ఆయన్ని, "నీ హృదయస్థితి ఎలా ఉంది?" అని అడిగారు. ఆయన, "విశ్వాసం పట్ల పూర్తిగా సంతృప్తి కలిగి ఉంది" అన్నారు. "వారు మళ్ళీ నీపైన దౌర్జన్యం జరిపితే ఈ మాటలే తిరిగి పలుకు" అని సెలవిచ్చారు ప్రవక్తశ్రీ (స).

110. సత్యపథాన్ని కఠినమయినదిగా చూసి, విశ్వాసాన్ని వదలివేసిన తరువాత, తిరిగి తిరస్కారులు, బహుదైవారాధకు లయిన తమ జాతి ప్రజలతో కలసిపోయిన వారినుద్దేశించి పలికినవి ఈ వాక్యాలు.

فَكُلُوا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ حَلٰلًا طَيِّبًا ۪ وَّاشْكُرُوْا نِعْمَتَ اللّٰهِ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ﴿١١٤﴾

اِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيْرِ وَمَآ اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ

غَيْرَ بَاغٍ وَّلَا عَادٍ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١١٥﴾ وَلَا تَقُوْلُوْا لِمَا تَصِفُ اَلْسِنَتُكُمُ

الْكَذِبَ هٰذَا حَلٰلٌ وَّهٰذَا حَرَامٌ لِّتَفْتَرُوْا عَلَى اللّٰهِ الْكَذِبَ ؕ اِنَّ الَّذِيْنَ

يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ لَا يُفْلِحُوْنَ ﴿١١٦﴾ مَتَاعٌ قَلِيْلٌ ۪ وَّلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿١١٧﴾

114 – 117 కాగా జనులారా, అల్లాహ్ మీకు ప్రసాదించిన ధర్మసమ్మతమయిన, పరిశుద్ధమయిన ఆహారపదార్థాలను భుజించండి, అల్లాహ్ చేసిన మహోపకారానికి కృతజ్ఞులయి మెలగండి,[113] మీరు నిజంగానే ఆయన దాస్యం చేసేవారయితే.[114] అల్లాహ్ మీకు నిషిద్ధం చేసినది ఏదయినా ఉంటే, అది చచ్చిపోయిన జంతువు, నెత్తురు, పంది మాంసం, అల్లాహ్ తప్ప ఇతరులెవరిపేరయినా పలికి (వధించి)న జంతువు. అయితే ఆకలిని తట్టుకోలేక ఎవరయినా వీటిని భుజించినట్లయితే – దైవశాసన ధిక్కారవాంఛ లేనివాడయి, లేదా అవసరం మేరలను దాటడానికి ఒడిగట్టనివాడయి ఉన్న పక్షంలో – నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, దయచూపేవాడూను.[115] ఇదో మీ నోళ్ళు అబద్ధపు ఆదేశాలు జారీ చేస్తూ ఉంటాయే–ఇది హలాల్, అది హరామ్ అని– ఇలాంటి ఆజ్ఞలు విధించి అల్లాహ్‌కు అబద్ధాన్ని ఆపాదించకండి.[116] ఎవరయితే అల్లాహ్‌కు బూటకపు ఆదేశాలు ఆపాదిస్తారో వారు ఎంతమాత్రం సాఫల్యాన్ని పొందలేరు. ప్రపంచ విలాస జీవితం కొన్నాళ్ళది; కడకు వారికి వ్యథాభరితమయిన శిక్ష తప్పదు.

111. ఇది హబషా (అబీసీనియా)కు వలస వెళ్ళిన వారి ప్రస్తావన.

112. ఇక్కడ దృష్టాంతంగా ప్రస్తావించిన నగరం ఏదో ఆనవాలు ఏదీ చూపలేదు. వ్యాఖ్యాతలు సయితం ఇది ఏ నగరమో నిర్ధారించలేకపోయారు. ఇబ్ను అబ్బాస్ (ర) చెప్పిన మాటే సరయినదేమో అనిపిస్తోంది. ఇక్కడ పేరుపెట్టి చూపకుండా 'మక్కా'ను ప్రస్తావించడం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే నిజమయితే భయమూ క్షుద్బాధ ఆవరించడాన్ని ఇక్కడ ప్రస్తావించిన విషయం, ప్రవక్త (స) ఆవిర్భావం తరువాత చాలా కాలం వరకు మక్కా వాసులను వదలని కరవు కావచ్చు.

113. పైన పేర్కొన్న కరవు ఈ సూరా అవతరణ కాలంలో సమసిపోయి ఉంటుందని దీన్నిబట్టి తెలుస్తోంది.

114. అంటే, మీరు వాదిస్తున్నట్లు మీరు నిజంగానే దైవదాస్యాన్ని స్వీకరించినవారయితే హలాల్ (ధర్మసమ్మతమయిన), హరామ్ (ధర్మసమ్మతం కాని) పదార్థాల నిర్ణయం విషయంలో మీరే స్వతంత్రంగా వ్యవహరించకండి. అల్లాహ్ ఏ ఆహారాన్ని ధర్మ సమ్మతమయిందిగా, పరిశుద్ధమయిందిగా నిర్ణయించాడో దాన్ని తినండి, దైవానికి కృతజ్ఞతలు అర్పించుకోండి. దేవుడి చట్టంలో ఏది ధర్మసమ్మతం కాదో, మరేది అశుద్ధమయినదో దానికి దూరంగా మెలగండి.

115. ఈ ఆదేశం బకర సూరా:3, మాఇద సూరా: 173, అన్‌ఆమ్ సూరా: 35లో కూడా వచ్చింది.

116. దైవం తప్ప ఇతరులెవ్వరికీ ధర్మాధర్మాలను నిర్ణయించే అధికారంలేదని ఈ ఆయత్ స్పష్టపరుస్తోంది. మరో మాటలో చెప్పాలంటే, ఒక్క అల్లాహ్ మాత్రమే శాసన నిర్మాత. మరో వ్యక్తి ధర్మాధర్మాల నిర్ణయం చేసే సాహసం చేస్తే అతను తన

وَعَلَى الَّذِينَ هَادُوا حَرَّمْنَا مَا قَصَصْنَا عَلَيْكَ مِن قَبْلُ ۖ وَمَا ظَلَمْنَاهُمْ وَلَٰكِن
كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿١١٨﴾ ثُمَّ إِنَّ رَبَّكَ لِلَّذِينَ عَمِلُوا السُّوءَ بِجَهَالَةٍ ثُمَّ
تَابُوا مِن بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا إِنَّ رَبَّكَ مِن بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١١٩﴾ ع ١٥
إِنَّ إِبْرَاهِيمَ كَانَ أُمَّةً قَانِتًا لِّلَّهِ حَنِيفًا ۚ وَلَمْ يَكُ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٠﴾

118 -124 మేము[117] లోగడ నీకు ప్రస్తావించిన పదార్థాలు ప్రత్యేకంగా యూదులకే నిషిద్ధపరిచాము.[118] ఇది వారికి మేము చేసిన అన్యాయం కాదు, వారు స్వయంగా తమకు తామే చేసుకున్న అన్యాయం. అయితే ఎవరయితే అజ్ఞానం కారణంగా దుష్కర్మలు చేసి తరువాత పశ్చాత్తాపంతో మరలి తమ ఆచరణను సంస్కరించుకున్నారో, వారి కొరకు, ఈ పశ్చాత్తాపం సంస్కరణల తరువాత నీ ప్రభువు, నిస్సందేహంగా క్షమాశీలుడు, కరుణాస్వరూపుడు.(ع15) వాస్తవానికి ఇబ్రాహీమ్ తనలో తాను ఒక పూర్తి సముదాయంగా విరాజిల్లినవాడు,[119] అల్లాహ్ ఆజ్ఞాబద్ధుడు, ఏకాగ్రచిత్తుడు. అతడు ఎన్నడూ షిర్క్ చేసినవాడు కాడు.

హద్దులను మీరినవాడవుతాడు. అయితే అతను దైవశాసనాన్ని ప్రామాణికంగా స్వీకరించి దాని ఆదేశాల ద్వారా అన్వయం చేసి దాని ప్రకారం ఫలానా వస్తువు లేదా ఫలానా చర్య ధర్మసమ్మత మయిందనీ లేదా ఫలానా విషయం ధర్మసమ్మతంకాదని చెప్పినట్లయితే అది సరయినదే.

స్వయం నిర్ణయాధికారంతో ధర్మాధర్మాల నిర్ణయాలు చేయడాన్ని అల్లాహ్‌పైన అబద్ధాలు సృష్టించినట్లు, కల్పనలు చేసినట్లుగా చెప్పడానికి కారణం, ఇలాంటి ఆదేశాలు జారీ చేసే వ్యక్తి రెండు విధాలుగా అలా చేస్తాడు. ఒకటి, అతను దైవగ్రంథ ప్రమాణాన్ని ఖాతరు చేయకుండా తాను నిర్ణయించిన ధర్మాధర్మాలను దైవం నిర్ణయించిన ధర్మాధర్మాలుగా చెబుతున్నాడు. రెండు, అల్లాహ్ తన ధర్మాధర్మాల నిర్ణయాధికారాన్ని వదలుకుని, మానవుడికి, తన జీవితపు శాసనాంగాన్ని తాను స్వయంగా నిర్మించుకు నేందుకు స్వేచ్ఛనిచ్చాడని చెబుతున్నాడు. వీటిలో అతను ఏ వాదన చేసినా అది అవశ్యంగా అబద్ధం, దైవంపైన బూటకపు కల్పన.

117. పైన ప్రస్తావించిన ఆదేశం మీద లేవనెత్తుతున్న అభ్యంతరాలకు సమాధానంగా ఈ పేరాగ్రాఫంతా ప్రత్యేకించబడింది. మక్కా తిరస్కారుల మొదటి అభ్యంతరం, బనీ ఇస్రాయీల్ ధర్మశాస్త్రంలో ఇంకా ఎన్నో పదార్థాలు ధర్మసమ్మతం కావు, నీవు వాటిని ధర్మసమ్మతం చేసివేశావు. ఆ శాసనాంగం దైవం తరఫునే వచ్చిందయితే స్వయంగా నీవే దాన్ని అతిక్రమిస్తున్నావు. అదీ దైవం పంపినదే, నీవు అందజేసే షరీఅత్ కూడా దైవం పంపినదే అయితే రెంటిలో ఈ వ్యత్యాసం ఏమిటీ? అన్నది. రెండవ అభ్యంతరం, బనీ ఇస్రాయీల్ శాసనాంగంలో సబ్బ్ పవిత్రతకు సంబంధించిన శాసనాన్ని నీవు రద్దు చేశావు. ఇది నీవు తీసుకున్న "స్వయం నిర్ణయాధికారపు" చర్యేనా లేదా దేవుడే తన రెండు శాసనాంగాల్లో రెండు పరస్పరం విరుద్ధమయిన ఆదేశాలిచ్చాడా?

118. ఇది అన్‌ఆమ్ సూరాలోని 146వ ఆయత్ ప్రస్తావన, "యూదు మతాన్ని అవలంబించిన వారికి మేము, గోళ్ళు గల జంతువులనన్నింటినీ నిషేధించాము....." ఇందులో, యూదుల అవిధేయతల వల్ల ప్రత్యేకంగా ఏ ఏ వస్తువులు నిషేధించబడ్డాయో తెలుపబడింది.

ఇక్కడ ఒక అనుమానం కలగవచ్చు. నహ్ల్ సూరాలోని ఈ ఆయత్‌లో అన్‌ఆమ్ సూరాలోని ఒక ఆయత్‌ని రిఫరెన్సుగా పేర్కొనడం జరిగింది. అంటే అన్‌ఆమ్ సూరా దీనికి పూర్వమే అవతరించిందని తెలుస్తోంది. కాని అన్‌ఆమ్ సూరాలో ఒకచోట "అల్లాహ్ నామం పఠించిన పశుమాంసం మీరు తినకపోవడానికి కారణమేమిటి? గత్యంతరంలేని పరిస్థితుల్లో తప్ప మిగిలిన సర్వావస్థల్లో నిషిద్ధం (హరామ్) చేసిన పదార్థాలనన్నింటి

شَاكِرًا لِّأَنْعُمِهِ ۚ اجْتَبَاهُ وَهَدَاهُ إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿١٢١﴾ وَآتَيْنَاهُ فِي الدُّنْيَا حَسَنَةً ۖ
وَإِنَّهُ فِي الْآخِرَةِ لَمِنَ الصَّالِحِينَ ﴿١٢٢﴾ ثُمَّ أَوْحَيْنَا إِلَيْكَ أَنِ اتَّبِعْ مِلَّةَ إِبْرَاهِيمَ
حَنِيفًا ۖ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٣﴾ إِنَّمَا جُعِلَ السَّبْتُ عَلَى الَّذِينَ اخْتَلَفُوا
فِيهِ ۚ وَإِنَّ رَبَّكَ لَيَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٢٤﴾

అల్లాహ్ వరప్రసాదాలకు కృతజ్ఞతలు తెలుపుకునేవాడు; అల్లాహ్ అతన్ని ఎన్నుకున్నాడు, రుజుమార్గం చూపించాడు, ప్రపంచంలో అతనికి శుభాన్నిచ్చాడు, పరలోకంలో అతడు నిశ్చయంగా సదాచార శ్రేష్ఠులలో ఉంటాడు. ఆపైన మేము నీకు ఈ వహీని అందజేశాము; ఏకోన్ముఖుడవయి ఇబ్రాహీమ్ పంథాని అవలంబించమని, అతడు బహుదైవారాధకులలోని వాడు కాడనీను.[120] పోతే సబ్బ్ విషయం, దాన్ని మేము, దాని ఆదేశాల పట్ల విభేదించిన వారిపైన సాధికారంగా విధించాము.[121] నిశ్చయంగా నీ ప్రభువు ప్రళయదినాన వారు విభేదిస్తూ ఉన్న సమస్త విషయాల పట్ల తీర్పు చేసివేస్తాడు.

వివరాలు నిజానికి ఆయన మీకు ముందే తెలిపాడు" (అన్ఆమ్ : 119) అని ఉంది. ఇందులో నహ్ల్ సూరాను స్పష్టమయిన సంకేతంతో ప్రస్తావించడం జరిగింది. మక్కాలో అవతరించిన సూరాల్లో అన్ఆమ్ సూరా తప్ప ఈ సూరా ఒక్కదానిలోనే నిషిద్ధ పదార్థాలు వివరంగా పేర్కొనబడ్డాయి. ఇక, ఏ సూరా మొదట అవతరించిందీ ఏది తరువాత? అన్నది ప్రశ్న. మా దృష్టిలో మొదట నహ్ల్ సూరా అవతరించింది. దాన్ని అన్ఆమ్ సూరాలోని పైన ప్రస్తావించిన ఆయత్‌లో పేర్కొనడం జరిగింది. ఆ తరువాత మరో సందర్భంలో మక్కా తిరస్కారులు నహ్ల్ సూరాలోని ఈ ఆయత్‌లపైన, ఇప్పుడే ప్రస్తావించిన అభ్యంతరాలు లేవనెత్తారు. అప్పటికి అన్ఆమ్ సూరా కూడా అవతరించి ఉంటుంది. అందువల్ల వారికి సమాధానం ఇస్తూ మేము ముందే, అంటే, అన్ఆమ్ సూరాలో తెలిపాము, యూదులకు కొన్ని పదార్థాలు ప్రత్యేకంగా నిషేధించబడ్డాయని. అభ్యంతరం నహ్ల్ సూరా మీద చేయడం వల్ల దాని సమాధానం కూడా నహ్ల్ సూరాలో అవాంతర వాక్యంగా చేర్చబడింది.

119. అంటే ఆ ఒక్క మానవుడే స్వయాన ఒక సముదాయం లాంటి వాడు. ప్రపంచంలో ఏ ఒక్కడూ ముస్లిమ్ లేనప్పుడు ఒక వైపున అతను ఒక్కడే ఇస్లామ్ ధ్వజవాహకుడు, మరో ప్రక్కన ప్రపంచమంతా తిరస్కార ధ్వజం చేపట్టి నిల్చుంది. ఆ ఒకే ఒక్క దైవదాసుడు ఒక సముదాయం చేయవలసిన కార్యం చేశాడు. ఆయన ఒక వ్యక్తి కాడు, ఒక పూర్తి స్థాయి సంస్థ!

120. ఇది అభ్యంతరం తెలిపే వారి తొలి అభ్యంతరానికి పూర్తి జవాబు. ఈ జవాబులో రెండు అంశాలున్నాయి. ఒకటి, యూదుల ధర్మశాస్త్రంలోనూ, ముహమ్మద్ అందజేసే షరీఅత్ లోనూ గల బాహ్య వ్యత్యాసాన్ని చూసి మీరు అనుమానిస్తున్నట్లు దేవుని శాసనాంగం (షరీఅత్)లో వైరుధ్యం లేదు. వాస్తవానికి, యూదులను ప్రత్యేకంగా వారి అవిధేయతలకు శాస్తిగా కొన్ని వరప్రసాదాలకు దూరం చేయడం జరిగింది. ఇతరులను కూడా వాటికి దూరం చేయడానికి ఏ కారణమూ లేదు. రెండవ అంశం, ముహమ్మద్ (స)కు ఏ విధానాన్ని అనుసరించాలని ఆదేశం ఇవ్వడం జరిగిందో అది ఇబ్రాహీమ్ (అ) విధానం. యూదులకు నిషిద్ధమయిన పదార్థాలు ఇబ్రాహీమ్ ధర్మసముదాయంలో నిషిద్ధమయినవి కావని మీకు తెలుసు. ఉదాహరణకు, యూదులు ఒంటెని తినరు, కాని ఇబ్రాహీమ్ (అ) ధర్మంలో అది ధర్మసమ్మతమయిందే. యూదులకు ఉష్ట్ర పక్షి, బాతు, కుందేలు మొదలయినవి నిషిద్ధాలు; కాని ఇబ్రాహీమ్ (అ) ధర్మంలో ఇవన్నీ ధర్మసమ్మతమయినవే. ఈ సమాధానం తోపాటు మక్కా తిరస్కారుల్ని హెచ్చరించడమూ జరిగింది. ఇబ్రాహీమ్ అంటే మీకూ శ్రద్ధ లేదు, యూదులకూ లేదు,

ادْعُ إِلَىٰ سَبِيلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ وَجَادِلْهُم بِالَّتِي هِيَ أَحْسَنُ ۚ
إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَن ضَلَّ عَن سَبِيلِهِ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿١٢٥﴾ وَإِنْ عَاقَبْتُمْ
فَعَاقِبُوا بِمِثْلِ مَا عُوقِبْتُم بِهِ ۖ وَلَئِن صَبَرْتُمْ لَهُوَ خَيْرٌ لِّلصَّابِرِينَ ﴿١٢٦﴾ وَاصْبِرْ وَمَا
صَبْرُكَ إِلَّا بِاللَّهِ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُ فِي ضَيْقٍ مِّمَّا يَمْكُرُونَ ﴿١٢٧﴾ إِنَّ اللَّهَ
مَعَ الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ ﴿١٢٨﴾ ع

ع ٩ ١٦ ٢٢

125 - 128 ప్రవక్తా, నీ ప్రభువు మార్గం వైపునకు పిలుపునివ్వు - ఔచితీవిజ్ఞతతోనూ, ఉత్తమ బోధనతోను;[122] జనులతో వాదప్రతివాదన చెయ్యి ఉత్కృష్ట విధానంతో,[123] నీ ప్రభువుకే బాగా తెలుసు ఎవరు ఆయన దారిని తప్పిపోయాడో, మరెవరు సన్మార్గాన ఉన్నాడో. మీరు ప్రతీకారం తీర్చుకోదలిస్తే మీపైన జరిగిన అక్రమానికి సమానమయిన మేరకే తీర్చుకోవాలి. కాని మీరు సహనం వహిస్తే నిస్సందేహంగా అది సహనం వహించిన వారికే మేలు కలుగజేస్తుంది. ముహమ్మద్, సహన స్థయిర్యాలతో పని కొనసాగించు - నీకు ఈ సహనం దైవం ప్రసాదించిన సద్బుద్ధి వల్లనే ప్రాప్తమయింది- ఈ వ్యక్తుల చేష్టలకు బాధపడకు, వీరి ఎత్తుగడలకు మనసు చిన్నబుచ్చుకోకు. అల్లాహ్, దైవనిష్ఠగల వారితో, ఉత్తమ వర్తనాశీలురయినవారితో పాటే ఉన్నాడు.[124] ع 16

ఎందుకంటే మీరుభయులూ షిర్క్‌కు పాల్పడుతున్నారు. ఇబ్రాహీమ్ ధర్మావలంబనను ఎవరయినా నిజంగా పాటిస్తున్నారంటే వారు ఈ ప్రవక్త, ఆయన సహచరులే; వీరి విశ్వాసాలు, ఆచరణల్లో బహు దైవోపాసన వాసనలు కూడా లేవు.

121. ఇది మక్కా తిరస్కారుల రెండవ అభ్యంతరానికి సమాధానం. ఇందులో, సబ్బ్ కూడా యూదులకు ప్రత్యేకమని, ఇబ్రాహీమ్ ధర్మంలో సబ్బ్ నిషేధం అసలే లేదని చెప్పే అవసరం లేకపోయింది. ఈ విషయం స్వయంగా మక్కా తిరస్కారులకూ బాగా తెలుసు. అందువల్ల కేవలం ఇలా ప్రస్తావించడం సరిపోయింది, యూదులకు సబ్బ్ చట్టంలో మీకు కనిపించే కాఠిన్యాలు ప్రారంభ ఆదేశంలో లేవు. తరువాత యూదుల దౌష్ట్యాలకు, ఆజ్ఞోల్లంఘనలకు ఫలితంగా వారిపై ఇవి విధించబడ్డాయి. దివ్యఖుర్ఆన్‌లోని ఈ ప్రస్తావనను ఎవరయినా సరిగ్గా అర్థం చేసుకోవాలంటే అతను బైబిల్‌లో ఒక వైపున సబ్బ్ ఆదేశాలిచ్చిన చోట్లను పరిశీలించాలి. (ఉదాహరణకు, నిర్గమ: 20:8-11; 23 : 12-13; 31: 12-17; 35 : 2, 3; సంఖ్యా: 15:32-36) మరో వైపున యూదులు సబ్బ్ నిషేధాలను ఉల్లంఘించడానికి పాల్పడిన దుస్సాహసాలనూ తెలుసుకోవాలి. (ఉదాహరణకు : యిర్మీయా : 17 : 21-27); యెహెజ్కెలు : 20 : 12-24)

122. అంటే సందేశంలో రెండు విషయాలు దృష్టిలో ఉండాలి. ఒకటి ఔచితీ విజ్ఞత, రెండు ఉత్తమ హితోపదేశం.

హిక్మత్ లేక ఔచితీ విజ్ఞత అంటే, తెలివిలేని వారిగా గుడ్డిగా ప్రచారం చేయరాదు, వివేకంతో, సంబోధితుని మనస్తత్వాన్ని, సామర్థ్యాన్ని, పరిస్థితుల్ని అర్థం చేసుకుని, సమయం సందర్భం చూసుకొని మాట్లాడాలి. అన్ని రకాల మనుషులతో ఒకే విధంగా ప్రవర్తించరాదు. ఏ వ్యక్తి లేదా వర్గం ఎదురవుతారో ముందు వారి రోగ నిర్ధారణ చేయాలి, తరువాత వారి మనోమస్తిష్కాల లోతుల్లో నుంచి వారి వ్యాధిని సమూలంగా వెలికితీసేందుకు బలమయిన ఆధారాలను ఉపయోగించి చికిత్స చేయాలి.

ఉత్తమ హితోపదేశం అంటే రెండు అర్థాలున్నాయి. ఒకటి,

సంబోధితుణ్ణి కేవలం ఆధారాలతో మాత్రమే సంతృప్తపరచడంతో చాలించరాదు, అతని భావోద్రేకాలను సయితం ప్రేరేపించాలి, చెడులు, మార్గవిహీనతలను కేవలం సహేతుకంగా మాత్రమే అసత్యాలుగా నిరూపించరాదు, మానవ నైజంలో వాటి పట్ల జన్మతః ఉండే అసహ్యతను జాగృతం చేయాలి, వాటి చెడు ఫలితాలను గురించి భయపెట్టాలి. రుజుమార్గం, సదాచారాలను గురించి కేవలం వాటి మంచిని, ఉత్తమ లక్షణాలను సహేతుకంగా నిరూపించడంతోనే సరిపెట్టుకోరాదు, వాటి పట్ల మానసికమయిన మొగ్గుదల, ఆసక్తి, అభిరుచి కూడా జనింపజేయాలి. రెండవ భావం ఏమిటంటే, హితవు గరపడం అన్నది ఆర్ద్రహృదయతతో, శ్రేయోభిలాష ఉట్టిపడుతూ ఉండగా బోధన చేయాలి. హితవు గరిపేవాడు తనను అల్పునిగా భావిస్తున్నట్లు ఇంకా, స్వయంగా తన ఔన్నత్యాన్ని తానే ఆస్వాదిస్తూ ఉన్నట్లూ సంబోధితుడు తలంచరాదు; హితైషుని మనసు తన సంస్కరణకు పరితపిస్తూ ఉందని, వాస్తవానికి అతను తన మేలే కోరుతున్నాడని సంబోధితుడు గ్రహించాలి.

123. అంటే అది కేవలం వాదోపవాదాల ప్రదర్శనగా, మేధోపరమయిన కుస్తీగా, బౌద్ధిక మల్లయుద్ధంగా రూపొందరాదు. అందులో వక్ర వాదనలు, నిందారోపణలు, ఎత్తిపొడుపులు, తూలనాడులు చోటుచేసుకోరాదు. దాని ఉద్దేశం ప్రత్యర్థి నోరు మూయించడం, తన నోటి చాతుర్యం నగారా మ్రోగించడం కాకూడదు. అందులో మధుర సంభాషణ, ఉన్నత సౌజన్యశీలత, నైతికత కానరావాలి. సమంజసమయిన, మనసుకు హత్తుకునే ఆధారాలుండాలి. సంబోధితునిలో మంకుతనం, మాటకు మలిమాట, మొండి పట్టు పుట్టనివ్వరాదు. సీదాసాదా విధంగా మాటను బోధపరచడానికి ప్రయత్నించాలి. ఎదుటి వ్యక్తి వక్ర వాదనకు దిగి వచ్చినట్లు గమనించగానే అతన్ని అతని స్థితికి వదలివేయాలి, అతడు మార్గవిహీనతలో మరింతగా దూరానికి వెళ్ళిపోకుండా జాగ్రత్తపడాలి.

124. అంటే దైవానికి భయపడి, అన్ని విధాల చెడు విధానాలకు దూరంగా ఉంటూ సదా మంచి వైఖరి మీద నిలకడ చూపేవారు. ఇతరులు వారి ఎడల ఎంత చెడ్డగా వ్యవహరించినా వారు దానికి బదులుగా చెడును కాక మంచినే చేస్తూ ఉండేవారు.

17. బనీ ఇస్రాయీల్

بَنِيْ اِسْرَآئِيْل

ప్రవేశిక

17. బనీ ఇస్రాయీల్

పేరు : 4వ ఆయత్‌లోని వాక్య భాగం وَقَضَيْنَآ إِلٰى بَنِيْٓ إِسْرَآئِيْلَ فِي الْكِتٰبِ **'వ కజైనా ఇలా బనీ ఇస్రాయీల ఫిల్ కితాబ్'** నుండి గ్రహించ బడింది. అయితే ఇందులో చర్చనీయాంశం బనీ ఇస్రాయీల్ కాదు. అనేక ఖుర్ఆన్ సూరాలలానే ఈ పేరు కూడా కేవలం సంకేతప్రాయంగా పెట్టబడింది.

అవతరణ కాలం : మొదటి ఆయత్ వల్లనే తెలుస్తోంది ఈ సూరా మేరాజ్ సందర్భంలో అవతరించిందని. హదీసు, సీరత్ గ్రంథాలలోని అత్యధిక ఉల్లేఖనాల ప్రకారం, మేరాజ్ సంఘటన హిజ్రత్‌కు ఒక సంవత్సరం పూర్వం సంభవించింది. అందువల్ల ఈ సూరా కూడా మక్కా కాలంలోని చివరి దశలో అవతరించిన సూరాలలోనిదే.

పూర్వరంగం : అప్పటికి ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) దేవుని ఏకత్వపు (తౌహీద్) పిలుపునిస్తూ 12 ఏళ్ళు గడిచాయి. ఆయన విరోధులు ఆయన మార్గంలో అవ రోధాలు సృష్టించడానికి సకల యత్నాలూ చేశారు. కాని వారి సమస్త ప్రతిఘటనల్ని అధిగమించి ఆయన పిలుపు అరేబియా మూలమూలనా చేరింది. ఆయన ఆహ్వానానికి ప్రభావితులుకాని వారు, నలుగురయిదుగురయినా లేని ఏ ఒక్క తెగ కూడా అరేబియాలో మిగులలేదు. స్వయానా మక్కాలో ప్రేమమూర్తులు, చిత్తశుద్ధిగల వారు కొందరు ఒక చిన్న వర్గంగా ఏర్పడ్డారు. వారు సత్యసందేశ విజయం కోసం ఎటువంటి ప్రమాదాలనయినా సహించడానికి, భరించడానికి సిద్ధంగా ఉన్నారు. మదీనాలో ఔస్, ఖజ్‌రజ్ వంటి బలశాలురయిన తెగల వారు పెద్ద సంఖ్యలో ఆయన్ని సమర్థిస్తున్నారు. ప్రవక్త మహనీయులు (స) మక్కా పుణ్యపురి నుండి మదీనా పవిత్ర నగరికి మారవలసిన తరుణం, విభిన్న ప్రదేశాలలో ఉన్న ముస్లిములను ఏకత్రం చేసి ఇస్లామ్ సిద్ధాంతాల కనుగుణంగా ఒక రాజ్యాన్ని స్థాపించవలసిన అవకాశం అతి త్వరలోనే ప్రాప్తం కానుంది.

ఈ పరిస్థితుల్లో మేరాజ్ సంభవించింది. తిరిగి వచ్చిన తరువాత దైవ సందేశహరులు (స) ఈ సందేశాన్ని (సూరాను) ప్రపంచానికి వినిపించారు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఈ సూరాలో హెచ్చరించడం, అవగతపరచడం, ప్రబోధించడం మూడు విషయాలూ సముచిత రీతిలో చేర్చబడి ఉన్నాయి.

హెచ్చరిక మక్కా తిరస్కారులకు ఈ విధంగా చేయడం జరిగింది: బనీ ఇస్రాయీల్ తదితర జాతుల అంతిమ పరిణామం ద్వారా గుణపాఠం గ్రహించండి; దైవం ఇచ్చిన వ్యవధి ముగిసే సమయం దగ్గర పడింది, ఈ లోపల జాగ్రత్తపడండి; మహనీయ ముహమ్మద్ (స) ద్వారాను, ఖుర్ఆన్ ద్వారాను అందజేయబడుతున్న సందేశాన్ని స్వీకరించండి; లేకపోతే సమసిపోతారు; మీ స్థానంలో ఇతర జనం భువిలో నెలకొల్పబడతారు అని. దీనితోపాటు బనీ ఇస్రాయీల్‌ని కూడా హెచ్చరించడం జరిగింది. హిజ్రత్ తరువాతి సమీప కాలంలోనే వారిని వహీ ద్వారా సంబోధించటం జరుగు తుంది. వీరికి చేసిన హెచ్చరికలో 'మునుపు మీకు విధించబడిన శిక్షల ద్వారా గుణపాఠం గ్రహించండి. ఇప్పుడు మహనీయ ముహమ్మద్ (స) ఆవిర్భావం వల్ల మీకు లభిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఈ కడపటి అవకాశాన్ని కూడా మీరు జారవిడుచుకున్నట్లయితే, మీ పూర్వపు వైఖరినే మళ్ళీ అవలం బించినట్లయితే వ్యథాభరితమయిన అంతిమ పరిణామానికి గురికావలసి వస్తుంది.'

అవగాహనకుగాను ఎంతో మనోజ్ఞమయిన పద్ధతి అవలంబించ బడింది. మానవ సౌభాగ్యమూ దౌర్భాగ్యాలు, సాఫల్య వైఫల్యాలు వాస్తవంగా ఏ విషయాలపైన ఆధారపడి ఉన్నాయో బోధపరచడం

జరిగింది. దేవుని ఏకత్వం, పరలోకం, దైవదౌత్యం, ఖుర్ఆన్ సత్యతల పట్ల నిదర్శనాలు, ఆధారాలు చూపబడ్డాయి. ఈ మౌలిక యదార్థాల విషయంలో మక్కా తిరస్కారులు వెలిబుచ్చే శంకలను దూరం చేయడం జరిగింది. ఆధారాలతో మధ్యమధ్యన తిరస్కారుల మూర్ఖత్వం పట్ల మందలింపు, హెచ్చరికలూ చేయడం జరిగింది.

ప్రబోధన రీత్యా నైతికత, నాగరికతకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు అందజేయబడ్డాయి. జీవన వ్యవస్థను వాటి ఆధారంగా సంస్థాపించడమే మహనీయ ముహమ్మద్ (స) సందేశ ముఖ్యోద్దేశ్యమని తెలుపడం జరిగింది. ఇది ఒక విధంగా ఇస్లామ్ అందజేస్తున్న కార్యప్రణాళి లేదా మేనిఫెస్టో. ఇస్లామీయ రాజ్యస్థాపనకు ఒక సంవత్సరం ముందుగా అరేబియావాసులకు దాన్ని పరిచయం చేయడం జరిగింది. ఇందులో అతి స్పష్టంగా, మహనీయ ముహమ్మద్ (స) తన దేశంలోను, మొత్తం మానవాళిలోనూ నిర్మించడానికి పూనుకున్న జీవితపు చట్రం ఇదేనని విశదపరచడం జరిగింది.

ఈ విషయాలన్నింటితోపాటు ప్రవక్త మహనీయులను నిర్దేశించడమూ జరిగింది, కష్టాల ఈ తుఫానులో ఆయన తన వైఖరిపైన సుస్థిరంగా నిలకడ చూపాలి, "తిరస్కారం"తో రాజీ అన్న ఊహ కూడా రాకూడదు; తిరస్కారుల దౌర్జన్యాలకు, అత్యాచారాలకు, వారి వక్రవాదనలకు, వారి అబద్ధాలకు, అపనిందలకు ముస్లిములు అప్పుడప్పుడు బేజారెత్తే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి హితవు గరపడం జరిగింది, నెమ్మదితో ఓరిమితో పరిస్థితుల్ని ఎదుర్కోవాలి; ప్రచార, సంస్కరణా కార్యాలు కొనసాగించేటప్పుడు భావోద్రేకాలను అదుపులో ఉంచుకోవాలి అని. ఈ సందర్భంలో ఆత్మసంస్కరణ, ఆత్మ ప్రక్షాళనల కోసం వారికి నమాజ్ విధానాన్ని బోధించడం జరిగింది. సత్యమార్గంలో కృషి చేసే యోధులకు కావలసిన ఉన్నత గుణగణాలు, లక్షణాలను నమాజ్ ఉత్పన్నం చేస్తుందని తెలుపడం జరిగింది. అయిదు పూటల నమాజ్, సమయబద్ధంగా ఆచరించాలని ముస్లిములకు విధిగా నిర్ణయించిన మొదటి సందర్భం ఇదే అని ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది.

آياتها ١١١ (١٧) سُوْرَةُ بَنِيْ إِسْرَآءِيْلَ مَكِّيَّةٌ (٥٠) رکوعاتها ١٢

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

سُبْحٰنَ الَّذِيْٓ اَسْرٰى بِعَبْدِهٖ لَيْلًا مِّنَ الْمَسْجِدِ الْحَرَامِ اِلَى الْمَسْجِدِ الْاَقْصَا
الَّذِيْ بٰرَكْنَا حَوْلَهٗ لِنُرِيَهٗ مِنْ اٰيٰتِنَا ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ①

111 ఆయత్‌లు | **17. బనీ ఇస్రాయీల్** | మక్కా అవతరణ | 12 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 పరిశుద్ధుడాయన, తన దాసుడిని, పవిత్రమయిన మస్జిద్ నుండి బహుదూరపు మస్జిద్ వరకు తీసుకువెళ్ళినవాడు. దాని పరిసరాలను ఆయన శుభకరం చేసిపెట్టాడు – తన సూచనలను కొన్నింటిని అతనికి చూపెట్టాలని.[1] యదార్థానికి ఆయనే సర్వమూ వినేవాడు, అంతా చూసేవాడు.

1. ధార్మిక పరిభాషలో 'మేరాజ్' అనీ, 'ఇస్రా' అనీ ఖ్యాతి గడించిన సంఘటన ఇదే. అనేక విశ్వసనీయమయిన ఉల్లేఖనాల రీత్యా ఈ సంఘటన హిజ్రత్‌కు ఒక సంవత్సరం పూర్వం సంభవించింది. హదీసు గ్రంథాలు, ప్రవక్త జీవిత చరిత్ర గ్రంథాలలో ఈ సంఘటన వివరాలు ఉల్లేఖించిన ప్రవక్త సహచరుల సంఖ్య 25 వరకు ఉంటుంది. వీటిలో చాలా వివరమయిన ఉల్లేఖనాలు మహనీయ అనస్ బిన్ మాలిక్ (ర) ద్వారాను, మహనీయ మాలిక్ బిన్ స'సఅ (ర) ద్వారాను, మహనీయ అబూజర్ గిఫారి (ర) ద్వారాను, మహనీయ అబూ హురైరా (ర) ద్వారాను ఉల్లేఖించబడినాయి. వీరు కాక మహనీయ ఉమర్ (ర), మహనీయ అలి (ర), మహనీయ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (ర), మహనీయ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర), మహనీయ అబూ సయీద్ ఖుద్రీ(ర), మహనీయ హుజైఫా బిన్ యమాన్ (ర), మహనీయ ఆయిషా (ర) ఇంకా అనేక ఇతర సహచరులు కూడా ఇందులోని కొన్ని అంశాలను వివరించారు.

దివ్యఖుర్ఆన్ ఇక్కడ కేవలం మస్జిదుల్ హరామ్ (దైవగృహం కాబా) నుండి మస్జిదుల్ అక్సా (బైతుల్ మక్దిస్) వరకు ప్రవక్తశ్రీ (స) ప్రయాణాన్ని ప్రస్తావిస్తుంది. ఈ ప్రయాణానికి లక్ష్యం, అల్లాహ్ తన దాసునికి తన నిదర్శనాలను కొన్నింటిని చూపదలచడం అని పేర్కొంటుంది. ఇంతకు మించి మరే వివరాలు ఖుర్ఆన్‌లో రాలేదు. హదీసులో వచ్చిన వివరాలు క్లుప్తంగా ఇవి: రాత్రి సమయాన జిబ్రీల్ (అ) ప్రవక్త మహనీయుల్ని మేల్కొలిపి మస్జిదుల్ హరామ్ నుండి మస్జిదుల్ అక్సా వరకు 'బుర్రాక్' అనే వాహనం మీద తీసుకువెళ్ళారు. అక్కడ ఆయన దైవ ప్రవక్తలతోపాటు నమాజ్ చేశారు. తరువాత జిబ్రీల్ (అ) ఆయన్ని తీసుకుని ఊర్ధ్వలోకాలకు బయల్దేరారు. అక్కడ విభిన్న ఆకాశపు అంతస్తులలో విభిన్న మహిమాన్విత ప్రవక్తల్ని ఆయన కలుసుకున్నారు. కడకు ఆయన అత్యున్నత స్థానాన్ని చేరి తన ప్రభువు సన్నిధిలో హాజరయ్యారు. ఆ సందర్భంలో ఇతర ముఖ్యమయిన నిర్దేశాలతో పాటు అయిదు వేళల నమాజ్ విధించిన ఆదేశమూ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఆయన బైతుల్ మక్దిస్‌కి మరిలారు. అక్కడి నుండి మస్జిదుల్ హరామ్ తిరిగి వచ్చేశారు. ఈ సంఘటనలోని అనేక ఉల్లేఖనాల ద్వారా తెలిసేదాన్ని బట్టి ఆ సందర్భంలో ఆయనకు స్వర్గ నరకాలు కూడా చూపెట్టడం జరిగింది. ఇంకా కొన్ని విశ్వసనీయమయిన ఉల్లేఖనాల ద్వారా తెలిసేదేమిటంటే, మరుసటి రోజున ఆయన ఈ సంఘటనను జనులకు వినిపించినప్పుడు మక్కా తిరస్కారులు

దాన్ని బాగా అపహసించారు. ముస్లిముల్లోనూ కొందరి విశ్వాసం డోలలూగసాగింది.

హదీసుల్లో వచ్చిన ఈ మరిన్ని వివరాలు ఖుర్ఆన్‌కు విరుద్ధంగా లేవు. దాని ప్రకటనకు అదనపు చేరిక. అదనపు విషయాన్ని ఖుర్ఆన్‌కు వ్యతిరేకమని త్రోసిపుచ్చలేము. అయినప్పటికీ ఎవరయినా హదీసుల్లో వచ్చిన వివరాలలో దేన్నయినా అంగీకరించకపోతే అతన్ని తిరస్కారిగా ఎంచలేము కూడా. అయితే ఖుర్ఆన్‌లో ప్రస్తావించిన సంఘటనను నిరాకరించడం మాత్రం 'తిరస్కార'మవుతుంది.

ఈ ప్రయాణం ఏ విధంగా జరిగింది, ఇది స్వప్నావస్థలో జరిగిందా, జాగ్రదావస్థలోనా? స్వయాన ప్రవక్త మహనీయులు (స) వెళ్ళారా లేదా కూచున్న చోట కూచుని ఉండగానే కేవలం ఆధ్యాత్మికంగా ఆయనకు ఇదంతా చూపెట్టడం జరిగిందా? ఈ ప్రశ్నలకు సమాధానం దివ్యఖుర్ఆన్‌లోని పదాలు స్వయంగానే అందజేస్తున్నాయి. سُبْحَٰنَ ٱلَّذِىٓ أَسْرَىٰ **'సుబహానల్లజీ అస్రా'** అన్న పదాలతో ప్రారంభించడాన్ని బట్టే ఇది ఏదో ప్రకృతికి అతీతమయిన సంఘటన అని, అది దేవుని అపరిమిత సృష్టి సామర్థ్యం ద్వారా సంభవించింది అని తెలుస్తోంది. ఎవరయినా కలలో ఇలాంటి విషయాలు కనగలగడం, లేదా 'దివ్యదృష్టి' ద్వారా వీటిని చూడటం ఏమంత ముఖ్యమయిన విషయం కాదు, దాన్ని వివరించడానికి ఈ ఉపోద్ఘాతమూ అవసరం లేదు: 'ఆ అస్తిత్వం పరిశుద్ధమయింది; సమస్త బలహీనతలకు, కొరతలకు అతీతమయింది. అది తన దాసునికి కలలో ఇదంతా చూపెట్టింది, లేదా దివ్యదృష్టి ద్వారా అంతా చూపించింది' అనవలసిన ఆవశ్యకతా లేదు. పైగా, "ఒకరాత్రి తన దాసుణ్ణి తీసుకువెళ్ళాడు" అనే పదాలు అది శారీరక ప్రయాణమే అనడానికి స్పష్టమయిన ఆధారంగా ముందుకు వస్తున్నాయి. స్వాప్నిక ప్రయాణానికీ, మహత్త్వపు ప్రయాణానికీ ఈ పదాలు ఏ మాత్రం సముచితమయినవి కావు. అందువల్ల ఇదొక ఆధ్యాత్మిక అనుభవం మాత్రం కాదని, ప్రవక్త మహనీయునికి అల్లాహ్ చేయించిన శారీరక ప్రయాణమని, అది చర్మచక్షువుల పరిశీలన అనీ నమ్మడం తప్ప గత్యంతరం లేదు.

ఇక ఒక రాత్రికి రాత్రే విమానం లేకుండా మక్కా నుండి బైతుల్ మక్దిస్ పోయిరావడం అల్లాహ్ సామర్థ్యానికి సాధ్యమయినదే అయితే, హదీసులో వచ్చిన ఆ ఇతర వివరాలను అసాధ్యమని నిరాకరించడానికి కారణమేముంది? సృష్టిరాశికి చెందిన వారు ఎవరయినా తన స్వంత అధికారంతో ఏదయినా చేయడాన్ని గురించి చర్చించే పక్షంలో సాధ్యాసాధ్యాల ప్రశ్న తలెత్తుతుంది. కాని, దేవుడు ఫలానా పని చేశాడని అన్నప్పుడు, ఎవరయినా సాధ్యాసాధ్యాల ప్రశ్న లేవనెత్తినట్లయితే అతడు దేవుడు సర్వశక్తిమాన్యుడన్న విశ్వాసం లేనివాడే కాగలడు. ఇదొక్కటే కాక హదీసులో వచ్చిన ఇతర వివరాల విషయంలో హదీసు తిరస్కారుల పక్షాన అనేక అభ్యంతరాలు తెలుపబడుతున్నాయి. కాని వీటిలో కేవలం రెండు అభ్యంతరాలే కాస్త బరువయినవిగా అనిపిస్తాయి.

ఒకటి, దీనివల్ల అల్లాహ్ ఒక ప్రత్యేక చోట నివాసముండటం అన్నది తప్పనిసరి అవుతుంది. లేకపోతే ఆయన సన్నిధిలో హాజరవడానికి దాసుణ్ణి ప్రయాణం చేయించి ప్రత్యేక స్థలం వరకు తీసుకుపోయే అవసరం ఏమిటీ?

రెండు, ప్రవక్త మహనీయుల (స)కు స్వర్గ నరకాలను చూపించడం, కొందరిని శిక్షకు గురయ్యేలా చూపించడం ఎలా జరిగింది? నిజానికి దాసుల కేసుల విచారణ జరిగి ఇంకా తీర్పులే జరగలేదే? శిక్షపడటమయినా, బహుమానమివ్వడయినా ఏ తీర్పు జరిగినా ప్రళయం తరువాతే అయినప్పుడు కొందరిని ఇప్పుడే శిక్షించడం ఏమిటీ?

ఈ రెండు అభ్యంతరాలున్నూ ఆలోచన లేమి వల్ల ఏర్పడినవే. మొదటి అభ్యంతరం తప్పయినది. ఎందుకంటే, సృష్టికర్త తన ఉనికి రీత్యా నిస్సందేహంగా అన్నింటికీ అతీతమయిన మహత్తు గలవాడు. కాని సృష్టితాల ఎడల వ్యవహరించే సందర్భంలో పరిమితమయిన సాధనాలను వినియోగిస్తాడు. ఇది తన లోపం వల్ల కాదు, సృష్టితాల లోపం కారణంగానే. ఉదాహరణకు, ఆయన తన సృష్టితాలతో సంభాషించేటట్లయితే సంభాషణకు సంబంధించిన పరిమితమయిన విధానాన్నే వినియోగిస్తాడు, దాన్ని ఒక మానవుడు వినగలగాలి, అర్థం చేసుకోగలగాలి. కాని వాస్తవంగా ఆయన సంభాషణ ఒక అతీతమయిన, అన్నింటికీ పరమయిన మహత్తు కలిగి ఉంటుంది. అలాగే ఆయన తన దాసునికి తన సామ్రాజ్యపు మహోన్నత నిదర్శనాలు చూపెట్టదలిస్తే అతన్ని తీసుకువెళ్ళి ఎక్కడ ఏ వస్తువు చూపెట్టాలో అక్కడే

وَاٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَجَعَلْنٰهُ هُدًى لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ اَلَّا تَتَّخِذُوْا مِنْ
دُوْنِيْ وَكِيْلًا ۝ ذُرِّيَّةَ مَنْ حَمَلْنَا مَعَ نُوْحٍ ۭ اِنَّهٗ كَانَ عَبْدًا شَكُوْرًا ۝

2 – 8 మేము లోగడ మూసాకు గ్రంథాన్నిచ్చాము, దాన్ని బనీ ఇస్రాయీల్‌కు మార్గదర్శన సాధనంగా చేశాము;[2] నన్ను తప్ప మరెవ్వరినీ తమ సంరక్షకులు[3]గా చేసుకోరాదన్న తాకీదుతో మరీ ఇచ్చాము. మేము నూహ్‌తోపాటు ఓడలోకి ఎక్కించిన వారి సంతానమే మీరు,[4] మరి నూహ్ ఒక కృతజ్ఞతాశీలుడయిన దాసుడు.

దాన్ని చూపెడతాడు. ఎందుకంటే దాసుడు సమస్త జగత్తును ఒకేసారి దైవం చూసినట్లు చూడలేడు. దేవుడు దేన్ని చూడాలనుకున్నా ఎక్కడికీ వెళ్ళే అవసరం కలగదు, కాని దాసునికి ఆ అవసరముంటుంది. ఇదే వ్యవహారం సృష్టికర్త వద్ద హాజరయ్యే విషయానికీ వర్తిస్తుంది. కర్త స్వయంగా ఒక ప్రత్యేక చోట ఉపవిష్టుడయిలేడు. కాని ఆయన్ని కలుసుకోవడానికి దాసునికి ఒక స్థలమంటూ అవసరమవుతుంది. అక్కడే జ్యోతి పుంజమంతా కేంద్రీకరించడం అవసరం. లేకపోతే అన్నింటికీ పరమయిన ఆయన మహిమాన్విత ఉనికిలో ఆయన్ని కలుసుకోవడం 'పరిమితుడయిన' దాసునికి అసాధ్యమయిపోతుంది.

పోతే, రెండవ అభ్యంతరం కూడా తప్పయినదే. మేరాజ్ సందర్భంలో ప్రవక్త మహనీయులకు చూపించిన వాటిల్లో కొన్ని యదార్థాలను సజీవ ఉపమానం రూపంలో చూపించడం జరిగింది. ఉదాహరణకు, కలతను రేపే మాటను తెలిపే ఉపమానంలో ఒక సన్నటి బెజ్జంలో నుంచి ఒక లావుపాటి ఎద్దు బయటికి వచ్చింది, అది తిరిగి అందులోకి ప్రవేశించలేకపోయింది. లేదా వ్యభిచారుల ఉపమానం. వారి సమక్షంలో చాలా పరిశుభ్రమయిన తాజా ఉత్తమమయిన మాంసముంది. కాని వారు దాన్ని వదిలేసి క్రుళ్ళిపోయిన మాంసం తింటున్నారు. అలాగే దుష్కార్యాలకు గాను ప్రవక్తశ్రీ (స)కి చూపిన శిక్షలు కూడా పరలోకంలో ఇవ్వబోయే శిక్షలకు ఉపమాన రూపంలో చూపిన ముందస్తు ప్రదర్శనలే.

మేరాజ్ విషయంలో అర్థం చేసుకోవలసిన అసలు విషయం, దైవప్రవక్తల (అ)లో, ప్రతి ఒక్కరికీ వారి స్థానాన్ని బట్టి అల్లాహ్ గగన భువనాల పరిశీలన చేయించాడు అన్నది. ఏ అగోచర యదార్థాలను విశ్వసించే సందేశాన్ని ప్రజలకు ఇవ్వాలని ప్రవక్తల్ని నియమించడం జరిగిందో ఆ విషయాలను కళ్ళపైనున్న భౌతిక తెరలను తొలగించి మరీ చూపెట్టడం జరిగింది. తద్వారా వారి స్థానం ప్రస్ఫుటంగా ఒక తత్వవేత్తకు భిన్నంగా రూపొందాలన్నది ఉద్దేశ్యం. తత్వవేత్త ఏది చెప్పినా ఊహ, అనుమానాల ఆధారంగానే చెబుతాడు. అతనికి తన స్థానం, స్థాయిలను గురించి సరయిన ఎరుక ఉన్నట్లయితే తన అభిప్రాయం ఏదయినా సత్యమయిందని వాదించడు. కాని ప్రవక్తలు ఏది చెప్పినా నేరుగా ప్రత్యక్ష జ్ఞానం, ప్రత్యక్ష పరిశీలనల ఆధారంగా చెబుతారు. వారు మానవాళి సమక్షంలో, మాకు ఈ విషయాలను గురించి బాగా తెలుసని, ఇవన్నీ మేము మా కళ్ళతో చూసిన యదార్థాలే అని సాక్ష్యం పలుకగలరు.

2. కేవలం ఒక్క ముక్కలో మేరాజ్‌ను ప్రస్తావించి అకస్మాత్తుగా బనీ ఇస్రాయీల్ ప్రస్తావన ఇలా ప్రారంభించడం, స్థూల దృష్టితో చూస్తే, అతకనట్టుగా అనిపిస్తుంది. కాని సూరా ఉద్దేశ్యాన్ని బాగా అర్థం చేసుకుంటే దాని ఔచిత్యం స్పష్టంగా బోధపడుతుంది. సూరా ఉద్దేశ్యం మక్కా తిరస్కారులను హెచ్చరించడం. ప్రారంభంలోనే మేరాజ్ ప్రస్తావన చేయడంలోగల కారణం కేవలం ఒకటే, మీకు ఈ విషయాలన్నీ చెప్పే వ్యక్తి ఇప్పుడిప్పుడే పరమ ప్రభువు మహోజ్వల నిదర్శనాలను తిలకించి వస్తున్నాడు అని సంబోధితులకు గుర్తుచేయడం. ఆ తరువాత ఇక బనీ ఇస్రాయీల్ చరిత్ర ద్వారా గుణపాఠం గరపబడుతోంది. అల్లాహ్ పక్షాన గ్రంథం పొందిన వారు అల్లాహ్‌కు ఎదురు తిరిగి నిలుచున్నప్పుడు వారికి ఎలాంటి బాధాకరమయిన శిక్షపడుతుందో గమనించమని తెలుపడం జరుగుతోంది.

3. మూలంలో 'వకీల్' అన్న పదప్రయోగం జరిగింది. అంటే విశ్వసించడానికీ, భారం మోపడానికి ఆధారమయినవాడు, నమ్మదగినవాడు, వ్యవహారాలు అప్పగించదగినవాడు, మార్గదర్శకత్వం కోరుతూ, సహాయం అర్థిస్తూ మరలదగినవాడు.

وَقَضَيْنَآ إِلَىٰ بَنِيٓ إِسْرَآءِيلَ فِي الْكِتٰبِ لَتُفْسِدُنَّ فِي الْأَرْضِ مَرَّتَيْنِ
وَلَتَعْلُنَّ عُلُوًّا كَبِيرًا ۝ فَإِذَا جَآءَ وَعْدُ أُولٰىهُمَا بَعَثْنَا عَلَيْكُمْ
عِبَادًا لَّنَآ أُولِي بَأْسٍ شَدِيدٍ فَجَاسُوا خِلٰلَ الدِّيَارِ ۚ وَكَانَ وَعْدًا مَّفْعُولًا ۝

ఇంకా మేము మా గ్రంథంలో[5] బనీ ఇస్రాయీల్‌ని మరో విషయంలోనూ ముందే హెచ్చరిక చేశాము, మీరు భువిలో రెండు మార్లు మహా కల్లోలాన్ని రేపనున్నారు, మరీ పెచ్చరిల్లిన తలబిరుసుతనాన్ని చూపనున్నారు అని.[6] చివరికి వాటిలో తొలి తిరుగుబాటు సంభవించిన సందర్భంలో, బనీ ఇస్రాయీల్, మీకు గుర్తుందా, మేము మీకు ఎదురుగా అత్యంత శక్తిశాలురయినటువంటి మా దాసులను లేపి నిలబెట్టాము, వారు మీ దేశంలో చొరబడి సర్వత్రా వ్యాపించారు. అదొక నెరవేరి తీరవలసిన వాగ్దానం.[7]

4. అంటే, మీరు నూహ్ (అ), ఆయన సహచరుల సంతానం అవడం చేత మీ స్థాయికి తగిన విధానం, మీరు కేవలం ఒక్క అల్లాహ్‌ను మాత్రమే మీ విశ్వసనీయుని (వకీల్)గా పరిగణించాలి. మీరు ఎవరి సంతానమో వారు అల్లాహ్‌ను విశ్వసనీయుడు అని నమ్మడం వల్లనే తుఫాను వినాశాల నుంచి భద్రంగా బయట పడగలిగారు.

5. 'గ్రంథం' అంటే ఇక్కడ తౌరాత్ అని అర్థం కాదు, దైవగ్రంథాల సంచయనం. ఖుర్ఆన్‌లో ఈ అర్థంలో పారిభాషికంగా 'అల్ కితాబ్' (ఉద్గ్రంథం) అన్న పద ప్రయోగం చాలా చోట్ల జరిగింది.

6. బైబిల్‌లోని పరిశుద్ధ గ్రంథ సంచయనంలో ఈ హెచ్చరికలు అనేకచోట్ల కానవస్తాయి. తొలి కల్లోలం దాని దుష్పరిణామాలను గురించి బనీ ఇస్రాయీల్‌ని, కీర్తనల గ్రంథం, యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు గ్రంథాలలో హెచ్చరించడం జరిగింది. రెండవ కల్లోలానికిగాను, కఠిన శిక్షకు సంబంధించిన భవిష్య వాణి మహనీయ మసీహ్ (క్రీస్తు) (అ) చేశారు. అది మత్తయి, లూకా సువార్తల్లో ఉంది. దిగువన ఆ గ్రంథాలలోని తత్సంబంధిత వచనా లను పొందుపరుస్తున్నాము. ఖుర్ఆన్ చెప్పిన ఈ విషయం తద్వారా పూర్తిగా నిర్ధారితమవుతుంది.

తొలి కల్లోలం పట్ల ప్రప్రథమంగా మహనీయ దావూద్ (అ) ఇలా హెచ్చరించారు:

> యెహోవా వారికి ఆజ్ఞాపించినట్లు వారు అన్యజనులను నాశనము చేయకపోయిరి. అన్యజనులతో సహవాసము చేసి వారి క్రియలు నేర్చుకొనిరి. వారి విగ్రహములకు పూజ చేసిరి. అవి వారికి ఉరి ఆయెను. మరియు వారు తమ కుమారులను తమ కుమార్తెలను దయ్యములకు బలిగా అర్పించిరి. నిరపరాధ రక్తము, అనగా తమ కుమారుల రక్తము తమ కుమార్తెల రక్తము ఒలికించిరి. కనాను దేశపు వారి బొమ్మలకు వారిని బలిగా అర్పించిరి. ఆ రక్తము వలన దేశము అపవిత్రమాయెను. తమ క్రియల వలన వారు అపవిత్రులైరి. తమ నడవడిలో వ్యభిచరించిన వారైరి. కావున యెహోవా కోపము ఆయన ప్రజల మీద రగులు కొనెను. ఆయన తన స్వాస్థ్యమందు అసహ్యపడెను. ఆయన వారిని అన్య జనుల చేతికి అప్పగించెను. వారి పగవారు వారిని ఏలుచుండిరి. (కీర్తనలు : 106: 34-41)

ఈ వచనాలలో తరువాత జరగబోయే ఘటనలను భూతకాల క్రియలలో, అవి జరిగిపోయినట్లే వర్ణించడం జరిగింది. ఇది దివ్యగ్రంథాల ప్రత్యేక భావ ప్రకటనాశైలి.

ఆ తరువాత ఈ మహాకల్లోలం సంభవించినపుడు దాని ఫలితంగా రాబోయే వినాశాన్ని మహనీయ యెషయా ప్రవక్త తన గ్రంథంలో ఇలా తెలిపారు:

> పాపిష్టి జనమా, దోషభరితమైన ప్రజలారా, దుష్టసంతానమా, చెరుపుచేయు పిల్లలారా, మీకు శ్రమ. వారు యెహోవాను విసర్జించియున్నారు. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుని దూషింతురు ఆయనను విడిచి తొలిగిపోయియున్నారు. నిత్యము తిరుగుబాటుచేయుచు మీరేల ఇంకను కొట్టబడు దురు? (యెషయా గ్రంథము : 1 : 4-5)

అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే! అది న్యాయముతో నిండియుండెను. నీతి దానిలో నివసించెను. ఇప్పుడైతే నరహంతకులు దానిలో కాపురమున్నారు. ..... నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు వారందరు లంచము కోరుదురు. బహుమానముల కొరకు కనిపెట్టుదురు. తండ్రిలేని వారి పక్షమున న్యాయము తీర్చరు, విధవరాండ్ర వ్యాజ్యెము విచారించరు. కావున ప్రభువును ఇశ్రాయేలు యొక్క బలిష్టుడును సైన్యముల కధిపతియునగు యెహోవా ఈలాగున అనుకొనుచున్నాడు- ఆహా నా శత్రువులను గూర్చి నేనికను ఆయాసపడను. నా విరోధుల మీద నేను పగ తీర్చు కొందును.

(యెషయా: 1 : 21-24)

ఈ జనము తూర్పున నుండిన జనుల సంప్రదాయములతో నిండుకొనియున్నారు. వారు ఫిలిష్తీయుల వలె మంత్రప్రయోగము చేయుదురు, అన్యులతో సహవాసము చేయుదురు ..... వారి దేశము విగ్రహములతో నిండియున్నది. వారు తమ చేతి పనికి తాము వ్రేళ్ళతో చేసిన దానికి నమస్కారము చేయుదురు. (యెషయా : 2 : 6-8)

మరియు యెహోవా సెలవిచ్చినదేదనగా - సీయోను కుమార్తెలు గర్విష్ఠురాండ్రై మెడచాచి నడచుచు, ఓర చూపులు చూచుచు, కులుకుతో నడచుచు, తమ కాళ్ళ గజ్జలను మ్రోగించుచున్నారు; కాబట్టి ప్రభువు సీయోను కుమార్తెల నడినెత్తి బోడి చేయును యెహోవా వారి మానమును బయలు పరచును.... ఖడ్గము చేత మనుష్యులు కూలుదురు. యుద్ధమున నీ బలాఢ్యులు పడుదురు. పట్టణపు గుమ్మములు బాధపడి దుఃఖించును, ఆమె ఏమియు లేనిదై నేల కూర్చుండును. (యెషయా : 3 : 16,17, 25, 26)

కాగా ప్రభువు బలమైన యూఫ్రటీసు నది విస్తార జలములను, అనగా అష్షూరు రాజును అతని దండంతటిని వారి మీదికి రప్పించును; అవి దాని కాలువలన్నిటిపైగా పొంగి ఒడ్డులన్నిటి మీదను పొర్లిపారును. (యెషయా : 8 : 7)

వారు తిరుగబడు జనులు అబద్ధమాడు పిల్లలు. యెహోవా ధర్మశాస్త్రము వినవొల్లని పిల్లలు దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పువారును - యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి మృదువైన మాటలనే మాతో పలుకుడి. మా యాదర్శనములను కనుడి.... అందుచేతను ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు - మీరు ఈ వాక్యము వద్దని త్రోసివేసి బలాత్కారమును కృత్రిమమును నమ్ముకొని అట్టి వాటిని ఆధారము చేసికొంటిరి గనుక ఈ దోషము మీకు ఎత్తయిన గోడ నుండి జోగిపడబోవుచున్న గోడ అండవలె ఆగును..... కుమ్మరి కుండ పగులగొట్టబడునట్లు ఆయన ఏమియు విడిచిపెట్టక దానిని పగులగొట్టును. పోయిలో నుండి నిప్పు తీయుటకు గాని గుంటలో నుండి నీళ్ళు తీయుటకుగాని దానిలోని ఒక్క పెంకైనను దొరకదు. (యెషయా: 30 : 9-14)

తరువాత వరదలు కట్టలు తెంచుకుని అలుముకోబోతున్నప్పుడు యిర్మీయా ప్రవక్త గళమెత్తి ఇలా అన్నాడు :

5. యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు - నాయందు ఏ దుర్నీతి చూచి మీ పితరులు వ్యర్థమయిన దానినను సరించి, తాము వ్యర్థమగునట్లు నా యొద్ద నుండి దూరముగా తొలిగిపోయిరి?.....

7. దాని ఫలములను శ్రేష్ఠ పదార్థములను తినునట్లు నేను ఫలవంతమైన దేశములోనికి మిమ్మును రప్పింపగా మీరు ప్రవేశించి, నా దేశమును అపవిత్రపరచి నా స్వాస్థ్యమును హేయమైనదిగా చేసితిరి....

20. పూర్వకాలము నుండి నేను నీ కాడిని విరుగగొట్టి నీ బంధకములను తెంపివేసితిని - నేను సేవ చేయనని చెప్పుచున్నావు; ఎత్తయిన ప్రతి కొండ మీదను పచ్చని ప్రతి చెట్టు క్రిందను వేశ్యవలె క్రీడించుచున్నావు. (అంటే ప్రతిశక్తికి తలవంచింది, ప్రతి విగ్రహానికి మొక్కింది).....

26. దొరకిన దొంగ సిగ్గుపడునట్లు ఇశ్రాయేలు కుటుంబము వారు సిగ్గుపడుదురు - నీవు మా తండ్రివని మ్రానుతోను - నీవే నన్ను పుట్టించితివని రాతితోను చెప్పుచు, వారును, వారి రాజులును, వారి అధిపతులును, వారి యాజకులును వారి (అబద్ధపు) ప్రవక్తలును అవమానము నొందుదురు. వారు నా తట్టు ముఖము త్రిప్పుకొనక వీపునే త్రిప్పుకొనిరి; అయినను ఆపత్కాలములో - లేచి మమ్మును రక్షింపుమని వారు మనవి చేయుదురు. నీకు నీవు చేసికొనిన దేవతలు

ఎక్కడ నున్నవి? అవి నీ ఆపత్కాలములో లేచి నిన్ను రక్షించు నేమో; యూదా, నీ పట్టణము లెన్నో నీ దేవతలన్నియే గదా? (యిర్మీయా : 2 : 5,7,20,26-28)

యెహోవా నాకీలాగు సెలవిచ్చెను- ద్రోహినియగు ఇశ్రాయేలు చేయు కార్యము నీవు చూచితివా? ఆమె ఉన్నతమైన ప్రతికొండ మీదికిని పచ్చని ప్రతి చెట్టు క్రిందికి పోవుచు అక్కడ వ్యభిచారము (విగ్రహారాధన) చేయు చున్నది..... మరియు విశ్వాసఘాతకురాలగు ఆమె సహోదరి యైన యూదా (అంటే ఎరూషలేములోని యూదియా రాజ్యము) దాని చూచెను. ద్రోహినియగు ఇశ్రాయేలు వ్యభిచారం (అంటే బహుదైవారాధన) చేసిన హేతువు చేతనే నేను ఆమెను విడిచిపెట్టి ఆమెకు పరిత్యాగ పత్రిక ఇయ్యగా (అంటే నా కారుణ్యానికి దూరం చేయగా), విశ్వాసఘాతకు రాలగు ఆమె సహోదరియైన యూదా చూచియు తానును భయపడక వ్యభిచారము చేయుచు వచ్చుచున్నది. రాళ్ళతోను మొద్దుల తోను వ్యభిచారము చేసేను; ఆమె నిర్భయముగా వ్యభిచారముచేసి దేశమును అపవిత్రపరచెను. (ఇర్మీయా : 3 : 6-9)

యెరుషలేము వీధులలో అటు ఇటు పరుగెత్తుచు చూచి తెలుసుకొనుడి. దాని రాజ వీధులలో విచారణ చేయుడి; న్యాయము జరిగించుచు నమ్మకముగా నుండ యత్నించు చున్న ఒకడు మీకు కనబడిన యెడల నేను దాన్ని క్షమించుదును... 7. నీ పిల్లలు నన్ను విడిచి దైవము కాని వాటితోడని ప్రమాణము చేదురు; నేను వారిని తృప్తిగా పోషించినను వారు వ్యభిచారము చేయుచు వేశ్యల ఇండ్లలో గుంపులు కూడుదురు; నేనెట్లు నిన్ను క్షమించుదును? బాగుగా బలిసిన గుర్రము వలె ప్రతి వాడును ఇటు అటు తిరుగుచు తన పొరుగువాని భార్య వెంబడి సకిలించును. అట్టి కార్యములను బట్టి నేను దండింపకుందునా? అట్టి జనము మీద నా కోపము తీర్చుకొనకుందునా? ఇదే యెహోవా వాక్కు. (ఇర్మీయా: 5 : 1, 7-9)

ఇశ్రాయేలు కుటుంబమువారలారా, ఆలకించుడి, దూరమున నుండి మీ మీదికి ఒక జనమును రప్పించెదను, అది బలమైన జనము పురాతనమైన జనము; దాని భాష నీకు రానిది, ఆ జనులు పలుకు మాటలు నీకు బోధపడవు. వారి అమ్ముల పొది తెరచిన సమాధి, వారందరు బలాఢ్యులు, వారు నీ పంటను నీ ఆహారమును, నాశనము చేయుదురు, నీకుమారు లను నీ కుమార్తెలను నాశనము చేయుదురు, నీ గొర్రెలను నీ పశువులను నాశనము చేయుదురు, నీ ద్రాక్ష చెట్ల ఫలమును నీ అంజూరపు చెట్ల ఫలమును నాశనము చేయు దురు, నీకు ఆశ్రయముగానున్న ప్రాకారములుగల పట్టణము లను వారు కత్తిచేత పాడుచేయుదురు (ఇర్మీయా:5 :15-17)

ఈ జనుల శవములు ఆకాశ పక్షులకును భూజంతువులకును ఆహారమగును, వాటిని తోలివేయువాడు లేకపోవును. ఉల్లాస ధ్వనియు ఆనంద ధ్వనియు పెండ్లికుమారుని స్వర మును పెండ్లికుమార్తె స్వరమును యూదా పట్టణములలోను యెరూషలేము వీధులలోను లేకుండచేసెదను; ఈ దేశము తప్పక పాడైపోవును. (ఇర్మీయా : 7 : 33, 34)

నా సన్నిధి నుండకుండ వారిని వెళ్ళగొట్టుము. మేమెక్కడికి పోదుమని వారు నిన్నడిగిన యెడల నీవు వారితో నిట్లనుము. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు- చావునకు నియమింపబడినవారు చావునకును, ఖడ్గమునకు నియమింపబడిన వారు ఖడ్గమునకును, క్షామమునకు నియమింప బడినవారు క్షామమునకును, చెరకు నియమింపబడిన వారు చెరకును పోవలెను. (ఇర్మీయా : 15 : 2, 3)

తిరిగి సరయిన సమయానికి యెహెజ్కేలు ప్రవక్త ప్రభవించారు. ఆయన యెరుషలేమును సంబోధించి ఇలా అన్నారు:

నీ కాలము వచ్చునట్లు నరహత్యలు చేయు పట్టణమా, నిన్ను అపవిత్ర పరచుకొనునట్లు విగ్రహములు పెట్టుకొను పట్టణమా.... 6. నీలోని ఇశ్రాయేలీయుల ప్రధాను లందరును తమ శక్తి కొలది నరహత్య చేయుదురు, నీలో తల్లిదండ్రులు అవమానమొందుదురు, నీ మధ్యనున్న పరదేశులు దౌర్జన్యమునొందుదురు, నీలో తండ్రిలేని వారును విధవరాండ్రును హింసింపబడుదురు, నాకు ప్రతిష్ఠితములగు వస్తువులను నీవు తృణీకరించుచున్నావు, నా విశ్రాంతి దినములను నీవు అపవిత్రపరచుచున్నావు. కొండెములు చెప్పి నరహత్య చేయు వారు నీలో కాపురమున్నారు, పర్వత ముల మీద భోజనము చేయువారు నీ మధ్య నివసించు

చున్నారు. నీలో కామ వికార చేష్టలు జరుగు చున్నవి. తమ తండ్రి మానాచ్ఛాదనము తీయువారు నీలో నున్నారు. అశుచియై బహిష్టియైన స్త్రీని చెరుపువారు నీలో కాపురమున్నారు. ఒకడు తన పొరుగువాని భార్యను కూడి హేయ క్రియలు చేయును, మరియొకడు కామాతురుడై తన కోడలిని అపవిత్రపరచును, నీలో జనులు తండ్రి కుమార్తె యగు తమ సహోదరిని చెరుపుదురు. నన్ను మరచిపోయి నరహత్యకై లంచము పుచ్చుకొనువారు మీలోనున్నారు, అప్పిచ్చి వడ్డీ పుచ్చుకొని నీ పొరుగువారిని బాధించుచు నీవు బలవంతముగా వారిని దోచుకునుచున్నావు.... నేను నీకు శిక్ష విధింపబోవు కాలమున ఓర్చుకొనుటకు చాలినంత ధైర్యము నా హృదయమునకు కలదా? సహించునంత బలము నీకుండునా?..... అన్య జనులలో నిన్ను చెదర గొట్టుదును, ఇతర దేశములకు నిన్ను వెళ్ళగొట్టుదును. అచ్చట అన్య జనుల ఎదుటనే నీ అంతట నీవే భ్రష్టుడవై నేను యెహోవానని నీవు తెలిసికొందువు. (యెహెజ్కేలు : 22 : 3-16)

ఈ హెచ్చరికలన్నీ బనీ ఇస్రాయీల్‌కు తొలి మహా ఉపద్రవ సందర్భాన చేయబడ్డాయి. ఆ తరువాత రెండవ మహోప ద్రవం, తరువాత దాని భయంకర పరిణామాల పట్ల మహ నీయ క్రీస్తు (అ) వారిని హెచ్చరించారు. మత్తయి సువార్త 23వ అధ్యాయంలో ఆయన గారి సవివరమయిన ప్రసంగం ఒకటుంది. అందులో ఆయన తన జాతి (బనీ ఇస్రాయీల్) లోనయి ఉన్న అతి తీవ్ర నైతిక పతనాన్ని విమర్శించిన తరువాత ఇలా సెలవిచ్చారు:

యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును, నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్ళతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నో మారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి. ఇదిగో మీ ఇల్లు మీకు విడువబడి యున్నది. (మత్తయి 23 : 37, 38)

రాతి మీద రాయి యొకటియైనను ఇక్కడ నిలిచియుండ కుండ పడద్రోయబడునని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను. (మత్తయి : 24 :2)

తరువాత రోమను అధికారులు క్రీస్తుకు సిలువ వేయడానికి తీసుకువెళ్ళుతున్నప్పుడు ఆయన వెంట జనం కూడా వెళ్ళారు. అప్పుడు స్త్రీలు కూడా చేరి రోదిస్తూ తలలు బాదుకుంటూ వెడు తున్నారు, అప్పుడు ఆయన జనుల్ని ఉద్దేశించి చివరిసారిగా ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

యెరూషలేము కుమార్తెలారా, నా నిమిత్తము ఏడ్వకుడి; మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి. ఇదిగో - గొడ్రాండ్రును కనని గర్భములును పాలియ్యని స్తనములును ధన్యములైనవని చెప్పు దినములు వచ్చుచున్నవి. అప్పుడు మా మీద పడుడని పర్వతములతోను, మమ్ము కప్పుడని కొండలతోను జనులు చెప్పసాగుదురు. (లూకా : 23 : 28 - 30)

7. ఇక్కడ అషూరీయులు, బాబిలోనియా వారు బనీ ఇస్రాయీల్ మీద విరుచుకుపడి రేకెత్తించిన భయానక వినాశం ఉద్దేశించ బడినది. దీని చారిత్రక పూర్వరంగాన్ని అర్థం చేసుకునేందుకు మేము పైన ప్రవక్తల గ్రంథాల నుండి ఎత్తిచూపిన భాగాలు మాత్రమే చాలవు. క్లుప్తమయిన ఒక చారిత్రక విమర్శ కూడా అవసరం. అప్పుడే ఒక జిజ్ఞాసి సమక్షంలో గ్రంథవహులయి నటువంటి జాతిని నాయకత్వపు స్థాయి నుండి అవనతపరచి పరాజిత, బానిస, తీవ్రంగా వెనకబడ్డ జాతిగా దైవం మార్చడానికి గల కారణాలన్నీ ముందుకువస్తాయి.

హజ్రత్ మూసా (అ) మరణానంతరం బనీ ఇస్రాయీల్ పాలస్తీనా ప్రాంతంలో ప్రవేశించినప్పుడు అక్కడ విభిన్న జాతులు నివసిస్తూ ఉండేవి. హిత్తి, అమ్మూరి, కనఆని, ఫిరిజ్జి, హవీ, యబూసి, ఫిలిస్తీ మొదలయినవి ఉండేవి. ఈ జాతుల్లో అత్యంత హీన మయిన బహుదైవారాధన వ్రేళ్ళూని ఉండింది. వీరి మహా ఆరాధ్యుడి పేరు ఈల్. దీన్ని వీరు దేవతల తండ్రిగా భావించే వారు. దాన్ని సాధారణంగా ఆబోతుతో పోల్చడం జరిగేది. దాని భార్య పేరు అషీరా. దీనివల్ల దేవుడూ దేవతల ఒక తరానికి తరమే ఉత్పన్నమయింది. వాటి సంఖ్య 70 వరకు ఉంటుంది. దాని సంతానంలో అన్నింటికన్నా బలోపేతుడు 'బాల్'. అది వానకు, పచ్చికకు దేవుడు, భూమ్యాకాశాల స్వామి. ఉత్తరాన ఇతని భార్య ఉనాస్‌గా పేర్కొనబడేది, పాలస్తీనాలో దాన్ని ఇస్తారాత్ అనేవారు. ఈ మహిళలు ఇరువురూ ప్రణయానికీ,

మూసా ప్రవక్త (అ) తరువాత నెలకొన్న పాలస్తీనా రాజ్యం



మహనీయ మూసా తరువాత బనీ ఇస్రాయీల్ పాలస్తీనా ప్రాంతాన్నంతటినీ జయించుకున్నా విభిన్న ఇస్రాయీల్ తెగలు తమలో దాన్ని పంచుకుని రాజ్యాలుగా ఏర్పరచుకున్నారు. ఈ పటంలో ఈ స్థితినే సూచించడం జరిగింది. రాజ్యాలన్నీ బలహీనపడి ఆయా ప్రాంతాల నుండి బహుదైవారాధననూ దూరం చేయలేకపోయాయి. పైగా ఆ బహుదైవారాధకుల ప్రభావం బనీ ఇస్రాయీల్ మీద పడసాగింది. ఆ పైన బహుదైవారాధకుల బలమయిన రాజ్యాలు ఆయా ప్రాంతాలలో ఉంటూ మరీ బలోపేతమయ్యాయి. అల్లాహ్ తాలూత్ నాయకత్వంలో బనీ ఇస్రాయీల్‌ని సమైక్య పరచి ఉండకపోతే బనీ ఇస్రాయీల్ ప్రజలు పాలస్తీనా భూభాగం నుండి తరిమివేయబడేవారు.

సంతానోత్పత్తికి దేవతలు. వీరుకాక ఇతర దేవీదేవతలు మృత్యువుకు స్వామిగా, ఆరోగ్యదేవతగా, మహమ్మారి, క్షామం తెచ్చే దేవతగా అలరారేవారు. ఈ విధంగా దైవత్వమంతా అనేక ఆరాధ్యుల్లో విభక్తమయిపోయింది. ఈ దేవీదేవతలకు అత్యంత హేయమయిన, జుగుప్సాకరమయిన లక్షణాలు, చర్యలు ఆపాదించబడ్డాయి. అత్యంత హీనవర్తనుడయిన మనిషి కూడా తనను ఆ గుణాలకు, క్రియలకు సరిపోల్చుకోవడాన్ని ఇష్టపడడు. ఇలాంటి నీచమయిన అస్తిత్వాలను దేవుళ్ళుగా ఎంచేవారు, వారిని పూజించేవారు, అత్యంత నీచమయిన పతనావస్థకు దిగజారకుండా ఎలా తప్పించుకోగలుగుతారు. ఈ కారణంగానే, పురావస్తు త్రవ్వకాల్లో వెలుగులోకి వచ్చిన వీరి స్థితిగతులు వీరి అత్యంత హేయమయిన నైతిక పతనాన్ని రుజువు చేస్తున్నాయి. వీరిలో శిశుబలి సర్వసామాన్యంగా జరిగేది. వీరి ఆరాధనా మందిరాలు వ్యభిచార కేంద్రాలుగా రూపొందాయి. స్త్రీలను దేవదాసీలుగా చేసి ఆరాధనాలయాల్లో ఉంచడం, వారితో వ్యభిచరించడం ఆరాధనలో భాగంగా భావించబడేది. ఇలాంటి అనేక రకాల అనైతిక ఆచారాలు వారిలో వ్యాప్తమయి ఉండేవి.

తౌరాత్‌లో మహనీయ మూసా (అ) ద్వారా బనీ ఇస్రాయీల్‌కు అందజేయబడిన హితోపదేశాలలో స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు ఈ జాతుల్ని అంతమొందించి వీరి అధీనం నుండి పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనపరచుకోవాలి. వారికి తోడుగా జీవిస్తూ వారిలోని నైతిక రుగ్మతల్లో, విశ్వాస ప్రధానమయిన చెడుగుల్లో పడకుండా జాగ్రత్తపడాలి.

కాని బనీ ఇస్రాయీల్ పాలస్తీనాలో ప్రవేశించినప్పుడు వారు ఈ నిర్దేశనను మరచిపోయారు. వారు తమ సంయుక్త రాజ్యాన్ని స్థాపించలేదు. వారు తెగల దురభిమానానికి లోనయ్యారు. వారి లోని ప్రతి తెగ అది జయించిన ఒక ప్రాంతాన్ని తన కొరకు ప్రత్యేకించుకుని వేరుపడిపోవడానికే ఇష్టపడింది. ఈ విభేదాల వల్ల వారిలో ఏ తెగ కూడా బలోపేతం కాలేకపోయింది. ఏదీ తన ప్రాంతం నుండి బహుదైవారాధకులను దూరం చేయలేక పోయింది. చివరికి బహుదైవారాధకులు తమతోపాటు నివసించడానికి వారు అంగీకరించవలసి వచ్చింది. అంతేకాకుండా వారు జయించిన ప్రాంతాల్లో అనేక చోట్ల బహుదైవారాధకులయిన జాతుల చిన్న చిన్న సంస్థానాలు, నగర ప్రభుత్వాలు కూడా అలాగే ఉండిపోయాయి. బనీ ఇస్రాయీల్ వాటిని జయించలేక పోయింది. ఈ మాట మేము పాదసూచి 6 ప్రారంభంలో జబూర్ నుండి ఎత్తిచూపిన వివరాల్లోనూ ఉంది.

దీనికి శాస్తిగా మొట్టమొదట బనీ ఇస్రాయీల్ అనుభవించిన శిక్షగా ఆ జాతుల ద్వారా వారిలోకి బహుదైవారాధన చొచ్చుకు వచ్చింది. ఆ తరువాత క్రమంగా ఇతర నైతిక మాలిన్యాలు కూడా దారి చేసుకున్నాయి. బైబిల్‌లో (న్యాయాధిపతులనే పుస్తకంలో) దాన్ని గురించి ఇలా నిందించడం జరిగింది:

> ఇశ్రాయేలీయులు యెహోవా కన్నుల యెదుట కీడుచేసి, ఐగుప్తు దేశములో నుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించి తమ చుట్టునుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి వాటికి నమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి. వారు యెహోవాను విసర్జించి బయలును అష్తారోతును పూజించిరి. కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయుల మీద నుండెను. (న్యాయాధిపతులు : 2 :11-14)

ఆ తరువాత రెండవ శిక్షను వారు ఇలా అనుభవించారు: వారు వదలి వేసిన జాతుల నగర రాజ్యాల వారున్నూ ఎవరి అధీనమూకాని ఫిలిస్తీల ప్రాంతం వారున్నూ కలసి బనీ ఇస్రాయీల్‌కు వ్యతిరేకంగా ఒక సంయుక్త సంఘటనను తయారుచేసుకున్నారు. ఒకదాని వెంట మరొక దాడి జరుపుతూ పాలస్తీనాలోని పెద్ద భూభాగం నుండి వారిని తొలగించారు. చివరికి వారు దైవంతో వాగ్దానం చేసిన పెట్టె (మందసము) కూడా దోచుకున్నారు. చివరికి బనీ ఇస్రాయీల్ ఒక పాలకుని పాలనలో తమ సమిష్టి రాజ్యం ఏర్పరచుకునే ఆవశ్యకతను గుర్తించారు. వారి అభ్యర్థనను పురస్కరించుకుని మహనీయ సాముయేల్ ప్రవక్త క్రీ.పూ. 1020లో తాలూత్‌ను వారి రాజుగా చేశారు. (దీని వివరాలు బకర సూరా 32వ రుకూలో పేర్కొనబడ్డాయి.)

ఈ సంయుక్త రాజ్యానికి ముగ్గురు పాలకులయ్యారు. తాలూత్ (క్రీ.పూ. 1020 నుండి 1004 వరకు), మహనీయ దావూద్(అ) (క్రీ.పూ. 1004 నుండి 965 వరకు), హజ్రత్ సులైమాన్ (అ)

(క్రీ.పూ. 965 నుండి 926 వరకు). ఈ పాలకులు, హజ్రత్ మూసా (అ) తరువాత బనీఇస్రాయీల్ అసంపూర్ణంగా వదిలేసిన పనిని పూర్తి చేశారు. కేవలం ఉత్తర తీరాన ఫినీకియూన్, దక్షిణ తీరాన ఫిలిస్తీయుల రాజ్యాలు మిగిలిపోయాయి. వాటిని వశపరచుకోవడం జరగలేదు. వారిని కేవలం సామంతులుగా వదలివేయడం జరిగింది.

హజ్రత్ సులైమాన్ (అ) తరువాత బనీ ఇస్రాయీల్ మీద ప్రపంచ వ్యామోహం అతి తీవ్రంగా ఆవహించింది. వారు పరస్పరం పోరాడుకుని రెండు వేర్వేరు రాజ్యాలు స్థాపించుకున్నారు. ఉత్తర పాలస్తీనాతోపాటు తూర్పు జోర్డాన్‌ను కలుపుకుని ఇస్రాయీల్ రాజ్యం ఏర్పడింది. దాని రాజధాని కడకు సామరియ్యగా నిర్ణయమయింది. దక్షిణ పాలస్తీనాను కలుపుకుని అదూమ్ ప్రాంతంలో యూదియా రాజ్యం ఏర్పడింది. దాని రాజధాని ఎరూషలేము. ఈ రెండు రాజ్యాల మధ్య తీవ్రమయిన పోటీ, ఘర్షణలు తొలినాటి నుండే ప్రారంభమయ్యాయి, అవి చివరి వరకూ కొనసాగాయి.

వీటిలో ఇస్రాయీల్ రాజ్యపాలకులు, పౌరులు పొరుగు జాతుల బహుదైవప్రధానమయిన విశ్వాసాలకు, నైతిక రుగ్మతలకు అందరికన్నా ముందు, అందరికన్నా అధికంగా ప్రభావితు లయ్యారు. పరిస్థితులు విషమించి ఈ రాజ్యాన్ని పరిపాలించిన 'అఖీఅబ్' సైదా రాజ్యానికి చెందిన బహుదైవారాధకురాలయిన రాకుమారి ఇజబెల్‌ని వివాహమాడాడు. అప్పుడు ప్రభుత్వ శక్తి, సాధనాల ద్వారా బహుదైవారాధన, అనైతికతలు వరదలా ఇస్రాయీలీయులలో వ్యాపించసాగాయి. హజ్రత్ ఇల్యాస్, హజ్రత్ అల్‌యసఅ (అలైహిముస్సలామ్) ఈ వెల్లువను ఆపేందుకు శాయశక్తులా ప్రయత్నించారు. కాని జాతి పతనగతి ఆగలేదు. చివరికి అల్లాహ్ ఆగ్రహం అషూరీయుల రూపంలో ఇస్రాయీల్ రాజ్యం వైపునకు మరలింది. క్రీ.పూ. 9వ శతాబ్ది నుండి పాలస్తీనా మీద అషూరీ విజేతల దాడులు మొదలయ్యాయి. ఆ మధ్యన ఆమూస్ ప్రవక్త (క్రీ.పూ. 787 నుండి 747 వరకు) తరువాత హోసియ ప్రవక్త (క్రీ.పూ. 747 నుండి 735 వరకు) ప్రభవించి ఇస్రాయీల్‌ని ఒక దాని తరువాత మరొకటి అనేక పర్యాయాలు హెచ్చరించారు. కాని వారు అలక్ష్యపు మత్తులో నిండా మునిగి ఉన్నారు. హెచ్చరిక వెగటుతో అలక్ష్యం మరింత పెరిగింది. చివరికి ఆమోసు ప్రవక్తను బనీ ఇస్రాయీల్ పాలకుడు దేశం నుండి వెళ్ళిపోవాలని సామరియ ప్రభుత్వం పొలిమేరల్లో తన దైవదౌత్య కార్యకలాపాలు మానుకోవలసిందని ఆదేశించాడు. ఆ తరువాత ఎంతో కాలం గడవలేదు, దైవాగ్రహం ఇస్రాయీల్ రాజ్యం, వారి ప్రజల మీదికి విరుచుకుపడింది. క్రీ.పూ. 721లో అషూరు క్రూర పాలకుడు సారగోన్ సామరియను జయించి ఇస్రాయీల్ రాజ్యాన్ని అంతమొందించాడు. ఇస్రాయేలీయులు వేల సంఖ్యలో సంహరించబడ్డారు; 27 వేల కన్నా అధికంగా ప్రభావశీలురయిన ఇస్రాయీలీయుల్ని దేశాన్నుండి బహిష్కరించి వారిని అషూరా రాజ్యపు తూర్పు జిల్లాల్లో ఛిన్నాభిన్నం చేయడం జరిగింది. ఇతర ప్రాంతాల నుండి వేరే జాతీయుల్ని తెచ్చి ఇస్రాయీల్ ప్రాంతంలో నివాసమేర్పరచడం జరిగింది. వారి మధ్య నివసిస్తూ మిగిలిన ఆ కొందరు ఇస్రాయీలీయులు కూడా తమ జాతీయ సంస్కృతికి అనుదినం దూరమవుతూపోయారు.

బనీ ఇస్రాయీల్ దక్షిణ పాలస్తీనాలో స్థాపించిన రెండవ రాజ్యం యూదియా కూడా మహనీయ సులైమాన్ తరువాత అతి త్వరగా బహుదైవారాధనకు, నైతిక రుగ్మతలకు గురయింది. అయితే ఇది విశ్వాసపరంగానూ, నైతికంగానూ పతనమవడం అన్నది ఇస్రాయీల్ రాజ్యం కన్నా తక్కువ వేగంగా సాగింది. అందువల్ల దీనికి వ్యవధి కాస్త ఎక్కువగానే ఇవ్వడం జరిగింది. దీని మీదికీ అషూరీయులు మాటిమాటికీ దాడులు జరిపినా, దీని నగరాలను నాశనం చేసినా, దాని రాజధానిని చుట్టుముట్టినా రాజ్యం మాత్రం అషూరీయుల చేతుల్లో అంతం కాలేదు. కేవలం సామంత రాజ్యంగా మారిపోయింది. అయితే హజ్రత్ యోషియా, హజ్రత్ ఇర్మీయా ప్రవక్తలు నిరంతరం ప్రయత్నించిన తరువాత కూడా యూదియా ప్రజలు విగ్రహారాధనను, అనైతిక ప్రవర్తనలను విడనాడకపోయినప్పుడు క్రీ.పూ. 598లో బాబిలోనియా రాజు బఖ్తనస్ర్ ఎరూషలేము సమేతంగా మొత్తం యూదియా రాజ్యాన్ని వశపరచుకున్నాడు. యూదియా రాజు అతని వద్ద ఖైదీగా మిగిలాడు. యూదుల దుర్వర్తనల పరంపర అప్పటికీ ఆగలేదు. హజ్రత్ ఇర్మీయా బోధపరచినప్పటికీ వారు తమ ఆచరణను సరిదిద్దుకోకపోగా బాబిలోనియాకు ఎదురు తిరిగి తమ భాగ్యాన్ని సరిదిద్దుకోవాలని ప్రయత్నించారు. చివరికి క్రీ.పూ. 587లో

ثُمَّ رَدَدۡنَا لَكُمُ ٱلۡكَرَّةَ عَلَيۡهِمۡ وَأَمۡدَدۡنَٰكُم بِأَمۡوَٰلٖ وَبَنِينَ وَجَعَلۡنَٰكُمۡ أَكۡثَرَ نَفِيرًا ۝

ఆ తరువాత మేము వారిపైన ఆధిక్యతనొందే అవకాశాన్ని కల్పించాము, మీకు ధనం, సంతానంతో సహాయపడ్డాము, మీ సంఖ్యాబలాన్ని మునుపటికన్నా అధికం చేశాము.[8]

బఖ్తనస్ర్ గట్టి దాడి జరిపి యూదియా నగరాలు చిన్నవీ పెద్దవీ అన్నీ నేలమట్టం చేశాడు. ఎరూషలేమును, మహనీయ సులైమాన్(అ) కట్టిన ప్రార్థనా మందిరాన్ని కూల్చివేశాడు. అందులోని ఒక్క గోడ కూడా మిగులకుండా చేశాడు. యూదుల్ని భారీ సంఖ్యలో దేశబహిష్కరణ చేసి దేశదేశాలలో చిందువందు చేసివేశాడు. తమ ప్రాంతంలో మిగిలిపోయిన యూదులు కూడా తమ పొరుగు జాతుల చేతుల్లో అతి ఘోరంగా పరాభవం పాలయ్యారు, అణచివేయబడ్డారు.

ఇదీ ఆ తొలి కల్లోలం. దీన్ని గురించే ఇస్రాయీల్‌ని హెచ్చరించడం జరిగింది. ఈ హెచ్చరికను ఖాతరు చేయకపోవడం వల్లనే శాస్తిగా ఈ శిక్ష విధించడం జరిగింది.

8. యూదులకు (అంటే యహూదియా వాసులకు) బాబిలోనియా నిర్బంధం నుండి విముక్తి ప్రాప్తమయి ఆ తరువాత దొరికిన వ్యవధికి సంబంధించిన ప్రస్తావన ఇది. సామరియ, ఇస్రాయీల్ వాసులయితే నైతికంగా, విశ్వాసపరంగా పతనానికి గురయి తిరిగి లేవలేకపోయారు. కాని యూదియావాసులలో ఒక భాగం మిగిలి ఉండింది. అది ఇంకా మంచిని నిలకడగా ఆశ్రయిస్తూ మంచి వైపునకు పిలుపునిస్తూ ఉండేది. ఆ వర్గం యహూదియాలో మిగిలి ఉన్న వారిలోనూ సంస్కరణా కార్యాన్ని కొనసాగించింది. బాబిలోనియా తదితర ప్రాంతాలకు బహిష్కరింపబడిన వారిని కూడా తౌబా, దైవం వైపునకు మరిలేందుకు అది ప్రేరేపించే, ఆహ్వానించే కృషిని కొనసాగించింది. కడకు దైవకారుణ్యం వారికి తోడ్పడింది. బాబిలోనియా రాజ్యం పతనమయింది. క్రీ.పూ. 539లో ఈరాన్ విజేత సైరస్ (ఖూరస్ లేక ఖుస్రూ) బాబిలోనియాని జయించాడు. ఆ తరువాత రెండవ సంవత్సరమే ఒక ఫర్మానా ద్వారా బనీ ఇస్రాయీల్ తమ స్వదేశానికి తిరిగి వెళ్ళి అక్కడ మళ్ళీ పునరావాసం కల్పించుకునే సామాన్య అనుమతినిచ్చాడు. తదనుగుణంగా ఆ తరువాత యూదులు బిడారాలు బిడారాలుగా యహూదియా వైపునకు ప్రయాణమవ సాగారు. ఇది చాలా కాలం సాగింది. సైరస్ అయితే యూదులకు తమ సొలమన్ మందిరాన్ని పునర్నిర్మించు కునే అనుమతి కూడా ఇచ్చాడు. కాని చాలా కాలం వరకు, ఆ ప్రాంతంలో నివాసమేర్పరచుకున్న పొరుగున ఉన్న జాతులు ప్రతిఘటిస్తూ వచ్చాయి. చివరికి మొదటి దారయూస్ (దారా), క్రీ.పూ. 522లో యహూదియా చివరి రాజుకు మనుమడయిన జరూబాబుల్‌ని యహూదియాకు గవర్నర్‌గా నియమించాడు. అతను 'హజ్జీ' (హగ్గయి) ప్రవక్త, 'జకరియా' (జెకర్యా) ప్రవక్త, ప్రధాన యాజకుడు యేషూ (యెషూవ) పర్యవేక్షణలో పవిత్ర మందిరాన్ని సరికొత్తగా నిర్మించాడు. తరువాత క్రీ.పూ. 458లో దేశ బహిష్కారం పొందిన ఒక వర్గంతో మహనీయ ఉజైర్ (ఎజ్రా) యహూదియా చేరారు. ఈరాన్ చక్రవర్తి అర్తఖ్ షస్తా (అర్తహషస్త లేదా 'అరద్‌షేర్') ఒక ఫర్మానా ద్వారా వీరికి ఇలా అనుమతి నిచ్చాడు:

> "మరియు ఎజ్రా, నది యవతలనున్న జనులకు తీర్పు తీర్చుటకై నీ దేవుడు నీకు దయచేసిన జ్ఞానము చొప్పున నీవు నీ దేవుని యొక్క ధర్మశాస్త్ర విధులను తెలిసికొనిన వారిలో కొందరిని అధికారులుగాను, న్యాయాధిపతులు గాను ఉంచవలెను, ఆ ధర్మశాస్త్ర విషయములో తెలియని వారెవరో వారికి నేర్పవలెను. నీ దేవుని ధర్మశాస్త్రముగాని, రాజు యొక్క చట్టముగాని, గైకొననివాడెవడో త్వరగా విచారణచేసి, మరణ శిక్షయైనను, స్వదేశత్యాగమైనను ఆస్తిజప్తియైనను, ఖైదునైనను వానికి విధింపవలెను." (ఎజ్రా : 7:25-26)

ఈ ఫర్మానా ద్వారా ప్రయోజనం పొంది మహనీయ ఉజైర్ మూసా (అ) ధర్మాన్ని పునరుజ్జీవింపజేసే మహాకార్యాన్ని సాధించారు. ఆయన యూదు జాతిలోని మంచిని ప్రేమించే సంస్కరణా ప్రియులైన వారినందరినీ నలువైపుల నుంచి ప్రోగుచేసి ఒక పటిష్ఠమయిన వ్యవస్థను నెలకొలిపారు. తౌరాత్ ఉన్న బైబిల్ గ్రంథాలు అయిదింటిని సంకలనం చేసి ప్రకటించారు.

దావూద్, సులైమాన్ ప్రవక్తల రాజ్యం (క్రీ.పూ. 1000-930)



యూద, ఇస్రాయీలీయుల 'ఇస్రాయీల్' రాజ్యం (క్రీ.పూ. 860)



యూదుల ధార్మిక బోధనకు ఏర్పాటు చేశారు. ధర్మశాస్త్రబద్ధంగా చట్టాలను అమలుపరిచారు. వారిలో ఇతర జాతుల ద్వారా సంక్రమించిన విశ్వాసపరమయిన, నీతిపరమయిన చెడులను దూరం చేయడం మొదలెట్టారు. యూదులు పెళ్ళి చేసుకున్న బహుదైవారాధకులయిన స్త్రీలకు విడాకులిప్పించారు. బనీ ఇస్రాయీల్ చేత సరికొత్తగా దేవుని దాస్యం పాటించే, ఆయన చట్టాలను అనుసరించే వాగ్దానాన్ని చేయించారు.

క్రీ.పూ. 445లో నెహెమ్యా నాయకత్వంలో ఒక బహిష్కృత వర్గం యహూదియా తిరిగి వచ్చింది. ఈరాన్ చక్రవర్తి నెహెమ్యాను యెరూషలేమునకు అధికారిగా నియమించాడు. అతనికి నగర ప్రాకారం కట్టే అనుమతినిచ్చాడు. ఇలా నూటయాభయి యేళ్ళ తరువాత బైతుల్ మక్దిస్ మళ్ళీ కళకళ లాడింది. అది యూదు మతానికి, సంస్కృతికీ కేంద్రమయింది. కాని ఉత్తర పాలస్తీనా, సామరియకు చెందిన ఇస్రాయీలీయులు హజ్రత్ ఉజైర్ సాగించిన సంస్కరణ, పునరుజ్జీవనోద్యమం వల్ల ఏ విధంగానూ ప్రయోజనం పొందలేదు. పైగా బైతుల్ మక్దిస్‌కి బదులుగా తమ మత కేంద్రాన్ని జిరజేమ్ (గెరిజీము) పర్వతం మీద కట్టుకుని దానిని గ్రంథవహుల కిబ్లాగా చేసే ప్రయత్నం చేశారు. ఈ విధంగా యూదులు, సామరీయుల మధ్య అగాధం పెరిగింది.

ఈరాన్ సామ్రాజ్య పతనం, అలెగ్జాండరు విజయాలు, తరువాత గ్రీకుల ఉత్థాన దశ వల్ల యూదులకు కొంత కాలం వరకు పెద్ద విఘాతమే కలిగింది. అలెగ్జాండరు విజయాల తరువాత అతని సామ్రాజ్యం మూడు భాగాలుగా చీలిపోయింది. వాటిలో ఒక దానిలో సిరియా ప్రాంతం, అన్తాకియా రాజధానిగాగల సులూకీ సామ్రాజ్యంలో చేరింది. దాని పరిపాలకుడు మూడవ అన్ట్యూకస్ క్రీ.పూ.198లో పాలస్తీనాను జయించి ఆక్రమించు కున్నాడు. ఈ గ్రీకు విజేతలు మతపరంగా బహుదైవారాధకులు, నైతికంగా ఉదారతాప్రియులు, యూదు మతాన్నీ సంస్కృతిని తీవ్రంగా అసహ్యించుకునేవారు. వారు దీనికి ప్రతిగా రాజకీయ, ఆర్థిక వత్తిడి ద్వారా గ్రీకు సంస్కృతిని పోషించి వృద్ధిపరచ సాగారు. స్వయంగా యూదులలో నుండి ఒక వర్గం వారికి పనిముట్టుగా మారింది. బయటి నుండి వచ్చిన ఈ జోక్యం వల్ల యూదు జాతిలో విభేదాలు తలెత్తాయి. ఒక వర్గం గ్రీకు దుస్తులు, గ్రీకు బాష, గ్రీకు సామాజిక విధానాలు, గ్రీకు ఆటల్ని స్వీకరించింది. మరో వర్గం తమ సంస్కృతిని పటిష్ఠంగా స్థిరంగా పట్టుకుంది. క్రీ.పూ. 175లో అన్ట్యూకస్-IV (ఇతని బిరుదు ఏపి ఫానిస్ - అంటే దైవాంశ సంభూతుడు) సింహాసన మెక్కినప్పుడు తన నిరంకుశ శక్తిని వినియోగించి యూదు మతాన్నీ, సంస్కృతినీ నిర్మూలించదలిచాడు. అతను బైతుల్ మక్దిస్‌లోని మందిరంలో బలవంతాన విగ్రహాలను ప్రతిష్ఠింప జేశాడు. వాటికి ప్రణమిల్లమని యూదులను బలవంతపెట్టాడు. అతను బలిపీఠాన బలుల్ని మానిపించాడు. బహుదైవప్రధాన మయిన బలిపీఠాలపైన యూదులు తమ త్యాగాలను సమర్పిం చుకోవాలని ఆదేశించాడు. తమ ఇండ్లల్లో తౌరాత్ గ్రంథప్రతులు పెట్టుకున్న వారికి, లేదా సబత్ ఆదేశాలను పాటించేవారికి, లేదా తమ సంతానానికి సున్తీ చేయించే వారికీ మరణ దండన విధించాడు. కాని యూదులు ఈ దౌర్జన్యానికి తలవంచలేదు. వారిలో ఒక బలవత్తరమయిన ఉద్యమం తలెత్తింది. దాన్ని చరిత్రలో 'మక్కాబీ తిరుగుబాటు'గా పేర్కొంటారు. ఈ సంఘర్షణలో గ్రీకు తత్వానికి ప్రభావితులయిన యూదులందరూ గ్రీకులకు తోడ్పాటు అందజేసినా, వారు క్రియాత్మకంగా మక్కాబీ తిరుగుబాటును అణచివేయడానికి అన్తాకియా దుర్మార్గులకు పూర్తిగా సహకరించినా, సాధారణ యూదులలో మహనీయ ఉజైర్ ఊపిరిపోసిన ధార్మికత ఎంతో ప్రభావకరంగా పనిచేసింది. వారంతా మక్కాబీలకు తోడయ్యారు. కడకు వారు గ్రీకు పాలకుల్ని తమ దేశం నుండి తరిమివేసి తమదయిన స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించుకున్నారు. అది క్రీ.పూ. 67 వరకు నిలదొక్కు కోగలిగింది. ఈ రాజ్యం విస్తరించి క్రమంగా, ఒకప్పుడు యూదియా, ఇస్రాయీల్ రాజ్యాలలో అంతర్భాగమయిన ప్రాంతాలన్నిటా ఆవరించింది. ఇంకా ఫిలస్తియాలోని ఒక పెద్ద భూభాగం కూడా దాని వశమయింది, అది హజ్రత్ దావూద్, హజ్రత్ సులైమాన్‌ల కాలంలోనూ చేజిక్కని ప్రాంతం.

ఈ సంఘటనలనే దివ్యఖుర్ఆన్‌లోని ఇక్కడ ప్రస్తావిత ఆయత్ సూచిస్తోంది.

إِنْ أَحْسَنْتُمْ أَحْسَنْتُمْ لِأَنْفُسِكُمْ ۖ وَإِنْ أَسَأْتُمْ فَلَهَا ۚ فَإِذَا جَاءَ وَعْدُ الْآخِرَةِ لِيَسُوءُوا
وُجُوهَكُمْ وَلِيَدْخُلُوا الْمَسْجِدَ كَمَا دَخَلُوهُ أَوَّلَ مَرَّةٍ وَلِيُتَبِّرُوا مَا عَلَوْا تَتْبِيرًا ۝
عَسَىٰ رَبُّكُمْ أَنْ يَرْحَمَكُمْ ۚ وَإِنْ عُدْتُمْ عُدْنَا ۘ وَجَعَلْنَا جَهَنَّمَ لِلْكَافِرِينَ حَصِيرًا ۝ وقف لازم

చూడండి, మీరేదయినా మంచి చేసి ఉన్నట్లయితే అది మీకే మంచిదయింది, మరి చెడు చేసి ఉన్నట్లయితే అది స్వయాన మీకే చెడుగా పరిణమించింది. తరువాత రెండవ వాగ్దాన సమయం ఆసన్నమయినప్పుడు మేము ఇతర శత్రువుల్ని మీపై నియోగించాము, వారు మీ ముఖాలను వికృతం చేయాలని, మస్జిద్ (బైతుల్ మక్దిస్)లోకి మునుపటి శత్రువులు చొరబడినట్లే చొరబడాలని, తమ చేతికి అందిన ప్రతిదాన్నీ నాశనం చేసి వెయ్యాలని.[9] అయితే ఇప్పుడు మీ ప్రభువు మీ పైన దయచూపడం సాధ్యమే, కాని మీరు మీ పాత వైఖరినే పునరావృతం చేస్తే మటుకు మేము కూడా మా శిక్షను పునరావృతం చేస్తాము, వరప్రసాద తిరస్కారుల కొరకు మేము నరకాన్ని చెరసాలగా చేసి పెట్టాము.[10]

9. ఈ రెండవ కల్లోలానికి, దాని శిక్షకి గల చారిత్రక పూర్వరంగం ఇలా ఉంది:

మక్కాబీల ఉద్యమం నైతిక ధార్మిక స్పృహతో ప్రారంభమయింది. అయితే క్రమంగా ఆ స్పృహ మందగిస్తూ అంతమయిపోయింది. దాని స్థానే స్వచ్ఛమయిన ప్రపంచ వ్యామోహం, జీవంలేని ప్రదర్శనాబుద్ధి చోటుచేసుకున్నాయి. కడకు వారు చీలిపోయారు. వారు స్వయంగా రోమను విజేత పాంపయిని పాలస్తీనాకు ఆహ్వానించారు. తదనుగుణంగా పాంపయి క్రీ.పూ. 63లో ఆ దేశం వైపునకు మరిలాడు. అతను బైతుల్ మక్దిస్‌ని ఆక్రమించుకుని యూదుల స్వాతంత్ర్యాన్ని అంతమొందించాడు. కాని రోమను పాలకుల స్థిరమయిన నీతి ప్రకారం వారు, పరాజిత దేశాలపైన ప్రత్యక్షంగా తమ పరిపాలనా వ్యవస్థను నెలకొల్పక, స్థానిక పాలకుల ద్వారా పరోక్షంగా తమ ఆశయం నెరవేర్చుకోవడానికే ఇష్టపడేవారు. తదనుగుణంగా వారు పాలస్తీనాలో తమ ఛత్రచ్ఛాయలో ఒక స్వదేశీ పాలనను నెలకొలిపారు. అది చివరికి క్రీ.పూ. 40లో ఒక తెలివయిన యూదు, 'హేరోదు' పేరు గలవానికి హస్తగతమయింది. ఈ వ్యక్తి మహా హేరోదుగా వినుతికెక్కాడు. ఇతని పరిపాలన పాలస్తీనా మొత్తాన, తూర్పు జోర్డాన్ పైన క్రీ.పూ. 40 నుండి 4వ సంవత్సరం వరకు కొనసాగింది. అతడు ఒక వైపున ధార్మిక గురువులను పోషించి యూదుల్ని సంతోషపెట్టాడు. మరో వైపున రోమను సంస్కృతిని వికసింపజేసి, రోమను సామ్రాజ్యం పట్ల ఇతోధిక విశ్వాస పాత్రతను ప్రదర్శించి కైసర్‌ని సయితం ప్రసన్నుడిగా చేసుకున్నాడు. ఆ కాలంలో యూదుల నైతిక స్థితి దిగజారి పతనపు చివరి అంచులకు చేరుకుంది.

హేరోదు తరువాత అతని రాజ్యం మూడు ముక్కలయింది.

అతని కొడుకు అర్‌ఖలా ఊస్ సామరియ, యూదియా, ఉత్తర ఉదూమియకు రాజయ్యాడు. కాని క్రీ.శ. 6లో కైసర్ అగస్టస్, అతన్ని పదవీచ్యుతుడిని చేసి అతని రాజ్యాన్నంతటినీ తన గవర్నర్ పాలన క్రిందికి తెచ్చాడు. క్రీ.శ. 41 వరకు ఈ ఏర్పాటు కొనసాగింది. ఈ కాలంలోనే మహనీయ క్రీస్తు (అ) బనీ ఇస్రాయీల్ సంస్కరణ కోసం ప్రభవించారు. యూదుల మత గురువులందరూ కలసి ఆయన్ని ప్రతిఘటించారు. రోమను గవర్నరు పోంటిస్ పెలాతుస్ (పొంతిపిలాతు) చేత ఆయనకు మరణదండన విధించే ప్రయత్నం చేశారు.

హేరోదు రెండవ కుమారుడు హేరోదు యేంటిపాస్ ఉత్తర పాలస్తీనా ప్రాంతం గెలీలి, తూర్పు జోర్డాన్‌కు అధినేత అయ్యాడు. ఈ వ్యక్తే ఒక నాట్యకత్తె కోరిక మేరకు హజ్రత్ యహ్యా (అ) తల వధించి ఆమెకు కానుకగా సమర్పించుకున్నవాడు.

మకాబీయుల పాలనలో పాలస్తీనా (క్రీ.పూ. 168-63)



హిరోదు చక్రవర్తి రాజ్యం (క్రీ.పూ. 40-4)



ఈసా (అ) కాలంలో పాలస్తీనా రాజ్యం



అతని మూడవ కొడుకు ఫిలిప్, హర్మోన్ కొండ నుండి యర్మూక్ నది వరకు గల ప్రాంతానికి రాజయ్యాడు. ఇతడు తన తండ్రి, సోదరుల్ని మించి రోమను, గ్రీకు సంస్కృతిలో మునిగి తేలిన వాడు. ఇతని ఏలుబడిలోని ప్రాంతంలో ఒక మంచి మాట నిలదొక్కుకుని వృద్ధిచెందే అవకాశం, పాలస్తీనాకి చెందిన ఇతర ప్రాంతాలకన్నా మరీ మృగ్యమయిపోయింది.

క్రీ.శ. 41లో మహా హేరోదు మనుమడు హేరోదు 'అగరిప్పా'ని, రోమనులు, మహా హేరోదు తన కాలంలో పరిపాలించిన ప్రాంతాలన్నింటికీ పాలకుడిగా నియమించారు. ఇతను అధికారం చేజిక్కగానే క్రీస్తు (అ) అనుయాయులపై అత్యాచారాలను అత్యంత తీవ్రతరం చేశాడు. అతడు తన శక్తినంతా క్రీస్తు శిష్యుల నాయకత్వంలో కొనసాగిన దైవభక్తి, నైతిక సముద్ధరణల ఉద్యమాన్ని అణగద్రొక్కడానికే వినియోగించాడు.

ఆ కాలంలో యూదులు, వారి మత గురువుల స్థితిగతుల్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు క్రీస్తు తన ప్రసంగాలలో వారి మీద చేసిన విమర్శల్ని అధ్యయనం చేయవలసి ఉంటుంది. ఈ ప్రసంగాలన్నీ నాలుగు సువార్తలలో ఉన్నాయి. వారి పరిస్థితుల్ని ఊహించడానికి ఒక్క విషయం చాలు, వారి కళ్ళెదుటే యహ్యా (అ) లాంటి పరిశుద్ధ మానవుని తల ఖండించడం జరిగింది కాని ఒక్కటంటే ఒక్క కంఠం కూడా దానికి ఎదురుగా నిరసన తెలుపలేదు. జాతి మొత్తంలోని మత గురువులంతా క్రీస్తుకు మరణదండన కోరారు కాని కొందరు సత్యవంతులయిన వారు తప్ప ఈ దురదృష్టకర విషయానికి విలపించేవాడు కూడా లేకపోయాడు. మరీ ఘోరం ఏమిటంటే, పాంటిస్ పిలాతూస్ ఆ దౌర్భాగ్యుల్ని, 'నేడు మీ పండుగ దినం, నియమానుసారం మరణశిక్షకు పాత్రులయిన వారిలో ఒక్కరిని విడుదల చేయడానికి నాకు అధికారం ఉంది, ఇప్పుడు చెప్పండి ఏసును వదలాలా లేదా బరబ్బా దొంగనా?' అని అడిగినప్పుడు ఆ సమూహం అంతా ముక్త కంఠంతో బరబ్బాను వదలివేయవలసిందని కోరింది. అంటే, ఆ విధంగా దైవం పక్షాన చివరిసారిగా ఆ జాతి సమక్షంలో వాదన పూర్తిచేయడం జరిగింది అన్నమాట.

దాని తరువాత కొంత కాలానికే యూదులూ రోమనుల మధ్య ఘోరమయిన సంఘర్షణ ప్రారంభమయింది. క్రీ.శ. 64-66ల మధ్య యూదులు విచ్చలవిడిగా తిరుగుబాటు చేశారు. రెండవ హేరోదు అగరిప్పా, రోమను ప్రోక్యూరేటర్ ఫ్లోరిస్ ఉభయులూ ఈ తిరుగుబాటును అణచలేకపోయారు. కడకు రోమను సామ్రాజ్యం ఒక తీవ్రమయిన సైనిక చర్య ద్వారా ఆ తిరుగుబాటును అణచివేసింది. క్రీ.శ. 70లో టైటస్ తన ఖడ్గబలంతో యెరూషలేమును జయించాడు. ఆ సందర్భంలో జరిగిన నరమేధంలో ఒక లక్షా 33 వేల మంది హతులయ్యారు. 67 వేల మందిని బందీలుగా తీసుకుని బానిసలుగా చేసుకున్నారు. వేనవేల ప్రజల్ని పట్టుకుని ఈజిప్ట్‌లోని గనులలో పనిచేయడానికి పంపడం జరిగింది. వేలమందిని పట్టుకుని విభిన్న పట్టణాలకు పంపడం జరిగింది. వారిని ఎమ్‌ఫీ థీయేటర్లలో, క్లోసియమ్‌లలో క్రూరమృగాల చేత సంహరింపబడటానికి లేదా కత్తిసాము తర్ఫీదు పొందేవారి శిక్షణకు సాధనాలుగా ఉపయోగించడం జరిగింది. వారిలోని పొడువాటి అందగత్తెల్ని విజేతల కోసం ఎన్నుకోవడం జరిగింది. యెరూషలేము నగరాన్ని, మందిరాన్ని నేలమట్టం చేసి మట్టిలో కలపడం జరిగింది. ఆ తరువాత పాలస్తీనా నుండి యూదుల ప్రభావం, ప్రాభవం పూర్తిగా నశించిపోయాయి. రెండు వేల సంవత్సరాల వరకు వారికి మళ్ళీ తలెత్తే అవకాశం ప్రాప్తం కాలేదు. యెరూషలేములోని పవిత్ర మందిరం మరెప్పుడూ నిర్మాణం కాలేదు. ఆ తరువాత కైసర్ హెడ్రియాన్ ఆ నగరాన్ని మళ్ళీ పునర్ వసింపజేశాడు. అప్పుడు దాని పేరు ఏలియా అని పెట్టారు. సుదీర్ఘ కాలం వరకు యూదులకు అందులో ప్రవేశించే అనుమతి లభించలేదు.

రెండవ మహా ఉపద్రవానికి శాస్తిగా యూదులకు ప్రాప్తమయిన శిక్ష ఇది.

10. దీనివల్ల, ఈ ప్రసంగం మొత్తానికి సంబోధితులు బనీ ఇస్రాయీల్ అనే అనుమానం కలగరాదు. సంబోధితులయితే మక్కా తిరస్కారులే, కాని వారిని హెచ్చరించడానికి బనీ ఇస్రాయీల్ చరిత్రలోని గుణపాఠం గరిపే కొన్ని సాక్ష్యాధారాలు చూపెట్టినందువల్ల అవాంతర వాక్యంగా ఈ ముక్క బనీ ఇస్రాయీల్‌ని సంబోధించి చెప్పడం జరిగింది. ఇది, ఒక సంవత్సరం తరువాతనే మదీనాలో తప్పనిసరిగా వెలువడబోతున్న సంస్కరణాత్మక ఉపన్యాసాలకు భూమికగా పనిచేస్తుంది.

إِنَّ هَٰذَا الْقُرْآنَ يَهْدِي لِلَّتِي هِيَ أَقْوَمُ وَيُبَشِّرُ الْمُؤْمِنِينَ الَّذِينَ يَعْمَلُونَ
الصَّالِحَاتِ أَنَّ لَهُمْ أَجْرًا كَبِيرًا ﴿٩﴾ وَأَنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ أَعْتَدْنَا لَهُمْ عَذَابًا
أَلِيمًا ﴿١٠﴾ وَيَدْعُ الْإِنسَانُ بِالشَّرِّ دُعَاءَهُ بِالْخَيْرِ ۖ وَكَانَ الْإِنسَانُ عَجُولًا ﴿١١﴾ وَجَعَلْنَا اللَّيْلَ ع ١
وَالنَّهَارَ آيَتَيْنِ ۖ فَمَحَوْنَا آيَةَ اللَّيْلِ وَجَعَلْنَا آيَةَ النَّهَارِ مُبْصِرَةً لِّتَبْتَغُوا فَضْلًا
مِّن رَّبِّكُمْ وَلِتَعْلَمُوا عَدَدَ السِّنِينَ وَالْحِسَابَ ۚ وَكُلَّ شَيْءٍ فَصَّلْنَاهُ تَفْصِيلًا ﴿١٢﴾

9 - 10 వాస్తవానికి ఈ ఖుర్ఆన్ చూపెట్టే దారి అత్యంత సరళమయినది. ఎవరయితే దీన్ని నమ్మి సత్కార్యాలనాచరిస్తారో వారికి ఇది శుభవార్తనిస్తుంది, వారికి మహత్తర ప్రతిఫలం ప్రాప్తమవుతుందని. మరెవరయితే పరలోకాన్ని విశ్వసించరో వారికి ఇది అందజేసే సమాచారం, మేము వారి కొరకు వ్యధాభరితమయిన యాతనను సిద్ధపరచి ఉంచామన్నది.[11] ع 1

11 మానవుడు మంచిని అర్థించవలసిన రీతిలో చెడును అర్థిస్తాడే- నిజంగా మానవుడు ఎంత తొందరపాటు జీవి![12]

12 చూడండి, మేము రేయినీ పగటినీ రెండు సూచనలుగా చేశాము. రేయి సూచనను మేము కాంతిహీనమయినదిగా చేశాము, పగటి సూచనను ప్రకాశమానమయినదిగా చేశాము- తద్వారా మీరు మీ ప్రభు అనుగ్రహాన్ని అన్వేషించగలగాలని, నెలలూ సంవత్సరాల లెక్కలు తెలుసుకోగలగాలనీను. ఇదే విధంగా మేము ప్రతి విషయాన్ని వేరువేరుగా ప్రత్యేకం చేసిపెట్టాము.[13]

11. ఉద్దేశ్యం ఏమిటంటే, ఖుర్ఆన్ చేసిన ఈ హెచ్చరికను, బోధనను విని సన్మార్గాన్ని అవలంబించనివారు, వ్యక్తులయినా, వర్గాలయినా, జాతులయినా, బనీ ఇస్రాయీల్ అనుభవించిన శిక్షను అనుభవించడానికి సిద్ధమయి ఉండాలి.

12. మక్కా తిరస్కారులు మాటిమాటికీ ప్రవక్త మహనీయులతో పలికే తెలివిలేని మాటలకు ఇది సమాధానం. వారు, నీవు భయపెట్టే ఆ శిక్ష ఏమిటో కాస్త తీసుకురా అంటూ అడిగేవారు. పై బోధన తరువాత వెంటనే ఈ వాక్యం పలకడంలోగల ఉద్దేశ్యం వారిని హెచ్చరించడం; అవివేకులారా, శుభాన్ని కోరడానికి బదులు శిక్షను కోరుతారా? మీకేమయినా ఎరుకేనా, దేవుని శిక్ష ఏదయినా జాతిని చుట్టుముడితే ఆ జాతి ఎలా అధోగతి పాలవుతుందో?

దీనితోపాటు ఈ వాక్యంలో చాలా సున్నితమయిన హెచ్చరిక ముస్లిములకూ ఉంది. వారు తిరస్కారుల దౌర్జన్యాలు, అత్యాచారాలు, మంకుపట్టు, మొండితనాలకు బేజారెత్తి అప్పుడప్పుడు దైవశిక్ష అవతరించాలని అర్థించేవారు. నిజానికి మున్ముందు విశ్వసించబోయేవారు, ప్రపంచమంతటా ఇస్లామ్ పతాకాన్ని ఎగురవేసేవారు తిరస్కారులలోనే ఇంకా చాలామంది ఉన్నారు. దీన్ని పురస్కరించుకుని అల్లాహ్ ఇలా అంటున్నాడు, మనిషి చాలా ఓరిమి లేనివాడు, అప్పటికప్పుడు అవసరం అనిపించిన ప్రతి వస్తువును కావాలని అర్థిస్తాడు. వాస్తవానికి, ఆ తరువాత అనుభవపూర్వకంగా అతనికే తెలిసిపోతుంది, ఆనాడు అతని ప్రార్థన ఆలకించబడి ఉంటే, అది అతనికి శుభాన్నిచ్చేదికాదు అని.

13. భావమేమిటంటే, విభేదాలకు భయపడి, గాభరాపడి ఒకే మాదిరి, సమానత, సమతల కోసం ఆత్రపడరాదు. ఈ ప్రపంచ

وَكُلَّ إِنسَانٍ أَلْزَمْنَٰهُ طَٰٓئِرَهُۥ فِى عُنُقِهِۦ ۖ وَنُخْرِجُ لَهُۥ يَوْمَ ٱلْقِيَٰمَةِ كِتَٰبًا يَلْقَىٰهُ مَنشُورًا ﴿١٣﴾ ٱقْرَأْ
كِتَٰبَكَ ۚ كَفَىٰ بِنَفْسِكَ ٱلْيَوْمَ عَلَيْكَ حَسِيبًا ﴿١٤﴾ مَّنِ ٱهْتَدَىٰ فَإِنَّمَا يَهْتَدِى لِنَفْسِهِۦ ۖ وَمَن ضَلَّ
فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَلَا تَزِرُ وَازِرَةٌ وِزْرَ أُخْرَىٰ ۗ وَمَا كُنَّا مُعَذِّبِينَ حَتَّىٰ نَبْعَثَ رَسُولًا ﴿١٥﴾

13 - 14 ప్రతి మానవుని భాగ్యతంత్రం, మేము అతని కంఠంలోనే వ్రేలాడదీసిపెట్టాము,[14] మరి ప్రళయ దినాన మేము అతనికి చెందిన ఒక గ్రంథస్త పత్రం వెలికి తీస్తాము, దాన్ని తెరచిన పుస్తకంగా అతను కనుగొంటాడు– చదువు నీ ఆచరణాపత్రం, నీ లెక్కలు కట్టడానికి నేడు స్వయంగా నీవే చాలు.

15 ఎవరయితే రుజుమార్గాన్ని అవలంబిస్తాడో అతని రుజుగమనం అతనికే మేలు చేస్తుంది, మరెవరయితే అపమార్గం పడతారో వారి అపగమనానికి శాస్తి వారిపైనే పడుతుంది.[15] ఏ భారం మోసేవాడున్నూ ఇతరుల భారాన్ని మోయడు.[16] (జనులకు సత్యాసత్యాల వ్యత్యాసాన్ని బోధించడానికి) ఒక సందేశహరుణ్ణి పంపనంత వరకు మేము శిక్షా యాతన విధించేవారము కాము.[17]

కర్మాగారమంతా భిన్నత్వం, వైవిధ్యం, వైశిష్ట్యం ఆధారంగానే నడుస్తోంది. ఉదాహరణకు, మీ ముందు ప్రస్ఫుటమయిన నిదర్శనాలుగా అలరారే ఈ రేయింబవళ్లు ప్రతిదినం మీపై ఆవహించడాన్ని గమనించవచ్చు. మీరే చూడండి, వీటి మధ్యగల వ్యత్యాసంలో ఎంత మహత్తుగల వివేచనా ఔచిత్యాలున్నాయో. మీపైన ఒకవేళ శాశ్వతంగా ఒకే మాదిరి స్థితి నెలకొని ఉంటే సృష్టి శోభ అంతా కొనసాగేదా? భౌతిక ప్రపంచంలో వ్యత్యాసాలు, విభేదాలు, విచక్షణలతో అసంఖ్యాకమయిన ఔచితీ విజ్ఞతలు ఏ విధంగా ముడివడి ఉన్నాయో, అదే విధంగా మానవ నైజాలు, అభిప్రాయాలు, ప్రవృత్తులలోనూ ఉన్న వ్యత్యాసాలు, విచక్షణలు గొప్ప ఔచిత్యాలు కలిగి ఉన్నాయి. అల్లాహ్ తన అతీత శక్తులను పయోగించి, ఈ విభేదాన్ని రూపుమాపి మానవులనందరినీ బలవంతాన సజ్జనులుగా, విశ్వాసులుగా రూపొందించడంలోనో లేదా తిరస్కారుల్ని అపరాధుల్ని హతమార్చి ప్రపంచంలో కేవలం విశ్వసించినవారు, విధేయులయిన వారిని మటుకే బ్రతుకనివ్వ డంలోనో శుభం లేదు. ఇలాంటి కోరిక కలగడం తప్పయినది– కేవలం నిత్యం పగలే ఉండాలని, రేయి, చీకటి అన్నవి అసలు ఎప్పటికీ రాకూడదని కోరుకోవడం తప్పయినట్లే ఇదీ అంతే. అయితే ప్రబోధనా కాంతి తమ వద్ద ఉన్నవారు దాన్ని చేబూని మార్గవిహీనతా తిమిరాన్ని తరిమివెయ్యడానికి సతతం కృషి సలుపుతూ ఉండటంలోనే శుభం ఉంది. రేయిలా ఏదయినా చీకటి కాలం వస్తే వారు సూర్యుని వలె దానిని వెంటాడాలి – కడకు ప్రకాశమానమయిన దినం వ్యక్తమయ్యే వరకు.

14. అంటే, ప్రతి మానవుని సౌభాగ్య దౌర్భాగ్యాలు, అతని అంతిమ పరిణామంలో కలిగే మేలయినా కీడయినా, వాటి హేతువు, కారణాలు స్వయాన అతనిలోనే ఉన్నాయి. తన గుణగణాలు, శీలం, స్వభావం, తన విచక్షణాజ్ఞానం, నిర్ణయశక్తి, ఎన్నుకునే సామర్థ్యాల వినియోగం, ఇత్యాది వాటివల్ల అతను స్వయంగా తన్ను తాను శుభానికి అర్హునిగానో, అశుభానికి పాత్రునిగానో చేసుకుంటాడు మనిషి. అవివేకులు తమ అదృష్టానికి శకునం కోసం వెలుపల వెదుకుతూ తిరుగుతారు. సదా బాహ్యంలోని కారణాలనే తమ దౌర్భాగ్యానికి మూలమని భావిస్తూ ఉంటారు. కాని వాస్తవానికి ఒక మంచీ చెడుల పత్రం స్వయంగా వారి కంఠహారమయి ఉంటుంది. వారు తమలోకి తొంగి చూసుకుంటే దాన్ని కానగలుగుతారు. వారికి చెడు చేసి వినాశ మార్గాన వేసిన విషయమే కడకు వారిని అంతా కోల్పోయిన వారిగా, ఏమీ లేనివారిగా చేసివేసినది. అలా చేసినది స్వయంగా వారి దుష్ట లక్షణాలే, దుష్ట నిర్ణయాలే అని, బయటి నుండి ఏదీ బలవంతాన వారికి మూడలేదని గ్రహిస్తారు.

15. అంటే, ఎవరయినా సన్మార్గాన్ని అనుసరించి దైవంపైనా, దైవ ప్రవక్తపైనా, లేదా సంస్కరణ కృషి చేసేవారిపైనా ఎలాంటి

وَإِذَآ أَرَدۡنَآ أَن نُّهۡلِكَ قَرۡيَةً أَمَرۡنَا مُتۡرَفِيهَا فَفَسَقُواْ فِيهَا فَحَقَّ عَلَيۡهَا ٱلۡقَوۡلُ فَدَمَّرۡنَٰهَا
تَدۡمِيرًا ﴿١٦﴾ وَكَمۡ أَهۡلَكۡنَا مِنَ ٱلۡقُرُونِ مِنۢ بَعۡدِ نُوحٖۗ وَكَفَىٰ بِرَبِّكَ بِذُنُوبِ عِبَادِهِۦ خَبِيرَۢا بَصِيرٗا ﴿١٧﴾

16 - 17 మేము ఏదయినా జనావాసాన్ని అంతమొందించాలని సంకల్పించినట్లయితే దాని స్థితిపరులయిన వారికి ఆదేశాలనిస్తాము, మరి వారేమో దాన్ని ఉల్లంఘించడం మొదలెడతారు. అప్పుడు శిక్షా నిర్ణయం ఆ జనావాసానికి అతికిపోతుంది, మరి మేము దాన్ని సర్వనాశనం చేసి పెడతాము.[18] మీరే చూసుకోండి, నూహ్ తరువాత ఎన్నెన్ని తరాలు మా ఆదేశం మేరకు హతమయిపోయాయో! నీ ప్రభువు తన దాసుల పాప కార్యాల పట్ల పూర్తి సమాచారం ఎరిగున్నవాడు, అంతా గమనిస్తూ ఉన్నాడు.

ఉపకారం చేయడం లేదు, స్వయంగా తనకే మేలు చేకూర్చుకుంటాడు. అలాగే అపమార్గాన్ని అవలంబించి లేదా దానిపై మంకుపట్టు పట్టి ఎవరయినా మరెవరికీ చేసే చెడుగు ఏమీలేదు; తనకే నష్టం చేకూర్చుకుంటాడు. దేవుడు, ప్రవక్త, సత్యసందేశకులు మానవుడిని తప్పుడు త్రోవల నుండి కాపాడటానికి, సన్మార్గం చూపటానికి చేసే ప్రయత్నం ఏదో తమ స్వార్థం కోసం కాదు, మానవ శ్రేయం కొరకే చేస్తారు. బుద్ధి గలవాని పని ఏమిటంటే, నిరూపణల ఆధారంగా సత్యం సత్యమవడం, అసత్యం అసత్యమవడం విశదమయినప్పుడు తన దురభిమానాలను, స్వప్రయోజనాలను వదలిపెట్టి నేరుగా అసత్యాన్ని మానుకోవాలి, సత్యాన్ని స్వీకరించాలి. దురభిమానం, స్వప్రయోజనాన్ని ఆశ్రయిస్తే అతను, స్వయంగా తనకే హాని తలపెట్టుకున్న వాడవుతాడు.

16. ఇది అత్యంత ప్రముఖమయిన, సూత్రప్రాయమయిన వాస్తవం. దీన్ని దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల ప్రబుద్ధపరచే ప్రయత్నం జరిగింది. దీన్ని అర్థం చేసుకోకుండా మానవ నడవడి ఎన్నడూ సవ్యంగా రూపొందదు. ఈ వాక్యానికి భావం ఏమిటంటే, ప్రతి మానవుడు తనదంటూ ఒక స్థిరమయిన నైతిక బాధ్యత కలిగి ఉంటాడు. తన వ్యక్తిగత స్థాయిలో అల్లాహ్‌కు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. ఈ వైయక్తిక బాధ్యతలో మరే వ్యక్తీ అతనికి తోడుగా రాడు, ప్రపంచంలో ఎందరో వ్యక్తులు ఎన్నెన్నో జాతులు, ఎన్నెన్నో తరాలు ఒక పనిని, లేదా ఒక విధానాన్ని అమలుపరచడంలో భాగం పంచుకున్నా కడకు దేవుని అంతిమ న్యాయస్థానంలో ఆ సమిష్టి కృషిని విశ్లేషించి అందులో ఒక్కొక్క మానవుని వ్యక్తిగత బాధ్యత ఏమిటో వేర్వేరుగా నిర్ణయించడం జరుగుతుంది. అతనికి సద్ఫలితం లేదా శిక్ష ఏది లభించినా అది వ్యక్తిగత స్థాయిలో అతను స్వయంగా బాధ్యుడయిన దానికే ప్రాప్తిస్తుంది. ఈ న్యాయ తులమానంలో ఇతరుల చేష్టల శాస్తి ఇతనిపై వేయడమయినా, ఇతని చేష్టల అపరాధభారం మరొకరి పైన వేయడమయినా అసలు సాధ్యమే కాదు. అందువల్ల ఒక బుద్ధికుశలతగల మనిషి చూడవలసింది ఇతరులు చేస్తున్నదేమిటీ అన్నది కాదు, అతను అన్ని వేళలా దృష్టిలో ఉంచుకోవలసింది, తాను స్వయంగా ఏమి చేస్తున్నాడూ అన్నది మాత్రమే. అతనికి తన స్వంత బాధ్యతల సరయిన స్పృహ ఉన్నట్లయితే ఇతరులు ఏమి చేస్తూ ఉన్నా తాను మటుకు, దైవం సమక్షంలో విజయవంతంగా జవాబు చెప్పుకోగల వైఖరిపైనే స్థిరచిత్తంతో నిలకడ చూపుతాడు.

17. ఇది మరో సూత్రప్రాయమయిన యదార్థం. దీన్నీ ఖుర్ఆన్ మాటిమాటికీ విభిన్న రీతుల్లో మానవునికి మనోగతపరచడానికి ప్రయత్నిస్తుంది. దీని వివరణ ఏమిటంటే, పరమ ప్రభువు ఏర్పరచిన న్యాయవ్యవస్థలో దైవప్రవక్త ఒక ప్రాథమిక భూమికను నిర్వహిస్తాడు. ప్రవక్త, ఆయన తెచ్చిన సందేశమే దేవుని దాసులయిన మానవులకు దేవుని పక్షాన నిలిచే వాదన. ఈ వాదన పూర్తికాకపోతే దాసులను శిక్షించడం న్యాయవిరుద్ధం. ఎందుకంటే, తమకు ఎరుకపరచకుండానే పట్టుకోవడం ఏమిటీ విడ్డూరం? అనే ఒక కారణం వారికి అండగా ఉంటుంది. కాని ఈ వాదన స్థిరపడితే, ఆ తరువాత న్యాయం కోరే దాన్నిబట్టి దైవం పంపిన సందేశం పట్ల వైముఖ్యం చూపిన వారిని లేదా దానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిని శిక్షించాలి. మంద బుద్ధులు ఇలాంటి ఆయత్‌లు పఠించినప్పుడు ఆలోచించే తీరే మరో విధంగా ఉంటుంది. ఎవరి వద్దకయితే ఏ ప్రవక్త

مَنْ كَانَ يُرِيْدُ الْعَاجِلَةَ عَجَّلْنَا لَهٗ فِيْهَا مَا نَشَآءُ لِمَنْ نُّرِيْدُ
ثُمَّ جَعَلْنَا لَهٗ جَهَنَّمَ ۚ يَصْلٰهَا مَذْمُوْمًا مَّدْحُوْرًا ﴿١٨﴾ وَمَنْ اَرَادَ
الْاٰخِرَةَ وَ سَعٰى لَهَا سَعْيَهَا وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ كَانَ سَعْيُهُمْ مَّشْكُوْرًا ﴿١٩﴾

18 – 21 శీఘ్రప్రాప్తిని[19] కోరుకునే వారికి, ఎవరికి ఏమివ్వదలచుకున్నా మేము వారికి ఇక్కడే ఇచ్చివేస్తాము, ఆపైన అతని భాగ్యంలో నరకం వ్రాసిపెడతాము, దానితో అతడు కాచుకుంటాడు, దూషితుడయి, కారుణ్యవిహీనుడయి.[20] మరెవరయితే పరలోకాన్ని కోరుకుంటాడో, ఇంకా దాని కొరకు కృషి చెయ్యవలసిన రీతిలో కృషి చేస్తాడో, అతడు విశ్వాసి అయినట్లయితే ఇలాంటి ప్రతి వ్యక్తి చేసిన కృషి ఫలప్రదమవుతుంది.[21]

సందేశమూ అందదో వారి స్థితి ఏమి కానున్నదో అని ఆలోచిస్తారు. వాస్తవానికి ఒక బుద్ధిమంతుడయిన వ్యక్తి ఆలోచించవలసింది, తన వద్దకయితే సందేశం వచ్చేసింది; ఇక తన స్థితి ఏమిటీ అన్న విషయం. అయితే ఇతరుల సంగతి దైవానికే బాగా తెలుసు, ఎవరి వద్దకు, ఎప్పుడు, ఏ విధంగా, ఏ మేరకు దైవసందేశం అందజేయబడిందో, వారు దాని ఎడల ఎలా వ్యవహరించారో, ఏ వైఖరినవలంబించారో, ఎందుకు అలా చేశారో! ఒక్క అగోచర విషయ జ్ఞానంగలవాడు తప్ప మరెవరూ గ్రహించలేరు, ఎవరి విషయంలో అల్లాహ్ వాదన పూర్తి అయిందో, ఎవరి విషయంలో అది నెరవేరలేదో అనే సమాచారం ఇతరులెవరికీ అంతుపట్టనిది.

18. ఈ ఆయత్‌లో ఆదేశం అంటే ప్రకృతిసిద్ధమయిన ఆదేశం, ప్రకృతి సిద్ధాంతం అని అర్థం. అంటే ప్రకృతిసిద్ధంగా ఎప్పుడూ ఇలాగే సంభవిస్తుంది. ఒక జాతికి శాస్తి జరగనున్నప్పుడు దాని సంపన్న వర్గాలు పాపాతురులయిపోతారు. వినాశపరిచే సంకల్పం అంటే, ఏదయినా జనావాసం ఎలాంటి అపరాధం చేయకుండానే అల్లాహ్ దాన్ని ఇట్టే వినాశపరచే సంకల్పం చేస్తాడని భావం కాదు; దాని నిజభావం, ఏదయినా ఒక మానవ నివేశనా స్థలం చెడు దారిలో ముందుకు సాగినప్పుడు అల్లాహ్ దాన్ని వినాశపరచే నిర్ణయం చేసుకుంటే ఆ నిర్ణయం ఈ విధంగా బహిర్గతమవుతుంది.

వాస్తవానికి ఈ ఆయత్‌లో ఒక యదార్థం పట్ల హెచ్చరించడం జరిగింది. ఒక సమాజాన్ని చివరికి వినాశపరచే విషయం దాని సంపన్నులు, స్థితిపరులు, ఉన్నత వర్గీయులలో చెడుగు పాదుకొనడం. ఒక జాతికి వినాశం దాపురించబోతున్నప్పుడు, దాని ధనికులయిన వారు, అధికారం గలవారు అత్యాచారాలకు, పాపాలకు ఒడిగడతారు. అన్యాయం, అక్రమం, దౌర్జన్యం, దౌష్ట్యం, దుష్కార్యాలకు దిగజారిపోతారు. చివరికి ఈ పరీక్షా ఉపద్రవమే జాతి మొత్తాన్ని ముంచివేస్తుంది. అందువల్ల ఒక సమాజం, తనకు తానే శత్రువు కాకపోతే, జాగ్రత్త పడుతూ ఉండాలి. సమాజంలో అధికార పాశాలు, ఆర్థిక సంపదల తాళాలు నీచులు, అవినీతిపరుల చేతుల్లోకి పోకుండా గమనిస్తూ ఉండాలి.

19. మూలంలో 'ఆజిలా' అనే పదం వచ్చింది. ఆజిలా అంటే నిఘంటు అర్థం, త్వరగా దొరికేది అని. పారిభాషికంగా దివ్యఖుర్‌ఆన్‌లో ఈ పదాన్ని ప్రపంచానికి పర్యాయంగా ప్రయోగించడం జరిగింది. ప్రపంచ ప్రయోజనాలు, ప్రతిఫలాలు, పరిణామాలు ఈ జీవితంలోనే ప్రాప్తమయిపోతాయి. దీనికి వ్యతిరేకార్థం గల పారిభాషిక పదం 'ఆఖిరత్' (పరలోకం). దీని ప్రయోజనాలు, ప్రతిఫలాలు, పరిణామాలను మరణం తరువాత మరో జీవితం వరకు వాయిదా వేయటం జరిగింది.

20. భావం, ఏ వ్యక్తి అయితే పరలోకాన్ని నమ్మడో, లేదా పరలోకం వచ్చే వరకు సహనం వహించడానికి సిద్ధంగా లేడో, కేవలం ప్రపంచం, దాని సాఫల్యాలు, దాని సంపన్నతలనే తన కృషికీ ప్రయత్నాలకు లక్ష్యంగా ఎన్నుకుంటాడో అతనికి లభించేదంతా కేవలం ప్రపంచంలోనే ప్రాప్తమవుతుంది. పరలోకంలో అతను ఏదీ పొందలేడు. పైగా పరలోకంలో అతనికి ఎలాంటి సౌభాగ్యం ప్రాప్తం కాదు. ఇంకా ప్రపంచ వ్యామోహమూ,

كُلًّا نُّمِدُّ هَٰٓؤُلَآءِ وَهَٰٓؤُلَآءِ مِنۡ عَطَآءِ رَبِّكَ ۚ وَمَا كَانَ عَطَآءُ رَبِّكَ
مَحۡظُورًا ﴿٢٠﴾ ٱنظُرۡ كَيۡفَ فَضَّلۡنَا بَعۡضَهُمۡ عَلَىٰ بَعۡضٍ ۚ وَلَلۡـَٔاخِرَةُ أَكۡبَرُ دَرَجَٰتٖ
وَأَكۡبَرُ تَفۡضِيلٗا ﴿٢١﴾ لَّا تَجۡعَلۡ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ فَتَقۡعُدَ مَذۡمُومٗا مَّخۡذُولٗا ﴿٢٢﴾ ع ١٢ ٢

వీరికీ వారికీ ఉభయ ప్రత్యర్థులకు మేము (ప్రపంచంలో) జీవన సామగ్రిని ప్రసాదిస్తూ ఉన్నాము, ఇది నీ ప్రభువు అనుగ్రహం, నీ ప్రభువు అనుగ్రహాన్ని ఆపేవాడు ఎవ్వడూ లేడు.[22] కాని చూసుకోండి, ప్రపంచంలోనే మేము ఒక వర్గానికి మరొక దానిపైన ఏ విధంగా ఆధిక్యతను ఇచ్చిపెట్టామో, పరలోకంలోనయితే దాని స్థానాలు మరిన్ని అధికమవుతాయి, దాని ఘనత మరింతగా అధికతర మవుతుంది.[23]

22 నీవు అల్లాహ్‌తోపాటు మరో ఆరాధ్యుని కల్పించుకోకు,[24] లేకపోతే దూషితుడవయి, నిస్సహాయుడవయి కూర్చునే ఉండిపోతావు. ع 2

పరలోకాన గల జవాబుదారీ, తన బాధ్యత పట్ల నిర్లక్ష్యభావమూ అతని వైఖరిని మౌలికంగా ఎంతో తప్పుడుగా రూపొందిస్తాయి, ఫలితంగా అతను పరలోకంలో నరకపాత్రుడయిపోతాడు.

21. అంటే అతని కృషిని ఆదరించడం జరుగుతుంది. అతను పరలోక సాఫల్యం కొరకు ఎంత కృషి, ఏ విధమయిన కృషి సలిపినా అతనికి దాని ఫలం తప్పక దక్కుతుంది.

22. అంటే ప్రపంచంలో ఉపాధి అయినా జీవన సామగ్రి అయినా ప్రపంచ పూజారులకూ దొరుకుతుంది, పరలోక ప్రియులకూ ప్రాప్తమవుతుంది. అంతా దైవ ప్రసాదితమే, మరెవరిదీ కాదు. పరలోక ప్రియులకు జీవనోపాధి దొరక్కుండా చేసే శక్తి ప్రపంచ వ్యామోహపరులకు లేదు, ప్రపంచ ప్రియులకు దేవుని వరప్రసాదాలు అందకుండా చేసే సామర్థ్యం పరలోకార్థులకూ లేదు.

23. అంటే ప్రపంచంలోనే ఈ వ్యత్యాసం తేలిపోతుంది, పరలోకప్రియులు, ప్రపంచ వ్యామోహపరులకన్నా ఘనత గలవారన్న విషయం వ్యక్తమయిపోతుంది. ఈ ఘనత అన్న పానీయాలు, దుస్తులు, ఇల్లు, వాహనాలు, నాగరిక, సాంస్కృతిక వైభవాలరీత్యా పరలోక ప్రియులు, ప్రపంచ వ్యామోహపరులకన్నా అధికులన్న విషయం దృష్ట్యా కాదు, దానికి బదులు, వీరు పొందేదేదయినా సత్యత, నిజాయితీ, నీతి ఆధారంగా పొందుతారు, వారు పొందేదంతా అన్యాయంగా, అక్రమంగా, రకరకాల అధర్మ మార్గాల ద్వారా పొందుతున్నారు. పరలోక ప్రియులకు దొరికేదంతా సంతులితంగా ఖర్చవుతుంది, అందులో నుంచి, హక్కుదారుల హక్కులు ఇవ్వబడతాయి; అర్థించే వారికి, ఉపేక్షితులకు వారి హక్కులు చెల్లించబడతాయి; దైవప్రసన్నతార్థం, ఇతర సత్కార్యాలకు కూడా ఖర్చవుతుంది. దీనికి భిన్నంగా ప్రపంచ వ్యామోహపరులకు ప్రాప్తమయ్యేదంతా చాలామటుకు భోగవిలాసాలకు, నీతిబాహ్యమయిన కార్యకలాపాలకు, రకరకాల నైతికంగా ఉపద్రవకారకమయిన ఉపద్రవప్రదమయిన పనులకు ధారపోయడం జరుగుతుంది. ఈ విధంగా అన్ని విధాలా పరలోకప్రియుని జీవితం దైవభక్తి, నైతికత, పరిశుద్ధతలకు ప్రతీకగా, అతుకుల దుస్తులలోనూ పూరి గుడిసెలలోనూ దేదీప్యమానంగా వెలుగొందుతూ ఉంటుంది. దీనికి భిన్నంగా ప్రపంచ వ్యామోహపరుని జీవితం, కళ్ళున్న ప్రతివానికి చీకటిమయంగానే గోచరిస్తుంది. ఈ కారణంగానే మహారుద్రు లయిన బలవంతులయిన రారాజులు, శ్రీమంతులయిన సర్దారుల కొరకు తోటి మానవుల హృదయాలలో ఏ విధమయిన నిజగౌరవం, ప్రేమ, ఆదరణలు పుట్టలేదు. దీనికి ప్రతిగా పస్తులుండే నేలవాసులయిన భక్తజనం విశిష్టతను స్వయాన ప్రపంచప్రియులు సయితం అంగీకరించడం తప్ప గత్యంతరంలేకపోయింది. ప్రస్ఫుటమయిన ఈ గుర్తులు ఒక యదార్థాన్ని సూచిస్తున్నాయి, పరలోకపు సుస్థిర సాఫల్యాలు, ఈ రెండు వర్గాలలో ఎవరికి ప్రాప్తించనున్నాయో చెబుతున్నాయి.

وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّآ إِيَّاهُ وَبِٱلۡوَٰلِدَيۡنِ إِحۡسَٰنًاۚ إِمَّا يَبۡلُغَنَّ عِندَكَ ٱلۡكِبَرَ
أَحَدُهُمَآ أَوۡ كِلَاهُمَا فَلَا تَقُل لَّهُمَآ أُفّٖ وَلَا تَنۡهَرۡهُمَا وَقُل لَّهُمَا قَوۡلٗا كَرِيمٗا ﴿٢٣﴾
وَٱخۡفِضۡ لَهُمَا جَنَاحَ ٱلذُّلِّ مِنَ ٱلرَّحۡمَةِ وَقُل رَّبِّ ٱرۡحَمۡهُمَا كَمَا رَبَّيَانِي صَغِيرٗاۚ ﴿٢٤﴾
رَّبُّكُمۡ أَعۡلَمُ بِمَا فِي نُفُوسِكُمۡۚ إِن تَكُونُواْ صَٰلِحِينَ فَإِنَّهُۥ كَانَ لِلۡأَوَّٰبِينَ غَفُورٗا ﴿٢٥﴾

23 - 37 నీ ప్రభువు ఇలా తీర్మానం చేసివేశాడు[25]:

1) మీరు ఆయన ఒక్కడినే తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు.[26]

2) తల్లిదండ్రుల ఎడల సద్వర్తనతో మెలగండి. మీ వద్ద వారిలో ఏ ఒక్కరు లేదా ఉభయులూ వృద్ధులయి ఉంటున్నట్లయితే వారిని 'అబ్బ' అని కూడా అనకండి, వారిని చీదరించుకుంటూ బదులు పలకకండి, ఎంతో గౌరవంతో వారిని పలకరించండి, వారి సమక్షంలో మృదువుగా, కరుణతో, అణుకువ, వినమ్రతలతో మసలుకోండి; ఇలా ప్రార్థించండి, "ప్రభూ, వీరిని కటాక్షించు, వారు నా చిన్నతనంలో నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పెంచి పోషించినట్లే నువ్వూ వారి పట్ల వ్యవహరించు." మీ ప్రభువు బాగా ఎరుగు మీ అంతర్యాలలో ఉన్నదేమిటో. మీరు సద్వర్తనులయి మసలుకుంటే, తమ అపరాధాలను తెలుసుకుని దాస్య వైఖరి వైపునకు మరలేవారినందరినీ ఆయన మన్నించేవాడే.[27]

24. దీనికి మరో అనువాదం, అల్లాహ్‌తోపాటు మరో దైవాన్ని కల్పించుకోరాదు, లేదా మరొకరిని దైవంగా నిర్ణయించుకోరాదు అన్నది కూడా సాధ్యమే.

25. ఇక్కడ ముఖ్యమయిన కొన్ని మౌలిక సూత్రాలు తెలుపబడుతున్నాయి. వీటి ఆధారంగానే ఇస్లామ్, సమస్త మానవ జీవితపు కట్టడాన్ని నిర్మించగోరుతోంది. ఇది ఒక విధంగా ప్రవక్తశ్రీ(స) సందేశానికి ప్రణాళిక వంటిది. దీన్ని మక్కా కాలపు అంతం లోనూ, రానున్న మదనీ కాలపు ప్రారంభంలోనూ అందజేయడం జరిగింది. దీని ద్వారా ప్రపంచానికి ఆ కొత్త ఇస్లామీయ సమాజం, ఇస్లామీయ రాజ్యం పునాదులు ఏ సైద్ధాంతిక, నైతిక, నాగరిక, ఆర్థిక, న్యాయసూత్రాల ఆధారంగా ఏర్పరచబడనున్నాయో ఎరుకపరచడం జరిగింది. ఈ సందర్భంలో అన్‌ఆమ్ సూరా 19వ రుకూ, దాని పాదసూచికల్ని కూడా ఒకసారి పరిశీలించడం మంచిది.

26. దీని భావం, అల్లాహ్‌ను తప్ప ఇతరులెవ్వరినీ పూజించరాదు, ఉపాసించరాదు అన్నది మాత్రమే కాదు, దాస్యం, సేవ, ఎదురు లేని విధేయత కూడా ఆయన ఎడలనే పాటించాలి. ఆయన ఆజ్ఞనే ఆజ్ఞగా, ఆయన చట్టాన్నే చట్టంగా అంగీకరించాలి. ఆయన తప్ప మరెవరి ప్రభుసత్తాను స్వీకరించరాదు. ఇది కేవలం ఒక మతపరమయిన విశ్వాసం, కేవలం వ్యక్తిగత వైఖరికి సంబంధించిన ఆదేశం మాత్రమే కాదు, ఇది సంపూర్ణమయిన నైతిక, నాగరిక, రాజకీయ వ్యవస్థకు పునాదిరాయి వంటిది. ఆ వ్యవస్థను ప్రవక్త మహనీయులు (స) మదీనా పవిత్ర నగరికి వెళ్ళిన తరువాత క్రియా రూపంలో నెలకొలిపారు. దాని మౌలిక సిద్ధాంతం, పరమోన్నత ప్రభువు అల్లాహ్ మాత్రమే దేశానికి స్వామి, పాలకుడు; ఆయన షరీఅత్ మాత్రమే దేశానికి శాసనాంగం అన్నది.

27. అల్లాహ్ తరువాత మానవుల్లో అందరికన్నా ముందుండే తొలి హక్కు, తల్లిదండ్రులదన్న విషయాన్ని ఈ ఆయత్‌లో తెలుపడం జరిగింది. సంతానం, తల్లిదండ్రుల ఎడల విధేయులయి, సేవాపరాయణులయి, అణకువ, మర్యాదలెరిగినవారయి

وَاٰتِ ذَا الۡقُرۡبٰى حَقَّهٗ وَالۡمِسۡكِيۡنَ وَابۡنَ السَّبِيۡلِ وَلَا تُبَذِّرۡ تَبۡذِيۡرًا ﴿۲۶﴾

اِنَّ الۡمُبَذِّرِيۡنَ كَانُوۡۤا اِخۡوَانَ الشَّيٰطِيۡنِ ؕ وَكَانَ الشَّيۡطٰنُ لِرَبِّهٖ كَفُوۡرًا ﴿۲۷﴾ وَاِمَّا

تُعۡرِضَنَّ عَنۡهُمُ ابۡتِغَآءَ رَحۡمَةٍ مِّنۡ رَّبِّكَ تَرۡجُوۡهَا فَقُلۡ لَّهُمۡ قَوۡلًا مَّيۡسُوۡرًا ﴿۲۸﴾

3) బంధువులకు వారి హక్కును చెల్లించు, బీదవానికీ, బాటసారికీ అతని హక్కును ఇవ్వు.

4) వ్యర్థమయిన ఖర్చులు చేయకు. వ్యర్థంగా ఖర్చుపెట్టేవారు షైతాన్ సోదరులు, మరి షైతానేమో తన ప్రభువు పట్ల కృతఘ్నుడు.

5) నీవు ఆశిస్తున్న అల్లాహ్ కారుణ్యాన్ని ఇంకా నీవు అన్వేషిస్తూనే ఉన్నట్లయితే, ఆ కారణంగా నీవు వారిని (అంటే అగత్యపరులయిన బంధువులు, బీదవారు, బాటసారుల్ని) దాటవేయదలిస్తే వారి ఎదుట మృదువుగా సమాధానం పలుకు.[28]

మెలగాలి. సమాజంలో ఏర్పడే సామూహిక నైతికత, సంతానానికి తల్లిదండ్రుల అవసరం లేకుండా చేసేదిగా కాక, సంతానం తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలిపే వారుగా, వారి పట్ల గౌరవాదరణలు కనబరచేవారుగా చేసేదయి ఉండాలి. సంతానం బాల్యదశలో ఉండగా తల్లిదండ్రులు వీరిని పోషించి, వీరి లాలన, ఆలన, పాలనలను భరించినట్లే తల్లిదండ్రులు వృద్ధాప్యానికి చేరినప్పుడు వారికి సేవ చేసేవారుగా ఆ సామూహిక వ్యవస్థ సంతానాన్ని మలచగలగాలి. ఈ ఆయత్ కూడా కేవలం నైతిక సిఫారసు (Recommondatory) కాదు. దీని ఆధారంగానే తరువాత షరీఅత్ రీత్యా తల్లిదండ్రుల హక్కులు, అధికారాలు నిర్ణయమయ్యాయి. వీటి వివరాలు మనకు హదీసు, ఫిక్హ్ గ్రంథాల్లో దొరుకుతాయి. ఇస్లామీయ సమాజం మానసిక, నైతిక శిక్షణల్లోనూ, ముస్లిముల సాంస్కృతిక మర్యాదల్లోనూ తల్లిదండ్రుల ఆదరణ, విధేయత, వారి హక్కుల పరిరక్షణల్ని ఒక ప్రముఖ అంశంగా చేర్చడం జరిగింది. ఈ విషయాలు ఎల్లకాలాలకు చిరస్థాయిగా ఒక సూత్రాన్ని రూపొందించాయి. దాని ప్రకారం, ఇస్లామీయ రాజ్యంలో రూపొందే దాని చట్టాలు, పరిపాలనా నియమాలు, విద్యా విధానం ద్వారా కుటుంబ వ్యవస్థను పటిష్ఠవంతం, సురక్షితం చేసే ప్రయత్నం చేసేదయి ఉండాలే తప్ప అది దాన్ని బలహీనపరిచేది కారాదు.

28. ఈ మూడు అధికరణల ఉద్దేశ్యం, మనిషి తన సంపాదనను, తన సంపదను కేవలం తన కోసం మాత్రమే ప్రత్యేకించుకోరాదు. దాన్ని తన అవసరాలు సంతులితంగా పూర్తి చేసుకునేందుకు వినియోగించుకున్న తరువాత తన బంధువులు, పొరుగు వారు, అగత్యపరుల హక్కులను నెరవేర్చేందుకు కూడా వినియోగించాలి. సమాజంలో సహకారం, సహానుభూతి, హక్కుల గుర్తింపు, హక్కుల చేరవేత సామూహిక జీవితానికి జీవనాడిలా కొనసాగాలి. ప్రతి బంధువు మరో బంధువును ఆదుకోవాలి. కలిగిన ప్రతి వ్యక్తి తన చేరువలోని ప్రతి అగత్యపరునికి సహాయపడాలి. బాటసారి ఎవరయినా ఏ జనవాసంలోకి వెళ్ళినా తాను ఆతిథేయుల మధ్య ఉన్నట్లు గుర్తించగలగాలి. సమాజంలో హక్కు భావన సువిస్తృతం, సువిశాలమయి ఉండాలి. ప్రతి వ్యక్తి తానున్న సమాజంలోని వ్యక్తులందరి హక్కు తనపైనే, తన ధనంపైనే ఉన్నట్లుగా భావించాలి. అతను సమాజంలో ప్రజల హక్కును నెరవేరుస్తున్నానన్న భావనతో వారి సేవ చేయాలి, ఏదో ఉపకార భారం వారిపైన వేస్తున్న భావంతో కాదు. ఒకరికి సేవ చేసే శక్తి తనకు లేకపోతే వారిని క్షమాభిక్ష అర్థించాలి, తనకు దైవానుగ్రహం కలగాలని ప్రార్థించాలి, తద్వారా తనకు దైవదాసుల సేవ చేసే యోగ్యత ప్రాప్తమవ్వాలని కోరుకోవాలి.

ఇస్లామీయ ప్రణాలిలోని ఈ అధికరణలు కూడా కేవలం వ్యక్తిగత నైతిక బోధనలు కావు, ఆ తరువాత మదీనా పవిత్ర నగరిలో ఏర్పడిన సమాజంలోనూ, రాజ్యంలోనూ వీటి ఆధారంగానే

وَلَا تَجۡعَلۡ يَدَكَ مَغۡلُولَةً إِلَىٰ عُنُقِكَ وَلَا تَبۡسُطۡهَا كُلَّ ٱلۡبَسۡطِ فَتَقۡعُدَ مَلُومًا
مَّحۡسُورًا ﴿٢٩﴾ إِنَّ رَبَّكَ يَبۡسُطُ ٱلرِّزۡقَ لِمَن يَشَآءُ وَيَقۡدِرُۚ إِنَّهُۥ كَانَ بِعِبَادِهِۦ خَبِيرًۢا بَصِيرًا ﴿٣٠﴾ ع ٣

6) చేతిని నీవు మెడకు కట్టుకోనూ వద్దు, దాన్ని పూర్తిగా వదలివెయ్యనూ వద్దు, అలా చేసి దూషితుడవయి, అశక్తుడవయి ఉండిపోనూ వద్దు.[29] నీ ప్రభువు తాను కోరిన వారికి తన ఉపాధి ప్రదానాన్ని వికసింపజేస్తాడు, తాను కోరిన వారికి కుదింపజేస్తాడు. ఆయన తన దాసుల స్థితిగతులు బాగా తెలిసినవాడు, వారిని గమనిస్తూనే ఉన్నవాడు.[30] ع3

విధ్యుక్తమయిన దానధర్మాలు, అదనపు దాన ధర్మాలకు సంబంధించిన ఆదేశాలివ్వబడ్డాయి. వీలునామా, వారసత్వం, వక్ఫ్ (ధర్మమార్గంలో అంకితం చేయబడిన ఆస్తికి సంబంధించిన) విధానాలు నిర్ణయించబడ్డాయి; అనాథల హక్కుల పరిరక్షణకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రతి జనవాసంలోనూ బాటసారికి కనీసం మూడు రోజుల పాటు ఆతిథ్యం ఇచ్చే హక్కును నిర్ధారించడం జరిగింది. దీనితోపాటు సమాజంలో నైతిక వ్యవస్థను రూపొందించిన ఆచరణాత్మక తీరు వల్ల సామూహిక వాతావరణ మంతటా అనుగ్రహశీలం, సానుభూతి, సహకారం ప్రాణమయి ప్రవహించాయి. క్రమేణ జనులు తమకు తామయి నియమాను సారం చట్టపరమయిన హక్కులు నెరవేర్చడంతోపాటు చట్టం ద్వారా కోరడమూ, ఇప్పించడమూ సాధ్యపడని నైతిక హక్కుల్ని సయితం అర్థం చేసుకున్నారు, వాటినీ నెరవేర్చేందుకు ఉద్యుక్తు లవసాగారు.

29. చెయ్యి కట్టుకోవడం అనేది ఒక అలంకారం, పిసినారితనం అని భావం. చేతులు వదలి వెయ్యడమంటే దుబారా ఖర్చు చేయడమని భావం. 4వ అధికరణతోపాటు 6వ అధికరణను కలిపి చదివినట్లయితే, జనుల్లో సంతులనం అలవడాలి, వారు పిసినారులయి అటు సంపద భ్రమణాన్నీ ఆపరాదు, దుబారా ఖర్చులు చేసి ఇటు తమ ఆర్థిక స్థోమతనూ భంగపరచుకోరాదు. దీనికి భిన్నంగా వారిలో సంతులనానికి సంబంధించిన సరయిన స్పృహ జనించాలి. తద్వారా వారు అవసరమయిన ఖర్చునూ ఆపరాదు, అనవసరపు ఖర్చుల చెడుగుకూ లోనవరాదు. డాబుసరికి పోయి, ప్రదర్శనాబుద్ధితో చేసే ఖర్చులు, భోగవిలాసాలకు, పాపకార్యాలకు, అత్యాచారాలకు పెట్టే ఖర్చులు, ఇంకా మానవుని నిజ అవసరాలకు, ప్రయోజనకరమయిన పనులకు కాక చెడు మార్గాల్లో ధనాన్ని ధారపోసే సమస్త విధాల ఖర్చులు వాస్తవానికి దేవుని వరప్రసాదం పట్ల అగౌరవం, అమర్యాద, తిరస్కారం, కృతఘ్నతను ప్రదర్శించే ఖర్చులు. ఇలా తమ ధనాన్ని ఖర్చుపెట్టేవారు షైతాన్ సోదరులే!

ఈ అధికరణలు కూడా కేవలం నైతిక బోధనలు, వ్యక్తిగత నిర్దేశాల వరకు పరిమితం కావు. ఇవి స్పష్టంగా సంకేతం ఇస్తున్నాయి. సమాజంలో నైతిక శిక్షణ ద్వారా, సామూహిక వత్తిడి ద్వారా, చట్టబద్ధత ద్వారా ధనాన్ని దుబారా ఖర్చు చేయకుండా నిరోధించడం ఒక సత్సమాజం బాధ్యత. తదనుగుణంగానే, ఆ తరువాత మదీనా పవిత్ర నగరిలో ఏర్పడిన రాజ్యంలో ఈ రెండు అధికరణల ఉద్దేశ్యాన్ని సరిగ్గా అన్వయింపజేయడానికి వివిధ క్రియాత్మక విధానాలు అవలంబించడం జరిగింది. ఒక వైపున వృధా ఖర్చును, భోగవిలాసాల అనేక రూపాలను చట్టం రీత్యా నిషేధించడం జరిగింది. రెండవ వైపున పరోక్షంగా చట్టపరమయిన ఉపాయాల ద్వారా దుబారా ఖర్చును ఆపడం జరిగింది. మూడవ వైపున సామాజిక సంస్కరణ ద్వారా దుబారా ఖర్చులు జరిగే అనేక ఆచారాలను అంతమొందించడం జరిగింది. పైగా పరిపాలనా పరమయిన ఆదేశాల ద్వారా వృధా ఖర్చుల ప్రస్ఫుట రూపాలను నిరోధించే అధికారాలు ప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. ఇదే విధంగా జకాత్ తదితర దానధర్మాల ఆదేశాల ద్వారా పిసినారితనాన్నీ త్రుంచివేయడం జరిగింది. జనం సిరులు కూడబెట్టి ధన భ్రమణాన్ని ఆపివేయగల అవకాశాలు మిగలకుండా చూడటం జరిగింది. ఈ చర్యలతోపాటు సమాజంలో సర్వసాధారణ ప్రజాభిప్రాయాన్ని సృజించి దాతృత్వానికీ వృధా ఖర్చుకీగల వ్యత్యాసాన్ని గుర్తించేలా, పిసినారితనం, సంతులనాల మధ్య విచక్షణ చూపగలిగేలా చేయడం జరిగింది. ఈ సామాన్య

وَلَا تَقۡتُلُوٓاْ أَوۡلَٰدَكُمۡ خَشۡيَةَ إِمۡلَٰقٖۖ نَّحۡنُ نَرۡزُقُهُمۡ وَإِيَّاكُمۡۚ إِنَّ قَتۡلَهُمۡ
كَانَ خِطۡـًٔا كَبِيرٗا ٣١ وَلَا تَقۡرَبُواْ ٱلزِّنَىٰٓۖ إِنَّهُۥ كَانَ فَٰحِشَةٗ وَسَآءَ سَبِيلٗا ٣٢

7) మీ సంతానాన్ని బీదరికం భయంచేత సంహరించకండి; మేము వారికీ జీవన భృతినిస్తాము మీకున్నూ ఇస్తాము. వాస్తవానికి వారి హత్య ఒక మహాపాపం.[31]

8) వ్యభిచారం దరిదాపులా తచ్చాడకండి. అది మహాదుశ్చేష్ట, మరెంతో చెడ్డ దారి.[32]

ప్రజాభిప్రాయం వల్ల పిసినారులు అప్రతిష్ఠపాలయ్యారు. సంతులనాన్ని పాటించేవారు గౌరవించబడ్డారు. వృధాఖర్చు చేసే వారిని అధిక్షేపించడం జరిగింది. దాతృగుణం గలవారిని సమాజ నవనీతంగా పరిగణించడం జరిగింది. ఆనాటి మానసిక, నైతిక శిక్షణ ప్రభావం నేటి వరకూ ముస్లిమ్ సమాజంలో కానవస్తుంది. ముస్లిములు ఎక్కడున్నా పిసినారుల్ని, ధనం కూడబెట్టే వారిని హేయంగానే చూస్తారు. దాతృగుణంగలవారు వారి దృష్టిలో నేటికీ గౌరవనీయులుగా, ఆదరణీయులుగానే పరిగణించబడతారు.

30. అంటే భావం, పరమ ప్రభువు అల్లాహ్ తన దాసుల మధ్య జీవనోపాధిని అనుగ్రహించడంలో చూపిన తారతమ్యంలోని ఔచితీవిజ్ఞతను మనిషి అర్థం చేసుకోలేడు. అందువల్ల సహజంగా ఏర్పడిన జీవనోపాధి పంపిణీ వ్యవస్థలో మనిషి తన కృత్రిమ ప్రయత్నాల ద్వారా జోక్యం చేసుకోరాదు. సహజమయిన అసమానతల్ని కృత్రిమ సమానతలుగా మార్చడం లేదా ఆ అసమానతల్ని సహజమయిన పరిధులకన్నా పెంచి అన్యాయపు సరిహద్దుల వరకు చేర్చడం రెండూ సమంగా తప్పయినవి. ఒక సరయిన ఆర్థిక వ్యవస్థ అంటే అది, దైవం నియమించిన ఉపాధి పంపిణీ విధానానికి చేరువయినదే కాగలదు.

ఈ వాక్యంలో ఒక ప్రకృతి ధర్మాన్ని నిర్దేశించడం జరిగింది. దీని కారణంగా ఉపాధి, ఉపాధి సాధనాల మధ్య వ్యత్యాసం, తారతమ్యాలు ఉండటమే ఒక చెడుగు అనే భావం అందులో దారి చేసుకోలేకపోయింది; ఈ తారతమ్యాలను నిర్మూ లించి ఒక వర్గరహిత సమసమాజం రూపొందించడం ఏ స్థాయిలోనయినా అవశ్యమయిన లక్ష్యం అనే భావానికీ చోటులేక పోయింది. దీనికి భిన్నంగా మదీనా పవిత్ర నగరిలో మానవ నాగరికతను సదాచారపు పునాదులపైన నెలకొలపడానికి అవలంబించిన మార్గం భిన్నమయింది. మానవుల మధ్య దైవం నియమించిన ప్రకృతిసిద్ధమయిన తారతమ్యాలను వాటి సహజమయిన స్థితిలోనే ఉండనివ్వడం, పైన ఇవ్వబడిన ఆదేశానుసారం, సమాజంలో నైతికతను, నడవడిని ఆచరణా నియమాలను సంస్కరించడం జరిగింది. తద్వారా ఆర్థికతలోని ఈ వ్యత్యాసం, తారతమ్యం ఏ విధమయిన దౌర్జన్యానికీ, అన్యాయానికీ కారణభూతం కాకుండా ఉండేలా, పైగా అది అసంఖ్యాకమయిన ఆధ్యాత్మిక, నైతిక, నాగరిక ప్రయోజనాలకు, శుభాలకు మార్గం అయ్యేలా చూడటమూ జరిగింది. విశ్వకర్త తన దాసులయిన మానవుల మధ్య ఈ వ్యత్యాసాలను, తారతమ్యాలను పెట్టడానికి అసలు కారణం ఈ ప్రయోజనాల సాధనే.

31. ప్రాచీన కాలం నుండి నేటి వరకు విభిన్న కాలాల్లో జనన నిరోధన ఉద్యమం ఏ ఆర్థిక భూమికల ఆధారంగా ఏర్పడుతూ వచ్చిందో ఈ ఆయత్ వాటిని సమూలంగా విధ్వంసం చేసివేస్తుంది. బీదరికపు భయం ప్రాచీన కాలంలో శిశుహత్యలు, గర్భస్రావానికి మూల ప్రేరణగా ఉండేది. నేడు అది మూడవ ఉపాయానికి అంటే గర్భనిరోధన వైపునకు ప్రపంచాన్ని నెట్టుతోంది. కాని ఇస్లామీయ కార్యప్రణాలిలోని ఈ అధికరణ తద్భిన్నమయిన విషయాన్ని చెబుతుంది. మానవుడు తినేవారిని తగ్గించే విధ్వంసక ప్రయత్నాలను మానుకుని అల్లాహ్ చేసిన ప్రకృతి సిద్ధాంతాల కనుగుణంగా ఉపాధిలో పెరుగుదల జరిగే నిర్మాణాత్మక కృషిలో తన శక్తిసామర్థ్యాలనూ వినియోగించాలని అది అతన్ని నిర్దేశిస్తుంది. ఈ అధికరణ రీత్యా మానవుడు చేసే పెద్ద పెద్ద తప్పుల్లో ఒకటి, అతను ఆర్థిక వనరుల కొరత భయంతో మాటిమాటికీ సంతానం పెరుగుదల క్రమాన్ని ఆపివేయాలని సమాయత్తమవడం. ఈ ఆయత్ మానవుణ్ణి హెచ్చరిస్తుంది, ఉపాధికల్పన ఏర్పాట్లు నీ చేతుల్లో లేవు, నిన్ను భువిలో పుట్టించి నివసింపజేసిన దైవం చేతుల్లో ఉన్నాయి. ఆయన పూర్వం

وَلَا تَقۡتُلُوا النَّفۡسَ الَّتِيۡ حَرَّمَ اللّٰهُ اِلَّا بِالۡحَقِّ ؕ وَمَنۡ قُتِلَ مَظۡلُوۡمًا فَقَدۡ جَعَلۡنَا لِوَلِيِّهٖ سُلۡطٰنًا فَلَا يُسۡرِفۡ فِّى الۡقَتۡلِ ؕ اِنَّهٗ كَانَ مَنۡصُوۡرًا ۝

9) అల్లాహ్ నిషేధించిన ప్రాణ సంహారానికి,[33] ధర్మబద్ధంగా తప్ప,[34] పాల్పడకండి. మరే వ్యక్తి అయితే అన్యాయపరంగా హత్య చెయ్యబడ్డాడో అతని దగ్గరి బంధువుకు మేము ప్రతీకారాన్ని కోరే అధికారాన్ని ప్రసాదించాము,[35] అయితే అతను ప్రతిహత్యలో హద్దులను మీరరాదు,[36] అతనికి సహాయమూ అందజేయబడుతుంది.[37]

వచ్చిన వారికి ఉపాధి కల్పించినట్లే తరువాత వచ్చే వారికీ కల్పిస్తాడు. చరిత్ర చూపే అనుభవం కూడా ఇదే - ప్రపంచంలోని విభిన్న దేశాలలో తినే జనాభా పెరిగిన కొద్దీ అంతగానే, పలుమార్లు అంతకన్నా ఎన్నో రెట్లు అధికంగానే ఆర్థిక వనరులు విస్తృతమయిపోయాయి. అందువల్ల దేవుని సృష్టిపరమయిన ఏర్పాట్లలో మానవుడు అనవసరంగా కల్పించు కోవడం అవివేకం తప్ప మరేమీ కాదు.

ఈ బోధన కారణంగానే ఖుర్ఆన్ అవతరణ కాలం నుండి నేటివరకు, ఏ కాలంలోనూ ముస్లిముల్లో 'సంతాన సంహారం' భావన సర్వసాధారణంగా దారిచేసుకోలేకపోయింది.

32. "వ్యభిచారం దరిదాపులా తచ్చాడకండి" అనే ఈ ఆదేశానికి సంబోధితులు వ్యక్తులూ అవుతారు, మొత్తానికి సమాజం యావత్తు కూడా అవుతుంది. వ్యక్తులకు ఈ ఆదేశంలోని ఉద్దేశ్యం, వారు కేవలం వ్యభిచార క్రియలకు దూరంగా మెలగటమే కాదు, వ్యభిచారానికి తొలి అడుగుల్లాంటి చర్యలకు, దాని దారి వైపునకు తీసుకువెళ్ళే ప్రారంభ ప్రేరణలకు కూడా దూరంగా ఉండాలన్నది. సమాజం మాటకు వస్తే ఈ ఆదేశం రీత్యా అది సామూహిక జీవితంలో వ్యభిచారం, వ్యభిచార ప్రేరకాలు, వ్యభిచార కారణాలను నిరోధించాలి. దీనికి చట్టం ద్వారా, బోధన, శిక్షణల ద్వారా, సామూహిక వాతావరణ సంస్కరణల ద్వారా, సామాజిక జీవితాన్ని సముచిత రీతిలో మలచడం ద్వారా ఇంకా ఇతర ప్రభావశీలమయిన మార్గాలన్నింటి ద్వారా దీన్ని సాధించాలి.

ఈ అధికరణ చివరికి ఇస్లామీయ జీవన వ్యవస్థకు చెందిన ఒక విస్తృత విభాగానికి ఆధారభూతమయింది. దీని ఉద్దేశ్యానుసారం వ్యభిచారాన్నీ, వ్యభిచార నేరారోపణను శిక్షార్హమయిన నేరాలుగా పరిగణించబడింది. పరదా ఆదేశాలు ఇవ్వబడ్డాయి. నీతిబాహ్యమయిన విషయాల ప్రచారాన్ని గట్టిగా నిషేధించడం జరిగింది. సారాయి, సంగీత, నృత్య, చిత్రకళల్లాంటి (ఇవి వ్యభిచారానికి బంధుగణం) వాటిపైన ప్రతిబంధాలు విధించబడ్డాయి. నికాహ్ (వివాహం) సులభతరం అయి, వ్యభిచారానికి దోహదపడగల సామాజిక కారణాల నిర్మూలన జరిగేటటువంటి దాంపత్య విధానపు చట్టం చేయడం జరిగింది.

33. 'ప్రాణ సంహారం' అంటే ఇతర మానవుని హత్య మాత్రమే కాదు, స్వయంగా తనను తాను హతమార్చుకోవడం (ఆత్మహత్య) కూడా ఇందులో చేరి ఉంది. ఎందువల్లనంటే ప్రాణాన్ని అల్లాహ్ పవిత్రమయింది, (హానికి) నిషిద్ధమయిందిగా నిర్ణయించాడు. దీని నిర్వచనంలో ఇతర ప్రాణాల మాదిరిగానే మానవుని స్వంత ప్రాణమూ వస్తుంది. కనుక, మానవ హత్య ఎంత పెద్ద నేరమో ఎంత పెద్ద పాపమో, ఆత్మహత్య కూడా అంతే పెద్ద నేరం, పాపమున్నూ. మనిషి లోనయి ఉన్న పెద్ద పెద్ద అపార్థాలలో ఒకటి, అతను తన ప్రాణానికి తానే స్వామి అని, తన స్వంత మయిన ఈ పదార్థాన్ని తన స్వంత నిర్ణయంతో అంతమొందిం చేందుకు తనకు అధికారం గలదని భావిస్తాడు. వాస్తవానికి ఈ ప్రాణం అల్లాహ్ స్వంతం. దాన్ని అంతమొందించడం అలా ఉంచి దాన్ని అనుచితంగా వినియోగించడానికీ మనకు హక్కు లేదు. ఈ ప్రపంచ పరీక్షా స్థలంలో అల్లాహ్ మనల్ని ఏ విధంగా పరీక్షించినా ఆ విధంగానే మనం చివరి ఘడియ వరకు పరీక్షలో పాల్గొంటూ ఉండాలి. పరీక్షా పరిస్థితులు బాగున్నా, బాగా లేకపోయినా సరే. దైవం ప్రసాదించిన సమయాన్ని కావాలని ముగించి, పరీక్షాస్థలం నుండి పారిపోయేందుకు ప్రయత్నించడమే తప్పు. పైగా ఈ పలాయనం కూడా దైవం స్పష్టంగా నిషేధించిన ఒక మహాపరాధం ద్వారా జరగడం మరీ పెద్ద తప్పు. ఆత్మ

وَلَا تَقْرَبُوْا مَالَ الْيَتِيْمِ اِلَّا بِالَّتِيْ هِيَ اَحْسَنُ حَتّٰى يَبْلُغَ اَشُدَّهٗ ۪
وَ اَوْفُوْا بِالْعَهْدِ ۚ اِنَّ الْعَهْدَ كَانَ مَسْـُٔوْلًا ﴿۳۴﴾ وَاَوْفُوا الْكَيْلَ اِذَا
كِلْتُمْ وَزِنُوْا بِالْقِسْطَاسِ الْمُسْتَقِيْمِ ۭ ذٰلِكَ خَيْرٌ وَّ اَحْسَنُ تَاْوِيْلًا ﴿۳۵﴾

10) అనాథల సొత్తు దరిదాపులకూ వెళ్ళకండి, కాని ఉత్తమమయిన రీతిలోనయితే సరే – వారు తమ ప్రౌఢవయసుకు చేరుకునేంత వరకు (దాన్ని కాపాడండి).[38]

11) వాగ్దానాన్ని నిక్కచ్చిగా పాటించండి, నిశ్చయంగా వాగ్దానం గురించి సమాధానం ఇవ్వవలసి ఉంటుంది.[39]

12) కొలమానంతో ఇచ్చేటప్పుడు పూర్తిగా నింపి ఇవ్వండి, తూచేటప్పుడు సక్రమమయిన తక్కెడతో తూయండి.[40] ఇది ఉత్తమ పద్ధతి, పరిణామ ఫలం రీత్యా కూడా ఇదే ఉత్కృష్టమయినది.[41]

హత్యకు మరో భావం ఏమిటంటే, మనిషి ప్రపంచంలో ఎదురయ్యే చిన్న చిన్న కష్టాలను, పరాభవాలను, అవమానాలను తప్పించుకుని మరో మహాదౌష్ట్యం, శాశ్వత కష్టం, అనంత పరాభవం వైపునకు పరుగెడుతున్నాడన్న మాట.

34. ఆ తరువాత ఇస్లామీయ శాసనాంగం (షరీఅత్)లో ధర్మ బద్ధమయిన ప్రాణహానిని కేవలం అయిదు కారణాలకు పరిమితం చేసివేయడం జరిగింది: ఒకటి, కావాలని హత్యచేసిన అపరాధికి మరణశిక్ష; రెండు, సత్య ధర్మ మార్గంలో ప్రతిఘటన కల్పించే వారితో యుద్ధం; మూడు, ఇస్లామీయ ప్రభుత్వ వ్యవస్థను పడగొట్టే ప్రయత్నం చేసే వారికి శిక్ష; నాలుగు, వివాహిత స్త్రీ లేక పురుషుడు వ్యభిచారానికి పాల్పడితే శిక్ష; అయిదు, ధర్మభ్రష్టతకు శిక్ష. కేవలం ఈ అయిదు కారణాల వల్లనే మానవ ప్రాణ పవిత్రతను ఎత్తివేయడం, ప్రాణం తీయడం ధర్మసమ్మతమయిపోతుంది.

35. మూలంలోని పదాలకు శాబ్దిక అనువాదం, 'అతని వారసునికి మేము అధికారాన్ని ప్రసాదించాము' అన్నది. మూలంలోని పదం 'సుల్తాన్' లేదా అధికారం అంటే ఇక్కడ, కారణం, వాదన అని ఉద్దేశ్యం, దీని ఆధారంగానే అతడు హత్యకు బదులు హత్యను కోరగలుగుతాడు. దీని ఆధారంగా ఇస్లామీయ చట్టంలో ఒక సూత్రం గ్రహించబడింది. దాని ప్రకారం, హత్య కేసులో అసలు దావేదారు ప్రభుత్వం కాదు హతుని వారసులు; హంతకుణ్ణి క్షమించడానికి, మరణశిక్షకు బదులు హత్యా పరిహారం స్వీకరించడానికీ సమ్మతించే అధికారం వారసులకే ఉంది.

36. ప్రాణం తీయడంలో హద్దులు మీరడం అంటే విభిన్న రూపాలు సాధ్యం. అవన్నీ నిషిద్ధమే, ఉదాహరణకు, ప్రతీకారోద్వేగంలో అపరాధికే కాక ఇతరుల్నీ సంహరించడం, లేదా అపరాధిని యాతనలకు గురిచేసి చంపడం, లేదా చంపిన తరువాత అతని శవం మీద ఆగ్రహం వెళ్ళగ్రక్కడం, లేదా హత్యా పరిహారం తీసుకున్న తరువాత కూడా హంతకుణ్ణి చంపడం మొదలయినవి.

37. అప్పటి వరకు ఇస్లామీయ ప్రభుత్వం స్థాపించబడలేదు గనక అతనికి సహాయపడే వారెవరో వివరించబడలేదు. ఆ తరువాత ఇస్లామీయ ప్రభుత్వం ఏర్పడిన పిదప, అతనికి సహాయపడటం అతని తెగ లేదా అతని ఒడంబడికదారుల బాధ్యత కాదు, ఇస్లామీయ ప్రభుత్వం, దాని న్యాయవ్యవస్థ బాధ్యత అని నిర్ణయించబడింది. ఏ వ్యక్తికయినా లేదా వర్గానికయినా తామయి స్వయంగా హత్యకు ప్రతీకారం తీర్చుకునే అధికారం లేదు. ఈ బాధ్యత ఇస్లామీయ ప్రభుత్వానిది, అందువల్ల న్యాయం పొందడానికి వారు దాని సహాయమర్థించాలి.

38. ఇది కూడా కేవలం ఒక నైతిక నిర్దేశన మటుకే కాదు. ఆ తరువాత ఇస్లామీయ రాజ్య స్థాపన జరిగినప్పుడు అనాథల హక్కుల పరిరక్షణకుగాను పరిపాలనాపరమయిన, శాసనపర

وَلَا تَقۡفُ مَا لَيۡسَ لَكَ بِهِۦ عِلۡمٌۚ إِنَّ ٱلسَّمۡعَ وَٱلۡبَصَرَ وَٱلۡفُؤَادَ كُلُّ أُوْلَٰٓئِكَ كَانَ عَنۡهُ
مَسۡـُٔولٗا ٣٦ وَلَا تَمۡشِ فِي ٱلۡأَرۡضِ مَرَحًاۖ إِنَّكَ لَن تَخۡرِقَ ٱلۡأَرۡضَ وَلَن تَبۡلُغَ ٱلۡجِبَالَ طُولٗا ٣٧

13) నీకు ఎరుకలేని ఏ విషయాన్ని గురించీ వెంటబడి వెదకకు. నిస్సందేహంగా కళ్ళు, చెవులు, మనసు– అన్నింటి విషయంలోనూ సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది.[42]

14) నేలపైన నిక్కుతూ నడవకు, నీవు నేలనూ చీల్చలేవు, కొండల ఎత్తులకూ ఎదగలేవు.[43]

మయిన, ఉభయవిధాల పద్ధతులూ అవలంబించబడ్డాయి. వీటి వివరాలు మనకు హదీసు, ఫిక్‌హ్ గ్రంథాల్లో దొరుకుతాయి. దీని ద్వారానే విస్తృతమయిన ఒక సూత్రాన్నీ పరిగ్రహించడం జరిగింది. దీని రీత్యా, ఇస్లామీయ రాజ్యపౌరుల్లో తమ ప్రయోజనాలను కాపాడుకోలేనివారి ప్రయోజనాలను రాజ్యమే పరిరక్షించాలి. ప్రవక్త మహనీయుల (స) ప్రవచనం, "ఏ సంరక్షకుడూ లేని ప్రతి వ్యక్తికి నేనే సంరక్షకుణ్ణి" అన్నది ఈ విషయాన్నే సూచిస్తోంది. ఇది ఇస్లామీయ శాసనాంగంలో ఒక విస్తృత అధ్యాయానికి పునాది వంటిది.

39. ఇది కూడా వ్యక్తిగత నైతిక నియమావళిలోని ఒక అధికరణ మాత్రమే కాదు, ఇస్లామీయ రాజ్య స్థాపన జరిగినప్పుడు దీన్నే జాతి మొత్తానికి దేశీయాంగ, విదేశాంగ రాజకీయాలకు పునాదిరాయిగా నిర్ణయించడం జరిగింది.

40. ఈ బోధన కూడా వ్యక్తుల పరస్పర వ్యవహారాల వరకు పరిమితం కాదు. ఇస్లామీయ రాజ్య స్థాపన తరువాత దీన్ని ప్రభుత్వ బాధ్యతల్లో ఒకటిగా పరిగణించడం జరిగింది. వాణిజ్య వీధుల్లో, మార్కెట్టుల్లో తూనికల్నీ, కొలతల్ని పర్యవేక్షించి వాటిలో జరిగే మోసాన్ని శక్తితో నిరోధించడం ప్రభుత్వ బాధ్యతగా నిర్ణయమయింది. దీని ద్వారానే, వ్యాపార, వాణిజ్యాల ఆర్థిక లావాదేవీలలో అన్ని విధాల వంచనను, హక్కులు కాజేయడాన్ని నిర్మూలించడం ప్రభుత్వ విధుల్లో ఒకటిగా పరిగణించే సూత్రం సేకరించడం జరిగింది.

41. అంటే ప్రపంచంలోనూ, పరలోకంలోనూ అన్నమాట. ప్రపంచంలో దీని పరిణామం ఉత్తమంగా రూపొందడానికి కారణం, దీని వల్ల పరస్పర విశ్వాసం ఏర్పడుతుంది. క్రయ విక్రయదారులు ఉభయులూ ఒకరిపై నొకరు భరోసా చేస్తారు; పరిణామ ఫలంగా వ్యాపారంలో వృద్ధి వికాసాలు జరిగి, సాధారణతః అది సంపన్నత వ్యాప్తికి కారణభూతమవుతుంది. పరలోకం మాటకు వస్తే అక్కడయితే అసలు సద్ఫలపరిణామం కలగడమన్నది కేవలం దైవ విశ్వాసం, దైవభక్తి ఆధారంగానే ప్రాప్తమవుతుంది.

42. ఈ అధికరణ ఉద్దేశ్యం, జనం తమ వ్యక్తిగత, సామూహిక జీవితంలో ఊహలు, అనుమానాల ఆధారంగా కాక 'జ్ఞానం' ఆధారంగా దేన్నయినా అనుసరించాలన్నది. ఇస్లామీయ సమాజంలో ఈ ఉద్దేశాన్ని సర్వత్రా విస్తృతంగా ప్రవేశపెట్టడం జరిగింది. నైతిక నియమాల్లో, చట్టంలో, రాజకీయాల్లో, పరిపాలనా వ్యవహారాల్లో, శాస్త్రీయ పరిధుల్లో, కళారంగంలో, విద్యా వ్యవస్థలో – ప్రతి జీవన రంగంలో దీన్ని ప్రవేశపెట్టడం ద్వారా, జ్ఞానం కాక ఊహల అనుసరణ వల్ల మానవ జీవితంలో రూపుదాల్చే అసంఖ్యాకమయిన ఆలోచనాత్మక, ఆచరణాత్మక దౌష్ట్యాల నుండి కాపాడటం జరిగింది. నైతికతలో అనుమానాలకు దూరంగా మెలగాలని, ఒక వ్యక్తి లేదా వర్గం మీద నిజ నిర్ధారణ జరపకుండా ఆరోపణలు చేయరాదని నిర్దేశించడం జరిగింది. చట్టంలో కేవలం అనుమానం ఆధారంగా ఎవరికి విరుద్ధంగానూ ఎలాంటి చర్య గైకొనరాదని ఇది స్థిరస్థాయి సూత్రంగా నిర్ణయించడం జరిగింది. నేర నిర్ధారణకు చేసిన నియమంలో అనుమానం ఆధారంగా ఎవరినయినా పట్టుకోవడం, విచారణ పేరిట పీడించడం, లాకప్‌లో వేయడం పూర్తిగా ధర్మవిరుద్ధమని ప్రకటించడం జరిగింది. ఇతర జాతీయుల ఎడల అనుసరించే విధానంలో, నిర్ధారణ జరగనిదే ఎవరికి విరుద్ధంగానూ ఎలాంటి చర్య తీసుకోరాదని, కేవలం ఆశంకల కారణంగా వదంతులు వ్యాపింపజేయరాదని నీతిని నిర్దిష్ట పరచడం జరిగింది. విద్యా వ్యవస్థలోనూ కేవలం అనుమాన ప్రధానంగా, అంచనాల ఆధారంగా అంతులేని ఊహల

كُلُّ ذَٰلِكَ كَانَ سَيِّئُهُۥ عِندَ رَبِّكَ مَكۡرُوهٗا ﴿٣٨﴾ ذَٰلِكَ مِمَّآ أَوۡحَىٰٓ إِلَيۡكَ رَبُّكَ مِنَ ٱلۡحِكۡمَةِۗ
وَلَا تَجۡعَلۡ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ فَتُلۡقَىٰ فِي جَهَنَّمَ مَلُومٗا مَّدۡحُورًا ﴿٣٩﴾ أَفَأَصۡفَىٰكُمۡ
رَبُّكُم بِٱلۡبَنِينَ وَٱتَّخَذَ مِنَ ٱلۡمَلَٰٓئِكَةِ إِنَٰثًاۚ إِنَّكُمۡ لَتَقُولُونَ قَوۡلًا عَظِيمٗا ﴿٤٠﴾ ع
وَلَقَدۡ صَرَّفۡنَا فِي هَٰذَا ٱلۡقُرۡءَانِ لِيَذَّكَّرُواْۖ وَمَا يَزِيدُهُمۡ إِلَّا نُفُورٗا ﴿٤١﴾ قُل
لَّوۡ كَانَ مَعَهُۥٓ ءَالِهَةٞ كَمَا يَقُولُونَ إِذٗا لَّٱبۡتَغَوۡاْ إِلَىٰ ذِي ٱلۡعَرۡشِ سَبِيلٗا ﴿٤٢﴾

38 - 39.... ఈ విషయాలన్నింటిలోనూ ప్రతి ఒక్కదాని చెడు కోణం నీ ప్రభువు దృష్టిలో అవాంఛనీయమయినది.[44] ఇవన్నీ ఔచితీ విజ్ఞతల విషయాలు, నీ ప్రభువు నీకు వహీ ద్వారా తెలిపాడు.

...39 - 40 చూడు, అల్లాహ్‌తోపాటు మరే ఆరాధ్యుణ్ణీ కల్పించుకోకు, అలా చేసినట్లయితే నీవు నరకంలో పడవెయ్యబడతావు– దూషితుడవయి సకల శుభాలకు దూరమయి.[45] ఎంత విచిత్రమయిన విషయం, మీ ప్రభువయితే మీకు కుమారుల్ని బహూకరించాడు, మరి స్వయంగా తన కోసం దైవదూతల్ని కుమార్తెలుగా చేసుకున్నాడు?[46] పరమ అసత్యమయిన వాక్కు మీరు మీ నోటితో పలుకుతున్నారు.(ع 4)

41 - 44 మేము ఈ ఖుర్ఆన్‌లో రకరకాలుగా జనులకు బోధపరిచాము. వారు స్పృహ లోకి రావాలని, కాని వారు సత్యానికి మరింత దూరంగానే పరుగిడిపోతున్నారు. ముహమ్మద్, వీరికి చెప్పు, అల్లాహ్‌తోపాటు వీరు అంటున్నట్లు ఇతర దేవుళ్ళు కూడా ఉన్నట్లయితే వారు విశ్వపాలనా పీఠ స్వామి స్థానానికి చేరే ప్రయత్నం తప్పక చేసేవారు.[47]

ప్రాతిపదికన రూపొందిన బూటకపు శాస్త్రాలను బోధించడం సమ్మతించబడలేదు. అన్నింటినీ మించి విశ్వాసాలలో మూఢ నమ్మకాల వేరునే తెగగొట్టడం జరిగింది. దైవం, దైవప్రవక్త ప్రదానం చేసిన జ్ఞానం ద్వారా రుజువయిన దాన్నే నమ్మాలని విశ్వాసులకు నేర్పడం జరిగింది.

43. భావం ఏమిటంటే, రౌద్ర బలాఢ్యులు, అహంకారుల వైఖరి నవలంబించకుండా మెలగాలి. ఈ నిర్దేశన కూడా వ్యక్తిగత నడవడి, జాతీయ ఆచరణ రెంటికీ సమానంగా వర్తిస్తుంది. ఈ నిర్దేశన పుణ్యమా అని మదీనా పవిత్ర నగరిలో పై ప్రణాలి ఆధారంగా ఏర్పడిన ప్రభుత్వ పాలనాధికారులు, గవర్నరులు, సేనాపతుల జీవితాలలో బలాధిక్య భావం, అహంకారాలు మచ్చుకయినా కానవచ్చేవి కావు. కడకు సరిగ్గా యుద్ధం జరుగుతున్న పరిస్థితిలోనూ వారి నోటి వెంట గర్వం, పొగరు మాట ఒక్కటీ వెలువడేది కాదు. వారి ఆచార వ్యవహారాలు, మర్యాదా మన్నన, కట్టూ బట్ట, ఇల్లూ వాకిలి, నీతీ నడవడి అన్నిటా వినయం, వినమ్రత నాట్యమాడేవి. ఇంకా భిక్షుతత్వం, సాధు స్వభావం తొణికిసలాడేవి. వారు విజేతలుగా ఏదయినా నగరంలో ప్రవేశిస్తే అప్పుడు కూడా నిక్కబొడుచుకున్న నడకతో, రీవి, దర్పం ప్రదర్శిస్తూ భయోత్పాతముద్ర వేసే ప్రయత్నం చేసేవారు కాదు.

44. అంటే ఈ విషయంలో నిషిద్ధమయినదానికి దేనికి పాల్పడినా అది అల్లాహ్‌కు అయిష్టమయింది. మరో విధంగా చెప్పాలంటే, ఏ ఆదేశాన్ని ఉల్లంఘించడమయినా అభిలషణీయం కాదు.

45. ఈ సంబోధన ప్రవక్త మహనీయులను ఉద్దేశించినట్లే కనిపించినా ఇలాంటి సందర్భాలలో పరమ ప్రభువు తన ప్రవక్త

سُبْحٰنَهٗ وَ تَعٰلٰى عَمَّا يَقُوْلُوْنَ عُلُوًّا كَبِيْرًا ﴿٤٣﴾ تُسَبِّحُ لَهُ السَّمٰوٰتُ السَّبْعُ وَالْاَرْضُ وَمَنْ فِيْهِنَّ ؕ
وَاِنْ مِّنْ شَيْءٍ اِلَّا يُسَبِّحُ بِحَمْدِهٖ وَلٰكِنْ لَّا تَفْقَهُوْنَ تَسْبِيْحَهُمْ ؕ اِنَّهٗ كَانَ حَلِيْمًا غَفُوْرًا ﴿٤٤﴾

పరిశుద్ధుడాయన, వీరు పలికే మాటలకు ఎంతో ఉన్నతుడు, అతీతుడాయన. ఆయన పరిశుద్ధతనయితే సప్తాకాశాలు, భూమి, భూమీ ఆకాశాలలో ఉన్న సమస్త వస్తు సముదాయం కొనియాడుతున్నాయి.[48] ఆయన స్తోత్రగానంతోపాటు ఆయన పరిశుద్ధతను కీర్తించని ఏ ఒక్క వస్తువూ లేదు,[49] కాని మీరు వాటి కీర్తనను అర్థం చేసుకోలేరు. వాస్తవానికి ఆయన ఎంతో సహనతత్పరుడు, క్షమాశీలుడు.[50]

నుద్దేశించి చెప్పే విషయం నిజానికి ప్రతి మానవుడినీ ఉద్దేశించినదయి ఉంటుంది.

46. వివరాలకు నహ్ల్ సూరా: 57-59 ఆయత్‌లు, సంబంధిత పాదసూచికలతోపాటు చూడండి.

47. అంటే, వారు స్వయంగా అర్ష్ (దైవ పరిపాలనాసనం)కు స్వాములయ్యే కృషి చేసి ఉండేవారు. ఎందుకంటే, కొన్ని శక్తులు దైవత్వంలో భాగస్వాములవడం అంటే రెండు స్థితులు తప్పక ఉత్పన్నమవుతాయి. ఒకటి, వారందరూ తమ తమ స్థానాన స్థాయి రూపంలో దేవుళ్ళయి ఉండాలి. రెండు, లేదా వారిలో ఒకడు అసలు దేవుడున్నూ, మిగతా వారు అతని దాసులయి ఉండగా వీరికీ ఆ దేవుడు దైవత్వపు కొన్ని అధికారాలు ఇచ్చి ఉండాలి. మొదటి విషయం నిజమయిన పక్షంలో, ఈ సర్వస్వతంత్రులయిన స్వేచ్ఛా ప్రతిపత్తిగల దేవుళ్ళు, సదా, ప్రతి వ్యవహారంలో, ఒకరి సంకల్పంతో మరొకరు సమన్వయం కలిగి ఈ అనంత విశ్వవ్యవస్థను ఇంత చక్కగా, పరిపూర్ణ సామ రస్యంతో, సమానత్వంతో, సంతులనంతో, సమతులనంతో నడప గలగడం ఏ విధంగానూ సాధ్యమయ్యేది కాదు. వారి పథకాలలో, సంకల్పాలలో, అడుగడుగునా ఘర్షణలు జరగడం, ప్రతి ఒకడు తన దైవత్వం ఇతర దేవుళ్ళతో సమన్వయంలేక నడవకపోవడం చూసి అతను ఒక్కడే విశ్వాన్నంతటికీ స్వామి అయ్యే ప్రయత్నం చెయ్యడం అనివార్యమయ్యేది. రెండవ విషయం నిజమయినట్లయితే దాసుడు, దైవత్వపు అధికారాల మాట అటుంచి దైవత్వం అనేది చూచాయగా సోకినా భరించలేడు. సృష్టిరాశిలో దేనికయినా ఏ మాత్రం దైవత్వం వర్తింపజేసినా అది ప్రేలిపోతుంది. కొన్ని క్షణాలయినా దాస్యంలో గడపటానికి అది సమ్మతించదు, వెంటనే విశ్వవిరాట్టుగా రూపొందే ప్రయత్నాలను ప్రారంభిస్తుంది. ఈ విశ్వంలో ఒక్క గోధుమ గింజ అయినా, ఒక్క గడ్డిపరక అయినా, భూమీ ఆకాశాల శక్తులన్నీ సహకరించి దాని కొరకు పని చెయ్యకపోతే మొలకెత్తడం సాధ్యం కానప్పుడు ఇటువంటి విశ్వాన్ని, స్వతంత్ర ప్రతిపత్తిగల లేదా అర్ధ స్వతంత్రులయిన దేవుళ్ళు అనేకమంది పరిపాలిస్తున్నారని అత్యంత మూర్ఖుడు, అమిత మందబుద్ధిగల మనిషి మాత్రమే ఊహించగలుగుతాడు. ఈ విశ్వ వ్యవస్థ నైజాన్ని, ప్రకృతిని ఏ మాత్రం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినవాడయినా, ఇక్కడ దైవత్వం ఒక్కనిదే సాగుతోంది; ఆయనతోపాటు ఏ స్థాయిలోనూ, మరెవరూ భాగం పంచుకునే అవకాశం, ఆస్కారం ఎంత మాత్రం లేదు అనే నిర్ణయానికి రాకమానడు.

48. ఈ విశ్వమూ, ఇందులోని ప్రతి వస్తువూ తన ఉనికి ద్వారా ఒక యదార్థానికి సాక్ష్యం ఇస్తోంది. దాన్ని సృజించినవాడు, పోషించి సంరక్షించేవాడు ప్రతి కొరత, వెలితి, బలహీనతలకు అతీతమయిన ఉనికిగలవాడు. ఆయన దైవత్వంలో ఏ ఒక్కరూ ఆయనకు సహవర్తులు, భాగస్వాములు కారు. ఆయన ఇలాంటి బలహీనతకు అతీతుడు, పరిశుద్ధుడు.

49. స్తోత్రంతో పరిశుద్ధత కొనియాడటం అంటే, ప్రతి వస్తువు కేవలం తన సృష్టికర్త, ప్రభువు కొరతలకు, బలహీనతలకు, అతీతుడు పరిశుద్ధుడు అని ప్రకటించడమే కాక, ఆయన సమస్త ప్రావీణ్యతలు గలవాడని, సకల స్తోత్రాలకు పాత్రుడయినవాడని కూడా చెబుతోందన్న మాట. ఒక్కొక్క వస్తువు తన ఉనికి ద్వారా దాని నిర్మాత, నిర్వహణ కర్త సకల నైపుణ్యాలు తనలోనే అపరిమిత స్థాయికి ఇముడ్చుకున్నవాడని, స్తుతి, స్తోత్రం ఏవయినా ఉంటే అవి కేవలం ఆయనకే చెందుతాయని కూడా చాటుతున్నాయన్న మాట.

وَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ جَعَلْنَا بَيْنَكَ وَبَيْنَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ
حِجَابًا مَّسْتُوْرًا ﴿٤٥﴾ وَّ جَعَلْنَا عَلٰى قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ يَّفْقَهُوْهُ وَفِيْٓ اٰذَانِهِمْ
وَقْرًا ۚ وَاِذَا ذَكَرْتَ رَبَّكَ فِي الْقُرْاٰنِ وَحْدَهٗ وَلَّوْا عَلٰٓى اَدْبَارِهِمْ نُفُوْرًا ﴿٤٦﴾

45 - 48 నీవు ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు మేము నీకూ పరలోకాన్ని విశ్వసించని వారికీ మధ్యన ఒక తెరను అడ్డుగా ఏర్పరుస్తాము, వారి హృదయాలపైన ఒక ఆచ్ఛాదనను కప్పివేస్తాము, ఫలితంగా వారు ఏమీ అర్థం చేసుకోరు; వారి వీనులను మొద్దుబారజేస్తాము.[51] నీవు ఖుర్ఆన్‌లో ఒకే ఒక్కడయిన నీ ప్రభువును గురించి ప్రస్తావించినప్పుడు వారు ద్వేషంతో ముఖం త్రిప్పుకుంటారు.[52]

50. అంటే ఆయన నిగ్రహగుణం, క్షమాగుణం కారణంగానే, మీరు ఆయన సన్నిధిలో తప్పుల మీద తప్పులే చేస్తూ ఉన్నప్పటికీ, ఆయన పట్ల రకరకాల అపవాదులు మోపుతున్నప్పటికీ ఆయన మన్నిస్తూనే పోతున్నాడు. ఉపాధినీ ఆపివేయడు, వరప్రసాదాలనూ దక్కకుండా చేయడు, మరి ప్రతి తప్పుకూ ఒక పిడుగుపాటు పడవేయడు. వ్యక్తులకు, జాతులకు కూడా ఆయన, అర్థం చేసుకునే, సరిదిద్దుకునే అవకాశాన్నీ, వ్యవధినీ చాలినంతగా ఇస్తాడు. ఇది కూడా ఆయన నిగ్రహం, క్షమాగుణాల మహిమే. వారి అవగాహన కొరకు, మార్గదర్శకత్వం కొరకు ప్రవక్తల్ని, సంస్కర్తల్ని, ప్రబోధకుల్ని మాటిమాటికీ ప్రభవింపజేస్తూ ఉంటాడు. ఎవరయితే తన తప్పును తెలుసుకుని రుజు మార్గాన్ని అవలంబిస్తారో వారి గత అపరాధాలను మన్నించివేస్తాడు.

51. అంటే, మనిషి పరలోకాన్ని విశ్వసించకపోవడం వల్ల ఏర్పడే సహజ పరిణామం, మనిషి హృదయంపైన తాళాలు పడటం; అతని చెవులు ఖుర్ఆన్ అందజేసే సందేశానికి మూయబడటం. ఎందుకంటే, ఖుర్ఆన్ మౌలిక సందేశమే ప్రపంచ జీవితపు పైతళుకులకు మనిషి మోసపోరాదన్నది. ఇక్కడ లెక్క అడిగే వాడు, సమాధానం కోరేవాడు ఎవడూ కానరాకపోతే నీవు ఎవరికీ బాధ్యుడవు కావని, జవాబు చెప్పుకోవలసిన పనీ లేదని, ఆ బాధ్యత నీకు లేనేలేదని భావించరాదు. ఇక్కడ బహుదైవారాధన, నాస్తికత్వం, తిరస్కారం, దేవుని ఏకత్వం–అన్ని సిద్ధాంతాలూ స్వేచ్ఛగా అవలంబించడం సాధ్యమవుతుంది. ప్రాపంచికంగా దీనివల్ల పెద్ద వ్యతాసమేదీ తారసపడటం కానరానందున వీటికి వేర్వేరుగా స్థిరస్థాయి పరిణామాలు అసలు లేనేలేవని తలంచకు. ఇక్కడ పాప కార్యాలు, ఆజ్ఞోల్లంఘనలు, విధేయత, నిష్ఠ – అన్ని విధాల వైఖరులూ అవలంబించడం సాధ్యమే. అయినప్పటికీ ఆచరణాత్మకంగా వీటిలో ఏ వైఖరి వల్లనూ ఏదో ఒక తప్పనిసరి ఫలితం బయల్పడ లేకపోవడం చూసి, ఒక స్థిరమయిన దాటనలవి కాని నైతిక నియమం ఏదీ లేదని మాత్రం తలపోయకు. నిజానికి లెక్క అడగటమూ జవాబు కోరడమూ అన్నీ ఉన్నాయి. కాని అదంతా మరణానంతరం మరో జీవితంలో జరుగుతుంది. దేవుని ఏకత్వపు సిద్ధాంతం సత్యమయినది, మిగతా వన్నీ మిథ్యా సిద్ధాంతాలు. కాని వాటి నిజమయిన, అంతిమ ఫలితాలు మరణానంతర జీవితంలో వెల్లడి అవుతాయి. అక్కడే నేడు బాహ్య తెరల వెనుక దాగి ఉన్న యదార్థంపైని ముసుగు తొలిగిపోయి అది వ్యక్తమయిపోతుంది. పాపపు చేష్టలు హానికరంగాను, విధేయతామార్గం ప్రయోజనకరంగాను రూపొందే ఒక స్థిరమయిన నైతిక నియమం తప్పనిసరిగా ఉంది. కాని ఆ నియమం ప్రకారం పూర్తి స్థాయి అంతిమ నిర్ణయాలు కూడా తరువాతి జీవితంలోనే జరుగుతాయి. అందువల్ల మీరు ఈ ప్రపంచపు తాత్కాలిక జీవిత వ్యామోహంలో పడిపోరాదు; దీని సందేహాస్పదమయిన ఫలితాలను నమ్ముకోరాదు. దానికి బదులు మీరు చివరగా మీ దైవం సమక్షంలో జవాబు చెప్పుకో వలసి ఉన్న విషయం పట్ల దృష్టి కేంద్రీకరించండి. పరలోక పరీక్షలో మిమ్మల్ని నెగ్గేలా చేయగల విశ్వాసపరమయిన, నైతిక ప్రధానమయిన వైఖరిని అవలంబించండి – ఇదీ ఖుర్ఆన్ సందేశం.

ఇక ఇదొక మానసికమయిన వాస్తవం – ఒక వ్యక్తి అసలు పరలోకాన్నే విశ్వసించడానికి సిద్ధంగా లేకపోతే అతని నమ్మక

نَحْنُ أَعْلَمُ بِمَا يَسْتَمِعُونَ بِهِۦٓ إِذْ يَسْتَمِعُونَ إِلَيْكَ وَإِذْ هُمْ نَجْوَىٰٓ إِذْ يَقُولُ ٱلظَّٰلِمُونَ إِن
تَتَّبِعُونَ إِلَّا رَجُلًا مَّسْحُورًا ﴿٤٧﴾ ٱنظُرْ كَيْفَ ضَرَبُوا۟ لَكَ ٱلْأَمْثَالَ فَضَلُّوا۟ فَلَا يَسْتَطِيعُونَ سَبِيلًا ﴿٤٨﴾ ع

మాకు తెలుసు, వారు చెవులొగ్గి నీ మాటను వింటున్నప్పుడు వాస్తవానికి ఏమి వింటారో, కూర్చుని తమలో తాము గుసగుసలాడుకునేటప్పుడు ఏమేమి చెప్పుకుంటారో. ఈ దుర్మార్గులు పరస్పరం, 'ఇతనయితే ఒక మంత్రగ్రస్త మనిషి, మీరేమో ఇతని వెంటపడిపోతున్నారు' అని అనుకుంటారు[53] – చూశావా, నీ విషయంలో వీరు ఎటువంటి బూటకపు కల్పనలు చేస్తున్నారో. వీరు దారి తప్పిపోయారు; వీరికి దారి అంటూ దొరకదు.[54]

మంతా ఈ ప్రపంచంలో బయటికి కానవచ్చే అందాలు, అనుభూతులు, అనుభవాలపైనే ఉన్నట్లయితే ఇలాంటి వ్యక్తి దివ్యఖుర్ఆన్ సందేశాన్ని ఎట్టి పరిస్థితిలోనూ ఖాతరు చేయదు. అతని కర్ణభేరికి ఈ సందేశ స్వరం మాటిమాటికీ తాకుతూ వెనుతిరిగే వచ్చేస్తుంది, అతని మనస్సు వరకు చేరే మార్గాన్ని పొందనే జాలదు. ఈ మానసిక వాస్తవాన్నే పరమ ప్రభువు ఈ మాటల్లో వ్యక్తం చేస్తున్నాడు– ఎవరయితే పరలోకాన్ని విశ్వసించడో మేము అతని మనస్సును, చెవులను ఖుర్ఆన్ సందేశం కొరకు మూసివేస్తాము. అంటే అతని పట్ల అలా అమలులోకి వచ్చేది నిజానికి మా ప్రకృతి నియమమే.

మరో మాట కూడా గుర్తుండాలి. ఇక్కడ మక్కా తిరస్కారుల మాటనే అల్లాహ్ వారిపైకి త్రిప్పికొట్టాడు. హామీమ్ సజ్దా సూరాలో వారి ఈ మాటలను ఉటంకించడం జరిగింది. "వారు ఇలా అంటారు, ముహమ్మద్, నీవు దేని వైపునకు మమ్మల్ని పిలుస్తున్నావో దాని కొరకు మా హృదయాలు మూసుకుపోయాయి, మా చెవులు బండబారాయి, మాకూ నీకూ మధ్య ఒక తెర అడ్డు వచ్చేసింది. అందువల్ల నీవు నీ పనిచెయ్యి, మేము మా పని చేసుకుంటూ పోతాము" (హామీమ్ అస్సజ్దా : 5). ఇక్కడ వారి ఈ మాటనే ఉటంకించి అల్లాహ్ ఇలా అంటున్నాడు, మీరు ఈ స్థితిని తమ గొప్పతనంగా చెప్పుకుంటున్నారు, నిజానికి ఇది ఒక అభిశాపం లాంటిది. మీ పరలోక తిరస్కారం కారణంగా, సరిగ్గా ప్రకృతి ధర్మం ప్రకారమే ఈ అభిశాపం మీపైన వాటిల్లింది.

52. అంటే, నీవు కేవలం అల్లాహ్‌నే నీ ప్రభువుగా ప్రకటిస్తుంటావు, వారు కల్పించుకున్న ఇతర ప్రభువుల ప్రస్తావన అసలే ఎత్తవు, ఈ విషయం వారికి ఎంత మాత్రం నచ్చడం లేదు. వారికి ఈ 'వహ్హాబీయత్'[1] సుతరామూ నచ్చదు, మనిషి ఒకే బిగువుగా అల్లాహ్ అల్లాహ్ అంటూ రెటమతం పట్టడం వారు ఒక్క క్షణమూ భరించలేకపోతున్నారు. మహనీయుల మహిమల ప్రస్తావన లేదు, ఆశ్రమాల మహత్తు అంగీకారం లేదు; వారి అభిప్రాయంలో, అల్లాహ్ తన దైవత్వపు అధికారాలను పంచి ఇచ్చిన పెద్దల పట్ల శ్రద్ధాంజలి ఘటన కూడా లేదు; వీటిలో ఏదీ పాటించకపోవడం వారు సహించలేనిది. వారు అనుకునే వారు, 'ఇతను విచిత్రమయిన మనిషి, ఇతని దృష్టిలో అగోచర విషయ జ్ఞానముంటే అది కేవలం అల్లాహ్‌కే పరిమితం, శక్తి సత్తా ఉంటే అదీ అల్లాహ్‌కే, అధికారాలు, మహిమలూ ఉంటే అవీ ఒక్క అల్లాహ్‌కే సాధ్యం. మా ఆశ్రమాలు, మఠాలకు కూడా ఏమయినా విలువ ఉందా లేదా? అక్కడి నుండే మనకు సంతానం ప్రాప్తమవుతుందే, వ్యాధిగ్రస్తులకు నివారణ లభిస్తుందే, వ్యాపారం వృద్ధి చెందుతుందే, కోరుకున్న మొక్కులన్నీ నెరవేరుతున్నాయే' (మరిన్ని వివరాలకు చూడండి, అజ్ జుమర్: 45, పాదసూచి 64)

53. మక్కా నాయకులు తమలో తాము చేసుకునే మంతనాలను సూచన ప్రాయంగా ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. వారు గోప్యంగా దివ్యఖుర్ఆన్ పారాయణాన్ని వినేవారు, తమలో తాము మంతనాలు చేసుకుని దీనికి విరుగుడు ఏమిటీ అని ఆలోచించే వారు. తరచుగా వారు తమ వారి పట్లనే అనుమానానికి గురయ్యే

1 'వహ్హాబీయత్' అన్న పదం ఇక్కడ ఎత్తిపొడుపుగా ప్రయోగించారు రచయిత. ఇది ఏకేశ్వరవాదం పట్ల పట్టుదలను సూచిస్తుంది. (అనువాదకుడు)

وَ قَالُوْٓا ءَاِذَا كُنَّا عِظَامًا وَّرُفَاتًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ خَلْقًا جَدِيْدًا ۝ قُلْ كُوْنُوْا حِجَارَةً
اَوْ حَدِيْدًا ۝ اَوْ خَلْقًا مِّمَّا يَكْبُرُ فِيْ صُدُوْرِكُمْ ۚ فَسَيَقُوْلُوْنَ مَنْ يُّعِيْدُنَا ؕ قُلِ الَّذِيْ
فَطَرَكُمْ اَوَّلَ مَرَّةٍ ۚ فَسَيُنْغِضُوْنَ اِلَيْكَ رُءُوْسَهُمْ وَ يَقُوْلُوْنَ مَتٰى هُوَ ؕ قُلْ عَسٰٓى اَنْ
يَّكُوْنَ قَرِيْبًا ۝ يَوْمَ يَدْعُوْكُمْ فَتَسْتَجِيْبُوْنَ بِحَمْدِهٖ وَ تَظُنُّوْنَ اِنْ لَّبِثْتُمْ اِلَّا قَلِيْلًا ۝ ع

49 - 52 వారంటున్నారు, "మేము కేవలం బొమికలమయి, మట్టిగా మారిపోయిన తరువాత మేము మళ్ళీ సరికొత్త సృష్టితో లేపబడతామా?" అని - వారికి చెప్పు, "మీరు రాళ్ళయిపోయినా, ఇనుమయిపోయినా, ఇంకా అంతకన్నా గట్టిదయిన మరే పదార్థం - జీవితాన్ని స్వీకరించడానికి అలివికాని మీ ఆంతర్యంలో ఉన్నటువంటి - అయిపోయినా సరే (మీరు తప్పక తిరిగి లేచి తీరుతారు)." వారు తప్పక అడుగుతారు, "మమ్మల్ని తిరిగి జీవితం వైపునకు మరలించి తీసుకురాగల వారెవరో?" అని. సమాధానంగా, "ఎవరయితే మిమ్మల్ని తొలుత పుట్టించినాడో" అని చెప్పు. వారు తల ఆడిస్తూ మరీ అడుగుతారు,[55] "అలాగా, అయితే మరి ఇదెప్పుడు జరుగుతుందో?" అని. నీవు చెప్పు, "వింతేముంది, ఆ సమయం దగ్గరలోనే ఉందో ఏమో; ఆయన మిమ్మల్ని పిలిచిన రోజున మీరు ఆయన స్తోత్ర గానం చేస్తూ ఆయన పిలుపునకు సమాధానంగా బయలువెడలి వచ్చేస్తారు, అప్పుడు మీరు ఊహించుకుంటారు మేము కొంతసేపే అలా పడి ఉన్నామని."[56] ع 5

వారు, ఫలానా వ్యక్తి ఖుర్ఆన్ విని ఏమయినా ప్రభావితుడయ్యాడేమో అని అనుకునేవారు. అందువల్ల అందరూ కలిసి, "అరె, నీవు ఇలా ఎవరి ఉచ్చులో పడబోతున్నావు, ఇతను స్వయంగా మంత్రగ్రస్తుడు, ఎవరో శత్రువు ఇతనిపై చేతబడి చేసివేశాడు, అందుకే పిచ్చిపిచ్చిగా వాగుతున్నాడు" అని అతనికి నచ్చజెప్పే వారు.

54. అంటే, వీరు నిన్ను గురించి ఏదో ఒక్క అభిప్రాయం వెలిబుచ్చరు. విభిన్న సందర్భాలలో విభిన్న, విరుద్ధ విషయాలు పలుకుతారు. ఒక్కోసారి స్వయంగా నీవే మంత్రగాడివనీ, మరోసారి ఎవరో నిన్నే మంత్రించారనీ అంటారు. ఒకసారి నిన్ను కవిగా అభివర్ణిస్తే మరోసారి పిచ్చి వాళ్ళలో జమకడతారు. వీరు చెప్పే ఈ విరుద్ధ విషయాలు, యదార్థం వీరికి తెలియదని రుజువు చేస్తున్నాయి. అలాకాకపోతే అనుదినం ఓ కొత్త కోత కోయక ఒకే అభిప్రాయాన్ని ఖండితంగా వెలిబుచ్చేవారు. దీనివల్ల మరో విషయం కూడా ద్యోతకమవుతుంది. తాము చెప్పే మాట మీద స్వయంగా వారికే నమ్మకం లేదు. తొలుత ఒక నింద మోపుతారు. అది అతకదని గ్రహించిన తరువాత మరో నింద మోపుతారు, అదీ అతకదని తెలుసుకుని మూడవ నింద రూపొందిస్తారు. ఈ విధంగా వారు మోపే ప్రతి కొత్త నింద వారి మునుపటి నిందను ఖండిస్తుంది. దీన్నిబట్టి యదార్థంతో వారికి ఏ విధమయిన సంబంధమూ లేదని తేలిపోతుంది. కేవలం వైషమ్యం కారణంగానే ఒక దాన్ని మించిన మరో అబద్ధం సృష్టించుకుంటూ పోతున్నారు.

55. మూలంలో ప్రయోగించిన يُنْغِضُوْنَ **'యున్గిజూన్'** అనే పదానికి మూలం اِنْغَاض **'ఇన్గాజ్'**, అంటే అర్థం, తలను పైకీ క్రిందికీ ఆడించడం. ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడానికో లేదా ఎగతాళిగానో ఇలా చేస్తారు సాధారణంగా.

56. అంటే, మరణించినప్పటి నుంచి ప్రళయంనాడు తిరిగి లేచే సమయం వరకు, కొన్ని గంటలకన్నా అధికమనిపించదు మీకు. అప్పుడు మీరు అనుకుంటారు, మేమలా కాస్సేపు

وَقُلْ لِّعِبَادِيْ يَقُوْلُوا الَّتِيْ هِيَ اَحْسَنُ ؕ اِنَّ الشَّيْطٰنَ يَنْزَغُ بَيْنَهُمْ ؕ
اِنَّ الشَّيْطٰنَ كَانَ لِلْاِنْسَانِ عَدُوًّا مُّبِيْنًا ﴿٥٣﴾ رَبُّكُمْ اَعْلَمُ بِكُمْ ؕ
اِنْ يَّشَاْ يَرْحَمْكُمْ اَوْ اِنْ يَّشَاْ يُعَذِّبْكُمْ ؕ وَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ وَكِيْلًا ﴿٥٤﴾

53 – 54 ముహమ్మద్, నా దాసులకు చెప్పివెయ్యి,[57] పలికితే ఉత్కృష్టమయిన మాటనే పలకండని.[58] నిజానికి ఈ షైతానే మానవుల మధ్య కలతలు రేపే ప్రయత్నం చేసేవాడు. వాస్తవానికి షైతాన్ మానవుల ప్రత్యక్ష శత్రువు.[59] మీ ప్రభువు మీ పరిస్థితిని బాగా ఎరుగు, ఆయన తలచుకుంటే మిమ్మల్ని కరుణించనూ వచ్చు, అనుకుంటే మిమ్మల్ని శిక్షించనూవచ్చు.[60] ప్రవక్తా, మేము నిన్ను జనులపైన కాపలాదారుగా చేసి పంపలేదు.[61]

పడుకున్నామో లేదో అకస్మాత్తుగా ఈ ప్రళయ ఘోష వల్ల మేల్కొన్నాము అని.

మీరు దైవ స్తోత్రం చేస్తూ నిల్చుంటారని చెప్పి ఒక మహత్తర యదార్థం పట్ల సూక్ష్మంగా సూచించడం జరిగింది. భావమేమి టంటే, విశ్వాసి అయినా అవిశ్వాసి అయినా ప్రతి ఒక్కరి నోట ఆ సమయంలో దైవకీర్తనే వినిపిస్తుంది. విశ్వాసి నోట వెలువడటానికి కారణం, తొలి జీవితంలో అతని విశ్వాసం అదే, నమ్మకం అదే, దినచర్య అదే గనక. తిరస్కారి నోట వెలువడ టానికి కారణం, అతని ప్రకృతిలో దీన్నే నిబడీకృతం చేసి ఉండటం; అయితే అతను తన అవివేకం వల్ల దాన్ని కప్పిపుచ్చి ఉంచాడు. ఇప్పుడు సరికొత్తగా జీవితం పొందే సందర్భంలో కృత్రిమ తెరలన్నీ తొలగిపోతాయి, సహజగుణం ఇచ్చే సాక్ష్యం అసంకల్పితంగా అతని నోట వెలువడుతుంది.

57. అంటే విశ్వసించిన వారికి.

58. అంటే తిరస్కారులతో, బహుదైవారాధకులతో, తమ ధర్మవిరోధులతో సంభాషించే, వాదించే సమయంలో దురుసు తనం, అతిశయ వచనాలు, భావాతిశయం వినియోగించరాదని అర్థం. విరోధులు ఎంతటి అయిష్టకరమయిన విషయాలు మాటలాడినా ముస్లిములు ఎంతసేపటికీ సత్యవిరుద్ధమయిన ఏ మాటా పలకరాదు, కోపోద్రేకంలో వళ్ళు మరచి, అసభ్యానికి జవాబు అసభ్యతతో ఇవ్వరాదు. వారు నెమ్మది నిండిన వైఖరితో, ఆచితూచి, సత్యమయిన మాటను, తమ సందేశ మర్యాదకు తగిన రీతిలో పలకాలి.

59. అంటే, విరోధుల మాటకు బదులు పలుకుతున్నప్పుడు మీ లోపల క్రోధాగ్ని ప్రజ్వరిల్లుతున్నట్లు మీకు అనిపిస్తే, మనసు ఒక్కసారిగా అట్టుడికిపోయినట్లు అనిపిస్తే, వెంటనే తెలుసు కోవాలి, ఇది షైతాన్ పనే అని; ఇంకా వాడు మిమ్మల్ని ఉసిగొలుపుతున్నాడని, ఫలితంగా ధర్మ సందేశకార్యం నిష్ఫలం కావాలని కోరుకుంటున్నాడని గ్రహించాలి. మీరు కూడా మీ సంస్కరణా కార్యాన్ని వదలి, మీ విరోధుల మాదిరిగానే జగడాలలో, కలహాలలో నిమగ్నులు కావాలని వాడు ప్రయత్ని స్తున్నాడు. వాడు మానవాళిని ఈ జగడాలలో నిమగ్నులు చేయాలనే కోరుకుంటున్నాడు.

60. విశ్వసించిన వారు, తాము స్వర్గవాసులమని, ఫలానా వ్యక్తి లేదా వర్గం నరక వాసులని ఎన్నడూ పలకరాదు. ఈ నిర్ణయం చేయడం దేవుని అధికారంలోని విషయం. ఆయనే మానవులందరి అంతర్‌బాహ్య పరిస్థితుల్ని గురించి, వర్తమానం భవిష్యత్తులను గురించి ఎరిగినవాడు. ఎవరిపై కరుణచూపాలో, ఎవరికి శిక్ష విధించాలో నిర్ణయించవలసింది ఆయనే. సూత్ర ప్రాయంగా, దైవగ్రంథం ప్రకారం ఏ విధమయిన మానవులు కారుణ్యానికి అర్హులో, మరే విధమయిన మానవులు శిక్షాపాత్రులో మనిషి చెప్పవచ్చు కాని ఫలానా వ్యక్తిని శిక్షించడం జరుగు తుందని, ఫలానా వ్యక్తిని మన్నించడం జరుగుతుందని చెప్పే అధికారం ఎవరికీ లేదు.

وَرَبُّكَ اَعْلَمُ بِمَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَلَقَدْ فَضَّلْنَا بَعْضَ النَّبِيّٖنَ عَلٰى بَعْضٍ ۚ وَّاٰتَيْنَا
دَاوٗدَ زَبُوْرًا ۝ قُلِ ادْعُوا الَّذِيْنَ زَعَمْتُمْ مِّنْ دُوْنِهٖ فَلَا يَمْلِكُوْنَ كَشْفَ الضُّرِّ عَنْكُمْ وَلَا تَحْوِيْلًا ۝

55 నీ ప్రభువు భూమీ ఆకాశాలలోని సృష్టిరాశులను బాగా ఎరుగు. మేము కొందరు ప్రవక్తలకు మరికొందరిపైన అధిక ఘనతనిచ్చాము,[62] మేము దావూద్‌కు జబూర్‌నిచ్చాము.[63]

56 - 57 వీరికి చెప్పు, దైవాన్ని వదలి (మీ పనులు చక్కబెట్టేవారని) మీరు తలిచే ఆ ఆరాధ్యులను కాస్త పిలువండి; వారు ఏ ఆపదనూ మీ నుండి తొలగించలేరు, లేదా దాన్ని మార్చనూలేరు.[64]

బహుశా ఈ హితబోధ చేయడానికి కారణం, తిరస్కారుల ఆగడాలను భరించలేక ముస్లిముల నోటి వెంట, అప్పుడప్పుడు మీరు నరకానికి పోతారు, లేదా దైవం మిమ్మల్ని శిక్షిస్తాడు అనే మాటలు వెలువడటం కావచ్చు.

61. అంటే ప్రవక్త కర్తవ్యం సందేశాన్ని అందజేయడం. జనుల అదృష్టదురదృష్టాల నిర్ణయం అతని చేతుల్లో లేదు. ఒకరికి కారుణ్యం కలగాలని మరొకరికి శిక్షపడాలని నిర్ణయాలు గైకొనడానికి అతనికి అధికారం లేదు. స్వయంగా ప్రవక్త మహనీయుల చేత ఇలాంటి తప్పు ఏదో జరిగిందని దాని మీదట అల్లాహ్ ఇలా హెచ్చరించాడని ఈ బోధనకు భావం కాదు. దీని అసలు ఉద్దేశ్యం ముస్లిములను హెచ్చరించడం. ప్రవక్తకే ఈ బాధ్యత లేకపోయినప్పుడు మీకు స్వర్గ నరకాల గుత్తాధిపత్యం ఎలా సంక్రమించింది? అని వారికి తెలుపబడుతోంది.

62. ఈ వాక్యం వాస్తవానికి మక్కా తిరస్కారులను ఉద్దేశించినది. అయితే చూడటానికి సంబోధన ప్రవక్త మహనీయులు (స) వైపునకే ఉంది. సర్వసాధారణంగా సమకాలీనులు అనుసరించే విధానం ప్రకారం, దైవప్రవక్త సమకాలీనులకు, సోదర సమజాతీయులకు ఆయనలో ఎలాంటి గొప్పదనమూ, శ్రేష్ఠత అగుపించేవి కావు. వారు తమ బస్తీలోని ఒక సాధారణ మానవుడిగానే ఆయన్ని పరిగణించేవారు. కొన్ని శతాబ్దులకు పూర్వం గతించిన కొందరు ప్రముఖ వ్యక్తుల వరకే మహత్తు అంతా అంతమయిపోయిందని అనుకునేవారు. అందువల్ల ఆయన నోటితో దైవదౌత్య ప్రకటన విని వారు ఆక్షేపించేవారు. ఈ వ్యక్తి గొప్పలకు పోతాడు, తన్ను తాను ఏమనుకుంటున్నాడో, ఇతనెక్కడా గతంలోని ఆ మహనీయులయిన దైవప్రవక్తలెక్కడ, వారి మహత్తు నయితే లోకమంతా అంగీకరిస్తుంది అని అనేవారు. దీనికి క్లుప్తమయిన సమాధానం అల్లాహ్ ఇక్కడ ఇచ్చాడు; భూమ్యాకాశాల్లోని సమస్త సృష్టిరాశి మా దృష్టిలో ఉంది. ఎవరు ఎటువంటి వారో ఎవరి గొప్పదనం ఏమిటో మీరెరుగరు. మా విశిష్టానుగ్రహానికి మేమే స్వాములము. మునుపు కూడా, ఒకరిని మించి మరొకరు గొప్పదనమున్న వారుగా ప్రవక్తల్ని ప్రభవింపజేసి ఉన్నాము.

63. ఇక్కడ దావూద్ (అ)కు జబూర్ ఇచ్చిన ప్రస్తావన ప్రత్యేకంగా చేయడానికి కారణం బహుశా దావూద్ (అ) రాజు కావడం కావచ్చు. మరి రాజులేమో సర్వసాధారణంగా దైవానికి దూరంగానే ఉంటారు కదా! ప్రవక్త మహనీయుల సమకాలీనులు ఆయన్ని ప్రవక్తగా, దైవభక్తునిగా అంగీకరించకపోవడానికి వారి భావన రీత్యా కారణముంది; వారి ప్రకారం ఆయన సామాన్య మానవులలా భార్యాపిల్లలు కలిగి ఉన్నారు, భోజన పానీయాలు పుచ్చుకుంటూ ఉంటారు; బజారుల్లో తిరిగి క్రయవిక్రయాలూ జరుపుతుంటారు. ఒక ప్రపంచ ప్రియుడయిన వ్యక్తి తన మానవీయ అవసరాల పరిపూర్తికి చేసే పనులన్నీ చేస్తూ ఉంటారు. మక్కా తిరస్కారులు చెప్పేదేమిటంటే, నీవు ఒక ప్రపంచ ప్రియుడవయిన వ్యక్తివి, దైవభక్తికీ నీకూ సంబంధం ఏమిటీ? దైవభక్తిగల వారికయితే తమ ఒంటి మీది ధ్యాస కూడా ఉండదు. ఏదో ఒక మూలన కూర్చుని దైవధ్యానంలో మునిగి ఉంటారు. వారికీ ఇంటి వెచ్చాల బెంగకూ ఏమయినా సంబంధముందా? అన్నది వారి ఆక్షేపణ. దీని మీద ఇలా వ్యాఖ్యానించడం జరుగుతోంది, ఒక రాజ్య వ్యవస్థను పరిపాలించడంకన్నా అధికమయిన ప్రపంచ ప్రియత్వం ఇంకేమయి ఉంటుంది? కాని దావూద్‌కు (రాచరికంతోపాటు) దైవదౌత్యమూ ఇవ్వబడింది, గ్రంథమూ ఇవ్వబడింది.

أُولَٰٓئِكَ الَّذِينَ يَدۡعُونَ يَبۡتَغُونَ إِلَىٰ رَبِّهِمُ الۡوَسِيلَةَ أَيُّهُمۡ أَقۡرَبُ وَيَرۡجُونَ
رَحۡمَتَهُۥ وَيَخَافُونَ عَذَابَهُۥٓ ۚ إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحۡذُورًا ﴿٥٧﴾ وَإِن مِّن قَرۡيَةٍ
إِلَّا نَحۡنُ مُهۡلِكُوهَا قَبۡلَ يَوۡمِ الۡقِيَٰمَةِ أَوۡ مُعَذِّبُوهَا عَذَابًا شَدِيدًا ۚ كَانَ ذَٰلِكَ
فِي الۡكِتَٰبِ مَسۡطُورًا ﴿٥٨﴾ وَمَا مَنَعَنَآ أَن نُّرۡسِلَ بِالۡأٓيَٰتِ إِلَّآ أَن كَذَّبَ بِهَا الۡأَوَّلُونَ ۚ
وَءَاتَيۡنَا ثَمُودَ النَّاقَةَ مُبۡصِرَةً فَظَلَمُواْ بِهَا ۚ وَمَا نُرۡسِلُ بِالۡأٓيَٰتِ إِلَّا تَخۡوِيفًا ﴿٥٩﴾

వీరు ఎవరినయితే పిలుస్తున్నారో వారు స్వయాన తమ ప్రభువు సన్నిధిన సామీప్యం పొందడానికి మాధ్యమాన్ని అన్వేషిస్తున్నారు, ఆయనకు ఎవరు మరీ చేరువ కాగలరో అని; వారు స్వయంగా ఆయన కారుణ్యాన్ని ఆశిస్తూ ఆయన శిక్ష పట్ల భీతావహులయి ఉన్నారు.[65] వాస్తవానికి నీ ప్రభువు శిక్షే భయపడ వలసినటువంటిది.

58 మేము ప్రళయానికి పూర్వం అంతమొందించనటువంటిది, లేదా కఠోరయాతనకు గురిచెయ్య నటువంటిది జనావాసమంటూ ఏదీ లేదు.[66] ఇది దేవుని గ్రంథంలో నమోదయి ఉంది.

59 - 60 సూచనలు పంపకుండా[67] మమ్మల్ని వారించిన విషయం మరేమో కాదు, లోగడ వీరికి పూర్వపు జనులు వాటిని తిరస్కరించి ఉన్నారన్నదొక్కటే. (కాగా మీరే చూడండి) సమూద్‌కు బట్టబయలుగానే మేము ఆడ ఒంటెను తెచ్చిపెట్టాము, మరేమో వారు దాని పట్ల అత్యాచారానికి ఒడిగట్టారు.[68] మేము సూచనలు పంపేది, వాటిని చూసి జనుల్లో భయం కలగాలనే కదా.[69]

64. దీన్నిబట్టి స్పష్టంగా తెలుస్తోంది, దైవేతర శక్తులకు సజ్దా చేయడం మాత్రమే బహుదైవారాధన కాదని, దైవం తప్ప మరే ఇతర అస్తిత్వాన్నయినా వేడుకోవడం, సహాయానికై అర్థించడం, మొరపెట్టుకోవడం కూడా బహు దైవారాధనే అని. ప్రార్థన, వేడుకోలు, సహాయాన్ని అర్థించడం, వాస్తవికత రీత్యా ఆరాధనలే. దైవేతరుల్ని అర్థించేవాడు, విగ్రహారాధకునిలాంటి అపరాధియే. దీన్నిబట్టి తెలిసే మరో విషయం, అల్లాహ్‌కు తప్ప మరెవరికీ ఎలాంటి అధికారాలూ ప్రాప్తమయిలేవు; మరెవరూ ఏ విపత్తును దాటవేయలేరు, ఏ దుస్థితినీ మంచి స్థితిగా మార్చలేరు. ఇలాంటి విశ్వాసం ఒక్క అల్లాహ్ తప్ప మరే అస్తిత్వం ఎడల కలిగి ఉన్నా అది ఎట్టి పరిస్థితిలోనూ బహుదైవోపాసనా ప్రధానమయిన విశ్వాసమే అవుతుంది.

65. ఈ పదాలు స్వయంగా ఇచ్చే సాక్ష్యాన్ని బట్టి, బహుదైవారాధకుల ఏ ఆరాధ్యుల్ని, ఏ మొరలాలకించే వారిని ఇక్కడ ప్రస్తావించడం జరుగుతున్నదో అవి శిలావిగ్రహాలు కావు, దైవదూతలో, గతించిన కాలంలోని ఎన్నదగిన మహనీయులో కావచ్చు. దీనికి అతి స్పష్టమయిన భావం, ప్రవక్తలయినా, దైవభక్తులయినా, దైవదూతలయినా ఎవరికీ మీ మొరలాలకించే, మీ సహాయానికి ఆపద్బాంధవులయి వచ్చే శక్తిలేదు. మీ అవసరాలను తీర్చేందుకు వారిని మీరయితే మాధ్యమాలుగా చేసుకుంటున్నారు. కాని స్వయంగా వారి స్థితి ఏమిటంటే వారే దైవకారుణ్యం కొరకు అభ్యర్థిస్తూ ఉంటారు, దైవ శిక్షకు భయపడుతూ ఉంటారు, ఆయన సామీప్యాన్ని ఇతోధికంగా సాధించేందుకు మార్గాలను అన్వేషిస్తూ ఉంటారు.

66. అంటే శాశ్వతత దేనికీ ప్రాప్తం కాలేదు. ప్రతి జనవాసం సహజంగానో లేదా దైవాగ్రహానికి గురయ్యో అంతమవుతుంది.

وَإِذْ قُلْنَا لَكَ إِنَّ رَبَّكَ أَحَاطَ بِالنَّاسِ ۚ وَمَا جَعَلْنَا الرُّؤْيَا الَّتِي أَرَيْنَاكَ إِلَّا فِتْنَةً
لِّلنَّاسِ وَالشَّجَرَةَ الْمَلْعُونَةَ فِي الْقُرْآنِ ۚ وَنُخَوِّفُهُمْ فَمَا يَزِيدُهُمْ إِلَّا طُغْيَانًا كَبِيرًا ﴿٦٠﴾ ع 6

గుర్తు చేసుకో ముహమ్మద్, మేము నీకు చెప్పిపెట్టాము, నీ ప్రభువు వీరిని చుట్టుముట్టి ఉన్నాడని.[70] మరి ఇప్పుడిప్పుడే మేము నీకు చూపిన దాన్నీ[71], ఖుర్ఆన్‌లో శపించబడిన ఆ చెట్టునూ[72] మేము ఈ జనం కొరకు కేవలం ఒక పరీక్షా ఉపద్రవంగానే చేసి పెట్టాము.[73] మేము వారికి హెచ్చరిక మీద హెచ్చరికనే చేస్తూ పోతున్నాము, కాని ప్రతి హెచ్చరికా వారి తలబిరుసుతనాన్నే మరింత పెంచుతూ పోతోంది. (ع 6)

మీ ఈ నగరాలు పట్టణాలు శాశ్వతంగా ఇలాగే స్థిరంగా ఉంటాయని మీరెలా అపోహకు గురయ్యారో!

67. అంటే గోచర మహిమలు; దైవదౌత్యానికి నిదర్శనాలుగా చూపే మహిమలు; ప్రవక్త మహనీయులు (స) చూపాలని కురైష్ తెగలు మాటిమాటికీ కోరుతున్న సూచనలన్నమాట.

68. భావం ఏమిటంటే ఇలాంటి మహిమ చూసిన తరువాత జనం దాన్ని తిరస్కరిస్తే అప్పుడు అనివార్యంగా వారికి శిక్ష విధించడం తప్పనిసరి అవుతుంది. అలాంటి జాతిని సర్వనాశనం చేయకుండా వదలిపెట్టడం జరగదు. గతించిన చరిత్ర దీనికి సాక్ష్యంగా ఉంది. అనేక జాతులు సవిశదమయిన మహిమలు చూసిన తరువాత కూడా వాటిని తిరస్కరించాయి, అప్పుడు అవి సర్వనాశనం చేయబడ్డాయి. అల్లాహ్ అలాంటి ఏ మహిమనూ పంపకపోవడం వాస్తవానికి పూర్తిగా ఆయన కారుణ్యమే. అర్థం చేసుకునేందుకు జాగ్రత్తపడేందుకు ఆయన మీకు వ్యవధినిస్తున్నాడన్న మాట. కాని మీరేమో మూర్ఖంగా మహిమలు చూపాలని కోరుకుని సమూద్ జాతికి సంభవించిన పరిణామాన్ని కొనిదెచ్చుకోవాలని అనుకుంటున్నారు.

69. అంటే, మహిమలు చూపడమంటే ఉద్దేశ్యం, ఏదో గారడి చేసి తమాషా చూపడం ఎన్నడూ కాదు. వాటిని చూపే ఉద్దేశం, వాటిని చూసి జనం జాగరూకులవ్వాలన్నది, ప్రవక్త వెనక పరమ ప్రభువు అనన్యమయిన శక్తి ఉందని వారు తెలుసుకోవాలన్నది, ఆయన ఆజ్ఞోల్లంఘన వల్ల ఎలాంటి పరిణామాన్ని ఎదుర్కోవలసి వస్తుందో గ్రహించాలన్నది.

70. అంటే నీ దైవదౌత్య సందేశ ప్రారంభకాలంలోనే, ఈ కురైష్ తిరస్కారులు నిన్ను వ్యతిరేకించడం, ప్రతిఘటించడం ప్రారంభించినప్పుడే మేము అతి స్పష్టంగా ప్రకటించాము, మేము వీరిని పరివేష్టించి ఉన్నామని, వీరు తమకున్న శక్తులన్నింటినీ ఉపయోగించి చూసుకోవచ్చు అనీను. వీరు ఏ విధంగానూ నీ సందేశ గమనాన్ని ఆపలేరని, నీవు ప్రారంభించిన ఈ కార్యం, వీరి ప్రతిఘటనలన్నింటినీ దాటుకుని నెరవేరి తీరుతుందనీను. ఇక మహిమ చూసినప్పుడే వీరు జాగరూకులవుతారనుకుంటే, వీరికి ఆ మహిమలు చూపడమూ జరిగింది. ప్రారంభంలో చెప్పినదంతా ఖచ్చితంగా నెరవేరింది. వారు చేసిన విరోధకార్య కలాపాలేవీ ఇస్లామీయ సందేశ వ్యాప్తిని అడ్డుకోలేకపోయాయి, వారు నీకు వెంట్రుకవాసి హాని కూడా కలిగించలేకపోయారు. వీరికి కళ్ళుంటే ఈ వాస్తవాన్ని చూసి స్వయంగానే అర్థం చేసుకోగలరు – ప్రవక్త అందజేసే ఈ సందేశం వెనక దేవుని హస్తం పని చేస్తోందని.

అల్లాహ్ ఈ విరోధుల్ని పరివేష్టించి ఉన్నాడన్న మాట, ప్రవక్త సందేశం దేవుని రక్షణలో ఉంది అనే విషయం, ప్రారంభ కాలంలో మక్కాలో అవతరించిన సూరాలలో పలు చోట్ల సెలవీయడం జరిగింది. ఉదాహరణకు బురూజ్ సూరాలో

بَلِ الَّذِينَ كَفَرُوا فِي تَكْذِيبٍ وَاللَّهُ مِن وَرَائِهِم مُّحِيطٌ

"కాని తిరస్కరించినవారు అబద్ధమని త్రోసిపుచ్చడంలోనే నిమగ్నులయి ఉన్నారు. నిజానికి అల్లాహ్ వారిని చుట్టుముట్టి ఉన్నాడు" (అల్ బురూజ్ : 19, 20) అని ఉంది.

71. ఇది మేరాజ్ యాత్ర పట్ల సంకేతం. దీనికి 'రూ'యా' అనే పద ప్రయోగం జరిగింది. కాని ఇది 'కల' అనే అర్థంలో కాదు.

وَإِذۡ قُلۡنَا لِلۡمَلَٰٓئِكَةِ ٱسۡجُدُواْ لِأٓدَمَ فَسَجَدُوٓاْ إِلَّآ إِبۡلِيسَ قَالَ ءَأَسۡجُدُ لِمَنۡ خَلَقۡتَ طِينٗا ﴿٦١﴾
قَالَ أَرَءَيۡتَكَ هَٰذَا ٱلَّذِي كَرَّمۡتَ عَلَيَّ لَئِنۡ أَخَّرۡتَنِ إِلَىٰ يَوۡمِ ٱلۡقِيَٰمَةِ لَأَحۡتَنِكَنَّ ذُرِّيَّتَهُۥٓ
إِلَّا قَلِيلٗا ﴿٦٢﴾ قَالَ ٱذۡهَبۡ فَمَن تَبِعَكَ مِنۡهُمۡ فَإِنَّ جَهَنَّمَ جَزَآؤُكُمۡ جَزَآءٗ مَّوۡفُورٗا ﴿٦٣﴾

61 - 65 కాస్త గుర్తుకు తెచ్చుకోండి, ఆదమ్‌కు సజ్దా చేయమని అప్పుడు మేము దైవదూతలకు పురమాయించగా అందరూ సజ్దా చేశారు, కాని ఇబ్లీస్ మొరాయించాడు.[74] వాడు, "నీవు మన్నుతో చేసిన వానికి నేను సజ్దా చేయవలెనా?" అని ప్రశ్నించాడు. ఇంకా వాడు ఇలా అన్నాడు, "నీవే చూడు, ఇతనికయితే నీవు నాకన్నా ఘనతనిచ్చావు, దీనికి అతను పాత్రుడయినవాడేనా? నీవు గనక నాకు ప్రళయం వరకు వ్యవధినిస్తే నేను ఇతని సంతానం అంతటినీ నిర్మూలనం చేసివేయగలను,[75] ఏ కొందరో నా బారి నుండి తప్పించుకోగలుగుతారు." దానికి పరమ ప్రభువు ఇలా సెలవిచ్చాడు, "సరే వెళ్ళు, వీరిలో నీ అనుచరగణమయిన వారందరికీ నీతోపాటు, నరకమే నిండు ప్రతిఫలం.

కళ్ళతో చూడటం అనే అర్థంలో. అది కేవలం కల అయి ఉన్నట్లయితే, దాన్ని ప్రవక్త మహనీయులు (స) ఒక కలగా మాత్రమే తిరస్కారులకు వినిపించి ఉన్నట్లయితే, అది తిరస్కారులకు పరీక్షా ఉపద్రవం అయ్యే కారణం ఏదీలేదు. కలలో అయితే చిత్రవిచిత్రమయిన విషయాలు చూడటం సర్వసాధారణమే, దాన్ని ప్రజలకు వినిపించడమూ మామూలే. అది ఎవరికీ ఆశ్చర్యకరమయినది కాజాలదు, దాని కారణంగా కల గనే వానిని జనం ఎగతాళి చేయడమూ జరగదు, అతడు అబద్ధాలకోరని పిచ్చివాడని నిందించడమూ జరగదు. ఈ విషయం మటుకు అతి స్పష్టంగా బోధపడుతూనే ఉంది.

72. అంటే 'జక్కూమ్' చెట్టు. దాన్ని గురించి ఖుర్ఆన్ తెలిపే వివరాలను బట్టి అది నరకపు అంతుల్లో పుడుతుంది. నరకవాసులు దాన్ని తినవలసి వస్తుంది. దాన్ని శపించడం అంటే అది దైవకారుణ్యానికి దూరమవడం అన్నమాట. అంటే అది దైవకారుణ్యానికి చిహ్నం కాదు, దైవం తన కటాక్షం వల్ల ప్రజల ఆహారంగా పుట్టించినదీ కాదు. అది అల్లాహ్ అభిశాపానికి చిహ్నం. శాపగ్రస్తులయిన వారి కొరకు ఆయన దాన్ని పుట్టించాడు. వారు ఆకలి బాధను తట్టుకోలేక దాన్ని తినడానికి నోట్లో పెట్టుకుంటే మరింత బాధనే అనుభవిస్తారు. అద్దుఖాన్ సూరా (43, 46వ ఆయత్‌ల)లో ఈ చెట్టు వివరాలు తెలిపిన దాన్ని బట్టి, నరకవాసులు దాన్ని తినగానే అది వారి కడుపుల్లో మంటలు రేపుతుంది. కడుపులో నీళ్ళు కాగుతున్నట్లు అనిపిస్తుంది.

73. మేము వారి మేలుకోరి నీకు మేరాజ్ పరిశీలన చేయించాము. నీలాంటి సాదిక్ (సత్యవంతుడు), అమీన్ (నిజాయితీపరుడు) వ్యక్తి ద్వారా వారు విషయ వాస్తవికతను తెలుసుకుని జాగరూకులయి రుజుమార్గాన్ని అవలంబించాలని అభిలషించాము. కాని వారు దీనికి విరుద్ధంగా, మేరాజ్ విషయంలో నీ అవహేళనకు పాల్పడ్డారు. ఇక్కడి అధర్మ సంపాదనలన్నీ కడకు మిమ్మల్ని జక్కూమ్ మెతుకులు తినిపింపజేస్తాయని వారిని మేము నీ ద్వారా హెచ్చరించాము. దానికి వారు ఒక వికటాట్టహాసం చేసి ఎగతాళి చేస్తారు: "ఈ మనిషిని కాస్త చూడండి, నరకంలో ఘోరమయిన మంటలు లేస్తూ ఉంటాయని ఒక ప్రక్కన అంటూనే మరో ప్రక్కన అక్కడ చెట్లు మొలుస్తాయని అంటున్నాడు!"

74. పోల్చి చూడండి, అల్ బకర:30-39; అన్‌నిసా :117, 121; అల్ ఆరాఫ్ : 11, 25; అల్ హిజ్ర్ : 26, 42; ఇబ్రాహీమ్ : 22.

ఈ వచనక్రమంలో ఈ గాథ ఒక విషయాన్ని మనోగతం చేయడానికి ఉద్దేశించబడింది: అల్లాహ్‌కు ఎదురుగా వీరి ఈ పొగరు, హెచ్చరికల పట్ల వీరి ఈ అలక్ష్యం, వక్రగమనం పట్ల

وَ اسْتَفْزِزْ مَنِ اسْتَطَعْتَ مِنْهُمْ بِصَوْتِكَ وَ اَجْلِبْ عَلَيْهِمْ بِخَيْلِكَ وَ رَجِلِكَ
وَشَارِكْهُمْ فِي الْاَمْوَالِ وَالْاَوْلَادِ وَ عِدْهُمْ ؕ وَمَا يَعِدُهُمُ الشَّيْطٰنُ اِلَّا
غُرُوْرًا ﴿۶۴﴾ اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطٰنٌ ؕ وَكَفٰى بِرَبِّكَ وَكِيْلًا ﴿۶۵﴾

నీవు నీ పిలుపు వల్ల ఎవరెవరిని జారిపోయేలా పురిగొలుపుతావో అలా చేసుకో,[76] వీరిపైకి నీ వద్దనున్న ఆశ్విక దళాల చేత, పదాతి దళాలచేత దాడి చేయించు,[77] సంపాదనలోనూ, సంతానంలోనూ వారితోపాటు భాగస్వామ్యం పొందు,[78] వారిని వాగ్దానాల వలలో బంధించు[79] – మరి షైతాన్ వాగ్దానాలయితే పచ్చి మోసం తప్ప మరేమీ కావు – నిశ్చయంగా, నా దాసులయిన వారిపైన నీకు ఎలాంటి అధికారం ప్రాప్తం కాదు,[80] మరి భారం మోపడానికయితే నీ ప్రభువే సరిపోతాడు."[81]

వీరి ఈ మంకుపట్టు సరిగ్గా షైతాన్ అనుసరణలో ఉంది. వాడు తొలి నుండీ మానవుని ఆది శత్రువు. వీరు ఈ వైఖరి నవలంబించి, వాస్తవానికి షైతాన్ ఉచ్చులో బిగుసుకుపోతున్నారు. ఆదమ్ సంతతిని ఈ ఉచ్చులో పడవేసి సర్వనాశనం చేయడానికి మానవ చరిత్ర ఆదిలోనే అతడు సవాలు విసిరాడు.

75. "నిర్మూలనం చేసివేయగలను" అంటే శ్రేయస్కరమార్గాన వారు కాళ్ళు మోపకుండా చేస్తాను అని భావం. మూలంలో ప్రయోగించిన 'ఇహ్‌తినాక్' అనే మూల పదానికి అసలు అర్థం, ఏదయినా వస్తువును వేరూ మొదలు లేకుండా పీకిపారవేయడం. మానవుని అసలు స్థానం దైవప్రాతినిధ్యం, దాని ప్రధాన బాధ్యత విధేయతా మార్గాన స్థిరంగా నిలవడం. అందువల్ల ఆ స్థానం నుండి అతడు తొలగిపోవడం అంటే, అది, ఒక చెట్టుకు వేరూ మొదలు లేకుండా పీకివేయటంతో సమానం.

76. మూలంలో ప్రయోగించిన పదానికి మూల పదం **'ఇస్తిఫ్‌జాజ్'** అనే పదం. దానికి అర్థం **'ఇస్తిఖ్‌ఫాఫ్'** అని వస్తుంది, అంటే ఒకరిని తేలికగా బలహీనునిగా చూసి అతను కొట్టుకుపోయేలా చెయ్యడం, లేదా అతని కాళ్ళు తడబడజేయడం.

77. ఈ వాక్యంలో షైతాన్‌ని ఒక బందిపోటు దొంగతో పోల్చడం జరిగింది. అతడు తన రౌతుల్నీ, పదాతి దళాలను తెచ్చి దాడి జరుపుతాడు. వారికి ఆదేశాలిస్తూ ఉంటాడు, అటు దోచుకోమని, ఇటు దాడి చేయమని, అక్కడ వినాశం వాటిల్లజేయమని అంటూ ఉంటాడు. షైతాన్ రౌతులు, పదాతి దళాలు అంటే ఉద్దేశం అసంఖ్యాకమయిన విభిన్న రూపాల్లో వివిధ స్థానాల్లో షైతాన్ ఉద్యమానికి సేవలు అందజేస్తున్న మానవులు, జిన్నులూ అన్నది.

78. ఇదొక ఎంతో అర్థవంతమయిన వాక్యం. ఇందులో షైతాన్, వాడి అనుయాయుల పరస్పర సంబంధాల చిత్రీకరణ జరిగింది. ఎవరయితే ధన సంపాదనలో, ధన వ్యయంలో షైతాన్ సూచనలను పాటిస్తాడో అతనితో షైతాన్ యాగాని ఖర్చు లేకుండా భాగస్వామి అయ్యాడన్న మాట. కష్టపడటంలో వాడి పాత్రలేదు, అపరాధం, పాపం, తప్పుడు పనుల దుష్ట పరిణామ ఫలాలలోనూ వాడికి భాగం లేదు, కాని ఈ తెలివిలేని వ్యక్తి, ఈ వ్యవహారంలో షైతాన్ తనకు సమాన భాగస్వామి, ఇంకా పెద్ద భాగస్వామి అయినట్టే వాడి సూచనల మేరకు నడచుకుంటాడు. అదే విధంగా సంతానమయితే మనిషికి చెందినదే, సంతానాన్ని పెంచడం పోషించడంలో అవసరమయిన కష్టనష్టాలు మనిషే భరిస్తాడు. కాని తన ఈ సంతానానికి అతడు షైతాన్ సూచనల మేరకు మార్గవిహీనత, నీతిబాహ్యతల శిక్షణ ఇస్తాడు, అంటే ఈ సంతానానికి తానొక్కడే తండ్రి కాదన్నట్టు, షైతాన్ కూడా తండ్రి అవడంలో తనతోపాటు భాగస్వామి అయినట్టు మసలుకుంటాడు.

79. అంటే వారిలో లేనిపోని ఆశలు రేకెత్తించు; వారిని బూటకపు ఆశల ఉచ్చులో పడవేయి; వారికి అరచేతిలో వైకుంఠం చూపెట్టు.

80. దీనికి రెండు అర్థాలు వస్తాయి; రెండూ వాటి స్థానాన సరయినవే. ఒకటి, నా దాసులను అంటే మానవులను బలవం

رَبُّكُمُ الَّذِيْ يُزْجِيْ لَكُمُ الْفُلْكَ فِي الْبَحْرِ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ ؕ اِنَّهٗ
كَانَ بِكُمْ رَحِيْمًا ۝ وَاِذَا مَسَّكُمُ الضُّرُّ فِي الْبَحْرِ ضَلَّ مَنْ تَدْعُوْنَ
اِلَّآ اِيَّاهُ ۚ فَلَمَّا نَجّٰىكُمْ اِلَى الْبَرِّ اَعْرَضْتُمْ ؕ وَ كَانَ الْاِنْسَانُ كَفُوْرًا ۝

66 - 72 మీ (యదార్థ) ప్రభువయితే ఆయనే, సముద్రంలో మీ ఓడల్ని నడిపించేవాడు,[82] ఆయన అనుగ్రహాన్ని మీరు అన్వేషించాలని.[83] వాస్తవం ఏమిటంటే, ఆయన మీ పట్ల అమితంగా దయగలవాడు. సముద్రంలో మీపైన ఆపద వచ్చి పడినప్పుడు ఆయన ఒక్కడే తప్ప, మీరు ఎవరెవరికయితే మొరపెట్టుకుంటారో వారంతా మటుమాయమయిపోతారు,[84] కాని ఆయన మిమ్మల్ని కాపాడి నేలన చేర్చగానే మీరు ఆయన పట్ల విముఖులయి పోతారు. నిజమే, మానవుడు ఎంతో కృతఘ్నుడయినవాడు.

తాన నీ దారిలోకి మరల్చుకుపోయే అధికారం నీకు వారి మీద ప్రాప్తం కాదు. కేవలం దారి తప్పించడానికి, దారి మళ్ళించడానికి, తప్పుడు సలహాలు ఇవ్వడానికి, అబద్ధపు వాగ్దానాలు చేయడానికి మాత్రమే నీకు అనుమతి ఉంటుంది. నీ మాట వినడం, వినకపోవడం ఆ నా దాసుల బాధ్యత. నీ అధికారం పరిమితమయింది. వారు నీ దారిన రాగోరినా రాగోరకపోయినా ఎట్టి పరిస్థితిలోనూ వారిని నీవు ఈడ్చుకు వెళ్ళేంత అధీనత మటుకు నీకు ప్రాప్తం కాదు. రెండవ అర్థం, నా ప్రత్యేక దాసులు, సద్వర్తనులు, సదాచారులపైన నీ అధికారం చెల్లదు. బలహీనులు, సంకల్పశూన్యులు నీ వాగ్దానాల వల్ల తప్పక మోసపోగలరు. కాని నా దాస్యం పట్ల స్థిరచిత్తులయి, నిలకడతో మెలిగేవారు నీ వశం కాజాలరు.

81. అంటే అల్లాహ్‌ను నమ్ముకున్నవారు, ఆయన అందజేసే మార్గదర్శకత్వం, సద్బుద్ధి, సహాయంపైనే భరోసా పెట్టుకున్న వారు - వారి ఈ నమ్మకం ఎన్నటికీ వమ్ము కాదు. వారికి మరే ఆసరా అవసరముండదు. అల్లాహ్ ఒక్కడే వారి మార్గదర్శకత్వానికీ సరిపోతాడు, వారికి చేయూతనివ్వడానికీ, సహాయపడటానికీ సరిపోతాడు. అయితే ఎవరు తమ శక్తిని నమ్ముకుంటారో లేదా అల్లాహ్ కాక మరెవరిని నమ్ముకుంటారో వారు ఈ పరీక్ష నుండి భద్రంగా బయటపడలేరు.

82. పై వచనక్రమంతో దీని సంబంధాన్ని అర్థం చేసుకునేందుకు ఈ రుకూలోని తొలి విషయాన్ని మరోసారి పరిశీలించాలి. అందులో ఇలా తెలుపడం జరిగింది: ఇబ్లీస్ (షైతాన్), సృష్టి ఆది నుండీ ఆదం సంతానం వెంటపడ్డాడు. దాన్ని కాంక్షలు, ఆకాంక్షలు, ఆశలు, బూటకపు వాగ్దానాల ఉచ్చులో బిగించి, సన్మార్గాన్నుండి తప్పించాలని చూస్తున్నాడు. తద్వారా, మానవ సంతానానికి దైవం ప్రసాదించిన ఘనతకు మానవులు తగరని నిరూపించాలని చూస్తున్నాడు. ఈ ప్రమాదం నుండి మనిషిని ఏదయినా రక్షించగలదంటే అది కేవలం ఒక్కటే: మానవుడు దైవదాస్యంపైన నిలకడ చూపాలి; మార్గదర్శకత్వం కొరకు, సహాయం కొరకు కేవలం ఆయన వైపునకే మరలాలి; ఆయన్నే తన వకీలు (నమ్మడానికి ఆధారం)గా చేసుకోవాలి. ఈ మార్గాన్ని కాదని మానవుడు మరే మార్గం అవలంబించినా షైతాన్ వలలో చిక్కుకోవడం తథ్యం- దీన్నిబట్టి తేలివచ్చే విషయం, దేవుని ఏకత్వపు సందేశాన్ని తిరస్కరిస్తున్నవారు, బహుదైవారాధన పట్ల పట్టుపడుతున్నవారు, స్వయంగా తమ వినాశాన్ని కోరుకుంటున్నారు. ఈ సందర్భ ఔచితిని బట్టే ఇక్కడ దేవుని ఏకత్వాన్ని ధ్రువపరచడమూ బహుదైవారాధనను ఖండించడమూ జరుగుతోంది.

83. అంటే సముద్రయానాల వల్ల ఒనగూడే ఆర్థిక, నాగరిక, శాస్త్రీయ, జ్ఞానపరమయిన ప్రయోజనాలను బాగా ఆకళింపు చేసుకోవడానికి ప్రయత్నించండి.

84. అంటే, మీ నిజ ప్రకృతి ఒకే దైవం తప్ప మరే ప్రభువునూ ఎరుగదనడానికి ఇది నిదర్శనం. మీ హృదయాంతరాళాలలో లాభనష్టాలు కలిగించే అధికారాలకు నిజస్వామి కేవలం ఆయన

أَفَأَمِنتُمۡ أَن يَخۡسِفَ بِكُمۡ جَانِبَ ٱلۡبَرِّ أَوۡ يُرۡسِلَ عَلَيۡكُمۡ حَاصِبٗا ثُمَّ لَا تَجِدُواْ لَكُمۡ وَكِيلًا ﴿٦٨﴾ أَمۡ
أَمِنتُمۡ أَن يُعِيدَكُمۡ فِيهِ تَارَةً أُخۡرَىٰ فَيُرۡسِلَ عَلَيۡكُمۡ قَاصِفٗا مِّنَ ٱلرِّيحِ فَيُغۡرِقَكُم بِمَا كَفَرۡتُمۡ
ثُمَّ لَا تَجِدُواْ لَكُمۡ عَلَيۡنَا بِهِۦ تَبِيعٗا ﴿٦٩﴾ وَلَقَدۡ كَرَّمۡنَا بَنِيٓ ءَادَمَ وَحَمَلۡنَٰهُمۡ فِي ٱلۡبَرِّ وَٱلۡبَحۡرِ
وَرَزَقۡنَٰهُم مِّنَ ٱلطَّيِّبَٰتِ وَفَضَّلۡنَٰهُمۡ عَلَىٰ كَثِيرٖ مِّمَّنۡ خَلَقۡنَا تَفۡضِيلٗا ﴿٧٠﴾ يَوۡمَ ع
نَدۡعُواْ كُلَّ أُنَاسِۭ بِإِمَٰمِهِمۡۖ فَمَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ فَأُوْلَٰٓئِكَ يَقۡرَءُونَ كِتَٰبَهُمۡ
وَلَا يُظۡلَمُونَ فَتِيلٗا ﴿٧١﴾ وَمَن كَانَ فِي هَٰذِهِۦٓ أَعۡمَىٰ فَهُوَ فِي ٱلۡأٓخِرَةِ أَعۡمَىٰ وَأَضَلُّ سَبِيلٗا ﴿٧٢﴾

అవునూ, అయితే మీరు ఈ విషయంలో పూర్తిగా నిశ్చింతగా ఉన్నారా, దైవం నేలపైనే ఎప్పుడయినా మిమ్మల్ని భూమిలో పాతిపెడతాడేమో, లేదా మీ మీదికి రాళ్ళు కురిపించే సుడిగాలి పంపిస్తాడేమో, దాన్నుండి కాపాడే ఏ సహాయకుడినీ మీరు పొందలేరేమో (మీకు భయం కలగదా)? మరేమో, దైవం ఇంకెప్పుడయినా మిమ్మల్ని సముద్రంలోకి తీసుకువెళ్ళగా మీ కృతఘ్నత కారణంగా మీ పైకి తీవ్రమయిన తుఫాను గాలులు పంపి మిమ్మల్ని ముంచివేస్తాడేమో, మరి ఆ మీ పరిణామానికి ఆయన్ని విచారించ గలవాడూ మీకు ఎవడూ దొరకకపోతాడేమో, మీకు ఏ మాత్రం భయం లేదా? – ఇది కేవలం మా అనుగ్రహమే, మేము ఆదమ్ సంతానానికి గౌరవప్రతిపత్తులనిచ్చాము, వారికి నేలపైనా నీటిలోనూ వాహనాలను ప్రసాదించాము, వారికి పరిశుద్ధ పదార్థాల ఉపాధినిచ్చాము, మా సృష్టిరాశులు అనేకవాటిపైన అతి ప్రధానంగా ఆధిక్యతనిచ్చాము.[85] ع 7 ఇంకా ఊహించండి ఆ రోజును, ఆనాడు మేము ప్రతి మానవ వర్గాన్ని దాని నాయకుడితోపాటు పిలిపిస్తాము. అప్పుడు, ఎవరికయితే వారి ఆచరణాపత్రం కుడిచేతికి ఇవ్వబడుతుందో వారు తమ కార్యసిద్ధి పత్రాన్ని చదువుకుంటారు,[86] వారికి ఈషన్మాత్రమూ అన్యాయం జరగదు. మరెవడయితే ఈ ప్రపంచంలో గుడ్డివానిగానే ఉండిపోయాడో అతడు పరలోకంలోనూ గుడ్డివానిగానే ఉండిపోతాడు, ఇంకా దారి కనుగొనడంలో అతనికన్నా అధ్వాన్నంగా నిష్ఫలుడవుతాడు.

ఒక్కడే అనే స్పృహ సజీవంగా ఉంది. లేకపోతే ఆపదలో ఆదుకోవలసిన అసలు సమయంలో ఆ ఒక్క దైవం తప్ప మరే ఆపద్బాంధవుడూ మీకు గుర్తుకురాడేమిటీ? ఇంకా వివరాలకు చూడండి, యూనుస్ : పాదసూచి 31.

85. అంటే ఇదొక బహిరంగ యదార్థం. మానవాళికి భువిపైనా, దాని వస్తుసామగ్రిపైనా ఉన్న ఈ అధికారం ఏ జిన్నో, దైవదూతో, గ్రహమో అందజేయలేదు; లేదా ఏ మహనీయుడో, ప్రవక్తో తన తోటి మానవరాశికి ఈ అధికారాన్ని ఇప్పించలేదు. ఇది నిస్సందేహంగా అల్లాహ్ ప్రసాదించినదే, ఆయన కటాక్షమే. అలాంటప్పుడు మానవుడు ఇంత గొప్ప స్థాయిపైన నియుక్తుడయి, దైవాన్ని కాదని, ఆయన సృష్టితాల సమక్షంలో మోకరిల్లడం కన్నా పెద్ద మూర్ఖత్వం, అజ్ఞానం మరేదయినా ఉందా?

86. ఈ విషయం దివ్యఖుర్ఆన్‌లో అనేక చోట్ల ప్రస్తావించ బడింది. ప్రళయ దినాన సదాచారులకు వారి ఆచరణాపత్రం కుడి చేతిలో ఇవ్వబడుతుంది, వారు సంబరపడుతూ దాన్ని చూసుకుంటారు, ఇతరులకూ చూపిస్తారు. పోతే, దుర్వర్తనులకు

وَإِنۡ كَادُوا لَيَفۡتِنُونَكَ عَنِ الَّذِيٓ أَوۡحَيۡنَآ إِلَيۡكَ لِتَفۡتَرِيَ عَلَيۡنَا غَيۡرَهُۥ ۖ وَإِذًا لَّاتَّخَذُوكَ خَلِيلًا ﴿٧٣﴾ وَلَوۡلَآ أَن ثَبَّتۡنَٰكَ لَقَدۡ كِدتَّ تَرۡكَنُ إِلَيۡهِمۡ شَيۡـًٔا قَلِيلًا ﴿٧٤﴾ إِذًا لَّأَذَقۡنَٰكَ ضِعۡفَ ٱلۡحَيَوٰةِ وَضِعۡفَ ٱلۡمَمَاتِ ثُمَّ لَا تَجِدُ لَكَ عَلَيۡنَا نَصِيرًا ﴿٧٥﴾ وَإِن كَادُوا لَيَسۡتَفِزُّونَكَ مِنَ ٱلۡأَرۡضِ لِيُخۡرِجُوكَ مِنۡهَا وَإِذًا لَّا يَلۡبَثُونَ خِلَٰفَكَ إِلَّا قَلِيلًا ﴿٧٦﴾

73 -75 ముహమ్మద్, శక్తివంచన లేకుండా ప్రయత్నాలు జరిగాయి- నిన్ను ఉపద్రవ పరీక్షలో పడవేసి, మేము నీ వద్దకు పంపిన వహీ నుండి నిన్ను మరల్చివేయడానికి; తద్వారా నీ అంతట నీవు వేరే ఏదయినా మాట మా పేరిట కల్పించాలని చూశారు.[87] నీవు అలా చేసి ఉన్నట్లయితే వారు నిన్ను తప్పకుండా తమ మిత్రునిగా చేసుకునేవారే. మేము నిన్ను సుస్థిరపరచి ఉండకపోతే నీవు వారి వైపునకు ఎంతో కొంత మ్రొగ్గిపోవడం కూడా జరిగేదే. కాని నీవు అలా చేసి ఉన్నట్లయితే మేము నీకు ప్రపంచంలోనూ రెండింతల యాతనను చవిచూపేవారము, పరలోకంలోనూ రెండింతల యాతన లభించేది, అప్పుడు నీవు మాకు ప్రతిగా ఏ సహాయకుడినీ పొందే వాడివి కావు.[88]

76 ఈ జనం దీనికి కూడా సర్వసన్నద్ధంగా ఉన్నారు, నీ అడుగుల్ని ఈ నేల నుండి పెకిలించివేయాలని, నిన్ను ఇక్కడి నుండి తరిమి వేయాలని అనుకున్నారు. కాని ఒకవేళ వారు అలా చేసినట్లయితే నీ తరువాత స్వయంగా వీరున్నూ ఇక్కడ ఎంతో సేపు నిలువలేకపోతారు.[89]

వారి దురాచరణా పత్రం వారి ఎడమ చేతిలో ఇవ్వబడుతుంది. వారు దాన్ని తీసుకోగానే వెనక దాచుకోవడానికి యత్నిస్తారు. చూడండి, అల్ హాక్కా 19, 28; ఇన్షికాక్ : 7, 13.

87. గత పది పన్నెండేళ్ళ నుండి ప్రవక్త మహనీయుల (స)కు మక్కాలో ఎదురవుతున్న పరిస్థితుల ప్రస్తావన ఇది. మక్కా తిరస్కారులు ఏ విధంగానయినా ఆయన అందజేస్తున్న దేవుని ఏకత్వపు ఆ సందేశ ప్రచారం నుండి ఆయన్ని తొలగించాలని నడుం కట్టుకున్నారు. అలాగే వారు ఆచరిస్తున్న బహుదైవారాధన, అజ్ఞానపు ఆచారాలతో ఆయన ఎంతో కొంత రాజీపడేలా ఏ విధంగానయినా ఆయన్ని వివశులు చేయాలని యత్నిస్తున్నారు. ఈ ఉద్దేశ్యంతో ఆయన్ని ఏదయినా ఉపద్రవంలో పడవేయాలని శాయశక్తులా ప్రయత్నించారు. వంచనకు పాల్పడ్డారు, ఆశలు చూపారు, బెదిరించారు, అసత్య ప్రచారపు సుడిగాలి లేవనెత్తారు, అన్యాయం దౌర్జన్యం జరిపారు, ఆర్థిక ఒత్తిడి తెచ్చారు, సామాజిక బహిష్కరణను ప్రయోగించారు, ఒక మనిషి సంకల్పాన్ని దీక్షను నిష్ఫలం చేయడానికి చేయగలిగినవన్నీ చేసి చూసుకున్నారు.

88. పరమ ప్రభువు ఈ గాథను ఆసాంతం సమీక్షిస్తూ రెండు విషయాలు సెలవిస్తున్నాడు. ఒకటి, నీవు సత్యాన్ని సత్యంగా గ్రహించిన తరువాత మిథ్యతో ఏదయినా రాజీ కుదుర్చుకుంటే చెడిపోయిన ఈ జాతి నీ ఎడల తప్పక సంతసించేది. కాని దైవాగ్రహం నీ మీద ప్రజ్వలించేది, నీకు ఇహలోకంలోనూ పరలోకంలోనూ ఉభయత్రా రెండింతల శిక్ష పడేది. రెండు, మానవుడు దైవప్రవక్త అయినప్పటికీ తన స్వంత శక్తిసామర్థ్యాల ఆధారంగా మిథ్యావాదం చెలరేపే ఈ తుఫానును, దేవుని సహాయం, ఆయన ప్రసాదించే సద్బుద్ధి తనకు తోడవనంతవరకు ఎదుర్కోలేడు. నిశ్చయంగా అల్లాహ్ అనుగ్రహించిన సహన స్థయిర్యాల వల్లనే ప్రవక్త మహనీయులు (స) సత్యం, ధర్మం పట్ల తన వైఖరి మీద కొండలా నిలకడ చూపగలిగారు; ఎలాంటి ఉధృతమయిన ఆపదల వరదయినా ఆయన్ని ఆయన స్థానం నుండి ఇసుమంతయినా కదలించలేకపోయింది.

سُنَّةَ مَنۡ قَدۡ اَرۡسَلۡنَا قَبۡلَكَ مِنۡ رُّسُلِنَا وَلَا تَجِدُ لِسُنَّتِنَا تَحۡوِيۡلًا ﴿٧٧﴾ اَقِمِ الصَّلٰوةَ ع ٨

لِدُلُوۡكِ الشَّمۡسِ اِلٰى غَسَقِ الَّيۡلِ وَقُرۡاٰنَ الۡفَجۡرِ ؕ اِنَّ قُرۡاٰنَ الۡفَجۡرِ كَانَ مَشۡهُوۡدًا ﴿٧٨﴾ وَ

مِنَ الَّيۡلِ فَتَهَجَّدۡ بِهٖ نَافِلَةً لَّكَ ۖ عَسٰٓى اَنۡ يَّبۡعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحۡمُوۡدًا ﴿٧٩﴾

77 ఇది మా స్థాయి ఆచరణా విధానం, నీకు పూర్వం మేము పంపిన సందేశహరులందరి విషయంలోనూ మేము దీన్నే అవలంబించాము,[90] మా ఆచరణా విధానంలో నీవు ఎటువంటి మార్పునూ కానలేవు. ع 8

78 - 79 నమాజ్‌ను స్థాపించు,[91] ప్రొద్దు వ్రాలినప్పటి నుండి[92] రేయి చీకటి వరకు,[93] ఫజ్ర్ వేళన ఖుర్ఆన్‌ని కూడా నిర్బంధంగా పాటించు.[94] ఎందుకంటే, వేకువ ఝామున ఖుర్ఆన్ సాక్ష్యం పొందినదయి ఉంటుంది.[95] రాత్రుళ్ళలో తహజ్జుద్ నమాజ్ చెయ్యి,[96] ఇది నీ కొరకు అదనం.[97] నీ ప్రభువు నిన్ను ఉన్నత ప్రశస్త స్థానంలో ప్రతిష్ఠింపజేయడం అసంభవమేమీ కాదు.[98]

89. ఇది స్పష్టమయిన భవిష్యవాణి. అప్పుడది ఒక బెదరింపులా అగుపించేది. కాని పది పదకొండేళ్ళలోపునే దీని అక్షరక్షరం నిజమని రుజువయింది. ఈ సూరా అవతరించిన ఒక సంవత్సరానికే ప్రవక్త మహనీయులు (స) స్వదేశం వదలి వెళ్ళడం తప్ప గత్యంతరంలేని పరిస్థితులు కల్పించారు మక్కా తిరస్కారులు. ఆ తరువాత 8 ఏళ్ళకు మించి గడవకముందే ఆయన విజేతగా మక్కా పుణ్యపురిలోకి ప్రవేశించారు. ఆపైన రెండేళ్ళలోపునే అరేబియా భూభాగం బహుదైవారాధకుల ఉనికి లేకుండా ప్రక్షాళింపబడింది. తరువాత ఆ దేశంలో నివసించే ప్రతి వ్యక్తి ముస్లిమ్‌గానే నివసించాడు; బహుదైవారాధకునిగా అక్కడ నిలువలేకపోయాడు.

90. అంటే ప్రవక్తలందరి విషయంలో అల్లాహ్ వ్యవహారం ఇలాగే ఉండేది. ఒక జాతి ప్రవక్తల్ని హతమార్చినా లేదా వారిని దేశం నుండి బహిష్కరించినా అది ఆ తరువాత ఎంతోకాలం తన స్థానాన నిలువలేకపోయింది. దేవుని యాతన దాన్ని అంతమొందించడమో లేదా ఏదయినా శత్రుదేశం దాన్ని స్వాధీనపరచుకోవడమో లేదా ఆ ప్రవక్త అనుయాయులు దాన్ని లోబరచుకోవడమో జరిగింది.

91. కష్టాలు, విపత్తుల ఈ సుడిగాలిని ప్రస్తావించిన తరువాత వెంటనే నమాజ్‌ని స్థాపించే ఆదేశం ఇచ్చి అల్లాహ్ ఓ సూక్ష్మమయిన సూచన చేశాడు: ఇలాంటి పరిస్థితుల్లో ఒక విశ్వాసికి అవసరమయిన స్థయిర్యం, నిలకడ నమాజ్ సంస్థాపన ద్వారానే ప్రాప్తమవుతుంది అన్నది.

92. మూలంలోని دلوك الشمس 'దులూకుష్షమ్స్' అనే పదబంధానికి మేము 'ప్రొద్దువ్రాలడం' అని అనువదించాము. కొందరు ప్రవక్త సహచరులు, వారి అనుయాయులు 'దులూక్' అంటే 'అస్తమయం' అన్న అర్థాన్నీ గ్రహించినా వారిలో అత్యధిక మంది అభిప్రాయంలో అది, సూర్యుడు నిండు మధ్యాహ్నం దాటి వ్రాలడాన్నే సూచిస్తుంది. హజ్రత్ ఉమర్(ర), ఇబ్ను ఉమర్ (ర), అనస్ బిన్ మాలిక్, అబూ బర్జా అస్లమీ, హసన్ బస్రీ, షఅబి, అతా, ముజాహిద్, ఒక ఉల్లేఖనం రీత్యా ఇబ్ను అబ్బాస్ కూడా ఈ భావాన్నే సమర్థించారు. ఇమామ్ ముహమ్మద్ బాకర్, ఇమామ్ జాఫర్ సాదిక్ కూడా ఈ మాటనే ధ్రువీకరించినట్లు ఉల్లేఖనా లున్నాయి. అంతేకాదు, కొన్ని హదీసుల్లోనూ ప్రవక్త మహనీయులు (స) స్వయంగానూ 'దులూకుష్షమ్సు' అన్న దానికి ఇదే వివరణ ఇచ్చినట్లు ఉంది, అయితే ఈ ఉల్లేఖనాల ప్రామాణికత అంత గట్టిది కాదన్నది వేరే విషయం.

93. మూలంలోని غسق الليل "గసకల్లైల్" అన్న పదాలకు కొందరు "రేయి చీకటి చిక్కబడిన తరువాత" అని భావం చెప్పారు, కొందరేమో అర్ధ రాత్రి అని భావం అనుకున్నారు. మొదటి భావాన్ని స్వీకరిస్తే "ఇషా" (రాత్రి నమాజ్) ప్రారంభ వేళ అనుకోవలసి ఉంటుంది. రెండవ భావాన్ని అంగీకరిస్తే

"ఇషా" వేళ చివరి దశ అని దీని సంకేతంగా గ్రహించవలసి ఉంటుంది.

94. మూలంలోని 'ఫజ్ర్' అనే పదానికి నిఘంటువు అర్థం, 'వేగుపొడుపు'. అంటే ప్రప్రథమంగా రేచీకటిని చీల్చుకుని పగటి వెలుగు పొడిచేవేళ అని అర్థం.

ఫజ్ర్ వేళన ఖుర్ఆన్ అంటే ఫజ్ర్ నమాజ్ అని భావం. దివ్యఖుర్ఆన్‌లో నమాజ్‌కు ఒక్కోచోట సలాత్ అన్న పదం వాడబడింది. మరోచోట దాని విభిన్న అంశాలలో ఏదైనా ఒక అంశాన్ని పేర్కొని పూర్తి నమాజ్‌గా ఉద్దేశించడం జరిగింది. ఉదాహరణకు 'తస్‌బీహ్' (దేవుని పరిశుద్ధత కొనియాడుట); హమ్ద్ (స్తవనం); జిక్ర్ (సంస్మరణ); కియామ్ (నిలబడుట); రుకూ (వంగుట); సుజూద్ (సాష్టాంగప్రణామాలు) మొదలయిన అంశాలను పేర్కొనటం జరిగింది. అలాగే ఇక్కడ ఫజ్ర్ వేళలో ఖుర్ఆన్ పఠనం అంటే కేవలం ఖుర్ఆన్ చదవడం కాదు, నమాజ్‌లో ఖుర్ఆన్ చదవడం అని భావం. ఈ విధంగా దివ్యఖుర్ఆన్, ఈ ప్రస్తావనల ద్వారా నమాజ్‌లో ఏ ఏ అంశాలుండటం అవసరమో కూడా సంకేతప్రాయంగా చెప్పివేసింది. ఈ సూచనల దిశలోనే ప్రవక్త మహనీయులు (స) నేడు ముస్లిముల ఆచరణలో ఉన్న నమాజ్ స్వరూపాన్నీ, పద్ధతినీ నిర్ణయించారు.

95. 'వేకువ ఝామున ఖుర్ఆన్ సాక్ష్యం పొందినదయి ఉంటుంది' అని అంటే భావం, దైవదూతలు దానికి సాక్షీభూతులయి ఉంటారని. దీన్ని హదీసుల్లోనూ విశదంగా తెలుపడం జరిగింది. దైవదూతలు ప్రతి నమాజ్‌కు, ప్రతి సత్కార్యానికీ సాక్షులవుతారన్నది వాస్తవమే. అయినప్పటికీ ఫజ్ర్ నమాజ్‌లో ఖుర్ఆన్ పారాయణానికి వారి సాక్ష్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. అంటే స్పష్టంగా, దానికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యముందన్న మాట. ఈ కారణంగానే ప్రవక్త మహనీయులు (స) ఫజ్ర్ నమాజ్‌లో సుదీర్ఘంగా పారాయణం చేసే పద్ధతిని అవలంబించారు. దాన్నే సహచరులు సయితం అనుసరించారు. తరువాతి ధర్మవేత్తలు దాన్ని 'ముస్తహబ్' లేక వాంఛనీయంగా నిర్ణయించారు.

ఈ ఆయత్‌లో సంగ్రహంగా, మేరాజ్ సందర్భంలో ఫర్జ్ (విధి)గా నియమించబడిన అయిదు పూటల నమాజ్‌కు వేళల నిర్ణయం, వ్యవస్థీకరణ ఏ విధంగా చేయాలో తెలుపడం జరిగింది. ఆదేశం ఇలా అయింది: ఒక నమాజ్ సూర్యోదయానికి పూర్వం చేసుకోవాలి. మిగతా నాలుగు పూటల నమాజులు ప్రొద్దువ్రాలిన తరువాత మొదలయి నిశారాత్రి వరకు చేసుకోవాలి. ఈ ఆదేశాన్ని వివరించడానికి జిబ్రీల్ (అ) పంపబడ్డారు. ఆయన సరయిన వేళలను ప్రవక్తశ్రీ (స)కు ఉపదేశించారు. దానికనుగుణ్యమయిన ఉల్లేఖనం అబూదావూద్, తిర్మిజీ గ్రంథాలలో ఇబ్ను అబ్బాస్ చేత ఉటంకించబడింది. దాని ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు:

> "జిబ్రీల్ నాకు రెండు సార్లు బైతుల్లాహ్ (దైవగృహం) వద్ద నమాజ్ చేయించి చూపారు. మొదటి రోజు జుహర్ నమాజ్ చేయించిన సమయం, అప్పుడప్పుడే సూర్యుడు నడినెత్తి నుండి పడమటికి వాలి, నీడ ఇంకా ఒక 'చెప్పువారు' కన్నా ఎక్కువ కానప్పటిది. తరువాత అస్ర్ నమాజ్ చేయించినపుడు ప్రతి వస్తువు నీడ దాని నిడువుకు సమానంగా ఉండింది. ఆపైన మగ్రిబ్ నమాజ్, రోజా పాటించే వారు ఇఫ్తార్ చేసే వేళన చేయించారు. ఆ తరువాత ఇషా నమాజ్ సాయం కాలపు అరుణిమ అలా మాయమవగానే చేయించారు. ఇంకా ఫజ్ర్ నమాజ్ చేయించిన వేళ, రోజా పాటించే వారికి అన్నపానీయాలు నిషిద్ధమయిపోయే సమయం. మరుసటి రోజున ఆయన జుహర్ నమాజ్, ప్రతి వస్తువు నీడ దాని నిడువుకు సమానమయినప్పుడు చేయించారు. అస్ర్ నమాజ్ చేయించింది, ప్రతి వస్తువు నీడ దాని నిడువుకు రెండింతలయిన వేళకు. మగ్రిబ్ నమాజ్ ఏమో, రోజా పాటించే వారు రోజా విరమించే (ఇఫ్తార్ చేసే) సమయాన చేయించారు. ఇషా నమాజ్, ఒక జాముకన్నా అధిక రాత్రి గడచిన తరువాతను, ఫజ్ర్ నమాజ్, (ఉషోదయపు) వెలుగు వ్యాపించిన తరువాత చేయించారు. అప్పుడు జిబ్రీల్ నా వైపునకు తిరిగి, ముహమ్మద్, ప్రవక్తలు నమాజ్ చేసే వేళలు ఇవే. నమాజ్ చేసే సరయిన వేళలు ఈ రెండు సమయాల మధ్యనున్నాయి." (అంటే మొదటి రోజు వేళలు ప్రతి పూట నమాజ్‌కు ప్రారంభ సమయాలని, రెండవ రోజు వేళలు ఆయా పూటల నమాజ్‌కు అంతిమ సమయాలని తెలుపడం జరిగింది. నమాజ్ ప్రతి పూట ఆ రెండు అంచుల మధ్యన చేయాలి.)

స్వయంగా దివ్యఖుర్ఆన్‌లోనూ ఈ అయిదు పూటల నమాజ్ వేళలను విభిన్న సందర్భాలలో సూచనప్రాయంగా తెలుపడం

జరిగింది. ఉదాహరణకు, హూద్ సూరాలో

اَقِمِ الصَّلٰوةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا
مِّنَ الَّيْلِ ۔ (آیت ۱۱۴)

నమాజ్‌ను స్థాపించండి, పగటి రెండు అంచులపైన (అంటే ఫజ్ర్, మగ్రిబ్ నమాజులు), కొంత రేయి గడచిన తరువాత (అంటే ఇషా నమాజ్): (హూద్:114).

తాహా సూరాలో:

وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ
الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا وَمِنْ اٰنَآئِ
الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ ۔ (آیت ۱۳۰)

నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పరిశుద్ధతను కొనియాడు- సూర్యోదయానికి పూర్వం (ఫజ్ర్), సూర్యాస్తమయానికి పూర్వం (అస్ర్), ఇంకా రాత్రి వేళల్లోనూ పరిశుద్ధతను స్తుతించు (ఇషా), మరి పగటి అంచులపైన కూడా (అంటే, ఫజ్ర్, జుహ్ర్, మగ్రిబ్) (తాహా: 13).

రూమ్ సూరాలో సెలవీయడం జరిగింది :

فَسُبْحٰنَ اللّٰهِ حِيْنَ تُمْسُوْنَ وَحِيْنَ
تُصْبِحُوْنَ ۔ وَلَهُ الْحَمْدُ فِي السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَعَشِيًّا وَّحِيْنَ تُظْهِرُوْنَ ۔

(آیات ۱۷-۱۸)

కనుక అల్లాహ్ పరిశుద్ధతను కొనియాడండి, మీరు సాయంత్రం చేసుకున్నప్పుడు (మగ్రిబ్), ఉదయం చేసుకున్నప్పుడు (ఫజ్ర్). స్తోత్రం కేవలం ఆయనకే చెల్లు- ఆకాశాల్లోనూ భూమిలోనూ. ఆయన పవిత్రతను కీర్తించు పగటి చివరి భాగంలో (అస్ర్), మీరు మధ్యాహ్నం చేసుకున్నప్పుడు (జుహ్ర్). (రూమ్ : 17, 18)

నమాజ్ వేళల ఈ వ్యవస్థను నియమించడంలో పాటించిన ఔచిత్యాలలో ఒకటి, సూర్యుని పూజించేవారి ఆరాధనా సమయాలను తప్పించడం. అన్ని కాలాల్లోనూ బహు దైవారాధకులు సూర్యుణ్ణి, దేవతలందరిలోకెల్లా పెద్ద దేవుడుగా లేదా మహాదేవుడుగా కొలిచారు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాలు ప్రత్యేకంగా వారి ఆరాధనా సమయాలుగా ఉంటాయి. అందువల్ల ఆ సమయాల్లో నమాజ్ చెయ్యడాన్ని నిషేధించడం జరిగింది. అంతేకాక, సూర్యుని ఆరాధించడం అధికంగా దాని ఉత్థాన సమయాల్లో జరిగేది. అందువల్ల ఇస్లామ్‌లో పగటి నమాజులు సూర్యుడు వ్రాలిన తరువాత చేయడం మొదలెట్టాలని ఉదయం పూట నమాజ్ సూర్యోదయానికి ముందే చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ ఔచిత్యాన్ని ప్రవక్తశ్రీ(స) స్వయంగా అనేక హదీసుల్లో వివరించారు. తదనుగుణంగా ఒక హదీసులో హజ్రత్ అమ్ర్ బిన్ అబస (ర) ఇలా ఉల్లేఖించారు: నేను దైవప్రవక్త (స)ని నమాజ్ వేళలను గురించి అడిగాను. అప్పుడు ఆయన ఇలా తెలిపారు:

صل صلوة الصبح ثم اقصر عن
الصلوة حين تطلع الشمس حتى
ترتفع فانها تطلع حين تطلع
بين قرني الشيطن وحينئذ يسجد
له الكفار ۔

"ఉదయం పూట నమాజ్ చేయండి. పొద్దుపొడవడం మొదలయితే నమాజ్‌ని ఆపివేయండి, బాగా పొద్దెక్కే వరకు ఆగండి. ఎందుకంటే సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు, షైతాన్ కొమ్ముల మధ్య నుండి ఉదయిస్తాడు. అప్పుడు తిరస్కారులు సూర్యునికి సజ్దా చేస్తారు.

ఆపైన ఆయన అస్ర్ నమాజ్‌ని ప్రస్తావించి ఇలా సెలవిచ్చారు:

ثم اقصر عن الصلوة حتى تغرب
الشمس فانها تغرب بين قرني
الشيطن وحينئذ يسجد لها الكفار

(رواه مسلم)

"అప్పుడు నమాజ్‌ని ఆపివేయండి, సూర్యాస్తమయం అయ్యే వరకు. ఎందుకంటే సూర్యుడు షైతాన్ కొమ్ములకు మధ్యన అస్తమిస్తాడు, అప్పుడూ తిరస్కారులు సూర్యుని పూజిస్తారు." (ముస్లిమ్)

وَقُلْ رَّبِّ اَدْخِلْنِيْ مُدْخَلَ صِدْقٍ وَّاَخْرِجْنِيْ مُخْرَجَ صِدْقٍ وَّاجْعَلْ لِّيْ مِنْ لَّدُنْكَ سُلْطٰنًا نَّصِيْرًا ﴿٨٠﴾ وَقُلْ جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ ۭ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا ﴿٨١﴾

80 ఇలా ప్రార్థించు, "ప్రభూ, నన్ను నీవు ఎక్కడికి తీసుకు వెళ్ళినా సత్యంతోపాటే తీసుకువెళ్ళు, మరెక్కడి నుండి బయలుదేరజేసినా సత్యంతోపాటే బయలుదేరజేయి,[99] నీ వద్ద నుండి ఒక అధికార సత్తాను నాకు అండగా చేకూర్చు."[100]

81 మరిలా ప్రకటించు, "సత్యం వచ్చేసింది, అసత్యం సమసిపోయింది; అసత్యమయితే సమసి పోవలసినదే."[101]

ఈ హదీసులో సూర్యుడు షైతాన్ కొమ్ముల మధ్య నుండి ఉదయించడం, కొమ్ముల మధ్యన అస్తమించడం అనేది నిజానికి ఉపమానం. షైతాన్ సూర్యోదయ, అస్తమయాలను జనులకు మహా పరీక్షా ఉపద్రవంగా రూపొందిస్తాడు. అంటే, ఉదయం, అస్తమయం వేళల్లో దాన్ని చూసి దానికి సజ్దా చేస్తున్నారంటే దాన్ని షైతాన్ తన తలపై పెట్టుకునే వచ్చినట్లు, తలపైనే పెట్టుకుని వెళ్ళిపోయినట్లు అనిపిస్తుంది. ఈ ఉపమానానికి ప్రవక్తశ్రీ (స) స్వయంగానే "ఆ సమయంలో తిరస్కారులు దానికి సజ్దా చేస్తూ ఉంటారు" అని చెప్పి ఆ చిక్కుముడి విప్పారు.

96. 'తహజ్జుద్' అంటే నిద్రను భంగపరచి లేవడం అన్నమాట. అందువల్ల రాత్రి సమయంలో 'తహజ్జుద్' చేయడమంటే రాత్రిలో ఒక భాగం పడుకున్న తరువాత లేచి నమాజ్ చేయాలి అన్నది.

97. 'నఫ్ల్' అంటే 'విధికి మించిన' అని అర్థం. దీన్ని బట్టి సూచన ఏమిటో దానంతట అదే తేలిపోతుంది. మునుపటి ఆయత్‌లో వివరించిన వ్యవస్థలోని అయిదు వేళల నమాజ్ విధి (ఫర్జ్) అయినవి, ఈ ఆరవ పూట నమాజ్ ఫర్జ్‌కన్నా అధికమయిన అదనపు నమాజ్ అని భావం.

98. అంటే ప్రపంచంలోనూ పరలోకంలోనూ సృష్టిలో సర్వమూ నిన్ను ప్రశంసించే ఉన్నత స్థాయికి నిన్ను చేర్చడం. అన్ని వైపుల నుంచి నీపై కీర్తి ప్రతిష్ఠల వర్షం కురియాలి, నీ ఉనికి కొనియాడదగినదిగా రూపొందాలి. నేడు నీ విరోధులు నిన్ను తిట్లతో, అపనిందలతో సత్కరిస్తున్నారు, దేశమంతటా నిన్ను అప్రతిష్ఠపాలు చేయడానికి అబద్ధపు నిందల గాలిదుమారం లేపారు. కాని అదో, ఆ సమయం ఎంతో దూరంలో లేదు, అప్పుడు ప్రపంచం నీ పొగడ్తలతో మారుమోగుతుంది. పరలోకం లోనూ అందరి గౌరవాదరణలకు, స్తుతికి పాత్రుడవవుతావు. ప్రళయ దినాన ప్రవక్త మహనీయులు (స) సిఫారసు చేసే స్థానంలో నిలువడం కూడా ప్రశస్త స్థాయికి ఒక రూపమే.

99. ఈ దుఆ చేయమని ఉపదేశించడాన్ని బట్టి హిజ్రత్ చేసే సమయం ఇక చాలా దగ్గరపడిందని తెలుస్తోంది. అందువల్ల సత్యతా ఆధారం నీ పట్టు నుండి ఎన్నటికీ జారిపోకుండా, ఎక్కడి నుండి బయలుదేరినా సత్యత కొరకే బయలుదేరేలా, ఎక్కడ కాలిడినా సత్యతతోపాటే వెళ్ళేలా చేయమని నీవు ప్రార్థించాలని బోధించడం జరిగింది.

100. అంటే స్వయంగా నాకే అధికార సత్తానయినా ప్రసాదించు లేదా ఏ ప్రభుత్వాన్నయినా నాకు సహాయపడేలా చెయ్యి. ఆ సత్తాతో నేను ప్రపంచంలోని చెడుగును చక్కదిద్దడానికి, నీతిబాహ్యమయిన పోకడల, పాపభూయిష్టమయిన చర్యల వెల్లువను ఆపడానికి, నీ న్యాయపరమయిన శాసనాన్ని అమలుపరచడానికి వీలు కల్పించు. ఈ ఆయత్ వ్యాఖ్యానంలో హసన్ బస్రీ, కతాదా చెప్పిన విషయం ఇదే. దీన్నే ఇబ్ను జరీర్, ఇబ్ను కసీర్ లాంటి గొప్ప గొప్ప వ్యాఖ్యాతలు అనుసరించారు. దీన్నే ధ్రువపరుస్తోంది ప్రవక్త మహనీయుల ఈ హదీసు:

إِنَّ اللّٰهَ لَيَزَعُ بِالسُّلْطَانِ مَا لَا يَزَعُ بِالْقُرْاٰنِ،

"అల్లాహ్ వేటినయితే ఖుర్ఆన్ ద్వారా నిరోధించడో వాటిని ఆయన ప్రభుత్వ సత్తా ద్వారా నిరోధిస్తాడు." దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, ప్రపంచంలో ఇస్లామ్ కోరుకునే సంస్కరణ కేవలం

وَنُنَزِّلُ مِنَ الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ ۙ وَلَا يَزِيْدُ الظّٰلِمِيْنَ اِلَّا
خَسَارًا ﴿٨٢﴾ وَاِذَآ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ اَعْرَضَ وَنَاٰ بِجَانِبِهٖ ۚ وَاِذَا مَسَّهُ الشَّرُّ كَانَ
يَـُٔوْسًا ﴿٨٣﴾ قُلْ كُلٌّ يَّعْمَلُ عَلٰى شَاكِلَتِهٖ ؕ فَرَبُّكُمْ اَعْلَمُ بِمَنْ هُوَ اَهْدٰى سَبِيْلًا ﴿٨٤﴾ ع ٩

82 - 84 మేము ఈ ఖుర్ఆన్ అవతరణాక్రమంలో అవతరింపజేస్తున్నదేదయినా నమ్మేవారికి అది ఆసాంతం ఆరోగ్యప్రదం, కారుణ్యం; కాని దుర్మార్గులకు అది ఒక్క నష్టాన్ని తప్ప మరిదేన్నీ అధికం చెయ్యదు.[102] మానవుని పరిస్థితి ఏమిటంటే, మేము అతనికి వరప్రసాదాన్ని అనుగ్రహించినపుడు అతడు నీలుగుతాడు, వెనుత్రిప్పుకుంటాడు, మరేమో కాస్త విపత్తును ఎదుర్కొనగానే నిరాశకు లోనవుతాడు. ప్రవక్తా, ఈ జనావళికి చెప్పివెయ్యి, "ప్రతి ఒక్కడూ తన విధానాన్నే ఆచరిస్తున్నాడు; ఇక నీ ప్రభువుకే బాగా తెలుసు సన్మార్గాన ఉన్నవారెవరో." ع 9

బోధన, ఉపదేశాలతో మాత్రమే నెరవేరదు. దాన్ని అమలు పరిచేందుకు రాజకీయ సత్తా కూడా అవసరం. ఈ దుఆ స్వయంగా అల్లాహ్ తన ప్రవక్తకు నేర్పినందు వల్ల ధర్మ సంస్థాపనార్థం, షరీఅత్‌ని అమలుపరచడం కోసం, దైవ పరిమితుల్ని (శిక్షా స్మృతిని) జారీ చేయడానికి ప్రభుత్వాధికారాన్ని ఆశించడం, దాన్ని సాధించడానికి ప్రయత్నించడం కేవలం ధర్మసమ్మతమే కాదు, అది వాంఛనీయం, అభిలషణీయం, అవసరం అని కూడా రుజువవుతుంది. దీన్ని ప్రపంచ ప్రియత్వం అనీ, వాంఛా ప్రియత్వం అనీ భాష్యం చెప్పేవారు పెద్ద తప్పు చేస్తున్నారని కూడా ద్యోతకమవుతోంది. మనిషి తన కోసం ప్రభుత్వాధికారాన్ని కోరినట్లయితే దాన్ని ప్రపంచ ప్రియత్వం అనాలి. దైవధర్మం కొరకు ప్రభుత్వ సత్తాని కోరడం ప్రపంచప్రియత్వం కాదు, అది సరిగ్గా దైవభక్తి వల్లనే ఏర్పడే ఆవశ్యకత. సమర రంగంలో కత్తిని కోరడం పాపం కాకపోతే షరీఅత్ ఆదేశాలను అమలు జరపడానికి రాజకీయ అధికారాన్ని కోరడం ఏ విధంగా పాపం అవుతుంది?

101. ఈ ప్రకటన చేసిన సమయంలో పెద్ద సంఖ్యలో ముస్లిములు మక్కా వదలి అబీసీనియాకు వలస వెళ్ళారు. అక్కడ శరణార్థులయి ఉన్నారు. మిగతా ముస్లిములు తీవ్రమయిన వివశావస్థలో పీడనకు లోనయి మక్కాలోను, మక్కా చుట్టుపట్ల ప్రాంతాల్లో బ్రతుకు వెళ్ళదీస్తున్నారు. స్వయంగా ప్రవక్త మహనీయుల (స) ప్రాణాలకు సతతం ప్రమాదం పొంచి ఉండేది. ఆ సమయంలో స్థూలంగా చూస్తే మిథ్యావాదమే ప్రాబల్యం వహించి ఉంది. సత్యం ప్రాబల్యం వహించే సూచనలు బహుదూరాల వరకు కానరావడం లేదు. కాని అట్టి పరిస్థితుల్లోనే, "సత్యం వచ్చేసింది, అసత్యం సమసిపోయింది'' అని ఈ మిథ్యావాదులకు అతిస్పష్టంగా వినిపించవలసిందిగా ప్రవక్తశ్రీ (స)ని ఆజ్ఞాపించడం జరిగింది. ఆ పరిస్థితుల్లో ఈ వింతయిన ప్రకటన ఏదో ఊకదంపుడు ఉపన్యాసంగా అనిపించింది జనులకు; వారు దాన్ని గేలిచేసి కొట్టిపారేశారు. కాని ఆ తరువాత తొమ్మిదేళ్ళకే దైవప్రవక్త (స) అదే నగరంలో విజేతగా ప్రవేశించారు. ఆయన కాబా గృహంలోకి వెళ్ళి మూడువందల అరవయి విగ్రహాల రూపంలో కొలువుదీరిన మిథ్యావాద ప్రతీకల్ని రూపుమాపారు. బుఖారిలో హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్తశ్రీ (స), మక్కాను స్వాధీనం చేసుకున్న రోజున కాబా విగ్రహాలను ఆయన (తన చేతి కర్రతో) కొడుతూ ఈ పదాలు పలికేవారు:

جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا۔
جَآءَ الْحَقُّ وَمَا يُبْدِئُ الْبَاطِلُ وَمَا يُعِيْدُ۔

"సత్యం వచ్చేసింది, అసత్యం సమసిపోయింది; అసత్యం సమసిపోవలసినదే. సత్యం వచ్చేసింది, ఇక అసత్యం ఎన్నటికీ పుట్టదు, అది మరెన్నటికీ పునరావృతమూ కాదు."

102. అంటే ఎవరయితే ఈ ఖుర్ఆన్‌ని తమకు మార్గదర్శిగా,

وَيَسْـَٔلُوْنَكَ عَنِ الرُّوْحِ ۭ قُلِ الرُّوْحُ مِنْ اَمْرِ رَبِّيْ وَمَآ اُوْتِيْتُمْ مِّنَ الْعِلْمِ اِلَّا قَلِيْلًا ۝ وَلَىِٕنْ
شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ ثُمَّ لَا تَجِدُ لَكَ بِهٖ عَلَيْنَا وَكِيْلًا ۝ اِلَّا رَحْمَةً
مِّنْ رَّبِّكَ ۭ اِنَّ فَضْلَهٗ كَانَ عَلَيْكَ كَبِيْرًا ۝ قُلْ لَّىِٕنِ اجْتَمَعَتِ الْاِنْسُ وَالْجِنُّ
عَلٰٓي اَنْ يَّاْتُوْا بِمِثْلِ هٰذَا الْقُرْاٰنِ لَا يَاْتُوْنَ بِمِثْلِهٖ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِيْرًا ۝

85 - 88 ఈ జనం నిన్ను ఆత్మను గురించి అడుగుతున్నారు. చెప్పు, "ఈ ఆత్మ అనేది నా ప్రభు ఆదేశంతో వస్తుంది, కాని జ్ఞానంలో మీరు పొందినది బహు స్వల్పం."[103] ముహమ్మద్, వహీ ద్వారా మేము నీకు ప్రసాదించినదంతా మేము కోరితే పరిహరించి తిరిగి వశపరచుకోగలము, అప్పుడు మాకెదురుగా దానిని తిరిగి ఇప్పించగల ఏ సహాయకుడినీ నీవు పొందలేవు. నీకు ప్రాప్తమయినదేదయినా అదంతా నీ ప్రభువు కారుణ్యం వల్ల ప్రాప్తమయినదే, వాస్తవానికి నీపైన ఆయన అనుగ్రహం అపారమయినది.[104] చెప్పివెయ్యి, మానవులు, జిన్నులు యావన్మంది కలసి ఈ ఖుర్ఆన్ వంటిదేదయినా తెచ్చే ప్రయత్నం చేసినా అటువంటిది తేలేరు, వారందరూ ఒకరికొకరు ఎంతగా సహాయకులయినా సరే.[105]

జీవన నిబంధనావళిగా అంగీకరిస్తారో వారి కొరకయితే ఇది దైవకారుణ్యం, వారి సమస్త మానసిక, నైతిక, నాగరిక రోగాల న్నింటి నివారిణి. కాని ఏ దుర్మార్గులయితే దీన్ని కాదని, దీని మార్గదర్శకత్వానికి విముఖులయి తమకు తామే అన్యాయం చేసుకుంటారో వారిని ఈ ఖుర్ఆన్ ఘోరమయిన నష్టానికి గురిచేస్తుంది. వారు దీని అవతరణకు పూర్వపు స్థితిలోనో లేదా దీన్ని గురించి తెలుసుకోకముందున్న స్థితిలోనో కూడా నిలువ లేరు, అంతకన్నా ఎంతో ఎక్కువ నష్టంలో పడిపోతారు. ఎందు కంటే, ఖుర్ఆన్ రాకకు ముందు, లేదా వారు దీన్ని గురించి తెలుసుకోకముందు వారిది కేవలం అజ్ఞానపూర్వకమయిన నష్టమే. కాని ఖుర్ఆన్ వారి ముందుకు వచ్చిన తరువాత, అది సత్యాసత్యాలను విడమర్చి తెలిపిన తరువాత వారి విషయంలో దేవుని వాదన పూర్తయిపోయింది. ఇక వారు దీన్ని త్రోసిపుచ్చి మార్గవిహీనతనే పట్టుపట్టి అనుసరిస్తే భావం, వారు అజ్ఞానులు (తెలియనివారు) కారు, దౌర్జన్యపరులు, మిథ్యావాదప్రియులు, సత్యద్వేషులు, సత్యవిరోధులు అన్నమాట. ఇప్పుడు వీరి స్థితి, విషమూ విషానికి విరుగుడూ రెంటినీ చూసి విషాన్ని ఎన్నుకున్న వారివంటిది. ఇప్పుడు వారు తమ మార్గవిహీనతకు స్వయంగా తామే పూర్తిగా బాధ్యులు. ఆ తరువాత వారు చేసే ప్రతి అపరాధా నికి పూర్తిగా శిక్షార్హులు. ఈ నష్టం అజ్ఞానం తెచ్చిన నష్టం కాదు, దౌష్ట్యం తెచ్చిన నష్టం. ఇది అజ్ఞానపు నష్టం కన్నా అధికమయినది కావడమే సరయినది. ఇదే మాటను ప్రవక్త మహనీయులు (స) ఒక అత్యంత క్లుప్తమయిన, భావగర్భితమయిన వాక్యంలో ఇలా తెలిపారు: القرآن حجة لك او عليك "ఖుర్ఆన్ నీ సమర్థన లోనయినా వాదన కాగలదు, లేదా నీకు విరుద్ధంగా నయినా వాదన కాగలదు."

103. సాధారణంగా ఇక్కడ 'ఆత్మ' అన్న దానికి జీవం అని అర్థమనుకుంటారు. అంటే, జీవాత్మని గురించి దాని వాస్తవికత ఏమిటని జనులు ప్రవక్త (స)ను అడగ్గా దానికి సమాధానంగా, అది అల్లాహ్ ఆదేశానుసారం వస్తుందని జవాబు చెప్పడం జరిగిం దని అనుకుంటారు. కాని ఈ అర్థాన్ని అంగీకరించడం పట్ల మాకు గట్టి అభ్యంతరముంది. ఎందువల్లనంటే ఈ అర్థాన్ని స్వీకరించాలంటే పూర్వోత్తర సందర్భాన్ని పూర్తిగా ఉపేక్షించవలసి ఉంటుంది. ఇంకా వచనక్రమాన్నుండి పూర్తిగా వేరుచేసి ఈ ఆయత్‌ని ఒక ప్రత్యేక వాక్యంగా పరిగణించవలసి ఉంటుంది. అలాకాక వచనక్రమంలో దీన్ని పెట్టి చూస్తే 'ఆత్మ' అంటే 'జీవం'

అని భావం గ్రహించడం వల్ల వచనమంతా పూర్తిగా అసంబద్ధంగా రూపొందుతుంది. ఎందుకంటే దీనికి ముందు మూడు ఆయత్‌లలో ఖుర్ఆన్‌ని నివారణోపాయమని, ఖుర్ఆన్‌ని తిరస్కరించేవారు, దుర్మార్గులు, కృతఘ్నులు అనీ ప్రస్తావన వచ్చింది. దీని తరువాతి ఆయత్‌లలో కూడా మళ్ళీ ఖుర్ఆన్ దైవవచనమన్న విషయానికి ఆధారాలు చూపడం జరిగింది. అలాంటప్పుడు మధ్యలోని ఈ ఆయత్‌లో 'ప్రాణుల్లో జీవం దేవుని ఆజ్ఞ ప్రకారం వస్తుంది' అనే ప్రస్తావన రావడానికిగల ఔచిత్యం ఏమిటో, దానికి సమంజసమయిన కారణం ఏదో బోధపడదు.

వచన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే, ఇక్కడ 'ఆత్మ' అన్నదానికి భావం, 'వహీ' లేదా 'వహీ తెచ్చే దైవదూత' అన్నదే కాగలదని స్పష్టంగా ద్యోతకమవుతుంది. బహుదైవారాధకులు వేసే అసలు ప్రశ్న ఈ ఖుర్ఆన్‌ని నీవు ఎక్కడి నుండి తీసుకువస్తున్నావన్నది. దానికి అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు, ముహమ్మద్, నిన్ను ఈ జనం 'ఆత్మ'ను గురించి అంటే ఖుర్ఆన్ మూలం లేదా ఖుర్ఆన్ ప్రాప్తిసాధనం గురించి ప్రశ్నిస్తున్నారు. వారికి చెప్పివెయ్యి, "ఈ 'ఆత్మ' నా ప్రభువాదేశంతో వస్తుంది, కాని మీరు పొందిన జ్ఞానం బహుస్వల్పం, మీరు మానవ విరచిత వచనంలోనూ దైవవాణి ద్వారా అవతరించే వచనంలోనూ గల వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం లేదు. ఇది ఎవరో మానవుడు కల్పిస్తున్నదని ఈ వచనాన్ని అనుమానిస్తున్నారు."

ఈ వ్యాఖ్యానానికి ప్రాధాన్యత ఇవ్వడానికి కారణం, దీని ముందున్న ప్రసంగం, దీని తరువాతి ప్రసంగం, రెంటితో ఈ ఆయత్‌ని కలపడానికి ఈ వ్యాఖ్యానం అనివార్యం. అంతేకాదు, స్వయంగా దివ్యఖుర్ఆన్‌లోనూ ఇతర సందర్భాలలో ఈ విషయం ప్రస్తావన దాదాపు ఈ పదాలలోనే వచ్చింది. మూ'మిన్ సూరాలో ఇలా సెలవీయబడింది:

يُلْقِي الرُّوحَ مِنْ أَمْرِهِ عَلَىٰ مَن يَشَاءُ
مِنْ عِبَادِهِ لِيُنذِرَ يَوْمَ التَّلَاقِ

"ఆయన తన ఆదేశంతో తాను కోరిన దాసునికి ఆత్మను అవతరింపజేస్తాడు. తద్వారా అతడు జనులు ప్రోగయ్యే దినం గురించి ఎరుకపరచాలని." (మూ'మిన్ :15)

అష్ షూరాలో ఇలా సెలవీయడం జరిగింది:

وَكَذَٰلِكَ أَوْحَيْنَا إِلَيْكَ رُوحًا مِّنْ أَمْرِنَا ۚ مَا كُنتَ
تَدْرِي مَا الْكِتَابُ وَلَا الْإِيمَانُ (آيت ٥٢)

"ఈ విధంగా మేము నీ వద్దకు ఒక ఆత్మను మా ఆదేశానుసారం పంపాము. గ్రంథం ఎలా ఉంటుందో, విశ్వాసం అంటే ఏమిటో మునుపు నీవు ఎరుగవు." (అష్ షూరా : 52)

పూర్వ వ్యాఖ్యాతలలో ఇబ్ను అబ్బాస్, కతాదా, హసన్ బస్రీ (ర) కూడా ఈ వ్యాఖ్యానాన్నే ఎన్నుకున్నారు. ఇబ్ను జరీర్ ఈ మాటను, కతాదా ఆధారంగా ఇబ్ను అబ్బాస్ (ర) చెప్పినట్లు ఉటంకించారు. కాని వింతయిన ఒక విషయమూ వ్రాశారు, ఇబ్ను అబ్బాస్ (ర) ఈ విషయాన్ని గోప్యంగా చెప్పేవారట. 'రూహుల్ ముఆని' రచయిత, హసన్, కతాదాల ఈ మాటను ఉటంకించాడు: "ఆత్మ అంటే జిబ్రీల్; వారడిగిన అసలు ప్రశ్న, ఆయన ఎలా అవతరిస్తారు, ప్రవక్త (స) మనస్సుకు వహీ ఏ విధంగా అందుతుంది అన్నది."

104. ప్రవక్త మహనీయులనే సంబోధిస్తున్నట్లు అనిపిస్తుంది, కాని నిజానికి ఉద్దేశ్యం తిరస్కారులకు వినిపించడం. వారు ఖుర్ఆన్‌ని ప్రవక్త మహనీయులు (స) కల్పించి రచించినదని లేదా ఎవరో చాటుగా నేర్పిస్తున్నారని అనేవారు. వారికి ఇలా చెప్పబడుతోంది: ఇది ప్రవక్త కల్పించిన వచనం కాదు, మేము ప్రసాదించినది. దీన్ని మేము తిరిగి లాక్కుంటే ఇలాంటి వచనాన్ని రచించడం ప్రవక్తకూ చేతనయ్యే పనికాదు, ఇటువంటి మహిమాన్విత గ్రంథం అందజేసేంత యోగ్యునిగా అతన్ని తయారుచేయగల మరో శక్తి ఏదీ లేదు.

105. ఈ ఛాలెంజి దివ్యఖుర్ఆన్‌లో ఇంతకు ముందు మూడు చోట్ల వచ్చింది. బకర : 23, 24; యూనుస్ :38; హూద్: 13. మున్ముందు తూర్ : 33, 34లోనూ ఈ విషయం రాబోతోంది. ఈ సందర్భాలన్నింటిలోనూ తిరస్కారులు మోపిన అపనిందకు సమాధానంగానే దీన్ని సెలవీయడం జరిగింది. వారు, ఈ ఖుర్ఆన్‌ని ముహమ్మద్ (స) స్వయంగా రచించారని, అనవసరంగా దాన్ని దైవ వచనంగా పేరుపెట్టి అందజేస్తున్నారని అనేవారు. పైగా యూనుస్ సూరా, 16వ ఆయత్‌లో ఈ

وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِن كُلِّ مَثَلٍ فَأَبَىٰ أَكْثَرُ النَّاسِ إِلَّا كُفُورًا ﴿٨٩﴾

وَقَالُوا لَن نُّؤْمِنَ لَكَ حَتَّىٰ تَفْجُرَ لَنَا مِنَ الْأَرْضِ يَنبُوعًا ﴿٩٠﴾ أَوْ تَكُونَ لَكَ جَنَّةٌ مِّن نَّخِيلٍ

وَعِنَبٍ فَتُفَجِّرَ الْأَنْهَارَ خِلَالَهَا تَفْجِيرًا ﴿٩١﴾ أَوْ تُسْقِطَ السَّمَاءَ كَمَا زَعَمْتَ عَلَيْنَا كِسَفًا أَوْ

تَأْتِيَ بِاللَّهِ وَالْمَلَائِكَةِ قَبِيلًا ﴿٩٢﴾ أَوْ يَكُونَ لَكَ بَيْتٌ مِّن زُخْرُفٍ أَوْ تَرْقَىٰ فِي السَّمَاءِ وَلَن

نُّؤْمِنَ لِرُقِيِّكَ حَتَّىٰ تُنَزِّلَ عَلَيْنَا كِتَابًا نَّقْرَؤُهُ ۗ قُلْ سُبْحَانَ رَبِّي هَلْ كُنتُ إِلَّا بَشَرًا رَّسُولًا ﴿٩٣﴾ ع ١٠

89 – 93 మేము ఈ ఖుర్ఆన్‌లో జనులను విభిన్న విధాలుగా బోధపరిచాము, కాని చాలా మంది జనులు పట్టుపట్టి తిరస్కారంపై గట్టిగా నిలబడ్డారు. పైగా వారిలా అన్నారు, "మేము నీ మాట నమ్మము, నీవు నేలను చీల్చి మా కొరకు ఒక చెలమను పారజేయనంత వరకు లేదా నీ కోసం ఖర్జూరం, ద్రాక్షల ఒక తోట ఉనికిలోకి రానంత వరకు; అందులో నీవు సెలయేరులు ప్రవహింపజేయాలి. లేదా నీవు ఆకాశాన్ని ముక్కలు ముక్కలుగా త్రుంచి, వాదిస్తూ ఉన్నట్లు మా పైన పడవెయ్యాలి. లేదా దేవుణ్ణీ, దైవదూతల్నీ మా కభిముఖంగా ముందుకు తీసుకురావాలి. లేదా నీ కొరకు, ఒక బంగారు ఇల్లు ఏర్పాటు కావాలి. లేదా నీవు ఆకాశానికెక్కాలి, అయితే నీవు ఎక్కినట్టు కూడా మేము నమ్మము, (నమ్మాలంటే) మా కొరకు గ్రంథస్థ పత్రాన్ని ఒక దాన్ని నీవు అవతరింపజేసుకురావాలి, దాన్ని మేము చదవాలి" – ముహమ్మద్, వీరికి చెప్పు, "పరిశుద్ధుడు నా ప్రభువు! నేను ఒక సందేశాన్ని అందజేసే మానవమాత్రుణ్ణి తప్ప మరేమయినా అవుతానా?"[106] ع 10

అపనిందనే ఖండిస్తూ ఇలా కూడా ప్రవచింపబడింది:

قُلْ لَّوْ شَاءَ اللَّهُ مَا تَلَوْتُهُ عَلَيْكُمْ وَلَا أَدْرَاكُم بِهِ ۖ فَقَدْ لَبِثْتُ فِيكُمْ عُمُرًا مِّن قَبْلِهِ ۚ أَفَلَا تَعْقِلُونَ

"ముహమ్మద్, వీరికి చెప్పు, నేను ఈ ఖుర్ఆన్‌ని మీకు వినిపించాలని అల్లాహ్ కోరి ఉండకపోతే నేను అసలు వినిపించగలిగేవాణ్ణి కానేకాను, అల్లాహ్ మీకు దీని సమాచారం కూడా అందజేసేవాడుకాదు. ఇంతకూ నేను మీ మధ్యన ఒక జీవిత కాలం గడిపానే, మీరు ఈ మాత్రం అర్థం చేసుకోలేరా?"

ఈ ఆయత్‌లలో ఖుర్ఆన్ దైవగ్రంథమనడానికి చేసిన వాదనలో మూడు ఆధారాలు ఇమిడి ఉన్నాయి.

ఒకటి, ఈ ఖుర్ఆన్, దాని భాష, భావప్రకటనా శైలి, వాదనా విధానం, విషయాలు, చర్చనీయాంశాలు, బోధనలు, అజ్ఞాత విషయాల సమాచారం–వీటన్నింటి రీత్యా ఒక మహిమ, దీనికి పోలిన మరో గ్రంథం తీసుకురావడం మానవ శక్తికి అతీతమయిన విషయం. దీన్ని ఒక మానవుడు రచించాడని మీరు అంటున్నారు. కాని ప్రపంచ మానవులంతా కలసి కూడా ఇటువంటి వైభవోపేతమయిన పుస్తకాన్ని రచించలేరని మేమంటున్నాము. అంతేకాదు, ఎవరినయితే ఈ బహుదైవారాధకులు తమ ఆరాధ్య దైవాలుగా చేసుకున్నారో మరెవరి దైవత్వంపైన ఈ గ్రంథం బట్టబయలుగా తీవ్రఘాతం తగిలిస్తున్నదో ఆ జిన్నులు సయితం ఖుర్ఆన్ తిరస్కారుల సహాయానికి ఏకత్రమయినప్పటికీ వీరిని యోగ్యులుగా చేయలేరు; ఖుర్ఆన్ లాంటి ఉన్నత గ్రంథాన్ని రచించే వారిలా, ఈ ఛాలెంజిని ఎదుర్కొనే వారిలా చేయలేరు.

రెండు, ముహమ్మద్ (స) బయట ఎక్కడి నుంచో అకస్మాత్తుగా

وَمَا مَنَعَ النَّاسَ أَن يُؤۡمِنُوٓاْ إِذۡ جَآءَهُمُ ٱلۡهُدَىٰٓ إِلَّآ أَن قَالُوٓاْ أَبَعَثَ ٱللَّهُ بَشَرٗا رَّسُولٗا ﴿٩٤﴾ قُل لَّوۡ كَانَ فِي ٱلۡأَرۡضِ مَلَٰٓئِكَةٞ يَمۡشُونَ مُطۡمَئِنِّينَ لَنَزَّلۡنَا عَلَيۡهِم مِّنَ ٱلسَّمَآءِ مَلَكٗا رَّسُولٗا ﴿٩٥﴾

94 - 95 జనుల సమక్షంలోకి దైవ మార్గదర్శకత్వం వచ్చినప్పుడల్లా దానిని విశ్వసించకుండా వారిని ఆపింది వారి ఈ వాక్కు తప్ప మరే విషయమూ కాదు– "అల్లాహ్ ఒక సాధారణ మనిషినే తన సందేశహరునిగా చేసి పంపించాడా?"[107] వీరికి చెప్పు, భూమిపైన సాధారణతః దైవదూతలు సంతృప్తికరంగా సంచరిస్తూ ఉండేవారయితే మేము తప్పకుండా ఒక దైవదూతనే ఆకాశాన్నుండి వారి కొరకు సందేశహరునిగా నియమించి పంపేవారము.[108]

మీ మధ్యన సాక్షాత్కరించలేదు. ఈ ఖుర్ఆన్ అవతరణకు పూర్వం కూడా 40 ఏళ్ళు మీ మధ్యనే గడిపారు. ఆయన దైవదౌత్య ప్రకటనకు ఒక్క రోజు ముందు కూడా మీరు ఆయన నోటి ద్వారా ఈ వచన శైలిని, ఈ సమస్యలు, ఈ విషయాల ప్రస్తావన గల వచనాన్ని ఎప్పుడయినా విన్నారా? మరి వినకపోయి నట్లయితే, నిస్సందేహంగా మీరు ఎన్నడూ వినలేదన్నది వాస్తవం అయినప్పుడు, ఒక వ్యక్తి మాటలాడే భాషలో, అభిప్రాయాల్లో, జ్ఞాన పరిధిలో, ఆలోచన, భావప్రకటనా శైలుల్లో అకస్మాత్తుగా ఇలాంటి పరివర్తన రావడం సంభవమేనా?

మూడు, ముహమ్మద్ (స) మీకు ఖుర్ఆన్ వినిపించి ఎక్కడయినా మాయమయిపోవడం లేదు. మీ మధ్యనే ఉంటున్నారు. మీరు ఆయన నోట ఖుర్ఆన్‌నీ వింటుంటారు, ఇతర సంభాషణనీ ప్రసంగాలనూ వింటుంటారు. ఖుర్ఆన్ వచనంలోనూ ముహమ్మద్ (స) మాటలాడే వచనంలోనూ భాష రీత్యా, శైలి రీత్యా ఎంతో ప్రస్ఫుటమయిన వ్యత్యాసముంది. ఒకే వ్యక్తి శైలిలో ఇంత విభిన్నమయిన రెండు పంథాలు ఎప్పటికీ సాధ్యం కావు.

ఈ వ్యత్యాసం ప్రవక్త మహనీయులు (స) తన దేశవాసుల నడుమ ఉన్నప్పుడు మాత్రమే స్పష్టంగా కనబడేది కాదు, నేటికీ కానవస్తోంది. హదీసు పుస్తకాలలో ఆయన సూక్తులు, ప్రవచ నాలు, ప్రసంగాలు వందల కొద్దీ భద్రంగా ఉన్నాయి. వాటి భాష, శైలీలను ఖుర్ఆన్ భాష, శైలీలతో పోల్చి చూసినట్లయితే ఎంతో వ్యత్యాసం కానవస్తుంది. భాష, సాహిత్యాల మర్మమెరిగిన ఏ విమర్శకుడయినా ఈ ఖుర్ఆన్, హదీసుల రెండు వచనాలు ఒకే వ్యక్తికి సంబంధించినవని చెప్పే సాహసం చేయలేడు. (మరిన్ని వివరాలకు చూడండి, యూనుస్ : పాదసూచి 21, అత్‌తూర్ : పాదసూచికలు 22, 27)

106. మహిమలు చూపమని కోరినదానికి ఒక సమాధానం ఇంతకు ముందు 59వ ఆయత్‌లో ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఆ కోరికకు రెండవ సమాధానం ఇవ్వబడుతోంది. ఈ క్లుప్తమయిన సమాధానంలోని భావగర్భత, ప్రశంసకు అతీతమయింది. విరోధులు కోరేదేమిటంటే, నీవు నిజంగానే ప్రవక్తవయితే ఇప్పుడే నేలకు వ్రేలుతో సంజ్ఞ చెయ్యి, వెంటనే ఒక ఊట పెల్లుబుకి ప్రవహించాలి. లేదా ఒక సస్యశ్యామల మయిన తోట వెలిసి అందులో కాలువలు పారాలి. ఆకాశం వైపు సంజ్ఞ చెయ్యి, నిన్ను తిరస్కరించే వారి మీదికి ఆకాశం ముక్కలుముక్కలయి రాలిపడాలి. ఒక్కసారి అలా ఊదావంటే ఇలా రెప్పపాటి కాలంలో బంగరు భవంతి ఉనికిలోకి రావాలి. ఒక్క కేక వేశావంటే చాలు వెంటనే దేవుడూ, ఆయన దూతలు వచ్చి మా ఎదుట నిలువాలి, వారు వచ్చి మేము ముహమ్మద్‌ని ప్రవక్తగా నియమించి పంపామని సాక్ష్యం పలకాలి. మా కళ్ళెదుటే ఆకాశానికి ఎక్కిపో, దేవుడు గారి దగ్గరి నుంచి మా పేరిట ఒక ఉత్తరం వ్రాయించి మరీ తీసుకురా, దాన్ని మేము చేత్తో ముట్టుకోవాలి, కళ్ళతో చూసి చదవాలి – ఈ సుదీర్ఘమయిన కోరికలకు సమాధానంగా కేవలం ఇంత మాట చెప్పి వదలివేయడం జరిగింది, "వీరికి చెప్పు, పరిశుద్ధుడు నా ప్రభువు. నేను ఒక సందేశహరుణ్ణి, మానవమాత్రుణ్ణి తప్ప మరేమయినా అవుతానా?" అంటే, అవివేకులారా, నేనేమయినా దేవుణ్ణని ప్రకటించానా, మీరు ఈ కోరికలు నన్ను కోరడానికి? నేను సర్వాధికారిని అని మీతో ఎప్పుడన్నాను? భూమ్యాకాశాలలో అంతటా నా అధికారసత్తా చెలామణి అవుతోందని నేనెప్పుడన్నా అన్నానా? తొలి నాటి నుంచీ నా ప్రకటన ఒక్కటే, నేను కేవలం దైవం వద్ద నుండి సందేశాన్ని అందజేసే ఒక మానవమాత్రుణ్ణి.

قُلۡ كَفَىٰ بِٱللَّهِ شَهِيدَۢا بَيۡنِي وَبَيۡنَكُمۡۖ إِنَّهُۥ كَانَ بِعِبَادِهِۦ خَبِيرَۢا بَصِيرٗا ﴿٩٦﴾ وَمَن
يَهۡدِ ٱللَّهُ فَهُوَ ٱلۡمُهۡتَدِۖ وَمَن يُضۡلِلۡ فَلَن تَجِدَ لَهُمۡ أَوۡلِيَآءَ مِن دُونِهِۦۖ وَنَحۡشُرُهُمۡ يَوۡمَ
ٱلۡقِيَٰمَةِ عَلَىٰ وُجُوهِهِمۡ عُمۡيٗا وَبُكۡمٗا وَصُمّٗاۖ مَّأۡوَىٰهُمۡ جَهَنَّمُۖ كُلَّمَا خَبَتۡ زِدۡنَٰهُمۡ سَعِيرٗا ﴿٩٧﴾ النصف

96 ముహమ్మద్, వారికి చెప్పివెయ్యి, నాకూ మీకూ మధ్య కేవలం ఒక్క అల్లాహ్ సాక్ష్యమే చాలు; ఆయనే తన దాసుల స్థితిని బాగా ఎరిగినవాడు, అంతా గమనిస్తూ ఉన్నవాడు.[109]

97 – 99 అల్లాహ్ సన్మార్గం చూపిన వాడే మార్గదర్శనం పొందేవాడు, మరెవరిని ఆయన అపమార్గంలో పడవేస్తాడో, అలాంటి వానికీ ఆయనే తప్ప మరే సహాయకుడినీ, సమర్ధకుడినీ నీవు పొందలేవు.[110] వీరిని మేము ప్రళయ దినాన బోర్లా పడవేసి ఈడ్చుకు వస్తాము, గుడ్డివారుగా, మూగవారుగా, చెవిటి వారుగా.[111] వారి నివాసస్థలం నరకం. దాని మంట తగ్గినప్పుడల్లా మేము దాన్ని మరింతగా చెలరేపుతాము.

మీరు పరిశీలించాలని అనుకుంటే నా సందేశాన్ని నిశితంగా పరిశీలించండి. విశ్వసించదలిస్తే నా సందేశంలోని సత్యత, సామంజస్యతను పరీక్షించి మరీ విశ్వసించండి. తిరస్కరించదలిస్తే ఆ సందేశంలో ఏదయినా లోపముంటే ఎత్తి చూపండి. నా సత్యత పట్ల తృప్తి చెందదలిస్తే ఒక మానవునిగా నా జీవితాన్ని, నా నైతికతను, నా పనిని పరిశీలించండి. ఇదంతా వదిలేసి మీరు చేసే ఈ విపరీతమయిన కోరిక ఏమిటీ? భూమిని చీల్చమనీ, ఆకాశాన్ని కిందపడవెయ్యమని కోరడం ఏమిటీ, ఇంతకూ దైవదౌత్యానికీ ఈ పనులకూ ఏమయినా సంబంధం ఉందా?

107. అంటే అన్ని కాలాల్లోనూ అజ్ఞానులయిన ప్రజలు ఈ అపోహకే లోనయి ఉండేవారు, మానవమాత్రుడు ఎన్నటికీ దైవప్రవక్త కాలేడని అనుకునేవారు. అందువల్లనే ఏ ప్రవక్త ఆవిర్భవించినా అతను తింటూ త్రాగుతూ ఉండటం, భార్యాపిల్లలు కలిగి ఉండటం, రక్తమాంసాలతో నిర్మించబడటం చూసి ఇతను మానవమాత్రుడే గనక దైవప్రవక్త కాడని నిర్ణయానికి వచ్చేవారు. అతను మరణించిన తరువాత అతన్ని నమ్మేవారిలో కొందరు, అతను దైవప్రవక్త అయినందువల్ల మానవుడు కాడని చెప్పసాగారు. కాగా కొందరు ఆయన్ని దైవంగా ఎంచసాగారు, కొందరు దేవుని కుమారుడనసాగారు. మరి కొందరేమో అతనిలో దేవుడే లీనమయిపోయాడని ప్రకటించారు. మొత్తానికి మానవతత్వం, ప్రవక్తా పదవి రెండూ ఒకే వ్యక్తిత్వంలో ఇమిడిపోవడం అజ్ఞానుల కొరకు నిత్యం ఒక సమస్యగానే మిగిలిపోయింది. (మరిన్ని వివరాలకు చూడండి. యాసీన్ : పాదసూచి11)

108. అంటే దైవప్రవక్త బాధ్యత కేవలం వచ్చి సందేశం వినిపించడం మాత్రమే కాదు. ఆ సందేశానికనుగుణంగా మానవ జీవితాన్ని తీర్చిదిద్దడం కూడా ఆయన బాధ్యతే. ఆయన మానవులకు ఎదురయ్యే పరిస్థితులకు ఆ సందేశంలోని సూత్రాలను అన్వయింపజేయవలసి ఉంటుంది. అతను స్వయంగా తన జీవితంలో ఆ సిద్ధాంతాలను ఆచరణాత్మకంగా అమలుజరిపి చూపవలసి ఉంటుంది. అతని సందేశాన్ని విని అర్థం చేసుకునే ప్రయత్నం చేసే అసంఖ్యాకమయిన వివిధ మానవుల మానసిక సమస్యల్ని అతను పరిష్కరించవలసి ఉంటుంది. తనను నమ్మే వారిని సంఘటితపరచడం, సుశిక్షితులుగా తీర్చిదిద్దడం, ఆ విధంగా ఆ సందేశ బోధనలకనుగుణంగా ఒక సమాజాన్ని రూపొందించడం అతని బాధ్యత. తిరస్కరించే, వ్యతిరేకించే, ప్రతిఘటించే వారినందరినీ ఎదిరించి అతను సంఘర్షణ జరపవలసి ఉంటుంది, తద్వారా చెడును సమర్ధించే శక్తుల్ని ఓడించి, దైవం తనను ప్రవక్తగా ప్రభవింపజేసిన ఉద్దేశం ప్రకారం సంస్కరణ జరిగేలా కృషి జరపాలి. ఈ పనులన్నీ మానవుల్లోనే చేయవలసినవి. వీటిని నిర్వర్తించడానికి మానవుడినికాక మరెవరిని పంపాలి? దైవదూత ఏం చేసేవాడు, మహా అయితే

ذٰلِكَ جَزَآؤُهُمْ بِاَنَّهُمْ كَفَرُوْا بِاٰيٰتِنَا وَقَالُوْٓا ءَاِذَا كُنَّا عِظَامًا وَّرُفَاتًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ خَلْقًا
جَدِيْدًا ﴿٩٨﴾ اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ قَادِرٌ عَلٰٓى اَنْ يَّخْلُقَ مِثْلَهُمْ
وَجَعَلَ لَهُمْ اَجَلًا لَّا رَيْبَ فِيْهِ ۚ فَاَبَى الظّٰلِمُوْنَ اِلَّا كُفُوْرًا ﴿٩٩﴾ قُلْ لَّوْ اَنْتُمْ تَمْلِكُوْنَ خَزَآئِنَ
رَحْمَةِ رَبِّيْٓ اِذًا لَّاَمْسَكْتُمْ خَشْيَةَ الْاِنْفَاقِ ۚ وَكَانَ الْاِنْسَانُ قَتُوْرًا ﴿١٠٠﴾ وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى تِسْعَ اٰيٰتٍ
بَيِّنٰتٍ فَسْئَلْ بَنِيْٓ اِسْرَآءِيْلَ اِذْ جَآءَهُمْ فَقَالَ لَهٗ فِرْعَوْنُ اِنِّيْ لَاَظُنُّكَ يٰمُوْسٰى مَسْحُوْرًا ﴿١٠١﴾ ع 11

ఇది, వారు మా ఆయత్‌లను తిరస్కరించిన చేష్టల ప్రతిఫలం, వారప్పుడు అన్నారు, "మేము కేవలం ఎముకలుగా, మట్టిగా మిగిలిపోయిన తరువాత మళ్ళీ సరికొత్తగా మమ్మల్ని పుట్టించి లేపి నిలబెట్టడం జరుగుతుందా?"అని. వారికి ఇంత మాత్రం తట్టలేదా, భూమీ ఆకాశాలను సృష్టించిన దైవం వారిలాంటి వారిని పుట్టించడానికి తప్పనిసరిగా సమర్థుడన్న విషయం వారికి తోచనే లేదా? ఆయన వారి అంతిమ పరిణామానికి ఒక సమయం నిర్ణయించిపెట్టాడు, అది రావడం తథ్యం, కాని దుర్మార్గులు, దానిని తిరస్కరించేతీరుతామని మొండిగా పట్టుపడుతున్నారు.

100 ముహమ్మద్, వారికి చెప్పు, ఒకవేళ నా ప్రభువు కారుణ్య ఖజానాలు మీ అధీనంలో ఉన్నట్లయితే ఖర్చయిపోతాయన్న భయంతో మీరు వాటిని తప్పక ఆపి ఉంచేవారు. నిజమే, మానవుడు చాలా సంకుచిత హృదయుడయినవాడు.[112] ع 11

101-104 మేము మూసాకు తొమ్మిది సూచనల్ని ప్రసాదించాము, అవి అతి స్పష్టంగా గోచరిస్తూ ఉండేవి.[113] ఇక నీవే స్వయంగా బనీఇస్రాయీల్‌ని అడిగి తెలుసుకో, వారి వద్దకు మూసా వచ్చినప్పుడు ఫిర్ ఔన్ చెప్పింది ఇదేగా, "మూసా, నేను అనుకుంటున్నాను, నీవు తప్పకుండా ఒక మంత్రగ్రస్త వ్యక్తివే"[114] అని.

వచ్చి సందేశం అందజేసి అంతర్ధానమయిపోయేవాడు. మానవుల్లో మానవునిగా జీవించి, మానవుని లాంటి పనులు చేసి, మానవ జీవితంలో దేవుని ఉద్దేశం ప్రకారం సంస్కరణ జరిపి చూపడం దైవదూత వల్ల సాధ్యమయ్యే పని కాదు. దీని కయితే ఒక్క మానవుడే తగినవాడు.

109. అంటే ఏ ఏ రీతుల్లో నేను మీకు బోధపరుస్తున్నానో, మీ వ్యవహారాల సంస్కరణ కోసం కృషి జరుపుతున్నానో వాటిని అల్లాహ్ బాగా ఎరుగు, మీరు నాకు వ్యతిరేకంగా చేసేదంతా కూడా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. తీర్పు చేయవలసింది కడకు ఆయనే. అందువల్ల కేవలం ఆయన తెలుసు కోవడం, ఆయన చూడటం మాత్రమే చాలు.

110. అంటే మార్గవిహీనతా ప్రియత్వం మూలంగా, మంకుతనం కారణంగా, వారి సన్మార్గబోధనా ద్వారాలు అల్లాహ్ మూసివేశాడు, వారు స్వయంగానే మార్గవిహీనత వైపునకు వెళ్ళగోరితే అటు వైపునకే వారిని త్రోసివేశాడు, అలాంటి వారిని సన్మార్గాన తీసుకురాగలగడానికి ఇక మరెవరున్నారనీ? సత్యాన్ని కాదని, అసత్యానికే తృప్తి చెందాలని కోరుకున్న వారి అంతర్యంలోని ఈ రొంపిని చూసి, సత్యం పట్ల విద్వేషాన్నీ, అసత్యం పట్ల సంతృప్తినీ మరింత పెంచే సాధనాలనే అల్లాహ్ సమకూర్చి పెట్టాడు. అటువంటివారిచేత ప్రపంచంలోని ఏ శక్తీ అసత్యం పట్ల తిరుగుబాటు చేయించి, సత్యం పట్ల వారికి సంతృప్తిని కలగజేయజాలదు. స్వయంగా దారితప్పిపోవాలని కోరుకునే

قَالَ لَقَدْ عَلِمْتَ مَآ اَنْزَلَ هٰٓؤُلَآءِ اِلَّا رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ بَصَآئِرَ ۚ وَاِنِّيْ لَاَظُنُّكَ
يٰفِرْعَوْنُ مَثْبُوْرًا ﴿١٠٢﴾ فَاَرَادَ اَنْ يَّسْتَفِزَّهُمْ مِّنَ الْاَرْضِ فَاَغْرَقْنٰهُ وَ مَنْ مَّعَهٗ جَمِيْعًا ﴿١٠٣﴾ وَّقُلْنَا
مِنْۢ بَعْدِهٖ لِبَنِيْٓ اِسْرَآءِيْلَ اسْكُنُوا الْاَرْضَ فَاِذَا جَآءَ وَعْدُ الْاٰخِرَةِ جِئْنَا بِكُمْ لَفِيْفًا ﴿١٠٤﴾

దానికి బదులుగా మూసా ఇలా అన్నాడు, "నీకు బాగా తెలుసు, అంతర్ నేత్రాలను తెరిపించే ఈ సూచనలు గగన భువనాల ప్రభువు తప్ప మరెవ్వరూ అవతరింపజేయలేదని,[115] నా అభిప్రాయం ప్రకారం, నీవు తప్పకుండా దౌర్భాగ్యుడవయిన మనిషివి, ఫిర్‌ఔన్!"[116] చివరికి ఫిర్‌ఔన్, మూసానూ, బనీ ఇస్రాయీల్‌నీ భువి నుండి పెకిలించి, తరిమివేయాలని సంకల్పించుకున్నాడు. కాని మేము అతడిని, అతడి సహచరగణాన్నీ మూకుమ్మడిగా ముంచివేశాము, ఆ తరువాత బనీ ఇస్రాయీల్‌కి చెప్పాము, 'ఇక మీరు ధరిత్రిపై నివసించండి;[117] తరువాత పరలోకపు వాగ్దాన సమయం ఆసన్నమయిన తరుణంలో మేము మిమ్మల్ని అందరినీ ప్రోగుచేసి ఒకే చోట తెచ్చి హాజరుపరుస్తాము'.

వారికి బలవంతాన సన్మార్గం చూపడమయితే అల్లాహ్ పద్ధతి కాదు, అలాంటప్పుడు, జనుల హృదయాలను మార్చగల శక్తి మరే ఇతర అస్తిత్వానికి ఉందనీ?

111. అంటే ప్రపంచంలో వారు సత్యాన్ని చూడకుండా, సత్యాన్ని వినకుండా, సత్యాన్ని పలుకకుండా ఎలా గడిపారో ప్రళయం లోనూ అదే స్థితిలో లేపబడతారు.

112. ఇంతకు ముందు 55వ ఆయత్‌లో ప్రస్తావించిన విషయానికి ఇది సంకేతం. మక్కా బహుదైవారాధకులు ఏ మానసిక కారణాల వల్ల ప్రవక్త మహనీయుని దైవదౌత్యాన్ని తిరస్కరించే వారో వాటిలో ఒక ముఖ్యమయిన కారణం, ఆయన్ని నమ్మినట్లయితే ఆయన విశిష్టతను, ఘనతను ఒప్పుకోవలసి వస్తుందన్నది. తన సమకాలీనుని, తన కళ్ళముందున్న వాని గొప్పదనాన్ని ఒప్పుకోవడానికి మనిషి అతి కష్టంగానే సిద్ధమవుతాడు. ఈ మానసిక స్థితిని పురస్కరించుకునే ఇలా ప్రవచింపబడుతోంది, ఒకరి వాస్తవ ఔన్నత్యాన్ని అంగీకరించి ఒప్పుకోవడానికి కూడా మనస్సు నొచ్చుకునేటటువంటి సంకుచిత మనస్కులకు ఒకవేళ దేవుడు తన కారుణ్యనిధుల తాళం చెవులు ఇచ్చివేసినట్లయితే వారు ఏ ఒక్కరికీ ఒక్క చిల్లి గవ్వ కూడా దక్కనిచ్చే వారు కారు.

113. ఇక్కడ తిరిగి తిరస్కారులకు, వారు మహిమలు చూపాలని కోరినదానికి సమాధానం ఇవ్వడం జరిగింది. ఇది మూడవ సమాధానం. నీవు ఫలానా ఫలానా పనులు చేసి చూపెట్టనిదే మేము నిన్ను విశ్వసించము అని తిరస్కారులు అనేవారు. సమాధానంగా, మీకు పూర్వం ఫిర్‌ఔన్‌కు ఇలాంటి విశదమయిన మహిమలే ఒకటీ రెండు కావు ఒకదాని వెంట మరొకటి 9 చూపెట్టబడ్డాయి. విశ్వసించకూడదని నిర్ణయించుకున్న వాడు ఇవన్నీ చూసి ఏమన్నాడో మీకు తెలుసు. ఆ మహిమలు చూసి నప్పటికీ ప్రవక్తను తిరస్కరించినదానికి పరిణామమేమయిందో కూడా మీకు తెలుసు.

ఇక్కడ ప్రస్తావించిన ఆ తొమ్మిది సూచనలు ఇంతకుపూర్వం ఆరాఫ్ సూరాలో వచ్చాయి. అంటే, 1) జెర్రిపోతుగా మారె చేతి కర్ర, 2) చంకలో పెట్టి తీయగానే సూర్యునిలా జ్వలించే అర చెయ్యి, 3) మంత్రగాళ్ళ తంత్రాన్ని బహిరంగంగా చిత్తుచేయడం, 4) ఒక ప్రకటన ననుసరించి దేశం మొత్తంలో కరవుకాటకాలు దాపురించడం, 5) ఒకదాని తరువాత మరొకటి ముసురుకున్న తుఫానులు, 6) మిడతల దండు, 7) చీడ, 8) కప్పలు, 9) నెత్తురు పీడలుగా విరుచుకుపడటం.

114. మక్కా తిరస్కారులు దైవప్రవక్త (స)కు ఇచ్చే ఖితాబు ఇదే. ఇదే సూరా, 47వ ఆయత్‌లో వారు చెప్పే ఈ మాట ఉటంకించబడింది. "మీరు ఒక మంత్రగస్తుడయిన వ్యక్తినే అనుసరిస్తున్నారు." సరిగ్గా ఇదే ఖితాబు ఇచ్చి ఫిర్‌ఔన్, మూసా (అ)ను సత్కరించాడని ఇప్పుడు వారికి తెలుపడం జరిగింది.

وَبِالْحَقِّ اَنْزَلْنٰهُ وَبِالْحَقِّ نَزَلَ ؕ وَمَاۤ اَرْسَلْنٰكَ اِلَّا مُبَشِّرًا وَّنَذِيْرًا ۝١٠٥ وَقُرْاٰنًا فَرَقْنٰهُ
لِتَقْرَاَهٗ عَلَى النَّاسِ عَلٰى مُكْثٍ وَّنَزَّلْنٰهُ تَنْزِيْلًا ۝١٠٦ قُلْ اٰمِنُوْا بِهٖۤ اَوْ لَا تُؤْمِنُوْا ؕ
اِنَّ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ مِنْ قَبْلِهٖۤ اِذَا يُتْلٰى عَلَيْهِمْ يَخِرُّوْنَ لِلْاَذْقَانِ سُجَّدًا ۝١٠٧

105 – 109 ఈ ఖుర్ఆన్‌ని మేము సత్యబద్ధంగా అవతరింపజేశాము, ఇదీ సత్యబద్ధంగానే అవతరించింది; ముహమ్మద్, (నమ్మేవారికి) మేము నిన్ను శుభవార్తనివ్వాలని, (నమ్మనివారికి) హెచ్చరిక చేయాలని తప్ప మరే కార్యానికీ పంపలేదు.[118] ఈ ఖుర్ఆన్‌ని మేము కొద్దికొద్దిగా అవతరింపజేశాము, తద్వారా నీవు జనులకు నింపాదిగా వినిపించాలని, మేమూ దీనిని (సందర్భానుసారం) ఒక క్రమంలోనే అవతరింప జేశాము.[119] ముహమ్మద్, ఈ జనులకు చెప్పివెయ్యి, మీరు దీన్ని నమ్మినా నమ్మకపోయినా, ఇతఃపూర్వమే జ్ఞానం ఇవ్వబడిన వారికి[120] దీనిని వినిపించినప్పుడు వారు ముఖాలు నేలకానించి సజ్దాలో పడిపోతారు,

ఈ సందర్భంలో ఒక నిమ్న అంశమూ వస్తుంది. దాన్ని ఇక్కడే ప్రస్తావించడం అవసరమని తలుస్తున్నాము. ఈ మధ్య హదీసు తిరస్కారులు హదీసుల విషయంలో ఎన్నో ఆక్షేపణలు చేశారు. ఒకదానిలో ఇలా ఉంది, "హదీసు రీత్యా ఒకసారి ప్రవక్త మహ నీయులకు మంత్రప్రభావం సోకింది; కాని ఖుర్ఆన్ ప్రకార మయితే ఆయన్ని 'మంత్రగ్రస్తుడయిన వ్యక్తి' అనడం తిరస్కారుల అసత్యమయిన అభియోగం." హదీసు తిరస్కారులు చెప్పేదేమి టంటే, "హదీసు ఉల్లేఖన కర్తలు ఖుర్ఆన్‌ని అబద్ధీకరించి, మక్కా తిరస్కారుల మాటను ధృవీకరిస్తున్నారు." కాని ఇక్కడ ఒక మాట గమనించాలి. ఖుర్ఆన్ రీత్యా హజ్రత్ మూసా(అ)పైన ఫిర్‌ఔన్ మోపిన సత్య అభియోగం కూడా ఆయన మంత్రగ్రస్తుడయిన వ్యక్తి అన్నది. తరువాత స్వయంగా ఖుర్ఆన్ తాహా సూరాలో ఇలా అంటుంది. "మంత్రగాళ్లు తమ పావులు విసిరినప్పుడు అకస్మాత్తుగా వాళ్ళ మంత్ర ప్రభావం వల్ల వాళ్ళ కర్రలు, త్రాళ్ళూ పరిగెడుతూ ఉన్నట్లు హజ్రత్ మూసా(అ)కు అనిపించసాగింది. మూసా లోలోనే భయపడ్డాడు." హజ్రత్ మూసా (అ) తత్సమ యానికి వాళ్ళ మంత్రాలకు ప్రభావితులయ్యారని ఈ పదాలు అతి స్పష్టంగా ధ్రువీకరించడం లేదా? దీన్ని గురించి ఏమని అంటారు హదీసు తిరస్కారులు, ఖుర్ఆన్ స్వయంగా తన్ను తాను అబద్ధీకరించి, ఫిర్‌ఔన్ చేసిన అసత్య అభియోగాన్ని ధ్రువీకరిస్తోందని అనడానికి సిద్ధంగా ఉన్నారా?

నిజానికి ఇలాంటి ఆక్షేపణలు లేవనెత్తే వారికి, మక్కా తిరస్కారులయినా, ఫిర్‌ఔన్ అయినా ప్రవక్త ముహమ్మద్ (స)నీ, హజ్రత్ మూసా (అ)ను ఏ భావంలో "మంత్రగ్రస్తు"లని అనేవారో తెలియదు. వారి ఉద్దేశం ఏమిటంటే, ఎవరో శత్రువు మంత్రం చేసి వీరిని మతిభ్రమింపచేశాడు. ఈ మతిభ్రమణ ప్రభావంలోనే వీరు దైవదౌత్య ప్రకటన చేస్తున్నారు, ఒక వింతయిన సందేశాన్ని వినిపిస్తున్నారు. ఇదీ వారి ఆరోపణ. ఖుర్ఆన్ ఈ నిందనే అసత్యమయినదని అంటోంది. పోతే, ఏ వ్యక్తి శరీరమయినా లేదా ఏ శరీర భాగమయినా మంత్రం వల్ల తాత్కాలికంగా ప్రభావితమవడమన్నది వింతయిన విషయం ఏమీ కాదు. రాయితో కొడితే ఎవరికయినా దెబ్బ తగలడం లాంటిదే ఇదీను. తిరస్కారులు మోపిన నింద ఈ కోవకు చెందినది కాదు, ఖుర్ఆన్ కూడా ఇలాంటి దాన్ని ఖండించడం లేదు. ఇంకా ఇలాంటి తాత్కాలికమయిన ప్రభావం వల్ల దైవప్రవక్త బాధ్యతల విషయంలో ఎటువంటి అవాంతరమూ ఏర్పడదు. ప్రవక్తకు విషప్రభావం కలగడం సాధ్యమయితే, ప్రవక్త గాయపడటం సాధ్యమయితే, ఆయనపైన మంత్ర ప్రభావం కలగడమూ సాధ్యమే. దీనివల్ల దైవదౌత్య బాధ్యతలకు విఘాతం కలిగే కారణమేముంది? దైవదౌత్యపు బాధ్యతలకు అంతరాయం ఏదయినా కాగలగడం సాధ్యమయితే దైవప్రవక్త మానసిక, బౌద్ధిక శక్తులు మంత్రతంత్రా

وَّيَقُوْلُوْنَ سُبْحٰنَ رَبِّنَآ اِنْ كَانَ وَعْدُ رَبِّنَا لَمَفْعُوْلًا ﴿١٠٨﴾ وَيَخِرُّوْنَ لِلْاَذْقَانِ يَبْكُوْنَ
وَيَزِيْدُهُمْ خُشُوْعًا ﴿١٠٩﴾ قُلِ ادْعُوا اللّٰهَ اَوِ ادْعُوا الرَّحْمٰنَ ؕ اَيًّا مَّا تَدْعُوْا فَلَهُ الْاَسْمَآءُ
الْحُسْنٰى ۚ وَلَا تَجْهَرْ بِصَلَاتِكَ وَلَا تُخَافِتْ بِهَا وَابْتَغِ بَيْنَ ذٰلِكَ سَبِيْلًا ﴿١١٠﴾ وَقُلِ
الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ لَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ يَكُنْ لَّهٗ شَرِيْكٌ فِي الْمُلْكِ وَلَمْ يَكُنْ لَّهٗ
وَلِيٌّ مِّنَ الذُّلِّ وَكَبِّرْهُ تَكْبِيْرًا ﴿١١١﴾ ع

السجدة

ع ١٢

ఇంకా ఎలుగెత్తి పలుకుతారు, "పరిశుద్ధుడు మా ప్రభువు, ఆయన వాగ్దానమయితే నెరవేరితీరవలసినదే."[121] వారు ముఖాలు నేలకానించి రోదిస్తూ పడిపోతారు, ఖుర్ఆన్ విని వారిలో వినమ్రభావం మరింత అధికమయిపోతుంది.[122]

110-111 ప్రవక్తా, వీరికి చెప్పు, అల్లాహ్ అని పిలిచినా, రహ్మాన్ అని పిలిచినా, ఏ పేరుపెట్టి పిలిచినా, ఆయనకు అన్నీ అందమయిన పేర్లే.[123] నీ నమాజ్‌ని మరీ ధ్వనిని పెంచి చేయరాదు, అలా అని మరీ తగ్గించనూ రాదు. ఈ రెంటికీ మధ్యస్థ ధోరణిని అవలంబించాలి.[124] ఇలా పలుకు, "స్తోత్రం ఆ దైవానికే చెల్లు, ఆయన ఎవ్వరినీ తన కుమారునిగానూ చేసుకోలేదు, మరెవ్వరూ ఆయన రాచరికంలోనూ భాగస్వాములు కారు, ఇంకా ఆయన అశక్తుడూ కాడు, ఎవరయినా ఆయనకు వెన్నుదన్నుగా అవసరమవడానికి."[125] ఆయన గొప్పదనాన్ని, మహోన్నతమయిన గొప్పదనాన్ని కొనియాడు. ع 12

లకు ప్రభావితమయినప్పుడు, ఆయన చేసే ప్రతి పని, పలికే ప్రతి మాట మంత్ర ప్రభావానికి లోనయినప్పుడు మాత్రమే సంభవం. సత్యవిరోధులు హజ్రత్ మూసా(అ)పైన, ప్రవక్త మహనీయుల(స)పైన ఇలాంటి ప్రభావం కలిగిందన్న నిందనే మోపేవారు, ఖుర్ఆన్ ఖండించింది కూడా ఇటువంటి మంత్రప్రభావాన్నే.

115. ఈ మాట హజ్రత్ మూసా (అ) పలకడానికి కారణం, ఒక దేశంలో మొత్తాన కాటకం చెలరేగడం, లక్షలాది చదరపు మైళ్ళపై విస్తరించిన భూభాగంలో కప్పలు ఒక పీడలా బయటపడటం, దేశంలోని ధాన్యపు గోదాములన్నింటిలో ముక్క పురుగులు పుట్టడం ఇంకా ఇలాంటి సర్వ వ్యాపకమయిన పీడలు దాపురించడం ఒక మాంత్రికుడి మంత్రతంత్రాల వల్ల, లేదా ఒక మానవ శక్తి చేసే గారడి వల్ల సాధ్యం కాదు. పైగా ప్రతి పీడ దాపురించకముందు హజ్రత్ మూసా (అ) ఫిర్‌ఔన్‌కు నోటీసు ఇచ్చేవారు, నీవు నీ మంకుపట్టును వీడకపోతే ఈ పీడ నీ సామ్రాజ్యాన్ని చుట్టుముడుతుంది అని. సరిగ్గా ఆయన చెప్పిన దాని ప్రకారమే అదే పీడ రాజ్యాన్ని పట్టుకునేది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక పిచ్చివాడో లేదా బండమొండి మనిషో తప్ప ఈ పీడలు గగన భువనాల ప్రభువు కాక మరెవడో చేసిన ఘనకార్యమని ఎవరూ అనలేరు.

116. అంటే, నేను మటుకు మంత్రగ్రస్తుడను కాను కాని నీవు తప్పక శాపగ్రస్తుడవని చెప్పవచ్చు. నీవు ఈ దైవిక సూచనల్ని ఒకదాని వెంట మరొకదాన్ని చూసిన తరువాత కూడా మంకుపట్టును విడవకుండా నిలబడటాన్ని బట్టి నీకు శాస్తి జరగడం దగ్గరపడిందని స్పష్టంగా తెలుస్తోంది అని భావం.

117. ఇదీ ఈ గాథను ఇక్కడ ఉటంకించడంలోగల అసలు ఉద్దేశం. మక్కా తిరస్కారులు ముస్లిములనూ ప్రవక్త మహనీయుల్నీ అరేబియా భూభాగం నుండి తుడిచిపెట్టాలని

అనుకునే వారు. దానికి ఇది వినిపించబడుతోంది, ఫిర్‌ఔన్ కూడా మూసా (అ), బనీ ఇస్రాయీల్ ప్రజలను గురించి ఈ విధంగానే ఆలోచించేవాడు. కాని జరిగిందేమిటి? ఫిర్‌ఔన్, అతని సహచరులే నామరూపాల్లేకుండా సమసిపోయారు. భువిలో మూసా (అ), అతని సహచరులకే మనగలిగే అవకాశాలు కల్పించబడ్డాయి. ఇక మీరు కూడా ఈ వైఖరినే అవలంబిస్తే మీ పరిణామం కూడా దీనికన్నా ఏ మాత్రం భిన్నంగా ఉండదు.

118. అంటే ఖుర్ఆన్ బోధనల్ని పరిశీలించి, సత్యాసత్యాల విషయంలో నిర్ణయం గైకొనడానికి సిద్ధంగాలేని వారిని నీవు ఊటలు ఉబికించి, తోటలు పండించి, ఆకాశం చీల్చి ఏ విధంగా నయినా విశ్వసించేలా ప్రయత్నించడం నీ బాధ్యత కాదు, నీ పని కేవలం, ప్రజల ముందు సత్యాన్ని ప్రస్ఫుటపర చడం, దీన్ని నమ్మేవారు స్వయంగా తమకే మేలు చేసుకుంటారని, నమ్మని వారు ఎవరయినా సరే దుష్పరిణామానికి గురికాక తప్పదని ప్రజలకు అతి స్పష్టంగా చెప్పివేయడం, అంతే.

119. ఇది విరోధుల మరో సందేహానికి సమాధానం. 'అల్లాహ్ సందేశమే పంపదలిస్తే మొత్తం సందేశాన్ని ఒకేసారి ఎందుకు పంపలేదు, సందేశాన్ని కొద్దికొద్దిగా వంతుల వారీగా పంపడం దేనికీ? దేవునికి కూడా మానవుల్లా ఆలోచించుకుంటూ మాట్లాడే అవసరం కలుగుతోందా?' అని వారు ఆక్షేపణలు లేవనెత్తేవారు. ఈ సందేహానికి సమాధానం, సవివరంగా అన్‌నహ్ల్ సూరాలో 101, 102వ ఆయత్‌లలో ఇవ్వడం జరిగింది. అక్కడ మేము దీనికి విశదీకరణ కూడా ఇచ్చాము. అందువల్ల ఇక్కడ దాని పునరుక్తి అవసరం లేదు.

120. అంటే దైవిక గ్రంథాల బోధనల్ని ఎరిగినవారు, వాటి వచన శైలిని గుర్తెరిగిన వారయిన గ్రంథవహులన్న మాట.

121. అంటే ఖుర్ఆన్‌ని వినగానే వారు వెంటనే తెలుసుకుంటారు, గత ప్రవక్తల గ్రంథాలలో ఏ ప్రవక్త రాకను గురించిన వాగ్దానం చేయబడిందో ఆ ప్రవక్త వచ్చేశారని గుర్తిస్తారన్న మాట.

122. గ్రంథవహులలోని సజ్జనులయిన వారి ఈ వైఖరిని గురించి దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు, ఆలి ఇమ్రాన్ : 113-115, 119; అల్ మాఇద : 82, 85.

123. విశ్వకర్తకు 'అల్లాహ్' పేరునయితే మేము విన్నాము, కాని ఈ 'రహ్మాన్' (కృపాశీలుడు) అనే పేరు నీవు ఎక్కడి నుండి తీశావు? అనే బహుదైవారాధకుల ఆక్షేపణకు ఇది సమాధానం. వారి మధ్యన పరమ ప్రభువు అల్లాహ్‌కు చెందిన ఈ పేరు సంప్రదాయంలో లేకపోవడంచేత వారు దీన్ని విని ముఖం చిట్లించుకునేవారు.

124. ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం, మక్కాలో ప్రవక్త మహనీయులు (స) లేదా ఇతర సహచరులు నమాజ్ చేస్తూ ఉన్నప్పుడు బిగ్గరగా ఖుర్ఆన్ చదివితే తిరస్కారులు గలభా చేసేవారు. పలుమార్లు తిట్ల వర్షం కురిపించేవారు. దానికి ఆదేశమయింది, తిరస్కారులు విని గలభా చేసేంత బిగ్గరగానూ చదవకండి, లేదా మీ మిత్రులు, సహచరులు కూడా వినలేనంత మెల్లిగానూ చదవకండి అని. ఈ ఆదేశం కేవలం ఆ పరిస్థితులకే వర్తించింది. మదీనాలో పరిస్థితులు మారినప్పుడు ఈ ఆదేశం కూడా మారిపోయింది. అయితే ముస్లిములకు ఎప్పుడయినా సరే మక్కాలాంటి పరిస్థితులు ఎదురయిన పక్షంలో వారు ఈ ఆదేశాల ప్రకారమే ప్రవర్తించవలసి ఉంటుంది.

125. ఈ వాక్యంలో ఒక సూక్ష్మమయిన వ్యంగ్యం ఉంది. ముష్రికులు (బహుదైవారాధకులు) విభిన్న దేవతలు, మహనీయులయిన మానవులను గురించి, అల్లాహ్ తన దైవత్వంలోని విభిన్న విభాగాలను లేదా తన సామ్రాజ్యంలోని విభిన్న ప్రాంతాలను నిర్వహించే బాధ్యత వారికి అప్పగించాడని నమ్మేవారు. ఈ మూర్ఖపు నమ్మకం కలిగి ఉండటమంటే స్పష్టమయిన అర్థం, అల్లాహ్ స్వయంగా తన దైవత్వపు కార్యభారాన్ని తానొక్కడే నిర్వహించడంలో అసమర్థుడు, అందువల్లనే తన సమర్థకుల్ని అన్వేషిస్తూ ఉంటాడు అని వస్తుంది. ఈ కారణంగానే అల్లాహ్‌కు డిప్యూటీలు, అసిస్టెంటులూ అవసరమయ్యేందుకు ఆయన అశక్తుడేమీ కాదు అని సెలవీయడం జరిగింది.

18. అల్ కహ్ఫ్

الكهف

ప్రవేశిక

18. అల్ కహ్ఫ్

పేరు : ఈ సూరా పేరు, 9వ ఆయత్‌లోని పదం 'అల్ కహ్ఫ్' నుండి గ్రహించబడింది. ఈ పేరుకు భావం, అల్ కహ్ఫ్ అనే పదం వచ్చిన సూరా అన్నది.

అవతరణ కాలం : ఇక్కడి నుండి ప్రవక్త మహనీయుల (సల్లల్లాహు అలైహి వ సల్లం) మక్కా జీవితపు మూడవ దశలో అవతరించిన సూరాల పరంపర ప్రారంభమవుతుంది. మక్కా జీవిత కాలాన్ని మేము నాలుగు ప్రముఖ దశల్లో విభజించాము. వీటి వివరాలు అన్ ఆమ్ సూరా ప్రవేశికలో వచ్చాయి. ఆ విభజన ననుసరించి మూడవ దశ దాదాపు దైవదౌత్యపు 5వ సంవత్సరం ప్రారంభంలో మొదలయి రమారమి పదవ సంవత్సరం వరకు సాగుతుంది. ఈ దశను ఇతర దశలతో వేరు చేసే అంశం ఏమిటంటే, ఇతర దశల్లోనయితే ఖురైష్ ప్రజలు ప్రవక్త (స)ను, ఆయన ఉద్యమాన్ని, ఆయన నెలకొలిపిన సంఘాన్ని అణచివేయడానికి ఇతోధికంగా వారు ఆధారపడిన, వారు నమ్ముకున్న విషయాలు: పరిహాసం, ఎగతాళి, ఆక్షేపణలు, అపనిందలు, భయం, లాలస, వ్యతిరేక ప్రచారం ఇత్యాదివి. కాని ఈ మూడవ దశలో వారు అత్యాచారాలు, దౌర్జన్యాలు, ఆర్థిక పీడన, శారీరక హింసల్లాంటి ఆయుధాలను మరీ కఠినంగా ప్రయోగించారు. చివరికి ముస్లిముల ఒక పెద్ద సంఖ్య దేశం వదలి అబిసీనియాకు వెళ్ళవలసి వచ్చింది. మిగతా ముస్లిములను, వారితోపాటు స్వయంగా ప్రవక్త మహనీయులను (స), ఆయన వంశీయులను 'షిఅబె అబీతాలిబ్'లో బందీలుగా చేసి వారిని ఆర్థిక, సామాజిక బహిష్కరణకు గురి చేశారు. అయినప్పటికీ ఆ దశలో ఇద్దరు వ్యక్తులు - అబూ తాలిబ్, ఉమ్ముల్ మోమినీన్ - (విశ్వాసుల మాతృమూర్తి) హజ్రత్ ఖదీజా(ర) - వీరిద్దరి వ్యక్తిగత ప్రభావం వల్ల కురైష్ ప్రజల్లోని రెండు ప్రముఖ కుటుంబాలు ప్రవక్త మహనీయులకు వెన్ను దన్నుగా నిలబడ్డాయి. నబువ్వత్ (దైవదౌత్యపు) 10వ సంవత్సరం ఈ పెద్దలిద్దరూ కన్ను మూయగానే ఆ దశ అంతమయి పోయింది. నాల్గవ దశ ప్రారంభమయింది. ఇందులో ముస్లిములు మక్కాలో జీవించడం దుర్భర మయిపోయింది. చివరలో స్వయంగా ప్రవక్త మహ నీయుల (స)తో పాటు ముస్లిములంతా మక్కా వదలి వెళ్ళిపోవలసివచ్చింది.

కహ్ఫ్ సూరాలోని విషయాన్ని పరిశీలిస్తే ఇది మూడవ దశ ఆరంభంలో అవతరించి ఉంటుందని అనిపిస్తుంది. అప్పుడు హింసా దౌర్జన్యాలు, ప్రతిఘటనలు బాగా తీవ్రమయ్యాయి. కాని, ఇంకా అబిసీనియాకు హిజ్రత్ (వలస) వెళ్ళడం జరగలేదు. ఆ సమయంలో బాధితులయిన ముస్లిములకు ఈ కహ్ఫ్ (కొండ బొరియ) వారి గాథను వినిపించడం జరిగింది. తద్వారా వారి ధైర్యాన్ని కూడగట్టాలన్నది ఉద్దేశం. ఇంతకుపూర్వం విశ్వసించినవారు తమ విశ్వాసాన్ని కాపాడుకునేందుకు పడిన పాట్లను గురించి వారు తెలుసుకోవాలనీ ఉద్దేశించబడింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఈ సూరా మక్కా బహుదైవారాధకుల మూడు ప్రశ్నలకు సమాధానంగా అవతరించింది. ప్రవక్త మహనీయుల్ని (స) పరీక్షించడానికి, గ్రంథవహుల సలహా మేరకు వారు ఈ ప్రశ్నల్ని ప్రవక్త(స) ముందుంచారు. కహ్ఫ్ వారు అంటే ఎవరు? ఖిజర్ గాథ

1. ఉల్లేఖనాల ద్వారా, రెండవ ప్రశ్న 'ఆత్మ'కు సంబంధించినదని తెలుస్తోంది. దానికి సమాధానం బనీ ఇస్రాయీల్ సూరా, 85వ ఆయత్‌లో ఇవ్వబడింది. కాని కహ్ఫ్ సూరా, బనీ ఇస్రాయీల్ సూరాల అవతరణ కాలాల మధ్య ఎన్నో ఏండ్ల వ్యత్యాసముంది. కహ్ఫ్ సూరాలో రెంటికి బదులు మూడు గాథలు వినిపించడం జరిగింది. అందువల్ల రెండవ ప్రశ్న

వాస్తవమేమిటీ?[1] జుల్ కర్నయిన్ కథాకమామీషు ఏమిటీ? ఈ మూడు గాథలు క్రైస్తవులు, యూదుల చరిత్రకు సంబంధించినవి. హిజాజ్ (మక్కా మదీనా చుట్టుపట్ల ప్రాంతాల) లో వాటి ప్రచారం లేదు. అందువల్ల గ్రంథవహులు, పరీక్షించే నిమిత్తం వీటిని ఎన్నుకున్నారు. దీని ద్వారా ముహమ్మద్ (స) వద్ద నిజంగానే అజ్ఞాత విషయాలను తెలుసుకునే సాధనం ఏదయినా ఉందా లేదా అన్న విషయం తేలిపోవాలన్నది వారి ఉద్దేశం. అయితే అల్లాహ్ ఈ ప్రశ్నలకు తన ప్రవక్త ద్వారా పూర్తి సమాధానాలు ఇప్పించడమేకాక, వారు అడిగిన మూడు గాథల్ని ఆనాడు మక్కాలో ఇస్లామ్, తిరస్కారాల మధ్య సాగుతున్న పరిస్థితుల స్వరూపానికి పూర్తిగా అతికినట్లు చూపించాడు కూడా:

1. కొండ బొరియల వారిని గురించి తెలుపుతూ దేవుని ఏకత్వపు ఏ సందేశాన్ని ఖుర్ఆన్ అందజేస్తోందో వారు కూడా దాన్నే నమ్మేవారని, వారి స్థితి మక్కాలోని పిడికెడు మంది పీడిత ముస్లిముల పరిస్థితికీ, వారి జాతి వైఖరి, కురైష్ తిరస్కారుల వైఖరికీ ఏ మాత్రం భిన్నంగా ఉండేది కాదని తెలుపడం జరిగింది. ఈ గాథ ద్వారానే విశ్వసించిన వారికీ గుణపాఠం గరపడం జరిగింది. ఒకవేళ తిరస్కారుల ఆధిక్యత ఎదిరించశక్యం కానిదయినా, ఒక విశ్వాసికి దౌర్జన్యపు సమాజంలో ఊపిరి పీల్చే అవకాశమూ దొరకకపోయినా ఎట్టి పరిస్థితిలోనూ అతను మిథ్యావాదం ముందు తలవంచరాదని, పూర్తిగా అల్లాహ్ పైన్నే భారం మోపి విధి అధీనమయి బయలుదేరాలని బోధించడం జరిగింది. ఈ క్రమంలోనే మక్కా తిరస్కారులకూ, కొండ బొరియల వారి గాథ వినిపించి, పరలోక విశ్వాసం సరయినదనడానికి ఈ గాథే నిరూపణ అని తెలుపడమూ జరిగింది: దేవుడు కొండ బొరియల వారిని సుదీర్ఘ కాలం వరకు మృత్యునిద్ర పోనిచ్చి తిరిగి లేపినట్లే ఆయన శక్తి వల్ల, మీరు నమ్మనిరాకరిస్తున్న మరణానంతర జీవితం కూడా అసంభవమేమీ కాదు.

2. మక్కాలోని నాయకులు, సంపన్న వర్గం వారు తమ పురవాసులలోని ముస్లిముల ఈ చిన్న సంఘంతో వ్యవహరించే తీరును గురించి, వారు చేసే హింసాదౌర్జన్యాలను గురించి, పరాభవకరంగా, కించపరుస్తూ అనుసరిస్తున్న నడవడిని గురించి కొండ బొరియల వారి గాథను ఆసరాగా తీసుకుని, చర్చ ప్రారంభించబడింది. ఈ సందర్భంలో ఒక వైపున ప్రవక్త మహనీయులను ఉద్దేశించి, ఈ దుర్మార్గులతో ఎలాంటి సంధి చేసుకోరాదనీ, తన నిరుపేద సహచరులకు ప్రతిగా ఈ పెద్దలకు ఎలాంటి ప్రాముఖ్యాన్నీ ఇవ్వరాదనీ ఆదేశించడం జరిగింది. మరోవైపున ఈ ధనవంతులకు, మీ విలాసమయ జీవితపు మూన్నాళ్ళ ముచ్చటపై మురిసిపోకండి, అనంతమయిన సుస్థిరమయిన మేళ్ళను అభిలషించండి అని ఉపదేశించడం కూడా జరిగింది.

3. ఇదే ప్రసంగ క్రమంలో ఖిజర్, మూసా (అలైహిముస్సలామ్)ల గాథను కూడా వినిపించడం జరిగింది. ఈ ప్రస్తావన తీరులో తిరస్కారుల ప్రశ్నలకు సమాధానమూ ఉంది, విశ్వాసులకు ఓదార్పూ ఉంది. ఈ గాథలో ఉపదేశించిన గుణపాఠం ఏమిటంటే, అల్లాహ్ అభీష్ట వ్యవహారం ఏ ఔచితీ విజ్ఞతల ఆధారంగా కొనసాగుతోందో అవి మీ కంటికి అగోచరంగా ఉన్నాయి. అందువల్ల మీరు మాటిమాటికీ ఆశ్చర్యపోతూ ఉంటారు. ఇది ఇలా ఎందుకు సంభవించింది? ఇదేమిటీ ఇలా జరిగిందీ? అయ్యో, ఎంత ఘోరం జరిగింది? అని అనుకుంటారు. వాస్తవానికి తెర తొలగిస్తే మీకే తెలిసిపోతుంది- ఇక్కడ జరిగేదంతా సరిగ్గానే జరుగుతోందని, ఒక విషయం బయటికి చెడుగా కనిపించినా చివరికి అది కూడా ఒక సద్ఫలప్రదమయిన విషయంగానే పరిణమిస్తుందని.

4. ఆ తరువాత జుల్కర్నయిన్ గాథ ముందుకు వస్తుంది. ఇందులో పృచ్ఛకులకు ఈ హితవు బోధపరచడం జరుగుతుంది: మీరయితే మీకున్న ఈ మాత్రపు నాయకత్వపు హోదాలకే ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. జుల్కర్నయిన్ ఎంతో గొప్ప పరిపాలకుడు, ఎదురులేని విజేత, మహోజ్వలమయిన సాధనా సంపత్తిగలవాడు. అయినా అతను తన

---

[1] ఖిజర్ గాథకు సంబంధించినదేకాని 'ఆత్మ'కు సంబంధించింది కాదని మా అభిప్రాయం. స్వయంగా ఖుర్ఆన్‌లోనూ దీనికి సంకేతముంది, తద్వారా మా అభిప్రాయానికి సమర్థన లభిస్తుంది. (61వ పాదసూచి చూడండి.)

నిజస్థితిని ఎన్నడూ మరువలేదు. తన సృష్టికర్త సన్నిధిలో సదా విధేయతతో వినమ్ర శిరస్సుడయి మెలిగేవాడు. మీరయితే ఈ కాస్తంత భవనాలను, తోపుల వసంతాన్ని అసలు అంతమే కావని తలుస్తు న్నారు. కాని అతను ప్రపంచంలోని అన్నింటికన్నా అభేద్య మయిన రక్షణ కుడ్యం నిర్మించినప్పటికీ అసలు నమ్ముకో వలసింది అల్లాహ్‌నే గాని ఈ గోడను కాదు అని భావించే వాడు. అల్లాహ్ కోరినంత కాలం ఈ గోడ శత్రువుల్ని ఆపి ఉంచు తుంది. ఆయన ఇష్టం మరో విధంగా మారిపోయినప్పుడు ఈ గోడలో నెర్రలు, బీటలు తప్ప మరేమీ ఉండవని అభిప్రాయపడేవాడు.

ఈ విధంగా తిరస్కారుల ప్రశ్నల్ని వారిపైనే త్రిప్పికొట్టిన తరువాత చివరగా, ప్రారంభంలో సెలవిచ్చిన విషయాలనే తిరిగి పునశ్చరణ చేయడం జరిగింది. అంటే దేవుని ఏకత్వం (తౌహీద్), పరలోకం (ఆఖిరత్) పూర్తిగా సత్య మయినవి, వీటిని అంగీకరించడంలోనే మీ మేలు ఇమిడి ఉంది, వీటి ప్రకారం మిమ్మల్ని మీరు చక్కదిద్దుకోండి, దేవుని సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉందన్న ధ్యాసతో ప్రపంచంలో జీవితం గడపండి, అలా చేయకపోతే స్వయంగా మీ జీవితమే పాడవుతుంది, మీరు చేసు కున్నదంతా వ్యర్థమయిపోతుంది అని ప్రబోధించడం అన్నమాట.

آيَاتُهَا ١١٠ (١٨) سُوْرَةُ الْكَهْفِ مَكِّيَّةٌ (٦٩) رُكُوْعَاتُهَا ١٢

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْٓ اَنْزَلَ عَلٰى عَبْدِهِ الْكِتٰبَ وَلَمْ يَجْعَلْ لَّهٗ عِوَجًا ۜ قَيِّمًا لِّيُنْذِرَ بَاْسًا
شَدِيْدًا مِّنْ لَّدُنْهُ وَيُبَشِّرَ الْمُؤْمِنِيْنَ الَّذِيْنَ يَعْمَلُوْنَ الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا
حَسَنًا ۙ مَّاكِثِيْنَ فِيْهِ اَبَدًا ۙ وَّ يُنْذِرَ الَّذِيْنَ قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا ۝ مَا لَهُمْ بِهٖ
مِنْ عِلْمٍ وَّلَا لِاٰبَآئِهِمْ ؕ كَبُرَتْ كَلِمَةً تَخْرُجُ مِنْ اَفْوَاهِهِمْ ؕ اِنْ يَّقُوْلُوْنَ اِلَّا كَذِبًا ۝

110 ఆయత్‌లు | **18. అల్ కహ్ఫ్** | మక్కా అవతరణ | 12 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 అల్లాహ్‌కే స్తోత్రం చెల్లు, ఆయనే తన దాసునికి ఈ గ్రంథాన్ని అవతరింపజేశాడు, ఇందులో ఎటువంటి వక్రతనూ పెట్టలేదు.[1] ఇది సరయిన మాటను నేరుగా పలికే గ్రంథం. తద్వారా అతను దేవుని కఠోర శిక్షను గురించి జనులను హెచ్చరించాలని, విశ్వసించి సత్కార్యాలాచరించే వారికి మంచి ప్రతిఫలం ప్రాప్తిస్తుందని, అందులో వారు సదా ఉంటారని శుభవార్తనివ్వాలనీను, అల్లాహ్ ఎవరినో తన కుమారుడుగా చేసుకున్నాడని ప్రకటించే వారిని[2] భయపెట్టాలనీను. ఈ విషయం వారికీ తెలియదు, వారి తండ్రీ తాతలకూ తెలిసింది కాదు.[3] పెద్ద మాటే వారి నోట వెలువడుతోంది. ఇంతకూ వారు కేవలం అబద్ధం పలుకుతున్నారు.

1. అంటే, ఇందులో చిక్కుముడులున్నటువంటి అర్థంకాకపోయే మాట ఏదీ లేదు. సత్యానికీ, సత్యతకూ దూరమయి, సరళరేఖ నుంచి వైదొలగిన విషయమూ ఏదీ లేదు. నిజాన్ని ఇష్టపడే ఏ మనిషి దీన్ని అంగీకరించేందుకు వెనుకాడలేడు.

2. అంటే, దైవానికి సంతానం అంటగట్టేవారన్న మాట. ఇందులో క్రైస్తవులూ ఉన్నారు, యూదులూ, అరేబియా బహుదైవారాధకులూ చేరి ఉన్నారు.

3. అంటే, ఫలానా వ్యక్తి దేవుని కుమారుడు, లేదా ఫలానా వ్యక్తిని దేవుడు తన కుమారుడుగా చేసుకున్నాడు అని వారు పలికే మాట ఏదయినా ఆధారంతో చెప్పే మాట కాదు, దేవునికి సంతానం ఉన్నట్టు, లేదా దేవుడు ఎవరినయినా దత్తత తీసుకున్నట్టు వారికి రూఢీగా తెలిసిన విషయమూ కాదు; కేవలం తమ విశ్వాసాతిశయంతో వారు ఏదో తమకు ఇష్టమయిన మాటను పలుకుతారు, కాని తాము నిఖిల జగతికి ప్రభువయిన అల్లాహ్ విషయంలో చెప్పే ఈ మాట ఎంత ఘోరమయిన మార్గవిహీనతను సూచిస్తున్నదో, ఎంత పెద్ద అపచారమో, ఎంత ఘనమయిన అసత్య కల్పనో వారికి ఏ మాత్రం స్పృహలేదు.

فَلَعَلَّكَ بَاخِعٌ نَّفْسَكَ عَلَىٰٓ اٰثَارِهِمْ اِنْ لَّمْ يُؤْمِنُوْا بِهٰذَا الْحَدِيْثِ
اَسَفًا ۝ اِنَّا جَعَلْنَا مَا عَلَى الْاَرْضِ زِيْنَةً لَّهَا لِنَبْلُوَهُمْ
اَيُّهُمْ اَحْسَنُ عَمَلًا ۝ وَ اِنَّا لَجٰعِلُوْنَ مَا عَلَيْهَا صَعِيْدًا جُرُزًا ۝

6 – 8 ముహమ్మద్, వారు ఈ బోధనను విశ్వసించకపోతే, ఆ బాధతో వీరి వెనకాల బహుశా నీవు నీ ప్రాణాలనే ధారపోస్తావేమో.[4] యదార్థం ఏమిటంటే భువిన ఉన్న సరంజామా అంతటినీ మేము భువికే శోభగా చేశాము, తద్వారా ఈ జనాన్ని పరీక్షించి వీరిలో ఉత్తమ ఆచరణ చేసే వారెవరో చూడాలని. కడకు దీన్నంతటినీ మేము ఒక చదనపు మైదానంగా చేసివేయనున్నాము.[5]

4. ఆ సమయంలో ప్రవక్త మహనీయులు (స) లోనయి ఉన్న స్థితిని సూచించే సంకేతమిది. దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, తనకూ, తన సహచరులకూ కలుగుతున్న కష్టాల పట్ల ఆయన ఆవేదన చెందడం లేదు. కాని ఆయన తన జాతిని మార్గవిహీనత, నైతిక పతనాల నుండి వెలికితీయాలని చూస్తూ ఉంటే అది ఏ విధంగానూ బయటపడటానికి సిద్ధంగా లేకపోవడం ఆయన్ని లోలోనే గుల్ల చేసివేస్తున్నది. ఈ మార్గవిహీనతకు అంతిమ పరిణామం వినాశమని, దైవశిక్ష అని ఆయనకు నిశ్చయంగా తెలుసు. ఆయన తన జాతిని దీన్నుండి కాపాడటానికి తాను రేయనక పగలనక కృషి సలుపుతున్నారు. కాని ఆ జాతి ప్రజలేమో తాము దైవిక శిక్షకు గురయ్యే తీరుతామని మొండిగా వ్యవహరిస్తున్నారు. తన ఈ మానసిక స్థితిని ప్రవక్త మహనీయులు (స) స్వయంగానే ఒక హదీసులో ఇలా ప్రవచించారు: “నాకూ మీకూ సంబంధించిన ఉపమానం ఏమిటంటే, ఒక వ్యక్తి నిప్పు రాజేశాడు వెలుగు కోసం, కాని దీపప్పురుగులేమో దాని మీదికి విరుచుకుపడుతున్నాయి కాలిపోవడానికి. వాటిని ఎలాగయినా ఆ మంట నుండి రక్షించాలని అతను ప్రయత్నిస్తాడు, కాని శలభాలు అతని ఇష్టాన్ని సాగనివ్వవు. నా పరిస్థితి కూడా ఇలాగే ఉంది. నేను మిమ్మల్ని పట్టుకుని లాగుతూనే ఉన్నాను, మీరేమో మంటలో పడిపోవాలని యత్నిస్తున్నారు.” (బుఖారి, ముస్లిమ్; ఇంకా పోల్చి చూడండి, అష్ షుఅరా : 3)

ఈ ఆయత్‌లో సెలవిచ్చిన విషయం, బహుశా వీరి వెనక నీవు నీ ప్రాణాలను పోగొట్టుకుంటావేమో అన్నది. కాని ఇందులోనే సూక్ష్మంగా ఆయనకు ఓదార్పు కూడా ఉంది, వీరు విశ్వసించకపోతే ఆ బాధ్యత నీపైన ఏ మాత్రం లేదు, అలాంటప్పుడు ఆవేదనపడి నిన్ను నీవు ఎందుకు క్రుశింపజేసుకుంటున్నావు? నీ బాధ్యత కేవలం శుభవార్త నివ్వడం, హెచ్చరించడం మాత్రమే. జనుల్ని విశ్వాసులుగా మార్చడం నీ బాధ్యత కాదు. కనుక నీవు కేవలం నీ ప్రచార బాధ్యతను నిర్వర్తిస్తూపో, అంగీకరించిన వారికి శుభవార్తనివ్వు, అంగీకరించని వారిని వారి దుష్పరిణామాన్ని గురించి హెచ్చరించు.

5. మొదటి ఆయత్‌లో ప్రవక్త మహనీయుల్ని సంబోధించడం జరిగింది. ఇప్పుడు ఈ రెండు ఆయత్‌ల సంబోధన తిరస్కారుల వైపునకు మరలింది. ప్రవక్త మహనీయులకు ఒక సాంత్వన వచనం పలికిన తరువాత ఇప్పుడు ఆయన్ని తిరస్కరించిన వారిని నేరుగా సంబోధించకుండానే ఇలా వినిపించడం జరుగుతోంది: భూతలం మీద మీరు ఈ మనోహర సరంజామాను చూసి పూర్తిగా ముగ్ధులయి దాని వ్యామోహంలో పడిపోయారు, ఇదొక తాత్కాలిక శోభలాంటిది. ఇది కేవలం మిమ్మల్ని పరీక్షలో పడవేయడానికి సమకూర్చబడింది. మీరేమో ఇదంతా మీ విలాసమయ జీవితం కోసం మేము పొందుపరిచామన్న భ్రమకు లోనయిపోయారు. అందువల్ల మీరు జీవితపు రుచులు జుర్రుకోవడానికి తప్ప మరో ఆశయం వైపు శ్రద్ధ చూపడం లేదు. అందువల్లనే మీరు

أَمْ حَسِبْتَ أَنَّ أَصْحَابَ الْكَهْفِ وَالرَّقِيمِ كَانُوا مِنْ آيَاتِنَا عَجَبًا ﴿٩﴾ إِذْ أَوَى
الْفِتْيَةُ إِلَى الْكَهْفِ فَقَالُوا رَبَّنَا آتِنَا مِنْ لَدُنْكَ رَحْمَةً وَهَيِّئْ لَنَا
مِنْ أَمْرِنَا رَشَدًا ﴿١٠﴾ فَضَرَبْنَا عَلَىٰ آذَانِهِمْ فِي الْكَهْفِ سِنِينَ
عَدَدًا ﴿١١﴾ ثُمَّ بَعَثْنَاهُمْ لِنَعْلَمَ أَيُّ الْحِزْبَيْنِ أَحْصَىٰ لِمَا لَبِثُوا أَمَدًا ﴿١٢﴾ ع ١

ع ١٣

9 - 12 మీరేమని అనుకుంటున్నారు, కొండ బొరియ,[6] శిలాఫలకం వారు,[7] అతి వింతయిన మా సూచనల్లోని వారని మీరేమన్నా భావిస్తున్నారా?[8] ఆ యువకులు కొందరు గుహలో తలదాచుకున్నప్పుడు వారు, "మా ప్రభూ! మమ్మల్ని నీ విశేష కారుణ్యంతో అనుగ్రహించు, మా వ్యవహారాన్ని సవ్యంగా చక్కబెట్టు" అని అర్థించగా మేము వారిని జోకొట్టి సంవత్సరాల తరబడి గాఢంగా నిద్రపుచ్చాము; తరువాత మేము వారిని తిరిగి లేపాము, వారి ఇరువర్గాల్లో తాము గడిపిన కాలాన్ని ఎవరు సరిగ్గా లెక్కకడతారో చూద్దామని. ع 1

ఉపదేశించేవారి ఎవరి మాటనూ ఖాతరు చేయరు. కాని వాస్తవానికి ఇది భోగవిలాసాల సరకు కాదు, పరీక్షా సాధనాలు. వీటి మధ్యన మిమ్మల్ని వదలిపెట్టి మీలో ఎవరు తమ అసలు మూలాలను విస్మరించి, ప్రపంచపు ఈ వ్యామోహాలలో పడిపోతారో, మరెవరు తమ మూల స్థానమయిన దైవదాస్యాన్ని జ్ఞాపకముంచుకుని నిజవైఖరిపైన స్థిరంగా ఉంటారో చూడటం జరుగుతుంది. ఏ రోజునయితే ఈ పరీక్ష ముగుస్తుందో అదే రోజున ఈ విలాసమయ వ్యవస్థ అంతా తల్లక్రిందులు చెయ్యబడుతుంది. ఈ భూమి కేవలం ఒక చదనపు మైదానంగా తప్ప మరేమీ మిగులదు.

6. అరబీలో كهف **'కహ్ఫ్'** అన్న పదాన్ని విశాలమయిన గుహకు వాడతారు, غار **'గార్'** అన్న పదం ఇరుకయిన బొరియకు వాడతారు. ఉర్దూలో మటుకు 'గార్' అనేది 'కహ్ఫ్' అనే భావంలోనే ప్రయోగిస్తారు.

7. మూలంలోని الرقيم **'అర్రకీమ్'** అనే పదం అర్థం పట్ల అభిప్రాయభేదముంది. కొందరు ప్రవక్త సహచరులు, వారి అనుచరులు ఇది, ఈ సంఘటన సంభవించిన పట్టణం పేరు అని, అది 'అయిల' (అకబ) పాలస్తీనాలకు మధ్యన ఉండేదని అభిప్రాయపడ్డారు. కొందరు ప్రాచీన వ్యాఖ్యానకర్తలు 'అర్రకీమ్' అన్నది శిలాఫలకమని, అది 'బొరియవారి' స్మారకంగా గుహ ద్వారానికి పెట్టడం జరిగిందని అంటారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ తన వ్యాఖ్యాన గ్రంథం "తర్జుమానుల్ ఖుర్ఆన్"లో తొలి అర్థానికి ప్రాధాన్యతనిచ్చారు. ఇది, బైబిల్‌లో యెహోషువ: 18:27 లో రేకెము అని ప్రస్తావించిన స్థలమేనని అభిప్రాయపడ్డారు. తరువాత ఆయన దాన్ని ప్రసిద్ధ చారిత్రక మహానగరం 'పీట్రా'కు ప్రాచీన నామం అని నిర్ణయించారు. కాని ఆయన ఒక విషయాన్ని గమనించలేదు. యెహోషువ గ్రంథంలో రేకెము అనే ప్రస్తావన బనీ బిన్ యామిన్ వారసత్వం సందర్భంలో వచ్చింది. అదే గ్రంథంలోని వివరణల ప్రకారం ఆ తెగ వారసత్వ ప్రాంతం జోర్డాన్ నది, మృతసముద్రాల పశ్చిమాన ఉండింది. అక్కడ 'పీట్రా' నగరముండే అవకాశమేలేదు. పీట్రా శిథిలాలున్న ప్రాంతాన్ని బనీ బిన్ యామిన్ వారసత్వాల నడుమ యూదియా, ఆదూమియ ప్రాంతాలు పూర్తిగా అడ్డువస్తాయి. ఈ కారణంగానే ఆధునిక పురావస్తు పరిశోధకులు పీట్రా, రేకెము అన్నది ఒక్కటే అన్న వాదనను అంగీకరించడానికి తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. (చూడండి, ఎన్‌సైక్లో పీడియా బ్రిటానికా - 1946, సం.17, పు.658).

نَحْنُ نَقُصُّ عَلَيْكَ نَبَاَهُمْ بِالْحَقِّ ؕ اِنَّهُمْ فِتْيَةٌ اٰمَنُوْا بِرَبِّهِمْ
وَزِدْنٰهُمْ هُدًى ۟ۖ وَّرَبَطْنَا عَلٰى قُلُوْبِهِمْ اِذْ قَامُوْا فَقَالُوْا رَبُّنَا رَبُّ
السَّمٰوٰتِ وَالْاَرْضِ لَنْ نَّدْعُوَا مِنْ دُوْنِهٖۤ اِلٰهًا لَّقَدْ قُلْنَاۤ اِذًا شَطَطًا ۟۱۴

13 - 16 ఇదో మేము నీకు వారి అసలు గాథను వినిపిస్తున్నాము.[9] వారు కొందరు యువకులు తమ నిజప్రభువును విశ్వసించినవారు. మేము వారికి సన్మార్గబోధనను సమృద్ధపరిచాము.[10] మేము వారు లేచిన సమయాన వారి గుండెల్ని కుదుటపరిచాము. అప్పుడు వారు ప్రకటించారు, "మా ప్రభువయితే, భూమీ ఆకాశాల ప్రభువు, మేము ఆయన్ని కాదని మరే ఆరాధ్యునికీ మొర పెట్టుకోము. మేము ఒకవేళ అలా చేసినట్లయితే పూర్తిగా అసంబద్ధమయిన మాట పలికినట్లవుతుంది."

మా దృష్టిలో రేకెము అంటే శిలాఫలకమన్నదే సరయిన అర్థం.

8. అంటే, భూమ్యాకాశాలను సృష్టించిన దైవం, కొందరు మనుషుల్ని రెండు మూడు వందల సంవత్సరాల వరకు నిద్రపుచ్చి తరువాత, వారు పడుకునే ముందు ఉన్నట్లే నవయువకులుగా ఆరోగ్యవంతులుగానే తిరిగి లేపితే అది ఆయనకు అసాధ్యమని మీరు భావిస్తున్నారా? సూర్య చంద్రుల్ని, భూమిని సృష్టించడం పట్ల మీరెప్పుడయినా యోచించి ఉన్నట్లయితే దేవునికి ఇది ఎంతో కష్టమయిన పని అని మీరు భావించి ఉండేవారు కాదు.

9. ఈ గాథకు సంబంధించిన అతి ప్రాచీనమయిన సాక్ష్యం, సిరియాకు చెందిన ఒక క్రైస్తవ పాదిరీ "జేమ్స్ సరోజీ" ఉపదేశాల్లో కానవస్తుంది. అవి సిరాయిక్ భాషలో ఉన్నాయి. ఈ వ్యక్తి బొరియ వారు మరణించిన కొన్నేళ్ళకు క్రీ.శ. 452లో పుట్టాడు. అతడు క్రీ.శ. 474 ప్రాంతంలో తన ఈ ఉపదేశాలను సంకలనం చేశాడు. ఈ ఉపదేశాల్లో ఈ మొత్తం సంఘటనను సవివరంగా ప్రస్తావించాడు. ఇదే సిరాయిక్ ఉల్లేఖనం ఒక వైపున మన ప్రారంభ కాలం నాటి వ్యాఖ్యాన కర్తలకు అందింది. దాన్ని ఇబ్ను జరీర్ తబరీ విభిన్న ప్రమాణాలతో తన వ్యాఖ్యాన గ్రంథంలో ఉటంకించారు. అది మరో వైపున యూరపు చేరింది. అక్కడ గ్రీకు, లాటిన్ భాషల్లో దాని అనువాదాలు, సంక్షిప్తీకరణలు ప్రచురించబడ్డాయి. గిబ్బన్ తన గ్రంథం, ''రోమను సామ్రాజ్య పతన చరిత్ర''లోని 33వ అధ్యాయంలో "ఏడుగురు నిద్రారులు" (Seven Sleepers) శీర్షికన ఈ గాథను మూల గ్రంథాల నుండి సేకరించి సంక్షిప్తంగా ఉటంకించాడు. ఈ సంక్షిప్త గాథ మన వ్యాఖ్యాన కర్తల గాథతో ఎంతో పోలి ఉంది. రెండు గాథలూ దాదాపు ఒకే మూలం నుంచి గ్రహించబడినట్లు అనిపిస్తుంది. ఉదాహరణకు గుహవారు, ఏ రాజు దౌర్జన్యకాండను తప్పించుకుని పారిపోయి గుహలో తలదాచుకుంటారో ఆ రాజును మన వ్యాఖ్యాన కర్తలు దక్‌యనూస్ అని లేదా దక్ యానూస్ లేదా దక్ యూస్ అని అంటారు. గిబ్బన్ ఏమో అతడు కైసర్ (Ceaser) డీసియస్ (Decius) అని అంటాడు. ఈ రాజు క్రీ.శ. 249 నుండి 251 వరకు రోమను సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. క్రీస్తు అనుయాయులపై ఇతను సాగించిన హింసా దౌర్జన్యాల కారణంగా ఇతని పరిపాలనా కాలం చాలా అప్రదిష్టపాలయింది. ఈ సంఘటన జరిగిన పట్టణం పేరు మన వ్యాఖ్యాన కర్తలు "అఫ్‌సుస్" లేదా "అఫ్‌సూస్" అని వ్రాశారు. గిబ్బన్ దాన్ని ఇఫిసుస్ (Ephesus) అని అంటాడు. అది పశ్చిమాసియా పడమటి తీరాన రోమనుల అతిపెద్ద నగరం, ప్రఖ్యాత రేవు పట్టణంగా అలరారింది. దాని శిథిలాలు నేటి టర్కీ పట్టణం

هٰٓؤُلَآءِ قَوۡمُنَا اتَّخَذُوۡا مِنۡ دُوۡنِهٖۤ اٰلِهَةً ؕ لَوۡلَا يَاۡتُوۡنَ عَلَيۡهِمۡ بِسُلۡطٰنٍۢ بَيِّنٍ ؕ فَمَنۡ
اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا ؕ﴿۱۵﴾ وَ اِذِ اعۡتَزَلۡتُمُوۡهُمۡ وَمَا يَعۡبُدُوۡنَ اِلَّا اللّٰهَ
فَاۡوٗۤا اِلَى الۡكَهۡفِ يَنۡشُرۡ لَكُمۡ رَبُّكُمۡ مِّنۡ رَّحۡمَتِهٖ وَيُهَيِّئۡ لَكُمۡ مِّنۡ اَمۡرِكُمۡ مِّرۡفَقًا ﴿۱۶﴾

(తరువాత వారు పరస్పరం ఇలా అనుకున్నారు:) "ఈ మా జాతి అయితే విశ్వప్రభువును కాదని ఇతర దైవాలను సృష్టించుకుంది. ఇవి ఆరాధ్యులయినట్లు ఈ జనులు ఏదయినా స్పష్టమయిన ఆధారం తెచ్చి చూపరెందుకు? అయినా అల్లాహ్ మీద అబద్ధాన్ని కల్పించే వ్యక్తికన్నా దుర్మార్గుడు మరెవడు కాగలడు? ఇప్పుడు మీరు వారికీ వారి దైవేతర ఆరాధ్యులకూ దూరమయి సంబంధం తెంచుకున్నప్పుడు, పదండి, ఫలానా గుహలోకి వెళ్ళి తలదాచుకుందాము.[11] మీ ప్రభువు మీపైన తన కారుణ్యచ్ఛాయను విస్తరిల్లజేస్తాడు, మీ పని నెరవేరేందుకు సాధనా వసతులు సమకూరుస్తాడు."

'ఇజ్‌మీర్' (సమర్నా)కు దక్షిణాన 20, 25 మైళ్ళ దూరాన కనిపిస్తాయి. (చూడండి పటం) ఇంకా, ఏ రాజు కాలంలో గుహవారు మేల్కొన్నారో అతని పేరు మన వ్యాఖ్యాన కర్తలు 'తీజూసియస్' అని వ్రాశారు. గిబ్బన్ ప్రకారం వారు లేచే సంఘటన కైసర్ రెండవ థియోడోసీయస్ (Theodosius) కాలంలో జరిగింది. ఈ రాజు రోమను సామ్రాజ్యం క్రైస్తవం స్వీకరించిన తరువాత క్రీ.శ.408 నుండి 450 వరకు రోమాకు కైసర్‌గా వ్యవహరించాడు. రెండు గాథల్లో పోలిక ఏ మేరకు ఉందంటే బొరియవారు మేల్కొన్న తరువాత అన్నం తెచ్చేందుకు పట్టణంలోకి పంపిన మిత్రుని పేరు మన వ్యాఖ్యాన కర్తలు "యమ్లీఖా" అని అంటే గిబ్బన్ అతన్ని యమ్‌లీఖుస్ (Jamblichus) అని అంటాడు. గాథ వివరాలు రెండు ఉల్లేఖనాల్లోనూ ఒకేలాగున్నాయి. అది క్లుప్తంగా ఏమిటంటే, సీజర్ డీసియస్ కాలంలో క్రీస్తు అనుయాయులపై తీవ్రమయిన హింసా దౌర్జన్యాలు సాగుతున్నప్పుడు ఈ ఏడుగురు నవ యువకులు ఒక గుహలోకి వెళ్ళి కూర్చుండి పోతారు. తరువాత సీజరు థియోడోసియస్ పరిపాలన జరిగిన 38వ ఏట (అంటే దాదాపు క్రీ.శ. 445 లేదా 446లో) వీరు మేల్కొన్నారు. అప్పుడు రోమను సామ్రాజ్యమంతా క్రీస్తు (అ) అనుయాయిగా మారిపోయింది. ఈ లెక్కన వారు గుహలో గడపిన కాలం దాదాపు 196 సంవత్సరాలు.

కొందరు ప్రాచ్య శాస్త్ర నిపుణులు ఈ గాథను బొరియవారి గాథకు సమానమని అంగీకరించడానికి నిరాకరించారు. కారణం, వారు గుహలో గడపిన కాలాన్ని దివ్యఖుర్ఆన్ 309 ఏళ్ళుగా చెబుతుందన్నది. దీనికి సమాధానం మేము పాదసూచి 25లో ఇచ్చాము.

ఈ సిరాయిక్ ఉల్లేఖనంలోనూ, ఖుర్ఆన్ వివరణలోనూ కొన్ని అంశిక వ్యత్యాసాలున్నాయి. వీటి ఆధారంగా గిబ్బన్, ప్రవక్త మహనీయులకు "అజ్ఞానాన్ని" ఆపాదించాడు. నిజానికి ఏ ఉల్లేఖనం ఆధారంగా అతను ఇంత పెద్ద సాహసం చేస్తున్నాడో దాన్ని గురించి అతను స్వయంగానే ఒప్పుకుంటాడు, ఈ సంఘటన జరిగిన 30, 40 ఏళ్ళ తరువాత సిరియాలోని ఒక వ్యక్తి వ్రాశాడని. ఇంత కాలంలో మౌఖిక ఉల్లేఖనాలు ఒక దేశం నుండి మరో దేశానికి వెళ్ళడంలో ఎంతో కొంత వ్యత్యాసం సంభవించడం మామూలే. ఇలాంటి ఒక ఉల్లేఖనం గురించి అది అక్షరాలా సరయినదేనని భావించడం, అందులోని ఏదో ఒక అంశంలో భేదం కారణంగా ఖుర్ఆన్‌లోనే తప్పని సరిగా తప్పు ఉందని వాదించడం కేవలం మంకుపట్టుగల వారికే శోభిస్తుంది. ఇలాంటి వారు మతపరమయిన దురభిమానంలో సాధారణ బుద్ధీ, సామంజస్యతల అవసరాలను కూడా త్రోసిపుచ్చే వారయి ఉంటారు.

وَتَرَى الشَّمْسَ إِذَا طَلَعَت تَّزَٰوَرُ عَن كَهْفِهِمْ ذَاتَ ٱلْيَمِينِ وَإِذَا غَرَبَت
تَّقْرِضُهُمْ ذَاتَ ٱلشِّمَالِ وَهُمْ فِى فَجْوَةٍ مِّنْهُ ۗ ذَٰلِكَ مِنْ ءَايَٰتِ ٱللَّهِ ۗ
مَن يَهْدِ ٱللَّهُ فَهُوَ ٱلْمُهْتَدِ ۖ وَمَن يُضْلِلْ فَلَن تَجِدَ لَهُۥ وَلِيًّا مُّرْشِدًا ﴿١٧﴾ ع ٢ ١٤

17 - 18 మీరు వారిని గుహలో చూసినట్లయితే,[12] సూర్యుడు ఉదయించేటప్పుడు వారి గుహను వదలి కుడి ప్రక్కకు పైకెక్కినట్లు, అస్తమించేటప్పుడు వారిని తప్పించుకుని ఎడమ ప్రక్కకు దిగిపోతున్నట్లు, వారేమో గుహ లోపల సువిశాలమయిన స్థలంలో పడి ఉన్నట్లు కనిపించేది.[13] ఇది అల్లాహ్ సూచనల్లో ఒకటి, అల్లాహ్ మార్గం చూపిన వారికే సన్మార్గ దర్శనం కలుగుతుంది. అల్లాహ్ దారి తప్పించిన వారికి మీరు ఏ మార్గదర్శకుడయిన సంరక్షకుణ్ణీ సమకూర్చలేరు. (ع 2)

(బొరియవారి గాథకు సంబంధించిన మరిన్ని వివరాలు అనుబంధం నెం.1లో ఉన్నాయి. దానిని సూరా చివరన పొందుపరిచాము).

10. అంటే, వారు చిత్తశుద్ధితో మనఃపూర్వకంగా విశ్వసించగా అల్లాహ్ వారి మార్గబోధనను అభివృద్ధిపరిచాడు. సత్యంపైన, సత్యతా మార్గంపైన స్థిరంగా నిలబడి, తమ్ము తాము ప్రమాదానికి గురిచేసుకోవడానికయినా ఇష్టపడి మిథ్యావాదం ముందు తలవంచరాదనే పట్టుదలను, సద్బుద్ధిని వారికి ప్రసాదించాడు.

11. దైవభక్తులయిన ఈ యువకులు జనావాసాలు వదలి కొండల్లో తలదాచుకునే అవసరం కలిగిన కాలంలో ఇఫ్సుస్ మహానగరం పశ్చిమాసియాలో విగ్రహారాధనకు, మంత్రతంత్రాలకు ప్రముఖ కేంద్రమయి ఉండింది. అక్కడ 'డయానా'(Diana) దేవతకు వైభవోపేతమయిన మందిరం ఒకటి ఉండేది. దాని ఖ్యాతి ప్రపంచమంతటా వ్యాపించి ఉండేది. బహుదూరాల నుండి జనం వచ్చి దానికి పూజా పురస్కారాలు చేసేవారు. అక్కడి మంత్రగాళ్ళు, చేతబడి చేసేవారు, ప్రశ్నలు చూసేవారు, తాయెత్తులు, యంత్రాలు కట్టే వారు ప్రపంచమంతటా ఖ్యాతి గడించారు. సిరియా, పాలస్తీనా, ఈజిప్ట్ వరకు వీరి వ్యాపారం సాగేది. ఈ వ్యాపారంలో యూదులకు కూడా పెద్ద వాటా లభించేది. వారు తమ విద్యను హజ్రత్ సులైమాన్ ద్వారా ప్రాప్తించినట్లు కల్పించి చెప్పేవారు. (చూడండి, ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బిబ్లికల్ లిటరేచర్ : (Ephesus) బహుదైవారాధన, మూఢనమ్మకాల ఆ వాతావరణంలో దైవభక్తుల పరిస్థితి ఎలా ఉండేదో అంచనా వేయడానికి బొరియ వారి ఒక వాక్యాన్ని గమనించవచ్చు. మున్ముందు వచ్చే ఆయత్‌లలో వస్తుంది: "ఒకవేళ వారు మనల్ని కనుగొన్నారా, అంతే, మనల్ని రాళ్ళతోనే కొట్టి, చంపి వేస్తారు, లేదా బలవంతాన మనల్ని తమ సముదాయంలోకి తిరిగి మరల్చుకు పోతారు."

12. మధ్యన ఓ ప్రస్తావనను వదలివేయడం జరిగింది : పరస్పరం తీసుకున్న ఆ నిర్ణయం ప్రకారం వారు నగరం వదిలి కొండల మధ్యన ఒక గుహలో తలదాచుకుని ఆ విధంగా రాళ్ళతో చంపబడే లేదా బలవంతాన ధర్మభ్రష్టులయ్యే ప్రమాదాన్ని తప్పించుకున్నారు.

13. అంటే, గుహ ద్వారం ఉత్తర దిశన ఉండేదన్న మాట. ఆ కారణంగా సూర్యకాంతి ఏ రుతువులోనూ లోపలికి చేరేది కాదు. బయటి నుండి చూసే వారికి లోపల ఎవరున్నారో కనిపించేది కాదు.

وَتَحْسَبُهُمْ اَيْقَاظًا وَّهُمْ رُقُوْدٌ ۚ وَّنُقَلِّبُهُمْ ذَاتَ الْيَمِيْنِ وَ ذَاتَ الشِّمَالِ ۖ وَكَلْبُهُمْ بَاسِطٌ
ذِرَاعَيْهِ بِالْوَصِيْدِ ؕ لَوِاطَّلَعْتَ عَلَيْهِمْ لَوَلَّيْتَ مِنْهُمْ فِرَارًا وَّلَمُلِئْتَ مِنْهُمْ رُعْبًا ۝ وَ كَذٰلِكَ
بَعَثْنٰهُمْ لِيَتَسَآءَلُوْا بَيْنَهُمْ ؕ قَالَ قَآئِلٌ مِّنْهُمْ كَمْ لَبِثْتُمْ ؕ قَالُوْا لَبِثْنَا يَوْمًا اَوْ بَعْضَ يَوْمٍ ؕ
قَالُوْا رَبُّكُمْ اَعْلَمُ بِمَا لَبِثْتُمْ ؕ فَابْعَثُوْۤا اَحَدَكُمْ بِوَرِقِكُمْ هٰذِهٖۤ اِلَى الْمَدِيْنَةِ فَلْيَنْظُرْ
اَيُّهَاۤ اَزْكٰى طَعَامًا فَلْيَاْتِكُمْ بِرِزْقٍ مِّنْهُ وَلْيَتَلَطَّفْ وَلَا يُشْعِرَنَّ بِكُمْ اَحَدًا ۝
اِنَّهُمْ اِنْ يَّظْهَرُوْا عَلَيْكُمْ يَرْجُمُوْكُمْ اَوْ يُعِيْدُوْكُمْ فِيْ مِلَّتِهِمْ وَلَنْ تُفْلِحُوْۤا اِذًا اَبَدًا ۝

మీరు వారిని చూసి వారు మేల్కొనే ఉన్నారని అనుకుంటారు, వాస్తవానికి వారు నిద్రపోయే ఉండేవారు. మేము వారిని కుడి ఎడమ ప్రక్కలకు తిరిగిల్ల చేసేవారము.[14] వారి కుక్క గృహద్వారం వద్ద కాళ్ళు చాపి కూర్చుని ఉండేది. ఒకవేళ మీరు తొంగి వారిని చూసి ఉన్నట్లయితే వెనుతిరిగి పారిపోయే వారు, వారి ఆ దృశ్యం వల్ల మిమ్మల్ని భయాందోళనలు ఆవహించేవి.[15]

19 - 21 మరి అదే అద్భుత మహిమ ద్వారా మేము వారిని లేపి కూర్చోబెట్టాము,[16] వారు తమలో తాము విచారించుకోవాలని. వారిలో ఒకతను అడిగాడు, "ఇలా ఈ స్థితిలో ఎంత కాలం ఉన్నామో చెప్మా?" ఇతరులు, "బహుశా ఒక రోజు లేదా అంతకన్నా కాస్త తక్కువే ఉండి ఉంటాము" అని అన్నారు. తిరిగి వారే అనుకున్నారు, "దైవానికే తెలుసు, మనం ఇలా ఈ స్థితిలో ఎంత కాలంగా పడి ఉన్నామో. పదండి మనలో ఎవరినయినా ఒకరిని ఈ వెండి నాణెం ఇచ్చి పట్టణం పంపిద్దాము, అతను మంచి భోజనం దొరికే చోటు చూసి అక్కడి నుండి మన భోజనం కోసం ఏదయినా తీసుకు వస్తాడు. అతడు కాస్త జాగ్రత్తగా మసలుకోవాలి, మనం ఇక్కడ ఉన్నట్లు అతను ఎవరికీ ఎరుకపరచకుండా ఉండాలి. ఒకవేళ వారు మనల్ని కనుగొన్నారా, అంతే, మనల్ని రాళ్ళతోనే కొట్టి చంపివేస్తారు. లేదా బలవంతాన మనల్ని తమ మత సముదాయంలోకి తిరిగి మరల్చుకుపోతారు, అలాగే జరిగినట్లయితే, ఇక మనం ఎన్నటికీ సాఫల్యం పొందలేము"–

14. అంటే, ఎవరయినా బయటి నుండి తొంగి చూసినా ఈ ఏడుగురు అప్పుడప్పుడు ప్రక్కలు మారడం వల్ల వీరు ఇట్టే నడుం వాల్చారని, నిద్రపోలేదని అనుకునేవారు.

15. అంటే, కొండల మధ్యన ఒక చీకటి గుహలో కొందరు ఈ విధంగా కానరావడం, ద్వారంలో కుక్క కూర్చుని ఉండటం ఒక భయంకర దృశ్యాన్ని కళ్ళకు చూపిస్తుంది. తొంగిచూసే వారు వారిని దొంగలని అనుకుని పరుగెత్తి పోయేవారు. వీరి స్థితి ఇంత దీర్ఘకాలం వరకు మరుగున పడి ఉండటానికి ఇదొక ప్రముఖ కారణం. లోపలికి వెళ్ళి అసలు విషయం ఏమిటో తెలుసుకునేందుకు ఎవరూ సాహసించలేకపోయారు.

16. అంటే, ఎంత విచిత్రంగా వారిని నిద్రపుచ్చడం, ప్రపంచానికి వారిని గురించి తెలియకుండా చేయడం జరిగిందో వారు ఒక సుదీర్ఘ కాలం తరువాత మేల్కొనడం కూడా అంతే విచిత్రమయిన ప్రకృతి మహిమ.

وَكَذٰلِكَ اَعْثَرْنَا عَلَيْهِمْ لِيَعْلَمُوْٓا اَنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّاَنَّ السَّاعَةَ لَا رَيْبَ
فِيْهَا ۚ اِذْ يَتَنَازَعُوْنَ بَيْنَهُمْ اَمْرَهُمْ فَقَالُوا ابْنُوْا عَلَيْهِمْ بُنْيَانًا ۭ رَبُّهُمْ
اَعْلَمُ بِهِمْ ۭ قَالَ الَّذِيْنَ غَلَبُوْا عَلٰٓى اَمْرِهِمْ لَنَتَّخِذَنَّ عَلَيْهِمْ مَّسْجِدًا ﴿٢١﴾

ఈ విధంగా మేము పట్టణ వాసులకు వారిని గురించి ఎరుకపరిచాము,[17] తద్వారా జనం తెలుసుకోవాలని – అల్లాహ్ వాగ్దానం నిజమయినదని, ప్రళయ ఘడియ నిశ్చయంగా వచ్చి తీరుతుందనీను.[18] (కాని ఆలోచించండి, ఆ సందర్భంలో యోచించవలసిన అసలు అంశం ప్రళయం కాగా) జనం ఆ సమయాన తమలో తాము వాదులాడుకుంటున్న విషయం, (కొండ బొరియల) వారి ఎడల ఏమి చెయ్యాలి అన్నది. కొందరు, "వీరిపైన ఒక గోడ కట్టండి, వీరి వ్యవహారాన్ని వీరి ప్రభువే బాగా ఎరుగు"[19] అని అన్నారు. కాని వారి వ్యవహారాలలో పెత్తనం గల వారు,[20] "మేము వీరిపైన ఒక ఆరాధనాలయాన్ని నిర్మిస్తాము" అని అన్నారు.[21]

17. అంటే, ఆ వ్యక్తి ఆహారం కొనుక్కునేందుకు పట్నం వెళ్ళినప్పుడు అక్కడి లోకమంతా మారిపోయింది. విగ్రహారాధకులయిన రోమనులు క్రైస్తవులయి ఎంతో కాలమయింది. భాష, సంస్కృతి, నాగరికత, వస్త్రధారణ– ప్రతి విషయంలోనూ ప్రస్ఫుటమయిన మార్పు సంభవించింది. రెండు వందల ఏళ్ళ పూర్వపు ఈ వ్యక్తి తన వేషభూషణల రీత్యా వస్త్రధారణ, భాషల రీత్యా వెంటనే ఒక వింతగా తమాషాగా మారిపోయాడు. అతను సీజర్ డీసియస్ కాలపు నాణెం ఆహారం కొనుక్కునేందుకు అందజేయగానే షాపు యజమానికి కళ్ళప్పగించి చూడటం తప్ప గత్యంతరం మిగల్లేదు. సిరాయిక్ ఉల్లేఖనాల రీత్యా ఆ షాపు యజమానికి అనుమానం కలిగింది, ఇతడు ఏదయినా పాతకాలపు నిధిని సంపాయించి తీసుకువచ్చాడేమోనని. అందువల్ల అతను చుట్టుపట్లనున్న జనాన్ని ప్రోగుచేసి అందరికీ ఇతన్ని గురించి తెలిపాడు. చివరికి ఆ వ్యక్తిని అధికారుల సమక్షంలో హాజరుపరచడం జరిగింది. అక్కడికి వెళ్ళిన తరువాత వ్యవహారం బయటపడింది, ఇతను రెండు వందల ఏళ్ళకు పూర్వం విశ్వాసాన్ని కాపాడుకోవడానికి పారిపోయిన క్రీస్తు అనుయాయుల్లోని వాడని తెలిసింది. ఈ సమాచారం ఆఘమేఘాల మీద నగరంలోని క్రైస్తవ ప్రజల్లో ప్రాకిపోయింది. అధికారులతోపాటు ప్రజల ఓ సమూహం గుహ దగ్గరికి చేరింది. అప్పుడు గుహ వారు, తాము రెండు వందల ఏళ్ళ తరువాత నిద్ర నుండి మేల్కొన్నామని తెలుసుకుని తమ క్రైస్తవ సోదరులకు సలామ్ చేసి తిరిగి పడుకున్నారు. ఆపైన వారి ప్రాణాలు ఎగిరిపోయాయి.

18. సిరాయిక్ ఉల్లేఖనాల ప్రకారం, అక్కడ ఆ కాలంలో ప్రళయం, పరలోకం వంటి విషయాలను గురించి తీవ్రమయిన వాదోపవాదాలు జరుగుతుండేవి. జనం రోమను ప్రభుత్వ ప్రభావం వల్ల క్రైస్తవం స్వీకరించినా, అందులో పరలోక విశ్వాసం కూడా ఒక భాగమే అయినప్పటికీ రోమనుల బహుదైవారాధన, విగ్రహారాధన, గ్రీకు తత్వ శాస్త్రాల ప్రభావం ఎంతో బలీయంగా ఉండేది. దీని కారణంగా చాలా మంది పరలోకాన్ని తిరస్కరించడమో కనీసం దాని పట్ల అనుమానం వ్యక్తం చేయడమో జరిగేది. పైగా ఈ శంకకు, తిరస్కారానికీ అన్నింటికంటే అధికంగా బలం చేకూర్చిన విషయం ఒకటుంది. ఇఫ్‌సుస్‌లో యూదుల పెద్ద జనాభా ఉండేది. వాళ్ళలో ఒక వర్గం (ఆ వర్గాన్ని 'సదూకీ' అనేవారు) పరలోకాన్ని విచ్చలవిడిగా తిరస్కరించేది. ఈ వర్గం దైవగ్రంథం (అంటే తౌరాత్) నుండి పరలోక తిరస్కారానికి ఆధారాలు

చూపెట్టేది. క్రైస్తవ పండితుల వద్ద దానికి ప్రతిగా బలమయిన ఆధారాలు లేవు. మత్తయి, మార్కు, లూకా మూడు సువార్తల్లోనూ సదూకీలు, క్రీస్తు (అ) మధ్య పరలోకం పట్ల జరిగిన బహిరంగ చర్చ ప్రస్తావన కానవస్తుంది. కాని మూడు గ్రంథాలున్నూ ప్రవక్త ఈసా(అ) జవాబు చెప్పినట్లు ఉటంకించిన విషయం చాలా బలహీనమయింది. దాని బలహీనతను స్వయాన క్రైస్తవ పండితులు కూడా ఒప్పుకుంటారు (చూడండి, మత్తయి : 22:23-33; మార్కు : 12 :18-27; లూకా : 20:27-40). ఈ కారణంగానే పరలోక తిరస్కారులు బలోపేతులు కాసాగారు, పరలోక విశ్వాసులు కూడా సందేహం, సంశయాలకు లోనవసాగారు. సరిగ్గా అలాంటి పరిస్థితుల్లో 'బొరియవారి' ఈ పునరుత్థాన సంఘటన జరిగింది. అది మరణానంతర జీవితానికి సంబంధించిన ఎదురులేని నిరూపణను అందజేసింది.

19. వచన సందర్భాన్ని బట్టి ఇది క్రైస్తవుల్లోని సజ్జను లయిన వారు పలికిన మాటగా అనిపిస్తోంది. వారి అభిప్రాయం, బొరియవారు ఏ విధంగా బొరియలో పడుకుని ఉన్నారో అలానే ఉండనివ్వండి, గుహ ద్వారాన్ని మూసివేయండి. వీరి ప్రభువుకే తెలుసు, వీరెవరో, ఏ మహనీయులో, ఎలాంటి ప్రతిఫలానికి అర్హులయినవారో.

20. అంటే, రోమను సామ్రాజ్య అధికార వర్గమనీ, క్రైస్తవ చర్చీకి చెందిన మత గురువులనీ ఉద్దేశం. వీరి సమక్షంలో సరయిన విశ్వాసం గల క్రైస్తవుల మాట చెల్లుబాటు అయ్యేది కాదు. అయిదవ శతాబ్ది మధ్యకాలం ఆగమనం వరకు సామాన్య క్రైస్తవులలో ముఖ్యంగా రోమన్ కేథలిక్ చర్చీలలో బహుదైవారాధన, భక్తులయిన మహనీయుల పూజ, సమాధి పూజ బాగా విస్తృతమయిపోయాయి. నిష్ఠగల మహనీయుల ఆశ్రమాలను, సమాధులను పూజించేవారు, క్రీస్తు, మర్యమ్, క్రీస్తు శిష్యుల విగ్రహాలు చర్చీలలో ప్రతిష్ఠించేవారు. బొరియవారి పునరుత్థానానికి కొన్నేళ్ళ ముందే క్రీ.శ.431లో క్రైస్తవ ప్రపంచంలోని మత గురువుల మండలి ఒకటి ఈ నగరం, ఇఫ్‌సుస్‌లోనే సమావేశమయింది. అందులో క్రీస్తు (అ) దైవత్వపు విశ్వాసం, హజ్రత్ మర్యమ్ (అ) 'దైవమాత' అనే విశ్వాసం చర్చీ అధీకృత విశ్వాసాలుగా నిర్ణయమయింది. ఆ చరిత్రను దృష్టిలో ఉంచుకుంటే, ఇక్కడ ప్రస్తావిత اَلَّذِيْنَ غَلَبُوْا عَلٰٓى اَمْرِهِمْ (వారి వ్యవహారాలలో పెత్తనం గలవారు) అన్నదాని ఉద్దేశం ఏమిటో తెలిసిపోతుంది. అంటే, నిజమయిన క్రీస్తు అనుయాయులకు ప్రతిగా క్రైస్తవ జనసామాన్యానికి నాయకులు, మార్గదర్శకులుగా రూపొందినవారన్నమాట. వీరి చేతుల్లోనే మతపరమయిన, రాజకీయమయిన వ్యవహారాల పగ్గాలు ఉండేవి. వీరే వాస్తవానికి షిర్క్ (బహుదైవారాధన వాదం)కు ధ్వజవాహకులుగా ఉండేవారు. వీరే బొరియవారి సమాధి కట్టి దాన్ని ఆరాధనాలయంగా రూపొందిద్దామని నిర్ణయించారు.

21. ముస్లిములలో కొందరు దివ్యఖుర్ఆన్‌లోని ఈ ఆయత్ ద్వారా పూర్తిగా విరుద్ధమయిన అర్థాన్ని గ్రహించారు. వారు దీన్ని ఆధారంగా తీసుకుని దైవభక్తులయిన మహనీయుల సమాధులపైన పెద్ద కట్టడాలను, మస్జిదులను నిర్మించడాన్ని ధర్మసమ్మతం అని నిర్ణయిస్తున్నారు. వాస్తవంగా ఖుర్ఆన్ ఇక్కడ వారి ఈ మార్గవిహీనతనే ఎత్తిచూపుతోంది. మరణానంతర జీవితం, పరలోకం సుసాధ్యమన్న విశ్వాసాన్ని దృఢపరచడానికి చూపిన నిదర్శనాన్ని వారు షిర్క్ చేష్టలకు పాల్పడేందుకు, దైవమిచ్చిన వరంగా భావించారు. అంతే, ఇంకేముంది, మరికొందరు మహనీయులు పూజా అర్చనలకు చేజిక్కారని సంబరపడ్డారు. పోతే, దైవభక్తు లయిన మహనీయుల సమాధులపైన మస్జిదులు కట్టడానికి ఈ ఆయత్ ద్వారా ఆధారాలు తీయడం ఎలా సాధ్యమవు తుంది, ప్రవక్త మహనీయులు (స) చేసిన బోధనలు దీన్ని కాదని గట్టిగా చెబుతూ ఉంటే : -

> సమాధులను దర్శించే మహిళలను, సమాధులపైన మస్జిదులు నిర్మించే, దీపాలు వెలిగించే వారిని అల్లాహ్ అభిశపించాడు. (అహ్మద్, తిర్మిజి, అబూదావూద్, నసాయి, ఇబ్నుమాజ)
>
> జాగ్రత్త! మీకు పూర్వం జనులు తమ ప్రవక్తల సమాధుల్ని ఆరాధనాలయాలుగా చేసుకునేవారు, నేను మిమ్మల్ని ఇలాంటి చేష్టల నుండి నిరోధిస్తున్నాను. (ముస్లిమ్)

سَيَقُولُونَ ثَلٰثَةٌ رَّابِعُهُمْ كَلْبُهُمْ ۚ وَيَقُولُونَ خَمْسَةٌ سَادِسُهُمْ كَلْبُهُمْ رَجْمًا
بِالْغَيْبِ ۚ وَيَقُولُونَ سَبْعَةٌ وَّثَامِنُهُمْ كَلْبُهُمْ ۗ قُلْ رَّبِّيْٓ اَعْلَمُ بِعِدَّتِهِمْ مَّا يَعْلَمُهُمْ
اِلَّا قَلِيْلٌ ۗ فَلَا تُمَارِ فِيْهِمْ اِلَّا مِرَآءً ظَاهِرًا ۖ وَّلَا تَسْتَفْتِ فِيْهِمْ مِّنْهُمْ اَحَدًا ﴿٢٢﴾ ع ٣ ١٥

22-26 కొందరేమో వారు ముగ్గురని, నాలుగవది వారి కుక్క అని అంటారు. మరికొందరు, వారు అయిదు గురని, ఆరవది వారి కుక్క అనీ అంటారు. వీరంతా నిరాధారంగా ప్రేలుతున్నారు. మరికొందరు, వారు ఏడుగురని ఎనిమిదవది వారి కుక్క అనీ అంటారు.[22] వీరికి చెప్పు, వారెంతమందో నా ప్రభువుకే నిజం తెలుసు అని. వారి సరయిన నిజసంఖ్య తెలిసిన వారు చాలా అరుదు. కనుక నీవు స్థూల విషయం తప్ప వారి సంఖ్య విషయంలో జనంతో వాదులాడకు, లేదా వారిని గురించి ఎవరినీ ఏమీ అడుగబాకు.[23]-ع 3

యూదులు, క్రైస్తవులను అల్లాహ్ శపించాడు, వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా మలచుకున్నారు. (అహ్మద్, బుఖారి, ముస్లిమ్, నసాయి)

వారి పరిస్థితి ఏమిటంటే, వారిలో ఎవరయినా దైవ భక్తుడు ఉన్నట్లయితే అతను మరణించిన తరువాత అతని గోరీ మీద మస్జిద్‌లు నిర్మించేవారు, అతని చిత్రపటాలు రూపొందించేవారు; ప్రళయదినాన వీరు అతి నీచమయిన సృష్టిగా లేపబడతారు. (అహ్మద్, బుఖారి, ముస్లిమ్, నసాయి)

క్రైస్తవ పాదరీలు, రోమన్ పాలకులు పాల్పడిన ఒక మార్గవిహీనతా చేష్టను దివ్యఖుర్ఆన్‌లో ప్రస్తావనగా ఎత్తిచూపడం జరిగింది. ప్రవక్త మహనీయులు(స) పైన పేర్కొన్న హదీసుల్లో ఇలా విశదీకరించిన తరువాత కూడా, ఆ ప్రస్తావనను సరిగ్గా అలాంటి చేష్టకే ఆధారంగా, వాదనగా ముందుకు తెచ్చే సాహసం ఏ దైవభక్తిపరాయణుడయినా చేయగలడా?

ఈ సందర్భంలో మరో ప్రస్తావన చేయడం కూడా నిష్ప్రయోజనం కాదు. 1834లో రెవరెండ్ టి అరండల్ "ఆసియా మైనర్‌లోని ఆవిష్కరణలు" (Discoveries in Asia Minor) అనే పేరుగల తన గ్రంథంలో తన అనుభవాలను, పరిశీలనలను ప్రకటించాడు. ఇందులో అతను, ప్రాచీన నగరం ఇఫ్‌సుస్ శిథిలాలకు దాపున ఉన్న ఒక కొండపైన తాను హజ్రత్ మర్యమ్ సమాధి, "ఏడుగురు అబ్బాయిల" (అంటే బొరియవారి) సమాధి చిహ్నాలు చూసినట్లు వ్రాశాడు.

22. దీనివల్ల తెలిసేదేమిటంటే, ఈ సంఘటన జరిగిన రెండు వందల డెభ్భయ్యేళ్ళ తరువాత ఖుర్ఆన్ అవతరణ కాలంలో ఈ గాథ వివరాలకు సంబంధించి విభిన్న కథలు క్రైస్తవుల్లో వ్యాపించి ఉన్నాయి. సాధారణంగా ప్రామాణికమయిన విషయాలు ప్రజలకు తెలియవు. ఆ కాలంలో ప్రెస్ లేదు. అందువల్ల ఈ గాథకు సంబంధించిన చాలా మటుకు సరయిన విషయాలు వ్రాసి ఉన్న పుస్తకాలు ప్రచురించేందుకు వీలు లేకుండాపోయింది. సంఘటనలు అత్యధికంగా మౌఖిక ఉల్లేఖనాల ద్వారా వ్యాప్తిచెందేవి. కాలం గడచిన కొద్దీ వాటిలోని వివరాలెన్నో కథారూపు ధరిస్తూపోతాయి. అయినప్పటికీ దివ్యఖుర్ఆన్‌లో మూడవ మాటను దైవం ఖండించలేదు కాబట్టి సరయిన సంఖ్య ఏడే అని అంచనా కట్టవచ్చు.

23. భావమేమిటంటే, అసలు విషయం వాళ్ళ సంఖ్య కాదు, ఈ గాథ వల్ల కలిగే గుణపాఠాలు. దీనివల్ల కలిగే ఒక గుణపాఠం, ఒక నిజమయిన విశ్వాసి ఎట్టి పరిస్థితి లోనూ సత్యానికి విముఖుడవడానికి, అసత్యానికి తలవంచడానికి సమ్మతించరాదు. దీనివల్ల కలిగే మరో గుణపాఠం, విశ్వాసి నమ్మకం ప్రపంచ సాధనాసంపత్తులపై ఆధారపడరాదు, అల్లాహ్‌పైన్నే అతను సదా భారం మోపాలి.

وَلَا تَقُولَنَّ لِشَايْءٍ إِنِّي فَاعِلٌ ذَٰلِكَ غَدًا ﴿٢٣﴾ إِلَّا أَن يَشَاءَ اللَّهُ ۚ وَاذْكُر رَّبَّكَ إِذَا
نَسِيتَ وَقُلْ عَسَىٰ أَن يَهْدِيَنِ رَبِّي لِأَقْرَبَ مِنْ هَٰذَا رَشَدًا ﴿٢٤﴾ وَلَبِثُوا فِي كَهْفِهِمْ ثَلَاثَ
مِائَةٍ سِنِينَ وَازْدَادُوا تِسْعًا ﴿٢٥﴾ قُلِ اللَّهُ أَعْلَمُ بِمَا لَبِثُوا ۖ لَهُ غَيْبُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ
أَبْصِرْ بِهِ وَأَسْمِعْ ۖ مَا لَهُم مِّن دُونِهِ مِن وَلِيٍّ ۖ وَلَا يُشْرِكُ فِي حُكْمِهِ أَحَدًا ﴿٢٦﴾

ఇంకా చూడు, ఏ విషయంలోనూ నేను ఈ పనిని రేపు చేసి వేస్తానని చెప్పబాకు; (నీవు ఏమీ చేయలేవు) అల్లాహ్ చెయ్యదలిస్తే తప్ప. పొరపాటున ఇలాంటి మాట నోటితో వెలువడినా వెంటనే నీ ప్రభువును జ్ఞాపకం చేసుకో, ఇంకా, "ఈ వ్యవహారంలో నా ప్రభువు సన్మార్గానికి చేరువయిన దారి నాకు చూపుతాడని ఆశిస్తున్నాను"[24] అని పలుకు– వారు తమ గుహలో మూడు వందల ఏళ్ళు గడిపారు, మరి (కొందరి కాల నిర్ణయంలో) తొమ్మిదేళ్ళు ఇంకా అధికమయ్యాయి.[25] నీవు చెప్పు, వారు బస చేసిన కాలం అల్లాహ్ మటుకే బాగా ఎరుగు, ఆకాశాల్లోనూ, భూమిలోనూ ఉన్న గోప్యమయిన సమాచారాలన్నీ ఆయనకే తెలుసు. ఎంత శ్రేష్ఠుడు ఆ చూసేవాడు, ఆ వినేవాడు! భూమ్యాకాశాల్లోని సృష్టిరాశులన్నింటినీ కనిపెట్టుకు ఉండేవాడు ఆయన తప్ప ఎవరూ లేరు. మరాయన తన పరిపాలనలో ఏ ఒక్కరికీ భాగస్వామ్యం కల్పించడు.

సత్యప్రియత్వం కోసం వాతావరణం బయటికి అనుకూలంగా కనిపించకపోయినప్పటికీ అల్లాహ్‌పై భారం మోపి సత్యమార్గాన ముందుకు సాగవలసిందే. దీనివల్ల కలిగే ఇంకొక గుణపాఠం, ఏ సాధారణ దైవసంప్రదాయాన్ని జనం ప్రకృతి ధర్మంగా భావిస్తారో, ఆ ప్రకృతి ధర్మానికి భిన్నంగా ప్రపంచంలో ఏమీ సంభవించదని అనుకుంటారో, దానికి పరమ ప్రభువు అల్లాహ్ వాస్తవంగా బద్ధుడు కానేకాడు. ఆయన ఎప్పుడు, ఎక్కడ కోరుకుంటే అక్కడ ఈ సంప్రదాయాన్ని మార్చి, అసాధారణంగా ఏ పని చేయదలచినా చేయగలడు. ఎవరినయినా రెండు వందల ఏళ్ళు పరుండబెట్టి, కొన్ని గంటలు మాత్రమే పడుకున్నట్లు అనుభూతి కలుగజేసి లేపి కూర్చోబెట్టడం, పైగా అతని వయసు, రూపం, ముఖం, దుస్తులు, ఆరోగ్యం – మొత్తానికి దేనిపైనా కాలభ్రమణం వల్ల ఏ ప్రభావమూ పడకుండా చేయగలగటం ఆయనకు పెద్ద పని కాదు. దీనివల్ల కలిగే మరొక గుణపాఠం, మానవ జాతిలోని సమస్త పూర్వోత్తర సమస్త తరాలను ఒకేసారి జీవింపజేసి లేపి నిలబెట్టడం, ప్రవక్తలు, దైవగ్రంథాలు అందజేసిన ఈ యదార్థాన్ని నిజం చేసి చూపడం విశ్వప్రభువయిన అల్లాహ్‌కు అసాధ్యమేమీ కాదు. దీనివల్ల కలిగే మరో గుణపాఠం ఏమిటంటే, అజ్ఞానులయిన మానవులు ఏ విధంగా అన్ని కాలాల్లోనూ అల్లాహ్ శుభచిహ్నాలను తమకు అంతర్ దృష్టిని చేకూర్చే సాధనంగా మార్చుకోవడానికి బదులు మరింత మార్గవిహీనతకు మూలంగా చేసుకుంటూ వచ్చారో ద్యోతకమవుతుంది. బొరియవారి మహత్మ్యాన్ని అల్లాహ్ చూపించి తద్వారా జనులు పరలోక విశ్వాసాన్ని పొందాలని అభిలషిస్తే సరిగ్గా అదే చిహ్నాన్ని గురించి వారు, అల్లాహ్, తన ఆప్తులయిన మహనీయుల్ని మరికొందరిని పూజలు చేసుకోవడానికి ప్రసాదించాడని భావించారు – ఇవీ నిజమయిన గుణపాఠాలు, ఈ గాథ వల్ల మనిషి గ్రహించవలసింది వీటినే, ఇవే అసలు ఈ గాథలో ఆసక్తికరమయిన, శ్రద్ధ చూపవలసిన అంశాలు కూడా. వీటి నుండి దృష్టి మళ్ళించి, బొరియవారు అసలు ఎంత మంది, ఎంత మంది కారు, వాళ్ళ పేర్లేమిటీ, వాళ్ళ కుక్క

وَاتْلُ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنْ كِتَابِ رَبِّكَ ۚ لَا مُبَدِّلَ لِكَلِمٰتِهٖ ۚ وَلَنْ تَجِدَ مِنْ
دُوْنِهٖ مُلْتَحَدًا ﴿٢٧﴾ وَاصْبِرْ نَفْسَكَ مَعَ الَّذِيْنَ يَدْعُوْنَ رَبَّهُمْ بِالْغَدٰوةِ وَالْعَشِيِّ
يُرِيْدُوْنَ وَجْهَهٗ وَلَا تَعْدُ عَيْنٰكَ عَنْهُمْ ۚ تُرِيْدُ زِيْنَةَ الْحَيٰوةِ الدُّنْيَا ۚ
وَلَا تُطِعْ مَنْ اَغْفَلْنَا قَلْبَهٗ عَنْ ذِكْرِنَا وَاتَّبَعَ هَوٰىهُ وَكَانَ اَمْرُهٗ فُرُطًا ﴿٢٨﴾

الثلثين

27 - 31 ప్రవక్తా,[26] నీ ప్రభువు గ్రంథంలో నుంచి నీకు వహీ చేయబడిన దాన్ని (యథాతథంగా) వినిపించివెయ్యి, ఆయన ప్రవచనాలను మార్పు చేసే అధికారం గలవారు ఎవ్వరూ లేరు, (నీవు ఎవరి కొరకయినా అందులో మార్పులూ చేర్పులు చేసినట్లయితే) ఆయన నుండి తప్పించుకు పారిపోయేందుకు ఆశ్రయం ఏదీ పొందలేవు.[27] తమ ప్రభువు ప్రసన్నతాభిలాషులయి ఉదయం, సాయంత్రం ఆయన్ని పిలిచే వారి సాంగత్యం పట్ల నీ ఆంతర్యాన్ని సంతుష్టపరచుకో, వారి నుండి దృష్టిని ఎంత సేపటికీ మరల్చుకోబాకు. నీవు ప్రపంచ శోభను ఇష్టపడుతున్నావా ఏమిటీ?[28] మా సంస్మరణ పట్ల ఎవరి హృదయాన్ని మేము ఏమరుపాటుకు గురిచేశామో, మరెవరు తమ మనోకాంక్షల విధేయతను స్వీకరించారో, మరెవరి ఆచరణా విధానం అతివాదాలకు లోనయిపోయిందో[29] - అలాంటి వ్యక్తి అనుసరణను పాటించకు.[30]

రంగు ఎలాంటిది అన్న అంశాల అన్వేషణలో పడటం, పండును వదిలేసి తొక్క పట్ల ఆసక్తి చూపే వారి లక్షణం. అందువల్ల అల్లాహ్, ప్రవక్త మహనీయుల్నీ, ఆయన ద్వారా విశ్వసించే వారినీ ఈ శిక్షణ గరిపాడు : ఇతరులు ఇలాంటి అసంబద్ధమయిన, అసందర్భపు చర్చల్ని ప్రారంభించినా మీరు మటుకు వాటిలో చిక్కుకోకండి, ఇలాంటి ప్రశ్నల పరిశోధనలో కాలయాపనా చేయకండి. దానికి బదులు మీరు సదా ప్రయోజనకరమయిన విషయాల పట్లనే ఆసక్తి కనబరచండి. ఈ కారణంగానే అల్లాహ్ స్వయంగా వారి సరయిన సంఖ్య చెప్పలేదు, దీనివల్ల అనవసరపు వ్యర్థ మయిన అభిరుచులు కనబరిచేవారికి మేత దొరకకూడ దన్నది అల్లాహ్ అభీష్టం.

24. ఇదొక అవాంతర వాక్యం. వెనుకటి ఆయత్‌లోని విషయాన్ని పురస్కరించుకుని వచనక్రమం మధ్యలో వచ్చింది. వెనుకటి ఆయత్‌లో, బొరియ వారి సంఖ్యకు సంబంధించిన సరయిన జ్ఞానం అల్లాహ్‌కు ఉందని, దాన్ని పరిశోధించి తెలుసుకోవడం అనవసరపు శ్రమ అని, అందువల్ల అనవసరంగా ఒక వ్యర్థమయిన విషయ అన్వేష ణకు దూరంగా మెలగండని, దాన్ని గురించి చర్చించడం కూడా వద్దని బోధించబడింది. ఈ సందర్భంలో మాటను ముందుకు తీసుకువెళ్ళేముందు అవాంతర వాక్యం రూపంలో మరో బోధన కూడా ప్రవక్త మహనీయులకు, విశ్వసించిన వారికీ చేయడం జరిగింది. మీరు గట్టిగా ఛాలెంజిగా ఫలానా పని నేను రేపు చేసివేస్తానని ఎన్నడూ చెప్పరాదు. మీకేం తెలుసు రేపు ఆ పని మీరు చేయగలరో లేదో. మీకు అగోచర విషయాల జ్ఞానమూ లేదు, మీరు మీ క్రియల విషయంలో స్వేచ్ఛనూ కలిగి లేరు, మీకు ఇష్టమయిన పనినే చేయడానికి. అందువల్ల ఎప్పుడయినా సరే అనాలోచితంగా ఇలాంటి మాట నోటి నుండి వెలు వడినా వెంటనే జాగరూకులయి అల్లాహ్‌ను సంస్మరిం చండి, ఇన్‌షాఅల్లాహ్ (దైవం కోరినట్లయితే) అని అనండి. పైగా మీరు చేస్తానని చెబుతున్న పనిలో శుభముందో లేదా మరే ఇతర పని దీనికన్నా ఉత్తమమయినదో మీకు తెలియదు. అందువల్ల, నా ప్రభువు ఈ వ్యవహారంలో నాకు సరయిన విషయమేదో, సరయిన వైఖరి ఏదో ఎరుక పరుస్తాడని, దాని వైపునకు నాకు దారి చూపుతాడని

ఆశిస్తున్నానని అల్లాహ్‌పై నమ్మకముంచి మరీ చెప్పండి.

25. ఈ వాక్యం మా దృష్టిలో, అవాంతర వాక్యానికి ముందున్న వాక్యంతో ముడిపడి ఉన్న వాక్యం. అంటే పూర్తి వచన క్రమం ఇలా అవుతుంది: "కొందరేమో, వారు ముగ్గురు నాల్గవది వారి కుక్క అని అంటారు.....మరి కొందరు, వారు తమ గుహలో మూడు వందల ఏళ్ళు గడిపారు, మరికొందరు కాల నిర్ణయంలో తొమ్మిదేళ్ళు ఇంకా అధికం చేశారు.'' ఈ మొత్తం వచనంలో ప్రస్తావించిన మూడు వందలు, మూడువందల తొమ్మిదేళ్ళు అన్న సంఖ్య మా అభిప్రాయంలో వాస్తవానికి జనులు చెప్పుకునేదాన్ని ఉటంకించడం మాత్రమే, అల్లాహ్ వెల్లడించిన మాట కాదు. దీనికి ఆధారం తరువాతి వాక్యం. అందులో అల్లాహ్ స్వయంగా చెబుతున్నాడు, నీవు చెప్పు, వారు బస చేసిన కాలం అల్లాహ్ మటుకే బాగా ఎరుగు అని. 309 ఏళ్ళ సంఖ్య స్వయాన అల్లాహ్ చెప్పినట్లయితే దాని తరువాత ఈ వాక్యం పలకడంలో అర్థమే లేదు. ఇదే ఆధారంతో హజ్రత్ అబ్దుల్లా ఇబ్ను అబ్బాస్ కూడా ఈ భావాన్నే గ్రహించారు, ఇది అల్లాహ్ సెలవిచ్చిన మాట కాదు, జనుల మాటను ఉటంకించడం మాత్రమే.

26. కొండ బొరియ వారి గాథ ముగించిన తరువాత ఇక్కడి నుండి మరో విషయం ప్రారంభమవుతోంది. ఇందులో ఆనాడు మక్కాలో ముస్లిములకు ఎదురవుతున్న పరిస్థితులపైన సమీక్ష కానవస్తుంది.

27. దీని భావం, దైవం మన్నించుగాక, అప్పుడు ప్రవక్త మహనీయులు (స) మక్కా తిరస్కారుల కోసమని ఖుర్ఆన్‌లో ఏదో తారుమారు చేయాలని, కురైష్ నాయకులతో కాస్త ఇచ్చిపుచ్చుకునే, సంధి చేసుకునే విషయాన్ని ఆలోచిస్తున్నారని, అల్లాహ్ ఆయన్ని ఇలా చేయకుండా వారిస్తున్నాడని కాదు. బయటికి ప్రవక్త మహనీయులనే సంబోధించినట్లు అగుపించినా నిజానికి మక్కా తిరస్కారులకే చెప్పడం జరుగుతోంది. తిరస్కారులకు ఈ విషయం విశదపరచడం అసలు ఉద్దేశం: మహనీయ ముహమ్మద్ (స) కు దేవుని వచనంలో తానుగా ఏ విధమయిన హెచ్చుతగ్గులు చేసే అనుమతి లేదు. దైవం అవతరింపజేసిన దాన్ని సంపూర్ణంగా అందజేయడమే ఆయన బాధ్యత. మీరు అంగీకరించదలిస్తే విశ్వప్రభువు అందజేస్తున్న ఈ పూర్తి ధర్మాన్ని యథాతథంగా స్వీకరించండి, కాదంటారా మీ ఇష్టం. మిమ్మల్ని సంతుష్టపరచడానికి ఈ ధర్మంలో మీ అభీష్టానికనుగుణంగా ఏదయినా సవరణ చేయడం జరుగుతుందని, అది ఎంత చిన్నదయినా, అంశికమయినదయినా సరే దానికి సమ్మతించడం జరుగుతుందని మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ ఆశించకండి. ఇదీ సమాధానం తిరస్కారులు మాటిమాటికీ ముందుంచే కోరికకు. వారు ఇలా కోరేవారు : "ఏమిటీ ఈ పట్టుదల, మేము మీ మాటను పూర్తిగా సమ్మతించాలని పట్టుపడితే ఎలా, మా తాత ముత్తాతల నాటి ధర్మంలోని విశ్వాసాలకు ఆచార వ్యవహారాలకు ఎంతో కొంత స్థానం కల్పించండి, మీరు కొంత మా మాటను అంగీకరించండి, కొంత మీ మాటను మేమూ ఒప్పుకుంటాము. ఇలా సంధి ఒడంబడిక సాధ్యమే, మన సముదాయం చీలిపోకుండా మనగలదు" అని వారు ప్రతిపాదించేవారు. ఖుర్ఆన్‌లో వారి ఈ కోరికను పలుచోట్ల ప్రస్తావించడం జరిగింది. దానికి ఈ సమాధానమే ఇవ్వడమూ జరిగింది. ఉదాహరణకు యూనుస్ సూరాలో 15వ ఆయత్ చూడండి, 'మా ఆయత్‌లు అతిస్పష్టంగా వారికి వినిపించినప్పుడు, మా సమక్షంలో ఎప్పటికయినా హాజరు కావలసి ఉంటుందని ఆశించని వారు, దీనికి మారుగా మరో ఖుర్ఆన్ తీసుకురా, లేదా ఇందులో ఏమయినా సవరణ చెయ్యి అని చెబుతున్నారు'.

28. ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం కురైష్ నాయకులు ప్రవక్త మహనీయుల(స)తో అనేవారు, 'ఈ బిలాల్, సుహైబ్, అమ్మార్, ఖబ్బాబ్, ఇబ్ను మస్ఊద్ (ర) లాంటి బీదాబిక్కి నీ సహచర్యంలో వచ్చి కూర్చుంటారు, వీరితో పాటు మేము కూర్చోలేము. వీరిని తొలిగిస్తే మేము నీ సమావేశాల్లో వచ్చి కూర్చోగలము, నీవు చెప్పదలచిన దేమిటో తెలుసుకోగలము.' దానికి అల్లాహ్ ప్రవక్త మహనీయుల (స)కు చెబుతున్నాడు, 'ఎవరయితే

وَ قُلِ الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۫ فَمَنْ شَآءَ فَلْيُؤْمِنْ وَّ مَنْ شَآءَ فَلْيَكْفُرْ ۚ
اِنَّاۤ اَعْتَدْنَا لِلظّٰلِمِيْنَ نَارًا ۙ اَحَاطَ بِهِمْ سُرَادِقُهَا ؕ وَاِنْ يَّسْتَغِيْثُوْا
يُغَاثُوْا بِمَآءٍ كَالْمُهْلِ يَشْوِى الْوُجُوْهَ ؕ بِئْسَ الشَّرَابُ ؕ وَسَآءَتْ مُرْتَفَقًا ﴿۲۹﴾

స్పష్టంగా చెప్పివెయ్యి, ఇది సత్యం, నీ ప్రభువు వద్ద నుంచి వచ్చింది, ఇక ఎవరికి ఇష్టమయితే వారు దీన్ని నమ్మవచ్చు, మరెవరి మనసు కోరితే వారు తిరస్కరించవచ్చు.[31] (తిరస్కరించే) దుర్మార్గుల కొరకు మేము ఒక మంటను సిద్ధం చేసి ఉంచాము, దాని నాలుకలు వారిని చుట్టుముట్టే ఉన్నాయి.[32] అక్కడ వారు నీరు కోరితే వారికి సమర్పించే నీరు చమురు మడ్డిలా ఉంటుంది,[33] వారి ముఖాలను మాడ్చివేస్తుంది, అత్యంత హేయమయిన పానీయం, అది మరీ దుష్టమయిన విశ్రామ స్థలం!

దైవప్రసన్నత బడయటానికి నీ చుట్టూ వచ్చి చేరారో, రేయింబవళ్ళు తమ ప్రభువును స్మరిస్తూ ఉంటారో వారి సహచర్యం పట్ల సంతుష్టుడవయి ఉండు. వారి నుండి నీ దృష్టిని మళ్ళించుకోరాదు. ఈ సహృదయులయిన ఆప్తుల్ని వదలి, ప్రాపంచిక పటాటోపం కలవారు నీ చెంతకు వచ్చి కూర్చోవాలని కోరుకుంటున్నావా?'' అని. ఈ వాక్యంలోనూ బాహ్యంలో సంబోధన ప్రవక్త (స) వైపునకే అనిపిస్తుంది, కాని వాస్తవంగా కురైష్ నాయకులకు వినిపించడమే అసలు ఉద్దేశం. మీ ప్రదర్శనా ప్రధానమయిన ఈ దర్పం, ఠీవి, మీరు ఉబ్బిపోతున్న మీ పటాటోపం, వాటికి అల్లాహ్, ఆయన సందేశహరుని దృష్టిలో ఎలాంటి విలువలేదు. మీకన్నా ఆ నిరుపేదలు ఎంతో విలువయిన వారు. వారి హృదయాల్లో నైర్మల్యముంది, ప్రేమ ఉంది, వారు తమ ప్రభువు సంస్మరణ పట్ల ఎన్నడూ ఏమరుపాటుకు గురికారు అని చెప్పడం జరిగింది. సరిగ్గా ఇలాంటి వ్యవహారమే హజ్రత్ నూహ్ (అ), ఆయన జాతి నాయకుల మధ్యన ఎదురయింది. వారు హజ్రత్ నూహ్‌తో, "మేము చూస్తున్న దాని ప్రకారం, మాలోని నీచమయినవారు, ముందూ వెనకా ఆలోచించకుండా నీ వెంటపడ్డారు" అని అనేవారు. దానికి హజ్రత్ నూహ్, "నేను విశ్వసించే వారిని తరిమి వేయలేను.'' ఇంకా, "మీరు ఎవరినయితే హీనంగా చూస్తున్నారో వారిని గురించి, అల్లాహ్ వారికి ఎలాంటి మంచినీ ప్రసాదించలేదని నేననలేను" అని సమాధానం పలికారు. (హూద్ : 27, 29, 31; అన్‌ఆమ్ : 52; అల్ హిజ్ర్ : 88)

29. మూలంలోని كَانَ اَمْرُهٗ فُرُطًا అనే పదాలకు అనువాదం ఒకటి మేము అవలంబించింది. మరో భావం, 'సత్యాన్ని వెనిక్కి వదలి, నైతిక పరిధుల్ని ఉల్లంఘించి నిరంకుశంగా నడిచేవాడు' అన్నది. ఉభయ అర్థాల్లోనూ ఫలితం ఒక్కటే, ఏ వ్యక్తి అయితే దైవాన్ని మరచి, తన మనోకాంక్షలకు దాసుడవుతాడో అతను చేసే ప్రతి పనిలో అసంతులనం పొడసూపుతుంది. అతను అవధులు ఎరుగని వాడయి పోతాడు. ఇలాంటి వ్యక్తిని అనుసరించడమంటే, అనుసరించే వాడు స్వయంగానూ అవధులు ఎరుగని వాడయిపోతాడు. అనుసరణీయుడు ఏ ఏ లోయల్లో దారి తప్పి తిరుగుతాడో అనుసరించేవాడున్నూ ఆయా లోయల్లో తిరుగాడుతూ ఉంటాడు అన్నమాట.

30. అంటే, అతని మాట వినకండి, అతనికి లొంగి పోకండి, అతని అభీష్టాన్ని నెరవేర్చకండి, అతను చెప్పినట్లు ఆచరించకండి అని భావం. ఇక్కడ అనుసరణ అనే మాటను దాని విస్తృత అర్థంలో ప్రయోగించడం జరిగింది.

31. బొరియవారి గాథ వినిపించిన తరువాత ఈ వాక్యాలను ఏ సందర్భాన్ని బట్టి సెలవీయడం జరిగిందో ఇక్కడికి చేరిన తరువాత స్పష్టంగా అవగతమయిపోతుంది. పైన ఉటంకించిన బొరియవారి సంఘటనల్లో చెప్పిన విషయాలు ఇవి: దేవుని ఏకత్వాన్ని విశ్వసించిన తరువాత

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ إِنَّا لَا نُضِيعُ أَجْرَ مَنْ أَحْسَنَ عَمَلًا ﴿٣٠﴾ أُولَٰئِكَ لَهُمْ جَنَّاتُ
عَدْنٍ تَجْرِي مِنْ تَحْتِهِمُ الْأَنْهَارُ يُحَلَّوْنَ فِيهَا مِنْ أَسَاوِرَ مِنْ ذَهَبٍ وَيَلْبَسُونَ ثِيَابًا
خُضْرًا مِنْ سُندُسٍ وَإِسْتَبْرَقٍ مُتَّكِئِينَ فِيهَا عَلَى الْأَرَائِكِ ۚ نِعْمَ الثَّوَابُ وَحَسُنَتْ مُرْتَفَقًا ﴿٣١﴾ ع 4

పోతే, విశ్వసించి సత్కార్యాలాచరించే వారి విషయం, నిశ్చయంగా మేము సదాచార వర్తనుల ప్రతిఫలాన్ని వృధాపోనివ్వము. వారికి నిత్య వసంతంతో అలరారే ఉద్యానవనాలుంటాయి, వాటి దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి, వారక్కడ స్వర్ణ కంకణాలతో అలంకృతులవుతారు,[34] సున్నితమయిన పట్టు, మెరిసే జలతారు పచ్చటి వస్త్రాలు ధరిస్తారు, ఎత్తయిన ఆసనాల మీద[35] ఒరుగు దిండ్లు వేసుకుని ఉపవిష్ఠులయి ఉంటారు. అత్యుత్తమ ప్రతిఫలం, అత్యున్నత విశ్రామ స్థలం వారికి! ع 4

వారు ఈ విషయాన్ని ఖరాఖండిగా చెప్పారు, "మా ప్రభువయితే భూమీ ఆకాశాల ప్రభువు" అన్నది. తరువాత వారు తమ మార్గవిహీనమయిన జాతితో ఎలాంటి సంధికి సంసిద్ధులవలేదు, పైగా వారు పూర్తి సంకల్ప నిరతితో, "మేము ఆయన్ని కాదని మరే ఆరాధ్యునికీ మొరపెట్టుకోము, మేము ఒకవేళ అలా చేసినట్లయితే పూర్తిగా అసంబద్ధమయిన మాట పలికినట్లవుతుంది" అని అన్నారు. వారు తమ జాతిని, దాని ఆరాధ్యుల్నీ వదలి, ఎలాంటి ఆధారం లేకుండా, ఎలాంటి సాధనా సంపత్తి లేకుండా గుహలోకి వెళ్లి పడి ఉండటానికి ఇష్టపడ్డారు, కాని సత్యాన్ని ఎంత మాత్రమయినా జవదాటి తమ జాతితో సంధి కుదుర్చుకోవడానికి ఇష్టపడలేదు. తరువాత వారు మేల్కొన్నప్పుడు కూడా వారికి కలిగిన చింత ఒక్కటే, తమ జాతి తమను తన సముదాయం వైపునకు మళ్ళించుకుపోవడంలో విజయం సాధిస్తుందో ఏమో; అలా జరిగితే తాము ఎన్నటికీ సాఫల్యం పొందలేమన్న ఆలోచనే వారిని బాధించింది. ఈ సంఘటనల్ని ప్రస్తావించిన తరువాత ఇప్పుడు ప్రవక్త మహనీయుల్ని సంబోధించి ఇలా చెప్పడం జరుగుతోంది – నిజానికి దీనిని ఇస్లామ్ విరోధులకు వినిపించడం అసలు ఉద్దేశం– ఈ బహుదైవారాధకులతోనూ, ఈ సత్య తిరస్కారులతోనూ సంధి కుదుర్చుకోవడం అన్నది అసంభవం. దైవం నుండి అందిన సత్యాన్ని ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా వారికి అందజెయ్యి. నమ్మితే నమ్మని, నమ్మకపోతే స్వయంగా వారే మా చెడ్డ దుష్ఫలం ఎదుర్కొంటారు. అంగీకరించిన వారు, పిన్న వయస్కులయిన నవయువకులయినా, నిర్ధనులయిన నిరుపేదలయినా, బానిసలు లేదా కార్మికులయినా ఎట్టి పరిస్థితిలోనూ వీరే విలువయిన మణిమాణిక్యాలు. వీరినే ఇక్కడ ప్రియమయిన వారుగా పరిగణించడం జరుగుతుంది, వీరిని కాదని దైవాన్ని విస్మరించి తమ మనోకాంక్షలకు దాసులయిన వారు ప్రపంచ వైభవప్రాభవాలను ఎన్ని కలిగి ఉన్నా పెద్ద పెద్ద శ్రీమంతులయినా, నాయకులయినా ఖాతరు చేయడం జరుగదు.

32. మూలంలో سُرادِق **'సరాదిక్'** అన్న ప్రయోగముంది. దాని అసలు అర్థం, గుడారానికి చుట్టూ నాటే తెరలు లేక 'కనాతులు'. కాని నరకం సంబంధంగా చూసినట్లయితే 'సరాదిక్' అంటే దాని మంటల విస్ఫు లింగాల సెగలు చేరే బయటి అంచులన్న అభిప్రాయం కలుగుతుంది. ఆయత్‌లో "దాని సరాదిక్ వారిని చుట్టుముట్టి ఉన్నాయి" అని ఉంది. కొందరు దీన్ని భవిష్యత్తు విషయమని అనుకున్నారు. వారు దీని భావం, పరలోక వ్యవస్థలో నరకపుటంచుల తెరలు వారిని చుట్టు ముట్టుతాయని భావించారు. కాని మా దృష్టిలో సత్యానికి విముఖులయిన దుర్మార్గులు ఇక్కడే నరకపు ఆవరణలోకి వచ్చేశారని, దాన్ని తప్పించుకుని బయటపడటం వారి వల్లనయ్యే పని కాదని దీని భావం.

وَاضْرِبْ لَهُمْ مَّثَلًا رَّجُلَيْنِ جَعَلْنَا لِاَحَدِهِمَا جَنَّتَيْنِ مِنْ اَعْنَابٍ وَّحَفَفْنٰهُمَا بِنَخْلٍ وَّ
جَعَلْنَا بَيْنَهُمَا زَرْعًا ﴿٣٢﴾ كِلْتَا الْجَنَّتَيْنِ اٰتَتْ اُكُلَهَا وَلَمْ تَظْلِمْ مِّنْهُ شَيْـًٔا ۙ وَّفَجَّرْنَا
خِلٰلَهُمَا نَهَرًا ﴿٣٣﴾ وَّكَانَ لَهٗ ثَمَرٌ ۚ فَقَالَ لِصَاحِبِهٖ وَهُوَ يُحَاوِرُهٗۤ اَنَا اَكْثَرُ مِنْكَ مَالًا
وَّاَعَزُّ نَفَرًا ﴿٣٤﴾ وَدَخَلَ جَنَّتَهٗ وَهُوَ ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ قَالَ مَاۤ اَظُنُّ اَنْ تَبِيْدَ هٰذِهٖۤ اَبَدًا ﴿٣٥﴾

32 – 44 ముహమ్మద్, ఒక ఉపమానం వీరి ముందుంచు:[36] ఇద్దరు వ్యక్తులుండేవారు. వారిలో ఒకరికి మేము ద్రాక్ష తోటలు రెండు అనుగ్రహించాము, వాటి చుట్టూ ఖర్జూరపు చెట్ల కంచె పెట్టాము. వాటి మధ్యన సేద్యపు నేలనూ ఉంచాము. రెండు తోటలూ బాగా కాసాయి, బాగా పండాయి, ఉత్పాదనలివ్వడంలో అవి ఎంత మాత్రం లోపం రానివ్వలేదు. ఆ తోటలలో మేము ఒక కాలువ ప్రవహింపజేశాము, అతనికి బాగా లాభం కలిగింది. ఇదంతా పొందిన తరువాత అతను తన పొరుగువానితో మాటలాడుతూ, "నేను నీకన్నా అధిక సంపాదన గలవాణ్ణి, అంగబలమూ నీకన్నా అధికంగా గలవాణ్ణి" అని పలికాడు. తరువాత అతను తన తోటలోకి ప్రవేశించాడు,[37] మరి తన స్వయం విషయంలో దౌర్జన్యుడయి ఇలా పలకసాగాడు, "ఈ సంపద ఎన్నటికయినా నాశనమవుతుందని నేను అనుకోను,

33. మూలంలోని مُهْل **'ముహ్ల్'** అనే పదానికి నిఘంటువులో విభిన్న అర్థాలు చెప్పబడి ఉన్నాయి. కొందరు దీని అర్థం, 'నూనెమడ్డి' అని అన్నారు. కొందరి దృష్టిలో ఈ పదాన్ని 'లావా' అనే అర్థంలో వాడతారు. అంటే తీవ్ర ఉష్ణోగ్రత కారణంగా మండి కరిగిపోయిన నేలలోని పదార్థాలు అని అర్థం. మరికొందరి దృష్టిలో దీని అర్థం, కరిగించిన లోహం అన్నది. మరి కొందరేమో దీని అర్థం, చీము, నెత్తురు అని అంటారు.

34. ప్రాచీన కాలంలో రాజులు బంగరు కడియాలు తొడిగేవారు. స్వర్గవాసుల దుస్తులతోపాటు దీన్ని ప్రస్తావించడాన్ని బట్టి ఉద్దేశం, అక్కడ వారికి రాజస వస్త్రాలు తొడగబడతాయని తెలుపడం. ఒక తిరస్కారి, ధిక్కారి రాజు అక్కడ పరాభవం, పరాధీనతల పాలవుతాడు. ఒక విశ్వాసి, సజ్జనుడయిన కూలీవాడు అక్కడ రాజసం ఉట్టిపడే ప్రాభవ వైభవాలతో అలరారుతాడు.

35. మూలంలోని పదం اَرَائِك **'అరాయిక్'** అనేది అరైక అనే ఏకవచన పదానికి బహువచనం. అరబీలో 'అరైక' అని అంటే పైన ఛత్రమున్న ఆసనం అని అర్థం. దీన్ని ప్రస్తావించడంలోగల ఉద్దేశం, అక్కడ ప్రతి స్వర్గవాసి రాజసింహాసనం పైన ఆసీనుడయి ఉంటాడన్న భావాన్ని స్ఫురింపజేయడం.

36. ఈ ఉదాహరణ ఔచిత్యాన్ని అర్థం చేసుకునేందుకు గత రుకూలోని ఆయత్‌లలో అహంభావులయిన మక్కా నాయకులు, 'మేము నిరుపేద ముస్లిములతోపాటు వచ్చి కూర్చోలేము, వారిని అక్కడి నుండి తొలగిస్తే నీవు చెప్పేదేమిటో మేము వచ్చి వింటాము' అని పలికిన మాటలకు జవాబు ఇచ్చిన ఆయత్‌ని దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. (ఆయత్ నంబర్ 28), ఈ సందర్భంలో అల్ కలమ్ సూరా ఆయత్ 17 నుండి 33 వరకు తెలిపిన ఉదాహరణ కూడా దృష్టిలో ఉండాలి. ఇంకా మర్యమ్ : 73, 74; అల్ మూమినూన్ : 55–61; సబా : 34 – 36; హామీమ్ సజ్దా : 49–50 పైన కూడా దృష్టి సారించడం మంచిది.

37. అంటే, అతను తన స్వర్గంగా భావించే తోటలన్న

وَّمَآ اَظُنُّ السَّاعَةَ قَآئِمَةً ۙ وَّلَئِنْ رُّدِدْتُّ اِلٰى رَبِّيْ لَاَجِدَنَّ خَيْرًا مِّنْهَا
مُنْقَلَبًا ﴿٣٦﴾ قَالَ لَهٗ صَاحِبُهٗ وَهُوَ يُحَاوِرُهٗٓ اَكَفَرْتَ بِالَّذِيْ خَلَقَكَ
مِنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ سَوّٰىكَ رَجُلًا ﴿٣٧﴾ لٰكِنَّا هُوَ اللّٰهُ رَبِّيْ وَلَآ
اُشْرِكُ بِرَبِّيْٓ اَحَدًا ﴿٣٨﴾ وَلَوْلَآ اِذْ دَخَلْتَ جَنَّتَكَ قُلْتَ مَا شَآءَ اللّٰهُ ۙ لَا قُوَّةَ اِلَّا
بِاللّٰهِ ۚ اِنْ تَرَنِ اَنَا اَقَلَّ مِنْكَ مَالًا وَّوَلَدًا ﴿٣٩﴾ فَعَسٰى رَبِّيْٓ اَنْ يُّؤْتِيَنِ
خَيْرًا مِّنْ جَنَّتِكَ وَيُرْسِلَ عَلَيْهَا حُسْبَانًا مِّنَ السَّمَآءِ فَتُصْبِحَ صَعِيْدًا زَلَقًا ﴿٤٠﴾

ప్రళయ ఘడియ కూడా ఎప్పుడయినా వస్తుందన్న అనుమానమూ నాకు లేదు. అయినా, నన్నెప్పుడయినా నా ప్రభువు సన్నిధికి మరలించబడినప్పటికీ ఇంతకన్నా వైభవోపేతమయిన స్థానమే నేను పొందగలను.”[38] అతని పొరుగువాడు అతనితో సంభాషిస్తూ అతనికి ఇలా చెప్పాడు, “నీవు తిరస్కరిస్తున్నావా? నిన్ను మన్నుతో సృజించినవాడు, తిరిగి ఇంద్రియ బిందువుతో పుట్టించినవాడు, నిన్ను ఒక పరిపూర్ణ మనిషిగా రూపొందించి నిలబెట్టినవాడు అయినటువంటి శక్తిని నీవు కాదంటున్నావా?[39] నా విషయానికి వస్తే, ఆ అల్లాహ్ మాత్రమే నా ప్రభువు, నేను ఆయనతోపాటు ఇతరుల్ని ఎవరినీ సహవర్తులుగా ఎంచను. నీవు నీ తోటలో ప్రవేశిస్తున్నప్పుడు నీ నోట ఈ మాటలు ఎందుకు రాలేదు – ‘మాషా అల్లాహ్, లాకువ్వత ఇల్లాబిల్లా’[40] అని? సంపాదనలోనూ సంతానంలోనూ నీకన్నా హీనంగా ఉన్నానని నీవు భావిస్తూ ఉన్నట్లయితే (భావించు), నా ప్రభువు, నీ తోటకన్నా ఉత్తమమయినది నాకు ప్రసాదించడం, నీ తోటపైన గగనతలం నుండి ఏదయినా విపత్తును పంపడం, తద్వారా అది ఒక శుద్ధ మైదానంగా మారిపోవడం

మాట. ప్రపంచంలో కాస్త డబ్బు, దర్పం లభించిన సంకుచిత మనస్కులు తమకు ప్రపంచంలోనే స్వర్గం ప్రాప్తమయిందన్న అపోహకు సదా గురవుతారు, అందువల్ల తాము పొందడానికి ప్రయత్నించవలసిన స్వర్గం మరొకటి ఏదీ లేదని అనుకుంటారు.

38. మరో జీవితం అంటూ ఉన్నప్పటికీ అక్కడ ఇంతకన్నా మరింత హాయిగా ఉండగలను, ఎందుకంటే ఇక్కడ నేను సుసంపన్నుడనయి జీవించడమే, నేను దైవానికి ప్రియమయిన వాణ్ణి, ఇష్టమయినవాణ్ణి అనడానికి గట్టి ఆధారం.

39. ఈ వ్యక్తి దేవుని ఉనికిని తిరస్కరించలేదు, పైగా وَلَئِنْ رُّدِدْتُّ اِلٰى رَبِّيْ (నన్ను నా ప్రభువు సన్నిధికి మరలించబడినప్పటికీ) అనే పదాలు అతడు దేవుని ఉనికిని అంగీకరించే వ్యక్తే అని తెలుపుతున్నాయి. అయినప్పటికీ అతని పొరుగువాడు అతన్ని దైవతిరస్కారపు అపరాధిగా పరిగణించాడు. దీనికి కారణం, దైవ తిరస్కారం అంటే కేవలం పరమ ప్రభువును తిరస్కరించడం మాత్రమే కాదు, అహంకారం, గర్వం, పొగరు, పరలోక తిరస్కారం కూడా దైవతిరస్కారమే. ఎవరయితే నేను తప్ప మరేమీ లేదని, నా ధనం, వైభవం, దర్పం ఎవరూ ప్రసాదించినవి కావని, నా శక్తిసామర్థ్యం, యోగ్యతల ఫలితమని, నా సంపద తరగనిదని, దాన్ని

أَوْ يُصْبِحَ مَآؤُهَا غَوْرًا فَلَنْ تَسْتَطِيعَ لَهُۥ طَلَبًا ﴿٤١﴾ وَأُحِيطَ بِثَمَرِهِۦ فَأَصْبَحَ يُقَلِّبُ
كَفَّيْهِ عَلَىٰ مَآ أَنفَقَ فِيهَا وَهِىَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا وَيَقُولُ يَٰلَيْتَنِى لَمْ أُشْرِكْ
بِرَبِّىٓ أَحَدًا ﴿٤٢﴾ وَلَمْ تَكُن لَّهُۥ فِئَةٌ يَنصُرُونَهُۥ مِن دُونِ ٱللَّهِ وَمَا كَانَ مُنتَصِرًا ﴿٤٣﴾
هُنَالِكَ ٱلْوَلَٰيَةُ لِلَّهِ ٱلْحَقِّ ۚ هُوَ خَيْرٌ ثَوَابًا وَخَيْرٌ عُقْبًا ﴿٤٤﴾ وَٱضْرِبْ لَهُم مَّثَلَ ع ١٢
ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ ٱلْأَرْضِ فَأَصْبَحَ
هَشِيمًا تَذْرُوهُ ٱلرِّيَٰحُ ۗ وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ مُّقْتَدِرًا ﴿٤٥﴾ ٱلْمَالُ وَٱلْبَنُونَ
زِينَةُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ وَٱلْبَٰقِيَٰتُ ٱلصَّٰلِحَٰتُ خَيْرٌ عِندَ رَبِّكَ ثَوَابًا وَخَيْرٌ أَمَلًا ﴿٤٦﴾

లేదా దాని నీరు నేలలోకి ఇంకిపోవడం, దాన్ని నీవు ఏ విధంగానూ వెలికి తీయలేకపోవడం కూడా అసంభవమేమీ కాదు.” చివరికి జరిగిందేమిటంటే, అతని పంట మొత్తం పూర్తిగా దెబ్బతిన్నది. అతను తన ద్రాక్ష తోటను తడికెలపైన వెల్లికిలా పడి ఉండగా చూసి, తాను పెట్టిన పెట్టుబడి పట్ల చేతులు నులుముకుంటూ ఉండిపోయాడు, “నా పాడుగాను, నేను నా ప్రభువుతోపాటు ఎవరినీ సహవర్తులుగా ఎంచకపోతే ఎంత బావుండేది” అని అనుకున్నాడు– అల్లాహ్‌ను వదలి మరే ముఠా అతనికి తోడ్పడడానికి అతని వద్ద లేకపోయింది; మరి తానూ స్వయంగా ఆ విపత్తును అతను ఎదిరించలేకపోయాడు – అప్పుడు తేటతెల్లమయింది, కార్యశీల సత్తా కేవలం నిజదైవానికే ఉందని, ఆయన అనుగ్రహించే బహుమానమే ఉత్తమమయినదని, ఆయన చూపే అంతిమ పరిణామమే శ్రేష్ఠమయినదనీను. ع 5

45 – 49 ప్రవక్తా, వారికి ప్రాపంచిక జీవితపు యదార్థాన్ని ఈ ఉపమానం ద్వారా బోధించు; నేడు మేము ఆకాశం నుండి వాన కురిపిస్తే భూమిలోని హరితము బాగా దట్టంగా అలుముకుంది, రేపు అదే హరితమంతా వట్టి పొట్టుగా మారిపోయింది, దాన్ని గాలులు ఎగిరేసుకు తిరుగుతుంటాయి. అల్లాహ్‌కు ప్రతి విషయంపైనా సర్వాధికారముంది.[41] ఈ సంపద, ఈ సంతానం, కేవలం ప్రాపంచిక జీవితపు తాత్కాలిక శోభ మాత్రమే. అసలయితే మిగిలిపోయే సత్కార్యాలే నీ ప్రభువు సన్నిధిలో పర్యవసానం రీత్యా ఉత్తమమయినవి, వాటి విషయంలోనే మంచి ఆశలు పెంచుకోవచ్చు.

నా నుండి మరెవడూ హరించివేయలేడని, నేనెవరికీ జవాబు చెప్పుకోవలసిన పని లేదని అనుకుంటాడో అతను దైవాన్ని నమ్మినా కేవలం ఉనికిని మాత్రమే అంగీకరిస్తాడు. కాని దైవాన్ని తన స్వామి, పాలకుడు, ప్రభువుగా నమ్మడు. నిజానికి దైవ విశ్వాసమంటే దైవాన్ని ఈ సమగ్ర రూపంలో నమ్మడమే కాని కేవలం ఒక ఉనికిని, ఒక అస్తిత్వాన్ని నమ్మడం మాత్రం కాదు.

40. అంటే, “దైవం తలచినది మాత్రమే అవుతుంది, నాకుగాని మరొకరికి గాని ఎలాంటి సత్తా లేదు. మేమేమయినా చేయగలిగితే అది కేవలం అల్లాహ్ సహాయం,

وَيَوْمَ نُسَيِّرُ الْجِبَالَ وَتَرَى الْأَرْضَ بَارِزَةً ۙ وَّحَشَرْنٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ اَحَدًا ﴿٤٧﴾
وَ عُرِضُوْا عَلٰى رَبِّكَ صَفًّا ؕ لَقَدْ جِئْتُمُوْنَا كَمَا خَلَقْنٰكُمْ اَوَّلَ مَرَّةٍ ۭ بَلْ
زَعَمْتُمْ اَلَّنْ نَّجْعَلَ لَكُمْ مَّوْعِدًا ﴿٤٨﴾ وَوُضِعَ الْكِتٰبُ فَتَرَى الْمُجْرِمِيْنَ مُشْفِقِيْنَ
مِمَّا فِيْهِ وَ يَقُوْلُوْنَ يٰوَيْلَتَنَا مَالِ هٰذَا الْكِتٰبِ لَا يُغَادِرُ صَغِيْرَةً وَّلَا
كَبِيْرَةً اِلَّآ اَحْصٰىهَا ۚ وَ وَجَدُوْا مَا عَمِلُوْا حَاضِرًا ؕ وَلَا يَظْلِمُ رَبُّكَ اَحَدًا ﴿٤٩﴾ ع ٦ ١٨

చింతించవలసింది ఆ రోజును గురించి, ఆనాడు మేము కొండలను నడిపిస్తాము.[42] నీవు భూమిని పూర్తిగా దిగంబరంగా చూస్తావు,[43] మేము మానవులనందరినీ చుట్టుముట్టి ప్రోగుచేస్తాము, (మునుపటివారూ తరువాతి వారూ) ఏ ఒక్కరూ తప్పించుకోలేరు.[44] అందరికందరూ నీ ప్రభువు సన్నిధిలో బారులు బారులుగా హాజరుపరుచబడతారు – ఇదో చూసుకోండి, వచ్చేశారుగా మీరు మా వద్దకు, మేము తొలిసారి మిమ్మల్ని పుట్టించినట్లే.[45] మీరయితే అనుకున్నారు, మీకు వాగ్దాన సమయం ఏదీ మేము నిర్ణయించనేలేదని– మరి ఆచరణాపత్రం ముందుంచబడుతుంది. అప్పుడు నీవు గమనిస్తావు, అపరాధులు తమ జీవిత గ్రంథంలో నమోదయి ఉన్న వాటి పట్ల భయపడుతూ ఉంటారు, "మా దౌర్భాగ్యం పాడుగాను, ఇదేం గ్రంథమో, మేము చేసిన చిన్నా పెద్ద చేష్ట ఏదయినా ఇందులో నమోదు కాకుండా ఉండలేకపోయిందే" అని వాపోతారు. తాము చేసుకున్నదంతా, ప్రతిదీ తమ సమక్షంలో ప్రత్యక్షంగా వారు చూసుకుంటారు; నీ ప్రభువు ఎవరికీ ఏ మాత్రం అన్యాయం చేయడు.[46] ع 6

ఆయన ప్రసాదించే సద్బుద్ధి వల్ల మాత్రమే సాధ్యం."

41. అంటే, ఆయన జీవితాన్నీ ప్రసాదిస్తాడు, మృత్యువును కూడా. ఆయన ఉన్నతినీ, ఉత్థాన స్థితినీ అనుగ్రహిస్తాడు, పతనాన్నీ తీసుకువస్తాడు. ఆయన ఆదేశంతో వసంతమూ వస్తుంది, గ్రీష్మమూ వచ్చేస్తుంది. నేడు మీకు సుఖవిలాసాలు, సంపన్నత ప్రాప్తించాయంటే అవి తరగవనీ ముగియవనీ నిక్కులో పడిపోకండి, ఏ దేవుని ఆదేశంతో ఇదంతా మీకు లభ్యమయిందో ఆయన ఆదేశంతోనే అంతా మీ నుండి దోచుకోవడమూ సంభవమే.

42. అంటే, అప్పుడు భూమికున్న పట్టు సడలిపోతుంది, మేఘాలు సంచరించేలా కొండలు సంచరించనారంభిస్తాయి. ఈ స్థితిని ఖుర్ఆన్‌లో మరోచోట ఇలా తెలుపడం జరిగింది. "మీరు పర్వతాలను చూస్తుంటారు, ఇవి పటిష్ఠంగా స్థిరంగా స్థాపితమయి ఉన్నాయని మీరనుకుంటారు, కాని అవి సంచరిస్తాయి–మేఘాలు సంచరించినట్లు." (అన్ నమ్ల్ : 88)

43. అంటే, అందులో ఏ పచ్చికా, ఏ కట్టడం మిగులవు, పూర్తిగా ఒక చదునయిన మైదానంగా మారిపోతుంది. ఈ సూరా ప్రారంభంలో తెలిపిన మాటే ఇదీను, "భువిన ఉన్న సరంజామా అంతటినీ మేము భువికే శోభగా చేశాము. తద్వారా ఈ జనాన్ని పరీక్షించి వీరిలో ఉత్తమ ఆచరణ చేసేవారెవరో చూడాలని. కడకు దీన్నంతటినీ మేము ఒక చదనపు మైదానంగా చేసివేయనున్నాము."

44. అంటే, ఆదమ్ (అ) మొదలుకుని, ప్రళయం వచ్చే చివరి ఘడియ వరకు పుట్టిన ప్రతి మానవుడు అన్నమాట. అతను తల్లి గర్భంలో నుంచి వచ్చి ఒకే శ్వాస పీల్చినా సరే. అతడు అప్పుడు మళ్ళీ పుట్టించబడతాడు. అందరినీ ఒకే సమయంలో సమావేశపరచడం జరుగుతుంది.

وَإِذْ قُلْنَا لِلْمَلَٰٓئِكَةِ ٱسْجُدُوا۟ لِءَادَمَ فَسَجَدُوٓا۟ إِلَّآ إِبْلِيسَ ۖ كَانَ مِنَ
الْجِنِّ فَفَسَقَ عَنْ أَمْرِ رَبِّهِۦٓ ۗ أَفَتَتَّخِذُونَهُۥ وَذُرِّيَّتَهُۥٓ أَوْلِيَآءَ مِن
دُونِى وَهُمْ لَكُمْ عَدُوٌّۢ ۚ بِئْسَ لِلظَّٰلِمِينَ بَدَلًا ﴿٥٠﴾ مَّآ أَشْهَدْتُّهُمْ خَلْقَ
ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَلَا خَلْقَ أَنفُسِهِمْ ۖ وَمَا كُنتُ مُتَّخِذَ ٱلْمُضِلِّينَ عَضُدًا ﴿٥١﴾

50 జ్ఞాపకం చేసుకోండి ఆ సమయాన్ని, అప్పుడు మేము దైవదూతలను, ఆదమ్‌కు సజ్దా చేయండని పురమాయించాము, వారు సజ్దా చేశారు, కాని ఇబ్లీస్ మొరాయించాడు.[47] వాడు జిన్నులలోనివాడు, అందువల్ల తన ప్రభువు ఆజ్ఞాపాలనా పరిధి నుండి తొలగిపోయాడు.[48] అయితే ఇప్పుడు మీరు నన్ను కాదని వాడినీ వాడి సంతతినీ మీ సంరక్షకులుగా ఎంచుకుంటున్నారా – వారు మీ శత్రువులే అయినప్పటికీ? దుర్మార్గులు అనుసరిస్తున్న ప్రత్యామ్నాయం మహా చెడ్డది.

51 నేను గగన భువనాలను సృష్టించే వేళ వారిని పిలువనంపలేదు. స్వయాన వారిని సృష్టించే సందర్భంలోనూ వారిని తోడుగా తీసుకోలేదు.[49] దారితప్పించే వారిని నా సహాయకులుగా చేసుకోవడం నా పద్ధతి కాదు.

45. అప్పుడు పరలోకాన్ని తిరస్కరించిన వారికి చెప్పడం జరుగుతుంది, చూశారా, ప్రవక్తలు అందజేసిన సమాచారం నిజమని రుజువయిందిగా, అల్లాహ్ మిమ్మల్ని మొదటిసారి పుట్టించినట్టే మరోసారి కూడా పుట్టిస్తాడని వారు తెలిపేవారు, కాని మీరు దాన్ని నమ్మడానికి సమ్మతించేవారు కారు. ఇక చెప్పండి, ఇప్పుడు మీరు మళ్ళీ సృజించబడ్డారా లేదా?

46. అంటే, ఒక వ్యక్తి ఏ అపరాధమూ చేయకుండానే అతని ఆచరణా పత్రంలో అది వ్రాయడమన్నది ఎన్నడూ జరగదు. ఇంకా ఒక మనిషికి అతని అపరాధానికి మించిన శిక్ష విధించడమూ జరగదు, లేదా నిరపరాధిని పట్టి శిక్షించడమూ సంభవించదు.

47. ఈ వచనక్రమంలో ఆదమ్, ఇబ్లీస్‌ల గాథను ప్రస్తావించడంలో గల ఉద్దేశం, దారితప్పిన మానవులకు వారి అవివేకం పట్ల హెచ్చరించడం. వారు దయామయుడు, కారుణ్య ప్రభువయిన తమ దైవాన్నీ, శ్రేయోభిలాషులయిన ప్రవక్తల్నీ కాదని తమ ఆది శత్రువు వేసిన ఉచ్చులో చిక్కుకుంటున్నారు. వాడు సృష్టి ప్రారంభ దినం నుండీ వారి పట్ల ఈర్ష్య కలిగి ఉన్నవాడు.

48. అంటే, ఇబ్లీస్ దైవదూతలలోని వాడు కాడు, జిన్నులలోని వాడు, ఈ కారణంగానే వాడు విధేయతా పరిధిని దాటడం సాధ్యమయింది. దైవదూతలను గురించి ఖుర్ఆన్, వారు సహజంగానే ఆజ్ఞాపాలకులు అని విశదీకరిస్తుంది: "అల్లాహ్ వారికి ఏ ఆదేశం ఇచ్చినా దాన్ని వారు జవదాటరు, తమకు ఆదేశించినదాన్నే వారు ఆచరిస్తారు" (అత్ తహ్రీమ్ : 6). "వారు తలబిరుసుతనం చూపరు, తమకు పైనున్న ప్రభువుకు వారు భయపడతారు, తమకు ఆదేశించినదాన్నే ఆచరిస్తారు" (అన్ నహ్ల్: 50). దీనికి భిన్నంగా జిన్నులు, మానవుల వలె స్వేచ్ఛగల సృష్టి. వీరిని పుట్టుకతోనే విధేయులుగా సృజించలేదు. వీరికి తిరస్కరించే, విశ్వసించే, ఆజ్ఞల్ని పాలించే, ఆజ్ఞల్ని ఉల్లంఘించే స్వేచ్ఛను, అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ యదార్థాన్నే ఇక్కడ విడమర్చి తెలుపడం జరిగింది. ఇబ్లీస్ జిన్నులలోని వాడు. అందువల్ల వాడు స్వయంగా తన ఇష్టంతో అపరాధ మార్గాన్ని ఎన్నుకున్నాడు. ఈ వివరణ

وَيَوْمَ يَقُولُ نَادُوا شُرَكَاءِيَ الَّذِينَ زَعَمْتُمْ فَدَعَوْهُمْ فَلَمْ
يَسْتَجِيبُوا لَهُمْ وَجَعَلْنَا بَيْنَهُم مَّوْبِقًا ﴿٥٢﴾ وَرَأَ الْمُجْرِمُونَ
النَّارَ فَظَنُّوا أَنَّهُم مُّوَاقِعُوهَا وَلَمْ يَجِدُوا عَنْهَا مَصْرِفًا ﴿٥٣﴾ ع

52 – 53 అయితే అప్పుడు వీరు ఏమి చేస్తారో– ఆ రోజున వీరి ప్రభువు వీరికి, "ఇక పిలువండి, నా సహవర్తులని మీరు భావించుకున్న శక్తుల్ని" అని పురమాయిస్తాడు.[50] వీరు వారిని పిలుస్తారు, కాని వారు వీరి సహాయానికి రారు, మరేమో మేము వారి మధ్యన ఒకే సమిష్టి వినాశ గుండాన్ని నిర్మిస్తాము.[51] అపరాధులందరూ ఆ రోజున అగ్నిని చూస్తారు, ఇక అందులో తాము పడవలసి ఉంటుందని తెలుసుకుంటారు; దాన్నుండి తప్పించుకునేందుకు ఆశ్రయమేదీ వారు పొందరు. ع 7

సాధారణంగా జనుల్లో ప్రబలి ఉన్న అపోహలనన్నింటినీ దూరం చేసివేస్తుంది. ఇబ్లీస్ దైవదూతలలోని వాడని, పైగా సాధారణ దైవదూత కాదు, దైవదూతల శిక్షకుడనీ ఉన్న అపోహలు దూరమయిపోవాలి. (మరిన్ని వివరాలకు చూడండి, అల్ హిజ్ర్ : 27; అల్ జిన్న్ : 13–15)

పోతే ఒక ప్రశ్న. ఇబ్లీస్ దైవదూతలకు చెందినవాడు కాకపోతే ఖుర్ఆన్, "మేము ఆదమ్‌కు సజ్దా చేయమని దైవదూతలకు చెప్పామని, వారందరూ సజ్దా చేశారు, కాని ఇబ్లీస్ చేయలేదు" అని చెప్పడం ఎంత వరకు సబబు? దీనికి సమాధానం ఇది: దైవదూతలకు సజ్దా ఆదేశం ఇవ్వడం అంటే అర్థం, భువిలోని సమస్త సృష్టితాలు, భూగోళం పరిధిలో దైవదూతల ఆధ్వర్యాన జీవిస్తున్నవన్నీ మానవునికి విధేయత పాటించాలన్నది. తదనుగుణంగా దైవదూతలతోపాటు ఈ సృష్టితాలన్నీ సజ్దా చేశాయి. కాని ఇబ్లీస్ వీరికి తోడుగా నిలువడానికి సమ్మతించలేదు. ('ఇబ్లీస్' అనే పదానికి అర్థం తెలుసుకునేందుకు అల్ మూ'మినూన్ : పాదసూచి 73 చూడండి)

49. భావమేమిటంటే , మీరు విధేయత పాటించడానికీ, దాస్యం, ఆరాధనలు చేయడానికీ షైతానులు ఎలా అర్హులయ్యారు? మీ దాస్యానికి అర్హుడయినవాడయితే కేవలం సృష్టికర్త ఒక్కడే కాగలడు. ఈ షైతానుల స్థితి ఏమిటంటే, భూమీ ఆకాశాల సృష్టిలో వీరు పాల్గొనడం సుదూర విషయం, వీరు స్వయంగానే సృష్టితాలు కదా.

50. ఇంతకు పూర్వం ఖుర్ఆన్‌లో పలుచోట్ల ప్రస్తావించిన విషయాన్నే ఇక్కడ మళ్ళీ పునరుక్తం చేయడం జరిగింది. అల్లాహ్ ఆదేశాలను, ఆయన చూపిన మార్గదర్శనాన్ని కాదని మరెవరి ఆదేశాలను, మార్గదర్శనాన్ని అనుసరించినా అది వాస్తవంగా అతన్ని దైవత్వంలో భాగస్వామిగా పరిగణించడమే అవుతుంది. మనిషి ఆ దైవేతరుణ్ణి నోటితో దేవుని సహవర్తి అని ప్రకటించినా, ప్రకటించకపోయినా వాస్తవం మాత్రం అదే. పైగా మనిషి ఆ దైవేతర శక్తులను తూలనాడుతూ కూడా దైవాదేశాలకు ప్రతిగా వాటి ఆదేశాలను పాటిస్తున్నట్లయితే అప్పుడు కూడా అతడు దైవంతోపాటు ఇతరుల్ని సహవర్తులుగా ఎంచి బహుదైవారాధన అపరాధానికి పాల్పడిన వాడవుతాడు. కాగా షైతానుల వ్యవహారంలో మనం చూస్తూనే ఉంటాము, ప్రతి ఒక్కరు వాటిని శపిస్తూ ఉంటారు. అయినప్పటికీ జనం వాటిని అనుసరిస్తారు. ఖుర్ఆన్ వీరందరినీ నిందిస్తోంది–మీరంతా షైతానుల్ని దేవుని సహవర్తులుగా భావిస్తున్నారని. ఈ షిర్క్ లేదా బహుదైవారాధన విశ్వాస ప్రధానమయింది కాదు. ఆచరణాత్మకమయింది. ఖుర్ఆన్ దీన్ని కూడా షిర్క్‌గానే పరిగణిస్తోంది. ఇంకా వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – అన్‌నిసా: పాదసూచికలు 91, 145; అల్ అన్‌ఆమ్: పాదసూచికలు 87, 107; అత్ తౌబా: పాదసూచిక 31; ఇబ్రాహీమ్: పాదసూచిక 32; మర్యమ్:పాదసూచిక 27; అల్ మూ'మినూన్: పాద సూచిక 41; అల్ ఫుర్‌కాన్: పాదసూచిక 56; అల్ కసస్: పాదసూచిక 86; సబా:

وَلَقَدْ صَرَّفْنَا فِي هٰذَا الْقُرْاٰنِ لِلنَّاسِ مِنْ كُلِّ مَثَلٍ ۭ وَكَانَ الْاِنْسَانُ اَكْثَرَ شَيْءٍ
جَدَلًا ۝ وَمَا مَنَعَ النَّاسَ اَنْ يُّؤْمِنُوْٓا اِذْ جَاۗءَهُمُ الْهُدٰى وَيَسْتَغْفِرُوْا رَبَّهُمْ اِلَّآ
اَنْ تَاْتِيَهُمْ سُنَّةُ الْاَوَّلِيْنَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ قُبُلًا ۝ وَمَا نُرْسِلُ الْمُرْسَلِيْنَ
اِلَّا مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۚ وَيُجَادِلُ الَّذِيْنَ كَفَرُوْا بِالْبَاطِلِ لِيُدْحِضُوْا بِهِ
الْحَقَّ وَاتَّخَذُوْٓا اٰيٰتِيْ وَمَآ اُنْذِرُوْا هُزُوًا ۝ وَمَنْ اَظْلَمُ مِمَّنْ ذُكِّرَ بِاٰيٰتِ رَبِّهٖ
فَاَعْرَضَ عَنْهَا وَنَسِيَ مَا قَدَّمَتْ يَدٰهُ ۭ اِنَّا جَعَلْنَا عَلٰي قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ
يَّفْقَهُوْهُ وَفِيْٓ اٰذَانِهِمْ وَقْرًا ۭ وَاِنْ تَدْعُهُمْ اِلَى الْهُدٰى فَلَنْ يَّهْتَدُوْٓا اِذًا اَبَدًا ۝

54 – 55 మేము ఈ ఖుర్ఆన్‌లో జనులకు విభిన్న రీతులలో బోధపరిచాము, కాని మానవుడు మాచెడ్డ జగడాలమారి. వారి ముందుకు మార్గబోధన వచ్చినప్పుడు దాన్ని నమ్మకుండా, తమ ప్రభువు సన్నిధిలో క్షమాభిక్ష అర్థించకుండా ఇంతకూ వారిని వారించినదేమిటీ? మరేమీ కాదు, గతించిన జాతుల పట్ల జరిగినదంతా తమకూ సంభవించాలని గాని లేదా శిక్ష దాపురిస్తూ ఉండగా ప్రత్యక్షంగా చూడాలని గాని వారు నిరీక్షిస్తున్నారే తప్ప మరేమీ కాదు![52]

56 – 57 మేము దైవ సందేశహరుల్ని, శుభవార్తనిచ్చే వారుగా హెచ్చరిక చేసే వారుగా తప్ప మరే సేవలు అందజేసే ఉద్దేశ్యంతోనూ పంపము.[53] కాని తిరస్కారుల పరిస్థితి ఏమిటంటే, వారు మిథ్యా ఆయుధాలు పట్టుకుని సత్యాన్ని లొంగదీసే కృషి చేస్తారు, వారు నా ఆయత్‌లను, వారికి చేయబడిన హెచ్చరికల్ని పరిహాసప్రాయంగా పరిగణించారు. కాని ఒక వ్యక్తికి అతని ప్రభువు వచనాలను వినిపించి హితవు గరపగా అతను వాటికి విముఖుడయి, తాను స్వయంగా తన కోసం ముందే చేతులారా సమకూర్చుకున్న సాధనాల దుష్పరిణామఫలాన్ని మరచిపోతే అతనికన్నా దుర్మార్గుడు మరెవడు కాగలడు? (ఎవరయితే ఈ వైఖరినవలంబించారో) వారి హృదయాలపైన మేము ముసుగులు కప్పివేశాము, అవి వారిని ఖుర్ఆన్ మాటలు అర్థం చేసుకోనివ్వవు. వారి చెవులలో మేము మాంద్యాన్ని సృష్టించాము. నీవు వారిని సన్మార్గం వైపునకు ఎంత పిలిచినా వారు ఈ స్థితిలో ఎన్నడూ రుజుమార్గాన్ని పొందలేరు.[54]

పాదసూచికలు 59, 60, 61, 62, 63; యాసీన్ : పాదసూచిక 53; అష్షూరా : పాదసూచిక 38; అల్ జాసియా: పాదసూచిక 30.

51. వ్యాఖ్యాతలు ఈ ఆయత్‌కు రెండు భావాలు చెప్పారు. ఒకటి, మేము అనువాదంలో అవలంబించింది. రెండు, "మేము వారి మధ్యన వైషమ్యం సృష్టిస్తాము" అన్నది. అంటే ప్రపంచంలో వారి మధ్యన ఉన్న మైత్రి పరలోకంలో శత్రుత్వంగా మారిపోతుందన్నమాట.

52. అంటే, ఆధారాలు, వాదనల రీత్యా మాత్రం ఖుర్ఆన్ సత్యాన్ని విశదపరచడంలో ఎలాంటి లోపం రానివ్వలేదు.

وَ رَبُّكَ الْغَفُوْرُ ذُو الرَّحْمَةِ ؕ لَوْ يُؤَاخِذُهُمْ بِمَا كَسَبُوْا لَعَجَّلَ
لَهُمُ الْعَذَابَ ؕ بَلْ لَّهُمْ مَّوْعِدٌ لَّنْ يَّجِدُوْا مِنْ دُوْنِهٖ مَوْئِلًا ﴿۵۸﴾
وَ تِلْكَ الْقُرٰۤى اَهْلَكْنٰهُمْ لَمَّا ظَلَمُوْا وَ جَعَلْنَا لِمَهْلِكِهِمْ مَّوْعِدًا ﴿۵۹﴾ ع ۸

58 నీ ప్రభువు ఎంతో మన్నించేవాడు, మరెంతో కరుణించేవాడు. ఆయన వారి చేష్టలకు వారిని పట్టుకోదలిస్తే అనతి కాలంలోనే శిక్షను పంపించేవాడే. కాని వారికి వాగ్దాన సమయం ఒకటి నిర్ణయమయి ఉంది, ఆయన్నుంచి మాత్రం, తప్పించుకు పారిపోయే దారి ఏదీ వారు పొందలేరు.[55]

59 ఈ శాపగ్రస్త జనావాసాలు మీ ముందున్నాయి.[56] వారు అత్యాచారానికి పాల్పడగా మేము వారిని సర్వనాశనం చేశాము, వారిలో ప్రతి ఒక్క వినాశానికీ మేము సమయం నిర్ణయించి పెట్టాము. (ع 8)

మనసును, మస్తిష్కాన్నీ ఆకర్షించేందుకు, ప్రభావశీల మయిన పద్ధతులు అవలంబించవీలున్న విధానాలు అన్నీ ఉత్తమ రీతిలో అవలంబించడం జరిగింది. ఇక సత్య స్వీకారానికి వారికి అడ్డు వస్తున్న విషయం ఏమిటో? ఇప్పుడు వారు కేవలం శిక్షపడాలని మాత్రమే ఎదురుచూస్తున్నారు. చెప్పుదెబ్బలు తింటేగాని చక్కబడరన్న మాట.

53. ఈ ఆయత్ అర్థాలు కూడా రెండు విధాలుగా చెప్పుకోవచ్చు, రెండూ ఇక్కడ సరిగ్గా అతుకుతాయి. ఒకటి, దైవ సందేశహరులను మేము పంపడానికి కారణం, తీర్పు సమయం రాకముందే జనుల్ని హెచ్చరించాలన్నది. విధేయత వల్ల కలిగే సత్ఫరిణామాన్ని, అవిధేయత వల్ల దాపురించే దుష్పరిణామాన్ని గురించి అప్రమత్తం చేయాలన్నది. కాని అవివేక జనం ఇలా ముందుగా పంపే హెచ్చరికల వల్ల ఎలాంటి ప్రయోజనమూ పొందరు. దైవప్రవక్త వారిని ఏ దుష్పరిణామం నుండి రక్షించాలని కోరుకుంటాడో సరిగ్గా ఆ దుష్పరిణామాన్నే చూడాలని పట్టుపడతారు.

రెండవ భావం, వారు శిక్షనే చూడాలని ఇష్టపడితే వారు దాన్ని తెప్పించమని దైవప్రవక్తను కోరడం తప్పు. ఎందుకంటే, ప్రవక్తలు శిక్షను విధించేందుకు రారు, శిక్షకు ముందు కేవలం హెచ్చరించడానికే పంపబడతారు.

54. అంటే, ఆధారాలు, వాదనలు, శ్రేయోభిలాషతో కూడుకున్న హితోపదేశాలు–వీటికి ప్రతిగా ఒక వ్యక్తి లేదా ఒక వర్గం వాదులాటకు ఉపక్రమిస్తే, సత్యాన్ని అబద్ధం తోనూ, మోసం, వంచనలతోనూ ఎదుర్కొన్నట్లయితే, తన చేష్టల దుష్పరిణామాన్ని కనులారా చూసుకోవడానికి పూర్వమే ఎవరయినా బోధపరచినా తప్పును ఒప్పుకోవ డానికి సిద్ధపడకపోతే– అల్లాహ్ ఇలాంటి వారి హృద యాన్ని మూసి తాళం వేసేస్తాడు. వారి చెవులు ప్రతి సత్యనినాదాన్ని వినడానికి చెవిటివయిపోతాయి. ఇలాంటి వారు హితోపదేశం ద్వారా మాట వినరు, వినాశకూపంలో పడిన తరువాతనే వారికి నమ్మకం కలుగుతుంది– తాము తిరిగి చూడకుండా సాగిపోయిన దారి, వినాశానికి రాచ మార్గమని!

55. అల్లాహ్ అనుసరించే విధానం, ఒకరి వల్ల తప్పు జరిగినప్పుడు వెంటనే పట్టుకుని అతన్ని శిక్షించడం కాదు. తన కారుణ్య స్వభావానికి తగిన రీతిలో అపరాధుల్ని పట్టుకోవడంలో ఆయన తొందరపాటుతో వ్యవహరించడు. బహుధా వారికి సర్దుకునే అవకాశం కల్పిస్తాడు. కాని ఈ సడలింపు విధానాన్ని తప్పుగా ఊహించుకుని, తాము ఏమి చేస్తూ ఉన్నా తమను ఎన్నడూ విచారించడమంటూ జరగదని భ్రమపడే వారు శుద్ధ అవివేకులు.

56. ఇది ఒక సంకేతం. ఇందులో సబా, సమూద్, మద్‌యన్, లూత్ జాతి ప్రజల శిథిల నగరాలను సూచిం చడం జరిగింది. కురైష్ జనులు తమ వాణిజ్య ప్రయాణా

وَإِذْ قَالَ مُوسَىٰ لِفَتَاهُ لَا أَبْرَحُ حَتَّىٰ أَبْلُغَ مَجْمَعَ الْبَحْرَيْنِ أَوْ أَمْضِيَ حُقُبًا ﴿٦٠﴾

60 - 65 (కాస్త వీరికి మూసాకు ఎదురయిన సంఘటనా గాథను వినిపించు) అప్పుడు మూసా తన సేవకుడికి చెప్పాడు, "నేను రెండు నదుల సంగమానికి చేరనంత వరకు నా పయనాన్ని ఆపను, లేకపోతే ఒక సుదీర్ఘ కాలం వరకు నేను నడుస్తూనే ఉంటాను."[57]

లలో వస్తూ పోతూ వీటిని చూసేవారు. అరేబియాలోని ఇతర ప్రజలకు కూడా వీటిని గురించి బాగా తెలుసు.

57. ఈ దశలో ఈ గాథను వినిపించడంలో గల ఉద్దేశం, తిరస్కారులు, విశ్వాసులు ఉభయులనూ ఒక ముఖ్యమయిన యదార్థాన్ని గురించి హెచ్చరించడం. ప్రపంచంలో సంభవించేదంతా చూసి, బాహ్యాన్ని మటుకే చూడగలిగే స్థూలదృష్టి, తద్వారా పూర్తిగా తప్పుడు ఫలితాలను సంగ్రహిస్తూ ఉంటుంది. అల్లాహ్ ఏ ఔచితీ విజ్ఞతల దృష్ట్యా ఆ పనులు నిర్వహిస్తాడో అవి దాని దృష్టిలో ఆనవు. దౌర్జన్యపరులు వృద్ధివికాసాలు చెందడం, నిరపరాధులు కష్టాలపాలవడం, అవిధేయులపై బహుమానాల వర్షం కురియడం, విధేయులను ఆపదల దండు ముసురుకోవడం, దుర్వర్తనులు సుఖవిలాసాలలో తులతూగడం, సజ్జనులు దారిద్ర్యంలో మ్రగ్గడం– ఈ దృశ్యాలు అనుదినం మానవులకు కానవస్తూనే ఉంటాయి. జనులు కేవలం, వీటి అసలు మూలాన్ని ఎరుగరు గనుక, వీటివల్ల సాధారణంగా వారి మనస్సుల్లో చిక్కులు, అపార్థాలు పుడతాయి. తిరస్కారులు, అత్యాచారులు వీటి ద్వారా గ్రహించే ఫలితం ప్రకారం, ఈ ప్రపంచం చీకటి రాజ్యమని, దీనికి పాలకుడెవడూ లేడని, ఉన్నా అవకతవకల పాలకుడనీ అనుకుంటారు. ఇక్కడ ఎవరికి ఏది ఇష్టమయితే అదే చేసుకుంటూ ఉంటారని, ఎవరూ అడిగేవాడు లేడని భావిస్తారు. విశ్వాసులు ఇలాంటి సంఘటనలు చూసి నిరాశావహులవుతారు. తరచుగా కఠిన పరీక్షలు జరిగే సందర్భంలో వారి విశ్వాసం కూడా డోలాయమానమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లోనే అల్లాహ్ హజ్రత్ మూసా (అ)కు, తన పథకరంగం పైని తెరలు తొలగించి దాని ఒక రూపం కాస్త చూపించాడు. తద్వారా, ఇక్కడ రేబవళ్ళు జరిగేదంతా ఏ ఏ కారణాలు, ఏ ఔచిత్యాల దృష్ట్యా జరుగుతుందో సంఘటనల బాహ్యరూపం, వాటి అంతర్గత రూపంకన్నా ఎంతగా భిన్నమయి ఉంటుందో ఆయన తెలుసుకోవాలన్నది ఉద్దేశం.

హజ్రత్ మూసా(అ)కు ఈ సంఘటన ఎప్పుడు ఎక్కడ సంభవించిందో ఖుర్ఆన్ దాన్ని విశదపరచడం లేదు. హదీసు గ్రంథాల్లో 'ఖఫీ' ఉల్లేఖించిన ఒక ఉల్లేఖనం దొరుకుతుంది. అందులో ఆయన ఇబ్ను అబ్బాస్ చెప్పినట్లు ఒక మాటను ఉటంకించారు. దాని ప్రకారం, ఫిర్ఔన్ అంతమయిన తరువాత ప్రవక్త మూసా (అ) ఈజిప్ట్‌లో తన జాతికి ఆవాసం ఏర్పరచినప్పుడు ఈ సంఘటన సంభవించింది. కాని బుఖారి తదితర హదీసు గ్రంథాల్లో ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖించినవే ఇతర బలవత్తరమయిన ఉల్లేఖనాలున్నాయి, అవి దీన్ని బలపరచవు. ఫిర్ఔన్ హతమయిన తరువాత మహనీయ మూసా (అ) మరెప్పుడయినా ఈజిప్ట్‌లో కొంతకాలమయినా గడిపారన్నట్లు మరే ఇతర ఆధారం ద్వారాను రుజువు కాదు. దీనికి భిన్నంగా ఖుర్ఆన్ విశదీకరణల ప్రకారం, ఈజిప్ట్ నుండి నిష్క్రమించిన తరువాత ఆయన జీవన కాలమంతా సినాయ్‌లోను, తయ్యలోను గడిచింది. అందువల్ల పైనుదాహరించిన ఉల్లేఖనం ఆమోదయోగ్యం కాదు. కాని మనం స్వయంగా ఈ గాథ వివరాలను పరిశీలిస్తే రెండు విషయాలు స్పష్టంగా తేలుతాయి. ఒకటి, ఈ పరిశీలనలు ప్రవక్త మూసా (అ)కు ఆయన దైవదౌత్య ప్రారంభ కాలంలో చేయించబడి ఉంటాయి. సాధారణంగా దైవప్రవక్తలకు దైవదౌత్య ప్రారంభంలోనే ఇలాంటి బోధనలు, శిక్షణలు అవసరమవుతాయి. రెండు, ముస్లిములు మక్కా పుణ్యపురిలో ఎదుర్కొంటున్న పరిస్థితులనే బనీ ఇస్రాయీల్

ఖిజర్, మూసా (అ) ల గాథకు సంబంధించిన పటం



కూడా ఎదుర్కొంటున్న కాలంలో హజ్రత్ మూసా(అ)కు ఈ పరిశీలనలు చేయించడం అవసరమయి ఉంటుంది. ఈ రెండు కారణాల వల్ల మేము ఇలా ఊహిస్తున్నాము (నిజ జ్ఞానమయితే అల్లాహ్‌కే ఉంది): ఈ సంఘటన జరిగిన కాలంలో ఈజిప్ట్‌లో ఫిర్‌ఔన్ అత్యాచారాలు బనీ ఇస్రాయీల్‌పైన కొనసాగుతున్నాయి. కురైష్ నాయకుల్లా ఫిర్‌ఔన్, అతని సభాసదులు సయితం దైవశిక్ష రావడంలో జాప్యాన్ని చూపి తమను అడిగేవాడు పైన మరొకడెవడూ లేడనే అనుకుంటున్నారు. మక్కాలోని ముస్లిముల్లా ఈజిప్ట్ ముస్లిములు కూడా ఆవేదనతో, 'దేవా, ఈ దుర్మార్గులకు బహుమానాలు, మాకు ఈ విపత్తుల వర్షం ఇంకా ఎంత కాలమని?' అని ప్రశ్నిస్తున్నారు. కడకు హజ్రత్ మూసా కూడా ఇలా మొరపెట్టుకున్నారు, "ప్రభూ! నీవు ఫిర్‌ఔన్, అతని సభాసదులకు ప్రాపంచిక జీవితపు సకల భోగ భాగ్యాలు, ధన సంపదలు ప్రసాదించావు, వారు ప్రపంచాన్ని నీ దారినుండి మళ్ళించడానికా ఇదంతా?" (ఖుర్ఆన్ అవగాహనం, మూడవ సంపుటం, యూనుస్ : 88)

మా ఈ ఊహ సరయినదయితే, బహుశా హజ్రత్ మూసా (అ) చేసిన ఈ ప్రయాణం సూడాన్ వైపుగా జరిగి ఉంటుందని కూడా ఊహించవచ్చు. రెండు నదుల సంగమం (మజ్మ అత్ బహ్రైన్) అంటే నేడు ఖర్‌తౌమ్ నగరమున్న స్థలానికి దగ్గర నైలు నది ఉపనదులు రెండు, అల్ బహ్రుల్ అబ్‌యజ్, అల్ బహ్రుల్ అజ్‌రక్ వచ్చి కలిసే చోటయి ఉంటుంది (చూడండి పటం). హజ్రత్ మూసా (అ) తన జీవితం మొత్తం గడిపిన ప్రాంతాల్లో ఈ ఒక్క స్థలం తప్ప మరెక్కడా నదుల 'సంగమం' కానరాదు.

బైబిల్ ఈ సంఘటనను గురించి మౌనం వహించింది. అయితే తల్మూద్‌లో మటుకు దీని ప్రస్తావన ఉంది. కాని దీన్ని హజ్రత్ మూసా (అ)కు సంబంధించిందిగా కాక 'రబ్బీ యహూహానాన్ బిన్ లావి'కి సంబంధించిందిగా అది అభివర్ణిస్తుంది. దాని ప్రకారం: ఈ సంఘటన ఆ రబ్బీకి హజ్రత్ ఇల్యాస్ సహచర్యంలో సంభవించింది, ప్రపంచం నుండి సజీవులుగా పైకి లేపుకుపోయిన తరువాత ఆయన్ని దైవదూతలలో చేర్చుకోవడం జరిగింది, ఆయనకు ప్రపంచ నిర్వహణాభారం అప్పగించబడింది (The Talmud selection by H Polano- pp313-16). మరో విషయమూ సంభవమే, 'నిర్గమం' (Exodus)కు పూర్వపు అనేక సంఘటనల మాదిరిగానే ఈ సంఘటన వివరాలు కూడా బనీ ఇస్రాయీల్ వద్ద వాటి నిజ స్వరూపంలో భద్రంగా లేకపోవటం వల్ల శతాబ్దుల తరువాత వారు ఘటనల క్రమాన్ని కలగాపులగం చేసుకుని ఉండవచ్చు. తల్మూద్‌లోని ఈ ఉల్లేఖనాన్ని పురస్కరించుకుని ముస్లిములలో కొందరు, ఖుర్ఆన్‌లో ఇక్కడ ప్రస్తావించిన 'మూసా' ప్రవక్త హజ్రత్ మూసా (అ) కాదని మరో వేరే మూసా అని అభిప్రాయపడ్డారు. కాని తల్మూద్‌లోని ప్రతి ఉల్లేఖనం తప్పనిసరిగా సరయిన చరిత్రగా పరిగణించడానికి వీల్లేదు. ఖుర్ఆన్‌లో ఎవరో అనామకుడయిన మూసాను ఇలా ప్రస్తావించడం జరిగి ఉంటుందని మనం అనుకోవడానికీ ఎలాంటి సమంజసమయిన కారణమూ లేదు. పోతే, చాలా ప్రామాణికమయిన హదీసులలో హజ్రత్ ఉబై బిన్ కఅబ్ ఉల్లేఖనం ఒకటి ఉంది; అందులో స్వయంగా ప్రవక్త మహనీయులు (స) ఈ గాథను విశదీకరిస్తూ ఇక్కడ మూసా అంటే బనీ ఇస్రాయీల్ ప్రవక్త హజ్రత్ మూసా(అ) యే అని సెలవీయగా తల్మూద్‌లోని వివరణను ముస్లిములు పట్టించుకునే అవసరం ఉండదు.

పాశ్చాత్య దేశాల ప్రాచ్యశాస్త్ర నిపుణులు తమ పద్ధతినను సరించి, దివ్యఖుర్ఆన్‌లోని ఈ గాథకు మూలం ఏమయి ఉంటుందని పరిశోధించడానికి ప్రయత్నించారు. ఫలితంగా మూడు గాథలను వేలుపెట్టి చూపారు, ఆ మూలాల నుండి మహనీయ ముహమ్మద్ (స) దీన్ని కాపీ చేసి ఒక గాథగా రూపొందించుకుని, ఇది తనకు వహీగా అవతరించిందని ప్రకటించారని వాదించారు. ఆ మూడు గాథలలో ఒకటి, గిల్‌గామీష్ గాథ, రెండు, సిరియాక్ భాషలో అలెగ్జాండర్ గాథ, మూడు మేము పైన పేర్కొన్న యూదు ఉల్లేఖనం. కాని ఈ దుష్ట స్వభావులు సశాస్త్రీయత పేరిట చేసే పరిశోధనల్లో మొదటే నిర్ణయించుకుంటారు, ఎట్టి పరిస్థితిలోనూ దివ్య ఖుర్ఆన్‌ని, దైవం పంపిన గ్రంథమని ఒప్పుకోరాదని. అందువల్ల ఎలాగయినా, ఎక్కడి

నుంచి అయినా రుజువులు తీసుకువచ్చి, మహనీయ ముహమ్మద్ (స) ఇందులో అందజేసినదంతా ఫలానా ఫలానా చోటి నుండి చోరీ చేసి తెచ్చిన విషయాలు, సమాచారాలే అని నిరూపించాలని తీర్మానించుకుంటారు. ఈ విధమయిన పరిశోధనలో వీరు ఎంత నిర్లజ్జగా సాగదీసి భూమ్యాకాశాలకు నిచ్చెనలు కడతారంటే, అప్రయత్నంగా జుగుప్స కలుగుతుంది. ఇదే పరిశోధన అయినట్లయితే ఇలాంటి శాస్త్రీయతకు, ఇటువంటి పరిశోధనకు ఛీ అనాలని అనిపిస్తుంది. ఒక సాధారణ విద్యార్థి వీరి నుంచి నాలుగు ప్రశ్నలకు జవాబు రాబట్టగలిగితే వారి ఈ దురభిమాన పూరితమయిన అబద్ధీకరణ పటాపంచలయి పోతుంది.

ఒకటి, కొన్ని ప్రాచీన పుస్తకాలలో ఖుర్ఆన్‌లోని ఏదో ఒక విషయానికి పోలిన ప్రస్తావన చూసి, ఖుర్ఆన్ చెప్పేది తప్పనిసరిగా ఆ పుస్తకాల నుండి పరిగ్రహించిందే అని చెప్పడానికి మీ వద్ద ఉన్న ఆధారమేమిటీ?

రెండు, విభిన్న భాషల్లోని ఏ ఏ గ్రంథాలను మీరు ఖుర్ఆన్ లోని గాథలకు, ఇతర ప్రకటనలకు మూలాలని పరిగణిస్తున్నారో వాటి పట్టిక ఒకటి తయారుచేస్తే అదొక గ్రంథాలయానికి చెందిన పట్టికగా రూపొందుతుంది. అలాంటి గ్రంథాలయం ఆనాడు మక్కా నగరంలో ఉండేదా? విభిన్న భాషల అనువాదకులు మక్కాలో కూర్చుని, మహనీయ ముహమ్మద్ (స) కోసం విషయ సేకరణ చేసిపెట్టేవారా? అలా కాని పక్షంలో మీరు చెప్పే దానికంతటికీ ఆధారం కేవలం, ప్రవక్త మహనీయులు (స) దైవదౌత్యానికి అనేక సంవత్సరాల పూర్వం అరేబియా భూభాగం దాటి చేసిన రెండు మూడు ప్రయాణాలే అయినట్లయితే ఆ వాణిజ్య ప్రయాణాలలో ప్రవక్తశ్రీ ఎన్ని గ్రంథాలయాలు నకలు చేసుకుని ఉంటారు, లేదా ఎన్నింటిని కంఠస్థం చేసుకుని ఉంటారు? పైగా దైవదౌత్య ప్రకటనకు ఒక్క రోజు ముందు కూడా ఇలాంటి సమాచారం తనకు తెలిసినట్లు ఆయన మాటల్లో మచ్చుకయినా కానరాకపోవడానికి సహేతుకమయిన కారణం ఏమిటీ?

మూడు, మక్కా తిరస్కారులు, యూదులు, క్రైస్తవులు మీలాగానే, ముహమ్మద్ (స) ఈ విషయాలు ఎక్కడి నుండి సేకరించి తెస్తున్నారో అని అన్వేషిస్తూ ఉండేవారు. కాని ప్రవక్తశ్రీ సమకాలీనులకు మీరు చెప్పే ఈ విషయాపహరణ భోగట్టా తెలియకపోవడానికి కారణమేమయి ఉంటుందో కాస్త చెప్పగలరా? వారి సమక్షంలోనయితే పలుమార్లు సవాళ్ళు విసరబడేవి, ఈ ఖుర్ఆన్ దైవికంగా అవతరింపజేయబడుతోందని, 'వహీ' తప్ప దీనికి మరో మూలం లేదని, దీన్ని మీరు మానవ వచనమని అనే మాటయితే మానవుడు ఇలాంటి వచనాన్ని రచించగలడని రుజువు చేయండని మాటిమాటికీ ఛాలెంజి చేయబడేది. ఈ ఛాలెంజి ఆయన సమకాలీనులయిన ఇస్లాం విరోధుల నడుములనే విరగ్గొట్టింది. ఖుర్ఆన్ పరిగ్రహించిన మూలాధారం ఇదేనని ఒక న్యాయశీలుడయిన మనిషి విశ్వసించడం కాదు, కనీసం అనుమానించే ఆస్కారమయినా కలిగేటటువంటి దాన్ని సూచించలేకపోయారు. ఆ సమకాలీనులు తమ పరిశోధనలో ఎందుకు సఫలీకృతులు కాలేకపోయారు, మరి వెయ్యి, పన్నెండు వందల సంవత్సరాల తరువాత నేడు ఇస్లామ్ విరోధులు ఈ విజయం ఎలా సాధించారు? అన్నదే ప్రశ్న.

అన్నింటికన్నా ముఖ్యమయిన చివరి ప్రశ్న ఏమిటంటే, ఏది ఏమయినా ఖుర్ఆన్ దైవం చేత అవతరింపజేయబడిన గ్రంథమయి ఉండటం సంభవమే. దానికి పూర్వపు శతాబ్దుల కాలంలో మౌఖిక ఉల్లేఖనాల ద్వారా రూపుమారుతూ జనులకు కథలుగా అంది చెలామణిలోకి వచ్చిన అనేక చారిత్రక సంఘటనలను అది సరిదిద్ది, సరయిన సమాచారంతోపాటు అందజేయడం అన్నదీ సంభవమే. ఇలా జరిగే అవకాశమయితే ఎలాగూ ఉంది. ఈ సంభవాన్ని ఏ సహేతుకమయిన వాదన ఆధారంగా త్రోసి పుచ్చారు? దానికి బదులు జనుల మధ్య మౌఖిక ఉల్లేఖనాల ద్వారా, కథల రూపంలో చెలామణి అవుతున్న గాథల నుండే ఖుర్ఆన్ పరిగ్రహించబడి ఉండటం సంభవమన్న విషయాన్నే పరిశోధనకు మూలంగా ఎందుకు పరిగణిం

فَلَمَّا بَلَغَا مَجْمَعَ بَيْنِهِمَا نَسِيَا حُوتَهُمَا فَاتَّخَذَ سَبِيلَهُ فِي الْبَحْرِ سَرَبًا ﴿٦١﴾ فَلَمَّا جَاوَزَا
قَالَ لِفَتَاهُ آتِنَا غَدَاءَنَا لَقَدْ لَقِينَا مِن سَفَرِنَا هَٰذَا نَصَبًا ﴿٦٢﴾ قَالَ أَرَأَيْتَ إِذْ أَوَيْنَا
إِلَى الصَّخْرَةِ فَإِنِّي نَسِيتُ الْحُوتَ وَمَا أَنسَانِيهُ إِلَّا الشَّيْطَانُ أَنْ أَذْكُرَهُ ۚ وَاتَّخَذَ
سَبِيلَهُ فِي الْبَحْرِ عَجَبًا ﴿٦٣﴾ قَالَ ذَٰلِكَ مَا كُنَّا نَبْغِ ۚ فَارْتَدَّا عَلَىٰ آثَارِهِمَا قَصَصًا ﴿٦٤﴾
فَوَجَدَا عَبْدًا مِّنْ عِبَادِنَا آتَيْنَاهُ رَحْمَةً مِّنْ عِندِنَا وَعَلَّمْنَاهُ مِن لَّدُنَّا عِلْمًا ﴿٦٥﴾

కాగా, వారిరువురూ ఆ నదుల సంగమానికి చేరుకున్నప్పుడు తమ చేప పట్ల ఏమరుపాటుకు లోనయ్యారు, అది జారుకుని నదిలోకి సొరంగమే ఉన్నట్లుగా వెళ్ళిపోయింది. ముందుకు వెళ్ళిన తరువాత మూసా తన సేవకుడికి ఇలా పురమాయించాడు, "మా పొద్దుటి భోజనం ఇలా తీసుకురా, నేటి ప్రయాణంలోనయితే మేము బాగా అలసిపోయాము." సేవకుడు విన్నవించుకున్నాడు, "చూశారా, ఎంత పనయిందో, మనం ఆ బండరాయి దగ్గర ఆగినప్పుడు చేప విషయం నాకు గుర్తులేకపోయింది, షైతానే నన్ను మతిమరపునకు గురి చేశాడు, నేను దాని ప్రస్తావన (మీతో చేయడం) మరచేపోయాను. చేప విచిత్రంగా జారుకుని నదిలోకి వెళ్ళిపోయింది." మూసా వెంటనే అన్నాడు, "అదే కదా మనం వెదుకుతున్నది."[58] తదనుగుణంగా వారు ఇరువురూ తమ అడుగుజాడల ఆధారంగా మళ్లీ వెనక్కి మరలి వెళ్ళారు. అక్కడ వారు మా దాసుల్లో ఒక దాసుణ్ణి చూశారు, అతన్ని మేము మా కారుణ్యంతో సత్కరించి ఉన్నాము ఇంకా, మా వద్దనున్న ఒక ప్రత్యేక జ్ఞానాన్ని ప్రసాదించిపెట్టాము.[59]

చవలసి వచ్చింది? దీనికి మతపరమయిన దురభిమానం, వైషమ్యం తప్ప మరే కారణం ఏదయినా చూపడం సాధ్యమా?

ఈ ప్రశ్నలను ఏ వ్యక్తి పరిశీలించినా, ప్రాచ్య శాస్త్ర విద్వాంసులు 'శాస్త్రీయత' పరిశోధనల పేరిట ముందుంచి నదంతా వాస్తవంగా ఒక గంభీర జ్ఞానాన్వేషి ఏ మాత్రం ఖాతరు చేయవలసిన విషయాలు కావన్న నిర్ణయానికి రాక తప్పదు.

58. అంటే గమ్యస్థానానికి గుర్తు ఇదే కదా. దీన్నిబట్టి ఈ ప్రయాణం హజ్రత్ మూసా (అ) దైవాదేశం మేరకే చేస్తున్నారని దానంతట అదే ద్యోతకమవుతోంది. ఆయనకు తెలిపిన గమ్యస్థానపు గుర్తు ప్రకారం, వారి భోజనంలోని చేప మాయమయిపోయిన చోటే ఆయన కలుసుకోవలసిన పెద్ద మనిషి తారసపడే చోటు.

59. ఆ పెద్ద మనిషి పేరు సమస్త ప్రామాణిక హదీసుల్లో 'ఖిజర్' అని తెలుపడం జరిగింది. అందువల్ల, ఇస్రాయీలీయుల ఉల్లేఖనాలకు ప్రభావితులయి ఈ గాథను హజ్రత్ ఇల్యాస్ (అ)కు ఆపాదించేవారి మాటల్ని పట్టించుకునే అవసరంలేదు. వారి ఈ మాట, ప్రవక్తశ్రీ (స) సెలవిచ్చిన దానికి విరుద్ధంగా ఉండటం వల్ల మాత్రమే తప్పయినది కాదు, హజ్రత్ ఇల్యాస్, హజ్రత్ మూసా తరువాత ఎన్నో వందల ఏళ్ళకు పుట్టడం కారణంగానూ అది అర్థవిహీనమయినది.

హజ్రత్ మూసా (అ) సేవకుని పేరు కూడా ఖుర్ఆన్‌లో లేదు. కాని కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఆయన హజ్రత్

قَالَ لَهُ مُوْسٰى هَلْ اَتَّبِعُكَ عَلٰٓى اَنْ تُعَلِّمَنِ مِمَّا عُلِّمْتَ رُشْدًا ﴿٦٦﴾ قَالَ اِنَّكَ
لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٦٧﴾ وَكَيْفَ تَصْبِرُ عَلٰى مَا لَمْ تُحِطْ بِهٖ خُبْرًا ﴿٦٨﴾ قَالَ
سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ صَابِرًا وَّلَآ اَعْصِيْ لَكَ اَمْرًا ﴿٦٩﴾ قَالَ فَاِنِ اتَّبَعْتَنِيْ فَلَا
تَسْـَٔلْنِيْ عَنْ شَيْءٍ حَتّٰٓى اُحْدِثَ لَكَ مِنْهُ ذِكْرًا ﴿٧٠﴾ فَانْطَلَقَا ۖ حَتّٰٓى اِذَا رَكِبَا فِي
السَّفِيْنَةِ خَرَقَهَا ۭ قَالَ اَخَرَقْتَهَا لِتُغْرِقَ اَهْلَهَا ۚ لَقَدْ جِئْتَ شَيْـًٔا اِمْرًا ﴿٧١﴾
قَالَ اَلَمْ اَقُلْ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٧٢﴾ قَالَ لَا تُؤَاخِذْنِيْ بِمَا
نَسِيْتُ وَلَا تُرْهِقْنِيْ مِنْ اَمْرِيْ عُسْرًا ﴿٧٣﴾ فَانْطَلَقَا ۖ حَتّٰٓى اِذَا لَقِيَا غُلٰمًا
فَقَتَلَهٗ ۙ قَالَ اَقَتَلْتَ نَفْسًا زَكِيَّةًۢ بِغَيْرِ نَفْسٍ ۭ لَقَدْ جِئْتَ شَيْـًٔا نُّكْرًا ﴿٧٤﴾

ع ٩ ٢١

66 – 70 మూసా అతన్ని అడిగాడు, "నేను మీతోపాటు గడపవచ్చునా– మీకు నేర్పబడిన వివేచనను మీరు నాకూ బోధించడానికి?" అతను సమాధానంగా, "మీరు నాతోపాటు సహనం చూపలేరు, అయినా మీకు ఎరుకలేని విషయం పట్ల మీరు సహనం చూపడం అన్నది కూడా ఎలా సాధ్యమవుతుంది?" అని అన్నాడు. మూసా, "ఇన్షాఅల్లాహ్, మీరు నన్ను సహనశీలునిగానే గమనిస్తారు. నేను ఏ వ్యవహారంలోనూ మీ మాటను జవదాటను" అని అన్నాడు. అతను చెప్పాడు, "సరే, మీరు నాతోపాటు వచ్చేమాటయితే మీరు ఏ మాటనూ నన్ను అడగకూడదు, నేను స్వయంగా దాన్ని గురించి మీతో ప్రస్తావించనంతవరకు (సహనం వహించాలి)." ع ٩

71 – 73 ఇక వారిరువురూ బయలుదేరారు, చివరికి వారు ఒక పడవ ఎక్కినప్పుడు ఆ వ్యక్తి పడవకు నెర్రవేశాడు. మూసా, "మీరిందులో నెర్ర వేశారేమిటీ, పడవ వారినందరినీ ముంచివేయాలనా? ఇది మీరు చాలా గడ్డు పనే చేశారు" అని అన్నాడు. అతను చెప్పాడు, "నేను ముందే చెప్పలేదా, నీవు నాతోపాటు సహనం చూపలేవని?" మూసా అన్నాడు, "పొరపాటుగా చేసిన దానికి నన్ను పట్టుకోకండి, కాస్త నా విషయంలో మీరు కఠినంగా వ్యవహరించకండి."

74 – 76 తిరిగి వారుభయులూ బయలుదేరారు, వెళ్ళగా వెళ్ళగా వారికి ఒక అబ్బాయి కలిశాడు, అతన్ని ఆ వ్యక్తి చంపివేశాడు. మూసా ఇలా అన్నాడు, "ఏమిటీ, మీరు ఒక అమాయకుడి ప్రాణాలు తీశారు, ఇంతకూ అతను ఎవరినీ హత్య చెయ్యలేదే? ఇదయితే మీరు చేసింది చాలా చెడ్డ పనే."

قَالَ أَلَمْ أَقُلْ لَكَ إِنَّكَ لَن تَسْتَطِيعَ مَعِيَ صَبْرًا ﴿٧٥﴾ قَالَ إِن سَأَلْتُكَ عَن شَيْءٍ
بَعْدَهَا فَلَا تُصَاحِبْنِي ۖ قَدْ بَلَغْتَ مِن لَّدُنِّي عُذْرًا ﴿٧٦﴾ فَانطَلَقَا ۖ حَتَّىٰ إِذَا أَتَيَا أَهْلَ
قَرْيَةٍ اسْتَطْعَمَا أَهْلَهَا فَأَبَوْا أَن يُضَيِّفُوهُمَا فَوَجَدَا فِيهَا جِدَارًا يُرِيدُ أَن يَنقَضَّ
فَأَقَامَهُ ۖ قَالَ لَوْ شِئْتَ لَتَّخَذْتَ عَلَيْهِ أَجْرًا ﴿٧٧﴾ قَالَ هَٰذَا فِرَاقُ بَيْنِي وَبَيْنِكَ ۚ
سَأُنَبِّئُكَ بِتَأْوِيلِ مَا لَمْ تَسْتَطِع عَّلَيْهِ صَبْرًا ﴿٧٨﴾ أَمَّا السَّفِينَةُ فَكَانَتْ لِمَسَاكِينَ
يَعْمَلُونَ فِي الْبَحْرِ فَأَرَدتُّ أَنْ أَعِيبَهَا وَكَانَ وَرَاءَهُم مَّلِكٌ يَأْخُذُ كُلَّ
سَفِينَةٍ غَصْبًا ﴿٧٩﴾ وَأَمَّا الْغُلَامُ فَكَانَ أَبَوَاهُ مُؤْمِنَيْنِ فَخَشِينَا أَن يُرْهِقَهُمَا
طُغْيَانًا وَكُفْرًا ﴿٨٠﴾ فَأَرَدْنَا أَن يُبْدِلَهُمَا رَبُّهُمَا خَيْرًا مِّنْهُ زَكَاةً وَأَقْرَبَ رُحْمًا ﴿٨١﴾

అతను చెప్పాడు, "నేను నీతో ముందే చెప్పలేదా, నీవు నాతోపాటు ఓపికపట్టి ఉండలేవని?" మూసా చెప్పాడు, "దీని మీదట నేను మిమ్మల్ని ఏమయినా అడిగితే ఇక మీరు నన్ను మీతోపాటు ఉండనివ్వకండి; సరే, కానివ్వండి, ఇకనయితే నా పక్షాన మీకు ఇదో కారణం ఎలాగూ దొరికింది."

77 - 82 ఆపైన వారు ముందుకు సాగారు; కడకు ఒక గ్రామానికి చేరుకున్నారు, అక్కడి జనాన్ని భోజనం అడిగారు, కాని వారు వీరిద్దరికీ ఆతిథ్యమివ్వడానికి నిరాకరించారు. వారిద్దరు అక్కడ ఒక పడిపోనున్న గోడను చూశారు. ఆ వ్యక్తి ఆ గోడను తిరిగి నిలబెట్టాడు. మూసా అతనితో అన్నాడు, "మీరు కోరుకుంటే ఈ పనికి వేతనం తీసుకోగిలిగే వారుగా?" అతడు ఇలా అన్నాడు, "ఇక చాలు, నాకూ నీకూ మధ్య తోడు ముగిసింది. ఇప్పుడు, నీవు సహనం చూపలేకపోయిన ఆ విషయాల యదార్థమేదో నీకు నేను తెలుపుతాను. ఆ పడవ విషయం ఏమిటంటే, అది కొందరు నిరుపేదలకు చెందినది, వారు నదిలో కష్టించి కూలీ నాలీ చేసుకునేవారు. నేను దాన్ని లోపభూయిష్టం చేయాలని అనుకున్నాను; ఎందుకంటే ఎగువన ఉండేది ఓ రాజుకు చెందిన ప్రాంతం, అతడు ప్రతి పడవను బలవంతాన లాక్కుంటాడు. పోతే ఆ కుర్రవాడు, అతని తల్లిదండ్రులు విశ్వాసులు, ఈ అబ్బాయి తన తలబిరుసుతనం వల్లనూ తిరస్కారభావం వల్లనూ వారిని బాధపెడతాడన్న సంశయం మాకు కలిగింది; అందువల్ల వారి ప్రభువు వారికి ఇతనికి మారుగా మరో సంతానం ప్రదానం చేయాలని, అతను నైతికతలోనూ ఇతనికన్నా ఉత్తముడయినవాడు, బంధుత్వ అభిమానం కూడా అధికంగా కలిగినటువంటి వాడు కావాలని మేము కోరుకున్నాము.

وَاَمَّا الْجِدَارُ فَكَانَ لِغُلٰمَيْنِ يَتِيْمَيْنِ فِي الْمَدِيْنَةِ وَكَانَ تَحْتَهٗ كَنْزٌ لَّهُمَا وَكَانَ
اَبُوْهُمَا صَالِحًا ۚ فَاَرَادَ رَبُّكَ اَنْ يَّبْلُغَآ اَشُدَّهُمَا وَيَسْتَخْرِجَا كَنْزَهُمَا ۖ رَحْمَةً
مِّنْ رَّبِّكَ ۚ وَمَا فَعَلْتُهٗ عَنْ اَمْرِيْ ۭ ذٰلِكَ تَاْوِيْلُ مَا لَمْ تَسْطِعْ عَّلَيْهِ صَبْرًا ۝ ع ١٠ ١٢

ఇక ఆ గోడ విషయం ఏమిటంటే, అది ఈ పట్టణంలోనే నివసిస్తున్న ఇద్దరు అనాథ బాలురకు చెందినది. ఈ గోడ క్రింద ఈ బాలుర కోసం ఒక నిధి నిక్షిప్తమయి ఉంది, వారి తండ్రి చాలా ఉత్తముడయిన వ్యక్తి. అందువల్ల ఈ బాలురిద్దరూ ప్రాజ్ఞులయిన తరువాత తమ నిధిని వెలికితీసుకోవాలని నీ ప్రభువు కోరాడు. ఇదంతా నీ ప్రభువు కారుణ్యం మూలంగా జరిగింది; నేనేదో నా స్వంత అధికారంతో చేసివేయలేదు. ఇదీ నీవు సహనం వహించలేకపోయిన విషయాల వాస్తవికత."[60] ع 10

యోషే బిన్ నూన్ అని ఉంది. ఆయనే హజ్రత్ మూసా (అ) తరువాత ఆయన స్థానంలో నియుక్తులయిన వారు.

60. ఈ గాథలో ఒక చిక్కుముడి ఉంది. దాన్ని పరిష్కరించడం అవసరం. హజ్రత్ ఖిజర్ చేసిన ఈ మూడు పనులలో మూడవ పని షరీఅత్‌కు విరుద్ధ మయింది కాదు. కాని మొదటి రెండు పనులు నిశ్చయంగా షరీఅత్ ఆదేశాలకు విరుద్ధమయినవి. ఈ ఆదేశాలు మానవ యుగ ప్రారంభం నుండి నేటి వరకు సమస్త దైవిక ధర్మశాస్త్రాలలో నిర్ధారితమయినవి. ఏ ధర్మశాస్త్రం అయినా ఇతరులకు చెందిన వస్తువును చెడగొట్టే అనుమతి ఏ మానవునికీ నివ్వదు, లేదా ఏ వ్యక్తికీ ఒక నిరపరాధి ప్రాణిని హత్య చేసివేసే అధికారమూ ఇవ్వదు. అంతేకాదు, ఒక పడవను ముందుకు వెళ్ళిన తరువాత ఎవరో అపహరించుకోబోతున్నట్లు, లేదా ఫలానా అబ్బాయి పెద్దవాడయి పచ్చి పొగరుమోతుగా, దైవ తిరస్కారిగా రూపొందుతున్నట్లు ఎవరికయినా దైవిక ప్రేరణ ద్వారా తెలియవచ్చు. తన ఈ దైవిక ప్రేరిత జ్ఞానం కారణంగా ఆ వ్యక్తి పడవలో బెజ్జం వేయడం, ఒక నిరపరాధి బాలుని చంపివేయడం దైవం పంపిన షరీఅత్‌లలో ఏ షరీఅత్ రీత్యా కూడా ధర్మసమ్మతం కాదు. దీనికి సమాధానంగా, హజ్రత్ ఖిజర్ ఈ పనులు దైవాదేశం ప్రకారం చేశారు అని అనడం ఆ చిక్కుముడిని ఏ మాత్రం విడదీయదు. మహనీయ ఖిజర్ ఈ పనులు ఎవరి ఆదేశం మేరకు చేశారన్నది కాదు అసలు ప్రశ్న. దైవాదేశం మేరకే అవి జరగడం నిశ్చయంగా నిర్ధారితమయిన విషయమే. స్వయంగా మహనీయ ఖిజర్, ఈ పనులు తాను తన అధికారంతో చేసినవి కావని, దైవకారుణ్యం దానికి మూలాంకురమని అన్నారు. దాన్ని అల్లాహ్ కూడా ధ్రువీకరించాడు, హజ్రత్ ఖిజర్‌కు దైవికంగా ఒక ప్రత్యేక జ్ఞానం ప్రాప్తమయి ఉండేదని సెలవిచ్చాడు. ఈ పనులు దైవాదేశం మేరకే చేయబడ్డాయన్నది ఎట్టి అనుమానానికి, ఆశంకకు తావివ్వని విధంగా రుజువయిన విషయమే. కాని ఇక్కడ తలెత్తే అసలు ప్రశ్న ఈ దైవాదేశాలు ఏ విధమయినవి అన్నది. ఇవి షరీఅత్‌కు సంబంధించిన ఆదేశాలు మటుకు కావన్నది స్పష్టంగానే ద్యోతకమవుతోంది. దైవిక శాసనాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు దివ్యఖుర్ఆన్ లోనూ దానికి పూర్వపు దైవగ్రంథాల్లోనూ నిర్ధారితమయి ఉన్నాయి. వాటి ప్రకారం, అపరాధం నిరూపించబడనిదే ఏ వ్యక్తినీ చంపివేసే అవకాశం మరే వ్యక్తికీ ఇవ్వబడలేదు. అందువల్ల ఈ ఆదేశాలు తప్పనిసరిగా మరో విధమయినవని నమ్మడం తప్ప గత్యంతరం లేదు. ఇది దేవుని సహజ ప్రాకృతిక ఆదేశాలవంటివయి ఉంటాయి. ఇలాంటి ఆదేశాలకనుగుణంగా ప్రపంచంలో అనుక్షణం ఒకడు వ్యాధిగ్రస్తుడయితే మరొకనికి ఆరోగ్యం ప్రాప్తమవుతుంది. ఒకరికి మృత్యువునిస్తే మరొకరికి జీవితాన్ని ప్రసాదించడం జరుగుతుంది. ఒకరిని సర్వనాశనం చేస్తే మరొకరికి బహుమానాలు ప్రదానం చేయబడతాయి. పోతే, పై

ఆదేశాలు ప్రకృతిపరమయిన దైవాదేశాలయితే వాటిని అనివార్యంగా కేవలం దైవదూతలకే ఇవ్వడం జరుగుతుంది. దైవదూతల విషయంలో షరీఅత్ రీత్యా ధర్మాధర్మాల ప్రశ్నే ఉత్పన్నం కాదు. వారు తమ స్వంత అధికారం లేకుండా కేవలం దైవాదేశాలనే నెరవేరుస్తూ ఉంటారు. మానవుడయితే అతడు అసంకల్పితంగా ఏదైనా ప్రకృతిపరమయిన ఆదేశాన్ని నిర్వర్తించడం సాధ్యమయినా, లేదా దైవిక ప్రేరణ ద్వారా గోప్యంగా ఏదయినా జ్ఞానం పొంది లేదా ఆదేశం పొంది దాన్ని అమలు జరిపినా, ఆ పని షరీఅత్ ఆదేశానికి విరుద్ధమయినదయితే, ఎట్టి పరిస్థితిలోనూ అతను అపరాధియే. అపరాధి అవడాన్ని అతను తప్పించుకోలేడు. మానవుడు, మానవుడు అయినందుకు షరీఅత్ ఆదేశాలను పాటించడానికి బద్ధుడు. ఏ వ్యక్తికయినా కేవలం దైవిక ప్రేరణ ద్వారా ఏదో ఒక షరీఅత్ ఆదేశాన్ని ఉల్లంఘించే ఆదేశం దొరికిన కారణంగా, షరీఅత్ ఆదేశాలను ఉల్లంఘించడం ధర్మసమ్మతం అయ్యే అవకాశం షరీఅత్ సూత్రాలలో ఎక్కడా లేదు – అగోచర జ్ఞానం ద్వారా ఈ ఉల్లంఘనలోగల ఔచితీ విజ్ఞతలు అతనికి ఎంతగా తెలుపబడినా సరే.

ఈ విషయంలో ఏకాభిప్రాయం కేవలం షరీఅత్‌వేత్తలకు మాత్రమేలేదు, గొప్ప సూఫీ తత్వవేత్తలు కూడా ఏకగ్రీవంగా ఇదే మాట అంటున్నారు. కాగా అల్లామా ఆలూసీ పేరు గన్న పెద్దల అభిప్రాయాలను సవివరంగా ఉటంకించారు: అబ్దుల్ వహ్హాబ్, షి'రాని, ముహియుద్దీన్ ఇబ్నుల్ అరబి, ముజద్దిద్ అల్ఫెసాని, షైఖ్ అబ్దుల్ కాదిర్ జీలానీ, జునైద్ బగ్దాదీ, సరియ్యి సకతి, అబుల్ హుసైన్ అన్ నూరీ, అబూ సయీద్ అల్ ఖ్రాజ్, అబుల్ అబ్బాస్ అహ్మద్ అద్దయ్ నవరి, ఇమామ్ గజాలి వంటి మహనీయుల అభిప్రాయాలు ఉటంకించి, సూఫీ మహనీయుల దృష్టిలోనూ, షరీఅత్ మూలాలకు విరుద్ధమయిన ఇలాంటి దైవప్రేరణను అమలుపరచడం స్వయంగా ప్రేరణ పొందిన వారికీ ధర్మసమ్మతం కాదు అని నిరూపించారు. (రూహుల్ ముఆని: సం. 16, పు. 16–18)

అయితే ఇక ఈ మౌలికమయిన నియమానికి వినాయింపు కేవలం ఒకే మానవునికి లభించిందని, ఆ మానవుడు హజ్రత్ ఖిజర్ అని నమ్మవలసిందేనా? లేదా ఖిజర్ మానవులుకారని, దేవుని అభీష్టం మేరకు (షరీఅత్ మేరకు కాదు) పని చేసే దైవదాసులలోని వారని అనుకోవాలా?

మొదటి వాదనను నమ్మగలిగేవారమే, హజ్రత్ మూసా (అ) ఈ శిక్షణ కొరకు ఎవరి వద్దకు పంపబడ్డారో ఆ "దాసుడు" మానవుడని ఖుర్ఆన్ స్పష్టంగా చెప్పి ఉంటే సరిపోయేది. ఖుర్ఆన్ అతను మానవుడని స్పష్టపరచదు. "మా దాసులలోని ఒక దాసుడు" అనే పదాలు మాత్రమే పలుకుతుంది. దీన్నిబట్టి ఆ 'దాసుడు' తప్పనిసరిగా మానవుడే అని ధ్రువపడదు. దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల దైవదూతలను గురించి కూడా ఈ (దాసుడు అనే) పద ప్రయోగం జరిగింది. ఉదాహరణకు చూడండి, అన్బియా: 26; జుఖ్‌రుఫ్: 19; హజ్రత్ ఖిజర్ మానవాళికి చెందిన వ్యక్తి అని స్పష్టంగా చెప్పినటువంటి ప్రవక్త మహనీయుల ప్రవచనమున్న ధ్రువీకృత హదీసు కూడా ఏదీ లేదు. ఈ సందర్భంలో అత్యంత ప్రామాణికమయిన ఉల్లేఖనాలు సయీద్ బిన్ జుబైర్ (ర) ద్వారా, ఇబ్ను అబ్బాస్ (ర) ద్వారా, ఉబై బిన్ కఅబ్(ర) ద్వారా, దైవప్రవక్త (స) ద్వారా హదీసువేత్తలకు అందాయి. వీటిలో హజ్రత్ ఖిజర్‌ని గురించి 'రజులున్' అన్న పదప్రయోగం జరిగింది. ఇది సాధారణంగా మానవులలో పురుషులకే ప్రయోగించబడినా కేవలం మానవులకే ప్రత్యేకం కాదు. స్వయాన ఖుర్ఆన్ లోనూ ఈ పదం జిన్నులకూ ప్రయోగించబడింది. జిన్ సూరాలో సెలవీయబడింది:

وَّاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ يَعُوْذُوْنَ بِرِجَالٍ مِّنَ الْجِنِّ

(మానవుల్లో కొందరు జిన్నులలో కొందరి ఆశ్రయం కోరే వారు – అల్ జిన్న్ : 6). పోతే, జిన్ను లేదా దైవదూత లేదా మరే భౌతికాతీత అస్తిత్వం అయినా మానవుల సమక్షంలోకి వచ్చినప్పుడు మానవాకారంలోనే వస్తాడన్నది సుస్పష్టం. ఈ రూపంలో ఆ అస్తిత్వాన్ని మానవుడని, మనిషి అని మాత్రమే అనగలం. హజ్రత్ మర్యమ్ ఎదుటికి దైవదూత వచ్చినప్పుడు ఖుర్ఆన్ ఆ సంఘటనను ఇలా అభివర్ణిస్తుంది: فَتَمَثَّلَ لَهَا بَشَرًا سَوِيًّا ("అతను ఆమె సమక్షంలో పూర్తి మానవాకారంలో సాక్షాత్కరించాడు" –

జుల్‌కర్నయిన్ గాథకు సంబంధించిన పటం



وَ يَسْـَٔلُوْنَكَ عَنْ ذِي الْقَرْنَيْنِ ؕ قُلْ سَاَتْلُوْا عَلَيْكُمْ مِّنْهُ ذِكْرًا ۝

83 ముహమ్మద్, ఈ జనం నిన్ను 'జుల్‌కర్నయిన్'ని గురించి ప్రశ్నిస్తున్నారు.[61] వారికి చెప్పు, "అతని గురించి కొంత సమాచారం నేను మీకు వినిపిస్తాను" అని.[62]

మర్యమ్ : 17). అందువల్ల ప్రవక్త మహనీయులు "అక్కడ వారికి ఒక పురుషుడు కనిపించాడు" అని సెలవీయడం, హజ్రత్ ఖిజర్ మానవుడని అనడానికి స్పష్టమయిన ఆధారం కాజాలదు. ఈ చర్చ దృష్ట్యా మనకు ఈ చిక్కును విడదీయడానికి మిగిలిన మార్గం ఒక్కటే. మనం 'ఖిజర్'ని మానవునిగా కాక దైవదూతలలోని వారుగా లేదా షరీఅత్ (శాసనాంగాని)కి కట్టుబడని మరేదయినా సృష్టిగా భావించాలి. ఆ సృష్టి ప్రకృతి కార్యకలాపాలలో ఒక కార్యకర్త కావచ్చు. ప్రాచీన పండితులు కూడా కొందరు ఈ అభిప్రాయాన్నే వెలిబుచ్చారు. దాన్ని ఇబ్ను కసీర్ తన వ్యాఖ్యాన గ్రంథంలో 'మావర్దీ' ద్వారా ఉటంకించారు.

61. وَيَسْـَٔلُوْنَكَ عَنْ ذِي الْقَرْنَيْنِ (మరి వారు నిన్ను **'జుల్‌కర్నయిన్'**ని గురించి ప్రశ్నిస్తున్నారు) అనే వాక్యంలోని 'మరి' ప్రత్యయం. సంబంధం, తప్పనిసరిగా వెనుకటి గాథకు చెందినదే. దీన్నిబట్టి, మూసా, ఖిజర్‌ల గాథ కూడా జనుల ప్రశ్నకు సమాధానంగానే వినిపించడం జరిగిందని దానంతట అదే బోధపడుతోంది. ఈ విషయం మా ఈ ఊహను సమర్థిస్తోంది కూడా, ఈ సూరాలోని ఈ మూడు ముఖ్యమయిన గాథలు నిజానికి మక్కా తిరస్కారులు, గ్రంథవహుల సలహా మేరకు ప్రవక్తశ్రీ (స)ని పరీక్షించడానికి అడిగి ఉంటారు.

62. ఇక్కడ ప్రస్తావించిన "జుల్ కర్నయిన్" ఎవరూ అన్న ప్రశ్న విషయంలో ప్రాచీన కాలం నుంచి నేటి వరకు అభిప్రాయభేదముంటూ వచ్చింది. ప్రాచీన కాలంలో సాధారణంగా వ్యాఖ్యాతలు 'అలెగ్జాండర్'నే ఈ వ్యక్తిగా భావించేవారు. కాని ఖుర్ఆన్‌లో ఇతని గుణగణాలు, ప్రత్యేకతలు అభివర్ణించిన దాన్ని బట్టి అవి అలెగ్జాండర్‌కు అతకవు. ఆధునిక కాలంలో అందిన చారిత్రక భోగట్టాని బట్టి వ్యాఖ్యాతలు అతను ఈరాన్ పాలకుడు ఖోరస్ (ఖుస్రూ లేదా సైరస్) అని భావిస్తున్నారు. ఇది కొంత వరకు అంగీకరించదగ్గదిగా అనిపిస్తుంది. అయినప్పటికీ ఇప్పటి వరకు నిశ్చయంగా ఏ వ్యక్తినీ 'జుల్ కర్నయిన్'గా నిర్ధారించే గట్టి ఆధారాలు దొరకలేదు.

అతన్ని గురించి దివ్యఖుర్ఆన్‌లో వచ్చిన ప్రస్తావనను బట్టి నాలుగు విషయాలు మనకు విశదంగా తెలుస్తున్నాయి.

1. అతని బిరుదు 'జుల్ కర్నయిన్' (నిఘంటువు ప్రకారం రెండు కొమ్ముల వాడు). కనీసం యూదులలో తప్పక ప్రసిద్ధి చెందినవాడయి ఉండాలి, వీరి సూచనానుసారమే మక్కా తిరస్కారులు ఇతన్ని గురించి ప్రవక్త మహనీయుల్ని ప్రశ్నించారు. అందువల్ల మనం తప్పనిసరిగా ఇస్రాయీలీయుల లిటరేచర్‌ని పరిశీలించవలసి ఉంటుంది. 'రెండు కొమ్ములవాడు' అని వారు ఏ వ్యక్తిని గురించి లేదా ఏ సామ్రాజ్యాన్ని గురించి అనుకునేవారో తెలుసుకోవలసి ఉంటుంది.

2. అతను తప్పక గొప్ప పాలకుడు, విజేత అయి ఉండాలి. అతని విజయాలు తూర్పు నుండి పడమర వరకు విస్తరించి ఉండాలి. ఇంకా మూడవ దిశలో అంటే ఉత్తరాన లేదా దక్షిణాన కూడా విస్తరించి ఉండాలి. ఇలాంటి వ్యక్తిత్వంగల వారు ఖుర్ఆన్ అవతరణకు పూర్వం కొందరు మాత్రమే అగుపడతారు. వీరిలోనే ఎవరో ఒక్కరిలో మాత్రమే ఇతర ప్రత్యేకతలూ వెదకవలసి ఉంటుంది.

3. ఆ వ్యక్తి తన సామ్రాజ్యాన్ని 'యాజూజ్, మాజూజ్'ల దాడుల నుండి కాపాడటానికి ఒక కొండ కనుమకు పటిష్ఠమయిన అడ్డుగోడ తప్పక నిర్మించిన పాలకుడయి ఉండాలి. ఈ ఆనవాలును వెదకడానికి 'యాజూజ్, మాజూజ్' అంటే ఏ జాతులో అన్న విషయం కూడా తెలుసుకోవలసి ఉంటుంది. ఆ తరువాత ప్రపంచంలో వారి ప్రాంతానికి సమీపాన ఇలాంటి గోడ ఎప్పుడయినా

కట్టబడిందా, దాన్ని ఎవరు నిర్మించారు అనే విషయాన్నీ పరిశీలించవలసి ఉంటుంది.

4. పైన పేర్కొన్న ప్రత్యేకతలతోపాటు అతనిలో మరో ప్రత్యేకత కూడా ఉండాలి. అతను దైవభక్తుడు, న్యాయశీలుడయిన పరిపాలకుడయి ఉండాలి. ఖుర్ఆన్ ఇక్కడ అన్నింటినీ మించి అతని ఈ ప్రత్యేకతనే ఎత్తి చూపుతుంది.

ఈ గుర్తుల్లో మొదటిది చాలా సులువుగా ఖోరస్‌కు అతుకుతుంది. బైబిల్‌లోని దానియేలు గ్రంథంలో, దానియేలు ప్రవక్త కన్న కల ప్రస్తావన ఉంది. అందులో ఆయన గ్రీకుల ఉత్థానదశకు పూర్వం మేడియా, పర్షియా దేశాల సంయుక్త సామ్రాజ్యాన్ని ఒక గొర్రెపోతు రూపంలో చూస్తారు, దానికి రెండు కొమ్ములుంటాయి. యూదులలో ఈ 'రెండు కొమ్ముల వాడి' ప్రచారం బాగా ఉండేది. అతని దాడి వల్లనే చివరికి బాబిలోనియా సామ్రాజ్యం తునాతునకలయిపోయింది, బనీ ఇస్రాయీల్‌కు చెర నుండి విడుదల ప్రాప్తమయింది. (చూడండి, ఖుర్ఆన్ అవ గాహనం– 4వ సంపుటం, బనీ ఇస్రాయీల్ : పాదసూచిక 8)

రెండవ గుర్తు చాలా మటుకు అతనికి సరిపోయినా పూర్తిగా అతకదు. అతని విజయాలు నిస్సందేహంగా పశ్చిమాన ఆసియా మైనర్, సిరియా తీరాల వరకు, తూర్పులో బాఖ్తర్ (బలఖ్) వరకు విస్తృతమయ్యాయి. కాని ఉత్తరాన లేదా దక్షిణాన అతడు సాధించిన పెద్ద విజయమేదీ ఇంత వరకు గోచరించలేదు. నిజానికి ఈ మూడవ విజయాన్ని గురించి కూడా ఖుర్ఆన్ విశదంగా ప్రస్తావిస్తోంది. అయినా ఈ విజయం కూడా సంభవించి ఉండటం ఊహాతీతమేమీ కాదు. చరిత్ర రీత్యా ఖోరస్ సామ్రాజ్యం ఉత్తరాన కాకేషియా (కఫ్‌కాజ్) వరకు విస్తరించి ఉండిందన్నది వాస్తవమే.

మూడవ గుర్తు విషయానికి వస్తే – యాజూజ్, మాజూజ్ అని అంటే రష్యా, ఉత్తర చైనాలోని తెగలే అన్నది దాదాపు నిర్ధారితమయిన విషయమే; అవి తాతారీ, మంగోలి, హూన్, సీథియన్ తదితర పేర్లతో ప్రసిద్ధి గాంచిన తెగలు. అతి ప్రాచీన కాలం నుండినాగరిక ప్రపంచాన్ని ముట్టడిస్తూ ఉండేవి. వాటి దాడుల నుండి రక్షణ కోసం, కాకేషియా దక్షిణ ప్రాంతాన దర్‌బంద్, దారియాల్ అనే పటిష్ఠమయిన సైనిక స్థావరాలు నిర్మించబడ్డాయన్నది కూడా తెలిసిన విషయమే. కాని ఖోరస్ స్వయంగా ఈ స్థావరాలు నిర్మించినట్టు చారిత్రకంగా నేటి వరకు రుజువు కాలేదు.

చివరి గుర్తు, ప్రాచీన కాలపు ప్రసిద్ధ విజేతలలో ఎవరి కయినా అతికితే అది ఖోరస్‌కే బాగా అతుకుతుంది. అతని విరోధులు సయితం అతని న్యాయశీలతను గురించి పొగిడారు. బైబిల్‌లోని యెజ్రా గ్రంథం, అతడు దైవభక్తి పరాయణుడు, దైవభీతి తత్పరుడయిన పాలకుడనడంలో సందేహం లేదని సాక్ష్యం పలుకుతోంది. అతను ఇస్రాయీలీయుల్ని వారి దైవభక్తి కారణంగానే బాబిలోనియా చెర నుండి విముక్తిని కలిగించాడు. సహవర్తులు లేని ఒకే ఒక్క దేవుని ఆరాధన కోసం బైతుల్ మక్దిస్‌లో సులైమాన్ మందిరాన్ని పునర్నిర్మించే ఆదేశాలనిచ్చాడు.

ఈ కారణాల వల్ల ఖుర్ఆన్ అవతరణకు పూర్వం గడచిన ప్రసిద్ధ విజేతలలో ఖోరస్‌లోనే 'జుల్‌కర్నయిన్'కు సంబంధించిన గుర్తులు అత్యధికంగా ఉన్నాయని మటుకు మేము తప్పక ఒప్పుకుంటాము. కాని ఇతనే జుల్‌కర్నయిన్ అని నిర్ధారించడానికి ఇంకా మరిన్ని సాక్ష్యాధారాలు అవసరం. పోతే, ఖుర్ఆన్ తెలిపిన గుర్తులు ఈ మాత్రమయినా అతికేటటువంటి విజేత ఖోరస్ తప్ప మరొకడు ఎవడూ లేడని కూడా చెప్పవలసి ఉంటుంది.

చారిత్రక వివరణగా, ఖోరస్ ఈరాన్ పరిపాలకుడు, అతను కీర్తిశిఖరాలు అధిరోహించడం క్రీ.పూ. 549 ప్రాంతాల్లో ప్రారంభమయింది. అతను కొన్ని సంవత్సరాలలో, మేడియా (అల్‌జిబాల్), లీడియా (ఆసియా మైనర్) రాజ్యాలను స్వాధీనం చేసుకున్నాడు. తరువాత క్రీ.పూ. 539లో బాబిలోనియాని సయితం జయించాడు. ఆ తరువాత మరే శక్తి అతని మార్గంలో అడ్డుగా నిలువలేక పోయింది. అతని విజయాల పరంపర ఇటు సింధు ప్రాంతం వరకు అటు సుగద్ (నేటి తుర్కిస్తాన్ వరకు), ఒక వైపున ఈజిప్ట్, లీబియా వరకు మరో వైపున థ్రేస్, మక్దూనియా వరకు విస్తరించింది. ఉత్తరాన అతని

إِنَّا مَكَّنَّا لَهُ فِي الْأَرْضِ وَآتَيْنَاهُ مِن كُلِّ شَيْءٍ سَبَبًا ﴿٨٤﴾ فَأَتْبَعَ سَبَبًا ﴿٨٥﴾ حَتَّىٰ
إِذَا بَلَغَ مَغْرِبَ الشَّمْسِ وَجَدَهَا تَغْرُبُ فِي عَيْنٍ حَمِئَةٍ وَوَجَدَ عِندَهَا قَوْمًا ۗ
قُلْنَا يَا ذَا الْقَرْنَيْنِ إِمَّا أَن تُعَذِّبَ وَإِمَّا أَن تَتَّخِذَ فِيهِمْ حُسْنًا ﴿٨٦﴾ قَالَ
أَمَّا مَن ظَلَمَ فَسَوْفَ نُعَذِّبُهُ ثُمَّ يُرَدُّ إِلَىٰ رَبِّهِ فَيُعَذِّبُهُ عَذَابًا نُّكْرًا ﴿٨٧﴾ وَأَمَّا
مَنْ آمَنَ وَعَمِلَ صَالِحًا فَلَهُ جَزَاءً الْحُسْنَىٰ ۖ وَسَنَقُولُ لَهُ مِنْ أَمْرِنَا يُسْرًا ﴿٨٨﴾

84 – 88 మేము అతనికి భువిలో అధికార సత్తా ప్రసాదించి పెట్టాము; అతనికి అన్ని విధాల సాధనా సంపత్తినీ అనుగ్రహించాము. అతను (మొదట పశ్చిమ దిశన ఉద్యమించే) సాధనాలు సమకూర్చుకున్నాడు. కడకు అతను సూర్యాస్తమయం అంచున చేరినప్పుడు[63] అతను సూర్యుడు ఒక నీలి నీటిలో మునగటం చూశాడు,[64] అక్కడ అతను ఒక జాతిని చూడటం తటస్థించింది. మేము ఇలా చెప్పాము, "జుల్‌కర్నయిన్, వీరికి కష్టాన్ని కలిగించడమయినా, వీరి ఎడల మంచి వైఖరి నవలంబించడమయినా ఇక నీ అధీనంలోనే ఉంది."[65] అతడు అన్నాడు, "వీరిలో దుర్మార్గం చేసేవాడిని మేము శిక్షిస్తాము, తరువాత అతడు తన ప్రభువు వైపునకు మరలించబడతాడు, ఆయన అతన్ని అంతకన్నా కఠిన యాతనకు గురిచేస్తాడు. మరెవరయితే వీరిలో విశ్వాసం స్వీకరిస్తాడో, మరి సత్కార్యాలూ చేస్తాడో అతనికి మంచి ప్రతిఫలమూ ఉంది, మేము అతనికి అతి సులువయిన ఆదేశాలనే ఇస్తాము."

సామ్రాజ్యం కఫ్‌కాజ్ (కాకేషియా), ఖ్వార్‌జమ్ వరకు విస్తరించింది. క్రియాత్మకంగా ఆనాటి నాగరిక ప్రపంచ మంతా అతని పరిపాలనలో భాగమయి ఉండింది.

63. 'సూర్యాస్తమయపు అంచున' అంటే ఉద్దేశం, ఇబ్ను కసీర్ వ్రాసినట్లు, "పశ్చిమ తీరాల వరకు గల భూభాగంలో అతనికి అధీనంకాని భూభాగమంటూ మిగులలేదు" అన్నదేకాని సూర్యాస్తమయమయ్యే స్థలమని కాదు. భావమేమంటే, అతను పశ్చిమ దిశన దేశాలకు దేశాలనే జయిస్తూ నేల చివరి అంచుల వరకు వెళ్ళాడు, ఆ తరువాత మిగిలింది సముద్రమే అన్నమాట.

64. అంటే, సూర్యాస్తమయం వేళ సూర్యుడు సముద్రం లోని శ్యామల వర్ణపు మిశ్రమ నీటిలో మునుగుతూ ఉన్నట్లు అగుపించేది. 'జుల్‌కర్నయిన్' అంటే నిజంగా ఖోరసే అయినట్లయితే ఇది ఆసియా మైనర్‌కు చెందిన పశ్చిమ తీరమయి ఉంటుంది. అక్కడ ఏజియన్ (AEGEAN) సముద్రం చిన్న చిన్న అఖాతాలుగా రూపొం దుతుంది. ఖుర్ఆన్ ఇక్కడ بحر **'సముద్రం'** అనే పదం కాక **عين 'నీటి చెలమ'** అనే పదప్రయోగం చేయడం వల్ల కూడా ఈ ఊహకు సమర్థన లభిస్తోంది. ఈ పదం సముద్రంకన్నా సరోవరం, అఖాతం అనే అర్థంలోనే బాగా ఇముడు తుంది.

65. అల్లాహ్, జుల్‌కర్నయిన్‌ని నేరుగా సంబోధించి వహీ లేక ఇల్హామ్ (ప్రేరణ) ద్వారానే ఈ మాట సెలవిచ్చి ఉండటం తప్పనిసరి కాదు. ఆ విధంగానే జుల్‌కర్నయిన్ ప్రవక్త అవడమో, దైవంతో సంభాషించిన వ్యక్తి అవడమో కూడా తప్పనిసరి కానవసరంలేదు. పరిస్థితుల స్వరూపం ద్వారా కూడా ఈ భావం బోధపడివుండవచ్చు. ఇదే సరయినదనిపిస్తోంది. జుల్‌కర్నయిన్ అప్పుడు విజేతగా

ثُمَّ اَتْبَعَ سَبَبًا ﴿٨٩﴾ حَتّٰۤى اِذَا بَلَغَ مَطْلِعَ الشَّمْسِ وَجَدَهَا تَطْلُعُ عَلٰى قَوْمٍ لَّمْ نَجْعَلْ لَّهُمْ مِّنْ
دُوْنِهَا سِتْرًا ﴿٩٠﴾ كَذٰلِكَ ؕ وَقَدْ اَحَطْنَا بِمَا لَدَيْهِ خُبْرًا ﴿٩١﴾ ثُمَّ اَتْبَعَ سَبَبًا ﴿٩٢﴾ حَتّٰۤى اِذَا بَلَغَ بَيْنَ السَّدَّيْنِ
وَجَدَ مِنْ دُوْنِهِمَا قَوْمًا ۙ لَّا يَكَادُوْنَ يَفْقَهُوْنَ قَوْلًا ﴿٩٣﴾ قَالُوْا يٰذَا الْقَرْنَيْنِ اِنَّ يَاْجُوْجَ
وَمَاْجُوْجَ مُفْسِدُوْنَ فِى الْاَرْضِ فَهَلْ نَجْعَلُ لَكَ خَرْجًا عَلٰۤى اَنْ تَجْعَلَ بَيْنَنَا وَبَيْنَهُمْ سَدًّا ﴿٩٤﴾

89 - 91 తరువాత అతను (మరోసారి ఉద్యమించే) సన్నాహాలు చేశాడు, చివరికి సూర్యోదయం అంచున చేరుకున్నాడు. అక్కడ, సూర్యుడు ఒక జాతిపై ఉదయించడం, ఆ జాతికి ఎండ నుండి కాపాడుకునే ఎటువంటి ఏర్పాటూ మేము చేయకపోవడం అతను గమనించాడు.[66] ఇదీ వారి గాథ, మరి జుల్‌కర్నయిన్ వద్ద ఉన్నదేమయినా అది మాకు బాగా తెలిసినదే.

92 - 98 ఆపైన అతను (మరోసారి ఉద్యమించే) సన్నాహాలు చేశాడు. కడకు అతను రెండు కొండల నడుమ చేరినప్పుడు[67] వాటి చేరువన అతను ఒక జాతిని కలుసుకోవడం జరిగింది. అది ఏ మాటనయినా అతికష్టంగానే అర్థం చేసుకునేది.[68] ఆ జనం అతనికి చెప్పారు, "జుల్‌కర్నయిన్, యాజూజ్ మాజూజ్‌లు[69] ఈ భూభాగాన అల్లకల్లోలం చెలరేపుతున్నారు. కాబట్టి మేము నీకు ఏదైనా పన్ను చెల్లించే మాటయితే నీవు మాకూ వారికీ మధ్య ఒక అడ్డుగోడ నిర్మించే పని చేసిపెడతావా?"

ఆ ప్రాంతాన్ని స్వాధీనపరచుకున్నాడు. పరాజిత జాతి అతని వశమయి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లాహ్ అతని మనస్సాక్షి సమక్షంలో ఒక ప్రశ్న ఉంచాడు. ఇది నీ పరీక్షా సమయం. ఈ జాతి నీ ముందు వివశమయిపోయింది. నీవు కోరుకుంటే దాని మీద అత్యాచారం చేయగలవు, సౌజన్యంతో ప్రవర్తించినా అది కూడా నీ అధీనంలోనే ఉంది.

66. అంటే, అతను దేశదేశాలను జయించుకుంటూ తూర్పు వైపునకు పోతూ నాగరిక ప్రపంచం అంతమయిన ప్రాంతం వరకు చేరుకున్నాడు. ఆ తరువాతి ప్రదేశాల్లో అనాగరిక అడవి జాతి ప్రజలుండేవారు. వారికి కట్టడాలు నిర్మించడం అలా ఉంచి గుడారాలు కట్టుకోవడం కూడా తెలియదు.

67. మున్ముందు, ఆ రెండు పర్వతాలకు ఆవల యాజూజ్, మాజూజ్‌ల ప్రాంతం ఉందన్న ప్రస్తావన రాబోతోంది గనక, ఆ కొండలు తప్పనిసరిగా కాకేషియాకు చెందిన పర్వతశ్రేణిలోనివయి ఉంటాయి. అవి కేస్పియన్ సముద్రం మొదలుగా నల్ల సముద్రం తీరాల వరకు విస్తరించి ఉన్నాయి.

68. అంటే, దాని భాష జుల్‌కర్నయిన్, అతని సహచరులకు దాదాపుగా అపరిచితమయింది. బొత్తిగా అడవి ప్రజలవడం చేత వారి భాషను ఎరిగిన వారూ లేరు, వారున్నూ ఇతర భాషను ఎరుగరు.

69. యాజూజ్ మాజూజ్ అంటే, పైన 62వ పాద సూచికలో పేర్కొన్నట్లు ఆసియాకు ఈశాన్య ప్రాంతంలోని జాతులు. అవి ప్రాచీన కాలం నుండి నాగరిక దేశాలపైన వినాశకరమయిన దాడులు జరిపేవి. అవి అప్పుడప్పుడు వెల్లువల్లా లేచి ఆసియా, యూరపు, ఇరువైపులా విరుచుకు పడేవి. బైబిల్‌లోని ఆదికాండము (10వ అధ్యాయం)లో వీరిని హజ్రత్ నూహ్ (అ) కుమారుడయిన యాఫస్ (యాపేతు) సంతానంగా పరిగణించబడింది. ముస్లిమ్ చరిత్రకారులు కూడా ఇదే మాటను ధ్రువీకరించారు.

قَالَ مَا مَكَّنِّي فِيهِ رَبِّي خَيْرٌ فَأَعِينُونِي بِقُوَّةٍ أَجْعَلْ بَيْنَكُمْ وَبَيْنَهُمْ رَدْمًا ﴿٩٥﴾ آتُونِي
زُبَرَ الْحَدِيدِ ۖ حَتَّىٰ إِذَا سَاوَىٰ بَيْنَ الصَّدَفَيْنِ قَالَ انفُخُوا ۖ حَتَّىٰ إِذَا جَعَلَهُ نَارًا
قَالَ آتُونِي أُفْرِغْ عَلَيْهِ قِطْرًا ﴿٩٦﴾ فَمَا اسْطَاعُوا أَن يَظْهَرُوهُ وَمَا اسْتَطَاعُوا لَهُ نَقْبًا ﴿٩٧﴾
قَالَ هَٰذَا رَحْمَةٌ مِّن رَّبِّي ۖ فَإِذَا جَاءَ وَعْدُ رَبِّي جَعَلَهُ دَكَّاءَ ۖ وَكَانَ وَعْدُ رَبِّي حَقًّا ﴿٩٨﴾

దానికి అతడు చెప్పాడు, "నా ప్రభువు నాకు ప్రసాదించిపెట్టినదేదో అదే నాకు ఎంతో ఉంది. మీరు కేవలం శ్రమదానంతో నాకు సహాయపడండి, నేను మీకూ వారికీ మధ్య అడ్డుగోడ నిర్మించిపెడతాను.[70] నాకు ఇనుపరేకులు తెచ్చిపెట్టండి, చాలు." చివరికి రెండు కొండల మధ్య సందును అతను మూసివేసినప్పుడు ఇక నిప్పు మండించండని జనులకు చెప్పాడు. ఆపైన (ఆ ఉక్కు గోడ) నిప్పులా పూర్తిగా ఎర్రబారినప్పుడు అతను అన్నాడు, "ఇదో ఇక దీని మీద కరిగిన రాగి పోస్తాను ఇలా తీసుకరండి." (ఈ అడ్డుగోడ ఎలా ఉండిందంటే) యాజూజ్ మాజూజ్‌లు దాని మీద ఎక్కి కూడా రాలేకపోయేవారు, అందులో కన్నం వేయడమయితే వారికి మరింత కష్టసాధ్యమయిన విషయం. జుల్‌కర్నయిన్ ఇలా అన్నాడు, "ఇది నా ప్రభువు కారుణ్యం; కాని నా ప్రభువు వాగ్దాన సమయం వచ్చినప్పుడయితే ఆయన దీన్ని నేలమట్టం చేసివేస్తాడు,[71] మరి నా ప్రభువు వాగ్దానం సత్యబద్ధమయినది."[72]

యెహెజ్కేలు గ్రంథం, 38, 39వ అధ్యాయాల్లో వారి నివాస ప్రాంతం రష్యా, తుబాలు (నేటి తూబాల్సిక్) మోషెకు (నేటి మాస్కో) అని పేర్కొనడం జరిగింది. ఇస్రాయీలీ చరిత్రకారుడు యూసిఫోస్, వారు సీథియన్ జాతి అని భావించాడు. దాని నివాస ప్రాంతం నల్ల సముద్రం ఉత్తరాన, తూర్పున ఉండేది. జేరూమ్ ప్రకారం, మాజూజ్ జాతి కాకేషియాకు ఉత్తరాన ఖజర్ సముద్రం దాపున నివసించేది.

70. అంటే, నా ప్రజలను వినాశకారులయిన వారి దాడుల నుండి కాపాడటం పరిపాలకునిగా నా విధి. ఈ బాధ్యత నెరవేర్చడానికి మీ మీద వేరే అదనపు పన్నులు విధించడం నాకు ధర్మసమ్మతం కాదు. దైవం నాకు అప్పజెప్పిన దేశ ఖజానా ఈ సేవకు సరిపోతుంది. అయితే శ్రమదానం ద్వారా మీరు నాకు సహాయపడవలసి ఉంటుంది.

71. అంటే, నేను నా వంతుగా అత్యంత పటిష్ఠమయిన గోడే నిర్మించాను. కాని ఇది అనశ్వరం కాదు. అల్లాహ్ కోరినంత కాలం ఇది స్థిరంగా ఉంటుంది, దీని వినాశానికి దైవం నిర్ణయించిన సహాయం వచ్చినప్పుడు దీన్ని పిండి పిండి అవకుండా ఏదీ ఆపజాలదు, "వాగ్దాన సమయం" ద్వంద్వార్థం గల పదం. అంటే గోడ విధ్వంసమయ్యే సమయమనీ, దైవం ప్రతి వస్తువు కోసం నిర్ణయించిన మృత్యువు లేదా వినాశ సమయమనీ అంటే ప్రళయమనీ అర్థం వస్తుంది. (ఈ గోడను గురించి సవివరమయిన సమాచారం కొరకు అనుబంధం నెం.2 చూడండి.)

72. ఇక్కడ జుల్‌కర్నయిన్ గాథ ముగుస్తుంది. ఈ గాథ మక్కా తిరస్కారుల పరీక్షా ప్రశ్నకు సమాధానంగా వినిపించినప్పటికీ కొండ బొరియ వారి గాథలాగా, మూసా ఖిజర్‌ల గాథలాగా దీన్ని కూడా ఖుర్ఆన్ తన నియమానుసారం, తన ఉద్దేశాన్ని విశదపరచడానికి చక్కగా, పూర్తిగా వాడుకుంది. ఇందులో ఇలా ఉంది, జుల్‌కర్నయిన్ గొప్పదనాన్ని గురించి మీరు గ్రంథవహుల ద్వారా విన్నారు. అతడు కేవలం ఒక్క విజేత మాత్రమే కాదు. దేవుని

وَتَرَكْنَا بَعْضَهُمْ يَوْمَئِذٍ يَّمُوْجُ فِيْ بَعْضٍ وَّنُفِخَ فِي الصُّوْرِ فَجَمَعْنٰهُمْ جَمْعًا ﴿٩٩﴾ وَّعَرَضْنَا
جَهَنَّمَ يَوْمَئِذٍ لِّلْكٰفِرِيْنَ عَرْضًا ﴿١٠٠﴾ الَّذِيْنَ كَانَتْ اَعْيُنُهُمْ فِيْ غِطَآءٍ عَنْ ذِكْرِيْ وَكَانُوْا
لَا يَسْتَطِيْعُوْنَ سَمْعًا ﴿١٠١﴾ اَفَحَسِبَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ يَّتَّخِذُوْا عِبَادِيْ مِنْ دُوْنِيْٓ ع ١١
اَوْلِيَآءَ ۭ اِنَّآ اَعْتَدْنَا جَهَنَّمَ لِلْكٰفِرِيْنَ نُزُلًا ﴿١٠٢﴾ قُلْ هَلْ نُنَبِّئُكُمْ بِالْاَخْسَرِيْنَ
اَعْمَالًا ﴿١٠٣﴾ اَلَّذِيْنَ ضَلَّ سَعْيُهُمْ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَهُمْ يَحْسَبُوْنَ اَنَّهُمْ يُحْسِنُوْنَ صُنْعًا ﴿١٠٤﴾

99 - 101 ఆ రోజున[73] మేము జనుల్ని వదలివేస్తాము, వారు (సముద్రపుటలల వలె) ఒకరితోనొకరు కలయబడతారు, బాకా ఊదబడుతుంది, మేము మానవులనందరినీ ఒకే చోట ప్రోగుచేస్తాము. మరి ఆ రోజు, మేము నరకాన్ని తిరస్కారుల సమక్షంలోకి తీసుకువచ్చే రోజు, ఆ తిరస్కారులు నా హితబోధన ఎడల గుడ్డివారయిపోయిన వారు, మరేమీ వినడానికీ సిద్ధంగా లేనివారు. ع 11

102 అయితే[74] ఈ తిరస్కారాన్ని అవలంబించేవారు, నన్ను కాదని నా దాసుల్ని తమ పనులు నెరవేర్చేవారుగా చేసుకోవాలని[75] అనుకుంటున్నారా ఏమిటి? మేము ఇలాంటి తిరస్కారుల ఆతిథ్యానికి నరకం సిద్ధం చేసిపెట్టాము.

103-108 ముహమ్మద్, వీరికి చెప్పు, తమ ఆచరణల్లో అందరికన్నా ఇతోధికంగా పరాజితులు, అసఫలురు ఎవరో మేము మీకు తెలుపమంటారా? ప్రపంచజీవితంలో ఎవరి సమస్త శ్రమ, కృషి సన్మార్గాన్నుంచి తప్పిపోయి సాగగా[76] వారేమో అంతా సవ్యంగానే ఆచరిస్తూ ఉన్నామని అనుకుంటూ ఉండేవారో, వారు.

ఏకత్వం, పరలోకం ఇత్యాది వాటిని విశ్వసించేవాడు. న్యాయం, ధర్మం, దాతృత్వం వంటి సూత్రాలను ఆచరించే వాడు. మీలా సంకుచిత మనస్కుడు కాడు, కాస్తంత పెద్దరికం ప్రాప్తం కాగానే "అహం వినా ఇతః పరం నాస్తి" అనుకునేవాడు కాడు.

73. అంటే, ప్రళయ దినం. జుల్‌కర్నయిన్, సత్యమయిన ప్రళయ దిన వాగ్దానం గురించి సూచించడం వల్ల అతని మాటకు అనువుగా ఈ వాక్యాలు అదనంగా చేర్చి సెలవీయడం జరుగుతోంది.

74. ఇవి సూరా మొత్తానికి అంతిమ వచనాలు, అందువల్ల వీటి సంబంధం జుల్‌కర్నయిన్ గాథలో కాక సూరాలోని పూర్తి విషయంలో వెదకవలసి ఉంటుంది. సూరాలోని మొత్తాన ఉన్న విషయం ఏమిటంటే, ప్రవక్త మహనీయులు (స) తన జాతిని, బహుదైవారాధన వదలి ఏకేశ్వరోపాసనను అవలంబించమని, ఇహలోక వ్యామోహం త్యజించి పరలోకాన్ని విశ్వసించమని ఆహ్వానిస్తున్నారు. కాని జాతిలోని గొప్ప గొప్ప నాయకులు తమ సంపద, వైభవం, హోదాల గర్వంచేత కేవలం ఆయన సందేశాన్ని నిరాకరించడమేకాక సత్యప్రియులయిన కొద్దిమంది ఆ సందేశాన్ని స్వీకరిస్తే వారిని హింసా దౌర్జన్యాలకు, పరాభవం, పరాధీనతలకు గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని పురస్కరించుకునే ఈ సూరా ప్రారంభం నుండి ఇంత వరకు సాగిన ప్రసంగం వినిపించడం జరిగింది. ఈ ప్రసంగంలోనే విరోధులు పరీక్షగా అడిగిన ఈ మూడు గాథల్ని సైతం ఒకదాని తరువాత ఒకటి సందర్భాను

أُولَٰئِكَ الَّذِينَ كَفَرُوا بِآيَاتِ رَبِّهِمْ وَلِقَائِهِ فَحَبِطَتْ أَعْمَالُهُمْ فَلَا نُقِيمُ لَهُمْ يَوْمَ الْقِيَامَةِ
وَزْنًا ﴿١٠٥﴾ ذَٰلِكَ جَزَاؤُهُمْ جَهَنَّمُ بِمَا كَفَرُوا وَاتَّخَذُوا آيَاتِي وَرُسُلِي هُزُوًا ﴿١٠٦﴾ إِنَّ الَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ كَانَتْ لَهُمْ جَنَّاتُ الْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾ خَالِدِينَ فِيهَا لَا يَبْغُونَ عَنْهَا حِوَلًا ﴿١٠٨﴾

వీరు తమ ప్రభువు ఆయత్‌లను విశ్వసించడానికి నిరాకరించినవారు, ఆయన సన్నిధిలో హాజరవడాన్ని నమ్మనివారు. అందువల్ల వారు చేసిన ఆచరణలన్నీ వృధాపోయాయి, ప్రళయ దినాన మేము వాటికి ఎటువంటి బరువునూ కల్పించము.[77] వారి ప్రతిఫలం నరకం– వారు ఒడిగట్టిన తిరస్కారానికి బదులుగా, వారు నా ఆయత్‌లు, నా సందేశహరుల ఎడల చేస్తూ ఉన్న పరిహాసానికి శాస్తిగా. అయితే విశ్వసించిన వారు, సత్కార్యాలు ఆచరించిన వారు– వారి ఆతిథ్యానికి 'ఫిర్దౌస్'[78] తోటలుంటాయి, వాటిలో వారు సదా ఉంటారు, అక్కడి నుండి ఎక్కడికయినా వెళ్ళాలని వారి మనస్సు ఎన్నడూ కోరుకోదు.[79]

సారం సరిగ్గా వజ్రాలు పొదిగినట్లు అమర్చడం జరిగింది. ఇప్పుడు ప్రసంగం ముగిస్తూ దాని దిశను మళ్ళీ ప్రసంగ ప్రారంభంలోని ఉద్దేశ్యం వైపునకు మళ్ళించడం జరుగుతోంది. ఆ విషయాన్నే 4వ రుకూ మొదలుకుని 8వ రుకూ వరకు నిరంతరాయంగా చర్చించడం జరిగింది.

75. అంటే, ఇదంతా విన్న తరువాత కూడా వారి అభిప్రాయం అదేనా? తమ ఈ వైఖరి తమకు ప్రయోజన కరమవుతుందని వారు తలుస్తున్నారా?

76. ఈ ఆయత్‌కు రెండు అర్థాలు వస్తాయి. ఒకటి, మేము అనువాదంలో అనుసరించింది. రెండవది, "వారి కృషీ ప్రయత్నాలన్నీ ప్రపంచ జీవితంలోనే గల్లంతయి పోయాయి" అన్నది. అంటే వారు చేసినదంతా దైవాన్ని కాదని, పరలోకాన్ని ఖాతరు చేయకుండా కేవలం ప్రపంచం కోసమే చేశారు. ప్రపంచ జీవితాన్నే అసలు జీవితం అనుకున్నారు. ప్రపంచ సౌఖ్యాలు, సంపన్నతలనే తమ పరమార్థంగా ఎంచారు. దేవుని ఉనికిని నమ్మినా, ఆయన అభీష్టం ఏమిటీ అనే ధ్యాస వారికి ఎన్నడూ కలగలేదు, ఎప్పటికయినా ఆయన సమక్షంలో నిలిచి లెక్క చెప్పుకోవలసి ఉంటుందని అనుకోలేదు. తమ్ము తాము కేవలం ఒక స్వతంత్ర సత్తాగల, బాధ్యతారహితమయిన బుద్ధిగల ప్రాణిగా భావిస్తూ వచ్చారు. ఈ ప్రపంచపు పచ్చిక మైదానంలో తమకు మేయడం తప్ప మరో పని లేదని తలపోశారు.

77. అంటే, ఇలాంటి వారు ప్రపంచంలో ఎన్ని ఘన కార్యాలు సాధించినా, ఎట్టి పరిస్థితిలోనూ అవి ప్రపంచం ముగియగానే అంతమయిపోతాయి. వారి సౌధాలు, భవంతులు, విశ్వవిద్యాలయాలు, గ్రంథాలయాలు, కర్మాగారాలు, కార్యాలయాలు, వారి రోడ్లు, రైళ్ళు, వారి ఆవిష్కరణలు, పరిశ్రమలు, వారి శాస్త్రాలు, కళలు, కళావేదికలు, వారు గర్వపడే ఇతర విషయాలన్నీ – ఏ దాన్నీ వారు తమతోపాటు తీసుకుని దైవసన్నిధిలోకి చేరబోరు, దేవుని తరాజులో దాన్ని ఉంచనూ లేరు. అక్కడ మిగిలిపోయేది, కేవలం ఆచరణా ఉద్దేశ్యాలు, ఆచరణా ఫలితాలు మాత్రమే. ఇక ఎవరి ఉద్దేశ్యాలయినా ప్రపంచం వరకే పరిమితమయి నట్లయితే, ఫలితాలు కూడా ప్రపంచంలోనే కావలసి వస్తే, ప్రపంచంలో అతను తన ఆచరణల ఫలితాలు కూడా చూసుకుని ఉంటే అతను చేసుకున్నదంతా నశ్వర ప్రపంచంతోపాటే నాశనమయిపోయింది. పరలోకంలో అతను ఏమయినా సమర్పించుకుని బరువును పొందాలని అనుకుంటే అది తప్పనిసరిగా దేవుని అభీష్టం, ప్రసన్నతల కొరకు చేసిన కార్యమే అయి ఉండాలి, ఆయన ఆదేశాలననుసరించి చేసినదయి ఉండాలి, పరలోకంలో

قُلْ لَّوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمٰتِ رَبِّيْ لَنَفِدَ الْبَحْرُ قَبْلَ اَنْ تَنْفَدَ كَلِمٰتُ رَبِّيْ وَلَوْ
جِئْنَا بِمِثْلِهٖ مَدَدًا ﴿١٠٩﴾ قُلْ اِنَّمَآ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوْحٰٓى اِلَيَّ اَنَّمَآ اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ
فَمَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ رَبِّهٖ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهٖٓ اَحَدًا ﴿١١٠﴾ ع ١٢ ٩ ٣

109 ముహమ్మద్, చెప్పు, నా ప్రభువు మాటలు వ్రాయడానికి[80] సముద్రం సిరాగా మారినా అది ముగిసిపోతుందే కాని నా ప్రభువు మాటలు ముగియవు; అంతేకాదు, ఇంకా అంతే సిరా మేము తీసుకువచ్చినా అదీ సరిపోదు.

110 ముహమ్మద్, చెప్పివెయ్యి, నేనూ మీలాంటి ఒక మానవుణ్ణే, నా వద్దకు వహీ పంపబడుతుంది– మీ దైవం కేవలం ఒక్కడే ఒక్క దైవం అని; కాగా తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాచరణ చేయాలి, ఆరాధనలో తన ప్రభువుతోపాటు మరెవ్వరినీ జతచేర్చరాదు. ع 12

ఫలితాలను ఆశించి చేసినదయి ఉండాలి. ఇలాంటి ఆచరణ ఏదీ అతని ఆచరణ పత్రంలో లేకపోతే అతను ప్రపంచంలో చేసిన కార్యకలాపాల ఉరుకులు పరుగులన్నీ నిస్సందేహంగా వ్యర్థమయిపోయినట్లే.

78. వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – అల్‌మూ'మినూన్ : పాదసూచిక 10.

79. అంటే, ఆ స్థితిని మించిన మంచి స్థితి మరొకటి కాజాలదు. స్వర్గ జీవితానికి మారుగా కావాలని కోరుకోగల ఉత్తమ జీవితం స్వర్గజీవితం తప్ప మరొకటి కాజాలదు.

80. 'మాటలు' అంటే ఆయన కార్యాలు, అద్భుతాలు, ప్రకృతి వింతలు, ఔచితీవిజ్ఞతా విశేషాలు అని అర్థం. వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సం.6, లుక్మాన్: పాదసూచిక 48.

అనుబంధం - 1
(కహ్ఫ్ సూరా, పాదసూచిక నెం. 9కి)

అఫ్‌సూస్ పట్టణం (Ephesus)లోనే 'బొరియవారి' గాథ సంభవించింది. ఈ పట్టణం క్రీ.పూ. దాదాపు 11 శతాబ్దుల పూర్వం నిర్మాణమయింది. ఆ తరువాత అది విగ్రహారాధనకు మహా కేంద్రంగా రూపొందింది. ఇక్కడ చంద్రమా దేవి పూజ జరిగేది. ఆ దేవిని 'డయానా' (Diana) అని పిలిచేవారు. దాని బృహత్ మందిరం ప్రాచీన కాలపు వింత కట్టడాల్లో ఒకటిగా పరిగణించబడేది. ఆసియా మైనర్ ప్రజలు దాన్ని పూజించేవారు. రోమను సామ్రాజ్యం కూడా దాన్ని తన ఆరాధ్యుల్లో చేర్చుకుంది. మహనీయ ఈసా (అ) తరువాత క్రైస్తవ సందేశం రోమను సామ్రాజ్యంలోని విభిన్న ప్రాంతాలకు వ్యాపించడం మొదలయినప్పుడు ఈ నగరంలోని కొందరు యువకులు బహుదైవారాధనను మానుకుని, ఒకే దైవాన్ని విశ్వసించారు. వారి గాథ వివరాలు, క్రైస్తవ ఉల్లేఖనాల్లో వచ్చిన వాటిని గ్రేగరి ఆఫ్ టూర్స్ (Gregory of Tours) తన పుస్తకం (Meraculorum Liber) లో పొందుపరిచాడు. ఆ గాథ సంక్షిప్తంగా ఇది :

"వీరు ఏడుగురు యువకులు. వీరు ధర్మపరివర్తన చెందారన్న విషయం తెలుసుకున్న సీజర్ డేసియస్ వీరిని తన సమక్షంలో పిలిపించాడు. మీ మతం ఏదీ అని వారిని అడిగాడు. వారికి తెలుసు, సీజర్ క్రీస్తు అనుయాయుల రక్తం దప్పిగొని ఉన్నాడని. కాని వారు ఎటువంటి భయం లేకుండా స్పష్టంగా చెప్పివేశారు, భూమ్యాకాశాల ప్రభువే మా ప్రభువు, ఆయన తప్ప మరెవ్వరినీ మేము ఆరాధించము, మేము ఒకవేళ అలా చేసినట్లయితే మహాపాపం చేసిన వారమవుతాము అని. సీజర్ తొలుత బాగా ఆగ్రహం చెంది నోరుమూయండని గర్జించాడు, మిమ్మల్ని నరికివేస్తాను అని గాండ్రించాడు. తరువాత కాస్త నెమ్మదించాడు, ఇలా చెప్పాడు, మీరు ఇంకా చిన్న పిల్లవాళ్ళు, మీకు మూడు రోజుల సమయం ఇస్తున్నాను. ఈ గడువు లోపల మీరు మీ వైఖరి మార్చుకుని మీ జాతి మతం వైపునకు మరలివస్తే సరి, లేకపోతే మీ తల నరికివేయబడుతుంది.

ఈ గడువును ఉపయోగించుకుని ఆ ఏడుగురు యువకులు నగరం నుండి పారిపోయారు. వారు కొండల దారి పట్టారు. అక్కడ ఏదయినా గుహలో దాక్కుందామని వెళ్ళారు. దారిలో ఒక కుక్క వారికి తోడయింది. అది తమ వెంట రాకుండా వారు చాలా ప్రయత్నించారు. కాని అది ఎట్టి పరిస్థితిలోనూ వారిని వదలి వెళ్ళలేదు. చివరికి వారు ఒక పెద్ద గుహను మంచి నివాసయోగ్యమయిందిగా గమనించి అందులో దాక్కున్నారు. కుక్క దాని ముఖద్వారం వద్ద కూర్చుండిపోయింది. బాగా అలసి ఉన్నారేమో వెంటనే నిద్రపట్టింది. ఇది క్రీ.శ. 250వ సంవత్సరాన గడిచిన గాథ. 197 ఏళ్ళ తరువాత క్రీ.శ. 447లో వారు ఒక్కసారిగా మేల్కొన్నారు. అది సీజర్ రెండవ థియోడోసియస్ రాజ్యకాలం. అప్పటికి రోమను సామ్రాజ్యం క్రైస్తవం స్వీకరించింది. అఫ్‌సూస్ నగర ప్రజలు కూడా విగ్రహారాధనను మానుకున్నారు.

ఆ కాలంలో రోమను ప్రజలలో మరణానంతర జీవితం, పునరుత్థానం వ్యవహారంలో తీవ్రమయిన భేదాభిప్రాయం పొడసూపింది. సీజర్ ఈ విషయంలో బాగా చింతాగ్రస్తుడయి ఉండేవాడు. ప్రజల హృదయాల నుండి పరలోక తిరస్కారభావాన్ని ఎలా దూరం చేయాలి అని ఆలోచించేవాడు. ఒక రోజున అతను దైవాన్ని ప్రార్థించాడు, ఏదయినా సూచన చూపి జనం పరలోకాన్ని నమ్మేలా చేయమని దైవాన్ని అర్థించాడు. యాదృచ్ఛికంగా సరిగ్గా ఆ రోజుల్లోనే ఈ యువకులు మేల్కొన్నారు.

మేల్కొన్న తరువాత వారు తమలో తాము ప్రశ్నించుకున్నారు, మేము ఎంత సేపు నిద్రపోయి ఉంటాము అని. ఒకరు ఒక రోజంతా అని అంటే మరొకరు, ఒక రోజులో కొంత భాగం అని అన్నారు. చివరికి నిజం దైవానికే తెలుసు అనుకుని గమ్మున ఉండిపోయారు. ఆ తరువాత వారు తమ మిత్రుడు జీన్ (Jean)కి వెండి నాణేలు కొన్ని ఇచ్చి భోజనం తెచ్చేందుకు పట్టణం పంపారు. అతన్ని, 'కాస్త జాగ్రత్తగా మసలుకో, జనం నిన్ను గుర్తుపడతారో ఏమో' అని హెచ్చరించారు కూడా. జనులకు తమను గురించి తెలిసిపోతే తమను పట్టుకుపోతారేమోనని, దయానాను పూజించాలని బలవంతపెడతారని వారి భయం. కాని జీన్ పట్టణంలోకి వెళ్ళగానే అక్కడి లోకమంతా మారిపోయి ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు. అందరూ క్రైస్తవులయిపోయారు. దయానాను పూజించేవాడు ఎవ్వడూ లేడు. ఒక అంగడికి వెళ్ళి అతను కొన్ని రొట్టెలు కొన్నాడు. షాపు యజమానికి ఒక వెండి నాణెం ఇచ్చాడు. దానిపైన సీజర్ డేసియస్ చిత్రం ముద్రించబడి ఉంది. షాపువాడు ఆ నాణెం చూసి విస్తుపోయాడు. అతను ఆ యువకుణ్ణి అడిగాడు, అది అతనికి ఎక్కడ దొరికిందని. జీన్ అది తన స్వంత సొమ్ము అని, ఎక్కడి నుండీ తేలేదని పలికాడు. దానిపైన ఇద్దరిలో వాదులాట మొదలయింది. జనం ప్రోగయ్యారు. చివరికి నగర పోలీసు అధికారి (కమీషనర్) వరకు సమాచారం చేరింది. అతను, 'నీవు ఈ నాణెం తెచ్చిన నిధి నిక్షేపం ఎక్కడుందో నాకు చూపు' అంటూ ఒత్తిడి తెచ్చాడు. జీన్ దానికి, ఎక్కడి నిధి, ఇది నా స్వంత సొమ్ము; నేను ఏ నిధి నిక్షేపాలను ఎరుగను' అని చెప్పుకున్నాడు. అధికారి, 'నీ మాట నమ్మశక్యంగా లేదు, ఇది శతాబ్దుల పాత నాణెం. నీవు ఇంకా యువకుడివి. మా పండు ముసలి వారు కూడా దీన్ని చూసి ఉండరు. ఇదేదో మర్మంగా ఉంది.' జీన్, సీజర్ డేసియస్ చనిపోయి ఎంతో కాలం గడచిపోయిందని వినగానే నిర్ఘాంతపోయాడు. కొంతసేపు నిశ్చేష్టుడయి నిలిచిపోయాడు. తరువాత మెల్లిగా చెప్పాడు, 'నిన్ననే కదా నేనూ నా మిత్రులు కలసి ఈ నగరం నుండి పారిపోయాము, ఒక గుహలో తలదాచుకున్నాము, ఇలా డేసియస్ దౌర్జన్యం నుండి తప్పించుకోవాలని చేశాము.' జీన్ చెప్పిన ఈ మాటలు విని ఆ అధికారి కూడా ఆశ్చర్యచకితుడయ్యాడు. తామంతా దాగి ఉన్నామని ఆ యువకుడు చెబుతున్న గుహ వద్దకు అతను ఆ యువకుణ్ణి తీసుకుని బయలుదేరాడు. జనం ఓ పెద్ద గుంపుగా వారికి తోడయ్యారు. అక్కడకు పోయిన తరువాత వారు నిజంగానే సీజర్ డేసియస్ కాలపు మనుషులేనన్న విషయం నిర్ధారితమయిపోయింది. సీజర్ థియోడోసియస్‌కు దాని సమాచారం అందజేయబడింది. అతను స్వయంగా వచ్చి వారిని కలసుకున్నాడు, వారి ద్వారా శుభాన్ని పొందాడు. ఆ తరువాత ఆ ఏడుగురు అకస్మాత్తుగా ఆ గుహలోకి వెళ్ళి పడుకున్నారు, తరువాత మరణించారు. ఈ ప్రస్ఫుటమయిన గుర్తును చూసి, జనులు నిజంగానే మరణానంతరం జీవితం తథ్యమని అంగీకరించారు. ఆ తరువాత సీజర్ ఆదేశంతో ఆ గుహ వద్ద ఒక పుణ్య స్థలం నిర్మించబడింది."

బొరియ వాళ్ళ ఈ గాథ క్రైస్తవ ఉల్లేఖనాల్లో వివరించబడింది. ఇది ఖుర్ఆన్ చెప్పే గాథకు చాలా దగ్గరగా, దాని కనుగుణ్యంగా ఉంది. వీరినే బొరియవారుగా పరిగణించడం సరయినదేనని ద్యోతకమవుతోంది. దీన్ని గురించి ఒక అభ్యంతరం వ్యక్తం చేస్తారు జనులు. ఈ గాథ ఆసియా మైనర్‌లోని ఒక నగరానికి సంబంధించింది. ఖుర్ఆన్, అరేబియా భూభాగానికి బయట సంభవించిన సంఘటనల్ని చర్చించదు. అందువల్ల ఈ గాథను బొరియవారికి అంటగట్టడం ఖుర్ఆన్ భావప్రకటనా విధానానికి వ్యతిరేకమయింది అన్నది ఆ వాదన. కాని మా దృష్టిలో ఈ అభ్యంతరం సరయినది కాదు. ఖుర్ఆన్ పాటించిన విధానం ఏమిటంటే, అరేబియా వాసులకు గుణపాఠం గరపడానికి, అరబ్బులు ఎరిగిన జాతులు, శక్తులు అరేబియా భూభాగంలోని వారయినా లేదా బయటివారయినా సరే వారి పరిస్థితులను చర్చించింది. ఈ కారణంగానే ఈజిప్ట్‌కు చెందిన ప్రాచీన చరిత్ర ఖుర్ఆన్‌లో చర్చనీయాంశమయింది.

అది అరబ్బేతర దేశమే. ఈజిప్ట్ స్థితిగతులు ఖుర్ఆన్‌లో చర్చించబడినప్పుడు రోముకు చెందిన విషయాలు ఎందుకు రాకూడదు? అన్నదే ప్రశ్న. అరేబియావాసులు ఈజిప్ట్‌ని ఎరిగిన విధంగానే రోమను దేశం గురించీ ఎరిగినవారే. రోమను సామ్రాజ్యపు సరిహద్దులు సరిగ్గా హిజాజ్ ఉత్తర సరిహద్దులతో కలిసే ఉన్నాయి. అరబ్బుల వాణిజ్య బృందాలు రేయింబవళ్ళు రోమన్ ప్రాంతాల నుండే పోతూ ఉంటాయి. అరేబియాలోని చాలా తెగలు రోమనుల అధీనంలో ఉన్నాయి. రోమా, అరబ్బులకు ఎంతమాత్రం అపరిచిత దేశం కాదు. 'రూమ్' సూరా కూడా దీనికి సాక్షియే. పైగా ఈ గాథను అల్లాహ్ స్వయంగా దివ్యఖుర్ఆన్‌లో పేర్కొనలేదు. మక్కా తిరస్కారులు అడిగిన దానికి సమాధానంగా దాన్ని ప్రస్తావించాడు. గ్రంథవహులు ప్రవక్త శ్రేష్ఠుల్ని పరీక్షించడానికి, అరేబియావాసులు ఎరుగనటువంటి సంఘటనల్ని గురించి ప్రశ్నించమని మక్కా తిరస్కారులకు సలహానిచ్చారు. అప్పుడే ఈ ప్రస్తావన తేవలసి వచ్చింది.

అనుబంధం - 2
(కహ్ఫ్ సూరా, పాదసూచిక నెం. 71కి)

జుల్‌కర్నయిన్ నిర్మించిన గోడను గురించి కొందరు, ఇది ప్రసిద్ధమయిన చైనా గోడ అని భావించారు. వాస్తవానికి ఈ గోడ, కఫ్కాజ్ (Caucasus)లోని దాగిస్తాన్ ప్రాంతంలో దర్బంద్, దారియాల్ (Darial) మధ్యన నిర్మించబడింది. కఫ్కాజ్ దేశం నల్ల సముద్రం (Black Sea), కాస్పియన్ సముద్రాని (Caspian Sea)కి మధ్యనుంది. ఈ దేశంలో నల్ల సముద్రం మొదలుకుని దారియాల్ వరకు ఉన్న పర్వత శ్రేణి ఒకటుంది. వాటి మధ్యనున్న కనుమలు చాలా ఇరుకుగా, దాడి జరిపే సేన ప్రవేశించ వీలు లేకుండా ఉన్నాయి. అయితే దర్బంద్, దారియాల్ మధ్యన ఉన్న ప్రాంతంలో కొండలు చాలా ఎత్తుగా లేవు. అందులోని కనుమలు, కొండదారులు సయితం చాలా విశాలంగా ఉన్నాయి. ప్రాచీన కాలంలో ఉత్తర ప్రాంతాల్లోని ఆటవిక జాతులు దీని ద్వారానే దక్షిణాన వినాశకరమయిన దాడులు జరిపేవి. ఈరాన్ పరిపాలకులకు ఈ దారి గుండానే తమ సామ్రాజ్యం పైకి దాడులు జరిగే ప్రమాదముండేది. ఈ దాడుల్ని ఆపేందుకే ఒక అత్యంత పటిష్ఠమయిన గోడ కట్టడం జరిగింది. అది 50 మైళ్ళ పొడవు, 29 అడుగుల ఎత్తు, పది అడుగుల వెడల్పు ఉండేది. ఈ గోడను మొదట ఎవరు కట్టించారన్న విషయం చారిత్రకంగా ఇంతవరకు నిర్ధారితం కాలేదు. కాని ముస్లిమ్ చరిత్రకారులు, భూగోళ శాస్త్రజ్ఞులు ఈ గోడనే జుల్‌కర్నయిన్ గోడగా పేర్కొంటారు. దీని నిర్మాణ వివరాలు దివ్యఖుర్ఆన్‌లో వచ్చాయి. ఆ వివరాల నిదర్శనాలు నేటికీ అక్కడ గోచరిస్తూ ఉంటాయి.

ఇబ్ను జరీర్, తబరి, ఇబ్ను కసీర్ తమ చరిత్ర గ్రంథాల్లో ఒక సంఘటనను పేర్కొన్నారు. యాకూత్ కూడా 'మూ'జముల్ బుల్దాన్'లో దీన్ని ప్రస్తావించారు. దాని ప్రకారం, హజ్రత్ ఉమర్ (ర) 'ఆజర్ బాయిజాన్' విజయానంతరం హి.శ. 22లో సురాకా బిన్ అమ్రిని దర్బంద్‌ని జయించే బాధ్యత అప్పగించి పంపారు. సురాకా, అబ్దుర్రహ్మాన్ బిన్ రబీఅని తన దళాధిపతిగా పంపారు. అబ్దుర్రహ్మాన్ ఆర్మేనియా ప్రాంతంలో ప్రవేశించినప్పుడు అక్కడి పాలకుడు 'షహర్ బరాజ్' యుద్ధం చెయ్యకుండానే విధేయుడవడానికి అంగీకరించాడు. ఆ తరువాత ఆయన బాబుల్ అబ్వాబ్ (దర్బంద్) వైపునకు సాగారు. ఆ సందర్భంలో షహర్ బరాజ్, నేను నా దూతను ఒకణ్ణి జుల్‌కర్నయిన్ గోడ పరిశీలనకు పంపాను, అక్కడి పరిస్థితులు కూడా అధ్యయనం చేసి రమ్మన్నాను. అతను ఆ వివరాలు మీకు తెలుపగలడు అని చెప్పాడు. తదనుగుణంగా ఆ వ్యక్తిని అబ్దుర్రహ్మాన్ సమక్షంలో హాజరుపరిచారు. (తబ్రి: సం.3, పు. 235-239; అల్ బిదాయతి వన్నిహాయ : సం.7, పు.122-125; మూ'జముల్ బుల్దాన్: బాబుల్ అబ్వాబ్ ప్రస్తావన.)

ఇది జరిగిన రెండు వందల ఏళ్ళకు అబ్బాసీ ఖలీఫా వాసిక్ (హి.శ.227-233) జుల్‌కర్నయిన్ గోడను పరిశీలించడానికి సల్లాముత్ తర్జుమాన్ నేతృత్వంలో 50 మంది బృందాన్ని ఒకదాన్ని పంపాడు. దాని వివరాలు మూ'జముల్ బుల్దాన్‌లో యాకూత్, అల్ బిదాయతి వన్నిహాయలో ఇబ్ను కసీర్ చాలా వివరంగా తెలిపారు. వారి ప్రకారం, ఈ బృందం 'సామర్ర' నుండి 'తఫ్లీస్', అక్కడి నుండి 'అస్సరీర్', అక్కడి నుండి 'అల్లాన్', అక్కడి నుండి ముందుకు సాగి 'ఫీలాన్‌షా' ప్రాంతానికి చేరింది; తరువాత 'ఖజర్' దేశంలో ప్రవేశించి కడకు దర్బంద్ చేరి ఆ గోడను పరిశీలించింది. (అల్ బిదాయతి వన్నిహాయ: సం.2, పు.111; సం.7, పు.122-125; మూ'జముల్ బుల్దాన్; బాబుల్ అబ్వాబ్). దీన్నిబట్టి స్పష్టంగా తెలిసేదేమిటంటే, మూడవ హిజ్రీ శకం వరకు ముస్లిములు సాధారణంగా కఫ్కాజ్ గోడనే జుల్‌కర్నయిన్ గోడగా భావించేవారు.

యాకూత్, మూ'జముల్ బుల్దాన్‌లో అనేక ఇతర చోట్ల కూడా దీన్ని స్పష్టపరిచాడు. ఖజర్ శీర్షికన అతను ఇలా వ్రాశాడు: "ఇదీ తుర్కీల ప్రాంతం, అది జుల్‌కర్నయిన్ గోడకు దగ్గర బాబుల్ అబ్వాబ్ వెనకాల ఉండేది. దీన్ని దర్బంద్ అని కూడా అంటారు." ఇదే సందర్భంలో అతను ఖలీఫా అల్ ముక్తదిర్ బిల్లాహ్ రాయబారి అహ్మద్ బిన్ ఫుజ్లాన్ ఇచ్చిన ఒక నివేదికను ఉటంకిస్తాడు. అందులో 'ఖజర్' దేశాన్ని సవివరంగా ప్రస్తావించడం జరిగింది. అందులో ఇలా ఉంది: "ఖజర్ ఒక దేశం, దాని రాజధాని 'ఇతిల్'. 'ఇతిల్' నదీ ఈ నగరం నడిబొడ్డులో ప్రవహిస్తుంది. ఈ నది రష్యా, బల్గేరియా నుండి వచ్చి ఖజర్ సముద్రం (CASPIAN SEA)లో కలుస్తుంది."

'బాబుల్ అబ్వాబ్' శీర్షికన వ్రాస్తూ ఇలా అంటాడు : "దీన్ని అల్‌బాబ్ అనీ, దర్బంద్ అని కూడా అంటారు. ఇది ఖజర్ సముద్రం తీరాన ఉంది. ముస్లిమేతర రాజ్యాల నుండి ముస్లిమ్ రాజ్యాల వైపునకు వచ్చే వారికి ఈ దారి చాలా కఠినమయింది. ఒక కాలంలో ఇది 'నౌషేర్వాన్' రాజు పరిపాలనలో ఉండేది. ఈరాన్ రాజులు ఈ సరిహద్దును కాపాడటానికి అత్యధిక ప్రాముఖ్యాన్నిచ్చేవారు.

19. మర్యమ్

مريم

ప్రవేశిక

19. మర్యమ్

పేరు : ఈ సూరా పేరు దీని 16వ ఆయత్‌లోని وَاذْكُرْ فِي الْكِتٰبِ مَرْيَمَ నుండి గ్రహించబడింది. ఉద్దేశం, హిజ్రత్ మర్యమ్ ప్రస్తావన వచ్చిన సూరా అన్నది.

అవతరణ కాలం: దీని అవతరణ కాలం, హబష (అబిసీనియా)కు హిజ్రత్ జరగడానికి పూర్వపు కాలం. విశ్వస నీయమయిన ఉల్లేఖనాల ద్వారా తెలిసిన దాన్నిబట్టి, ముస్లిమ్ ముహాజిరులు (హిజ్రత్ చేసిన వారు, Expatriates) నజ్జాషీ సభలో పిలువబడినప్పుడు హజ్రత్ జాఫర్ ఇదే సూరాను నిండు కొలువులో పారాయణం చేసి వినిపించారు.

చారిత్రక పూర్వరంగం: ఈ సూరా అవతరించిన కాలం నాటి పరిస్థితులను గురించి కొంతమటుకు మేము కహ్ఫ్ సూరా ప్రవేశికలో సూచించాము. ఆ క్లుప్తమయిన సూచన ఈ సూరాని, ఆనాటి ఇతర సూరాలను అర్థం చేసుకునేందుకు సరిపోదు. అప్పటి పరిస్థితుల్ని మరింత వివరంగా తెలుసు కుందాము.

కురైష్ నాయకులు పరిహాసం, ఎగతాళి, ఆటపట్టించడం, ఆశ చూపడం, భయపెట్టడం, అబద్ధపు నిందారోపణల ప్రచారం ద్వారా ఇస్లామీయ ఉద్యమాన్ని అణచలేకపోయారు. అందుకు వారు హింసా దౌర్జన్యాలకు, పీడన, ఆర్థికమయిన ఒత్తిళ్ళకు తెగించారు. ప్రతి తెగవారు తమ తెగలోని నవ ముస్లిములను బాధించి, రకరకాలుగా పీడించి, కట్టిపడేసి, ఆకలిదప్పుల బాధలకు గురిచేసి, ఘోరమయిన శారీరక హింసలుపెట్టి ఇస్లామ్‌ను వదలుకోవాలని బలాత్కరించ ప్రయత్నించారు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా నిరుపేదలు, బానిసలు, కూలీ జనం, కురైష్ ప్రజల చేతిక్రింద ఉండేవారు మరీ హీనంగా నలిగిపోయారు. ఉదాహరణకు, బిలాల్, ఆమిర్ బిన్ ఫుహైరా, ఉమ్ము ఉబైస్, జిన్నైరా, అమ్మార్ బిన్ యాసిర్, అతని తల్లిదండ్రులు తదితరులు. వీరిని చితకబాది జీవచ్ఛవాల్లా చేసి వదలివేసేవారు. ఆకలిదప్పులతో అలమటిం చాలని ఖైదు చేసి పెట్టేవారు. మక్కాలోని మలమలమాడే ఇసుక మీద మండుటెండల్లో పరుండబెట్టి రొమ్ము మీద బరు వయిన రాళ్ళు మోపి గంటలకొద్దీ బాధించడం జరిగేది. వృత్తి పనివారి చేత పని చేయించుకుని కూలీ ఇవ్వడానికి తిప్పలు పెట్టేవారు. ఈ సందర్భంలో సహీహైన్ (బుఖారి, ముస్లిమ్‌ల) లో హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ ఉటంకించిన ఈ ఉల్లేఖనం ఉంది:

"నేను మక్కాలో కమ్మరి పని చేసేవాణ్ణి. ఆస్ బిన్ వాయిల్ నా చేత పని చేయించుకున్నాడు. నేను కూలీ అడిగితే, ఇవ్వనని అన్నాడు; ముహమ్మద్ (స)ని తిరస్కరించనంత వరకు కూలీ ఇవ్వనని తిప్పిపంపాడు."

అలాగే వ్యాపారుల వ్యాపారాన్ని చెడగొట్టే ప్రయత్నాలు చేసే వారు. సమాజంలో గౌరవంగలవారిని అన్నివిధాలా కించపరచ డానికి, అవమానపరచడానికి సమాయత్తమయ్యేవారు. ఆనాటి పరిస్థితినే వివరిస్తూ హజ్రత్ ఖబ్బాబ్ ఇలా అన్నారు:

ఒక రోజున ప్రవక్త మహనీయులు (స) కాబా నీడలో కూర్చొని ఉన్నారు. నేను ఆయన సన్నిధిలో హాజరయి విన్నవించు కున్నాను, "ప్రవక్తా, అత్యాచారం మితిమీరిపోయింది, మీరు దైవాన్ని వేడుకోరా?" ఇది వినగానే ఆయన ముఖారవిందం ఎర్రబారింది, ఆయన ఇలా అన్నారు, "మీకు పూర్వం విశ్వసిం చిన వారిపైన ఇంతకన్నా అధికంగా దౌర్జన్యాలు జరిగాయి. ఎముకలు కనిపించే వరకు ఉక్కు దువ్వెనలతో వారి శరీరాలను గీరేవారు, వారి తల మీదుగా రంపాలతో కోసేవారు; అయినా వారు తమ ధర్మాన్ని వదిలేవారు కారు. నిశ్చయంగా అల్లాహ్ ఈ మహత్కార్యాన్ని పరిపూర్ణంగావిస్తాడని నమ్మండి. కడకు ఒక సమయం రాబోతోంది, ఒక మనిషి సనఆ నుండి హజరమౌత్ వరకు నిర్భయంగా ప్రయాణించ గలుగుతాడు.

అల్లాహ్ భయం తప్ప మరొకరెవరి భయమూ అతనికి కలగదు. అయితే మీరు తొందరపడుతున్నారు.'' (బుఖారి)

ఈ పరిస్థితులు భరింపరాని స్థాయికి చేరుకున్నప్పుడు 'ఆముల్ ఫీల్' (ఏనుగులవాళ్ళ దాడి తరువాత) 45వ సంవత్సరం (నబవీ 5వ సంవత్సరం) ప్రవక్తశ్రీ (స) తన సహచరులకు ఇలా ఉపదేశించారు, ''మీరు ఇక్కడి నుండి బయల్దేరి అబిసీనియాకు వెళ్ళడం మంచిది, అక్కడి రాజుగారి పరిపాలనలో ఎవ్వరికీ అన్యాయం జరగదు, ఎవరిపైనా దౌర్జన్యం జరగదు, అది మంచిని ప్రోత్సహించే నేల. మీకు దాపురించిన ఈ విపత్తును తొలగించే ఉపాయమేదయినా అల్లాహ్ సృష్టించే వరకు మీరు అక్కడే ఉండిపోండి.''

ఈ ఆదేశం మేరకు ముందు పదకొండు మంది పురుషులు, నలుగురు మహిళలు అబిసీనియాకు బయలుదేరారు. కురైష్ జనులు తీరం వరకు వారిని వెంబడించారు. కాని అదృష్ట వశాత్తు 'షుఅయ్‌బా' రేవు వద్ద వారికి సమయానికి అబిసీనియాకు వెళ్ళే ఓడ దొరికింది, వారు పట్టుబడకుండా తప్పించుకున్నారు. తరువాత కొన్ని నెలల లోపున మరికొంత మంది వలస వెళ్ళారు. చివరికి 83 మంది పురుషులు, 11 మంది స్త్రీలు, ఏడుగురు కురైషేతర ముస్లిములు అబిసీనియాలో ప్రోగయ్యారు. మక్కాలో ప్రవక్త మహనీయుల వెంట కేవలం 40 మంది మాత్రమే మిగిలారు.

ఇలా వలస పోవడం (హిజ్రత్) వల్ల మక్కాలో ఇంటింటా రోదనల తుఫాను చెలరేగింది. కురైష్‌లోని చిన్నా పెద్ద కుటుంబాలన్నింటిలోనూ, వారి సంతానంలో ఎవరో ఒకరు ఆ వలస వెళ్ళిన వారిలో లేని కుటుంబమేదీ మిగులలేదు. ఒకరి కొడుకు వెడితే మరొకరి అల్లుడు, ఒకరి కూతురు వెడితే మరొకరి సోదరుడు, ఇంకొకరి సోదరి. అబూ జహల్ సోదరుడు సలమ బిన్ హిష్షామ్, అతని చిన్నాన్న కొడుకు హిష్షామ్ బిన్ అబీ హుజైఫా, అయ్యాష్ బిన్ అబీరబీఅ, అతని చిన్నాన్న కూతురు ఉమ్మె సలమ, అబూ సుఫ్యాన్ కూతురు ఉమ్మె హబీబా, ఉతబా తనయుడు, కాలేయ భక్షకి అయిన హింద్ సొంత సోదరుడు అబూ హుజైఫా, సుహైల్ బిన్ అమ్ర్ కుమార్తె సహల; అలాగే ఇతర కురైష్ నాయకులు, ప్రసిద్ధ ఇస్లామ్ విరోధుల స్వంత సంతానం ధర్మం కొరకు ఇంటినీ, ఇంటి సుఖాలను వదలుకుని బయల్దేరారు. ఈ కారణంగా ఈ సంఘటన వల్ల ప్రభావితంకాని కుటుంబమే లేదు. దీనివల్ల కొందరు ఇస్లామ్ విరోధంలో ముందుకన్నా మరింత కఠోరంగా తయారయ్యారు. కొందరి ఆంతర్యాలపైన ఈ ఉదంతం వేసిన ప్రభావం ఫలించి వారు ముస్లిములయిపొయ్యారు. కాగా అప్పటికి ఇంకా ఇస్లామ్ స్వీకరించని హజ్రత్ ఉమర్ (ర)లోని ఇస్లామ్ విరోధానికి తొలి ప్రతిఘాతం ఈ సంఘటన వల్లనే తగిలింది. ఆయన దగ్గరి బంధువు లైలా బిన్తు హస్మా ప్రకారం, ''నేను హిజ్రత్ వెళ్ళడానికి మూట ముల్లె సర్దుకుంటున్నాను. నా భర్త ఆమిర్ బిన్ రబీఅ ఏదో పని మీద బయటికి వెళ్ళి ఉన్నారు. ఆ సమయంలో ఉమర్ వచ్చి నేను చేస్తున్న పని చూస్తూ నిలబడ్డారు. కాస్సేపయిన తరువాత, 'అబ్దుల్లా మాతా, వెళ్ళిపోతున్నావా?' అని అడిగారు. నేను, 'అవును, దేవునిపైన ఒట్టు, మీరు మమ్మల్ని చాలా బాధలు పెట్టారు, దేవుని నేల సువిశాలమయింది. దైవం మాకు నెమ్మదినిచ్చే చోటుకే మేము వెళ్ళిపోతాము' అని అన్నాను. ఇది విన్న ఉమర్ ముఖం మీద ఆవేదనా ఛాయలు అలుముకున్నాయి, అలా జరగడం నేను ఎన్నడూ చూడలేదు. 'దేవుడు మీకు తోడవుగాక!' అంటూ ఆయన వెళ్ళిపోయారు.''

హిజ్రత్ (వలస) జరిగిన తరువాత కురైష్ నాయకులు సమావేశమయి సంప్రతింపులు జరుపుకున్నారు. వారు చివరికి ఇలా నిర్ణయించుకున్నారు, అబ్దుల్లా బిన్ అబీరబీఆ నీ (అబూ జహల్ తల్లి తరపు సోదరుడు), అమ్ర్ బిన్ ఆస్‌నీ అనేక విలువయిన కానుకలు ఇచ్చి అబిసీనియాకు పంపాలి. వీరు అక్కడ నజ్జాషీకి నచ్చజెప్పి, ఈ వలస వెళ్ళిన వారినందరినీ మక్కాకు తిరిగి పంపేందుకు ఏ విధంగానయినా అతన్ని ఒప్పించాలి. ఉమ్ముల్ మో'మినీన్ (విశ్వాసుల మాతృమూర్తి) హజ్రత్ ఉమ్ము సలమా స్వయంగా అబిసీనియా వెళ్ళిన ముహాజిర్లలో ఉన్నారు. ఈ సంఘటనను ఆవిడ చాలా విశదంగా వివరించారు: ''ఈ ఇద్దరు రాజకీయవేత్తలు రాయబారులుగా మా వెంటబడి అబిసీనియా చేరారు. మొదట వారు నజ్జాషీ పరిపాలనా యంత్రాంగంలోని అధికారులకు మంచి కానుకలిచ్చి ముహాజిర్లను తిరిగి పంపేందుకు నజ్జాషీని ఒప్పించాలని అర్థించారు. దానికి అందరూ ఏకగ్రీవంగా ఒత్తిడి తీసుకు రావాలని కూడా అంగీకరింపజేశారు. తరువాత నజ్జాషీని

కలిశారు. అతనికి ఎన్నో విలువయిన కానుకలు అర్పించు కున్నారు. తరువాత ఇలా అన్నారు, "మా పట్టణంలోని కొందరు తెలివిలేని కుర్రవాళ్ళు పారిపోయి మీ దేశానికి వచ్చేశారు. మా జాతిలోని శిష్ట జనులు, పెద్దలు మమ్మల్ని మీ వద్దకు పంపించారు. వారిని తిరిగి పంపివేయాలని అభ్యర్థించడానికి మేము వచ్చాము. ఈ కుర్రవాళ్ళు మా ధర్మాన్ని వదలివేశారు. మీ ధర్మం (క్రైస్తవం) లోకి కూడా ప్రవేశించలేదు, వారు ఒక కొత్త ధర్మాన్ని సృష్టించుకున్నారు." వీరి ఈ మాటలు ముగియగానే సభాసదులు నలువైపుల నుండి చెప్పసాగారు, "ఇలాంటి వారిని తప్పకుండా పంపించివేయవలసిందే, వారు చేసిన తప్పు ఏమిటో ఆ జాతి వారికే బాగా తెలుసు; వారిని ఇక్కడ ఉండనివ్వడం మంచిది కాదు." దానికి నజ్జాషీ కోపంతో, "ఈ విధంగా నేను వారిని వీరికి అప్పగించను. ఇతర దేశాన్ని కాదని నా దేశాన్ని విశ్వసించి, ఇక్కడ శరణుగోరి వచ్చిన వారి పట్ల నేను ద్రోహం చేయలేను. ముందు వారిని పిలిపించి విచారిస్తాను. వీరు వారిని గురించి చెప్పే విషయాల్లోని యదార్థం ఏమిటో తెలుసుకుంటాను" అని అన్నాడు. తదను గుణంగా నజ్జాషీ, ప్రవక్త (స) సహచరుల్ని తన సభకు పిలువనంపాడు.

నజ్జాషీ సందేశం తెలియగానే ముహాజిర్లు అందరూ సమావేశ మయి పరస్పరం సంప్రతించుకున్నారు. రాజు సమక్షంలో చెప్పవలసిందేమిటో చర్చించుకున్నారు. చివరికి అందరూ ఏకాభిప్రాయంతో ఒకే నిర్ణయానికి వచ్చారు. 'ప్రవక్త మహ నీయులు (స) మనకు గరపిన శిక్షణను, బోధించిన దాన్నీ ఎలాంటి హెచ్చుతగ్గుల్లేకుండా అతని ముందుంచుదాం. అతడు మనల్ని ఉండనిచ్చినా, బహిష్కరించినా అతని ఇష్టం' అని అనుకున్నారు. అలా వారు సభలోకి ప్రవేశించగానే మొదట నజ్జాషీ స్వయంగా ప్రశ్నించాడు, "మీరు చేసిందేమిటీ? మీ జాతి ధర్మాన్నీ వదిలారు, నా ధర్మంలోనూ ప్రవేశించలేదు, లేదా ప్రపంచంలోని ఇతర ధర్మాలనూ స్వీకరించలేదు. ఇంతకూ మీ ఈ కొత్త ధర్మం ఏది?" దానికి ముహాజిర్ల పక్షాన జాఫర్ బిన్ అబీతాలిబ్ జవాబుగా అప్పటికప్పుడు ఒక ప్రసంగం చేశారు. అందులో మొదట అరేబియాలోని అజ్ఞాన కాలపు ధార్మిక, నైతిక, సామాజిక చెడులను వివరించారు. తరువాత ప్రవక్త మహనీయుల ఆవిర్భావం గురించి ప్రస్తావించారు. ఆయన బోధనలేమిటో తెలిపారు. ప్రవక్తశ్రీ (స) అను యాయులపైన కురైష్ ప్రజల ఆగడాలను, వారు సాగిస్తున్న దమనకాండను ప్రస్తావించారు. తన ప్రసంగాన్ని ఈ మాటలతో ముగించారు, 'ఇతర దేశాలకు బదులుగా మేము మీ దేశాన్ని ఎన్నుకున్నది ఇక్కడ మాపైన అత్యాచారం జరగదన్న నమ్మకం తోనే.' నజ్జాషీ ఈ ప్రసంగం విని, 'దైవం వద్ద నుండి మీ ప్రవక్తకు అవతరిస్తున్నాయని చెబుతున్న ఆ వచనాలను కాస్త నాకు వినిపించండి' అని అడిగాడు. హజ్రత్ జాఫర్, సమా ధానంగా 'మర్యమ్' సూరాలోని ప్రారంభ భాగం, హజ్రత్ యహ్యా, హజ్రత్ ఈసా (అ)కు సంబంధించింది వినిపించారు. నజ్జాషీ దాన్ని వింటూ శోకతప్తుడయిపోయాడు. అతని గడ్డం కన్నీటితో తడిసిపోయింది. హజ్రత్ జాఫర్ పారాయణం ఆపివేయగానే అతను, "నిస్సందేహంగా ఈ వచనాలు, హజ్రత్ ఈసా అందజేసిన సందేశం ఒకే సరోవరం నుండి వెలువడిన ధారలే. దైవం సాక్షిగా, నేను మిమ్మల్ని వీరికి అప్పగించను" అని తన నిర్ణయం తెలిపాడు.

మరుసటి రోజు అమ్ర్ బిన్ ఆస్ వచ్చి నజ్జాషీతో ఇలా విన్నవిం చుకున్నాడు, "కాస్త మీరు వారిని పిలువనంపి మర్యమ్ సుతుడు ఈసా పట్ల వీరి నమ్మకం ఏమిటో అడగండి, వారు ఆయన గురించి చాలా పెద్ద మాటే అంటారు." నజ్జాషీ తిరిగి ముహాజిర్లను పిలువనంపాడు. ముహాజిర్లకు అమ్ర్ బిన్ ఆస్ కుయుక్తిని గురించి ముందే తెలిసిపోయింది. వారు సమా వేశమయి మళ్ళీ సంప్రతించుకున్నారు, నజ్జాషీ ఈసా (అ)ని గురించి ప్రశ్నిస్తే ఏమని చెబుతారు? అని. సందర్భం చాలా సున్నితమయింది. అందరూ దీన్ని గురించి వ్యాకులపడ్డారు. అయినప్పటికీ ప్రవక్త సహచరులు (ర) ఒకే నిర్ణయం చేసు కున్నారు, ఏదయితే అదే కానివ్వండి, అల్లాహ్ సెలవిచ్చిన దాన్నే, ప్రవక్తశ్రీ(స) మనకు నేర్పిన దాన్నే మనం చెబుదాం అనుకున్నారు. తదనుగుణంగా వీరు దర్బారులోకి వెళ్ళి నప్పుడు, అమ్ర్ బిన్ ఆస్ ముందుంచిన ప్రశ్ననే నజ్జాషీ వారి ముందూ పెట్టాడు. హజ్రత్ జాఫర్ బిన్ అబీతాలిబ్ లేచి ఎలాంటి జంకు లేకుండా, "ఆయన అల్లాహ్ దాసుడు, దైవ సందేశహరుడు, దైవం పంపిన ఆత్మ, పవిత్ర కన్య మర్యమ్‌కు పంపిన ఒక వచనం" అని పలికారు. నజ్జాషీ ఇది విని ఒక గడ్డిపోచ నేల నుండి ఎత్తి, "దైవం సాక్షి, ఈసా(అ) నీవు చెప్పిన

దానికన్నా ఈ గడ్డిపోచ మందం కూడా అధికం కారు" అని అన్నాడు. ఆ తరువాత నజ్జాషీ కురైష్ పంపిన కానుకలన్నీ, తాను లంచం తీసుకోనని చెప్పి తిరిగి ఇచ్చివేశాడు. ముహాజిర్లకు, మీరు ఇక్కడ హాయిగా ఉండవచ్చని అనుమతినిచ్చాడు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఈ చారిత్రక పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సూరాను పరిశీలిస్తే మనకు కొన్ని విషయాలు తెలుస్తాయి. ప్రప్రథమంగా ప్రస్ఫుటమయ్యే విషయం, ముస్లిములు బాధిత శరణార్థుల వర్గంగా స్వదేశాన్ని వదలి పరదేశంలో ఉంటున్నప్పటికీ ఆ పరిస్థితిలోనూ ధర్మం విషయంలో వారు అణుమాత్రమయినా అణగిమణగి వ్యవహరించాలని బోధన చేయలేదు అల్లాహ్. పైగా బయలుదేరే సమయంలో దారిలో అవసరార్థం ఈ సూరాను వారికి తోడుగా ఇచ్చాడు. ఆ విధంగా క్రైస్తవుల దేశంలో హజ్రత్ ఈసా (అ)ను గురించి, ఆయన సరయిన స్థానాన్ని గురించి నిక్కచ్చిగా తెలుపవలసిందని, ఆయన దైవకుమారుడు కాడని అతి స్పష్టంగా చెప్పాలని బోధించాడు.

మొదటి (రెండు రుకూలు) నలభయి ఆయత్‌లలో హజ్రత్ యహ్యా, ఈసా (అలైహి ముస్సలామ్)ల గాథ వినిపించిన తరువాత మూడవ రుకూలో ఆనాటి పరిస్థితులకనుగుణంగా హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) గాథను వినిపించడం జరిగింది. ఎందువల్లనంటే, ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయన కూడా తన తండ్రి, వంశం, దేశం సాగించిన హింసాకాండ వల్ల విసిగి స్వదేశాన్ని వదలి బయలుదేరారు. దీని ద్వారా ఒకవైపున మక్కా తిరస్కారులకు గుణపాఠం గరపడం జరిగింది. నేడు హిజ్రత్ చేస్తున్న ముస్లిములు ఇబ్రాహీమ్(అ) స్థానంలో ఉన్నారు, మీరేమో, మీ పితా మహుడు, నాయకుడు అయిన ఇబ్రాహీమ్‌ని ఇంటి నుండి వెళ్ళగొట్టిన దౌర్జన్యపరుల స్థానంలో ఉన్నారు అని చెప్పడం జరిగింది. మరో వైపున ముహాజిరులకు శుభవార్తనివ్వడం జరిగింది. ఏ విధంగానయితే ఇబ్రాహీమ్ (అ) స్వదేశం నుండి బయటికి వచ్చి వినాశానికి గురికాలేదో, పైగా మరింత ఉన్న తులుగా ఎదిగారో, అదే విధంగా ఇలాంటి సఫల పరిణామమే మీ కొరకు కూడా ఎదురుచూస్తోంది అని ప్రోత్సహించడం జరిగింది.

ఆ తరువాత నాల్గవ రుకూలో ఇతర ప్రవక్తల ప్రస్తావన వచ్చింది. దీని ఉద్దేశం, ప్రవక్తలందరూ మహనీయ ముహమ్మద్ (స) అందజేస్తున్న ధర్మమే అందజేశారు అని చెప్పడం; కాని ప్రవక్తలు గతించిన తరువాత వారి అనుచర సముదాయాలు దారితప్పుతూ వచ్చాయి, నేడు విభిన్న సముదాయాల్లో పొడసూపిన మార్గవిహీనతలు ఆ చెరుపు వల్ల కలిగిన ఫలితాలే అని తెలుపడం.

మిగతా ఆయత్‌లలో మక్కా తిరస్కారుల మార్గవిహీనతలను నిశితంగా విమర్శించడంతోపాటు ప్రసంగం అంతంలో విశ్వసించిన వారికి, సత్యవిరోధులు ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి మీరే మానవాళి అంతటి ప్రేమకూ అభిమానానికీ పాత్రులయితీరుతారు అనే శుభవార్త వినిపించడం జరిగింది.

آياتها ٩٨ (١٩) سُوْرَةُ مَرْيَمَ مَكِّيَّةٌ (٤٤) ركوعاتها ٦

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

كٓهٰيٰعٓصٓ ۝١ ذِكْرُ رَحْمَتِ رَبِّكَ عَبْدَهٗ زَكَرِيَّا ۝٢ اِذْ نَادٰى رَبَّهٗ نِدَآءً خَفِيًّا ۝٣ قَالَ رَبِّ

اِنِّيْ وَهَنَ الْعَظْمُ مِنِّيْ وَاشْتَعَلَ الرَّاْسُ شَيْبًا وَّلَمْ اَكُنْۢ بِدُعَآئِكَ رَبِّ شَقِيًّا ۝٤

98 ఆయత్‌లు	19. మర్యమ్	మక్కా అవతరణ	6 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 3 కాఫ్, హా, యా, అయిన్, సాద్. (ఇది)[1] నీ ప్రభువు తన దాసుడు జకరియ్యా[2]కు కలుగజేసిన కారుణ్య ప్రస్తావన; అప్పుడు అతను తన ప్రభువును లోలోనే మొర పెట్టుకున్నాడు.

4 - 6 అతను ఇలా విన్నవించుకున్నాడు, "ప్రభూ, నా ఎముకలు సయితం క్రుశించి పోయాయి, వృద్ధాప్యం వల్ల తల పండిపోయింది. ప్రభూ, నిన్ను ప్రార్థించి నేను ఎన్నడూ భంగపడలేదు. నా తరువాత నా బంధుగణం దౌష్ట్యాల పట్ల నాకు భయం కలుగుతోంది,[3]

1. పోల్చి చూడటానికి ఆలి ఇమ్రాన్ సూరాలోని 4వ రుకూ దృష్టిలో ఉండాలి. అక్కడ ఇదే గాథ మరో పద జాలంలో వివరించబడింది. (ఖుర్ఆన్ అవగాహనం - ఒకటవ సంపుటం : పేజీ 187-190)

2. ఇక్కడ ప్రస్తావించిన హజ్రత్ జకరియ్యా, హజ్రత్ హారూన్ వంశస్థులు. ఈయన స్థానాన్ని పరిపూర్ణంగా అవగతం చేసుకునేందుకు బనీ ఇస్రాయీల్ (ఇస్రాయీలీయులు)లోని యాజక (పౌరోహిత్య) వ్యవస్థ (Priesthood)ని బాగా అర్థం చేసుకోవడం అవసరం. పాలస్తీనాను హస్తగతం చేసుకున్న తరువాత బనీ ఇస్రాయీల్ దేశ పరిపాలనా వ్యవస్థ రీత్యా హజ్రత్ యాకూబ్ సంతానంలోని 12 తెగలలో దేశం మొత్తాన్ని విభజించారు. 13వ తెగ (లావీ బిన్ యాకూబ్ వంశం, లేవీయుల)ను మతపరమయిన సేవలకు ప్రత్యేకించడం జరిగింది. లేవీయులలోనూ, "పరిశుద్ధ స్థలములోని దేవుని సన్నిధిలో ధూపము వేసే సేవ"కును, "పరిశుద్ధ పదార్థాలను పవిత్ర పరచుట"కును ప్రత్యేకించిన అసలు కుటుంబం హజ్రత్ హారూన్ కుటుంబం. ఇతర లేవీయులు పరిశుద్ధ మందిరంలోనికి వెళ్ళగలిగేవారు కారు. దేవుని గృహ సేవార్చనల సమయంలో ప్రాంగణాల్లో, సాలల్లో, గదుల్లో పని చేసేవారు. శనివారం (సబ్బత్) నాడు, పండుగల నాడు, దహన బలులు అర్పించేవారు. పరిశుద్ధ స్థలము సేవల నిర్వహణలో హారూన్ సంతతివారికి చేదోడుగా ఉండేవారు.

బనీ హారూన్ (హారూన్ సంతానం)లో 24 కుటుంబాలుండేవి. ఆ కుటుంబాల వారు వంతులవారీగా పరిశుద్ధ మందిర సేవలొనర్చేవారు. ఆ కుటుంబాల్లోనే ఒకటి "అబీయా" కుటుంబం ఉండేది, దాని నాయకులుగా హజ్రత్ జకరియ్యా ఉండేవారు. తన కుటుంబం వంతు వచ్చినప్పుడు వీరే పరిశుద్ధ స్థలములో దైవం సమక్షంలో ధూపము వేసే సేవలు అర్పించుకునేవారు. (వివరాలకు పరిశుద్ధ గ్రంథం, ఒకటవ దిన వృత్తాంతములు : 23, 24వ అధ్యాయాలు)

وَإِنِّي خِفْتُ الْمَوَالِيَ مِن وَرَاءِي وَكَانَتِ امْرَأَتِي عَاقِرًا فَهَبْ لِي مِن لَّدُنكَ وَلِيًّا ۝٥ يَرِثُنِي
وَيَرِثُ مِنْ آلِ يَعْقُوبَ ۖ وَاجْعَلْهُ رَبِّ رَضِيًّا ۝٦ يَا زَكَرِيَّا إِنَّا نُبَشِّرُكَ بِغُلَامٍ اسْمُهُ يَحْيَىٰ لَمْ نَجْعَل
لَّهُ مِن قَبْلُ سَمِيًّا ۝٧ قَالَ رَبِّ أَنَّىٰ يَكُونُ لِي غُلَامٌ وَكَانَتِ امْرَأَتِي عَاقِرًا وَقَدْ بَلَغْتُ
مِنَ الْكِبَرِ عِتِيًّا ۝٨ قَالَ كَذَٰلِكَ قَالَ رَبُّكَ هُوَ عَلَيَّ هَيِّنٌ وَقَدْ خَلَقْتُكَ مِن قَبْلُ وَلَمْ
تَكُ شَيْئًا ۝٩ قَالَ رَبِّ اجْعَل لِّي آيَةً ۚ قَالَ آيَتُكَ أَلَّا تُكَلِّمَ النَّاسَ ثَلَاثَ لَيَالٍ سَوِيًّا ۝١٠

నా భార్యయేమో గొడ్రాలు. నీవు నీ విశేష అనుగ్రహంతో నాకు ఒక వారసుణ్ణి ప్రసాదించు, అతడు నాకూ వారసుడు కాగలగాలి, యాకూబ్ సంతతి వారసత్వాన్నీ పొందగలగాలి.[4] ప్రభూ, అతన్ని (అందరూ) అభిమానించే మనిషిగా చెయ్యి."

7 (సమాధానం ఇవ్వబడింది) "జకరియ్యా, మేము నీకు ఒక బాలుని (ప్రసాదించే) శుభవార్తనిస్తున్నాము, అతని పేరు యహ్యా. మేము ఇంతకు ముందు ఈ పేరుతో ఎవ్వరినీ పుట్టించలేదు."[5]

8 విన్నవించుకున్నాడు, "ప్రభూ, నాకు కొడుకు ఎలా కలుగుతాడు, నా భార్యా గొడ్రాలు, నేనూ ముసలితనంతో వట్టిపోయానే?"

9 సమాధానం వచ్చింది, "అది అలాగే జరుగుతుంది. నీ ప్రభువు చెబుతున్నాడు, ఇదయితే నాకు చాలా చిన్న విషయం, ఇంతకూ లోగడ కూడా నేను నిన్ను సృజించే ఉన్నాను. అప్పుడయితే నీవంటూ అసలు ఏమీ లేవు."[6]

10 జకరియ్యా కోరాడు, "ప్రభూ, నాకు ఒక గుర్తును నిర్ణయించు" అని.

సెలవిచ్చాడు, "నీకు ఇదే గుర్తు, నీవు ఎడతెగకుండా మూడు రోజులు జనంతో మాటలాడలేవు."

3. భావమేమిటంటే, అబీయా వంశంలో నా తరువాత మరొకడెవడూ కనిపించడం లేదు. ధార్మికంగా, నైతికంగా నేను బాధ్యత వహిస్తున్న పదవీ భారాన్ని మోయగల యోగ్యతగలవాడు ఎవడూ లేడు. ముమ్ముందు వస్తున్న తరాన్ని చూస్తే దాని లక్షణాలన్నీ అవలక్షణాలుగానే అగుపిస్తున్నాయి.

4. అంటే, నాకు, కేవలం నా వారసుడే కాదు, యాకూబ్ వంశావళిలోని మేళ్ళన్నింటికీ వారసుడు కావలసి ఉంది.

5. లూకా సువార్తలో ఈ పదాలున్నాయి: "నీ బంధువులలో ఆ పేరు గలవాడెవడును లేడే." (లూకా : 1 : 61)

6. హజ్రత్ జకరియ్యా వేసిన ఈ ప్రశ్నకు, దైవదూత ఇచ్చిన జవాబును దృష్టిలో ఉంచుకోండి. ముమ్ముందు హజ్రత్ మర్యమ్ గాథలో మళ్ళీ ఇదే విషయం వస్తోంది. ఇక్కడ దీనికి ఏ భావం వర్తిస్తుందో అక్కడా అదే వర్తించాలి. హజ్రత్ జకరియ్యా తాను ముసలివాడని, తన భార్య గొడ్రాలని, తనకు కొడుకు ఎలా కలుగుతాడని అంటారు. సమాధానంగా దైవదూత 'అలాగే జరుగుతుంది' అని అంటారు. అంటే నీ ముసలితనం, నీ భార్య గొడ్రాలవడం నీకు కొడుకు కలగటంలో అడ్డురావు అని అర్థం. తరువాత దూత పరమ ప్రభువు సృష్టి మహత్యాన్ని ఎత్తిచూపాడు. నీవు ఏమీకాని స్థితి 'లేమి'లో ఉండగా నిన్ను 'ఉనికి'లోకి

فَخَرَجَ عَلٰى قَوْمِهٖ مِنَ الْمِحْرَابِ فَاَوْحٰٓى اِلَيْهِمْ اَنْ سَبِّحُوْا بُكْرَةً وَّعَشِيًّا ۝١١

11 తదనుగుణంగా అతడు ప్రార్థనా గది[7] నుండి బయలువెడలి తన జాతి సమక్షంలోకి వచ్చాడు, సంజ్ఞతో వారికి బోధించాడు, ఉదయం, సాయంత్రం దైవ సంకీర్తనం చేయమని.[8]

తెచ్చాడు. అలాంటి ప్రభువు సృష్టి క్రియకు, నీవంటి నశ్వర వృద్ధుని ద్వారా, జీవితమంతా గొడ్రాలిగా ఉన్న మహిళకు సంతానం కలిగించడం అసాధ్యమయిన విషయమేమీ కాదు.

7. మిహ్రాబ్ (ప్రార్థనా గది) వివరణకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – 1వ సంపుటం, ఆలి ఇమ్రాన్ : పాదసూచి 36)

8. ఈ సంఘటన వివరాలు లూకా సువార్తలో వచ్చినవి మేము ఇక్కడ ఉటంకిస్తున్నాము. ఖుర్ఆన్ కథనంతోపాటు క్రైస్తవ కథనం కూడా పఠితల ముందుంటుంది. మధ్య మధ్యలో బ్రాకెట్లలోని విషయాలు మేము వ్రాసినవి.

"యూదయ దేశపు రాజైన హేరోదు దినములలో (చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – బనీ ఇస్రాయీల్: పాదసూచి 9) అబీయా తరగతిలోనున్న జెకర్యా అను ఒక యాజకుడుండెను. అతని భార్య అహరోను కుమార్తెలలో ఒకతె; ఆమె పేరు ఎలీసబెతు. వీరిద్దరు ప్రభువు యొక్క సకలమైన ఆజ్ఞల చొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులై యుండిరి. ఎలీసబెతు గొడ్రాలైనందున వారికి పిల్లలు లేకపోయిరి; మరియు వారిద్దరు బహుకాలము గడచిన (వృద్ధులైరి).

జెకర్యా తన తరగతి క్రమము చొప్పున దేవుని యెదుట యాజక ధర్మము జరిగించుచుండగా యాజక మర్యాద చొప్పున ప్రభువు ఆలయములోనికి వెళ్ళి ధూపము వేయుటకు అతనికి వంతు వచ్చెను. ధూప సమయమందు ప్రజల సమూహమంతయు వెలుపల ప్రార్థన చేయుచుండగా ప్రభువు దూత ధూప వేదిక కుడి వైపున నిలిచి అతనికి కనబడగా జెకర్యా అతని చూచి, తొందరపడి భయపడిన వాడాయెను. అప్పుడా దూత అతనితో – జెకర్యా భయపడకుము; నీ ప్రార్థన వినబడినది, (హజ్రత్ జకరియ్యా ప్రార్థన ప్రస్తావన బైబిల్‌లో ఎక్కడా లేదు) నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహాను (అంటే యహ్యా) అను పేరు పెట్టుదువు. అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై, (ఆలి ఇమ్రాన్ సూరాలో దీనికి సయ్యిదన్ (నాయకుడు) అనే పదం ప్రయోగించ బడింది) ద్రాక్షారసమైనను, మద్యమైనను త్రాగక, (నిష్ఠగలవాడు) తన తల్లి గర్భమున పుట్టినది మొదలు కొని పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై (మేము అతనికి బాల్యంలోనే "ఆదేశా"న్ని అనుగ్రహించాము) ఇస్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవుని వైపునకు త్రిప్పును. మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయా [ఇల్యాస్ (అ)] యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్ళును గనుక నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును; అతడు పుట్టినందుకు అనేకులు సంతోషింతురనెను. జెకర్యా – ఇది నాకేలాగు తెలియును? నేను ముసలి వాడను, నా భార్యయు బహుకాలము గడచినదని ఆ దూతతో చెప్పగా దూత– నేను దేవుని సముఖమునందు నిలుచు గబ్రియేలును; నీతో మాటలాడుటకును ఈ సువర్తమానము నీకు తెలుపుటకును పంపబడితిని. మరియు నా మాటలు వాటి కాలమందు నెరవేరును; నీవు వాటిని నమ్మలేదు గనుక ఈ సంగతులు జరుగు దినము వరకు నీవు మాటలాడక మౌనివై యుందువని అతనితో చెప్పెను. (ఇది ఖుర్ఆన్‌కు భిన్నమయిన కథనం. ఖుర్ఆన్ దీన్ని (మౌనాన్ని) సూచనగా పేర్కొంటోంది, లూకా ఉల్లేఖనం దీన్ని శిక్షగా

يَٰيَحۡيَىٰ خُذِ ٱلۡكِتَٰبَ بِقُوَّةٖۖ وَءَاتَيۡنَٰهُ ٱلۡحُكۡمَ صَبِيّٗا ١٢ وَحَنَانٗا مِّن لَّدُنَّا وَزَكَوٰةٗۖ وَكَانَ تَقِيّٗا ١٣ وَبَرَّۢا
بِوَٰلِدَيۡهِ وَلَمۡ يَكُن جَبَّارًا عَصِيّٗا ١٤ وَسَلَٰمٌ عَلَيۡهِ يَوۡمَ وُلِدَ وَيَوۡمَ يَمُوتُ وَيَوۡمَ يُبۡعَثُ حَيّٗا ١٥ ع

12... "యహ్యా, దైవగ్రంథాన్ని పటిష్ఠంగా పట్టుకో."[9]

... 12 - 15 మేము అతనికి బాల్యంలోనే "ఆజ్ఞ"[10]ను అనుగ్రహించాము. మా పక్షాన అతనికి హృదయమార్దవం,[11] పరిశుద్ధతనూ ప్రసాదించాము, మరతను ఎంతో నిష్ఠాపరుడు, తన తల్లిదండ్రుల ఎడల బాధ్యతనెరిగినవాడు. అతడు బలమదాంధుడూ కాడు, ధిక్కారశీలుడూ కాడు. సలామ్ అతనికి - అతను పుట్టిన రోజున, అతను మరణించే రోజున, అతన్ని బ్రతికించి నిలబెట్టిన రోజున.[12] ع 1

అభివర్ణిస్తోంది. ఇంకా ఖుర్ఆన్ కేవలం మూడు రోజుల మౌనంగా చెబుతోంది. లూకా ప్రకారం, అప్పటి నుండి హజ్రత్ యహ్యా పుట్టుక వరకు హజ్రత్ జకరియ్యా మూగవారయి ఉన్నారు.) ప్రజలు జెకర్యా కొరకు కనిపెట్టుచుండి, ఆలయమునందు అతడు ఆలస్యము చేసినందుకు ఆశ్చర్యపడిరి. అతడు వెలుపలికి వచ్చినప్పుడు వారితో మాటలాడలేక పోయినందున ఆలయమునందు అతనికి దర్శనము కలిగినదని వారు గ్రహించిరి; అప్పుడతడు వారికి సంజ్ఞలు చేయుచు, మూగవాడై యుండెను. (లూకా: 1 : 5-22)

9. మధ్యలోని వివరాలు వదలివేయడం జరిగింది. ఈ దైవాదేశానుసారం హజ్రత్ యహ్యా పుట్టారు. యవ్వన దశకు చేరారు. ఇక ఆయన మార్గదర్శకత్వం గ్రహించే వయసుకు చేరిన తరువాత ఆయన ద్వారా చేయించిన పనేమిటో తెలుపడం జరుగుతోంది. ప్రవక్త బాధ్యతలపైన ఆయన్ని నియమించినప్పుడు ఆయనకు అప్పగించిన ధ్యేయాన్ని ఒక వాక్యంలో ఇక్కడ అభివర్ణించడం జరిగింది. అంటే, ఆయన తౌరాత్‌ని పటిష్ఠంగా అనుసరిస్తూ దాని మీద నిలకడ చూపాలి, బనీ ఇస్రాయీల్‌ని కూడా ఆ విధంగా పటిష్ఠ పరిచేందుకు కృషిచేయాలి.

10. మూలంలో حُكْم **"హుక్మ్"** (ఆదేశం, అధికారం) అనే పదప్రయోగం జరిగింది. అంటే భావం, నిర్ణయశక్తి, అనువర్తన కృషికి అవసరమయిన శక్తి, ధర్మ జ్ఞానంలో అన్వయశక్తి, వ్యవహారాల్లో సరయిన అభిప్రాయానికి రాగల సామర్థ్యం, వ్యవహారాల్లో నిర్ణయాలు గైకొనే దైవిక అధికారం అన్నది.

11. మూలంలో حَنَان **'హనాన్'** అనే పదం ప్రయోగించబడింది. అది దాదాపు మమతకు సమానార్థకం. అంటే ఒక తల్లికి తన సంతానం పట్ల ఏర్పడే అత్యధిక వాత్సల్యం; తద్వారా ఆవిడ తన పిల్లవాని బాధకు తల్లడిల్లిపోతుంది. అలాంటి వాత్సల్యం హజ్రత్ యహ్యా హృదయంలో దైవ దాసులయిన సామాన్య జనుల కోసం సృజించడం జరిగింది.

12. సువార్తల్లో చెల్లాచెదురుగా ఉన్న హజ్రత్ యహ్యా జీవిత వివరాలను సేకరించి మేము ఇక్కడ ఆయన గారి పవిత్ర జీవిత చిత్రపటాన్ని అందజేస్తున్నాము. దీని ద్వారా ఆలి ఇమ్రాన్ సూరాలోని, మరి ఈ సూరాలోని క్లుప్తమయిన సంకేతాలకు విశదీకరణ అవుతుంది.

'లూకా' వివరణ ప్రకారం, హజ్రత్ యహ్యా (అ), హజ్రత్ ఈసా (అ) కన్నా ఆరు నెలల పెద్ద. ఆయన మాతృమూర్తి, హజ్రత్ ఈసా మాతృమూర్తి పరస్పరం దగ్గరి బంధువులు. దాదాపు 30 ఏళ్ళ వయసులో ఆయన దైవప్రవక్తగా నియుక్తులయ్యారు. 'యోహాను' కథనం ప్రకారం, ఆయన తూర్పు జోర్డాన్ ప్రాంతంలో దైవ సందేశ కార్యక్రమం మొదలుపెట్టారు. ఆయన ఇలా అనేవారు:

"నేను ప్రభువు త్రోవ సరళము చేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము."
(యోహాను : 1 : 23)

'మార్కు' ప్రకారం, ఆయన జనుల్ని అపరాధాలకు పశ్చాత్తాపం చెందేలా చేసేవారు. పశ్చాత్తాపం చెందిన వారికి బాప్తిస్మం ఇచ్చేవారు. అంటే పశ్చాత్తాపం తరువాత స్నానం చేయించేవారు. తద్వారా ఆత్మ, శరీరం రెండు పరిశుద్ధమవ్వాలని అభిలషించేవారు. యూదియా, యెరూషలేముకు చెందిన అత్యధిక జనులు ఆయన శిష్యులుగా మారారు, ఆయన వద్దకు వెళ్ళి బాప్తిస్మం పొందేవారు (మార్కు : 1 : 4,5). ఈ కారణంగానే ఆయన పేరు బాప్తిస్మమిచ్చే యోహాను (Jhon the Baptist) అని ప్రతీతి పొందింది. సాధారణంగా ఇస్రాయీలీయులు ఆయన దైవదౌత్యాన్ని స్వీకరించారు (మత్తయి 21 : 26). క్రీస్తు సూక్తుల్లో ఒకటి, "స్త్రీలు కనిన వారిలో బాప్తిస్మమిచ్చు యోహాను కంటే గొప్పవాడు పుట్టలేదు" (మత్తయి : 11 : 11). ఆయన ఒంటె ఉన్నితో తయారయిన దుస్తులు ధరించేవారు. తోలు దట్టి నడుముకు కట్టుకునేవారు. ఆయన ఆహారంలో మిడతలు, అడవి తేనె ఉండేవి (మత్తయి : 3 : 4). ఈ విధమయిన భిక్షువులాంటి జీవితాన్ని గడుపుతూ ఆయన, "పరలోక రాజ్యము సమీపించియున్నది. మారు మనస్సు పొందుడి" (మత్తయి : 3 : 2) అని ప్రకటిస్తూ తిరిగేవారు. అంటే క్రీస్తు దైవదౌత్య సందేశం ప్రారంభం కానున్నదన్నమాట. ఈ కారణంగానే ఆయన్ని క్రీస్తుకు "సాక్ష్యమిచ్చువాడు" అని అనేవారు. ఇదే మాటను ఖుర్ఆన్‌లోనూ ఆయన్ని గురించి చెప్పడం జరిగింది, "అల్లాహ్ ఆదేశాన్ని ధ్రువపరిచేవాడు" (ఆలి ఇమ్రాన్ : 39)

ఆయన జనానికి రోజా, నమాజ్‌లను బోధించేవారు. (మత్తయి : 9 :14; లూకా : 5 : 35; లూకా 11 : 1). ఆయన జనులకు, "రెండు అంగీలు గలవాడు ఏమియు లేనివానికియ్యవలెననియు, ఆహారము గలవాడును అలాగే చేయవలెనని" బోధించేవారు. పన్నులు వసూలు చేసేవారు, బోధకుడా, మేమేమి చేయవలెనని అడగ్గా ఆయన, "మీకు నిర్ణయింపబడిన దానికంటే ఎక్కువ తీసికొనవద్దని" చెప్పారు. సైనికులు వచ్చి తమకు ఏమి ఆదేశమని అడగ్గా ఆయన, "ఎవనిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తిపొందియుండుడని" సెలవిచ్చారు. (లూకా : 3 : 10-14)

బనీ ఇస్రాయీల్‌లోని దుష్టులయిన పండితులు పరిసయ్యులును, సద్దూకయ్యులును ఆయన వద్ద బాప్తిస్మము పొందడానికి వచ్చినప్పుడు వారిని మందలించి ఇలా అన్నారు, "సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పినవాడెవడు?..... అబ్రాహాము మీకు తండ్రి అని మీలో మీరు చెప్పుకొన తలంచవద్దు..... ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును." (మత్తయి: 3 : 7 - 10)

ఆయన కాలపు యూదు పాలకుడు హేరోదు యాంటిపాస్ రాజ్యంలోనే ఆయన సత్యసందేశాన్ని అందజేసేవారు. అతడు ఆసాంతం రోమను సంస్కృతి లో నిండా మునిగి ఉండేవాడు. అతని కారణంగా దేశమంతటా పాప కార్యాలు బాగా ప్రబలిపోయాయి. అతను స్వయంగా తన సోదరుడు ఫిలిప్ భార్య హేరోదియాని తన ఇంట ఉంచుకున్నాడు. హజ్రత్ యహ్యా (యోహాను) దీనికి హేరోదును తప్పు పట్టారు. అతని అపచార క్రియకు వ్యతిరేకతను ఎలుగెత్తి చాటారు. ఈ అపరాధానికిగాను హేరోదు ఆయన్ని నిర్బంధించి జైలుకు పంపాడు. అయినప్పటికీ ఆయన్ని ఒక పవిత్రమయిన, నీతిమంతుడయిన వ్యక్తిగా యెంచి గౌరవించేవాడు కూడా. జనసామాన్యంలో ఆయనకు గల అసాధారణమయిన పలుకుబడికి భయపడే వాడు కూడా. కాని హేరోదియా మరో విధంగా ఆలోచించేది. జాతి ప్రజలలో యహ్యా (అ) వ్యాపింపజేస్తున్న నైతిక భావన వల్ల జనుల దృష్టిలో తనలాంటి స్త్రీల ఎడల నీచ భావం ఏర్పడుతోంది. అందువల్ల ఆవిడ ఆయన ప్రాణాల వెంటపడింది. కడకు హేరోదు జన్మదిన

وَاذْكُرْ فِي الْكِتٰبِ مَرْيَمَ ۘ اِذِ انْتَبَذَتْ مِنْ اَهْلِهَا مَكَانًا شَرْقِيًّا ﴿١٦﴾ فَاتَّخَذَتْ
مِنْ دُوْنِهِمْ حِجَابًا ۫ فَاَرْسَلْنَاۤ اِلَيْهَا رُوْحَنَا فَتَمَثَّلَ لَهَا بَشَرًا سَوِيًّا ﴿١٧﴾
قَالَتْ اِنِّيْۤ اَعُوْذُ بِالرَّحْمٰنِ مِنْكَ اِنْ كُنْتَ تَقِيًّا ﴿١٨﴾ قَالَ اِنَّمَاۤ اَنَا رَسُوْلُ رَبِّكِ ۖ
لِاَهَبَ لَكِ غُلٰمًا زَكِيًّا ﴿١٩﴾ قَالَتْ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّلَمْ يَمْسَسْنِيْ بَشَرٌ وَّلَمْ اَكُ بَغِيًّا ﴿٢٠﴾

16 – 17 ముహమ్మద్, ఈ గ్రంథంలో మర్యమ్ వృత్తాంతాన్ని ప్రస్తావించు,[13] అప్పుడు ఆమె తన ఇంటి వారి నుండి వేరయి తూర్పు దిశలో ఏకాంతంగా చాటు తెర కట్టుకుని వారికి కనిపించకుండా కూర్చుండిపోయింది.[14] ఈ స్థితిలో మేము ఆవిడ వద్దకు మా ఆత్మను (అంటే దూతను) పంపాము, అతడు ఆవిడ సమక్షంలో పూర్తి మానవాకారంలో సాక్షాత్కరించాడు.

18 మర్యమ్ అప్రయత్నంగా పలికింది, "నీవు దైవభీతిగలవాడివయితే నేను నీ (బారి) నుండి కృపాకరుని శరణు వేడుకుంటున్నాను."

19 అతడు చెప్పాడు, "నేనయితే నీ ప్రభువు పంపగా వచ్చిన దూతను, నీకు ఒక పరిశుద్ధుడయిన బాలుడిని ఇచ్చేందుకు పంపబడినవాణ్ణి."

20 మర్యమ్ చెప్పింది, "నాకు బాలుడు ఎలా కలుగుతాడు, నన్ను ఏ మనిషీ తాకనయినా లేదే, మరి నేను చెడిపోయిన స్త్రీనీ కాను."

వేడుకలలో ఆవిడకు కోరుకున్న అవకాశం దొరకనే దొరికింది. వేడుకలలో ఆమె కూతురు నిండు సభలో బాగా నృత్యం చేసింది. దానికి హేరోదు సంతోషించి ఏమి కావాలో కోరుకోమన్నాడు. కూతురు తన సిగ్గుమాలిన తల్లిని అడిగింది ఏమి కోరాలని. తల్లి యహ్యా (అ) తలను కోరమని ఆదేశించింది. కనుక ఆవిడ హేరోదు ఎదుట చేతులు కట్టుకుని, నాకు బాస్తిస్మమిచ్చే యోహాను తలను ఒక పళ్ళెంలో పెట్టించి ఇప్పుడే తెప్పించి ఇవ్వండి అని విన్నవించుకుంది. హేరోదు ఇది విని బాగా బాధపడ్డాడు. కాని ప్రియురాలి కూతురి కోరికను ఎలా కాదనగలడు? అతడు వెంటనే జైలు నుండి యహ్యా (అ) తల నరకించి తెప్పించాడు, ఒక పళ్ళెంలో పెట్టించి నర్తకికి అర్పించుకున్నాడు. (మత్తయి : 14 :3–12; మార్కు: 6 : 17–29; లూకా : 3 : 19–20)

13. పోల్చి చూడండి : ఖుర్ఆన్ అవగాహనం – ఆలి ఇమ్రాన్ : పాదసూచికలు 42, 55; అన్ నిసా: పాదసూచికలు 190, 191.

14. ఆలి ఇమ్రాన్ సూరాలో తెలిపినట్లు హజ్రత్ మర్యమ్ తల్లి తాను మొక్కుకున్న విధంగా ఆమెను బైతుల్ మక్దిస్‌లో ఆరాధన కోసం కూర్చోబెట్టారు. ఆమె రక్షణ, పోషణ, భద్రత భారం హజ్రత్ జక్రియ్యా స్వయంగా తీసుకున్నారు. హజ్రత్ మర్యమ్ బైతుల్ మక్దిస్‌లోని ఒక గదిలో "ఈ'తికాఫ్" బూని కూర్చున్న విషయం కూడా అక్కడ ప్రస్తావనకు వచ్చింది. ఇప్పుడు ఇక్కడ, హజ్రత్ మర్యమ్ ఈ'తికాఫ్ బూని కూర్చున్న గది బైతుల్ మక్దిస్‌కు తూర్పు భాగాన ఉండిందని తెలుపడం జరుగుతోంది. సాధారణంగా ఈ'తికాఫ్‌లో కూర్చునేవారిలానే ఆవిడగారు ఒక తెర వ్రేలాడదీసుకుని, చూసే వారి చూపునకు చాటుగా తన్ను తాను భద్రం చేసుకున్నారు. కొందరు బైబిల్‌తో

قَالَ كَذٰلِكِ ۚ قَالَ رَبُّكِ هُوَ عَلَيَّ هَيِّنٌ ۚ وَلِنَجْعَلَهٗۤ اٰيَةً لِّلنَّاسِ وَرَحْمَةً
مِّنَّا ۚ وَكَانَ اَمْرًا مَّقْضِيًّا ﴿٢١﴾ فَحَمَلَتْهُ فَانْتَبَذَتْ بِهٖ مَكَانًا قَصِيًّا ﴿٢٢﴾
فَاَجَآءَهَا الْمَخَاضُ اِلٰى جِذْعِ النَّخْلَةِ ۚ قَالَتْ يٰلَيْتَنِيْ مِتُّ قَبْلَ هٰذَا وَكُنْتُ
نَسْيًا مَّنْسِيًّا ﴿٢٣﴾ فَنَادٰىهَا مِنْ تَحْتِهَاۤ اَلَّا تَحْزَنِيْ قَدْ جَعَلَ رَبُّكِ تَحْتَكِ سَرِيًّا ﴿٢٤﴾

21 దైవదూత తెలిపాడు, "అలాగే జరుగుతుంది. నీ ప్రభువు ఇలా అంటున్నాడు, 'ఇలా చేయడం నాకు ఎంతో సులువు; మేము ఇలా చేయడానికి కారణం, ఆ అబ్బాయిని జనుల కొరకు ఒక సూచనగా చేయడం[15], మా వద్ద నుండి ఒక కారుణ్యంగానూ రూపొందించడం. ఈ కార్యం నెరవేరితీరుతుంది."

22 - 26 మర్యమ్ ఆ పిల్లవాని గర్భం ధరించింది, ఆ గర్భం దాల్చి ఆవిడ ఒక దూర ప్రదేశానికి వెళ్ళిపోయింది.[16] తరువాత ప్రసవ వేదన ఆవిడను ఒక ఖర్జూరపు చెట్టు నీడన చేర్చింది. ఆవిడ చెప్పసాగింది, "నేను దీనికి మునుపే చచ్చిపోయి ఉంటే, నా ఊరూ పేరూ లేకుండా అంతా సమసిపోయి ఉంటే ఎంత బావుండేది."[17] దైవదూత కాళ్ళ వైపు నుండి పిలిచి అన్నాడు, "దుఃఖించకు, నీ ప్రభువు నీకు దిగువన ఒక చెలమను సృష్టించాడు;

అనుకూలత కోసమని మూలంలోని "మకానన్ షర్కియన్" అనే పదాలకు నాసిర (నజరేతు) అనే భావం గ్రహించారు. కాని వారు తప్పు చేశారు, ఎందుకంటే, నాసిర ఎరూషలేమునకు ఉత్తరాన ఉంది, తూర్పున కాదు!

15. మేము 6వ పాదసూచికలో సూచించినట్లు, హజ్రత్ మర్యమ్ ఆశ్చర్యానికి దైవదూత, 'అలాగే జరుగుతుంది' అని అన్నదానికి భావం, మనిషి నిన్ను ముట్టుకుంటాడు, అతని వల్ల నీకు పిల్లవాడు పుడతాడు అని ఎంత మాత్రం అర్థం కాదు. దీని స్పష్టమయిన వాస్తవభావం, ఏ మానవుడూ నిన్ను ముట్టుకోకపోయినప్పటికీ నీకు పిల్లవాడు తప్పక కలుగుతాడు అన్నదే. పైన ఆ మాటల లోనే హజ్రత్ జక్రియ్యా ఆశ్చర్యపోవడం ఉటంకించ బడింది. అక్కడ కూడా దైవదూత ఇదే సమాధానం ఇచ్చాడు. అక్కడ ఆ సమాధానానికి ఏ భావం వర్తిస్తే ఇక్కడ కూడా అదే భావం వర్తిస్తుంది అన్నది సుస్పష్టం. ఇదే విధంగా జారియాత్ సూరా 28-30 ఆయత్‌లలో దైవదూత హజ్రత్ ఇబ్రాహీమ్‌కు కొడుకు కలిగే శుభవార్త ఇచ్చినప్పుడు, హజ్రత్ సారా, నేను ముసలిదాన్ని, గొడ్రాలిని కొడుకు ఎలా కలుగుతాడు అని అన్నప్పుడు దైవదూత ఆమెకు సమాధానంగా 'కజాలిక్' "అలాగే జరుగుతుంది" అని అంటాడు. దీని భావం, వృద్ధాప్యం, వ్యంధ్యత్వం ఉన్నప్పటికీ ఆమెకు సంతానం ప్రాప్తిస్తుంది అని చెప్పడమే అన్నది తెలుస్తూనే ఉంది. పైగా 'కజాలిక్' అన్నదానికి, మనిషి నిన్ను ముట్టుకుంటాడు, ప్రపంచమంతటా స్త్రీలకు పిల్లలు పుట్టినట్లే నీకు కొడుకు పుడతాడు అని భావం గ్రహించినట్లయితే తరువాతి రెండు వాక్యాలు అర్థరహిత మయిపోతాయి. అలాంటప్పుడు, 'నీ ప్రభువు, ఇలా చేయడం నాకు ఎంతో సులువు అని అంటున్నాడు' అని నుడివే అవసరమేముంటుంది; ఇంకా 'మేము ఆ బాలుణ్ణి ఒక సూచనగా చేయాలని అనుకుంటున్నామ'ని అనే అవసరమేముంది? సూచన అనే పదం ఇక్కడ విస్పష్టంగా అద్భుతం, మహత్త్వం అనే భావంలో ప్రయోగించబడింది. ఈ అర్థాన్నే నిర్ధారిస్తోంది- 'ఇలా చేయడం నాకు చాలా సులువు' అనే మాట కూడా. అందువల్ల, 'మేము ఈ

وَهُزِّيٓ إِلَيۡكِ بِجِذۡعِ ٱلنَّخۡلَةِ تُسَٰقِطۡ عَلَيۡكِ رُطَبٗا جَنِيّٗا ٢٥ فَكُلِي وَٱشۡرَبِي وَقَرِّي عَيۡنٗاۖ
فَإِمَّا تَرَيِنَّ مِنَ ٱلۡبَشَرِ أَحَدٗا فَقُولِيٓ إِنِّي نَذَرۡتُ لِلرَّحۡمَٰنِ صَوۡمٗا فَلَنۡ أُكَلِّمَ ٱلۡيَوۡمَ إِنسِيّٗا ٢٦

నీవు కాస్త ఈ చెట్టు కాండాన్ని పట్టి విదిలించు, నీ పైకి ఇప్పుడే పండిన ఖర్జూరప్పండ్లు రాలుతాయి. ఇక నీవు తిని, త్రాగి, కళ్ళనూ చల్లబరచుకో. ఆపైన ఏ మనిషయినా నీ కంటబడితే అతనికి చెప్పు, నేను కరుణామయునికై ఉపవాసం మొక్కుకున్నాను, అందువల్ల నేడు నేనెవరితోనూ మాటలాడను అని."[18]

అబ్బాయి వ్యక్తిత్వాన్నే ఒక మహత్త్వం రూపంలో బనీ ఇస్రాయీల్ ఎదుట ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాము' అన్నదే తప్ప మరే అర్థమూ ఈ వాక్యానికి వర్తించదు. హజ్రత్ ఈసా (అ)ని ఏ విధంగా మహత్త్వం రూపంలో ప్రవేశపెట్టడం జరిగిందో తరువాతి వివరాలు స్వయంగానే దీన్ని విశదీకరిస్తున్నాయి.

16. దూరప్రాంతం అంటే ఉద్దేశ్యం బైతుల్లహ్మ్ (బెతల హేము) అన్నది. హజ్రత్ మర్యమ్ తాను ఈతికాఫ్‌బూనిన స్థలం నుండి బయలువెడలి అక్కడికి వెళ్ళడం ఒక సహజ విషయం. బనీ ఇస్రాయీల్‌లోని అత్యంత పవిత్రమయిన వంశం, బనీ హారూన్‌లోని అమ్మాయి, పైగా బైతుల్ మక్దిస్‌లో ఆరాధనకు అంకితమయి కూర్చున్న కన్య, అకస్మాత్తుగా గర్భం దాల్చింది. ఈ స్థితిలో ఆమె తాను దీక్షబూనిన స్థలంలోనే ఉన్నట్లయితే, ఆమె గర్భం జనానికి తెలిసి వస్తే కేవలం వంశంలోని వారేకాదు జాతిలోని ఇతర ప్రజలు కూడా ఆమెను ఊపిరి సలపనివ్వక పోయేవారు. అందువల్ల పాపం ఆవిడ ఈ తీవ్రమయిన పరీక్షకు లోనయిన తరువాత నిశ్శబ్దంగా తన ఈతికాఫ్ గదిని వదలి బయలుదేరారు. ఆ విధంగా దైవం అభిమతం పూర్తయ్యేవరకయినా జాతి అభిశాపానికీ, ఆక్షేపణలకూ, సాధారణ అప్రతిష్ఠకూ దూరంగా భద్రమయి ఉండవచ్చు అని తలచారు. హజ్రత్ ఈసా (అ) తండ్రి లేకనే పుట్టారనడానికి ఈ సంఘటన స్వయంగానే పెద్ద ఆధారం, ఆవిడ పెళ్ళయిన మహిళ అయినట్లయితే, భర్త ద్వారానే తనకు పిల్లవాడు పుట్టే మాటయితే, పుట్టింటినీ, మెట్టినింటినీ కాదని ప్రసూతి కోసం ఆవిడ ఒంటరిగా ఒక దూర ప్రాంతానికి వెళ్ళే అవసరమే ఉండేది కాదు.

17. ఈ పదాల ద్వారా ఆ సమయాన హజ్రత్ మర్యమ్ ఎటువంటి ఆందోళనకు లోనయి ఉన్నారో అంచనా వేయ వచ్చు. సందర్భంలోని సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుంటే, ఆమె నోటి నుండి ఈ పదాలు ప్రసూతి బాధ కారణంగా వెలువడలేదని ఏ వ్యక్తి అయినా ఇట్టే గ్రహించగలడు. దైవం ఆమెను గురి చేసిన భయంకరమయిన పరీక్ష నుండి క్షేమంగా ఎలా బయటపడగలనన్న చింత ఆమెను లోలోనే తినివేస్తోంది. గర్భధారణనయితే ఇంత వరకు ఏదో ఒక విధంగా దాచిపెట్టగలిగారు. ఇక ఈ పిల్లవాణ్ణి ఏం చేయాలి. తరువాతి వాక్యంలో 'దుఃఖించకు' అని దైవదూత చెప్పిన మాట, హజ్రత్ మర్యమ్ పలికిన ఈ మాటలకు కారణాన్ని విశదపరుస్తోంది. ఒక వివాహిత యువతికి మొదటి కాన్పు జరుగుతున్నప్పుడు, నొప్పి వల్ల ఆవిడ ఎంతగా అల్లల్లాడినా, ఆమెకు ఆవేదన, దుఃఖం ఎంత మాత్రం కలగవు.

18. భావమేమిటంటే, పిల్లవాని విషయంలో నీవు ఏమీ చెప్పనవసరం లేదు. ఇతని జన్మ విషయంలో ఎవరు అభ్యంతరాలు లేవనెత్తినా వారికి సమాధానం పలకడం మా వంతు (బనీ ఇస్రాయీల్‌లో మౌనవ్రతం పాటించే విధానం చెలామణిలో ఉండేదన్న విషయం గుర్తుంచు కోవాలి). హజ్రత్ మర్యమ్‌ని కలవరపెడుతున్న అసలు విషయమేమిటో ఈ మాటల ద్వారా కూడా విశదమవు తోంది. ఒక వివాహిత యువతికి మొదటి సంతానం సాధారణ విధంగానే కలిగే మాటయితే ఇక ఆమె మౌన వ్రతం పాటించవలసిన అవసరమేముంటుంది, ఈ విషయం కూడా గమనార్హమయినదే.

فَاَتَتْ بِهٖ قَوْمَهَا تَحْمِلُهٗ ؕ قَالُوْا يٰمَرْيَمُ لَقَدْ جِئْتِ شَيْـًٔا فَرِيًّا ﴿٢٧﴾ يٰۤاُخْتَ هٰرُوْنَ مَا كَانَ اَبُوْكِ امْرَاَ
سَوْءٍ وَّمَا كَانَتْ اُمُّكِ بَغِيًّا ﴿٢٨﴾ فَاَشَارَتْ اِلَيْهِ ؕ قَالُوْا كَيْفَ نُكَلِّمُ مَنْ كَانَ فِي الْمَهْدِ صَبِيًّا ﴿٢٩﴾

27 - 28 తరువాత ఆవిడ ఆ శిశువును తీసుకుని తన జాతిలోకి వచ్చింది. జనం చెప్పసాగారు, "మర్యమ్! నీవు మహాపాపానికి ఒడిగట్టావమ్మా, హారూన్ చెల్లెలా![19] నీ తండ్రీ ఎటువంటి చెడుకు పాల్పడినవాడు కాడు, నీ తల్లీ ఎటువంటి దుశ్శీల వనిత కాదు."[19అ]

29 మర్యమ్ పిల్లవాని వైపు సంజ్ఞ చేసింది.

జనం, "మేము ఇతనితో మాటలాడేదేముంది, ఊయలలో పడి ఉన్న పసివానితోనా?"[20]

19. ఈ పదాలకు రెండు భావాలు సాధ్యం. ఒకటి, స్థూలమయిన అర్థాన్నిబట్టి, హజ్రత్ మర్యమ్‌కు హారూన్ అనే సోదరుడు ఒకడున్నాడని అనుకోవచ్చు. రెండు, అరబీ నుడికారం ప్రకారం 'హారూన్ సోదరి' అని అంటే, 'హారూన్ వంశానికి చెందిన అమ్మాయి' అనే అర్థాన్నీ గ్రహించవచ్చు. ఇది అరబీలోని ప్రసిద్ధ శైలి. ఉదాహరణకు, ముజర్ తెగకు చెందిన మనిషిని يا اخا مضر **(యా అఖా ముజర్!)** ముజర్ సోదరుడా! అని, హమ్దాన్ తెగ వాడిని يا اخا همدان **(యా అఖా హమ్దాన్!)** హమ్దాన్ సోదరుడా! అని పిలుస్తారు. మొదటి అర్థానికి ఆధారం, కొన్ని ఉల్లేఖనాల్లో ప్రవక్తశ్రీ (స) స్వయంగా ఈ భావం చెప్పడం. రెండవ అర్థాన్ని సమర్థించే ఆధారం, సందర్భాను సారం ఇదే అర్థం వర్తిస్తుందనేది. ఈ సంఘటన వల్ల ఆ జాతిలో బయల్దేరిన కలకలానికి బహిర్గతమయిన కారణం, ఏదో అనామకుడయిన హారూన్ అనే ఓ వ్యక్తి సోదరి, అవివాహితురాలు, తన ఒడిలో ఒక పిల్లవానిని తీసుకువచ్చిందన్నది కాదు. బనీ ఇస్రాయీల్‌లోని ఒక అత్యంత పవిత్రమయిన వంశం, హారూన్ వంశావళికి చెందిన ఒక ఆడపడచు ఈ పరిస్థితిలో కనబడటం వల్లనే పెద్ద సమూహం హజ్రత్ మర్యమ్ చుట్టూ చేరింది. అయితే (హజ్రత్ మర్యమ్‌ని హారూన్ సోదరి అని చెప్పే) 'మర్ఫూ' హదీసు ఒకటి ఉండగా మరే ఆధారమూ సూత్రప్రాయంగా గణనీయం కాకూడదన్నది వాస్తవమే. అయినప్పటికీ ముస్లిమ్, నసాయి, తిర్మిజీ ఇత్యాది సంకలనాలలో ఈ హదీసు ఉల్లేఖించబడిన పదజాలం ద్వారా ఈ పదాలకు, ఖచ్చితంగా 'హారూన్ సోదరి' అనే భావమే వర్తించడం తప్పనిసరి కాదు. ముగైరా బిన్ షు'బా ఉల్లేఖనంలో ఉన్నదాన్నిబట్టి, నజ్రాన్‌కు చెందిన క్రైస్తవులు హజ్రత్ ముగైరా సమక్షంలో ఒక అభ్యంతరం, ఖుర్ఆన్‌లో హజ్రత్ మర్యమ్‌ని హారూన్ సోదరిగా పేర్కొనడం జరిగిందని, వాస్తవంగానయితే హజ్రత్ హారూన్ ఆమెకు శతాబ్దులకు పూర్వమే గతించారని లేవనెత్తారు. హజ్రత్ ముగైరా దానికి సమాధానం ఇవ్వలేకపోయారు. ఆయన వచ్చి ప్రవక్త మహనీయులు (స) సమక్షంలో ఈ వృత్తాంతమంతా వినిపించారు. దీనికి ప్రవక్తశ్రీ (స) 'బనీ ఇస్రాయీల్ తమ పేర్లను ప్రవక్తలు, సత్పురుషులు మున్నగువారి పేర్ల ఆధారంగా పెట్టుకునేవారని నీవు వారికి సమాధానం ఎందుకు ఇవ్వలేదు' అని సెలవిచ్చారు. ప్రవక్తశ్రీ (స) సమాధానం వల్ల తెలిసేదేమిటంటే, నిరుత్తరుడవయి రావడానికి బదులు ఇలా సమాధానం ఇచ్చి వారి అభ్యంతరాన్ని దూరం చేసి ఉండవచ్చు కదా అన్నది మాత్రమే.

19అ. హజ్రత్ ఈసా (అ) జననం, మహత్త్వ పూర్వకమయిన రీతిలో జరిగిందనడాన్ని తిరస్కరించేవారు, హజ్రత్ మర్యమ్ పిల్లవాణ్ణి తీసుకుని వచ్చినప్పుడు జాతి ప్రజలు ఎందుకు మీదికి లంఘించి వచ్చారో, ఎందుకు ఆమెను ఎత్తిపొడుపులతో, అపనిందలతో సత్కరించారో సహేతుకమయిన కారణం ఏమయినా చెప్పగలరా?

قَالَ اِنِّيْ عَبْدُ اللّٰهِ ۛ اٰتٰنِيَ الْكِتٰبَ وَجَعَلَنِيْ نَبِيًّا ﴿٣٠﴾ وَّجَعَلَنِيْ مُبٰرَكًا اَيْنَ مَا كُنْتُ ۠
وَاَوْصٰنِيْ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ مَا دُمْتُ حَيًّا ﴿٣١﴾ وَّبَرًّا بِوَالِدَتِيْ ۡ وَلَمْ يَجْعَلْنِيْ
جَبَّارًا شَقِيًّا ﴿٣٢﴾ وَالسَّلٰمُ عَلَيَّ يَوْمَ وُلِدْتُّ وَيَوْمَ اَمُوْتُ وَ يَوْمَ اُبْعَثُ حَيًّا ﴿٣٣﴾

30 – 33 పసివాడు చెప్పసాగాడు, "నేను అల్లాహ్ దాసుణ్ణి. ఆయన నాకు గ్రంథాన్నిచ్చాడు, ప్రవక్తగా నియమించాడు, నేనెక్కడ ఉన్నా సరే, నన్ను శుభప్రదునిగా చేశాడు, నేను బ్రతికి ఉన్నంతకాలం నమాజ్‌నీ, జకాత్‌నీ క్రమబద్ధంగా పాటించమని ఆదేశించాడు, నా తల్లి ఎడల బాధ్యతను నెరవేర్చేవానిగా రూపొందించాడు;[20అ] నన్ను బలమదాంధునిగా, కఠిన హృదయునిగా చేయలేదు. సలామ్ (శాంతి) ఒనగూడు నాకు – నేను పుట్టినప్పుడు, నేను మరణించేటప్పుడు, నేను బ్రతికించి లేపబడినప్పుడు."[21]

20. ఖుర్ఆన్‌లో అర్థపరమయిన ప్రక్షిప్తాలు చేసేవారు, ఈ ఆయత్‌కు అన్వయించిన భావం, "నిన్న మొన్నటి ఈ కుర్రవానితో మేమేం మాట్లాడేది?" అని అన్నారన్నది. అంటే, వారి దృష్టిలో ఈ సంభాషణ ఈసా(అ) యవ్వన కాలంలో జరిగింది, బనీ ఇస్రాయీల్‌కి చెందిన పెద్దలు, వృద్ధులు, నిన్న మొన్నటిదాకా మా ఎదుట ఊయలలూగిన కుర్రవాడితో మేము మాట్లాడటమేమిటీ? అని అన్నారన్నమాట. కాని సమయం, సందర్భం, పూర్వాపరాలు కాస్త పరిశీలిస్తే ఎవరయినా ఇట్టే గ్రహించగలరు, ఇది కేవలం అర్థవిహీనమయిన వాదన అని. ఈ వాదన ద్వారా కేవలం మహాత్మ్యాన్ని తప్పించుకోవాలని అనుకుంటున్నారు. మరేదీ కాకపోయినా ఈ దుర్మార్గులు కనీసం ఈ ఒక్క మాటనయినా పరిశీలించవలసింది : వారు అభ్యంతరం లేవనెత్తిన సందర్భం పిల్లవాని పుట్టుకకు సంబంధించింది, అది అతను యవ్వనవంతుడయినప్పటి విషయం కాదు. పైగా ఆలి ఇమ్రాన్ సూరాలోని 46వ ఆయత్, మాఇదా సూరాలోని 110వ ఆయత్, ఈ రెండు కూడా, హజ్రత్ ఈసా(అ) ఈ సంభాషణ జరిపింది యవ్వన దశలో కాదు, ఊయలలో, ఆ మధ్యనే పుట్టిన ఒక పిల్లవానిగా మాత్రమే అని అతి స్పష్టంగా వక్కాణిస్తున్నాయి. తొలి ఆయత్‌లో దైవదూత హజ్రత్ మర్యమ్‌కు కుమారుడు కలిగే శుభవార్తనిస్తూ అతడు ఊయలలోనే మాట్లాడతాడని, యవ్వనవంతుడయి కూడా మాట్లాడతాడని అంటాడు. రెండవ ఆయత్‌లో దైవం స్వయంగానే హజ్రత్ ఈసా(అ)ని సంబోధించి, నీవు జనులతో ఊయలలో ఉండగానూ మాట్లాడావు, యవ్వనంలోనూ మాట్లాడావు అని సెలవిస్తున్నాడు.

20అ. తల్లిదండ్రుల పట్ల బాధ్యత నెరవేర్చేవాడని అనలేదు. కేవలం తల్లి పట్ల బాధ్యత నిర్వర్తించేవాడని అన్నాడు. హజ్రత్ ఈసా(అ)కు తండ్రి లేడనడానికి ఈ మాట కూడా ఒక ఆధారమే. దీనికి సంబంధించినదే మరో ఆధారం, ఖుర్ఆన్‌లో ప్రతి చోటా ఆయన్ని "మర్యమ్ కుమారుడు ఈసా" అనే ప్రస్తావించడం.

21. హజ్రత్ ఈసా(అ) వ్యక్తిత్వం ద్వారా బనీ ఇస్రాయీల్‌కి చూపించిన 'సూచన' ఇదే. అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు దాని నిరంతర దుర్వర్తనల కారణంగా గుణపాఠం గరపగల శిక్ష ఇచ్చే ముందు వారికి తన వాదనను పూర్తిచేయాలని సంకల్పించాడు. దానిగ్గాను ఆయన అవలంబించిన విధానం ఇది : హారూన్ వంశావళిలోని త్యాగనిరతిగల దైవభక్తురాలిని, బైతుల్ మక్దిస్‌లో హజ్రత్ జక్రియ్యా శిక్షణలో దీక్షబూని కూర్చున్న ఆవిడను, అవివాహితగా ఉండగా గర్భందాల్చేలా చేశాడు. ఆమె తన పిల్లవానిని తీసుకుని వస్తే జాతి మొత్తాన కలకలం బయలుదేరి, ఫలితంగా జనులందరు ఆ పిల్లవాని వైపునకు ఆకర్షితులయ్యేలా చేశాడు. ఈ చర్యల కారణంగా ఒక

ذٰلِكَ عِيسَى ابْنُ مَرْيَمَ ۚ قَوْلَ الْحَقِّ الَّذِي فِيهِ يَمْتَرُونَ ﴿٣٤﴾ مَا كَانَ لِلَّهِ أَنْ يَتَّخِذَ مِنْ وَلَدٍ ۖ
سُبْحَانَهُ ۖ إِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا يَقُولُ لَهُ كُنْ فَيَكُونُ ﴿٣٥﴾ وَإِنَّ اللَّهَ رَبِّي وَرَبُّكُمْ فَاعْبُدُوهُ ۚ هَٰذَا
صِرَاطٌ مُسْتَقِيمٌ ﴿٣٦﴾ فَاخْتَلَفَ الْأَحْزَابُ مِنْ بَيْنِهِمْ ۖ فَوَيْلٌ لِلَّذِينَ كَفَرُوا مِنْ مَشْهَدِ يَوْمٍ عَظِيمٍ ﴿٣٧﴾

34 – 35 ఇతనే మర్యమ్ కుమారుడు ఈసా, ఇదీ, అతని విషయంలో జనం సందేహిస్తున్న నిజమయిన మాట. ఎవరినయినా కుమారునిగా ఎంచుకోవడం అల్లాహ్‌కు తగని పని. ఆయన పరిశుద్ధుడు. ఆయన దేనినయినా నిర్ణయించుకుంటే, 'ఉనికిలోకి రా' అని అంటాడు, అది నెరవేరుతుంది.[22]

36 – 40 ఇంకా (ఈసా ఇలా అన్నాడు), "అల్లాహ్ నాకూ ప్రభువే మీకూ ప్రభువే, కనుక మీరు ఆయన్నే ఆరాధించండి, ఇదే రుజుమార్గం."[23] కాని ఆ తరువాత విభిన్న వర్గాలు[24] పరస్పరం విభేదించు కోసాగాయి. కాగా ఎవరయితే తిరస్కారానికి ఒడిగట్టారో వారు ఒక పెద్ద దినాన్ని చూసినప్పటి సందర్భం వారికి మహా వినాశకరమయినదిగా పరిణమిస్తుంది.

సమూహం హజ్రత్ మర్యమ్‌ని చుట్టుముట్టినప్పుడు అల్లాహ్ అప్పుడే పుట్టిన ఆ పిల్లవానిని మాటలాడింపజేశాడు. తద్వారా, ఆ పిల్లవాడు పెద్దవాడయి దైవదౌత్య కార్యభారాన్ని గ్రహించినప్పుడు ఇతని వ్యక్తిత్వంలో, పరమ ప్రభువు అల్లాహ్ చూపించిన ఒక వింతయిన మహత్త్వం చూసినట్లు సాక్ష్యం పలికే వేలాది మంది జాతి ప్రజలు సిద్ధంగా ఉండేలా చేశాడు. అప్పుడు కూడా జాతి దైవ ప్రవక్తను తిరస్కరించినట్లయితే, అతన్ని అనుసరించడానికి బదులు అతన్ని ఒక నేరస్థునిగా పరిగణించి శిలువనెక్కించడానికే ప్రయత్నించినట్లయితే దానికి చాలా పెద్ద గుణపాఠం కలిగించే శిక్ష, ప్రపంచంలో మరే జాతికీ లభించనటువంటి శిక్ష విధించాలన్నదీ ఆయన సంకల్పం. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – ఆలి ఇమ్రాన్: పాదసూచికలు 44, 53; అన్‌నిసా: పాద సూచికలు 212, 213; అల్ అన్బియా : పాదసూచికలు 88, 89, 90; అల్ మూమినూన్ : పాదసూచి 43)

22. ఇంతవరకు క్రైస్తవులకు విశదపరచిన విషయం, హజ్రత్ ఈసా(అ) దేవుని కుమారుడు అని వారు ఏర్పరచుకున్న విశ్వాసం తప్పుడు విశ్వాసం అన్నది. ఏ విధంగానయితే ఒక మహత్త్వం ద్వారా పుట్టుక హజ్రత్ యహ్యాని దేవుని కుమారుడు చేయలేదో అదే విధంగా మరో మహత్త్వం ద్వారా హజ్రత్ ఈసా పుట్టుక ప్రత్యేక మయినదేమీ కాదు – దానివల్ల ఆయన దేవుని కుమారు డని నిర్ణయించడానికి. క్రైస్తవ ఉల్లేఖనాల్లోనూ ఇదే విషయముంది. హజ్రత్ యహ్యా, హజ్రత్ ఈసా ఉభయులూ ఒక్కొక్క విధమయిన మహత్త్వాల ద్వారా పుట్టారనే ఉంది. కాగా లూకా సువార్తలో, ఖుర్ఆన్‌లానే రెండు మహత్త్వాల ప్రస్తావన ఒకే క్రమంలో ఉటంకించ బడింది. కాని క్రైస్తవులు అతిశయ భావనలో ఒక మహత్త్వం ద్వారా పుట్టిన వారిని దేవుని దాసుడని అన్నారు. మరో మహత్త్వం ద్వారా పుట్టిన ఆయన్ని దేవుని కుమారుడుగా నిర్ణయించారు.

23. ఇక్కడ క్రైస్తవులకు చెప్పిన విషయం, హజ్రత్ ఈసా (అ) సందేశం కూడా ఇతర ప్రవక్తలందరూ అందజేసిన సందేశమే అన్నది. ఒకే దేవుని దాస్యం చేయాలని తప్ప మరేదీ ఆయన బోధించలేదు. ఇప్పుడు మీరేమో ఆయన్ని దైవ దాసుడుగా కాక దేవుడే అని నిర్ణయించుకున్నారు. ఆరాధనలో ఆయన్నీ దేవుడితోపాటు భాగస్వామిగా చేస్తున్నారు. ఇదంతా మీ కల్పన. మీ గురువు ఈ బోధన ఎంత మాత్రం చేయలేదు. (మరిన్ని వివరాలకు చూడండి,

أَسْمِعْ بِهِمْ وَأَبْصِرْ يَوْمَ يَأْتُونَنَا لَٰكِنِ الظَّالِمُونَ الْيَوْمَ فِي ضَلَالٍ مُّبِينٍ ﴿٣٨﴾ وَأَنذِرْهُمْ يَوْمَ
الْحَسْرَةِ إِذْ قُضِيَ الْأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ وَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٣٩﴾ إِنَّا نَحْنُ نَرِثُ الْأَرْضَ
وَمَنْ عَلَيْهَا وَإِلَيْنَا يُرْجَعُونَ ﴿٤٠﴾ وَاذْكُرْ فِي الْكِتَابِ إِبْرَاهِيمَ ۚ إِنَّهُ كَانَ صِدِّيقًا نَّبِيًّا ﴿٤١﴾
إِذْ قَالَ لِأَبِيهِ يَا أَبَتِ لِمَ تَعْبُدُ مَا لَا يَسْمَعُ وَلَا يُبْصِرُ وَلَا يُغْنِي عَنكَ شَيْئًا ﴿٤٢﴾

వారు మా సమక్షంలో హాజరయినప్పటి ఆ రోజునయితే వారి వీనులూ బాగా వింటూ ఉంటాయి, వారి కళ్ళు కూడా బాగానే చూస్తూ ఉంటాయి, కాని నేడయితే ఈ దుర్మార్గులు విచ్చలవిడిగానే పెడదారి పట్టారు. ముహమ్మద్, ఈ జనం ఇలా ఏమరుపాటుకు లోనయి వుండగా, ఇంకా విశ్వసించడానికీ సిద్ధంగా లేకపోయినప్పుడు, వీరిని ఆ రోజును గురించి భయపెట్టు, ఆ రోజున తీర్పు చేసివెయ్యడం జరుగుతుంది, పశ్చాత్తాపం తప్ప గత్యంతరం మిగులదు. చివరికి మేమే భూమికీ, ఇందులోని సమస్త వస్తువులకూ వారసులమవుతాము, అందరూ మా వైపునకే మరలింపబడతారు.[25] ع 2

41 - 45 ఇంకా ఈ గ్రంథంలో ఇబ్రాహీమ్ గాథను ప్రస్తావించు,[26] నిస్సందేహంగా అతను ఒక సత్యశీలుడయిన మనిషి, ఒక ప్రవక్త. (వీరికి కాస్త ఆ సందర్భాన్ని గురించి గుర్తు చెయ్యి) అప్పుడు అతను తన తండ్రితో ఇలా అన్నాడు, "నాన్నగారు, ఏమీ వినలేని వాటినీ, చూడజాలని వాటినీ, మీ పనులేవీ చేసిపెట్టలేని వాటినీ మీరెందుకు ఆరాధిస్తారు?

ఖుర్ఆన్ అవగాహనం - ఆలి ఇమ్రాన్ : పాదసూచి 68; మాఇదా: పాదసూచికలు 100, 101, 131; అజ్ జుఖ్‌రుఫ్ : పాదసూచికలు 57, 58.)

24. అంటే, క్రైస్తవుల వర్గాలు.

25. క్రైస్తవులకు వినిపించే ఉద్దేశంతో అవతరింపజేసిన ప్రసంగం ఇక్కడ ముగుస్తుంది. ఈ ప్రసంగంలోని మహత్తును సరిగ్గా అంచనా వేయాలంటే, మేము ఈ సూరా ప్రవేశికలో వివరించిన చారిత్రక పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుంటేనే సాధ్యం. ఈ ప్రసంగం అవతరించిన సందర్భం, పీడితులయిన మక్కా ముస్లిములు ఒక క్రైస్తవ రాజ్యంలో శరణుగోరి వెడుతున్నప్పటిది. అక్కడ క్రీస్తును గురించి ఇస్లామీయ విశ్వాసం ఏమిటనే ప్రశ్న తలెత్తినట్లయితే క్రైస్తవులకు వినిపించడానికి ఈ "అధికారిక వివరణ" అవతరించింది. సత్యం పలకడానికి, యదార్థం వెల్లడించడానికి ఎట్టి పరిస్థితిలోనూ నీళ్ళు నమిలే విధానాన్ని ముస్లిములకు నేర్పలేదనడానికి ఇంతకన్నా పెద్ద నిరూపణ మరేదీ అవసరం లేదు. ఇంకా అబిసీనియాకు వలస (హిజ్రత్) వెళ్ళిన ఆ సత్యవంతులయిన ముస్లిముల విశ్వాస శక్తి కూడా వింతయినది, వారు సరిగ్గా రాజ దర్బారులో అత్యంత సంక్లిష్ట సమయంలో ఈ ప్రసంగాన్ని వినిపించారు. నజ్జాషీ సభా ప్రముఖులంతా లంచం స్వీకరించి విశ్వాసుల్ని వారి శత్రువులకు అప్పజెప్పడానికి సమాయత్తమయి ఉన్న సందర్భం అది. ఆ సమయంలో పూర్తిగా అపాయం చుట్టుముట్టి ఉంది. క్రైస్తవుల మౌలిక విశ్వాసాలను గురించి ఇస్లామ్ ఇలా నిష్కర్షగా సమీక్షించడం విని నజ్జాషీ కూడా క్రుద్ధుడయ్యే ప్రమాదముంది, పీడితులయిన ఈ ముస్లిములను కురైష్ కిరాతకులకు అప్పగించే ప్రమాదమూ ఉంది. అయినప్పటికీ వారు సత్యవచనం పలకడంలో ఏ మాత్రం జంకలేదు.

26. ఇక్కడి నుండి సంబోధన మక్కావాసుల వైపునకు

يَاَبَتِ اِنِّيْ قَدْ جَآءَنِيْ مِنَ الْعِلْمِ مَا لَمْ يَاْتِكَ فَاتَّبِعْنِيْٓ اَهْدِكَ صِرَاطًا سَوِيًّا ﴿٤٣﴾ يٰٓاَبَتِ لَا تَعْبُدِ
الشَّيْطٰنَ ۭ اِنَّ الشَّيْطٰنَ كَانَ لِلرَّحْمٰنِ عَصِيًّا ﴿٤٤﴾ يٰٓاَبَتِ اِنِّيْٓ اَخَافُ اَنْ يَّمَسَّكَ عَذَابٌ مِّنَ
الرَّحْمٰنِ فَتَكُوْنَ لِلشَّيْطٰنِ وَلِيًّا ﴿٤٥﴾ قَالَ اَرَاغِبٌ اَنْتَ عَنْ اٰلِهَتِيْ يٰٓاِبْرٰهِيْمُ ۚ لَىِٕنْ لَّمْ تَنْتَهِ
لَاَرْجُمَنَّكَ وَاهْجُرْنِيْ مَلِيًّا ﴿٤٦﴾ قَالَ سَلٰمٌ عَلَيْكَ ۚ سَاَسْتَغْفِرُ لَكَ رَبِّيْ ۭ اِنَّهٗ كَانَ بِيْ حَفِيًّا ﴿٤٧﴾
وَاَعْتَزِلُكُمْ وَمَا تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ وَاَدْعُوْا رَبِّيْ ۡ عَسٰٓى اَلَّآ اَكُوْنَ بِدُعَاۗءِ رَبِّيْ شَقِيًّا ﴿٤٨﴾

నాన్నగారు, నాకు ఒక జ్ఞాన నిధి అందింది, అది మీకు అసలే అందనటువంటిది. మీరు నా వెనువెంట అనుసరించండి, నేను మీకు సరయిన మార్గాన్ని చూపెడతాను. నాన్నగారు, మీరు షైతాన్‌కు ఊడిగం చేయకండి,[27] షైతాన్ నిజానికి రహ్మాన్ ధిక్కారి. నాన్నగారు, మీరు రహ్మాన్ పెట్టే యాతనకు గురవుతారేమో, షైతాన్ సహచరులయిపోతారేమో అన్న భయం నాకు పట్టుకుంది."

46 తండ్రి చెప్పాడు, "ఇబ్రాహీమ్, నీవు నా ఆరాధ్యుల నుండి విముఖుడివయ్యావా? నీవు (నీ ఈ వైఖరిని) మానుకోకపోతే నేను నిన్ను రాళ్ళతో కొట్టి చంపిస్తాను. ఇక చాలు, నీవు నన్ను వదలి శాశ్వతంగా దూరమయిపో."

47 - 48 ఇబ్రాహీమ్ ఇలా పలికాడు, "సలాములు మీకు. నేను నా ప్రభువును వేడుకుంటాను, మిమ్మల్ని మన్నించివెయ్యమని;[27అ] నా ప్రభువు నా పట్ల ఎంతో దయగలవాడు. నేను మిమ్మల్నీ వదలిపెడుతున్నాను, మీరు దైవాన్ని కాదని మొరపెట్టుకునే వాటినీ వదలిపెడుతున్నాను. నేనయితే నా ప్రభువుకే మొరపెట్టుకుంటాను, నా ప్రభువును పిలిచి నేను నిష్ఫలుడనుకానని ఆశిస్తున్నాను."

మరలింది. దైవభక్తి అవలంబించిన అపరాధానికిగాను వారు, తమ నవయువకులయిన కుమారులు, సోదరులు, ఇతర బంధువులు ఇల్లూవాకిలి వదలే పరిస్థితులు కల్పించారు. హజ్రత్ ఇబ్రాహీమ్‌ని కూడా ఆయన తండ్రి, సోదరులు, బంధుగణం దేశబహిష్కరణ చేశారు. దీన్ని ఎత్తిచూపడానికి ఇతర ప్రవక్తల్ని వదలి ప్రత్యేకంగా హజ్రత్ ఇబ్రాహీమ్ గాథను ఎన్నుకోవడం జరిగింది. దీనికి కారణం, కురైష్ ప్రజలు ఆయన్ని తమ నాయకుడుగా భావించడం, అంతేకాక తాము ఆయన సంతానం అని చెప్పుకుంటూ యావత్తు అరేబియాలో గర్వపడటం.

27. మూలంలోని పదాలు لَا تَعْبُدِ الشَّيْطٰنَ **(లాతా'బుది ష్షైతాన్)** అంటే "షైతాన్‌ని ఆరాధించకండి" అని అర్థం. హజ్రత్ ఇబ్రాహీమ్ తండ్రి, జాతిలోని ఇతర ప్రజలు విగ్రహాలనే ఆరాధించేవారయినప్పటికీ వారు పాటించేది షైతాన్ "విధేయత"నే గనక హజ్రత్ ఇబ్రాహీమ్ వారి ఈ షైతాన్ విధేయతను సయితం షైతాన్ "ఆరాధన"గానే పరిగణించారు. దీన్నిబట్టి ఆరాధన అంటే కేవలం పూజాపురస్కారాలే కాదు, అనుసరణ, విధేయతలు కూడా ఆరాధనే అని తెలుస్తోంది. అలాగే ఒక వ్యక్తి ఒకరిని ఆడిపోసుకుంటూ కూడా అతని దాస్యం చేసినట్లయితే ఆ వ్యక్తి అతని "ఆరాధన" చేసే అపరాధియే అన్న విషయం కూడా తెలుస్తోంది. ఎందుకంటే షైతాన్ ఏ కాలంలోనూ జనుల (ప్రసిద్ధ భావంలో) 'ఆరాధ్యుడు'గా మనలేదు. నిజానికి ప్రతి కాలంలోనూ జనులు వాడిని అభిశాపాలు,

فَلَمَّا اعْتَزَلَهُمْ وَمَا يَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ وَهَبْنَا لَهُ إِسْحَاقَ وَيَعْقُوبَ وَكُلًّا
جَعَلْنَا نَبِيًّا ﴿٤٩﴾ وَوَهَبْنَا لَهُمْ مِنْ رَحْمَتِنَا وَجَعَلْنَا لَهُمْ لِسَانَ صِدْقٍ عَلِيًّا ﴿٥٠﴾ ع
وَاذْكُرْ فِي الْكِتَابِ مُوسَىٰ إِنَّهُ كَانَ مُخْلَصًا وَكَانَ رَسُولًا نَبِيًّا ﴿٥١﴾ وَنَادَيْنَاهُ مِنْ
جَانِبِ الطُّورِ الْأَيْمَنِ وَقَرَّبْنَاهُ نَجِيًّا ﴿٥٢﴾ وَوَهَبْنَا لَهُ مِنْ رَحْمَتِنَا أَخَاهُ هَارُونَ نَبِيًّا ﴿٥٣﴾

49-50 కాగా అతను ఆ జనుల నుండి, వారి దైవేతర ఆరాధ్యుల నుండి వేరయిపోయినప్పుడు మేము అతనికి ఇస్హాక్, యాకూబ్ వంటి సంతానాన్ని ఇచ్చాము, ప్రతి ఒక్కరినీ ప్రవక్త చేశాము. వారికి మా కారుణ్యాన్ని అనుగ్రహించాము, వారికి నిజమయిన ఖ్యాతినీ పేరునూ ప్రసాదించాము.[28] ع 3

51 - 53 ఈ గ్రంథంలో మూసాను ప్రస్తావించు. అతను ఒక ఎన్నికయిన వ్యక్తి,[29] దైవసందేశహరుడు, ప్రవక్త.[30] మేము అతన్ని తూర్‌కు కుడి ప్రక్క నుండి పిలిచాము,[31] రహస్య సంభాషణతో అతనికి సామీప్యాన్ని అనుగ్రహించాము,[32] మా దయతో అతని సోదరుడు హారూన్‌ని ప్రవక్తజేసి అతనికి (సహాయకునిగా) ఇచ్చాము.

తిట్లతోనే సత్కరించారు. (వివరాలకు చూడండి: ఖుర్ఆన్ అవగాహనం- అల్ కహ్ఫ్ : పాద సూచికలు 49, 50)

27అ. వివరణకు చూడండి: ఖుర్ఆన్ అవగాహనం- అత్ తౌబా: పాదసూచి 112.

28. ఇండ్లు వదలి బయలువెడలడం తప్ప మరో మార్గంలేని అశక్తులయిన ముహాజిర్ల (వలస వెళ్ళిన శరణార్థుల)కు ఇది సాంత్వన వచనం. ఏ విధంగానయితే హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) తన కుటుంబానికి దూరమయి నాశనమవలేదో, పైగా లబ్దప్రతిష్ఠులయ్యారో అదే విధంగా మీరున్నూ నాశనం కారు, మీరూ ఎంతగానో గౌరవాదరణలు పొందుతారు, అజ్ఞానంలో మ్రగ్గుతున్న కురైష్ తిరస్కారులు నేడు దాన్ని ఊహించనయినాలేరు అని వారికి తెలుపడం జరుగుతోంది.

29. మూలంలో مُخْلَص **(ముఖ్లస్)** అనే పదప్రయోగం జరిగింది. దానికి అర్థం "ప్రత్యేకించబడిన" అన్నది. భావం ఏమిటంటే, ముసా (అ) ఒక ప్రత్యేకమయిన వ్యక్తి, ఆయన్ని అల్లాహ్ ప్రత్యేకించి తన స్వంతం చేసుకున్నాడు.

30. మూలంలోని رسول **(రసూల్)** అంటే 'పంపబడిన వాడు' అని అర్థం. ఈ అర్థం రీత్యా అరబీ భాషలో వార్తాహరుణ్ణి, సందేశహరుణ్ణి, రాయబారిని, దూతని ఈ పేరు పెట్టే పిలుస్తారు. దివ్యఖుర్ఆన్‌లో ఈ పదం, ఏదయినా ప్రత్యేక కార్యం కోసం పంపబడిన దైవదూతలకు గాను ప్రయోగించబడింది; లేదా అల్లాహ్ తన దాసులయిన మానవులకు తన సందేశాన్ని అందజేసేందుకు నియమించిన మానవులను (ప్రవక్తలకు) ఈ పేరు పెట్టి పిలువడం జరిగింది.

'నబీ' అన్న పదానికి అర్థం చెప్పడంలో నిఘంటువుకారుల మధ్య భేదాభిప్రాయముంది. కొందరు ఈ పదం 'నబా' అన్న పదం ద్వారా ఉద్భవించింది అని అంటారు. నబా అంటే సమాచారం అని అర్థం. దీని ప్రకారం, 'నబీ' అంటే "సమాచారం అందజేసేవాడు" అన్నది. కొందరి దృష్టిలో దీని మూలం 'నబూ' అన్నది. అంటే ఎత్తు, ఉన్నతి అని అర్థం. ఈ అర్థం రీత్యా నబీ అంటే "ఉన్నత స్థానంగల వాడు" అని అర్థం. 'అజ్‌హరీ' అనే పండితుడు 'కిసాయి' చెప్పినట్లు మూడవ అర్థం కూడా ఉటంకించాడు. దాని

وَاذْكُرْ فِي الْكِتٰبِ إِسْمٰعِيلَ ۚ إِنَّهُ كَانَ صَادِقَ الْوَعْدِ وَكَانَ رَسُولًا نَّبِيًّا ﴿٥٤﴾

وَكَانَ يَأْمُرُ أَهْلَهُ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ ۖ وَكَانَ عِنْدَ رَبِّهِ مَرْضِيًّا ﴿٥٥﴾

54 - 55 ఇంకా ఈ గ్రంథంలో ఇస్మాయీల్ ప్రస్తావన చెయ్యి. అతను వాగ్దానపాలకుడు, దైవసందేశహరుడు, ప్రవక్త. అతను తన ఇంటివారలకు నమాజ్, జకాత్‌లను ఆదేశించేవాడు, తన ప్రభువు దృష్టిలో ఎంతో ఇష్టుడయిన మనిషి.

ప్రకారం, ఈ పదానికి మూలం 'నబయి' అన్నది. దాని అర్థం దారి, విధానం అన్నది. దీనికనుగుణంగా ప్రవక్తలు, దైవాన్ని చేరే మార్గమవడం చేత వారిని 'నబీ' అంటారు.

ఒక వ్యక్తిని 'రసూలున్నబీ' అన్నారంటే అర్థం, "ఉన్నత స్థానంగల సందేశహరుడు" లేదా "దైవం వద్ద నుండి సమాచారం చేరవేసే సందేశహరుడు" లేదా "దైవమార్గం చూపే సందేశహరుడు" అని వస్తుంది.

దివ్యఖుర్ఆన్‌లో ఈ రెండు పదాలు (రసూల్, నబీ) సాధారణంగా ఒకే అర్థంలో ప్రయోగించబడ్డాయి. అందువల్ల ఒకే వ్యక్తిని ఒక చోట కేవలం 'రసూల్' అని అంటే మరోచోట కేవలం 'నబీ' అనడం జరిగింది. ఒక్కోచోట రసూల్, నబీ అనే పదాలు ఒకేసారి ప్రయోగించ బడ్డాయి. కాని కొన్ని చోట్ల రసూల్, నబీ అన్న పదాలు, ఈ ఉభయుల మధ్య స్థానం లేదా బాధ్యతల రీత్యా ఏదో పారిభాషిక వ్యత్యాసమున్నట్టు అనిపించేలా కూడా ప్రయోగించబడ్డాయి. ఉదాహరణకు, హజ్జ్ సూరాలో ఇలా సెలవీయడం జరిగింది: "నీకు పూర్వం ఏ రసూల్ (సందేశహరుడి)నీ, ఏ (ప్రవక్త) నబీనీ మేము పంపినా....." (ఆయత్ : 52). ఈ పదాల వల్ల రసూల్, నబీ అన్నవి రెండు వేర్వేరు పారిభాషిక పదాలనీ, వీటి మధ్య ఏదో అర్థపరమయిన వ్యత్యాసముందనీ స్పష్టంగా తెలుస్తోంది. ఈ కారణంగానే వ్యాఖ్యాన కర్తల్లో ఈ వ్యత్యాసం ఎలాంటిదీ అన్న చర్చ జరిగింది. కాని యదార్థం ఏమిటంటే, ఎవ్వరూ ఆధారాలతో ఖచ్చితంగా, 'రసూల్', 'నబీ'ల వేర్వేరు స్థానాలను నిర్ధారించలేక పోయారు. మహా అయితే నిశ్చితంగా చెప్పగలిగే మాట ఏమిటంటే, రసూల్ అనే పదం నబీకన్నా కాస్త ప్రత్యేక మయింది. అంటే ప్రతి 'రసూల్' 'నబీ' అవుతాడు కాని ప్రతి 'నబీ' 'రసూల్' కాడు. మరో మాటలో చెప్పాలంటే, సాధారణ 'అన్బియా' కన్నా అధికంగా ప్రముఖమయిన బాధ్యత అప్పగించబడిన మహోన్నతులయిన వ్యక్తులకు గాను 'రసూల్' అన్న పదం ప్రయోగించబడింది. దీన్నే, ఇమామ్ అహ్మద్, హజ్రత్ ఉమామ నుండి గ్రహించి, హాకిమ్, హజ్రత్ అబూజర్ ద్వారా గ్రహించి ఉటంకించిన హదీసు కూడా సమర్థిస్తోంది. అందులో ప్రవక్త మహనీయులు (స)ని 'రసూల్' మహనీయుల సంఖ్యను గురించి అడిగితే ఆయన 313 లేదా 315 అని తెలిపారు. అన్బియా మహనీయుల సంఖ్యను గురించి అడిగితే ఆయన ఒక లక్షా 24 వేలని తెలిపారు. ఈ హదీసు ప్రమాణాలు బలహీనమయినవయినప్పటికీ, అనేక వేర్వేరు ప్రమాణా లతో ఒకే మాట ఉటంకించబడటంచేత దాని బలహీనత చాలా మటుకు దూరమయిపోతుంది.

31. తూర్ పర్వతపు కుడి ప్రక్కన అంటే దాని తూర్పు పాదం అన్నమాట. హజ్రత్ మూసా మద్యన్ నుండి ఈజిప్ట్ వెడుతూ దక్షిణాన పోయే దారిగుండా పోవడం తటస్థించింది కాబట్టి దక్షిణం నుండి తూర్ పర్వతాన్ని ఎవరయినా చూస్తే అతని కుడి ప్రక్కన తూర్పు, ఎడమ ప్రక్కన పడమర వస్తుంది. అందువల్ల హజ్రత్ మూసా(అ)ని పురస్కరించుకుని తూర్పు పాదాన్ని 'కుడి ప్రక్కన' అనడం జరిగింది. అంతేకాని స్వయాన కొండకు కుడి ఎడమ ప్రక్కలుండవన్నది సుస్పష్టం.

32. విశదీకరణకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం- 2వ సంపుటం, అన్ నిసా : పాదసూచి 206.

وَاذْكُرْ فِي الْكِتٰبِ اِدْرِيْسَ ز اِنَّهٗ كَانَ صِدِّيْقًا نَّبِيًّا ۝٥٦ وَّرَفَعْنٰهُ مَكَانًا عَلِيًّا ۝٥٧

56 - 57 మరి ఈ గ్రంథంలో ఇద్రీస్[33] ప్రస్తావన చెయ్యి. అతను సత్యశీలుడయిన మనిషి, ఒక ప్రవక్త; అతన్ని మేము ఉన్నత స్థానానికి లేవనెత్తాము.[34]

33. హజ్రత్ ఇద్రీస్ విషయంలో భేదాభిప్రాయముంది. కొందరి దృష్టిలో ఆయన బనీ ఇస్రాయీల్ ప్రవక్తల్లో ఒకరు. కాని చాలా మంది, ఆయన హజ్రత్ నూహ్‌కన్నా ముందే గతించిన వారు అని అభిప్రాయపడ్డారు. ఆయన వ్యక్తిత్వం గురించి నిర్ధారణలో సహాయపడేందుకు ప్రవక్త మహనీయులు (స) చెప్పిన ఒక్క ప్రామాణికమయిన హదీసు కూడా దొరకలేదు. అయితే ఖుర్ఆన్‌లో సూచనప్రాయంగా దొరకిన ఒక సంకేతం ప్రకారం, ఆయన హజ్రత్ నూహ్ కన్నా పూర్వపువారనే అభిప్రాయం బలపడుతుంది. దీని తరువాత వచ్చే ఆయత్‌లో (పైన పేర్కొన్న) ఈ ప్రవక్తలు ఆదమ్ సంతానం, నూహ్ సంతానం, ఇబ్రాహీమ్ సంతానం, ఇస్రాయీల్ సంతానం లోని వారు అని ఉంది. ఇక హజ్రత్ యహ్యా, ఈసా, మూసా (అ) అయితే బనీ ఇస్రాయీల్‌లోని వారన్నది తెలుస్తూనే ఉంది. హజ్రత్ ఇస్మాయీల్, హజ్రత్ ఇస్‌హాక్, హజ్రత్ యాకూబ్ (అ), ఇబ్రాహీమ్ (అ) సంతానంలోని వారు; హజ్రత్ ఇబ్రాహీమ్ ఏమో నూహ్ సంతానంలోని వారు. ఇక మిగిలింది హజ్రత్ ఇద్రీస్ ఒక్కరే. ఆయన్నే ఆదమ్ సంతానమని అనుకోవడానికి అవకాశముంది.

వ్యాఖ్యాతలు సాధారణంగా, బైబిల్‌లో హనోకు (Enoch) అని ఏ మహనీయుని గురించి తెలుపడం జరిగిందో ఆయనే ఇద్రీస్ అని అభిప్రాయపడ్డారు. ఈయన్ని గురించి బైబిల్‌లో ఇలా ఉంది:

> "హనోకు అరువది యైదేండ్లు బ్రతికి మెతూషెలను కనెను. హనోకు మెతూషెలను కనిన తరువాత మూడు వందల యేండ్లు దేవునితో నడుచుచు..... దేవుడతనిని తీసికొని పోయెను గనుక అతడు లేకపోయెను." (ఆదికాండము : 5 : 21-24)

తల్మూద్‌లోని ఇస్రాయీలీయుల ఉల్లేఖనాల్లో ఆయన జీవిత విషయాలు వివరంగా ఉన్నాయి. వాటి సంక్షిప్తం ఇది : హజ్రత్ నూహ్‌కు పూర్వం ఆదమ్ సంతానంలో రుగ్మతలు దారి చేసుకున్నప్పుడు దైవదూత, హనోకును పిలిచాడు. హనోకు జనులకు దూరంగా సన్యాసిలా జీవితం గడుపుతూ ఉండేవారు. ఆయన్ని పిలిచి, "హనోకు, లే, ఏకాంత కుహరం నుండి బయటికి వెడలు, భూమండలంలోని జనుల్లో తిరిగి వారికి వారు నడవవలసిన అసలు దారి ఏదో చూపు, వారు ఆచరించవలసిన విధానాలు చూపు" అని ఆదేశించాడు. ఈ ఆదేశం విని ఆయన బయలుదేరారు. అనేక చోట్ల జనాన్ని ప్రోగు చేసి నీతి బోధనలు, హితవులు గరపడం మొదలుపెట్టారు. మానవ సంతానం ఆయన్ని అనుసరించి దైవదాస్యాన్ని అవలంబించింది. హనోకు 353 ఏండ్ల వరకు మానవాళి మీద రాజ్యమేలారు. ఆయన పాలన న్యాయం, సత్యం, భయభక్తుల పరిపాలన. ఆయన కాలంలో భువిలో దైవకారుణ్యం కురిసేది. (The Talmud Selections PP 18-21)

34. దీని అతి సాధారణ భావం, పరమ ప్రభువు అల్లాహ్ హజ్రత్ ఇద్రీస్‌కు ఉన్నత స్థానాన్ని ప్రసాదించాడు అన్నది. కాని ఇస్రాయీలీ కథనాల ప్రభావం వల్ల ముస్లిముల్లోనూ ఒక విషయం ప్రసిద్ధమయిపోయింది - అల్లాహ్ హజ్రత్ ఇద్రీస్‌ని ఆకాశాలకు లేవనెత్తుకుపోయాడు అన్నది. బైబిల్‌లోనయితే ఆయన మాయమయ్యాడు (లేకపోయెను) అని, దానికి కారణం, "దేవుడతనిని తీసికొనిపోయెను"అని మాత్రమే ఉంది. కాని తల్మూద్‌లో దీనికి సంబంధించిన సుదీర్ఘ గాథ ఒకటుంది. దాని ముగింపు ఇలా ఉంది: "హనోకు ఒక సుడిగాలిలో గుర్రాలున్న జ్వాలారథంతో పాటు ఆకాశాలకు ఎక్కిపోయారు."

أُولَٰئِكَ الَّذِينَ أَنْعَمَ اللَّهُ عَلَيْهِمْ مِنَ النَّبِيِّينَ مِنْ ذُرِّيَّةِ آدَمَ وَمِمَّنْ حَمَلْنَا مَعَ نُوحٍ
وَمِنْ ذُرِّيَّةِ إِبْرَاهِيمَ وَإِسْرَائِيلَ وَمِمَّنْ هَدَيْنَا وَاجْتَبَيْنَا ۚ إِذَا تُتْلَىٰ عَلَيْهِمْ
آيَاتُ الرَّحْمَٰنِ خَرُّوا سُجَّدًا وَبُكِيًّا ۩ فَخَلَفَ مِنْ بَعْدِهِمْ خَلْفٌ أَضَاعُوا الصَّلَاةَ
وَاتَّبَعُوا الشَّهَوَاتِ فَسَوْفَ يَلْقَوْنَ غَيًّا ۝ إِلَّا مَنْ تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَأُولَٰئِكَ يَدْخُلُونَ
الْجَنَّةَ وَلَا يُظْلَمُونَ شَيْئًا ۝ جَنَّاتِ عَدْنٍ الَّتِي وَعَدَ الرَّحْمَٰنُ عِبَادَهُ بِالْغَيْبِ ۚ إِنَّهُ كَانَ وَعْدُهُ مَأْتِيًّا ۝

58 అల్లాహ్ తన బహుమానాలతో సత్కరించిన ప్రవక్తలు వీరు, ఆదమ్ సంతతిలోని వారు, నూహ్‌తోపాటు ఓడలో మేము ఎక్కించిన వారి సంతతిలోని వారు, ఇబ్రాహీమ్ సంతతిలోని వారు, ఇస్రాయీల్ సంతతిలోని వారు. వీరంతా, మేము సన్మార్గబోధన చేసి, ఎన్నుకున్న వారు. వీరి పరిస్థితి ఏమిటంటే, రహ్మాన్ ఆయత్‌లు వీరికి వినిపించబడినప్పుడు వీరు శోకిస్తూ సజ్దాలో పడిపోయేవారు.

59 - 63 ఆ తరువాత, వీరి స్థానంలో పిదప వచ్చిన వారు అయోగ్యులయినవారు; వారు నమాజ్ కోల్పోయారు,[35] మనోవాంఛలను అనుసరించారు,[36] అతి సమీపాన వారు అపమార్గం పర్యవసానాన్ని ఎదుర్కోనున్నారు. అయితే తౌబా చేసుకున్నవారు, విశ్వాసం గ్రహించినవారు, సత్కార్యాలాచరించినవారు స్వర్గంలో ప్రవేశిస్తారు, వారి హక్కును లేశమంతయినా కొట్టివెయ్యడం జరగదు. వారి కొరకు చిరకాలముండే స్వర్గాలున్నాయి, వాటిని గురించి కృపాశీలుడయిన స్వామి తన దాసులకు గోప్యంగా వాగ్దానం చేసి పెట్టాడు,[37] నిశ్చయంగా ఈ వాగ్దానం నెరవేరితీరుతుంది.

35. అంటే, నమాజ్ చేయడం వదిలేశారు, లేదా నమాజ్ పట్ల ఏమరుపాటు, అలక్ష్యం చూపసాగారు అని అర్థం. ఇది ఏ సముదాయానికయినా పతనానికి తొలి అడుగు. విశ్వాసి సంబంధాన్ని దైవంతో రేయింబవళ్ళు సజీవంగా కలిపి ఉంచే ప్రప్రథమ బంధం నమాజ్. విశ్వాసిని దైవభక్తి కేంద్రానికి దూరమవకుండా కాపాడేది కూడా నమాజే. ఈ బంధం తెగగానే మనిషి దైవానికి బహుదూరమయి పోతాడు. దైవంతో ఆచరణాత్మక సంబంధాన్ని దాటిపోయిన తరువాత చివరికి ఆలోచనాత్మక సంబంధం కూడా మిగులదు. అందువల్లనే అల్లాహ్ ఇక్కడ మౌలిక నియమంలా ఈ విషయాన్ని తెలిపాడు. పూర్వపు ప్రవక్తల అనుచర సముదాయాలన్నింటిలో చెడు చోటు చేసుకోవడం అన్నది నమాజ్‌ని వదలుకోవడంతోనే మొదలయిందని హెచ్చరించాడు.

36. ఇది దైవంతో సంబంధంలో కొరత వల్ల, లేదా లేమి వల్ల కలిగే తప్పనిసరి పరిణామం. నమాజ్‌ని నష్టపరచినందుకు మనస్సు దైవ స్మరణకు దూరమయి ఏమరుపాటుకు లోనవుతుంది. ఈ అశ్రద్ధ, ఉపేక్ష పెరుగుతూపోయిన కొద్దీ మనోకాంక్షల దాస్యం కూడా అధికమవుతూ పోతుంది. చివరికి నైతికత, దైనందిన వ్యవహారాలకు సంబంధించిన ప్రతి రంగం దైవాదేశాలకు బదులు మనస్సుకు ఇష్టమయిన విధానాలకు లోబడిపోతుంది.

37. అంటే, వారి కంటికి మరుగయి ఉన్న స్వర్గాలను రహ్మాన్ (కరుణామయుడయిన ప్రభువు) వారికి వాగ్దానం చేశాడన్నమాట.

لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا اِلَّا سَلٰمًا ؕ وَلَهُمْ رِزْقُهُمْ فِيْهَا بُكْرَةً وَّ عَشِيًّا ﴿٦٢﴾ تِلْكَ
الْجَنَّةُ الَّتِيْ نُوْرِثُ مِنْ عِبَادِنَا مَنْ كَانَ تَقِيًّا ﴿٦٣﴾ وَمَا نَتَنَزَّلُ اِلَّا بِاَمْرِ رَبِّكَ ۚ
لَهٗ مَا بَيْنَ اَيْدِيْنَا وَمَا خَلْفَنَا وَمَا بَيْنَ ذٰلِكَ ۚ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ﴿٦٤﴾ رَبُّ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا فَاعْبُدْهُ وَ اصْطَبِرْ لِعِبَادَتِهٖ ؕ هَلْ تَعْلَمُ لَهٗ سَمِيًّا ﴿٦٥﴾ ع

వారక్కడ ఎలాంటి వ్యర్థప్రలాపనలు వినరు, ఏది విన్నా సవ్యమయినదే వింటారు.[38] వారి భృతి వారికి ఉదయం, సాయంత్రం నిరంతరాయంగా అందుతూ ఉంటుంది. ఇదీ ఆ స్వర్గం, మా దాసులలో నిష్ఠాగరిష్ఠుడయిన వానినే మేము దానికి వారసునిగా చేస్తాము.

64 - 65 ముహమ్మద్,[39] నీ ప్రభువు ఆదేశం లేనిదే మేము దిగిరావడం జరగదు. మా ముందున్నదేమయినా, మా వెనకనున్నదేమయినా, దీని మధ్యన ఉన్నదేదయినా ప్రతి వస్తువుకు స్వామి ఆయనే. నీ ప్రభువు మరచిపోయేవాడు కాడు. ఆయనే ప్రభువు– ఆకాశాలకు, భూమికి, భూమ్యాకాశాల మధ్యనున్న వాటికన్నింటికీ. కాగా నీవు ఆయనకే దాస్యం చెయ్యి, ఆయన దాస్యం పట్లనే స్థిరంగా నిలబడు.[40] ఆయనకు సరిసమానంకాగల అస్తిత్వం ఏదయినా నీ జ్ఞానపరిధిలో ఉందా?[41] ع 4

38. మూలంలో سلام **'సలామ్'** అన్న పదప్రయోగం జరిగింది. దాని భావం, ఎలాంటి కొరత, దోషంలేని సురక్షితమయినది అన్నది. స్వర్గంలో మనిషికి ప్రాప్తమయ్యే వరప్రసాదాలలో గొప్ప వరప్రసాదం, అక్కడ ఏ విధమయిన వ్యర్థప్రేలాపన, దుష్టవాక్కు, మురికి మాట వినబడదు. అక్కడి సమాజం అంతా ఒక పరిశుద్ధమయిన, ఉదాత్తమయిన, పవిత్రమయిన సమాజం. అందులోని ప్రతి వ్యక్తి సద్గుణ సదాచార సంపన్నుడయి ఉంటాడు. అక్కడ నివసించే వారికి కొండెం, తిట్లు, అశ్లీలమయిన పాటలు, ఇతర దుష్టశబ్దాలు వినకుండా ముక్తి లభిస్తుంది. అక్కడ మనిషి ఏది విన్నా మంచి మాట, సమంజసమయిన మాట, సముచితమయిన మాటలనే వింటాడు. ఈ వరప్రసాదం విలువను అర్థం చేసుకోవాలంటే మనిషి ప్రపంచంలో నిజంగానే పరిశుద్ధమయిన అభిరుచిగల వాడయి ఉండాలి. అతనికే అర్థమవుతుంది, మానవుడు మురికి సమాజంలో జీవించడం ఎంత దుర్భరమయిన కష్టమో. అలాంటి చెడు సమాజంలో అనునిత్యం చెవులకు అబద్ధాలు, చాడీలు, కలతలు, కల్లోలాలు, దౌష్ట్యాలు, మాలిన్యాలు, బూతు కోర్కెల మాటలే తప్ప మరేమీ సోకవు.

39. ఈ పేరాగ్రాఫంతా ఒక అవాంతర వాక్యంలాంటిది. ఒక వచనక్రమం ముగించిన తరువాత మరో వచనక్రమం ప్రారంభించే ముందు దీన్ని సెలవివ్వడం జరిగింది. వచనశైలిని బట్టి ఈ సూరా సుదీర్ఘ కాలం తెరపి తరువాత అవతరించి ఉన్నట్లు ద్యోతకమవుతోంది. ఆ కాలంలో ప్రవక్త మహనీయులు (స), ఆయన సహచరులు చాలా ఆందోళనకరమయిన పరిస్థితుల్లో ఉన్నారు. ప్రవక్త శ్రీ(స), ఆయన సహచరులు అనుక్షణం 'వహీ' వస్తుందన్న నిరీక్షణలో ఉన్నారు. తద్వారా దారీ దొరుకుతుంది, ఊరట కూడా కలుగుతుంది అని ఎదురుచూస్తున్నారు. వహీ అవతరించడంలో ఆలస్యం జరుగుతున్న కొద్దీ కలవరం అధికమవుతూ ఉంది. ఈ పరిస్థితుల్లో జిబ్రీల్ (అ) దైవ దూతల సహచర్యంలో అరుదెంచుతారు. సందర్భాన్నిబట్టి తత్సమయాన అవసరమయిన ఆదేశాన్ని తొలుత వినిపిస్తారు. తరువాత ముందుకు సాగే మునుపు అల్లాహ్

وَيَقُولُ الْإِنسَانُ أَإِذَا مَا مِتُّ لَسَوْفَ أُخْرَجُ حَيًّا ﴿٦٦﴾ أَوَلَا يَذْكُرُ الْإِنسَانُ أَنَّا
خَلَقْنَاهُ مِن قَبْلُ وَلَمْ يَكُ شَيْئًا ﴿٦٧﴾ فَوَرَبِّكَ لَنَحْشُرَنَّهُمْ وَالشَّيَاطِينَ ثُمَّ لَنُحْضِرَنَّهُمْ
حَوْلَ جَهَنَّمَ جِثِيًّا ﴿٦٨﴾ ثُمَّ لَنَنزِعَنَّ مِن كُلِّ شِيعَةٍ أَيُّهُمْ أَشَدُّ عَلَى الرَّحْمَٰنِ عِتِيًّا ﴿٦٩﴾
ثُمَّ لَنَحْنُ أَعْلَمُ بِالَّذِينَ هُمْ أَوْلَىٰ بِهَا صِلِيًّا ﴿٧٠﴾ وَإِن مِّنكُمْ إِلَّا وَارِدُهَا ۚ كَانَ
عَلَىٰ رَبِّكَ حَتْمًا مَّقْضِيًّا ﴿٧١﴾ ثُمَّ نُنَجِّي الَّذِينَ اتَّقَوا وَّنَذَرُ الظَّالِمِينَ فِيهَا جِثِيًّا ﴿٧٢﴾

66 – 72 మానవుడు, 'నిజంగానే నేను చనిపోయిన తరువాత మళ్ళీ బ్రతికించి వెలికి రప్పించబడతానా?' అని అంటున్నాడు; మనిషికి గుర్తుకురాదా, మేము లోగడ, ఇతను అసలు లేనేలేనప్పుడే, ఇతన్నిపుట్టించి ఉన్నామని? నీ ప్రభువు మీద ఒట్టు, మేము తప్పక వీరినందరినీ, వీరితోపాటు షైతానులను సయితం[42] చుట్టుముట్టి తీసుకువస్తాము, పిదప నరకం చుట్టూ వారిని చేర్చి మోకాళ్ళపైన పడవేస్తాము, ఆ తరువాత ప్రతి వర్గంలో నుంచి, కృపాకరునికి ప్రతిగా అధిక తలబిరుసుతనం చూపిన ప్రతి వ్యక్తినీ ఏరి తీస్తాము,[43] ఆపైన మాకు తెలుసు, వారిలో నరకంలో గిరవాటు వెయ్యబడటానికి అందరిలోకెల్లా అధికంగా పాత్రుడయినవాడు ఎవడో. మీలో నరకం వద్దకు చేరని వారు ఎవ్వరూ లేరు,[44] ఇదొక నిర్ణయమయిన విషయం, దీన్ని నెరవేర్చడం నీ ప్రభువు బాధ్యత. అప్పుడు మేము (ప్రపంచంలో) నిష్ఠాపరులయిన వారిని రక్షించుకుంటాము, దుర్మార్గులను అందులోనే పడి ఉండనిస్తాము.

సంకేతాన్ని అనుసరించి ఈ కొన్ని మాటలు తన పక్షాన పలుకుతారు. ఈ మాటల్లో తాను ఇంతకాలం హాజరవక పోవడానికి గల వివశత ఏమిటో కూడా ఉంది, అల్లాహ్ పక్షాన సాంత్వన కూడా ఉంది, దానితోపాటు సహనం, సంయమనం పాటించే హితవు కూడా ఉంది.

ఇది వచనంలోని అంతస్సాక్ష్యం మటుకే కాదు, అనేక ఉల్లేఖనాలు కూడా దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. ఈ ఉల్లేఖనాలను, ఇబ్ను జరీర్, ఇబ్ను కసీర్, రూహుల్ ముఆనీ కృతికర్త తదితరులు ప్రస్తుత ఆయత్ వ్యాఖ్యానంలో ఉటంకించారు.

40. అంటే, దైవదాస్య మార్గాన సుస్థిరంగా నడవాలి. ఆ మార్గాన ఎదురయ్యే కష్టాలను, విపత్తులను సహనంతో ఎదుర్కోవాలి. ఆయన పలకరించడంలో, సహాయం అందజేయడంలో, ఊరడించడంలో ఎప్పుడయినా జాప్యం జరిగినా కలవరపడరాదు; విధేయుడయిన సేవకునిలా అన్ని పరిస్థితుల్లోనూ ఆయన నిర్ణయానికి సంతుష్టుడవయి మెలగాలి; ఒక దాసునిగా, సందేశహరునిగా నీకు అప్పగించిన సేవాకార్యాన్ని సంకల్పనిరతితో నిర్వర్తిస్తూ ముందుకు సాగాలి.

41. మూలంలో سَمِيّ 'సమియ్య' అనే పదం ప్రయోగించబడింది. దాని నిఘంటువు అర్థం 'సహనామం' అన్నది. భావమేమిటంటే, అల్లాహ్ అయితే దైవమే. అయితే మరో దేవుడు మీ ఎరుకలో ఏమయినా ఉన్నాడా? లేడు కదా, లేడన్నది మీకూ తెలుసు; ఆయన దాస్యం చేయడం, ఆయన ఆజ్ఞాబద్ధులయిన సేవకులుగా మెలగడం తప్ప మీకు మార్గాంతరం ఏముందనీ?

42. అంటే, 'వీరు ఏ షైతానులకు శిష్యులయిపొయ్యారో వారిని' అన్నమాట. వారి బోధనలు, శిక్షణలకు లోనవడం

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ قَالَ الَّذِينَ كَفَرُوا لِلَّذِينَ آمَنُوا أَيُّ الْفَرِيقَيْنِ خَيْرٌ
مَّقَامًا وَأَحْسَنُ نَدِيًّا ﴿٧٣﴾ وَكَمْ أَهْلَكْنَا قَبْلَهُم مِّن قَرْنٍ هُمْ أَحْسَنُ أَثَاثًا وَرِئْيًا ﴿٧٤﴾ قُلْ مَن كَانَ
فِي الضَّلَالَةِ فَلْيَمْدُدْ لَهُ الرَّحْمَٰنُ مَدًّا ۚ حَتَّىٰ إِذَا رَأَوْا مَا يُوعَدُونَ إِمَّا الْعَذَابَ وَإِمَّا
السَّاعَةَ ۚ فَسَيَعْلَمُونَ مَنْ هُوَ شَرٌّ مَّكَانًا وَأَضْعَفُ جُندًا ﴿٧٥﴾ وَيَزِيدُ اللَّهُ الَّذِينَ
اهْتَدَوْا هُدًى ۗ وَالْبَاقِيَاتُ الصَّالِحَاتُ خَيْرٌ عِندَ رَبِّكَ ثَوَابًا وَخَيْرٌ مَّرَدًّا ﴿٧٦﴾

73 – 76 ఈ జనానికి మా విస్పష్టమయిన వచనాలు వినిపించినప్పుడు, తిరస్కరించేవారు విశ్వసించే వారితో అంటారు, "చెప్పండి, మన ఇరువర్గాల్లో ఎవరు మంచి స్థితిలో ఉన్నారో, ఎవరి సమావేశాలు మరీ వైభవోపేతంగా ఉన్నాయో?"[45] అని. వాస్తవానికి వీరికి పూర్వం మేము ఇలాంటి ఎన్నో జాతుల్ని తుదముట్టించాము, అవి వీరికన్నా ఇతోధిక సాధనాసామగ్రి కలిగినవి, బాహ్యపటాటోపంలోనూ వీరిని ఎన్నో రెట్లు మించినవి. వీరికి చెప్పు, మార్గవిహీనతకు లోనయిన వానికి దయామయుడు వదులునిస్తూ ఉంటాడు, కడకు ఇలాంటి వారు, వారికి వాగ్దానం చేసినటువంటి దానిని–అది దైవవిపత్తు అయినా లేదా ప్రళయ ఘడియ అయినా – చూసుకుంటారు. అప్పుడు వారికి తెలిసిపోతుంది, ఎవరి స్థితి హీనమయిపోయిందో మరెవరి వర్గం బలహీనమయిందో! దీనికి భిన్నంగా ఎవరయితే రుజుమార్గాన్ని అవలంబిస్తారో అల్లాహ్ వారికి సన్మార్గ గమనంలో అభివృద్ధిని ప్రసాదిస్తాడు,[46] మరి శేష సదాచార నిధులే నీ ప్రభువు సన్నిధిలో ప్రతిఫలం దృష్ట్యాను, పరిణామం రీత్యాను ఉత్తమమయినవి.

చేతనే వీరు, జీవితమేదయినా ఉంటే కేవలం ఈ ప్రాపంచిక జీవితం ఒక్కటే అని, దీని తరువాత మరో జీవితమంటూ ఏదీ లేదని, అక్కడ దైవం సమక్షంలో హాజరయి ఆచరణల లెక్కలు చూపుకోవలసిన అవసరమూ లేదని అనుకుంటున్నారు.

43. అంటే, ప్రతి తిరుగుబాటు వర్గానికీ నాయకుడన్న మాట.

44. (మూలంలో وارد 'వారిద్' అన్న పదప్రయోగ ముంది. దానికి 'రావడం', 'అవతరించడం' అని అర్థం. – అను.) 'వారిద్' అంటే కొన్ని ఉల్లేఖనాల్లో ప్రవేశించడమని అర్థం ఉంది. అయితే ఈ ఉల్లేఖనాల్లో దేని ప్రామాణికత కూడా ప్రవక్త మహనీయులు(స) వరకు విశ్వసనీయ మాధ్యమాల ద్వారా చేరదు. పైగా ఈ భావం, దివ్యఖుర్ఆన్‌కు, అత్యధిక సంఖ్యలోని ధ్రువీకృత హదీసులకు వ్యతిరేకమయింది. ఈ హదీసుల్లో సదాచారులయిన విశ్వాసుల నరక ప్రవేశాన్ని ఖచ్చితంగా ఖండించడం జరిగింది. ఇంకా నిఘంటువు ప్రకారం కూడా 'వురూద్' అంటే ప్రవేశం అన్న అర్థం రాదు. అందువల్ల దీని సరయిన భావం ఒక్కటే, నరకం వైపుగా వెళ్ళడం అందరికీ సంభవిస్తుంది అయితే తరువాతి ఆయత్ ద్వారా తెలుస్తున్నట్లు నిష్ఠాపరులయిన వారు దాన్నుండి రక్షించబడతారు, దుర్మార్గులు అందులోకి విసిరి వేయబడతారు.

45. వారి వాదన ఏమిటంటే, చూడండి, ప్రపంచంలో దైవానుగ్రహానికి ఎవరు పాత్రులయ్యారో, ఎవరికి ఆయన వరప్రసాదాలు అందజేయబడుతున్నాయో గమనించండి. ఎవరి భవంతులు అందంగా ఉన్నాయో, ఎవరి జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్నాయో, ఎవరి సభలు, కూటములు వైభవంగా వెలుగొందుతున్నాయో ఆలోచించండి.

أَفَرَءَيْتَ الَّذِي كَفَرَ بِـَٔايَٰتِنَا وَقَالَ لَأُوتَيَنَّ مَالًا وَوَلَدًا ﴿٧٧﴾ أَطَّلَعَ الْغَيْبَ
أَمِ اتَّخَذَ عِندَ الرَّحْمَٰنِ عَهْدًا ﴿٧٨﴾ كَلَّا ۚ سَنَكْتُبُ مَا يَقُولُ وَنَمُدُّ لَهُ مِنَ
الْعَذَابِ مَدًّا ﴿٧٩﴾ وَنَرِثُهُ مَا يَقُولُ وَيَأْتِينَا فَرْدًا ﴿٨٠﴾ وَاتَّخَذُوا مِن دُونِ اللَّهِ آلِهَةً
لِّيَكُونُوا لَهُمْ عِزًّا ﴿٨١﴾ كَلَّا ۚ سَيَكْفُرُونَ بِعِبَادَتِهِمْ وَيَكُونُونَ عَلَيْهِمْ ضِدًّا ﴿٨٢﴾ ع 5

77 – 80 మరయితే నీవు గమనించావా ఆ వ్యక్తిని, అతను మా ఆయత్‌లను నమ్మడానికి నిరాకరిస్తాడు, 'నేను సంపదలతోనూ, సంతానంతోనూ సత్కరింపబడుతూనే ఉంటాను' అని అంటూ ఉంటాడు?[47] అతనికేమయినా అగోచర విషయాలు తెలిసిపోయాయా లేదా అతను రహ్మాన్ చేత ఏదయినా ప్రమాణం చేయించుకున్నాడా? – ఏమీ కాదు, ఇతను వాగుతున్న దాన్నంతటినీ మేము వ్రాసిపెడతాము,[48] అతని శిక్షను మరింత అధికంగా పెంచుతాము. ఇతను ఏ సాధనాసంపత్తిని గురించి, ఏ మందీమార్బలం గురించి ప్రస్తావిస్తున్నాడో అదంతా మా వద్దనే ఉండిపోతుంది, ఇతను ఒంటరిగానే మా సమక్షంలో హాజరవుతాడు.

81 – 82 ఈ జనులు అల్లాహ్‌ను కాదని కొందరు దేవుళ్ళను తమకు నిర్ణయించుకుని పెట్టుకున్నారు, వారు తమకు వెన్నుదన్నుగా నిలువాలని.[49] అదేమీ సాధ్యం కాదు; వారంతా వీరి ఆరాధనను తిరస్కరిస్తారు,[50] ఎదురుతిరిగి వీరికి విరోధులయిపోతారు. ع 5

ఇవన్నీ మాకు ప్రాప్తమయి ఉండి మీరు ఉపేక్షించబడుతూ ఉంటే, మీరే ఆలోచించుకోండి, మేము అసత్యవాదుల మయి ఉంటూ ఇలా భోగవిలాసాల మజాలు జుర్రు కుంటూ ఉండగా, మీరు సత్యవాదులయి ఉంటే ఇలా ఎండిపోయి దౌర్భాగ్యంలో కొట్టుమిట్టాడుతూ బతకడం ఎలా సంభవం? మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం– 4వ సంపుటం, అల్ కహ్ఫ్ : పాదసూచికలు 37, 38.

46. అంటే, ప్రతి పరీక్షా సందర్భంలోనూ అల్లాహ్ వారికి, సరయిన నిర్ణయం గైకొనే, సరయిన దారి అవలంబించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడు. వారిని చెడుల నుండి, తప్పుల నుండి రక్షిస్తాడు, ఆయన మార్గదర్శకత్వంలో బోధనల వెలుగులో వారు రుజుమార్గాన నిరంతరం ముందుకు సాగుతూపోతారు.

47. అతననేదేమిటంటే, మీరు నన్ను ఎంతగా దారి తప్పిన వాడని, దుర్వర్తనుడని నిందించినా, ఎంతగా నరకయాతన గురించి భయపెట్టినా, నేను నేటికీ మీకన్నా ఎన్నో రెట్లు సంపన్నుడిని, మున్ముందు కూడా నాపై వరప్రసాదాల వర్షం కురుస్తూనే ఉంటుంది. నన్ను చూడండి, నా సంపదలు చూడండి, నా హోదా, అధికారాలు చూడండి, పేరుగన్న నా సంతానాన్ని చూడండి, అలాంటప్పుడు, నేను దైవాగ్రహ పాత్రుడనడానికి మీకు కనిపిస్తున్న నిదర్శనాలేవి? – ఇవి మక్కాలో ఎవరో ఒక వ్యక్తి అభిప్రాయాలు కావు, మక్కా తిరస్కారులలోని ప్రతి పెద్ద మనిషి, ప్రతి నాయకుడు ఇదే పిచ్చికి లోనయి ఉండేవాడు.

48. అంటే, అతని నేరాల చిట్టాలో ఈ అహంకార వచనం కూడా పొందుపరచబడుతుంది; అతడు దీని ఫలితాన్నీ రుచి చూడవలసి ఉంటుంది.

49. మూలంలో عِزًّا 'ఇజ్జ' అన్న పదం ప్రయోగించ బడింది. అంటే వారు వీరి కొరకు 'ఇజ్జత్' కారకులు

أَلَمْ تَرَ أَنَّآ أَرْسَلْنَا الشَّيٰطِيْنَ عَلَى الْكٰفِرِيْنَ تَؤُزُّهُمْ أَزًّا ﴿٨٣﴾ فَلَا تَعْجَلْ عَلَيْهِمْ ۖ إِنَّمَا
نَعُدُّ لَهُمْ عَدًّا ﴿٨٤﴾ يَوْمَ نَحْشُرُ الْمُتَّقِيْنَ إِلَى الرَّحْمٰنِ وَفْدًا ﴿٨٥﴾ وَّنَسُوْقُ الْمُجْرِمِيْنَ إِلٰى جَهَنَّمَ وِرْدًا ﴿٨٦﴾ وقف لازم
لَا يَمْلِكُوْنَ الشَّفَاعَةَ إِلَّا مَنِ اتَّخَذَ عِنْدَ الرَّحْمٰنِ عَهْدًا ﴿٨٧﴾ وَقَالُوا اتَّخَذَ الرَّحْمٰنُ وَلَدًا ﴿٨٨﴾ وقف لازم
لَقَدْ جِئْتُمْ شَيْئًا إِدًّا ﴿٨٩﴾ تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْهُ وَتَنْشَقُّ الْأَرْضُ وَتَخِرُّ الْجِبَالُ هَدًّا ﴿٩٠﴾
أَنْ دَعَوْا لِلرَّحْمٰنِ وَلَدًا ﴿٩١﴾ وَمَا يَنْبَغِيْ لِلرَّحْمٰنِ أَنْ يَّتَّخِذَ وَلَدًا ﴿٩٢﴾ إِنْ كُلُّ مَنْ فِي السَّمٰوٰتِ
وَالْأَرْضِ إِلَّآ اٰتِي الرَّحْمٰنِ عَبْدًا ﴿٩٣﴾ لَقَدْ أَحْصٰهُمْ وَعَدَّهُمْ عَدًّا ﴿٩٤﴾ وَكُلُّهُمْ اٰتِيْهِ يَوْمَ الْقِيٰمَةِ فَرْدًا ﴿٩٥﴾

83 - 87 నీవు ఈ విషయాన్ని గమనించడంలేదా, మేము ఈ సత్యతిరస్కారుల మీదికి షైతానులను వదలిపెట్టాము, అవి వీరికి జోరుజోరుగా (వైషమ్యాన్ని) నూరిపోస్తాయి. సరే, ఇక నీవు, వీరిపైకి విపత్తు విరుచుకుపడాలని తొందరపడకు. మేము వీరి దినాలు లెక్కపెడుతున్నాము.[51] ఆ రోజు రానున్నది, అప్పుడు మేము నిష్పాపరులయిన వారిని అతిథులుగా రహ్మాన్ సన్నిధిన హాజరుపరుస్తాము. మరి అపరాధులను దప్పిగొన్న జంతువుల్లా నరకం వైపునకు తోలుకుపోతాము. అప్పుడు ఎటువంటి సిఫారసునయినా తీసుకురావడం జనాలకు సాధ్యం కాదు, అయితే రహ్మాన్ సమ్ముఖం నుండి ఆనతి పత్రం పొందిన వారికి తప్ప.[52]

88 - 95 వారంటున్నారు, కృపాకరుడయిన స్వామి ఎవరినో కుమారునిగా చేసుకున్నాడని - చాలా హేయమయిన మాట మీరు కల్పించి తెచ్చారు. జాగ్రత్త, ఆకాశాలు విరుచుకుపడతాయి, భూమి చీలి పోతుంది, కొండలు నేలమట్టమయిపోతాయి - జనం రహ్మాన్‌కు సంతానముందని వాదించినందుకు! ఎవరినయినా కుమారునిగా చేసుకోవడం రహ్మాన్ స్థాయికి తగని విషయం. భూమీ ఆకాశాలలో ఉన్న వారు ఎవరయినా అందరూ ఆయన సన్నిధానంలో దాస్య స్థాయిలో హాజరయ్యేవారే. అందరిపైనా ఆయన పరివేష్టించి ఉన్నాడు, మరి ఆయన వారినందరినీ లెక్కపెట్టి ఉంచాడు. అందరూ ప్రళయ దినాన ఒక్కరొక్కరే ఆయన సమక్షంలో హాజరవుతారు.

కాగలగాలి అని అర్థం. 'ఇజ్జత్' అన్న పదానికి అరబీలో అర్థం వేరు. ఒక వ్యక్తి శక్తిమంతుడు, బలోపేతు డవడం, తద్వారా అతని మీద ఎవరూ చెయ్యి చేసుకో లేకపోవడం అని భావం. ఒక వ్యక్తి మరో వ్యక్తికి 'ఇజ్జత్' కారకుడవడ మంటే అతను ఇతన్ని సమర్థించినదాని ఫలితంగా, విరోధి ఎవడూ ఇతని వైపున కన్నెత్తి కూడా చూడలేకపోవడం అని భావం.

50. వారు ఇలా అంటారన్న మాట: మమ్మల్ని ఆరాధించండని మేమెప్పుడూ వీరిని కోరలేదు, ఇంకా ఈ మూఢులు మమ్మల్ని ఆరాధిస్తున్నారన్న విషయమూ మాకు ఏ మాత్రం తెలియదు.

51. భావమేమిటంటే, వీరి దురాగతాల పట్ల నీవు సహనాన్ని వీడకు; వీరికి శాస్తి జరగడం దగ్గరలోనే సంభవమవుతుంది; పాపపు పాత్ర నిండిపోతోంది;

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ سَيَجْعَلُ لَهُمُ الرَّحْمَٰنُ وُدًّا ﴿٩٦﴾ فَإِنَّمَا
يَسَّرْنَاهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ الْمُتَّقِينَ وَتُنذِرَ بِهِ قَوْمًا لُّدًّا ﴿٩٧﴾ وَكَمْ أَهْلَكْنَا
قَبْلَهُم مِّن قَرْنٍ ۖ هَلْ تُحِسُّ مِنْهُم مِّنْ أَحَدٍ أَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًا ﴿٩٨﴾ ع ٦

96 - 98 నిశ్చయంగా ఎవరయితే విశ్వసించారో, సత్కార్యాలాచరించారో, అనతికాలంలోనే వారి హృదయాలలో దయామయుడు ప్రేమను జనింపజేస్తాడు.[53] కనుక ముహమ్మద్, ఈ వాణిని మేము సులభతరం చేసి నీ భాషలో అవతరింపజేసినది నీవు నిష్ఠాపరులకు శుభవార్తనివ్వాలనీ, మొండిఘటాలయిన వారిని హెచ్చరించాలని మాత్రమే. వీరికి పూర్వం మేము ఎన్నో జాతులను వినాశపరచి ఉన్నాము, కాని నేడు నీవు ఎక్కడయినా వారి గుర్తూ కానగలుగుతున్నావా లేదా వారిని గురించి చిన్న సవ్వడి అయినా వినిపిస్తోందా? ع 6

అల్లాహ్ ఇచ్చిన గడువులో కొన్నాళ్ళు మిగిలి ఉన్నాయి, అవి పూర్తికానివ్వు.

52. అంటే, ఎవరి కొరకు అనుమతి లభిస్తుందో వారి కొరకే సిఫారసు చేయడం సాధ్యం, మరెవరికి అనుమతి లభిస్తుందో వారే సిఫారసు చేయగలరు అన్నమాట. ఆయత్‌లోని పదాల ద్వారా ఇరు కోణాలూ సమానంగా ప్రకాశమానమవుతాయి.

రహ్మాన్ (కారుణ్య ప్రభువు) ద్వారా అనుమతి పత్రం పొందిన వారికే సిఫారసు సాధ్యమవుతుందన్న దానికి భావం, ప్రపంచంలో విశ్వాసం గైకొని, దైవంతో సంబంధం ఏర్పరచుకుని, తన్ను తాను దైవక్షమాపణకు అర్హత పొందిన వాడు అని అర్థం. పోతే, అనుమతి పొందిన వారే సిఫారసు చేయగలరన్న దానికి భావం, జనులు ఎవరెవరిని తమ సిఫారసుదారులుగా భావించుకున్నారో వారంతా సిఫారసు చేయడానికి అర్హులు కారు. దైవం స్వయంగా ఎవరికయితే అనుమతి ఇస్తాడో వారే సిఫారసుకు నోరు విప్పగలరు.

53. అంటే , నేడు మక్కా పురవీధుల్లో వారిని అవమాన పరచడం, పరాభవంపాలు చేయడం జరుగుతోంది, ఈ స్థితి ఎంతో కాలం కొనసాగదు. వారు తమ సదాచారం వల్లనూ సద్వర్తన వల్లనూ ప్రజలందరి ప్రేమకు పాత్రులు కాగల సమయం దగ్గరలో రానున్నది. హృదయాలు వారి వైపునకు ఆకర్షితమవుతాయి; ప్రపంచం వారి కొరకు కళ్ళు నేలనపరచి ఆహ్వానిస్తుంది. దురాచారం, దౌర్జన్యం, అహంకారం, గర్వం, అసత్యం, ప్రదర్శనాబుద్ధుల ఆధారంగా సాగే నాయకత్వం, అధికారం జనుల మెడలనయితే వంచగలుగుతుందేమోకాని హృదయాలను ఆకట్టుకో జాలదు. దీనికి భిన్నంగా సత్యత, నీతి, నిజాయితి, చిత్తశుద్ధి, సుగుణ సంపత్తి ద్వారా రుజుమార్గం వైపునకు పిలుపునిచ్చే వారిని ప్రారంభంలో ప్రపంచం ఎంతగా ఏవగించుకున్నా కడకు వారు ప్రజల హృదయా లను సమ్మోహింపజేస్తారు. అవినీతిపరుల అబద్ధం ఎంతో కాలం వీరి దారిని అడ్డుకోజాలదు.

20. తాహా

طٰهٰ

ప్రవేశిక

20. తాహా

అవతరణ కాలం: ఈ సూరా అవతరణ, మర్యమ్ సూరాకు సమీప కాలంలోనే జరిగింది. ఇది 'హబష (అబిసీనియా)కు వలస' సంభవించిన కాలంలోనో లేదా ఆ తరువాతనో అవతరించి ఉండవచ్చు. అయితే ఇది హజ్రత్ ఉమర్ (ర) ఇస్లామ్ స్వీకరణకు పూర్వమే అవతరించి ఉండటం మటుకు నిశ్చయం.

హజ్రత్ ఉమర్ ఇస్లామ్ స్వీకరణకు సంబంధించిన ప్రఖ్యాత ఉల్లేఖనం ప్రకారం, ఆయన ప్రవక్త మహనీయుల (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)ను హతమార్చే ఉద్దేశ్యంతో బయలుదేరారు. అప్పుడు దారిలో ఒక వ్యక్తి కలసి, ముందు నీ స్వంత ఇంటి సంగతి చూసుకో, ఈ కొత్త ధర్మాన్ని స్వీకరించిన వారిలో నీ స్వంత సోదరీ, బావ ఉన్నారు అని చెప్పాడు. ఇది విని హజ్రత్ ఉమర్ నేరుగా సోదరి ఇంటికి వెళ్ళారు. అక్కడ ఆయన సోదరి ఫాతిమా బిన్తు ఖత్తాబ్, ఆమె భర్త సయీద్ బిన్ జైద్ కూర్చొని హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ (ర) గరిపే గ్రంథబోధన గ్రహిస్తున్నారు. హజ్రత్ ఉమర్ ప్రవేశించగానే ఆయన సోదరి గ్రంథం ప్రతిని దాచి వేశారు. కాని అప్పటికే హజ్రత్ ఉమర్ అది చదివే ధ్వని విన్నారు. ఆయన మొదట ఏదో విచారించారు. తరువాత బావ మీద విరుచుకుపడి కొట్టసాగారు. చెల్లి అడ్డువస్తే ఆమెను కూడా కొట్టారు. చివరికి ఆమె తలకు గాయమయింది. ఆపైన చెల్లె, బావ, ఉభయులూ, అవును మేము ముస్లిములమయ్యాము, నీకు చేతనయింది నీవు చేసుకో అని తెగించి చెప్పివేశారు. హజ్రత్ ఉమర్, చెల్లె తల నుంచి రక్తం కారడం చూసి ఖిన్నులయ్యారు, 'సరే, మీరు చదువుతున్నదేమిటో నాకూ కాస్త చూపించండి' అని అడిగారు. చెల్లి మొదట ఒట్టుపెట్టించింది, దాన్ని ఆయన చింపివేయరాదని. తరువాత, స్నానం చేయనంతవరకు నీవు ఈ పవిత్ర గ్రంథాన్ని ముట్టలేవు అని కట్టడి చేసింది. హజ్రత్ ఉమర్ స్నానం చేశారు. ఆయన గ్రంథం ప్రతి తీసుకుని చదవనారంభించారు. అది తాహా సూరా. చదువుతూ ఉండగానే ఆయన నోటి నుండి అప్రయత్నంగా, 'ఎంత చక్కటి వచనం' అన్న మాటలు వెలువడ్డాయి. ఈ మాట వినగానే అప్పటి వరకు దాగి ఉన్న హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ బయటికి వచ్చేశారు. హజ్రత్ ఉమర్ ఇంట ప్రవేశించినప్పుడే ఆయన దాక్కున్నారు. ఆయన హజ్రత్ ఉమర్ పలికిన ఆ మాట వినగానే ఇలా అన్నారు, "దైవం సాక్షి, దైవం నీ చేత తన సందేశవ్యాప్తికి ఎన్నో గొప్ప సేవలు చేయించనున్నాడని నాకు గట్టి నమ్మకముంది. నిన్ననే నేను ప్రవక్త మహనీయులు (స) ప్రార్థిస్తూ ఉండగా విన్నాను. ఆయన దైవాన్ని, 'ప్రభూ, అబుల్ హకమ్ బిన్ హిషామ్‌ని (అబూ జహల్‌ని) లేదా ఉమర్ బిన్ ఖత్తాబ్‌ని ఇద్దరిలో ఎవరో ఒకరిని ఇస్లామ్ సమర్థకునిగా చెయ్యి' అని ప్రార్థించారు. మరిప్పుడు, ఉమర్, పద, ఇక అల్లాహ్ మార్గాన అడుగు వెయ్యి, అల్లాహ్ వైపునకు సాగు" అన్నారు. కొరత ఏమయినా ఉంటే ఈ మాట కాస్తా పూర్తి చేసివేసింది. అప్పుడే హజ్రత్ ఖబ్బాబ్‌తోపాటు వెళ్ళి హజ్రత్ ఉమర్ (ర) ప్రవక్తశ్రీ (స) సన్నిధిలో ఇస్లామ్ స్వీకరించారు. అబిసీనియాకు వలస జరిగిన కొన్నాళ్ళకే ఈ ఉదంతం జరిగింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: సూరా ఇలా ప్రారంభమవుతుంది : ముహమ్మద్, ఈ ఖుర్ఆన్ నీకు అవతరింపజేసింది, నిన్ను అనవసరంగా ఇక్కట్లపాలు చేయడానికి కాదు. బండరాళ్ళ నుండి పాల సెలయేరు పుట్టించాలని, మాట వినని వాళ్ళచేత ఒప్పించి తీరాలని, మొండి వాళ్ళ గుండెల్లో విశ్వాసం పుట్టించి చూపాలని నిన్ను కోరడం జరగలేదు. ఇది కేవలం ఒక హితవు, జ్ఞాపిక; దైవభీతి గలవాడు, ఆయన పట్టు నుండి తప్పించుకోగోరేవాడు దీన్ని విని చక్కబడాలన్నది ఉద్దేశ్యం. ఇది భూమ్యాకాశాల స్వామి చెప్పిన వచనం. దైవత్వం ఆయనకు తప్ప మరెవ్వరికీ లేదు. ఈ రెండు వాస్తవాలు తిరగులేనివి; ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా.

ఈ భూమిక తరువాత అకస్మాత్తుగా హజ్రత్ మూసా (అ) గాథ ప్రారంభమయింది. స్థూలంగా చూస్తే దీన్ని కేవలం ఒక గాథ లానే చెప్పడం జరిగింది. తత్కాల పరిస్థితులను సూచించే ఒక్క సంకేతం, ఒక్క మాటా లేదు. కాని ఈ గాథ వినిపించిన నాటి వాతావరణం, అప్పటి పరిస్థితులు అన్నింటి మధ్యన ఇది మక్కావాసులతో మరేదో విషయం ముచ్చటిస్తున్నట్లు కానవస్తుంది. అది దీని పదాల ద్వారా కాక పంక్తుల మధ్య అంతర్లిఖితంగా ద్యోతకమవుతుంది. ఈ విషయాల వివరణకు ముందు ఒక్క విషయం తెలుసుకోవడం అవసరం. అరేబియా లో యూదులు అధిక సంఖ్యలో ఉండటం మూలాన, యూదుల జ్ఞానపరమయిన, మేధోపరమయిన ఆధిక్యతా భావం అరబ్బులపైన పడటం మూలాన, ఇంకా రోము, అబిసీనియాలకు చెందిన క్రైస్తవ రాజ్యాల ప్రభావం వల్ల కూడా అరబ్బులు సర్వసాధారణంగా హజ్రత్ మూసా(అ)ని దైవ ప్రవక్తగా స్వీకరించే వారు. ఈ యదార్థాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గాథలో అంతర్లిఖితంగా మక్కా వాసులకు చెప్పిన అంశా లేవో పరిశీలిద్దాము :

1) అల్లాహ్ ఒకరికి దైవదౌత్యం ప్రసాదించేటప్పుడు, తప్పెట్లు, బాజాభజంత్రీలు వాయించి, జనాన్ని ప్రోగుచేసి, ఆ తరువాత నియమబద్ధమయిన ఒక ఉత్సవం జరిపి ఫలానా వ్యక్తిని నేను ప్రవక్తగా నియమిస్తున్నానని అందులో ప్రకటించడు. దైవదౌత్యం ఎవరికి అందజేసినా గోప్యంగానే ప్రసాదించడం జరిగింది- హజ్రత్ మూసా (అ)కు అందజేసినట్లు. ఇప్పుడు మీకు ఆశ్చర్యం కలగడానికి కారణమేమిటీ, ముహమ్మద్ (స) అకస్మాత్తుగా ప్రవక్త అయి మీ ముందుకు వచ్చారని, దాన్ని ఆకాశాన్నుండి ప్రకటించడమూ జరగలేదు, నేలపైన దైవదూతలు తిరిగి నగారా వాయించి ప్రకటించనూ లేదని మీరనుకోవడంలో అర్థమేముందీ? మునుపు కూడా ప్రవక్తల నియామకంలో ఇలాంటి ప్రకటనలు ఎప్పుడు జరిగాయని ఇప్పుడు జరగటానికి?

2) నేడు ప్రవక్త ముహమ్మద్ (స) ఏ సందేశాన్ని (దేవుని ఏకత్వం, పరలోక జీవితాల సందేశం) అందజేస్తున్నారో సరిగ్గా అదే సందేశాన్ని, దైవప్రవక్తగా నియమించేటప్పుడు అల్లాహ్ హజ్రత్ మూసా (అ)కు నేర్పించాడు.

3) అంతేకాదు, నేడు ఏ విధంగానయితే ఎలాంటి సాధనా సంపత్తి లేకుండా ఎలాంటి సేనలు, మందీమార్బలం లేకుండా ముహమ్మద్ (స)ను ఒంటరిగా కురైష్ కెదురుగా సత్యసందేశ ధ్వజవాహకులుగా నిలబడజేయడం జరిగిందో సరిగ్గా అదే రీతిలో మూసా (అ) కూడా అకస్మాత్తుగా పెద్ద బాధ్యతపైన నియుక్తులయ్యారు. వెళ్ళి ఫిర్‌ఔన్ లాంటి నిరంకుశ రాజును సంబోధించి, తలబిరుసుతనాన్ని మానుకోమని హితబోధ చేయ వలసిందిగా ఆదేశమయింది. ఆయన వెంట కూడా ఎలాంటి సేన లేదు. అల్లాహ్ కార్యాలు ఇలాగే విచిత్రంగా ఉంటాయి; మద్యన్ నుండి ఈజిప్ట్‌కు వెళ్ళే ఒక బాటసారిని దారిలో పట్టుకుని పిలిపించుకుంటాడు, 'వెళ్ళి ఈనాటి మహా దుర్మార్గుడయిన పరిపాలకునితో ఘర్షణకు దిగు' అని ఆయనకు పురమాయిస్తాడు; మహా అయితే ఆయన అభ్యర్థన మీద ఆయన సోదరుణ్ణి సహాయకునిగా నియమిస్తాడు; ఏ సేననయినా, గుర్రాలు ఏనుగులనయినా ఈ మహత్కార్యం కొరకు ఆయన వెంట పంపడు!

4) మక్కావాసులు నేడు ముహమ్మద్ (స)కు వ్యతిరేకంగా అభ్యంతరాలు, సంశయాలు, అపనిందలు, వంచన, దౌర్జన్యాల అస్త్రాలే ప్రయోగిస్తున్నారు. ఫిర్‌ఔన్ కూడా హజ్రత్ మూసా (అ)కు వ్యతిరేకంగా వీటినే ఇంకా ఎంతో అధికంగా ప్రయోగించాడు. అయితే జరిగిందేమిటీ, ఈ ఉపాయాలన్నీ వినియోగించి ఫిర్‌ఔన్ ఎలా విఫలుడయ్యాడు, కడకు ఎవరు ఆధిక్యతనొందారు? ఎలాంటి సాధనాసామగ్రి లేని దైవప్రవక్తా? లేదా అన్ని హంగులూ మందీమార్బలం ఉన్న ఫిర్‌ఔనా? అన్న విషయాలు గమనించండి. ఈ సందర్భంలో స్వయంగా ముస్లిములకు కూడా పరోక్షంగా ఓదార్పు నివ్వడం జరిగింది. తమకు సాధనాసంపత్తి లేకపోవడాన్నీ, కురైష్ తిరస్కారుల సకల సాధనా సంపత్తినీ చూసి బెంగపడకండి. దేవుని హస్తం ఎవరి వెనక ఉంటుందో చివరికి వారే ఆధిక్యతనొంది తీరుతారు. అదే సందర్భంలో ఈజిప్ట్ మంత్రగాళ్ళ ఉదాహరణను కూడా ముస్లిములకు చూపడం జరిగింది. సత్యం వారికి ప్రత్యక్ష మవగానే వారు జంకుగొంకు లేకుండా విశ్వాసం గైకొన్నారు. ఫిర్‌ఔన్ పగతీర్చుకుంటాడన్న భయం కూడా వారిని విశ్వాస మార్గాన్నుండి తప్పించలేకపోయింది.

5) చివరిలో బనీ ఇస్రాయీల్ చరిత్ర నుండి ఒక సాక్ష్యాన్ని

పేర్కొని దేవతల్ని, ఆరాధ్యుల్ని సృష్టించుకోవడమన్నది ఎంత హాస్యాస్పదమయిన రీతిలో మొదలవుతుందో ఎత్తి చూపడం జరిగింది. ఇంకా దైవప్రవక్తలు ఇలాంటి హేయమయిన విషయాల నామరూపాలు కూడా మిగల్చడానికి ఎలా ఇష్టపడరో తెలుపడం జరిగింది. అందువల్ల నేడు ప్రవక్త ముహమ్మద్ (స) బహుదైవారాధనను, విగ్రహారాధనను వ్యతిరేకిస్తున్నారంటే దైవదౌత్య చరిత్రలో ఇది మొదటి ఘటన కాదు అని ఎరుకపరచడం జరిగింది.

ఈ విధంగా హజ్రత్ మూసా (అ) గాథ రూపంలో, ప్రవక్త మహనీయుల (స)కు కురైష్ తిరస్కారులకు మధ్య ఆనాడు జరుగుతున్న సంఘర్షణా వ్యవహారాలను అన్నింటినీ తేటతెల్లం చేయడం జరిగింది. ఆ తరువాత ఈ క్లుప్తమయిన ఉద్బోధన చేయడం జరిగింది: ఈ ఖుర్ఆన్ ఒక హితబోధ, జ్ఞాపిక, మీకు మీ భాషలోనే అందజెయ్యడానికి పంపబడింది. దీన్ని చెవియొగ్గి వింటే, దీని ద్వారా గుణపాఠం గ్రహిస్తే మీరే బాగు పడతారు. వినకపోతే దుష్పరిణామాన్నీ మీరే ఎదుర్కొంటారు.

తరువాత ఆదమ్ (అ) గాథ వివరించి, మీరు అనుసరిస్తున్న వైఖరి నిజానికి షైతాన్ వైఖరి. పొరపాటుగా షైతాన్ మాటల్లో పడి మోసపోవడమయితే తాత్కాలికమయిన బలహీనత కాగలదు, మనిషి అన్నవాడు దాన్ని తప్పించుకోవడం బహు కష్టం. కాని మనిషి అనుసరించవలసిన సరయిన పద్ధతి ఏమిటంటే, అతనికి తన తప్పు ప్రస్ఫుటమయినప్పుడు అతను డొంకతిరుగుడుగా వెళ్ళకుండా తన తండ్రి ఆదమ్ మాదిరిగా నేరుగా ఒప్పుకోవాలి, పశ్చాత్తాపం చెంది క్షమాపణ కోరుకోవాలి, దైవదాస్యం వైపునకు మరలాలి. తప్పు చెయ్యడం, దాని మీద పట్టుపట్టడం, ఎన్నెన్ని హితబోధనలు చేసినా దాన్ని మానుకోకపోవడం, తన కాళ్ళనే తాను నరుక్కోవడం లాంటిది, దాని నష్టం స్వయంగా మానవుడే అనుభవించవలసి ఉంటుంది, మరెవరికీ ఎలాంటి నష్టం వాటిల్లదు.

చివరిలో ప్రవక్త మహనీయులను, ముస్లిములనూ బోధ పరుస్తూ, సత్య తిరస్కారుల విషయంలో తొందరపాటు, ఓర్పులేమి ప్రదర్శించరాదని ఉపదేశించటం జరిగింది. ఇంకా దైవ నియమం ప్రకారం ఒక జాతికి దాని తిరస్కారం, అవిశ్వాసాల కారణంగా వెంటనే పట్టుకోవడం జరగదని, వారు చక్కదిద్దుకునేందుకు దేవుడు చాలినంత వ్యవధినిస్తాడని, అందువల్ల మీరు ఆందోళన చెందవద్దని, సహనంతో వారి ఆగడాలను భరిస్తూ ఉండాలని, వారికి హితవు గరిపే బాధ్యత పూర్తిగా నెరవేరుస్తూ ఉండాలని చెప్పడం జరిగింది.

ఈ సందర్భంలోనే నియమబద్ధంగా నమాజ్ చేసే తాకీదు చేయడం జరిగింది. తద్వారా విశ్వాసుల్లో, సత్యసందేశానికి అత్యవసరమయిన లక్షణాలు, సహనం, సంయమనం, సంతుష్టి, దైవ నిర్ణయాల పట్ల సంతృప్తి, ఆత్మవిమర్శనా గుణాలు పుడుతాయని బోధించడం జరిగింది.

آیاتها ١٣٥ (٢٠) سُوْرَةُ طٰهٰ مَكِّيَّةٌ (٤٥) رکوعاتها ٨

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

طٰهٰ ۝١ مَآ اَنْزَلْنَا عَلَيْكَ الْقُرْاٰنَ لِتَشْقٰٓى ۝٢ اِلَّا تَذْكِرَةً لِّمَنْ يَّخْشٰى ۝٣ تَنْزِيْلًا مِّمَّنْ خَلَقَ الْاَرْضَ
وَالسَّمٰوٰتِ الْعُلٰى ۝٤ اَلرَّحْمٰنُ عَلَى الْعَرْشِ اسْتَوٰى ۝٥ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ وَمَا بَيْنَهُمَا وَمَا تَحْتَ
الثَّرٰى ۝٦ وَاِنْ تَجْهَرْ بِالْقَوْلِ فَاِنَّهٗ يَعْلَمُ السِّرَّ وَاَخْفٰى ۝٧ اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ لَهُ الْاَسْمَآءُ الْحُسْنٰى ۝٨

135 ఆయత్‌లు	20. తాహా	మక్కా అవతరణ	8 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1-8 తాహా; మేము ఈ ఖుర్ఆన్‌ని నీవు ఆపదలో పడిపోవాలని నీకు అవతరింపజేయలేదు. ఇదయితే ఒక జ్ఞాపిక - భయపడే ప్రతి వ్యక్తికి.[1] అవతరింపజెయ్యబడినది- భూమినీ ఎత్తయిన ఆకాశాలను సృష్టించిన శక్తిచేత. ఆ దయామయుడు (విశ్వ)పాలనాపీఠం పైన కొలువుతీరి ఉన్నాడు.[2] ఆకాశాలలో ఉన్న వాటికీ, భూమిలో ఉన్నవాటికీ, భూమీ ఆకాశాల మధ్యనున్న వాటికీ, నేల క్రింద పాతాళంలో ఉన్న వాటికీ- అన్నింటికీ స్వామి. నీవు నీ మాటను ఎలుగెత్తి పలికినా పలుకు, ఆయనయితే మెలిమెల్లిగా చెప్పిన మాటను, ఇంకా అంతకన్నా గోప్యంగా పలికిన మాటను సయితం ఎరిగినవాడు.[3] ఆయన అల్లాహ్, ఆయన తప్ప మరో దేవుడు లేడు, ఆయనకన్నీ అతి సుందరమయిన పేర్లే ఉన్నాయి.[4]

1. ఈ వాక్యం, తొలి వాక్యం అర్థాన్ని స్వయంగానే విశదపరుస్తోంది. రెంటినీ కలిపి చదివితే అర్థం స్పష్టంగా బోధపడుతుంది. మేము ఖుర్ఆన్‌ని అవతరింపజేసి నీ చేత ఏదో కానేరని పనిని చేయించదలచలేదు. ఎవరయితే నమ్మడానికి సిద్ధంగా లేరో వారిచేత నమ్మించి తీరాలని, ఎవరి హృదయాలు విశ్వాసం కొరకు లోనుండి మూసుకుపోయాయో వారిలోకి తప్పనిసరిగా విశ్వాసాన్ని చొప్పించితీరాలని ఈ బాధ్యత నీకు అప్పగించలేదు. ఇది కేవలం ఒక జ్ఞాపిక, స్మరణిక వంటిది. విన్నవారు హృదయంలో ఏ మాత్రం దైవభీతి ఉన్నా స్పృహలోకి రావాలని దీన్ని పంపడం జరిగింది. మరికొందరు ఒకవేళ దైవభీతి ఏ మాత్రమూ లేనివారు, సత్యం ఏమిటో అసత్యం ఏమిటో అన్న దాని పట్ల ఏ మాత్రం ఆసక్తిలేని వారు ఉన్నట్లయితే వారి వెంటపడే అవసరం నీకు లేదు.

2. అంటే, సృష్టించిన తరువాత ఎక్కడికయినా వెళ్ళి నిద్రపోవడం లేదు, స్వయంగా తానే సృష్టి కర్మాగారా న్నంతటినీ నడుపుతున్నాడు. ఈ అనంత విశ్వసామ్రాజ్యం పైన పరిపాలన సాగిస్తున్నాడు. ఆయన సృష్టికర్త మాత్రమే కాదు, ఆచరణాత్మకంగా పరిపాలకుడు కూడా.

3. నీపైన, నీ సహచరులపైన సాగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, నిన్ను కించపరచటానికి చేస్తున్న ప్రయత్నాలు, ప్రయోగిస్తున్న దౌష్ట్యాలు, అసహ్యకరమయిన చేష్టలు- వీటినన్నింటికీ నీవు బిగ్గరగా ఫిర్యాదు చేయడం ఏమంత

وَهَلْ أَتٰىكَ حَدِيثُ مُوسٰى ۝٩ إِذْ رَأَىٰ نَارًا فَقَالَ لِأَهْلِهِ امْكُثُوٓا إِنِّيٓ آنَسْتُ نَارًا لَّعَلِّيٓ آتِيكُم
مِّنْهَا بِقَبَسٍ أَوْ أَجِدُ عَلَى النَّارِ هُدًى ۝١٠ فَلَمَّآ أَتٰىهَا نُودِيَ يٰمُوسٰٓى ۝١١ إِنِّيٓ أَنَا رَبُّكَ
فَاخْلَعْ نَعْلَيْكَ ۖ إِنَّكَ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ۝١٢ وَأَنَا اخْتَرْتُكَ فَاسْتَمِعْ لِمَا يُوحٰى ۝١٣

9 – 10 మూసాకు సంబంధించిన సమాచారం ఏదయినా నీకు అందిందా? ఆ సమయాన అతను ఒక మంటను చూశాడు,[5] తన ఇంటివారితో ఇలా అన్నాడు, "కాస్త ఆగండి, నేనొక మంటను చూశాను. బహుశా మీ కోసం ఏదయినా నిప్పుకణిక తీసుకురాగలనేమో, లేదా ఆ మంట వద్ద నాకు (ప్రయాణానికి) సంబంధించిన ఏదయినా దారి అగుపడుతుందేమో."[6]

11 – 17 అక్కడికి చేరగానే పిలువడం జరిగింది, "మూసా, నేనే నీ ప్రభువును, పాదరక్షలు తీసివెయ్యి;[7] నీవు తువా[8] అనే పవిత్ర లోయలో ఉన్నావు. నేను నిన్ను ఎన్నుకున్నాను, వహీ చెయ్యబడినదాన్ని విను.

అవసరం కాదు. నీ విషయంలో ఎదురవుతున్న పరిస్థితులేమిటో అల్లాహ్‌కు బాగా తెలుసు. ఆయన మీ హృదయాల మౌన ఘోషను సయితం వింటున్నాడు.

4. అంటే, ఆయన అత్యుత్తమ గుణగణాల స్వామి.

5. హజ్రత్ మూసా(అ) దేశబహిష్కారానికి గురయి కొన్నేళ్ళు మద్యన్‌లో గడిపిన తరువాత తన భార్యను (ఆమెతో మద్యన్‌లోనే పెళ్ళయింది) తీసుకుని ఈజిప్ట్‌కు తిరిగి వెడుతున్నప్పుడు సంభవించిన సంఘటన ఇది. అంతకు పూర్వపు వృత్తాంతం 'కసస్' సూరాలో ఉంది. క్లుప్తంగా అది ఇలా ఉంది: హజ్రత్ మూసా(అ) చేత ఒక ఈజిప్ట్‌వాసి చంపబడ్డాడు, ఆయనకు తాను పట్టుబడతానన్న సంశయం కలిగింది. అప్పుడు ఆయన ఈజిప్ట్ వదలి మద్యన్‌కు పారిపోయి శరణు పొందారు.

6. అది రాత్రి సమయమని, చలికాలమని అనిపిస్తోంది. హజ్రత్ మూసా (అ) సినాయ్ ద్వీపకల్పం దక్షిణ ప్రాంతం నుండి వెడుతున్నారు. దూరాన మంట చూసి అక్కడికి వెళితే కాస్త నిప్పు దొరుకుతుందని, తద్వారా భార్యాపిల్లల్ని రాత్రి అంతా వెచ్చగా ఉంచే ఏర్పాటవుతుందని లేదా అక్కడి నుండి కనీసం ముందుకు వెళ్లే దారి అయినా తెలుస్తుందని ఆయన తలపోశారు. అక్కడ ప్రపంచపు దారి దొరుకుతుందని ఊహించారు అయితే పరలోకపు దారి దొరికింది.

7. బహుశా ఈ సంఘటన కారణంగానే యూదులలో పాదరక్షలతో నమాజ్ చేయడం నిషిద్ధం అనే ధర్మశాస్త్ర (షరీఅత్) నియమం రూపొంది ఉంటుంది. ప్రవక్త మహనీయులు (స) ఈ అపోహను దూరం చేయడానికి, 'యూదులకు వ్యతిరేకంగా ఆచరించండి, వారు బూట్లు, తోలు మేజోళ్ళు తొడిగి నమాజ్ చెయ్యరు' (అబూ దావూద్) అని సెలవిచ్చారు. దీని భావం తప్పనిసరిగా బూట్లు తొడిగే నమాజ్ చెయ్యాలన్నది కాదు. భావమేమి టంటే, బూట్లు తొడిగి నమాజ్ చేయడం ధర్మసమ్మతమే, అందువల్ల రెండు విధాలా ఆచరించండి. అబూ దావూద్‌లో అమ్ర్ బిన్ ఆస్ ఉల్లేఖనం ఉంది. దాని ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) రెండు విధాలా నమాజ్ చేస్తూ ఉండగా ఆయన చూశారు. ముస్నద్ అహ్మద్, అబూదావూద్‌లలో అబూసయీద్ ఖుద్రి ఉల్లేఖించిన దాని ప్రకారం ప్రవక్తశ్రీ (స) ఇలా తెలిపారు: "మీలో ఎవరయినా మస్జిద్‌లోకి ప్రవేశిస్తే మీ పాదరక్షల్ని త్రిప్పి చూసుకోవాలి. ఏదయినా మలినం అంటి ఉంటే దాన్ని నేలపై రుద్ది పరిశుద్ధపరచుకోవాలి. ఆ తరువాత ఆ పాదరక్షలతోటే నమాజ్ చేసుకోవచ్చు." అబూ హురైరా (ర) ఉల్లేఖనంలో ప్రవక్తశ్రీ (స) పలికిన ఈ మాటలున్నాయి. "మీలో ఎవరయినా తన పాదరక్షలతో మలినాన్ని త్రొక్కినట్లయితే మన్ను దాన్ని

إِنَّنِيٓ أَنَا ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعۡبُدۡنِي وَأَقِمِ ٱلصَّلَوٰةَ لِذِكۡرِيٓ ﴿١٤﴾ إِنَّ ٱلسَّاعَةَ
ءَاتِيَةٌ أَكَادُ أُخۡفِيهَا لِتُجۡزَىٰ كُلُّ نَفۡسِۭ بِمَا تَسۡعَىٰ ﴿١٥﴾ فَلَا يَصُدَّنَّكَ عَنۡهَا
مَن لَّا يُؤۡمِنُ بِهَا وَٱتَّبَعَ هَوَىٰهُ فَتَرۡدَىٰ ﴿١٦﴾ وَمَا تِلۡكَ بِيَمِينِكَ يَٰمُوسَىٰ ﴿١٧﴾

నేనే అల్లాహ్‌ను, నేను తప్ప మరో దేవుడు లేడు, కనుక నీవు నా దాస్యమే చెయ్యి, నా సంస్మరణ కొరకు నమాజ్‌ని స్థాపించు.[9] ప్రళయ ఘడియ తప్పక రానున్నది. నేను దాని సమయం గోప్యంగా ఉంచదలిచాను, అలా ప్రతి ప్రాణి తన కృషికనుగుణంగా ప్రతిఫలం పొందాలని.[10] కనుక దీన్ని విశ్వసించని వ్యక్తి, తన మనోకాంక్షలకు దాసుడయిపోయినవాడు, నిన్ను ఆ ఘడియ చింతన పట్ల నిరోధించరాదు, లేకపోతే నీవు వినాశానికి లోనవుతావు– మరి, మూసా, నీ చేతిలో ఉన్నదేమిటీ?"[11]

పరిశుద్ధపరచడానికి చాలు." హజ్రత్ ఉమ్ము సలమ ఉల్లేఖనంలో, "ఎక్కడయినా బూట్లకు మలినం అంటి నట్లయితే మరో చోటికి వెడుతూ ఉండగా నేల స్వయం గానే దాన్ని పరిశుద్ధపరుస్తుంది." అధిక సంఖ్యలో ఉన్న ఈ ఉల్లేఖనాల కారణంగా ఇమామ్ అబూ హనీఫా, ఇమామ్ అబూ యూసుఫ్, ఇమామ్ ఔజాయి, ఇస్‌హాక్ బిన్ రాహవయ తదితర ధర్మవేత్తలు, ఎట్టి పరిస్థితిలోనూ బూట్లు (క్రింది భాగాన మలినం అంటినట్లయితే) నేల మన్ను ద్వారా పరిశుద్ధమయిపోతాయన్న అభిప్రాయానికి వచ్చారు. ఇమామ్ అహ్మద్, ఇమామ్ షాఫియీ కూడా దీన్ని సమర్థించినట్లు ఒక్కొక్క ఉల్లేఖనముంది. కాని ఇమామ్ షాఫియీకు చెందిన ప్రసిద్ధ ఉల్లేఖనం దీనికి విరుద్ధంగా ఉంది. బహుశా ఆయన బూట్లు తొడిగి నమాజ్ చెయ్యడాన్ని మర్యాదకు విరుద్ధమయినదిగా భావించడం చేత వారించి ఉంటారు. కాని దీనివల్ల బూట్లను నేలపై, మన్ను మీద రుద్దడం వల్ల అవి పరిశుద్ధం కావని ఆయన అభిప్రాయపడినట్లు అనుమానపడటం జరిగింది. (ఈ సందర్భంలో ఒక విషయం గమనార్హం. ప్రవక్త మస్జిద్‌లో నేలపైన కనీసం చాపనయినా పరచి ఉండేది కాదు, సన్నని గులకరాళ్ళు పరచి ఉండేవి. ఈ హదీసులను ఆధారంగా తీసుకుని ఎవరయినా నేటి మస్జిదులలో అందంగా పరచిన తివాసీల మీద బూట్లతో వెళ్ళాలని అనుకుంటే అది సరికాదు. అయితే గడ్డి మీద లేదా మైదానంలో బూట్లు తొడిగే నమాజ్ చేయవచ్చు. పోతే, మైదానంలోనూ జనాజా నమాజ్ చేసేటప్పుడు కూడా బూట్లు తీయాలని పట్టుపట్టే వారి విషయమయితే, అటువంటి వారు ధార్మిక ఆదేశాలను అసలే ఎరుగరు అని మాత్రమే చెప్పగలము).

8. సాధారణంగా "తువా" అన్నది ఆ లోయ పేరుగా భావించబడుతోంది. కాని కొందరు వ్యాఖ్యాతలు 'తువా పవిత్ర లోయ' అన్నదాని భావం 'ఒక గడియ కాలం పాటు పరిశుద్ధపరచబడిన లోయ' అని వివరించారు.

9. ఇక్కడ నమాజ్ అసలు ఉద్దేశ్యాన్ని ఇలా విశదపరచడం జరిగింది– మనిషి దైవం పట్ల ఏమరుపాటుకు లోనవ రాదు, ప్రపంచంలోని ప్రదర్శనలు అతన్ని మోసపుచ్చరాదు, తాను ఒకరికి దాసుడు మాత్రమే, స్వతంత్రుడూ, స్వేచ్ఛాధి కారం గలవాడు కానేకాడు అనే యదార్థం పట్ల నిశ్చింతకు, మరపునకు గురిచేయరాదు. ఈ భావనను నిత్య జాగృ తంగా ఉంచడానికి దైవంతో మనిషి సంబంధం పటిష్ఠం కావాలి. దీనికి అన్నింటికంటే ముఖ్యమయింది, అన్నింటినీ మించిన సాధనం నమాజ్. ఇది ప్రతి రోజూ అనేక పర్యాయాలు మనిషిని ప్రపంచ కార్యకలాపాల నుండి ప్రక్కకు తొలగించి దైవం వైపునకు తీసుకువెడుతుంది.

కొందరు దీనికి, నమాజ్‌ని స్థాపించు, ఫలితంగా నేను నిన్ను జ్ఞాపకం చేస్తాను, అనే భావాన్ని గ్రహించారు. "నన్ను జ్ఞాపకం చేయండి, నేను మిమ్మల్ని గుర్తుంచుకుంటాను" అని మరోచోట ఉన్నట్లే ఇది కూడా అలాంటిదే అనుకున్నారు.

قَالَ هِيَ عَصَايَ ۖ أَتَوَكَّأُ عَلَيْهَا وَأَهُشُّ بِهَا عَلَىٰ غَنَمِي وَلِيَ فِيهَا
مَآرِبُ أُخْرَىٰ ﴿١٨﴾ قَالَ أَلْقِهَا يَا مُوسَىٰ ﴿١٩﴾ فَأَلْقَاهَا فَإِذَا هِيَ حَيَّةٌ تَسْعَىٰ ﴿٢٠﴾

18 మూసా బదులు పలికాడు, "ఇది నా చేతికర్ర, దీన్ని ఊతంగా చేసుకుని నడుస్తుంటాను, దీనితో నా మేకల కొరకు ఆకులు రాల్చి పెడతాను, ఇంకా చాలా పనులు దీనివల్ల చేసుకుంటాను."[12]

19 ఆదేశమయింది, "దాన్ని అలా పడవెయ్యి, మూసా."

20 అతను దాన్ని పడవేశాడు, అది అకస్మాత్తుగా ఒక పరిగెత్తే పాము అయిపోయింది.

దీని ద్వారా మరో ఆదేశం కూడా అన్వయిస్తుంది. ఎవరయినా మరపునకు గురయినట్లయితే జ్ఞాపకం వచ్చిన వెంటనే నమాజ్ చేసుకోవాలి. హదీసులో హజ్రత్ అనస్ ఉల్లేఖనం ఉంది. ప్రవక్తశ్రీ (స) ఇలా బోధించారు. "ఎవరయినా ఏ సమయపు నమాజ్‌నయినా మరచిపోతే గుర్తువచ్చినప్పుడే దాన్ని నెరవేర్చుకోవాలి. ఇంతే తప్ప దీనికి మరో పరిహారం లేదు" (బుఖారి, ముస్లిమ్, అహ్మద్). ఇదే అర్థంలో ఒక ఉల్లేఖనం హజ్రత్ అబూ హురైరా చెప్పిందీ ఉంది. దీన్ని ముస్లిమ్, అబూ దావూద్, నసాయి తదితరులు ఉటంకించారు. అబూ కతాదా ఉల్లేఖనంలో ప్రవక్తశ్రీని కొందరు అడిగారు, "మేము నమాజ్ సమయంలో నిద్రపోయి ఉంటే ఏమి చేయాలి" అని. దానికి ఆయన, "నిద్రపోతే తప్పులేదు. మేల్కొని ఉన్నప్పుడే (వదిలేస్తే) దోషమవుతుంది. మీలో ఎవరయినా మరచిపోయినా లేదా నిద్రపోయినా, మేల్కొన్నప్పుడు లేదా గుర్తువచ్చినప్పుడు నమాజ్ చేసుకోవాలి." (తిర్మిజీ, నసాయి, అబూదావూద్)

10. తౌహీద్ లేదా దేవుని ఏకత్వం తరువాత రెండవ యదార్థం, ఆఖిరత్ లేదా పరలోకం. ఇదే అన్ని కాలాల్లోనూ, సమస్త ప్రవక్తలకు వెల్లడించబడిన వాస్తవం, ప్రజలకు బోధించడానికి ప్రవక్తల్ని నియమించిన విషయం; ఇక్కడ ఈ యదార్థాన్ని వెల్లడించడమే కాదు, దాని ఉద్దేశాన్ని విశదపరచడం కూడా జరిగింది. ఎదురు చూస్తున్న ఆ ఘడియ రావడానికి కారణం, ప్రతి వ్యక్తి ప్రపంచంలో చేసిన కృషికి ప్రతిఫలం పరలోకంలో పొందాలన్నది. దాని రాక సమయాన్ని గోప్యంగా ఉంచడానికి కారణం, ఈ పరీక్షకు గల ఉద్దేశం నెరవేరాలన్నది. తన భవిష్యత్తు, అంతిమ పరిణామం గురించి చింతగల వానికి ఆ ఘడియ రాకకు సంబంధించిన నిరీక్షణ అనుక్షణం హెచ్చరిస్తూ ఉంటుంది; ఈ హెచ్చరిక అతను పెడదారిన పోకుండా కాపాడుతూ ఉంటుంది. మరెవరయితే ప్రపంచంలోనే మునిగి, అంతా మరచి జీవించదలిచాడో అతడు ప్రళయం ఇంకా బహుదూరాల వరకూ కానరావడం లేదన్న ఆలోచనలోనే ఏమరుపాటుకు లోనయి ఉంటాడు.

11. ఈ ప్రశ్న, అదేమిటో తెలుసుకునేందుకు చేసింది కాదు. మూసా (అ) చేతిలో చేతికర్ర ఉన్న విషయం అల్లాహ్‌కు కూడా తెలిసినదే. ప్రశ్నించడంలోగల ఉద్దేశ్యం, చేతికర్ర, కేవలం చేతికర్రే అన్న విషయం హజ్రత్ మూసా (అ) మనస్సులో బాగా నాటుకుపోవాలన్నది, ఆ తరువాత ఆయన దేవుని మహత్త్యం తిలకించాలన్నదీను.

12. జవాబుగా, అయ్యా, ఇది నా చేతికర్ర అని చెప్పడమే సరిపోయేది. కాని హజ్రత్ మూసా (అ) దానికి సుదీర్ఘమయిన సమాధానమిచ్చారు. ఇది ఆయన మనస్సులోనయి ఉన్న విచిత్ర స్థితిని చిత్రిస్తుంది. ఇది సాధారణ విషయమే. మనిషికి మహాగొప్ప వ్యక్తితో మాట్లాడే అవకాశం దొరకినప్పుడు అతను తన మాటను ఎలాగయినా పొడిగించడానికి ప్రయత్నిస్తాడు. తద్వారా తనకు ఆ వ్యక్తితో చాలా సేపటి వరకు సంభాషించే ఘనత దక్కాలన్నది ఉద్దేశ్యం.

قَالَ خُذْهَا وَلَا تَخَفْ ۖ سَنُعِيدُهَا سِيرَتَهَا الْأُولَىٰ ﴿٢١﴾ وَاضْمُمْ يَدَكَ إِلَىٰ جَنَاحِكَ تَخْرُجْ بَيْضَاءَ
مِنْ غَيْرِ سُوءٍ آيَةً أُخْرَىٰ ﴿٢٢﴾ لِنُرِيَكَ مِنْ آيَاتِنَا الْكُبْرَىٰ ﴿٢٣﴾ اذْهَبْ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿٢٤﴾ ع
قَالَ رَبِّ اشْرَحْ لِي صَدْرِي ﴿٢٥﴾ وَيَسِّرْ لِي أَمْرِي ﴿٢٦﴾ وَاحْلُلْ عُقْدَةً مِنْ لِسَانِي ﴿٢٧﴾ يَفْقَهُوا قَوْلِي ﴿٢٨﴾

21 - 24 సెలవయింది, "దాన్ని పట్టుకో, భయపడకు, మేము దాన్ని మునుపు ఉన్నట్లే మార్చివేస్తాము. మరి నీ చెయ్యి కాస్త నీ చంకలో ఒత్తి పట్టుకో, మెరుస్తూ బయటపడుతుంది, ఎలాంటి బాధ లేకుండానే.[13] ఇది రెండవ సూచన. ఎందుకనగా, మేము నీకు మా మహా సూచనలను చూపెట్టనున్నాము. ఇక నీవు ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళు, అతడు ధిక్కారిగా రూపొందాడు." ع 1

25 - 35 మూసా విన్నవించుకున్నాడు, "ప్రభూ, నా గుండెలను విప్పారజెయ్యి,[14] నా బాధ్యతను నాకు సులభతరం చెయ్యి, నా నోటి ముడిని విప్పు, జనం నా మాటను అర్థం చేసుకోగలగటానికి;[15]

13. అంటే, సూర్యుడిలా ప్రకాశమానమవుతుంది, కాని నీకు దాని వల్ల ఎలాంటి హాని కలగదు. బైబిల్‌లో ఈ "మెరిసే చెయ్యి"ని వేరే విధంగానే వ్యాఖ్యానించడం జరిగింది. ఆ భావం అక్కడి నుండి మన వ్యాఖ్యాన గ్రంథాల్లోనూ చోటు చేసుకుంది. దాని ప్రకారం, హజ్రత్ మూసా (అ) చెయ్యి చంకలో పెట్టి బయటికి తీయగానే చెయ్యంతా బొల్లి రోగిలా తెల్లగా మారిపోయింది, మళ్ళీ దాన్ని చంకలో పెట్టి తీస్తే అది మామూలు స్థితిలోకి వచ్చేసింది. తల్మూద్‌లోనూ ఈ మహత్త్వానికి ఇదే భావం చెప్పడం జరిగింది. అందులోగల వివేచనను తెలుపుతూ చెప్పిందేమిటంటే, ఫిర్‌ఔన్‌కు బొల్లి వ్యాధి ఉండేది. దాన్ని అతను దాచిపెట్టి ఉంచాడు. అందువల్ల అతని సమక్షంలో ఈ మహత్త్వం చూపెట్టి, చూడు, ఇలా క్షణాల్లో బొల్లి వ్యాధి పుడుతుంది మళ్ళీ క్షణాల్లో మాయమూ అవుతుంది అని చాటడం జరిగింది. కాని మొదట, ఒక ప్రవక్తకు బొల్లి మహత్త్వం ప్రసాదించి ఒక రాజదర్బారులోకి పంపడాన్ని సవ్యమయిన అభిరుచి గల మనస్సు ఏదయినా అసహ్యించుకుంటుంది. రెండవది, ఫిర్‌ఔన్‌కు గోప్యంగా బొల్లి వ్యాధి ఉన్నట్లయితే 'మెరిసే చెయ్యి' కేవలం అతని వరకే పరిమితమయిన మహత్త్వం అవుతుంది. అతని సభాసదుల మీద ఈ మహత్త్వం వల్ల పడే ప్రభావమే ముంటుంది? కనుక మేము పైన తెలిపిన విషయమే సరయినది. ఆ చేతిలో సూర్యుని లాంటి ధగధగ ఏర్పడేది, దాన్ని చూసి కళ్ళు మిరుమిట్లుగొలిపేవి. ప్రాచీన వ్యాఖ్యాతల్లోనూ చాలా మంది ఈ అర్థాన్నే గ్రహించారు.

14. అంటే, నా హృదయంలో ఈ ఘనమయిన పదవీ బాధ్యతలను భరించే సాహసాన్ని కలిగించు, నా సంకల్ప శక్తిని పెంచు. హజ్రత్ మూసాకు అప్పగించబడుతున్న ఈ మహత్తర కార్యం మహా గొప్పది. దీనికి గొప్ప ధైర్యసాహసాలు కావలసి ఉంటుంది. అందువల్ల ఆయన, నాకు ఈ మహత్కార్యానికి అవసరమయిన సహనం, స్థయిర్యం, నిగ్రహం, నిర్భీతి, కార్యదీక్షల్ని ప్రసాదించు అని దుఆ చేశారు.

15. బైబిల్‌లో వచ్చిన దీని వివరణ ఏమిటంటే, హజ్రత్ మూసా (అ) ఇలా నివేదించుకున్నారు, "ప్రభువా, ఇంతకు మునుపైనను, నీవు నీ దాసునితో మాటలాడినప్పటి నుండి యైనను, నేను మాట నేర్పరిని కాను, నేను నోటి మాంద్యము, నాలుక మాంద్యముగలవాడను" (నిర్గమ: 4:10). కాని తల్మూద్‌లో ఒక సుదీర్ఘమయిన గాథ వచ్చింది. అందులో ప్రస్తావించిన దాన్నిబట్టి, బాల్యంలో ఫిర్‌ఔన్ ఇంట హజ్రత్ మూసా పెంపకం జరుగుతున్న

وَاجْعَلْ لِّيْ وَزِيْرًا مِّنْ اَهْلِيْ ﴿٢٩﴾ هٰرُوْنَ اَخِي ﴿٣٠﴾ اشْدُدْ بِهٖٓ اَزْرِيْ ﴿٣١﴾ وَاَشْرِكْهُ
فِيْٓ اَمْرِيْ ﴿٣٢﴾ كَيْ نُسَبِّحَكَ كَثِيْرًا ﴿٣٣﴾ وَّنَذْكُرَكَ كَثِيْرًا ﴿٣٤﴾ اِنَّكَ كُنْتَ بِنَا بَصِيْرًا ﴿٣٥﴾

నా కోసం నా కుటుంబంలో నుంచి ఒక మంత్రిని నియమించు; హారూన్, నా సోదరుణ్ణి.[16] అతని ద్వారా నాకు మరింత బలం చేకూర్చు, అతన్ని నా కార్యభారంలో పాలుపంచుకునేలా చెయ్యి, మేము నీ పరిశుద్ధతను అమితంగా కొనియాడటానికి, నీ ప్రస్తుతి ఇతోధికంగా చెయ్యటానికి. నీవు సతతం మా పరిస్థితులను పరివేక్షిస్తూ ఉన్నవాడివే."

ప్పుడు ఒక రోజు ఆయన ఫిర్‌ఔన్ కిరీటాన్ని అతని తల నుంచి తీసి తన తలపై ధరించారు. దాని మీద ఒక ప్రశ్న తలెత్తింది. బాలుడు ఈ పని కావాలని చేశాడా లేదా అది బాల్యపు చేష్టేనా? అన్నది. చివరికి ఒక ప్రతిపాదన ముందుకు వచ్చింది. బాలుని సమక్షంలో బంగారం, నిప్పు కణిక రెండూ ప్రక్కప్రక్కన పెట్టాలి. అలాగే రెండూ తెచ్చి బాలుని ముందు పెట్టారు. హజ్రత్ మూసా (అ) నిప్పు కణిక తీసుకుని నోట్లో పెట్టుకున్నారు. ఆ విధంగా ఆయన ప్రాణాలయితే దక్కాయికాని నోటిలో శాశ్వతంగా నత్తి తిష్ఠవేసుకుంది.

ఇదే గాథ ఇస్రాయీలీయుల ఉల్లేఖనాల నుండి వచ్చి, మారిపోయి మన వ్యాఖ్యానాల్లోనూ చోటు చేసుకుంది. కాని బుద్ధి దీన్ని అంగీకరించడానికి నిరాకరిస్తోంది. బాలుడు నిప్పుపై చెయ్యివేసినా, దాన్ని పట్టుకుని నోట్లో పెట్టుకోగలగడం ఏ విధంగానూ సాధ్యమయ్యే విషయం కాదు. పిల్లవాడు నిప్పు సెగ తగలగానే చేయి లాక్కుంటాడు, నోట్లో పెట్టుకోవడం ఎలా సాధ్యమవుతుంది? ఖుర్ఆన్‌లోని పదాల ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటంటే, హజ్రత్ మూసా (అ) తనలో ప్రసంగ పటిమ లేదని అనుకున్నారు. దైవదౌత్య కార్యంలో ఉపన్యాసమిచ్చే అవసరం ఏర్పడితే (అప్పటి వరకు ఆయనకు అలాంటి సందర్భం ఎదురవలేదు) తన నైజంలోగల జంకు అడ్డు వస్తుందని ఆయనకు సంశయం కలిగింది. అందువల్ల ఆయన, దేవా నా నోటికి గల ముడిని విప్పివెయ్యి, తద్వారా నేను జనులకు నా మాటను బోధపరచగలుగుతాను అని దుఆ చేశారు. దీన్నే ఒకసారి ఫిర్‌ఔన్ ఎత్తి పొడిచాడు, "ఈ వ్యక్తి తన మాటను కూడా పూర్తిగా వ్యక్తం చేయలేడే" అని (అజ్‌జుఖ్‌రుఫ్ : 52). ఈ బలహీనత కారణంగానే హజ్రత్ మూసా (అ) తన అన్న హజ్రత్ హారూన్‌ని సహాయకునిగా కావాలని అర్థించారు. కసస్ సూరాలో ఆయన పలికిన ఈ మాట ఉటంకించబడింది. "నా సోదరుడు హారూన్ నా కన్నా అధికంగా మాటకారి. అతన్ని నాకు తోడుగా సహాయకునిగా చేసి పంపు." ముమ్ముందు హజ్రత్ మూసా (అ) లోని ఈ బలహీనత దూరమయి పోయిందని, ఆయన బాగా అనర్గళంగా ప్రసంగించే వారని తెలుస్తోంది. కాగా ఖుర్ఆన్‌లోనూ, బైబిల్‌లోనూ ఉటంకించబడిన తరువాతి దశలోని ప్రసంగాలు భావసరళత దృష్ట్యా, మాట చతురత దృష్ట్యా పరిపక్వత, పరిణతికి సాక్ష్యం పలుకుతున్నాయి.

ఒక నత్తిగల వ్యక్తిని లేదా తొట్రుపాటుగల వ్యక్తిని అల్లాహ్ తన సందేశహరునిగా నియమించడం బుద్ధికందని విషయం. దైవ సందేశహరులు సదా రూపంలోనూ, ఆకారంలోనూ, వ్యక్తిత్వంలోనూ, శక్తిసామర్థ్యాల్లోనూ ఉత్తమమయిన వారయి ఉంటారు. వారి అంతర్ బాహ్యాలు ప్రతి కోణం మనస్సుల్ని, చూపుల్ని దోచుకునేదిగా ఉంటుంది. ఏ ప్రవక్త కూడా జనంలో అపహాస్యానికి గురయ్యేలా, అసహ్యించబడేలా, లోపంగలవాడుగా పంపబడలేదు, అలా పంపడం జరగదు కూడా.

16. బైబిల్ ఉల్లేఖనం ప్రకారం, హజ్రత్ హారూన్, హజ్రత్ మూసా కన్నా మూడేళ్ళు పెద్ద. (నిర్గమ:7:7)

قَالَ قَدْ اُوْتِيْتَ سُؤْلَكَ يٰمُوْسٰى ﴿٣٦﴾ وَلَقَدْ مَنَنَّا عَلَيْكَ مَرَّةً اُخْرٰٓى ﴿٣٧﴾ اِذْ اَوْحَيْنَآ اِلٰٓى اُمِّكَ
مَا يُوْحٰٓى ﴿٣٨﴾ اَنِ اقْذِفِيْهِ فِى التَّابُوْتِ فَاقْذِفِيْهِ فِى الْيَمِّ فَلْيُلْقِهِ الْيَمُّ بِالسَّاحِلِ يَاْخُذْهُ
عَدُوٌّ لِّىْ وَعَدُوٌّ لَّهٗ ؕ وَاَلْقَيْتُ عَلَيْكَ مَحَبَّةً مِّنِّىْ ۚ وَلِتُصْنَعَ عَلٰى عَيْنِىْ ﴿٣٩﴾ اِذْ تَمْشِىْٓ اُخْتُكَ
فَتَقُوْلُ هَلْ اَدُلُّكُمْ عَلٰى مَنْ يَّكْفُلُهٗ ؕ فَرَجَعْنٰكَ اِلٰٓى اُمِّكَ كَىْ تَقَرَّ عَيْنُهَا وَلَا تَحْزَنَ ؕ
وَقَتَلْتَ نَفْسًا فَنَجَّيْنٰكَ مِنَ الْغَمِّ وَفَتَنّٰكَ فُتُوْنًا ۚ فَلَبِثْتَ سِنِيْنَ فِىْٓ اَهْلِ مَدْيَنَ ۙ ثُمَّ
جِئْتَ عَلٰى قَدَرٍ يّٰمُوْسٰى ﴿٤٠﴾ وَاصْطَنَعْتُكَ لِنَفْسِىْ ﴿٤١﴾ اِذْهَبْ اَنْتَ وَاَخُوْكَ بِاٰيٰتِىْ وَلَا تَنِيَا
فِىْ ذِكْرِىْ ﴿٤٢﴾ اِذْهَبَآ اِلٰى فِرْعَوْنَ اِنَّهٗ طَغٰى ﴿٤٣﴾ فَقُوْلَا لَهٗ قَوْلًا لَّيِّنًا لَّعَلَّهٗ يَتَذَكَّرُ اَوْ يَخْشٰى ﴿٤٤﴾

36 - 44 సెలవిచ్చాడు, "నీవు కోరినది నీకు ఇచ్చివేయడం జరిగింది, మూసా; మరొకసారి మేము నీకు మేలు చేశాము.[17] గుర్తు చేసుకో ఆ సమయాన్ని, అప్పుడు మేము నీ తల్లికి సంకేతం ఇచ్చాము, అది వహీ ద్వారానే చేయబడే సంకేతం : ఈ పిల్లవానిని పెట్టెలో పెట్టి, పెట్టెని నదిలో వదలిపెట్టు; నది దీనిని ఒడ్డున పడవేస్తుంది, దాన్ని నా శత్రువూ, ఈ బాలుని శత్రువూ ఎత్తుకుపోతాడు అని చెప్పాము. నేను నా వంతుగా నీపై ప్రేమను ఆవహింపజేశాను, నీవు నా పర్యవేక్షణలో పెంచబడేలా ఏర్పాటు చేశాను. జ్ఞాపకం చేసుకో, అప్పుడు నీ సోదరి నడుస్తూ ఉండింది, తరువాత వెళ్ళి చెబుతుంది, నేను చెప్పనా, ఈ పిల్లవానిని ఉత్తమంగా పెంచగలిగే వ్యక్తిని గురించి? అని. ఆ విధంగా మేము నిన్ను తిరిగి నీ తల్లి చెంతకే చేర్చాము, ఆమె కంటి చలువ కోసమని, ఆమెకు బాధా కలగరాదని. (ఇది కూడా గుర్తు చేసుకో) నీవు ఒక వ్యక్తిని హత్య చేశావు, మేము నిన్ను ఆ ఉచ్చులో నుంచి బయటపడజేశాము. నిన్ను అనేక విధాలా పరీక్షించాము; మరేమో నీవు మద్యన్ ప్రజలలో ఎన్నో ఏళ్ళు గడిపావు. మళ్ళీ ఇప్పుడు సరయిన సమయానికే నీవు వచ్చేశావు, మూసా; నేను నిన్ను నా కార్యానికి సన్నద్ధం చేసుకున్నాను. వెళ్ళాలి, నీవూ నీ సోదరుడు నా సూచనలతో పాటు, అయితే చూడు, నా సంస్మరణ పట్ల మటుకు లోటు రానివ్వరాదు; వెళ్ళండి, మీరిద్దరూ ఫిర్‌ఔన్ వద్దకు, అతడు మరీ ధిక్కారి అయిపోయాడు; అతనితో మృదువుగా మాట్లాడాలి, బహుశా అతను సద్బోధను స్వీకరిస్తాడేమో, లేదా భయపడతాడేమో."[18]

17. దీని తరువాత అల్లాహ్, హజ్రత్ మూసాకు, ఆయన పుట్టినప్పటి నుండి ఆ సమయం వరకు తాను చేసిన మహోపకారాలను గుర్తుచేస్తాడు. ఈ సంఘటనల వివరాలు కసస్ సూరాలో పేర్కొనబడ్డాయి. ఇక్కడ కేవలం సంకేతప్రాయంగా తెలుపడం జరిగింది. దీని ఉద్దేశం, 'నీవు ఈ పని కోసమే పుట్టించబడ్డావు, ఈ పని కోసమే నేటి వరకు ప్రత్యేకంగా అధికారిక పర్యవేక్షణలో నీ పెంపకం జరిగింది; ఈ పని మీదనే ఇప్పుడు నిన్ను నియమించడం జరుగుతోంది' అని హజ్రత్ మూసాకు చేతన కలిగించడం.

قَالَا رَبَّنَآ اِنَّنَا نَخَافُ اَنْ يَّفْرُطَ عَلَيْنَآ اَوْ اَنْ يَّطْغٰى ﴿٤٥﴾ قَالَ لَا تَخَافَآ
اِنَّنِيْ مَعَكُمَآ اَسْمَعُ وَاَرٰى ﴿٤٦﴾ فَاْتِيٰهُ فَقُوْلَآ اِنَّا رَسُوْلَا رَبِّكَ فَاَرْسِلْ مَعَنَا
بَنِيْٓ اِسْرَآءِيْلَ ۙ وَلَا تُعَذِّبْهُمْ ۭ قَدْ جِئْنٰكَ بِاٰيَةٍ مِّنْ رَّبِّكَ ۭ وَالسَّلٰمُ عَلٰي مَنِ
اتَّبَعَ الْهُدٰى ﴿٤٧﴾ اِنَّا قَدْ اُوْحِيَ اِلَيْنَآ اَنَّ الْعَذَابَ عَلٰي مَنْ كَذَّبَ وَتَوَلّٰى ﴿٤٨﴾

45 ఇద్దరూ [18అ] విన్నవించుకున్నారు, "ప్రభూ, అతడు మాపైన దౌర్జన్యానికి ఒడిగడతాడేమోనని, మాపైకి విరుచుకుపడతాడేమోనని మాకు భయంగా ఉంది."

46 – 48 సెలవిచ్చాడు, "భయపడకండి, నేను మీతోపాటే ఉన్నాను, అంతా వింటూ ఉన్నాను, చూస్తూ ఉన్నాను. వెళ్ళండి అతని వద్దకు, వెళ్ళి చెప్పండి, మేము నీ ప్రభువు పంపగా వచ్చిన సందేశహరులము; బనీ ఇస్రాయీల్‌ని మాతోపాటు వెళ్ళడానికి వదలిపెట్టు, వారిని వేధించకు. మేము నీ వద్దకు నీ ప్రభువు సూచనను తీసుకువచ్చాము, సన్మార్గాన్ని అనుసరించేవానికి శ్రేయోశాంతులు కలుగుతాయి. మాకు వహీ ద్వారా తెలుపడం జరిగింది, తిరస్కరించి విముఖుడయిన వానికి యాతన తప్పదు"[19] అని.

18. మనిషి దారికివచ్చే విధానాలు రెండే. అతడు అవగాహన, బోధనల ద్వారా సంతృప్తి చెంది సరయిన మార్గాన్ని అవలంబిస్తాడు, లేదా దుష్పరిణామానికి భయపడి తన్నుతాను చక్కదిద్దుకుంటాడు.

18అ. ఇది హజ్రత్ మూసా (అ) ఈజిప్ట్ చేరిన తరువాతి విషయమని, అప్పుడు హజ్రత్ హారూన్ క్రియాత్మకంగా ఆయనకు తోడుగా ఉన్నారని ద్యోతకమవుతోంది. ఆ సమయంలో ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళేముందు వారిద్దరూ పరమ ప్రభువు అల్లాహ్ సన్నిధిలో ఈ విన్నపాన్ని సమర్పించి ఉంటారు.

19. ఈ సంఘటనను బైబిల్‌లోనూ, తల్మూద్‌లోనూ వివరించిన విధానాన్ని ఒకసారి పరిశీలించండి. దాన్నిబట్టి దివ్యఖుర్ఆన్ దైవప్రవక్తల ప్రస్తావన ఎంత హుందాగా చేస్తుందో, బనీ ఇస్రాయీల్ కథనాలలో వారి చిత్రపటం ఎలా ప్రదర్శించబడిందో బోధపడుతుంది. బైబిల్ ప్రకారం, మొదటిసారి దైవం మూసాను సంబోధించి, 'రమ్ము, నిన్ను ఫరో యొద్దకు పంపెదను, ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకునిపోవలెను' అని అన్నప్పుడు సమాధానంగా హజ్రత్ మూసా (అ), 'నేను ఫరో యొద్దకు వెళ్ళుటకును, ఇశ్రాయేయులను ఐగుప్తులో నుండి తోడుకొనిపోవుటకును ఎంతటివాడను' అని సమాధాన మిచ్చారు. తరువాత దైవం మూసాకు ఎంతో నచ్చ జెప్పాడు. ఆయనకు ఓదార్పునిచ్చాడు, మహత్మ్యాలు ప్రసాదించాడు, కాని హజ్రత్ మూసా తిరిగి చెప్పింది కూడా ఇదే, 'అయ్యో ప్రభువా, నీవు పంపతలంచిన వానినే పంపుము' (నిర్గమ : 3,4). తల్మూద్ ఉల్లేఖనం దీన్నీ మించిపోయి రెండడుగులు ముందుకువేసింది. దాని ప్రకారం ఈ విషయంలో అల్లాహ్‌కు, హజ్రత్ మూసాకు మధ్య ఏడు రోజులపాటు అవునూ, కాదూ అంటు గింజులాట జరిగింది. దైవమేమో, నీవు ప్రవక్తవు కావాలని అంటూ ఉండగా మూసా (అ) ఏమో నా నోరే తెరచుకోక పోతే నేను ప్రవక్తనెలా అవుతానని వాదించారు. చివరికి అల్లాహ్, ఇది నా సంతోషం, నీవే ప్రవక్తవు కావాలి అని అంటాడు. దాని మీద హజ్రత్ మూసా ఇలా అంటారు, 'లూత్‌ను రక్షించడానికి నీవు దైవదూతల్ని పంపావు, సారా ఇంటి నుండి హాజిరా బయలుదేరినప్పుడు ఆమె వెంట అయిదుగురు దైవదూతల్ని పంపావు, ఇప్పుడేమో నీ ప్రత్యేక బిడ్డల్ని (బనీ ఇస్రాయీల్‌ని) ఈజిప్ట్ నుండి విడుదల

قَالَ فَمَنْ رَّبُّكُمَا يٰمُوْسٰى ﴿٤٩﴾ قَالَ رَبُّنَا الَّذِيْٓ اَعْطٰى كُلَّ شَيْءٍ خَلْقَهٗ ثُمَّ هَدٰى ﴿٥٠﴾

49 ఫిర్‌ఔన్ అన్నాడు[20], "సరే, మరయితే మీ ఇరువురి ప్రభువు ఎవరు, మూసా?"[21]

50 మూసా సమాధానమిచ్చాడు, "మా ప్రభువు,[22] ప్రతిదానికీ దాని ఆకారాన్నీ ప్రసాదించినవాడు, ఆపైన దానికి దారీ చూపినవాడు."[23]

చేయించడానికి నన్ను పంపుతున్నావా?' అని వాదిస్తారు. దాని మీదట అల్లాహ్ ఆగ్రహించి దైవదౌత్యం కార్యంలో ఆయనతోపాటు హారూన్‌ని కూడా చేర్చాడు. మూసా సంతానాన్ని కాదని యాజకుల హోదాను హారూన్ సంతానానికి ఇచ్చివేశాడు – ఇవీ ఆ గ్రంథాల కథనాలు– ఇటువంటి గ్రంథాల నుండే ఈ గాథలు ఖుర్ఆన్‌లోకి కాపీ చేయబడ్డాయని, జనులు సిగ్గు విడిచి మాట్లాడు తుంటారు.

20. హజ్రత్ మూసా (అ) ఏ విధంగా ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళారో, ఏ విధంగా తన సందేశాన్ని వినిపించారో, వివరాలన్నీ ఆరాఫ్ సూరాలో 13వ రుకూలో వచ్చాయి. ముమ్ముందు, షుఅరా 2, 3వ రుకూలలో, కసస్ 4వ రుకూలోను, నాజిఆత్, మొదటి రుకూలోనూ రానున్నాయి.

ఫిర్‌ఔన్‌కు సంబంధించిన అవసరమయిన విషయాల కొరకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం 3వ సంపుటం– అల్ ఆరాఫ్ : పాదసూచిక 85.

21. ఇద్దరు సోదరుల్లో అసలు సందేశదాత మూసా (అ) అయినందున ఫిర్‌ఔన్ ఆయన్నే సంబోధించాడు. ఆయన్ని సంబోధించడంలో మరో ఉద్దేశమూ ఉండవచ్చు. హజ్రత్ హారూన్ భావప్రకటనలో సరళత, భావగర్భతను రంగ ప్రవేశం చేసే అవకాశం ఇవ్వరాదని, ప్రసంగం విషయం లో హజ్రత్ మూసా (అ) బలహీనత ద్వారా ప్రయోజనం పొందాలని అతడు అనుకున్నాడేమో, ఈ బలహీనతకు సంబంధించిన ప్రస్తావన లోగడ వచ్చిందే.

ఫిర్‌ఔన్ ప్రశ్నకు ఉద్దేశం ఏమిటంటే, మీరిద్దరు ఎవరి నయ్యా ప్రభువుగా భావిస్తున్నారు, ఈజిప్ట్‌కు, ఈజిప్ట్‌వాసులకు ప్రభువునయితే నేనే కదా. నాజిఆత్ సూరాలో అతని ఈ మాటను, اَنَا رَبُّكُمُ الْاَعْلٰى **"ఈజిప్ట్‌వాసులారా, మీ సర్వోన్నత ప్రభువును నేనే"** అన్నది ఉటంకించబడింది. జుఖ్‌రుఫ్ సూరాలో అతను నిండు సభనుద్దేశించి, "నా జాతి ప్రజలారా, ఈజిప్ట్ రాజ్యాధికారం నాది కాదా? ఈ నదులు నా క్రింద ప్రవహించటం లేదా" (51). కసస్ సూరాలో తన సభికుల సమక్షంలో ఇలా గర్జిస్తాడు, "జాతి నాయకులారా, నేను తప్ప మీకు మరెవరయినా ఆరాధ్యుడున్నట్లు నాకు తెలియదు, హారూన్, ఇటుకలు కాల్చి ఒక ఎత్తయిన భవనం నా కోసం కట్టించు, కాస్త పైకెక్కి చూస్తాను, ఈ మూసా ఎవరిని తన ఆరాధ్యునిగా అనుకుంటున్నాడో" (38). షుఅరా సూరాలో అతను హజ్రత్ మూసాను మందలించి అంటాడు, "నన్ను తప్ప మరెవరి నయినా నీవు ఆరాధ్యునిగా చేసుకుంటే, గుర్తుంచుకో నిన్ను జైలులోకి తోపిస్తాను" (29).

ఫిర్‌ఔన్ తన జాతికి గల ఒకే ఒక్క ఆరాధ్యుడని దీని అర్థం కాదు, అక్కడ అతన్ని తప్ప మరెవరినీ ఆరాధించే వారు కాదన్నది కూడా దీని భావం కాదు. స్వయాన ఫిర్‌ఔన్ తాను సూర్యదేవత (రఅ, లేదా రాఅ)కు అవతారం అన్న ఆధారంగానే రాజ్యాధికారపు హక్కు తనకు గలదని దావా చేసేవాడు. ఇంకా ఆ జాతి పాటించే మతంలో అనేక దేవీదేవతల ఆరాధన జరిగేదన్న విషయం కూడా ఈజిప్ట్ చరిత్ర ద్వారా రుజువవుతోంది. అందువల్ల ఫిర్‌ఔన్ చేసే దావా తాను 'ఏకైక ఆరాధనా కేంద్రం'ని అన్నది కాదు. అతడు ఆచరణాత్మకంగా ఈజిప్ట్‌కూ, సైద్ధాంతికంగా మొత్తం మానవాళికీ రాజకీయ ప్రభుసత్తా, దైవత్వాలు తనకే గలవని ప్రకటించేవాడు. తనపైన మరో పరిపాలనాధికారం ఉండటం, ఆ పాలకుని ప్రతినిధి వచ్చి తనకు ఆదేశమివ్వడం, ఆ ఆదేశపాలన చేయాలని తన్నుకోరడం అనే వాటిని అంగీకరించడానికి అతడు సిద్ధంగా లేడు. కొందరు, అతడు ప్రకటించే ప్రగల్భాలను

బట్టి అతడు దేవుని ఉనికిని నిరాకరించేవాడని, స్వయంగా తానే దేవుడని వాదించేవాడని అపార్థానికి లోనయ్యారు. కాని అతడు ఊర్ధ్వ లోకాల్లో మరో అస్తిత్వపు పరిపాలన కొనసాగుతోందని నమ్మేవాడన్న విషయం ఖుర్ఆన్ వల్ల రుజువవుతుంది. అల్ మూ'మిన్: 28-34; జుఖ్‌రుఫ్: 53ని శ్రద్ధగా గమనించండి. అతడు దైవం, దైవదూతల అస్తిత్వం గురించి నిరాకరించలేదని ఈ ఆయత్‌లు సాక్ష్యం పలుకుతున్నాయి. అతను నిరాకరించే విషయం ఒకటే, తన రాజకీయ దైవత్వంలో అల్లాహ్ జోక్యం ఉందనడాన్ని, ఎవరో అల్లాహ్ సందేశహరుడు వచ్చి తనపైన ఆదేశాలు జారీ చేయడాన్ని మాత్రమే అతను అంగీకరించలేదు. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం 6వ సంపుటం - అల్ కసస్ : పాదసూచిక 53)

22. అంటే, మేము ప్రతి భావంలోనూ కేవలం ఆయన్నే ప్రభువుగా భావిస్తాము. పరిపోషకుడు, స్వామి, యజమాని, పాలకుడు, సర్వం మా దృష్టిలో ఆయనే. ఏ భావంలోనూ ఆయన తప్ప మరో వేరే ప్రభువు మాకు సమ్మతం కాదు.

23. అంటే, ప్రపంచంలోని ప్రతి వస్తువు ఏ విధంగా రూపొంది ఉన్నా ఆయన నిర్మించడం వల్లనే తయారయింది. ప్రతి వస్తువుకు లభించిన నిర్మాణం, ఆకారం, రూపం, శక్తిసామర్థ్యం, గుణం, లక్షణం అన్నీ ఆయన ప్రసాదించినందువల్లే ప్రాప్తమయ్యాయి. 'చెయ్యి' ప్రపంచంలో చేస్తున్న పనులకు కావలసిన నిర్మాణం దానికి ఇచ్చాడు, కాలికి కావలసిన అత్యంత అనుకూలమయిన ఆకారాన్ని ప్రసాదించాడు, మానవులు, పశువులు, చెట్లు, కొండలు, గాలి, నీరు, వెలుగు ప్రతిదానికి, అది విశ్వంలో తన వంతు పనిని సరిగ్గా నిర్వర్తించడానికి అవసరమయిన ప్రత్యేక ఆకారాన్ని, రూపాన్ని అనుగ్రహించాడు.

ప్రతిదానికి దాని ప్రత్యేక నిర్మాణాన్ని కల్పించి ఇట్టే వదలి పెట్టలేదాయన. ఆయనే ఆ తరువాత వీటన్నింటికీ మార్గదర్శకత్వం వహిస్తూ ఉంటాడు కూడా. ప్రపంచంలోని ఏ వస్తువునూ, దాని నిర్మాణానికనుగుణంగా పనిచేయడానికీ, దాని సృష్టి ఉద్దేశాన్ని నెరవేర్చడానికి అవసరమయిన పద్ధతిని ఆయన నేర్పకుండా వదలిపెట్టలేదు. చెవులకు వినడం, కళ్ళకు చూడటం, ఆయన నేర్పిన విద్యలే. చేపకు ఈదడం, పిట్టకు ఎగరడం ఆయన బోధన వల్లనే అబ్బాయి. చెట్లకు పూలూ పండ్లు పండించే, భూమికి హరితను పుట్టించే మార్గం ఆయనే చూపాడు. ఒక్క మాటలో ఆయన, విశ్వమంతటికీ, అందులోని వస్తువులన్నింటికీ సృష్టికర్త మటుకే కాదు, మార్గదర్శి, శిక్షకుడు కూడా.

ఈ అద్భుత, అనుపమ, సమగ్ర, సంక్షిప్త వాక్యంలో హజ్రత్ మూసా (అ) తన ప్రభువు ఎవరో అన్న విషయం మాత్రమే తెలుపలేదు, ఆయన ప్రభువు ఎందుకయ్యాడో, ఆయన్ని తప్ప మరెవ్వరినీ ప్రభువని ఎందుకు నమ్మడం తగదో కూడా చెప్పారు. దావాతోపాటు దానికి ఆధారం సయితం ఈ చిన్న వాక్యంలో వచ్చేసింది. ఫిర్‌ఔన్, అతని పాలితుల్లోని ప్రతి వ్యక్తీ తన ప్రత్యేక ఉనికికి అల్లాహ్‌కే రుణపడి ఉన్నారు; వారిలో ఏ ఒక్కరు ఒక్క క్షణం మనగలగాలన్నా అతని గుండె, ఊపిరితిత్తులు, జీర్ణకోశం, కాలేయం ప్రతిదీ అల్లాహ్ సూచన ప్రకారం పని చేసినంత వరకే సాధ్యమవుతుంది. అలాంటప్పుడు ఫిర్‌ఔన్, తాను జనులకు ప్రభువు అని దావా చేయడమయినా, జనులు వాస్తవంగానే అతన్ని తమ ప్రభువుగా నమ్మడమయినా తెలివితక్కువ విషయం, హాస్యాస్పదమయిన మాట, అంతే తప్ప మరేమీ కాదన్నది తెలుస్తూనే ఉంది.

పైగా ఈ చిన్న వాక్యంలోనే హజ్రత్ మూసా (అ) సంకేత ప్రాయంగా దైవదౌత్యానికి ఆధారమూ చూపారు. దాన్ని నమ్మడానికే ఫిర్‌ఔన్ నిరాకరించాడు. ఆయన ప్రతిపాదించిన ఆధారంలో ఉన్న సూచన ఏమిటంటే; దేవుడు సమస్త సృష్టికి మార్గం చూపుతున్నాడు, ప్రతి వస్తువుకు దాని స్థితి, అవసరాలకు తగినట్టుగా మార్గనిర్దేశన అందజేస్తున్నాడు; ఈ విశ్వజనీన మార్గదర్శకత్వపు బాధ్యత వల్ల, మానవుని సచేతన జీవితానికి సయితం తప్పనిసరిగా మార్గదర్శకత్వం అవసరమన్న నిజం విదితమవుతోంది; చేపకు, కోడికీ ఇచ్చే మార్గదర్శకత్వం, మానవుని సచేతన జీవితానికి సముచితమయిన మార్గదర్శకత్వం కాజాలదు; మానవులకు సముచితమయిన మార్గదర్శకత్వం చూపడానికి సచేతనుడయిన మానవుడే అవసరం;

قَالَ فَمَا بَالُ الْقُرُوْنِ الْاُوْلٰى ﴿٥١﴾ قَالَ عِلْمُهَا عِنْدَ رَبِّيْ فِيْ كِتٰبٍ ۚ لَا يَضِلُّ رَبِّيْ وَلَا يَنْسَى ﴿٥٢﴾ الَّذِيْ
جَعَلَ لَكُمُ الْاَرْضَ مَهْدًا وَّسَلَكَ لَكُمْ فِيْهَا سُبُلًا وَّاَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ۭ فَاَخْرَجْنَا بِهٖٓ
اَزْوَاجًا مِّنْ نَّبَاتٍ شَتّٰى ﴿٥٣﴾ كُلُوْا وَارْعَوْا اَنْعَامَكُمْ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِي
النُّهٰى ﴿٥٤﴾ مِنْهَا خَلَقْنٰكُمْ وَفِيْهَا نُعِيْدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً اُخْرٰى ﴿٥٥﴾ ع ٢ ١١

51 ఫిర్‌ఔన్ అన్నాడు, "మరి మునుపు గతించిన తరాల గతి ఏమయిందో?"[24]

52 – 55 మూసా బదులిచ్చాడు, "ఆ విషయజ్ఞానం నా ప్రభువు వద్ద ఒక గ్రంథంలో భద్రంగా ఉంది. నా ప్రభువు పొరబడడూ, మరచీపోడు."[25]–ఆ ప్రభువే,[26] మీ కోసం నేలను పరపుగా పరిచాడు, అందులో మీరు నడవటానికి త్రోవలు ఏర్పరిచాడు, పైన ఆకాశం నుంచి నీటిని కురిపించాడు, తద్వారా రకరకాల ఉత్పత్తులు పండించాడు; మీరూ తినండి, మీ పశువులకూ మేపండి. నిస్సందేహంగా ఇందులో ఎన్నో సూచనలున్నాయి బుద్ధిమంతులకు.[27] (ع 2) ఈ భూమిలో నుంచే మేము మిమ్మల్ని సృజించాము, ఇందులోకే మేము మిమ్మల్ని తిరిగి తీసుకువెడతాము, ఇందులో నుంచే మేము మిమ్మల్ని మరోసారి వెలికితీస్తాము.[28]

మానవులకు దారి చూపేందుకు మానవుడే నియుక్తు డవ్వాలి; అతడే వారి బుద్ధీవివేచనలను జాగృతం చేసి వారికి సన్మార్గాన్ని చూపగలడు.

24. అంటే, ప్రతి వస్తువుకూ దాని ఆకారాన్ని ఇచ్చినవాడు, జీవితంలో పని చేసే మార్గాన్నీ చూపినవాడు తప్ప మరొక డెవడూ ప్రభువు కాడన్న మాటే నిజమయితే, మన తాతముత్తాతలు, శతాబ్దుల తరబడి తరతరాలుగా ఇతర ప్రభువుల దాస్యం చేస్తూ వచ్చారే, నీ దృష్టిలో వారి స్థాన మేది? వారంతా దారితప్పిన వారేనా? వారంతా దైవశిక్షకు పాత్రులయినవారేనా? వాళ్ళందరికీ బుద్ధిలేకపోయిందా? హజ్రత్ మూసా (అ) సమర్పించిన ఆధారానికి ఇదీ ఫిర్‌ఔన్ వద్ద ఉన్న సమాధానం. ఈ సమాధానం అతడు అజ్ఞానం మూలంగానయినా ఇచ్చి ఉంటాడు, లేదా దుష్టబుద్ధితో నయినా ఇచ్చి ఉంటాడు. ఇందులో ఈ రెండూ కలిసి ఉండటమూ సాధ్యమే. అంటే, ఈ మతం ప్రకారం తమ పూర్వీకులందరూ మార్గభ్రష్టులవడం తప్పనిసరి అవుతుంది గనక అతడు స్వయంగానూ చీదరించుకుని ఉంటాడు. దానితోపాటు సభికుల్లోనూ, ఈజిప్ట్ వాసుల్లోనూ హజ్రత్ మూసా సందేశానికి వ్యతిరేకంగా దురభిమానాన్ని రెచ్చ గొట్టడమూ అతని ఉద్దేశమయి ఉంటుంది. సత్యవాదుల ప్రచారానికి విరుద్ధంగా ఈ ఆయుధాన్ని వినియోగించడం సదా జరుగుతూ వచ్చింది. మూఢప్రజల్ని రెచ్చగొట్టడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఖుర్ఆన్ లోని ఈ ఆయత్‌లు అవతరిస్తున్న కాలంలో, మక్కాలో ప్రవక్త మహనీయులు (స) అందజేసే సందేశాన్ని కించ పరచడానికి అన్నింటికంటే అధికంగా ఈ ఆయుధాన్నే వినియోగిస్తున్నారు విరోధులు. అందువల్ల హజ్రత్ మూసా (అ)కు ప్రతిగా ఫిర్‌ఔన్ అనుసరించిన ఈ వంచనా శిల్పాన్ని ప్రస్తావించడం ఇక్కడ మరీ సందర్భోచితం.

25. ఇది హజ్రత్ మూసా (అ) అప్పుడు ఇచ్చిన చాలా వివేకవంతమయిన సమాధానం. దీని ద్వారా ప్రచార విజ్ఞతకు సంబంధించిన అత్యుత్తమ పాఠం ఒకటి గ్రహిం చవచ్చు. ఫిర్‌ఔన్ ఉద్దేశం, పైన పేర్కొన్నట్లు, శ్రోతలలోనూ, వారి ద్వారా జాతి మొత్తంలోనూ దురభిమానపు జ్వాలలు రగిలించడం. హజ్రత్ మూసా (అ), 'నిజమే, వారంతా మూర్ఖులే, అందరికందరూ నరకాగ్నికి సమిధలు అవు తారు' అని ఒకవేళ పలికి ఉంటే, ఇది సత్య సాక్ష్యానికి అత్యుత్తమ నమూనా అయ్యేది; కాని ఈ సమాధానం

وَلَقَدْ اَرَيْنٰهُ اٰيٰتِنَا كُلَّهَا فَكَذَّبَ وَاَبٰى ﴿۵۶﴾ قَالَ اَجِئْتَنَا لِتُخْرِجَنَا مِنْ اَرْضِنَا بِسِحْرِكَ
يٰمُوْسٰى ﴿۵۷﴾ فَلَنَاْتِيَنَّكَ بِسِحْرٍ مِّثْلِهٖ فَاجْعَلْ بَيْنَنَا وَبَيْنَكَ مَوْعِدًا لَّا نُخْلِفُهٗ نَحْنُ
وَلَاۤ اَنْتَ مَكَانًا سُوًى ﴿۵۸﴾ قَالَ مَوْعِدُكُمْ يَوْمُ الزِّيْنَةِ وَاَنْ يُّحْشَرَ النَّاسُ ضُحًى ﴿۵۹﴾

56 - 58 మేము ఫిర్‌ఔన్‌కు మా సూచనలను అన్నింటినీ చూపించాము,[29] కాని అతను వాటిని అబద్ధీకరిస్తూపోయాడు, నమ్మనిరాకరించాడు. ఇలా చెప్పాడు, "మూసా, నీవు మా వద్దకు ఎందుకు వచ్చావు, నీ మంత్రబలంతో మమ్మల్ని మా దేశం నుండి బయటికి తరిమివెయ్యాలని వచ్చావా?[30] సరే, మేము కూడా నీకు పోటీగా అలాంటి మంత్రజాలాన్నే తీసుకువస్తాము. నీవే నిర్ణయించుకో ఎప్పుడు, ఎక్కడ పోటీ పెట్టాలో. మేమూ ఈ ఒప్పందం నుండి విముఖులంకాము, నీవూ విముఖుడివయి వెనుతిరగరాదు. బహిరంగ మైదానంలో ముందుకు వచ్చేసెయ్యి."

59 మూసా చెప్పాడు, "పండుగ రోజును నిర్ణయించుకుందాము, పొద్దెక్కినప్పుడు జనం ప్రోగవ్వాలి."[31]

హజ్రత్ మూసాకు ఉపయోగ పడకపోగా దానికి బదులు ఫిర్‌ఔన్ ఉద్దేశ్యానికి అధికంగా ఉపయోగపడేది. అందువల్ల మహనీయ మూసా(అ) ఎంతో విజ్ఞతతో జవాబిచ్చారు. అదీ దాని స్థానాన సత్యమయినదే; దానికి తోడు అది ఫిర్‌ఔన్ నోటిలోని విష దంతాలనూ విరగ్గొట్టింది. ఆయన ఇలా చెప్పారు: వారు ఎలాంటివారయినా తమ పని ముగించుకుని దైవసన్నిధిలోకి చేరారు. నా వద్ద వారి ఆచరణలను, వారి సంకల్పాలనూ తెలుసుకునే ఏ మార్గమూ లేదు, వారిని గురించి ఏ మాటా ఖచ్చితంగా చెప్పలేను. వారి చిట్టా అంతా అల్లాహ్ వద్ద భద్రంగా ఉంది. వారు చేసిన ఒక్కొక్క కదలిక, దాని మూలాంకురాలు సయితం దైవమెరుగు. దేవుని దృష్టి నుండి ఏదీ తప్పించుకుని లేదు, ఆయన జ్ఞాపకశక్తిలో నుండి కూడా ఏదీ సమసిపోలేదు. వారి ఎడల ఆయన ఏ విధంగా వ్యవహరించనున్నాడో ఆయనకే తెలుసు. వారి స్థితి ఏమిటో, వారి అంతిమ పరిణామం ఎలా అవుతుందో అన్న బెంగ నాకూ మీకూ అక్కర లేదు. మన స్థితి ఏమిటీ, మనం ఎలాంటి పరిణామ ఫలాన్ని ఎదుర్కోబోతున్నాము అన్న చింత, విచారం మనకు ఉండాలి.

26. వచన శైలినిబట్టి, హజ్రత్ మూసా ఇచ్చిన సమాధానం 'మరచీపోడు' అన్న మాటతో ముగిసిందనిపిస్తోంది. ఇక్కడి నుండి పేరాగ్రాఫ్ చివరి వరకు ఉన్న పూర్తి పాఠం అల్లాహ్ తరఫున వివరణగా, సత్యసంస్మరణగా సెలవీయబడిందని అనిపిస్తోంది. ఖుర్ఆన్‌లో ఇలాంటి ఉదాహరణలు అనేకమున్నాయి. ఏదయినా కడచిన లేదా జరగబోయే సంఘటనను పేర్కొనేటప్పుడు ఒక వ్యక్తి చెప్పిన మాటను ఉటంకించినప్పుడు, దానికి వెనువెంటనే కొన్ని వాక్యాలు, అదనంగా హితోపదేశం, విశదీకరణ, వ్యాఖ్యానం, వివరణ, తాత్పర్య రూపంలో సెలవియ్యడం జరుగుతుంది. కేవలం వచన శైలినిబట్టి మాత్రమే బోధపడుతుంది, ఇది పూర్వం ప్రస్తావించిన వ్యక్తి చెప్పిన మాట కాదని, ఇది అల్లాహ్ స్వయంగా సెలవిచ్చిన మాటే అని.

ఇక్కడ ఒక విషయం విశదమవ్వాలి. ఈ వాక్యాలకు సమీప వాక్యం, 'నా ప్రభువు పొరపడడూ, మరచీపోడు' అన్న వాటితోటేకాక హజ్రత్ మూసా (అ) పలికిన మాటలన్నింటితోనూ సంబంధముంది. అవి رَبُّنَا الَّذِيْۤ اَعْطٰى كُلَّ شَيْءٍ (మీ ప్రభువు ప్రతిదానికీ దాని ఆకారాన్ని ప్రసాదించినవాడు) నుండి ప్రారంభమవుతాయి.

27. అంటే, సక్రమ బుద్ధినుపయోగించి సత్యాన్వేషణ చేయదలచిన వారు ఈ సూచనల ఆధారంగా యదార్థగమ్యం వరకు చేరే మార్గాన్ని కనుగొనగలరు. ఈ సూచనలు వారికి

తెలుపుతాయి, ఈ విశ్వానికి ప్రభువు ఒకడున్నాడని, ప్రభుసత్తా మొత్తమూ ఆయనకే చెందినదని, మరో ప్రభువు ఉండటానికి ఇక్కడ ఎటువంటి అవకాశమూ లేదని.

28. అంటే, ప్రతి మానవుడు తప్పనిసరిగా మూడు దశలను దాటవలసి ఉంటుంది. ఒకటి, ప్రస్తుత ప్రపంచంలో పుట్టుక నుండి మృత్యువు వరకు; రెండవది, మృత్యువు నుండి ప్రళయం వరకు; మూడవది, ప్రళయ దినాన తిరిగి బ్రతికిన తరువాతి దశ. ఈ మూడు దశలూ ఈ ఆయత్ రీత్యా ఈ భూమిపైనే సంభవించనున్నాయి.

29. అంటే, విశ్వ వ్యవస్థలోను, మానవ వ్యక్తిత్వంలోను గల నిదర్శనాల సూచనలూ, హజ్రత్ మూసా (అ)కు ఇవ్వబడిన మహత్త్వాలూ అన్నమాట. ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ఫిర్‌ఔన్‌కు అవగతపరచడానికి హజ్రత్ మూసా చేసిన ప్రసంగాలు ఉటంకించబడ్డాయి. అతనికి ఒకదాని తరువాత ఒకటిగా చూపించిన మహత్త్వాల ప్రస్తావనలూ ఉన్నాయి.

30. మంత్రబలం అంటే చేతికర్ర, మెరిసే చెయ్యి మహత్త్వాలన్న మాట. ఆరాఫ్ సూరా, షుఅరా సూరాలోని వివరాలను బట్టి హజ్రత్ మూసా (అ) తొలిసారి కలసినప్పుడే నిండు సభలో వీటిని ప్రదర్శించారు. ఆ మహత్త్వాన్ని చూసి ఫిర్‌ఔన్‌కు కలిగిన తత్తరపాటును ఊహించడానికి అతడు పలికిన ఈ వాక్యం చాలు: 'నీవు నీ మంత్రబలంతో మమ్మల్ని మా దేశం నుండి బయటికి తరిమివేయాలని అనుకుంటున్నావా?' ఒక మంత్ర జాలికుడు తన మంత్రజాలబలంతో ఒక దేశాన్ని జయించడం అన్నది ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు, తరువాతనూ సంభవించలేదు. స్వయంగా ఫిర్‌ఔన్ స్వదేశంలో వందలాది, వేలాది మంత్రజాలికులుండే వారు. వారు, తమ జాల విద్య ప్రదర్శనలిచ్చి బహుమానాల కోసం చెయ్యిచాచి అడుక్కుంటూ తిరిగేవారు. ఫిర్‌ఔన్ ఒక వైపున నీవు మంత్రజాలికుడవని అనడం, మరో వైపున నీవు నా రాజ్యాన్ని కాజెయ్యాలని అనుకుంటున్నావన్న ప్రమాదాన్ని వ్యక్తం చెయ్యడం, తత్తరపాటును స్పష్టంగా సూచిస్తోంది. నిజానికి అతడు హజ్రత్ మూసా (అ) చేసిన సహేతుకమయిన, ఆధారపూర్వకమయిన ప్రసంగం విని, తరువాత ఆయన ప్రదర్శించిన మహత్త్వం చూసి అప్పుడే పసిగట్టాడు, ఇక తన సభికులు మాత్రమే కాదు, తన పాలిత ప్రజల్లో సామాన్యులూ పెద్దలూ అందరూ వీటికి ప్రభావితులవకుండా తప్పించుకోలేరని అర్థం చేసుకున్నాడు. అందువల్ల అతడు అబద్ధం, మోసం, దురభిమానాలను రెచ్చగొట్టడం ద్వారా పని సాధించాలని ప్రయత్నించ సాగాడు. ఇది మహత్త్వం కాదు మంత్రజాలమని, మా రాజ్యంలోని ప్రతి మాంత్రికుడు ఇలాగే కర్రను పాముగా మార్చి చూపగలడని అన్నాడు. జనులారా, కాస్త గమనించండి. ఇతడు మీ తాత ముత్తాతల్ని మార్గభ్రష్టులని, నరకవాసులని అంటున్నాడు అని రగుల్గొలిపాడు. జనులారా, జాగ్రత్తపడండి, ఇతడు ప్రవక్తా గివక్తా కాడు, అధికార దాహంతో అల్లలాడుతున్నాడు, యూసుఫ్ నాటి కాలంలా మళ్ళీ ఇక్కడ బనీ ఇస్రాయీల్ ప్రజలు పాలకులు కావాలని కోరుకుంటున్నాడు. కిబ్తీ జాతి నుండి రాజ్యాన్ని లాక్కోవాలని చూస్తున్నాడు అంటూ హెచ్చరించాడు. ఇటువంటి ఎత్తుగడలతో సత్య సందేశాన్ని కించపరచాలని చూశాడు. (మరిన్ని వివరాల కోసం చూడండి, ఖుర్ఆన్ అవగాహనం 3వ సంపుటం : అల్ ఆరాఫ్ : పాదసూచికలు 87, 88, 89; యూనుస్: పాదసూచిక 75; ఈ సందర్భంలో మరో విషయం కూడా గుర్తుంచు కోవాలి. అన్ని కాలాల్లోనూ అధికారంలో ఉండేవారు సత్య సందేశదాతల్ని ఇలాగే నిందిస్తూ వచ్చారు. వీరు వాస్తవానికి అధికార పిపాసులని, వీరు చేసే మాటలన్నీ కేవలం ఈ లక్ష్యంతోనే చేస్తున్నారని నిందించారు. దీని ఉదాహరణలకు చూడండి, అల్ ఆరాఫ్: 110, 123; యూనుస్ : 78; అల్ మూ'మినూన్ : 24)

31. ఒకసారి మంత్రగాళ్ళచేత కర్రలతో, త్రాళ్ళతో పాముల్ని చేయించి చూపిస్తే, జనుల హృదయాలపైన పడిన మూసా మహత్త్వ ప్రభావం కాస్తా తొలిగిపోతుందని ఫిర్‌ఔన్ తలిచాడు. ఇది హజ్రత్ మూసా (అ) కోరుకున్నదే నోటికి అందినట్లయింది. అందుకే ఆయన అలా అన్నారు, మరో దినం, మరో చోటు వేరుగా నిర్ణయించడం దేనికీ, పండుగ దినం సమీపానే ఉంది, ఆ రోజున దేశమంతటి

فَتَوَلّٰى فِرْعَوْنُ فَجَمَعَ كَيْدَهٗ ثُمَّ اَتٰى ﴿٦٠﴾ قَالَ لَهُمْ مُّوْسٰى وَيْلَكُمْ لَا
تَفْتَرُوْا عَلَى اللّٰهِ كَذِبًا فَيُسْحِتَكُمْ بِعَذَابٍ ۚ وَقَدْ خَابَ مَنِ افْتَرٰى ﴿٦١﴾

60 ఫిర్‌ఔన్ మరలి తన ఎత్తుగడలన్నీ సమకూర్చుకున్నాడు, పోటీకి వచ్చేశాడు.[32]

61 మూసా (సరిగ్గా ఆ సమయాన ప్రత్యర్థి వర్గాన్ని సంబోధిస్తూ) పలికాడు,[33] "దౌర్భాగ్యులారా, అల్లాహ్‌కు అబద్ధాలు ఆపాదించకండి,[34] లేకపోతే ఆయన ఒక కఠోర యాతన ద్వారా మిమ్మల్ని సర్వనాశనం చేసివేస్తాడు. అబద్ధాన్ని ఎవరు కల్పించినా, నిష్ఫలమవడం తథ్యం."

నుండి జనం వచ్చి రాజధానిలో ప్రోగయి ఉంటారు, అక్కడే ఉత్సవం జరిగే మైదానంలో పోటీ జరిగితే, జాతి మొత్తం చూసుకుంటుంది. సమయం కూడా పగటి వెలుగు బాగా ఉన్నప్పటిదే కావాలి, ఎలాంటి సంశయానికీ ఆశంకకు తావుండరాదు.

32. ఫిర్‌ఔన్, అతని సభాసదుల దృష్టిలో ఆ పోటికి ఉన్న ప్రాముఖ్యం ఎంతో గొప్పది. వారు దాని ఫలితంపైనే తమ భవితవ్యం ఆధారమయి ఉందని భావించేవారు. దేశమంతటా గాలించి ఎక్కడెక్కడ నిపుణులయిన మంత్రగాళ్ళు దొరుకుతారో వారినందరినీ పట్టుకురావాలని కార్యకర్తల్ని దేశంలోకి పంపారు. అదే విధంగా జనసామాన్యాన్ని సయితం ప్రోగుచేయాలని విశేషంగా పురికొలపడం జరిగింది. అత్యధికంగా జనం సమావేశమయి తమ కళ్ళారా మంత్రజాల అద్భుతాలు చూస్తే మూసా చేతి కర్ర భయోత్పాతం వారి హృదయాల నుండి దూరమయి పోతుందని భావించారు. మన ధర్మం మనగలగాలంటే అంతా ఇక మంత్రగాళ్ళు సృష్టించే విన్యాసాలపైనే ఆధారపడి ఉంది, వారు గెలిస్తే మన ధర్మం భద్రమవుతుంది లేకపోతే మూసా ధర్మం అంతటా వ్యాపించి తీరుతుంది అని బహిరంగంగానే చెప్పుకునే వారు (చూడండి, షుఅరా : 3వ రుకూ)

ఇక్కడ మరో వాస్తవం కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఈజిప్ట్ రాజ కుటుంబీకులు, పాలక వర్గం వారూ పాటించే మతం, జన సామాన్యం పాటించే మతం కన్నా చాలామటుకు భిన్నమయినది. ఉభయుల దేవతలు, మందిరాలు వేర్వేరుగా ఉండేవి. మతాచారాలు కూడా ఒకే విధంగా ఉండేవికావు. మరణానంతర జీవిత భావానికి ఈజిప్ట్‌లో గొప్ప ప్రాముఖ్యం ఉండేది. దీని విషయంలోనూ ఉభయుల ఆచరణాత్మక విధానాల రీత్యా, సైద్ధాంతిక పరిణామఫలాల రీత్యా ఎంతో వ్యత్యాసం ఉండేది (చూడండి, A Study of History, by Toynbee pp31, 32). అంతేకాక ఈజిప్ట్‌లో పూర్వం వచ్చిన మతపరమయిన విప్లవాల కారణంగా అక్కడి జన సామాన్యంలో, ఒక బహుదైవారాధనా ప్రధానమయిన మతంకన్నా ఏకేశ్వరోపాసనా మతానికి ప్రాధాన్యం ఇచ్చే అనేక వర్గాలు ఉద్భవించి ఉన్నాయి. ఉదాహరణకు, స్వయాన ఇస్రాయీల్ వంశీయులు, (కిబ్తీలయిన) యూదులు కలసి మొత్తం జనాభాలో కనీసం పది శాతం ఉండేవారు. ఇంకా, అమీనోఫిస్ లేదా అఖ్‌నాతూన్ అనే ఫిర్‌ఔన్ (క్రీ.పూ. 1377-1360) ప్రభుత్వ బలాన్ని ఉపయోగించి ఒక మత విప్లవం తీసుకువచ్చాడు. అది సంభవించి ఇంకా నూటయాభైయ్యేళ్ళయినా పూర్తి కాలేదు. అందులో సమస్త దేవతల్ని అంతం చేసి ఒకే ఆరాధ్యుడు "ఆతూన్"ని మాత్రమే మిగుల్చుకున్నారు. ఈ విప్లవాన్ని తరువాత తిరిగి ప్రభుత్వ బలంతోటే తల్లక్రిందులు చేయడం జరిగింది. అయినా దాని ప్రభావాలు కొంతలో కొంతయినా మిగిలి ఉండేవి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఫిర్‌ఔన్‌కు ఆ సందర్భంలో కలిగిన తత్తరపాటుకు కారణం ఏమిటో సునాయాసంగా బోధపడుతుంది.

33. ఈ సంబోధన జన సామాన్యానికి కాదు, జన సామాన్యమయితే హజ్రత్ మూసా(అ) విషయంలో ఇంకా

فَتَنَازَعُوْٓا اَمْرَهُمْ بَيْنَهُمْ وَاَسَرُّوا النَّجْوٰى ﴿٦٢﴾ قَالُوْٓا اِنْ هٰذٰنِ لَسٰحِرٰنِ
يُرِيْدٰنِ اَنْ يُّخْرِجٰكُمْ مِّنْ اَرْضِكُمْ بِسِحْرِهِمَا وَيَذْهَبَا بِطَرِيْقَتِكُمُ
الْمُثْلٰى ﴿٦٣﴾ فَاَجْمِعُوْا كَيْدَكُمْ ثُمَّ ائْتُوْا صَفًّا ۚ وَقَدْ اَفْلَحَ الْيَوْمَ مَنِ اسْتَعْلٰى ﴿٦٤﴾

62 - 64 ఇది విన్న తరువాత వారి మధ్య భేదాభిప్రాయం పొడసూపింది, వారు తమలో తాము మెల్లిమెల్లిగా సంప్రతించుకోసాగారు.[35] చివరికి కొందరు ప్రకటించారు,[36] "వీరిద్దరు కేవలం మంత్రజాలికులు; వీరి ఉద్దేశం, తమ మంత్రశక్తితో మీ భూభాగం నుండి మిమ్మల్ని బయటికి గెంటివేసి, మీ ఆదర్శప్రాయమయిన జీవన విధానాన్ని అంతమొందించాలన్నది.[37] మీ ఉపాయాలు, యుక్తులు అన్నీ నేడు ఏకత్రం చేసుకోండి, అందరూ సమైక్యమయి మైదానంలోకి రండి.[38] ఇక బాగా అర్థం చేసుకోండి, నేడు ఆధిక్యత పొందినవాడే విజేత."

నిర్ణయం గైకొనవలసి ఉంది, ఆయన చూపేది మహత్త్యమో లేదా మంత్రజాలమో అని తేల్చుకోవలసి ఉంది. వాస్తవంగా ఈ సంబోధన ఫిర్‌ఔన్, అతడి సభాసదులనుద్దేశించింది. వారు ఆయన్ని మంత్రజాలికుడనే నిర్ణయించారు.

34. అంటే, మహత్త్వాన్ని మంత్రజాలమని, దైవప్రవక్తను బూటకపువాడు, మంత్రజాలికుడూ అని నిందించకండి అని అర్థం.

35. వారు తమ ఆంతర్యాల్లో, తమ బలహీనత ఏమిటో తామే స్వయంగా పసిగట్టారని దీన్నిబట్టి తెలుస్తోంది. హజ్రత్ మూసా (అ) ప్రదర్శించింది మంత్రజాలం కాదని వారికి తెలుసు. వారు ముందుగానే భయపడుతూ, జంకుతూనే ఈ పోటీకి వచ్చారు. సరిగ్గా నిర్ణీత సమయాన హజ్రత్ మూసా (అ) వారిని ఛాలెంజి చేసి హెచ్చరించగానే వారి సంకల్పం అకస్మాత్తుగా డోలాయమానమయింది. బహుశా వారిలో అభిప్రాయభేదానికి మూలమయిన అంశం, ఈ పండుగ మహోత్సవం సందర్భంలో, దేశంలోని జనులంతా ప్రోగయి ఉన్నప్పుడు, బహరంగ ప్రదేశంలో, పట్టపగటి వెలుగులో ఈ పోటీ నిర్వహించడం సబబేనా అన్నదయి ఉంటుంది. వారి సంశయం ఏమిటంటే, మేము ఒకవేళ ఇక్కడ ఓడిపోయామంటే, అందరి సమక్షంలో మంత్రజాలం, మహిమల భేదం తేటతెల్లమయిపోతే మాటను సర్ది, సరిదిద్దడం ఇక ఎవరివల్లా సంభవం కాజాలదు అన్నది.

36. ఇలా చెప్పే వారు తప్పనిసరిగా ఫిర్‌ఔనీ పార్టీలోని తలతిరిగిన మొండి ఘటాలయి ఉంటారు. వారు హజ్రత్ మూసా (అ)ని వ్యతిరేకించడంలో ఏ ఆట ఆడటానికయినా సన్నద్ధులయినవారు. లోకజ్ఞానంగల వారు, వ్యవహారాన్ని పసిగట్టినవారు ముందడుగువేస్తూ జంకుతూ ఉండవచ్చు. తలతిరిగిన ఉద్రేకప్రేరితులయిన వారు, అనవసరమయిన సంశయాలను వదలండయ్యా, మనసు కుదుటపరచుకుని ధైర్యంగా పోటీకి దిగండి అంటూ ఉండవచ్చు.

37. అంటే, వారు ఆధారపడిందంతా రెండు విషయాల పైన్నే. ఒకటి, మంత్రగాళ్ళు కూడా మూసాలాగే కర్రల్ని పాముగా మార్చి చూపెట్టినట్లయితే మూసా మంత్రజాలి కుడన్న మాట జనసామాన్యంలో రుజువయిపోతుంది. రెండు, దురభిమానాల మంటలు రేపి పాలక వర్గంలో గుడ్డి ఉద్రేకాన్ని రగుల్గొల్పవచ్చు అని అనుకుంటున్నారు. మూసా(అ) ఆధిక్యత సాధించడమంటే భావం, దేశం మీ చెయ్యి జారిపోతుందని, మీ ఆదర్శ (Ideal) జీవిత విధానం అంతమయిపోతుందని అంటూ వారిని భయపెడు తున్నారు. మరో వైపున దేశంలో పరపతిగల వర్గాన్ని భయపెడుతున్నారు; మూసా చేతికి అధికారం వచ్చిందంటే, మీ సంస్కృతి, మీ కళలు, సుందర నందనమయిన మీ

قَالُوْا يٰمُوْسٰٓى اِمَّآ اَنْ تُلْقِيَ وَاِمَّآ اَنْ نَّكُوْنَ اَوَّلَ مَنْ اَلْقٰى ﴿٦٥﴾ قَالَ بَلْ
اَلْقُوْا ۚ فَاِذَا حِبَالُهُمْ وَعِصِيُّهُمْ يُخَيَّلُ اِلَيْهِ مِنْ سِحْرِهِمْ اَنَّهَا تَسْعٰى ﴿٦٦﴾
فَاَوْجَسَ فِيْ نَفْسِهٖ خِيْفَةً مُّوْسٰى ﴿٦٧﴾ قُلْنَا لَا تَخَفْ اِنَّكَ اَنْتَ الْاَعْلٰى ﴿٦٨﴾

65 మంత్రజాలికులన్నారు,[39] "మూసా, నీవు వేస్తావా లేదా మేము వెయ్యమా?"

66.... మూసా అన్నాడు, "కాదు, మీరే వెయ్యండి."

...66 – 70 అకస్మాత్తుగా వాళ్ళ త్రాళ్ళు, కర్రలు వారి మంత్రబలంచేత పరిగెత్తుతున్నట్లు అనిపించింది మూసాకు,[40] మూసా లోలోనే భయపడ్డాడు.[41] మేము చెప్పాము, "భయపడకు, నీవే ఆధిక్యత పొందుతావు.

నాగరికత, మీ వేడుకలు, విహారాలు, మీ మహిళల స్వేచ్ఛలు (వీటి వైభవోపేతమయిన నమూనాలు హజ్రత్ యూసుఫ్ కాలపు మహిళలు ప్రదర్శించారు), ఒక్క మాటలో, జీవితంలో రుచులు గొలిపేవన్నీ సర్వనాశనమయిపోతాయి. ఆ తరువాత నయితే అచ్చంగా 'ముల్లాల' కాలం తారసపడుతుంది. దాన్ని భరించడం కన్నా చావడం మేలు అంటూ రెచ్చ గొడుతున్నారు.

38. అంటే, వారికి విరుద్ధంగా సమైక్య సంఘటనగా రూపొందండి. ఈ సమయంలో మీలోనే చీలిక ఏర్పడితే, సరిగ్గా పోటీ జరిగేవేళ జనసమూహం సమక్షంలో ఇలా వెనకా ముందు ఊగిసలాట, గుసగుసలు సాగుతూ ఉంటే సాహసం సడలిపోతుంది, స్వయంగా మీకే తమ సత్యత పట్ల నమ్మకం లేదని, మనస్సుల్లో ఏదో దోషభావం పెట్టుకునే పోటీకి వచ్చారని జనులు తలపోస్తారు.

39. మధ్యలో కొన్ని వివరాలు వదలివేయడం జరిగింది. ఆ తరువాత ఫిర్‌ఔన్ సమర్థకుల పంక్తుల్లో అనిశ్చితత తొలగి విశ్వసనీయత ఏర్పడింది, పోటీని ప్రారంభించాలని నిర్ణయించి మంత్రగాళ్ళకు రంగంలో దిగవలసిందిగా పురమాయించడమూ జరిగింది.

40. 'ఆరాఫ్' సూరాలో వారు తమ మంత్రజాలాన్ని అలా విసిరి జనాన్ని కనికట్టుకు గురి చేశారు, వారిని భయాక్రాంతుల్ని చేసివేశారు (ఆరాఫ్: 116) అని ఉంది. ఇక్కడ చెబుతున్న దాన్నిబట్టి ఆ ప్రభావం కేవలం జనసామాన్యం పైన్నే కాక స్వయాన హజ్రత్ మూసా (అ) కూడా మంత్ర ప్రభావానికి లోనయ్యారు. కేవలం ఆయన కళ్ళు మాత్రమే దాన్ని గ్రహించడం కాదు, ఆయన ఆలోచనపైనా దాని ప్రభావం పడింది. కర్రలు, త్రాళ్ళూ పాములయి ప్రాకుతున్నట్లు ఆయన భావించసాగారు.

41. హజ్రత్ మూసా (అ) నోటి నుండి 'వెయ్యండి' అన్న పదం వెలువడగానే మంత్రగాళ్ళు ఒక్కసారిగా తమ కర్రలూ త్రాళ్ళూ ఆయన ముందుకు విసిరేసినట్లు బోధపడుతోంది. అకస్మాత్తుగా వందలాది పాములు ప్రాకుతూ తన వైపునకు వస్తున్నట్లు ఆయనకు కనిపించింది. ఈ దృశ్యం వల్ల అప్పటికప్పుడు తాత్కాలికంగా తనలో భయభ్రాంతి కలిగినట్లు ఆయన భావిస్తే అందులో ఆశ్చర్యపడవలసిన పనిలేదు. మానవుడు ఎంతయినా మానవుడే. ప్రవక్త అయినా మానవతా అవసరాలకు ఆయన అతీతులు కారు. పైగా ఆ సమయంలో మహాత్మానికి అంతగా పోలినట్లున్న ఆ దృశ్యం చూసి సామాన్య ప్రజలు తప్పనిసరిగా పరీక్షా ఉపద్రవంలో పడతారేమోనన్న భయమూ హజ్రత్ మూసా (అ)కు కలిగి ఉంటుంది.

ఈ సందర్భంలో ఒక విషయం ప్రస్తావించదగిందే. సాధారణ మానవుల్లా దైవప్రవక్త కూడా మంత్రానికి ప్రభావితుడవడం సాధ్యమేనన్న విషయాన్ని ఖుర్ఆన్ ఇక్కడ ధ్రువపరుస్తోంది. ఖుర్ఆన్ ప్రకారం, మంత్రగాళ్ళు దైవప్రవక్త నుండి దైవదౌత్య బాధ్యతను హరించి వేయడానికి లేదా ఆయనకు అవతరించే దైవవాణిలో

وَاَلْقِ مَا فِيْ يَمِيْنِكَ تَلْقَفْ مَا صَنَعُوْا ؕ اِنَّمَا صَنَعُوْا كَيْدُ سٰحِرٍ ؕ وَلَا يُفْلِحُ
السَّاحِرُ حَيْثُ اَتٰى ۝ فَاُلْقِيَ السَّحَرَةُ سُجَّدًا قَالُوْۤا اٰمَنَّا بِرَبِّ هٰرُوْنَ وَمُوْسٰى ۝

నీ చేతిలో ఉన్నదేదో పడవెయ్యి, క్షణంలో వారి కాల్పనికమయిన వాటినన్నింటినీ మింగివేస్తుంది.[42] వీరు కల్పించి తెచ్చినది, ఇదంతా మాయాజాలికుని మోసం. మాయాజాలికుడు ఎన్నటికీ సఫలత పొందజాలడు, ఎంత దర్పంతో అతను వచ్చినా సరే." చివరికి అదే జరిగింది, మంత్రజాలికులందరూ సజ్దాలో పడవెయ్యబడ్డారు,[43] వారు ఎలుగెత్తి పలికారు, "అంగీకరించాము మేము, హారూన్, మూసాల ప్రభువును."[44]

అంతరాయం కలిగించడానికి లేదా మంత్రశక్తితో ఆయన్ని దారి తప్పింపజేయడానికీ శక్తిమంతులు కారు; అయి నప్పటికీ మొత్తానికి కాస్సేపు ఆయన శక్తుల మీద కొంత ప్రభావం వేయగలరు. దీన్నిబట్టి కొందరి అభిప్రాయం లోని తప్పిదం వెల్లడయిపోతుంది. వారు హదీసుల్లో ప్రవక్త మహనీయులకు మంత్రప్రభావం కలిగిందనే ఉల్లేఖనాలను చదివి కేవలం ఆ ఉల్లేఖనాలను నిరాకరించడమేకాక ఇంకా రెండడుగులు ముందుకు పోయి హదీసులన్నింటినీ నమ్మశక్యం కానివని నిర్ధారిస్తారు.

42. మహత్త్వం వల్ల పుట్టిన కొండ చిలువ పాములా కనిపించే కర్రల్నీ, త్రాళ్ళనూ అన్నింటినీ మింగేసి ఉండటం కూడా సాధ్యమే. కాని ఇక్కడా ఖుర్ఆన్‌లో ఇతర చోట్లా ఏ పదాల్లోనయితే ఈ సంఘటనను వర్ణించడం జరిగిందో వాటినిబట్టి అది కర్రల్నీ త్రాళ్ళనూ మ్రింగలేదు, అవి పాముల్లా మారి కనిపించడానికి మూలమయిన ఆ మంత్ర జాల ప్రభావాన్ని హరించి వేసిందన్న అనుమానం స్థూలం గా కలుగుతుంది. అరాఫ్, షుఅరా సూరాలలో تَلْقَفُ مَا يَاْفِكُوْنَ 'వారు కల్పిస్తూ ఉన్న అబద్ధాన్ని అది మ్రింగుతూ పోయింది' అని ఉంది. ఇక్కడేమో تَلْقَفْ مَا صَنَعُوْا వారి కాల్పనిక మయిన వాటినన్నిం టినీ మ్రింగివేస్తుంది' అని ఉంది. అయితే వారి అబద్ధం, వారి కల్పన కర్రలు, త్రాళ్ళు కావు, అవి పాముగా మారినట్లు కనిపించడానికి మూల మయిన మంత్రజాలం. అందువల్ల మా అభిప్రాయంలో, ఆ కొండచిలువ ఎక్కడెక్కడికి ప్రాకిపోయినా పాముల్లా కనిపించే కర్రల్నీ త్రాళ్ళనూ మింగి వెనిక్కి పారేస్తూపోతే ప్రతి కర్ర కర్రయి, ప్రతి త్రాడు త్రాడయి మిగిలి ఉంటుంది.

43. అంటే, మూసా చేతి కర్ర పనితనం చూడగానే వారికి గట్టి నమ్మకం కలిగింది, నిస్సందేహంగా ఇది మహిమే కాని, వారు చేసే కళా విన్యాసం లాంటిది ఎంతమాత్రం కాదని. అందువల్ల వారు ఒక్కసారిగా, అప్రయత్నంగా సజ్దాలో పడిపోయారు – వారిని ఎవరయినా ఎత్తి పడ వేశాడా అన్నట్లు!

44. దీన్నిబట్టి ఈ పోటీ జరుగుతున్న మూలాధారం అందరికీ తెలిసిందే అని విశదమవుతోంది. ఈ పోటీ మూసా, మంత్రగాళ్ళ విన్యాసాలకు జరుగుతుందని, ఎవరి విన్యాసం గొప్పగా ఉందన్నదీ నిర్ణయించవలసి ఉందని అక్కడ గుమిగూడిన వారందరిలో ఎవరికీ ఎలాంటి అపార్థం లేదు. ఒక వైపున, మూసా (అ) తన్ను తాను భూమ్యాకాశాల సృష్టికర్త పరమ ప్రభువు అల్లాహ్ పంపిన సందేశహరునిగా ప్రకటిస్తున్నారని; ఇంకా తన చేతికర్ర ఓ మహిమగా నిజంగానే కొండచిలువయి పోతుందని, దాన్ని ఆయన తన దైవదౌత్య విషయంలో నిరూపణగా వాదిస్తున్నారని అందరికీ తెలుసు. మరో వైపున ఫిర్‌ఔన్, మంత్రగాళ్ళను బహిరంగంగా పిలిపించి చేతికర్ర కొండ చిలువగా మారడం మహిమ కాదు, కేవలం మంత్రజాల విన్యాసమేనని నిరూపించదలిచాడు అన్నదీ అందరికీ తెలుసు. మరో మాటలో చెప్పాలంటే, అక్కడ ఫిర్‌ఔన్, మంత్రగాళ్ళు, ప్రేక్షకులూ, సామాన్యులు, ప్రముఖులు అందరూ మహిమ, మంత్రజాలాల వ్యత్యాసాన్ని గురించి

قَالَ اٰمَنْتُمْ لَهٗ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّهٗ لَكَبِيْرُكُمُ الَّذِيْ
عَلَّمَكُمُ السِّحْرَ ۚ فَلَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَ اَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ
وَّلَاُوصَلِّبَنَّكُمْ فِيْ جُذُوْعِ النَّخْلِ ۫ وَلَتَعْلَمُنَّ اَيُّنَاۤ اَشَدُّ عَذَابًا وَّاَبْقٰى ﴿٧١﴾

71 ఫిర్‌ఔన్ అడిగాడు, "మీరు అప్పుడే అతన్ని విశ్వసించారా, నేను మిమ్మల్ని ఇంకా అనుమతించక మునుపే? అంతా అర్థమయింది, ఇతనే మీ గురువు, మీకు మంత్రవిద్యను నేర్పించినవాడు.[45] అయితే సరే, ఇక మీ కాళ్ళూచేతులు ఎదురెదురు ప్రక్కల నుంచి తెగనరకిస్తాను,[46] ఖర్జూరపు మొద్దులపై మీకు శిలువ వేయిస్తాను.[47] అప్పుడు మీకు తెలుస్తుంది మా ఇద్దరిలో ఎవరి శిక్ష కఠినమయినదో, సుదీర్ఘకాలిక మయినదో"[48] (అంటే, మీకు అధిక కఠిన శిక్ష విధించగలిగేది నేనా, మూసానా?)

బాగా తెలిసిన వారేనన్న మాట. పరీక్ష జరుగుతున్న విషయం, మూసా ప్రదర్శిస్తున్నది మంత్ర విద్యకు సంబంధించిందా లేదా విశ్వప్రభువు తప్ప మరే శక్తి వల్ల సంభవంకాని అద్భుతానికి సంబంధించిందా? అన్నది. ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే. ఈ కారణంగానే మంత్రగాళ్ళు తమ మంత్రజాల విద్య పరాజయాన్ని చూసి, 'మూసా మా కన్నా ఘనమయిన వాడే అని ఒప్పుకుంటున్నాము' అని అనలేదు. వారికి వెంటనే నమ్మకం కలిగింది, మూసా నిజంగానే విశ్వ ప్రభువు పంపిన సత్య ప్రవక్త అని. వారు ఎలుగెత్తి చాటారు, మూసా, హారూన్లను ప్రవక్తలుగా చేసి పంపిన దైవాన్ని నమ్ముతున్నాము అని.

ఈ పరాజయం వల్ల సమావేశమయిన జనసమూహంపై ఎలాంటి ప్రభావం పడిందో ఊహించవచ్చు. అలాగే మొత్తం దేశాన ఎంత బలవత్తరమయిన ప్రభావం దీనివల్ల కలిగిందో కూడా అర్థం చేసుకోవచ్చు. దేశంలో జరిగే అత్యంత పెద్దదయిన కేంద్రీయ ఉత్సవంలో ఫిర్‌ఔన్ ఈ పోటీ నిర్వహించి, ఈజిప్ట్ మారుమూలల నుండి వచ్చిన జనం తమ కళ్ళారా చూసుకుని కర్రను పాముగా చేయడం మూసా చేసే ఘనకార్యమేమీ కాదని, ప్రతి మంత్రగాడు ఈ విన్యాసం చేసి చూపగలడని తెలుసుకుంటే మూసా నిలువడం కష్టమయిపోతుందని ఆశించాడు. కాని ఈ ఉపాయం బెడిసికొట్టింది. పల్లెపల్లె నుంచి వచ్చిన జనం ఎదుట స్వయంగా మంత్రగాళ్ళే ఏకగ్రీవంగా మూసా (అ) చూపేదంతా తమ కళకు సంబంధించిన విషయం కాదని, వాస్తవంగానే దైవిక మహిమ అని, దీన్ని దేవుని ప్రవక్త మాత్రమే ప్రదర్శించగలడని రూఢీపరిచారు.

45. ఆరాఫ్ సూరాలోని పదాలు ఇవి: 'ఇది మీరంతా ఏకమయి రాజధానిలో పన్నిన కుట్ర, పరిపాలనాధికారం నుండి దాని అసలు స్వాములను తొలగించాలని ఇలా చేశారు.' (ఆరాఫ్ : 122). ఇక్కడ ఆ మాటకు మరింత వివరణ ఇవ్వడం జరిగింది. అంటే, 'మీ మధ్య ఏకాభిప్రాయం కుదరడం మటుకే కాదు, ఈ మూసా మీ నాయకుడు, గురువయి ఉంటాడు. మీరు మహిమకు ఓడిపోలేదు, మీ గురువుతో మంత్రజాలంలో ఓడిపోయారు. మీరు అంతా ముందే నిర్ణయించుకున్న దాని ప్రకారం, మీ గురువు ఆధిక్యతను నిరూపించి, దాన్ని అతని దైవదౌత్యానికి తార్కాణంగా చూపి, ఇక్కడ రాజకీయ విప్లవం తీసుకురావాలని అనుకున్నారు' అని భావం.

46. అంటే, ఒక ప్రక్క చెయ్యి అయితే మరో ప్రక్క కాలు అన్నమాట.

47. శిలువ వేసే ప్రాచీన పద్ధతి ప్రకారం, ఒక పొడుగాటి దూలం లాంటిది తీసుకుని దాన్ని భూమిలో నాటేవారు, లేదా ఏదయినా పాతచెట్టు మొండెంను దీనికి వాడుకునేవారు. దాని పైభాగాన అడ్డంగా ఒక చెక్క కట్టే

قَالُوْا لَنْ نُّؤْثِرَكَ عَلٰى مَا جَآءَنَا مِنَ الْبَيِّنٰتِ وَالَّذِيْ فَطَرَنَا فَاقْضِ مَآ اَنْتَ قَاضٍ ؕ اِنَّمَا
تَقْضِيْ هٰذِهِ الْحَيٰوةَ الدُّنْيَا ﴿٧٢﴾ اِنَّآ اٰمَنَّا بِرَبِّنَا لِيَغْفِرَ لَنَا خَطٰيٰنَا وَمَآ اَكْرَهْتَنَا عَلَيْهِ مِنَ
السِّحْرِ ؕ وَاللّٰهُ خَيْرٌ وَّاَبْقٰى ﴿٧٣﴾ اِنَّهٗ مَنْ يَّاْتِ رَبَّهٗ مُجْرِمًا فَاِنَّ لَهٗ جَهَنَّمَ ؕ لَا يَمُوْتُ
فِيْهَا وَلَا يَحْيٰى ﴿٧٤﴾ وَمَنْ يَّاْتِهٖ مُؤْمِنًا قَدْ عَمِلَ الصّٰلِحٰتِ فَاُولٰٓئِكَ لَهُمُ الدَّرَجٰتُ الْعُلٰى ﴿٧٥﴾
جَنّٰتُ عَدْنٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ وَذٰلِكَ جَزٰٓؤُا مَنْ تَزَكّٰى ﴿٧٦﴾ ع

72 – 76 మంత్రజాలికులు బదులు పలికారు, "మమ్మల్ని పుట్టించిన ఆ శక్తి మీద ఒట్టు, ఇది ఎన్నటికీ సాధ్యంకాని పని, ప్రకాశమానమయిన సూచనలు ముందుకు వచ్చిన తరువాత కూడా మేము (సత్యతపైన) నీకు ప్రాధాన్యమివ్వడం కుదరదు,[49] నీకు ఇష్టమయినదేదో నీవు చేసుకో. నీవు మహా అయితే కేవలం ఇహలోక జీవితం పట్ల మాత్రమే తీర్పు చెయ్యగలవు. మేమయితే మా ప్రభువును విశ్వసించాము, ఆయన మా తప్పిదాలను క్షమించాలని, నీ బలవంతాన చేసిన ఈ మంత్రతంత్రాల విషయంలో మమ్మల్ని మన్నించాలని. అల్లాహ్ మాత్రమే శుభప్రదుడు, నిత్యుడు" – వాస్తవానికి[50] అపరాధిగా తన ప్రభువు సన్నిధిలో హాజరయ్యేవానికి నరకమే ప్రాప్తిస్తుంది, అందులో అతను ఇటు బ్రతుకడు, అటు చావడు.[51] మరెవరయితే ఆయన సన్నిధానంలో విశ్వాసి రూపంలో హాజరవుతారో, ఎవరయితే సత్క్రియలు చేసి ఉంటారో, ఇలాంటి వారందరికీ ఉన్నత స్థానాలున్నాయి, నిత్య వసంత వనాలున్నాయి, వాటి దిగువన సెలయేరులు ప్రవహిస్తూ ఉంటాయి, వాటిలో వారు చిరకాలం ఉంటారు. ఇదీ ప్రతిఫలం పరిశుద్ధతన వలంబించే వ్యక్తికి. ع 3

వారు. నేరస్థుణ్ణి పైకి ఎక్కించి అతని రెండు చేతులూ బార్లా విప్పి చెక్కతో కలిపి మొలలు కొట్టేవారు. ఈ విధంగా నేరస్థుడు చెక్కకు వ్రేలాడుతూ ఉండేవాడు; గంటల పర్యంతం బాధపడుతూ ప్రాణాలు వదిలేవాడు. శిలువ వేసిన ఈ నేరస్థుల కళేబరాలు చాలా కాలం వరకు అలాగే వ్రేలాడుతూ ఉండేవి. వాటిని చూసి జనం గుణపాఠం గ్రహించాలని అలా చేసేవారు.

48. ఓడిపోయిన ఆటను గెలిచేందుకు ఫిర్‌ఔన్ వేసిన చివరి పాచిక. మంత్రగాళ్ళను అత్యంత భయంకర శిక్షపట్ల భయపెట్టి, ఇది వారున్నూ మూసా (అ) కలసి లోపాయి కారిగా కుదుర్చుకున్న ఒప్పందమని, వారుభయులూ కలిసి రాజ్యానికి విరుద్ధంగా కుట్ర పన్నారని వారిచేత అంగీకరిం పజేయాలని అనుకున్నాడు. కాని మంత్రజాలికుల దృఢ సంకల్పం, స్థయిర్యం అతని ఈ పాచికనూ పారనివ్వలేదు. దానికి బదులు అది తిరగబడింది. వారు ఇంత భయానకమయిన శిక్షను భరించడానికి సిద్ధపడ్డారు. తాము కుట్రపన్నుతున్నట్లు ఫిర్‌ఔన్ మోపుతున్న ఆరోపణ, కేవలం తలక్రిందులయిన మాటను సరిచేసుకోవడానికి సిగ్గు లేకుండా పన్నిన రాజకీయ పన్నాగమని, వాస్తవానికి మూసా (అ) దైవదౌత్యాన్ని తాము మనఃపూర్వకంగా విశ్వసించామని ప్రపంచం మొత్తానికీ వారు నమ్మకం కలిగించారు.

49. ఈ ఆయత్‌కి మరో అనువాదం, "మా ముందుకు వచ్చిన ప్రకాశమాన మయిన సూచనలు చూసి వాటికి

وَلَقَدْ اَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى ۙ اَنْ اَسْرِ بِعِبَادِىْ فَاضْرِبْ
لَهُمْ طَرِيْقًا فِى الْبَحْرِ يَبَسًا ۙ لَّا تَخٰفُ دَرَكًا وَّلَا تَخْشٰى ﴿٧٧﴾

77 మేము[52] మూసాకు వహీ చేశాము, ఇక ఈ రాత్రికిరాత్రే నా దాసుల్ని తీసుకుని బయలుదేరు, వారికి సముద్రంలో పొడిదారి రూపొందించుకో,[53] ఎవరయినా వెంబడిస్తున్నారేమో అన్న భయమేదీ నీకు అక్కర లేదు, అలాగే (సముద్రం మధ్య నుంచి వెడుతూ కూడా) భయపడనవసరం లేదు.

ప్రతిగా, మమ్మల్ని సృష్టించిన అస్తిత్వానికి ప్రభువుకు ప్రతిగా నీకు ప్రాధాన్యం ఇవ్వడం అన్నది ఎంత మాత్రం సాధ్యంకాని పని.”

50. ఇది, మంత్రజాలికుల మాట మీద అల్లాహ్ అదనంగా పెంచిన మాట. వచన శైలి స్వయంగా చాటుతోంది – ఈ మాటలు మంత్రగాళ్ళ మాటలో భాగం కావని.

51. అంటే జీవన మరణాల మధ్య ఊగిసలాడుతూ ఉంటాడన్నమాట. మృత్యువు వచ్చి ఆ ఆపదను, బాధను అంతమొందించనూ లేదు, అలా అని జీవితంలోనూ ఎలాంటి అభిరుచి మిగులదు – జీవితానికి మృత్యువుపై ప్రాధాన్యతనివ్వడానికి. జీవితం పట్ల విసుగెత్తి ఉంటాడు, మృత్యువు ప్రాప్తం కాదు. చావాలనుకుంటాడు కాని చావలేడు. ఖుర్ఆన్‌లో నరకయాతనలను గురించి ఇచ్చిన వివరాలలోకెల్లా అత్యంత భయంకరమయిన యాతనా రూపం ఇదే. దీన్ని ఊహించినా ఆత్మ గడగడా వణకుతుంది.

52. ఆ తరువాత ఈజిప్ట్‌లో నివసించిన సుదీర్ఘ కాలంలో ఎదురయిన పరిస్థితుల వివరాలు మధ్యన వదలివేయబడ్డాయి. ఆ వివరాలకు చూడండి, ఆరాఫ్ : 15, 16వ రుకూలు; యూనుస్ : 9వ రుకూ; మూ’మిన్ : 3–5వ రుకూ వరకు; జుఖ్‌రుఫ్ : 5వ రుకూ.

53. ఈ సంగ్రహానికి వివరం ఏమిటంటే, అల్లాహ్ కడకు ఒక రాత్రిని నిర్ణయించాడు. ఇస్రాయీలీయులు, ఇస్రాయీలేతర ముస్లిములు (వీరిని ‘నా దాసులు’ అనే సమగ్ర పదాన్ని ప్రయోగించడం జరిగింది) ఈజిప్ట్‌లోని మూల మూలల నుండి స్వస్థలం వదలి వలసపోవడానికి ఆ రాత్రిన బయల్దేరవలసిందని అల్లాహ్ పురమాయించాడు. వీరంతా ఒక నిర్ణీత స్థలానికి చేరుకుని ఒక బిడారులా బయల్దేరారు. ఆ కాలంలో సూయెజ్ కాలువ లేదు. ఎర్ర సముద్రం నుండి మధ్యధరా సముద్రం వరకున్న మొత్తం ప్రాంతం బహిర్ ప్రదేశమయి ఉండేది. అయితే ఆ ప్రాంతంలోని రహదారులన్నింటిపైనా సైనిక స్థావరాలుండేవి. వాటిని తప్పించుకుని క్షేమంగా దాటిపోవడం సాధ్యం కాదు. అందువల్ల హజ్రత్ మూసా (అ) ఎర్ర సముద్రం వైపునకు పోయే దారిని ఎన్నుకున్నారు. బహుశా ఆయన సముద్రపు ఒడ్డున నడుస్తూ సినాయ్ ద్వీపకల్పం వైపునకు వెడదామని అనుకున్నారేమో. కాని అటునుండి ఫిర్‌ఔన్ ఒక పెద్ద సైన్యాన్ని తీసుకుని వారిని వెంటాడుతూ ఇంకా ఈ బిడారు సరిగ్గా సముద్ర తీరాన్నే ఉండగా అక్కడికి చేరుకున్నాడు. షుఅరా సూరాలోని వివరాల ప్రకారం వలస వెళ్ళే ఆ బిడారు, ఫిర్‌ఔన్ సేన, సముద్రాల మధ్యన పూర్తిగా ఇరుక్కుంది. సరిగ్గా ఆ సమయానే పరమ ప్రభువు అల్లాహ్, హజ్రత్ మూసాకు ఆదేశమిచ్చాడు. اِضْرِبْ بِّعَصَاكَ الْبَحْرَ ‘నీ చేతికర్రను సముద్రం మీద కొట్టు’ అని. فَانْفَلَقَ فَكَانَ كُلُّ فِرْقٍ كَالطَّوْدِ الْعَظِيْمِ ‘వెంటనే సముద్రం చీలిపోయింది, దాని ఒక్కో భాగం ఓ మహా గుట్టలా నిలబడిపోయింది’. మధ్యలో బిడారు దాటిపోవడానికి దారి ఏర్పడడమే కాక, మధ్య భాగం, పై ఆయత్ రీత్యా ఎండిపోయి రోడ్డులా తయారయింది. ఇది ప్రస్ఫుటంగా స్వచ్ఛమయిన మహత్త్వం. దీన్నిబట్టి, పెనుతుఫాను వల్లనో సముద్రంలో ఆటుపోటుల వల్లనో సముద్రం తొలగిపోయిందని అనేవారి అభిప్రాయంలోని తప్పిదం విశదమయిపోతుంది. ఇలా తొలగే నీరు ఇరువైపులా గుట్టల్లా నిలిచిపోదు, మధ్యభాగం నిండిపోయి రోడ్డుగానూ

فَأَتْبَعَهُمْ فِرْعَوْنُ بِجُنُودِهِ فَغَشِيَهُم مِّنَ الْيَمِّ مَا غَشِيَهُمْ ﴿٧٨﴾ وَأَضَلَّ فِرْعَوْنُ قَوْمَهُ وَمَا هَدَىٰ ﴿٧٩﴾

78 – 79 వెనక నుంచి ఫిర్‌ఔన్ తన సైన్యంతోపాటు వచ్చేశాడు, తరువాత సముద్రం వారిని క్రమ్ముకుంది – క్రమ్ముకోవలసిన తీరులో.[54] ఫిర్‌ఔన్ తన జాతిని పెడదారి పట్టించాడు, సరయిన మార్గదర్శకత్వమేదీ వహించలేదు.[55]

రూపొందదు. (మరిన్ని వివరా లకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం 5వ సంపుటం – అష్ షుఅరా : పాదసూచిక 47)

54. అష్ షుఅరాలో ప్రస్తావించిన దాని ప్రకారం, ముహాజిర్లు (వలసపోయేవారు) సముద్రం దాటిపోయే సమయానికి ఫిర్‌ఔన్ తన సేన సమేతంగా సముద్రంలోని ఆ దారి మధ్యలోకి దిగివచ్చాడు (ఆయత్‌లు 64–66). ఇక్కడ, సముద్రం అతన్నీ అతని సేనను చుట్టుముట్టి పట్టుకుందని ఉంది. బకర సూరా ప్రకారం, బనీ ఇస్రాయీల్ సముద్రపు ఎదుటి తీరం నుండి ఫిర్‌ఔన్, అతని సేన మునిగిపోవడాన్ని తిలకిస్తూ ఉన్నట్లు ఉంది. (ఆయత్ : 50). యూనుస్ సూరాలో ఇలా ఉంది, మునిగిపోతున్న సమయాన ఫిర్‌ఔన్ ఎలుగెత్తి చాటాడు, 'బనీ ఇస్రాయీల్ విశ్వసించిన దైవం తప్ప మరో దైవంలేదని నేనూ నమ్ముతున్నాను, నేనూ ముస్లిములలోని వాడినే'. కాని ఈ చివరి నిముషపు విశ్వాసాన్ని దైవం స్వీకరించలేదు, దానికి జవాబు వచ్చింది, 'ఇప్పుడా నీవు విశ్వసించేది? మునుపేమో అవిధేయతను పట్టుపట్టి అవలంబించావు, కల్లోలాన్ని చెలరేపావు. సరే నేడు మేము నీ కళేబరాన్ని కాపాడుతాము. నీవు రాబోవు తరాలకు గుణపాఠం గరిపే చిహ్నమయి ఉండాలని." (యూనుస్ : 90–92)

55. ఎంతో సూక్ష్మంగా మక్కా తిరస్కారుల్ని హెచ్చరించడం జరుగుతోంది. ఫిర్‌ఔన్ తన జాతి వారిని తొక్కించిన బాటనే మీ నాయకులు, మీ లీడర్లు మిమ్మల్ని తీసుకు వెడుతున్నారు. మీరే చూసుకోండి, అది ఏమంత సరయిన మార్గదర్శకత్వం కాదు.

ఈ గాథ ముగింపులో బైబిల్‌లోని వివరణల్ని కూడా పరిశీలించుకోవడం సముచితమనిపిస్తోంది. ఖుర్ఆన్‌లో ఈ గాథలు బనీ ఇస్రాయీల్ ద్వారా గ్రహించబడ్డాయని నిందించే వారి అబద్ధాల అసలు రూపం బట్టబయలయి పోతుంది. బైబిల్‌లోని నిర్గమ కాండంలో ప్రస్తావించిన ఈ గాథ వివరాలలోని క్రింది అంశాలు పరిశీలనార్హమయినవి:

1) 4 : 2–5లో, చేతికర్ర మహత్యం హజ్రత్ మూసాకు ఇవ్వబడిందని ఉంది. 17వ వచనంలో, "ఈ కర్రను చేత పట్టుకొని దానితో ఆ సూచక క్రియలు చేయవలెను" అని ఉంది. కాని ముందుకెళ్ళిన తరువాత ఈ చేతికర్ర ఏ విధంగా హజ్రత్ హారూన్ అధీనంలోకి వెళ్ళిందో తెలియదు, ఆయనే దీనితో మహత్మ్యాలు ప్రదర్శించసాగారు. 7వ అధ్యాయం మొదలుకుని తరువాతి అధ్యాయాల్లో ఎడతెగకుండా హజ్రత్ హారూన్ స్వయంగా కర్ర మహత్మ్యాలు ప్రదర్శిస్తూ దర్శనమిస్తారు.

2) 5వ అధ్యాయంలో ఫిర్‌ఔన్‌ని హజ్రత్ మూసా (అ) మొదటిసారి కలసుకున్న వైనం అభివర్ణించబడింది. అయితే అందులో ఆయనకు, ఫిర్‌ఔన్‌కు మధ్య జరిగిన చర్చలో దేవుని ఏకత్వం, ఆయన ప్రభుసత్తాకు సంబంధించిన చర్చ అసలు ప్రస్తావనకే రాలేదు. ఫిర్‌ఔన్, 'నేను అతని మాట విని, ఇశ్రాయేలీయులను పోనిచ్చుటకు యెహోవా ఎవడు? నేను యెహోవాను ఎరుగను' అంటాడు. కాని హజ్రత్ మూసా (అ) హారూన్‌లు ఇచ్చే సమాధానంగా కేవలం, "హెబ్రీయుల దేవుడు మమ్మును ఎదుర్కొనెను" అని మాత్రమే అంటారు. (5:2–3)

3) మంత్రగాళ్ళతో పోటీ వృత్తాంతాన్నంతా కొన్ని వాక్యాల్లో సంగ్రహపరచడం జరిగింది:

"మరియు యెహోవా మోషే అహరోనులతో ఇట్లనెను

– ఫరో మీ శక్తి చూపుటకై ఒక మహత్కార్యము కనపరచుడని మీతో చెప్పునప్పుడు నీవు అహరోనును చూచి – నీ కర్రను పట్టుకొని ఫరో యెదుట దాని పడవేయుమనుము; అది సర్పమగును. కాబట్టి మోషే అహరోనులు ఫరో యొద్దకు వెళ్ళి యెహోవా తమకాజ్ఞాపించినట్లు చేసిరి. అహరోను ఫరో యెదుట అతని సేవకుల యెదుటను తన కర్రను పడవేయగానే అది సర్పమాయెను. అప్పుడు ఫరో తన విద్వాంసులను మంత్రజ్ఞులను పిలిపించి వారిలో ప్రతివాడును తన కర్రను పడవేసినప్పుడు అది సర్పమాయెను గాని అహరోను కర్ర వారి కర్రలను మ్రింగివేసెను." (7 : 8–12)

ఈ వివరాలను ఖుర్ఆన్ వివరాలతో పోల్చి చూసుకుంటే గాథలోని నిజాశయాన్ని ఎంత దారుణంగా పరిహరించడం జరిగిందో బోధపడుతుంది. అన్నింటికన్నా ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే, ఉత్సవంనాడు బహిరంగ ప్రదేశంలో, నియమానుసారంగా ఛాలెంజి తరువాతనే పోటీ జరగటం, ఆపైన పరాజయం తరువాత మంత్రగాళ్ళు విశ్వాసాన్ని స్వీకరించడం – ఇది గాథకు జీవం లాంటిది – అది అసలు ఇక్కడ ప్రస్తావనకే రాలేదు.

4) ఖుర్ఆన్ ప్రకారం హజ్రత్ మూసా (అ) కోరింది బనీ ఇస్రాయీల్ విడుదల, వారి స్వాతంత్ర్యం. బైబిల్ ప్రకారం ఆయన కోరింది కేవలం, "సెలవైన యెడల మేము అరణ్యములోనికి మూడు దినముల ప్రయాణమంత దూరముపోయి మా దేవుడైన యెహోవాకు బలి అర్పించుదుము" (5 : 3) అని మాత్రమే.

5) ఈజిప్ట్ నుండి బయలుదేరడం, ఫిర్ఔన్ మునిగిపోవడం తదితర వివరాలు 11వ అధ్యాయం మొదలుకుని 14వ అధ్యాయం వరకు ప్రస్తావించబడ్డాయి. ఇందులో అనేక ప్రయోజనకరమయిన విషయాలు తెలిసివస్తాయి. ఖుర్ఆన్‌లోని సంగ్రహరూపానికి సవివర రూపాలు కూడా దొరుకుతాయి; వాటితోపాటు అనేక వింతయిన విషయాలు కూడా ముందుకు వస్తాయి. ఉదాహరణకు 14వ అధ్యాయం 15, 16వ వచనాలలో హజ్రత్ మూసాకు ఆదేశమవుతుంది, "నీవు నీ కర్రను ఎత్తి (అవును మరి, ఇప్పుడు కర్ర హజ్రత్ హారూన్ వద్ద నుండి తీసుకుని తిరిగి హజ్రత్ మూసాకు ఇవ్వబడింది!) ఆ సముద్రము వైపు చెయ్యి చాపి దాని పాయలుగా చేయుము, అప్పుడు ఇస్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేల మీద నడిచి పోవుదురు." కాని ముందుకు వెళ్ళిన తరువాత 21, 22వ వచనాలలో "మోషే సముద్రము వైపు తన చెయ్యి చాపగా యెహోవా ఆ రాత్రి అంతయు బలమైన తూర్పుగాలి చేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేలగా చేసెను. నీళ్ళు విభజింపబడగా ఇస్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేల మీద నడిచిపోయిరి. ఆ నీళ్ళు వారి కుడి యెడమ ప్రక్కలను వారికి గోడలవలె నుండెను." అర్థం కాని విషయమేమిటంటే, ఇది మహిమనా లేదా ప్రకృతి ధర్మం వల్ల జరిగిన సంఘటనా? ఒకవేళ మహిమే అయినట్లయితే చేతి కర్ర వేటుపడగానే ఉనికిలోకి వచ్చి ఉంటుంది, ఖుర్ఆన్‌లో దీన్ని ఇలాగే ప్రస్తావించడం జరిగింది. కాని అది ప్రకృతి నియమానుసారం జరిగినదయితే చాలా వింతయిన విషయం. తూర్పు దిశ నుంచి వచ్చిన తుఫాను సముద్రాన్ని మధ్యలో చీల్చి, నీళ్ళను రెండు వైపులా గోడలా నిలబెట్టింది, మధ్యలో ఆరిపోయిన దారి కూడా ఏర్పరచింది. ప్రకృతి సిద్ధంగా గాలి ఎప్పుడయినా ఇలాంటి అద్భుతాలు ప్రదర్శిస్తుందా?

తల్మూద్‌లోని ప్రస్తావన బైబిల్‌కు భిన్నంగా, ఖుర్ఆన్‌కు దగ్గరగా ఉంది. కాని రెంటినీ పోల్చి చూస్తే, ఒక విషయం స్పష్టంగా విదితమవుతోంది: ఒకచోట నేరుగా 'వహీ' జ్ఞానం ఆధారంగా సంఘటనల్ని వివరించడం జరుగుతోంది, మరోచోట శతాబ్దాల తరబడి, ఒకరి నుండి మరొకరికి మారే ఉల్లేఖనాల పరంపరలో సంఘటనల స్వరూపం చాలామటుకు సమసిపోయింది. చూడండి; The Talmud Selections, H.Polano. pp 150–54.

يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ قَدْ اَنْجَيْنٰكُمْ مِّنْ عَدُوِّكُمْ وَ وٰعَدْنٰكُمْ جَانِبَ الطُّوْرِ
الْاَيْمَنَ وَنَزَّلْنَا عَلَيْكُمُ الْمَنَّ وَالسَّلْوٰى ﴿٨٠﴾ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ
وَلَا تَطْغَوْا فِيْهِ فَيَحِلَّ عَلَيْكُمْ غَضَبِيْ ۚ وَمَنْ يَّحْلِلْ عَلَيْهِ غَضَبِيْ
فَقَدْ هَوٰى ﴿٨١﴾ وَاِنِّيْ لَغَفَّارٌ لِّمَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ صَالِحًا ثُمَّ اهْتَدٰى ﴿٨٢﴾

80 - 82 బనీ ఇస్రాయీల్ జనులారా![56] మేము మీకు మీ శత్రువు బారి నుండి ముక్తిని కలుగజేశాము, తూర్‌కు కుడి ప్రక్కన[57] మీరు హాజరయ్యే సమయాన్ని నిర్ణయించాము,[58] మీకు మన్న్, సల్వాలు అవతరింప జేశాము[59]– భుజించండి, మేమనుగ్రహించిన పరిశుద్ధ భోజనాన్ని, ఇది తిని తిరుగుబాటు చెయ్యకండి, లేకపోతే మీపైన నా ఆగ్రహం విరుచుకుపడుతుంది. మరెవరిపైన నా ఆగ్రహం విరుచుకు పడుతుందో అతడు పతనమయి తీరుతాడు. అయితే ఎవరు పశ్చాత్తాపంతో మరలుతాడో, విశ్వసించి సదాచరణ చేస్తాడో, ఆపైన సన్మార్గాన్ని అనుసరిస్తూ ఉంటాడో అలాంటి వానిని నేను అమితంగా మన్నించనున్నాను.[60]

56. సముద్రం దాటినప్పటి నుంచి సినాయ్ కొండ దాపునకు చేరినంత వరకు గాథను మధ్యలో వదలి వేయడం జరిగింది. ఈ వివరాలు ఆరాఫ్ సూరా : 16, 17వ రుకూలలో వచ్చాయి. అక్కడ మరో విషయమూ ప్రస్తావించబడింది. బనీ ఇస్రాయీల్ ఈజిప్ట్ నుండి బయటికి వచ్చిన తరువాత సినాయ్ ద్వీపకల్పంలో ఒక మందిరం చూసి తమ కొరకు ఒక కాల్పనిక దేవుడు కావాలని కోరారు. (ఖుర్ఆన్ అవగాహనం 3వ సంపుటం: అల్ ఆరాఫ్ : పాదసూచిక 98)

57. అంటే, తూర్ కొండ తూర్పున దిగువ భాగంలో.

58. బకర సూరా : 6వ రుకూలోను, ఆరాఫ్ సూరా: 17వ రుకూలో వివరించిన దాని ప్రకారం, అల్లాహ్, బనీ ఇస్రాయీల్‌కు షరీఅత్ (ధర్మశాస్త్రం) బోధనావళి ప్రసాదించడానికి నలభయి రోజుల వ్యవధిని నిర్ణయించాడు. ఆ తరువాత హజ్రత్ మూసా (అ)కు శిలాఫలకాల పైన చెక్కబడిన ఆదేశాలు అందజేయబడ్డాయి.

59. మన్న్, సల్వాలకు సంబంధించిన వివరాల కొరకు ఖుర్ఆన్ అవగాహనం మొదటి సంపుటం – అల్‌బకర : పాదసూచిక 73; 3వ సంపుటం – అల్ ఆరాఫ్ : పాదసూచిక 119 చూడండి. బైబిల్ ప్రకారం, ఈజిప్ట్ నుండి బయటపడిన బనీ ఇస్రాయీల్ 'సీను' ఎడారిలో ఈలమ్, సినాయ్ ప్రాంతాలకు మధ్యన వెడుతుండగా ఆహార నిల్వలు ముగిసిపోయి పస్తుల పరిస్థితి ఏర్పడింది. అప్పుడు మన్న్, సల్వాల అవతరణ ప్రారంభమయింది. పాలస్తీనాలో జనావాసాలున్న ప్రాంతాలకు చేరుకునే వరకు పూర్తిగా నలభయ్యేళ్ళు ఈ అవతరణాక్రమం కొనసాగింది. (నిర్గమ కాండం : 16; సంఖ్యాకాండం : 11 : 7–9; యెహోషువ: 5 : 12); నిర్గమ కాండంలో మన్న్, సల్వాలను గురించి ఇలా ఉంది :

> "కాగా సాయంకాలమున పూరేడులు వచ్చి వారి పాళమును కప్పెను, ఉదయమున మంచు వారి పాళెము చుట్టు పడియుండెను. పడిన ఆ మంచు ఇగిరిపోయిన తరువాత నూగుమంచు వలె సన్నని కణములు అరణ్యపు భూమి మీద కనబడెను. ఇస్రాయేలీయులు దాని చూచినప్పుడు అది ఏమయినది తెలియక "మన్న్?" (ఇదేమి) అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి." (16 : 13–15)

> "ఇశ్రాయేలీయులు దానికి మన్నా అను పేరు పెట్టిరి. అది తెల్లని కొతిమెర గింజవలె నుండెను. దాని

وَمَآ اَعْجَلَكَ عَنْ قَوْمِكَ يٰمُوْسٰى ﴿٨٣﴾ قَالَ هُمْ اُولَآءِ عَلٰٓى اَثَرِىْ وَعَجِلْتُ اِلَيْكَ
رَبِّ لِتَرْضٰى ﴿٨٤﴾ قَالَ فَاِنَّا قَدْ فَتَنَّا قَوْمَكَ مِنْۢ بَعْدِكَ وَاَضَلَّهُمُ السَّامِرِىُّ ﴿٨٥﴾

83 మరే[61] విషయం నిన్ను నీ జాతికన్నా ముందే తీసుకువచ్చింది, మూసా?[62]

84 అతను మనవి చేసుకున్నాడు, "వారయితే, ఇదో నా వెనకనే వస్తూ ఉన్నారు. నేను త్వరపడి నీ సన్నిధిలో చేరుకున్నాను, నా ప్రభూ, నీవు నా యెడల ప్రసన్నుడవు అవ్వాలని."

85 సెలవిచ్చాడు, "అలాగా, అయితే విను, మేము నీ వెనక నీ జాతిని పరీక్షలో పడవేశాము, మరి సామిరీ[63] వారిని తప్పు త్రోవ పట్టించాడు."

రుచి తేనెతో కలిపిన అపూపముల వలె నుండెను." (31)

సంఖ్యా కాండములో దానికి మరింత వివరణ ఇలా ఉంది:

"జనులు తిరుగుచు దానిని గూర్చుకొని తిరుగుట విసిరి లేక రోట దంచి పెనము మీద కాల్చి రొట్టెలు చేసిరి; దాని రుచి క్రొత్త నూనె రుచి వలె ఉండెను. రాత్రి యందు మంచు పాళెము మీద కురిసినప్పుడు ఆమన్నా దాని వెంటనేపడెను." (11:8,9)

ఇది కూడా ఒక మహత్త్వమే. నలభయేళ్ళ తరువాత బనీ ఇస్రాయీల్ కోసం సహజ వనరులు సమకూరగానే ఈ అనుగ్రహ క్రమం ఆపివేయడం జరిగింది. ఇప్పుడు ఆ ప్రాంతంలో అంత అధికంగా పూరేళ్ళూ లేవు, మన్న్ కూడా ఎక్కడా కానరాలేదు. అన్వేషణ, పరిశోధన చేసేవారు ఆ ప్రాంతాన్ని గాలించారు. బైబిల్ ప్రకారం బనీ ఇస్రాయీల్ 40 ఏళ్ళు అరణ్యాల్లో తిరగాడిన చోటల్లా వెదికారు. వారికి మన్న్ ఎక్కడా కానరాలేదు. అయితే వాణిజ్యవేత్తలు, కొనుగోలు దారుల్ని మోసపుచ్చి మన్న్‌తో చేసిన 'హల్వా'(లేహ్యము) అంటూ ఏదో అమ్ముతూ తిరుగుతారు.

60. అంటే క్షమాపణకై నాలుగు షరతులు. ఒకటి, తౌబా– పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలడం, అంటే తలబిరుసుతనం, అవిధేయత, బహుదైవారాధన, తిరస్కార భావనల్ని మానుకోవడం. రెండు, విశ్వాసం, అంటే అల్లాహ్‌ను, ప్రవక్తను, దివ్యగ్రంథాన్ని, పరలోకాన్ని మనస్ఫూర్తిగా నమ్మడం. మూడు, సదాచరణ, అంటే అల్లాహ్, ప్రవక్తల బోధనల కనుగుణంగా సత్కార్యాలు చేయడం. నాలుగు, స్థయిర్యం, అంటే రుజుమార్గాన స్థిరచిత్తంతో నిలకడ చూపడం, తిరిగి తప్పుడు దారిన పడకపోవడం.

61. ఇక్కడి నుండి వచనక్రమం పైన పేర్కొన్న సంఘటనను అనుసరిస్తుంది. అంటే బనీ ఇస్రాయీల్‌కు వాగ్దానం చేయబడింది– మీరు తూర్‌కు కుడి ప్రక్కన నిలబడండి, నలభై రోజులు కడచిన తరువాత మీకు మార్గదర్శకత్వ బోధన అనుగ్రహించబడుతుంది అని.

62. ఈ వాక్యాన్నిబట్టి, హజ్రత్ మూసా (అ) తన జాతి వారిని దారిలోనే వదిలేసి తన ప్రభువును కలసుకునే కుతూహలంతో ముందుగానే వెళ్ళిపోయారని తెలుస్తోంది. తూర్‌కు కుడి ప్రక్కన, అంటే, బనీ ఇస్రాయీల్‌కు వాగ్దానం చేసిన చోట, ఇంకా బిడారు చేరకమునుపే హజ్రత్ మూసా (అ) ఒంటరిగా సాగిపోయారు, ముందే హాజరయి పోయారు. ఆ సందర్భంలో దైవం, ఆ దైవదాసుని మధ్య జరిగిన వ్యవహారాల వివరాలు ఆరాఫ్ సూరా: 17వ రుకూలో ఉన్నాయి. హజ్రత్ మూసా (అ) దైవదర్శనం కొరకు అర్థించడం, అల్లాహ్, నీవు నన్ను చూడలేవని పురమాయించడం, ఆపైన అల్లాహ్ ఒక కొండపైన కాస్త పరంజ్యోతిని ప్రసరింపజేసి దాన్ని పిండిపిండి చేసి

فَرَجَعَ مُوْسٰٓى اِلٰى قَوْمِهٖ غَضْبَانَ اَسِفًا ۚ قَالَ يٰقَوْمِ اَلَمْ يَعِدْكُمْ
رَبُّكُمْ وَعْدًا حَسَنًا ۚ اَفَطَالَ عَلَيْكُمُ الْعَهْدُ اَمْ اَرَدْتُّمْ
اَنْ يَّحِلَّ عَلَيْكُمْ غَضَبٌ مِّنْ رَّبِّكُمْ فَاَخْلَفْتُمْ مَّوْعِدِىْ ۝٨٦

86 మూసా తీవ్ర ఆగ్రహంతో బాధతో తన జాతి వారి కడకు మరిలాడు. వెళ్ళి అతను ఇలా అన్నాడు, "నా జాతి జనులారా, మీ ప్రభువు మీకు ఎంతో ఉత్తమమయిన వాగ్దానాలు చెయ్యలేదా?[64] మీకు ఏమన్నా కాలం మూడిందా?[65] లేదా మీరు మీ ప్రభువు ఆగ్రహాన్నే మీ పైకి కొనిదెచ్చుకోవాలని అనుకున్నారా – నాకు చేసిన వాగ్దానాన్ని జవదాటారేమిటీ?"[66]

వేయడం, హజ్రత్ మూసా (అ) స్పృహ తప్పి పడిపోవడం, ఆ తరువాత శిలా ఫలకాల పైన చెక్కిన ఆదేశాలు ప్రసాదించబడటం– ఇవన్నీ అప్పటి సంఘటనలే. ఇక్కడ ఆ సంఘటనల ఒక భాగం, అంటే బనీ ఇస్రాయీల్ గోపూజకు సంబంధించిన వృత్తాంతాన్ని గురించి ప్రస్తావించడం జరుగుతోంది. దీన్ని ప్రస్తావించిన ఉద్దేశ్యం, ఒక జాతిలో విగ్రహారాధన ఎలా ప్రారంభమవుతుందో మక్కా తిరస్కారులకు తెలుపడం, అలాంటప్పుడు దైవప్రవక్తలు తమ జాతిలో ఆ ఉపద్రవం తలెత్తడాన్ని చూసి ఎంతగా వ్యాకులపడతారో చూపడం.

63. ఇది ఆ వ్యక్తి పేరు కాదు, కేవలం సంబంధానికి ప్రస్ఫుట చిహ్నం మాత్రమే. ى ప్రయోగం ద్వారా తెలిసేదేమిటంటే, ఆ పదం ఏదో ఒక సంబంధాన్ని మాత్రమే సూచిస్తోంది. తెగతోనో, వంశంతోనో, స్థలంతోనో ఆ వ్యక్తికి సంబంధముంది. పైగా ఖుర్ఆన్ అతన్ని السامرى 'అస్సామిరీ' అని (ال అల్ చేర్చి) ప్రస్తావిస్తున్న దాన్నిబట్టి సామిరీ తెగ లేదా వంశం లేదా స్థలానికి చెందిన వారు చాలా మంది ఆ కాలంలో ఉండేవారని, వారిలో ప్రత్యేకమయిన ఒక 'సామిరీ' వ్యక్తి బనీ ఇస్రాయీల్‌లో బంగారు ఆవు దూడ పూజను వ్యాపింపజేశాడని తెలుస్తోంది. ఖుర్ఆన్‌లోని ఈ ప్రస్తావనకు ఇంతకు మించి విశదమయిన వ్యాఖ్యానం వాస్తవానికి అవసరం లేదు. కాని ఇది ప్రముఖమయిన అంశాల్లో ఒకటి. దీన్ని ఆధారం చేసుకుని క్రైస్తవ మిషనరీలు, ప్రత్యేకంగా ప్రాచ్యశాస్త్ర నిపుణులయిన పాశ్చాత్యులు ఖుర్ఆన్‌పై ఆక్షేపణలు లేవనెత్తడంలో హద్దులన్నీ మీరిపోయారు. వారి ప్రకారం ఇది (దైవం మన్నించుగాక) ఖుర్ఆన్ కర్త అజ్ఞానానికి నిరూపణ. ఇస్రాయీల్ సామ్రాజ్యానికి రాజధాని 'సామరియ' నగరం ఈ సంఘటన జరిగిన ఎన్నో శతాబ్దుల తరువాత క్రీ.పూ. 925 దాపులో నిర్మాణమయింది. ఆ తరువాత ఎన్నో శతాబ్దులకు ఇస్రాయీలీయులు, ఇస్రాయీలీయేతరుల మిశ్రమ సంతానం ఒకటి పుట్టుకువచ్చింది. వారు 'సామిరీ'లనే పేరుతో ప్రసిద్ధి చెందారు. ఆక్షేపణ చేసే వారి అభిప్రాయంలో, ఈ 'సామిరీ'లలో ఇతర బహుదైవారాధనా ప్రధానమయిన భ్రష్టతలతోపాటు బంగారు ఆవుదూడను పూజించే ఆచారం కూడా ఉండటాన, యూదుల ద్వారా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)కు దీని విషయంలో ఏదో వినికిడి ప్రాప్తమయి ఉంటుంది, అందువల్ల ఆయన దాని సంబంధం తీసుకువెళ్ళి హజ్రత్ మూసా (అ) కాలంతో కలిపివేశారు, ఈ విధంగా, అక్కడ బంగరు ఆవుదూడ పూజను ప్రారంభించిన వాడు ఒక సామిరీ వ్యక్తి అని ఒక కథ అల్లారు. ఇలాంటి ఆక్షేపణలనే వారు 'హామాన్' విషయంలోనూ సృష్టించారు. ఇతన్ని ఖుర్ఆన్ ఫిర్‌ఔన్‌కు మంత్రిగా అభివర్ణిస్తుంది. క్రైస్తవ మిషనరీలు, ప్రాచ్యశాస్త్రజ్ఞులు అతడు అఖ్‌సవీరస్ అనే ఈరాన్ చక్రవర్తి సభికుడయిన నాయకుడు 'హామాన్' అని ముడివేస్తారు. ఇదీ ఖుర్ఆన్ కర్త అజ్ఞానానికి మరో సాక్ష్యం అని అంటారు. బహుశా

قَالُوْا مَآ اَخْلَفْنَا مَوْعِدَكَ بِمَلْكِنَا وَلٰكِنَّا حُمِّلْنَآ اَوْزَارًا
مِّنْ زِيْنَةِ الْقَوْمِ فَقَذَفْنٰهَا فَكَذٰلِكَ اَلْقَى السَّامِرِيُّ ﴿٨٧﴾

87 - 89 వారు ఇలా బదులిచ్చారు, "మేము మీ పట్ల వాగ్దానాన్ని మా ఇష్టపూర్వకంగా జవదాట లేదు; జరిగిందేమిటంటే, జనుల ఆభరణాల వల్ల మాకు భారమెక్కువయిపోయింది, మేము కేవలం వాటిని తీసిపారవేశాము."[67] - తరువాత[68] అదే విధంగా సామిరీ కూడా ఏదో వేశాడు,

ఈ శాస్త్ర పరిశోధనా శిఖామణులు ప్రాచీన కాలంలో ఒక పేరుగల ఒకే వ్యక్తి లేదా తెగ లేదా స్థలం ఉండేదని ఊహించుకున్నారేమో. ఒకే పేరుగల ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులయినా రెండు తెగలయినా రెండు స్థలాలయినా ఉండే ఏ విధమయిన అవకాశమూ లేదని అనుకున్నారేమో. వాస్తవానికి సుమైరీ అన్నది ప్రాచీన చరిత్రలో అత్యంత ప్రసిద్ధమయిన జాతి. అది హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) కాలంలో ఇరాక్, దాని చుట్టుపట్ల ప్రాంతాల్లో వ్యాపించి ఉండేది. హజ్రత్ మూసా (అ) కాలంలో ఆ జాతి ప్రజలు లేదా దాని ఏదయినా శాఖకు చెందిన వారు ఈజిప్ట్‌లో 'సామిరీ'లనబడే అవ కాశం అధికంగా ఉంది. పోతే ఉత్తర పాలస్తీనా ప్రజలు తరువాతి కాలంలో 'సామిరీ' లనబడటానికి ఆధారమయిన స్వయంగా ఈ 'సామరియా' మూలాన్ని కూడా గమనించండి; బైబిల్ ప్రకారం ఇస్రాయీల్ పరిపాలకుల్లో ఉమరి అనే రాజ్య పరిపాలకుడు 'సమర్' పేరుగల ఒక వ్యక్తి నుండి ఒక కొండను కొన్నాడు. దాని మీద అతను తన రాజధానిని నిర్మించాడు. ఆ కొండ అసలు పాత యజమాని పేరు 'సమర్' కాబట్టి ఆ పట్టణం పేరు 'సామరియ' అని పెట్టాడు. (రాజులు మొదటి గ్రంథం : 16:24). దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, 'సామరియ' ఉనికిలోకి వచ్చేముందే 'సమర్' పేరుగల వ్యక్తులు ఉండేవారు, వారితో సంబంధమున్న వంశమయినా, తెగలయినా 'సామిరీ' అని పేరు పెట్టుకోవడం, స్థానాల పేరు 'సామరియ' అని పెట్టుకోవడం కనీసం సాధ్యమే అని మాత్రం తప్పక చెప్పవచ్చు.

64. 'మంచి వాగ్దానం చేయలేదా?" అని కూడా అనువ దించవచ్చు. పైన మేము అవలంబించిన అనువాదానికి భావం, నేటి వరకు మీ ప్రభువు మీకు ఏ ఏ మేళ్ళ వాగ్దానాలు చేశాడో అవన్నీ మీకు ప్రాప్తిస్తూనే ఉన్నాయి. మిమ్మల్ని ఈజిప్ట్ నుండి సురక్షితంగా బయట పడేలా చేశాడు, బానిసత్వం నుండి విముక్తి కలిగించాడు, మీ శత్రువును సర్వనాశనం చేశాడు, ఈ ఎడారుల్లో, కొండ ప్రాంతాల్లో నీడ, తిండి ఏర్పాటు చేశాడు. ఈ మంచి వాగ్దానాలన్నీ నెరవేరలేదా? రెండవ అనువాదానికి భావం, షరీఅత్ (ధర్మశాస్త్రం), మార్గబోధన ప్రసాదిస్తామని మీకు చేసిన వాగ్దానం, మీ దృష్టిలో శుభకరమయినదీ మేలయినదీ కాదా? అన్నది.

65. మరో అనువాదం, "వాగ్దానం నెరవేరడంలో చాలా ఆలస్యం జరిగిందా, మీరు ఏ మాత్రం ఓపిక పట్టలేక పోయారు?"అని కూడా కావచ్చు. మొదటి అనువాదం రీత్యా భావం, మీకు అల్లాహ్ ఇప్పుడిప్పుడే మహోజ్వల మయిన ఉపకారాలు చేశాడు. అవి మీకు లభించి ఎంతో సుదీర్ఘకాలం గడిచిందా, మీరు వాటిని మరచిపోవడానికి? మీకు కష్టకాలం దాటిపోయి యుగాలు గడిచిపోయాయా మీరు మత్తుగొని తడబడటానికి? రెండో అనువాదానికి భావం స్పష్టంగా ఉంది. మార్గబోధన ప్రసాదించే వాగ్దానం నెరవేరడంలో ఏమయినా ఆలస్యం జరిగిందా, దాన్నీ ఒక సాకుగా, కారణంగా మీరు చూపడానికి?

66. దీని ఉద్దేశం, ప్రతి జాతి తన ప్రవక్తకు చేసే వాగ్దానం, అతన్ని అనుసరించే వాగ్దానం, అతను అందజేసిన మార్గదర్శకత్వంపైన స్థిరంగా నిలబడే వాగ్దానం, అల్లాహ్ తప్ప మరెవ్వరి దాస్యమూ చెయ్యమనే వాగ్దానం.

67. ఇది, సామిరీ పరచిన మోసంలో చిక్కుకున్న వారి

فَاَخْرَجَ لَهُمْ عِجْلًا جَسَدًا لَّهٗ خُوَارٌ فَقَالُوْا هٰذَآ اِلٰهُكُمْ وَاِلٰهُ مُوْسٰى ۙ فَنَسِيَ ﴿٨٨﴾

اَفَلَا يَرَوْنَ اَلَّا يَرْجِعُ اِلَيْهِمْ قَوْلًا ۙ وَّلَا يَمْلِكُ لَهُمْ ضَرًّا وَّلَا نَفْعًا ﴿٨٩﴾ ع ٤

మరి, ఒక దూడ బొమ్మను చేసి వారి కోసం తీసుకువచ్చాడు, అందులో నుంచి ఎద్దు వంటి ధ్వని వెలువడేది. జనం ఎలుగెత్తి చాటారు, 'ఇదే మీ ఇలవేలుపు, మూసా దైవం కూడా, మూసా దీన్ని మరచిపోయాడు'. వారు చూడటం లేదా, అది వారి మాటకు బదులూ ఇవ్వదు, వారి లాభనష్టాల ఏ అధికారమూ దానికి లేదని? ع 4

సాకు. వారు చెప్పేదాని ప్రకారం, వారు తమ ఆభరణాలు పడవేశారు. మా సంకల్పం, ఉద్దేశ్యం, దూడ చేయాలన్నది కాదు. ఏమి చేయనున్నారో కూడా మాకు తెలియదు. ఆ తరువాత జరిగిన సంఘటన చాలా విచిత్రమయింది, మేము దాన్ని చూసి అప్రయత్నంగా బహుదైవారాధనకు లోనయ్యాము.

"జనుల ఆభరణాల వల్ల మాకు భారమెక్కువయి పోయింది." దీని సాధారణ భావం, ఈజిప్ట్ సంప్రదాయా లననుసరించి మా పురుషులూ స్త్రీలు తొడిగిన అతిభార మయిన ఆభరణాలు ఈ అరణ్యవాసంలో భారంగా పరిణమించాయి, ఈ బరువును ఎక్కడెక్కడ మోసుకుంటూ తిరగాలో మాకు ఏమీ తోచలేదు అన్నది. కాని బైబిల్ చెప్పేదేమిటంటే, ఈజిప్ట్ నుండి బయలుదేరేటప్పుడు ఇస్రాయీలీయుల ఇంటిల్లిపాది స్త్రీ పురుషులు తమ పొరుగువారయిన ఈజిప్ట్ వాసుల్ని అడిగి అరువుగా తీసుకున్న ఆభరణాలివి. ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ పొరుగు వారిని దోచుకుని రాత్రికి రాత్రి ఉడాయించి 'హిజ్రత్'కు బయల్దేరారన్నమాట! ఈ నైతిక ఘనకార్యం ప్రతి బనీ ఇస్రాయీల్ వ్యక్తి స్వయంగా తాను మాత్రమే నిర్వర్తించాడంటే అదీ కాదు, ఈ శుభకార్యాన్ని దైవప్రవక్త హజ్రత్ మూసా (అ) వారికి నేర్పారు, పైగా ప్రవక్తకు కూడా దీన్ని బోధించింది స్వయాన దేవుడుగారే, బైబిల్, నిర్గమ కాండంలో ఇలా సెలవిస్తుంది:

> "మరియు దేవుడు మోషేతో నిట్లనెను.... నీవు వెళ్ళి ఇస్రాయేలీయుల పెద్దలను పోగుచేసి..... వారితో చెప్పుము.... మీరు వెళ్ళునప్పుడు వట్టి చేతులతో వెళ్ళరు. ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింట నుండు దానిని వెండి నగలను బంగారు నగలను వస్త్రములను ఇమ్మని అడిగి తీసికొని, మీరు వాటిని మీ కుమారులకు మీ కుమార్తెలకు ధరింపజేసి ఐగుప్తీయులను దోచుకొందురనెను." (నిర్గమ : 3 : 15-22).

> "మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - ... కాబట్టి తన చెలికాని యొద్ద ప్రతి పురుషుడు తన చెలికత్తె యొద్ద ప్రతి స్త్రీయును వెండి నగలను బంగారు నగలను అడిగి తీసికొనుడని ప్రజలతో చెప్పుము. యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను." (11: 1-3)

> "ఇశ్రాయేలీయులు మోషే మాట చొప్పున చేసి ఐగుప్తీ యుల యొద్ద వెండి నగలను బంగారు నగలను వస్త్రములను అడిగి తీసికొనిరి. యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను గనుక వారు వారికి కావలసిన వాటిని ఇచ్చిరి. అట్లు వారు ఐగుప్తీయులను దోచుకొనిరి. (12 : 35-36)

విచారకరమయిన విషయమేమిటంటే, ముస్లిమ్ వ్యాఖ్యా తలు కూడా ప్రస్తుత ఆయత్ వ్యాఖ్యానంలో బనీ ఇస్రా యీల్‌లో ప్రచారమున్న ఈ ఉల్లేఖనాన్ని కళ్ళు మూసుకుని ఉటంకించారు. వారి ఈ పొరపాటు కారణంగా ముస్లిము ల్లోనూ పైన పేర్కొన్న ఆభరణాల ఈ భారం ఇలా దోచుకు వచ్చినదే అనే అభిప్రాయం వ్యాప్తి చెందింది.

ఆయత్‌లోని రెండవ భాగం, "మేము కేవలం వాటిని

وَلَقَدْ قَالَ لَهُمْ هٰرُوْنُ مِنْ قَبْلُ يٰقَوْمِ اِنَّمَا فُتِنْتُمْ بِهٖ ۚ وَاِنَّ رَبَّكُمُ الرَّحْمٰنُ
فَاتَّبِعُوْنِيْ وَاَطِيْعُوْٓا اَمْرِيْ ۝ قَالُوْا لَنْ نَّبْرَحَ عَلَيْهِ عٰكِفِيْنَ حَتّٰى يَرْجِعَ اِلَيْنَا مُوْسٰى ۝

90 - 91 హారూన్ (మూసా రాకకు) పూర్వమే వారికి ఇలా చెప్పి పెట్టాడు, "జనులారా, మీరు దీని మూలంగా పరీక్షా ఉపద్రవంలో పడిపోయారు, మీ నిజ ప్రభువయితే కృపాకరుడు రహ్మాన్, కాగా, మీరు నన్ను అనుసరించండి, నా మాటను పాటించండి." కాని వారు అతనికి చెప్పివేశారు, "మేమయితే దీనినే పూజిస్తూ ఉంటాము– మూసా తిరిగిరానంత వరకు."[69]

తీసిపారవేశాము" అనే దాని భావం మాకు అర్థమయినది ఏమిటంటే, తమ ఆభరణాలను మోసుకుంటూ తిరగడం పట్ల జనం విసుగొందినప్పుడు పరస్పరం సంప్రదించుకుని ఆభరణాలన్నీ ఒకచోట ప్రోగుచేయాలని, ఎవరి బంగారు ఎంత ఉందో, ఎవరి వెండి ఎంత ఉందో వ్రాసిపెట్టుకోవాలని, ఆ తరువాత వాటినన్నింటినీ కరిగించి ముద్దలుగా, కడ్డీలుగా పోతపోసి పెట్టుకోవాలని, అలా జాతి సామగ్రి అంతటితోపాటు దాన్ని గాడిదలు, ఎడ్లపైన మోపి తీసుకువెళ్ళవచ్చు అని నిర్ణయమయి ఉంటుంది. కనుక ఈ నిర్ణయానుసారం ప్రతి ఒక్కరు తన ఆభరణాలు తెచ్చి కుప్పలో పడవేస్తూ ఉండి ఉంటారు.

68. ఇక్కడి నుండి పేరాగ్రాఫ్ చివరి వరకు విషయాన్ని పరిశీలనగా చూస్తే జాతి ఇచ్చిన జవాబు "తీసిపార వేశాము" వద్ద ముగిసిందని స్పష్టంగా తెలుస్తోంది. తరువాతి వివరాలన్నీ అల్లాహ్ స్వయంగా తెలుపుతున్నాడు. దీన్నిబట్టి బోధపడే వాస్తవ స్వరూపం ఏమిటంటే, జనులు రానున్న ఉపద్రవం పట్ల ఏమీ తెలియక తమ తమ ఆభరణాలు తెచ్చి రాశిగా పోస్తూ పోయారు. సామిరీగారు కూడా వారిలో ఉన్నారు. తరువాత నగల్ని కరిగించి పోత పోసే బాధ్యత సామిరీగారు తాను తీసుకుని ఉంటారు. పిదప యుక్తితో బంగారు ముద్దలు, కడ్డీలు తయారు చేయడానికి బదులు ఒక దూడ విగ్రహం పోత నుండి వెలికి వచ్చేలా చేశారు; అందులో నుంచి ఎద్దు రంకెలాంటి శబ్దం వచ్చేది. ఈ విధంగా 'సామిరీ' జాతిని మోసపుచ్చాడు; "నేను కేవలం బంగారును కరగబెట్టాను, నా తప్పు అంతే, మీ దేవుడు తానే ఈ రూపంలో ప్రత్యక్షమయ్యాడు" అని బొంకాడు.

69. దీనికి భిన్నంగా దూడను నిర్మించే, దాన్ని ఆరాధ్య దైవంగా నిర్ణయించే మహాపాతకం చేసింది హజ్రత్ హారూన్ (అ) అని బైబిల్ నిందారోపణ చేస్తుంది:

> "మోషే కొండ దిగకుండా తడవు చేయుట ప్రజలు చూచినప్పుడు ఆ ప్రజలు అహరోను నొద్దకు కూడి వచ్చి –లెమ్ము, మా ముందర నడుచుటకు ఒక దేవతను మా కొరకు చేయుము. ఐగుప్తులో నుండి మమ్మును రప్పించిన ఆ మోషే అనువాడు ఏమాయెనో మాకు తెలియదని అతనితో చెప్పిరి. అందుకు అహరోను – మీ భార్యలకు మీ కుమారులకు మీ కుమార్తెలకు చెవులనున్న బంగారు పోగులను తీసి నా యొద్దకు తెండని వారితో చెప్పగా ప్రజలందరు తమ చెవులనున్న బంగారు పోగులను తీసి అహరోను నొద్దకు తెచ్చిరి. అతడు వారి యొద్ద వాటిని తీసికొని పొగరుతో రూపమును ఏర్పరచి దానిని పోతపోసిన దూడగా చేసెను. అప్పుడు వారు – ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తు దేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అనిరి. అహరోను అది చూసి దాని యెదుట ఒక బలిపీఠము కట్టించెను. మరియు అహరోను – రేపు యెహోవాకు పండుగ జరుగునని చాటించెను." (నిర్గమ : 32 : 1–5)

ఈ తప్పుడు ఉల్లేఖనం బనీ ఇస్రాయీల్‌లోనూ ప్రసిద్ధమవ డానికి ఒక కారణం, ఆ సామిరీ వ్యక్తి పేరు కూడా హారూన్ అనేదే కావడమూ సాధ్యమే, తరువాతి తరాలు ఈ హారూన్ పేరును ప్రవక్త హారూన్ (అ) పేరుగా

قَالَ يٰهٰرُوْنُ مَا مَنَعَكَ اِذْ رَاَيْتَهُمْ ضَلُّوْٓا ﴿۹۲﴾ اَلَّا تَتَّبِعَنِ ؕ اَفَعَصَيْتَ اَمْرِيْ ﴿۹۳﴾

قَالَ يَبْنَؤُمَّ لَا تَاْخُذْ بِلِحْيَتِيْ وَلَا بِرَاْسِيْ ۚ اِنِّيْ خَشِيْتُ اَنْ تَقُوْلَ فَرَّقْتَ

بَيْنَ بَنِيْٓ اِسْرَآءِيْلَ وَلَمْ تَرْقُبْ قَوْلِيْ ﴿۹۴﴾ قَالَ فَمَا خَطْبُكَ يٰسَامِرِيُّ ﴿۹۵﴾

92 - 93 మూసా (జాతి వారిని మందలించిన తరువాత, హారూన్ వైపునకు మరలి) అన్నాడు, "హారూన్, వీరు దారితప్పిపోతున్నారని నీవు గమనించినప్పుడు, నా విధానం ప్రకారం ఆచరించకుండా నిన్ను చెయ్యిపట్టి ఆపిన విషయం ఏమిటి? నీవు నా ఆదేశాన్నే అతిక్రమించావా?"[70]

94 సమాధానంగా హారూన్ చెప్పాడు, "నా మాతృనందనా? నా గడ్డాన్నీ పట్టుకోకు, నా తల జుత్తు పట్టీ లాగకు,[71] నాకు ఒక విషయం పట్ల భయం కలిగింది, నీవు వచ్చి, 'బనీ ఇస్రాయీల్‌లో నీవు చీలిక తెచ్చావు, నా మాటను ఖాతరూ చెయ్యలేదు' అని నీవంటావని సంకోచించాను."[72]

95 మూసా అడిగాడు, "మరి సామిరీ, నీ వ్యవహారం ఏమిటీ?"

కలగాపులగం చేసుకున్నారేమో. కాని నేడు క్రైస్తవ మిషనరీలు, పాశ్చాత్యులయిన ప్రాచ్య శాస్త్రజ్ఞులు, ఖుర్ఆన్ ఇక్కడ కూడా తప్పనిసరిగా పొరపడిందని, దూడను దైవంగా చేసింది పవిత్ర ప్రవక్తగారేనని, ఆయనకు అంటిన ఆ మచ్చను ప్రక్షాళించి ఖుర్ఆన్ చేసిన ఉపకారమేమీ లేదు పైగా అది తప్పు చేసిందని పట్టుపడతారు. ఇదీ వారి మొండితనానికి నిదర్శనం. అయితే కొన్ని పంక్తులు ముందుకు సాగి స్వయంగా బైబిలే తన తప్పుడు ప్రకటనను ఎలా బట్టబయలు చేస్తుందో వారికి మాత్రం కానరాదు. అదే అధ్యాయంలోని చివరి పది వచనాలలో బైబిల్ చెప్పిన దాని ప్రకారం, హజ్రత్ మూసా (అ) ఆ తరువాత బనీలావీ (లేవీయులు)ని ప్రోగు చేసి దేవుని ఈ ఆదేశం వినిపిస్తారు: ఎవరయితే దైవానికి సహవర్తులు కల్పించే ఈ మహాపాతకానికి పాల్పడ్డారో వారిని సంహరించాలి. ప్రతి విశ్వాసి గోపూజకు ఒడిగట్టిన సోదరుని, తన మిత్రుని, తన పొరుగువానిని స్వయంగా తన చేతులారా సంహరించాలి. తదనుగుణంగా ఆ రోజున మూడు వేల మంది సంహరించబడ్డారు. అయితే ఒక ప్రశ్న, హజ్రత్ హారూన్‌ని ఎందుకు వదలివేయడం జరిగింది? నిజంగా ఆయనే ఈ అపరాధానికి ఆద్యుడూ ప్రారంభకుడూ అయినట్లయితే ఆయన్ని ఈ జనసంహారం నుండి మాఫీ ఇవ్వడానికి కారణ మేముంది? 'మూసా, మేమయితే మా అపరాధులయిన సోదరుల్ని, మిత్రుల్ని, పొరుగువారిని మా చేతులారా సంహరించాలని మాకు ఆదేశాలిస్తున్నావు, కాని స్వయంగా నీ సోదరునిపై చెయ్యెత్తవు, నిజానికి ఇందులో మూల అపరాధి అతనే గదా?' అని బనీ లావీ అడిగేవారు కారా? ఇంకా కాస్త ముందుకు సాగిన తరువాత, హజ్రత్ మూసా (అ) దైవం సమక్షంలో బనీ ఇస్రాయీల్ పాపాన్ని క్షమించ మని, లేకపోతే నా పేరు నీ గ్రంథం నుండి తుడిచివేయ మని అర్థించినట్లు వివరించబడి ఉంది. దాని మీదట అల్లాహ్, "ఎవడు నా యెదుట పాపము చేసెనో వానిని నా గ్రంథములో నుండి తుడిచివేయుదును" అన్నాడు. (నిర్గమ: 32:33).కాని హజ్రత్ హారూన్ పేరు తుడిచి వేయబడలేదన్నది మనకు బాగా తెలుసు. దీనికి భిన్నంగా ఆయన్ని, ఆయన సంతతిని బనీ ఇస్రాయీల్‌లో అత్యంత గౌరవనీయ బాధ్యత, అంటే బనీ లావీ నాయ కత్వం, మక్దిస్ (పవిత్ర మందిరం) యాజకత్వం ఇచ్చి సత్కరించడం జరిగింది (సంఖ్య : 18:1-7). బైబిల్‌లోని అంతస్సాక్ష్యం, అందులోని గత ప్రకటనను ఖండిస్తూ ఖుర్ఆన్ వివరణను ధ్రువపరచడం లేదా?

قَالَ بَصُرْتُ بِمَا لَمْ يَبْصُرُوْا بِهٖ فَقَبَضْتُ قَبْضَةً مِّنْ اَثَرِ الرَّسُوْلِ
فَنَبَذْتُهَا وَ كَذٰلِكَ سَوَّلَتْ لِيْ نَفْسِيْ ﴿۹۶﴾ قَالَ فَاذْهَبْ فَاِنَّ لَكَ فِي
الْحَيٰوةِ اَنْ تَقُوْلَ لَا مِسَاسَ ۖ وَاِنَّ لَكَ مَوْعِدًا لَّنْ تُخْلَفَهٗ ۚ وَانْظُرْ اِلٰٓى
اِلٰهِكَ الَّذِيْ ظَلْتَ عَلَيْهِ عَاكِفًا ۜ لَّنُحَرِّقَنَّهٗ ثُمَّ لَنَنْسِفَنَّهٗ فِي الْيَمِّ نَسْفًا ﴿۹۷﴾

96 అతను సమాధానం ఇచ్చాడు, "వీరికి కనిపించని దానిని నేను చూశాను, కాగా నేను ప్రవక్త అడుగుజాడల నుండి గుప్పెడు మన్ను తీసుకుని దాన్ని వేశాను. నా ఆంతర్యం నాకు అలాగే తలపించినది."[73]

97 - 98 మూసా పలికాడు, "సరే ఇక వెళ్ళు, ఇకపై జీవితాంతం నీవు, 'నన్ను ముట్టుకోవద్దు' అని చాటుతూనే గడపాలి.[74] నీ కొరకు విచారణ సమయం ఒకటి నిర్ణయమయి ఉంది, అది నీచేత ఎంతమాత్రం దాటనలవికానిది. చూడు, నీవు ఎంతో మక్కువ పెంచుకున్న దేవుణ్ణి, ఇప్పుడే మేము దాన్ని కాల్చివేస్తాము, పిండిపిండి చేసి సముద్రంలో పారజేస్తాము.

70. ఆదేశం అంటే పర్వతానికి వెళ్ళే సమయాన, తన స్థానంలో హజ్రత్ హారూన్‌ని బనీ ఇస్రాయీల్ నాయకత్వపు స్థానంలో నియమించిన సమయాన హజ్రత్ మూసా (అ) ఇచ్చిన ఆదేశమని అర్థం. ఆరాఫ్ సూరాలో దాన్ని ఈ విధంగా తెలుపడం జరిగింది, మూసా (బయలుదేరుతూ) తన సోదరుడు హారూన్‌తో ఇలా అన్నాడు, "నా జాతికి నేను లేనప్పుడు నా తరఫున నీవే నాయకత్వం వహించాలి, చూడు, సంస్కరణా విధానాన్నే ఆచరించాలి, కల్లోల జనకుల పద్ధతులు అనుసరించరాదు." (ఆరాఫ్ : 142)

71. హజ్రత్ మూసా(అ) తమ్ముడే అయినా హోదాని బట్టి పెద్దవారు, హజ్రత్ హారూన్ అన్నే అయినా హోదానను సరించి చిన్నవారు. అందువల్ల మేము ఈ ఆయత్‌ల అనువాదంలో ఈ తారతమ్యాన్ని పాటించే ప్రయత్నం చేశాము.

72. హజ్రత్ హారూన్ ఇచ్చిన సమాధానానికి భావం, జాతి సమైక్యంగా ఉండటం అన్నది అది సన్మార్గాన ఉన్న దానికన్నా ప్రాముఖ్యంగల విషయం అని అర్థం కాదు. ఇంకా ఐకమత్యం అన్నది బహుదైవారాధన ఆధారంగా ఏర్పడినా, విభేదాలకన్నా మంచిదన్నదీ, ఆ విభేదం సత్యాసత్యాల మధ్య జరిగినా అదే మేలన్నదీ దీని ఉద్దేశం కాదు. ఈ ఆయత్ ద్వారా ఇలాంటి భావం ఎవరయినా గ్రహిస్తే ఖుర్ఆన్ ద్వారా రుజుమార్గం కాదు, అపమార్గం గ్రహిస్తారు. హజ్రత్ హారూన్ (అ) చెప్పిన మాటను పూర్తిగా అర్థం చేసుకునేందుకు ఈ ఆయత్‌ని ఆరాఫ్ సూరా 150వ ఆయత్‌తో కలిపి చదవాలి. అక్కడ ఆయనిలా పలికారు, "నా మాతృనందనా, వీరు నన్ను లోబరచుకున్నారు, నన్ను దాదాపు చంపివేసినంత పని చేశారు. కాగా శత్రువులకు నన్ను అపహసించే అవకాశమివ్వకు, ఈ దుర్మార్గుల్లో నన్నూ చేర్చబాకు." ఇక ఈ రెండు ఆయత్‌లను కలిపి చూడండి, జరిగిన వృత్తాంత స్వరూపం ఇలా ముందుకు వస్తుంది. హజ్రత్ హారూన్ వారిని అపమార్గం పట్టకుండా ఆపడానికి శాయశక్తులా ప్రయత్నించారు. కాని వారు ఆ మహనీయునికి వ్యతిరేకంగా కలతను రేపారు. ఆయన్ని అంతమొందించేందుకు ఉద్యుక్తులయ్యారు. గత్యంతరం లేక ఆయన, హజ్రత్ మూసా (అ) రాకకు పూర్వమే ఇక్కడ అంతర్యుద్ధం ప్రారంభమవుతుందో ఏమో అన్న సంశయంతో మౌనం వహించారు. లేకపోతే ఆయన

వచ్చి, నీవు పరిస్థితుల్ని పరిష్కరించలేకపోతే వ్యవహారాలను ఈ స్థాయికి ఎందుకు విషమింపజేశావు, నేను వచ్చేవరకు ఎందుకు నిరీక్షించలేదు అని నిందిస్తాడేమోనని ఊరకున్నారు. ఆరాఫ్ సూరా ఆయత్‌లోని చివరి మాటల ప్రకారం, జాతిలోనూ ఉభయ సోదరులకూ కొందరు శత్రువులుండేవారని ద్యోతకమవుతోంది.

73. ఈ ఆయత్ వ్యాఖ్యానంలో రెండు వర్గాల వారు వింతయిన అర్థాలు తీసే ప్రయత్నాలు చేశారు.

ఒక వర్గంలో ప్రాచీన వ్యాఖ్యాతలు, ప్రాచీన విధానాన్ని అవలంబించే వ్యాఖ్యాతలు అత్యధికంగా ఉన్నారు. వారు దీని భావం ఈ విధంగా చెబుతారు, "సామిరీ, 'రసూల్' (సందేశకుడు) అంటే హజ్రత్ జిబ్రయీల్‌ని అటుగా వెడుతూ ఉండగా చూశాడు, ఆయన అడుగుజాడల నుండి పిడికెడు మన్ను తీసుకున్నాడు, దాన్ని ఆ దూడ విగ్రహం మీద పోయగానే దాని మహిమ వల్ల దూడలో జీవం ఉట్టిపడింది. అది సజీవమయిన దూడలా రంకె వేయ సాగింది." వాస్తవానికి ఖుర్ఆన్ ఇలా జరిగిందని అనడం లేదు, అది చెప్పేది కేవలం, హజ్రత్ మూసా అతన్ని నిలదీస్తే సామిరీ సమాధానంగా ఈ కట్టు కథ కల్పించాడని మాత్రమే అంటోంది. అలాంటప్పుడు వ్యాఖ్యాతలు దీన్ని వాస్తవంగానే జరిగిన ఘటన అనీ, ఖుర్ఆన్ చెప్పిన యదార్థమని ఏ విధంగా అనుకున్నారో అర్థమే కాదు.

మరో వర్గం సామిరీ మాటలకు వేరే అర్థాలే తొడుగుతుంది. దాని ప్రకారం సామిరీ చెప్పేదేమిటంటే, "నాకు 'రసూల్' (సందేశహరుడు) అంటే హజ్రత్ మూసాలోనూ లేదా ఆయన ధర్మంలోను ఇతరులకు కానరాని బలహీనత అగుపడింది. అందువల్ల నేను కొంతవరకయితే దాని అడుగుజాడల్ని అనుసరించాను, కాని తరువాత దాన్ని వదలివేశాను" అన్నది. ఈ భావం తొలుత అబూ ముస్లిమ్ ఇస్ఫహానీకి తట్టింది. తరువాత ఇమామ్ రాజీ దాన్ని తన వ్యాఖ్యానంలో ఉటంకించి దాని పట్ల తన మెచ్చుకోలును ప్రదర్శించారు. ఇప్పుడు ఆధునిక విధానాన్ని అనుసరించే వ్యాఖ్యాతలు సర్వసాధారణంగా దీనికే ప్రాధాన్యతనిస్తున్నారు. కాని ఈ మహానుభావులు ఒకటి మరచిపోతున్నారు. ఖుర్ఆన్ నుడికట్టు రీతిలో, చిక్కు ప్రశ్నల భాషలో అవతరించలేదు. అది అత్యంత స్పష్టమయిన, సుబోధకయిన, ప్రస్ఫుటమయిన అరబీ భాషలో అవతరించింది. దీన్ని ఒక సాధారణ అరబ్బు తన భాషలోని ప్రసిద్ధ నుడికారాన్ని అనుసరించి అర్థం చేసుకోగలుగుతాడు. సామిరీ చెప్పదలచిన ఆ భావాన్ని వ్యక్తం చేయడానికి అరబీ భాషలో ఈ ఆయత్‌లో ప్రయోగించిన పదాలను ప్రయోగిస్తారంటే అరబీ భాష, దాని ప్రసిద్ధ నుడికారం, నానుడులను గురించి తెలిసిన ఏ వ్యక్తి అయినా ఎంతమాత్రం ఒప్పుకోడు. ఒక సాధారణ అరబ్బు కూడా ఈ పదాలను విని ఈ మహానుభావులు విశదీకరించే భావాన్ని ఎన్నటికీ గ్రహించలేడు. ఒక పదానికి, విభిన్న నానుడులలో ఉద్దేశించే విభిన్న భావాలను నిఘంటువు గ్రంథాల్లో వెదకడం, ఒక సాధారణ అరబ్బు సుతరామూ ప్రయోగించని వచనంలో వాటిలో ఏదో ఒక భావాన్ని అతికించడం భాషా ప్రావీణ్యమనిపించుకోదు కాని, మాటకారితనపు విన్యాసమని తప్పక అనిపించుకుంటుంది. ఎవరయినా 'ఫర్‌హంగె ఆసిఫియా' (ప్రసిద్ధ ఉర్దూ నిఘంటువు) చేత పట్టుకుని, ఈ పెద్దల ఉర్దూ వ్రాతల్లోనో, లేదా ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ తీసుకొని వీరి ఇంగ్లీషు వ్రాతల్లోనో, సూర్యరాయాంధ్ర నిఘంటువు తీసుకుని తెలుగు వ్రాతల్లోనో ఇలాంటి విన్యాసాలు చేసి చూపిస్తే బహుశా తమ రచనలకు రెండు మూడు భాష్యాలు వినగానే ఈ మహానుభావులు పెడబొబ్బలు పెడతారేమో! సాధారణంగా ఖుర్ఆన్‌లో ఇలాంటి భావార్థాలు వెదకడమన్నది జరిగిందంటే దాని భావం, ఎవరయినా ఒక ఆయత్‌లోని అతి సాధారణ, స్పష్టమయిన భావాన్ని గమనించి తన తెలివిని బట్టి, ఇక్కడ దేవుడుగారు చాలా అజాగ్రత్తగా వ్యవహరించాడని భావించి ఉంటాడు. అందువల్ల తాను ముందుకు వచ్చి ఆయన మాటను చక్కదిద్ది ఆయన చెప్పినది మరుగునపడి, జనం ఆయన్ని అపహసించకుండా ఉండేలా సర్దిపెట్టాలని అనుకుంటున్నాడన్న మాట!

ఈ ఆలోచనా విధానాన్ని వదలిపెడితే ఈ ప్రవచన క్రమంలో ఈ ఆయత్‌ని ఏ వ్యక్తి చదివినా, దీన్ని సునాయాసంగా ఇలా అర్థం చేసుకుంటాడు: సామిరీ ఒక

إِنَّمَآ إِلَٰهُكُمُ ٱللَّهُ ٱلَّذِى لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۚ وَسِعَ كُلَّ شَىْءٍ عِلْمًا ﴿٩٨﴾ كَذَٰلِكَ نَقُصُّ عَلَيْكَ
مِنْ أَنۢبَآءِ مَا قَدْ سَبَقَ ۚ وَقَدْ ءَاتَيْنَٰكَ مِن لَّدُنَّا ذِكْرًا ﴿٩٩﴾ مَّنْ أَعْرَضَ عَنْهُ
فَإِنَّهُۥ يَحْمِلُ يَوْمَ ٱلْقِيَٰمَةِ وِزْرًا ﴿١٠٠﴾ خَٰلِدِينَ فِيهِ ۖ وَسَآءَ لَهُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ حِمْلًا ﴿١٠١﴾

జనులారా, మీ దేవుడయితే ఒకే ఒక్క అల్లాహ్ మాత్రమే, ఆయన తప్ప మరే దేవుడు లేడు, ప్రతిదానికీ ఆయన జ్ఞానం పరివేష్టించి ఉంది.”

99 - 112 ముహమ్మద్,[75] ఈ విధంగా పూర్వం కడచిన సంఘటనల సమాచారం మేము నీకు వినిపిస్తూ ఉన్నాము. ఇంకా మేము ప్రత్యేకంగా మా వద్ద నుంచి ఒక ‘జ్ఞాపిక’ (హితబోధ)ను నీకు ప్రసాదించాము.[76] దానికి విముఖుడయినవాడు ప్రళయదినాన భరించలేని పాపభారాన్ని మోయవలసి ఉంటుంది, ఇలాంటి వారంతా నిత్యం దాని పీడనకు లోనయ్యే ఉంటారు, ప్రళయ దినాన వారికి (ఈ అపరాధ బాధ్యత) ఎంతో బాధాకరమయిన భారమయిపోతుంది;[77]

కల్లోల జనకుడయిన వ్యక్తి, అతడు బాగా ఆలోచించి ఒక బలవత్తరమయిన కుట్రతో, వంచనా శిల్పంతో ఒక పథకాన్ని రచించాడు. అతడు బంగారు దూడను చేసి అందులో ఏదో ఉపాయం ద్వారా రంకెలాంటి శబ్దం వచ్చేలా చేయడమేకాక జాతిలోని అవివేకులు, బుద్ధిహీనులయిన జనులనందరినీ మోసపుచ్చాడు. అంతేకాక స్వయాన హజ్రత్ మూసా (అ) సమక్షంలో ఒక వంచనా పూర్వకమయిన గాథను సృష్టించి వినిపించగలిగే సాహసం చేశాడు. ఇతరులెవరికీ కనిపించనిది తనకు అగుపడిందని ప్రకటించాడు. దానితోపాటు ఒక కథ అల్లాడు. సందేశహరుని పాద చిహ్నాల పిడికెడు ధూళి ఈ మహిమను సృష్టించింది అని బుకాయించాడు. సందేశహరుడంటే జిబ్రీల్ (అ) కూడా కావచ్చు, ప్రాచీన వ్యాఖ్యాతలు అలానే అనుకున్నారు. కాని ‘రసూల్’ (సందేశహరుడు) హజ్రత్ మూసా (అ) అని అనుకుంటే ఇది అతని మరో వంచనా శిల్పం. అతను ఆ విధంగా హజ్రత్ మూసా (అ)కు మానసికమయిన లంచం ఇవ్వాలనుకున్నాడు, ఆయన తన పాద ధూళి మహిమగా దాన్ని భావించి ఉప్పొంగి పోవాలని, తన మహిమలు మరిన్నింటినీ ప్రజల్లో ప్రచారం చేయడానికి సామిరీ సేవలు శాశ్వత ప్రాతిపదికన ఆయన పొందాలని సామిరీ ఆశించాడు. ఖుర్ఆన్ ఈ వ్యవహారాన్నంతటినీ సామిరీ వంచనగానే ప్రస్తావిస్తోంది. అంతేగాని జరిగిన సంఘటనగా ఉల్లేఖించడం లేదు. అందువల్ల ఈ గాథను ఉల్లేఖించడంలో పొరపాటు ఏదీ లేదు, నిఘంటువులు పట్టుకుని వాటి సహాయంతో అనవసరంగా మాటల గారిడీ, వాచాలత చూపవలసిన అవసరమూ లేదు. మీదు మిక్కిలి, తరువాతి వాక్యాన్ని బట్టి హజ్రత్ మూసా (అ) అతన్ని మందలించి చీవాట్లు పెట్టిన తీరును, అతనికి విధించిన శిక్షను గమనిస్తే, అతను అల్లిన వంచనాపూర్వకమయిన కథ వినగానే ఆయన దాన్ని అతని ముఖాన విసిరికొట్టారని ప్రస్ఫుటమవుతోంది.

74. అంటే, జీవితాంతం అతని సంబంధాలు సమాజంతో తెంచివేయడంతోపాటు అతన్ని అంటరానివానిగా చేసి వేశారు. అంతేకాక తాను అంటరానివానిగా స్వయంగా తానే ప్రతి వ్యక్తికీ ఎరుకపరచాలన్న బాధ్యత కూడా అతనిపైనే మోపడం జరిగింది. దూరాన్నుంచే ‘నన్ను ముట్టుకోకండి, నేను అంటరానివానిని’ అని ప్రకటిస్తూ పోవాలి. బైబిల్ లేవీయ కాండంలో కుష్ఠు రోగుల ‘ముట్టు’ నుండి జనుల్ని కాపాడటానికి వివరించిన నియమాలలో ఒక నియమం ఇది: “ఆ పొడగల కుష్ఠురోగి వస్త్రములను చింపివేయవలెను; వాడు తల విరియబోసికొనవలెను; వాడు తన పైపెదవిని కప్పుకొని– అపవిత్రుడను,

يَّوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ وَنَحْشُرُ الْمُجْرِمِيْنَ يَوْمَئِذٍ زُرْقًا ﴿١٠٢﴾ يَّتَخَافَتُوْنَ بَيْنَهُمْ اِنْ لَّبِثْتُمْ
اِلَّا عَشْرًا ﴿١٠٣﴾ نَحْنُ اَعْلَمُ بِمَا يَقُوْلُوْنَ اِذْ يَقُوْلُ اَمْثَلُهُمْ طَرِيْقَةً اِنْ لَّبِثْتُمْ اِلَّا يَوْمًا ﴿١٠٤﴾ ع ٥

ఆ రోజున బాకా ఊదబడినప్పుడు[78] మేము అపరాధులను చుట్టుముట్టి తీసుకురాగా వారి కళ్ళు (భీతావహం వల్ల) బండబారి పోతాయి.[79] తమలోతాము గప్‌చిప్‌గా అనుకుంటారు, "ప్రపంచంలో మీరు అతి కష్టం మీద ఏ పది రోజులో గడిపి ఉండవచ్చు" అని[80] – మాకు[81] బాగా తెలుసు వారు మాటలాడుకుంటూ ఉన్నదేమిటో, (మాకు ఈ విషయం కూడా తెలుసు) అప్పుడు వారిలో మరీ మరీ జాగ్రత్తగా ఊహించేవాడు ఇలా అంటాడు, కాదు మీ ప్రపంచ జీవితం కేవలం ఒక్క రోజు జీవితమే– (ع 5)

అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను. ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడై యుండును; వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగానే నివసింపవలెను; వాని నివాసము పాళెమునకు వెలుపల ఉండవలెను." (లేవీయ: 13 : 45-46)

దీన్నిబట్టి కలిగే ఊహ ఏమిటంటే, దైవం తరఫున శిక్షగా అతన్ని కుష్టురోగానికి గురిచేసి ఉండవచ్చు లేదా, శారీరక కుష్టు వ్యాధి సోకిన వానిని జన సామాన్యంతో వేరుచేసి వేసినట్లే ఈ నైతిక కుష్ఠురోగిని కూడా వేరుచేసి వేయాలన్న శిక్ష విధించి ఉండవచ్చు; ఇతను కూడా కుష్ఠురోగిలా తనకు దగ్గరయ్యే ప్రతి వ్యక్తిని నేను అశుద్ధుడను, నన్ను ముట్టుకోకండి అని ఎలుగెత్తి ఎరుకపరుస్తూ ఉండాలని కట్టడి చేసి కూడా ఉండవచ్చు.

75. మూసా (అ) గాథను ముగించి, సూరా ప్రారంభంలో వచ్చిన విషయం వైపునకు ప్రసంగ దిశ మరలుతోంది. ముందుకు సాగే ముందు వెనుతిరిగి సూరాలోని ఆ తొలి ఆయత్‌లను చదువుకోవాలి, తదనంతరమే అకస్మాత్తుగా హజ్రత్ మూసా (అ) గాథ ప్రారంభమయినది, తద్వారా, ఈ సూరా మూల విషయమేమిటో, మధ్యలో హజ్రత్ మూసా (అ)గాథ ఎందువల్ల ప్రస్తావించవలసివచ్చిందో, ఇప్పుడు ప్రసంగం ముగింపులో ఆ గాథను వదలి తిరిగి అది ఏ రీతిలో దాని ప్రధాన విషయం వైపునకు మరలుతుందో బాగా అర్థమవుతుంది.

76. నీచేత కాదగని పనిని దేన్నో చేయించడానికి, నిన్ను ఉత్తుత్తి పుణ్యాన ఆపదలో పడవేయడానికి ఈ ఖుర్ఆన్ అవతరింపజేయబడలేదు, ఈ సూరా ప్రారంభంలో ప్రకటించినట్లు ఇది కేవలం ఒక జ్ఞాపిక, బోధన మాత్రమే, ఎవరి హృదయంలో దైవభయం ఏ మాత్రమయినా ఉంటుందో అతనికి సంస్మరణలాంటిది.

77. ఇందులో చెప్పబడిన మొదటి విషయం, ఈ హిత బోధనా పాఠాన్ని అంటే ఖుర్ఆన్‌ని తిరస్కరించినవాడు, దీని మార్గదర్శకత్వాన్ని స్వీకరించడానికి నిరాకరించినవాడు స్వయంగా తనకే హాని కలగజేసుకుంటాడు; ముహమ్మద్ (స)కు, ఆయన్ని పంపించిన దైవానికీ ఎలాంటి కీడు కల్పించలేడు. అతను చేసే ఈ తెలివి లేమి వల్ల వాస్తవానికి అతను స్వయంగా తనకు తానే శత్రువవుతున్నాడు. రెండవ విషయం, ఒక వ్యక్తికి ఈ ఖుర్ఆన్ బోధన అందిన తరువాత అతను దీన్ని స్వీకరించడానికి ముఖం చాటు చేసుకుంటే అతను పరలోకంలో శిక్షననుభవించకుండా తప్పించుకోలేడు. ఆయత్‌లోని పదాలు సర్వసామాన్యమయినవి. ఏదో ఒక జాతి, దేశం, కాలం కొరకు ప్రత్యేకం కావు. ఈ ఖుర్ఆన్ ప్రపంచంలో ఉన్నంత కాలం, ఇది ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడికి, ఏఏ దేశాల్లోకి, ఏఏ జాతుల్లోకి, ఏ ఏ వ్యక్తుల వద్దకు చేరుతుందో అప్పుడల్లా ఆయా ప్రజలకు రెండే మార్గాలుంటాయి, మూడో మార్గం మిగులదు. దీన్ని వారు స్వీకరించాలి, నమ్మాలి, అనుసరించాలి. లేదా దీన్ని తిరస్కరించాలి, దీన్ని అనుసరించకుండా వదలిపెట్టాలి. మొదటి వైఖరి నవలంబించేవారి పరిణామఫలం మున్ముందు రాబోతోంది. రెండవ మార్గం

అనుసరించే వారి పరిణామ ఫలం ప్రస్తుత ఆయత్‌లో తెలుపబడింది.

78. మూలంలో 'సూర్' అన్న పద ప్రయోగం జరిగింది. అంటే బాకా, కొమ్ము బూర, శంఖం అని అర్థం. నేడు దీనికి ప్రత్యామ్నాయంగానే బిగిల్‌ని వాడుతున్నారు. సేనను సమీకరించడానికి లేదా త్రిప్పి పంపడానికి, ఏదయినా ఆదేశమివ్వడానికి ఊదబడుతుంది. అల్లాహ్ తన విశ్వ వ్యవస్థను బోధపర్చడానికి స్వయంగా మానవ జీవన వ్యవస్థలో ప్రయోగించే పదాలను, పరిభాషను ఉపయోగిస్తాడు. ఈ పదాలు లేదా పరిభాష ప్రయోగంలో గల ఉద్దేశ్యం మన ఊహను ఉద్దిష్ట విషయానికి చేరువగా తీసుకువెళ్ళడం మాత్రమే. అంతేగాని దైవసామ్రాజ్య వ్యవస్థ లోని భిన్న విషయాలు, సరిగ్గా మన జీవితాల్లో కానవచ్చే పరిమిత అర్థాల్లో అదే పరిమిత రూపంలో ఉంటాయని అర్థం చేసుకోవాలన్నది ఉద్దేశం కాదు. ప్రాచీన కాలం నుంచి నేటి వరకు జనుల్ని సమీకరించడానికి, ముఖ్య మయిన విషయాల ప్రకటన చేయడానికి ఏదో ఒకటి ఊదబడుతూ ఉంటుంది. అది బాకా, లేదా బిగిల్ లాంటిదయి ఉంటుంది. అలాంటిదే ఒక పరికరం ప్రళయ దినాన ఊదబడుతుందని అల్లాహ్ చెబుతున్నాడు. అది మన వద్ద నుండే కొమ్ము బూర వంటిదయి ఉంటుంది. ఒకసారి అది ఊదబడినప్పుడు అందరికీ మృత్యువు ఆవహిస్తుంది. రెండవ తూరి ఊదినప్పుడు అందరూ బ్రతికి లేస్తారు, నేలపైని మూల మూలల నుంచి బయలువెడలి పునరుత్థాన (హష్ర్) మైదానం వైపునకు పరిగెడుతారు. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం – 5వ సంపుటం : అన్ నమ్ల్: పాదసూచిక 106)

79. మూలంలో زُرْقًا **'జుర్‌కా'** అనే పదం ప్రయోగించ బడింది. అది أَزْرَق **'అజ్‌రక్'**కు బహువచనం. కొందరు దీనికి, వారు స్వయాన 'అజ్‌రక్' (లేత నీలి) రంగుగా మారిపోతారని భావం గ్రహించారు. దాని ప్రకారం భయోత్పాతం వల్ల వారి రక్తం పాలిపోతుంది, శరీరంలో ఒక బొట్టు నెత్తురు కూడా లేదా అన్నట్టు వారి పరిస్థితి మారిపోతుంది. మరికొందరు ఈ పదానికి 'అజ్‌రకుల్ అయిన్' (తెల్లని కళ్ళవాళ్ళు) అనే అర్థాన్ని గ్రహించారు. వారి ప్రకారం దీని భావమేమిటంటే, భీతావహంచేత వారి కనుగుడ్లు స్థంభించిపోతాయన్నది. ఒకరి కళ్ళు కాంతివిహీనమయి పోయినప్పుడు వారి కనుపాప రంగు తెల్లబడిపోతుంది.

80. మరో అర్థం, "మరణం తరువాత ఇంతవరకు మహా అయితే పది రోజులు గడిచి ఉంటాయి" అని కూడా కావచ్చు. దివ్యఖుర్ఆన్‌లో ఇతర చోట్ల వివరాలను బట్టి, ప్రళయ దినాన జనులు తమ ప్రాపంచిక జీవితం గురించి కూడా, అది అతి స్వల్పమయినదని అంచనా వేస్తారని, అలాగే మరణానంతరం ప్రళయం వరకు గడచిన కాలాన్ని గురించి కూడా వారి అంచనాలు అలాగే ఉంటాయని తెలుస్తోంది. ఒకచోట ఇలా ఉంది: "మీరు ధరణిపైన ఎన్నేళ్ళు గడిపారు, అని దేవుడు ప్రశ్నిస్తాడు. దానికి వారు, ఒక్క దినమో, లేదా దినంలో ఒక భాగమో ఉండి ఉంటాము, లెక్కపెట్టేవారి నడిగి తెలుసుకోండి" అని అంటారు (అల్‌మూ'మినూన్ : 112, 113). మరో చోట ఇలా ఉంది: "మరే రోజయితే ప్రళయం నెలకొంటుందో ఆ రోజున అపరాధులు ప్రమాణాలు చేసి మరీ చెబుతారు. మేము (మరణా వస్థలో) ఒక ఘడియ కాలం తప్ప ఎక్కువ గడపలేదు" అని. ఇలాగే వారు ప్రపంచంలోనూ మోసపోతూ ఉన్నారు. కాని జ్ఞానమూ విశ్వాసమూ ప్రదానం చేయబడినవారు, దైవగ్రంథం రీత్యా అయితే మీరు పునరుత్థాన దినం వరకు పడి ఉన్నారు, ఆ పునరుత్థాన దినం ఇదే, కాని మీరు గ్రహించలేక పోయారు అని అంటారు (అర్‌రూమ్: 55–56). ఈ విభిన్న విశదీకరణల ద్వారా రుజువయ్యేదేమిటంటే, ప్రపంచ జీవితాన్నీ బర్జఖ్ జీవితాన్నీ రెంటినీ వారు చాలా స్వల్పంగా భావిస్తారు. ప్రపంచ జీవితం గురించి ఈ మాటలు వారు పలకడానికి కారణముంది. వారికి తాము ఆశించిన దానికి విరుద్ధంగా పరలోకపు శాశ్వత జీవితంలో కళ్ళు తెరవవలసి వచ్చినప్పుడు, ఇక్కడి అవసరాలకు గాను తాము ఎలాంటి ఏర్పాట్లూ చేసుకుని రాలేదని గ్రహించి నపుడు అత్యంత నిస్పృహతో, బాధతో వారు తమ ప్రపంచ జీవితాన్ని తిరిగి చూసుకుంటారు. మూన్నాళ్ళ ముచ్చట కోసం, క్షణికమయిన రుచులు, సుఖాల కోసం, తాత్కాలిక

وَ يَسْـَٔلُوْنَكَ عَنِ الْجِبَالِ فَقُلْ يَنْسِفُهَا رَبِّيْ نَسْفًا ﴿١٠٥﴾ فَيَذَرُهَا قَاعًا
صَفْصَفًا ﴿١٠٦﴾ لَّا تَرٰى فِيْهَا عِوَجًا وَّلَآ اَمْتًا ﴿١٠٧﴾ يَوْمَئِذٍ يَّتَّبِعُوْنَ الدَّاعِيَ
لَا عِوَجَ لَهٗ ۚ وَ خَشَعَتِ الْاَصْوَاتُ لِلرَّحْمٰنِ فَلَا تَسْمَعُ اِلَّا هَمْسًا ﴿١٠٨﴾

ఈ జనం[82] నిన్ను అడుగుతున్నారు, ఇంతకూ ఆ రోజున ఈ కొండలు ఏమయి పోతాయి? అని. చెప్పు, నా ప్రభువు వాటిని ధూళిగా చేసివేసి ఎగురవేస్తాడు, భూమిని చదనంగా సమతల మైదానంగా చేసివేస్తాడు, అందులో మీరు ఎటువంటి ముడతనయినా మడతనయినా కానలేరు[83]–ఆ రోజున యావన్మంది చాటింపు చేసేవాని పిలుపును విని నేరుగా వచ్చేస్తారు, ఎవడూ ఎంతమాత్రం నిక్కుడు చూపలేడు; అన్ని ధ్వనులూ రహ్మాన్ సమక్షంలో అణగిపోతాయి, ఒక్క గుసగుసల వంటి సవ్వడి[84] తప్ప నీవు మరేమీ వినవు.

ప్రయోజనాలూ, ఆనందాల కోసం మేము చిరకాలానికి గాను సొంత కాళ్ళను నరక్కున్నామని చేతులు నులుము కోవడం తప్ప ఏమీ చేయలేరు. మరణం తరువాత ప్రళయం వరకు సమయం వారికి చాలా తక్కువగా అగుపిస్తుంది, దానికి కారణం, వారసలు మరణానంతర జీవితాన్ని అసాధ్యమని భావించేవారు. ఖుర్ఆన్ తెలిపిన పరలోక వ్యవస్థ రూపురేఖలు వారికి ఎన్నడూ గంభీరంగా మింగుడుపడనేలేదు. ఇలాంటి భావనలతోటే ప్రపంచంలో తమ చేతనా జీవితపు చివరి శ్వాస వదిలారు. ఇప్పుడు అకస్మాత్తుగా కళ్ళు నులుముకుంటూ మరో జీవితంలోకి మేల్కొన్నప్పుడు మరుక్షణమే తమ్ముతాము ఒక బిగల్ లేదా బాకా ధ్వనికే లేచి కవాతు చేస్తూ ఉన్నట్టు గమనించి తీవ్రమయిన కల్లోలానికి గురయి, ఫలానా ఆసుపత్రిలో అపస్మారకంగా ఉన్న తరువాత, లేదా ఫలానా ఓడలోనో, విమానంలోనో లేదా ఫలానా స్థలంలోనో దుర్ఘటనకు గురయిన తరువాత ఇప్పటి వరకు ఎంత సమయం గడిచి ఉంటుంది చెప్మా అని ఊహించు కోవడంలోనే ఉంటారు. ప్రపంచంలో తాము అసువులు బాసి ఎంతో కాలమయి పోయింది, ఇప్పుడిది రెండవ జీవితం అన్న విషయం వారి బుర్రకెక్కడం సాధ్యమే కాదు. మునుపు తాము ఇది కేవలం అసాధ్యమయిన, అర్థరహితమయిన విషయమని పరిహసించి కొట్టిపారేసిన జీవితమే ఇది అని అర్థం కాదు. అందువల్ల వారిలోని ప్రతి ఒక్కరు, తాను బహుశా కొన్ని గంటలో లేదా కొన్ని దినాలో స్పృహతప్పి పడి ఉన్నట్లు ఊహించుకుంటాడు. అలాగే, యాదృచ్ఛికంగా ఏదో పెద్ద దుర్ఘటన కారణంగా జనమంతా ఒకే వైపునకు పరుగెడుతున్న స్థలానికి బహుశా చేరుకున్నానేమో అని కూడా భావించుకుంటాడు. ప్రస్తుత కాలంలో మృతి చెందే పెద్దలు 'సూర్' ధ్వనిని కొంత సేపటి వరకు యుద్ధ విమానాల సైరన్ అని భావించడం కూడా సాధ్యమే.

81. ఇది అవాంతర వాక్యం, ప్రసంగం మధ్యలో శ్రోతల అనుమానాన్ని దూరం చెయ్యడానికి సెలవీయడం జరిగింది. పునరుత్థాన మైదానంలో పరిగెత్తే జనం మెల్లిమెల్లిగా ముచ్చటించుకునే విషయాలు ఈ వేళ, ఇప్పుడెలా ప్రస్తావించబడుతున్నాయి? అన్న అనుమానానికి బదులిది.

82. ఇది కూడా అవాంతర వాక్యమే; ప్రసంగం మధ్యలో ఒక శ్రోత చేసిన ప్రశ్నకు సమాధానంగా సెలవిచ్చినది. ఈ సూరా ఒక దైవవాణి ప్రసంగంగా వినిపిస్తున్నప్పుడు ఎవరో ఎగతాళిగా ఒక ప్రశ్న లేవనెత్తినట్టు బోధపడుతోంది, 'ప్రళయానికి సంబంధించిన మీ చిత్రణ గమనిస్తూ ఉంటే, ప్రపంచ ప్రజలంతా ఏదో సమతల మైదానంలో పరుగెత్తిపోతున్నట్లు అనిపిస్తోంది; ఇంతకూ ఈ మహాపర్వతాలన్నీ అప్పుడు ఏమయిపోతాయి?' అని వెటకారంగా అడిగి ఉంటాడు. ఈ ప్రశ్నను అర్థం చేసుకునేందుకు ఈ ప్రసంగం జరుగుతున్న వాతావరణాన్ని కాస్త దృష్టిలో ఉంచుకోవాలి. మక్కా పుణ్యపురి ఏర్పడిన

చోటు దాదాపు ఒక పెద్ద చెరువులాంటిది. దానికి నలు వైపులా ఎత్తయిన కొండలు – పృచ్ఛకుడు ఆ పర్వతాలను సూచిస్తూనే ఈ మాట పలికి ఉంటాడు. 'వహీ' ఆధారంగా దానికి సమాధానం సూటిగా వెనువెంటనే ఇవ్వడం జరిగింది. ఈ కొండల్ని కొట్టికొట్టి పిండిపిండిగా, ఇసుక రేణువులుగా చేసివేయడం జరుగుతుందని, దాన్నంతా దుమ్ములా లేపి నేలనంతా సమతల మైదానంగా చెయ్యడం జరుగుతుందని, అందులో ఎలాంటి మెట్టపల్లాలంటూ ఉండవని, హెచ్చుతగ్గులూ మిగులవని, అదొక సమ మయిన నేల, సన్నపాటి ముడతగాని, మామూలు మడత గాని కానరాని చదునయిన నేల అని సమాధానం ఇవ్వబడింది.

83. పరలోక వ్యవస్థలో భూమి ధరించే కొత్త రూపును దివ్యఖుర్ఆన్ పలుచోట్ల ప్రస్తావించింది. 'ఇన్షికాక్' సూరాలో, إِذَا الْأَرْضُ مُدَّتْ 'నేల పరచి వేయబడు తుంది' అని ఉంది; 'ఇన్ఫితార్' సూరాలో, إِذَا الْبِحَارُ فُجِّرَتْ 'సముద్రాలు చీల్చివేయబడ తాయి', అంటే బహుశా సముద్రాల లోపలి అంతులు చీలిపోతాయని, నీరంతా నేలలో ఇంకిపోతుందని భావమేమో. 'తక్వీర్' సూరాలో, إِذَا الْبِحَارُ سُجِّرَتْ 'సముద్రాలు నింపివేయబడతాయి లేదా మూసివేయబడ తాయి అని ఉంది. ఇక్కడేమో కొండల్ని పిండి పిండి చేసివేసి భూతలమంతా సమతలమైదానంగా మార్చివేయ బడుతుందని ఉంది. ఈ మొత్తం చిత్రణ వల్ల రూపొందే భూస్వరూపం ఏమిటంటే, పరలోక వ్యవస్థలో సముద్రా లను మూసివేసి, కొండల్ని కొట్టివేసి, మెట్టపల్లాలను సమతలంచేసి, అడవుల్ని శుభ్రం చేసి భూగోళాన్నంతటినీ ఒక బంతిలా చేసివెయ్యడం జరుగుతుందన్నమాట. ఈ రూపాన్నే 'ఇబ్రాహీమ్' సూరా 48వ ఆయత్‌లో, يَوْمَ تُبَدَّلُ الْأَرْضُ غَيْرَ الْأَرْضِ 'ఆ రోజున భూమిని దాని రూపం కాక ఏదో రూపంలోకి మార్చి వేయడం జరుగుతుంది' అని ఉంది. ఈ భూస్వరూపం పైనే పునరుత్థానం (హష్ర్) నెలకొంటుంది. అల్లాహ్ న్యాయస్థానాన్ని నెలకొలుపు తాడు. ఆ తరువాత దాన్ని అంతిమ శాశ్వత స్వరూపంలోకి మార్చివేయడం జరుగు తుంది. దీన్ని 'జుమర్' సూరా 74వ ఆయత్‌లో ఇలా సెలవీయడం జరిగింది,

وَقَالُوا الْحَمْدُ لِلَّهِ الَّذِي صَدَقَنَا وَعْدَهُ وَأَوْرَثَنَا الْأَرْضَ نَتَبَوَّأُ مِنَ الْجَنَّةِ حَيْثُ نَشَاءُ ۚ فَنِعْمَ أَجْرُ الْعَامِلِينَ ۝

అంటే నిష్ఠాగరిష్ఠులయిన వారు ఇలా అంటారు, "దైవానికి కృతజ్ఞతాభివందనాలు, ఆయన తన వాగ్దానాలు నెరవేర్చాడు, మమ్మల్ని భూమికి వారసులుగా చేశాడు, మేమీ స్వర్గంలో ఎక్కడబడితే అక్కడే మా నివాసం ఏర్పరచుకోగలము. కాగా, సదాచారులకు అత్యుత్తమ ప్రతిఫలం ప్రాప్తిస్తుంది." దీన్నిబట్టి ఈ భూమండలమంతా స్వర్గంగా రూపొందించ బడుతుందని తెలుస్తోంది. దేవుని సజ్జనులయిన, నిష్ఠాపరులయిన దాసులు దీని వారసులవుతారు. అప్పుడు భూమి యావత్తు ఒకే దేశమయి ఉంటుంది. కొండలు, సముద్రాలు, నదులు, ఎడారులు– నేడు భూమిని అసంఖ్యాక దేశాలుగా, రాజ్యాలుగా విభజించేవీ మానవతను సయితం పంచివేస్తున్నవీ ఇవన్నీ సమూలంగా ఉనికిని కోల్పోతాయని బోధపడుతోంది.

(ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి, ప్రవక్త సహచ రులు, వారి అనుచరులలో ఇబ్ను అబ్బాస్, కతాదా కూడా, స్వర్గం ఈ నేలపైనే నెలకొంటుందని సమ్మతించేవారు. 'అన్‌నజ్మ్' సూరాలోని 14, 15వ ఆయత్‌లలో, عِنْدَ سِدْرَةِ الْمُنْتَهَىٰ ۝ عِنْدَهَا جَنَّةُ الْمَأْوَىٰ "మరొకసారి అతను దాన్ని 'సిద్రతుల్ మున్తహా' వద్ద దిగుతూ ఉండగా చూశాడు, అక్కడ దగ్గరలోనే జన్నతుల్ మావా ఉంది" అనే వచనాల విషయంలో వారు ఈ విధంగా భాష్యం చెబుతూ 'అది షహీదుల (అమరగతుల) ఆత్మలు మసలే స్వర్గమని' అభిప్రాయపడతారు)

84. మూలంలో حَسْرَة 'హస్ర' అనే పదప్రయోగం

يَوْمَئِذٍ لَّا تَنْفَعُ الشَّفَاعَةُ إِلَّا مَنْ أَذِنَ لَهُ الرَّحْمٰنُ وَرَضِيَ لَهُ قَوْلًا ﴿١٠٩﴾ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ
وَمَا خَلْفَهُمْ وَلَا يُحِيطُونَ بِهِ عِلْمًا ﴿١١٠﴾ وَعَنَتِ الْوُجُوهُ لِلْحَيِّ الْقَيُّومِ ۖ وَقَدْ خَابَ مَنْ
حَمَلَ ظُلْمًا ﴿١١١﴾ وَمَنْ يَعْمَلْ مِنَ الصَّالِحَاتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا يَخَافُ ظُلْمًا وَلَا هَضْمًا ﴿١١٢﴾

ఆ రోజున సిఫారసు ఉపకరించదు, రహ్మాన్ ఎవరికయినా దాని అనుమతినిస్తే, అతని మాట వినడానికి ఇష్టపడితే అది వేరే విషయం[85]– ఆయన జనుల పూర్వోత్తర సమాచారమంతా బాగా ఎరిగినవాడు, మరితరులెవరికీ దాని సంపూర్ణ జ్ఞానం లేదు[86]– జనుల శిరస్సులు ఆ నిత్య సజీవుడు, లోక స్థిరంకరుని సమక్షంలో వినమ్రమయిపోతాయి. ఆ సమయాన ఏదయినా దౌర్జన్యపు పాపభారం మోసే వ్యక్తి నిష్ఫలుడవుతాడు. మరే వ్యక్తి అయితే సత్క్రియలాచరిస్తాడో అతడు విశ్వాసి కూడా అయినట్లయితే, అతనికి ఎటువంటి అన్యాయం జరిగే, లేదా హక్కు కొట్టివెయ్యబడే ప్రమాదమేదీ ఉండదు.[87]

జరిగింది. దీన్ని కాలిచప్పుడు, మెల్లిమెల్లిగా మాట్లాడు కోవడం, ఒంటె నడిచే శబ్దం, ఇలాంటివే తేలికపాటి చప్పుళ్ళ విషయంలో ప్రయోగిస్తారు. ఉద్దేశం ఏమిటంటే, అక్కడ ఎలాంటి శబ్దమయినా, కాలినడత సవ్వడి తప్ప, మెల్లిమెల్లిగా మాట్లాడుకునేవారి గుసగుసలు తప్ప ఏమీ వినబడదు. ఒక భయానకమయిన వాతావరణం నెలకొని ఉంటుంది.

85. ఈ ఆయత్‌ని రెండు విధాలుగా అనువదించవచ్చు. ఒకటి, మేము మూలానువాదంలో అనుసరించాము. మరొకటి, "ఆ రోజున సిఫారసు ప్రయోజనకరం కాజాలదు – ఎవరి విషయంలోనయినా 'రహ్మాన్' (కృపాశీలుడు) దానికి అనుమతినిస్తే తప్ప, అతని విషయంలో మాట వినడానికి సమ్మతిస్తే తప్ప." మూలంలోని పదాలు చాలా సమగ్రమయినవి, రెండు అర్థాలూ అందులో ఇముడుతాయి. వాస్తవం కూడా అంతే; ప్రళయ దినాన ఎవ్వరికీ నోరు విప్పే సాహసం కలగదు, ఒకరి కోసం సిఫారసు చేయడానికి స్వయంగా మాట్లాడటం సుదూర విషయం. అల్లాహ్ ఎవరికి మాట్లాడే అనుమతినిస్తాడో అతడే సిఫారసు చేయగలడు, ఎవరి విషయంలో సిఫారసు చేసే అనుమతి లభిస్తుందో వారికే సిఫారసు చేయగలడు. ఈ రెండు విషయాలు ఖుర్ఆన్‌లో అనేకచోట్ల విడమర్చి తెలుపడం జరిగింది. ఒకచోట, "ఆయన అనుమతి లేకుండా ఆయన సన్నిధిలో సిఫారసు చేయగలవాడు ఎవడు" (బకర : 255). "ఆ రోజున, ఆత్మ, దైవదూతలు అందరూ వరుస తీరి నిలబడినప్పుడు, ఎవరూ ఏకాస్తా మాటలాడరు, కృపాశీలుడు అనుమతి నిచ్చినవాడు, సవ్యమయిన మాట పలికేవాడు మాత్రమే ఏమయినా పలకగలడు" (అన్ నబా :38). మరోచోట ఇలా ఉంది, "మరి వారున్నూ ఎవ్వరికీ సిఫారసు చేయరు, ఎవరి విషయంలోనయినా సిఫారసు వినడానికి (రహ్మాన్) సమ్మతించిన సందర్భంలో తప్ప; వారు ఆయన భయంతో భీతిల్లుతూ ఉంటారు" (అల్ అన్బియా: 28). "ఎందరో దైవదూతలు ఆకాశాలలో ఉన్నారు, వారి సిఫారసు ఏ మాత్రమూ ప్రయోజనకరం కాజాలదు, అల్లాహ్ వద్ద అనుమతి తీసుకున్న తరువాత చేస్తే తప్ప, ఆయన ఎవరి విషయంలో సిఫారసు వినకోరుతాడో, మరి ఇష్టపడతాడో వారి విషయంలో తప్ప." (అన్ నజ్మ్ : 26)

86. సిఫారసు పైన ఈ ఆంక్షలు ఎందుకున్నాయో ఇక్కడ కారణం చూపడం జరిగింది. దైవదూతలయినా సరే, ప్రవక్తలయినా సరే, దైవ సన్నిహితులయిన సజ్జనులయినా సరే – ఎవ్వరికీ తెలియదు– ఎవరి రికార్డు లేదా నివేదిక ఎలా ఉందో, ఎవరు ప్రపంచంలో ఏమేమి చేశారో, ఎవరు అల్లాహ్ న్యాయస్థానంలో ఏ శీల స్వభావాలు, ఏ ఏ బాధ్యతల భారాలు తీసుకువచ్చాడో ఎవ్వరూ ఎరుగరు.

وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ قُرْاٰنًا عَرَبِيًّا وَّصَرَّفْنَا فِيْهِ مِنَ الْوَعِيْدِ لَعَلَّهُمْ
يَتَّقُوْنَ اَوْ يُحْدِثُ لَهُمْ ذِكْرًا ﴿١١٣﴾ فَتَعٰلَى اللّٰهُ الْمَلِكُ الْحَقُّ ۚ وَلَا تَعْجَلْ
بِالْقُرْاٰنِ مِنْ قَبْلِ اَنْ يُّقْضٰٓى اِلَيْكَ وَحْيُهٗ ۡ وَقُلْ رَّبِّ زِدْنِيْ عِلْمًا ﴿١١٤﴾

113 మరి, ముహమ్మద్, ఇదే విధంగా మేము దీన్ని అరబీ ఖుర్ఆన్ చేసి అవతరింపజేశాము,[88] ఇందులో వివిధ హెచ్చరికలు చేశాము ఆ విధంగానయినా వీరు వక్రగమనానికి దూరంగా ఉంటారేమోనని, లేదా దీని మూలంగా వీరిలో స్పృహ కలిగిన సంకేతాలు ఏవయినా పుడతాయేమోనని.[89]

114... కాగా అన్నింటిపైనా మహోన్నతుడు అల్లాహ్, వాస్తవ పరిపాలకుడు.[90]

....114 చూడు, ఖుర్ఆన్ పఠనంలో తొందరపడకు – నీకు దాని వహీ పూర్తిగా అందనంత వరకు; మరి, 'ప్రభూ నాకు మరింత జ్ఞానాన్ని ప్రసాదించు', అని ప్రార్థించు.[91]

దీనికి భిన్నంగా అల్లాహ్‌కు ప్రతి ఒక్కరి విషయంలో మునుపటి కార్యకలాపాలు, చేష్టలు కూడా తెలుసు, ఇప్పుడు అతడి పరిస్థితి ఏమిటో కూడా ఆయనకు బాగా తెలుసు. మంచివాడయితే ఏ విధంగా మంచివాడో, అపరాధి అయినట్లయితే ఏ స్థాయి అపరాధియో, క్షమార్హుడా కాడా; మొత్తం శిక్షకు పాత్రుడా లేదా అందులో అతని పట్ల తగ్గుదలకు, రాయితీకీ వీలుందా– అన్న విషయాలన్నీ ఆయనకే తెలుసు. ఇలాంటి పరిస్థితిలో దైవదూతలకు, ప్రవక్తలకు, సజ్జనులయిన సదాచారులకు సిఫారసు చేసే పూర్ణ స్వేచ్ఛ ఇవ్వడమన్నది ఏ విధంగా సక్రమమవుతుంది? ఎవరికయినా సరే, ఎవరి విషయంలోనయినా సరే, ఏ సిఫారసునయినా సరే చేసే అధికారమివ్వడమన్నది సవ్యమయినది కాదు. ఒక సాధారణ అధికారి తన స్వల్పమయిన విభాగంలో తన మిత్రుడు, బంధువు ప్రతి ఒక్కడి సిఫారసు వినడం మొదలెడితే మూన్నాళ్ళల్లో మొత్తం విభాగాన్ని సర్వనాశనం చేసిపెడతాడు. అలాంటప్పుడు భూమ్యాకాశాల పరిపాలకుడి సన్నిధిలో సిఫారసుల మార్కెట్టు బాగా వేడెక్కి ఉంటుందని ఎలా ఆశించగలము? ఆయన వద్దకు ప్రతి మహనీయుడయిన పెద్దవాడు వెడుతూ తనకు కావలసిన వారికి మన్నింపును సంపాయించి తెచ్చుకోగలడని ఎలా భావించగలము? వాస్తవంగా ఈ పెద్ద మనుషుల్లో ఏ ఒక్కరికీ తెలియదు తాము ఎవరికి సిఫారసు చేస్తున్నారో వారు ఎలాంటి ఆచరణా పత్రాలుగలవారో. ప్రపంచంలో ఏ మాత్రం బాధ్యతాయుతుడయిన ఒక అధికారి, తన స్నేహితుడు ఒక అపరాధి ఉద్యోగి కోసం సిఫారసు తీసుకు వస్తే, అతనితో, 'మీకేమీ తెలియదు ఈ వ్యక్తి ఎంత పని దొంగో, ఎంత బాధ్యతా రహితుడో, ఎంత లంచగొండియో, జనాన్ని ఎంతగా బాధపెడతాడో మీరెరుగరు, ఇతని చేష్టలు నాకు బాగా తెలుసు. అందువల్ల దయచేసి మీరు ఇతని విషయంలో సిఫారసు చేయకండి' అని నేర్పుగా తప్పించుకుంటాడు. ఇదొక చిన్న ఉదాహరణ. దీని ఆధారంగా ఊహించి, ఈ ఆయత్‌లో సిఫారసుకు సంబంధించిన నియమాన్ని గురించి అది ఎంత సవ్యమయినదో, సమంజసమయినదో, న్యాయబద్ధమయినదో అర్థం చేసుకోవచ్చు. దైవ సన్నిధిలో సిఫారసు చేసే ద్వారాలు మూసివేయబడవు. ప్రపంచంలో మానవ సోదరుల ఎడల సానుభూతిని కనబరిచే అలవాటున్న సజ్జనులు పరలోకంలోనూ వారికి సానుభూతిని నిర్వర్తించే అవకాశం లభిస్తుంది. కాని వారు సిఫారసు చేసే ముందు అనుమతిని సంపాదించుకుంటారు. అల్లాహ్ ఎవరి విషయంలో సంభాషించే అనుమతినిస్తాడో కేవలం వారి కొరకే వారు సిఫారసు చేయగలరు. ఇక సిఫారసు విషయంలోనూ నిబంధన ఉంటుంది, అది సముచితమయినది, ధర్మబద్ధమయినది

కాగలగాలి. "సవ్యమయిన మాట పలకాలి" (అన్ నబా) అన్న ప్రభు వాక్కు స్పష్టంగా తెలుపుతున్నట్లు. వీగిపోయే సిఫారసులు చేసేందుకు అక్కడ అనుమతి ప్రాప్తం కాదు. ప్రపంచంలో వందలాది, వేలాది మానవమాత్రుల హక్కుల్ని కాజేసి వచ్చిన ఒక వ్యక్తి విషయంలో ఒక మహా పురుషుడు లేచి నిలబడి, 'మహాప్రభో, ఇతనిని బహుమానాలతో సత్కరించండి, ఇతడు నాకు చాలా కావలసినవాడు' అంటూ సిఫారసు చేయగలగడానికి ఇలాంటి చెల్లని సిఫారసులకు అక్కడ చోటుండదు.

87. అంటే, అక్కడ నిర్ణయం జరగడమన్నది, ప్రతి మానవుని వ్యక్తిగత లక్షణాల ప్రతిభ (Merits) ఆధారంగా జరుగుతుందన్న మాట. ఒక వ్యక్తి అన్యాయపు పాపభారం మోసుకువచ్చాడంటే- అతడు ఆ అన్యాయం దేవుని హక్కులు కాజేసి చేసినా, మానవుల హక్కులు కబళించి చేసినా స్వయంగా తన హక్కులను విస్మరించి చేసినా- ఎట్టి పరిస్థితిలోనూ అతడు సాఫల్యాన్ని దర్శించలేక పోతాడు. మరో వైపున విశ్వాసం, సదాచరణ (కేవలం సదాచరణ మటుకే కాదు, విశ్వాసంతోపాటు సదాచరణ, అలాగే కేవలం విశ్వాసం కాదు, సదాచరణతో కూడిన విశ్వాసం) తీసుకువచ్చిన వారి కొరకు అక్కడ ఏ విధమయిన అన్యాయమయినా జరుగుతుందన్న సందేహమే ఉండదు. అంటే అనవసరంగా వారిని నిరపరాధులయినా శిక్షించడం జరగదు; అంతేకాక వారు చేసిన దాన్నంతటిపైన నీళ్ళు వదులుకునే ఎలాంటి ప్రమాదమూ దాపురించదు, వారి న్యాయసమ్మతమయిన హక్కులేవీ కొట్టివేయబడవు.

88. అంటే, ఇలాంటి చర్చనీయాంశాలు, బోధనలు, హితవులతో కూడు కున్నదన్న మాట. ఇది ఖుర్ఆన్‌లో ప్రస్తావించిన విషయాలన్నింటికీ వర్తిస్తుంది, కేవలం సమీపంలోని విషయానికి, పై ఆయత్‌లో ప్రస్తావిత విషయానికి మటుకే కాదు. దీని భావక్రమం సూరా ప్రారంభం(3)లోనూ, మూసా (అ) గాథ ముగింపు (99)లోనూ సెలవిచ్చిన ఆయత్‌లతో కలుస్తుంది. భావమేమిటంటే, నీ వైపునకు పంపబడిన 'తజ్‌కిర' (జ్ఞాపిక-ఖుర్ఆన్) అయినా, మేము విశేషంగా మా వద్ద నుండి నీ కోసం ప్రత్యేకించి ప్రసాదించిన ఆ 'జిక్ర్' (ప్రస్తావన)లు అయినా, అవి ఇంతటి ఘనతగల జ్ఞాపిక, ప్రస్తావనలు అన్న మాట.

89. అంటే, వారు తమ ఏమరుపాటు నుండి మేల్కొనాలి, మరచిపోయిన పాఠాన్ని కాస్త గుర్తు చేసుకోవాలి, తాము ఏ మార్గాలలో దారి తప్పి పడిపోతున్నారో, ఈ మార్గవిహీన తకు పరిణామఫలమేమవుతుందో వారు కాస్త గ్రహించాలి అని అర్థం.

90. ఇలాంటి వాక్యాలు ఖుర్ఆన్‌లో సాధారణతః ఒక ప్రసంగాన్ని ముగించినప్పుడు పలకడం జరుగుతుంది. ఉద్దేశ్యం, వచనక్రమం అల్లాహ్ స్తవన కీర్తనలతో ముగియాలన్నది. భావశైలి, పూర్వాపరాలను గమనిస్తే అతి స్పష్టంగా ఇక్కడ ఒక ప్రసంగం ముగిసిందని అనిపిస్తుంది. وَلَقَدْ عَهِدْنَآ إِلَىٰٓ آدَمَ (మేము లోగడ ఆదమ్‌కు ఒక ఆదేశాన్నిచ్చాము) నుండి మరో ప్రసంగం ప్రారంభమవుతుంది. బహుశా ఈ రెండు ప్రసంగాలు విభిన్న సందర్భాలలో అవతరించి ఉంటాయి. తరువాత ప్రవక్త మహనీయులు (స) దైవాదేశం మేరకు వీటిని ఒకే సూరాలో సమకూర్చి పెట్టి ఉంటారు. రెంటినీ ఒకే చోట చేర్చడంలోగల ఉద్దేశం రెంటి విషయాలలో గల ఔచిత్య మయి ఉంటుంది. అదేమిటో మేము ఇక రాబోయే పంక్తుల్లో విశదపరుస్తాము.

91. فَتَعٰلَى اللّٰهُ الْمَلِكُ الْحَقُّ (కాగా అన్నింటిపైనా మహోన్నతుడు అల్లాహ్, వాస్తవ పరిపాలకుడు) అనే పదాల వద్ద ప్రసంగం ముగిసిపోయింది. ఆ తరువాత దైవదూత వీడ్కోలు తీసుకుంటూ, దైవాదేశం మేరకు, ప్రవక్తశ్రీ (స)ని ఒక విషయం పట్ల హెచ్చరిస్తాడు. అది వహీ అవతరిస్తున్న తరుణంలో దైవదూత గమనించిన విషయం. మధ్యలో అడ్డు తగలడం భావ్యం కాదని భావించాడు. అందువల్ల సందేశం అందజేయడం ముగిసిన తరువాత ఇప్పుడతను దాన్ని ప్రస్తావిస్తున్నాడు. ఈ హెచ్చరిక చేసిన విషయం ఏమిటీ? దాన్ని స్వయాన హెచ్చరికలోని పదాలే స్పష్టపరుస్తున్నాయి. ప్రవక్త

وَلَقَدْ عَهِدْنَآ اِلٰٓى اٰدَمَ مِنْ قَبْلُ فَنَسِيَ وَلَمْ نَجِدْ لَهٗ عَزْمًا ﴿١١٥﴾ ع ٦ ١١ ١٥

وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ اَبٰى ﴿١١٦﴾

115 - 127 మేము[92] లోగడ ఆదమ్‌కు ఒక ఆదేశాన్నిచ్చాము,[93] కాని అతను మరచిపోయాడు, మేము అతనిలో సంకల్ప బలిమిని కానలేదు.[94] ع 6 ఆ సమయాన్ని గుర్తు చేసుకోండి, అప్పుడు మేము ఆదమ్‌కు సజ్దా చెయ్యమని దైవదూతలకు చెప్పాము. వారందరయితే సజ్దాలో వినమ్రులయ్యారు, కాని ఒక్క ఇబ్లీస్ మాత్రం ఎదిరించి నిరాకరించాడు.

మహనీయులు (స) వహీ సందేశాన్ని అందుకుంటున్న సందర్భంలో దాన్ని సంస్మరణ చేసుకునేందుకు, నోటితో వల్లించడానికి ప్రయత్నించి ఉంటారు. ఈ ప్రయత్నం వల్ల ఆయన ధ్యానం మాటిమాటికీ తప్పిపోయి ఉండటమూ సంభవమే. వహీ గ్రహణ క్రమంలో అంతరాయం కలిగి ఉండవచ్చు. సందేశ శ్రవణం పట్ల పూర్తి శ్రద్ధ కేంద్రీకృతం కాకపోయి ఉంటుంది. ఈ స్థితిని చూసి ఆయన (స)కు వహీ సందేశాన్ని గ్రహించే సరయిన విధానాన్ని బోధపరచడం అవసరమని భావించి ఉండవచ్చు. అలాగే మధ్య మధ్యన కంఠస్థం చేసుకునేందుకు ఆయన (స) చేసే కృషిని వారించ వలసిన అవసరమూ ఉంది అని అనిపించి ఉంటుంది.

దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, తాహా సూరాలోని ఈ భాగం ప్రారంభ కాలంలో అవతరించిన 'వహీ'లలోనిది. ప్రారంభకాలంలో ప్రవక్త మహనీయులకు వహీ గ్రహణం బాగా అలవడక ముందు ఆయన ఇటువంటి చర్యకు అనేకసార్లు పాల్పడ్డారు. ప్రతిసారీ ఏదో ఒక వాక్యం ఆయన్ని హెచ్చరించడానికి దైవం తరఫున సెలవీయడమూ జరిగింది. 'కియామ' సూరా అవతరణ సందర్భంలోనూ ఇదే జరిగింది. ఆ సందర్భంలో ప్రసంగ క్రమాన్ని భంగపరచి ఆయనకు అడ్డు చెప్పడం జరిగింది,

لَا تُحَرِّكْ بِهٖ لِسَانَكَ لِتَعْجَلَ بِهٖ ، اِنَّ عَلَيْنَا جَمْعَهٗ وَقُرْاٰنَهٗ ، فَاِذَا قَرَاْنٰهُ فَاتَّبِعْ قُرْاٰنَهٗ ، ثُمَّ اِنَّ عَلَيْنَا بَيَانَهٗ

"దీన్ని కంఠస్థం చేసుకునే తొందరపాటులో నీ నోటిని మాటిమాటికీ కదిలించకు; దాన్ని సంస్మరింపజేయడం, పఠింపజేయడం మా బాధ్యత, అందువల్ల మేము వినిపిస్తున్నప్పుడు శ్రద్ధగా వింటూ ఉండాలి, ఆ తరువాత దాని భావాన్ని బోధపరచడం కూడా మా బాధ్యతే" (16-19). 'ఆలా' సూరాలో కూడా ఆయనను సంతృప్తపరుస్తూ, سَنُقْرِئُكَ فَلَا تَنْسٰٓى "దీన్ని మేము చదివిస్తామని, మీరు దీన్ని మరచిపోరని" తెలుపడం జరిగింది. ఆ తరువాత ఆయన వహీ సందేశాలు గ్రహించడంలో బాగా ప్రావీణ్యం గడించిన తరువాత ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాలేదు. అందువల్ల ఆ తరువాతి సూరాలలో ఇలాంటి హెచ్చరిక మరేదీ మనకు కానరాదు.

92. ఇంతకు ముందే పేర్కొన్నట్లు ఇక్కడి నుండి మరో ప్రసంగం ప్రారంభమవుతుంది. బహుశా పై ప్రసంగం తరువాత ఎప్పుడో అవతరించి ఉంటుంది. విషయ సమానత కారణంగా దానితోపాటే చేర్చి ఒకే సూరాలో సంకలనం చేయడం జరిగింది. విషయ సమానతలు అనేకమున్నాయి, ఉదాహరణకు :

1) ఖుర్ఆన్ గుర్తు చేస్తున్న పాఠం, మరపునకు గురయిన పాఠం పాతదే, అది మానవాళికి ఆదిలోనే బోధించిన పాఠం. దాన్ని మాటిమాటికీ గుర్తు చేస్తాననే వాగ్దానం కూడా పరమ ప్రభువు అల్లాహ్ అప్పుడే చేశాడు; దాన్ని గుర్తు చేయడానికే ఖుర్ఆన్‌కు పూర్వం కూడా అనేక పర్యాయాలు 'జిక్ర్' (దైవగ్రంథాలు) వచ్చేవి.

2) షైతాన్ మాటల్లో పడి మానవుడు ఆ పాఠాన్ని

మాటిమాటికీ మరచిపోతూ వచ్చాడు. ఈ బలహీనత మానవుడిలో ఆది నుండీ పొడసూపుతూనే ఉంది. తొలిసారిగా మానవుల ఆది మాతాపితలకు మరపు కలిగింది. ఆ తరువాత దాని పరంపర క్రమంగా కొనసాగుతూనే ఉంది. ఈ కారణంగానే మనిషికి నిరంతరం జ్ఞాపకం చేసే అవసరమూ కలుగుతూ ఉంటుంది. ఇది మానవుని అనివార్యమయిన ఆవశ్యకత.

3) మానవునికి కలిగే శుభమయినా, అశుభమయినా, సౌభాగ్యమయినా, దౌర్భాగ్యమయినా ఏ విషయాలపైన ఆధారపడి ఉందో అన్న విషయాన్ని సృజన ప్రారంభంలోనే అతనికి మరీ స్పష్టంగా తెలుపడం జరిగింది. అది పూర్తిగా మనిషి వైఖరి పైనే ఆధారపడి ఉందని, దైవం పంపిన 'జిక్ర్' (బోధన) పట్ల అతను అవలంబించే వైఖరిని బట్టి నిర్ణయమవుతుందని అప్పుడే తెలుపడం జరిగింది. నేడు కొత్త విషయం ఏదీ చెప్పబడటం లేదు. ఈ బోధనను అనుసరిస్తే అపమార్గం నుండి, అవభాగ్యం నుండి రక్షణ పొందుతావని, లేకపోతే ఇహపరాలలో ఉభయత్రా ఆపదలపాలవుతావని చెప్పే విషయం పాత విషయమే, ఆదిలోనే తెలిపిన విషయమే.

4) ఒకటేమో మరపు, దీక్షా లోపం, సంకల్ప బలహీనత – వీటివల్ల మనిషి తన ఆది శత్రువు షైతాన్ వలలో చిక్కుకుని తప్పు చెయ్యడం – దీనికి క్షమాభిక్ష ప్రాప్తం కావచ్చు. అయితే మనిషి తన తప్పిదం తెలుసుకోగానే తన వైఖరిని సంస్కరించుకోవాలి; అవిధేయతను వదలి విధేయత వైపునకు మరలిరావాలి. రెండవదేమో తిరుగుబాటు, తలబిరుసుతనం, బాగా ఆలోచించి అల్లాహ్‌కు ప్రతిగా షైతాన్ దాస్యం చెయ్యడం. ఫిర్‌ఔన్, సామిరీలు దీనికే పాల్పడ్డారు. దీనికి క్షమాభిక్ష లభించే అవకాశమే లేదు. దీని పరిణామఫలం కూడా ఫిర్‌ఔన్ సామిరీలు పొందినదే ఎదురవడం తథ్యం. ఈ మార్గాన్ని అనుసరించిన ప్రతి వ్యక్తీ ఈ పరిణామాన్ని చవిచూసి తీరవలసి ఉంటుంది.

93. ఆదమ్ (అ) గాథ ఇంతకు పూర్వం బకర సూరా, ఆరాఫ్ సూరా (రెండు చోట్ల), హిజ్ర్, బనీ ఇస్రాయీల్, కహ్ఫ్‌లలో కూడా వచ్చింది. దీన్ని పునరుక్తం చేయడం ఇక్కడ ఏడవ పర్యాయం. ప్రతి చోటా దాని ప్రసంగక్రమాన్ని బట్టి దాని ఔచిత్యం వేర్వేరుగా ఉంది. ప్రతి చోటా ఆ ఔచిత్యం రీత్యా గాథ వివరాలను విభిన్న రీతుల్లో అభివర్ణించడం జరిగింది. ఒకచోట దాని చర్చనీయాంశాన్ని బట్టి ఆ గాథలోని సముచితమయిన అంశాలన్నీ ఆ ఒక్క చోటనే క్రోడీకరించబడ్డాయి. అవి మరో చోట కానరావు, లేదా కనీసం భావ ప్రకటనా విధానం కాస్త వేరుగా ఉంటుంది. మొత్తం గాథను, సంపూర్ణంగా అర్థవంతంగా అర్థం చేసుకోవడానికి ప్రస్తావిత చోట్లంతటా చూడవలసి ఉంటుంది. మేము ప్రతి చోటా చర్చనీయాంశంతో దాని సంబంధాన్నీ, దాని వల్ల ఏర్పడే పరిణామాలను పాద సూచికల్లో వివరించాము.

94. అంటే, ఆ తరువాత ఆ ఆదేశం పట్ల జరిగిన అపచారం, తలబిరుసుతనం, అహంకారం ఐచ్ఛికంగా, సంకల్పపూర్వకంగా, తిరుగుబాటు తలంపుతో చేసింది కాదు; ఏమరుపాటు, మరపు వల్ల దీక్షా లోపం వల్ల, సంకల్ప బలహీనత వల్ల మాత్రమే జరిగింది అన్న మాట. అతను ఆజ్ఞోల్లంఘన చేసింది, నాకు దైవమంటే భయమేమిటీ? ఆయన ఆదేశమయితే కానివ్వండి, నాకు తోచిందే నేను చేస్తాను, దేవుడెవడు నా వ్యవహారాల్లో తలదూర్చడానికి అన్న భావం, సంకల్పాల వల్ల కాదు. దీనికి బదులు అతని అవిధేయతకు కారణం, అతడు మా ఆదేశాన్ని జ్ఞాపకముంచుకునేందుకు ప్రయత్నించకపోవడం. మేము అతనికి నేర్పిందేమిటో మరచిపోయాడు. అతని సంకల్పంలో తగినంత దారుఢ్యం లేకపోయింది. షైతాన్ అతన్ని దారి తప్పించడానికి వచ్చినప్పుడు అతను మేము ముందుగానే చేసిన హెచ్చరికలు, హితవులు, బోధనలు (ముందు రాబోతున్నాయి) గుర్తు చేసుకోవలసింది, వాడు చూపెట్టిన ఆశల్ని గట్టిగా త్రిప్పికొట్టవలసింది.

కొందరు 'అతనిలో సంకల్ప బలిమిని కానలేదు' అన్న దానికి, "మేము అతనిలో అవిధేయతా సంకల్పాన్ని కానలేదు" అని అర్థం గ్రహించారు. అంటే, అతను చేసినదేదయినా మరపు వల్ల చేశాడు, అవిధేయతా

فَقُلْنَا يٰٓاٰدَمُ اِنَّ هٰذَا عَدُوٌّ لَّكَ وَلِزَوْجِكَ فَلَا يُخْرِجَنَّكُمَا مِنَ الْجَنَّةِ فَتَشْقٰى ﴿١١٧﴾ اِنَّ لَكَ
اَلَّا تَجُوْعَ فِيْهَا وَلَا تَعْرٰى ﴿١١٨﴾ وَاَنَّكَ لَا تَظْمَؤُا فِيْهَا وَلَا تَضْحٰى ﴿١١٩﴾ فَوَسْوَسَ
اِلَيْهِ الشَّيْطٰنُ قَالَ يٰٓاٰدَمُ هَلْ اَدُلُّكَ عَلٰى شَجَرَةِ الْخُلْدِ وَمُلْكٍ لَّا يَبْلٰى ﴿١٢٠﴾

ఆపైన మేము ఆదమ్‌కు చెప్పాము,[95] "చూడు, వీడు నీకూ, నీ భార్యకూ శత్రువు,[96] వీడు మిమ్మల్ని స్వర్గం నుండి తొలగింపజేయరాదు సుమా,[97] జాగ్రత్త! తరువాత నీవు ఆపదలో చిక్కుకోగలవు. ఇక్కడయితే నీకు సకల సౌకర్యాలున్నాయి, ఆకలి బాధలేదు, బట్టల కొరతా లేదు, నీకు దప్పిక వేయదు, ఎండా బాధించదు."[98] కాని షైతాన్ అతనిలో సంశయాలు రేపాడు.[99] వాడు ఇలా పలికాడు, "ఆదమ్, అమర జీవితం, అనంత ప్రభుత్వం ప్రాప్తించేందుకు కారణమయ్యే చెట్టు ఏదో నీకు తెలుపనా?"[100]

సంకల్పంతో చేయలేదు అని భావం. కాని ఇది అనవసరంగా సాగదీయడమే అవుతుంది. ఇదే మాట పలకవలసి ఉంటే لَمْ نَجِدْ لَهٗ عَزْمًا عَلَى الْعِصْيَانِ "మేము అతనిలో అవిధేయతా పాపానికి సంకల్పం కానలేదు" అని అనవలసింది, కేవలం لَمْ نَجِدْ لَهٗ عَزْمًا అనే పదాలు వాడబడేవి కావు. ఆయత్‌లోని పదాలు స్పష్టంగా తెలిపేదాన్నిబట్టి సంకల్ప లోపం అంటే ఉద్దేశం, ఆదేశపాలనా సంకల్పలోపమే కాని, అవిధేయతా సంకల్పలోపం కాదు. పైగా పూర్వాపరాలు సమయం, సందర్భం, పూర్వోత్తరాలను బట్టి గమనిస్తే అల్లాహ్ ఇక్కడ ఆదమ్ (అ) స్థాయిని, స్థితిని స్పష్టపరచడానికి ఈ గాథను వినిపించడం లేదని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన ఎత్తి చూపదలచింది, ఆదమ్ (అ) ద్వారా జరిగిన మానవీయ బలహీనత ఏమిటో, దాని కారణంగా ఆయనే కాక ఆయన సంతానం కూడా అల్లాహ్ ముందస్తు హెచ్చరికలు పొందినప్పటికీ ఏ కారణం వల్ల తమ శత్రువు ఉచ్చులో చిక్కుకుందో ఇంకా చిక్కుకుంటూనే ఉందో అన్న విషయమే. పైపెచ్చు, ఏ వ్యక్తి అయినా సరే ముందే ఏర్పరచుకున్న భావాలను వదిలేసి ఈ ఆయత్‌ని చదివినట్లయితే అతడి మనస్సులో ముమ్ముందు తారసపడే భావం, "మేము అతనిలో ఆజ్ఞాపాలనా సంకల్పం లేదా పటిష్ఠ సంకల్పం కనుగొనలేదు" అన్నదే. మరో అర్థం అతనికి తట్టడం అసలు సంభవమే కాదు. అయితే అతను ఆదమ్ (అ) పైన అపరాధ భావాన్ని ఆపాదించడం అనుచితమని భావించి ఈ ఆయత్‌కు మరేదయినా అర్థం వెదకడం ప్రారంభిస్తే తప్ప మరో అర్థం రాదు. ఈ అభిప్రాయమే అల్లామా ఆలూసీ కూడా ఈ సందర్భానికి తన వ్యాఖ్యానంలో వ్యక్తం చేశారు. ఆయన ఇలా అంటారు: "కాని మీరు ఈ ఆయత్‌లను వినగానే ఈ వ్యాఖ్యానం మీ మనస్సుకు తోచదు, సమయం సందర్భాన్నిబట్టి అది అంతగా అతకదు కూడా; ఈ విషయం కనుమరుగవ రాదు." ('రూహుల్ ముఆని' సం.16 పే. 243)

95. ఆదమ్ (అ)కు ఇవ్వబడిన అసలు ఆదేశం ఇక్కడ ప్రస్తావించబడలేదు. అంటే, "ఈ ప్రత్యేక చెట్టు ఫలాన్ని తినరాదు" అన్న ఆదేశం. ఆ ఆదేశం దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల వివరంగా వచ్చేసింది. ప్రస్తుతం చెప్పదలచుకున్న అసలు విషయం వేరు. అల్లాహ్ ముమ్ముందే చేసిన హెచ్చరికల్ని, బోధనల్ని ఖాతరు చేయక మానవుడు ఏ విధంగా తన చిర పరిచిత శత్రువు చేసిన మోసం వల్ల ప్రభావితం అయిపోతాడో, అతని ఈ బలహీనతే ఏ విధంగా అతని ప్రయోజనాలకు విరుద్ధమయిన పనులు అతని చేత చేయిస్తుందో చెప్పడం ఇక్కడ ఉద్దేశ్యం. అందువల్ల అల్లాహ్ స్వయంగా అసలు ఆదేశాన్ని ప్రస్తావించకుండా ఇక్కడ ఆదమ్ (అ)కు ఇచ్చిన ఆ ఆదేశంతో పాటు చేసిన ఇతర నిర్దేశాలను వాటి తాత్పర్యాల (Explanations)ను మాత్రమే ప్రస్తావించాడు.

96. శత్రుత్వం ఆ సమయంలోనే ప్రదర్శితమయి

فَاَكَلَا مِنْهَا فَبَدَتْ لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ وَّرَقِ الْجَنَّةِ ؕ
وَعَصٰۤى اٰدَمُ رَبَّهٗ فَغَوٰى ﴿١٢١﴾ ثُمَّ اجْتَبٰهُ رَبُّهٗ فَتَابَ عَلَيْهِ وَهَدٰى ﴿١٢٢﴾ قَالَ اهْبِطَا مِنْهَا جَمِيْعًا ۚ
بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ فَاِمَّا يَاْتِيَنَّكُمْ مِّنِّيْ هُدًى ۙ فَمَنِ اتَّبَعَ هُدَايَ فَلَا يَضِلُّ وَلَا يَشْقٰى ﴿١٢٣﴾

ఎట్టకేలకు (భార్యాభర్తలు) ఇరువురూ ఆ చెట్టు పండు తిననేతిన్నారు. పర్యవసానంగా వెంటనే వారి ఆచ్ఛాదనలు ఒండొకరి ముందు తొలగిపొయ్యాయి, ఇరువురూ స్వర్గపుటాకులతో తమ్ముతాము కప్పిపుచ్చు కోసాగారు.[101] ఆదమ్ తన ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించాడు, సన్మార్గం నుండి తప్పిపోయాడు.[102] ఆపైన అతని ప్రభువు అతన్ని ఎన్నుకున్నాడు,[103] అతని తౌబా (పశ్చాత్తాపం) స్వీకరించాడు, అతనికి మార్గబోధన చేశాడు.[104] ఇంకా ఇలా సెలవిచ్చాడు, "మీరుభయులు (అంటే మానవుడు, షైతాన్) ఇక్కడి నుండి దిగి వెళ్ళిపోండి. మీరు ఒండొకరికి శత్రువులుగానే ఉంటారు. ఇక మీదట, నా వద్ద నుండి మీకు ఏదయినా మార్గబోధన అందినప్పుడు మీలో నా బోధనను అనుసరించేవాడు దారీ తప్పడు, దౌర్భాగ్యానికీ లోనవడు.

పోయింది. ఆదమ్, హవ్వా (అ) స్వయంగా చూసుకున్నారు, వారికి సజ్దా చేసేందుకు ఇబ్లీస్ నిరాకరించాడు, స్పష్టంగానే చెప్పాడు, 'నేను ఇతని కన్నా ఉత్తమమయిన వాడిని, నీవు నన్ను నిప్పుతో సృష్టించావు, ఇతన్ని మట్టితో' (ఆరాఫ్ : 12; సాద్ : 76). "కాస్త చూడనయితే చూడు, నీవు నా కన్నా ఘనత, గౌరవాలు ఇచ్చిన వ్యక్తిత్వం ఇదేగా, ఇక నేను ఇతనికి సజ్దా చేయాలా– ఈ మట్టితో చేసిన వాణ్ణి?" (బనీ ఇస్రాయీల్ : 61, 62). అంతటితో ఆగక అతని పట్ల తనకున్న ఈర్ష్యాద్వేషాలను బట్టబయలుగానే వెళ్ళగ్రక్కాడు; అల్లాహ్ సమక్షంలో తన కొరకు వ్యవధిని సయితం అర్థించాడు, తన గొప్పదనమూ, అతని అయోగ్యతలు రెండూ నిరూపించే అవకాశం తనకు ఇవ్వమని కోరాడు. నేను ఇతన్ని దారి తప్పించి చూపిస్తాను, ఇతను మీకు ఎంతటి గొప్ప ప్రతినిధి కాగల ఖలీఫాయో చూపిస్తాను అన్నాడు. ఆరాఫ్, హిజ్ర్, బనీ ఇస్రాయీల్ సూరాలలో ఇతని ఈ ఛాలెంజి ప్రస్తావించబడింది. ముందు 'సాద్' సూరాలోను రాబో తోంది. అందువల్ల, ఇతడు మీ శత్రువని అల్లాహ్ చెప్పా డంటే అది కేవలం ఏదో తెలియని విషయాన్ని గురించి సమాచారం అందజేయడం కాదు, దాన్ని వారు, భార్యా భర్తలిద్దరూ సరిగ్గా సమయానికి కళ్ళారా చూసుకున్నారు, తమ చెవులారా విన్నారు.

97. ఈ విధంగా వారిరువురికీ మరో విషయం కూడా చెప్పివేయడం జరిగింది. మీరు ఒకవేళ ఇతని మోసంలో పడిపోయి ఆజ్ఞల్ని అతిక్రమించి నట్లయితే మీ స్వర్గనివాసం మనజాలదు, మీకు ఇక్కడ ప్రాప్తమయిన వరప్రసాదాలన్నీ ఉపసంహరించుకోవడం జరుగుతుంది.

98. స్వర్గం నుండి వెలికివస్తే మానవుడు ఏ విపత్తులకు లోనవడం తప్పదో వాటి విశదీకరణ ఇది. ఈ సందర్భంలో స్వర్గంలోని ఘనమయిన, పరిపూర్ణమయిన, ఉత్తమమయిన వరప్రసాదాలను ప్రస్తావించకుండా అక్కడి నాలుగు మౌలిక వరాలను పేర్కొనడం జరిగింది. అంటే ఇక్కడ మీకు ఆహారం, నీరు, వస్త్రాలు, నివాసం వీటి ఏర్పాటు అధికారికంగా చేయబడుతోంది. మీరు వీటిలో దేన్ని సంపాదించాలన్నా శ్రమ, కృషి అవసరముండదు. దీని ద్వారా ఆదమ్, హవ్వా (అ)కు ఒక మాట దానంతట అదే విశదమయి ఉంటుంది. వారు షైతాన్ వలలో పడి ప్రభువుల వారి ఆజ్ఞ మీరినట్లయితే స్వర్గం నుండి బయటపడటంతోపాటు, వారికి ఇక్కడి పెద్ద పెద్ద వరప్రసాదాల మాట అటుంచి ఈ ప్రాథమిక సౌలభ్యాలు సయితం ప్రాప్తం కావన్న మాట. వారు తమ సాధారణ మౌలిక అవసరాల కొరకు సయితం రెక్కాడితేగాని డొక్కాడని స్థితికి తమ శక్తిసామర్థ్యాలను ధారపోయవలసిన

అగత్యం ఏర్పడుతుంది. తలనీలాలు మొదలుకొని కాలి మడిమల వరకు చెమట పారనిదే ఒక్క పూట మెతుకులు కూడా దొరకడం దుర్లభం. జీవికకు సంబంధించిన చింత ఒక్కటే వారి శ్రద్ధాసక్తులనన్నింటినీ, వారి సమయమూ సామర్థ్యాలలో ఎంతో భాగాన్నీ హరించివేస్తాయి. ఆ తరువాత మరేదయిన, ఉన్నతమయిన ఉత్తమమయిన లక్ష్యం కొరకు ఏమయినా చెయ్యాలన్నా సమయమూ దొరకదు, శక్తీ మిగలదు.

99. ఇక్కడ ఖుర్ఆన్ అతి స్పష్టంగా ఒక విషయాన్ని విశదపరుస్తోంది. షైతాన్, సందిగ్ధంలో పడవేసి, ఆజ్ఞల్ని అతిక్రమించాలన్న దుగ్ధ పుట్టించింది ఆదమ్ (అ)లోనే కాని హవ్వా (అ)లో కాదు. ఆరాఫ్ సూరాలో ఉన్నట్లు సంబోధితులు ఉభయులూ అయినప్పటికీ, దారి తప్పించే ప్రయత్నానికి ఉభయులూ గురయినప్పటికీ వాస్తవంగా షైతాన్ దుర్బుద్ధి రేపే ప్రక్రియ దిశ హజ్రత్ ఆదమ్ (అ) వైపునే ఉండింది. దీనికి భిన్నంగా బైబిల్ ప్రకారం పాము మొదట స్త్రీతో మాట్లాడింది, తరువాత స్త్రీ తన భర్తను దారి మళ్ళించి ఆ చెట్టు కాయను అతనికి తినిపించింది. (ఆది కాండం : 3)

100. ఆరాఫ్ సూరాలో షైతాన్ సంభాషణా వివరాలు మరిన్ని మనకు లభిస్తాయి, "ఇంకా అతను ఇలా అన్నాడు, మీ ప్రభువు మీకు ఈ చెట్టునుండి వారించడానికి కారణం, కేవలం మీరు ఇద్దరూ దైవదూతలయిపోతారేమో, లేదా అమర జీవితం పొందుతారేమో అన్నది మాత్రమే." (ఆరాఫ్ : 20)

101. మరో మాటలో చెప్పాలంటే, అవిధేయత జరగగానే అధికారికంగా వారికి అందజేయబడే సౌలభ్యాలన్నీ ఉపసంహరించుకోబడ్డాయి. దాని మొట్టమొదటి ప్రదర్శన వారి వస్త్రాల అపహరణ రూపంలో జరిగింది. ఆహారం, నీరు, నివాసాలకు దూరమవడమన్నది ఆ తరువాత సంభవించవలసిన అంశాలు. ఆకలిదప్పులు కలిగినప్పుడే వాటి స్పృహ కలుగుతుంది. ఇంటి నుండి గెంటివేసే వంతు కూడా తరువాతే వస్తుంది. కాని అవిధేయత వల్ల కలిగిన ప్రప్రథమ ప్రభావం అధికారిక వస్త్రధారణ, అది అప్పటికప్పుడే పరిహరించబడింది.

102. ఇక్కడ ఆదమ్ (అ) వల్ల జరిగిన మానవీయ బలహీనత ఏమిటో, దాని యదార్థం ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం. ఆయనకు తెలుసు, అల్లాహ్ తన కర్త అనీ, ప్రభువు అనీ; హృదయపూర్వకంగా దాన్ని ఆయన నమ్ముతారు. స్వర్గంలో ఆయనకు ప్రాప్తమయ్యే సౌలభ్యాల అనుభవం ఆయనకు స్వయంగా అనునిత్యం కలుగుతూనే ఉంది. షైతాన్‌లోని ఈర్ష్య, వైషమ్యం గురించి కూడా ఆయనకు ప్రత్యక్షంగా తెలిసిందే. తనకు ఆదేశం ఇవ్వడంతోపాటే అల్లాహ్ 'ఇతను మీ బద్ధశత్రువు మిమ్మల్ని అవిధేయతకు పురికొలిపే ప్రయత్నం చేస్తాడు, అలా చేస్తే మీరు ఈ నష్టాన్ని భరించవలసి ఉంటుంది' అని కూడా తెలిపాడు. షైతాన్ స్వయంగా వారి సమక్షంలోనే ఛాలెంజి చేశాడు, తాను ఇతన్ని దారితప్పిస్తానని, ఇతన్ని నిర్మూలించి తీరుతానని. ఇంత జరిగినా షైతాన్ వారి ఎదుట సానుభూతిపరుడయిన బోధకుడిగా, శ్రేయోభిలాషి అయిన మిత్రునిగా వచ్చి మంచి స్థితిని (అమర జీవితం, అనంత సామ్రాజ్యం) గురించి ఆశ చూపగానే ఆ పేరాశ సమక్షంలో నిలకడ చూపలేకపోయారు, జారి పోయారు. నిజానికి అప్పటికీ ఆయన దైవ విశ్వాసంలో ఎలాంటి వ్యత్యాసం ఏర్పడలేదు. ఆయన ఆదేశం, అసలు విధేయతా యోగ్యం కాదు, విధియే కాదు అనే ఊహ కూడా ఆయన ఆంతర్యంలో ఏర్పడలేదు. అదొక తాత్కాలిక తక్షణ భావన, షైతాన్ పురికొలిపిన దురాశాప్రేరితంగా ఉబికి వచ్చింది; వారికి మరపు ఆవహించింది; మనోనిగ్రహం సడలిపోయింది; అంతే, ఆయన విధేయతా ఔన్నత్యాల నుండి పాపపు పతనాలలోకి జారిపడ్డారు. ఈ 'మరపు', ఈ 'సంకల్ప లోపమే' ఈ గాథ ప్రారంభంలో ప్రస్తావించబడ్డాయి. దీని ఫలితంగానే ఆ అవిధేయత, ఆ దారి తప్పటం గురించి ఈ ఆయత్‌లో పేర్కొనడం జరిగింది. ఇది మానవుని బలహీనత. సృష్టి ఆది నుంచే ఇది మానవుని ద్వారా వ్యక్తమవుతూ వచ్చింది. మనిషిలో ఈ బలహీనత అసలే లేకపోవడం అన్నది ఆ తరువాత ఏ కాలంలోనూ సంభవించలేదు.

103. అంటే, షైతాన్ మాదిరిగా దైవ సన్నిధి నుండి వెలివేసి తరిమి వేయబడలేదు; విధేయతా యత్నంలో

وَمَنْ اَعْرَضَ عَنْ ذِكْرِيْ فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَّ نَحْشُرُهٗ يَوْمَ
الْقِيٰمَةِ اَعْمٰى ﴿١٢٤﴾ قَالَ رَبِّ لِمَ حَشَرْتَنِيْٓ اَعْمٰى وَقَدْ كُنْتُ بَصِيْرًا ﴿١٢٥﴾
قَالَ كَذٰلِكَ اَتَتْكَ اٰيٰتُنَا فَنَسِيْتَهَا ۚ وَكَذٰلِكَ الْيَوْمَ تُنْسٰى ﴿١٢٦﴾ وَكَذٰلِكَ
نَجْزِيْ مَنْ اَسْرَفَ وَلَمْ يُؤْمِنْۢ بِاٰيٰتِ رَبِّهٖ ؕ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَدُّ وَاَبْقٰى ﴿١٢٧﴾

మరెవరయితే నా 'జ్ఞాపిక' (బోధనాపాఠం) పట్ల విముఖుడవుతాడో అతనికి ప్రపంచంలో ఇక్కట్లు నిండిన జీవితం ప్రాప్తిస్తుంది.[105] ప్రళయదినాన మేము అతన్ని గుడ్డివానిగా లేపుతాము"[106]– అతడు విన్నవించుకుంటాడు, "ప్రభూ, ప్రపంచంలోనయితే నేను కళ్ళున్నవాణ్ణి గదా, ఇక్కడ నన్ను గుడ్డివానిగా ఎందుకు లేపావు?" అని. పరమ ప్రభువు అల్లాహ్ సెలవిస్తాడు, "అవును, ఈ విధంగానే మా ఆయత్‌లు నీ వద్దకు వచ్చినప్పుడు నీవు వాటిని విస్మరించావు; అలాగే నేడు నీవూ విస్మరింపబడుతున్నావు"[107] – ఈ విధంగానే మేము హద్దులుమీరే వారికి, తమ ప్రభువు ఆయత్‌లను నమ్మనివారికి (ప్రపంచంలో) ప్రతిఫలాన్నిస్తాము,[108] మరి పరలోక శిక్ష ఇతోధికంగా కఠనమయినది, అత్యధికంగా దీర్ఘకాలికమయినది.

విఫలుడయి పడిపోయినందుకు అక్కడే పడి ఉండేందుకు ఆయన్ని వదలివేయడమూ జరగలేదు. లేపి దగ్గరకు పిలిపించుకున్నాడు. తన సేవ కొరకు ఎన్నుకున్నాడు. సంకల్ప పూర్వకంగా తిరుగుబాటు చేసేవాడు, తలబిరుసుతనం చూపేవాడు, పొగరుమోతు నౌకరుతో వ్యవహరించే తీరు వేరయి ఉంటుంది; అటువంటి నడవడికి పాత్రుడు షైతాన్, ఎదిరించి తన ప్రభువుకు అవిధేయుడయి జబ్బజరచి నిలబడే ప్రతి దాసుడు, మానవుడు దానికి పాత్రుడు అన్నమాట. అలాగే భక్తిగల దాసుడు, కేవలం 'మరపు' వల్ల, 'సంకల్ప లోపం' వల్ల పొరపాటు చేసినవాడు, మళ్ళీ స్పృహ రాగానే తన చేష్టలకు సిగ్గిల్లేవాడయిన దాసునితో వ్యవహరించే తీరు వేరయి ఉంటుంది. ఈ వ్యవహారం హజ్రత్ ఆదమ్, హవ్వా(అ)ల విషయంలో ప్రయోగించబడింది. వారు తమ తప్పు తెలుసుకోగానే ఎలుగెత్తి చాటారు, "మా ప్రభూ, మేము మా ఆత్మలపైన అన్యాయం చేసుకున్నాము, నీవు మమ్మల్ని మన్నించి కరుణించకపోతే మేము సర్వనాశనమయి పోతాము" అని. (అరాఫ్ : 23)

104. అంటే, కేవలం మన్నించడమే కాదు, భావిలో నడిచేందుకు రుజుమార్గాన్నీ చూపాడు, దాన్ని అనుసరించే విధానాన్నీ ఎరుకపరిచాడు.

105. ప్రపంచంలో ఇక్కట్లు నిండిన జీవితం ప్రాప్తమవుతుందంటే భావం, అతను లేమికి గురవుతాడని అర్థం కాదు, ఇక్కడ అతనికి సుఖం ప్రాప్తం కాదన్న మాట. అతడు కోటీశ్వరుడయినా స్థిమితం లేకుండానే గడపుతాడు. సప్తసామ్రాజ్యాలు ఏలినా వ్యాకులత అసంతృప్తుల బారి నుండి విముక్తి ప్రాప్తం కాదు. అతని ప్రాపంచిక సాఫల్యాలు వేనవేల అక్రమ ఉపాయాల ఫలితంగా ప్రాప్తమయి ఉంటాయి. వాటి కారణంగా తన అంతరాత్మ మొదలుకుని చుట్టుపట్ల నుండే సామూహిక వాతావరణం వరకు ప్రతి వస్తువుతో అతని సంఘర్షణ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. అది ఎన్నడూ అతన్ని సంతృప్తిని, సంతుష్టిని, ఆనందాన్ని ఆస్వాదించనివ్వదు.

106. ఇక్కడ ఆదమ్ (అ) గాథ అంతమయిపోతుంది. ఈ గాథను ఇక్కడా, ఖుర్ఆన్‌లో ఇతర చోట్లా వివరించిన తీరును బట్టి పరిశీలిస్తే ఒక విషయం అర్థమవుతుంది. (నిజం దైవానికే తెలుసు) : భూ మండలానికి సంబంధించిన వాస్తవ ప్రాతినిధ్య పాలనాధికారం (ఖిలాఫత్)

అయితే ఆదమ్ (అ)కు ఆదిలో జన్నత్ (స్వర్గం)లో ఇచ్చినదే. ఆ స్వర్గం గగన సీమలోనో లేదా ఈ భూమండలంలోనో నిర్మించి ఉండవచ్చు. ఇంతకు అక్కడ అల్లాహ్ ప్రాతినిధ్యపు పాలకుడు (ఖలీఫా) మహావైభవంగా ఉన్నాడు. అతని భోజన పానీయాలు, వస్త్రాలు, నివేశనా స్థలం అన్ని ఏర్పాట్లూ ప్రభుత్వ బాధ్యతనే జరిగాయి. సేవకులు (దైవదూతలు) ఖలీఫా ఆదేశాలకు లోబడి నడచుకునేవారు. అతనికి తన వ్యక్తిగత అవసరాలకుగాను ఎంత మాత్రం ఏ విధమయిన చింత చేసే అవసరంలేకపోయేది. తద్వారా అతడు ప్రాతినిధ్య పరిపాలనకు చెందిన మహత్తరమయిన, మహోన్నతమయిన బాధ్యతలు నిర్వర్తించడానికి సన్నద్ధుడవ్వాలన్నది ఉద్దేశం. కాని ఈ పదవీ బాధ్యతలపైన శాశ్వత ప్రాతిపదికన నియమించే ముందు పరీక్షించుకోవడం అవసరం అనిపించింది. అప్పుడే అభ్యర్థి శక్తి సామర్థ్యాలన్నీ వెల్లివిరిసి వ్యక్తమవుతాయి, అతని బలహీనతలేమిటో, అతనిలోని మంచితనాలేమిటో బయటపడతాయి. తదనుగుణంగా పరీక్ష జరిగింది. అందులో తేలిందేమిటంటే, ఈ అభ్యర్థి ఆశ గొలిపినా, లాలస చూపినా జారిపోతాడు; విధేయతా సంకల్పంపైన పటిష్ఠంగా నిలబడలేడు; అతని జ్ఞానాన్ని విస్మరణ ఆవహిస్తుంది అన్న విషయాలు తేలిపోయాయి. ఈ పరీక్ష తరువాత ఆదమ్‌ను అతని సంతానాన్నీ శాశ్వత ప్రాతిపదికన నియామకం జరపడానికి బదులు పరీక్షార్థం (On Trial Basis) ప్రాతినిధ్య పరిపాలనాధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ పరీక్షకు ఒక నిర్ణీత వ్యవధి 'అజలుమ్ము సమ్మా', దాని ముగింపు ప్రళయానికే అవుతుంది) నిర్దిష్టపరచబడింది. ఈ పరీక్షా కాలంలో అభ్యర్థులకు ప్రభుత్వం తరఫున జీవిక ఏర్పాట్లు ఉపసంహరించుకోబడ్డాయి. ఇప్పుడు వీరు తమ జీవిక కోసం తామే కష్టపడవలసి ఉంటుంది. అయితే భూమి, అందులోని సృష్టిరాశి మొత్తం మీద మానవుల ఆధిక్యత, అధికారాలు ఇంకా ఉన్నాయి. పరీక్ష ఏమిటంటే, అధికారం ఉన్నప్పటికీ వీరు విధేయత పాటిస్తారా లేదా అన్నది; మరపు ఆవహిస్తేనో లేదా ఆశగొల్పడం వల్లనో, లేదా లాలస ప్రభావానికి లోనయ్యో జారినట్లయితే హెచ్చరిక, జ్ఞాపిక, ప్రబోధనల ప్రభావాన్ని స్వీకరించి మేల్కొని సర్దుకుంటారా లేదా? వారు చేసే అంతిమ నిర్ణయం ఎలాంటిది, విధేయతా పూర్వకమయినదా లేదా అపరాధపూర్వకమయినదా? ఈ ఖిలాఫత్ పరీక్షా వ్యవధిలో ప్రతి ఒక్కరూ అవలంబించే ఆచరణా వైఖరి రికార్డు భద్రంగా ఉంటుంది. ఆ పరీక్షా వ్యవధి తరువాత లెక్కల దినాన ఎవరయితే సఫలీకృతులవుతారో వారికే సుస్థిర ప్రాతిపదికన ఖిలాఫత్ బాధ్యతలు అప్పగించబడతాయి. తొలినాడు షైతాన్ ఏ శాశ్వత జీవితం, ఏ అనంత సామ్రాజ్యాన్ని గురించి ఆశగొలిపి దైవాదేశాల అతిక్రమణ చేయించాడో ఆ అమరత్వంతో పాటు ఆ సుస్థిర ప్రాతినిధ్యమూ మానవునికి ప్రసాదించబడుతుంది. ఆ సమయాన ఈ భూమండలమంతా స్వర్గంగా రూపొందించబడుతుంది. దీని వారసులు దేవుని సజ్జనులయిన సదాచార దాసులు. పరీక్షా ఖిలాఫత్ (ప్రాతినిధ్య పరిపాలన) కాలంలో విధేయతా మార్గాన సుస్థిరంగా నిలబడినవారు లేదా మరపు ఆవహించినా చివరికి ఆజ్ఞాపాలన వైపునకు మరలి తమ యోగ్యతను నిరూపించుకున్న వారు ఈ వారసులు. ఈ స్వర్గ జీవితాన్ని కేవలం తింటూ త్రాగుతూ రొమ్ము విరుచుకు తిరిగే జీవితమని భావించే వారి తలంపు సరయినది కాదు. అక్కడ అనవరతం ప్రగతి సాగుతూ ఉంటుంది, తిరోగతి ప్రమాదమంటూ లేని ప్రగతి అది! అక్కడ దైవ ప్రాతినిధ్యపాలనా బాధ్యతల మహోజ్వల ఘట్టాన్ని నిర్వహిస్తాడు మనిషి, అక్కడ మరెలాంటి నిష్ఫలతా ముఖం చూసే గతి పట్టదు మనిషికి. కాని ఆ ప్రగతులు, ఆ సేవలు ఎలా ఉంటాయో అని ఆలోచించడం కూడా మనకు సాధ్యపడని విషయం. ఒక చిన్న పిల్లవాడు, తాను పెద్ద వాడయిన తరువాత పెళ్ళి చేసుకుంటే దాంపత్య జీవితపు అనుభూతులు ఎలా ఉంటాయో ఊహించుకోవడం ఎంత అసాధ్యమయిన విషయమో ఇది అంతకన్నా కష్టతరమయిన విషయం. అందువల్లనే ఖుర్ఆన్‌లో స్వర్గ జీవితాన్ని గురించి ప్రస్తావించినప్పుడు, మనం ప్రపంచ రుచుల ఆధారంగా కొంతయినా ఊహించుకోగల రుచులను, ఆనందాలను మటుకే ప్రస్తావించడం జరిగింది.

ఈ సందర్భంలో, ఆదమ్ హవ్వా (అ) గాథ బైబిల్‌లో ఏ విధంగా వివరించబడి ఉందో ఒకసారి చూసుకోవడం

ఆసక్తికరంగానే ఉంటుంది. బైబిల్ ప్రకారం, "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. దేవుడైన యెహోవా తూర్పున ఏదెను (EDEN)లో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను." "ఆ తోట మధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలవినిచ్చు వృక్షమును నేల నుండి మొలపించెను." "మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచీచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను." "తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్క టెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొని వచ్చెను." "అప్పుడు ఆదాము అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా నుండి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండి." "దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతో–ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా?" "అందుకు సర్పము – మీరు చావనే చావరు; ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడు ననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతల వలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో" చెప్పెను. తదనుగుణంగా స్త్రీ దాని ఫలం తీసుకుని తిన్నది, తన భర్తకు కూడా తినిపించింది. "అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు చుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి. చల్లపూటను ఆదామును అతని భార్య యును తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని, దేవుడైన యెహోవా ఎదుటికి రాకుండా తోట చెట్ల మధ్యను దాగుకొనిరి." అప్పుడు దైవం ఆదామును పిలిచాడు, నీవు ఎక్కడున్నావని. అతడు, నీ స్వరం విని భయపడి దాక్కున్నాను, ఎందుకంటే నేను దిగంబరుడనయి ఉన్నాను అని బదు లిచ్చాడు. దానికి దేవుడు, అరె, నీవు దిగంబరుడివని నీకు ఎలా తెలిసింది? నేను వారించిన చెట్టు ఫలం నీవు తప్పక తిని ఉంటావు అని చెప్పాడు. అప్పుడు ఆదమ్, నాకు హవ్వా ఆ ఫలం తినిపించింది అన్నాడు. హవ్వా తిరిగి తనను సర్పం దారి తప్పించిందని చెప్పింది. దాని మీదట దేవుడు సర్పంతో ఇలా అన్నాడు, "నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను, భూజంతువులన్నిటిలోను, నీవు శపించబడిన దానివై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకు దినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును వైరము కలుగు జేసెదను. అది నిన్ను తల మీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను." స్త్రీకి ఇచ్చిన శిక్ష ఇది, "నీ గర్భ వేదనను నేను మిక్కిలి హెచ్చిం చెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలును." ఆ తరువాత ఆదమ్‌ను గురించి చేసిన నిర్ణయంలో అతడు తన భార్య మాట విని దైవాదేశాన్ని పాలించనందున "గనుక నీ నిమిత్తము నేల శపింపబడి యున్నది; ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు..... నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు." తరువాత "దేవుడైన యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయి లను చేయించి వారికి తొడిగించెను." "అప్పుడు దేవుడైన యెహోవా – ఇదిగో మంచి చెడ్డలను ఎరుగు నట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవవృక్ష ఫలమును కూడా తీసికొని తిని నిరంతము జీవించు నేమో అని.... ఏదేను తోటలో నుండి అతని పంపివేసెను." (ఆది కాండం : 2 :7–25; 3 : 1–23).

బైబిల్‌లోని ఈ వివరణను, ఖుర్ఆన్‌లోని వివరణలతో కాస్త పోల్చి చూసుకుంటే, ఖుర్ఆన్‌లోని ఈ గాథలు బనీ ఇస్రాయీల్ నుండి కాపీ చేసినవని చెప్పే వారికి, ఏ కాస్తయిన సిగ్గు అన్నది ఉంటే, కనువిప్పు కలుగుతుంది.

اَفَلَمْ يَهْدِ لَهُمْ كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ الْقُرُوْنِ يَمْشُوْنَ فِيْ مَسٰكِنِهِمْ ؕ اِنَّ
فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِي النُّهٰى ﴿۱۲۸﴾ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَكَانَ لِزَامًا ع ۱۲ ۱۶
وَّ اَجَلٌ مُّسَمًّى ﴿۱۲۹﴾ فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ
الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا ۚ وَمِنْ اٰنَآئِ الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ لَعَلَّكَ تَرْضٰى ﴿۱۳۰﴾

128 మరయితే వీరికి[109] (ఈ చరిత్రపాఠం ద్వారా) ఏ మార్గబోధనా ప్రాప్తం కాలేదా, వీరికి మునుపు ఎన్నో జాతులను మేము అంతమొందించగా వాటి (వినాశమయిన శిథిల) జనావాసాలలోనే వీరు నేడు తిరుగాడుతున్నారే? యదార్థానికి ఇందులో[110] అనేక సూచనలున్నాయి కుశలబుద్ధి కలవారికి. ع

129 - 132 నీ ప్రభువు తరఫున ముందే ఒక విషయం నిర్ణయమయి ఉండకపోతే, ఒక గడువు కాలం నిర్ణయించబడి ఉండకపోతే వీరి విషయంలోను తప్పనిసరిగా ఎప్పుడో తీర్పు చేసివెయ్యబడేది. కనుక ముహమ్మద్, వీరు పలికే మాటలకు సహనం వహించు, నీ ప్రభువు స్తోత్రగానంతో ఆయన పరిశుద్ధతను కీర్తించు - సూర్యోదయానికి పూర్వం, సూర్యాస్తమయానికి పూర్వం; రాత్రి వేళల్లోనూ పరిశుద్ధతను కొనియాడు, ఇంకా పగటి అంచుల్లోనూ;[111] బహుశా నీవు సంతసించవచ్చు.[112]

107. ప్రళయ దినాన నవ జీవనం ప్రారంభమయి నరకంలో ప్రవేశించే వరకు అపరాధులకు తటస్థించే విభిన్న స్థితులూ అనుభూతులను ఖుర్ఆన్‌లో విభిన్న సందర్భాలలో వేర్వేరుగా విశదీకరించడం జరిగింది. ఒక అనుభూతి ఇది:

لَقَدْ كُنْتَ فِيْ غَفْلَةٍ مِّنْ هٰذَا فَكَشَفْنَا
عَنْكَ غِطَآءَكَ فَبَصَرُكَ الْيَوْمَ حَدِيْدٌ

"నీవు దీని విషయంలో ఏమరుపాటుకు గురయి ఉన్నావు, ఇక మేము నీ ముందర నుంచి తెర తొలగించాము, నేడు నీ దృష్టి మరీ తీక్షణమయినది!" అంటే నీకు బాగా కనిపిస్తోంది అని అర్థం (కాఫ్ : 22). మరో స్థితి:

اِنَّمَا يُؤَخِّرُهُمْ لِيَوْمٍ تَشْخَصُ فِيْهِ الْاَبْصَارُ
مُهْطِعِيْنَ مُقْنِعِيْ رُءُوْسِهِمْ لَا يَرْتَدُّ اِلَيْهِمْ طَرْفُهُمْ
وَاَفْئِدَتُهُمْ هَوَآءٌ

"అల్లాహ్ అయితే వారిని దాటవేస్తున్నాడు - ఆనాటికి; అప్పుడు స్థితి ఎలా ఉంటుందంటే, కళ్ళు చెదిరి పోయాయి, తలలెత్తి పరిగెడుకుంటూ వస్తున్నారు, చూపులు పైన నిలిచిపోయాయి, గుండెలయితే అదిరిపోతున్నాయి" (ఇబ్రాహీమ్ : 43). మూడవ అనుభవం:

وَنُخْرِجُ لَهٗ يَوْمَ الْقِيٰمَةِ كِتٰبًا يَّلْقٰهُ مَنْشُوْرًا
اِقْرَاْ كِتٰبَكَ ؕ كَفٰى بِنَفْسِكَ الْيَوْمَ عَلَيْكَ حَسِيْبًا

"మరి ప్రళయ దినాన మేము అతని కోసం ఒక వ్రాత ప్రతిని వెలికి తీస్తాము, దాన్ని అతను తెరచిన పుస్తకంగా చూసుకుంటాడు. చదువు నీ ఆచరణా పత్రం, నేడు నీ లెక్క చూసుకోవడానికి స్వయంగా నీవే చాలు" (బనీ ఇస్రాయీల్ : 13-14). ఈ భావనలు, ఈ స్థితులలోనిదే ఒకటి ఇక్కడ ప్రస్తుత ఆయత్‌లోనూ ప్రస్తావించబడింది. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే, దేవుని సృష్టి మహిమ వల్ల పరలోకపు భయంకరమయిన దృశ్యాలనూ, తమ ఆచరణల శాస్తి ఫలాలనూ అయితే వీరు బాగా చూసుకోగలుగు

وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ إِلَىٰ مَا مَتَّعْنَا بِهِۦٓ أَزْوَٰجًا مِّنْهُمْ زَهْرَةَ ٱلْحَيَوٰةِ
ٱلدُّنْيَا لِنَفْتِنَهُمْ فِيهِ ۚ وَرِزْقُ رَبِّكَ خَيْرٌ وَأَبْقَىٰ ﴿١٣١﴾ وَأْمُرْ أَهْلَكَ بِٱلصَّلَوٰةِ
وَٱصْطَبِرْ عَلَيْهَا ۖ لَا نَسْـَٔلُكَ رِزْقًا ۖ نَّحْنُ نَرْزُقُكَ ۗ وَٱلْعَٰقِبَةُ لِلتَّقْوَىٰ ﴿١٣٢﴾

ఇక కళ్ళెత్తి కూడా చూడకు – ప్రాపంచిక జీవితపు ఈ వైభవ ప్రాభవాలను, వీటిని మేము వీరిలోని విభిన్న విధాల జనులకు ప్రసాదించిపెట్టాము. దీన్నయితే మేము వీరిని పరీక్షకు గురిచెయ్యడానికి ఇచ్చాము, నీ ప్రభువు అందజేసిన ధర్మసమ్మతమయిన ఉపాధియే[113] ఉత్తమమయినది, సుస్థిరమయినది కూడా. నీ ఇంటి వారలకు నమాజ్ పట్ల హితబోధ చెయ్యి,[114] స్వయంగా నీవూ దానిని సక్రమంగా పాటించు. మేము నీ నుండి ఎటువంటి ఉపాధినీ కోరడం లేదు, ఉపాధినయితే మేమే నీకు ఇస్తూ ఉన్నాము. పరిణామ సత్ఫలమయితే నిష్ఠాప్రతిపత్తులకే ప్రాప్తిస్తుంది.[115]

తారు. కాని వారి దృష్టి కేవలం అంతమటుకు చూడటానికే సరిపోతుంది. ఇతరత్రా, ఇతర విషయాల పట్ల వారి స్థితి గుడ్డి వాళ్ళ వంటిదేనన్న మాట– అతనికి స్వయంగా తన దారి కానరాదు, వెదుకులాడుకుంటూ నడవడానికి దగ్గర చేతి కర్రా లేదు, చెయ్యి పట్టుకుని నడిపించుకుపోయే వాడూ లేదు, అడుగడుగునా ఎదురు దెబ్బలే; ఎటు వెళ్ళాలో అతనికీ పాలుపోదు, తన అవసరాలు ఎలా తీర్చుకోవాలో బోధపడదు. ఈ మానసిక స్థితినే ఈ పదాలలో వ్యక్తం చేయడం జరిగింది, "నీవు మా ఆయత్‌లను విస్మరించావు. అలాగే నేడు నీవూ విస్మరింపబడు తున్నావు," అంటే నీవు ఎక్కడెక్కడ దెబ్బలు తింటూ తిరుగుతున్నావో, ఏ ఏ విధమయిన ఉపేక్షలకు గురవుతూ వాటిని భరిస్తున్నావో అని బెంగపడే వారెవరూ ఈ వేళ లేరు. నిన్ను ఆదుకునే వాడెవడూ లేడు, నీ అవసరాలు తీర్చేవాడెవడూ లేడు, నిన్ను ఏ మాత్రమయినా విచారించేవారూ ఎవరూ లేరు.

108. అల్లాహ్ 'జిక్ర్' అంటే ఆయన గ్రంథం; ఆయన పంపే బోధనా పాఠానికి విముఖులయిన వారికి ప్రపంచంలో గడపవలసి వచ్చే "ఇక్కట్లు నిండిన జీవితం" పట్ల సంకేతం ఇది.

109. అంటే, మక్కావాసులు, ఆనాటి సంబోధితు లన్నమాట.

110. అంటే, చరిత్ర గరిపే పాఠంలో, పురావస్తు పరిశోధనల్లో, మానవ సంతతి గడించే అనుభవంలో అని భావం.

111. అంటే, అల్లాహ్ వీరిని ఇప్పుడే అంతమొందించ దలచలేదు, వ్యవధిగా ఒక కాలాన్ని నిర్ణయించిపెట్టాడు. అందువల్ల ఆయన ఇచ్చిన గడువులోపల వీరు నీ ఎడల చేసేదాన్నంతటినీ నీవు భరించవలసి ఉంటుంది, సహనంతో వీరు చెప్పే చేదు, వెగటు మాటలు వింటూనే నీ విధిని, ప్రచార, హితబోధనా కార్యకలాపాలను నిర్వర్తిస్తూ ఉండవలసి ఉంటుంది. ఈ నిగ్రహం, సహనం, సంయమన శక్తులు నీకు నమాజ్ ద్వారా ప్రాప్తమవుతాయి. దాన్ని నీవు ఈ ప్రస్తావిత సమయాల్లో నియమబద్ధంగా పాటించవలసి ఉంటుంది.

"ప్రభు స్తోత్రగానంతో ఆయన పరిశుద్ధతను కీర్తించు" అంటే ఉద్దేశం నమాజ్ అన్నమాట. ఆ తరువాత దాన్ని స్వయంగానే విశదపరచినట్లు, "నీ ఇంటివారలకు నమాజ్ పట్ల హితబోధ చెయ్యి, స్వయంగా నీవూ దానిని సక్రమంగా పాటించు."

నమాజ్ వేళల విషయంలో ఇక్కడ కూడా స్పష్టంగా సూచించడం జరిగింది. సూర్యోదయానికి పూర్వం 'ఫజ్ర్' నమాజ్; సూర్యాస్తమయానికి పూర్వం 'అస్ర్' నమాజ్; రాత్రి వేళల్లో 'ఇషా', 'తహజ్జుద్' నమాజులు. పోతే పగటి అంచులు మూడే కాగలవు. ఒకటి ఉదయం, రెండవ

وَ قَالُوْا لَوْلَا يَاْتِيْنَا بِاٰيَةٍ مِّنْ رَّبِّهٖ ؕ اَوَلَمْ تَاْتِهِمْ بَيِّنَةُ مَا فِي الصُّحُفِ الْاُوْلٰى ﴿۱۳۳﴾
وَلَوْ اَنَّاۤ اَهْلَكْنٰهُمْ بِعَذَابٍ مِّنْ قَبْلِهٖ لَقَالُوْا رَبَّنَا لَوْلَاۤ اَرْسَلْتَ اِلَيْنَا
رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ مِنْ قَبْلِ اَنْ نَّذِلَّ وَ نَخْزٰى ﴿۱۳۴﴾ قُلْ كُلٌّ مُّتَرَبِّصٌ
فَتَرَبَّصُوْا ۚ فَسَتَعْلَمُوْنَ مَنْ اَصْحٰبُ الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدٰى ﴿۱۳۵﴾ ع ۱۷

133 - 135 వారంటున్నారు, ఈ వ్యక్తి తన ప్రభువు వద్ద నుండి ఏదయినా సూచనను (మహత్యాన్ని) ఎందుకు తీసుకురాడు? అని. అయితే వీరికి మునుపటి గ్రంథాల బోధనలన్నింటి విశదమయిన వివరణ అందలేదా?[116] అవి రాకముందే మేము ఏదయినా విపత్తు ద్వారా వీరిని నాశపరచి ఉంటే వీరే చెప్పేవారు, 'మా ప్రభూ, నీవు మా వద్దకు ఒక సందేశహరుణ్ణి ఎందుకు పంపలేదు, ఇలా అవమానం, పరాభవం పాలవకమునుపే మేము నీ వచనాలను అనుసరించేవారమే' అని. ముహమ్మద్, వీరికి చెప్పు, ప్రతి ఒక్కరూ అంతిమ పరిణామం కొరకు నిరీక్షిస్తున్నారు,[117] కనుక ఇక నిరీక్షిస్తూనే ఉండండి, అనతికాలంలోనే మీకు తెలిసిపోతుంది, రుజుమార్గాన నడిచేవారెవరో, మార్గబోధన పొందినవారెవరో. ع 8

అంచు మధ్యాహ్నం, మూడవ అంచు సాయంసమయం. గనుక పగటి అంచులు అంటే ఫజ్ర్, జుహర్, మగ్రిబ్ నమాజులే కాగలవు. మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 3 : హూద్ : పాదసూచిక 113; ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 4; బనీ ఇస్రాయీల్ : పాదసూచికలు 91-97; ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 6, అర్రూమ్ : పాదసూచిక 24; ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 7, అల్ మూ'మిన్ : పాదసూచిక 74.

112. దీనికి రెండర్థాలు కావచ్చు, బహుశా రెండూ ఉద్దేశించబడ్డాయి. ఒకటి, నీవు నీ ప్రస్తుత స్థితిని ఆమోదించవచ్చు, ఇందులో నీ ధ్యేయం కొరకు నీవు రకరకాల అయిష్టమయిన మాటలు భరించవలసివస్తోంది; అల్లాహ్ చేసిన ఈ తీర్పును కూడా ఆమోదించు, నీకు అధర్మంగా బాధలు పెడుతున్న వారిని, నీపైన దౌర్జన్యాలు జరుపుతున్న వారిని ఇప్పుడే శిక్షించడం జరగదు; వారు సత్యసందేశ దాతను బాధపెడుతూనే ఉంటారు, పైగా భువిలో విర్రవీగుతూ కూడా తిరుగుతూ ఉంటారు. రెండవ భావం, నీవు కాస్త ఈ పని చేసి చూడు, దీని ద్వారా బయల్పడే ఫలితాల వల్ల నీ హృదయం అనుమోదంతో పొంగి పోతుంది. ఈ రెండవ అర్థం ఖుర్ఆన్‌లో పలుచోట్ల విభిన్న రీతుల్లో వ్యక్తీకరించడం జరిగింది. ఉదాహరణకు, బనీ ఇస్రాయీల్ సూరాలో నమాజ్ ఆదేశం అయిన తరువాత, "నీ ప్రభువు నిన్ను అత్యంత స్తవనీయ స్థానానికి చేర్చివేస్తాడని నమ్మకముంది" (బనీ ఇస్రాయీల్ : 79) అని ఉంది. జుహా సూరాలో, "నిస్సంకోచంగా నీ కోసం తరువాతి రోజులు మునుపటి రోజుల కన్నా ఉత్తమమయినవి; అనతి కాలంలోనే నీ ప్రభువు నీకు ఇతోధికంగా ప్రసాదిస్తాడు, నీవు ఆనందిస్తావు" అని ఉంది.

113. మూలంలోని 'రిజ్క్' అనే పదానికి మేము 'ధర్మ సమ్మతమయిన ఉపాధి' అని చేశాము. ఎందువల్లనంటే అధర్మ సంపాదనను దైవం ఎక్కడా 'రిజ్‌కుర్రబ్' (ప్రభు ఉపాధి) అని పేర్కొనలేదు. భావమేమిటంటే, దైవాదేశాలను బాహాటంగా అతిక్రమించేవారు, పాపాతురులు అక్రమ మార్గాలనుపయోగించి సిరులు ప్రోగుచేసుకుంటూ తమ జీవితాలలో కళ్ళు జిగేల్‌మనిపించే మెరుగులు సృజించుకుంటున్నారు, దాన్ని చూసి నీవున్నూ నీ సహచరులయిన విశ్వాసులున్నూ ఈర్ష్యగొనరాదు. ఈ ధనం, ఈ

పటాటోపం, ఈ దర్పం మీకు ఈర్ష్య గొనదగినది ఎంత మాత్రం కాదు. మీరు కష్టపడి సంపాదించే పరిశుద్ధమయిన ఉపాధి, అది ఎంత స్వల్పమయినదయినా, సదాచారులు, నిజాయితీపరులు, రుజువర్తనులకు అదే ఉత్తమం, అందులోనే శుభముంది, అది ఇహలోకం నుండి పరలోకం వరకు అనవరతం చిరకాలం ఉంటుంది.

114. అంటే, భార్యా పిల్లలు కూడా తమ బీదరికాన్ని, లేమిని చూసుకుంటూ దానికి ఎదురుగా ఆ అధర్మ సంపాదనాపరుల భోగవిలాసాలను చూసి భగ్నహృదయులు కారాదు. వారికి హితవు గరపు, నమాజ్ చెయ్యమని; ఈ విషయం వారి దృక్కోణాన్ని మార్చివేస్తుంది. వారి మూల్యాల ప్రామాణికతను పరివర్తింపజేస్తుంది. వారి శ్రద్ధాసక్తులకు మరో కేంద్రాన్ని ఇస్తుంది. వారు పరిశుద్ధ జీవితం పట్ల సహనశీలురయి, సంతుష్టులవుతారు. విశ్వాసం, ధర్మనిష్ఠ ద్వారా లభించే సదాచార ఫలానికి, అపరాధం, పాపం, ప్రపంచ పూజ ద్వారా లభించే విలాసాలపైన ప్రాధాన్యతనిస్తారు.

115. అంటే, మేము నమాజ్ చెయ్యాలని మిమ్మల్ని కోరేది అందులో ఏదో మా ప్రయోజనం ఉందని కాదు. ప్రయోజనం అసలు స్వయంగా మీకే చెందినది. మీలో దైవనిష్ఠ జనిస్తుంది, తద్వారా ఇహపరాలలో ఉభయత్రా అంతిమ విజయానికి, శాశ్వత సాఫల్యానికి మార్గం సుగమమవుతుంది.

116. అంటే, ఇదేమన్నా స్వల్పమయిన మహిమనా – వాళ్ళల్లో నుంచే ఒక నిరక్షరాశి అయిన వ్యక్తి ఒక గ్రంథాన్ని ముందుంచాడు. అది ఆది నుండి నేటి వరకు అవతరించిన దైవిక గ్రంథాలన్నింటి విషయాల, బోధనల సారాంశాన్ని తీసి వడపోసి అందజేస్తోంది. మానవ మార్గదర్శకత్వానికి ఆ గ్రంథాలలో ఉన్నదంతా, ఆ మొత్తం ఇందులో సంగ్రహపరచడం మాత్రమే కాదు, దాన్ని విడమర్చి, విస్పష్టపరచి విశదీకరించడం కూడా జరిగింది. ఇప్పుడు అరేబియా ఎడారివాసులయిన పల్లె ప్రజలు సయితం దాన్ని అర్థం చేసుకుని ప్రయోజనం పొందగలరు.

117. అంటే, ఈ సందేశం ఈ మీ నగరంలో ఉద్యమంగా ముందుకు వచ్చినప్పటినుంచి, కేవలం నగరవాసులే కాదు చుట్టుపట్ల నుండే ప్రాంతాలలోని ప్రతి వ్యక్తి కూడా దీని అంతిమ పరిణామఫలం ఎలా రూపొందనున్నదోనని నిరీక్షిస్తూ ఎదురు చూస్తున్నాడు.

21. అల్ అన్బియా

الانبياء

ప్రవేశిక

21. అల్ అన్బియా

పేరు : ఈ సూరా పేరు ఏ ప్రత్యేక ఆయత్ ఆధారంగానూ లేదు. ఇందులో ఎడతెగకుండా అనేక మంది ప్రవక్తల ప్రస్తావన వచ్చింది కాబట్టి దీని పేరు "అల్ అన్బియా" (ప్రవక్తలు) అని పెట్టడం జరిగింది. ఇది కూడా విషయానుగతంగా సూరా శీర్షిక కాదు. కేవలం గుర్తించడానికి ఒక ఆనవాలు.

అవతరణ కాలం: చర్చనీయాంశం, శైలి ఈ రెంటివల్ల కూడా ఇది మక్కాలోని మధ్యకాలంలో అవతరించినట్లు తెలుస్తోంది. అంటే మేము చేసిన విభజన ప్రకారం, ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) మక్కా జీవితపు మూడవ దశ అన్నమాట. చివరి కాలంలో అవతరించిన సూరాలలో ప్రస్ఫుటంగా కానవచ్చేటటువంటి పరిస్థితులు దీని పూర్వరంగాన కానరావు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: ఈ సూరాలో ప్రవక్త మహనీయుల(సల్లల్లాహు అలైహి వ సల్లం)కు, కురైష్ నాయకులకు మధ్య సాగుతున్న సంఘర్షణను చర్చించడం జరిగింది. ప్రవక్తశ్రీ (స) చేసే దైవదౌత్య ప్రకటన, ఆయన తెలిపే ఏకేశ్వర సందేశం, పరలోక విశ్వాసం పట్ల ఆ జనం వెలిబుచ్చుతున్న అనుమానాలు, అభ్యంతరాలకు సమాధానం ఇవ్వబడింది. ఆయనకు వ్యతిరేకంగా వారు వేస్తున్న ఎత్తుగడల పట్ల వారిని హెచ్చరించడం, మందలించడం జరిగింది. ఈ చేష్టల దుష్పరిణామాలెలా ఉంటాయో అవగతపరచడం జరిగింది. వారు ఏ విధంగా నిర్లక్ష్యంతో, అశ్రద్ధతో ప్రవక్తశ్రీ(స) సందేశానికి స్పందిస్తున్నారో దాని పట్ల హెచ్చరించడం జరిగింది. చివరగా వారిని జాగరూకపరచడం జరిగింది - మీరు ఏ వ్యక్తినయితే విపత్తుగా, బాధగా దాపురించాడని భావిస్తున్నారో అతను వాస్తవంగా మీ కొరకు కారుణ్యమయి అరుదెంచాడు.

ప్రసంగంలోని చర్చలో వచ్చిన ముఖ్యమయిన అంశాలు ఇవి:

1) మక్కా తిరస్కారుల అపోహ ప్రకారం, మానవుడు ఎన్నడూ దైవ సందేశహరుడు కాజాలడు, అందువల్ల ప్రవక్త మహనీయుల (స)ను వారు దేవుని సందేశహరులుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారు. దీన్ని చాలా వివరంగా ఖండించడం జరిగింది.

2) వారు ఆయన పట్లను, ఖుర్ఆన్ పట్లను విభిన్నమయిన, పరస్పర విరుద్ధమయిన అభ్యంతరాలు తెలిపేవారు, ఏ ఒక్క మాటపై నిలిచేవారు కారు. అందులోని తప్పును క్లుప్తంగానే కాని బలమయిన విధంగా అర్థస్ఫోరకమయిన రీతిలో ఎత్తిచూపడం జరిగింది.

3) వారి భావన ప్రకారం, జీవితం ఒక క్రీడా విశేషం, దాన్ని కొన్నాళ్ళు ఆడుకుంటే అది ఇట్టే ముగిసిపోతుంది, దానికి ఎలాంటి పరిణామ ఫలముండదు. దానికి ఒక లెక్క పత్రం అంటూ ఏదీ లేదు, ప్రతిఫలమనీ, శిక్ష అనీ ఏదీ జరగబోవడం లేదు. ఈ భావన వారి నిర్లక్ష్యానికి, ఏమరుపాటుకు మూలం గనుక, దీని కారణంగానే వారు ప్రవక్త మహనీయుల సందేశానికి నిర్లక్ష్యంతో, ఏమరుపాటుతో స్పందిస్తున్నారు గనుక దీనిని చాలా ప్రభావవంతంగా ఖండించడం జరిగింది.

4) షిర్క్ (బహుదైవారాధన) పట్ల వారి మొండిపట్టు, తౌహీద్ (ఏకేశ్వర భావన) పట్ల వారి అజ్ఞానపూర్వకమయిన విద్వేష భావం- ఇవి రెండే వారికీ ప్రవక్త మహనీయులకూ మధ్య వివాదానికి మూలకారణాలు. దీన్ని పరిష్కరించడానికి బహుదైవారాధనకు వ్యతిరేకంగా, ఏకేశ్వర భావనకు సమర్థనగా క్లుప్తంగానే అయినా బలోపేతమయిన, మనోజ్ఞమయిన ఆధారాలు, నిదర్శనాలు ఎత్తిచూపబడ్డాయి.

5) వారికి ఒక అపోహ ఉండేది. ప్రవక్తను మాటిమాటికీ తృణీకరించినప్పటికీ వారికి ఎలాంటి ముప్పు మూడకపోవడాన్ని బట్టి ప్రవక్త తప్పనిసరిగా అబద్ధపు ప్రవక్త అని, దైవం తరఫున వినిపిస్తున్నట్లు మాకు చెప్పే దుర్వార్తలన్నీ బూటకపు

బెదిరింపులు మాత్రమేనని వారనుకునేవారు. ఈ అపోహను ఆధారపూర్వకంగానూ ఉపదేశ పూర్వకంగానూ రెండు విధాలా దూరం చేయడానికి ప్రయత్నం జరిగింది.

ఆ తరువాత ప్రవక్తల (అ) జీవిత చరిత్రలలోని కొన్ని ప్రముఖ సంఘటనల్ని దృష్టాంతాలుగా చూపెట్టడం జరిగింది. వాటి ద్వారా బోధపరచదలచుకున్న విషయం, మానవ చరిత్రలో దైవం పంపగా వచ్చిన ప్రవక్తలందరూ మానవులే అన్నది. దైవ దౌత్య ప్రత్యేక లక్షణం తప్ప ఇతర గుణగణాలన్నింటి రీత్యా వారున్నూ ప్రపంచంలోని ఇతర మానవుల్లాంటివారే. ఇంకా, దైవత్వం, దైవాంశఛాయ కూడా వారిలో ఏ కోశానా కానరాదు. వాస్తవంగా తమ అవసరం దేనికయినా సరే వారు దైవం ఎదుటనే చెయ్యిచాచి అర్థించేవారు. దీనితోపాటు ఈ చారిత్రక దృష్టాంతాల ద్వారానే ఇంకా రెండు విషయాలు సయితం విశదపరచబడ్డాయి. ఒకటి, ప్రవక్తల మీద రకరకాల విపత్తులు విరుచుకుబడ్డాయి, వారి విరోధులు కూడా వారిని సర్వనాశనం చేసే ప్రయత్నాలు చేశారు. కాని అల్లాహ్ చివరికి వారిని అసాధారణ రీతిలో ఆదుకున్నాడు. రెండు, దైవప్రవక్తలందరి ధర్మం ఒక్కటే, అది ప్రవక్త ముహమ్మద్ (స) అందజేస్తున్న ధర్మమే. మానవాళికి చెందిన అసలు ధర్మం ఇదే, ప్రపంచంలో రూపుదాల్చిన మిగతా ధర్మాలన్నీ కేవలం దారి తప్పిన మానవులు ఆ అసలు ధర్మంలో కల్పించిన భేదభావాలు మాత్రమే.

చివరగా ఇలా తెలుపడం జరిగింది: మానవ మోక్షం కేవలం ఈ ధర్మాన్ని అవలంబించడంపైనే ఆధారపడి ఉంది. దీన్ని స్వీకరించిన వారే దేవుని అంతిమ న్యాయస్థానం నుండి సాఫల్యం సాధించి బయటపడతారు, భూ వారసులవుతారు. దీన్ని తిరస్కరించిన వారు పరలోకంలో మాచెడ్డ ముగింపునకు గురవుతారు. అల్లాహ్ పరమ దయాళువు. కనుకనే ఆయన తీర్పు జరగకముందే తన ప్రవక్త ద్వారా జనులకు ఈ యదార్థాన్ని గురించి ఎరుకపరుస్తున్నాడు. ప్రవక్త ఆవిర్భావాన్ని తమ కొరకు కారుణ్యంగా కాక కాఠిన్యంగా భావించేవారు అవివేకులు.

آيَاتُهَا ١١٢ (٢١) سُوْرَةُ الْأَنْبِيَاءِ مَكِّيَّةٌ (٧٣) رُكُوْعَاتُهَا ٧

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِيْ غَفْلَةٍ مُّعْرِضُوْنَ ۝١ مَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنْ
رَّبِّهِمْ مُّحْدَثٍ اِلَّا اسْتَمَعُوْهُ وَهُمْ يَلْعَبُوْنَ ۝٢ لَاهِيَةً قُلُوْبُهُمْ وَاَسَرُّوا النَّجْوَى
الَّذِيْنَ ظَلَمُوْا هَلْ هٰذَآ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ اَفَتَاْتُوْنَ السِّحْرَ وَاَنْتُمْ تُبْصِرُوْنَ ۝٣

112 ఆయత్‌లు	21. అల్ అన్బియా	మక్కా అవతరణ	7 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 3... సమీపానికే వచ్చేసింది జనులకు లెక్కల సమయం[1], వారేమో ఏమరు పాటులో పడి విముఖులయిపోయారు.[2] వారి వద్దకు ఏ సరికొత్త ప్రబోధమయినా వారి ప్రభువు వద్ద నుండి వచ్చినప్పుడు,[3] దాన్ని అయిష్టంగానే ఆలకిస్తారు, ఆటలో నిమగ్నమయి ఉంటారు,[4] వారి హృదయాలు (ఏవో ఇతర ఆలోచనల్లో) మునిగిపోయాయి.

....3 దుర్మార్గులు తమలో తాము గుసగుసలాడుకుంటున్నారు, "ఇంతకూ ఈ వ్యక్తి మీలాంటి ఒక మనిషే కదా, అలాంటప్పుడు మీరు కళ్ళారా చూస్తూ చూస్తూనే మంత్ర తంత్ర జాలంలో చిక్కుకుపోతారా?"[5]

1. ప్రళయ సామీప్యం అని ఉద్దేశం. అంటే, జనం తమ ప్రభువు సమక్షంలో హాజరయి లెక్క చూపవలసిన సమయం ఇంకా ఎంతో దూరంలో లేదు. దీనికి మహనీయ ముహమ్మద్ (స) ప్రభవనే ఒక సంకేతం, ఇక మానవాళి చరిత్ర అంతిమ దశలో అడుగిడు తోందన్నమాట. అది తన ఆదిని పోల్చి చూసుకుంటే ఇప్పుడు తన అంతానికి సమీపంలో ఉంది. ప్రారంభం, మధ్య దశలు గడిచిపోయాయి. అంతిమ దశ మొదలయింది. ఈ విషయాన్నే ప్రవక్త మహనీయులు (స) ఒక హదీసులో ప్రవచించారు. ఆయన తన రెండు వ్రేళ్ళను నిలిపి చూపుతూ "నేను ప్రభవించిన సమయాన్ని బట్టి నేనూ ప్రళయం ఈ రెండు వ్రేళ్ళలా ఉన్నాము" అని అన్నారు. అంటే నా తరువాత ఇక ప్రళయం రావడమే తరువాయి; మరో ప్రవక్త వచ్చి మరో సందేశాన్ని ఇచ్చే ప్రసక్తే లేదు; బాగుపడదలచుకుంటే నా సందేశం ఆధారంగా బాగుపడండి, మరొకతను మార్గం చూపేవాడు, శుభవార్తనిచ్చేవాడు, హెచ్చరిక చేసేవాడు రావడం కల్ల.

2. అంటే, ఎలాంటి హెచ్చరికనూ ఖాతరు చెయ్యరు. తమ అంతమెలా పరిణమిస్తుందోనని స్వయంగానూ ఆలోచించరు, ముందే వారిని హెచ్చరించడానికి ప్రయత్నిస్తున్న ప్రవక్త మాటనూ వినరు.

3. అంటే, మహనీయ ముహమ్మద్(స)కు అవతరించే, వారికి వినిపించబడే ఖుర్ఆన్‌లోని ప్రతి కొత్త సూరా అన్నమాట.

4. మూలంలోని وَهُمْ يَلْعَبُونَ 'వహుమ్ ఎల్అ'బూన్' అన్న దానికి రెండర్థాలు కావచ్చు. ఒకటి, పైన అనువాదంలో ప్రయోగించింది. అందులో ఆట అంటే ఈ జీవితపు ఆట అని, దాన్ని దైవం పట్ల, పరలోకం పట్ల ఏమరుపాటుకు లోనయిన వారు ఆడుకుంటున్నారని భావం. రెండవ అర్థం, వారు దీన్ని గంభీరంగా వినటం లేదు, ఆటగా వేళాకోళంగా వింటున్నారు అన్నది.

5. "చిక్కుకుపోతున్నారు" అని కూడా అనువదించవచ్చు, రెండర్థాలూ సరయినవే. ఆ గుసగుసలు మక్కా తిరస్కారుల నాయకులు తమలో తాము కూచుని చేసుకునేవారు. ప్రవక్తశ్రీ (స) సందేశాన్ని ఎదిరించాలని వారు తెగ చింతించేవారు. వారు అనుకునేదేమిటంటే, ఈ వ్యక్తి ఏది ఏమయినప్పటికీ ప్రవక్త మటుకు కాజాలడు; మనలాంటి మనిషే, తింటున్నాడు, త్రాగుతున్నాడు, బజారుల్లో తిరుగుతున్నాడు, భార్యా పిల్లలున్నారు. అతన్ని మన నుంచి వేరుచేసి, ప్రత్యేకించే ఆ విచిత్రమయిన విషయం ఏమిటీ? మనతో పోల్చి చూస్తే, దైవంతో అసాధారణ సంబంధానికి అతన్ని అర్హునిగా చేసే విషయం అతనిలో ఏముందనీ? అయితే ఒకటి మాత్రం వాస్తవం, ఈ వ్యక్తి మాటల్లో, ఇతని వ్యక్తిత్వంలో ఏదో ఇంద్రజాలముంది. అతని మాటలను చెవులొగ్గి వినేవాడు, అతనికి దగ్గరగా పోయేవాడు అతని వాడయిపోతాడు. అందువల్ల మీకు మీ శ్రేయమే ప్రియమయినదయితే అతని మాటా వినకండి, అతనితో సంబంధాలూ పెట్టుకోకండి; అతని మాట వినడమయినా, అతనికి చేరువవడమయినా చూస్తూ చూస్తూ జాలచక్రంలో చిక్కుకుపోవడమే.

వారు ప్రవక్త మహనీయుల(స) పైన 'మంత్రజాలం' నిందమోపడానికి కారణమయిన విషయానికి కొన్ని ఉదాహరణలు ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ (మృతి హి.శ.152) ఉటంకించాడు. ఇతను ప్రవక్త చరిత్రకారుల్లో అత్యంత ప్రాచీనుడు, ప్రథముడు. అతను వ్రాసిన దాని ప్రకారం, ఒకసారి ఉత్‌బా బిన్ రబీఅ(అబూ సుఫ్‌యాన్ మామ, కాలేయం నమలిన హిందా తండ్రి) కురైష్ నాయకులతో, "మీరు ఇష్టపడితే నేను వెళ్ళి ముహమ్మద్ (స)ని కలిసి, అతనికి నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తాను" అని అన్నాడు. ఇది హజ్రత్ హమ్జా (ర) ఇస్లామ్ స్వీకరించిన తరువాతి సంఘటన. ఆ రోజుల్లో ప్రవక్తశ్రీ(స) సహచరుల సంఖ్య నానాటికీ పెరుగుతూ ఉండటం చూసి కురైష్ నాయకులు తీవ్ర ఆందోళనకు లోనయి ఉన్నారు. అందువల్ల వారతనితో సమ్మతించి, "అబుల్ వలీద్, మాకు నీపైన పూర్తి నమ్మకముంది, తప్పక వెళ్ళు, అతనితో మాట్లాడు" అన్నారు. అతను ప్రవక్తశ్రీ (స) వద్దకు వెళ్ళాడు. ఇలా చెప్పాడు, "అబ్బాయి, మా దృష్టిలో నీ పట్ల ఎంత గౌరవముండేదో నీకే బాగా తెలుసు. వంశం రీత్యా కూడా నీవు ఒక శ్రేష్ఠకుటుంబానికి చెందినవాడివి. నీవు నీ జాతికి తెచ్చిపెట్టిన ఈ విపత్తు ఏమిటీ? నీవు సమాజంలో చీలిక తెచ్చావు. జాతి మొత్తాన్ని తెలివితక్కువదిగా చేసిపారేశావు. జాతి ధర్మాన్ని, దాని ఆరాధ్యుల్ని చెడ్డవిగా అభివర్ణించావు. మన పూర్వీకులు, మరణించిన వారినందరిరినీ మార్గభ్రష్టులుగా, అవిశ్వాసులుగా చిత్రించావు. బాబు, ఈ మాటలు చెప్పి నీవు ప్రపంచంలో నీ పెద్దరికాన్ని నిలుపుకోవాలని అనుకుంటూ ఉంటే అది చెప్పు, మేమంతా కలిసి నీకు ఎనలేని ధనరాశులు అందజేస్తాము, అందరిలోకెల్లా శ్రీమంతుడవవుతావు. నాయకత్వం కావాలంటే, నిన్ను నాయకునిగా అంగీకరిస్తాము. రాజు కావాలని కోరుకుంటే నిన్ను రాజుగా చేసుకుంటాము. అలాకాక నీకు ఏదయినా వ్యాధి సోకి దాని కారణంగా నీకు నిజంగానే నిద్రావస్థలోనూ జాగ్రదావస్థలోనూ ఏదయినా కనిపిస్తూ ఉన్నట్లయితే అదీ చెప్పు. మేమంతా కలిసి అత్యుత్తమ వైద్యుల చేత నీ చికిత్స కోసం ఏర్పాట్లు చేయిస్తాము." అతను ఈ మాటలన్నీ చెబుతూ ఉండగా ఆయన (స) మౌనంగా వింటూ ఉన్నారు. అతను చాలాసేపు చెప్పి ఆగిపోయిన తరువాత ఆయన, "అబుల్ వలీద్, మీరు చెప్పదలచుకున్నదంతా చెప్పివేశారా లేదా ఇంకా ఏమయినా చెప్పాలని ఉందా?" అని అడిగారు. అతను "లేదు, నేను చెప్పదలచుకున్నదంతా చెప్పివేశాను" అన్నాడు. అప్పుడు ఆయన ఇలా అన్నారు, "సరే, ఇక నా మాట విను. బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్, హామీమ్, తన్జీలుమ్మినర్రహ్మానిర్రహీమ్" అంటూ ఆయన మొదలెట్టి 'హా,మీమ్, అస్సజ్దా' సూరాను కాస్సేపు నిరంతరాయంగా పారాయణం చేశారు. ఉత్‌బా వెనిక్కి నేలపైన చేతులు ఆనించి చాలా శ్రద్ధగా వింటూ

కూర్చున్నాడు. ముప్ఫయి ఎనిమిదవ ఆయత్ చదివి ఆయన (స) సజ్దా ప్రణామం చేశారు. తలెత్తి ఉత్‌బాతో ఇలా అన్నారు, "అబుల్ వలీద్, నేను చెప్పదలచుకున్నదేమిటో మీరు విన్నారు, ఇక మీ ఇష్టం, మీ బాధ్యత!" ఉత్‌బా అక్కణ్ణుంచి లేచి కురైష్ నాయకుల వద్దకు బయలుదేరాడు. అతడు రావడం దూరం నుంచే పసిగట్టిన జనం, "దైవం సాక్షి, అబుల్ వలీద్ ముఖవర్చస్సు మారిపోయింది. ఇది అతను వెడుతూ తీసుకువెళ్ళిన ముఖం కాదు" అన్నారు. అతడు చేరగానే జనం ప్రశ్నించారు, "చెప్పు, అబుల్ వలీద్, ఏం చేసివచ్చావు?" అతను సమాధానంగా ఇలా అన్నాడు, "దైవం సాక్షిగా నేను ఈ వేళ విన్న వచనాలు ఇంతకు పూర్వం ఎన్నడూ వినలేదు. దైవం మీద ఒట్టు, ఇది కవిత్వం కాదు, జాల విద్యా కాదు, జ్యోతిష్య శాస్త్రమూ కాదు; కురైష్ జనులారా, నా మాట వినండి, ఈ వ్యక్తిని అతని మానాన వదలివేయండి. నేను ఇతని మాటలు విన్నాను, అవి తప్పక ప్రభావం చూపుతాయి. అరబ్బులు ఇతన్ని లోబరచుకుంటే సొంత సోదరుని హత్యాబాధ్యత మీ మీద పడదు, ఇతరులపైన పడుతుంది. ఇతను అరబ్బుల్ని లోబరచుకుంటే ఇతని ప్రభుత మీ ప్రభుతయే అవుతుంది, ఇతని గౌరవం మీ గౌరవమే అవుతుంది." జనం ఇది విని, "అబుల్ వలీద్, దేవుని మీద ఒట్టు, నీపైనా అతని మాయాజాలం పడింది" అని అన్నారు. అతను ఇలా అంటూ తప్పించుకున్నాడు, "ఇది నా అభిప్రాయం, ఇక మీ ఇష్టం, మీ బాధ్యత" (ఇబ్ను హిష్షామ్, సం. 1, పుటలు 313, 314)

బైహకీ ఈ సంఘటనకు సంబంధించిన ఉల్లేఖనాలను సమీకరించగా వాటిలో ఒకదానిలో అదనంగా ఇలా ఉంది, ప్రవక్త (స) హామీమ్ అస్‌సజ్దా సూరా పారాయణం చేస్తూ (ఇప్పుడిక ఈ జనులు విముఖులయినట్లయితే, వీరికి చెప్పివెయ్యి, ఆద్ సమూద్‌లకు అవతరించినటువంటి, అకస్మాత్తుగా విరుచుకుపడే శిక్షను గురించే నేను మిమ్మల్ని భయపెడుతున్నానని) అనే ఆయత్ చదవగానే ఉత్‌బా అప్రయత్నంగా ముందుకు వచ్చి ప్రవక్త నోటిపైన చెయ్యి అడ్డుపెట్టి, "దైవం కొరకు నీ జాతి పట్ల దయచూపు" అన్నాడు.

రెండవ సంఘటన ఇబ్ను ఇస్‌హాక్ ఉటంకించింది: ఒకసారి 'అరాష్' తెగకు చెందిన ఒక వ్యక్తి కొన్ని ఒంటెల్ని తీసుకుని మక్కా నగరానికి వచ్చాడు. అబూ జహల్ అతని ఒంటెల్ని కొన్నాడు. ఖరీదు డబ్బు అడిగితే దాటవేయసాగాడు. అరాషీ చేసేదిలేక ఒక రోజు కాబా పవిత్ర గృహంలో కూర్చున్న కురైష్ నాయకుల్ని పట్టుకున్నాడు. ప్రజలందరి మధ్య ఫిర్యాదు చేయసాగాడు. మరో వైపున కాబా మూలలో ప్రవక్త మహనీయులు (స) కూర్చుని ఉన్నారు. కురైష్ నాయకులు ఆ వ్యక్తికి ఇలా చెప్పారు, "మేము ఏమీ చెయ్యలేము, అదో అలా చూడు, ఆ మూలలో కూర్చున్నాడే పెద్ద మనిషి, అతనికి పోయి చెప్పు, అతను నీ డబ్బు ఇప్పించగలడు." అరాషీ ప్రవక్త (స) వద్దకు వెళ్ళాడు. కురైష్ నాయకులు తమలో తాము అనుకున్నారు, "ఈవేళ చాలా రంజుగా ఉంటుంది చూద్దాం" అని. అరాషీ ప్రవక్తశ్రీ(స)కి ఫిర్యాదు చేశాడు. ఆయన (స) వెంటనే లేచారు. అతన్ని తోడుగా తీసుకుని అబూ జహల్ ఇంటి వైపునకు బయలుదేరారు. నాయకులేమో వెనకాల ఒక మనిషిని పంపించారు జరిగే తమాషా చూసి తిరిగివచ్చి తమకు వివరించడానికి. ప్రవక్త (స) నేరుగా అబూ జహల్ ఇంటి గడప మీదికి వెళ్ళి గొళ్ళెం కొట్టారు. లోనుంచి అబూ జహల్ అడిగాడు, 'ఎవరూ' అని. ఆయన 'ముహమ్మద్' అని బదులిచ్చారు. అతను ఆశ్చర్యంలో మునిగి బయటికి వచ్చాడు. ఆయన (స) అతనికి, "ఈ వ్యక్తికి ఇవ్వవలసింది చెల్లించు" అని గట్టిగా పురమాయించారు. అతడు సమాధానంగా అదీ ఇదీ అని ఏమీ నసగలేదు. నేరుగా లోనికి వెళ్ళాడు, ఒంటెల ఖరీదు తెచ్చి ఆ వ్యక్తి చేతిలో పెట్టేశాడు. కురైష్ పంపిన వార్తాహరుడు ఇదంతా గమనించి హరమ్ (కాబా) వైపునకు పరిగెత్తాడు. నాయకులకు వ్యవహారమంతా వినిపించాడు. తరువాత, "దైవం మీద ఒట్టు, నేడు చూసిన వ్యవహారం మును పెన్నడూ నేను చూడలేదు. హకమ్ బిన్ హిష్షామ్ (అబూ జహల్) బయటికి వచ్చాడు. ముహమ్మద్ (స)ని చూడగానే అతని ముఖం పాలిపోయింది. ముహమ్మద్ (స) డబ్బు చెల్లించమని చెప్పగానే, హకమ్ బిన్ హిష్షామ్ బొందిలో ప్రాణం పోయినట్టుగానే అనిపించింది" అని చెప్పాడు. (ఇబ్ను హిష్షామ్ సం. 2, పుటలు 29, 30)

قُلْ رَبِّيْ يَعْلَمُ الْقَوْلَ فِي السَّمَآءِ وَالْاَرْضِ ۖ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝ بَلْ
قَالُوْٓا اَضْغَاثُ اَحْلَامٍۭ بَلِ افْتَرٰىهُ بَلْ هُوَ شَاعِرٌ ۚ فَلْيَاْتِنَا بِاٰيَةٍ كَمَآ اُرْسِلَ
الْاَوَّلُوْنَ ۝ مَآ اٰمَنَتْ قَبْلَهُمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا ۚ اَفَهُمْ يُؤْمِنُوْنَ ۝

4 ప్రవక్త చెప్పాడు, గగన భువనాలలో మాటలాడుకునే ఏ మాటనయినా నా ప్రభువు ఎరుగు. ఆయన అంతా వినగలిగే వాడు, అన్నీ తెలిసినవాడు.[6]

5 – 6 వారంటారు, "అదేం కాదండి, ఇవన్నీ చెదిరిన కలలు, ఇంకా నిజం చెప్పాలంటే, ఇదంతా ఇతని ఊహాకల్పన, అంతేకాదు, ఇతను ఒక కవి.[7] అలాకాకపోతే తీసుకురమ్మనండి ఏదయినా సూచన– ప్రాచీన కాలంలో దైవ సందేశహరులు సూచనలతో పాటే పంపబడినట్లు." వాస్తవానికి వీరికి ముందు ఏ జనావాసాన్ని మేము అంతమొందించినా, అదేదీ విశ్వసించనే లేదు. ఇప్పుడు వీరు మాత్రం విశ్వసిస్తారా?[8]

ఇది వ్యక్తిత్వం, శీల స్వభావాల ప్రభావం, మొదటిదేమో దైవ వచనాల ప్రభావం. దీన్ని వారు ఇంద్రజాలమని చెప్పేవారు. తెలియని వారిని భయపెట్టేవారు, ఈ వ్యక్తి వద్దకు వెళ్ళకండి, వెడితే మాయ చేసి వేస్తాడు అనేవారు.

6. అంటే, ప్రవక్త ఎన్నడయినా ఈ అబద్ధపు ప్రచారానికి, ఈ గుసగుసల ఉద్యమానికి (Whispering Campaign) సమాధానం ఒకటే ఇచ్చారు, "మీరు కల్పించే మాటలు అన్నీ దేవుడు వింటున్నాడు, ఆయనకు బాగా తెలుసు, మీరు బిగ్గరగా చెప్పినా మెల్లిమెల్లిగా చెవుల్లో ఊదుకున్నా" అని. అన్యాయపరులయిన శత్రువులకు వ్యతిరేకంగా ఆయన మాటకు మాట, సరికి సరిగా జవాబు ఇవ్వడానికి ఎన్నడూ దిగజారలేదు.

7. దీనికి ఒక పూర్వరంగముంది. ప్రవక్త మహనీయుల (స) సందేశం ప్రభావశీలమయి బాగా వ్యాపించసాగి నపుడు మక్కా నాయకులు పరస్పరం సంప్రదించుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. ఆయనకు వ్యతిరేకంగా దుష్ప్రచారోద్యమం ఒకటి ప్రారంభించాలని నిర్ణయించు కున్నారు. మక్కాలో కాబా దర్శనానికి వచ్చే ప్రతి వ్యక్తిని ఆయన పట్ల మొదట్లోనే కుశంకలకు గురి చేసివేయాలి. అతను ఆయన మాట వినడానికే సిద్ధం కాకుండా చూడాలి అని అనుకున్నారు. ఈ ఉద్యమం సంవత్సరం పొడుగూత కొనసాగినా ప్రత్యేకంగా హజ్ కాలంలో అధిక సంఖ్యలో దుష్ప్రచారకుల్ని ప్రతి చోటా నియమించేవారు. వారు, బయటి నుంచి వచ్చే వారి గుడారాలకు వెళ్ళి వారినందరినీ హెచ్చరించేవారు. 'ఇక్కడ ఫలానా విధమయిన ఓ పెద్ద మనిషి ఉన్నాడు. ఆయన పట్ల కాస్త జాగ్రత్తగా మెలగాలి' అని చెప్పేవారు. ఈ ప్రచారంలో రకరకాల మాటలు అల్లేవారు. ఒక్కోసారి ఆయన మాయా జాలికుడని అనేవారు, మరోసారి ఈ వచనాలు స్వయంగా ఇతను కల్పించి దేవుని వచనాలని చెబుతుంటాడు అనీ, ఇంకొకసారి, అదేం వచనమండీ అంతా పిచ్చివాగుడు, తలా తోకా లేని అభిప్రాయాల మూట అనీ అనేవారు. మరోసారి అది కవితా భావతరంగాలు, యతిప్రాసలు కూర్చి అల్లిన కల్లబొల్లి కబుర్లు, వాటికి ఆయన దైవ వచనాలని పేరుపెట్టాడు అనేవారు. దీనంతటి ఉద్దేశం జనాన్ని ఏ విధంగానయినా తప్పుదారి పట్టించాలన్నది. ఇందులో సత్యత అంటూ ఉండే ప్రశ్న వారి సమక్షంలో ఏదీ లేదు; కాబట్టి గట్టిగా నిలబడి ఏదో ఒక మాటను స్థిరంగా ఆచితూచి ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చే ఆస్కారమే లేదు. కాని ఈ అబద్ధపు ప్రచారం వల్ల సాధించింది ఏమన్నా ఉంటే అది ఒక్కటే, ప్రవక్త మహనీయుని (స) పేరు వారు దేశంలో నలుమూలలా వ్యాపింపజేయడం. ముస్లింలు ఏళ్ళ తరబడి ప్రయత్నించినా గడించలేని ఖ్యాతి కురైష్ సాగించిన ఈ వ్యతిరేక

ప్రచారోద్యమం వల్ల కొంత కాలంలోనే లభించింది. ప్రతి వ్యక్తిలో ఓ ప్రశ్న తలెత్తేది. ఇంతకూ ఈ మనిషి ఎవడయి ఉంటాడు. ఇతనికి వ్యతిరేకంగా ఇంత ప్రచారపు గాలి దుమారం రేపుతున్నారంటే ఏదో ఉంటుంది, అని కొందరు ఆలోచించేవారు. మరో విధంగా కూడా కొందరు ఆలోచించారు, అసలు ఈ మనిషి చెప్పేదేమిటో కాస్త వినవయితే విందాము, మేమేమన్నా చిన్న పిల్లలమా ఉత్తుత్తినే దారి తప్పిపోవడానికి?

ఈ సందర్భంలో ఒక ఆసక్తికరమయిన ఉదాహరణ తుఫైల్ బిన్ అమ్ర్ దౌసీ అనే వ్యక్తి గాథ. దీన్ని స్వయంగా దౌసీ ఉల్లేఖనం ద్వారా ఇబ్ను ఇస్‌హాఖ్ చాలా వివరంగా ఉటంకించాడు. ఆయన ఇలా అంటున్నారు, "నేను దౌస్ తెగకు చెందిన కవిని. ఏదో పని మీద మక్కా వెళ్ళాను. అక్కడికి చేరగానే కురైష్ జనం నన్ను చుట్టుకున్నారు. ప్రవక్త మహనీయుల (స)కు వ్యతిరేకంగా నాకు బాగా ఎక్కించారు. నేను నిజంగానే ఆయన పట్ల తీవ్రమయిన అనుమానాలకు గురయ్యాను. ఆయన్ని ఏ విధంగానయినా తప్పించుకునే మెలగాలని నిర్ణయించుకున్నాను. మరుసటి రోజు నేను కాబా పవిత్ర గృహంలో హాజరయినప్పుడు చూస్తే ఆయన కాబా దగ్గరే నిలబడి నమాజ్ చేస్తున్నారు. కొన్ని పంక్తులు నా చెవిలో పడ్డాయి. ఇవేవో ఉత్తమ వచనాల్లానే ఉన్నాయనిపించింది. నా మనసులో ఒక ఆలోచన వచ్చింది. నేనా కవిని, యువకుణ్ణి, బుద్ధి మంతుణ్ణి, చిన్న పిల్లవాడిని కాను, మంచీ చెడూ అర్థం చేసుకోలేనివాణ్ణీ కాను. ఈ వ్యక్తి చెప్పేదేమిటో అతన్ని కలుసుకుని తెలుసుకోవడంలో తప్పేముంది అని ఆలోచించాను. కాగా, ప్రవక్త మహనీయులు (స) నమాజ్ ముగించుకుని తిరిగి వెడుతుండగా ఆయన వెనకనే నేనూ బయలుదేరాను. ఆయన ఇంటికి చేరుకోగానే నేను ఇలా విన్నవించుకున్నాను. మీ జాతి వారు మిమ్మల్ని గురించి ఏమేమో చెప్పారు. నేను మీ ఎడల అనుమానాలకు లోనయ్యాను. నేను మీ మాట కూడా వినకూడదని చెవుల్లో దూది దోపుకున్నాను. కాని ఇప్పుడిప్పుడే మీ నోట కొన్ని వచనాలు విన్నాను. అవి నాకు ఎంతో మంచివిగా తోచాయి. మీరు కాస్త వివరంగా చెప్పండి మీ సందేశం ఏమిటో అని అడిగాను. జవాబుగా ఆయన ఖుర్‌ఆన్‌లో కొంత భాగం నాకు వినిపించారు. నేను దానికి ఎంతో ప్రభావితుణ్ణయ్యాను. అప్పుడే విశ్వాసం గైకొన్నాను. నేను తిరిగి వెళ్ళి బోధించగా మా నాన్న, నా భార్య ముస్లిము లయ్యారు. ఆ తరువాత నా తెగవారిలో నిరంతరం ఇస్లామ్ ప్రచారం కొనసాగించాను. చివరికి కందకం పోరాటం జరిగే నాటికి నా తెగలో డెబ్బయి, ఎనభయి కుటుంబాలు ముస్లిములయిపోయాయి." (ఇబ్ను హిష్షామ్, సం. 2 పుటలు 22-24)

ఇబ్ను ఇస్‌హాక్ ఉటంకించిన మరో ఉల్లేఖనం: గమనిస్తే స్వయంగా కురైష్ నాయకులు తమ సదస్సుల్లో, తాము ముహమ్మద్ (స)కు వ్యతిరేకంగా కల్పించే మాటలన్నీ అబద్ధాలని ఒప్పుకునే వారని తెలుస్తోంది. అతని ప్రకారం ఒక సభలో నజర్ బిన్ హారిస్ ఒక ఉపన్యాసం చేశాడు. "మీరు ముహమ్మద్ (స)ని ఏ విధంగా ఎదుర్కొంటున్నారో దాని వల్ల ఒరిగేదేమీ లేదు. అతడు మీ మధ్యన నవయువకుడుగా ఉన్నప్పుడు అతను మీలో అందరికన్నా ఉత్తమ గుణవంతుడు, అందరికన్నా సత్యవంతుడు, అందరికన్నా నిజాయితీపరుడు అని అనుకునేవారము. ఇప్పుడేమో అతని తలపండుతోంది, ఇప్పుడతన్ని మీరు మాంత్రికుడు అని అంటారు, జ్యోతిష్కుడు అని అంటారు, కవి అని అంటారు, మతిభ్రమించినవాడు అని అంటారు. దైవం సాక్షి, అతడు మాంత్రికుడు కాడు. మనం మాంత్రికుల్ని చూశాము, వాళ్ళు చేసే జాల విద్య మనకు తెలుసు. దైవం సాక్షి, అతను జ్యోతిష్కుడు కాడు, మనం జ్యోతిష్కుల మాటల అల్లికలు విన్నాము, వారు చెప్పే డొంకతిరుగుడు మాటలు మనకు ఎరుకే. దైవం సాక్షి, అతను కవి కూడా కాడు, కవిత్వపు ప్రక్రియలన్నీ మనకు తెలుసు. అతని వచనాలు ఆ ప్రక్రియల్లో దేనికీ అతకవు. దైవం సాక్షి, అతను మతిభ్రమించినవాడు కూడా కాడు, మతిభ్రమించినవారి స్థితి ఎలా ఉంటుందో, వారెలాంటి అర్థం పర్థంలేని వాగుడు వదరుతుంటారో, అదెలా ఉంటుందో మనకు తెలియదా? కురైష్ నాయకులారా, కాస్త మరే మాట ఏదయినా ఆలోచించండి. మీరు ఎదుర్కొంటున్న విషయం ఇలాంటి కాల్పనిక మాటల

وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ فَسْـَٔلُوْٓا اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ
لَا تَعْلَمُوْنَ ۝ وَمَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا يَاْكُلُوْنَ الطَّعَامَ وَمَا كَانُوْا خٰلِدِيْنَ ۝
ثُمَّ صَدَقْنٰهُمُ الْوَعْدَ فَاَنْجَيْنٰهُمْ وَمَنْ نَّشَآءُ وَاَهْلَكْنَا الْمُسْرِفِيْنَ ۝

7 – 9 ముహమ్మద్, నీకు పూర్వం కూడా మేము మానవులనే సందేశహరులుగా చేసి పంపాము, వారికి మేము 'వహీ' అందజేసేవారము.[9] మీరు ఎరుగకపోతే గ్రంథవహులనడిగి తెలుసుకోండి.[10] ఆ ప్రవక్తలకు మేము వేరయిన శరీరమేదీ ఇవ్వలేదు, వారు అన్నం తినకుండా ఉండటానికి; వారున్నూ ఎప్పటికీ బ్రతికుండేవారూ కాదు. అంతేకాదు, చూసుకోండి చివరికి వారికి చేసిన మా వాగ్దానాలను మేము నెరవేర్చాము, వారినీ, మరెవరెవరినయితే మేము కోరుకున్నామో వారినీ రక్షించుకున్నాము, హద్దులు మీరేవారిని తుదముట్టించాము.[11]

ద్వారా ఓడించనలవికానిది, మీ ఎత్తుగడలన్నింటినీ మించింది." ఈ ఉపన్యాసం తరువాత అతను ఒక ప్రతిపాదన పెట్టాడు. అరబ్బేతర దేశాల నుండి (ఈరాన్ వగైరా) రుస్తుమ్, ఇస్ఫందియార్ గాథలు తెచ్చి వ్యాపింపజేద్దాము. జనం వాటి పట్ల ఆకర్షితులవుతారు. అవి వారికి ఖుర్ఆన్ కన్నా వింతగొలిపేవిగా అనిపిస్తాయి అన్నాడు. తదనుగుణంగా కొన్నాళ్ళు దీన్ని అమలుజరిపి చూశారు. స్వయంగా 'నజర్' కథలు చెప్పడం మొదలెట్టాడు. (ఇబ్ను హిష్షామ్, సం. 1, పుటలు 320, 321)

8. మహత్త్వాన్ని (సూచనను) కోరగా ఇచ్చిన సమాధానం ఈ క్లుప్తమయిన వాక్యం. ఇందులో మూడు విషయాలున్నాయి. ఒకటి, మీరు గతించిన ప్రవక్తలకు ఇచ్చిన టువంటి సూచనలు కోరుతున్నారు, కాని మొండిజనం ఆ సూచనల్ని చూసి కూడా విశ్వసించలేదన్న విషయం మరచిపోతున్నారు. రెండు, మీరు సూచననయితే కోరుతున్నారు. అయితే ఏదయినా జాతి స్పష్టమయిన మహత్త్వం కళ్ళారా చూసిన తరువాత విశ్వసించడానికి నిరాకరిస్తే అది నాశనమవడం తప్ప మరో దారి మిగులదు అనే విషయాన్ని గుర్తుంచుకోరు. మూడు, మీరు కోరుతున్న సూచనను పంపకపోవడమయితే మీపైన దైవానుగ్రహమే. ఇప్పటి వరకు మీరు తిరస్కార వైఖరిని మాటిమాటికీ ప్రదర్శిస్తూనే ఉన్నారు. అయినా మిమ్మల్ని శిక్షకు గురిచేయలేదు. ఇప్పుడు సూచనను కోరి మీరు చేయదలచుకున్నదేమిటీ, సూచనలు చూసినప్పటికీ విశ్వసించని జాతులు సర్వనాశనం అయినట్లు, ఆ జాతుల పరిణామాన్ని చవిచూడాలని మీరూ కోరుకుంటున్నారా?

9. "ఈ వ్యక్తి మీ వంటి ఒక మానవుడే కదా?" అని వారు చెప్పే మాటకు ఇది సమాధానం. ప్రవక్త మహనీయులు (స) మానవుడు కావడం ఆయన దైవప్రవక్త కాదనడానికి ఆధారంగా వారు చూపెట్టేవారు. దానికి సమాధానంగా, ప్రాచీన కాలంలో దైవం వద్ద నుండి పంపబడినవారుగా స్వయంగా మీరు ఎవరిని గురించి అంగీకరిస్తారో వారంతా కూడా మానవులే, మానవులయినా వారికి దేవుని సందేశం, దైవవాణి, వహీ అనుగ్రహింపబడినది అని చెప్పడం జరిగింది. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సం. 7, యాసీన్: పాద సూచి 11)

10. అంటే, నేడు ఇస్లామ్ విరోధంలో మీకు తోడయి ఉన్నవారు, విరోధం ఏ విధంగా చేయాలో మీకు ఎత్తుగడలు నేర్పుతున్నవారు ఈ యూదులే కదా; మూసా(అ) తదితర బనీ ఇస్రాయీల్ ప్రవక్తలు ఎవరో వీరినే అడగండి, వారు మానవులేనా లేదా మరేదయినా వేరే సృష్టియా తెలుసుకోండి.

ع لَقَدْ أَنزَلْنَا إِلَيْكُمْ كِتَابًا فِيهِ ذِكْرُكُمْ ۖ أَفَلَا تَعْقِلُونَ ﴿١٠﴾ وَكَمْ قَصَمْنَا مِن قَرْيَةٍ كَانَتْ
ظَالِمَةً وَأَنشَأْنَا بَعْدَهَا قَوْمًا آخَرِينَ ﴿١١﴾ فَلَمَّا أَحَسُّوا بَأْسَنَا إِذَا هُم مِّنْهَا يَرْكُضُونَ ﴿١٢﴾
لَا تَرْكُضُوا وَارْجِعُوا إِلَىٰ مَا أُتْرِفْتُمْ فِيهِ وَمَسَاكِنِكُمْ لَعَلَّكُمْ تُسْأَلُونَ ﴿١٣﴾ قَالُوا يَا وَيْلَنَا
إِنَّا كُنَّا ظَالِمِينَ ﴿١٤﴾ فَمَا زَالَت تِّلْكَ دَعْوَاهُمْ حَتَّىٰ جَعَلْنَاهُمْ حَصِيدًا خَامِدِينَ ﴿١٥﴾

10 జనులారా, మేము మీ వద్దకు ఒక గ్రంథం పంపాము, అందులో మీ ప్రస్తావనే ఉంది, మీరు అర్థం చేసుకోవడం లేదా?[12] ع 1

11 - 15 ఎన్నో దౌర్జన్యకర జనావాసాలున్నాయి. వాటిని మేము నలచి వేశాము, తరువాత మరేదో ఇతర జాతిని లేవనెత్తాము. వారికి మా యాతన గురించి తెలియగానే[13] అక్కడి నుండి పారిపోసాగారు. (చెప్పడం జరిగింది) "పారిపోకండి, వెళ్ళండి, మీ ఇండ్లల్లోకే, మీరు సుఖాలననుభవిస్తూ ఉన్న ఆ విలాస సామగ్రిలోకే, బహుశా మిమ్మల్ని అడగటమూ జరుగుతుంది."[14] అప్పుడన్నారు, "అయ్యో, మా దౌర్భాగ్యం పాడుగాను, నిస్సందేహంగా మేము అపరాధం చేసినవారమే." వారు ఇలాగే అరుస్తూ ఉన్నారు. కడకు మేము వారిని కల్లం కొట్టినట్టు చేసివేశాము, ఒక్క జీవన కణం కూడా వారిలో మిగులలేదు.

11. అంటే, గత చరిత్ర పాఠం, కేవలం కడచిన ప్రవక్తలు మానవులే అని మాత్రమే తెలుపదు; ఇంకా దైవం చేసిన ఎన్నెన్నో వాగ్దానాలు- వారికి సహాయ సహకారాలు అందజేసే వాగ్దానం, వారిని వ్యతిరేకించిన వారిని అంతమొందించే వాగ్దానం - అవన్నీ నెరవేరాయని, వారిని కించపరచాలని ప్రయత్నించిన ప్రతి జాతీ నాశనమయిం దని కూడా తెలుపుతుంది. ఇక మీ అంతిమ పరిణామాన్ని గురించి మీరే ఆలోచించుకోండి.

12. ఖుర్ఆన్‌ని గురించి, మహనీయ ముహమ్మద్(స)లను గురించి మక్కా తిరస్కారులు ఏమీ పాలుపోక చేసే విభిన్న వ్యాఖ్యలకు ఇది సమిష్టి సమాధానం. వారు ఖుర్ఆన్‌ని కవిత్వమని, మంత్రజాలమని, చెదిరిన కలలని, కల్లబొల్లి కథలని ఇంకా ఏమేమో అనేవారు. దానికి ఇలా చెప్పడం జరుగుతోంది : మీకు అర్థంకాని విచిత్రమయిన విషయం ఈ గ్రంథంలో ఏముందనీ, మీరెందుకు దీన్ని గురించి ఇలా విరుద్ధ అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు? ఇందులో స్వయంగా మీ పరిస్థితులే అభివర్ణించబడ్డాయి. మీ మానసిక స్థితినే, మీ జీవన వ్యవహారాలనే చర్చించడం జరిగింది. మీ ప్రకృతి, నిర్మాణం, ఆరంభం, అంతం వీటి ప్రస్తావనే ఉంది. మీ వాతావరణంలో నుంచే నిదర్శనాలు ఎన్నుకుని ఎత్తిచూపడం జరిగింది, అవి యదార్థాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయి. మీ నైతిక లక్షణాలలో నుంచే ఉత్తమమయిన వాటినీ, హేయమయిన వాటినీ వేరుచేసి, భేదం ప్రస్ఫుటపరచి చూపడం జరిగింది. ఇది నిజమేనని స్వయంగా మీ అంతరాత్మలే సాక్ష్యమిస్తున్నాయి. ఈ విషయాలన్నింటిలో చిక్కుపడినది, తికమక పెట్టేది ఏముందనీ, ఇందులో మీ బుద్ధికి మింగుడు పడని విషయం ఏముందనీ?

13. అంటే, దైవశిక్ష ప్రాణం మీదికి వచ్చేసినప్పుడు, తమ చేష్టలకు శాస్తి జరగబోతోందని వారికి తెలిసిపోయినప్పుడన్నమాట.

14. ఇది అత్యంత అర్థవంతమయిన వాక్యం; దీనికి ఎన్నయినా అర్థాలు కావచ్చు. ఉదాహరణకు, యాతనను కాస్త జాగ్రత్తగా బాగా పరీక్షగా పరిశీలించండి. రేపు ఎవరయినా దీన్ని గురించి ఎలా ఉంటుందని అడిగితే

وَمَا خَلَقْنَا السَّمَآءَ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ ﴿١٦﴾ لَوْ اَرَدْنَآ اَنْ نَّتَّخِذَ
لَهْوًا لَّاتَّخَذْنٰهُ مِنْ لَّدُنَّآ ۖ اِنْ كُنَّا فٰعِلِيْنَ ﴿١٧﴾ بَلْ نَقْذِفُ بِالْحَقِّ
عَلَى الْبَاطِلِ فَيَدْمَغُهٗ فَاِذَا هُوَ زَاهِقٌ ۚ وَلَكُمُ الْوَيْلُ مِمَّا تَصِفُوْنَ ﴿١٨﴾

16 - 18 మేము ఈ గగన భువనాలను, వీటిలో ఉన్న సమస్తాన్నీ ఏదో ఆటగా సృజించలేదు.[15] ఆటబొమ్మ దేన్నయినా మేము రూపొందించదలిస్తే, మేము కేవలం అంతమాత్రమే చేయవలసి ఉంటే, మా వద్ద ఉన్న దానినే చేసుకునేవారము.[16] కాని మేమయితే మిథ్యపైన సత్యంతో దెబ్బతీస్తాము, అది దాని మాడు పగులగొడుతుంది, చూస్తూ ఉండగానే అది (మిథ్య) సమసి పోతుంది. మీకు ఎలాగూ వినాశం తప్పదు - మీరు చేస్తూవున్న కల్పనల కారణంగా.[17]

సరిగ్గా చెప్పడానికి వీలుంటుంది. మునుపటి రీవిని మళ్ళీ కూర్చి మీ సభలు నెలకొలపండి, బహుశా ఇప్పుడూ మీ నౌకరులూ సేవకులూ చేతులు కట్టుకుని "దొరా, ఏమిటాజ్ఞ" అని అడుగుతారేమో. మీ పాత సంఘాలూ, కమిటీలు ఏర్పరచుకు కూర్చోండి, అప్పుడు బహుశా మీ వివేకవంతమయిన సలహాలు, మీ తెలివయిన అభిప్రాయాల ద్వారా ప్రయోజనం పొందడానికి ప్రపంచ మంతా మీ వద్దకు హాజరవుతుందో ఏమో.

15. ఇది వారి జీవన సిద్ధాంతం, మొత్తం మీద సమీక్ష వంటిది. ఈ జీవన సిద్ధాంతం కారణంగానే వారు ప్రవక్త (స) సందేశం పట్ల శ్రద్ధ చూపడం లేదు. వారి అభిప్రాయం ప్రకారం, ప్రపంచంలో మనిషిని ఇట్టే వదలివేయడం జరిగింది. అతను తనకు ఇష్టమయిన రీతిలో ప్రవర్తించ వచ్చు, తనకు నచ్చిన విధంగా బ్రతకవచ్చు. అతన్ని ప్రశ్నించడం అంటూ జరగదు. అతను ఎవ్వరికీ లెక్క చూపే అవసరమూ లేదు. కొన్ని రోజుల జీవితం, మంచిదో చెడ్డదో గడిపి అందరూ ఇట్టే నాశనమవవలసి ఉంది. మరో జీవితమంటూ ఏదీలేదు. అక్కడ మంచికి సద్ఫలిత మంటూ, చెడుకు దుష్ఫలితమంటూ ఏదీ లేదు. ఈ అభిప్రాయానికి భావమేమిటంటే, విశ్వవ్యవస్థ అంతా కేవలం ఆటగాడి ఆట మాత్రమే, దీనికి గంభీరమయిన లక్ష్యమంటూ ఏదీ లేదు. వారు ప్రవక్త సందేశం పట్ల నిర్లక్ష్యం చూపడానికి అసలు మూలకారణం ఈ అభిప్రాయమే.

16. అంటే, ఆటలాడటమే ఉద్దేశమయితే బొమ్మలు చేసుకుని మేము స్వయంగానే ఆడుకునేవారము. అలాంటి పక్షంలో ఇటువంటి అన్యాయమేదీ జరిగేది కాదు. ఇప్పుడు జరిగినట్లు అనవసరంగా స్పృహగల, చైతన్యంగల, బాధ్యతాయుతమయిన సృష్టిని సృజించే అవసరముండేది కాదు. దాని మధ్యన సత్యాసత్యాల సంఘర్షణ, పెనుగులాటా జరిగేది కాదు. కేవలం మా కాలక్షేపం కొరకు ఇలా ఈ సృష్టిని సృజించి మేము దాన్ని ఇబ్బందులపాలు చేసేవారము కాము. మీ దేవుడు ఈ ప్రపంచాన్ని ఏదో రోమను బహిరంగ క్రీడా స్థలం (Colosseum)లా నిర్మించలేదు - ఇక్కడ, మానవుల్ని క్రూరమృగాల చేత పోరాడచేసి వారిని రక్కించి సంతోషంతో కేరింతలు కొట్టేందుకు.

17. అంటే, మేము ఆటగాళ్లమూ కాము, మా పని గారడి ఆట చూపడమూ కాదు; మా ఈ ప్రపంచం ఒక గంభీర వ్యవస్థ. ఇందులో మిథ్యా వస్తువు ఏదీ నిలువదు. ఇక్కడ మిథ్య అన్నది ఎప్పుడు తలెత్తినా అది సత్యతతో తలపడవలసే ఉంటుంది. చివరికి అది సమసిపోయి తీరుతుంది. ఈ ప్రపంచాన్ని మీరు ఏదో క్రీడాస్థలమని భావించి జీవించినా లేదా యదార్థానికి పూర్తిగా వ్యతిరేక మయిన మిథ్యా సిద్ధాంతాల ప్రకారం పని చేసినా ఫలితం స్వయంగా మీ వినాశమే అవుతుంది. మానవాళి చరిత్ర ఎత్తి చూడండి, ప్రపంచాన్ని కేవలం ఒక క్రీడారంగంగా,

وَلَهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَ الْاَرْضِ ؕ وَمَنْ عِنْدَهٗ لَا يَسْتَكْبِرُوْنَ عَنْ
عِبَادَتِهٖ وَلَا يَسْتَحْسِرُوْنَ ۝١٩ يُسَبِّحُوْنَ الَّيْلَ وَ النَّهَارَ لَا
يَفْتُرُوْنَ ۝٢٠ اَمِ اتَّخَذُوْۤا اٰلِهَةً مِّنَ الْاَرْضِ هُمْ يُنْشِرُوْنَ ۝٢١

19 – 20 భూమీ ఆకాశాలలో ఉన్న సృష్టిరాశి ఏదయినా అది అల్లాహ్‌కు చెందినదే.[18] ఆయన సన్నిధిలోనున్న (దైవదూతలు)[19] తమ్ముతాము పెద్దలుగా భావించి ఆయనకు దాస్యం చేయడం పట్ల జవదాటీపోరు, బాధాపడరు.[20] రేయింబవళ్ళు ఆయన పరిశుద్ధతను కీర్తిస్తూనే ఉంటారు, విరామమే తీసుకోరు.

21 జనం రూపొందించుకున్న భూలోక దేవుళ్ళు (నిర్జీవమయిన దానికి జీవంపోసి) లేపి నిలబెట్టగలిగే దేవుళ్ళేనా?[21]

వడ్డించిన విస్తరిగా, విలాస స్థలంగా భావించి జీవించే జాతుల పరిణామం, ప్రవక్తలు చూపిన వాస్తవానికి వైముఖ్యం చూపి మిథ్యాసిద్ధాంతాల ఆధారంగా వ్యవహరించే జాతుల పరిణామం ఒక దాని వెంట ఒకటి ఎలా ముందుకు వచ్చాయో గమనించండి. అలాంటప్పుడు ఇదెక్కడి వివేకం, బోధపరిచేవాడు బోధపరచినప్పుడు అతన్ని పరిహసించడం, ఆ తరువాత మీ చేష్టలకు ఫలితాలు దైవ శిక్ష రూపంలో విరుచుకుపడగా, "అయ్యో, మా దౌర్భాగ్యం పాడుగాను, నిస్సందేహంగా మేము అపరాధులమే" అని పెడబొబ్బలు పెట్టడం ఏమిటీ?

18. ఇక్కడి నుంచి ఏకేశ్వరోపాసనను ధ్రువీకరించడం, బహుదైవారాధనను తృణీకరించడం పట్ల చర్చ ప్రారంభమవుతోంది. ప్రవక్త మహనీయుల (స)కూ మక్కా బహుదైవారాధకులకు మధ్య వివాదానికి మూలమయిన అసలు విషయం ఇదే. ఇప్పుడు బహుదైవారాధకులకు తెలుపడం జరుగుతోంది, మీరు జీవిస్తున్న ఈ విశ్వ వ్యవస్థను గురించి ఇప్పుడే తెలుపబడింది, ఇది ఏదో ఆట లాడుకునే బొమ్మ కాదని; దీన్ని గురించే, ఇది ఒక గంభీర, లక్ష్యపూర్వకమయిన, వాస్తవికతాబద్ధమయిన వ్యవస్థ అని కూడా తెలుపడం జరిగింది; దీన్ని గురించే మరో విషయం కూడా తెలుపడం జరిగింది, ఇందులో సత్యానికి ఎదురొడ్డి నిలిస్తే మిథ్య సతతం పిండిపిండయి పోతుంది. ఈ వ్యవస్థకు సంబంధించిన యదార్థం ఏమిటంటే, ఈ వ్యవస్థ అంతటికీ స్రష్ట, స్వామి, పరిపాలకుడు, ప్రభువు కేవలం ఒకే దేవుడు. ఈ యదార్థానికి ప్రతిగా మిథ్య ఏమిటంటే, దీన్ని అనేక దేవుళ్ళ సమిష్టి సామ్రాజ్యమని భావించడం, లేదా ఒక పెద్ద దేవుని దైవత్వంలో ఇతర చిన్న చిన్న దేవుళ్ళకూ ఏదో ఒక భూమిక ఉందని తలపోయడం.

19. అంటే, దైవదూతలన్నమాట; అరేబియా బహుదైవారాధకులు దేవుని సంతానమని భావించి లేదా దైవత్వంలో జోక్యం చేసుకోగలవారని భావించి ఆరాధ్యులుగా చేసుకునే దైవదూతలు.

20. అంటే, దేవుని దాస్యం చేయడం వారికి అయిష్టమయిన విషయం కాదు – వారు అన్యమనస్కంగానే దైవదాస్యం చేస్తూ చేస్తూ దుఃఖితులవుతా రనడానికి. మూలంలో لا يستحسرون 'లా యస్‌తహ్సిరూన్' అన్న పదం ప్రయోగించబడింది. استحسار 'ఇస్తిహ్‌సార్' అనే మూల పదంలో 'గ్లాని' అనే పదానికి అతిశయ భావముంది. ఉద్దేశం, ఇష్టంలేని పని చేయడం వల్ల కలిగే బడలిక అన్నది.

21. మూలంలో يُنشرون 'యున్షరూన్' అనే పదప్రయోగం జరిగింది. ఇది إنشار 'ఇన్షార్' అనే మూల పదానికి

لَوْ كَانَ فِيهِمَا آلِهَةٌ إِلَّا اللَّهُ لَفَسَدَتَا ۚ فَسُبْحَانَ اللَّهِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُونَ ﴿٢٢﴾

لَا يُسْأَلُ عَمَّا يَفْعَلُ وَهُمْ يُسْأَلُونَ ﴿٢٣﴾ أَمِ اتَّخَذُوا مِن دُونِهِ آلِهَةً ۖ قُلْ هَاتُوا بُرْهَانَكُمْ ۖ

هَٰذَا ذِكْرُ مَن مَّعِيَ وَذِكْرُ مَن قَبْلِي ۗ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ۙ الْحَقَّ فَهُم مُّعْرِضُونَ ﴿٢٤﴾

22 - 23 ఆకాశాలలోనూ, భూమిలోనూ ఒక్క అల్లాహ్ తప్ప ఇతర దేవుళ్ళు ఎవరయినా ఉన్నట్లయితే (భూమీ ఆకాశాలలో) ఉభయత్రా వ్యవస్థ అంతా అస్తవ్యస్తమయిపోయేది.[22] కాగా పరిశుద్ధుడు, జగతి సింహాసనాధీశుడు అల్లాహ్,[23] వీరు కల్పించే మాటలకు అతీతుడు. ఆయన తన కార్యకలాపాలకు (ఇతరులెవ్వరికీ) జవాబు చెప్పుకోవలసినవాడు కాడు, మరి ఎల్లరూ జవాబు చెప్పుకోవలసినవారే.

24 - 25 ఆయన్ని వదలి వీరు ఇతర దేవుళ్ళను ఏర్పరచుకున్నారా? ముహమ్మద్, వీరికి చెప్పు, "మీ సాక్ష్యాధారాలేవో తీసుకురండి, ఈ గ్రంథమూ ఉంది, ఇందులో నా కాలపు జనావళికి హితోపదేశం ఉంది, నాకు పూర్వపు ప్రజల కోసం మార్గోపదేశమున్న గ్రంథాలూ ఉన్నాయి."[24] కాని వీరిలోని చాలా మంది సత్యమేదో ఎరుగరు, అందువల్లనే విముఖులయి ఉన్నారు.[25]

తద్భవం. "ఇన్షార్" అంటే ప్రాణం లేకుండా పడి ఉన్న వస్తువును లేపి నిలబెట్టడం అని అర్థం. సర్వసాధారణంగా ఈ పదం దివ్యఖుర్ఆన్‌లో మరణానంతర జీవితం అనే అర్థంలో వాడబడింది. కాని ఈ పారిభాషిక భావం అలా ఉంచి నిఘంటువు ప్రకారం, ఈ పదం, ప్రాణంలేని పదార్థంలో జీవం పోయడం అనే భావంలో ప్రయోగిస్తారు. సందర్భానుసారం చూస్తే ఈ పదం ఇక్కడ ఇదే అర్థంలో ప్రయోగించబడిందని మేము భావిస్తున్నాము. భావమేమిటంటే, ఏ అస్తిత్వాలను వారు దేవుళ్ళుగా పరిగణిస్తున్నారో, తమ ఆరాధ్యులుగా ఎంచుతున్నారో వాటిలో ఏవయినా నిర్జీవ పదార్థంలో జీవం పోయగలవి ఉన్నాయా? ఒక్క అల్లాహ్ తప్ప మరెవ్వరిలోనూ ఈ శక్తిలేని మాట వాస్తవమయితే - అరేబియా బహుదైవారాధకులు స్వయంగా మరెవరిలోనూ ఈ శక్తిలేదని నమ్మేవారు - అలాంటప్పుడు వారిని దేవుళ్ళుగా, ఆరాధ్యులుగా ఎందుకు నమ్ముతున్నారు?

22. ఈ వాదనకు ఆధారహేతువు చాలా సాధారణమయింది, చాలా లోతయింది కూడా. అతి సాధారణమయిన మాట ఇది. దీన్ని ఒక పల్లెవాసి, ఒక జనపదుడు, అతి సాధారణ తెలివిగల మనిషి కూడా సులువుగా అర్థం చేసుకోగలడు. అదేమిటంటే - ఒక సాధారణ ఇంటి వ్యవస్థ సయితం, ఇంటి పెద్దలు, కుటుంబ యజమానులు ఇద్దరయినట్లయితే నాలుగు రోజులు కూడా సజావుగా సాగదు. అలాగే ఇది లోతయిన మాట, ఈ విశ్వవ్యవస్థ అంతా- నేలపొరలు మొదలుకుని సుదూర గ్రహాల వరకు- ఒక సర్వజనీన శాసనానికి లోబడి నడుస్తోంది. ఇందులోని అసంఖ్యాక శక్తులకు మధ్య, అనంతమయిన, అగణ్యమయిన వస్తువుల మధ్య, ఔచిత్యం, సంతులనం, సామరస్యం, సహకారం లేకపోతే ఒక్క క్షణకాలంపాటు కూడా ఇది కొనసాగదు. ఇదంతా సాధ్యమవ్వాలంటే, ఒక్క తిరుగులేని సర్వాధిక్యతగల, బలోపేతమయిన నియమం కావాలి. అది ఈ అసంఖ్యాకమయిన పదార్థాలను, శక్తులను పూర్తి సంతులనంతో పరస్పర సహకారానికి కట్టుబడి ఉండేలా చేయకపోతే కుదరదు. అనేకమంది నిరంకుశ పాలకుల ప్రభుతలో ఒకే నియమం, ఇంత పకడ్బందీగా కొనసాగగలుగుతుందని ఎలా ఊహించ గలం? 'వ్యవస్థ' నడవడానికి ఒకే నిర్వాహకుడు అనివార్య మని తెలుస్తూనే ఉంది. శాసనం, నియమం సర్వతో ముఖంగా సాగుతోందంటే, అధికారాలన్నీ ఒకే ప్రభుసత్తాలో కేంద్రీకృతమయి ఉన్నాయనడానికి, ఆ ప్రభుసత్తా అనేక మంది

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ اِلَّا نُوْحِيْٓ اِلَيْهِ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّآ اَنَا
فَاعْبُدُوْنِ ﴿٢٥﴾ وَقَالُوا اتَّخَذَ الرَّحْمٰنُ وَلَدًا سُبْحٰنَهٗ ۭ بَلْ عِبَادٌ مُّكْرَمُوْنَ ﴿٢٦﴾
لَا يَسْبِقُوْنَهٗ بِالْقَوْلِ وَهُمْ بِاَمْرِهٖ يَعْمَلُوْنَ ﴿٢٧﴾ يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا
خَلْفَهُمْ وَلَا يَشْفَعُوْنَ ۙ اِلَّا لِمَنِ ارْتَضٰى وَهُمْ مِّنْ خَشْيَتِهٖ مُشْفِقُوْنَ ﴿٢٨﴾ وَمَنْ يَّقُلْ
مِنْهُمْ اِنِّىْٓ اِلٰهٌ مِّنْ دُوْنِهٖ فَذٰلِكَ نَجْزِيْهِ جَهَنَّمَ ۭ كَذٰلِكَ نَجْزِي الظّٰلِمِيْنَ ﴿٢٩﴾ ع ٢

మేము నీకు పూర్వం ఏ సందేశహరుణ్ణి పంపినా అతనికి ఈ సందేశమే వహీ చేశాము – నేను తప్ప మరో ఇతర దైవం లేదు, కనుక మీరంతా నన్నే ఆరాధించండి.

26 – 29 వీరంటారు, "రహ్మాన్ సంతానం కలిగి ఉన్నాడు."[26] సుబహానల్లాహ్, వారంతా దాసులే, వారికి గౌరవం ప్రసాదించబడింది. ఆయన సన్నిధిలో వారు మున్నాడి పలుకరు, కేవలం ఆయన ఆదేశాన్ని అమలుపరుస్తారు. వారి సమక్షంలో ఉన్నదాన్నీ ఆయన ఎరుగు, వారికి మరుగున ఉన్నదీ ఆయనకు తెలుసు. వారు ఎవరికీ సిఫారసు చేయరు, అల్లాహ్ ఎవరి పక్షంలోనయినా సిఫారసు వినడానికి సమ్మతిస్తే తప్ప; మరి వారేమో ఆయన భయం వల్ల భీతావహులయి ఉంటారు.[27] వారిలో ఎవరయినా, అల్లాహ్‌కాక నేనూ ఒక దేవుణ్ణే అని అన్నాడా, అంతే, అతనికి మేము నరక శిక్ష విధిస్తాము, మా వద్ద దుర్మార్గుల ప్రతిఫలం ఇదే. ع 2

అధికారులలో విభజించబడి లేదనడానికి అది అనుపమ సాక్ష్యం. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సం.4, : బనీ ఇస్రాయీల్ : పాదసూచి 47; సం.7, అల్ మూ'మినూన్ : పాదసూచి 85)

23. మూలంలో رب العرش **రబ్బుల్ అర్ష్** అని ఉంది. అంటే విశ్వసామ్రాజ్య సింహాసనాధీశుడు అని అర్థం.

24. మొదటి రెండు వాదనాధారాలు బౌద్ధికమయినవి, ఈ ఆధారం గ్రంథపరమయినది. భావమేమిటంటే, నేటి వరకు దైవం తరఫున ఎన్ని గ్రంథాలు ప్రపంచంలోని ఏ దేశంలో, ఏ జాతి ప్రవక్తలకు అవతరించాయో వాటిలో ఎందులో నుంచి అయినా ఎత్తి చూపండి, ఒకే దైవం, భూమ్యాకాశాల స్రష్టకు తప్ప ఇతరులు ఎవరికయినా దైవత్వపు ఛాయలేమయినా ఉన్నాయా, మరెవరికయినా మానవుడు దాస్యం చేసే, ఆరాధించే అర్హత ఉందా? అలాంటప్పుడు మీరు సృష్టించుకున్న ఈ మతం ఏ విధమయిన మతం, దాన్ని సమర్థించే ఆధారమేదీ బుద్ధీ సూచించడం లేదు, దైవగ్రంథాలూ ఏ విధమయిన సాక్ష్యాధారం చూపడం లేదు.

25. అంటే, ప్రవక్త మాట పట్ల వారు శ్రద్ధ చూపకపోవడం, జ్ఞానాన్ని కాదు, అజ్ఞానాన్ని సూచిస్తోంది. వారు యదార్థాన్ని గ్రహించే స్థితిలో లేరు, అందువల్ల బోధపరిచే వాడి మాటను అలక్ష్యం చేస్తున్నారు.

26. ఇక్కడ మళ్ళీ దైవదూతల ప్రస్తావన వచ్చింది. వీరిని అరేబియా బహుదైవారాధకులు దేవుని కుమార్తెలుగా భావించేవారు. తరువాతి ప్రసంగ భాగంలో ఇదే మాట వెల్లడవుతోంది.

27. బహుదైవారాధకులు రెండు కారణలుగా దైవదూతల్ని ఆరాధ్యులుగా పరిగణించేవారు. ఒకటి, వారి దృష్టిలో

أَوَلَمْ يَرَ الَّذِينَ كَفَرُوٓا۟ أَنَّ السَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ كَانَتَا رَتْقًا فَفَتَقْنَٰهُمَا ۖ وَجَعَلْنَا مِنَ ٱلْمَآءِ كُلَّ شَىْءٍ حَىٍّ ۖ أَفَلَا يُؤْمِنُونَ ﴿٣٠﴾

30 – 33 (ప్రవక్త మాటను వినడానికి) నిరాకరించిన వారు ఏమాత్రం గమనించరా– ఈ సమస్త ఆకాశాలూ భూమీ అంతా ఒకదానితో మరొకటి కలిసి ఉండేవని, తరువాత మేము వీటిని వేరుపరిచామని,[28] నీటిద్వారా ప్రతి జీవపదార్థాన్ని సృష్టించామని?[29] వారు (మా ఈ సృష్టి సామర్థ్యాన్ని) నమ్మడంలేదా?

దైవదూతలు దేవుని సంతానం. రెండు, వారిని పూజించి (ముఖస్తుతి చేసి) దైవం వద్ద తమకు సిఫారసు చేసేలా వారిని మలచుకోవాలన్నది వారి అభిమతం. "పైగా, వీరు అల్లాహ్ సన్నిధిలో మాకు సిఫారసు చేసే వారు అని అంటున్నారు" (యూనుస్ : 18); "మేము వారిని ఆరాధించేది కేవలం వారు మమ్మల్ని అల్లాహ్ వరకు చేర్చగలుగుతారని మాత్రమే అని అంటారు" (అజ్ జుమర్ : 3). ప్రస్తుత ఆయత్‌లలో ఈ రెండు కారణాలనూ ఖండించడం జరిగింది.

ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. సాధారణంగా సిఫారసుకు సంబంధించిన బహుదైవభావ ప్రధానమయిన విశ్వాసాన్ని ఖండిస్తూ ఖుర్ఆన్ ఒక వాస్తవాన్ని ప్రముఖంగా పేర్కొంటుంది. మీరు ఎవరినయితే సిఫారసు చేస్తారని నమ్ముతున్నారో వారికి అగోచర విషయాల జ్ఞానం లేదు. అల్లాహ్ మటుకు, వారి ఎదుట ఉన్న విషయమూ ఎరిగినవాడు, వారి కంటికి మరుగయి ఉన్న విషయాలనూ ఎరిగినవాడే. దీని ద్వారా బోధపరచదలచిన విషయం ఏమిటంటే, ఇలాంటి వారికి నిర్నిబంధమయిన, అపరిమితమయిన సిఫారసు చేసే అధికారం ఎలా ప్రాప్తం కాగలదు? వారికి, ప్రతి వ్యక్తి విషయంలో కడచినవి, జరగబోయేవి, మరుగున ఉన్నవీ, అన్ని పరిస్థితులూ తెలియవు కదా? అందువల్ల దైవదూతలకయినా, ప్రవక్తలకయినా, మరే సత్పురుషులకయినా, ప్రతి ఒక్కరికీ సిఫారసు చేసే అధికారం తప్పనిసరిగా ఒక షరతుకు లోబడి ఉంటుంది. అదేమిటంటే, పరమ ప్రభువు అల్లాహ్ వారికి ఒకరి విషయంలో సిఫారసు చేసే అనుమతినివ్వాలి. ఏ వ్యక్తి విషయంలోనయినా, తనంతట తాను సిఫారసు చేసేందుకు ఎవ్వరికీ అధికారం లేదు. ఇంకా సిఫారసు వినడం, వినకపోవడం, దాన్ని స్వీకరించడం, స్వీకరించకపోవడం ఏదైనా పూర్తిగా అల్లాహ్ ఇష్టానికే లోబడి ఉన్నపుడు ఇలాంటి అధికారంలేని సిఫారసుదారుల యోగ్యత ఏ పాటిదనీ? వారి సమక్షంలో భక్తిపూర్వకంగా తలవంచడం, వారిని చేయిచాచి అర్థించటం దేనికీ? (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సం.4 : తాహా: పాదసూచికలు 85, 86)

28. మూలంలో رتق فتق 'రతక్', 'ఫతక్' అనే పదాలు ప్రయోగించబడ్డాయి. 'రత్క్' అంటే ఒకచోట చేరడం, కలవడం, ఒక దానితో ఒకటి కలిసిపోవటం, ప్రక్కప్రక్కన, ఒక దానితో ఒకటి అతుక్కుపోవడం అని అర్థం. 'ఫత్క్' అంటే చీల్చడం, వేరుపరచడం అని అర్థం. ఈ పదాల ద్వారా స్థూలంగా అర్థమయ్యే విషయం ఏమిటంటే, ప్రారంభంలో విశ్వం ఒక ముద్ద (Mass) రూపంలో ఉండేది, తరువాత దాన్ని వేర్వేరు విభాగాల్లో విభజించి భూమి తదితర ఖగోళ పదార్థాలు వేర్వేరు లోకాల రూపంలో రూపొందించబడ్డాయి అన్నది. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సం.7: హామీమ్ అస్ సజ్దా : పాదసూచికలు 13, 14, 15).

29. దీన్నిబట్టి తెలిసే భావం ఏమిటంటే, నీటిని దైవం జీవన హేతువుగా, మూల జీవ పదార్థంగా చేశాడు. అందులోనే, దాని ద్వారానే జీవనాన్ని ప్రారంభించాడు. మరోచోట ఇదే భావాన్ని ఈ పదాల్లో వర్ణించడం జరిగింది: "దేవుడు ప్రతి ప్రాణిని నీటి ద్వారా సృజించాడు" (అన్ నూర్ : 45).

وَجَعَلْنَا فِي الْأَرْضِ رَوَاسِيَ أَنْ تَمِيدَ بِهِمْ وَجَعَلْنَا فِيهَا فِجَاجًا سُبُلًا لَعَلَّهُمْ
يَهْتَدُونَ ﴿٣١﴾ وَجَعَلْنَا السَّمَاءَ سَقْفًا مَحْفُوظًا وَهُمْ عَنْ آيَاتِهَا مُعْرِضُونَ ﴿٣٢﴾
وَهُوَ الَّذِي خَلَقَ اللَّيْلَ وَالنَّهَارَ وَالشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ فِي فَلَكٍ يَسْبَحُونَ ﴿٣٣﴾

మేము భూమిలో కొండల్ని పాదుకొల్పాము, అది వీటితోపాటు ఒరిగిపోకుండా ఉండాలని,[30] అందులో విశాలమయిన రహదారులూ ఏర్పరిచాము,[31] తద్వారా జనులు తమ మార్గం తెలుసుకో గలగాలని.[32] మరి ఆకాశాన్ని మేము ఒక సురక్షితమయిన కప్పుగా చేశాము,[33] కాని వీరేమో దాని సూచనల పట్ల అసలు శ్రద్ధ చూపడమే లేదు.[34] అల్లాహ్ ఆయనే, రేయినీ, పగటినీ చేసి, సూర్యుణ్ణి చంద్రుణ్ణీ సృష్టించినవాడు. సమస్తం ఒక్కొక్క కక్ష్యలో తేలియాడుతూ భ్రమిస్తూ ఉన్నాయి.[35]

30. దీని వివరణ ఖుర్ఆన్ అవగాహనం, సం.4 అన్ నహ్ల్ సూరా పాదసూచి 12లో వచ్చేసింది.

31. అంటే, కొండల మధ్య కనుమలు పెట్టాడు, నదులు పుట్టించాడు, వీటి కారణంగా పర్వత ప్రాంతాల్లో పయనిం చడానికి, ఒక భూభాగం నుండి మరో భూభాగంలోకి దాటిపోవడానికి మార్గాలు ఏర్పడ్డాయి. ఇలాగే భూమిలోని ఇతర భాగాల నిర్మాణంలోనూ, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతం వరకు చేరేందుకు మార్గం ఏర్పడే లేదా మార్గాలు నిర్మించుకునే సౌలభ్యం పెట్టడం జరిగింది.

32. భిన్న అర్థాలు గల వాక్యం. ఒక భావం, జనం భువిలో సంచరించేందుకు దారులు ఏర్పరచుకోవాలని, మరొకటి, ఇందులోని వివేచన, పనితనం, ఏర్పాటును చూసి 'పరమ సత్యం' వరకు చేరే మార్గం కనుగొనాలని కూడా.

33. వివరణకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.4 అల్ హిజ్ర్ సూరా : పాదసూచికలు 8, 10, 11, 12.

34. అంటే, ఆకాశాల్లో ఉన్న సూచనల వైపున అని భావం.

35. మూలంలోని 'كُلٌّ يَسْبَحُونَ' **'కుల్లున్'** ఇంకా **'యస్బహూన్'** అనే పదాల ద్వారా, తెలిసేదాన్నిబట్టి, ఇక్కడ ఉద్దేశం కేవలం సూర్యచంద్రులు మాత్రమే కాదు, ఇతర ఖగోళ పదార్థాలు అంటే నక్షత్రాలు కూడా ఉద్దేశించబడ్డాయి. లేకపోతే బహువచన పదాన్ని కాక ద్వివచన పదం వాడ బడేది. 'ఫలక్' అనేది ఫార్సీలోని "చర్ఖ్", "గర్దూన్" (చక్రం, భ్రమణం) అనే పదాలకు సమానార్థకం. ఇది అరబీ భాషలో ఆకాశానికి గల ప్రసిద్ధ నామాల్లో ఒకటి. "సమస్తం ఒక్కొక్క కక్ష్యలో తేలియాడుతూ భ్రమిస్తూ ఉన్నాయి" అనే మాటల వల్ల రెండు విషయాలు స్పష్టంగా బోధపడు తున్నాయి. ఒకటి, ఈ నక్షత్రాలన్నీ ఒకే ఫలక్ లేదా కక్ష్యలో లేవు. ప్రతి దాని కక్ష్య వేర్వేరుగా ఉంది. రెండు, ఫలక్ లేదా కక్ష్య అనేది ఏదో పందిరి లాంటిది కాదు, ఈ నక్షత్రాలు దానికి మేకుల్లా పాతుకుని లేవు, ఆ ఫలక్ వాటిని పట్టుకుని భ్రమణమూ చేయడం లేదు. అలా కాక అదొక ద్రవ పదార్థమో లేదా స్వేచ్ఛా వాతావరణమో శూన్యమో అయి ఉంటుంది. అందులో ఈ తారల కదలిక తేలియాడే లేదా ఈదే ప్రక్రియకు పోలి ఉంటుంది. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.7 : యాసీన్ : పాదసూచిక 37)

ప్రాచీన కాలంలో జనులు, భూమీ ఆకాశాల 'రత్క్', 'ఫత్క్' అన్నదానికీ, నీటి ద్వారా ప్రతి ప్రాణినీ సృష్టించడం అన్న దానికీ, నక్షత్రాలు వేర్వేరుగా ఒక్కొక్క కక్ష్యలో తేలి యాడటం అన్నదానికీ మరోలా అర్థం చేసుకునేవారు. నేటి కాలంలో భౌతిక శాస్త్రం (Physics), జీవశాస్త్రం (Biology), ఖగోళశాస్త్రం (Astronomy) వల్ల ప్రాప్త మయిన ఆధునిక సమాచారం వీటి భావాన్ని మనకు దానికి భిన్నంగా బోధిస్తుంది. మున్ముందు మానవునికి

وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّنْ قَبْلِكَ الْخُلْدَ ۖ أَفَائِن مِّتَّ فَهُمُ الْخَالِدُونَ ﴿٣٤﴾ كُلُّ
نَفْسٍ ذَائِقَةُ الْمَوْتِ ۗ وَنَبْلُوكُم بِالشَّرِّ وَالْخَيْرِ فِتْنَةً ۖ وَإِلَيْنَا تُرْجَعُونَ ﴿٣٥﴾

34 - 35 ముహమ్మద్,[36] నిత్యత అనేది మేము నీకు పూర్వం కూడా ఏ మానవునికీ ప్రత్యేకించలేదు. నీవు మరణించినట్లయితే వీరు మాత్రం శాశ్వతంగా జీవిస్తూ ఉంటారా? ప్రతి జీవికీ మృత్యువు రుచి చూడవలసి ఉంది.[37] మరి మంచీ చెడు పరిస్థితులలో పడవేసి మేము, మిమ్మల్నందరినీ పరీక్షిస్తున్నాము.[38] చివరికి మీరు మా వైపునకే మరలవలసి ఉంది.

లభించే సమాచారాన్ని బట్టి ఈ పదాలకు గల ఏ ఏ భావాలను అవి ఆవిష్కరిస్తాయో చెప్పలేము. ఇంతకు నేటి మానవుడు ఈ మూడు ఆయత్‌ల భావాన్ని తనకు ప్రాప్తమయిన ఆధునిక సమాచారానికి అనుగుణంగా ఉన్నట్లు గ్రహిస్తున్నాడు.

ఇక్కడ మరో విషయం కూడా అర్థం చేసుకోవాలి. وَلَهُ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ 'భూమీ ఆకాశాలలో ఉన్న సృష్టిరాశి ఏదయినా' (19) నుండి మొదలయి كَذَٰلِكَ نَجْزِي الظَّالِمِينَ 'మా వద్ద దుర్మార్గులకు ప్రతిఫలం ఇదే.' (29) వరకు ప్రసంగం షిర్క్ లేదా బహుదైవారాధన ఖండనలో ఉంది. أَوَلَمْ يَرَ الَّذِينَ كَفَرُوا 'నిరాకరించినవారు ఏమాత్రం గమనించరా....' (30) నుండి فِي فَلَكٍ يَسْبَحُونَ 'సమస్తం ఒక్కొక్క కక్ష్యలో భ్రమిస్తూ ఉన్నాయి.' (33) వరకు సెలవిచ్చిన దానంతటిలో తౌహీద్ లేదా దేవుని ఏకత్వపు భావనకు సంబంధించిన సకారాత్మక (Positive) ఆధారాలు ఇవ్వబడ్డాయి. ఉద్దేశం ఏమిటంటే, ఈ విశ్వవ్యవస్థ మీ ముందుంది. ఇందులో నిఖిల జగతికి ప్రభువయిన ఒక్క అల్లాహ్ తప్ప ఇతరులెవరి నైపుణ్యమయినా మీకు గోచరిస్తోందా? ఈ వ్యవస్థ ఒకరిని మించి అనేక దేవుళ్ళ నిర్వహణలో నెలకొనగలదా? ఇలా నియమబద్ధంగా కొనసాగగలదా?? ఈ వివేచనా పూర్వకమయిన వ్యవస్థను గురించి బుద్ధివివేకాలున్న ఏ మనిషయినా ఇదొక ఆటగాడి తమాషా అని ఊహించగలడా? ఆ ఆటగాడు కేవలం కాలక్షేపంగా కొన్ని బొమ్మల్ని చేసి వాటితో కొంతకాలం ఆడుకుని, తరువాత వాటిని ఇట్టే మట్టిలో కలిపి పారేస్తాడని మీరనుకుంటున్నారా? ఇదంతా మీరు కళ్ళారా చూస్తున్నారు అయినప్పటికీ ప్రవక్త మాటను నమ్మడానికి నిరాకరిస్తున్నారు. మీకు కనబడటం లేదా, భూమ్యాకాశాల్లోని ఒక్కొక్క వస్తువు దేవుని ఏకత్వపు సిద్ధాంతానికి సాక్ష్యం పలుకుతోందని? ప్రవక్త దాన్నేగా మీ ముందు పెడుతున్నాడు? ఈ సూచనలు చూస్తూ మీరు, "ఈ ప్రవక్త 'సూచన ఏదయినా తీసుకురాడెందుకూ' అని అంటారేమిటీ?" ప్రవక్త ఇచ్చే దేవుని ఏకత్వపు సందేశానికి సాక్ష్యంగా ఈ సూచనలు చాలవా?

36. ఇక్కడి నుండి ప్రసంగ క్రమం మరలుతోంది. ప్రవక్త మహనీయులు (స) ఆయన విరోధుల మధ్య సాగుతున్న సంకుల సమరం వైపునకు దీని దిశ తిరుగుతుంది.

37. ఇది చాలా క్లుప్తమయిన సమాధానం. విరోధులు అనునిత్యం ప్రవక్త మహనీయుల్ని, ఏ బెదిరింపులతో, ఏ శాపనార్థాలతో, ఏ దుష్టాకాంక్షలతో, ఏ హత్యా కుతంత్రాలతో సత్కరించేవారో దానికి జవాబు ఇది. ఒకవైపున కురైష్ నాయకులు, ఈ ధర్మ ప్రచారం వల్ల కలగబోయే భయంకర పర్యవసానాలను గురించి అనుదినం బెదిరిస్తూ ఉండేవారు, వారిలో కొందరు ఉత్తేజవంతులు కూర్చుని ఆయన్ని ఏ విధంగా అంతమొందించాలి అని కూడా యోచించేవారు. మరోవైపున ఏ ఏ ఇండ్లల్లోనయితే, ఒక్క వ్యక్తి అయినా ఇస్లామ్ స్వీకరిస్తాడో అలాంటి ప్రతి ఇల్లు ఆయనకు విరోధిగా మారేది. ఆ యింటి మహిళలు పల్లు పటపటా కొరికి మెటికలు విరిచి శాపనార్థాలు పెట్టేవారు, దురాకాంక్షలు తెలిపేవారు, ఆ ఇంటి పురుషులు ఆయన్ని

وَ اِذَا رَاٰكَ الَّذِيْنَ كَفَرُوْۤا اِنْ يَّتَّخِذُوْنَكَ اِلَّا هُزُوًا ؕ اَهٰذَا الَّذِيْ يَذْكُرُ اٰلِهَتَكُمْ ۚ
وَهُمْ بِذِكْرِ الرَّحْمٰنِ هُمْ كٰفِرُوْنَ ﴿۳۶﴾ خُلِقَ الْاِنْسَانُ مِنْ عَجَلٍ ؕ سَاُوْرِيْكُمْ اٰيٰتِيْ فَلَا
تَسْتَعْجِلُوْنِ ﴿۳۷﴾ وَ يَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۳۸﴾ لَوْ يَعْلَمُ الَّذِيْنَ
كَفَرُوْا حِيْنَ لَا يَكُفُّوْنَ عَنْ وُّجُوْهِهِمُ النَّارَ وَلَا عَنْ ظُهُوْرِهِمْ وَلَا هُمْ يُنْصَرُوْنَ ﴿۳۹﴾

36 ఈ సత్యతిరస్కారులు నిన్ను చూసినప్పుడల్లా నిన్ను ఎగతాళిగా చూస్తారు. ఇలా అంటారు, "ఈయనేనా, మీ దేవుళ్ళను ప్రస్తావిస్తూ ఉండే వ్యక్తి?"[39] మరి స్వయంగా వీరి పరిస్థితి ఏమిటంటే, దయామయుని సంస్మరణను తిరస్కరించేవారు వీరే.[40]

37 – 41 మానవుడు తొందరపాటు సృష్టి.[41] ఇదో ఇప్పుడే నేను మీకు నా సూచనల్ని చూపెడుతున్నాను, తొందరపడకండి[42]– ఈ జనం అడుగుతున్నారు, "ఇంతకు నీవు నిజం పలికేవాడివయితే ఈ బెదిరింపు ఎప్పుడు నెరవేరుతుందంటావు?" అని. అయ్యో, ఈ తిరస్కారులకు ఆ సమయం గురించి ఏమయినా తెలిసి ఉంటే ఎంత బావుండేది, అప్పుడు వీరు తమ ముఖాలను మంటల నుంచి తప్పించనూలేరు, తమ వీపులను కాపాడనూలేరు, మరెక్కడి నుండి కూడా వీరికి సహాయమూ అందదు.

భయపెట్టేవారు; ముఖ్యంగా అబిసీనియాకు వలసపోయిన తరువాత మక్కా ఇండ్లల్లో అంతటా ఏడ్పులు, పెడబొబ్బలు మొదలయ్యాయి. అప్పుడు ఎవరో ఒక అబ్బాయో, అమ్మాయో హిజ్రత్ చేయని ఇల్లంటూ ఒక్కటీ మిగుల లేదు. ఆ ఇండ్లవారంతా ప్రవక్త మహనీయుల(స)నే ఆడిపోసుకునేవారు. ఈ వ్యక్తే మా ఇళ్ళను నాశనం చేశాడు అని తిట్టేవారు. ఈ మాటలకు సమాధానమే ఈ ఆయత్‌లో ఇవ్వడం జరిగింది. దానితోపాటు దైవప్రవక్త (స)కు కూడా హితవు గరపడం జరిగింది– వీటినన్నింటినీ ఖాతరు చేయ కుండా నిర్భీతితో నీ పని నీవు చేసుకుంటూ సాగిపో అని.

38. అంటే, సుఖదుఃఖాల ద్వారా, కలిమి లేముల ద్వారా, ఆధిక్యత పరాధీనతల ద్వారా, బలవర్ధన బలహీనతల ద్వారా, ఆరోగ్యం అనారోగ్యాల ద్వారా – ఈ విభిన్న పరిస్థితులలో మిమ్మల్ని పరీక్షించడం జరుగుతోంది. దీనిద్వారా, మీరు మంచి స్థితుల్లో అహంభావులు, అన్యాయవర్తనులు, దైవాన్ని మరచినవారు, మనోకాంక్షల ఊడిగం చేసేవారుగా మారరు కదా అనీ, చెడు పరిస్థితుల్లో ధైర్యం కోల్పోయి, హేయమయిన, నీచమయిన పద్ధతులకు దిగి, అక్రమ విధానాలను అవలంబించరు కదా అనీ పరీక్షించడం జరుగుతోంది. అందువల్ల బుద్ధికుశలతగల ఏ వ్యక్తీ ఈ విభిన్న పరిస్థితుల్ని అర్థం చేసుకోవడంలో పొరపడరాదు. పరిస్థితులు ఎలాంటివి ఎదురయినా వాటి పరీక్షా కోణం దృష్టిలో ఉంచుకోవాలి, దాన్ని క్షేమంగా దాటడానికి ప్రయత్నించాలి. పరిస్థితులు అనుకూలిస్తే ఫిర్‌ఔన్‌గా మారడం, అనుకూలించకపోతే నేల మీద ముక్కు రాసుకోవడం బుద్ధిలేనివాడు, నీచ ప్రవృత్తిగలవాడు అవలంబించే విధానం.

39. అంటే, ఆ దేవుళ్ళను చెడుగా ప్రస్తావించే వ్యక్తి అని భావం. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఈ వాక్యం వారు చేసే ఎగతాళిని తెలుపడం లేదు, వారు ఎగతాళి చేయడానికి కారణం, ఆధారం ఏమిటో చెబు తోంది. ఈ వాక్యం, దాని భావం రీత్యా ఎగతాళిగా పలికే వాక్యం కాదన్నది తెలుస్తూనే ఉంది. వారు ఎగతాళి చేయడం మరో విధంగా, వేరే పదాలలోనే చేస్తూ ఉండ వచ్చు, మరో విధమయిన మాటలే పలుకుతూ ఉండవచ్చు, మరో విధమయిన వాక్యాలే కట్టి విసురుతూ ఉండవచ్చు.

بَلْ تَأْتِيهِمْ بَغْتَةً فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيعُونَ رَدَّهَا وَلَا هُمْ يُنظَرُونَ ﴿٤٠﴾ وَلَقَدِ
اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا
بِهِ يَسْتَهْزِئُونَ ﴿٤١﴾ قُلْ مَن يَكْلَؤُكُم بِاللَّيْلِ وَالنَّهَارِ مِنَ الرَّحْمَٰنِ ۗ بَلْ هُمْ ع ٣
عَن ذِكْرِ رَبِّهِم مُّعْرِضُونَ ﴿٤٢﴾ أَمْ لَهُمْ آلِهَةٌ تَمْنَعُهُم مِّن دُونِنَا ۚ لَا يَسْتَطِيعُونَ
نَصْرَ أَنفُسِهِمْ وَلَا هُم مِّنَّا يُصْحَبُونَ ﴿٤٣﴾ بَلْ مَتَّعْنَا هَٰؤُلَاءِ وَآبَاءَهُمْ حَتَّىٰ طَالَ عَلَيْهِمُ
الْعُمُرُ ۗ أَفَلَا يَرَوْنَ أَنَّا نَأْتِي الْأَرْضَ نَنقُصُهَا مِنْ أَطْرَافِهَا ۚ أَفَهُمُ الْغَالِبُونَ ﴿٤٤﴾

ఆ విపత్తు అకస్మాత్తుగా వచ్చేస్తుంది, వీరిని అలా ఒక్కసారిగా పట్టుకుని నొక్కి వేస్తుంది, వీరు దాన్ని నివారించనూ లేరు, వీరికి క్షణకాలం పాటు వ్యవధి అయినా ప్రాప్తం కాదు. పరిహాస మాడటం అనేది నీకు పూర్వపు దైవ సందేశహరుల విషయంలోనూ జరిగింది, కాని వారిని పరిహాసమాడినవారు, తాము దేన్ని పరిహసిస్తూ ఉండేవారో దాని వలయంలోనే చిక్కుకుపోయారు. ع 3

42 - 46 ముహమ్మద్, వీరికి చెప్పు, "రేయి అయినా, పగలయినా మిమ్మల్ని రహ్మాన్ పట్టు నుండి కాపాడగలవాడెవడున్నాడు?"[43] కాని వీరు తమ ప్రభువు హితోపదేశానికి విముఖులవు తున్నారు. మాకు ప్రతిగా వీరికి అండదండలుగా నిలిచేటటువంటి దైవాలేమయినా వీరికి ఉన్నాయా? ఆ దైవాలయితే స్వయంగా తమకు తాము కూడా సహాయపడజాలవు, అటు మా సమర్ధన కూడా వాటికి ప్రాప్తమయిలేదు. నిజానికి వీరికీ, వీరి తాత ముత్తాతలకూ మేము జీవితపు సకల సౌకర్యాలు అందజేస్తూపోయాము, చివరికి ఆ విధంగానే వీరికి జీవిత కాలాలు గడచిపోయాయి.[44] కాని వీరికి ఏమీ కనబడటం లేదా, మేము భూమిని భిన్న దిశల నుండి తగ్గిస్తూ వస్తున్నామన్న విషయం?[45] మరలాంటప్పుడు వీరు ఆధిక్యత పొందగలరా?[46]

అయితే కడుపుమంటను వెళ్ళగ్రక్కడం మాత్రం, వారి కాల్పనిక ఆరాధ్యుల దైవత్వాన్ని ఆయన ఖండించడం వల్లనే జరిగేది.

40. అంటే, విగ్రహాలు, కాల్పనిక దేవుళ్ళ పట్ల వ్యతిరేకత వారికి ఇంతగా అసహనీయమయిపోయింది. దాని కక్ష తీర్చుకోవడానికి వారు నిన్ను పరిహసిస్తున్నారు, కించపరు స్తున్నారు, కాని వారికి స్వయంగా తమ పరిస్థితి పట్లనే లజ్జ కలగటంలేదు, నిజ దైవానికే విముఖులయ్యారు, ఆయనప్రస్తావన రాగానే అగ్గి మీద గుగ్గిలమయి పోతున్నారు.

41. మూలంలో خُلِقَ الْإِنسَانُ مِنْ عَجَلٍ అన్న పదాలు ప్రయోగించబడ్డాయి. వాటి శాబ్దిక అనువాదం, "మానవుడు తొందర పాటుతో రూపొందించబడ్డాడు. లేదా సృజించబడ్డాడు" అన్నది. కాని ఈ శాబ్దిక అర్థం అసలు ఉద్దేశం కాదు. మనం మన భాషలో ఫలానా వ్యక్తి వట్టి మైనం ముద్ద, ఫలానా వ్యక్తి అక్షర శిల్పం అని అన్నట్లే, అరబీ భాషలో అతను ఫలానా పదార్థంతో సృజించబడ్డాడు అని అంటారు, భావం ఫలానా విషయం అతని ప్రవృత్తి లోనే ఉంది అన్నది. ఇదే ఫక్రీలో ఇక్కడ, خُلِقَ الْإِنسَانُ مِنْ عَجَلٍ "మనిషి తొందరపాటుతో సృజించ

قُلْ إِنَّمَآ أُنْذِرُكُم بِالْوَحْيِ ۖ وَلَا يَسْمَعُ الصُّمُّ الدُّعَآءَ إِذَا مَا يُنْذَرُونَ ﴿٤٥﴾

وَلَئِن مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ لَيَقُولُنَّ يَٰوَيْلَنَآ إِنَّا كُنَّا ظَٰلِمِينَ ﴿٤٦﴾

వారికి చెప్పివెయ్యి, "నేనయితే వహీ ఆధారంగానే మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను" అని – కానీ చెవిటివారు పిలుపును వినరు, వారిని ఎంతగా హెచ్చరించినా. మరి నీ ప్రభువు శిక్ష వారిని ఏ మాత్రం సోకినా[47] ఆ వెంటనే పెడబొబ్బలు పెడతారు, "అయ్యో, మా అదృష్టం మండ, సందేహమే లేదు, మేము అపరాధులమే" అని.

బడ్డాడు'' అని అనడం జరిగింది. మరోచోట وَكَانَ الْإِنسَانُ عَجُولًا 'మనిషి తొందరపాటు గలవాడు' (బనీ ఇస్రాయీల్:11) అని అనడం జరిగింది.

42. తరువాతి ప్రసంగం స్పష్టంగా చెబుతోంది ఇక్కడ 'సూచనలు' అంటే ఉద్దేశం ఏమిటో. వారు ఏ విషయాల నయితే పరిహసించేవారో వాటిలో దైవశిక్ష, ప్రళయం, నరకం కూడా ఉండేవి. 'ఈ వ్యక్తి అనుదినం భయపెడుతుంటాడు, నన్ను తిరస్కరిస్తే, దేవుని శిక్ష విరుచుకుపడుతుందని, ప్రళయంలో మీకు ఏమేమో సంభవిస్తుందని, మీరు ఇలా నరకాగ్నికి ఆహుతి అవుతారని అంటాడు. కాని మేమేమో ప్రతిరోజూ ఇతన్ని తిరస్కరిస్తూనే ఉన్నాము, కాని హాయిగా అట్టహాసంగా తిరుగుతున్నాము కూడా. ఏ శిక్షా వస్తున్నట్లు కనబడదు, ఏ ప్రళయమూ విరుచుకుపడటం లేదు' అని చెప్పుకునేవారు. దానికి సమాధానమే ఈ ఆయత్‌లలో ఇవ్వడం జరిగింది.

43. అంటే, అకస్మాత్తుగా పగలో రాత్రియో, ఎప్పుడో దేవుని బలోపేతమయిన హస్తం మీ మీద పడిందంటే ఆ పట్టునుండి మిమ్మల్ని కాపాడేవాడు, బలాధిక్యుడయిన సహాయకుడు, సమర్ధకుడు ఎవడు?

44. అంటే, మేము ఇలా దయతలచడం, పోషించడం వల్ల వారికి ఏదో అపార్థం కలిగింది. ఇదంతా వారి వ్యక్తిగత యోగ్యత వల్ల ప్రాప్తమయిందనీ, దాన్ని తిరిగి దోచుకునే వాడెవడూ లేడని అనుకోసాగారు. తమకు ప్రాప్తమయిన సిరిసంపదలు, నాయకత్వాలు అంతం కానివని భావిస్తున్నారు. బాగా మత్తుగొన్నారు. పైన దేవుడు కూడా ఉన్నాడని, ఆయన వారి సౌభాగ్య దౌర్భాగ్యాలను నిర్మించే శక్తి గలవాడని కూడా గుర్తుకు రావడం లేదు.

45. ఈ విషయం ఇంతకు ముందు అర్ రా'ద్ : 41వ ఆయత్‌లో వచ్చింది. అక్కడ మేము దీన్ని విశదీకరించాము కూడా (చూడండి పాదసూచి 60). ఇక్కడ ఈ సందర్భంలో ఇది మరో అర్థాన్నీ సూచిస్తోంది. భువిలో అంతటా ఒక సర్వాధిక్యత గల శక్తి క్రియాశీలత కానవస్తోంది. దాని నిదర్శనాలు అకస్మాత్తుగా ఒకప్పుడు కరవు రూపంలో, మరొకప్పుడు అంటువ్యాధుల రూపంలో, ఒక్కోసారి వరదగా, మరొకసారి భూకంపంగా, ఎప్పుడయినా అతిశీతల, మరెప్పుడయినా అత్యుష్ణస్థితుల్లో, ఇంకొకప్పుడు మరేదయినా రూపంలో ఏదో ఒక విపత్తు దాపురిస్తుంది. అది మానవుని శ్రమ సాధనాలన్నింటినీ తుడిచిపెడుతుంది. వేలాది, లక్షలాది జనం ప్రాణాలు కోల్పోతారు. జనావాసాలకు జనావాసాలే నాశనమయిపోతాయి, కళకళలాడే పొలాలు దిబ్బలయిపోతాయి, ఉత్పాదనలు తరగిపోతాయి, వ్యాపారాల్లో మాంద్యం పొడసూపుతుంది. మొత్తానికి మానవుని జీవనాధార సాధనాలలో ఒక్కొక్కప్పుడు ఒక విధంగా మరొకప్పుడు మరో విధంగా తగ్గుదల సంభవిస్తుంది. మానవుడు తన శక్తినంతా వినియోగించి కూడా ఈ నష్టాలు సంభవించకుండా ఆపలేకపోతాడు (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.6 : అస్‌సజ్దా: పాదసూచి 33).

46. ఈ జీవనాధార వనరులన్నీ మా హస్తగతమయి ఉన్నాయి. కోరిన దాన్ని తగ్గించగలము, కోరిన దాన్ని ఆపివేయనూగలము; అయితే మాకెదురుగా ఏ మాత్రం శక్తిసామర్థ్యాలున్నాయి వీరికి? మమ్మల్ని ఎదిరించి ఆధిక్యత పొందగలరా? మా పట్టునుండి తప్పించుకుపోగలరా? ఈ నిదర్శనాలన్నీ వీరికి అభయమిస్తున్నాయా? మీ శక్తి

وَنَضَعُ الْمَوَازِيْنَ الْقِسْطَ لِيَوْمِ الْقِيٰمَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا ۭ وَاِنْ كَانَ مِثْقَالَ
حَبَّةٍ مِّنْ خَرْدَلٍ اَتَيْنَا بِهَا ۭ وَكَفٰى بِنَا حٰسِبِيْنَ ۝ وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى وَ
هٰرُوْنَ الْفُرْقَانَ وَضِيَاۗءً وَّذِكْرًا لِّلْمُتَّقِيْنَ ۝ الَّذِيْنَ يَخْشَوْنَ رَبَّهُمْ بِالْغَيْبِ
وَهُمْ مِّنَ السَّاعَةِ مُشْفِقُوْنَ ۝ وَهٰذَا ذِكْرٌ مُّبٰرَكٌ اَنْزَلْنٰهُ ۭ اَفَاَنْتُمْ لَهٗ مُنْكِرُوْنَ ۝ ع

47 ప్రళయ దినాన మేము ఖచ్చితంగా తూచే తక్కెడలు పెడతాము. ఆపైన ఏ ఒక్కరికీ ఎంతమాత్రం అన్యాయం జరగదు. ఎవరు ఏది ఆవగింజంత చేసి ఉన్నా, దాన్ని మేము ముందుకు తీసుకువస్తాము. లెక్కలు కట్టడానికి మేమే చాలు.[48]

48 – 50 లోగడ[49] మేము మూసా, హారూన్‌లకు ఫుర్‌కాన్ (గీటురాయి), జ్యోతి, జిక్ర్[50] (హితబోధన)లను ప్రసాదించి ఉన్నాము– నిష్ఠాపరులయిన వారి మేలు కొరకు;[51] వారు చూడకుండానే తమ ప్రభువుకు భయపడేవారు, ఇంకా వారు ఆ (లెక్కల) ఘడియను గురించి బెదురుతూ ఉండేవారు.[52] ఇప్పుడు ఈ శుభప్రదమయిన 'హితోపదేశం (జిక్ర్)' మేము (మీకొరకు) అవతరింపజేశాము, మరయితే మీరు దీన్ని స్వీకరించడానికి నిరాకరిస్తున్నారా? ع 4

అంతం కానిదని, మీ భోగవిలాసాలు అనశ్వరమయినవని, మిమ్మల్ని పట్టుకునేవాడు ఎవ్వడూ లేడని?

47. వీరు తొందరపెడుతున్న శిక్షే అన్నమాట. దాన్ని గురించే వేళాకోళంగా మాట్లాడతారు, తీసుకు రావేమిటీ ఆ శిక్షను, అది మాపైన విరుచుకుపడదేమిటయ్యా? అని.

48. వివరణకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.3 : అల్ ఆరాఫ్: పాదసూచికలు 8,9. ఆ తక్కెడ ఎలాంటిదయి ఉంటుందన్నది మనం అర్థం చేసుకోవడం కష్టం. ఇంతకు అది భౌతిక పదార్థాలను తూచేది కాక మానవుని నీతిని, గుణగణాలను, ఆచరణల్ని, అతని మంచీ చెడుల్ని తూచిపెడుతుంది. సరిగ్గా తూచి చెబుతుంది – నైతికంగా ఈ వ్యక్తి ఏ స్థాయికి చెందినవాడో, సజ్జనుడయితే ఏమేరకు సజ్జనుడో, దుర్జనుడయితే ఏ స్థాయిలో దుర్జనుడో. అల్లాహ్ మానవ భాషలోని ఇతర పదాలను వదలి 'తక్కెడ' (త్రాసు) అనే పదాన్ని ప్రయోగించడానికి కారణం దాని గుణం తక్కెడను పోలి ఉంటుంది లేదా దాన్ని ఎన్నుకోవడంలో గల ఉద్దేశం, తక్కెడ పళ్ళెరాలు ఏ విధంగా రెండు పదార్థాల బరువులో గల వ్యత్యాసాన్ని సరిగ్గా లెక్కగట్టి చూపిస్తాయో అదే విధంగా ఈ న్యాయ తక్కెడ కూడా ప్రతి మానవుని జీవన కార్యకలాపాలను పరిశీలించి హెచ్చుతగ్గుల్లేకుండా అందులో సదాచారం హెచ్చుగా ఉందా లేదా దూరాచారమా అన్న విషయాన్ని తెలుపుతుంది.

49. ఇక్కడి నుండి ప్రవక్తల ప్రస్తావన ప్రారంభమవుతుంది. ఒకదాని తరువాత మరొకటి అనేకమంది ప్రవక్తల జీవన సంఘటనల సవివరమయిన లేదా క్లుప్తమయిన చిట్టాను సూచించడం జరుగుతుంది. ఈ ప్రస్తావన వచ్చిన పూర్వాపరాలను పరిశీలించి యోచిస్తే దీని ద్వారా దిగువ పేర్కొన్న విషయాలు బోధపరచడం ఉద్దేశ్యమని ద్యోతక మవుతుంది:

ఒకటి, పూర్వపు ప్రవక్తలందరు కూడా మానవులే, ఏదో వింత సృష్టికాదు. చరిత్రలో ఇది ఏదో కొత్త సంఘటన కాదు, ఒక మానవుణ్ణి దైవసందేశహరునిగా నియమించడం అన్నది నేడే తొలిసారిగా జరగలేదు.

రెండు, పూర్వపు ప్రవక్తలు ఆవిర్భవించింది కూడా, ఇప్పుడు ముహమ్మద్ (స) నిర్వహిస్తున్న కార్యనిర్వహణకే, ఇదే వారి ధ్యేయమూ, ఇవే వారి బోధనలు కూడా.

وَلَقَدْ اٰتَيْنَآ اِبْرٰهِيْمَ رُشْدَهٗ مِنْ قَبْلُ وَكُنَّا بِهٖ عٰلِمِيْنَ ﴿٥١﴾ اِذْ قَالَ لِاَبِيْهِ وَقَوْمِهٖ مَا هٰذِهِ
التَّمَاثِيْلُ الَّتِيْٓ اَنْتُمْ لَهَا عٰكِفُوْنَ ﴿٥٢﴾ قَالُوْا وَجَدْنَآ اٰبَآءَنَا لَهَا عٰبِدِيْنَ ﴿٥٣﴾ قَالَ لَقَدْ كُنْتُمْ
اَنْتُمْ وَاٰبَآؤُكُمْ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٥٤﴾ قَالُوْٓا اَجِئْتَنَا بِالْحَقِّ اَمْ اَنْتَ مِنَ اللّٰعِبِيْنَ ﴿٥٥﴾

51 - 73 అంతకన్నా ముందు మేము ఇబ్రాహీమ్‌కు అతని బుద్ధికుశలతను ప్రసాదించాము, అతన్ని గురించి మాకు బాగా తెలుసు.[53] గుర్తు చేసుకోండి ఆ సమయాన్ని,[54] అప్పుడు అతను తన తండ్రినీ తన జాతినీ సంబోధించి అడిగాడు, "ఈ విగ్రహాలేమిటీ, అవంటే మీరు మరీ మక్కువ పడుతున్నారేమిటీ?" అని. దానికి వారు సమాధానంగా పలికారు, "మేము మా పితా, పితామహులు వీటిని పూజిస్తూ ఉండగా చూశాము." అతను అన్నాడు, "మీరూ మార్గ విహీనులే మీ పితామహులు సయితం ముమ్మాటికీ మార్గవిహీనులయినవారే." వారు, "నీవు నీ నిజభావాలనే మా ముందుంచుతున్నావా లేదా పరిహాసమాడుతున్నావా?"[55] అని అడిగారు.

మూడు, దైవప్రవక్తల ఎడల అల్లాహ్ ప్రత్యేకంగా వ్యవహరించాడు. వారు కఠినాతికఠినమయిన కష్టాల నెదురుకున్నారు. సంవత్సరాల తరబడి కష్టాలకు లోనయి గడిపారు. తమ వ్యక్తిగత కష్టాలకే కాక, విరోధులు సృష్టించిన విపత్తులకూ లోనయి గడిపారు. చివరికి అల్లాహ్ సహాయం, సహకారం వారికి ప్రాప్తమయ్యాయి. ఆయన తన కటాక్షంతో కారుణ్యంతో వారిని సత్కరించాడు. వారి ప్రార్థనలను ఆలకించాడు, వారి కష్టాలను కడతేర్చాడు, వారి విరోధుల్ని పరాజితులు చేశాడు, వారికి మహిమోపేతంగా తోడ్పడ్డాడు.

నాలుగు, వారు అల్లాహ్‌కు ప్రేమపాత్రులయినప్పటికీ, ఆయన సన్నిధిలో గుర్తింపు పొందిన వారయినప్పటికీ, ఆయన పక్షాన ఎన్నెన్నో ఆశ్చర్యకరమయిన శక్తులు పొందినప్పటికీ వారసలు దాసులే, మానవులే. దైవత్వం వారిలో ఎవ్వరికీ ప్రాప్తం కాలేదు. అభిప్రాయంలో, నిర్ణయంలో వారిచేత తప్పులు కూడా దొర్లేవి. అనారోగ్యమూ వారికి సోకేది; పరీక్షలకూ వారు గురయ్యేవారు. కడకు వారిచేత తప్పిదాలూ జరిగేవి. అల్లాహ్ వారి తప్పులకు వారిని పట్టుకునేవాడు కూడా.

50. ఈ మూడు పదాలూ తౌరాత్ ప్రశంసలో ప్రయోగించబడ్డాయి. అంటే, అది సత్యాసత్యాల వ్యత్యాసాన్ని చూపే గీటురాయి, మానవునికి రుజుమార్గం చూపే వెలుగు, ఆదమ్ సంతానానికి అది మరచిపోయిన పాఠం గుర్తు చేసే హితబోధన అని భావము.

51. అంటే, అది పంపబడటమయితే మానవులందరి కోసమే, కాని క్రియాత్మకంగా దాని ద్వారా ప్రయోజనం పొందగలవారు కేవలం ఈ లక్షణాలు గలవారే.

52. ఇప్పుడే పైన ప్రస్తావించబడినదన్నమాట, అంటే ప్రళయం.

53. 'బుద్ధి కుశలత' అన్నది మేము మూలంలోని 'రుష్ద్' అనే పదానికి అనువాదంగా వ్రాశాము. దాని అర్థం 'సరయిన దానిలోనూ తప్పయిన దానిలోనూ విచక్షణ చూపి సరయిన మాటను లేదా విధానాన్ని అనుసరించడం, తప్పుడు మాటను లేదా విధానానికి దూరంగా మెలగడం' అన్నది. ఈ భావం రీత్యా 'రుష్ద్' అన్న దానికి 'సన్మార్గ గమనం' అని కూడా అనువదించవచ్చు. కాని రుష్ద్ అన్నది కేవలం సన్మార్గ గమనాన్ని మాత్రమే వ్యక్తం చేయదు. అది వ్యక్తం చేసే సన్మార్గ గమనం సరయిన చింతనకు, సద్బుద్ధి ప్రయోగానికి ఫలితంగా కలిగే సన్మార్గ గమనం. అందువల్ల మేము 'బుద్ధి కుశలత' అనే పదం 'రుష్ద్' అనే పదానికి చేరువగా ఉందని తలిచాము.

قَالَ بَلْ رَّبُّكُمْ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ الَّذِيْ فَطَرَهُنَّ ۖ وَاَنَا عَلٰى ذٰلِكُمْ
مِّنَ الشّٰهِدِيْنَ ﴿٥٦﴾ وَتَاللّٰهِ لَاَكِيْدَنَّ اَصْنَامَكُمْ بَعْدَ اَنْ تُوَلُّوْا مُدْبِرِيْنَ ﴿٥٧﴾

అతను సమాధానంగా అన్నాడు, "కాదు, భూమీ ఆకాశాల ప్రభువు, వాటిని సృష్టించినవాడు వాస్తవానికి ఆయనే మీ ప్రభువు కూడా. దీనికి నేనే మీ ముందు సాక్ష్యం పలుకుతున్నాను. దైవం తోడు, నేను మీరు లేనప్పుడు మీ విగ్రహాల సంగతి ఏదో తప్పకుండా చూసుకుంటాను."[56]

"ఇబ్రాహీమ్‌కు అతని బుద్ధికుశలతను ప్రసాదించాము" అంటే అతనికి గల బుద్ధి కుశలత మేము ప్రసాదించినదే అన్నమాట.

"అతన్ని గురించి మాకు బాగా తెలుసు" అంటే మా ఈ అనుగ్రహం ఏదో గుడ్డివాని పంపకం వంటిది కాదు. అతను ఎలాంటి మనిషో మాకు తెలుసు, అందువల్లనే అతనికి అనుగ్రహించాము, ... "అల్లాహ్‌కు బాగా తెలుసు తన సందేశం ఎవరికి అప్పజెప్పాలో" (అల్ అన్‌ఆమ్ :124). ఇందులో ఒక సున్నితమయిన సూచన ఉంది. కురైష్ నాయకులు ప్రవక్త మహనీయుల(స) పట్ల చేసే ఒక ఆక్షేపణకు బదులుంది. ఈ వ్యక్తికి యే కొమ్ములు మొలిచాయని మనలనందరినీ వదలి అల్లాహ్ ఇతన్ని దైవదౌత్య పదవిపై నియోగించాడు అని వారనేవారు. దీనికి, దివ్యఖుర్‌ఆన్‌లో వేర్వేరు చోట్ల విభిన్న రీతుల్లో బదులు ఇవ్వడం జరిగింది. ఇక్కడ కేవలం సున్నితంగా ఇలా సూచన చేసి వదలివేయడం జరిగింది – ఇదే ప్రశ్న ఇబ్రాహీమ్ (అ) విషయంలోనూ తలెత్తవచ్చు. మొత్తం ఇరాక్ దేశంలో ఒక్క ఇబ్రాహీమ్‌కే ఎందుకు ఈ వరప్రసాదాన్ని అనుగ్రహించాలి అని ఎవరయినా అడగ వచ్చు. కాని మాకు తెలుసు, ఇబ్రాహీమ్‌లోని యోగ్యత ఏమిటో, అందువల్ల జాతి మొత్తంలో ఆయన్నే ఈ వరప్రసాదానికి ఎన్నుకోవడం జరిగింది.

మహనీయ ఇబ్రాహీమ్ (అ) సచ్చరిత్రలోని విభిన్న కోణాలు ఇంతకు క్రితం బకర: 124–141, 258, 260; అల్ అన్‌ఆమ్:74–81; అత్ తౌబా:114; హూద్: 69–76; ఇబ్రాహీమ్:35–41; అల్ హిజ్ర్: 15–60; అన్ నహ్ల్: 120–123లో వచ్చాయి. వాటిని ఒకసారి మననం చేసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

54. ముమ్ముందు ప్రస్తావించబోతున్న సంఘటనను చదివే ముందు ఒక విషయాన్ని పునశ్చరణ చేసుకోవాలి. కురైష్ ప్రజలు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) సంతానం. కాబా ఆయనే కట్టారు, అరేబియా అంతటా కాబా కేంద్ర స్థానం ఆయనతో సంబంధం కారణంగానే ప్రసిద్ధి చెందింది. కురైష్ గొప్పతనం కూడా వారు ఇబ్రాహీమ్ (అ) సంతానం కావడం వల్లనే, ఇబ్రాహీమ్ నిర్మించిన కాబాకు పీఠాధి పతులు అవడం వల్లనే నిలబడి ఉంది. నేడు ఈ కాలంలో, అరేబియాకు బహుదూరమయిన వాతావరణంలో హజ్రత్ ఇబ్రాహీమ్ గాథ కేవలం ఒక గుణపాఠం గరిపే చారిత్రక సంఘటనగా కానవస్తుంది. కాని దీన్ని తొల్దొలిగా ప్రస్తావించిన కాలంలో, ఆ వాతావరణం పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే, కురైష్ ఆనాడు పాటిస్తూ ఉన్న మతంపైన, వారు సాగిస్తూ ఉన్న మతాధిక్యతా వ్యవహార సరళిపైన ఇది దెబ్బతీసిందని అనిపిస్తుంది, అది సరిగ్గా దాని మూలాలకు పోయి తగులుతుంది.

55. ఈ వాక్యానికి శాబ్దిక అనువాదం, "నీవు సత్యమే మా ముందు పెడుతున్నావా, లేదా ఆటలాడుతున్నావా?" అన్నది. కాని అసలు భావం మేము పైన అనువాదంలో సూచించినదే. వారికి తమ మతం సత్యమయినదని ప్రగాఢ విశ్వాసముండేది. ఇలాంటి మాటలు ఎవరయినా గంభీరంగా చెప్పగలడని వారు ఊహించడానికీ సిద్ధంగా లేరు. అందువల్ల వారు, నీవు కేవలం ఏదో హాస్యానికి, తమాషాగా ఇలా అంటున్నావా లేదా నిజంగానే ఇవి నీ అభిప్రాయాలా? అని ఆశ్చర్యంగా అడిగారు.

56. అంటే, మీరు హేతుబద్ధమయిన నిదర్శనాల ద్వారా మాటను అర్థం చేసుకోలేకపోతే నేను మీకు ఆచరణాత్మ

فَجَعَلَهُمْ جُذٰذًا اِلَّا كَبِيْرًا لَّهُمْ لَعَلَّهُمْ اِلَيْهِ يَرْجِعُوْنَ ﴿٥٨﴾ قَالُوْا مَنْ
فَعَلَ هٰذَا بِاٰلِهَتِنَآ اِنَّهٗ لَمِنَ الظّٰلِمِيْنَ ﴿٥٩﴾ قَالُوْا سَمِعْنَا فَتًى يَّذْكُرُهُمْ
يُقَالُ لَهٗٓ اِبْرٰهِيْمُ ﴿٦٠﴾ قَالُوْا فَاْتُوْا بِهٖ عَلٰٓى اَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ يَشْهَدُوْنَ ﴿٦١﴾

తదనుగుణంగా అతను వాటిని ముక్కలు ముక్కలు చేసివేశాడు;[57] కేవలం వాటిలో పెద్దదాన్ని వదలి వేశాడు, ఆ విధంగా వారు ఆ వైపునకు మరలాలని.[58] (వారు వచ్చి విగ్రహాలకు పట్టిన ఈ దుర్గతి చూసి) అన్నారు, "మా వేలుపులకు ఈ గతి పట్టించిందెవరు? వాడెవడో మహాదుర్మార్గుడే అయిఉంటాడు." (కొందరు ఇలా) అన్నారు, "మేము ఒక యువకుణ్ణి వీటిని గురించి ప్రస్తావిస్తూ ఉండగా విన్నాము, అతని పేరు ఇబ్రాహీమ్." వారిలా చెప్పారు, "అయితే అతన్ని పట్టుకురండి, అందరి సమక్షంలోకి, అలా అందరూ చూసుకుంటారు (అతనికి ఎలా బుద్ధి చెప్పడం జరుగుతుందో).[59]

కంగా చూపెడతాను – ఇవి శక్తి హీనమయినవనీ, వీటికి ఏ విధమయిన అధికారాలూ లేవనీ, వీటిని దైవాలుగా ఎంచడం తప్పనీను. పోతే, ఆచరణాత్మక ప్రయోగం ద్వారా, పరిశీలన ద్వారా ఆయన తన మాటను ఎలా నిరూపిస్తారన్న మాటకు వస్తే, దాని వివరాలు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ఆ సమయంలో వారికి తెలుపలేదు.

57. అంటే, పూజారి, మఠాధిపతి లేనప్పుడు సమయం చూసుకుని హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) వాళ్ళ ప్రధాన దేవాలయంలోకి ప్రవేశించారు, విగ్రహాలన్నింటినీ విరగ్గొట్టారు.

58. "ఆ వైపునకు" అంటే సంకేతం పెద్ద విగ్రహం వైపునకు అని కూడా కావచ్చు, స్వయంగా హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) వైపునకు అని కూడా కావచ్చు. మొదటి మాట అయి నట్లయితే వారి విశ్వాసాలపైన హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) తరఫున ఇదొక వ్యంగ్యం అని అర్థం. అంటే వీరి దృష్టిలో ఇవి నిజంగానే దైవాలయితే వీరికి తమ పెద్ద దైవం గురించి అనుమానం కలగాలి, 'పెద్దయ్యకు బహుశా చిన్నయ్యల మీద ఏదో విషయంలో కోపం కలిగిందేమో, అందరినీ చట్నీ చేసి వేశారు' అని అనుకుంటారు. లేదా పెద్దాయన్ని అడుగుతారు, "స్వామి, మీరుండగా ఇదంతా ఎలా జరిగింది? ఇదంతా ఎవరు చేశారు? మీరతన్ని ఆపలేదెందుకు?" అని. అలాకాక రెండవ భావం ఉద్దేశించినట్లయితే, హజ్రత్ ఇబ్రాహీమ్ ఈ చర్య తీసుకుని ఇలా అనుకుని ఉంటారు, తమ విగ్రహాల ఈ దుస్థితి చూసి బహుశా వాళ్ళ మనసు నా వైపునే మరలుతుంది, నన్నే అడుగుతారు. అప్పుడు వారికి అంతా స్పష్టంగా చెప్పివేసే అవకాశం దొరుకుతుంది.

59. ఇది హజ్రత్ ఇబ్రాహీమ్ కోరుకున్న వరమే. ఆయన అనుకున్నదీ ఇదే – ఈ విషయం కేవలం పూజారులు, పురోహితుల వరకే పరిమితం కాకూడదు, సామాన్య ప్రజలు కూడా అక్కడుండాలి, అందరూ తమ విగ్రహాలు, తమ ఆపద్బాంధవులుగా అలరారేవి ఎలా శక్తిహీనమయి నవో, స్వయంగా ఈ పురోహితులు వాటిని గురించి ఏమని అనుకునేవారో అందరూ చూసుకోగలగాలి. ఈ విధంగా ఈ పూజారులు కూడా ఫిర్‌ఔన్ చేసిన మూర్ఖత్వమే చూపారు. అతడూ మంత్రగాళ్ళతో హజ్రత్ మూసా (అ) పోటీ ప్రదర్శన చూడటానికి దేశంలోని జనాన్నంతా ప్రోగు చేశాడు, వీరు కూడా హజ్రత్ ఇబ్రాహీమ్ కేసును వినడానికి జనాన్ని కూడబెట్టారు. అక్కడ హజ్రత్ మూసా(అ)కు తాము చూపుతున్నది మంత్రజాలం కాదు దైవ మహత్త్వం అని రుజువు చేసే అవకాశం దొరికింది. ఇక్కడ ఇబ్రాహీమ్ (అ)కు ఆయన శత్రువులే స్వయంగా తామే అవకాశాల్ని సమకూర్చారు, సామాన్య ప్రజల సమక్షంలో వారి మోసం వంచనల మాయ ఛేదించే అవకాశం ఆయనకు దొరికింది.

قَالُوْٓا ءَاَنْتَ فَعَلْتَ هٰذَا بِاٰلِهَتِنَا يٰٓاِبْرٰهِيْمُ ۝ قَالَ بَلْ فَعَلَهٗ ۖ كَبِيْرُهُمْ هٰذَا
فَسْـَٔلُوْهُمْ اِنْ كَانُوْا يَنْطِقُوْنَ ۝ فَرَجَعُوْٓا اِلٰٓى اَنْفُسِهِمْ فَقَالُوْٓا اِنَّكُمْ اَنْتُمُ الظّٰلِمُوْنَ ۝

(ఇబ్రాహీమ్ వచ్చిన తరువాత) వారు అడిగారు, "ఏమిటీ ఇబ్రాహీమ్, నీవేనా మా దేవుళ్ళకు ఇలా చేసి పెట్టింది?" అతను సమాధానం ఇచ్చాడు, "అదికాదు, ఇదంతా వారి ఈ పెద్ద నాయకుడే చేశాడు, వీటినే అడగకపోయారా, ఇవి మాటలాడేవే అయితే."[60] ఇది విని వారు తమ అంతరాత్మలకు మరలినారు (తమ హృదయాల్లో) అనుకోసాగారు, "నిజమే, మీరే స్వయంగా దౌర్జన్యపరులు."

60. చివరి మాట స్వయంగానే తెలుపుతోంది – మొదటి వాక్యంలో హజ్రత్ ఇబ్రాహీమ్, విగ్రహాలను విరగ్గొట్టిన చర్యను పెద్ద విగ్రహంతో జోడించడంలో గల ఉద్దేశం అబద్ధం చెప్పడం కాదు. తన ప్రత్యర్థుల సమక్షంలో వాదన నిలపడం కోసమే ఆయన అలా అన్నారు. ఈ మాట ఆయన చెప్పడానికి కారణం, ఈ ఆరాధ్యులు పూర్తిగా అశక్తులన్న విషయాన్నీ, అవి ఎటువంటి క్రియనయినా చేయగలవని ఆశించడం వ్యర్థం అన్న విషయాన్నీ వారు స్వయంగా ఒప్పుకోవాలన్నది. ఇదే ఆయన ఉద్దేశం. ఇలాంటి సందర్భాల్లో ఒక వ్యక్తి ఏదయినా వాస్తవ విరుద్ధ విషయాన్ని తన వాదనకు ఆధారంగా, నిదర్శనంగా చెప్పినట్లయితే దాన్ని అబద్ధం అని చెప్పలేము. ఎందుకంటే అతను స్వయంగానూ దాన్ని అబద్ధం చెప్పాలన్న ఉద్దేశంతో చెప్పడు, ఎదుటివారు కూడా దాన్ని అబద్ధమని అనుకోరు. చెప్పేవాడు దాన్ని వాదన కోసం చెబుతాడు, వినేవారు కూడా దాన్ని అదే అర్థంలో వింటారు.

దురదృష్టవశాత్తు ఒక హదీసు ఉల్లేఖనంలో ఒక విషయం వచ్చింది. అందులో హజ్రత్ ఇబ్రాహీమ్ తన జీవితంలో మూడుసార్లు అబద్ధం పలికారని ఉంది. వాటిలో ఒక 'అబద్ధం' అయితే ఇదే. రెండవ 'అబద్ధం' సాఫ్ఫాత్ సూరాలోని హజ్రత్ ఇబ్రాహీమ్ చెప్పిన మాట اِنِّيْ سَقِيْمٌ 'నేను అనారోగ్యంగా ఉన్నాను' అన్నది. మూడవ అబద్ధం, ఆయన తన భార్యను సోదరి అని చెప్పడం. దీని ప్రస్తావన ఖుర్ఆన్‌లో లేదు, బైబిల్‌లో, ఆది కాండంలో ఉంది. ఒక వర్గం ఉల్లేఖనాల నిబద్ధతలో నిండా మునిగి అతిశయానికి పోతుంది. దానికి బుఖారి, ముస్లిమ్‌లలోని కొందరు ఉల్లేఖనకర్తల సత్యత ఎంతో ప్రియమయినది; దానివల్ల ఒక ప్రవక్తపై అబద్ధపు నింద మోపబడినా అది పట్టించుకోదు. మరో వర్గం ఈ ఉల్లేఖనాన్ని ఆధారంగా తీసుకుని మొత్తం హదీసు భాండాగారంపైనే దాడి చేస్తుంది; హదీసులన్నింటినీ పారవేయాలని అంటుంది, ఎందుకంటే వీటిలో ఇలాంటి తలాతోకా లేని ఉల్లేఖనాలూ ఉన్నాయి అని వాదిస్తుంది. వాస్తవం ఏమిటంటే, ఒకటి లేదా కొన్ని హదీసులు లోపభూయిష్టమయినవి చోటుచేసుకోవటం వల్ల ఉల్లేఖనాలన్నీ తప్పనిసరిగా విశ్వసనీయం కావన్నది సరయిన భావం కాదు. అలాగే, ఒక ఉల్లేఖనం ఎంతగా అభ్యంతరకరమయినదయినప్పటికీ అది హదీసు విద్య రీత్యా ఎంతో దృఢమయిన ప్రామాణికమయినందువల్ల దాన్ని తప్పనిసరిగా కళ్ళు మూసుకుని సరయినదేనని ఒప్పుకోవాలన్నదీ సరయిన దృక్పథం కాదు. ప్రమాణం బలమయినది, విశ్వసనీయమయినదయినప్పటికీ ఎన్నో కారణాల వల్ల దాని అసలు వచనం తప్పుగా ఉటంకించబడటం సాధ్యమే. అందులోని విషయాలు లోపభూయిష్టమయి ఉంటాయి, వాటివల్ల ఈ మాటలు దైవప్రవక్త (స) సెలవిచ్చినవి కావని అతి స్పష్టంగా తేలిపోతూ ఉంటుంది. అందువల్ల ప్రామాణికతతోపాటు మూలవచనాన్ని కూడా చూడటం అవసరం. వచనంలో ఏదయినా ఆక్షేపణీయమయిన విషయముంటే అనవసరంగా దాని ప్రామాణికత పట్ల పట్టుపట్టడం సరయిన విధానం కాదు.

హజ్రత్ ఇబ్రాహీమ్ చెప్పిన మూడు 'అబద్ధాల'ను ప్రస్తావించిన హదీసు అభ్యంతరకరమయినది. కేవలం,

ثُمَّ نُكِسُوا عَلَىٰ رُءُوسِهِمْ ۚ لَقَدْ عَلِمْتَ مَا هَٰؤُلَاءِ يَنطِقُونَ ﴿٦٥﴾ قَالَ أَفَتَعْبُدُونَ مِن
دُونِ اللَّهِ مَا لَا يَنفَعُكُمْ شَيْئًا وَلَا يَضُرُّكُمْ ﴿٦٦﴾ أُفٍّ لَّكُمْ وَلِمَا تَعْبُدُونَ مِن دُونِ
اللَّهِ ۖ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٧﴾ قَالُوا حَرِّقُوهُ وَانصُرُوا آلِهَتَكُمْ إِن كُنتُمْ فَاعِلِينَ ﴿٦٨﴾

కాని తరువాత వారి మతి మరలింది,[61] అన్నారు కదా, "నీకు తెలుసు కదా, ఇవి మాటలాడవని." ఇబ్రాహీమ్ చెప్పాడు, "మరలాంటప్పుడు అల్లాహ్‌ను కాదని, మీకు లాభమూ ఒనగూర్చే శక్తి లేని, నష్టమూ కలిగించలేనివాటిని మీరు పూజిస్తున్నారా? ఛీ ఛీ, మీరున్నూ, అల్లాహ్‌ను కాదని మీరు పూజించే మీ వేల్పులునూ! మీకు అసలు బుద్ధి అంటూ ఏమీ లేదా?" వారు ప్రకటించారు, "కాల్చి పారవేయండి ఇతన్ని, మరి బాసటగా నిలవండి మన దేవుళ్ళకు, మీరేమన్నా చెయ్యాలని అనుకుంటే."

అది ఒక ప్రవక్తను అసత్యవాదిగా నిలబెడుతున్నందువల్లనే అభ్యంతరకరమయినది కాదు, అందులో ప్రస్తావించిన మూడు సంఘటనలూ, మూటికి మూడూ, అంగీకార యోగ్యమయినవి కావు. వాటిలో ఒక "అబద్ధం" ఏ పాటిదో ఇప్పుడే మీరు గమనించారు. ఒక సాధారణ బుద్ధివివేకాలున్న మనిషి కూడా ఈ పూర్వోత్తరాల మధ్య హజ్రత్ ఇబ్రాహీమ్ చెప్పిన ఆ మాటను "అబద్ధం" అని ఆపాదించలేడు. అలాంటప్పుడు మేము ప్రవక్త మహనీయులు(స) దైవం మన్నించుగాక, ఆ మాత్రం సందర్భాన్నీ మాటనూ అర్థం చేసుకోలేదని ఆశించగలమా? పోతే إِنِّي سَقِيمٌ (నేను అనారోగ్యంగా ఉన్నాను) అన్న సంఘటన. అది అబద్ధమని రుజువు కావడం అసంభవం. మహనీయ ఇబ్రాహీమ్ (అ) వాస్తవంగానే ఆ సమయంలో పూర్తిగా ఆరోగ్యవంతులయి ఉన్నారని, ఆయన ఏ విధమయిన అనారోగ్యానికీ గురి కాలేదని రుజువు కానంతవరకు అది అబద్ధం కాదు. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ఆరోగ్యంగా ఉన్నారన్న మాట ఖుర్ఆన్‌లోనయితే ఎక్కడా రాలేదు. ప్రస్తావనలోని ఉల్లేఖనంలో తప్ప మరే ప్రామాణికమయిన ఉల్లేఖనంలోనూ దాని ప్రస్తావన లేదు. ఇక మిగిలింది భార్యను సోదరిగా ప్రకటించిన సంఘటన; స్వయంగా ఆ సంఘటన ఎంత అర్థవిహీనంగా ఉందంటే ఎవరయినా సరే దాన్ని విన్నంతనే చెప్పివేస్తాడు, ఇలా జరిగి ఉండటమే సంభవం కాదని. ఇది హజ్రత్ ఇబ్రాహీమ్ తన భార్య హజ్రత్ సారాతోపాటు ఈజిప్ట్ వెళ్ళినప్పటి గాథ అని అంటారు. బైబిల్ ప్రకారం అప్పుడు హజ్రత్ ఇబ్రాహీమ్ వయసు 75 సంవత్సరాలు, హజ్రత్ సారా వయసు 65 సంవత్సరాలకన్నా అధికమే. ఈ వయసులో హజ్రత్ ఇబ్రాహీమ్‌కు భయం కలుగుతుంది, ఈజిప్ట్ రాజు ఈ అందమయిన మహిళను పొందడానికి తనను చంపి వేస్తాడని! అందువల్ల ఆయన తన భార్యకు చెబుతారు, ఈజిప్ట్ వాళ్ళు నిన్ను పట్టుకుని రాజు దగ్గరికి తీసుకు వెళ్ళినప్పుడు నీవూ నన్ను నీ సోదరునిగా తెలుపు; నేనూ నిన్ను నా సోదరిగానే ప్రకటిస్తాను, తద్వారా నా ప్రాణాలయినా దక్కుతాయి అని (ఆది కాండం: 12). ప్రస్తావనలోని హదీసు ఉల్లేఖనంలోని మూడవ 'అబద్ధాని'కి ఆధారం, స్పష్టంగా అర్థవిహీనమయిన ఈ అసహ్యమయిన ఇస్రాయీలీ ఉల్లేఖనం. ఒక హదీసులోని వచనం ఇలాంటి విషయాలతో నిండి ఉన్నప్పుడు, ఆ హదీసు ప్రామాణికత దెబ్బతినకపోయినంత మాత్రాన, దాన్ని మనం మహనీయ ముహమ్మద్ (స)కు ఆపాదించడానికి పట్టుపట్టడం, ఏదయినా బుద్ధికందే, సమంజసమయిన విషయమేనా? ఇటువంటి అతివాదాలు వ్యవహారాన్ని మరీ చెడగొట్టి మరో అతివాద స్థితికి తీసుకువెడతాయి; దాన్నే హదీసు తిరస్కారులు స్వేచ్ఛగా ప్రదర్శిస్తున్నారు. (మరిన్ని వివరాలకు చూడండి, మౌలానా మౌదూదీ గారి పుస్తకం 'రసాయిల్-వ-మసాయిల్' (ఉర్దూ) రెండవ సంపుటం, పు. 35-39)

61. మూలంలో نُكِسُوا عَلَىٰ رُءُوسِهِمْ (తమ తలల

قُلْنَا يٰنَارُ كُوْنِيْ بَرْدًا وَّسَلٰمًا عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿٦٩﴾ وَاَرَادُوْا بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ
الْاَخْسَرِيْنَ ﴿٧٠﴾ وَنَجَّيْنٰهُ وَلُوْطًا اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا لِلْعٰلَمِيْنَ ﴿٧١﴾

మేము ఆదేశించాము, "మంటలూ, చల్లారిపోండి, ఇబ్రాహీమ్‌కు ప్రశాంత ఆశ్రయ మిచ్చేవిగా మారి పోండి."[62] వారు ఇబ్రాహీమ్ పట్ల కీడు చేయాలని తలపోశారు; కాని మేము వారిని ఘోరంగా విఫలం చేశాము. మేము అతన్నీ లూత్‌నీ[63] కాపాడి ఆ భూభాగం వైపునకు తీసుకువెళ్ళాము, అందులో మేము ప్రపంచ వాసులకు శుభాలను పొందుపరిచాము.[64]

మీదుగా బోర్లా పడిపోయారు) అని ఉంది. దీనికి కొందరు, వారు సిగ్గుచేత తలలు వంచారు అన్న భావం గ్రహించారు. కాని సందర్భాన్నిబట్టి, శైలిననుసరించి ఈ అర్థాన్ని గ్రహించడానికి మనసు ఒప్పుకోదు. వచన క్రమాన్ని, వచన శైలిని దృష్టిలో ఉంచుకుని గమనిస్తే స్పష్టంగా అర్థమయ్యే సరయిన భావం ఏమిటంటే, మహనీయ ఇబ్రాహీమ్ (అ) సమాధానం వినగానే మొదట వారు లోలోనే ఆలోచించుకుని ఉంటారు, నిజానికి అత్యాచారం చేస్తున్నది మీరే, ఎటువంటి శక్తిహీనమయిన, అధికార రహిత మయిన వాటిని దైవాలుగా చేసుకున్నారు, కనీసం తమకు వచ్చిపడిన విపత్తు ఏమిటో నోటితో కూడా చెప్పుకోజాలవు. తమను కొట్టిపడేసినదెవరో కూడా చెప్పుకోలేవు. ఇవి తమను తాము కూడా రక్షించుకోలేదే మనల్ని ఎలా కాపాడ తాయి? అని. అయితే ఆ వెంటనే వారిలో మంకుపట్టు, మూఢత్వం వచ్చి తిష్ఠవేసి ఉంటుంది. మూఢతనం ప్రత్యే కత అదే, అది ప్రవేశించగానే బుద్ధి బోర్లాపడిపోతుంది, మనస్సు సరిగ్గా ఆలోచిస్తూనే వెంటనే తిరగబడుతుంది, వ్యతిరేకంగా ఆలోచిస్తుంది.

62. పదాలు స్పష్టంగా చెబుతున్నాయి, పూర్వాపరాలు కూడా అదే భావాన్ని సమర్థిస్తున్నాయి. వారు నిజంగానే తమ ఈ నిర్ణయాన్ని అమలు జరిపారు. అగ్నిగుండం తయారు చేసి వారు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ)ని అందులో త్రోసి వేసినప్పుడు – అప్పుడు అల్లాహ్ అగ్నిని ఆదేశిం చాడు– అది ఇబ్రాహీమ్ కొరకు చల్లబడిపోవాలని, హానికరం కారాదని. ఇది కూడా అతి స్పష్టంగా, ఖుర్ఆన్‌లో ప్రస్తావించిన మహిమల్లో ఒకటి. కొందరు ఈ మహిమలకు ప్రకృతిలో కారణాలు వెదుకుతారు. వారి దృష్టిలో దేవుడు సయితం విశ్వవ్యవస్థలోని సాధారణ విధానాన్ని (Routine) కాదని అసాధారణంగా ఏమయినా చేయడమన్నది అసాధ్యం. అలాంటి వారు అసలు దైవాన్ని నమ్మవలసిన బాధేమిటీ? ఇలా కారణాలు వెదికే వారి దృష్టిలో ఒక లక్ష మంది అదేమిటంటే ఆధునిక యుగంలోని హేతువాదులు ఇలాంటి మహిమల్ని నమ్మడానికి సిద్ధంగా లేరు. వారిని నమ్మింపజేయటానికి ఇలాంటి కారణాలు వెదుకుతున్నారు. మేము వారిని ఒక్క మాట అడగదలిచాము, అయ్యా, భక్త పుంగవులారా, వారిచేత ఏ విధంగానయినాసరే ఇవన్నీ ఒప్పించి తీరాలని మీ మీద ఎవరు బాధ్యత మోపారయ్యా? ఎవరయినా ఖుర్ఆన్‌ని, అది ఉన్నది ఉన్నట్టుగా నమ్మడానికి సిద్ధంగా లేకపోతే అతని మానాన అతన్ని వదలివేయండి. ఖుర్ఆన్ పదాలు, అడుగడుగునా ఇటువంటి దిగుడు తనాన్ని ప్రతిఘటిస్తూ ఉన్నప్పుడు అలాంటి వ్యక్తిని ఒప్పించడానికి ఖుర్ఆన్‌ని అతని ఆలోచనల ప్రకారం మలిచే ప్రయత్నం చేయడం, ఏ విధమయిన ధర్మప్రచారం అనబడుతుంది? బుద్ధిగలవాడు ఎవడయినా దీన్ని సక్రమమని భావించగలడా? (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.6, అన్కబూత్: పాద సూచిక39)

63. బైబిల్ ప్రకారం, మహనీయ ఇబ్రాహీమ్ (అ)కు ఇద్దరు సోదరులు, నహ్వార్, హారాన్. హజ్రత్ లూత్ హారాన్ కుమారుడు (ఆది: 11:26). అన్కబూత్ సూరాలోని హజ్రత్ ఇబ్రాహీమ్ ప్రస్తావనను బట్టి ఆయన జాతిలో కేవలం మహనీయ లూత్ (అ) ఒక్కరే ఆయన్ని విశ్వసించారు (చూడండి, 26వ ఆయత్).

وَوَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ ؕ وَيَعْقُوْبَ نَافِلَةً ؕ وَكُلًّا جَعَلْنَا صٰلِحِيْنَ ﴿٧٢﴾
وَجَعَلْنٰهُمْ اَئِمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا وَاَوْحَيْنَآ اِلَيْهِمْ فِعْلَ
الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَاِيْتَآءَ الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ﴿٧٣﴾

మేము అతనికి ఇస్హాక్‌ని ప్రసాదించాము, ఆపైన యాకూబ్‌ను కూడా అదనంగా ఇచ్చాము,[65] ప్రతి ఒక్కరినీ సచ్ఛీలునిగా చేశాము. మా ఆదేశం ప్రకారం మార్గం చూపే వారిని మేము ఇమామ్ (నాయకులు)గా చేశాము. మేము వహీ ద్వారా వారిని సత్క్రియలకు, నమాజ్ సంస్థాపనకు, జకాత్ చెల్లింపునకు నిర్దేశించాము, వారు మా ఆరాధనా తత్పరులయినవారు.[66]

64. అంటే, సిరియా, పాలస్తీనా భూభాగం. దాని శుభాలు భౌతికమయినవీ ఆధ్యాత్మికమయినవి కూడా. భౌతికంగా అది ప్రపంచంలోకెల్లా అత్యంత సారవంతమయిన నేలల్లో ఒకటి, ఆధ్యాత్మికంగా అది రెండు వేల సంవత్సరాల వరకు దైవప్రవక్తల ఆవాసమయి అలరారింది. ప్రపంచంలోని మరే ప్రాంతంలోనూ ఇంత విరివిగా దైవప్రవక్తలు ప్రభవించినట్లు దాఖలాలు లేవు.

65. అంటే, కొడుకు తరువాత మనుమడు కూడా దైవదౌత్య మహాభాగ్యాన్ని పొందినటువంటి వాడే పుట్టాడు.

66. హజ్రత్ ఇబ్రాహీమ్ జీవితానికి సంబంధించిన ఈ సంఘటన ప్రస్తావన బైబిల్‌లో లేదు. నిజానికి ఆయన జీవితానికి సంబంధించిన ఇరాక్ కాలంలోని ఏ సంఘటనా ఆ గ్రంథంలో చోటు చేసుకోలేకపోయింది. నమ్రూద్‌ని ఆయన ఎదుర్కోవడం, తండ్రితోనూ, జాతితోనూ ఆయన జరిపిన సంఘర్షణ, విగ్రహారాధనకు వ్యతిరేకంగా ఆయన సలిపిన కృషి, అగ్నిలో పడవేసిన గాథ, చివరికి దేశం వదలవలసిరావడం – వీటిలో ఏదీ బైబిల్‌లోని 'ఆది కాండం' రచయిత దృష్టిలో ఎటువంటి పరిశీలనా యోగ్యం కాకపోయింది. అతడు కేవలం ఆయన వలసపోవడాన్ని పేర్కొంటాడు. అదీ ఒక కుటుంబం బ్రతుకు తెరువును వెదుక్కుంటూ ఒక దేశం వదలి మరో దేశం వెళ్ళి నివాసమేర్పరచుకున్నట్లే. ఖుర్ఆన్, బైబిల్‌లలో ఇంతకన్నా ఆసక్తికరమయిన వ్యత్యాసం ఏమిటంటే, ఖుర్ఆన్ ప్రకారం, మహనీయ ఇబ్రాహీమ్ (అ) తండ్రి బహుదైవారాధకుడు. అతడు ఆయన పట్ల అత్యాచారం చేయడంలో, దౌర్జన్యం జరపడంలో ముమ్ముందు ఉండేవాడు. బైబిల్ ప్రకారమేమో, ఆయన తండ్రి స్వయంగా తన కుమారులు, మనుమలు, కోడళ్ళను తీసుకుని హారాన్‌కు వెళ్ళి అక్కడే నివాసమేర్పరచుకున్నాడు (11:27-32). ఆ తరువాత అకస్మాత్తుగా దైవం హజ్రత్ ఇబ్రాహీమ్‌ని, హారాన్ వదలి కన్ఆన్ వెళ్ళి నివసించ వలసిందని పురమాయిస్తాడు, "నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి, నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదింపబడును" (12:1-3). అకస్మాత్తుగా హజ్రత్ ఇబ్రాహీమ్ పట్ల ఈ కటాక్షం దేనికో ఏమీ బోధపడదు.

ఇంతకూ తల్ముాద్‌లో ఇబ్రాహీమ్ (అ) చరిత్రకు సంబంధించిన ఇరాక్ కాలపు అనేక వివరాలు కానవస్తాయి. ఖుర్ఆన్‌లో విభిన్న చోట్ల ప్రస్తావించబడిన అంశాలు అందులో ఉన్నాయి. కాని రెంటినీ పోల్చి చూసినట్లయితే ఈ గాథలోని ముఖ్యమయిన అంశాలలో స్పష్టమయిన వ్యత్యాసం కానవస్తుంది. అంతేకాదు, తల్ముాద్‌లోని వివరాలు అనేకచోట్ల అసంబద్ధమయిన, ఊహాతీతమయిన విషయాలతో నిండి ఉన్నట్లు ఎవరయినా ఇట్టే పసిగట్ట గలరు. దీనికి భిన్నంగా ఖుర్ఆన్ అతి ప్రస్ఫుటంగా,

పరిశుద్ధంగా మహనీయ ఇబ్రాహీమ్ (అ) జీవితంలోని ముఖ్యమయిన ఘటనల్ని అందజేస్తుంది. వాటిలో ఎలాంటి అసహ్యమయిన విషయమూ చోటు చేసుకోదు. ఉద్దేశ్యాన్ని విశదపరచడానికి మేమిక్కడ తల్మూద్‌లోని గాథను క్లుప్తంగా అందజేస్తున్నాము. తద్వారా, ఖుర్‌ఆన్‌ని బైబిల్ నుంచి, యూదుల సాహిత్యం నుంచి ఎత్తి వ్రాసిన గ్రంథ మని చెప్పే వారి దోషం పూర్తిగా పటాపంచలవుతుంది.

తల్మూద్ ప్రకారం, హజ్రత్ ఇబ్రాహీమ్ పుట్టిన రోజున జ్యోతిష్కులు ఆకాశంలో ఒక చిహ్నం చూసి నమ్రూద్‌కు సలహా ఇచ్చారు. తారిహ్ ఇంటపుట్టిన బాలుని చంపించా లని చెప్పారు. తదనుగుణంగా అతడు ఆ బాలుని చంప డానికి ఒడిగట్టాడు. కాని తారిహ్ తన బానిసకు చెందిన ఒక బాలుని ఆయనకు బదులుగా ఇచ్చి తన తనయుణ్ణి రక్షించుకుంటాడు. ఆ తరువాత తారిహ్ తన భార్యనూ, పిల్లవాణ్ణీ తీసుకువెళ్ళి ఒక గుహలో దాచిపెట్టాడు. వారక్కడ పదేళ్ళపాటున్నారు. పదకొండవ ఏట తారిహ్, హజ్రత్ ఇబ్రాహీమ్‌ని హజ్రత్ నూహ్ వద్దకు పంపించాడు. అలా 39 ఏళ్ళ వరకు హజ్రత్ నూహ్, ఆయన కుమారుడు సామ్ శిక్షణలో ఆయన గడుపుతారు. ఆ కాలంలోనే హజ్రత్ ఇబ్రాహీమ్ తన స్వంత సోదర కుమార్తె సారాని పెళ్ళి చేసుకున్నారు. ఆమె ఆయన కన్నా 42 ఏళ్ళు చిన్నది. (సారా హజ్రత్ ఇబ్రాహీమ్‌కు సోదర కుమార్తె అవుతుం దన్న విషయం బైబిల్ విశదపరచదు. వారిద్దరి మధ్య వయసు తారతమ్యం 10 ఏళ్ళే అని కూడా అంటుంది) *(ఆదికాండం: 11 : 29; 17:17).*

ఇంకా తల్మూద్ ప్రకారం, హజ్రత్ ఇబ్రాహీమ్ 50 ఏళ్ళ వయసులో, హజ్రత్ నూహ్ ఇల్లు వదలి తన తండ్రి ఇంటికి వచ్చేస్తారు. ఇక్కడ ఆయన తన తండ్రి విగ్రహారాధ కుడని, ఇంటిలో పన్నెండు నెలలకు సరిపడా 12 విగ్రహా లున్నాయని గమనిస్తారు. ఆయన మొదట తన తండ్రికి నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తారు. అతనికి ఆయన మాటలు మనసు కెక్కవు. ఒకరోజు సమయం చూసుకుని ఆయన ఇంటి విగ్రహాలనన్నింటినీ విరగ్గొడతారు. తారిహ్ వచ్చి తన ఇంట దేవుళ్ళ పరిస్థితి చూసి నేరుగా నమ్రూద్ వద్దకు వెళ్ళి నిందారోపణ చేస్తాడు. 50 ఏళ్ళకు పూర్వం తన ఇంట పుట్టిన బాలుడు నేడు తన ఇంట ఇలా చేశాడని ఫిర్యాదు చేసి మీరే దీనికి తీర్పు చేయండని వేడుకుంటాడు. నమ్రూద్ హజ్రత్ ఇబ్రాహీమ్‌ని పిలువనంపి ప్రశ్నిస్తాడు. ఆయన వచ్చి చాలా తీవ్రంగా, దురుసుగా బదులిస్తారు. నమ్రూద్ వెంటనే ఆయన్ని జైలుకు పంపిస్తాడు. వ్యవహా రాన్ని తన కౌన్సిల్‌లో ప్రవేశపెడతాడు. సలహా సంప్ర తింపులతో ఈ కేసును పరిష్కరించాలని అనుకుంటాడు. కౌన్సిల్ సభ్యులు, ఈ వ్యక్తిని అగ్నిలో కాల్చివేయాలని తీర్మానిస్తారు. అలాగే ఓ పెద్ద అగ్ని గుండం సిద్ధపరచి హజ్రత్ ఇబ్రాహీమ్‌ని అందులో వేయడం జరుగుతుంది. హజ్రత్ ఇబ్రాహీమ్‌తోపాటు ఆయన సోదరుడు, భార్య తండ్రి అయిన హారాన్‌ని కూడా అగ్ని గుండంలో వేయడం జరుగుతుంది. ఎందుకంటే, నమ్రూద్ తారిహ్‌ని, నీ కొడుకును నేను పుట్టిన రోజే చంపాలని అనుకుంటే నీవు అతన్ని కాపాడి అతనికి బదులు ఇతర బాలుణ్ణి ఎందుకు చంపించావని అడిగినప్పుడు అతను, నేనిది హారాన్ చెప్పినందుకు అలా చేశానని బదులిస్తాడు. అందువల్ల స్వయంగా ఆ తప్పు చేసిన వ్యక్తినయితే వదలివేయడం జరిగింది, సలహా ఇచ్చిన వ్యక్తిని హజ్రత్ ఇబ్రాహీమ్‌తో పాటు మంటల్లో వేయడం జరిగింది. అగ్నిలో పడగానే హారాన్ వెంటనే కాలిబొగ్గయిపోయాడు. కాని హజ్రత్ ఇబ్రాహీమ్ మంటల్లో ప్రశాంతంగా పచార్లు చేస్తూ ఉండగా జనం చూశారు. నమ్రూద్‌కు ఈ విషయం తెలియజేయ బడింది. అతడు వచ్చి స్వయంగా కళ్ళారా దృశ్యం చూసి నప్పుడు ఎలుగెత్తి అరిచాడు, "ఆకాశ దైవం దాసుడా మంటల్లో నుంచి బయటికి వచ్చి నా ఎదుట నిల్చో" అని. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) బయటికి వచ్చారు. నమ్రూద్ ఆయన శిష్యుడయిపోయాడు. ఆయనకు అనేక విలువయిన బహుమానాలు సమర్పించి పంపివేశాడు.

ఆ తరువాత తల్మూద్ ప్రకారం, మహనీయ ఇబ్రాహీమ్ రెండేళ్ళపాటు అక్కడ ఉన్నారు. ఆ తరువాత నమ్రూద్ ఒక భయంకరమయిన కలగన్నాడు. అతని జ్యోతిష్కులు దానికి అన్వయించిన భావం ప్రకారం, 'ఇబ్రాహీమ్ నీ సామ్రాజ్య నిర్మూలనకు కారకుడవుతాడు, అతన్ని సంహరించు' అని సలహా ఇచ్చారు. అతడు ఆయన్ని

وَ لُوْطًا اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّ نَجَّيْنٰهُ مِنَ الْقَرْيَةِ الَّتِيْ كَانَتْ تَّعْمَلُ الْخَبٰٓئِثَ ؕ
اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فٰسِقِيْنَ ﴿۷۴﴾ وَاَدْخَلْنٰهُ فِيْ رَحْمَتِنَا ؕ اِنَّهٗ مِنَ الصّٰلِحِيْنَ ﴿۷۵﴾ ع ۵ وَ نُوْحًا
اِذْ نَادٰى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهٗ فَنَجَّيْنٰهُ وَ اَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿۷۶﴾ وَ نَصَرْنٰهُ
مِنَ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فَاَغْرَقْنٰهُمْ اَجْمَعِيْنَ ﴿۷۷﴾

74 - 75 ఇంకా మేము లూత్‌కు అధికారమూ, జ్ఞానమూ అనుగ్రహించాము;[67] అతన్ని దుశ్చేష్టలకు పాల్పడే జనావాసం నుండి రక్షించి వెలికితీశాము - వాస్తవానికి అది మహా చెడ్డ ధర్మభ్రష్టమయిన జాతి - మరి లూత్‌ని మేము మా కారుణ్యచ్ఛాయలో చేర్చుకున్నాము, అతను సదాచారులయిన వారిలోని వ్యక్తి. ع 5

76 - 77 ఇదే వరప్రసాదాన్ని మేము నూహ్‌కు ఇచ్చాము. గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు వీరందరికీ పూర్వం అతడు మాకు మొరపెట్టుకున్నాడు.[68] మేము అతని ప్రార్థనను స్వీకరించాము, అతన్నీ, అతని ఇంటివారలను మహా వేదన[69] నుండి ముక్తిని ప్రసాదించాము, మా ఆయత్‌లను తృణీకరించిన జాతికి ప్రతిగా అతనికి సహాయాన్ని అందజేశాము. వారు చాలా చెడ్డ జనులు, కాగా మేము వారినందరినీ పూర్తిగా ముంచివేశాము.

హతమార్చడానికి తన వాళ్ళను పంపాడు. కాని హజ్రత్ ఇబ్రాహీమ్‌కు నమ్రూద్ ఇచ్చిన ఒక బానిస అల్ యాజర్ ముందుగానే ఆ పథకం గురించి సమాచారం అంద జేయగా హజ్రత్ ఇబ్రాహీమ్ పారిపోయి హజ్రత్ నూహ్ వద్ద శరణు పొందారు. అక్కడ తారిహ్ వచ్చి రహస్యంగా కలుసుకునేవాడు. చివరికి తండ్రీ కొడుకులు సంప్రదిం చుకుని దేశం వదలి పోవాలని నిర్ణయించుకుంటారు. హజ్రత్ నూహ్, సామ్ కూడా ఈ ప్రతిపాదనను సమ్మతించారు. తదనుగుణంగా తారిహ్ తన కుమారుడు ఇబ్రాహీమ్, మనుమడు లూత్, మనుమరాలు, కోడలూ అయిన సారాను వెంట తీసుకుని ఉర్ నుండి హారాన్ వెళ్ళిపోయాడు.

(Selections from Talmud by H. Poloano London pp 30 -40) ఈ గాథను చూసి బుద్ధిగల వ్యక్తి ఎవడయినా ఇది ఖుర్‌ఆన్‌కు మూలగ్రంథం కాగలదని ఊహించడమయినా సాధ్యమా?

67. మూలంలో 'హుక్మ్' (ఆదేశం) 'ఇల్మ్' (జ్ఞానం) అనే పదాలు ప్రయోగించబడ్డాయి. "హుక్మ్, ఇల్మ్ ప్రసాదిం చడం" అని దివ్యఖుర్‌ఆన్‌లో చెప్పడం, సర్వసాధారణంగా దైవదౌత్యం ప్రసాదించడానికి సమానార్థకం. హుక్మ్ అంటే ఉద్దేశం వివేచన, సరయిన నిర్ణయశక్తి, దైవం తరఫున పరిపాలనా అధికారం (Authority) ప్రాప్తమవడం అని కూడా అర్థం వస్తుంది. ఇక ఇల్మ్ అంటే వహీ ద్వారా ప్రాప్తమయిన సత్య జ్ఞానమని ఉద్దేశం. హజ్రత్ లూత్‌ని గురించి మరిన్ని వివరాలకు చూడండి, అల్ ఆరాఫ్ : 80-84; హూద్ : 69-83; అల్ హిజ్ర్ : 57-76.

68. ఇది హజ్రత్ నూహ్ చేసిన దుఆను సూచిస్తోంది. సుదీర్ఘ కాలం వరకు నిరంతరంగా కృషి చేసిన తరువాత చివరికి అలసి సొలసి ఆయన ఇలా ప్రార్థించారు, "ప్రభూ, నేను పరాజితుణ్ణయ్యాను, ఇక నన్ను ఆదుకో" (అల్ కమర్ : 10). మరోచోట, "ప్రభూ, ఈ తిరస్కారుల్లో ఏ ఒక్కరినీ భువిలో నివసించేందుకు వదలిపెట్టకు" (నూహ్ : 26).

وَدَاوٗدَ وَ سُلَيْمٰنَ اِذْ يَحْكُمٰنِ فِي الْحَرْثِ اِذْ نَفَشَتْ فِيْهِ غَنَمُ الْقَوْمِ ۚ
وَكُنَّا لِحُكْمِهِمْ شٰهِدِيْنَ ﴿٧٨﴾ فَفَهَّمْنٰهَا سُلَيْمٰنَ ۚ وَكُلًّا اٰتَيْنَا حُكْمًا وَّعِلْمًا ۫

78 – 79... ఇదే వరప్రసాదంతో మేము దావూద్‌ను, సులైమాన్‌ను సత్కరించాము. జ్ఞాపకం చేసుకోండి ఆ సందర్భాన్ని, అప్పుడు వారిరువురూ ఒక చేను వ్యాజ్యంలో తీర్పునిస్తున్నారు – అందులో రాత్రివేళ పరాయివారి మేకలు పడి అంతటా తిరిగాయి. మరయితే మేము వారి న్యాయపాలనను స్వయంగా వీక్షిస్తూ ఉన్నాము. అప్పుడు మేము సరయిన తీర్పును సులైమాన్‌కు బోధపరిచాము, నిజానికి నిర్ణయాధికారము, జ్ఞానమూ మేము ఇరువురికీ ప్రసాదించే ఉన్నాము.[70]

69. మూలంలో كَرْبِ الْعَظِيْمِ 'కర్బిల్ అజీమ్' అనే పదాలు ప్రయోగించబడ్డాయి. 'కర్బిల్ అజీమ్' (మహా వేదన) అంటే ఉద్దేశం, చరిత్రహీనమయిన జాతి మధ్యన నివసించే విపత్తయినా కాగలదు లేదా తుఫానయినా కాగలదు. హజ్రత్ నూహ్ గాథ వివరాల కోసం చూడండి, అల్ ఆరాఫ్ : 59–64; యూనుస్: 71–73; హూద్ : 25–48; బనీ ఇస్రాయీల్: 3.

70. ఈ సంఘటన ప్రస్తావన బైబిల్‌లో లేదు. యూదుల సాహిత్యంలోనూ మాకు దీనికి సంబంధించిన సూచనలేవీ కానరాలేదు. ముస్లిమ్ వ్యాఖ్యాతలు దీనికి ఇచ్చిన వివరణల ప్రకారం, ఒక వ్యక్తి పొలంలో మరో వ్యక్తి మేకలు రాత్రిపూట చొరబడ్డాయి. అతను హజ్రత్ దావూద్ సన్నిధిలో కేసుపెట్టాడు. అతని మేకలు పరిగ్రహించి ఇతనికి ఇచ్చివేయాలని ఆయన తీర్పు చేశారు. హజ్రత్ సులైమాన్ దీన్ని వ్యతిరేకించారు. ఆయన అభిప్రాయంలో మేకల వాడు ఆ పొలాన్ని తిరిగి మునుపటిలా సిద్ధపరిచే వరకు మేకలు పొలం వాని వద్ద ఉండాలి. దీన్ని గురించే అల్లాహ్ సెలవిస్తున్నాడు, "సులైమాన్‌కు ఈ తీర్పు ఊహను కల్పించింది మేము" అని. కాని కేసుకు సంబంధించిన ఈ వివరాలు ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడలేదు, లేదా ఏ హదీసులోనయినా ప్రవక్త మహనీయులు (స) దీన్ని వివరించలేదు. అందువల్ల ఇలాంటి కేసులో ఇదే నిర్ధారిత ఇస్లామీయ శాసనమని చెప్పలేము. ఈ కారణంగానే హనఫీ, షాఫియీ, మాలికీ తదితర ధర్మవేత్తల మధ్య ఈ విషయంలో భేదాభిప్రాయముంది. ఎవరి పొలాన్నయినా మరొకరి పశువులు పాడుచేస్తే దానికి ఏదయినా నష్టపరిహారముందా లేదా, అది విధించే మాటయితే ఏ స్థితిలో విధిస్తారు, మరే స్థితిలో విధించరు, నష్టపరిహారం ఏ రూపంలో ఉంటుంది అనేవి భేదాభిప్రాయంలోని అంశాలు.

ఈ పూర్వరంగంలో హజ్రత్ దావూద్, సులైమాన్‌ల ఈ ప్రత్యేక గాథను వివరించడంలో గల ఉద్దేశం ఒక విషయాన్ని బోధపరచడం. దైవప్రవక్తలు (అ) ప్రవక్తలయినప్పటికీ, దైవం తరఫున అసాధారణ శక్తులు, సామర్థ్యాలు పొందినప్పటికీ మానవమాత్రులే. దైవాంశసంభూతులు కారు. దైవత్వపు ఛాయలు కూడా వారిలో ఉండవు. ఈ కేసులో హజ్రత్ దావూద్‌కు వహీ ద్వారా మార్గదర్శనం జరగలేదు, ఆయన తీర్పు చేయడంలో పొరబడ్డారు. హజ్రత్ సులైమాన్‌కు మార్గదర్శకత్వం ఇవ్వబడింది, ఆయన సరయిన తీర్పు చేశారు. నిజానికి ఇద్దరూ ప్రవక్తలే. ఆ తరువాత ఈ మహనీయులిద్దరి ప్రత్యేక ఘనతల్ని ప్రస్తావించడం జరిగింది. ఈ ప్రస్తావన కూడా, ఈ ఘనతలన్నీ దైవప్రసాదితమయినవే అని, ఇలాంటి ప్రత్యేకతలు ఎవరినీ దైవంగా చేసివేయవనీ బోధించడానికే జరిగింది.

మాటలో మాటగా న్యాయస్థానానికి సంబంధించిన మరో విషయం కూడా తెలిసింది. ఇద్దరు న్యాయమూర్తులు ఒకే కేసులో తీర్పు చెప్పినప్పుడు, ఇద్దరి తీర్పులూ భిన్నమయినపుడు, వాస్తవంగా ఒక తీర్పే సరయినదయినప్పటికీ ఇద్దరూ ధర్మబద్ధమయిన వారుగానే పరిగణించబడతారు. అయితే ఇద్దరిలోనూ న్యాయం చెప్పే అవసరమయిన

وَسَخَّرْنَا مَعَ دَاوُدَ الْجِبَالَ يُسَبِّحْنَ وَالطَّيْرَ ۚ وَكُنَّا فٰعِلِيْنَ ﴿٧٩﴾ وَعَلَّمْنٰهُ صَنْعَةَ لَبُوْسٍ
لَّكُمْ لِتُحْصِنَكُمْ مِّنْ بَاْسِكُمْ ۚ فَهَلْ اَنْتُمْ شٰكِرُوْنَ ﴿٨٠﴾ وَلِسُلَيْمٰنَ الرِّيْحَ
عَاصِفَةً تَجْرِيْ بِاَمْرِهٖۤ اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ۚ وَكُنَّا بِكُلِّ شَيْءٍ عٰلِمِيْنَ ﴿٨١﴾ وَ
مِنَ الشَّيٰطِيْنِ مَنْ يَّغُوْصُوْنَ لَهٗ وَيَعْمَلُوْنَ عَمَلًا دُوْنَ ذٰلِكَ ۚ وَكُنَّا لَهُمْ حٰفِظِيْنَ ﴿٨٢﴾

...79 - 82 దావూద్‌తోపాటు అధీనపరిచాము, మేము కొండల్నీ పక్షుల్నీ, అవి (దేవుని) పరిశుద్ధతను కొనియాడేవి;[71] ఈ పని చేసినవారము మేమే. మేము మీ ప్రయోజనార్థం, కవచం నిర్మించే విద్యను అతనికి నేర్పించాము, తద్వారా మిమ్మల్ని ఒండొకరి విఘాతము నుండి కాపాడటానికి,[72] మరి మీరు కృతజ్ఞులయ్యారా?[73] మేము సులైమాన్‌కు తీవ్ర వాయు ప్రభంజనాలను స్వాధీనపరిచాము, అవి అతని ఆజ్ఞ మేరకు మేము శుభాలను పొందుపరచిన[74] భూభాగం వైపునకు ప్రసరించేవి; మేము ప్రతి విషయపరిజ్ఞానమూ కలిగి ఉన్నవారము. ఇంకా షైతానులలో మేము చాలా వాటిని అతనికి ఆజ్ఞాబద్ధం చేసివేశాము, అవి అతని కోసం నీటమునిగి గజ యీతకొట్టేవి, అదేకాక ఇతర పనులూ చేసిపెట్టేవి. వీరందరిని కనిపెట్టుకు ఉండేవారము మేమే.[75]

సామర్థ్యం తప్పనిసరిగా ఉండి తీరాలి. వారిలో ఏ ఒక్కరూను అజ్ఞానం, అనుభవరాహిత్యంతో అన్యాయం చేయడానికి కూర్చోరాదు. ప్రవక్త మహనీయులు (స) తన ప్రవచనాల్లో ఈ విషయాన్ని మరింత విడమర్చి తెలిపారు. బుఖారిలో అమ్ర్ బిన్ ఆస్ ఉల్లేఖనం ఒకటుంది. అందులో ప్రవక్తశ్రీ (స) ఇలా సెలవిచ్చారు: "అధికారి న్యాయం చేయడానికి, సరయిన తీర్పు చేయడానికి తనవంతుగా శాయశక్తులా కృషి చేసి సరయిన తీర్పు చేసిన పక్షంలో రెండింతల ప్రతిఫలం లభిస్తుంది, తప్పుడు నిర్ణయం చేసిన పక్షంలో ఒకింత ప్రతిఫలం." అబూదావూద్, ఇబ్ను మాజాలలో బురైదా ఉల్లేఖనముంది, ఆయన(స) ఇలా తెలిపారు, "న్యాయమూర్తులు మూడు విధాలవారుంటారు. వారిలో ఒకరు స్వర్గవాసి, ఇద్దరు నరకవాసులు. సత్యాన్ని కనుగొని దానికనుగుణంగా తీర్పు చేసేవాడు స్వర్గవాసి. సత్యాన్ని గ్రహించినప్పటికీ సత్యానికి వ్యతిరేకంగా తీర్పు చేసేవాడు నరకవాసి. అలాగే జ్ఞానం లేకున్నా జనుల మధ్య తీర్పులు చేయడానికి ఉద్యుక్తుడయినవాడు కూడా నరకవాసియే."

71. మూలంలో مَعَ دَاوُدَ **'మఅ దావూద్'** (దావూద్‌తో పాటు) అనే పదాలున్నాయి, لِدَاوُدَ **'లిదావూద్'** (దావూద్ కొరకు) అనే పదాలు కాదు. అంటే దావూద్ (అ) కొరకు కాక, దావూద్ (అ)తోపాటు పర్వతాలనూ పక్షులనూ అధీనపరచడం జరిగిందన్నమాట. ఈ అధీనతకు ఫలితంగానే అవి కూడా ఆ మహనీయునితోపాటు దైవనామ సంకీర్తనం చేసేవన్న మాట. ఇదే విషయం సాద్ సూరాలోనూ చెప్పబడింది, "మేము ఆయనతోపాటు కొండల్ని అధీనపరిచాము, ప్రాతఃసాయంకాలాలు దైవనామ సంకీర్తనం చేసేవి. పక్షుల్ని సయితం అధీనపరిచాము అవీ ఏకత్రమయ్యేవి, అన్నీ ఆయన చేసే కీర్తనను వల్లించేవి." సబా సూరాలో దీనికి మరింత వివరణ దొరుకుతుంది. "పర్వతాలకు మేము ఆదేశమిచ్చాము, అతనితో పాటు కీర్తనను వల్లించండి అని, ఇదే ఆదేశాన్ని పక్షులకూ ఇచ్చాము." ఈ వచనాల వల్ల అర్థమయ్యేదేమిటంటే, హజ్రత్ దావూద్ దైవ స్తోత్ర గానం చేసేటప్పుడు ఆయన సమున్నత, సుమధుర కంఠధ్వని వల్ల కొండలు మారుమ్రోగేవి, పక్షులూ ఆగిపోయేవి, వాతావరణం

రక్తికట్టేది. ఈ భావాన్ని సమర్థించే ఒక హదీసుంది. దాని ప్రకారం, హజ్రత్ అబూ మూసా అష్అరి(ర) కంఠం అసాధారణంగా శ్రావ్యమయినది. ఒకసారి ఆయన ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నారు. ప్రవక్త మహనీయులు (స) అటుగా వెడుతూ ఆయన కంఠం విని నిలిచిపోయారు. చాలా సేపటి వరకు వింటూ ఉన్నారు. ఆయన ముగించిన తరువాత "ఈ వ్యక్తికి దావూద్ (అ) కంఠ మాధుర్యంలో ఒక భాగం ప్రాప్తమయింది" అని అన్నారు.

72. సబా సూరాలో ఉన్న అధిక వివరాలు ఇవి : "మేము ఇనుమును అతని కోసం మెత్తబరిచాము (అతనికి ఆదేశ మిచ్చాము) పూర్తి కవచాలు తయారు చేయమని, సరిగ్గా లెక్కవేసి వలయాలు అతికించమని చెప్పాము." దీన్నిబట్టి దైవం హజ్రత్ దావూద్‌కు ఇనుమును వినియోగించే సామర్థ్యం ఇచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా యుద్ధ అవసరాలకుగాను కవచాలు తయారు చేసే పద్ధతి నేర్పినట్లు ద్యోతకమవుతోంది. ఆధునిక కాలపు చారిత్రక, పురావస్తు పరిశోధనల ద్వారా ఈ ఆయత్‌లను అర్థం చేసుకునేందుకు వివరాలు ప్రాప్తమవుతున్నాయి. వాటి ప్రకారం, లోహ యుగం (Iron Age) క్రీ.పూ. 1200-1000 మధ్యన ప్రారంభమయింది. హజ్రత్ దావూద్ కాలం కూడా ఇదే. ప్రప్రథమంగా ఆసియా మైనర్‌లోని హిత్తీ జాతి(Hittites)కి ఇనుమును కరిగించి తయారు చేసే చిక్కులతో కూడుకున్న విధానం తెలిసి ఉండింది. దాని ఉత్థాన కాలం క్రీ.పూ. 2000-1200 వరకు సాగింది. ఆ జాతి ప్రపంచం మొత్తాన్నుండి ఆ విద్యలు గుట్టుగా దాచిపెట్టి రహస్యంగా వాడుకునేది. కాని ఈ విధానం ద్వారా తయారయిన ఇనుము వెండి బంగారాల్లా చాలా విలువయినది, సాధారణ ఉపయోగంలోకి వచ్చేది కాదు. తరువాత ఫిలిస్తీయులు ఈ విధానాన్ని తెలుసుకున్నారు. వారున్నూ దాన్ని గుట్టుగానే పెట్టారు. తాలూత్ రాజ్యానికి పూర్వం హిత్తీయులు, ఫిలిస్తీయులు బనీ ఇస్రాయీల్‌ని నిరంతరం పరాజయాల పాల్జేసి పాలస్తీనా నుండి దాదాపుగా పారద్రోలిన వైనం బైబిల్‌లో ఉల్లేఖించబడి ఉంది. బైబిల్ ప్రకారం, దాని కారణాల్లో ప్రముఖమయిన కారణం వారు ఇనుప రథాలు వాడేవారు. వారి వద్ద ఇతర ఇనుప ఆయుధాలు కూడా ఉండేవి. (యెహోషువ : 17 : 16; న్యాయాధిపతులు : 1 : 19; 4 : 2-3). క్రీ.పూ. 1020లో తాలూత్ దైవాదేశం ప్రకారం, బనీ ఇస్రాయీల్ పరిపాలకుడయినపుడు, అతడు వారిని ఎడతెగకుండా ఓడించి పాలస్తీనా భూభాగంలో చాలా మటుకు తిరిగి స్వాధీనపరచుకున్నాడు. తరువాత హజ్రత్ దావూద్ (అ) (క్రీ.పూ. 1004-965) కేవలం పాలస్తీనా మాత్రమే కాక తూర్పు జోర్డాన్, సిరియా ప్రాంతాలలో సయితం చాలా మటుకు తిరిగి ఇస్రాయీల్ ప్రభుత్వాన్ని నెలకొలిపారు. ఆ కాలంలో హిత్తీయులు, ఫిలిస్తీయుల వరకే పరిమితమయిన ఇనుము తయారీ రహస్యం బట్టబయలయిపోయింది. అది బయటపడటమే కాక ఉక్కు తయారీలో సరికొత్త విధానాలు కనుగొనబడ్డాయి. వాటి వల్ల తక్కువ ధరలకు సాధారణ ఉపయోగానికి ఇనుప సామగ్రి తయారవసాగింది. పాలస్తీనాకు దక్షిణాన అదూమ్ అనే ప్రాంతం ముడి ఇనుము (IRON ORE) నిక్షేపాలతో సుసంపన్నమయి ఉంది. ఈ ప్రాంతంలో ఇటీవల జరిగిన పురావస్తు త్రవ్వకాలలో అనేక చోట్ల ఇనుము కరిగించే పెద్ద కొలిమీలు ఉన్నట్లు నిదర్శనాలు దొరికాయి. అకబ, అయిల ప్రాంతాలకు దాపులోనే హజ్రత్ సులైమాన్ (అ) కాలం నాటి ఓడరేవు ఇస్యోన్ జాబిర్‌లోని పురావస్తు నిదర్శనాలలో కొలిమి దొరికింది. దాన్ని పరిశీలించడం ద్వారా తెలిసిన విషయాలను బట్టి, నేడు అత్యాధునిక కాలపు Blast Furnaceలో ప్రయోగించే కొన్ని ప్రక్రియల్ని అందులో ప్రయోగించేవారని తేలింది. సహజంగానే హజ్రత్ దావూద్ (అ) ప్రప్రథమంగా, అందరి కన్నా అధికంగా ఈ కొత్త ఆవిష్కరణను యుద్ధ అవసరాలకు ప్రయోగించి ఉంటారు. ఎందుకంటే కొంతకాలం ముందే సమీపంలోని శత్రుజాతులు ఈ ఇనుప ఆయుధాలనుపయోగించే ఆయన జాతికి జీవితమే దుర్భరం చేసిపెట్టారు.

73. హజ్రత్ దావూద్ గురించి మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 1, అల్ బకర:251; ఖుర్ఆన్ అవగాహనం సంపుటం 4, బనీ ఇస్రాయీల్ : పాదసూచికలు 7, 63)

74. దీని వివరాలు 'సబా' సూరాలో వచ్చాయి, "మేము సులైమాన్‌కు గాలిని అధీనపరిచాము. ఒక నెల దూరం పాటు అతని పయనం ఉదయం పూట, ఒక నెల దూరం పాటు అతని పయనం సాయంత్రం పూట." దీని మరిన్ని వివరాలు 'సాద్' సూరాలో ఇలా ఉన్నాయి, "కాగా, మేము గాలిని అతనికి అధీనపరిచాము, అది అతని ఆదేశాను సారం సులభంగా అతను వెళ్ళదలచిన దిశలో పయనిం చేది." దీన్నిబట్టి గాలిని హజ్రత్ సులైమాన్‌కు అధీనపరచిన తీరువల్ల ఆయన రాజ్యం నుండి ఒక నెల దూరంపాటు ఉన్న ప్రదేశాలకు సులభంగా ప్రయాణించే వీలు కలిగేదని తెలుస్తోంది. వెళ్ళేటప్పుడు కూడా సతతం ఆయన కోరు కున్నట్లు అనుకూల పవనాలు వీచేవి, తిరిగి వచ్చేటప్పుడు కూడా అలాగే జరిగేది. బైబిల్ ద్వారాను, ఆధునిక చారిత్రక పరిశోధనల ద్వారాను ఈ విషయం పట్ల మరిన్ని విషయాలు తెలుస్తున్నాయి. హజ్రత్ సులైమాన్ తన పరిపాలనా కాలంలో భారీ ఎత్తున సముద్ర వ్యాపారం ప్రారంభించారు. ఒక వైపున 'ఇస్‌యోన్ జాబిర్' (ఎసోన్గెబెరు) నుండి ఆయన వాణిజ్య నౌకలు ఎర్ర సముద్రంలో యమన్ తదితర దక్షిణాది, తూర్పు దేశాలకు పయనించేవి. మరోవైపున మధ్యధరా సముద్రపు ఓడరేవుల నుండి ఆయన నౌకలు (వాటిని బైబిల్‌లో 'తర్షీషు ఓడలు' అని ప్రస్తావించడం జరిగింది) పశ్చిమ దేశాలకు వెళ్ళేవి. 'ఎసోన్గెబెరు'లో కానవచ్చిన ఆయన కాలపు ఘనమయిన కొలిమికి సమానమయిన కొలిమి పశ్చిమాసియాలోనూ మధ్యప్రాచ్య దేశాల్లోనూ ఇంతవరకు దొరకలేదు. పురావస్తు నిపుణుల ప్రకారం, ఇక్కడ ఎదూముకు చెందిన 'అరబ' అనే ప్రాంతంలోని గనుల నుండి ముడి ఇనుము, రాగి తీసుకువచ్చేవారు. ఈ కొలిమిలో కరిగించి ఇతర పనులతోపాటు నౌకా తయారీ లోనూ ఉపయోగించేవారు. దీనిద్వారా దివ్యఖుర్‌ఆన్, సబా సూరాలో హజ్రత్ సులైమాన్‌ను గురించి వచ్చిన ఈ ఆయత్ భావం విశదమవుతుంది, "మేము అతని కొరకు కరిగించిన రాగి సెలయేరులు ప్రవహింపజేశాము"(12). ఈ చారిత్రక పూర్వ రంగాన్ని దృష్టిలో ఉంచుకుంటే హజ్రత్ సులైమాన్ కొరకు ఒక నెలపాటి దారి వరకు గాలివాటాన్ని 'అధీన' పరచడం అంటే భావమేమిటో బోధపడుతుంది. ఆ కాలంలో నౌకాయానం అంతా అనుకూల పవనాలు లభించడం మీదనే ఆధారపడి ఉండేది. అల్లాహ్ హజ్రత్ సులైమాన్ పట్ల ప్రత్యేకాను గ్రహం ఏమిటంటే, ఆయన చేసే రెండు నౌకాయానాలకూ సదా ఆయన కోరుకున్నట్లే గాలివాటం లభ్యమయ్యేది. అయినా "అతని ఆజ్ఞ మేరకు....ప్రసరించేవి" అన్న పదాల ద్వారా ద్యోతకమవుతున్నట్లు హజ్రత్ సులైమాన్‌కు గాలి మీద ఆజ్ఞలు చెలాయించే అధికారం ఇచ్చినా, అదీ దేవుని శక్తికి మించినదేమీ కాదు. ఆయన తన సామ్రాజ్యానికి తానే స్వామి. తన దాసుల్లో ఎవరికి ఏ అధికారాలు ఇవ్వదలచుకుంటే అవి ఇస్తాడు. ఆయన స్వయంగానే ఒకరికి ఏ అధికారాలయినా ఇస్తే మనం నొచ్చుకోవడంలో అర్థమేలేదు.

75. సబా సూరాలో దాని వివరాలు ఇలా ఉన్నాయి : "జిన్నులనూ మేము అతని అధీనంలో పెట్టాము, అవి తమ ప్రభువాదేశం మేరకు అతని సమక్షంలో పని చేసేవి. వాటిలో ఏదయినా మా ఆదేశాన్ని ఉల్లంఘించి నట్లయితే మేము దానికి మండే నిప్పును చవిచూపేవారము. అవి అతని కోసం, అతను కోరినట్లు భవంతులు, విగ్రహాలు, కొలనుల వంటి పెద్ద పెద్ద వెడల్పయిన పాత్రలు, బరువయిన, స్థిరమయిన డేగిశలు చేసేవారు..... తరువాత మేము సులైమాన్ పట్ల మృత్యువు నిర్ణయాన్ని అమలు పరచినప్పుడు, ఆ జిన్నులకు అతని మరణాన్ని గురించి ఎరుకపరిచిన వస్తువు, మరొకటి కాదు – అతని చేతి కర్రను లోలోనే గుల్ల చేసివేస్తున్న నేల చీడ (చెదలు) తప్ప. కాగా అతను పడిపోయినప్పుడు జిన్నులకు అంతా తెల్లమయిపోయింది, అవి నిజంగానే అగోచర విషయ జ్ఞానం కలవయితే ఇంతకాలం ఇలాంటి పరాభవపూరిత మయిన శిక్షకు గురయి ఉండేవి కావు అని." ఈ ఆయత్ ద్వారా ఒక విషయం పూర్తిగా విశదమయి ముందుకు వస్తుంది. మహనీయ సులైమాన్‌కు అధీనపరచబడిన షైతానులు, ఆయన కొరకు ఎన్నో పనులు చేసి పెట్టే ఆ సేవకులు వాస్తవానికి జిన్నులే. ఆ జిన్నులు కూడా, అరేబియా బహుదైవారాధకుల నమ్మకం ప్రకారం, అగోచర విషయజ్ఞానం కలిగి ఉండేవి, ఇంకా అవి స్వయంగానూ

وَ اَيُّوْبَ اِذْ نَادٰى رَبَّهٗۤ اَنِّیْ مَسَّنِیَ الضُّرُّ وَ اَنْتَ اَرْحَمُ الرّٰحِمِیْنَ ﴿۸۳﴾

83 - 84 ఇదే (బుద్ధి, జ్ఞానం, అధికారాల వరప్రసాదం) మేము అయ్యూబ్‌కూ[76] ఇచ్చాము. గుర్తుకు తెచ్చుకోండి, అప్పుడు అతను తన ప్రభువుకు మొరపెట్టుకున్నాడు, "నాకు వ్యాధి సోకింది, నీవు కరుణామయులకన్నా అధికతమ కారుణ్యం గలవాడివి" అని.[77]

తమ పట్ల అపోహ కలిగి ఉండేవి, తమకు అగోచర జ్ఞానం ఉండేదని. ఇక దివ్యఖుర్ఆన్‌ని కళ్ళు తెరచి చదివే ప్రతి వ్యక్తి తన స్వంత దురభిమానాలు, ముందుగానే ఏర్పరచుకున్న సిద్ధాంతాలకు లోబడకుండా అధ్యయనాన్ని సాగించేవాడు, స్వయంగానే తెలుసుకోగలడు: ఖుర్ఆన్ ఏ సృష్టిని ఉద్దేశించి కేవలం 'షైతాన్', 'జిన్ను' అనే పదాలు ప్రయోగిస్తుందో ఇంకా ఖుర్ఆన్ ప్రకారం, అరేబియా ముష్రికులు అగోచరజ్ఞానం కలిగినవని ఏ జిన్నులను గురించి భావించే వారో స్పష్టంగా తెలుసుకోగలడు.

ఆధునిక కాలపు వ్యాఖ్యాతలు, మహనీయ సులైమాన్‌కు అధీనపరచబడిన జిన్నులు, షైతానులు వాస్తవానికి మనుషులే అని నిరూపించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ఆ మనుషులు ఆయన చుట్టుప్రక్కల జాతుల నుండి సమకూరారని అంటారు. కాని ఖుర్ఆన్‌లో ప్రయోగించిన పదాలలో అలాంటి భావాన్వయానికి అసలు తావే లేదు. అంత మాత్రమే కాక, ఖుర్ఆన్‌లో ఈ గాథ ప్రస్తావించబడిన ప్రతి సందర్భంలో దాని పూర్వాపరాలు, శైలి, ఇలాంటి భావాన్వయానికి తావివ్వడానికి పూర్తిగా నిరాకరిస్తున్నాయి. హజ్రత్ సులైమాన్ కొరకు కట్టడాలు నిర్మించే వారు మానవులే అయినట్లయితే, ఇక వారి ప్రత్యేకత ఏముందని, ఇంత గొప్పగా ఖుర్ఆన్‌లో ప్రస్తావించడానికి? ఈజిప్ట్‌లోని పిరమిడ్లు మొదలుకుని న్యూయార్క్‌లోని ఆకాశహర్మ్యాల వరకు ప్రతిదాన్నీ మనిషే నిర్మించాడు. అలాంటప్పుడు మీరు హజ్రత్ సులైమాన్‌కు సమకూర్చే ఆ "జిన్నులు", "షైతానులు" (అంటే మానవులు) మరే రాజు లేదా శ్రీమంతుడు లేదా వాణిజ్యవేత్తకు సమకూర లేదని?

76. హజ్రత్ అయ్యూబ్ వ్యక్తిత్వం, కాలం, జాతీయత, ప్రతి విషయంలో అభిప్రాయ భేదముంది. ఆధునిక పరిశోధకులలో ఒకరు ఆయన్ని ఇస్రాయీలీయుడని అంటే మరొకరు ఈజిప్ట్‌కు చెందిన వారని అంటున్నారు, ఇంకొకరు అరబ్బు అని అంటారు. కొందరు ఆయన కాలాన్ని హజ్రత్ మూసాకు పూర్వపు కాలమని అంటే మరి కొందరు ఆయన్ని హజ్రత్ దావూద్, సులైమాన్ల సమకాలీనుడని అంటారు. ఇంకా కొందరయితే వారికీ తరువాతి వారని అంటారు. వీరందరి ఊహలకు ఆధారం బైబిల్‌లోని పరిశుద్ధ గ్రంథాల సంకలనంలో ఉన్న 'యోబు' గ్రంథము మాత్రమే. దాని భాషను, శైలిని, వచనాలను చూసి ఈ విభిన్న అభిప్రాయాలు ఏర్పడ్డాయి. వీటికి మరో చారిత్రక ఆధారమేదీ లేదు. 'యోబు' గ్రంథం పరిస్థితి కూడా విచిత్రమయింది. అందులోని విషయాలలో పరస్పరం వైరుధ్యముంది. దాని వివరాలు ఖుర్ఆన్ వివరాలకు ఎంతో భిన్నంగా ఉన్నాయి, రెంటినీ ఒకేసారి నమ్మడం సాధ్యం కాదు. అందువల్ల మేము దాన్ని ఎంత మాత్రం ఆధారంగా నమ్మము. విశ్వసనీయమయిన సాక్ష్యం ఏదయినా ఉంటే అది యెషయా గ్రంథంలోనూ యెహెజ్కేలులోను వచ్చిన ఆయన ప్రస్తావన. ఆ గ్రంథాలు చారిత్రకంగా అధిక ప్రామాణికమయినవి. యెషయా ప్రవక్త క్రీ.పూ. 8వ శతాబ్దిలోను, యెహెజ్కేలు ప్రవక్త క్రీ.పూ. 6వ శతాబ్దిలో గతించినవారు. అందువల్ల హజ్రత్ అయ్యూబ్ (అ) 9వ శతాబ్ది లేదా అంతకుపూర్వపు వారయి ఉంటారు. పోతే ఆయన జాతీయతను గురించి, నిసా సూరా 163వ ఆయత్‌లోను, అన్‌ఆమ్ సూరా 84వ ఆయత్‌లోనూ ఆయన ప్రస్తావన వచ్చిన తీరును బట్టి ఆయన బనీ ఇస్రాయీల్‌లోనివారే అన్న అనుమానం కలుగుతుంది. కాని వహబ్ బిన్ మునబ్బిహ్ ప్రకారం, ఆయన హజ్రత్ ఇస్‌హాక్ కుమారుడు 'ఈసూ' సంతానమవడం కూడా ఊహాతీతమయిన విషయం కాదు.

77. వేడుకోలు తీరు ఎంత సున్నితంగా ఉంది! అత్యంత

فَاسْتَجَبْنَا لَهٗ فَكَشَفْنَا مَا بِهٖ مِنْ ضُرٍّ وَّ اٰتَيْنٰهُ اَهْلَهٗ وَ
مِثْلَهُمْ مَّعَهُمْ رَحْمَةً مِّنْ عِنْدِنَا وَ ذِكْرٰى لِلْعٰبِدِيْنَ ﴿٨٤﴾

మేము అతని ప్రార్థనను అంగీకరించాము, అతనికున్న బాధను తొలగించాము,[78] ఇంకా అతని భార్యా పిల్లలను మటుకే అతనికి ఇప్పించడంకాక వారితోపాటు అంతమందినీ ఇంకనూ ఇచ్చాము, మా ప్రత్యేక కారుణ్యంగా; దైవారాధకులకు గుర్తుండే పాఠం కాగలగాలని.[79]

క్లుప్తమయిన పదాలలో తన బాధను ప్రస్తావించారు, ఆ తరువాత కేవలం, "నీవు కరుణామయులకన్నా అధిక కారుణ్యం గలవాడివి" అని మాత్రమే అంటారు. ఆపైన ఎటువంటి ఫిర్యాదుగాని ఆప్తనిందగాని లేదు, మరే విన్నపమూ లేదు, ఏ కోరికా లేదు. ఈ ప్రార్థనా తీరులో ఓ గొప్పదనం దర్శనమిస్తుంది. అది ఎలా ఉందంటే, ఒక అత్యంత సహనశీలుడు, సంతుష్టుడు, సౌజన్యవంతుడు, ఆత్మాభిమాని అయిన వ్యక్తి ఎడతెగని పస్తుల వల్ల కలత చెంది ఉన్నాడు, ఎంతో ఉదారబుద్ధిగల దాత సమక్షంలో కేవలం ఇంతే అంటాడు, "నేను ఆకలి గొని ఉన్నాను, తమరు దాతలు" ఆపైన అతని నోరు పెగలదు.

78. సాద్ సూరాలో దాని వివరాలు ఇలా ఉన్నాయి, "నీ కాలితో కొట్టు, ఇదో చల్లని నీరు, స్నానానికీ, త్రాగడానికి కూడా" (సాద్ : 42). దీన్నిబట్టి, నేలపైన పాదంతో కొట్టగానే అల్లాహ్ ఆయన కొరకు ఒక సహజమయిన చెలమను ప్రవహింపజేశాడు అని తెలుస్తోంది. దాని నీటి ప్రత్యేకత కారణంగా ఆ నీటితో స్నానం చేయడం వల్లనూ దాన్ని త్రాగడం వల్లనూ ఆయన వ్యాధి దూరమయింది. ఈ చికిత్స సూచించిన దాని ప్రకారం, ఆయనకు ఏదో తీవ్రమయిన చర్మవ్యాధి సోకి ఉంటుంది. బైబిల్ కూడా దీన్ని సమర్థిస్తోంది. ఆయన శరీరం, "అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు బాధగల కురుపులతో" నిండిపోయింది (యోబు : 2 :7).

79. ఈ గాథలో దివ్యఖుర్ఆన్ హజ్రత్ అయ్యూబ్‌ని ఎంతో హుందాగా చూపుతుంది. ఇందులో ఆయన మూర్తీభవించిన సహనమయి దర్శనమిస్తారు. ఇంకా ఖుర్ఆన్ ఆయన జీవితం ఆరాధకులకు ఒక ఆదర్శమని అంటుంది. కాని మరో వైపున బైబిల్ యోబు గ్రంథం చదవండి, అక్కడ మీకు దైవానికి ప్రతిగా మూర్తీభవించిన నిందగా, తన విపత్తు పట్ల ఆపాదమస్తకం ఫిర్యాదు రూపు ధరించిన వ్యక్తిగా ఆయన చిత్రం కానవస్తుంది. మాటిమాటికీ ఆయన నోటి నుండి ఇలాంటి వాక్యాలు వెలువడుతాయి: "నేను పుట్టిన దినము లేకపోవనుగాక" యోబు: (3:3). "పుట్టుకలోనే నేనేల చావకపోతిని?" (3:11). "గర్భము నుండి బయలుదేరగానే నేనేల ప్రాణము విడవకపోతిని?" (3 : 12). మాటిమాటికీ ఆయన దైవానికి ప్రతిగా ఫిర్యాదు చేస్తారు, "సర్వశక్తుడగు దేవుని అంబులు నాలో చొచ్చెను" (6 : 4). "వాటి విషమును నా ఆత్మపానము చేయుచున్నది. దేవుని భీకర కార్యములు నాతో యుద్ధము చేయుటకై పంక్తులు తీరుచున్నవి" (6 : 5). "నేను పాపము చేసితినా? నరులను కనిపెట్టువాడా, నేను నీయెడల ఏమి చేయగలను? నాకు నేనే భారముగానున్నాను, నీవేల గురిపెట్టితివి? నీవేల నా అతిక్రమమును పరిహరింపవు? నా దోషము నేల క్షమింపవు?" (7: 20,21). "నా మీద నేరము మోపకుండుము, నీవేల నాతో వ్యాజ్యమాడుచున్నావు. నాకు తెలియజేయుమని నేను దేవునితో చెప్పెదను. దౌర్జన్యము చేయుట నీకు సంతోషమా? దుష్టుల ఆలోచన మీద దయాదృష్టి యుంచుట సంతోషమా?" (10:2,3). ఆయన ముగ్గురు స్నేహితులు వచ్చి ఆయనకు ఓదార్పునిస్తారు, ఆయనకు సహనం, దైవం పట్ల సమర్పణా భావం, సంతుష్టిని బోధిస్తారు, కాని ఆయన వినడు. ఆయన వారి హితవుకు సమాధానంగా దైవంపైన ఒక దాని తరువాత మరొకటి నిందలు మోపుతూ పోతాడు.

వారు ఎంతగా నచ్చజెప్పినా పట్టుపట్టి దైవం ఇలా చేయడంలో ఎలాంటి వివేచనా లేదు, విజ్ఞత లేదు, నా వంటి నిష్ఠగల వానిని, దైవభక్తుణ్ణి, ఆరాధకుణ్ణి బాధ పెట్టడం కేవలం అన్యాయం, దౌర్జన్యం మాత్రమే అని అంటాడు. ఒక వైపున దుష్టులు బహూకరింపబడు తున్నారు. మరో వైపున సద్వర్తనులు బాధింపబడుతున్నారు, దైవం చేసిన ఈ నిర్ణయం పట్ల తీవ్రమయిన ఆక్షేపణలు లేవనెత్తుతాడు. ఆయన తాను చేసిన ఒక్కొక్క మంచి పనినీ, వాటికి ప్రతిఫలంగా దైవం తనపై వేసిన బాధల పరం పరను వివరిస్తాడు. ఆపైన, తాను చేసిన ఏ దోషానికి శాస్తిగా దైవం తన పట్ల ఇలా వ్యవహరిస్తున్నాడో దేవుని వద్ద సమాధానముంటే తనకు తెలుపాలని అంటాడు. సృష్టి కర్తకెదురుగా ఆయన గారి ఈ అతివాదం మరీ హద్దులు దాటి పోతే ఆయన మిత్రులు సయితం ఆయన మాటలకు బదులివ్వడం మానేస్తారు. వారు మౌనం వహిస్తే వీళ్ళ మాటలు మౌనంగా వింటున్న మరో నాల్గవ వ్యక్తి, జోక్యం చేసుకుంటాడు, అయ్యూబ్ (అ)ని గట్టిగా మందలిస్తాడు, "నేను నీతిమంతుడను, దేవుడు నా పట్ల న్యాయము తప్పెను" (34 : 5) అని అన్నాడని ఆగ్రహిస్తాడు. అతని ప్రసంగం ముగియక మునుపే మధ్యలో దేవుడు స్వయంగా కల్పించుకుని మాట్లాడటం మొదలెడతాడు. ఆయనకూ అయ్యూబ్‌కు మధ్య ముఖాముఖి చర్చ జరుగుతుంది. బైబిలులోని ఈ గాథనంతా చదువుతూ ఉంటే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. దైవారాధకులందరికీ గుణపాఠం కాగలదని దివ్యఖుర్‌ఆన్ సమర్పించే హజ్రత్ అయ్యూబ్ చిత్రం, మూర్తీభవించిన సహనమయిన ఆయన పరిస్థితులు, ఆయన వచనాలు ఇవే అని మనకు ఎక్కడా అనిపించదు.

విచిత్రమయిన విషయం ఏమిటంటే, బైబిల్‌లో యోబు గ్రంథం మొదటి భాగం ఒక విధంగా ఉంటుంది. మధ్య భాగం మరొకటుంటుంది; చివరికి పరిణామం మరోలా వెల్లడవుతుంది. మూడింటిలో ఎలాంటి పొంతన ఉండదు. ప్రారంభ భాగం అయ్యూబ్ ఒక నీతిమంతుడు, దైవభక్తుడు, సజ్జనుడని అంటుంది. దానితోపాటు ఎంతో శ్రీమంతుడు, "తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడు" (1 : 3) అంటుంది. ఒక రోజున దైవ సన్నిధిలో దైవదూతలు (దైవ కుమారులు అంటే స్వయాన దేవుని కుమారులే) హాజరవుతారు. వారితోపాటు షైతాన్ కూడా వస్తాడు. దేవుడు ఆ సభలో తన భక్తుడు అయ్యూబ్ పట్ల గర్వంగా చెప్పుకుంటాడు. షైతాన్ దానికి, "మీరాయన గారికి బహూకరించిన దానికి అతను కృతజ్ఞుడయి ఉండక మరేం చేస్తాడు, కాస్త అతనికి ఇచ్చిన వరాలను లాక్కుని చూడండి, అతను మీ ముఖాన మిమ్మల్ని తిరస్కరించకపోతే నా పేరు షైతాన్ కాదు" అని ఛాలెంజి చేస్తాడు. దేవుడు దానికి, "సరే, అతని మీద నీకు అధికారమిస్తున్నాను, అయితే అతనికి వ్యక్తిగతంగా హాని తలపెట్టకు" అని అంటాడు. షైతాన్ వెళ్ళి అయ్యూబ్ ధన సంపత్తినంతటినీ, అతని కుటుంబాన్ని మొత్తం సర్వనాశనం చేస్తాడు. అయ్యూబ్ ప్రతిదాన్ని కోల్పోయి ఒంటరివాడుగా మిగిలిపోతాడు. కాని అయ్యూబ్ కంటిలో బాధ గోచరించదు. ఆయన దైవానికి సజ్దా చేసి, "నేను నా తల్లి గర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్ళెదను; యెహోవా ఇచ్చెను, యెహోవా తీసికొనిపోయెను; యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక" (1 : 21) అంటాడు. మరొకనాడు దైవ సన్నిధిలో మునుపటి లాంటిదే మరో సభ జరుగుతుంది. దేవుడి కుమారులూ వచ్చారు షైతాన్ కూడా హాజరయ్యాడు; దేవుడు షైతాన్‌ను ఎత్తిపొడిచాడు, అయ్యూబ్ ఎలా నీతిమంతుడుగా రుజువయ్యాడో చెప్పాడు. షైతాన్, "అయ్యా, కాస్త అతని శరీరానికి ఇబ్బంది కలిగించి చూడండి, అతడు మీ ముఖాన మిమ్మల్ని తిరస్కరిస్తాడు" అని అంటాడు. అల్లాహ్, "సరే, వెళ్ళు, అతన్ని నీ అధీనం చేస్తున్నాను, అతని ప్రాణం భద్రంగా ఉండాలి." షైతాన్ తిరిగి వెళ్ళాడు, వచ్చి అతను, "అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు బాధగల కురుపులతో యోబును మెత్తెను" (2 : 7). అతని భార్య అతనితో, "నీవు ఇంకను యదార్థతను వదలక యుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను" (2 : 9). దానికి అతడు బదులిస్తాడు, "మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాటలాడుచున్నావు; మనము

وَإِسْمٰعِيْلَ وَإِدْرِيْسَ وَذَا الْكِفْلِ ۖ كُلٌّ مِّنَ الصّٰبِرِيْنَ ﴿٨٥﴾ وَأَدْخَلْنٰهُمْ فِيْ رَحْمَتِنَا ۖ
إِنَّهُمْ مِّنَ الصّٰلِحِيْنَ ﴿٨٦﴾ وَذَا النُّوْنِ إِذْ ذَّهَبَ مُغَاضِبًا فَظَنَّ أَنْ لَّنْ نَّقْدِرَ عَلَيْهِ
فَنَادٰى فِي الظُّلُمٰتِ أَنْ لَّا إِلٰهَ إِلَّا أَنْتَ سُبْحٰنَكَ ۖ إِنِّيْ كُنْتُ مِنَ الظّٰلِمِيْنَ ﴿٨٧﴾

85 - 86 ఇదే వరప్రసాదాన్ని ఇస్మాయీల్, ఇద్రీస్,[80] జుల్‌కిఫ్ల్[81]కూ ఇచ్చాము, వీరంతా సహనమూర్తులు, వీరిని మేము మా కారుణ్యచ్ఛాయలో చేర్చుకున్నాము, వారు సదాచారపరాయణులలోని వారు.

87 - 88 ఇంకా చేప వానిని కూడా మేము అనుగ్రహించాము.[82] గుర్తుకు తెచ్చుకోండి, అతను కోపంతో వెళ్ళిపోయాడు,[83] మేము దానికి అతన్ని పట్టుకోబోవటం లేదని అనుకున్నాడు.[84] చివరికి అతను చీకట్లల్లో నుంచి మొరపెట్టుకున్నాడు.[85] "నీవే తప్ప మరో దేవుడు లేడు, పరిశుద్ధమయినది నీ ఉనికి, నిస్సందేహంగా నేను చేసింది అపరాధమే."

దేవుని వలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింపతగదా?" (2:10).

ఇది యోబు గ్రంథం మొదటి రెండు అధ్యాయాల సంగ్రహరూపం. కాని దాని తరువాత ఒక అధ్యాయం నుంచి మరో వేరే విషయమే ప్రారంభమవుతుంది. అది 42వ అధ్యాయం వరకు సాగుతుంది. అదంతా అయ్యూబ్ అసహనంతో దైవం పట్ల ఫిర్యాదులు, నిందలు మోపిన గాథ. దీనివల్ల పూర్తిగా రుజువయిన విషయం, అయ్యూబ్‌ని గురించి దేవుడి అంచనా తప్పవుతుంది, షైతాన్ అంచనా నిజమవుతుంది. తరువాత 42వ అధ్యాయంలో అంతం ఇలా జరుగుతుంది: దైవంతో బాగా నువ్వంటే నువ్వని ముఖాముఖిగా వాదులాట జరిగిన తరువాత, సహనం, కృతజ్ఞతాభావం, దైవం పట్ల భరోసా వల్ల కాక దేవుని మందలింపు విని అయ్యూబ్ దైవాన్ని క్షమాపణ కోరుకుంటాడు. దైవం దాన్ని స్వీకరించి అతని కష్టాలు దూరం చేసివేస్తాడు. మునుపు అతని వద్ద ఉన్న దానికి రెండింతలు ప్రసాదిస్తాడు. ఈ చివరి భాగం చదువుతూ ఉంటే, అయ్యూబ్, దేవుడు ఇద్దరూ షైతాన్ చేసిన ఛాలెంజిని ఎదుర్కోవడంలో విఫలమయిపోతారని, కేవలం తన మాట దక్కించుకోవడానికి దేవుడు మంద లింపులతో, దండనలతో, క్షమాభిక్ష తప్ప గత్యంతరంలేని పరిస్థితి అతనికి కల్పించి, అలా క్షమాపణ అర్థించగానే దాన్ని స్వీకరిస్తాడు, అలా షైతాన్ సమక్షంలో తనకు తలవంపులు కాకుండా జాగ్రత్తపడతాడన్నట్లు అనిపిస్తుంది.

ఈ యోబు గ్రంథం స్వయంగా చాటిచెబుతోంది, అది దైవగ్రంథమూ కాదు, హజ్రత్ అయ్యూబ్ (అ) వచనమూ కాదు. ఇది హజ్రత్ అయ్యూబ్ కాలం నాటిది కూడా కాదు. ఆయన తరువాత శతాబ్దాల అనంతరం ఎవరో అయ్యూబ్ గాథను ఆధారంగా తీసుకుని "యూసుఫ్ జులైఖా గాథ" లాగానే ఒక గాథ వ్రాశాడు. అందులో, అయ్యూబ్, ఎలీఫజు తేమానీ, షూహీ బిల్దదు, నయమాతీ జోఫరు, బరకయేలు బూజీ కుమారుడు ఎలీహు లాంటి కొన్ని పాత్రల్ని పెట్టాడు; వారి నోట విశ్వ వ్యవస్థను గురించి వాస్తవంగా తన ఫిలాసఫిని జొప్పిస్తాడు. అతని కవితా ప్రతిభ, అతని భావ పటిమలను ఎంతగానయినా పొగడ వచ్చు. కాని పరిశుద్ధగ్రంథం సంకలనంలో, ఒక దైవ గ్రంథం రూపంలో దానికి చోటు కల్పించడం అర్థరహితం. "యూసుఫ్ జులైఖా" గాథతో హజ్రత్ యూసుఫ్ చరిత్రకు సంబంధమే లేదు. అలాగే అయ్యూబ్ (అ) చరిత్రతో ఈ గ్రంథానికీ సంబంధమే లేదు. మహా అయితే, ఈ గ్రంథం ప్రారంభంలోనూ చివరి భాగంలోనూ ఉన్న సంఘటనలలో నిజమయిన చరిత్రకు సంబంధించిన ఒక అంశం ఉందని చెప్పవచ్చు. ఆ అంశం కవిగారు ఆనాడు ప్రసిద్ధమయిన నోటి ఉల్లేఖనాల ద్వారానయినా గ్రహించి ఉండవచ్చు,

فَاسْتَجَبْنَا لَهُ وَنَجَّيْنٰهُ مِنَ الْغَمِّ ۭ وَكَذٰلِكَ نُـْۨجِي الْمُؤْمِنِيْنَ ۝

అప్పుడు మేము అతని ప్రార్థనను స్వీకరించాము, అతనికి దుఃఖం నుండి విముక్తిని కలిగించాము. ఇదేవిధంగా మేము విశ్వాసులను రక్షించుకుంటూ ఉంటాము.

లేదా ఏదయినా దైవ గ్రంథం నుండి గ్రహించీ ఉండవచ్చు, అది ఇప్పుడు అలభ్యమయిపోయి ఉంటుంది.

80. వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం. 4, మర్యమ్ : పాదసూచిక 33.

81. (మూలంలో ذوالكفل **"జుల్‌కిఫ్ల్"** అనే పేరుంది) 'జుల్ కిఫ్ల్' అన్న దానికి శాబ్దిక అనువాదం, భాగ్యవంతుడు అని. ఉద్దేశం, నైతిక పెద్దరికం, పారలౌకిక పుణ్యఫలం రీత్యా సౌభాగ్యవంతుడు, ప్రాపంచిక ప్రయోజనాలు, లాభాల దృష్ట్యా కాదు. ఇది ఆ మహనీయుని పేరు కాదు, బిరుదు. దివ్యఖుర్ఆన్‌లో రెండు చోట్ల ఆయన ప్రస్తావన వచ్చింది. రెండు చోట్లా ఆయన్ని అదే బిరుదుతో పేర్కొనడం జరిగింది; అసలు పేరు ప్రస్తావించలేదు.

వ్యాఖ్యాతల అభిప్రాయాలు చాలా భిన్నంగా ఉన్నాయి. ఈ మహనీయుడెవరో ఏ దేశం, ఏ జాతికి చెందినవారో, ఏ కాలపు వారో తేలకపోవడంతో అనిశ్చితతే మిగిలింది. ఒకరు ఇది హజ్రత్ జక్రియ్యాకు రెండవ పేరు అని అంటారు (వాస్తవానికి ఇది స్పష్టంగా తప్పు, ఎందుకంటే ఆయన ప్రస్తావన వేరుగా మున్ముందు రాబోతోంది); కొందరు ఈయన్ని హజ్రత్ ఇల్యాస్ అని అంటారు, మరొకరు 'యోషె బిన్ నూన్' అని అంటారు, మరొకరు 'అల్ యస్అ' అని అంటారు (ఇది కూడా తప్పే, సాద్ సూరాలో ఈయన ప్రస్తావన వేరుగా, జుల్‌కిఫ్ల్ ప్రస్తావన వేరుగా చేయడం జరిగింది). మరి కొందరు ఈయన్ని అల్ యస్అకు ప్రతినిధిగా చెబుతారు, మరొకరి ప్రకారం, ఈయన హజ్రత్ అయ్యూబ్ కుమారుడు, ఆయన తరువాత ప్రవక్తగా నియుక్తులయ్యారు, ఈయన అసలు పేరు బిష్. 'ఆలూసీతనకృతి రూహుల్ ముఆనీ'లో వ్రాసిన దాని ప్రకారం, "యూదులు యెహెజ్కేలు ప్రవక్త" అని అంటారు. బనీ ఇస్రాయీల్ బందీగా ఉన్న కాలంలో ఈయన (క్రీ.పూ. 597లో) ప్రవక్తగా నియుక్తులయ్యారు. ఖాబూర్ కాలువ గట్టున ఒక ప్రదేశంలో ప్రవక్త బాధ్యతలు నిర్వర్తించేవారు."

ఈ విభిన్న అభిప్రాయాల దృష్ట్యా నిశ్చయంగానూ, విశ్వసనీయంగాను ఈయన ఫలానా ప్రవక్త అని చెప్పలేము. ఆధునిక వ్యాఖ్యాతలు యెహెజ్కేలు ప్రవక్త అన్న భావం పట్ల మొగ్గు చూపారు. ఈ అభిప్రాయాన్ని స్థిరపరచడానికి సహేతుకమయిన ఆధారమేదీ మాకు లభించలేదు. అయినప్పటికీ ఏదయినా ఆధారం దొరికినట్లయితే ఈ అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వవచ్చు. ఎందుకంటే, బైబిల్‌లోని యెహెజ్కేలు గ్రంథాన్ని పరిశీలిస్తే ఆయన, ఈ ఆయత్‌లో అభివర్ణించిన ప్రశంసకు నిజంగానే అర్హులని తెలుస్తోంది, అంటే సహనశీలురు, సద్వర్తనులు అన్నది. ఎరూషలేము చివరిసారిగా నాశనమయినప్పుడు, అంతకు ముందు బఖ్త్ నస్ర్ చేతిలో బంధింపబడిన వారిలో ఈయనా ఉన్నారు. బఖ్త్ నస్ర్, ఇరాక్‌లో ఇస్రాయీలీ ఖైదీలను ఖాబూర్ నదీ గట్టున ఒక వలస ప్రాంతంలో ఆవాసమేర్పరిచాడు, దాని పేరే 'తల్‌అబీబ్' (Tel Aviv– తెల్ అవీవ్). ఆ ప్రదేశంలోనే క్రీ.పూ. 594లో హజ్రత్ యెహెజ్కేలు దైవదౌత్యపు బాధ్యతలపై నియుక్తులయ్యారు. అప్పుడు ఆయన వయసు 30 ఏళ్లు. ఆయన 22 ఏళ్ళు నిరంతరాయంగా ఒక వైపున ఆపదలో చిక్కుకున్న ఇస్రాయీలీయులను, మరో ప్రక్కన ఎరూషలేములోని ఏమరుపాటుకు గురయి మత్తులో పడి ఉన్న పౌరులను, పరిపాలకులను హెచ్చరించే సేవల్లో నిమగ్నులయి ఉన్నారు. ఈ మహత్కార్యంలో ఆయన గారి నిమగ్నత స్థితి ఎలా ఉండేదంటే, దైవదౌత్యపు 9వ ఏట, ఆయన స్వయంగా 'కనులకింపైనది'గా పేర్కొనే ఆయన భార్య మరణిస్తారు. జనం ఆయన ఓదార్పునకు గుమికూడితే ఆయన తన బాధను వదలి సముదాయానికి, వారికి

وَزَكَرِيَّآ اِذْ نَادٰى رَبَّهٗ رَبِّ لَا تَذَرْنِيْ فَرْدًا وَّاَنْتَ خَيْرُ الْوٰرِثِيْنَ ۝٨٩

فَاسْتَجَبْنَا لَهٗ ۡ وَوَهَبْنَا لَهٗ يَحْيٰى وَاَصْلَحْنَا لَهٗ زَوْجَهٗ ۭ اِنَّهُمْ كَانُوْا

يُسٰرِعُوْنَ فِي الْخَيْرٰتِ وَيَدْعُوْنَنَا رَغَبًا وَّرَهَبًا ۭ وَكَانُوْا لَنَا خٰشِعِيْنَ ۝٩٠

89 - 90 మరి జకరియ్యాను (గుర్తుకు తెచ్చుకోండి), అప్పుడు అతను తన ప్రభువుకు నివేదించుకున్నాడు, "ప్రభూ, నన్ను ఒంటరిగా వదలిపెట్టకు, మరి అత్యుత్తమ వారసుడవయితే నీవే." కాగా మేము అతని ప్రార్థనను స్వీకరించాము, అతనికి యహ్యాని ప్రసాదించాము, అతని అర్ధాంగిని అతని కోసం నయము చేశాము.[86] వీరు సత్కార్యాచరణలో చురుకుగా శ్రమించేవారు, మమ్మల్ని మక్కువతోనూ, భీతితోనూ వేడుకునేవారు, మా సమక్షంలో వినమ్రులయి ఉండేవారు.[87]

దాపురించబోతోన్న దేవుని శిక్ష పట్ల భయపెట్టడం మొదలెడతారు (యెహెజ్కేలు 24 : 15-27). బైబిల్‌లోని యెహెజ్కేలు గ్రంథం అధ్యయనం వల్ల నిజంగానే ఇది దైవగ్రంథం, దైవవాణిని తలపింపజేసే గ్రంథాలలో ఒకటి అని అనిపిస్తుంది.

82. అంటే, హిజ్రత్ యూనుస్ అని ఉద్దేశం. ఒక్కోచోట ఆయన పేరు ప్రస్తావించబడింది, మరోచోట ఆయన్ని 'జున్నూన్' అనీ, 'సాహెబుల్ హూత్' (చేపవాడు) అనే బిరుదుతో పిలువడం జరిగింది. 'చేపవాడు' అంటే ఆయన చేపలు పట్టేవారో లేదా చేపలు అమ్మేవారో అని అర్థం కాదు, దానికి కారణం మరొకటుంది. దైవాదేశం మేరకు ఒక చేప ఆయన్ని మింగివేసింది. సాఫ్ఫాత్ సూరా 142వ ఆయత్‌లో ఈ ప్రస్తావన ఉంది. వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం. 3 యూనుస్ : పాదసూచికలు 98-100; సం. 7, అస్సాఫ్ఫాత్: పాదసూచికలు 77-85).

83. అంటే, ఆయన తన జాతి వారల పట్ల ఆగ్రహం చెంది వెళ్ళిపోయారు. దైవం తరఫున హిజ్రత్ చేసి (వలస) వెళ్ళే ఆదేశం రాకపూర్వమే, ఆ విధంగా ఆయన తన బాధ్యతను వదలివెళ్ళడం ధర్మసమ్మతం అవకపూర్వమే ఆయన వెళ్ళిపోయారు.

84. ఈ జాతిపైన ఎలాగూ శిక్షపడబోతోంది, ఇక నేను వెళ్ళి ఎక్కడయినా రక్షణ పొందాలి, అలా నేను కూడా శిక్షకులోనవకుండా చూసుకోవాలి అని ఆయన తలచారు. ఈ విషయం దాని స్థానాన అదయితే తప్పుకాదు, కాని దైవప్రవక్త దైవాదేశం లేకుండా తన బాధ్యతను వదలి వెళ్ళడం దైవం తప్పు పట్టవలసిన విషయమే.

85. అంటే, చేప కడుపులో నుంచి, అది స్వయంగా చీకటిగా ఉండేది, సముద్రపు చీకట్లు అదనం.

86. వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం : సం. 1, ఆలి ఇమ్రాన్: 37-41; సం. 4, మర్యమ్ : 2-15 (పాదసూచికలతోపాటు). భార్యను నయము చేయడం అంటే ఆవిడ గొడ్రాలుతనాన్ని దూరంచేయడం, వృద్ధ వయసు ఉన్నప్పటికీ గర్భధారణకు యోగ్యురాలుగా చేయడం. "ఉత్తమవారసుడవయితే నీవేగా" అంటే నీవు సంతానాన్ని ప్రసాదించకపోయినా బాధలేదు, నీ పరిశుద్ధ అస్తిత్వం చాలు వారసత్వానికి.

87. ఈ పూర్వాపరాల మధ్యన దైవప్రవక్తల ప్రస్తావన చేయబడిన ఉద్దేశాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకోండి. హిజ్రత్ జకరియ్యా ఘటనను ప్రస్తావించడం ద్వారా బోధపరచదలచింది, ఈ ప్రవక్తలందరు కేవలం దైవ దాసులు, మానవులు మాత్రమే, దైవత్వపు ఛాయ కూడా వారిలో ఏ మాత్రం లేదు; ఇతరులకు సంతానం ఇచ్చే వారు కాదు, వాస్తవంగా సంతానం కొరకు స్వయంగా అల్లాహ్ సన్నిధిలో చేయిచాచి అర్థించేవారు అన్న

وَالَّتِيٓ أَحۡصَنَتۡ فَرۡجَهَا فَنَفَخۡنَا فِيهَا مِن رُّوحِنَا وَجَعَلۡنَٰهَا وَٱبۡنَهَآ ءَايَةٗ لِّلۡعَٰلَمِينَ ۝٩١

91 మరి ఆ మహిళామణి, తన శీలాన్ని రక్షించుకున్నావిడ.[88] మేము ఆమెలోకి మా ఆత్మలో నుంచి ఊదాము, [89] ఇంకా ఆమెను, ఆమె కుమారుణ్ణీ ప్రపంచం మొత్తానికి సూచనగా చేశాము.[90]

విషయాలే. మహనీయ యూనుస్ ప్రస్తావనకు కారణం ఏమిటంటే, ఒక ప్రవక్త పరమ దీక్షాపరాయణుడయి నప్పటికీ ఆయన వల్ల తప్పు దొరలినప్పుడు ఆయన్ని పట్టు కోవడం జరిగింది; మరాయన తన ప్రభువు సమక్షంలో వినమ్రుడయినపుడు ఆయన్ని అనుగ్రహించడమూ జరిగింది – అదీ, చేప కడుపులో నుంచి సజీవంగా వెలికి తీయడం ద్వారా. హజ్రత్ అయ్యూబ్ ప్రస్తావన చేయ డానికి కారణం, దైవ ప్రవక్త విపత్తుకు గురవడం వింత యిన విషయం కాదు. ప్రవక్త విపత్తుకు గురయినప్పుడల్లా నివారణకు అతను దైవసన్నిధిలోనే చెయ్యి చాపుతాడు. ఆయన ఇతరులకు నివారణ కలిగించేవాడు కాడు, నివారణ కొరకు దైవాన్ని అర్థించేవాడు అన్న విషయాలే. ఈ విషయాలన్నింటితోపాటు ఒక వైపున, ఈ ప్రవక్త లందరూ దేవుని ఏకత్వాన్ని నమ్మేవారని, వారు తమ అవసరాల కొరకు ఆ ఒక్క దైవం సమక్షంలో తప్ప మరెవరి ఎదుటా విన్నవించుకునేవారు కారు అనే వాస్తవాన్నీ బోధపరచడం. మరో వైపున అల్లాహ్ సదా అసాధారణ రీతిలో తన ప్రవక్తలకు సహాయం చేస్తూ వచ్చాడు, ప్రారంభంలో ఎటువంటి పరీక్షలకు గురికావలసి వచ్చినా, చివరికి వారి ప్రార్థనలు మహిమోపేతంగా నెరవేరాయి అనే సత్యాన్ని ఎత్తి చూపడం కూడా వీటి ఉద్దేశ్యమే.

88. అంటే, హజ్రత్ మర్యమ్ (అలైహస్సలామ్) అని ఉద్దేశం.

89. మహనీయ ఆదమ్ (అ)ని గురించి కూడా ఇలాగే సెలవీయడం జరిగింది, "నేను మట్టితో ఒక మనిషిని చేయబోతున్నాను, కాగా "దైవదూతలారా, నేను మనిషి నిర్మాణం పూర్తి చేసి అందులో నా ఆత్మలో నుంచి ఊదిన తరువాత మీరు అతని ఎదుట సజ్దా చేస్తూ లొంగిపోవాలి" (సాద్ 71-72). ఇదే మాట హజ్రత్ ఈసా (అ)ని గురించి విభిన్న సందర్భాలలో సెలవీయడం జరిగింది, "అల్లాహ్ సందేశహరుడు, మర్యమ్ వైపునకు పంపబడిన దేవుని ఆదేశం, దేవుని పక్షాన ఒక ఆత్మ" (నిసా: 171). "ఇమ్రాన్ కూతురు మర్యమ్ తన శీలాన్ని రక్షించుకున్న మహిళ, కాగా మేము ఆమెలో మా ఆత్మ నుండి ఊదాము" (తహ్రీమ్: 12). దీనితోపాటు మరో విషయం కూడా దృష్టిలో ఉండాలి. అల్లాహ్ హజ్రత్ ఈసా పుట్టుకను, హజ్రత్ ఆదమ్ పుట్టుకను ఒక దానికొకటి పోలి ఉన్నట్లు పేర్కొన్నాడు. ఆలి ఇమ్రాన్‌లో "ఈసా పోలిక అల్లాహ్ దృష్టిలో ఆదమ్ వంటిది, అల్లాహ్ అతన్ని మట్టితో సృజించి 'ఉనికిలోకి రా' అని ఆదేశించగానే అతను రూపొందాడు" (ఆలి ఇమ్రాన్ : 59). ఈ ఆయత్‌లను పరిశీలిస్తే బోధపడే దేమిటంటే, సాధారణ సృష్టి విధానం ద్వారా అల్లాహ్ దేన్నయినా నేరుగా తన ఆదేశం ద్వారా ఉనికిలోకి తెచ్చి జీవితం ప్రసాదించినప్పుడు ఆ ప్రక్రియను "తన ఆత్మ నుండి ఊదడం" అనే పదాల ద్వారా అన్వయింపజేస్తాడు. ఆ ఆత్మను అల్లాహ్‌కు చెందినదిగా పేర్కొనడానికి కారణం, బహుశా దాన్ని ఊదడం అనేది మహత్త్వం వంటి అసాధారణమయిన గొప్పదనం కలిగి ఉండటం కావచ్చు. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ అవగాహనం, సం.5: అన్‌నిసా : పాదసూచికలు 212, 213)

90. అంటే, వీరిద్దరు, తల్లీ కొడుకులు దైవంలోనో దైవత్వంలోనో భాగస్వాములు కారు. నిజానికి వీరు దేవుని సూచనల్లో ఒక సూచన మాత్రమే. వీరిని "సూచన" అని ఏ భావంలో అనడం జరిగిందో వివరాలకు చూడండి: ఖుర్ఆన్ అవగాహనం, సం.4 – మర్యమ్ : పాదసూచిక 21; సం.5, అల్ మూ'మినూన్ : పాదసూచిక 43)

إِنَّ هَٰذِهِۦٓ أُمَّتُكُمْ أُمَّةً وَٰحِدَةً وَأَنَا۠ رَبُّكُمْ فَٱعْبُدُونِ ﴿٩٢﴾ وَتَقَطَّعُوٓا۟ أَمْرَهُم
بَيْنَهُمْ ۖ كُلٌّ إِلَيْنَا رَٰجِعُونَ ﴿٩٣﴾ فَمَن يَعْمَلْ مِنَ ٱلصَّٰلِحَٰتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا ع ٦ ١٨
كُفْرَانَ لِسَعْيِهِۦ ۖ وَإِنَّا لَهُۥ كَٰتِبُونَ ﴿٩٤﴾ وَحَرَٰمٌ عَلَىٰ قَرْيَةٍ أَهْلَكْنَٰهَآ أَنَّهُمْ لَا
يَرْجِعُونَ ﴿٩٥﴾ حَتَّىٰٓ إِذَا فُتِحَتْ يَأْجُوجُ وَمَأْجُوجُ وَهُم مِّن كُلِّ حَدَبٍ يَنسِلُونَ ﴿٩٦﴾

92 - 103 ఈ మీ సముదాయం వాస్తవానికి ఒకే సముదాయం, మరి నేను మీ ప్రభువును, కనుక మీరు నన్నే ఆరాధించండి. కాని (ఇదీ జనుల నిర్వాకమే) వారు తమలో తాము, తమ ధర్మాన్ని ముక్కలు చెక్కలు చేసుకున్నారు[91]–అందరూ మా వైపునకే మరలవలసి ఉంది. (ع 6) ఇక సదాచారవర్తనులు, విశ్వాసులయిన పక్షంలో వారి ఆచరణకు గుర్తింపు లభించకపోదు, దాన్ని మేము గ్రంథస్థం చేసే పెడుతున్నాము. మేము ఏ జనావాసాన్ని నిర్మూలించామో అది మళ్ళీ మరలగలగడం అనేది అసంభవం.[92] చివరికి 'యాజూజ్' 'మాజూజ్'లు విడుదల చేయబడినప్పుడు, ప్రతి ఎత్తు ప్రదేశం నుండి వారు బయలు వెడలినప్పుడు,

91. ఇక్కడ 'మీరు' అన్న సంబోధన మానవులందరికీ వర్తిస్తుంది. భావమేమిటంటే, మానవులారా, మీరంతా యదార్థానికి ఒకే సముదాయం, ఒకే అనుచర సంఘంగా ఉండేవారు. ప్రపంచంలో ప్రవక్తలు ఎందరు వచ్చినా వారంతా ఒకే ధర్మం అందజేశారు. ఆ అసలు ధర్మం ఏమిటంటే, కేవలం ఒక్క అల్లాహ్ మటుకే మానవుల ప్రభువు, ఆ ఒక్క దైవాన్నే సేవించాలి, పూజించాలి అన్నది. తరువాత పుట్టిన మతాలన్నీ ఈ ధర్మాన్ని చెరిపి రూపొందించుకున్నవే. ఇందులోని ఒక అంశాన్ని ఒకరు గ్రహిస్తే మరో అంశాన్ని మరొకరు గ్రహించారు. పైగా ప్రతి ఒక్కరూ అందులోని ఒక్క అంశాన్ని తీసుకుని దానితోపాటు మరెన్నో అంశాలు తమ తరఫున చేర్చు కున్నారు. ఈ విధంగా ఈ అసంఖ్యాకమయిన సముదాయాలు ఉనికిలోకి వచ్చాయి. ఇప్పుడు ఫలానా ప్రవక్త ఫలానా మతాన్ని స్థాపించాడని, ఫలానా ప్రవక్త ఫలానా మతానికి పునాది వేశాడని, మానవాళిలో ఈ సముదాయాలు, మతాలు ప్రవక్తలు సృష్టించినవేనని భావించడం కేవలం తప్పుడు అభిప్రాయం. విభిన్న సముదాయాలు తమ్ము తాము విభిన్న కాలాలకు, విభిన్న దేశాల ప్రవక్తలకు చెందినవిగా చెప్పుకున్నంత మాత్రాన ఈ విషయం సముదాయాల, మతాల ఈ వైవిధ్యం ప్రవక్తలు సృష్టించినదని అనడానికి ఆధారం కాదు. ఒకే దైవం పంపిన ప్రవక్తలు అనేక విభిన్న మతాలూ సృష్టించలేదు, ఒకే దైవం తప్ప మరొకరి దాస్యమూ నేర్పలేదు.

92. ఈ ఆయత్‌కు మూడు అర్థాలు :

ఒకటి, ఒక జాతిపైన ఒకసారి దైవశిక్ష అవతరిస్తే అది మళ్లీ ఎన్నడూ పైకి లేవజాలదు. దాని పునరుజ్జీవనం, దాని నవజీవనం సాధ్యం కాదు.

రెండు, ఒక జాతి అంతమయిపోయిన తరువాత మళ్ళీ ఈ ప్రపంచంలోకి అది మరలిరావడం, దానికి మరోసారి పరీక్షా వ్యవధి ప్రాప్తమవడం అసాధ్యం. ఆ తరువాత అల్లాహ్ న్యాయస్థానంలో మటుకే అది ప్రత్యక్షమవుతుంది.

మూడు, ఒక జాతి దురాగతాలు దుర్వర్తనలు, అతిక్రమణలు, సత్యమార్గదర్శకత్వం పట్ల నిరంతర వైముఖ్యం హద్దులు మీరి ఆపైన అల్లాహ్ దాని వినాశాన్ని నిర్ణయించినట్లయితే, తిరిగి దైవం వైపునకు మరలే, పశ్చాత్తాపంతో క్షమాపణ అర్థించే అవకాశం దానికి ఇవ్వడం జరగదు. ఆ తరువాత మార్గవిహీనత నుండి సన్మార్గం వైపునకు మరలడం దానికి ఇక సాధ్యమవదు.

وَاقْتَرَبَ الْوَعْدُ الْحَقُّ فَإِذَا هِيَ شَاخِصَةٌ أَبْصَارُ الَّذِينَ كَفَرُوا يَا وَيْلَنَا قَدْ
كُنَّا فِي غَفْلَةٍ مِّنْ هَٰذَا بَلْ كُنَّا ظَالِمِينَ ﴿٩٧﴾ إِنَّكُمْ وَمَا تَعْبُدُونَ مِن دُونِ اللَّهِ حَصَبُ
جَهَنَّمَ أَنتُمْ لَهَا وَارِدُونَ ﴿٩٨﴾ لَوْ كَانَ هَٰؤُلَاءِ آلِهَةً مَّا وَرَدُوهَا وَكُلٌّ فِيهَا خَالِدُونَ ﴿٩٩﴾

సత్యవాగ్దానం నెరవేరే సమయం దగ్గరపడినప్పుడు[93] తిరస్కారానికి ఒడిగట్టినటువంటివారి కనుగుడ్లు అకస్మాత్తుగా చీల్చుకు బయటపడిపోతాయి. అప్పుడు వారనుకుంటారు, "అయ్యో, మా దౌర్భాగ్యం పాడుగాను, మేము ఈ విషయం పట్లనే ఏమరుపాటుకు లోనయి ఉన్నాము, అంతేకాదు, మేము నికృష్టమయిన దోషులము."[94] నిస్సందేహంగా మీరున్నూ దైవాన్ని కాదని మీరు పూజించే ఆరాధ్యులునూ నరకానికి సమిధలు, అక్కడికే మీరూ చేరవలసి ఉంది.[95] ఇవి నిజంగానే దైవాలయి ఉన్నట్లయితే అక్కడికి చేరేవి కావు. ఇక అందరూ అందులోనే సదా ఉండవలసి ఉంటుంది.

93. యాజూజ్, మాజూజ్‌కు సంబంధించిన వివరాలు కహ్ఫ్ సూరా పాదసూచికలు 62, 69లో వచ్చాయి. వారిని వదలిపెట్టడం అంటే భావం, క్రూరమృగం ఏదయినా అకస్మాత్తుగా బంధనాల నుండి లేదా బోనులో నుండి విడుదలయినట్టు వారు ప్రపంచం మీదికి విరుచుకుపడతారన్నది. "సత్యవాగ్దానం నెరవేరే సమయం దగ్గర పడటం" అనే సంకేతం యాజూజ్, మాజూజ్‌ల విశ్వ వ్యాప్తమయిన ఈ దాడి అంతిమ కాలంలో జరుగుతుందనీ, ఆ తరువాత ఇక త్వరగానే ప్రళయం వచ్చేస్తుంది అనీ స్పష్టంగా సూచిస్తోంది. ప్రవక్త మహనీయుల ఒక ప్రవచనం ఈ భావాన్ని మరింత విడమర్చి తెలుపుతుంది. అది హుజైఫా బిన్ ఉసైదుల్ గిఫారి ఉల్లేఖించగా 'ముస్లిమ్'లో ఉటంకించబడింది. అందులో ప్రవక్త మహనీయులు ఇలా సెలవిచ్చారు, "ప్రళయం నెలకొనే ముందు మీరు పది సూచనలు చూస్తారు. అంతవరకు అది నెలకొనదు. అవి : 1. పొగ, 2.దజ్జాల్, 3.దాబ్బతుల్ అర్ద్ (భూజంతువు), 4. పశ్చిమం నుండి సూర్యోదయం, 5. మర్యమ్ సుతుడు ఈసా అవతరణ, 6. యాజూజ్, మాజూజ్‌ల దాడి, పెద్ద ఎత్తున జరిగే మూడు నేల కూరుకుపోవడాలు (Land slides), 7. ఒకటి తూర్పున, 8. మరొకటి పడమరన, 9. మూడవది అరేబియా ద్వీపకల్పంలో. చివరగా 10.యమన్‌లో మహాగ్ని చెలరేగుతుంది, అది జనాన్ని పునరుత్థాన స్థలి వైపునకు తోలుతుంది (అంటే ఆ తరువాత ప్రళయం సంభవిస్తుంది). మరో హదీసులో యాజూజ్, మాజూజ్‌ల దాడిని ప్రస్తావించి ప్రవక్తశ్రీ (స) ఇలా సెలవిచ్చారు, "అప్పుడు ప్రళయం మరీ చేరువలో ఉంటుంది, నెలలు నిండిన గర్భిణి స్త్రీలా–ఎప్పుడు ప్రసవిస్తుందో చెప్పలేము, పగలో రాత్రో అన్నట్టు." కాని దివ్యఖుర్‌ఆన్‌లోనూ, హదీసుల్లోనూ యాజూజ్, మాజూజ్‌లను గురించి చెప్పిన దాన్నిబట్టి వారుభయులు సమైక్యంగా ఉంటారని, సమిష్టిగా ప్రపంచం మీద విరుచుకుపడతారని ద్యోతకమవడంలేదు. ప్రళయ కాలానికి సమీపంలో ఈ ఉభయులూ తమలో తామే పోరాడుకోవడం, ఆ తరువాత వారి ఈ యుద్ధం విశ్వజనీన కల్లోలానికి కారణభూతమవడం కూడా సంభవమే.

94. "ఏమరుపాటు" అన్న దానిలో ఒక విధంగా సాకు చెప్పే ధోరణి కానవస్తుంది. అందువల్ల వారు తమ ఏమరుపాటును ప్రస్తావించిన తరువాత తమకు తామయి నేరుగా ఒప్పుకుంటారు, ప్రవక్తలు ఈ దినం గురించి మమ్మల్ని హెచ్చరించారు, అందువల్ల నిజానికి మేము ఏమరుపాటులోపడి ఎరుకలేమికి గురయి లేము, వాస్తవంగా మేము దోషులము అని.

95. ఉల్లేఖనాల ప్రకారం, ఈ ఆయత్ విని 'అబ్దుల్లా బిన్ అజ్జలఅం' ఆక్షేపించాడు, ఈ విధంగానయితే కేవలం మా ఆరాధ్యులే కాదు క్రీస్తు, ఉజైర్, దైవదూతలు కూడా

لَهُمْ فِيهَا زَفِيرٌ وَّهُمْ فِيهَا لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾ إِنَّ الَّذِينَ سَبَقَتْ لَهُم مِّنَّا الْحُسْنَىٰ ۙ أُولَٰئِكَ
عَنْهَا مُبْعَدُونَ ﴿١٠١﴾ لَا يَسْمَعُونَ حَسِيسَهَا ۖ وَهُمْ فِي مَا اشْتَهَتْ أَنفُسُهُمْ خَالِدُونَ ﴿١٠٢﴾
لَا يَحْزُنُهُمُ الْفَزَعُ الْأَكْبَرُ وَتَتَلَقَّاهُمُ الْمَلَائِكَةُ هَٰذَا يَوْمُكُمُ الَّذِي كُنتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾

వారక్కడ ఫూత్కారాలు[96] కొడుతూ ఉంటారు, ఫలితంగా ఒక్క మాటా చెవికి ఎక్కదు. పోతే, ఎవరికయితే శుభం జరుగాలని మా పక్షాన ముందే నిర్ణయమయిపోయిందో వారు నిశ్చయంగా దానికి దూరంగా ఉంచబడతారు;[97] దాని చిరు సడి కూడా వారు వినరు. వారు చిరకాలానికి గాను తమ మనోభిరామమయిన వస్తువుల మధ్యనే గడుపుతారు. ఆ అత్యంత ఆందోళనకరమయిన సమయం కూడా వారిని ఏ మాత్రం వ్యాకులపడచేయదు,[98] దైవదూతలు ముందుకు వచ్చి వారిని సాదరంగా తోడ్కొని వెడతారు, "ఈ రోజు మీ రోజు, దీన్ని గురించే మీకు వాగ్దానం చేయబడేది."

నరకంలోకే పోతారు. ఎందుకంటే ప్రపంచంలో వారినీ ఆరాధించడం జరుగుతుంది అని. దీని మీద ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు, "అవును, దైవానికి బదులుగా తనను ఆరాధించాలని అభిలషించిన ప్రతి వ్యక్తీ తనను ఆరాధించిన వారితోపాటే ఉంటాడు." దీన్నిబట్టి తెలిసేదేమిటంటే, ఎవరయితే దేవుని దాసులయిన మానవులకు దైవభక్తిని బోధించారో వారినే జనులు ఆరాధ్యులుగా చేసుకున్నారు; ఇలాంటి వారూ లేదా ప్రపంచంలో తమ ఇష్టం, సమ్మతి, ప్రమేయం లేకుండానే తమ ఆరాధన జరుగుతుందని తెలియని అమాయకులయిన వారు – ఇలాంటి వారెవరూ నరకంలోకి పోయే కారణమేదీలేదు, ఎందుకంటే వారు ఈ షిర్క్ (బహుదైవారాధన)కు అసలు బాధ్యులేకారు. అయితే స్వయంగా తాము ఆరాధ్యులవ్వాలని ప్రయత్నిం చిన వారు, మానవులు జరిపే ఈ బహుదైవారాధనలో వాస్తవంగా తమ పాత్ర ఉన్న వారు–వారంతా తమ ఆరాధకులతో పాటు నరకంలోకి వెడతారు. అలాగే, తమ స్వప్రయోజనాల కొరకు దైవేతర శక్తుల్ని ఆరాధ్యులుగా రూపొందించిన వారు కూడా నరకవాసులవుతారు, ఎందుకంటే ఇటువంటి పరిస్థితిలో వీరే బహుదైవారాధకుల అసలయిన ఆరాధ్యులుగా పరిగణించబడతారు; ఈ దుర్మార్గులు బాహ్యంలో ఎవరినయితే ఆరాధ్యులుగా నిలబెట్టారో వారు అసలు ఆరాధ్యులుకారు. షైతాన్ కూడా ఈ కోవకు చెందినవాడే. వీడి ప్రేరణ వల్ల ఎవరినయితే ఆరాధ్యులుగా చేయడం జరుగుతుందో వారు ఆ నిజమయిన ఆరాధ్యులు కారు, ఈ షైతానే ఆ ఆరాధ్యుడు, వీడి ఆదేశపాలనలోనే ఈ చర్యకు పాల్పడతారు జనం. ఇంతేకాక శిలాప్రతిమలు, చెక్కబొమ్మలు, ఇతర ఆరాధ్య వస్తువుల్ని సయితం బహుదైవారాధకులతోపాటు నరకంలో పడవేయటం జరుగుతుంది. ఆ విధంగా అవన్నీ నరకాగ్ని మరింతగా ప్రజ్వరిల్లేందుకు కారణమవుతాయి; తాము తమకు సిఫారసు చేస్తాయని నమ్ముకున్నవన్నీ తమ మీద యాతనా తీవ్రతకు కారణమవడాన్ని చూసి బహుదైవారాధకులు మరింతగా కుమిలిపోతారు.

96. మూలంలో زَفِيرٌ **"జఫీర్"** అనే పద ప్రయోగం జరిగింది. తీవ్రమయిన వేడిమి, శ్రమ, అలసట కలిగిన స్థితిలో మనిషి దీర్ఘశ్వాస పీల్చి దాన్ని బుసలా ఫూత్కరించి వదలడాన్ని అరబీలో 'జఫీర్' అని అంటారు.

97. ప్రపంచంలో సదాచారాన్ని, శుభప్రదమయిన మార్గాన్ని అవలంబించిన జనులు అన్నది దీని ఉద్దేశం. ఇలాంటి వారి విషయంలో అల్లాహ్ మొదటే వాగ్దానం చేశాడు, వీరు దైవశిక్ష నుండి రక్షణ, మోక్షం పొందుతారని.

98. అంటే, పునరుత్థాన దినం, దైవం సమక్షంలో

يَوْمَ نَطْوِي السَّمَاءَ كَطَيِّ السِّجِلِّ لِلْكُتُبِ ۚ كَمَا بَدَأْنَا أَوَّلَ خَلْقٍ نُّعِيدُهُ ۚ
وَعْدًا عَلَيْنَا ۚ إِنَّا كُنَّا فَاعِلِينَ ﴿١٠٤﴾ وَلَقَدْ كَتَبْنَا فِي الزَّبُورِ مِن بَعْدِ
الذِّكْرِ أَنَّ الْأَرْضَ يَرِثُهَا عِبَادِيَ الصَّالِحُونَ ﴿١٠٥﴾ إِنَّ فِي هَٰذَا لَبَلَاغًا لِّقَوْمٍ عَابِدِينَ ﴿١٠٦﴾

104 - 106 ఆ రోజున మేము పత్రాల గొట్టంలో పుటలకు పుటలే చుట్టివేసేలా, ఆకాశాన్ని చుట్టిపెట్టి నప్పుడు; ఏ విధంగానయితే తొలుత మేము సృష్టిక్రియను ప్రారంభించామో అదే విధంగా దాని పునః సృష్టిచేస్తాము. ఇదొక వాగ్దానం, మా బాధ్యత; ఎట్టి పరిస్థితిలోనూ ఈ పని మేము చేసి తీరవలసిందే. మరి జబూర్‌లోను మేము హితబోధన తరువాత ఇలా వ్రాసిపెట్టాము, భూ వారసులు మా సదాచారులయిన దాసులే కాగలరు అని. ఇందులో మహత్తర సమాచారముంది ఆరాధనాతత్పరులయిన జనుల కొరకు.[99]

హాజరయ్యే సమయం అన్నమాట. సాధారణ జనులకు అత్యంత ఆందోళన, ఇబ్బంది కలిగే కాలం అది; ఇలాంటి సమయంలో రుజువర్తనులకు సంతృప్తి, ప్రశాంతి ఆవరిస్తాయి. ఎందుకంటే అంతా వారు ఆశించినట్లే జరుగుతూ ఉంటుంది. విశ్వాసం, సత్కార్యాల నిధి వారు తీసుకుని ప్రపంచం నుండి సెలవు తీసుకున్నారు. అది ఆ సమయంలో దైవానుగ్రహం వల్ల వారికి ఓదార్పు నిస్తుంది. భయం, దుఃఖాలకు బదులు అది వారి హృదయా లలో ఆశను జనింపజేస్తుంది – అనతి కాలం లోనే తాము తమ కృషికి సద్ఫలితాలను ఆస్వాదించ బోతున్నామని.

99. ఈ ఆయత్ భావాన్ని గ్రహించడంలో కొందరు చాలా గట్టిగా దెబ్బతిని బోర్లాపడ్డారు. దీని ద్వారా వారు గ్రహించిన అర్థం, మొత్తం ఖుర్ఆన్‌ని వ్యతిరేకిస్తుంది, ధర్మ వ్యవస్థనంతటినీ సమూలంగా పెరికివేస్తుంది. వారు ఈ ఆయత్‌కు చెప్పే భావం ఏమిటంటే, ప్రపంచపు ప్రస్తుత జీవితంలో భూమికి వారసత్వం (అంటే ప్రభుత్వం, పరిపాలన, భూ వనరులపైన ఆధిపత్యం) కేవలం సజ్జనులకే ప్రాప్తమవుతుంది, వారికే అల్లాహ్ ఈ వరప్రసాదాన్ని అనుగ్రహిస్తాడు. ఆపైన ఈ ప్రాథమిక సూత్రానికి పర్యవసానంగా వారు ఈ భూవారసత్వాన్నే సద్వర్తన, దుర్వర్తనల మధ్య భేదాన్ని ప్రత్యేకతను నిర్ణయించే ప్రమాణంగా పరిగ్రహిస్తారు. ఎవరికి ఈ వారసత్వం లభిస్తుందో వారు సద్వర్తనులు, మరెవరికి లభించదో వారు దుర్వర్తనులు అనే ఫలితాన్ని వెల్లడిస్తారు. ఆ తరువాత వారు ఇంకా ముందుకు సాగి లోగడ ప్రపంచంలో భూవారసులయిన జాతులను పరిశీలిస్తారు, నేడు వారసులయిన వారినీ పరిశీలిస్తారు. ఇక్కడ తిరస్కారులు, బహుదైవారాధకులు, నాస్తికులు, పాపాతురులు, దుర్మార్గులు–అందరూ ఈ వారసత్వాన్ని ముందు కూడా పొందుతూ ఉండేవారు నేడు కూడా పొందుతున్నారు అని కనుగొంటారు. ఖుర్ఆన్ అతి స్పష్టంగా తిరస్కారమని, మహాపాపమని, దుర్మార్గమని, అతిక్రమణ అని, దౌష్ట్యమని అభివర్ణించే గుణాలు లక్షణాలు ఏ జాతులలో మునుపు కూడా కానవచ్చేవో, నేడు కూడా అగుపిస్తున్నాయో అవి ఈ 'వారసత్వం' పట్ల ఉపేక్షకు గురికాలేదు, నిజానికి దాన్ని వారికి అనుగ్రహించడం జరిగింది, నేడు కూడా అనుగ్ర హించడం జరుగుతూనే ఉంది. ఫిర్‌ఔన్, నమ్రూద్‌లు మొదలుకుని నేటి కమ్యూనిస్టు పాలకుల వరకు ఎందరో ఉన్నారు, విచ్చలవిడిగా దైవాన్ని తిరస్కరిస్తున్న వారు, దైవ వ్యతిరేకులు, అంతేకాక దైవానికి ప్రత్యర్థులుగా రూపొందినవారూ ఉన్నారు, అయినా భూవారసులుగానే అలరారుతూ ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి వారు ఒక అభిప్రాయానికి వస్తారు. ఖుర్ఆన్ అందజేసిన సూత్ర ప్రాయమయిన నియమం తప్పు కాజాలదు, అందువల్ల దోషం ఏదయినా ఉంటే అది ఇప్పటి వరకు ముస్లిములు 'సద్వర్తనులు' అనే పదాన్ని అర్థం చేసుకోవడంలోనే ఉంది.

తదనుగుణంగా వారు సద్వర్తనకు ఒక కొత్త భాష్యం వెదుకుతారు. దాని ప్రకారం, భూవారసులయిన వారం దరూ సమానంగా "సద్వర్తనులు"గా పరిగణించబడేలా చూస్తారు– వారు అబూబక్ర్ సిద్దీక్, ఉమర్ ఫారూక్ అయినా, చంగీజ్, హులాకూలయినా. ఈ కొత్త నిర్వచనం అన్వేషణలో డార్విన్ పరిణామ క్రమం సిద్ధాంతం వారికి దారి చూపుతుంది. వారు ఖుర్ఆన్‌లోని 'సద్వర్తన' భావనను, డార్విన్ చూపిన 'సమర్ధత' (Fitness) భావనతో జతపరుస్తారు.

ఈ కొత్త భాష్యం రీత్యా ప్రస్తావనలోని ఆయత్ భావం ఇలా రూపొందుతుంది: ఏ వ్యక్తికి లేదా ఏ వర్గానికి దేశాలను జయించే, వాటిపైన బలవంతాన తన ప్రభుతను స్థాపించి భూవనరుల్ని విజయవంతంగా వినియోగించే యోగ్యత ఉంటుందో ఆ వ్యక్తి ఆ వర్గమే దేవుని సద్వర్తనగల దాసుడు, దాసుల వర్గం. దాని ఈ ఆచరణలో సకల 'ఆరాధకులయిన' మానవులకు ఒక సందేశం ఉంది, అది, ఈ వ్యక్తి లేదా ఈ వర్గం చేసే చర్యనే 'ఆరాధన' అంటారు అన్నది. ఈ ఆరాధన మీరు చేయకపోతే, ఫలితంగా భూవారసత్వం పొందలేకపోతే, మిమ్మల్ని సద్వర్తనుల్లోనూ పరిగణించడం జరగదు, మిమ్మల్ని దేవుని ఆరాధకులయిన దాసులనీ అనడానికి వీల్లేదు.

ఈ అర్థాన్ని అంగీకరించిన తరువాత ఈ పెద్ద మనుషుల సమక్షంలో ఓ ప్రశ్న తలెత్తింది. 'సద్వర్తన', 'ఆరాధన'ల భావన ఇదే అయినట్లయితే, ఈమాన్ (దైవవిశ్వాసం, పరలోక విశ్వాసం, దైవప్రవక్తల పట్ల విశ్వాసం, దైవ గ్రంథాల పట్ల విశ్వాసం) అంటే ఏమిటి? ఆ ఈమాన్ లేనిదే దైవం దృష్టిలో ఏ సదాచరణా స్వీకారయోగ్యం కాదే? ఇంకా దైవం తన ప్రవక్త ద్వారా పంపిన నైతిక వ్యవస్థను, జీవన నియమావళిని అనుసరించాలని ఖుర్ఆన్ ఇచ్చే పిలుపునకు అర్థం ఏమిటీ? అంతేకాక దైవప్రవక్తను నమ్మని వారు, దైవం అవతరింపజేసిన ఆదేశాలను అనుసరించని వారు, తిరస్కారులని, పాపులని, దైవశిక్షకు పాత్రులని, దైవసన్నిధిలో ఆగ్రహానికి అర్హులవుతారని ఖుర్ఆన్ మాటిమాటికీ చెప్పడంలో గల అర్థం ఏమిటి? మౌలిక మయిన ఈ ప్రశ్నల్ని వీరు నిజాయితీగా పరిశీలించి నట్లయితే, ఈ ఆయత్ భావాన్ని అర్థం చేసుకోవడంలోను, 'సద్వర్తన'కు కొత్త భాష్యం చెప్పడంలోనూ తమ వల్ల తప్పు దొర్లిందని గ్రహించగలిగే వారు. కాని వారు తమ తప్పును గ్రహించడానికి బదులు బాగా సాహసం చేసి ఈమాన్, ఇస్లామ్, తౌహీద్ (దేవుని ఏకత్వం), పరలోకం, రిసాలత్ (దైవదౌత్యం) వంటి ప్రతి మాటకూ అర్థాన్ని మార్చివేశారు; వాటినన్నింటినీ తాము చేసిన ఈ ఒక్క ఆయత్ వ్యాఖ్యా నానికి అనుగుణంగా మలిచారు; ఈ ఒక్కదాన్ని తమకను వుగా అమర్చడానికి వారు ఖుర్ఆన్ బోధనలనన్నింటినీ తల్లక్రిందులు చేసి వేశారు. గమ్మత్తేమంటే, ధర్మాన్ని వారు ఇలా మరమ్మతు చేసిన వైనాన్ని విభేదించినవారిపైన నిందమోపుతారు, 'స్వయంగా మారరు కాని ఖుర్ఆన్‌ని మార్చివేస్తారు' అని. ఇది వాస్తవంగా భౌతిక ప్రగతి గడించే వాంఛ తెచ్చిన మహమ్మారి; కొందరికి అది విపరీతంగా అంటుకుంది, వారు దానివల్ల ఖుర్ఆన్‌లో భావ ప్రక్షిప్తాలకు కూడా వెనుకాడటంలేదు.

వారు చేసే ఈ వ్యాఖ్యానంలో మొదటి మౌలికమయిన దోషం ఏమిటంటే, వీరు చేసే ఈ ఒక్క ఆయత్ వ్యాఖ్యానం, ఖుర్ఆన్ బోధనల సమస్త సముదాయానికి వ్యతిరేకంగా నిలుస్తుంది. వాస్తవానికి సూత్రప్రాయంగా ఖుర్ఆన్ బోధన లకన్నింటికీ, దాని మొత్తం ఆలోచనా వ్యవస్థకు అనుకూల మయినది మాత్రమే ఖుర్ఆన్‌లోని ప్రతి ఆయత్‌కు కాగల సరయిన వ్యాఖ్యానం. ఎవరయినా సరే ఖుర్ఆన్‌ని ఒక్క సారయినా అర్థం చేసుకుంటూ చదవడానికి ప్రయత్నించి ఉంటే ఒక్క విషయాన్ని గ్రహించకుండా ఉండలేడు. ఖుర్ఆన్ దేన్ని సదాచారమని, తక్వా (భయభక్తులు, ధర్మనిష్ఠ) అని, మంచి పని అని అంటుందో అది 'భౌతిక ప్రగతి, పరిపాలనా దక్షతల'కు సమానార్థకం కాదని, ఇంకా 'సద్వర్తనుడు' అనే పదాన్ని 'సమర్ధవంతుడు' అనే భావంలో అర్థం చేసుకుంటే ఈ ఒక్క ఆయత్ మొత్తం ఖుర్ఆన్‌కు ప్రతికూలమయి నిలుస్తుందని తేలిపోతుంది.

ఈ తప్పు దొర్లడానికి రెండవ కారణం ఏమిటంటే, ఈ పెద్ద మనుషులు ఒక ఆయత్‌ని దాని పూర్వాపరాల నుండి వేరుచేసి ఎలాంటి జంకుగొంకు లేకుండా దాని పదాలకు ఇష్టమయిన అర్థాలను ఆపాదిస్తారు. వాస్తవానికి ప్రతి

ఆయత్ పూర్వాపరాలకు అనుకూలమయినది మాత్రమే దాని సరయిన అర్థం. ఈ తప్పు చేయకపోతే ఒక విషయాన్ని చాలా సులువుగా గమనించవచ్చు. క్రమం తప్పకుండా పైనుంచి వస్తున్న విషయం, పరలోకంలో సదాచార విశ్వాసులు, తిరస్కారులు, బహుదైవారాధకుల పరిణామ ఫలాన్ని గురించి చర్చిస్తోంది. ఈ విషయపరంపరలో అకస్మాత్తుగా, ప్రపంచంలో భూవారసత్వపు ఏర్పాటు ఏ నియమానుసారం జరుగుతుందో చెప్పే సందర్భమేమిటీ?

సరయిన వ్యాఖ్యాన సూత్రాలను బట్టి చూస్తే ఆయత్ భావం చాలా స్పష్టంగా ఉంది. ఇంతకు ముందు ఆయత్‌లో ప్రస్తావన వచ్చిన పునఃసృష్టిలో భూవారసులు కేవలం సద్వర్తనులయిన వారే అవుతారు. ఆ శాశ్వత జీవన వ్యవస్థలో ప్రస్తుత తాత్కాలిక జీవన వ్యవస్థ లాంటి పరిస్థితి కొనసాగదు. ఇక్కడ భూమిపైన పాపాతురులు, అన్యాయ వర్తనులు, దౌర్జన్యపరులకు కూడా ఆధిక్యత ప్రాప్తమవుతుంది. ఈ విషయం మూ'మినూన్ సూరా 10,11వ ఆయత్‌లలో కూడా సెలవీయబడింది. ఇంతకన్నా విశదమయిన పదాలలో జుమర్ సూరా ముగింపులో వివరించబడింది. అందులో పరమ ప్రభువు అల్లాహ్, ప్రళయం, ప్రథమ శంఖారావం, ద్వితీయ శంఖారావాలను ప్రస్తావించిన తరువాత తన న్యాయస్థానాన్ని గురించి ప్రస్తావిస్తాడు. తరువాత తిరస్కార పరిణామాన్ని వివరించి, సజ్జనుల పరిణామం ఇలా జరుగుతుందని పేర్కొంటాడు, "మరెవరయితే తమ ప్రభువు భయం వల్ల నిష్ఠను అవలంబిస్తారో వారు స్వర్గం వైపునకు సమూహాలు సమూహాలుగా తీసుకుపోబడతారు. వారు అక్కడికి చేరినప్పుడు వారి కొరకు స్వర్గ ద్వారాలు తెరువబడతాయి. దాని పాలకులు వారినుద్దేశించి 'సలాములు మీకు, మీ వ్యవహారం చాలా బాగుంది. రండి ఇందులోనే సదా ఉండిపోవడానికి ప్రవేశించండి.' దానికి వారు ఇలా అంటారు, 'దైవానికి స్తోత్రం, ఆయన మాకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాడు; మమ్మల్ని భూవారసులుగా చేశాడు. ఇక మేము, స్వర్గంలో కోరుకున్న చోట మా నివాసమేర్పరచుకోగలము, అవును, ఇది చాలా ఉత్తమమయిన ప్రతిఫలం ఆచరణ జరిపే వారికి.' (అజ్ జుమర్ : 73, 74) గమనించండి, ఈ రెండు ఆయత్‌లు ఒకే విషయాన్ని వివరిస్తున్నాయి. రెండు చోట్లనూ 'భూవారసత్వం' అనేది పరలోకానికి సంబంధించినదే గాని ఇహలోకానికి సంబంధించినది కాదు.

ఇక ప్రస్తుత ఆయత్‌లో ఉటంకించబడిన జబూర్‌ని చూడండి, మనం బైబిల్‌లో ఉన్న పరిశుద్ధ గ్రంథ సంచయనంలో జబూర్ (కీర్తనలు) పేరుతో నేడు ఉన్న గ్రంథం తన నిజ ప్రక్షిప్తరహిత రూపంలో ఉందో లేదో చెప్పడం కష్టమే. ఇందులో దావూద్ (అలైహిస్సలామ్) కీర్తనలతోపాటు ఇతరుల కీర్తనలు సయితం కలగాపులగమయిపోయాయి. జబూర్ మూల ప్రతి ఎక్కడా లేదు. అయినప్పటికీ నేడున్న జబూర్‌లోనూ, మంచితనం, నిజాయితీ దైవంపైన భారం వేయడం లాంటి హిత బోధనల తరువాత ఇలా సెలవీయడం జరిగింది:

> కీడు చేయువారు నిర్మూలమగుదురు.
>
> యెహోవా కొరకు కనిపెట్టుకొనువారు దేశమును స్వతంత్రించుకొందురు.
>
> ఇక కొంతకాలమునకు భక్తిహీనులు లేక పోవుదురు.
>
> వారి స్థలమును జాగ్రత్తగా పరిశీలించినను వారు కనబడక పోవుదురు.
>
> దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహు క్షేమము కలిగి సుఖించెదరు.... నిర్దోషుల చర్యలను యెహోవా గుర్తించుచున్నాడు. వారి స్వాస్థ్యము సదాకాలము నిలుచును.....
>
> నీతిమంతులు భూమిని స్వతంత్రించుకొందురు. వారు దానిలో నిత్యము నివసించెదరు. (కీర్తనలు: 37 దావీదు కీర్తన; 9, 10, 11; 18; 29)

గమనించండి, ఇక్కడ నీతిమంతులకు శాశ్వత భూవారసత్వం గురించి ప్రస్తావన ఉంది. దైవగ్రంథాలలో నిత్యత లేదా శాశ్వత జీవితం అనేది పరలోకానికి సంబంధించినదే కాని ప్రపంచ జీవితానికి సంబంధించినది కాదు.

ప్రపంచంలో తాత్కాలిక భూవారసత్వం పంపిణీ జరిగే నియమం ఆరాఫ్ సూరాలో ఇలా తెలుపడం జరిగింది : "భూమి దైవానిది; తన దాసులలో తాను కోరిన వారిని

وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا رَحْمَةً لِّلْعٰلَمِيْنَ ﴿١٠٧﴾ قُلْ اِنَّمَا يُوْحٰٓى اِلَيَّ اَنَّمَآ اِلٰهُكُمْ اِلٰهٌ
وَّاحِدٌ ۚ فَهَلْ اَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿١٠٨﴾ فَاِنْ تَوَلَّوْا فَقُلْ اٰذَنْتُكُمْ عَلٰى سَوَآءٍ ۭ وَاِنْ
اَدْرِيْٓ اَقَرِيْبٌ اَمْ بَعِيْدٌ مَّا تُوْعَدُوْنَ ﴿١٠٩﴾ اِنَّهٗ يَعْلَمُ الْجَهْرَ مِنَ الْقَوْلِ
وَيَعْلَمُ مَا تَكْتُمُوْنَ ﴿١١٠﴾ وَاِنْ اَدْرِيْ لَعَلَّهٗ فِتْنَةٌ لَّكُمْ وَمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿١١١﴾

107 - 111 ముహమ్మద్, మేము నిన్ను ఇలా పంపడం, వాస్తవానికి ప్రపంచ ప్రజల నిమిత్తం ఇది మా కారుణ్యం.[100] వీరికి చెప్పు, "నా వద్దకు వచ్చే వహీ సందేశం ఏమిటంటే, మీ దైవం ఒకే దైవం, మరి మీరు విధేయతతో వినమ్రులవుతారా?" వారు ఒకవేళ విముఖులయితే చెప్పివెయ్యి, "నేను ఘంటాపథంగా మీకు హెచ్చరించాను. ఇక, మీకు వాగ్దానం చేయబడుతున్న విషయం.[101] సమీపాన ఉన్నదో, బహుదూరాన ఉన్నదో నేనెరుగను. అల్లాహ్ బిగ్గరగా పలికే మాటలనూ ఎరిగినవాడే మీరు దాచిపెట్టేవాటినీ ఎరిగినవాడే.[102] నేనయితే (ఈ జాగు) మీకు బహుశా ఒక ఉపద్రవ పరీక్షయేమో[103] అని భావిస్తున్నాను, మరి మీకు ఓ ప్రత్యేక సమయం వరకు రుచులు జుర్రుకునే వ్యవధినివ్వబడుతోందని కూడా అనుకుంటున్నాను."

దానికి వారసులుగా చేస్తాడు" (ఆరాఫ్ : 128). దైవ నిర్ణయం ప్రకారం ఈ వారసత్వం, విశ్వాసి, అవిశ్వాసి, సజ్జనుడు, దుర్జనుడు, విధేయుడు, అవిధేయుడు అందరికీ ప్రాప్తమవుతుంది. కాని ఇది వారి ఆచరణకు ప్రతిఫలంగా కాదు, పరీక్షగా మాత్రమే. ఇదే ఆయత్ తరువాత వెంటనే మరో ఆయత్‌లో ఇలా సెలవీయడం జరిగింది: "మరాయన మిమ్మల్ని భువిలో ప్రతినిధిగా చేస్తాడు, అప్పుడు మీరు ఏ విధమయిన ఆచరణ చేస్తారో చూస్తాడు" (ఆరాఫ్ : 129).

ఈ వారసత్వంలో నిత్యత, శాశ్వతత లేదు. ఇది స్థిరమయిన, సదా నిలిచే ఏర్పాటు కాదు. ఇది కేవలం పరీక్షా వ్యవధి. అది దేవుని నియమానుసారం ప్రపంచంలో విభిన్న జాతులకు ఒకరి తరువాత మరొకరికి ఇవ్వబడుతుంది. దీనికి భిన్నంగా పరలోకంలో ఇదే నేల మీద శాశ్వతమయిన ఏర్పాటు జరుగుతుంది. ఖుర్ఆన్‌లోని అనేక స్పష్టమయిన వచనాల వెలుగులో దాని నియమం ఇలా ఉంటుంది : "భూమి దేవునిది, ఆయన తన దాసులలో సజ్జనులయిన విశ్వాసులను మాత్రమే దానికి వారసులుగా చేస్తాడు; పరీక్షగా కాదు, వారు ప్రపంచంలో అవలంబించిన రుజువర్తనకు శాశ్వత ప్రతిఫలంగా మాత్రమే." (మరిన్ని వివరాలకు చూడండి. ఖుర్ఆన్ అవగాహనం, సం.5: అన్ నూర్ : పాదసూచిక 83)

100. మరో అనువాదం ఇలా కూడా చేయవచ్చు, "మేము నిన్ను ప్రపంచవాసుల కోసం కారుణ్యంగానే చేసి పంపాము." రెండు విధాలుగానూ భావం, ప్రవక్త మహనీయుల (స) ఆవిర్భావం నిజానికి మానవాళి కొరకు దేవుని కారుణ్యం, కనికరం అన్నది. ఆయన వచ్చి ఏమరుపాటుకు లోనయి ఉన్న ప్రపంచాన్ని తట్టిలేపారు, దానికి సత్యాసత్యాల వ్యత్యాసాన్ని స్పష్టపరచే జ్ఞానాన్ని అందజేశారు. మానవాళికి వినాశమార్గమేదో, శ్రేయస్కర మార్గమేదో సందేహరహితమయిన విధంగా ఆయన ప్రపంచానికి తెలిపారు. మక్కా తిరస్కారులు ఆయన ప్రభవన తమకు ఆపదగా, విపత్తుగా భావించేవారు, ఈ వ్యక్తి వచ్చి మా జాతిలో చీలిక తీసుకువచ్చాడు, గోటి నుండి కండరాన్ని వేరు చేసివేశాడు అని నిందించేవారు. దీనికి మూర్ఖులారా, మీరు విపత్తుగా భావించేది వాస్తవానికి

النصف ٢٤٥

قُلْ رَبِّ احْكُمْ بِالْحَقِّ ۗ وَرَبُّنَا الرَّحْمٰنُ الْمُسْتَعَانُ عَلٰى مَا تَصِفُوْنَ ۝١١٢

112 (చివరికి) ప్రవక్త ఇలా పలికాడు, "నా ప్రభూ, ధర్మబద్ధంగా తీర్పు చేసివెయ్యి, మరి జనులారా, మీరు కల్పిస్తూ ఉన్న మాటలకు ప్రతిగా మా ప్రభువు రహ్మాన్ (దయామయుడు) మాత్రమే మా తోడ్పాటుకు ఆదరువు." ع 7

మీ కొరకు దేవుని కారుణ్యం అని తెలుపడం జరిగింది.

101. అంటే, దేవుని పట్టు అన్నమాట. అది దైవదౌత్య సందేశాన్ని తిరస్కరించిన పక్షంలో దాపురిస్తుంది, అది ఏ విధమయిన శిక్ష రూపంలోనయినా రావచ్చు.

102. ఇందులో, సూరా ప్రారంభంలో ప్రస్తావించిన విరోధం, కుట్రలు, కుతంత్రాలు, గుసగుసల పట్ల సంకేత ముంది. ఆ సందర్భంలోనూ దైవసందేశహరుని నోట వారికి ఈ సమాధానమే ఇప్పించడం జరిగింది – మీరు చెబుతున్న మాటలన్నీ దేవుడు వింటూనే ఉన్నాడు. ఆయనకు అన్నీ తెలుసు. అంటే, ఇవన్నీ గాలిలో కలసిపోయి, వాటిని గురించి మరెప్పుడూ ప్రశ్నించడం జరగదు అనే అపోహలో మీరు పడిపోకండి అని భావం.

103. అంటే, మీరు ఈ ఆలస్యం వల్ల పరీక్షా ఉపద్రవంలో పడిపోయారు. మీరు జాగ్రత్తపడేందుకు చాలినంత అవకాశం ఇవ్వాలని, తొందరపడి వెంటనే పట్టుకోరాదని మాత్రమే మీకు ఈ వ్యవధి ఇవ్వబడుతోంది. కాని మీరేమో ఏదో అపార్థంలో పడిపోయారు, ప్రవక్త చెప్పే మాటలన్నీ అబద్ధాలని అనుకుంటున్నారు. ప్రవక్త నిజమయినవాడయి ఉంటే, దైవం తరఫునే వచ్చినవాడయి ఉంటే, అతన్ని తిరస్కరించిన తరువాత ఇక మమ్మల్ని ఎప్పుడో పట్టుకో వలసింది అని ఊహించుకుంటున్నారు.

విషయ అనుక్రమణిక
INDEX OF SUBJECTS

అ

అజ్ఞానం
- ఖుర్ఆన్ దృష్టిలో 'అజ్ఞానం' ఏమిటి—28

అజ్ఞానపు మూఢనమ్మకాలు
(చూడండి "షిర్క్", "అరబ్బులు")

అత్యాచారం
(జుల్మ్)
- పాపకార్యం, దేవుని అవిధేయత అత్యాచారమే—9, 106, 120, 363
- అల్లాహ్‌పైన అబద్ధం కల్పించేవారు అత్యాచారులు—198
- దురభిమానం, మంకుతనం మూలంగా సత్యాన్ని అంగీకరించకపోవడం తమకు తాము అత్యాచారం చేసుకోవడమే—87
- దైవత్వంలో భాగస్వామ్యులమని ప్రకటించేవారు అత్యాచారులు—339
- అల్లాహ్ తన దాసులకు అన్యాయం (అత్యాచారం) చెయ్యడు—212, 213, 310
- దైవప్రవక్తల్ని తిరస్కరించడం అత్యాచారం—35, 66
- మహిమ చూసిన తరువాత కూడా విశ్వసించడానికి నిరాకరించడం అత్యాచారం—167
- అల్లాహ్ వరప్రసాదాలకు బదులుగా తిరస్కారం, బహుదైవవాదం పలికేవారు అత్యాచారులు—43, 46, 210
- మిథ్యా విశ్వాసాన్ని అవలంబించేవారు అత్యాచారులు—42, 352
- అల్లాహ్‌ను కాదని షైతాన్ ని సంరక్షకునిగా చేసుకున్నవారు అత్యాచారులు—213
- షిర్క్ చేసేవారు జాలిమ్ (అత్యాచారు)లు—38
- అల్లాహ్‌ను తిరస్కరించేవారు అత్యాచారులు—207
- పరలోకాన్ని కాదనేవారు అత్యాచారులు—184
- అల్లాహ్ ఆయత్‌లకు విముఖులయ్యేవారు అత్యాచారులు—215
- ఖుర్ఆన్ సందేశం అందిన తరువాత దానికి విముఖులయ్యేవారు అత్యాచారులు—178
- అత్యాచారుల అంతిమ పరిణామం—35, 87, 207, 216, 263, 310, 335

అనాథలు
- అనాథల హక్కులు—158
- వారి హక్కులు, ప్రయోజనాల రక్షణ ఇస్లామీయ రాజ్య బాధ్యత—158

అనుసరణ
(తక్లీద్)
- సమస్త మార్గవిహీన జాతులు తల్లిదండ్రుల అనుసరణకు పట్టుపట్టాయి—33

అన్బియా
(చూడండి "నబువ్వత్")

అపరాధం
- షిర్క్ (బహుదైవారాధన)కు పాల్పడేవారు అపరాధులు—214, 266
- అల్లాహ్ పంపిన మార్గబోధనకు విముఖులయినవారు అపరాధులు—305
- అపరాధుల దుష్పరిణామం—214, 266, 292, 305

అభిశాపం
(లానత్)
- దీని అర్థం—169
- దేవుని అభిశాపానికి అర్హులయినవారు ఎటువంటి వారు—17

అమ్ర్ బిల్ మారూఫ్ నహీ అనిల్ మున్కర్
(మంచిని ఆదేశించడం చెడును నిరోధించడం)
- దాని ప్రాముఖ్యత మానవ జీవితంలో—64

అయ్యూబ్ (అలైహిస్సలామ్)—360-364

అరబ్బులు
- వారి దృష్టిలో స్త్రీల స్థానం—94, 95

అర్ష్
(విశ్వపరిపాలనాసనం)
- దీని ప్రస్తావన—338
- ఖుర్ఆన్‌లో "ఇస్తవా అలల్ అర్ష్" (అర్ష్‌పైన సుఖాసీనుడయ్యాడు) అన్న పదాలు మాటి మాటికీ ఎందుకు వచ్చాయి—4, 5
- అల్లాహ్ హర్ష్‌పైన ఉపవిష్టుడవటం అంటే —274

అల్లాహ్
- 'హయ్యి, కయ్యూమ్' (నిత్య సజీవుడు, స్థిరంకరుడు)—310
- 'రబ్బుస్సమావాతి వల్ అర్జ్' (భూమ్యాకాశాల ప్రభువు)—12, 185, 197, 262, 348
- బసీర్ (అంతా చూసేవాడు)—129, 150, 155, 183
- హకీమ్ (వివేచనాపరుడు, విజ్ఞతగలవాడు)—29, 57, 94
- హలీమ్ (సంయమనం గలవాడు)—161
- హమీద్ (మిక్కిలి స్తవనీయుడు)—28, 31
- ఖబీర్ (సకల సమాచారం తెలిసినవాడు)—150, 155, 183
- ఖల్లాక్ (మహత్తర సృష్టికర్త)—67
- రహ్మాన్ (కృపాశీలుడు)—19, 187, 250, 252, 257, 261, 263, 264, 265, 266, 274, 301, 308, 310, 339, 343, 344, 374
- రహీమ్ (కరుణామయుడు)—44, 61, 77, 92, 118, 119, 120, 171
- రఊఫ్ (అమిత దయగలవాడు)—77, 92
- అతిశీఘ్రంగా లెక్క చూసేవాడు—24, 47
- 'సమీ' (అన్నీ వినేవాడు)—129, 332
- గట్టిగా పట్టుకునేవాడు—9
- గోప్యమయినవీ గోచరమయినవీ ఎరిగినవాడు—10
- అజీజ్ (ఆధిక్యత గలవాడు)—28, 29, 47, 94
- అలీమ్ (అంతా ఎరిగినవాడు -సర్వోపరిజ్ఞాని)—57, 67, 99, 332
- గఫూర్ (క్షమాశీలి)—44, 61, 118, 119, 120, 153, 161, 216
- ముక్తదిర్ (అధికారం గలవాడు)—211
- గని (నిరపేక్షాపరుడు, సర్వసంపన్నుడు)—31
- గగన భువనాల స్రష్ట—33
- కదీర్ (సర్వసమర్థుడు)—99
- కహ్హార్ (ఆధిక్యతా ఉదగ్రుడు)—12, 47
- కబీర్ (మహామహుడు)—10
- ముతఆల్ (మహోన్నత గౌరవనీయుడు)—10
- వాహిద్ (ఒకే ఒక్కడు)—12, 47
- స్తోత్రం ఆయనకే చెల్లు—187, 194
- ఉన్నతమయిన, ఉత్తమమయిన గుణాలన్నీ ఆయనకే—94, 274
- సుందర నామములన్నీ ఆయనకే—187, 274
- ఆయనే సదా మనగలిగేవాడు—292
- ఆయన గుణాలు సమస్త సృష్టితాల గుణాలకు మూలం—58
- ఆయన మహిమలు, అద్భుతాలు అనంతమయినవి—234
- ఆయన అందరికన్నా ఉన్నతుడు—311
- ఆయనకు మరపు సంభవించదు—262, 284
- కరుణ చూపేవాడు (జుర్రహ్మ)—216
- సహాయం చేసే ఆదరువు ఆయనే—374
- ఆయన్ని ప్రపంచ రాజులలా ఊహించడం భావ్యం కాదు—102

- దైవగుణాలు, మానవ గుణాలలో గల వ్యత్యాసం—130, 131
- భూమ్యాకాశాలలో ప్రతిదీ ఆయన పవిత్రతను కొనియాడుతోంది—161
- భూమ్యాకాశాల్లో ప్రతిదీ ఆయన సమక్షంలో ప్రణమిల్లి ఉంది—12, 93
- సృష్టితాలన్నీ ఆయన సమక్షంలో ప్రణమిల్లి ఉన్నాయి—93
- ఆయన ప్రతిదీ వింటాడు, చూస్తాడు—204, 281
- ప్రార్థనలను ఆలకిస్తాడు సమాధానమిస్తాడు—45
- ఆయన తన వాగ్దానాలను జవదాటడు—19
- జీవితం ప్రదానం చేసేవాడు—340
- ఆయన తప్ప ఇతరులెవరిలోనూ ప్రాణహీనమయిన పదార్థంలో ప్రాణం పోసే శక్తి లేదు—337
- ఆయనే శరణం, ఆయనే ఆశ్రయం—19
- ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు—19, 47, 75, 82, 93, 234, 274, 276, 305, 373
- ఆయన్ని తప్ప మరెవరినీ ఆరాధ్యునిగా చేసుకోరాదు—152, 160, 197
- ఆయనే ఆరాధనకు అర్హుడు—262, 263, 276, 367
- సృష్టిక్రియలో తనకు ఎవరయినా సహవర్తులు కావడానికి ఆయన అతీతుడు—75, 213
- రాచరికంలో, పరిపాలనలో ఆయనకు ఎవరూ సహవర్తులు కారు—187, 204
- ఆయనకు కుమారుడెవడూలేడు—187, 194, 255
- ఆయన తప్ప మరెవరినీ సమర్థకునిగా చేసుకోరాదు—131
- ఆయన్ని తప్ప ఇతరుల్ని కార్యకుశలురుగా ఎంచేవారు నరకవాసులు, తిరస్కారులు—232
- ఆయన్ని తప్ప ఇతరులనెవరినీ ప్రార్థించరాదు—11
- ఆయన్నే శరణు కోరాలి—113
- విశ్వసించడానికి ఆయనే చాలు—170
- సహాయానికి ఆయనే చాలు—69
- ఆయన్ని నమ్ముకోవడం ఎన్నడూ తప్పుగా రుజువు కాదు—171
- ఆయన ప్రపంచంలోని ప్రతిదానికీ దారిచూపుతాడు—97, 98
- రుజుమార్గం చూపడం ఆయన బాధ్యత—77, 282
- ఆయన ఎవరికి మార్గబోధన చేస్తాడో అతనే మార్గబోధన పొందుతాడు మరెవరిని ఆయన దారి తప్పిస్తాడో అతనికెవరూ మార్గబోధన చేయలేరు—197, 198, 199
  (ఇంకా చూడండి – "విధి")
- ఆయన కారుణ్యం పట్ల నిరాశ చెందడం, తిరస్కారులు, మార్గవిహీనుల పని—62
- ఆయనెంతో మన్నించేవాడు—9
- ఆయన శిక్షించడంలో తొందర చేయడు, బాగుపడేందుకు వ్యవధి తరువాత వ్యవధినిస్తాడు—20, 52, 95
- ఆయన సంయమన శీలత, క్షమాశీలత—161
- ఆయన అనంత కారుణ్యం, ఉదారగుణం—82
- మానవునికి ఆయన చేసిన మేళ్ళు—42, 43, 77-79, 104-106, 171, 172
- ఆయనకు, ఎవరికీ జవాబు చెప్పుకునే బాధ్యతలేదు, అందరూ ఆయనకే జవాబు చెప్పుకోవాలి—338
- మానవుడు ఆయన సమక్షంలో జవాబుదారు కావాలి—68, 94, 112, 149, 159, 256, 338
- ఆయన వైపునకే అందరూ మరలిపోవలసి ఉంది—342
- మానవులందరూ ఆయన సమక్షంలో హాజరుపరచబడతారు—212, 335
- ఆయన న్యాయం నిష్పక్షపాతమయినది—62
- ఆయన ఎవ్వరికీ అన్యాయం చెయ్యడు—212
  (ఆయన అస్తిత్వం ఆధారాలకు చూడండి, "తౌహీద్", "షిర్క్")
- ఆయన ప్రతీకారం తీర్చుకుంటాడు—47
- ఆయన అహంకారులను ఇష్టపడడు—82

- ఆయన ఉత్కృష్ట సదాచారులతో పాటు ఉంటాడు—122, 281
- మానవుని సృష్టికర్త ఆయనే—210
- ఆయన విశ్వం, అందులోని సకల పదార్థాల సృష్టికర్త—12, 43, 75, 77, 184, 274, 282, 283, 337, 340-341, 344
- ఆయన భూమ్యాకాశాలను ధర్మం ఆధారంగా సృజించాడు—36, 67, 75
- విశ్వం, ఇందులోని ప్రతి వస్తువుకు స్వామి, ప్రభువు—4, 5, 12, 24, 28, 79, 93, 160, 161, 262, 274, 337
- ఆయనే మానవుని స్వామి, ప్రభువు—19, 210
- ఆయనే నిజ సామ్రాట్టు—311
- విశ్వపరిపాలనా పీఠాధిపతి—338
- సమస్త వస్తు నిధుల స్వామి—56, 262
- చివరగా ఆయనే భూమికీ అందులోని సమస్త వస్తువులకూ వారసుడవుతాడు—256
- ప్రతిదాని విధిని నియమించేవాడు—56, 57
- ఆయన ప్రతి విషయంపైనా సాధికార సామర్థ్యం గలవాడు—211, 212
- ఆదిలోనూ, అంతంలోనూ సకల అధికారాలూ ఆయన హస్తగతమయి ఉన్నాయి—19, 211
- ఆయన నిర్ణయాలు తిరుగులేనివి—10, 205
- ఆయన నిర్ణయాలను పునఃపరిశీలించేవాడెవడూ లేడు—24
- ఆయన నిరపేక్షాపరుడు, జనం ఆయన్ని దైవంగా భావిస్తేనే దైవమవడానికి ఆవశ్యకత లేనివాడు—31, 33
- అన్నింటిపైనా అధీనత గలవాడు—104
- ఆయన పరాధీనుడు కాడు—187
- ఆయన శక్తి సామర్థ్యాలకు ఏదీ అతీతమయినది కాదు—196, 197, 203, 204
- ఆయనకు ఏ విషయమూ అసాధ్యమయినది కాదు—130, 203, 204
- కేవలం ఆయన ఆదేశమే ఆయన సంకల్పాన్ని నెరవేర్చడానికి చాలు—89, 255
- ఒక జాతిని తొలిగించి మరో జాతిని పైకి తీసుకు రావడం ఆయనకు కష్టం కాదు—36
- ఆయన పట్టునుండి ఎవరూ కాపాడలేరు—21, 22, 67, 216, 343
- ఆయన్నుండి పారిపోయి ఎవడూ శరణు పొందలేడు—205
- ఆయన ఎత్తుగడకు విరుగుడు లేదు, ఆయన ఎత్తులు బలవత్తరమయినవి—11, 24
- ఆయన కెదురుగా ఎవరి ఏ ఉపాయమూ పారదు—10, 46, 92
- ఆయనకెదురుగా ఎవరూ ఎవరికీ సహాయపడలేరు—11
- ఆయన అంతుపట్టని విధంగా తన సంకల్పాన్ని నెరవేర్చుకుంటాడు—192, 193
- జీవన్మరణాలు ఆయన అధీనంలోనే ఉన్నాయి—57, 99
- ఆయన తనకు ఇష్టమయినదే చేస్తాడు—40
- ఆయన కోరనంతవరకు ఎవరికీ ఏదీ జరగదు—204, 205, 211
- ఆయన అనుగ్రహాన్ని ఆపేవాడెవడూ లేడు—152
- ఆయన ఆగ్రహానికి గురయినవాడు పతనమయి తీరుతాడు—296
- తాను కోరిన వారిని మన్నిస్తాడు, తాను కోరినవారిని శిక్షిస్తాడు—165
- ఆయన శక్తీ విజ్ఞతల మహిమలు—4-7, 11, 12, 13, 43, 54, 56, 57, 77-79, 96-97, 99, 100, 105, 106, 171
- ఆయన పని చేసే విధానాలు వింతయినవి—272, 273
- ప్రపంచంలో ఎవరికి ఏది ప్రాప్తమయినా ఆయన ఇవ్వడం వల్లనే ప్రాప్తమవుతోంది—152, 198
- ఉపాధినిచ్చేవాడు ఆయనే—17, 99, 101, 322

- ఉపాధిలో ఇబ్బంది అయినా విస్తృతి అయినా ఆయన అధీనంలోనే—155
- ఆయన భూమీ ఆకాశాలలోని ప్రతి విషయం వింటాడు, తెలుసుకుంటాడు—45, 104, 274, 332
- ఆయన ప్రతి గోప్యమయినదాన్నీ వ్యక్తమయినదాన్నీ ఎరిగినవాడు—373
- గోప్య విషయాల జ్ఞానం ఆయనకే ఉంది, మరెవరూ గోప్య విషయజ్ఞానం కలవారు లేరు—203, 204, 310
- ఆయన జ్ఞానం ప్రతిదాన్నీ ఆవరించి ఉంది—10, 45, 82, 305, 339, 357
- తన సృష్టితాలన్నింటి స్థితిగతులూ ఆయనకెరుకే—166, 204
- ఆయన ప్రతి మానవుని పరిపూర్ణ రికార్డు నమోదు చేస్తున్నాడు—213, 284
- మానవులందరి ఆచరణలను కనిపెట్టుకు ఉంటాడు—84, 110, 150, 155, 165, 183
- ఒక్కొక్క ప్రాణి స్థితిగతులను కనిపెట్టుకు ఉంటాడు—20, 24
- పూర్వోత్తర సకల తరాల స్థితిగతులు ఎరిగినవాడు—57
- అవిధేయుల చేష్టల పట్ల ఆయన ప్రమత్తంగా లేడు—46
- ఆయన్ని తెలుసుకునే సూచనలు (చూడండి "ఆయత్")
- ఆయన అస్తిత్వానికి ఆధారాలు (చూడండి "తౌహీద్", "షిర్క్")

అహంకారం

(తకబ్బుర్)

- దీని ఖండన, నిషేధం—159, 160
- అల్లాహ్ అహంకారులను ఇష్టపడడు—82
- అహంకారం పరిణామాలు—84

ఆ

ఆకాశం

- వాటి వాస్తవికత—4, 5, 54-56
- సప్తాకాశాలు—161

ఆచరణలు వృధాపోవడం

- దాని కారణాలు—36, 37, 233
- ఎటువంటి వారి ఆచరణలు వృధాపోతాయి—36, 233

ఆచరణా పత్రం

- ప్రస్తావన—212, 265, 284, 321, 367

ఆదమ్

(అలైహిస్సలామ్)

- ఆదమ్ హవ్వాల గాథ—57-60, 169-170, 260, 273
- ఆదమ్ (అ) ఇబ్లీస్‌ల గాథ—213, 214, 313, 316
- మానవాళికి ప్రతినిధి అవడం చేత ఆయనకు సజ్దా చేయించడం జరిగింది—58
  (మరిన్ని వివరాలకు చూడండి, "ఖుర్ఆన్ - ఇందులో గాథలు ఎందుకు వివరించబడతాయి")

ఆయత్, ఆయాత్

- మహత్మ్యం అనే భావంలో—9, 18, 23, 167, 184, 251, 252, 254, 278, 280, 281, 285, 323, 332, 366
- సత్యఅవగాహనకు, దైవ శక్తిసామర్థ్యాలకు సూచనలు అనే అర్థంలో—4, 6, 7, 30, 79, 96, 97, 105, 129, 148, 199, 246, 247, 284, 285, 321, 341, 343, 345
- దైవగ్రంథం వచనాలు, దైవాదేశాలు, దైవాజ్ఞలనే భావంలో—4, 52, 114, 184, 215, 264, 323
- మూఢ జనులు అల్లాహ్ సూచనల ద్వారా అసలు వాస్తవాన్ని గ్రహించడానికి బదులు మార్గవిహీనతకు లోనవుతారు—204

- ఎవరయితే దైవ వచనాలను నమ్మరో వారికి అల్లాహ్ మార్గబోధన చెయ్యడు—116, 264, 265, 318, 321
- అల్లాహ్ ఆయత్‌లను పరిహసించేవారు ఎటువంటి పరిణామాన్ని ఎదుర్కొంటారు—233
- అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవారి దుష్పరిణామం—233

ఆయాత్

- దేవుని చిహ్నాల పట్ల ఏమరుపాటుకు ఫలితం—66, 318-320

ఆరాధన

(ఇబాదత్)

- దాని వాస్తవికత—166
- ఒకరిని శాసనప్రదాతగా అంగీకరించి అతని విధినిషేధాలను అనుసరించడం అతని ఆరాధనే—256, 257
- కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలి—367

ఇ

ఇద్రీస్

(అలైహిస్సలామ్)

- ఆయన ప్రస్తావన—363
- ఆయన వ్యక్తిత్వం పట్ల పరిశోధన, ఆయన లేపబడటం అంటే భావం—260

ఇన్జీల్

(సువార్తలు)

- అందులో బనీ ఇస్రాయీల్‌కు హెచ్చరికలు—135

ఇబ్రాహీమ్

(అలైహిస్సలామ్)

- ఆయన ప్రస్తావన—260
- ఇబ్రాహీమ్ (అ) గాథ—44-45, 62, 256, 257, 258, 347-355
- ఆయనకు 'సిద్దీక్' అనే బిరుదు—256
- ఆయన గుణగణాలు—44, 121
- ఆయనకు అబద్ధాన్ని ఆపాదించడం, దాని వాస్తవికత—350, 351
- ఆయన షిర్క్ (బహుదైవారాధన)కు అతీతుడు—121
- ఆయన తన ఉనికిలోనే ఒక సముదాయం—120
- ఆయన తన తండ్రి కొరకు క్షమాభిక్ష ఎందుకు అర్థించారు—45, 257
- మక్కాలో తన సంతానాన్ని వదలిపెడుతూ ఆయన చేసిన దుఆ—44-45
- దైవదూతల రాక, హజ్రత్ ఇస్‌హాక్ శుభవార్త—62
- వృద్ధాప్యంలో సంతానప్రాప్తి—62
- ఇబ్రాహీమ్ సముదాయం, యూదు ధర్మశాస్త్రంలో గల వ్యత్యాసం—120, 121, 122
- ప్రవక్తశ్రీ (స)ని ఇబ్రాహీమ్ సముదాయాన్ని అనుసరించే ఆదేశం దేనికీ—120, 121

  (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్ఆన్ - ఇందులో గాథలు ఉటంకించడంలో గల ఉద్దేశ్యం)

ఇబ్లీస్

- వాడి ప్రస్తావన—58, 169
- వాడు దైవదూతలలోని వాడు కాడు, జిన్నులలోని వాడు—213, 214
- వాడు మానవుల ఆది శత్రువు—213

  (మరిన్ని వివరాలకు చూడండి "షైతాన్")

ఇస్‌హాక్

(అలైహిస్సలామ్)

- ఆయన ప్రస్తావన—45, 258, 353,
- ఈయన ప్రశంస—62

ఇస్లామ్

- మౌలిక బోధనలు—22, 88, 108-111, 152-160

  (మరిన్ని వివరాలకు చూడండి, 'విశ్వాసం', 'ధర్మం')
- అది ప్రవక్తలందరి ధర్మం—277, 328, 339, 346, 347, 365, 366, 367

- ఇస్లామ్ అన్న పదానికి అర్థం—373
- అది నిరాధారమయిన నమ్మకాలను తప్పుగా పరిగణిస్తుంది—199
- ఇందులో సమాధి పూజ తీవ్రంగా నిషిద్ధం—202, 203
- ప్రపంచ జీవితం పట్ల దీని భావన—195, 196
- ఎటువంటి మానవులు దీని దృష్టిలో విలువకు పాత్రులు, మరెటువంటివారు కారు—206, 207
- తిరస్కారుల్ని ఒప్పించడానికి ధర్మంలో ఎటువంటి మార్పు చెయ్యడం సాధ్యం కాదు—205-207
  (దీని నైతిక బోధనల కొరకు చూడండి 'నీతి', దీని చట్టం కొరకు చూడండి 'ఇస్లామీయ శాసనం')

ఇస్లామీయ రాజ్యం

- ఇస్లామ్ కొరకు దాని ప్రాధాన్యత, ఆవశ్యకత—177, 178
- దాని ప్రణాళిక - మక్కా కాలపు చివరి రోజుల్లో ప్రతిపాదించబడింది—128, 153-160
- దాని సామాజిక, ఆర్థిక విధానం—156
- అందులో కుటుంబం ప్రాముఖ్యత—153, 154
- దాని అంతర్గత, అంతర్జాతీయ రాజకీయాలు - వాగ్దానం, ప్రమాణం, ఒప్పందాలను పాటించడమే ఆధారం—159
- సమాజంలో వ్యభిచారాన్ని, వ్యభిచారం ప్రేరకాలను ప్రక్షాళించడం దాని విధి—157
- అనాధల హక్కుల పరిరక్షణ దాని విధి—158
- తమ ప్రయోజనాలను రక్షించుకోలేని వారందరి ప్రయోజనాలను రక్షించడం దాని బాధ్యత—158
- వాణిజ్యాన్ని వంచన, విద్రోహాల నుండి పరిశుద్ధ పరచడం దాని విధి—159
- దాని పాలకులు గర్వం, అహంకారాలకు అతీతులయి ఉండాలి—160
- అంతర్జాతీయ ఒప్పందాల ఆదరణ—159
- నిజ నిర్ధారణ జరపకుండా ఒకరి పట్ల చర్య తీసుకోవడం నిషిద్ధం—159

ఇస్లామీయ శాసనాంగం

అంతర్జాతీయ చట్టం

- ఒప్పందాలను గౌరవించాలని ఆదేశం—110, 111, 112, 158

ఆర్థిక శాసనాలు

- కొలతలు, తూనికల పర్యవేక్షణ ప్రభుత్వ బాధ్యతల్లోని విషయం—158

న్యాయస్థాన నియమాలు

- నిజాయితీగానే తీర్పు చేసినా తప్పు జరగడం పట్ల పట్టుకోవడం జరగదు—356, 357

రాజ్యాంగపరమయిన చట్టం

- దేవుని చట్టపరమయిన ప్రభుసత్తా—153
- చట్ట నిర్మాణంలోసర్వోపరిఅధికారాలు ఒక్క అల్లాహ్‌కు తప్ప ఎవ్వరికీ లేవు—119, 120
- ఎటువంటివారి విధేయత పాటించరాదు—205

శాసన సూత్రాలు, ఆదేశ సూత్రాలు

- హలాల్, హరామ్ పరిమితులు విధించే హక్కు అల్లాహ్‌కు తప్ప ఎవ్వరికీ లేదు—119
- కేవలం అనుమానం మూలంగా ఒకరికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడం సరికాదు—159
- ఎవరిచేతనయితే బలవంతాన పాపం చేయించడం జరుగుతుందో అతను క్షమార్హమయినవాడు—117
- గత్యంతరం లేని స్థితి, దాని నిబంధనలు, పరిమితులు—119
- ప్రతీకారం అసలు అత్యాచారం కన్నా అధికం కారాదు—122

శిక్షాస్మృతి

(Criminal Law)

- గత్యంతరం లేని పరిస్థితుల్లో ధర్మభ్రష్టతకు లోనయిన వ్యక్తి పట్టుబడటానికి అర్హుడు కాదు—117
- ప్రాణిహత్య నిషిద్ధం—157

- ఆత్మహత్య కూడా ప్రాణిహత్యయే—157
- మనిషి ప్రాణం తీయడానికి వీలున్న అయిదు సందర్భాలు—158
- "కిసాస్" (హత్యాప్రతీకారం) కోరే హక్కు మొదటను, ప్రారంభంలోనూ హతుని వారసులకు చెందుతుంది—158
- హత్యా ప్రతీకారం తీర్చుకోవడం, ప్రతీకారం కోరేవారి స్వంత బాధ్యతకాదు, దాన్ని ఇప్పించడం న్యాయ స్థానం బాధ్యత—158
- హత్యాప్రతీకారంలో హద్దులు మీరడం నిషిద్ధం—158

ఇస్రాయీల్

- దాని ప్రస్తావన—260

(వివరాలకు చూడండి 'బనీ ఇస్రాయీల్')

ఇల్కా

(ప్రేరణ)

- 'వహీ', 'ఇల్కా'కు గల వ్యత్యాసం—97

ఇస్లామీయ సామూహిక వ్యవస్థ

- సమాజాన్ని చెరిపే కారణాలు - వాటిని అరికట్టే ఉపాయాలు—150, 151
- సమాజ సంస్కరణకు మార్గాలు—155, 156
- సమాజాన్ని వ్యభిచారం, వ్యభిచార ప్రేరకాల నుండి ప్రక్షాళితంగా ఉంచే నిర్దేశాలు—156, 157

ఇస్మాయీల్

(అలైహిస్సలామ్)

- ఆయన ప్రస్తావన—45, 259, 363

ఇల్యాస్

(అలైహిస్సలామ్)

- ఆయన ప్రస్తావన—247
- ఆయన జీవించిన కాలం, బనీ ఇస్రాయీల్ సంస్కరణ కృషి—138

ఇల్హామ్

(అంతర్ప్రేరణ)

- 'వహీ', 'ఇల్హామ్'కు గల వ్యత్యాసం—97

ఇహ్సాన్

(ఉత్తమకార్యం, ఉపకారం)

- అర్థం, వివరణ—109, 123
- సమాజంలో దాని ప్రాముఖ్యత—109
- అల్లాహ్ ఉత్తమ కార్యశీలురతో పాటు ఉంటాడు—123

ఈ

ఈమాన్

(విశ్వాసం)

- అగోచర విషయాల విశ్వాసం - విజ్ఞత, ఔచిత్యం—53
- విశ్వసించడానికి ఏ విషయాలు అవరోధాలవుతాయి—8, 12, 13, 34, 182
- తిరస్కారానికి బలవంతం చేయబడిన విశ్వాసి—117
- విశ్వాసికి ఖుర్ఆన్ నివారిణి, కారుణ్యం, మార్గ బోధిని—95, 178
- ఈమాన్ ఆవశ్యకతలు—15, 16, 43, 117, 118, 151
- విశ్వాసి గుణగణాలు—15, 16, 18, 34, 203, 204
- విశ్వాసం సత్యతకు ప్రమాణం—33
- విశ్వసించిన వారి సహాయానికి అల్లాహ్ మటుకే చాలు—69
- విశ్వాసి బుద్ధి, అతని ఆలోచనా తీరు—112
- విశ్వాసం, తిరస్కారాల వ్యత్యాసం—28
- విశ్వాసం, తిరస్కారాల వ్యత్యాసం - ఫలితాల రీత్యా చారిత్రక అనుభవాల రీత్యా—40, 41
- విశ్వాసి, తిరస్కారుల వ్యత్యాసం—13, 15, 42, 67, 68
- విశ్వాస ప్రభావం మానవ శీల నిర్మాణంపైన—39, 40, 41, 42

- నిజమయిన విశ్వాసులు షైతాన్ పరీక్షా ఉపద్రవాన్నుంచి భద్రంగా ఉంటారు—113, 114
- విశ్వాసం పరలోకంలోనే కాదు, ఇహలోకంలోనూ ప్రయోజనకరమయినదే—41, 114, 116
- విశ్వాసుల్ని అల్లాహ్ జనుల ప్రేమపాత్రులుగా చేస్తాడు—267
- విశ్వసించినవారికి శుభవార్త—148, 186
- విశ్వసించిన దాని ప్రభావాలు, పర్యవసానాలు—208, 261, 262, 292
- విశ్వాసం, సదాచరణల ఫలితం శుభప్రదమయినది—18, 39, 40, 113, 148, 151, 208, 233, 261, 267, 292, 296, 310, 367
- విధేయుడయిన విశ్వాసి లెక్కలు ప్రపంచంలోనే కష్టాలు కలిగించి సరిచేయబడతాయి—15
- విశ్వాసి ప్రతిఫలం వృధాపోదు—310
- విశ్వాసి చేసిన సదాచారానికి నిరాదరణ జరగదు—367

ఈసా (అలైహిస్సలామ్)

- ఆయన నైతికత గుణగణాలు—45
- ఆయన కాలంలో బనీ ఇస్రాయీల్ నైతిక, ధార్మిక, రాజకీయ పరిస్థితులు—143-147
- ఆయన్ని గురించి ఇస్లామీయ విశ్వాసం—243
- ఆయన తండ్రి లేకుండా పుట్టడం పట్ల ఆధారాలు—246, 251, 252, 253-254
- ఆయన పుట్టుక ఒక మహిమ—366, 367
- ఆయన్ని తండ్రి లేకుండా పుట్టించడంలో గల ఔచితీ విజ్ఞత—253, 254, 255
- హజ్రత్ యహ్యా (అ) ఈసా (అ) రాకకు పూర్వం దారిని సుగమం చేస్తారు—248-250
- ఆయన నిజబోధనలు—253, 254, 255
- ఆయన్ని గురించి క్రైస్తవుల తప్పుడు నమ్మకాల ఖండన—255

ఉ

ఉజైర్

- మూసా (అ) షరీఅత్ పునరుజ్జీవనంలో ఆయన నెరపిన కార్యక్రమాలు—139-142

ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజిఅల్లాహు అన్హు)

- ఆయన విశ్వాసం గైకొన్నగాథ—242

  (మరిన్ని వివరాలకు చూడండి 'సన్మార్గగాములయిన ఖలీఫాలు')

ఉపాధి

(రిజ్క్)

- ఉపాధి పంపిణి - దైవం చేసిన ఏర్పాటు—156
- ఉపాధి హెచ్చుతగ్గులు నైతిక సవ్యత, అపసవ్యతలపైన ఆధారపడి ఉండదు—17, 18

  (మరిన్ని వివరాలకు చూడండి "అల్లాహ్", "విధి", "ప్రపంచం")
- అల్లాహ్ ప్రసాదించిన ఉపాధి అంటే ధర్మసమ్మతమయిన ఉపాధి అని ఉద్దేశ్యం—322, 323

ఐ

ఐక

- వారి ప్రస్తావన—66

క

కజా వ కద్ర్

(చూడండి 'విధి')

కలిమయే తయ్యిబా

(సద్వచనం)

- దాని వివరణ—40
- దాన్ని నమ్మడం వల్ల ప్రయోజనాలు - ఇహపర లోకాలలో—39-42

- కలిమయే తయ్యిబా – కలిమయే ఖబీసా (సద్వచనం, దుర్వచనం) పోలిక—39-41

కాఫిర్
(తిరస్కారి)
(చూడండి "కుఫ్ర్")

కితాబ్
(గ్రంథం)
- దైవగ్రంథం లేదా దైవగ్రంథాలు అనే భావంలో—23, 52, 131
- ఉమ్ముల్ కితాబ్ (మూలగ్రంథం)—23

కితాబ్
- తీర్పు, విధివ్రాత అనే అర్థంలో—167

కితాబ్
- ఖుర్ఆన్ అనే అర్థంలో—4, 28, 52

కియామత్
(ప్రళయం)
- యౌముల్ కియామహ్ (ప్రళయదినం)—83, 84
- ప్రళయదిన రాకకు ఆధారాలు—5, 6
- దానికి ముందు అందరూ అంతమయిపోతారు—167
- శిక్ష, సద్ఫలితాల దినం—59
- లెక్కలు చూసే దినం—45
- తీర్పు ఘడియ—67, 104
- మానవులంతా బ్రతికింపబడి లేపబడే దినం—59
- షైతాన్‌కు ఆ దినం వరకు గడువు నివ్వబడింది—169
- అది అకస్మాత్తుగా వస్తుంది—104
- దాని సమయం నిర్ణయమయి ఉంది—59
- దాని సమయం దైవం తప్ప మరెవరికీ తెలియదు—59
- దాని స్థితిగతులు—46, 47
- ఆ రోజున మృతులు బ్రతికి లేచే స్థితి—85, 86
- ఆ రోజున విశ్వాసులూ అవిశ్వాసులూ అందరూ దైవస్తోత్రగానం చేస్తారు—165
- ఆ రోజున (ఎవరికి వారు) "నా ప్రాణం, నా ప్రాణం" అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది—118
- మార్గవిహీనులయిన వారు ఏ స్థితిలో తీసుకు రాబడతారు—183
- దైవ న్యాయస్థానంలో మానవులందరు హాజరు—172
- ఆచరణా పత్రాలు ముందుకు వస్తాయి—149
- ప్రతి ఒక్కరికి వారు చేసుకున్న దానికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది—118
- సమస్త విభేదాల వాస్తవం బయటపడుతుంది, వాటి నిర్ణయం జరుగుతుంది—118, 121

(మరిన్ని వివరాలకు చూడండి, "పరలోకం', "హష్ర్")

కుఫ్ర్
(తిరస్కారం)
- వరప్రసాదాల పట్ల కృతఘ్నత అనే భావంలో—31
- కుఫ్ర్ వాస్తవికత—19, 210
- అల్లాహ్‌కు సంతానాన్ని ప్రతిపాదించేవారు కాఫిర్లు—255
- ఖుర్ఆన్‌లోని ఏ ఒక్క విషయాన్ని తిరస్కరించడమయినా అది కుఫ్ర్‌గానే పరిగణించబడుతుంది—130
- ఆఖిరత్‌ని నమ్మని వారు కాఫిర్లు—8
- 'కుఫ్ర్' ఒక కృతఘ్నత—42, 106
- అది ప్రకృతికి విరుద్ధమయింది—41
- కుఫ్ర్‌కు మానసిక, నైతిక పరిణామాలు—20
- తిరస్కారం, విశ్వాసాల పోలిక-పరిణామాలు, చారిత్రక అనుభవాల దృష్ట్యా—41, 42
- వారి కుఫ్ర్ అల్లాహ్‌కు కాదు, వారికే నష్టదాయకం—31, 33
- వారు శిక్షకు పాత్రులు—29, 31
- వారి ఆచరణలన్నీ వృథా అవుతాయి—36, 37
- మరణించే సమయాన దైవదూతలు వారి పట్ల ఎలా ప్రవర్తిస్తారు—85-86
- వారి అంతిమ పరిణామం—8, 21, 29, 42, 84, 106, 107, 143, 183, 232, 233, 255, 343, 344

కురైష్

- వారి భౌతికవాద దృక్కోణం—17
- మక్కా కాలంలో ఇస్లామ్ మార్గాన్ని అడ్డుకునేందుకు వారి కృషి, అందులో వారి పరాజయానికి కారణాలు—191, 192, 241, 242, 330, 332, 333, 334
- వారి ఇస్లామ్ వ్యతిరేకతకు కారణాలు—206, 330
- తాము ప్రవక్త మహనీయులపైన మోపే నిందలు బూటకమయినవని వారు స్వయంగా అంగీకరించే వారు—333

కృతజ్ఞత

- దీని అర్థం—31
- అల్లాహ్ వరప్రసాదాల సహజ ఆవశ్యకత—79
- ఇస్లామ్‌లో దీని ప్రాముఖ్యత—31
- ఒకరు చేసిన మేలుకుగాను ఇతరులకు కృతజ్ఞతలు తెలుపుకోవడం వాస్తవంగా ఆ మేలును నిరాకరించడమే—101, 106, 171, 172
- అల్లాహ్ వరప్రసాదాలకుగాను ఇతరులకు కృతజ్ఞతలు తెలుపుకోవడం కృతఘ్నతే—94, 95
- అల్లాహ్ వరప్రసాదాల సరయిన కృతజ్ఞత, వాటి ద్వారా సరయిన ఉపయోగం పొందడం—105
- అల్లాహ్ వరప్రసాదాల సరయిన కృతజ్ఞత, అల్లాహ్ దాస్యం చెయ్యడం—43, 45
- కృతజ్ఞతకు బహుమానం—31

క్రైస్తవం

- ప్రారంభ అనుయాయుల విశ్వాసాలు—196-199, 201, 202
- తరువాత క్రైస్తవంలో అపమార్గాలు ఎలా పొడ సూపాయి—202
- ఇందులో మహనీయ మర్యమ్‌ని దైవమాతగా పరిగణించడం ఎప్పుడు మొదలయింది—202
- ఇందులో పరలోక విశ్వాసం పట్ల పటిష్ఠమయిన ఆధారాలు లేవు—202

ఖ

ఖిజ్ర్

- ప్రస్తావన —191, 192, 221
- ఆయన మానవుడా—224-227

ఖిలాఫత్ (ప్రాతినిధ్యం)

- ఈ ప్రపంచంలో మానవునికి కేవలం పరీక్షగా ప్రాతినిధ్యం ఇవ్వబడింది, స్థిరస్థాయిగా కాదు—318, 319

(మరిన్ని వివరాలకు చూడండి 'భూవారసత్వం')

ఖుర్ఆన్

- ఖుర్ఆన్—311
- జిక్ర్ (సంస్మరణ)—305, 329, 343, 344, 346
- "దైవగ్రంథం" అనే విస్తృత అర్థంలో దీని పేరు వాడడం—68
- దీన్ని అందజేసినవారు "రూహుల్‌కుద్స్" (పరిశుద్ధాత్మ)—114
- దీన్ని పరమ ప్రభువు అల్లాహ్ అవతరింపజేశాడు—22, 28, 53, 95, 114, 160, 178, 180, 186, 194, 205, 267, 274, 305, 311, 346
- అది ముహమ్మద్ (స)ను గురించి ఏమని తెలుపుతుంది—204, 205, 206, 234, 342, 343
- ఇది దైవగ్రంథమనడానికి ఆధారాలు—179-182, 192
- ఇది ప్రవక్త మహనీయులకు ఇవ్వబడిన మహిమ—324
- దీనికి సమానమయినది రచించి తేవాలని ప్రపంచానికి ఛాలెంజి—179
- అది ఏ ఏ భావంలో మహిమ అవుతుంది—179, 180
- ఇది సత్యమని అనడానికి ఆధారాలు, నిరూపణలు—174, 178
- అది ఆసాంతం సత్యం; ఇందులో వాస్తవికతకు భిన్నమయినది ఏదీలేదు—4, 186, 194

- అది పూర్తిగా, సరిగ్గా రుజుమార్గం చూపిస్తుంది—148
- అది దైవం తరఫున ఒక ఆదేశం—22
- అది మానవులందరి కొరకు దేవుని సందేశం—47
- అది అరబీ భాషలో అవతరించింది—22
- ఇది అర్థంకాని భాషలో అవతరించలేదు—194
- జనులు దీన్ని అర్థం చేసుకోవాలని ఇది అవతరించింది—90
- దీని అవతరణా విధానం—115, 262, 311, 312, 313
- దాని కూర్పు విధానం—311, 312
- కాలం దృష్ట్యా మక్కీ సూరాల విభజన—191
- అది క్రమానుగతిలో అవతరించడంలో గల విజ్ఞత—115, 116, 186
- ఇది సవివరమయింది, ఇందులో ప్రతి విషయ వివరణ ఉందంటే అర్థం—108
- దీని భద్రతా భారం స్వయంగా దేవుడే తీసుకున్నాడు—53
- దీని ప్రశంస—52, 95, 96, 108
- అది శుభప్రదమయిన గ్రంథం—346
- అన్నింటికన్నా గొప్ప వరప్రసాదం—67
- దాన్ని ఏ భావంలో 'జిక్ర్' అని పేర్కొనడం జరిగింది—305, 329, 346
- దీన్ని నమ్మేవారి కొరకు ఇది 'నివారిణి', 'కారుణ్యం'—178
- దీనికి విముఖులయినవారు నష్టానికి లోనవుతారు—178, 305
- దీని అవతరణా ఉద్దేశ్యం—28, 47, 95, 108, 160
- దీని సందేశం—162
- అది సకల దైవిక గ్రంథాల సారాన్ని ముందుంచుతుంది—323
- దీని సందేశం అందిన తరువాత మనిషికి దైవం తరఫున వాదన పూర్తయిపోతుంది—178, 179
- పరలోకాన్ని నమ్మనివారు దీని మార్గబోధనకు ఎందుకు వంచితులయి ఉంటారు—162, 163
- అపరాధులకు దీని బోధన అత్యంత అయిష్టకరమవుతుంది—54
- దీని ద్వారా మనిషి ప్రయోజనం పొందడం షైతాన్‌కు అన్నింటికన్నా అయిష్టమయినది—114
- ఇందులోని ఏ ఒక్క మాటను తిరస్కరించినా అది కుఫ్ర్ (తిరస్కారం)—130
- దీని ద్వారా మార్గబోధన పొందడానికి సరయిన అధ్యయన విధానం—114
- దీనిని పఠించే మర్యాదలు—114
- దాని వ్యాఖ్యానానికి సరయిన సూత్రాలు—304, 305, 314, 315, 371
- దాని వ్యాఖ్యానానికి తప్పుడు విధానాలు—352, 359, 360, 370, 371
- పూర్వాపరాల నుండి వేరుచేసి దీనిలోని ఏ ఆయత్‌కయినా భావం చెప్పే వ్యాఖ్యాన విధానం తప్పు—100, 101, 179, 180
- దీన్ని అర్థం చేసుకునేందుకు ప్రవక్త మహనీయుల మాటలు, చేతల మూలంగా వివరణ అవసరం—91, 92
- హదీసులోని ఏ విషయమయినా ఖుర్ఆన్‌కు అదనంగా ఉండటం, అది ఖుర్ఆన్‌కు వ్యతిరేకమని అర్థం కాదు—130
- అరేబియాలోని సత్యవంతులయిన వారు దీనికి ఎలా స్వాగతం పలికారు—86
- దీని సందేశాన్ని నిరోధించడానికి తిరస్కారులు ఎటువంటి విధానాలు అవలంబించారు—83
- దీనిపైన మక్కా తిరస్కారుల ఆక్షేపణలు, వాటి సమాధానాలు—23, 30-33, 198, 298, 299, 301, 334, 335, 368, 369
- దాని అసాధారణమయిన వచన ప్రభావం—330-332
- దీని భావ ప్రకటనా శైలి—3, 47, 51, 73, 74, 75, 80, 81, 84, 90, 102, 103, 115, 127,

285, 293, 301, 304, 305, 306, 307, 308, 312, 346

- మక్కా కాలపు ఆఖరి రోజులలోని సూరాల శైలి—3, 27, 51, 127
- దీని వాదనా విధానం—191-193
- దీని నిరూపణా శైలి—4-7, 11, 12, 20, 21, 36, 37, 75-77, 79-82, 87-89, 96, 97, 99-102
- అది మానవుని బుద్ధీ వివేకాలను ఆకర్షిస్తుంది—6-8, 13, 15, 47, 79, 80, 97, 256, 257, 334, 335, 338, 351
- అది హృదయాలను ఎలా వశపరచుకుంటుంది—271
- అది, ఊహ, అనుమానాల ఆధారంగా తమ వైఖరిని నిర్ణయించుకోరాదని పిలుపునిస్తుంది—194, 199
- పరిశీలన, అనుభవాల ద్వారా వాస్తవికతను గుర్తించాలని అది పిలుపునిస్తుంది—285
- విశ్వవ్యవస్థను గురించి దాని ప్రకటన—4-8, 10, 36, 43, 54-57, 67, 75, 79, 92, 93, 148, 149, 160, 161, 336, 337, 338, 340, 341
- ఆధిభౌతిక వాస్తవాలను గురించి దాని ప్రకటన—57-59, 110, 111, 112, 149, 162, 169
- మానవసృష్టి గురించి దాని ప్రకటన (చూడండి "మానవుడు")
- దాని చరిత్ర తాత్వికత—10, 14, 29, 30, 34, 36, 52, 53, 89, 150, 151, 307, 313, 314, 334, 335, 367
- దాని నైతిక తాత్వికత—111, 149, 150, 191-193, 205-211, 314, 315
- దాని నైతిక సిద్ధాంతం—17, 112, 113, 151, 162, 163
- దాని నైతిక బోధనలు (చూడండి "నైతికత")
- దాని నాగరిక, సామాజిక తాత్వికత—108, 109, 110, 155, 157
- దాని మనో విజ్ఞానం—21, 22, 54, 115, 162
- అది సత్యాన్వేషణకు ఎటువంటి విధానం వైపునకు దారి చూపుతుంది—6-8, 18, 19, 30
- దాని ఆర్థిక దృక్కోణం—156, 171
- దాని ఆధారంగా సామ్యవాదానికి తప్పుడు నిదర్శనం—100, 101
- గాథలు వివరించడంలో దాని శైలి—199, 200, 203-205
- అందులో ఏ ఉద్దేశ్యంతో గాథలు ఉటంకించబడ్డాయి—36, 44, 47, 131, 132, 147, 191-193, 244, 328, 346, 347, 365, 366
- ఆదమ్ హవ్వాల గాథ ఉదాహరించిన దాని ఉద్దేశ్యం—60, 169, 213, 273, 313, 315, 319
- ఇబ్రాహీమ్ గాథను వినిపించినదాని ఉద్దేశ్యం—44, 62, 244, 256, 257, 347
- లూత్ గాథను వినిపించినదాని ఉద్దేశ్యం—62
- ఖిజర్, మూసా (అ) గాథ వినిపించిన ఉద్దేశ్యం—192
- మూసా, బనీ ఇస్రాయీల్ గాథ వినిపించిన దాని ఉద్దేశ్యం—33, 147, 184, 185, 187, 272, 294, 297
- దావూద్, సులైమాన్ (అ) గాథ వినిపించిన ఉద్దేశ్యం—356
- జుల్‌కర్నయిన్ గాథ వినిపించిన ఉద్దేశ్యం—191, 192
- యహ్యా (అ) గాథ వినిపించిన ఉద్దేశ్యం—243, 244, 251
- ఈసా (అ) గాథ వినిపించిన ఉద్దేశ్యం—244, 255-256
- బొరియవారి గాథ వినిపించిన ఉద్దేశ్యం—191, 192
- బనీ ఇస్రాయీల్ తమ ప్రవక్తలకు ఆపాదించిన మచ్చలను అది తుడిచిపెడుతుంది—299-302
- బైబిల్, తల్మూద్‌లతో దాని విభేదాలు—219, 221,

247, 278, 279, 281, 294-295, 299-301, 301-302, 317, 319, 320, 353-355, 361-364

ఖుర్ఆన్ ఆదేశాలు

(అహ్కాముల్ ఖుర్ఆన్)

- సూత్రప్రాయమయిన ఆజ్ఞలు—108-110, 117, 118, 122, 159
- విశ్వాసాలు—22, 88, 153, 159, 204
- ఆరాధనలు—153, 174-177
- ఇస్లామీయ రాజ్యం, ఇస్లామీయ సామూహిక వ్యవస్థ (చూడండి "ఇస్లామీయ రాజ్యం", "ఇస్లామీయ సామూహిక వ్యవస్థ")
- చట్టం (చూడండి 'ఇస్లామీయ శాసనాంగం')
- యుద్ధం (చూడండి, 'జిహాద్', 'చట్టం', 'దైవమార్గంలో పోరు')
- నైతికత (చూడండి, "నైతికత", "నైతిక బోధనలు", "ఖుర్ఆన్ నైతిక దృక్పథం", "దాని నైతిక తాత్వికత")
- సందేశ ప్రచారం (చూడండి, "ప్రచార విజ్ఞత", "సత్యసందేశం")
- మస్జిదులు (చూడండి, "మస్జిదుల్ హరామ్", "అల్లాహ్ మస్జిదులు")
- నాగరికత, సామాజికత—153-158
- ఆర్థిక వ్యవహారాలు—154, 156, 158
- అన్నపానీయాలు—119

ఖుర్ఆన్ ఉపమానాలు

- ప్రపంచ వ్యామోహపరుడు, పరలోకాభిలాషుల ఉపమానం—209, 210
- ప్రపంచ జీవితానికి ఉపమానం—211
- అల్లాహ్ వచనాలు అనంతమనడానికి ఉపమానం—234
- దైవాన్ని వదలి, ఇతరుల్ని వేడుకునేవారు—11
- సత్యాసత్యాల సంఘర్షణ—14
- తిరస్కారుల ఆచరణలు వ్యర్థమవుతాయి—36
- కలిమయె తయ్యిబా, కలిమయే ఖబీసా (సద్వచనం, దుర్వచనం)—39, 40
- ముష్రికుల (బహుదైవారాధకుల) ఆరాధ్యులు—100, 102, 103

ఖుర్ఆన్ గాథలు

- ఆదమ్ హవ్వాల గాథ—58, 59, 169-170, 213, 313, 318
- నూహ్ (అ) గాథ—355
- ఇబ్రాహీమ్ (అ) గాథ—44, 45, 62, 256-257, 347-355
- లూత్ (అ) గాథ—62-65, 352-355
- మూసా (అ) గాథ—30-33, 184-187, 258, 259, 272, 275-305
- ఖిజర్, మూసా (అ)ల గాథ—217-224
- దావూద్ (అ) గాథ—356, 359
- సులైమాన్ (అ) గాథ—356-360
- అయ్యూబ్ (అ) గాథ—360-362
- యూనుస్ (అ) గాథ—363, 364
- యహ్యా (అ) గాథ—245-250, 365
- ఈసా (అ) గాథ—250-255, 366
- బొరియవారి గాథ—196

ఖుర్ఆన్ నేర్పిన వేడుకోళ్ళు (దుఆలు)

- హజ్రత్ ఇబ్రాహీమ్ తన సంతానాన్ని మక్కాలో వసింపజేస్తూ చేసుకున్న దుఆ—44, 45
- బొరియవారి ప్రార్థన—196
- మహనీయ మూసా ఫిర్ఔన్ దర్బారులోకి వెళ్ళే ముందు చేసిన దుఆ—278, 279
- జ్ఞానం పెరుగుదలకు దుఆ—311
- మహనీయ అయ్యూబ్ వ్యాధిసోకినప్పుడు చేసిన దుఆ—360
- హజ్రత్ యూనుస్ చేప పొట్టలో చేసిన దుఆ—363
- మక్కా కాలపు అత్యంత కఠినకాలంలో ప్రవక్త మహనీయులకు నేర్పిన దుఆ—177

గ

గ్రంథవహులు
(అహ్లుల్ కితాబ్)
- ఇస్లామ్ సత్యతకు గ్రంథవహుల ధ్రువీకరణ అవసరం లేదు—22
- దైవిక గ్రంథాల జ్ఞానమున్నవారు ప్రవక్త (స) సందేశాన్ని తప్పుపట్టలేరు—24
- నిజమయిన గ్రంథవహులు ఖుర్ఆన్ అవతరణకు సంతసించారు—22
- వారు ఖుర్ఆన్‌ని సత్యమయినదని నమ్ముతారు—186

జ

జకరియ్యా (అలైహిస్సలామ్)
- ప్రస్తావన—245, 365

జకాత్
- పరిశుద్ధత అనే అర్థంలో—248
- ఇది ప్రవక్తలందరి షరీఅత్‌లలో విధి అయినది—254, 259, 353
- వరప్రసాదాల కృతజ్ఞతకు సహజ ఆవశ్యకత, మనిషి దైవమార్గంలో ధనం ఖర్చుపెట్టడం—16, 43

జనన నియంత్రణ (Birth Control)
- దాని ప్రస్తావన—156

జబూర్
(కీర్తనలు - బైబిల్ గ్రంథం)
- దాని ప్రస్తావన—166, 370, 372

జబ్ర్ వ కద్ర్
(చూడండి "విధి")

జిక్ర్
- ఖుర్ఆన్ అనే అర్థంలో—53, 90
- దైవగ్రంథం అనే అర్థంలో—53, 90
- దైవ సంస్మరణ ప్రభావాలు మానవ హృదయాల మీద—18

జినా
(వ్యభిచారం)
- దాని నిషేధం, సమాజంలో దాని కారణాలను, ప్రేరకాలను తుడిచిపెట్టి పరిశుద్ధపరిచే ఆదేశం—156

జిన్న్
- జిన్నుల సృష్టి పదార్థం—58
- వాటి వాస్తవికత—179, 213
- మహనీయ సులైమాన్‌కు అధీనమయిన జిన్నులు ఎవరు—359, 360

జిబ్రీల్
- ఈయన బిరుదు 'రూహుల్ కుద్స్'—114
- ఖుర్ఆన్ తెచ్చే దూత—115

జిహాద్ ఫీ సబీలిల్లాహ్
(దైవమార్గంలో సతత సమరం)
- దీని ప్రతిఫలం—118

జీవితం
- ప్రారంభం నీటితో అయింది—340

జుల్‌కర్నయిన్
- ప్రస్తావన—191, 192, 227-231
- ఈయన గాథ వినిపించడంలో గల ఉద్దేశ్యం—231, 232
- ఇతనెవరు—227-229

జుల్‌కిఫ్ల్ (అలైహిస్సలామ్)
- ప్రస్తావన—363, 364

త

తక్వా
(నిష్ఠాగరిష్ఠత)
- నిష్ఠాగరిష్ఠులయిన వారి గుణగణాలు, వారి వైఖరి—346-347
- ముత్తకీన్ (నిష్ఠాగరిష్ఠుల)కు శుభవార్త—267

- తక్వా కేవలం దైవం పట్లనే ఏర్పడాలి—75, 76, 93
- అల్లాహ్ ముత్తకీ (భయభక్తులు కలవార)లతో పాటే ఉంటాడు—122
- ముత్తకీలకు ప్రపంచంలోనూ మేలుంది—86
- తక్వా పరిణామం ఉత్తమం—21, 61, 86, 262, 263, 266, 322
- ముత్తకీల ఆత్మలను 'బర్జఖ్' వ్యవస్థలో ఎలా స్వాగతం పలుకుతారు—86

తల్మూద్

- దాని ప్రస్తావనలు—64, 65, 260

  (ఖుర్ఆన్ తల్మూద్‌ల విభేదాలకు చూడండి, 'ఖుర్ఆన్ – బైబిల్, తల్మూద్‌లతో దాని విభేదాలు')

తవక్కుల్

(దైవంపైన భారం మోపడం)

- దీని విస్తృత భావం—170
- అది ఎన్నడూ తప్పుగా పరిణమించదు—171
- దానివల్ల సంకల్పం బలోపేతమవుతుంది—19
- అది కష్టాల్లో భయోత్పాతాన్నుండి, అసంతృప్తి నుండి రక్షిస్తుంది—34
- అది మనిషిని షైతాన్ ఉపద్రవాల నుండి రక్షిస్తుంది—113

తస్బీహ్

- నమాజ్ అనే అర్థంలో—321

  (పరిశుద్ధత కొనియాడటం అని అర్థంలో)
- అల్లాహ్‌కు కుమారుడు ఉండటానికి ఆయన అతీతుడు, పరిశుద్ధుడు—255, 339
- బహుదైవారాధకులు అల్లాహ్‌కు ఆపాదించే మాటలకు ఆయన అతీతుడు, పరిశుద్ధుడు—338
- ఆయన తస్బీహ్ దైవదూతలు చేస్తూ ఉంటారు—337
- హజ్రత్ దావూద్‌తోపాటు కొండలు, పక్షులు తస్బీహ్ చెయ్యడం—357

తాలూత్

- అతని కాలం, పరిపాలనా వ్యవధి—137

తేనె

- అది మానవులకు రోగ నివారిణి కావడం—97

తౌబా

(పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలడం)

- దాని వాస్తవికత—314, 316, 317
- మృత్యువు సూచనలు కానవచ్చిన తరువాత తౌబాకు అవకాశం మిగులదు—107
- ఎటువంటి వారి తౌబా స్వీకరించబడుతుంది—120, 314, 316, 317
- తౌబా, ఇస్తిగ్ఫార్ (క్షమాపణకై వేడుకోలు) ఫలితాలు—120
- దీని నైతిక, సామాజిక, పారలౌకిక పరిణామాలు—261, 296

తౌరాత్

- దాని నిర్వచనం—346, 347
- అది ఇస్రాయీలీయుల 'ఖుర్ఆన్'—68
- అది హజ్రత్ మూసాకు ఎప్పుడు ప్రసాదించబడింది—131, 296
- హజ్రత్ ఉజైర్ (ఎజ్రా) దాన్ని సరికొత్తగా సంకలనం చేశారు—139
- అందులో పాలస్తీనా జాతులను రూపుమాపే ఆదేశం—137
- దానిపట్ల యూదుల ప్రవర్తన—68

తౌహీద్

(దేవుని ఏకత్వం)

- దాని వివరణ దాని వాస్తవికత—75, 153, 282, 283
- దాని ఆధారాలు—4-6, 7, 11-13, 57, 75, 77, 80, 82, 92-95, 99-102, 161, 171, 172, 213, 214, 283, 284, 337-339
- తౌహీద్ ఆధారాలే దేవుని ఉనికికి ఆధారాలు—5

- తౌహీద్ విశ్వాసం మానవ ప్రకృతిలో నిబిడీకృతమయి ఉంది—165, 171
- తౌహీద్ విశ్వాసం – ఆవశ్యకతలు—12, 39, 76, 93, 94, 101, 102, 152, 153, 166, 167, 214

ద

దావూద్ (అలైహిస్సలామ్)
- ఆయన గాథ—356-358
- ఆయన కొరకు ఇనుమును మెత్తన చెయ్యడం అంటే అర్థం—358
- ఆయన కాలం, పరిపాలనా వ్యవధి—137
- ఆయన శీల స్వభావాలు—166
- ఆయనకు జబూర్ (కీర్తనల గ్రంథం) ఇవ్వబడింది—166

దుఆ
(వేడుకోలు)
- దైవేతరులను వేడుకోవడం (దుఆ చేయడం) షిర్క్ (బహుదైవారాధనే)—167
- కేవలం అల్లాహ్‌ను మాత్రమే వేడుకోవడం సత్యప్రదమయినది—11
- దైవేతరుల్ని వేడుకోవడం మిథ్య (వృథా)—11

(ఇంకా చూడండి "ఖుర్ఆనీ దుఆలు")

దుబారా ఖర్చు
(చూడండి, 'నైతికత', 'దుబారా చేసేవారు')

దురహంకారం
(ఇస్తిక్బార్)
(చూడండి 'అహంకారం', 'నైతికత')

దేవుని శిక్ష
- ప్రపంచంలో శిక్ష అవతరించే నియమం—216, 273, 367
- దేవుని శిక్ష ఎటువంటి వారి కొరకు—194, 207, 257, 264, 265, 281, 287, 334, 335
- దాన్ని ఎవ్వరూ తప్పించుకు పారిపోలేరు—216

దైవదూతలు
(ఫరిష్తాలు)
- దైవదూతలు, జిన్నుల వ్యత్యాసం—213
- దైవదూతల లక్షణాలు—337, 339, 340
- వీరిని గురించి బహుదైవారాధకుల నమ్మకాలు—11, 95, 160
- వారు అల్లాహ్ స్తోత్రం, పరిశుద్ధత కొనియాడతారు, ఆయన భయంచేత వణుకుతూ ఉంటారు—11
- వారు అల్లాహ్ సమక్షంలో సజ్దా చేస్తూ ఉంటారు—93
- వారు దైవదాస్యానికి విముఖులు కాలేరు—93
- దైవత్వంలో వారికి ఎలాంటి భాగస్వామ్యం లేదు, వారు కేవలం దాసులు—337, 339, 340
- వారు వహీని తమ ఇష్టానుసారం తీసుకురాలేరు—262
- దైవానికి భయపడతారు—93
- దైవాదేశాలను ఎదురు ప్రశ్నించకుండా పాటిస్తారు—93
- ప్రతి వ్యక్తికి తోడయి ఉన్నారు—10
- సత్కార్యాలకు సాక్షులు—175
- వారు మానవ ఆకారంలో వస్తారు—62, 63, 65, 250
- వారు ప్రస్ఫుట రూపంలో ఎప్పుడు పంపబడతారు—53, 62
- వహీ అందజేయడానికి నియోగించబడతారు—75
- ఖుర్ఆన్ తెచ్చే దైవదూత—114
- వారిని ఆదమ్ (అ)కు సజ్దా చేయమని ఆదేశించడం జరిగింది—58, 166, 213
- వారు స్వర్గవాసులకు స్వాగతం పలుకుతారు—16, 369

దైవదౌత్యం
(నబువ్వత్)
- 'నబీ' అన్న పదానికి అర్థం—258

- 'రసూల్', 'నబీ' అన్న పదాల మధ్య పారిభాషిక వ్యత్యాసం—258, 259
- ప్రవక్తలు, దైవ సందేశహరుల సంఖ్య—259
- ప్రవక్తల వంశావళులు—259
- అది దైవదత్తమయినదే కాని, మానవ సాధ్యమయ్యేది కాదు—76
- ప్రతి సముదాయానికి ఒక ప్రవక్త—9
- మానవునికి దైవప్రవక్త మార్గదర్శకత్వం అవసరం—77, 78
- దీని సమర్థనలో హేతుబద్ధమయిన ఆధారాలు—77, 78, 80, 283
- ప్రవక్తలందరూ మానవులే—23, 33, 34, 90, 328, 330, 331, 346, 365, 366
- ప్రపంచంలో మూఢ జనం తమలాంటి మానవుల్ని ప్రవక్తగా స్వీకరించడానికి నిరాకరించారు—166, 183, 327
- ప్రవక్తలకు దైవత్వంలో ఎలాంటి భాగం లేదు—365, 366
- మానవ మార్గదర్శకత్వానికి దైవదౌత్య విధానాన్ని ఎన్నుకోవడంలో అల్లాహ్ ఔచితీ విజ్ఞత—78, 91
- మానవ మార్గదర్శకత్వానికి మానవుడే ప్రవక్త కావడం అవసరం—183
- ఒకరికి దైవదౌత్యం అనుగ్రహించడం అల్లాహ్ వరప్రసాదాల పరిపూర్తి, ఆయన కారుణ్యం—179
- ప్రవక్త సత్యతను తెలుసుకునే అంశాలు—9, 19
- ప్రవక్త, తత్వవేత్తల వ్యత్యాసం—131
- దైవదౌత్యానికి పూర్వం ప్రవక్తల జీవితం ఎలా ఉంటుంది—35
- సాధారణ మానవులకు ప్రాప్తంకాని జ్ఞానం ప్రవక్తలకు ఇవ్వబడుతుంది—257
- ప్రవక్తలకు వాస్తవాల అనుశీలన చేయించడం జరుగుతుంది—131
- ప్రవక్తలు ఏ విషయంలో మానవులకు భిన్నమయి ఉంటారు—35
- ప్రవక్తల బాధ్యత ఏ మేరకు—87
- అల్లాహ్ ప్రవక్తను ఎందుకు పంపుతాడు—323
- ప్రజల్ని సన్మార్గాన తీసుకురావడం ప్రవక్తల పని కాదు—186, 188, 195
- ప్రవక్త బాధ్యత ఏది, ఏది కాదు—9, 10, 28, 76, 183
- ప్రవక్తల అనుచర సముదాయాల్లో చెడుగు ఎలా ప్రవేశించింది—202, 244, 261, 272, 298-305
- విరోధులు సదా ప్రవక్తల్ని అధికార కాంక్షగలవారుగా నిందించారు—285, 288
- ప్రవక్తల సందేశం—88
- ప్రవక్త పని శిక్ష విధించడం కాదు, దైవసందేశం అందజేయడం—215
- ప్రవక్తలందరూ ఒకే వర్గం, ఇస్లామ్ మాత్రమే అందరి ధర్మం, దాన్నే ముహమ్మద్(స) కూడా అందజేశారు, అయితే వీరందరి షరీఅత్‌లు వేర్వేరు—277, 330, 338, 339, 346, 366, 367
- ప్రవక్తలందరి అనుయాయులు 'ముస్లిములే' - (చూడండి 'ముస్లిమ్')
- ప్రవక్తలందరి బోధన, సందేశం ఒక్కటే—34, 76, 87, 88
- ప్రవక్తకు అధికారం, జ్ఞానం ప్రసాదించడం అంటే భావం—248, 355
- ప్రవక్తల్ని వారి పుట్టుకకుముందే దైవదౌత్యానికి నియోగించడం—246, 250, 280
- ప్రవక్తలకు దైవదౌత్యం ఏ విధంగా ప్రసాదించడం జరుగుతుంది—272
- ప్రవక్తలు సదా ఉన్నత గుణగణాలు కలిగివుంటారు—279
- ప్రవక్తల లక్షణాలు—248, 254, 256, 257-260, 353, 355, 356, 360, 361, 363-365

- ప్రవక్తలతో అల్లాహ్ ప్రత్యేకంగా వ్యవహరిస్తాడు—347, 366
- ప్రవక్తల ఆవిర్భావ ఉద్దేశ్యం—215
- ప్రవక్తలు షిర్క్‌కు వ్యతిరేకంగా ఎంత తీవ్రభావం కలిగి ఉండేవారు—298-305
- దైవసందేశహరుని అనుసరణ లేనిదే మనిషికి సన్మార్గ బోధన ప్రాప్తంకాదు—257
- ప్రవక్తలందరు తమ ప్రజల భాషలోనే దైవ సందేశాన్ని అందజేసేవారు—29
- ప్రవక్తలకు మహిమలు ప్రదానం చెయ్యడానికి కారణం—168
- ప్రవక్త స్వయంగా మహిమలు చూపే సత్తా కలిగి ఉండదు—23, 34, 356
- ప్రవక్తల మధ్య స్థాయి, స్థానాల వ్యత్యాసముంది—166
- దైవదౌత్యానికి యోగ్యత—150, 151
- ఏ ప్రవక్త సందేశమూ అందని వ్యక్తి స్థానం ఏది—151
- ప్రవక్తను తిరస్కరించినవారు శిక్షార్హులు—95, 373
- ప్రవక్తల్ని వ్యతిరేకించి ఏ జాతీ వినాశాన్ని తప్పించుకోలేదు—174
- అపరాధులు నిత్యం ప్రవక్తల్ని అపహసించారు—54
- నాశనమయ్యే జాతులు ప్రవక్తల్ని ఎలా స్వాగతించారు—32-36
- ప్రవక్తల్ని తిరస్కరించినవారి దుష్టపరిణామం—20, 36, 66, 88, 118, 233, 343, 344
- ప్రవక్తల మాట విననివారికి, పరలోకంలో పశ్చాత్తాపం తప్పదు—46

దైవదౌత్యం ముగింపు
- ప్రస్తావన—329

దైవాగ్రహం
- దైవాగ్రహం ఎవరిపై కురుస్తుంది—296, 298

ధ

ధర్మం
(దీన్)
- దైవధర్మమే సమస్త విశ్వవ్యవస్థ ధర్మం—93
- మానవులందరి ధర్మం ఒకటిగానే ఉండేది, ఇప్పుడీ మతాలు దాని మారిన రూపాలే—367
  (మరిన్ని వివరాలకు చూడండి 'ఇస్లామ్')

ధర్మసంస్థాపనం
(చూడండి "సత్య సందేశం")

ధర్మభ్రష్టత
- దీని నైతిక కారణాలు—117
- దీని నైతిక, మానసిక పరిణామాలు—117, 118
- దీని పరలోక శిక్ష—117
- ఇష్టపూర్వకంగా తిరస్కార వచనం పలకడంలోనూ, బలవంతాన తిరస్కారానికి వివశులు చెయ్యబడటంలోనూ గల వ్యత్యాసం—117

న

నజాషీ
(చూడండి 'హిజ్రత్, హబషకు)

నఫ్‌ల్
(అదనపు)
- అర్థం, వివరణ—177

నమాజ్
- ప్రస్తావన—16, 45
- ప్రవక్తలందరి ధర్మంలో విధి అయినది—254, 259, 276, 353
- దాని ఉద్దేశ్యం—276, 277
- దాని నైతిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు—261, 273, 276, 324

- దాన్ని త్యజించటం వల్ల కలిగే నైతిక పరిణామాలు—261
- వరప్రసాదాల సహజ ఆవశ్యకత – నమాజ్ స్థాపన—43
- దాని ప్రాముఖ్యత ఇకామతుద్దీన్ ఉద్యమంలో—69, 128, 174, 322, 323
- అయిదు పూటల నమాజ్ విధ్యుక్తమయినది—128, 129, 175, 177
- నమాజ్ వేళలు—174-177, 321
- నమాజ్ వేళలు – ఔచితీ విజ్ఞతలు—176
- నమాజ్ నియమాలు, దాని మర్యాదలు—275, 276, 277
- పాదరక్షలు తొడిగి నమాజ్ చెయ్యడం—275, 276
- నమాజ్‌లోని క్రియలు, అంశాలు – ఖుర్ఆన్‌లో సంకేతాలు—175
- ఫజ్ర్ నమాజ్ ప్రాముఖ్యత—175-177
- ఫజ్ర్ నమాజ్‌లో దీర్ఘ పారాయణం- ఔచిత్యం—175
- తహజ్జుద్ – ఘనత, ప్రయోజనం, షరీఅత్ స్థానం—174-177
- మక్కాలో నమాజ్ మెల్లిగా చెయ్యాలని ఆదేశం – ఎందుకు—187, 188

నరకం

- ఎటువంటి వారి కొరకు—8, 14, 21, 35, 42, 47, 60, 84, 95, 143, 151, 160, 169, 183, 207, 232, 233, 263, 292, 339, 343, 344, 368
- దాని వాస్తవికత, స్థితి—8, 35, 36, 42, 47, 61, 169, 207, 292, 369
- ప్రతి మానవుడు దాని చేరువకు వెడతాడు—263, 264
- అందులోనే నిత్యం గడపవలసి ఉంటుంది—8, 84, 305
- దాని వైపునకు పోయే ఏడు దారులు—61
- అందులోని ఓ చెట్టు – దాన్ని ఖుర్ఆన్‌లో అభిశపించడం జరిగింది—168, 169

నష్టం

- ఎటువంటి వారికి—117, 178

నాస్తికత్వం

- దీని ఖండనకు "తౌహీద్" ఆధారాలే చాలు—5, 7, 8

నిర్ణయ ఘడియ - 'అస్సాఅ'

(ప్రళయం)

- ప్రస్తావన—67, 104

నూహ్ (అలైహిస్సలాం)

- ప్రస్తావన—32, 150, 260
- ఆయన గాథ—355
- హజ్రత్ నూహ్ ప్రశంస—131
- ప్రపంచంలోని ప్రజలంతా హజ్రత్ నూహ్ నావలో ఎక్కిన వారి సంతానమే—131

నీతి, నైతికబోధనలు

- ప్రస్తావన—203-205, 244, 255, 263, 264, 265, 273, 288, 296, 321, 322, 324, 343
- ధర్మంలో నీతికి గల ప్రాముఖ్యత—112
- ముస్లిమ్ వ్యక్తికి శోభించే ఉత్తమమయిన నైతిక మూల్యాలు—15, 16, 30, 31, 67, 108-110
- వారించబడిన చెడుగులు—16, 108-110, 111
- సమాజాన్ని చెరిపివేసే కారణాలు, వాటి నిషేధం—151
- సమాజంలో హక్కుల విస్తృత భావన—154
- లక్ష్యంతో పాటు, మార్గాలు సయితం పరిశుద్ధమయి ఉండాలి—111
- దాతృగుణం, వినమ్రతల బోధన—153
- ఖర్చులో మధ్యస్థ మార్గం—155
- సామూహిక జీవితంలో న్యాయం, ఉత్తమ వర్తనం—108-110
- ఒప్పందాలను గౌరవించే ఆదేశం—111, 112, 158
- వాగ్దానభంగం, హేయమయిన పాపం—112

- వాగ్దానాలను, ఒప్పందాలను మోసగించడానికి మార్గంగా చేసుకోరాదు—112
- జాతి ప్రయోజనాల కోసం ప్రమాణ భంగం మహా పాతకం—111
- మతపరమయిన సాకులతో ప్రమాణభంగం దైవం వద్ద స్వీకారయోగ్యం కాదు—111
- ముస్లిములు ప్రమాణభంగం చేస్తే రెండింతల పాపం—112
- దుబారా ఖర్చు నిషిద్ధం—154, 155
- పిసినారితనం నిషిద్ధం—155
- వ్యభిచారానికి, వ్యభిచార ప్రేరకాలకు దూరంగా ఉండాలి—156
- అహంకారం ఖండనీయమయినది—82, 159, 160
- కేవలం అనుమానం కారణంగా ఎవరికీ వ్యతిరేకంగా చర్య గైకొనరాదు—159
  (మరిన్ని వివరాలకు చూడండి, "మానవుల హక్కులు", "ఖుర్ఆన్-నైతిక దృక్పథం" "దాని నైతిక తాత్వికత")

నైతికతత్వం

- ప్రస్తావన—192, 206-212, 314, 315

న్యాయం

- అర్థానికి వివరణ, సమాజంలో దాని ప్రాముఖ్యం—109

ప

పరలోకం

(ఆఖిరత్)

- తౌహీద్ (దేవుని ఏకత్వం) తరువాత ఇస్లామ్‌లో రెండవ మౌలిక విశ్వాసం—277
- దాని ఆధారాలు—6, 8, 57, 370
- అది సాధ్యమనడానికి ఆధారాలు—89, 90, 96, 99, 192, 204, 263
- బొరియ (కహ్ఫ్) వారి గాథ అది సంభవమనడానికి ఆధారాల్లో ఒకటి—201, 202
- దాని ఆవశ్యకత—89
- పరలోక విశ్వాసం, దాని నైతిక పరిణామాలు—10, 37, 104, 112, 150, 152
- దాన్ని తిరస్కరించడం దైవాన్ని తిరస్కరించడమే—8, 210, 211
- పరలోకాన్ని విశ్వసించకపోతే పరిణామాలు—82, 83, 151, 162, 163, 210, 211, 233, 327
- పరలోకంపై ఇహలోకానికి ప్రాధాన్యత, పరిణామాలు—29, 117
- పరలోక తిరస్కారం హేతువిరుద్ధం—8
- పరలోక తిరస్కారులు నీచగుణాలకు యోగ్యులు—94
- పరలోక తిరస్కారుల అంతిమ పరిణామం—148
- పరలోక వ్యవస్థ చిత్రణ—47, 308-310
- మరణానంతరం తిరిగి లేపబడిన తరువాత నరకంలో ప్రవేశించేవరకు అపరాధుల స్థితి—321, 322
- అక్కడ అకస్మాత్తుగా బ్రతికి లేవడం వల్ల అపరాధులు బిత్తరపోవడం—306-308
- అక్కడ జనులు తమ ప్రాపంచిక జీవితం పట్ల చాలా తక్కువగా అంచనా కడతారు—306
- అక్కడ సమస్త మానవులూ షైతానులూ దైవం సమక్షం లోకి చుట్టుముట్టి రప్పించబడతారు—212, 263
- అక్కడ ప్రతి వ్యక్తి తన వ్యక్తిగత స్థాయిలో దైవం సమక్షంలో హాజరు పరచబడతాడు—212, 265-267
- దైవం దృష్టిలో అసలు ప్రాముఖ్యత పరలోకానికే—112
- పరలోకం కోసం చేసిన ఆచరణే స్వీకారయోగ్యం—151
- పరలోక విశ్వాసం ప్రాముఖ్యత—104, 112, 277
- పరలోకానికి ప్రతిగా ఇహలోకం నిరర్థకం—17, 112
- అక్కడ ఏ వ్యక్తీ పరిహారం చెల్లించి విముక్తి పొంద లేడు—14
- అక్కడ మోక్షం కొనడం సాధ్యపడదు—43

- అక్కడ స్నేహ సంబంధాలు పనికిరావు—43
- అక్కడ మత నాయకులు తమ అనుయాయులకు ఏ విధంగానూ ఉపయోగపడరు—37
- అక్కడ అల్లాహ్ పట్టునుండి తప్పించే వాడెవడూ ఉండడు—37
- ప్రపంచంలో సత్యం పట్ల గుడ్డిగా బ్రతికినవాడు అక్కడా గ్రుడ్డిగానే ఉంటాడు—172
- అక్కడ సమస్త భేదాభిప్రాయాల యదార్థం బట్టబయ లవుతుంది—110
- అక్కడ దైవం సమక్షంలో అందరి ముసుగులూ తొలగిపోతాయి—37, 47
- ప్రతి వ్యక్తి వ్యక్తిగత బాధ్యత నిర్ధారణ వేర్వేరుగా జరుగుతుంది—150
- అంతిమ పరిణామం దేనిపై ఆధారపడి ఉంది—159
- అక్కడ ఉపయోగపడే విషయం ఏది?—15 - 17
- అక్కడ సద్ఫలితమయినా శిక్షఅయినా దైవదౌత్యం స్వీకార, తిరస్కారాలపైన ఆధారపడి ఉంటుంది—149, 150, 194, 207, 208
- అక్కడ మనిషిపై వాదన ఎలా స్థాపితమవుతుంది?—106-107
- ఆచరణలను సరిగ్గా తూయడం జరుగుతుంది—346
- ఆచరణా పత్రం ఎలా ఇవ్వబడుతుంది?—172, 212
- సాక్షులు ముందుంచబడతారు—106, 108, 172
- ఆచరణల లెక్క చూడటం ఎలా జరుగుతుంది?—14, 15
- కఠినమయిన లెక్క చూడటం, మెత్తదనంతో చూడటం—15
- లెక్క చూడటానికి అల్లాహ్‌కు ఎంతో సమయం పట్టదు—24
- షైతాన్ తన అనుయాయుల్ని అపరాధులుగా పరిగణి స్తాడు—38
- అక్కడ బహుదైవారాధకులు స్వయానా తమ ఆరాధ్యు లను తిరస్కరిస్తారు—265
- ముష్రికుల ఆరాధ్యులు ముష్రికుల్ని అసత్యవాదులని అంటారు—107
- సిఫారసు చేయడానికి ముష్రికుల ఆరాధ్యులు ఎక్కడా దొరకరు—84
- అక్కడ పరలోక తిరస్కారుల తప్పిదం తేలిపోతుంది—265
- తిరస్కారులు, ముష్రికుల అభిప్రాయాల లోపం అక్కడ బట్టబయలవుతుంది—89, 107, 213
- అక్కడ దౌర్జన్యపరులకు యదార్థం తేటతెల్లమయి పోతుంది—256
- అక్కడ ఎవ్వరికీ అన్యాయం జరగదు—212, 310, 346
- అక్కడ ప్రతి వ్యక్తితో అతని లక్షణాలనుబట్టి వ్యవహరిం చడం జరుగుతుంది—310
- అక్కడ శిక్షకు పాత్రులయినవారెవరు—214, 232, 233, 292, 305, 306, 368, 369
- అల్లాహ్ వాగ్దానం నిజమయినదని రుజువవుతుంది—38
- దైవసందేశహరుల్ని నమ్మనివారు పశ్చాత్తాపపడ తారు—46, 52
- తిరస్కారులు అక్కడి ప్రతి వస్తువును తమ ఆశలకు వ్యతిరేకమయినదిగా కనుగొంటారు—42
- విశ్వాసులకు అక్కడి సకల విషయాలు సుపరిచిత మయినవిగానే ఉంటాయి—42
- అక్కడ సిఫారసు ప్రాప్తమయ్యే నియమం—310, 311, 312
- అక్కడి సాఫల్యం ఎవరికి ప్రాప్తమవుతుంది—233, 369
- అది ఈ భూమండలంపైనే నెలకొంటుంది—286
- అక్కడ నిష్ఠాపరులయిన వారు అతిథుల వలె హాజరవుతారు—266

(మరిన్ని వివరాలకు చూడండి, మరణానంతర జీవితం, ప్రళయం (కియామత్ 'శిక్ష', 'సద్ఫలితం')

పరిశుద్ధతను కీర్తించడం

- అర్థం, వివరణ—161
- భూమీ ఆకాశాలలోని ప్రతిదీ అల్లాహ్ తస్బీహ్ చేస్తోంది—161
- జీవంలేని సృష్టి దైవ సంకీర్తనం ఎలా చేస్తుంది—11

పరీక్ష

- ప్రపంచంలో మానవ పరీక్ష దేనికి?—195, 196, 318, 319
- దైవం తరఫున మానవుని పరీక్ష ఎన్ని రూపాల్లో—110, 168, 169, 373
- విశ్వసించిన వారిని ఏ విధంగా పరీక్షించడం జరుగుతుంది—297
  (మరిన్ని వివరాలకు చూడండి 'ప్రపంచం')

పుణ్యఫలం

- ప్రస్తావన—211
- సత్కార్యానికి పుణ్యఫలమివ్వడం పట్ల అల్లాహ్ నియమం, చెడుకు ఇచ్చే శిక్షా నియమానికి భిన్నమయింది—113

ప్రచార విజ్ఞత

- ప్రస్తావన—122, 123, 165, 166
- వ్యతిరేకించేవారిని ఏవిధంగా ఉపదేశించాలి—280
- మహనీయ మూసా(అ) చేసిన విజ్ఞతాపూర్వకమయిన ప్రచారానికి ఒక ఉదాహరణ—282-283
  (మరిన్ని వివరాలకు చూడండి, 'సత్యసందేశం')

ప్రతిఫలం

- దానికి ఎటువంటి వారు అర్హులు—194, 207, 208
- దైవసన్నిధిలో ఏ అర్హుని ప్రతిఫలమూ కొట్టివేయబడదు—208
- దైవప్రసన్నత దృష్ట్యా, ఆయన నియమానన్నుసరించి చేసిన ఏ పని అయినా ప్రతిఫలానికి పాత్రమయినదే—250
  (మరిన్ని వివరాలకు చూడండి, 'నేరం- శిక్ష')

ప్రపంచం

- ప్రపంచ జీవిత వాస్తవికత—57, 195, 196, 211, 217
- పరలోకానికి ప్రతిగా దీని అల్పస్థాయి—17, 112
- ప్రపంచ జీవితం మానవునికి పరీక్ష నిమిత్తం ఇవ్వబడిన వ్యవధి—266, 321, 373
- ప్రపంచంలో జీవితం గడిపే తప్పుడు విధానం—232, 233
- దైవమార్గదర్శకత్వానికి విముఖులయినవారి ప్రపంచమూ చెడిపోతుంది—318
- ప్రపంచం క్రీడా స్థలం కాదు, గంభీర వ్యవస్థ—336, 337
- ఇక్కడ ఎవరికి ఏది దొరికినా పరీక్ష నిమిత్తమే దొరుకుతుంది—373
- ప్రపంచ జీవితంలో ఏ విషయం పట్ల పరీక్ష జరుగుతుంది—319, 342, 343
- ప్రపంచ వరప్రసాదాలను, అవివేకులు సదా దైవ సన్నిధిలో ఆమోద ముద్రకు సంకేతంగా భావించారు—264, 265
- ప్రపంచ వరప్రసాదాలు పొందినవాడు దేవుని ప్రేమకు పాత్రుడు అనడానికి ఆ వరప్రసాదాలు గుర్తులు కావు—17, 18, 209, 323, 370-373
- నీతి నిజాయితీ పాటించడం వల్ల ప్రపంచ ప్రయోజనాలు చెడిపోతాయన్న అభిప్రాయం తప్పు—113
- ఏమరుపాటుకు లోనయిన వ్యక్తులు ప్రపంచంలోని బాహ్యకోణాలను చూసి ఏ విధంగా మోసపోతారు—217, 219, 264, 265, 345
- ప్రపంచం మాత్రమే కావాలని కోరుకునే వ్యక్తికి పరలోకంలో నరకం తప్ప మరేమీ లేదు—151
- పరలోకానికి ప్రతిగా ప్రపంచానికి ప్రాధాన్యత నిచ్చేవారు తప్పనిసరిగా మార్గబోధనకు వంచితులవుతారు—117
- పరలోకానికి ప్రతిగా ప్రపంచానికి ప్రాధాన్యతనిచ్చిన దాని పరిణామం—29, 117, 232, 233

- ప్రళయదినాన అపరాధులకు తమ ప్రపంచ జీవితం కొన్నాళ్ళ జీవితమే అనిపిస్తుంది—306, 307, 308
- మరణానంతరం తిరిగి ప్రపంచంలోకి మరలి రావడం అసాధ్యం—367

ప్రమాణం

- సృష్టి ఆదిలో సకల మానవాళి చేత చేయించిన ప్రమాణం—15
- అల్లాహ్‌తో ప్రమాణం చేయడమంటే భావం—15
- అల్లాహ్‌తో చేసిన ప్రమాణాన్ని కొద్దిపాటి వెలకు అమ్మివేయడమంటే భావం—112
- ప్రమాణం మూడు రకాలు, వాటికి సంబంధించిన ఆదేశం—110-112
- జాతీయ ప్రయోజనం కొరకు ప్రమాణభంగం చెయ్యడం అత్యంత నీచమయిన పని—111
- మతపరమయిన సాకుతో ప్రమాణ భంగం చెయ్యడం దైవం దృష్టిలో స్వీకారయోగ్యం కాదు—111
- ముస్లిములు ప్రమాణ భంగం చేసినట్లయితే రెండింతల పాపం—112

ప్రమాణం

(ఒట్టు)

- దీని నైతిక, ధార్మిక ప్రాముఖ్యత—112, 113
- ప్రమాణ భంగం నిషిద్ధం—110, 112

'ప్రమాణం పేటిక'

(నిబంధన మందసము)—137

ప్రవక్తలు

(చూడండి "దైవదౌత్యం")

ప్రళయం

- ప్రళయంకన్నా ముందు ప్రపంచంలో బయటపడే సంఘటనలు—368
- ప్రళయం స్థితిగతులు—195, 196, 212, 232, 306, 312
- అది ఇదే నేలపైన నెలకొంటుంది—308, 309
- అది వచ్చే సమయం దైవం తప్ప మరెవరికీ తెలియదు—276, 277
- దాని సమయం మరుగున పెట్టడంలోగల ఔచితి—277
- అది అకస్మాత్తుగా వచ్చేస్తుంది—344
- అది తప్పక వస్తుంది—201, 276
- అది మానవులనందరినీ బ్రతికించి లేపబడే దినం—254
- మానవులందరూ ఒక్కసారిగా హాజరుపరచబడే దినం—232, 266
- అది లెక్కలు చూసే, ప్రతిఫలం, శిక్షలు ప్రదానం చేసే దినం—329, 346
- అది మహాదినం—255
- ఆ రోజున అపరాధులను ప్రశ్నించడం జరుగుతుంది—303, 305
- ఆ రోజున ప్రపంచ వ్యామోహపరులు, పరలోక తిరస్కారులు అందరి ఆచరణలన్నీ భార హీనమయి పోతాయి—233
- సమస్త విభేదాల వాస్తవికత వెల్లడయిపోతుంది, వాటి తీర్పు చెయ్యబడుతుంది—256
- మార్గవిహీనులయిన వారు అప్పుడు ఏ స్థితిలో తేబడతారు—318-321
- తిరస్కారులు తమ అలక్ష్యం పట్ల పశ్చాత్తాపం చెందుతారు—368
- దాని భయానక రూపాలు సదాచారుల్ని భయపెట్టవు—369
  (మరిన్ని వివరాలకు చూడండి 'పరలోకం')

ఫ

ఫలాహ్

(సాఫల్యం)

- దీన్ని ఎటువంటి వారు పొందలేరు—119, 200, 290

ఫసాద్

(కల్లోలం)

- "ఫసాద్ ఫిల్ అర్జ్" అంటే ఏమిటి?—17
- కుఫ్ర్ (తిరస్కారం) ఒక కల్లోలం—107
- సత్యమార్గం నుంచి వారించడం ఫసాదే—107

ఫిత్నా

- అత్యాచారం, దౌర్జన్యం అనే భావంలో—173

ఫిర్‌ఔన్

- ప్రస్తావన—278, 280-294
- అతడు ఏ భావంలో తన దైవత్వాన్ని ప్రకటించేవాడు—282, 283
- ఈజిప్ట్‌లో ప్రాచీన మతం, ఫిర్‌ఔన్ మతంతో దాని విభేదాలు—287
- అతని దౌర్జన్యాలు—31, 281
- అతని మంకుతనం—185, 187
- మహనీయ మూసా (అ)ను కించపరచడానికి అతను పన్నిన ఎత్తుగడలు ఎలా బెడిసికొట్టాయి—283, 284, 285-292

  (మరిన్ని వివరాలకు చూడండి, 'బనీ ఇస్రాయీల్', 'మూసా (అ)'

ఫిర్‌దౌస్

- దాని స్థితిగతులు—233
- దానికి అర్హులయిన వారు—233

ఫిస్క్

(దైవాదేశాల అతిక్రమణ)

- దాని అర్థం, వాస్తవికత —213

బ

బగీ

(తిరుగుబాటు)

- భావం, వివరణ—108

బనీ ఇస్రాయీల్

(ఇస్రాయెలీయులు)

- ప్రస్తావన—184, 185
- వీరి చరిత్ర - మరో గుణపాఠం గరిపే కోణం—131
- హజ్రత్ మూసా (అ)ని వారి విడుదల కొరకు ఫిర్‌ఔన్ వద్దకు పంపడం జరుగుతుంది—281
- వీరిపైన ఫిర్‌ఔన్ దౌర్జన్యాలు—31, 281
- వారి మార్గబోధనకు తౌరాత్ అవతరణ—131
- వారికి మహనీయ మూసా (అ) చేసిన చివరి హితవులు—31-33
- హజ్రత్ మూసా దివంగతి తరువాత బఖ్త్ నస్ర్ దాడివరకు వారి చరిత్ర—135-139
- తాము అల్లాహ్ ప్రత్యేక సంతానమన్న వారి అపోహ—281
- ఫిర్‌ఔన్ తరువాత వారు ఈజిప్ట్‌కు స్వాములయ్యారా?—217
- వారిలో యాజక వ్యవస్థ—245
- వారు గోపూజకు లోనవడం—298, 301
- తమ ప్రవక్తలపైన వారి జుగుప్సాకరమయిన అభియోగాలు, వాటిని ఖుర్‌ఆన్ తుడిచిపెట్టింది—299 - 302
- హజ్రత్ దావూద్, సులైమాన్ (అ)ల కాలంలో వారి ఉత్థాన స్థానం—358, 359
- బాబిలోనియా చెరనుండి విడుదల పొందిన తరువాత మహనీయ ఈసా (అ) వరకు వారి చరిత్ర—139-142, 228, 230, 231
- హజ్రత్ యహ్యా హజ్రత్ ఈసా (అ)ల కాలంలో వారి నైతిక, ధార్మిక స్థితి—246, 249, 250
- మహనీయ క్రీస్తు కాలంలో వారి చరిత్ర—143-147
- చరిత్రలో వారు సృష్టించిన రెండు పెద్ద కల్లోలాలు, బనీ ఇస్రాయీల్ ప్రవక్తలు వారిని మరీ మరీ హెచ్చరించడం—132-135
- మొదటి కల్లోలానికి శిక్ష—135, 138, 139

- రెండవ కల్లోలానికి శిక్ష—143-147
- వారిని జాతుల నాయకత్వపు బాధ్యత నుండి తొలగించడానికి గల కారణాలు—135-139
- వారికి ప్రవక్త మహనీయుల్ని నమ్మే పిలుపునివ్వడం జరుగుతుంది—127
- ముహమ్మద్ షరీఅత్‌లో హలాల్ అయిన కొన్ని పదార్థాలు వారి షరీఅత్‌లో హరామ్ అవడానికి కారణం—120-122
  (మరిన్ని వివరాలకు చూడండి, "మూసా", "దావూద్", "సులైమాన్", "యహ్యా", "ఈసా" (అలైహి ముస్సలామ్)

బహుదైవారాధన (షిర్క్)

- దాని వాస్తవికత, వివరణ—210, 211, 214, 234
- బహుదైవారాధనకు ఒక ప్రత్యేక రూపం-ఆచరణాత్మక 'షిర్క్', దాని వివరణ—214, 256, 257
- సమాధి పూజ తీవ్రమయిన మార్గవిహీనత—202, 203
- షిర్క్ అనేది తెలివి తక్కువతనం—300
- అది అపరాధం—214, 266
- దైవప్రవక్తలకు దీని పట్ల తీవ్ర అయిష్టత—298-305
- దీనికి ప్రతిగా ఖుర్ఆన్ ఆధారాలు—213, 214, 256, 257, 337-339, 351, 352
- షిర్క్ వల్ల కలిగే పారలౌకిక పర్యవసానాలు—214, 368
- ముష్రికుల ఆరాధ్యులు కూడా వారితోపాటు నరకంలో పడవేయబడతారు—368

బైబిల్

- ప్రస్తావన—31, 122, 132, 137, 139, 228, 230, 245-248, 249, 250, 255, 260, 279, 296, 297, 299, 305, 352, 356, 358, 365, 372
- బైబిల్ ఖుర్ఆన్‌ల మధ్య విభేదాలు—63
- దైవిక గ్రంథాల సంచయనం—132
- అది బనీ ఇస్రాయీల్ ప్రవక్తల్ని ఏ విధంగా చెడ్డ రూపంలో ప్రదర్శిస్తుంది,
  (చూడండి, 'బనీ ఇస్రాయీల్')
- షైతాన్ తొలుత హవ్వా (అ) ని దారి తప్పించాడని తరువాత ఆవిడ ఆదమ్ (అ) ని దారి తప్పించారని వివరణ తప్పయినది —317, 319, 320
- అందులో హజ్రత్ ఇబ్రాహీమ్ అబద్ధం పలికినట్లు ప్రస్తావన—350, 351
- అయ్యూబ్ (అ) ప్రయాణం గురించి దాని బలహీన వివరాలు—360-364
- అది ప్రక్షిప్తాలతో నిండినదనడానికి సాక్ష్యాధారాలు—360-364, 372

బొరియవారు

- ప్రస్తావన—191, 192
- వారి గాథ—196-204
- వారి స్థలం నిర్ధారణ—196, 197, 199, 203
- ఖుర్ఆన్ కాక దాని వెలుపలి సాక్ష్యాధారాలు—197
- వీరి గాథవల్ల మనిషికి లభించే గుణపాఠం—203, 204, 205
- వారు బొరియలో ఎన్నేళ్ళు గడిపారు—206

బర్జఖ్

- మృత్యువు, ప్రళయాల మధ్య బర్జఖ్ జీవితం వాస్తవికత—84-86
- సమాధి యాతన (బర్జఖ్ యాతన) రుజువు—84-86
- బర్జఖ్ పుణ్యఫలాల రుజువు—86

భ

భూ వారసత్వం

- సజ్జనులకు అది అనుగ్రహించబడుతుందంటే అర్థం—309, 370-373

- భూవారసులు దేవుని సదాచారులయిన దాసులే అవుతారు—319

మ

మంత్రజాలం
- దాని వాస్తవికత—286, 288, 290, 291
- మంత్రజాలం, మహిమల వ్యత్యాసం—187
- ప్రవక్తపైన మంత్రజాల ప్రభావం కాగలదా?—185, 186, 289

మకాముమ్మహ్మూద్
(స్తవనీయ స్థానం)
- అంటే ఉద్దేశ్యం ఏమిటీ—177

మక్కా
(చూడండి, "ఇబ్రాహీమ్ (అ)", ముహమ్మద్, "కురైష్")

మగ్ఫిరత్
(పాపాలకు క్షమాభిక్ష)
- ఇది ఎటువంటి వారికి లభిస్తుంది—296, 297

మతాలు
- మతపరమయిన వర్గాలు, విభేదాలు, మూల కారణం—112
- ఈ విభేదాల వాస్తవికత ప్రళయదినాన వ్యక్తమవుతుంది—110, 111
  (ఇంకా చూడండి 'ధర్మం')

మదీనా
(చూడండి, "అన్సార్", "ముహమ్మద్", "మునాఫికులు-కపటులు", "యూదులు")

మద్‌యన్
- అస్‌హాబుల్ ఐక—66
- వారి ప్రాంతం, చరిత్ర—66
- దాని వైపునకు మూసా (అ) హిజ్రత్ చెయ్యడం—275, 280

మన్ సల్వా
- ప్రస్తావన—296, 297

మరణానంతర జీవితం
- ఇదొక వాగ్దానం, దాన్ని అల్లాహ్ నెరవేర్చి తీరుతాడు—88
- అది కేవలం ఆత్మపరమయినది కాదు, అది శారీరక జీవితం, నేటి మన జీవితంలాంటి జీవితమే—47, 48, 165, 184
- మృతులయిన మానవులు ప్రళయదినాన బ్రతికించబడతారు—82, 254, 263, 284
- ప్రళయదినాన మృతులు బ్రతికి లేచే స్థితి—85, 164, 318, 319
- దీని బౌద్ధిక, నైతిక ఆవశ్యకత—89
- దీని అవకాశం, సంభవానికి ఆధారాలు—57, 90, 96, 99, 172, 184, 192
- మృత్యువు, ప్రళయాల మధ్య 'బర్జఖ్' జీవితం స్థితి—84-86
- బొరియవారి గాథ అది సంభవమనడానికి ఆధారాల్లోనిదే—201

  (మరిన్ని వివరాలకు చూడండి "పరలోకం", "హష్ర్", "కియామత్ / ప్రళయం")

మర్యమ్ (అలైహస్సలామ్)
- ప్రస్తావన—250, 255, 366
- క్రైస్తవులు ఆమెను 'దైవమాత'గా నిర్ణయించడం—202

మలాయిక (చూడండి 'దైవదూత)

మస్జిదుల్ అక్సా
- ప్రస్తావన—129

మస్జిదుల్ హరామ్
- ప్రస్తావన—129

మసీహ్ క్రీస్తు
(చూడండి 'ఈసా అలైహిస్సలామ్')

మహిమలు
(మోజిజాత్)

- అది సత్యమనడానికి ఆధారాలు—203-205
- మోజిజా, మంత్రజాలం - రెంటి వ్యత్యాసం—186
- నబువ్వత్ (దైవదౌత్యానికి) ఆధారంగా ముందుకు వచ్చే మహిమలు—167
- ప్రవక్తలకు మహిమలు ఎందుకు ఇవ్వబడతాయి—167
- హజ్రత్ సాలిహ్ ఒంటె మహిమ—167
- హజ్రత్ ఇబ్రాహీమ్‌కు ముసలితనంలో సంతానం—62
- హజ్రత్ మూసాకు ప్రదానమయిన మహిమలు—184-187
  - ❖ చేతికర్రను పాముగా మార్చివెయ్యడం—277, 290
  - ❖ చెయ్యి సూర్యునిలా ప్రకాశమానమవడం—278
  - ❖ చేతికర్ర దెబ్బతో సముద్రం చీలి అందులో పొడి దారి ఏర్పడటం—293
  - ❖ మన్న్, సల్వాల అవతరణ—296, 297
- హజ్రత్ అయ్యూబ్ కొరకు నేల నుండి చెలమ ఉత్పన్నం చెయ్యడం—361
- హజ్రత్ యూనుస్ చేపకడుపులో నుంచి సజీవంగా బయటపడటం—363, 364
- హజ్రత్ జకరియ్యాకు ముసలితనంలో, వృద్ధ, వంధ్య భార్య ద్వారా సంతానం కలగటం—246, 365
- హజ్రత్ ఈసా తండ్రి లేకుండా పుట్టడం—250-254
- శిశువు ఊయలలో మాటలాడటం—253, 254
- ప్రవక్త మహనీయులకు దైవదౌత్యానికి ఆధారంగా కేవలం ఖుర్ఆన్ మహిమ—19, 323, 324
- ప్రవక్తశ్రీ (స)కి భౌతికమయిన మహిమకు బదులు బౌద్ధికమయిన మహిమ ప్రదానమవడానికి కారణం—20
- మక్కా తిరస్కారులు మహిమలు కావాలని కోరడం - వాటికి సమాధానాలు—9, 18, 20, 23, 53, 62, 168, 181, 182, 185, 332, 333

మానవుడు

- మానవ సృష్టి పట్ల ఖుర్ఆన్ అభిభాషణ—57
- అతని సృజన ప్రారంభంలోనే ప్రపంచంలో జీవితం గడిపే సరయిన మార్గం తెలుపడం జరిగింది—313, 314, 317
- అతనికి ఒక్క అల్లాహ్ దాస్యం చెయ్యడం తప్ప మరో మార్గమేదీ లేదు—263
- అతని ప్రాథమిక ఆవశ్యకతలు—316
- అతని జీవితంలో మూడు దశలు—286
- అతను పరీక్ష నిమిత్తం సృజించబడ్డాడు—318, 319
- డార్విన్ పరిణామ సిద్ధాంతం, ఖుర్ఆన్—57
- దైవదూతల చేత ఇతనికి సజ్దా చేయించబడినది—57, 58, 169
- మానవ ఆత్మ వాస్తవికత—58
- ఖిలాఫత్ (దైవప్రాతినిధ్యం) వాస్తవికత—58
- ఇతర సృష్టిరాశులకు ప్రతిగా ఇతని ఘనతకు కారణం—58
- ఇతనికి దేవుని మహోపకారాలు (చూడండి అల్లాహ్ - "మానవునికి ఆయన చేసిన మేళ్ళు")
- దైవం ఇతనికి ఎన్నుకునే, సంకల్పించే స్వేచ్ఛ నిచ్చాడు—78, 110, 111, 207 (మరిన్ని వివరాలకు చూడండి "విధి")
- ఇతని జ్ఞానం వాస్తవికత—100
- విశ్వం ఇతనికి ఏ భావంలో లోబరచబడింది—43, 79
- మానవ ఆత్మ మరణించి అంతరించిపోదు—85-86
- ఇతని అధఃచేతనలో దేవుని ఏకత్వపు సాక్ష్యముంది—165, 171
- మానవ స్వభావాలు, ఆలోచనలు, అలవాట్లల్లో భిన్నత్వం సహజావశ్యకతలు—8, 111, 148

- మానవ నైజంలోని బలహీనతలు, మంచితనాలు—77, 148, 178, 185, 204, 313, 314, 315-319, 343, 344
- మంచీ చెడ్డ మానవుల మధ్య వ్యత్యాసం—209-211
- అతని సంస్కరణ ఎలా సాధ్యమవుతుంది—281
- మానవుని ఎడల షైతాన్ ఆది శత్రుత్వం—59, 60, 169, 213
- అతని మహత్తును తప్పయినదిగా నిరూపించేందుకు షైతాన్ ఛాలెంజి—169
- ఇతన్ని దారి తప్పించడానికి షైతాన్‌కు ప్రళయం వరకు వ్యవధి—59
- షైతాన్‌కు ఇతనిపై ఎటువంటి అధికారాలివ్వ బడ్డాయి—59, 60, 170, 171
- అతన్ని దారి తప్పించడానికి షైతాన్ ఎత్తుగడలు—38, 39, 59, 95, 170
- ఎటువంటి మానవులపైన షైతాన్ అదుపు సాధిస్తాడు—113, 170
- ఎటువంటి మానవులు షైతాన్ వంచన నుండి సురక్షితంగా ఉంటారు—59, 60, 114, 171
- ఇతని మార్గనిర్దేశనకు దైవదౌత్యం ఆవశ్యకత—77, 78
- మానవ మార్గనిర్దేశనకు మానవుల్లోనే కొందరిని దైవం ప్రవక్తలుగా చేయడంలోగల ఔచిత్యం—78, 91
- ఇతని మార్గనిర్దేశనకు అల్లాహ్ బోధనలు (చూడండి "ఇస్లామ్ - దాని మౌలిక బోధనలు")
- అతను మార్గవిహీనతకు లోనయ్యే కారణాలు (చూడండి "మార్గవిహీనత - దాని కారణాలు")
- తన మార్గవిహీనతకు అతనే బాధ్యుడు—38, 39, 59-61
- తన ద్వారా మార్గవిహీనులయ్యే వారి మార్గ విహీనతకూ అతనే బాధ్యుడు—83
- ప్రతి మానవుడు తనదంటూ స్థిరమయిన నైతిక బాధ్యత కలిగి ఉన్నాడు - అందులో అతనికి ఎవరూ భాగస్వాములు కారు—149
- మంచిదయినా చెడ్డదయినా తన భాగ్యానికి మానవునిదే స్వంత బాధ్యత—149, 314, 316, 318
- అతని వినాశం ఏ మార్గాన ఉంది—213-215, 232, 233, 261
- అతను అల్లాహ్ అభీష్టానికి లోబడి ఉంటాడు—204, 211
- అతను దేవుని సమక్షంలో వివశుడు—345
- ఏ మానవునికీ శాశ్వత జీవితం లేదు—342
- అందరూ దైవం వైపునకు మరలవలసిందే—342
- మానవుడు జవాబు చెప్పుకునేందుకు ఒక రోజున దైవసన్నిధిలో హాజరుకావలసి ఉంది—212, 255, 256, 335, 338
- ప్రతి మానవుని ఆచరణల సంపూర్ణ రికార్డు నమోదవుతోంది—212, 284
- ప్రతి మానవుడు తన ఆచరణల ప్రతిఫలం పొందుతాడు—233, 276, 292, 316, 318, 339
- అతను తన ఆచరణలకు దైవం సమక్షంలో బాధ్యుడు—68, 94, 112, 150, 159

మానవులపైన మానవుల హక్కులు

- తల్లిదండ్రుల హక్కులు—153
- సంతానం, సంతతుల హక్కులు—156
- బంధుగణం హక్కులు—108, 109, 154
- అనాథల హక్కులు—158
- నిరుపేదల హక్కులు—154
- సామూహిక, సామాజిక హక్కుల విస్తృత భావన—154

మార్గ విహీనత

- దైవం ప్రసాదించిన మార్గబోధనకు విముఖత, దాని దుష్పరిణామం—318
- దీన్ని అవలంబించి మనిషి స్వయంగా తనకే నష్టం కలిగించుకుంటాడు—149

- దారితప్పించేవాడు, తన ద్వారా మార్గవిహీనులయిన వారందరి పాపంలో భాగస్వామి—83
- తన మార్గవిహీనతకు మనిషి స్వయంగానే బాధ్యుడు—59, 60
- 'జలాలుంబయిద్' (సుదూర మార్గవిహీనత) ఏమిటి—29, 36
- మిథ్యా విశ్వాసాన్ని అవలంబించిన దాని ఫలితాలు—42
- అల్లాహ్ ద్వారా సన్మార్గబోధన పొందని వ్యక్తికి ఎవరూ సన్మార్గం చూపలేరు—183

మార్గవిహీనతకు కారణాలు

- అంధానుకరణ—33
- మేము మరణించి మట్టిలో కలసి పోవలసిందే, మరో జీవితం ఏదీ లేదు, అక్కడ మేము మన చేతలకు జవాబు చెప్పుకోవలసీ లేదు—8, 202, 263
- పరలోక నిరాకరణ, ఫలితంగా తాను బాధ్యత రహితు నని భావించడం—82, 83, 161, 162, 210
- ఇతరుల్ని దైవానికి సమానులని భావించడం—42, 214, 256, 265
- దైవం ప్రసాదించిన ఎన్నుకునే, అవలంబించే స్వేచ్ఛను తప్పుగా వినియోగించడం—78
- దైవం ప్రసాదించిన బుద్ధిని, జ్ఞానేంద్రియాలను వినియోగించుకోకపోవడం—12, 15, 18, 172
- అవివేక పూర్వకమయిన చరిత్ర భావన, చరిత్రలో గుణపాఠం గరిపే వాస్తవాల పట్ల ఉపేక్ష—9, 46
- సత్యానికి విరుద్ధంగా మంకుపట్టు, మొండితనం—54, 87
- దురహంకారం, ఆత్మగర్వం—82, 83
- తన మార్గవిహీనత, పాపకార్యాలకు విధి బలీయమన్న నమ్మకాన్ని చాటుగా చేసుకోవడం—87, 88
- ప్రపంచ జీవితపు బాహ్యరూపానికి మోసపోవడం, ప్రపంచ వ్యామోహంలో కొట్టుకుపోవడం—46, 59, 162, 163
- మనిషి ప్రవక్త కాలేడు, ప్రవక్త మనిషీ కాలేడు అన్న అభిప్రాయం—90, 182, 327
- మార్గవిహీనతకు సమగ్ర వివరణ—28, 29, 149, 182
- మనోకాంక్షల దాస్యం—261
- ప్రవక్త మహిమ చూపలేదన్న సాకు—323
- భూ వారసత్వానికి తప్పుడు వివరణ—370-373

మార్గబోధన

- అల్లాహ్ ఏ విధంగా ప్రతి వస్తువుకు మార్గం చూపు తాడు—282
- దైవమార్గబోధన అనుసరణలోనే మానవ సాఫల్య ముంది—316
- మార్గబోధన పొందేవాడు స్వయంగా తనకే మేలు చేసుకుంటాడు—281
- మార్గబోధన చెయ్యడం అల్లాహ్ పని—88
- అల్లాహ్ ద్వారా మార్గబోధన పొందని వ్యక్తికి ఎవరూ మార్గబోధన చేయలేరు—183
- అల్లాహ్ ఎటువంటి వారికి మార్గబోధన చేయడు—88, 215, 216
- మార్గబోధన అనుసరించేవాడు తనకే మేలు చేసుకుంటాడు—149, 281
- మార్గబోధనలో 'ప్రగతి' అనే భావమూ ఉంది—197, 199, 264, 265

(మరిన్ని వివరాలకు చూడండి 'విధి', 'మార్గవిహీనత')

మున్కర్

(చెడుగు)

- అర్థం, వివరణ—108, 111

ముష్రిక్

(బహుదైవారాధకుడు)

(చూడండి 'షిర్క్'-'బహుదైవారాధన')

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)

- రహ్మతుల్లిల్ ఆలమీన్ (విశ్వకారుణ్యమూర్తి)—373
- ఆయన బోధనలు, దైవవాణి 'వహీ' ఆధారభూత మయినవి—205, 234, 262, 311, 345, 373

- ఆయన దేవుని చివరి ప్రవక్త—329
- గ్రంథవహులకు ఆయన్ని నమ్మే పిలుపు—127, 128
- ఆయన సందేశం అందిన వారందరికీ ఆయన పరలోకంలో సాక్షి అవుతారు—108
- కురైష్ ప్రజలు ఆయన్ని ప్రవక్తగా అంగీకరించక పోవడానికి కారణం వారు మానవుణ్ణి దైవప్రవక్తగా స్వీకరించడానికి సిద్ధంగా లేకపోవడం—327, 329, 330
- దైవత్వపు గుణగణాలు, అధికారాలలో ఆయనకు ఎటువంటి వాటాలేదు—205
- తాను కోరిన వారికి సన్మార్గబోధన కలిగించే అధికారం ఆయనకు లేదు—195
- ఆయన పని జనులకు విశ్వాసం అనుగ్రహించడం కాదు, హెచ్చరించడం—271, 272, 274
- అల్లాహ్ బోధనల్లో మార్పులు చేర్పులు చెయ్యడం ఆయన ఆధీనంలో లేదు—205, 206
- ఆయన దైవదౌత్యం - ఆధారాలు—182, 191, 220, 221, 241
- ఆయన సందేశం—4, 19, 22, 99, 266, 373
- సమస్త ప్రవక్తల సందేశమే ఆయన సందేశం—244, 272, 328, 339
- ఆయన తెచ్చిన ధర్మం మౌలిక బోధనలు (చూడండి "ఇస్లామ్" "ఖుర్ఆన్")
- ఆయన్ని ఏ కార్యసిద్ధి కొరకు పంపడం జరిగింది—28
- తిరస్కారులు ఆయన్ని ఎందుకు వ్యతిరేకించారు—99, 162, 206, 330
- ఆయన పని కేవలం ఖుర్ఆన్‌ని అందజేయడం మాత్రమే కాదు, తన మాటలు చేతల ద్వారా ఖుర్ఆన్ ఉద్దేశ్యాన్ని విశదీకరించడం కూడా ఆయన పనే—90, 91
- ఆయన ఆవిర్భావం మహా వరప్రసాదం—33
- కురైష్‌కు ఆయన తెలిపారు: మీరు నా సందేశాన్ని స్వీకరిస్తే అరేబియా, ఇతర దేశాలకు పాలకులవుతారు—33
- అరేబియా వాసులకు హెచ్చరిక, మీరు ముహమ్మద్ (స) సందేశం పట్ల అవలంబించే వైఖరి మీద మీ భాగ్యం ఆధారపడి ఉంది—36
- ఆయన దైవదౌత్యానికి నిదర్శనంగా ఖుర్ఆన్ తప్ప మరే మహిమ ఇవ్వబడలేదు—19, 324
- మహిమ ఇవ్వకపోవడానికి కారణం—19, 20
- తిరస్కారులు మహిమలను కోరడం, దానికి సమాధానాలు—9, 18, 19, 23, 53, 62, 167, 168, 181, 185, 332
- ఆయన సమున్నత నైతికత—332
- ఆయన విరోధులు సయితం ఆయన సత్యతను అంగీకరించేవారు—333
- ఆయన వ్యక్తిత్వం, బోధనల అసాధారణమయిన ప్రభావం—330, 331
- కురైష్ తిరస్కారులు ఆయన్ని ఏ భావంలో మాంత్రికుడు అని అనేవారు—330, 331
- తన జాతికి మార్గబోధన అందజేయడానికి ఆయన ఆత్రుత—195
- ఆయన మనిషే—90, 181, 234, 342
- ఆయనపైన మంత్ర ప్రభావం అయినట్లు ప్రస్తావన ఉన్న ఆయత్‌పై చర్చ—185-187
- తిరస్కారుల కెదురుగా ఆయన స్థయిర్యం అల్లాహ్ అనుగ్రహించిన సద్బుద్ధి మూలంగానే—173
- సత్య సందేశం కొరకు ఆయన ఎదుర్కొన్న నష్టాలు—67
- ధర్మవ్యాప్తి కొరకు ఆయనకు ఇవ్వబడిన నిర్దేశనలు—67-69, 122, 123, 128, 165, 166 (మరిన్ని వివరాలకు చూడండి, "సత్యసందేశం")
- దైవం తరఫున ఆయన్ని "మకాముమ్మహ్మూద్"కు చేర్చే వాగ్దానం—174, 177
- మక్కాలో ఆయనకు, కురైష్ ప్రజలకు మధ్య సంఘర్షణ—53, 67, 69, 83, 173, 188, 191, 192, 241, 242, 330, 342, 343
- వారు ఆయన విలువను ఎరుగరు—166, 185
- వారి అపనిందలు, అభ్యంతరాలు, సందేహాలు, వ్యతిరేకతలకు కారణాలు—22-24, 53, 74, 76,

87, 91, 99, 116, 120, 121, 122, 164, 166, 167, 180, 185, 186

- ప్రభవన కాలం ప్రారంభంలో మక్కాలో ఏడేళ్ళ కరువు, దాని తరువాత తిరస్కారుల వైఖరి—118, 119
- తిరస్కారుల మంకుతనం—3, 54
- ఆయన సందేశాన్ని కించపరచడానికి వారి ఎత్తుగడలు వాటి నిష్ఫలతకు కారణాలు—83, 191, 192, 241, 242, 330, 332, 333, 334
- శిక్ష అవతరింపజేయాలని వారు మాటిమాటికీ ఆయన్ని ఛాలెంజి చేయడం—9, 73, 76, 148
- అబద్ధాలాడుతున్నారంటూ ఆయన్ని తిరస్కరించినప్పటికీ మక్కావాసులకు శిక్ష ఎందుకు పడలేదు—148
- మక్కాకాలంలో ఇస్లామ్, ముస్లిముల స్థితి—117
- ఆ కాలపు అత్యంత కఠిన ఘడియల్లో ఆయనకు నేర్పిన దుఆ—177, 178
- మేరాజ్ సంఘటన దాని చారిత్రక పూర్వరంగం—127, 129
  (మరిన్ని వివరాలకు చూడండి "మేరాజ్")
- మక్కా కాలంలో ఇస్లామీయ సందేశకార్యం ఎంతవరకు నెరవేరింది—127
- మక్కా కాలం ఆఖరి రోజుల్లో ఇస్లామీయ జీవన వ్యవస్థ ప్రణాలి - దాన్ని ఆయన దైవం తరఫున అందజేశారు—152-160
- అరేబియా సత్యప్రియులు ఆయన సందేశాన్ని స్వాగతించారు—86
  (మరిన్ని వివరాలకు చూడండి ''నబువ్వత్'' (దైవదౌత్యం)
- ఆయనకు వ్యతిరేకంగా ప్రాచీన, ఆధునిక వ్యతిరేకుల ఆక్షేపణలు, సమాధానాలు—348

మూ'మిన్ (విశ్వాసి)
(చూడండి ఈమాన్ - విశ్వాసం)

మూసా (అలైహిస్సలామ్)

- ప్రస్తావన—30-33, 184-188, 346
- ప్రభవన ఉద్దేశ్యం—30
- ఆయన గాథ—217-224, 258, 259, 272, 275-305
- ఆయన జననం, పోషణల ప్రస్తావన—280, 281
- ఆయన చేత హత్య సంఘటన జరగటం—280
- ఆయన మద్యన్‌లో శరణు పొందడం—280
- ఆయనకు దైవదౌత్యం ప్రసాదించడం జరుగుతుంది, ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళే ఆదేశమివ్వబడుతుంది—275-279, 280, 281
- ఆయనకు సహాయకునిగా హజ్రత్ హారూన్‌ని నియమించడం జరుగుతుంది—258, 279
- ఆయనకు ప్రదానమయిన మహిమలు—184-187, 277, 278, 290, 293, 296, 297
- ఆయన కేవలం బనీ ఇస్రాయీల్ విడుదలకే ఫిర్‌ఔన్ వద్దకు పంపబడ్డారా?—281, 282
- ఆయన ఫిర్‌ఔన్ దర్బారులోకి వెళ్ళడం, సందేశాన్ని వినిపించడం—281-284
- ఫిర్‌ఔన్, అతని జాతిపైన ఆయన(అ) మహిమల భయోత్పాతం—286
- ఆయన ద్వారా రాజకీయ విప్లవం వచ్చే ప్రమాదం ఉందని ఫిర్‌ఔన్‌కు ఎందుకు అనిపించింది—285, 288-292
- ఆయనకు ప్రతిగా ఫిర్‌ఔన్ ఎత్తుగడలు, అవి ఎలా బెడసికొట్టాయి—288-292
- మంత్రగాళ్ళతోపోటి, వారు పరాజితులయి విశ్వసించడం—285, 288-292
- ఈజిప్ట్ నుండి బనీ ఇస్రాయీల్‌ని తీసుకుని బయలుదేరుతారు—293
- ఆయనకు షరీఅత్, గ్రంథం ఇవ్వబడతాయి —131, 296
- ఫిర్‌ఔన్ అంతం తరువాత ఆయన ఈజిప్ట్‌లో బస చేసినట్లు ఆధారాల్లేవు—217
- సామిరీ ఉపద్రవం పరీక్ష, బనీ ఇస్రాయీల్ గోపూజకు లోనవడం—297-305
- మూసా-ఖిజర్‌ల గాథ ఎక్కడ సంభవించింది, దాన్ని వివరించడానికి కారణమేమిటి—217, 219

- ఆయన అంతిమ ప్రసంగం, బనీ ఇస్రాయీల్‌కు అంతిమ హితవులు—31-33
- అరేబియావాసులు సాధారణంగా హజ్రత్ మూసా (అ)ను ప్రవక్తగానే పరిగణించేవారు—272

(మరిన్ని వివరాలకు చూడండి, "బనీ ఇస్రాయీల్")

మేరాజ్
- అది సంభవించిన కాలం పరిస్థితులు—127
- హదీసుల్లో ప్రస్తావించబడిన దాని వివరాలు—129, 131
- హదీసుల్లోని వివరాలు ఖుర్ఆన్‌కు భిన్నమయినవి కావు—130
- అదొక శారీరక పయనం, కనులారా చూసిన అనుభవం—130
- అది సాధ్యమే అన్న చర్చ—130
- హదీసు తిరస్కారుల అభ్యంతరాలు, సమాధానం—130, 131
- ప్రవక్తలందరికీ ఇటువంటి పరిశీలనలు చేయించ బడ్డాయి—131
- దీనికి "రూ'యా" అన్న పదం ఏ అర్థంలో ప్రయోగించ బడింది—168

య

అల్ యస్అ (ఎలీషా) (అలైహిస్సలామ్)
- ఆయన కాలం, బనీ ఇస్రాయీల్ సంస్కరణకు ఆయన కృషి—138

యహ్యా (అలైహిస్సలామ్)
- ప్రస్తావన—246-249, 365
- ఈయన కాలంలో యూదుల నైతిక, మతపరమయిన, రాజకీయ పరిస్థితి—147, 246, 249
- ఒక నాట్యకత్తె కోరికపైన ఆయన తల నరికి వేయబడింది—143

యాకూబ్ (అలైహిస్సలామ్)
ప్రస్తావన—258, 353

యాజూజ్, మాజూజ్
- ఇవి ఏ జాతులు—227, 228
- ప్రళయానికి పూర్వం ఇవి బయల్పడటం—368

యుద్ధం
(చూడండి "జిహాద్" దైవమార్గంలో పోరాటం)

యూదులు
- వారి నైతిక ధార్మిక పతనం - కారణాలు—111
- తౌరాత్ పట్ల వారి వైఖరి—68
- వారి చెడునడత కారణంగా వారికి షరీఅత్ నిర్బం ధాల పొడగింపు—120-121
- వీరిలో ఒక వర్గం పరలోక తిరస్కారి—201

యూనుస్ (అలైహిస్సలామ్)
- ప్రస్తావన—363, 364, 365

ర

రబ్
(ప్రభువు, పోషకుడు)
- అల్లాహ్ మాత్రమే నిఖిల జగతికి ప్రభువు—12, 185, 210
- ఆయనే మానవుల ప్రభువు—19, 197, 348, 367
- 'రబ్' పదభావం, దాని విస్తృతి, అల్లాహ్‌కు 'రుబూ బియత్' (ప్రభుసత్తా) ప్రత్యేకించడం అంటే భావం—282, 283
- అల్లాహ్ తప్ప మరెవరూ రబ్ కారనడానికి ఆధారం—283

(మరిన్ని వివరాలకు చూడండి 'అల్లాహ్')

రసూల్
- దీని అర్థం పరిశోధన—258
- "దైవదూత" అనే అర్థంలో, చూడండి "దైవదూత"
- "ప్రవక్త" అనే అర్థంలో, చూడండి "దైవదౌత్యం"

(మరిన్ని వివరాలకు చూడండి 'దైవదౌత్యం')

రహ్మత్
(కారుణ్యం)

- దైవదౌత్యం (నబువ్వత్) అల్లాహ్ కారుణ్యమే—179
- దైవకారుణ్యం పట్ల నిరాశ చెందడం తిరస్కారులు, మార్గవిహీనుల పని—62

రూహ్
(ఆత్మ)
- "వహీ" అనే భావంలో—75, 76, 179, 180
- "మానవ ఆత్మ" - చూడండి "మానవుడు"

రూహుల్ కుద్స్
(పరిశుద్ధాత్మ)
- ప్రస్తావన—114

ల

లజ్జావిహీనత
- అర్థం, వివరణ—110

లూత్ (అలైహిస్సలామ్)
- ఆయన గాథ—62-65, 352, 355
- ఆయన ప్రాంతం నేటికీ వినాశానికి గుణపాఠం గరిపే నమూనా—65
- లూత్ జాతి నైతిక పతనం—62-65
- లూత్ జాతి విషయంలో ఇబ్రాహీం (అ) సిఫారసు రద్దయింది—45
- హజ్రత్ లూత్ సతీమణి అంతం—62

వ

వహీ
- వహీ, ఇల్హా, ఇల్హామ్-వీటి మధ్య వ్యత్యాసం—97, 98
- వహీ అనే పదం ఏ అర్థంలో ప్రయోగించబడుతుంది—97, 98
- ప్రవక్త కాని వారికి వహీ అందడం అంటే అర్థం—280
  (మరిన్ని వివరాలకు చూడండి 'దైవదౌత్యం')
- దైవసందేశం వహీకి 'రూహ్' అనే పద ప్రయోగం—75, 76, 179, 180
- వర్షపు కారుణ్యంగా వహీ పోలిక—14
- వహీ ద్వారా ఖుర్ఆన్ అవతరణ—19

విద్య
- విద్యావ్యవస్థలో అనుమానం, ఊహలపైన ఆధారపడిన విద్యలు అభిలషణీయం కావు—159

విధి
- ఈ విశ్వాసంలో గల సార్థకత—191, 192
- ప్రతి వస్తువు పరిమితి, పరిమాణాలు నిర్ణయించబడ్డాయి, ఏ వస్తువూ దాన్ని అధిగమించజాలదు—56, 57
- అల్లాహ్ నిర్ణయాలను ఏ శక్తీ అమలు జరగకుండా ఆపజాలదు—10, 204, 205, 210
- ఉపాధిని పెంచడమయినా, తగ్గించడమయినా ఆయన అధీనంలోనే ఉంది—17, 18, 155
- ప్రతిజాతికి ఒక ఆచరణా వ్యవధి నిర్ణయమవుతుంది—33, 52
- ఒక జాతి దైవం ప్రసాదించిన ఆచరణా వ్యవధి ముగియనిదే అంతం కాదు, ఆ తరువాత మిగులనూ లేదు—52, 95
- మార్గబోధన అయినా, మార్గవిహీనత అయినా అల్లాహ్ అధీనంలో ఉంది—29, 88, 183
- అల్లాహ్ మార్గవిహీనతలో విసిరివేసిన వారిని ఎవరూ సన్మార్గబోధన చేయలేరు—20
- అల్లాహ్ ప్రసాదించిన సద్బుద్ధి లేనిది ఎవరూ ఎవరినీ సన్మార్గాన తేలేరు—28
- దైవం సద్బుద్ధి ఇవ్వనిదే ఏ వ్యక్తీ సన్మార్గాన నిలకడ చూపలేడు—173
- మానవునికి సంకల్పం, అవలంబనల అధికారం ఇవ్వడం, తిరస్కారం విశ్వాసాల నిర్ణయానికి స్వేచ్ఛగా వదలడం సరిగ్గా దైవనిర్ణయమే—20, 78
- మానవులలో భిన్నత్వానికి అసలు కారణం, అల్లాహ్ మానవునికి ఎన్నుకునే, సంకల్పించుకునే స్వేచ్ఛ నివ్వడం—112
- సౌభాగ్య దౌర్భాగ్యాలకు మానవుడి స్వంత బాధ్యత—149

- సన్మార్గబోధన గ్రహించేవాడు స్వయంగా తనకే మేలు చేసుకుంటాడు, మార్గవిహీనత గ్రహించేవాడు స్వయంగా తనకే నష్టం చేకూర్చుకుంటాడు—149, 150
- మార్గవిహీనులు తమ మార్గవిహీనతకు విధి బలవత్తర మయినదన్న నమ్మకాన్ని చాటుచేసుకోవడం తప్పు—87
- తమ మార్గవిహీనతకు విధి బలవత్తరమయిందన్న నమ్మకాన్ని ఆధారంగా చూపేవారికి ఖుర్ఆన్ సమాధానం—88
- జాతుల అదృష్ట నిర్మాణ విచ్ఛిన్నతలకు సంబంధించిన అల్లాహ్ నియమం—10, 36, 151
- దారి చూపడమయినా చూపకపోవడమయినా అందులో దైవ నియమం—18, 29, 42
- అల్లాహ్ ఒకరికి దారిచూపడం, మరొకరికి దారి చూపకపోవడం అంటే భావం—40, 112, 183
- అల్లాహ్ పక్షాన హృదయాలపైన, చెవులకూ ముద్ర వేయడం అంటే భావం—162, 163
- ఎటువంటి వారి హృదయాలకు ముద్రవేయడం జరుగుతుంది—117
- ఎటువంటి వారిని సన్మార్గ బోధనకు దూరంగా ఉంచడం జరుగుతుంది—88, 116, 117
- ఎటువంటివారికి సన్మార్గ బోధన ప్రసాదించబడు తుంది—18, 28
- అల్లాహ్ అభీష్టం ఎలా పని చేస్తుంది—191, 192, 217
- అల్లాహ్ కోరనంత వరకు ఎవరికీ ఏదీ జరగజాలదు—204, 205, 210
- ఆద్యంతమూ సర్వాధికారాలు ఆయనకే హస్తగతమయి ఉన్నాయి—210
- అల్లాహ్ ప్రతి ఒక్కరికి తీర్పుదినం ఒకటి నిర్ణయిం చాడు—321
- ఆయన దేన్ని ఆదేశిస్తే అది నెరవేరితీరుతుంది—255
- మానవుడు అల్లాహ్ వైపున పరీక్షకు లోనవడం—266, 297, 319, 372, 373
- ఎవరు కోరితే వారు విశ్వసించవచ్చు, మరెవరు కోరితే వారు తిరస్కరించవచ్చు—207
- సత్యాన్ని తిరస్కరించేవారిపైన షైతానులు ఆవహింప జేయబడతారు—266
- అల్లాహ్ ప్రసాదించే సద్బుద్ధి లేకుండా ఎవరూ మార్గబోధన పొందలేరు—199
- ఆయన ఎవరికి దారి చూపుతాడో అతనే మార్గబోధన పొందేవాడు, ఆయన దారి తప్పించినవానికి ఎవరూ రుజుమార్గం చూపలేరు—199
- ఎటువంటి వారికి సత్యస్వీకార సద్బుద్ధి ఇవ్వబడదు—216

వ్యభిచారం

(చూడండి "జినా")

శ

శంఖం

(ప్రళయదినాన)

- శంఖం ఊదే స్థితి—307
- శంఖం ఊదడం మానవుల్ని ప్రోగుచెయ్యడానికి—232

శిలువ

- ప్రాచీన కాలంలో శిలువనెక్కించే పద్ధతి—291

శిక్ష, యాతన

(అజాబ్)

- మార్గవిహీనులకు ప్రపంచంలోనే శిక్షపడుతుంది—21
- పెద్ద శిక్షకు ముందు చిన్న చిన్న శిక్షలు హెచ్చరికలుగా వస్తాయి—19
- శిక్ష విధించే ముందు అవిధేయులకు అల్లాహ్ సరిచేసుకునే అవకాశాలు చాలినంతగా ఇస్తాడు—20, 51, 95
- ప్రపంచంలో శిక్ష అవతరించే నియమం—19, 20, 30-31, 52, 84, 92, 95, 150, 151, 167
- ప్రపంచంలో శిక్ష అవతరించిన భిన్నరూపాలు—63, 65, 92

- మనిషికి ఊహ, అనుమానం కూడా కలగని వైపు నుండి దైవశిక్ష అవతరిస్తుంది—84, 92
- దేవుని శిక్ష తీవ్రత—61
- దాన్నుండి ఎవ్వరూ కాపాడలేరు—21
- సమాధి శిక్ష (బర్జఖ్ శిక్ష) - దాని నిరూపణ—84-149
- పరలోకంలో శిక్షానియమం—150
- పరలోక శిక్ష ఎటువంటి వారికి—20, 21, 29, 38, 84, 107
- వ్యధాభరిత శిక్షకు అర్హులెవరు—95, 116, 148
- మహత్తర శిక్ష ఎవరి కొరకు—112, 117
- నిత్యతగల శిక్ష స్థితి—106
- దాన్నుండి కాపాడేవాడెవడూ లేడు—37
- అది భయపడదగిన విషయమే—167

ష

షరీఅత్

(ధర్మశాస్త్రం)

- దేవుని ధర్మశాస్త్రాలలో (షరీఅత్‌లలో) పరస్పర వైరుధ్యం లేదు—121
- షరీఅత్‌లలో భిన్నత్వానికి కారణాలు—120
- షరీఅత్‌లో కొన్ని పరిమితులు కొన్ని జాతులకు శిక్షగానూ విధించబడ్డాయి—120-121
- యూదు షరీఅత్, ముహమ్మద్ (స) షరీఅత్‌లలో భేదానికి కారణం—121, 122

షరీఅత్‌లో విజ్ఞత

- నమాజ్ వేళల్లోని విజ్ఞత—176

షిర్క్

(బహుదైవారాధన)

- దాని వాస్తవికత, వివరణ—43, 69, 101, 103, 166
- కేవలం శిలాప్రతిమలను పూజించడం మాత్రమే షిర్క్ కాదు, ఔలియా, అన్బియాలను సహాయానికై మొరపెట్టుకోవడం కూడా షిర్క్ అవుతుంది—82
- మధ్యవర్తిత్వం, సిఫారసుకు సంబంధించిన బహుదైవ భావనా ప్రధానమయిన భావనలు—101, 102, 106
- షిర్క్‌కు సంబంధించిన ఒక స్థిరమయిన రకం, ఆచరణాత్మకమయిన షిర్క్, దాని వివరణ—39, 40
- ముష్రికు (బహుదైవారాధకు)లకు ఒకే దైవానికి సంబంధించిన ప్రస్తావన సదా అయిష్టమయి ఉండింది—162
- అరేబియా ముష్రికుల బుద్ధి—163
- అరేబియా ముష్రికుల షిర్క్ ఏ విధమయినది—5, 13, 82, 93-94, 101, 163
- షిర్క్‌కు వ్యతిరేకంగా ఖుర్ఆన్ ఆధారాలు —11-12, 20, 21, 75-77, 80, 81, 87, 88, 93-95, 99-104, 160, 161, 166, 171, 172, 174, 188
- అది దౌర్జన్యం—38
- అది వంచన—21
- పరలోకంలో ముష్రికుల ఆరాధ్యులు స్వయంగా ముష్రికులే అబద్ధాలాడుతున్నట్లు ఆరోపిస్తారు—107
- ముష్రికుల సంరక్షకుడు షైతాన్—113
- షిర్క్ ఫలితాలు పరలోకంలో—42, 84, 160

షిహాబ్

(దేదీప్యమయిన జ్వాల - ఉల్క)

- షైతాన్‌ని వెంటాడే జ్వాల—55, 56

షుఅయ్‌బ్ (అలైహిస్సలామ్)

- ఈ ప్రవక్త జాతి పేరే 'ఐక' ప్రజలు—66

షైతాన్

- వాని సృష్టి పదార్థం—58, 213, 214, 316
- వాడు దైవదూతలలోనివాడు కాడు, జిన్నులలోని వాడు—213, 214
- అష్‌షైతాన్ అన్నా ఇబ్లీస్ అన్నా ఒకే వ్యక్తిత్వం—313, 316

- వాని అహంకారం—59
- దేవుని పట్ల కృతఘ్నుడు—154
- తన మార్గవిహీనతకు గాను దైవాన్ని నిందిస్తాడు—59
- దైవ సన్నిధిలో ధూత్కరించబడినవాడు (శాప గ్రస్తుడు)—59
- ప్రళయం వరకు వానిపైన అభిశాపం—59
- వాడు ఎంత ఎగిరినా అపరిమితం కాదు—54, 55
- వానికి అజ్ఞాత విషయజ్ఞానానికి సాధనాలు లేవు—55
- దైవదూతల ద్వారా వినికిడి జ్ఞానం పొందే ప్రయత్నం చేస్తాడు—55
- ఆదమ్ (అ)కు సజ్దా చేసేందుకు వాడి నిరాకరణ—59, 169
- వాడు మానవుని పట్ల ఈర్ష్యగొన్నాడు—169
- మానవ ఘనతను కాదనడానికి దైవాన్ని ఛాలెంజి చేస్తాడు—169
- మానవుణ్ణి దారి తప్పించే దృఢ సంకల్పం చేసుకుంటాడు—59
- వాడు దేవుని అవిధేయుడు—257
- వాడి దాస్యం చెయ్యరాదు—257
- సత్య తిరస్కారులపైన షైతానులు రుద్దబడతారు—266
- షైతానుల్ని హజ్రత్ సులైమాన్ (అ) కొరకు అధీన పరచడం—357, 360
- వాడికి ప్రళయం వరకు వ్యవధి నివ్వబడింది, తన ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు—59, 169
- వాడికి మానవునిపైన ఎటువంటి అధికారాలు ఇవ్వబడ్డాయి—59, 60, 170
- వాడు మానవుని ఆది శత్రువు—58, 59, 60, 165, 313, 319
- వాడి వాగ్దానాలు కేవలం వంచనలు—170
- మానవుణ్ణి దారి తప్పించేందుకు వాడి ఎత్తుగడలు—38, 39, 59, 95, 170, 313
- వాడు మనిషిని మనిషితో పోరాడజేయాలని కోరుకుంటాడు—165
- మార్గవిహీనుల సంరక్షకుడు—95
- వాడి ప్రేరణ జరిగినా, వాడి అనుయాయులు తమ మార్గవిహీనతకు తామే బాధ్యులు—38, 60
- ప్రళయంలో తన అనుయాయుల్ని వాడు ఏవిధంగా అపరాధులుగా నిలబెడతాడు—38
- వాడికీ వాడి అనుయాయులకూ మధ్య ఎటువంటి సంబంధం—170
- దుబారా ఖర్చు చేసేవారు వాడి సోదరులు—154
- ఎటువంటి వారిపైన వాడికి అదుపు ఏర్పడుతుంది—113, 170, 171
- ఎటువంటి వారు వాడి వంచన నుండి రక్షితులయి ఉంటారు—59, 60, 113, 170
- సత్యసందేశాన్ని పరాజితం చేసేందుకు వాడి ఎత్తుగడలు—165
- వాడికి అత్యంత అయిష్టకరమయినది మనిషి ఖుర్ఆన్ బోధన ద్వారా ప్రయోజనం పొందడం—114

స

సంతాన హత్య

- ఇది నిషిద్ధం—156

సజ్దా

- భూమీ ఆకాశాలలోని ప్రతి వస్తువు దైవానికి సజ్దా చేస్తుంది—12, 92

సత్యం

- అల్లాహ్ విశ్వవ్యవస్థను సత్యప్రధానంగా సృష్టించాడు—36, 37, 67, 75, 76
- సత్యజ్ఞానం కలవారు, దానిపట్ల ఏమరుపాటు వహించేవారు సమానులు కాజాలరు—15
- సత్యాన్ని స్వీకరించకపోవడం దాని ఫలితాలు—14
- సత్యం చివరికి ఆధిక్యత పొంది తీరుతుంది—14

సత్యధర్మం
(చూడండి "ఇస్లామ్")

సత్య సందేశం
- దీనికి సరయిన పద్ధతి – (చూడండి "ప్రచార విజ్ఞత")
- అల్లాహ్ దీనికి తోడయి ఉన్నాడు—23, 24
- దీనికెదురుగా విరోధుల పన్నాగాలు పారలేవు—24
- అది ఏ దశల్ని దాటి విజయ గమ్యానికి చేరుతుంది—197, 198, 199, 200, 203, 217, 219, 241, 242, 244, 257, 267
- దీనికి వ్యతిరేకంగా పన్నాగాలు పన్నేవారు కడకు దేవుని శిక్షకు లోనయి తీరుతారు—84
- అంతిమ విజయం దీనికే—24
- దీనివెల్లడి అజ్ఞాన సమాజంలో ఏవిధంగా కలకలం రేపుతుంది—33
- ఇందులో సహనం ముఖ్యం, ఆవశ్యకత—67, 128, 148, 262, 263, 273
- ఇందులో నమాజ్ ప్రాముఖ్యత—69, 128, 273
- సత్య సందేశకునికి శక్తిప్రాప్తమయ్యే విషయాలు—69
- సత్య సందేశకుడు ఎవరినీ లెక్కపెట్టకుండా సత్యాన్ని ప్రకటించాలి—69
- సత్య సందేశకుడు ధర్మం విషయంలో సంధి, సర్దుబాటు, వెనుకంజవేయడం, ఇత్యాది విషయాలకు సన్నద్ధుడు కారాదు—128, 173, 205-208
- అతని దృష్టిలో కేవలం సత్యాభిలాషులకే ప్రాముఖ్యత ఉండాలి—205, 206, 207
- అతను జనుల అభీష్టాన్ని పాటించరాదు—22
- అతను ప్రపంచ ప్రియుల వైభవ ప్రాభవాల వైపునకు కన్నెత్తి చూడరాదు—68
- అతను విభేదాలవల్ల భయపడరాదు—148, 149
- అతను విరోధుల నైచ్యాలను ఎలా ఎదుర్కోవాలి?—67
- తన విరోధులను దైవం ప్రపంచంలో ఎలా శిక్షిస్తాడు అనే విషయంపట్ల అతనికి చింత ఉండరాదు—23

సదకా
(చూడండి 'జకాత్')

సద్ఫలితం, శిక్ష
- ప్రతివ్యక్తి ఫలితం అతని ఆచరణ ప్రకారం—47
- సత్కార్యాలకు సద్ఫలితం ఇవ్వడంలో దైవశాసనం, చెడులకు శిక్షనివ్వడంకన్నా భిన్నమయినది—113
- అల్లాహ్ ఆదేశాలను మార్చిన దానికి శాస్తిగా కఠిన శిక్ష—205
- విధేయుడయిన విశ్వాసిని ప్రపంచంలోనే కష్టాల పాల్జేసి లెక్క సమం చేయబడుతుంది—14, 15
- దేవుని నిష్పక్షపాత న్యాయం—62, 149
(మరిన్ని వివరాలకు చూడండి 'ప్రతిఫలం')

సమూద్
(జాతి)
- ప్రస్తావన—32
- వారి చరిత్ర, ప్రాంతం, పురావస్తు అవశేషాలు—66, 67
- హజ్రత్ సాలిహ్ సందేశానికి ప్రతిగా వారి వైఖరి, పరిణామం—66, 67, 167, 168

సబ్త్
(సబ్బత్)
- యూదు షరీఅత్‌లో దీని చట్టం—121
- సబ్త్ ఆదేశాల వ్యవహారంలో ముహమ్మద్ (స) షరీఅత్, యూదుల షరీఅత్ మధ్య వ్యత్యాసానికి కారణాలు—120, 122

సబ్అ మసానీ
(పునరుక్తమయ్యే ఏడు ఆయత్‌లు)
- ప్రస్తావన—67

సలాత్
(నమాజ్ అనే అర్థంలో – చూడండి "నమాజ్")

సహనం
(సబ్ర్)

- దాని అర్థం—16, 113, 128
- ఇస్లామ్‌లో దాని ప్రాముఖ్యత—16, 30, 31, 262, 263, 273
- ధర్మసందేశంలో దాని ప్రాముఖ్యం—34, 67, 122, 128, 148
- దాని శుభాలు, ఫలితాలు—16, 17
- దాని ప్రతిఫలం—113, 118

సహచరమాన్యులు (రజిఅల్లాహు అన్‌హుమ్)
- ధర్మంలో వారి చిత్తశుద్ధికి స్పష్టమయిన నిరూపణలు—241-244, 256

సామిరి
- ప్రస్తావన—297-306

సారాయి
- దాని నిషేధానికి సంబంధించిన తొలి సంకేతాలు—97

సాక్ష్యం (చూడండి "ఇస్లామ్ శాసనాంగం")

సిఫారసు
(దైవం సమక్షంలో)
- సిఫారసుకు సంబంధించిన బహుదైవభావనా విశ్వాసం, దాని ఖండన—11, 101, 102, 106
- దైవం అనుమతించినవారే పరలోకంలో సిఫారసు చేయగలరు—310, 339
- దైవం ఎవరికొరకు సిఫారసు చేసే అనుమతినిస్తాడో అతని కొరకే పరలోకంలో సిఫారసు చేయ వీలుం టుంది—310, 339
- అనుమతి లేకుండా సిఫారసు హక్కు ఎవరికీ లేకపోవ డానికి కారణం—310-312

సున్నత్
(ప్రవక్త సంప్రదాయం)
- హదీసు ఉల్లేఖనాలు, ఖుర్‌ఆన్‌ని ఏ విధంగా వివరిస్తాయి—202, 203, 206, 207, 241-244, 271, 275, 276, 277, 329-334, 356, 357, 368
(మరిన్ని వివరాలకు చూడండి, 'హదీసు')

సులైమాన్ (అలైహిస్సలామ్)
- ఆయన కాలం, ప్రభుత్వ వ్యవధి—137
- ఆయన తరువాత ప్రభుత్వం ఛిన్నాభిన్నం—138, 139
- సులైమాన్ (అ) గాథ—356-360
- దారి తప్పినవారు మంత్రతంత్రాలను ఆయనకు ఆపాదించారు—199
- మేకల వ్యాజ్యంలో ఆయన తీర్పు—356, 357
- ఆయనకు గాలి అధీనమవడం అంటే భావం—359
- ఆయనకు జిన్నులు వశమవడం—359, 360

సూర్
(బాకా)
- బాకా ఊదడం-దాని స్థితి—47

స్త్రీ
- అజ్ఞాన కాలపు అరేబియాలో స్త్రీ స్థానం—94, 95

స్తోత్రం
(హమ్ద్)
- భూమీ ఆకాశాలలోని ప్రతి వస్తువు అల్లాహ్ స్తోత్రం చేస్తూ ఉంది—161
- నిర్జీవ పదార్థం ఏవిధంగా దైవస్తోత్రం చేస్తుంది—11

స్వర్గం
- స్వర్గ జీవితం, ప్రపంచ జీవితాల వ్యత్యాసం—315, 317, 319
- దేవునికి అవిధేయులయిన వారు స్వర్గంలో మనగలగటం అసాధ్యం—315, 317
- ఎటువంటి వారికి?—15-17, 21, 39, 61, 86, 208, 233, 261, 262
- దాని స్థితి—16, 17, 21, 39, 61, 86, 208, 261, 262

- అది శాశ్వతం—16, 86, 194, 233, 292, 369
- స్వర్గవాసుల హృదయాల నుండి పరస్పర వైషమ్యాలు తొలగించబడతాయి—61
- అక్కడ ఆదమ్ హవ్వాల నివాసం, పరీక్ష—315, 317 (మరిన్ని వివరాలకు చూడండి 'ఫిర్దౌస్')

హ

హత్య
(చూడండి "ఇస్లామీయ శాసనాంగం")

హత్యా ప్రతీకారం
(చూడండి "ఇస్లామీయ శాసనాంగం")

హదీసు
- హదీసుల ఉల్లేఖనాలను పరిశీలించడంలో బుద్ధినుపయోగించడం—253, 350, 351
- ఏ పరిస్థితుల్లో బలహీనమయిన హదీసు స్వీకారయోగ్యమవుతుంది—259

హలాల్ హరామ్
(ధర్మాధర్మాలు)
- మానవునికి స్వయంగానే హలాల్ హరామ్ పరిధులు నిర్ణయించుకునే అధికారం లేదు—119
- ఏ పదార్థాలు హరామ్ చేయబడ్డాయి—119
- హరామ్ పదార్థాలు ఏ పరిస్థితుల్లో ఏ నిబంధనలకు కట్టుబడి భుజించే అవకాశముంది—119

హవ్వా (అలైహిస్సలామ్)
- ఆదమ్ (అ)ని దారి తప్పించడంలో ఈవిడ షైతాన్‌కు ఏజెంట్‌గా వ్యవహరించారన్న విషయాన్ని ఖుర్ఆన్ ఖండిస్తుంది—317, 319, 320

హష్ర్
(పునరుత్థానం)
- దీని అర్థం—47
- అది ఇదే భూమిపైన ఏర్పడుతుంది—48
  (మరిన్ని వివరాలకు చూడండి "పరలోకం", "ప్రళయం")

హారూన్ (అలైహిస్సలామ్)
- ప్రస్తావన—258, 346
- ఈయన మహనీయ మూసాకు సహాయకులుగా నియుక్తులవడం—279
  (వివరాలకు చూడండి 'మూసా (అ)')
- బనీ ఇస్రాయీల్, ఈయనపై గోవూజ ప్రారంభించారన్న అపనిందమోపడం, ఖుర్ఆన్ పక్షాన దాని ఖండన —301, 302
  (మరిన్ని వివరాలకు చూడండి, 'బనీ ఇస్రాయీల్')
- ఆయన వంశాన్ని మతపరమయిన హోదాలకు ప్రత్యేకించడం—245

హిజ్రత్
(వలసపోవడం)
- ఇహపరాల్లో ఉభయత్రా దీని ప్రతిఫలం—90, 118
- హబష (అబిసీనియా)కు హిజ్రత్—91
  - ★ ఏ పరిస్థితుల్లో జరుగుతుంది—242, 342
  - ★ దీని ప్రభావాలు, పరిణామాలు—241, 242
  - ★ నజాషీ దర్బారులో హజ్రత్ జాఫర్ తయ్యార్ ప్రసంగం—243, 244, 255, 256

హిజ్ర్
- సమూద్ జాతి రాజధాని—66

హుక్మ్
(అధికారం)
- ప్రవక్తకు హుక్మ్ ప్రసాదించడం అంటే భావం—248